కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణము

ద్వితీయ కాండము

దశమ సంపుటము

వేదార్థదీపికాసహితము – (ప్రతిపదార్థ & తాత్పర్యములు)

బ్రహ్మశ్రీ రామవరపు కృష్ణమూర్తిశాస్త్రి

సంపాదకులు

డా॥ ఆకెళ్ళ విభీషణ శర్మ

ప్రత్యేకాధికారి, పురాణ ఇతిహాస ప్రాజెక్టు, తి.తి.దే

ప్రచురణ

తిరుమల తిరుపతి దేవస్థానములు

2025

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణము

ద్వితీయ కాండము

దశమ సంపుటము

వేదార్థదీపికాసహితము (ప్రతిపదార్థ & తాత్పర్యములు)

బ్రహ్మశ్రీ రామవరపు కృష్ణమూర్తిశాస్త్రి

సంపాదకులు

డా॥ ఆకెళ్ళ విభీషణ శర్మ

ఎం.ఎ.(సంస్కృతం), ఎం.ఎ.(తెలుగు), పిహెచ్.డి.

ప్రత్యేకాధికారి

పురాణ ఇతిహాస ప్రాజెక్టు

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

ప్రచురణ

తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి

2025

Kṛṣṇa Yajurvedīya Taittirīya Bṛahmaṇamu
with Telugu commentāry vedrthdīpikā

Second Canto - Tenth Volume

Vedarthadeepikaasahithamu Commentry by
Brahmasri Ramavarapu Krishnamurthy Sast'ry

Editor
Dr. Akella Vibhishana Sarma
M.A.(Sanskrit), M.A.(Telugu), Ph.D.

T.T.D. Religious Publications Series No. 1383

© All Rights Reserved

First Print : 2025

Copies: 500

Published by:
Sri J.Syamala Rao, I.A.S.,
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati.

Cover Design
Type Setting
Office of the Special Officer, Purana Itihasa Project,
TTD,Tirupati.

Printed at
Tirumala Tirupati Devasthanams Press
Tirupati - 517 507.



శ్రీపద్మావతిఅమ్మవారు

శ్రీవేంకటేశ్వరస్వామివారు

అంకితం

శ్రియఃపతిఃస్వీకరోతు శ్రేయోదాం బహుళార్థకామ్,
వేదార్థదీపికాం వ్యాఖ్యాం తురీయాం బృహతీమిమామ్.

సీ. ఘనసార కస్తూరికా పుండ్రకము వాని
డంబైన మణికిరీటంబు వాని
చెప్ప చోద్యంబైన గొప్ప సొమ్ముల వాని
కనకాంబరము మేనఁగట్టు వాని
పద్మావతీ ప్రాణవల్లభుండగు వాని
నమృత స్వరూపుడై యలరు వాని
ఈరేడు జగలముల కేలిక యగు వాని
నజముఖాదులకు దిక్కైన వాని

గీ. ఏడుకొండల వాని మమ్మేలు వాని
శ్రీనివాసుని గొలిచి యీ చిన్ని పొత్త
మప్పనము సేతు వేదవేదాంతవేద్యు
డసము ముక్తి ప్రదాయకుఁ డతడు గాన.

-- బ్రహ్మశ్రీ రామవరపు కృష్ణమూర్తి శాస్త్రి

విషయసూచిక

విషయము			పుటసంఖ్య
తొలిపలుకు			1
నివేదన			2
ప్రథమ ప్రపాఠకము	**-**	**అగ్నిహోత్రము**	**1**
ప్రథమానువాకము	-	అగ్నిహోత్రకర్మకు ఉపోద్ఘాతము	1
ద్వితీయానువాకము	-	అగ్నిహోత్రకర్మ నిరూపణము	5
తృతీయానువాకము	-	అధిశ్రయణాది హవిస్సంస్కారములు	18
చతుర్థానువాకము	-	ఉపయుక్త హవిస్సంస్కారములు	27
పంచమానువాకము	-	కామ్యహోమ ద్రవ్యములు	35
షష్ఠానువాకము	-	అభ్యుద్రవణము, హోమాభావ ప్రతీకారము	45
సప్తమానువాకము	-	పయోరూప హవిస్సు ప్రశంస	50
అష్టమానువాకము	-	దోహనప్రకారము, అగ్నిహోత్రవిధి	52
నవమానువాకము	-	అసంసృష్ట హోమమంత్రములు	55
దశమానువాకము	-	హోమప్రాశస్త్యము	58
ఏకదశానువాకము	-	సమంత్రక పరిషేచనము	61
ద్వితీయ ప్రపాఠకము	**-**	**హోతృబ్రాహ్మణము**	**63**
ప్రథమానువాకము	-	దశహోతృ మంత్ర ప్రయోగము	63
ద్వితీయానువాకము	-	చతుర్హోమాది మంత్ర ప్రయోగము	72
తృతీయానువాకము	-	పురుషార్థ ప్రయోగము	80
చతుర్థానువాకము	-	హోతృమంత్ర ప్రశంస	86
పంచమానువాకము	-	దక్షిణా ప్రతిగ్రహ మంత్రవ్యాఖ్య	92
షష్ఠానువాకము	-	ద్వాదశాహ దశమాహస్సు హోతృమంత్రములు	99
సప్తమానువాకము	-	సప్తహోతృ మంత్రసాధ్య యజ్ఞప్రశంస	104
అష్టమానువాకము	-	సోమయాగాంగ హోతృమంత్ర ప్రయోగము	108
నవమానువాకము	-	హోతృమంత్రోత్పత్తి కథనము, జగత్సృష్టి	115
దశమానువాకము	-	ఇంద్రునకు దేవతాధిపత్యము	124

విషయము			పుటసంఖ్య
ఏకదశానువాకము	–	హోతృమంత్రములకు పురుషార్థ ప్రయోగములు	131
తృతీయ ప్రపాఠకము	**–**	**హోతృబ్రాహ్మణ శేషము**	**137**
ప్రథమానువాకము	–	సర్వహోతృ మంత్ర వ్యవహారము	137
ద్వితీయానువాకము	–	నైమిత్తిక హోతృమంత్ర హోమము	141
తృతీయానువాకము	–	కేశ వపనాంగ పుష్టివేదనము	147
చతుర్థానువాకము	–	ప్రతిగ్రహ మంత్ర మహిమ, విజ్ఞానము	149
పంచమానువాకము	–	బ్రహ్మవిషయ సంవాదము	153
షష్ఠానువాకము	–	హోతృ ప్రశంస, ఋత్విగ్విశేష నిర్ణయము	159
సప్తమానువాకము	–	అగ్నిహోత్ర ప్రశంస	163
అష్టమానువాకము	–	హోతృమంత్ర సామర్థ్య ప్రశంస	167
నవమానువాకము	–	వాయుదేవోపాసన	171
దశమానువాకము	–	కామ్య ప్రయోగము	179
ఏకదశానువాకము	–	ప్రవృత్తి నిమిత్తము	182
చతుర్థ ప్రపాఠకము	**–**	**ఉపహోమముల పూర్వభాగము**	**185**
పంచమ ప్రపాఠకము	**–**	**ఉపహోమముల మంత్రవిశేషము**	**276**
షష్ఠ ప్రపాఠకము	**–**	**కైకిలి సౌత్రామణి యాగము**	**334**
ప్రథమానువాకము	–	గ్రాహములు	334
ద్వితీయానువాకము	–	గ్రహోపస్థానము	341
తృతీయానువాకము	–	గ్రహహోమము	345
చతుర్థానువాకము	–	ఉపహోమములు	351
పంచమానువాకము	–	అభిషేకము	360
షష్ఠానువాకము	–	అవభృథము	367
సప్తమానువాకము	–	ప్రయాజ దేవతా ప్రైష మంత్రములు	373
అష్టమానువాకము	–	ప్రయాజ దేవతా పురోబుక్కులు	380
నవమానువాకము	–	యాజ్యా పురోనువాక్యలు	386

విషయము			పుటసంఖ్య
దశమానువాకము	–	అసూయాజార్థ మైత్రావరుణ ప్రైష మంత్రములు	388
ఏకదశానువాకము	–	ప్రయాజార్థ మైత్రావరుణ ప్రైష మంత్రములు	395
ద్వాదశానువాకము	–	ఆప్రీనామక ప్రయాజ యాజ్యలు	405
త్రయోదశానువాకము	–	వపా హోమ యాజ్యా పురోనువాక్యలు	410
చతుర్ధశానువాకము	–	అనూయాజ హోమ మైత్రావరుణ ప్రైష మంత్రములు	414
పంచదశానువాకము	–	సూక్తవాక ప్రైష మంత్రము	421
షోడశానువాకము	–	పితృయజ్ఞ యాజ్యానువాక్యలు	424
సప్తదశానువాకము	–	ప్రయాజ ప్రైష మంత్రములు	428
అష్టాదశానువాకము	–	ప్రయాజ యాజ్యలు	435
ఏకోదశానవింశానువాకము	–	వపా పురోడాశ హవిస్సులకు యాజ్యా పురోనువాక్యలు	439
వింశానువాకము	–	అసూయాజలు మైత్రావరుణ ప్రైష మంత్రములు	442
సప్తమ ప్రపాఠకము	**–**	**నవనామక ఏకాహ విశేషములు**	**448**
ప్రథమానువాకము	–	బృహస్పతిసవము	448
ద్వితీయానువాకము	–	వైశ్యసవము	452
తృతీయానువాకము	–	బ్రాహ్మణసవము	456
చతుర్థానువాకము	–	సోమసవము	461
పంచమానువాకము	–	పృథిసవము (మనుష్య సవము)	463
షష్ఠానువాకము	–	గోసవము	466
సప్తమానువాకము	–	ఓదనసవములో హోమాది మంత్రములు	470
అష్టమానువాకము	–	ఓదనసవములో రథారోహణ మంత్రములు	477
నవమానువాకము	–	ఓదనసవము	480
దశమానువాకము	–	పంచశారదీయ పశువిధి	485
ఏకదశానువాకము	–	పంచశారదీయ పశువిధి	488
ద్వాదశానువాకము	–	అగ్నిష్టుద్యాగ గ్రహ పురోబుక్కులు	492
త్రయోదశానువాకము	–	ఇంద్రస్తుద్యాగ గ్రహ పురోబుక్కులు	500

విషయము			పుటసంఖ్య
చతుర్ధశానువాకము	–	అగ్నేర్యామ క్రతువిధి	506
పంచదశానువాకము	–	రాజాభిషేకంలో హోమమంత్రములు	509
షోడశానువాకము	–	రాజాభిషేకంలో రథారోహణ మంత్రములు	516
సప్తదశానువాకము	–	రాజాభిషేకంలో వపనార్థ మంత్రములు	521
అష్టాదశానువాకము	–	విష్ణునాఖ్య ఏకాహక్రతు విశేషము	526
అష్టమ ప్రపాఠకము	**–**	**కామ్యపశు యాజ్యా పురోనువాక్యలు**	**532**
ప్రథమానువాకము	–	వాయవ్యాది పశు సూక్తములు	532
ద్వితీయానువాకము	–	వశాది పశు సూక్తములు	540
తృతీయానువాకము	–	సౌమ్యాది పశు సూక్తములు	550
చతుర్థానువాకము	–	అభిమాతిహేంద్రాది పశు సూక్తములు	560
పంచమానువాకము	–	ఐందాగ్ని పశ్వాదుల సూక్తములు	570
షష్ఠానువాకము	–	సావిత్రాది పశు సూక్తములు	581
సప్తమానువాకము	–	సౌర్యాది పశు సూక్తములు	592
అష్టమానువాకము	–	వేహతాది (అన్నార్థ) పశు సూక్తములు	604
నవమానువాకము	–	శుక్ల కృష్ణ పశ్వాదుల సూక్తములు	620

***

తొలిపలుకు

"ఓం నమో వేంకటేశాయ"

శ్రీ జె.శ్యామలరావు, ఐ.ఏ.ఎస్.,
కార్యనిర్వహణాధికారి,
తిరుమల తిరుపతి దేవస్థానములు.

భారతీయ పురాతన సంస్కృతికి, ధర్మ విచారానికి, నైతిక ప్రవర్తనకు వేదరాశి మూలాధారం. వేద మంత్రాలు అనంతంగా ఉన్నాయి. ఋషుల ద్వారా పరంపరగా మౌఖిక విద్యగా వెలుగొందేవి. యజ్ఞ నిర్వహణకు, ధర్మ విచారానికి, దేవతా స్తోత్రాలకు, మానవులకు కావలసిన సంస్కారాలకు ఉపకరించే వేద మంత్రరాశిని విభజించిన వారు వ్యాస మహర్షి. అందుకే వేదవ్యాసులవారిగా కీర్తింపబడ్డారు. ఇందులో వివిధ మంత్రాలను యజ్ఞ యాగాలలో ఎలా వినియోగించుకోవాలో వ్యాఖ్యానించే గ్రంథరాశికి బ్రాహ్మణాలని పేరు ఏర్పడింది.

లోక కల్యాణాన్ని, విశ్వశాంతిని కలిగించే యాగాలకు ఈ బ్రాహ్మణ వాఙ్మయం ఉపకరిస్తుంది. శ్రద్ధ, జ్ఞాపకశక్తితో ఈ బ్రాహ్మణాలను పూర్వం ధారణచేశారు. ఆధునిక కాలంలో అనేక కారణాల వల్ల బ్రాహ్మణాల లోని మంత్రాలు నశించకుండా ఉండటానికి, ముద్రణ చేయాలని సంకల్పించారు. ఇందువల్ల సంస్కృత భాషలోని ఈ బ్రాహ్మణ మంత్రాలను వివిధ భాషల్లోకి అనువాదం కూడా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం నాలుగు వేదాలలోని మంత్ర భాగాలను అనువాదం చేయించి ముద్రించింది.

వేదాలలో యజుర్వేదం కర్మ కాండకు పెద్దపీట వేసింది. ఈ వేదం సకలమానవజనాళి సౌభాగ్యం కోసం అనేక యజ్ఞాలను సూచించింది. వాటిలో ప్రధానమయినవి దేవయజ్ఞాలు. సోమయాగాలు, పాకయజ్ఞాలు, పంచమహాయజ్ఞాలు ఇంకా రాజసూయం, అశ్వమేధం లాంటి యాగాదులు. సంస్కృతవాఙ్మయంలో జ్యోతిశ్శాస్త్రం. వాస్తుశాస్త్రం మొదలయిన శాస్త్రాలు విస్తృతి కావడానికి యజుర్వేదమే భూమిక.

అలాగే ప్రస్తుతం వెలువరిస్తున్న ఈ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణము – వేదార్థదీపికసహితము – ద్వితీయకాండము – దశమ సంపుటము. ఇందులో ఎనిమిది ప్రపాఠకాలు ఉన్నాయి. ప్రధానంగా అగ్నికి, ఇంద్రునకు, వాయువునకు, పితృ దేవతలకు, బృహస్పతికి, సూర్యునికి, వివిధ దేవతలకు చెందిన మంత్రములు ఉన్నాయి. ఈ గ్రంథం వేదవిద్వాంసులకే కాక సనాతన వేద విజ్ఞానాన్ని తెలుసుకోవాలన్న ధార్మికులకు కూడా చక్కగా ఉపకరిస్తుంది.

ఈ బ్రాహ్మణ మంత్రాలకు సరళంగా ప్రతిపదార్థ, తాత్పర్యాలను సమకూర్చిన మహనీయులు, ప్రసిద్ధపండితులు, తర్క, వ్యాకరణ, పూర్వోత్తర మీమాంసా విశారదులు, బ్రహ్మశ్రీ రామవరపు కృష్ణమూర్తిశాస్త్రిగారు. తెలుగులో ఈ సంపుటంలోని మంత్రాలకు ప్రతిపదార్థ తాత్పర్యలతో పాటు మంత్రవినియోగాన్ని, విశేషాంశాలతో విపులంగా వేదార్థ దీపికా వ్యాఖ్యానాన్ని సమకూర్చినందుకు శతాధిక వందనాలు. ఈ గ్రంథాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రచురణకు సిద్ధంచేసిన పురాణ ఇతిహాస ప్రాజెక్టు, తి.తి.దేవస్థానములు ప్రత్యేకాధికారి డా॥ఆకెళ్ళ విభీషణశర్మ గారికి నా శుభాభినందనలు. పాఠకులు అద్వితీయమైన ప్రాచీన భారతీయసంస్కృతికి సంబంధించిన వేదవిజ్ఞానం గ్రహించి, వేదప్రబోధాన్ని ఆచరించి, శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహానికి పాత్రులు కాగలరని ఆకాంక్షిస్తున్నాను.

సదా శ్రీవారిసేవలో....

జె.శ్యామలరావు ఐ.ఏ.ఎస్.,
కార్యనిర్వహణాధికారి,
తిరుమల తిరుపతి దేవస్థానములు.

నివేదన

విశ్వమానవ కల్యాణానికి అంకితమై, మానవతా దృక్పథానికి మహితాశ్రయమై వెలుగొందుతున్న నిత్యసత్యశబ్దరాశి వేదం. ఇది భగవంతుని విశ్వాసరూపంగా ఆవిర్భవించింది. సంహితలలో ప్రారంభమై బ్రాహ్మణాలతో విస్తరించిన వాఙ్మయం మహోన్నతమయింది. ప్రాచీన భారతీయుల ధార్మికదృక్పథానికి, సాంస్కృతిక చైతన్యానికి, తాత్త్వికచింతనకు ఎత్తిపట్టిన అద్దమే బ్రాహ్మణవాఙ్మయం వేదసంహితలలో దేవతాస్తుతిరూపాలుగా ఉన్న ఋగాదిమంత్రాలను యజ్ఞయాగాలలో ఎలా వినియోగించుకోవాలో విశదీకరించేవి బ్రాహ్మణాలు.

'బ్రహ్మ' అనేశబ్దానికి సంహితాభాగం అని శతపథ బ్రాహ్మణం విశదీకరించింది. సంహితలలోని నిగూఢార్థాన్ని అనేక వివరణలద్వారా ఉపాఖ్యానాలద్వారా తెలియజేసేవి బ్రాహ్మణాలు మంత్రాలు కాకుండా మిగిలినదంతా బ్రాహ్మణమని ఒక నిర్వచనం.

ప్రతిసంహితకు అనుబంధంగా బ్రాహ్మణాలున్నాయి. ఋగ్వేదానికి అనుబంధంగా ఆరు బ్రాహ్మణాలుంటే యజుర్వేదానికి 12 బ్రాహ్మణాలుండేవి. కాని నేడు కృష్ణయజుర్వేదానికి గల తైత్తిరీయ శాఖలకు సంబంధించినది తైత్తిరీయబ్రాహ్మణమొకటే.

వైశంపాయమని శిష్యుడు పైంగియాస్కుడు అతని శిష్యుడు తిత్తిరిమహర్షి. తిత్తిరిశిష్యుడు ఉఖమహర్షి తిత్తరి ప్రశిష్యుడు ఆత్రేయుడు. తైత్తిరీయ శాఖాప్రవర్తకులలో 'తిత్తిరి' మధ్యమణిలాంటివాడు.

తైత్తిరీయ బ్రాహ్మణంలో మూడు కాండలున్నాయి. మొదటి కాండను 'పారక్షుద్ర' అని పేరు. రెండవ కాండకు 'అగ్నిహోత్ర' అనిపేరు మూడోకాండకు నిర్దిష్టనామం లేదు. కాని విభాగాలకు మాత్రం విడి విడి పేర్లున్నాయి.

మొదటి రెండు కాండల్లో ఎనిమిదెనిమిది ప్రపాఠకాలు మూడవ కాండలో 12 ప్రపాఠకాలు. ప్రతి ప్రపాఠకంలోను 'అనువాకాలు' ఉన్నాయి. మొదటికాండలో అనువాకాలు 78, అయితే రెండవ కాండలో అనువాకాలు 96 మూడవకాండలో 164 అనువాకాలున్నాయి. వెరసి అనువాకాలు 338. ఈ బ్రాహ్మణమంతా 'బ్రహ్మ సంధత్తం తన్మే జిన్వతమ్'తో మొదలయి 'విశ్వమేనా ననుప్రజాయతే'తో పరిసమాప్తమౌతుంది.

ప్రస్తుతభాగం కృష్ణఋర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణంలో 'ద్వితీయకాండ' ఈ రెండవకాండలో ఎనిమిది ప్రపాఠకాలు. మొదటి ప్రపాఠకంలో 11 అనువాకాలు. ఈ అనువాకాలలో మొదట ప్రస్తావింపబడిన అంశం 'అగ్నిహోత్రవిధి'. ప్రజాపతి అచేతనాలను ముందు సృష్టించి హోమం ద్వారా అగ్ని, వాయువు, ఆదిత్యుడనే చేతనులను తరువాత సృష్టించాడు. ఈ ముగ్గురు ప్రజాపతులలాగే హోమం చేసి చేతనాలను సృష్టించదలచుకొన్నారు. అగ్ని ప్రాణాలకోసం, వాయువు శరీరంకోసం, ఆదిత్యుడు కళ్ళకోసం హోమం చేశారు. దాంతో ఒక గోవు పుట్టింది. అగ్నిచేసిన హోమం వల్ల పుట్టింది కనుక ఆవుకు అగ్నిహోత్రమనే పేరు వచ్చింది. ఇలా ఉపాసించేవారికి అపమృత్యుభయం ఉండదని ఈ కాండ భరోసా ఇచ్చింది.

ఈ కాండ మొదటి అనువాకంలో 4 మంత్రాలున్నాయి. అథర్వవేదప్రవర్తకులయిన అంగిరోమహర్షి వంశజులు అంగిరసులు. వారొకసారి సత్రయాగం చేశారు. వారికి సంబంధించిన ఒక తెల్లని ఆవు అడవిలో గడ్డిదొరకక ఎప్పుడో రసాన్నిపిండి పారవైచిన సోమలతను తినడం చూచి బాధపడ్డారు. మనం గోగ్రాసానికి తృణవిశేషాలను ఉత్పత్తి

చేసుకోలేకపోతున్నాం. ఇంక సత్రయాగం చేయడం ఎందుకని తర్కించుకొని కారిర్యయాగాలు చేశారట. అపుడు ఓషధులు మొలిచాయట. ఈ కాండలోనే దూడ పుట్టిన ఎన్నిరోజులవరకు ఆవు పాలు పితకరాదో అనే అంశాలు విపులంగా చర్చింపబడ్డాయి.

రెండవ అనువాకం అగ్నిహోత్రకర్మ ఎపుడు చేయాలనడాన్ని నిర్దేశిస్తుంది. ప్రాతఃకాలం సూర్యోదయానికి పూర్వం చేసే హోమం సూర్య సంబంధి. సాయంకాలం అగ్నికోసం చేసే హోమం అగ్నిసంబంధి. ఈ రెంటికి సమానత్వం కల్పించడానికోసం ఒక మంత్రం చెప్పబడింది. అగ్నిః జ్యోతిః జ్యోతిః సూర్యః స్వాహా – అలాగే సూర్యో జ్యోతిః జ్యోతిః అగ్నిః స్వాహా అనడంతో సూర్యాగ్నులకు సమానత్వం చెప్పబడింది.

మూడవ అనువాకంలో అధిశ్రయణాధిపతిస్సంసారం చెప్పబడింది. అగ్నిమధ్యలో 'స్థాలి' ఉంచరాదని నియమం. ఇందుకు ప్రధానకారణం 'స్థాలి' పత్నిని సూచిస్తుందట. స్థాలి ఉంచితే పత్నీమరణమని నిషేధం. అలాగే మండే తృణాన్ని హవిస్సును అంతటా చూపాలని. అలా చూపడంవల్ల శత్రువినాశనమనే ఫలితం చెప్పబడింది. మరి సమిధ బాగా జ్వలించకనే హోమం చేయాలని నియమం. ఇది ఇంటికి వచ్చిన అతిథికి మర్యాద చేయడంతో సమానం.

నాల్గవ అనువాకం హవిస్సు సంస్కారాన్ని తెలియజేస్తుంది. ఈ అనువాకంలోని మంత్రాలు 16. ఐదవ అనువాకం అవశిష్టములయిన కామ్యములయిన హోమద్రవ్యాల వినియోగాన్ని చెబుతుంది. ఈ అనువాకంలోని మంత్రాలు 11. ఆరవ అనువాకంలో 'అభ్యుద్రవణం' – హోమ అభావప్రతీకారాలు చెప్పబడ్డాయి. ఈ అనువాకంలోని మంత్రాలు 5. ఈ సందర్భంలోని ఒక ఉపాఖ్యానం.

ప్రజాపతి పర్వతాలు మొదలయిన అచేతనాలను సృష్టించి హోమం ద్వారా వాయువు, ఆదిత్యుడనే చేతనులను సృజించాడు. ఈ ముగ్గురు ప్రజాపతిలాగే హోమం చేశారు. తామూ చేతనాన్ని సృష్టించాలనుకొన్నారు. అగ్ని ప్రాణులకోసం, వాయువు శరీరంకోసం, ఆదిత్యుడు కళ్ళకోసం హోమం చేశారు. వీటితోబాటు ఒక గోవు పుట్టింది. అపుడు వారు ఆవుపాలకోసం ఎగబడ్డారు. రాజీ కుదురలేదు. వీరు చివరి నిర్ణయంకోసం అసలు ప్రజాపతి దగ్గరికి వెళ్ళారు. ప్రజాపతి ఆలోచించి శరీరం, కళ్ళు ముఖ్యమయినా ప్రాణం ముఖ్యం కదా! అందువల్ల ఆవు అగ్నికి చేరవలసిందేనన్నాడు. ఈ కారణంవలన ఆవుకు అగ్నిహోత్రమనే పేరు ఏర్పడింది. ఆవును ఉపాసించేవారికి అపమృత్యువు ఉండదనేది ఈ అనువాకం సందేశం.

ఏడవ అనువాకంలో ఏకైకమంత్రముంది. హోమం చేయదగిన హవిస్సును అవస్థాభేదం చేత సర్వదేవతా ప్రియత్వంకోసం అనుసంధానించే శ్రుతిని చెబుతుంది. పాత్రనుండి వెలుపలకు వెలువడిన పయస్సు ధాతకు ప్రియమైనదని హోమంకోసం స్రుక్కునందు గ్రహించిన పయస్సు బృహస్పతికి ప్రియమని ఆహవయ సమీపానికి తీసుకొని వెళ్ళే పయస్సు సవితృదేవునికి ప్రియమని ఇలా అనేక దేవతల ప్రియత్వ విధానాలను విడమరచి చెప్పింది. ఇవేగాక గోవులో ఉన్నప్పుడు ఆ పయస్సు రుద్రునికి ప్రియమని, దోహదస్థితిని పొందిన పయస్సు అశ్వినీ దేవతలకు ప్రియమయినదని, దోహదనంతర పయస్సు సోమునికి ప్రియమని ఇలా ఏఏ దేవతలకు ఏఏ స్థాయిలోని పయస్సు ప్రియమో విశదీకరింపబడింది.

ఎనిమిదవ అనువాకంలో 6, నవమోనువాకంలో 2, దశమోనువాకంలో 8, ఆపై అనువాకాలలో కాలభేదంతో సమంత్రక పరిషేచనం విధింపబడింది.

ద్వితీయకాండ ద్వితీయప్రపాఠకం హోతృ బ్రాహ్మణానికి సంబంధించింది. ఇందులో 11 అనువాకాలున్నాయి. అరుణ్యకాండలోని మంత్రబ్రాహ్మణమే రెండో ప్రపాఠకం. ఈ అనువాకాలలో దశహోమమంత్రం ప్రయోగవిధి, హోతృమంత్రప్రశంస, హోతృమంత్రాలను సోమయాగాంగత్వం, జగత్ సృష్టి కథనం, ఇంద్రుని దేవాధిపత్యం, లౌకిక ప్రయోజనసిద్ధికోసం హోతృమంత్ర ప్రయోగాలు ప్రతిపాదింపబడ్డాయి.

దశహోతృహోమం చవిటినేలలో చేయాలని నియతం లేదా భూ ఛిద్రంలో చేయాలని మరోనియమం. ఈ సందర్భంలో ఖట్, ఫట్, జహి, ఛిన్ధీ, ఖిన్ధీ, ఇన్ధీ, కట్ అనే క్రూరవాక్కులు చెప్పబడ్డాయి. వషట్‌కు బదులుగా ఈ శబ్దాలలో ఏ ఒకదానిని ప్రయోగించాలని సూచించి దేవతలకు చతుఃు, పంచ, షట్, సప్త హోతృమంత్రాలు గోప్యమయిన పరబ్రహ్మం లాంటివని ఈ అనువాకం విశదపరుస్తుంది. అలాగే అహనుని అహసుని యజమాన దేవత్వమని, రాత్రిభ్రతృదేవత్వమని చెప్పబడింది.

రెండవ అనువాకం చతుర్హోమాది మంత్రాలను క్రతుర్థప్రయోగాన్ని సూచిస్తుంది. ఈ అనువాకంలోని మంత్రాలు 8. ఈ అనువాకంలో శ్రుతి దేవపత్నీనామకమంత్రాల పఠనం నియతం చేస్తున్నది. ఈ పఠనం లేకపోతే యజ్ఞఫల పర్యవసాయి కాదని శాసించింది.

మూడవ అనువాకం కాలవిశేషం చెప్పని కర్మలను కాలాన్ని నిర్దేశించింది. ఈ అనువాకంలోని మంత్రాలు 4. శుక్లపక్షం అనుసరించి దేవతలు సృజింపబడడంవల్ల విజయులలో, కృష్ణపక్షం అనుసరించి రాక్షసులు పరాజితులయ్యారు. ఒక పురుషుడు దరిద్రుడు కావాలన్నా, ధనవంతుడు కావాలన్నా పక్షం అనుసరించి హోమం చేయాలని నియమం.

నాల్గవ అనువాకం జగత్‌సృష్టి కథనం మూలంగా హోతృ మంత్రప్రశంస చేయబడుతుంది. ఇందులోని అనువాకాలు 4. దేవతాసృష్టి సమయంలోని శరీరమే ప్రజాపతికి ప్రియంకాగా హిరణ్యం పుట్టింది. సువర్ణం ప్రశస్తమయింది.

పంచమానువాకంలో దక్షిణా ప్రతిగ్రహాది అంశాలు ప్రస్తావితం. ఈ అనువాకంలోని మంత్రాలు 13. తమ ప్రతిగృహీతకు కామమే ప్రధానం. కనుక ఇచ్చువాడు, పుచ్చుకొనువాడు ఇద్దరూ ఒకరే అని సమన్వయం. అలాగే కామానికి, సముద్రానికి అంతంలేదని 10వ మంత్రం చెబుతున్నది.

ఆరవ అనువాకం సప్తరాజ్ఞీనామక ఋక్కులచే చేయదగిన స్తుతిని చెబుతుంది. ఈ అనువాకంలోని మంత్రాలు 8. సప్తరాజ్ఞీ అంటే భూమి. ఈ భూమికి సంబంధించిన ఋక్కులు 'భూమిర్భూమ్నా' సర్వ శబ్దం నుండి ఉత్పన్నమయిన సర్పన్తి గచ్ఛన్తీతిసర్పాఃు అనే వ్యుత్పత్తి అనుసరించి దేవతలని అర్థం. రాజ్ఞీ అంటే భూమి అనే అర్థం. సర్పాణాం సర్పరాజ్ఞ దేవతల భూమి. ఈ భూమిని 'భూమిర్భూమ్నా' మంత్రంతో స్తుతించివారే భూమిలో ప్రతిష్ఠితులవుతారు.

ఏడవ అనువాకం సప్తహోతృమంత్రాన్ని ప్రశంసించేది ఈ అనువాకంలోని మంత్రాలు 5. ప్రజాపతులందరిచే సృజింపబడినవారు ప్రజలు. రూపవిశేషం, నామవిశేషం లేని కారణం వలన అందరు ఒకరే అయ్యారు. కనుక ప్రజాపతియే వారిలో ప్రవేశించాడు. అప్పటి నుండి తేడా కలిగినది.

ఎనిమిదవ అనువాకం హోతృమంత్రాలకు సోమయజ్ఞాంశత్వం చెప్పబడింది. ఈ అనువాకంలోని మంత్రాలు 8. సోమ అగ్న్యాది దేవతలు ధనాదిసమృద్ధితో కూడిన యశస్సును అపేక్షించి సత్రయాగం మొదలెట్టారు. తమలో ఎవరికి ఆ సత్ఫలితం కలిగినా ఆ యశస్సు మనకందరికని నియమం చేసుకొన్నారు. కాని అలా జరుగకపోయేసరికి సోమరాజును సంహరించారు. ఆపై అది మహాదోషమని ఉత్ప్రాధింపచేశారట.

తొమ్మిదవ అనువాకం జగత్సృష్టికి సంబంధించింది. ఈ అనువాకంలోని మంత్రాలు 14. పరమేశ్వరుని నుండి స్వసంకల్పానుసారం ఒక ధూమంపుట్టింది. అదొక అంగారవత్తైన అగ్ని, అంగార శబ్దనిష్ఠప్రకాశమైన జ్యోతిస్సు, జ్వాలా, ఉల్బణలు పట్టాయి. ఆపై దేవతోత్పాదకమయిన తనువు నుండి అహస్సుపుట్టింది. దివాయోగంతో దేవతలకు దేవత్వం సిద్ధించింది.

దశమోనువాకం దేవసృష్టిమధ్యగల ఇంద్రునికి దేవతాధిపత్యాన్ని ప్రకటిస్తుంది. ఈ అనువాకంలోని మంత్రాలు 9. ప్రజాపతి ఇంద్రుని సృజించాడు. దేవలోకానికి వెళ్ళి వారికి అధిపతివి కమ్ము అన్నాడు. ఇంద్రుడు సరేనని వెళ్ళగా వారు నీవెవరు? మేము తలంచినవారం కదా అన్నారు. ఇంద్రుడు ప్రజాపతితో నీ తేజస్సును నాకిస్తే నేను తేజస్వినియై దేవతలకు అధిపతిని అవుతాననన్నాడు. క్రమంగా అతనికి చంద్రత్వము, సూర్యత్వం, ఇంద్రియత్వం, సర్వదేవసేవ్యత్వ గౌరవాదులు సిద్ధించాయి. క్రమంగా ఇంద్రుడు రాజయ్యాడు. ఇతరాలను తప్పించవలసిందిగా ఆజ్ఞాపిస్తే వారు తిరస్కరించారు. వారంతా పారిపోయినా చివరకు అన్నాద్యరూపమయిన కప్పితప్పిదానిని సిద్ధమయ్యారు.

ఏకాదశానువాకంలో హోతృమంత్రాలను పురుషార్థ ప్రయోగాలు చెప్పబడ్డాయి. ఈ అనువాకంలో మంత్రాలు 9. ఈ అనువాకంలో ప్రజాపతి వైదికలౌకిక కర్మలకోసం ఒక శూరుడు పుట్టాలని కోరుకొంటే అలాగే జరిగింది. సోమప, సోమయాజి అయిన పుత్రుడు పుట్టాడు.

మూడో ప్రపాఠకం హోతృబ్రాహ్మణ శేషంగురించి విశదం చేస్తుంది. ఈ ప్రపాఠకంలో 11 అనువాకాలున్నాయి. సర్వహోతృమంత్రాలను చాతుర్హోతృశబ్దంతో వ్యవహారం అధ్వర్య ప్రభృతులను గృహపతితో సంవాదం, అగ్నిహోత్రాది యాగాలను ఋత్విక్ నిర్ణయం, అమరాది సృష్టిదర్శనం వాయురూపత్వ విజ్ఞానాదులు చెప్పబడ్డాడు.

ఈ ప్రపాఠకంలో దేవతలు, మనుష్యులు, పితరులు, అసురులు అనే నాలుగురకాలు సృష్టిక్రమం చెప్పబడింది. ఇదంతా జలంలాంటిదని, నదీజలం, తటాకజలం ఏలాన్నపాదిరూపమయిన భోగానికి ఉపయోగపడుతుందో అలాగే సృష్టికూడా భోగానికి ఉపయోగపడుతుందనే వివరణలున్నాయి. మచ్చుకు కొన్ని అనువాకాలలో అంశాలు.

ద్వితీయకాండ తృతీయ ప్రపాఠకం ప్రథమోనువాకంలో సర్వహోతృమంత్రాలకు చతుర్హోత్రమంత్రం తోడి వ్యవహారాన్ని ప్రశ్నోత్తరాలలో ప్రతిపాదింపబడింది. ఈ అనువాకంలోని మంత్రాలు 4.

హోమకర్తలు నలువురని ఈ అనువాకం చెబుతున్నది. వారు హోత, అధ్వర్యుడు, ఆగ్నీధ్రుడు బ్రహ్మ. అయినా వారిలో ఇంద్రుడు సర్వశ్రేష్ఠుడు. లోకంలో సహస్ర జనులతో వచ్చేవారిలో ఒకరిని రాజు, ఒకరు మంత్రిలా వ్యవహరించే లాగున ఇంద్రుడే సర్వశ్రేష్ఠుడని భావం.

రెండవ అనువాకంలో దక్షిణాప్రతిగ్రహం గురించిన వివరణ చెప్పబడింది. ఈ అనువాకంలోని మంత్రాలు 6. యజ్ఞాదులలో యజ్ఞకర్తచే ఋత్విజుడుగా వ్యవహరింపబడిన పురుషుని ఇతరులు ద్వేషంతో నిరాకరిస్తే నిరాకృతుడయినవాడు చేయదగ్గ హోమాదాలు ఈ అనువాకంలో చెప్పబడ్డాయి.

మూడవ అనువాకం కేశ పవనాంగ పుష్పవేదనకు సంబంధించింది. ఈ అనువాకంలోని మంత్రాలు 2 మాత్రమే. అగ్న్యాది దేవతలు ఆయా కర్మలలో కేశవర్తనం చేయించుకొని సమృద్ధులు పొందారు. ఈ రహస్యం తెలియని యజమాని స్వర్గలోకంలో శిరోరహితుడై పాపి అవుతాడు. తెలిసి కేశవర్తనం చేసుకునేవాడు స్వర్గంలో శిరస్సహితుడు పాపరహితుడవుతాడు.

నాల్గవ అనువాకం ప్రతిగ్రహమంత్రాల గురించి విశదీకరించేది. ఈ భాగంలోని మంత్రాలు 3 మాత్రమే. అగ్ని మంత్రరహితంగా హిరణ్యదానం పుచ్చుకోవడంలో శరీరంలోని వీర్యం సగం తొలిగిపోయింది. మరల మంత్రపూర్వకంగా తీసుకోవడంతో పోగొట్టుకున్న వీర్యంతో రక్షితుడయ్యాడు.

మూడవ అనువాకంలో సౌమ్యాది పశువుల సూక్తాలు చెప్పబడ్డాయి. ఈ అనువాకంలోని మంత్రాల సంఖ్య 24. ఈ అనువాకంలో ఇంద్ర మరుత్తుల సంవాదముంది. వృత్రవధ సమయంలో దేవతలందరు పారిపోయినా మరుత్తులు ఇంద్రుని వెంటనిలిచారు. మరుత్తుల తోడిస్నేహం స్థిరమగుగాక అని సంప్రార్థనం. అంతేకాదు శంబరాసురుని సంహరించినవాడు ఇంద్రుడే.

నాల్గవ అనువాకంలో అభిమాతిహేంద్రాది పశుసూక్తులు చెప్పబడ్డాయి. ఈ అనువాకంలోని మంత్రాలు 22. ఈ అనువాకంలో ఇంద్ర, వాగింద్రియ, విష్ణువరుణ, ధ్యానా భూముల స్తోత్రాలున్నాయి. అలాగే ఋత్విజులు దేవతలను ఎలా పూజించాలో ఆ విధానం కూడ సూచింపబడింది. మచ్చుకు.

ఋత్తిజులార! మీరు ఫలదాతలయిన విష్ణువరుణదేవులను మేదోయుక్తమయిన వపచే పూజింపబడు మీరు మా రోగములను నయంచేస్తూ దగ్గరకిరండి.

ఐదవ అనువాకంలో ఇంద్రాగ్నిపశ్వాదుల సూక్తాలను విశదీకరించేది. ఇందులో ప్రస్తావించబడిన మంత్రాలు 23.

"బ్రహ్మణస్పతి"కి సంబంధించిన అనేకాంశాలు ఈ అనువాకంలో చర్చించబడ్డాయి. అతడు హింసకారి. గోవుల్ని, రాజుల్ని హింసించినవాడు. జగన్నియమరూపమయిన మహావ్యాపారం చేసే వారి కోపం సత్యమయినదే. అతని రీతి గొప్పదియే. ఘర్మకాలంలో జలాన్ని సేకరించడం, వృష్టికాలంలో జలాన్ని పరిత్యజించడం అన్నీ అతనిదే. అతనికి హవిస్సు సమర్పించువారము. ఇదేరీతిలో ఇంద్రసూక్తులు ఈ అనువాకంలో చెప్పబడ్డాయి.

ద్వితీయకాండ తృతీయ పాఠకం హోతృబ్రాహ్మణశేషం గురించి తెలియజేసేది. ఈ పాఠకంలో 11 అనువాకాలున్నాయి. అందులో మొదటిది సర్వహోత్ర మంత్రవ్యవహారానికి సంబంధించింది. ఈ అనువాకంలో మంత్రాలు 4. ప్రజాపతి ప్రజలను సృష్టించడానికి హోతృమంత్రానుష్ఠానరూప తపస్సుచేసి తన ఉదరంలో గర్భం ధరించాడు. ఆ కారణాన నీలశ్వేతమిశ్రవర్ణం వచ్చింది. కనుకనే లోకంలో గర్భిణులకు నేటికి ఈ వర్ణమే. గర్భిణులకు లాగే అతనికి గ్లాని, ఆ కారణాన కృష్ణశ్వేత మిశ్రవర్ణత్వ. అపుడు శ్వాసచూపులుండిన హస్తపాదాదులు ఉన్నరీతిలో లేవు. అపుడు ప్రజాపతి ప్రాణవాయువుచే అసురులను ఉన్నరీతిలో సృష్టించాడు. బలహేతువయిన అనువుకలవారు కావడంవల్ల వారు అసురులయ్యారు అనేవృత్తాంతం ఈ ప్రకరణంలో ఉంది.

ప్రజాపతి సృష్టికి సంకల్పించాడు. ప్రాణవాయువుతో బలాధీనులను సృష్టించాడు. పిత అనుపించుకున్నాడు. పితృదేవతలను సృష్టించాడు. తరువాత ఆలోచించి మానవులను సృష్టించాడు. వారు లౌకిక వైదిక వ్యవహారాలు మొదలుపెట్టారు. దానితో కాంతి నిండిపోయింది. ఆ కాంతిని అనుసరించి దేవతలను సృష్టించాడు. దేవతలు, మనుష్యులు, పితృలు, అసురులు అనేనాలుగురకాల సృష్టి అంతా జలం లాంటిది. నదీజలం, తపోజలం ఎలా స్నానపానాది విషయంలో భోగానికి ఎలా ఉపయోగపడుతుందో అలాగే ఈ సృష్టికూడా భోగానికి ఉపయోగపడుతుంది.

పంచమోనువాకం అధ్వర్యు ప్రభృతుల ప్రతివక్తయైన గృహపతి యొక్క ప్రశ్నోత్తర రూప సంవాదం వర్ణితం. ఈ అనువాకంలోని మంత్రాలు 11.

దశహోతృమంత్రాభిమానులయిన దేవతలు సత్రయాగం చేశారు. గృహపతిచే ఎలాంటి ఫలసమృద్ధి పొందారని ప్రశ్న. ఇందుకు సమాధానంగా ప్రజాపతియే దశహోతల సత్రమ్యందు గృహపతి. ఆ ప్రజాపతిచే ఫలసమృద్ధి ప్రజోత్పత్తి సంపాదింపబడినవని సమాధానం.

ఆరవ అనువాకంలో కర్మవిశేషంలో ఋత్విక్స్థానం నిర్దేశితం. ఇందుకు సంబంధించిన మంత్రాలు 7. దర్శపూర్ణమాసక్రతువును బ్రహ్మ అధ్వర్యుడు. హోత అగ్నిభుడు. నలుగురు ఋత్విజులని స్పష్టం చేయబడింది. అలాగే ఏడవ అనువాకంలో ప్రజాపతి శరీరరక్షకత్వం అని చెప్పబడింది. మంత్రాలు 7. ప్రజాపతి ఒకప్పుడు అశరీరుడు దేహాన్ని సృజించాడు. అప్పుడు అగ్ని ప్రజాపతి దేహాన్ని చూచి 'ఈ సృజింపబడిన పురుషుడు అన్నం అగుగాక' అని పలికాడు. అప్పుడు ప్రజాపతి తన్నే అగ్ని భక్షిస్తాడని భయపడి శరీరరక్షక హోమం చేశాడు. ఈ హోమం చేసేవిధానం 7వ మంత్రంలో విశదం.

ఎనిమిదవ అనువాకం హోతృమంత్రం సామర్థ్యాన్ని నిరూపించేది. ఈ అనువాకంలో మంత్రాలు 6. తృతీయప్రపాఠకం నవమానువాకం వాయుదేవ ఉపాసన స్పష్టం చేస్తుంది. ఈ అనువాకంలోని మంత్రాలు 14. ఈ అనువాకంలో 'వాయువు' యొక్క అనేకనామాలు చెప్పబడ్డాయి. దక్షిణ దిశయందు వీచే వాయువు మాతరిశ్వనామకుడు. పశ్చిమదిక్కున వీచే వాయువు పవమాన నామకుడు. ఉత్తర దిక్కున వీచే వాయువు సవితృనామకుడు సవిత అంటే ప్రేరకుడని అర్థం.

తూర్పుదిక్కున వీచే వాయువు ఉపవదన్తి. ఈ వాయువు ధ్యానంవల్ల విశిష్టఫలాలు కలుగుతాయి. వాయూపాసనమని ఈ అనువాకం 'భిక్షాటన' చేసే వ్యక్తిగా చెప్పింది. భిక్షకుడు ఏ దిక్కు వెళితే ఎలాంటి లాభమో అనుభవపూర్వకంగా తెలుసుకనుకే అటే వెళతాడు. తాను వెళ్ళలేకపోతే తన శిష్యుని పంపుతాడు. ఈ చర్యచేత ఆయాప్రాంతాలవారికి వచ్చే వారెవరో స్పష్టంగా తెలుస్తుందని వివరణ.

తృతీయప్రపాఠకం పదియవ అనువాకం. హోతృమంత్రాలకు కామ్యప్రయోగాన్ని విశదం చేస్తుంది. ఈ అనువాకంలోని మంత్రాలు 2 మాత్రమే. ఈ అనువాకంలోని ఉపాఖ్యానం చిత్రమయింది. ప్రజాపతి సోముని సృష్టించాడు. ఆ సోముడు వేదాలను తన ముష్టిలో దాచాడు. అప్పటికి ప్రజాపతికి ఒక కూతురుంది. ఆ కూతురి పేరు సీత/సావిత్రి. ఈ కూతురు సోముని వలచింది. కాని సోమునికేమో శ్రద్ధపట్ల ఆసక్తి.

ఈ సంగతి తెలిసి సీత/సావిత్రి భగవత్ స్వరూపుని దగ్గరికివచ్చి 'కార్యార్థం వచ్చానంది.' నిన్ను నేను సదా సేవిస్తానంది. ప్రజాపతి ఆమె ఏ కార్యార్థం వచ్చిందో తెలుసుకొన్నాడు. ఆమె కోరిక నెరవేరడానికి ఒక ప్రయోగం చెప్పడు. తానే మంత్రపూతంగా సాగర నామక సుగంధాన్ని తిలకంగా దిద్దాడు. ఆమె సోముని దగ్గరికి వెళ్ళింది. సోముడు ఆమె అలంకారానికి ముగ్ధుడయ్యాడు. అపుడు సీత/సావిత్రి నాపట్ల నీకుగల ప్రీతి తెలియాలంటే పిడికిలి చూపమంది. సోముడు అలా చేశాడు. అతని గుప్పిటిలోని వేదాలనే ప్రేమలాంఛితకుటిగా ఇచ్చేశాడు. లోకంలో భోగం కోరే స్త్రీల నైజవర్తనమిది.

ద్వితీయకాండలో తృతీయప్రపాఠకంలో ఏకాదశోనువాకం. ఈ అనువాకంలో 29 మంత్రాలున్నాయి.

పరమాత్మ జీవాత్మను కలుసుకొందామని ఆత్మనే అని సంబోధిస్తూ పలుమారు పిలిచాడు. అయినా ఆత్మనే తొమ్మిదిసార్లు పలకలేదు. పదవసారి ప్రత్యుత్తరం ఇచ్చిందట. 'భో' అని పరబ్రహ్మకు బదులు చెప్పింది. ఈ కారణాన దశహూత అనిపేరు.

పూజ్యులయిన పితృ ఆచార్యులు తమ స్వకీయసామాన్ని వదలి ఓ తాతా! ఓ ఆచార్య అని పిలిచేటట్లు ఆత్మనే బదులు 'దశహూత' పేరు సార్థకమయింది.

ఈ ప్రసంగం తండ్రి పిలవగనే పలికే పుత్రునిలాగా ప్రీతివంతమయినది. ఇది బ్రహ్మసమీప వర్తిత్వానని స్పష్టం చేస్తుంది.

చతుర్థప్రపాఠకం ఉపహోమాల పూర్వభాగాన్ని తెలియజేసేది. ఈ భాగంలో 8 అనువాకాలున్నాయి. ఈ భాగంలోని మంత్రాలసంఖ్య 30+24+34+25+22+35+30+21= 221. అగ్ని, ఇంద్ర, వాయు, కామ, క్రోధ, భగదేవతల ఉపాసన, యమ, వరుణ, సోమ, ఇంద్రాణి.

శచీదేవి సౌభాగ్యవతి. ఇంద్రాణిపతిన్నే కముండనే సేనలో ఒక భాగము చేతనే శక్తుల ఉత్కర్షంలో జయించును. కాని వెనుక భూపిసైన్య 20 యోజనాలదాకా వ్యాసించివుంది. స్వపతిని సేనాముఖాన ఉంచి వృద్ధి చేయడం ఒక విధి. ఇలాగే అశ్విన్యాదుల కొరకు ప్రార్థన ఓషధప్రార్థన ఇందులో ఒక ధనం.

పంచమ ప్రపాఠకం ఉపహోమాల మంత్రశేషాన్ని విశదీకరించేది. ఈ భాగంలోని అనువాకాలు వాటిలోని మంత్రాలసంఖ్య 10+10+11+15+21+14+17+31=99 ఈ ప్రపాఠకంలోని పంచమోనువాకంలో కలితాత్మక వాక్యాలున్నా అహోరాత్రదేవతారూపులయిన ఇద్దరు భగినులు సంవత్సరాత్మక వస్త్రాన్ని నేస్తున్నారు అన్నారు.

అవి అనువాకంలో ఒక ఓషధి సర్వాభరణ శోభిత అయిన కన్య స్వయంవరార్థం వచ్చి ఎదుట వల్లీరూపంలో సంచరించేలా ఉన్నారు.

పంచమ ప్రపాఠకంలో ఉపహోమాల మంత్రశేషం వర్ణితం. ఈ భాగంలోని అనువాకాలు 8. వీటిలో కవితాత్మక వాక్యాలు అనంతం.

అహోరాత్ర దేవతారూపులయిన ఇద్దరు అక్కా చెల్లెండ్రు సంవత్సరాత్మక వస్త్రాన్ని నేస్తున్నారు. అది సంవత్సరాత్మక వస్త్రం అనాదిసిద్ధం, విస్తీర్ణం, శంకుస్థానీయములయిన ఆరు ఋతువులలో కలది.

గాయకుడు స్వరవిశేషాదులను వీణాదులచే శోధన చేస్తుండగా, అలాంటి నైపుణ్యం గల గాయకులచే సేవింపబడే రాజు పూజింపబడే విధంగా ఉక్తి, ప్రత్యుక్తి రూపమిచ్చి శబ్దాలనేకం చేస్తున్న సూక్ష్మపక్ష విశేషాలతో అరణ్యం శోభితమవుతున్నది.

తీర్థయాత్రలు చేసేవ్యక్తి సాయంకాలం మహావృక్షం కిందవిశ్రమిస్తూ శబ్దాలువిని మహారణ్యం ఆక్రోశిస్తున్నదని భావిస్తాడు.

తైత్తిరీయబ్రాహ్మణంలో చాలపెద్దది ఆరో ప్రపాఠకం. ఇందులో యూపసంస్కారం ప్రయోజనాలకు సంబంధించిన మైత్రావరుణ ప్రైషలు, పర్యగ్నీకరణీయ ఋక్కులు. హోతనుగురించి, మైత్రావరుణ ప్రైష, వరుణుడు చెప్పిన **పురోనువాక్కులు**

పురోడాశస్విష్ట కృత్తుల యాజ్యాలు, మనోతాసూక్తాదులున్నాయి. ఇది ప్రధానంగా కైకిలి సౌత్రామణి యాగానికి సంబంధించిన ప్రపాఠకం.

ఈ ప్రపాఠకంలో 'విషూచిక' వ్యాధిలక్షణాలు చెప్పబడ్డాయి. అలాగే సౌత్రామణి యజ్ఞ స్వరూపస్వభావాలు ఆచరించే విధం వర్ణితం. ఇది సత్సంతానాన్ని ప్రసాదిస్తుందనే ఫలం కూడా ఇక్కడే చెప్పబడింది. అలాగే అభిషేకసమయంలో కూర్చోవడానకి పేముతో చేయబడిన పీటవంటి వస్తువును యాగంలో ఉపయోగిస్తారని, అద్దానికి అసంది అని పేరు చెప్పబడింది. ఈ యాగంలో సంగ్రహీత్రాదులను ఆహ్వానించాలని నియమం. రథంపై నుండి అశ్వం పగ్గాన్ని పట్టుకొనేవాడు సంగ్రహీత అని, సంపాదింపబడిన ధనాన్ని రాజధనాన్ని భాండాగారంలో జాగ్రత్తపరచేవాడు సంగ్రహీత మరో వివరణ సూచింపబడింది. ఈ ప్రపాఠకంలో ఉదకముల విశిష్టతను బండకొయ్య పోలికతో అనువాకం విశదీకరించింది. చౌర్యం చేసిన వ్యక్తి బండకొయ్యలో బంధింపబడి ఆ తరువాత శుద్ధుడయినట్లు ఉదకంవలన వ్యక్తులు పాపరహితులవుతారని వివరణ. అలాగే సరస్వతి, ఇత, భారతి అను స్త్రీ దేవతలు సేచకుడయిన పురుషుని పత్నులు సేవించేలాగున ఇంద్రుని సేవిస్తారని మరో వివరణ. వీరందరు హవిస్సుచే వృద్ధినొందినవారే. ఈ ప్రపాఠకం చివర ఋతువులు ఏఏదేవతలతో కలిసి ఇంద్రుని సేవిస్తారో అనడాన్ని విపులంగా చర్చించింది. మచ్చుకు శరదృతువులతో కలిసిన ఋభునామక దేవతలు ఆయుష్యాన్ని సంపాదించారని వివరణ.

సప్తమ ప్రపాఠకంలోని అనువాకాలలో దర్శపూర్ణమాస యాగానికి సంబంధించిన ప్రాయశ్చిత్తాలు చెప్పబడ్డాయి. ఈ ప్రపాఠకానికి అచ్ఛిద్రమని పేరు. ఇందులో చెప్పబడ్డ మంత్రాలు యజ్ఞఛిద్రాలను పోగొట్టేవి కావడం కారణం. అగ్నిహోత్రసాన్నాయ్య ప్రాయశ్చిత్తాలు ఐష్టికయాజమాన మంత్రాలు దర్శపూర్ణమాసేష్టి మంత్రాలు, దీక్షాంగభూత మంత్రాలు, పశు విషయ ప్రాయశ్చిత్తాలు, అభిషయ, సౌమిక ప్రాయశ్చిత్తాలు, అవబృధ విశేషాలిందు విస్తారంగా వర్ణితం. ఇందులో నవనామక ఏకాహ విశేషాలు చెప్పబడ్డాయి.

బృహస్పతి, వైశ్య, బ్రహ్మం, సోమ, పృథ్వి, శోసవ, ఓదనసవాలు అలాగే రాజ్యాభిషేక హోమమంత్రాలు, ఏపనార్ధమంత్రాలు, విషునాఖ్య ఏకాహత్రయ విశేషాలు చెప్పబడ్డాయి. అలాగే విషునాఖ్య హోమవిశేషాలకు సంబంధించిన ఒక వృత్తాంతం ప్రస్తావితం.

ఒకప్పుడు రాజ్యమేలే ఇంద్రునికి మరుతానామకాలు కప్పం కట్టంలేదు. ఇంద్రుడు 'విఘన' క్రతు విశేషాన్ని తెలుసుకొని ఆచరించాడు. ఆ క్రతువు కారణంగా ప్రజలు కరప్రదాన స్తంభన రూప ప్రాతికూల్యాచరణాన్ని విఘాతం చేశాడట. విహన్తి అనేన అనే వ్యుత్పత్తిచే విఘనకర్మకు విఘనమనే పేరు స్థిరపడింది. వరప్రదానస్తంభనము – కప్పము నిచ్చుటను స్తంభింపచేయుట అనే నిర్వచనమునకు సరిపోయిన కర్మమిది.

ద్వితీయకాండ సప్తమ ప్రపాఠకంలో నవనామక ఏకాహవిశేషాలు చెప్పబడ్డాయి. ఈ ప్రపాఠకంలోని అనువాకాలు 18 వీటిలోని మొత్తం మంత్రాలు.

ఈ ప్రపాఠకంలో 'నవ' అనే పేరుగల ఏకాహ యజ్ఞాలు చెప్పబడ్డాయి. అవి బృహస్పతిసవం వైశ్యసవం, బ్రాహ్మణసవం, సోమసవం, పృధ్వోసవం, గోసవం, ఓదనసవం, పంచశరదీయవిధి, అగ్నిష్టుత్ ఇంద్రస్తుత్, ఆప్తోర్యామవిధి, రాజ్యాభిషేకవిధి, విఘనక్రతువులు ప్రస్తావితాలు.

ద్వితీయఖండం అష్టమప్రపాఠకం కామ్య పశుయాజ్యపురోనువాక్యలను విశదీకరించేది. ఈ ప్రపాఠకంలో వాయవ్యాది పశుసుక్తాలు, వశది పశుసూక్తాలు, సౌమ్యాదిపశుసూక్తాలు, అభిమాతి హేంద్రాది పశుసూక్తాలు, ఐందాగ్ని పశ్వాదుల సూక్తాలు, సావిత్రాది పశుసూక్తాలు, అన్నార్థ పశుసూక్తాలు శుక్ల కృష్ణ పశ్వాదుల సూక్తాలున్నాయి.

మొదటి దానిలో 18 మంత్రాలు రెండవదానిలో 23 మంత్రాలు మూడవదానిలో 24 మంత్రాలు, నాలుగవదానిలో 22 మంత్రాలున్నాయి. ఐదవ దానిలో 23మంత్రాలున్నాయి.

రెండవ అనువాకం వశాది పశుసూక్తాలను వివరించేది. ఈ అనువాకంలోని మంత్రాలు 23. ఈ అనువాకంలో ఇంద్ర, అగ్ని సూక్తులున్నాయి. చివర బృహస్పతి గొప్పతనం కీర్తింపబడింది.

బృహస్పతి దేవతలకంటె ముందు పుట్టినవాడు స్వర్గరూపమయిన ఆకాశంలో ఇతరుల ప్రకాశంకంటె మిన్నగా ప్రకాశించేవాడు. వేదశాస్త్రాలచే ప్రస్తుతమయిన ముఖం కలవాడు. అతడే సప్తజిహ్వుడయి హోమకాలంలో హవిస్సును స్వీకరించేవాడు. అతడు అందరిలో బలయుక్తుడు, ధనాన్ని, **బహుగోమంత్రాలను,** ప్రౌఢములయిన గోగృహాలను జయించినవాడు, వర్షాలను ప్రసాదిస్తు స్వర్గాన్ని ప్రత్యావృత్తి రాహిత్యంతో పొందినవాడు. అంటే సదా సర్వదా ఉండే భాగ్యం అతనిదే అనే భావం.

ఈ సూక్తం చివర సరస్వతీనది స్వరూపం వర్ణితం. తన అలలో ఒడ్డునగల పర్వతాల మూలాలను తామరతూళ్ళలా భగ్నం చేసింది. సరస్వతి అలలు ప్రబలములు అతిస్థూలములు అయిన సరస్వతిని సదా ధ్యానింపమని విజ్ఞాపనతో ఈ అనువాకం ముగిసింది.

ఆరవ అనువాకంలో సావిత్రాదిపశువుల సూక్తాలు చెప్పబడ్డాయి. ఈ అనువాకంలోని మంత్రాలు 24. ఈ అనువాకంలో సూర్య, మిత్రావరుణుల, రుద్రదేవాదుల సూక్తాలున్నాయి.

సూర్యుడు ఒకప్పుడు కృష్ణరూపము మరియొక వేళ రక్తరూపములు, ఇంకొకవేళ తెల్లని రూపాలు ధరించి సంచరిస్తాడు. సూర్యుడు ఆకాశగామి కనుక పక్షిసాదృశ్యుడు. విశ్వదేవశబ్దం వసురుద్రాదిశబ్దంలాగా గణవిశేషసూచకం. వీరవంతము, గోమంతమునైన సౌభాగ్యాన్ని కర్మవిశేషాన్ని, మణిముక్తాది ధనాన్ని మాకోసం సంపాదింపుడని ప్రార్థన.

మిత్రావరుణులార! మీరు సదా కలిసివుండేవారు, నిత్య తరుణులు. జీవనం కోసం మీ బాహువులను చాచి రక్షించుడని వందనం.

రుద్రదేవా! మా కొసగిన ఓషధములచే మేము శతసంవత్సరములు బ్రతుకుదుము గాక! మేము శోభనాసత్యయుక్తులమై యజ్ఞంలో ప్రౌఢమయిన స్తోత్రాలను పఠిస్తాం. ఈ 24వ మంత్రం చివర వివరణగా ఏఏ సూక్తం దేని దేనికి పురోనువాక్యమై, యజ్ఞమై విస్తరింపబడి చెప్పబడింది.

ఈ అనువాకంలో సర్వాభరణ శోభిత అయిన కన్య స్వయంవరార్థం వచ్చిన వరుల ఎదుట సంచరించేలాగున 'తల్లి' కనబడుతున్నదట.

7వ అనువాకంలో సౌర్యాది పశువుల సూక్తాలున్నాయి. ఈ అనువాకంలోని మంత్రాలు 27. ఈ అనువాకంలో కవితాత్మక వాక్యాలు చాల కనిపిస్తాయి.

సూర్యునికి ఒక కుమార్తె. ఆమెను వరించడానికి దేవతని భావించిన అశ్వినులే ఆమెకు అనురక్తులయ్యారు. అశ్వినులు ఆపదలనుండి ఉద్ధరించేవారు. వ్యాపారవిశేషంచేత తీరానికి చేరవలసిన నావ ఒకవేళ సముద్రంలో మునిగినా ఆ మునకలోని 'భోజ్యనామకుని' ఉద్ధరించేవారు అశ్వినులే. అశ్వినులే పశురూపమయిన హవిస్సుచే మీకు సేవచేసే యజమానునికి పుత్రపౌత్రాది రూపక ప్రజతోకూడిన భాగ్యాన్ని శతసంవత్సర పర్యంతమయిన ఆయువును అనుగ్రహిస్తాడనే అంశం వర్ణితం. దేవేంద్రుడు వృత్రాసురుని నశింపచేసిన కారణాన చంద్రమండల రూపమయిన ప్రకాశం మీకు దక్కిందని అశ్వినులకు చెప్పడం విశేషం.

అష్టమోనువాకంలో 33 సూక్తాలున్నాయి. ఈ అనువాకంలో వేహతాది పశువుల సూక్తాలు ప్రస్తావింపబడ్డాయి.

గోవు నిచ్చేవాడు తిరోభూతుడు కావడంలేదు. ఇవ్వడమనే కర్మవలన పుణ్యవంతుడవుతున్నాడు. పురోభివృద్ధినందుతున్నాడు. ఇంద్రుడు యాగకర్తకు, యాగకాలంలో హవిస్సును పూరించేవారికి గోవునిచ్చిన ఫలాన్ని ప్రసాదిస్తున్నాడని ఒక వివరం. అలాగే మా గోరక్షణలో అఘశంసుడు అశక్తుడగుగాక! అనే ఆశంస చెప్పబడింది.

ఈ అనువాకంలో శ్రద్ధాసూక్తముంది. సముద్రాన్నిగాని, నదినిగాని దాటడానికి నావ సాధనమయినట్లు పరబ్రహ్మ చేరుకోవడానికి 33 దేవతలు. ఇంద్ర, ప్రజాపతులు, సమస్త స్థావర జంగమాలున్నాయనే ఉపాయం చెప్పబడింది.

ఈ అనువాకంలోనే అన్నం మహత్తు చెప్పబడింది. లోకంలో ఇరువురు మాత్రమే పురుషులు. ఒకరు దాత, మరొకరు అదాత. దాతయే అన్నాన్ని నిలువ చేసుకొని తినేవాడు. ఈ అనువాకంలో దానం చేయబడే అన్నం వృద్ధినొందుతుందని చెప్పబడింది.

తొమ్మిదవ అనువాకం 'శుక్లకృష్ణ పశ్వాదుల' సూక్తాలను వివరించేది. ఈ అనువాకంలోని మంత్రాలు 28. ఈ అనువాకంలో సూర్యచంద్రగమన విశేషాలు విశదీకరింపబడ్డాయి.

ఒకప్పుడు సర్వజగత్తు తమస్సుతో నిండివుండేది అదొక మృత్పిండంలా కనించేది. ఒక బీజంలో వృక్షం గూఢంగా ఉండేవిధంగా జగత్తు ఉండేదని ఉపమతో వర్ణితం. ఈ అనువాకంలో అదితిపుత్రుడయిన 'భగదేవుడు' ప్రస్తావితుడు. అతడే కర్మానుష్ఠానమయిన బుద్ధిని ప్రసాదించేవాడు. ఈ భగదేవుని అనుగ్రహంవలననే ఉషఃకాలదేవతలు ప్రకాశిస్తున్నారు. వేగవంతములయిన గుర్రాలు రథాన్ని లాగేవిధంగా ఉషఃకాలదేవతలు భగదేవుని ఈ కర్మయందు ఆహ్వానింతురుగాక అని వర్ణన. ఈ అనువాకంలో కృశించిన దూడ, కురూపమయిన వత్సను శోభనావయవము కలిగినట్లు చేయుడనే విన్నపం కనిపిస్తుంది.

ఈ సంపుటంలో ఆలంకారిక వచనాలు. ఉర్ణాసూత్రేణ కవయోవయన్తి 2.6.4.

గొఱ్ఱెల కాపరులు గొఱ్ఱెబొచ్చుతో కంబళిని నేసేవిధంగా ఊహ, అపోహ. కుశలురు, విద్వాంసులయిన ఋత్విజులు తన మనస్సుచే ప్రయోగము సర్వము ఆలోచించి సౌత్రామణియాగ విస్తారాన్ని నిష్పన్నం చేస్తున్నారు. (పుట 351), కులిదఙ్గయవమన్తో యవం చిత్ (పుట 336).

కృషికులు యవ, గోధూమాది ధాన్యాలతో ఇది పండినది, ఇది పండనిది అని వేరు చేసి పండిన ధాన్యాన్ని కోసేవిధంగా యజ్ఞాలకు నమస్కరించని నాస్తికులను, నమస్కరించే ఆస్తికులను వేరు చేయుదురు. 2.6.1.6. అదో గిరిభ్యో అధియత్రధావసి సగ్ం శోభమానా కన్వేన 2.5.6.11.

ఓషధీ! సర్వాభరణ శోభితయైన కన్య స్వయంవరానికి విచ్చేసిన వరులయెదుట సంచరించేలాగా నీవు పర్వతముల సమీపమున నుండి ప్రత్యక్షమగు విధమున అధికమగు వల్లీరూపమై ప్రసరించుచున్నావు (పుట. 311) విన ఇన్ద్రమృధోజహి కనిఖునదివ సాపయన్ 2.4.6., భూమిలో నిక్షిప్తమయిన ద్రవ్యాన్ని ఎక్కువగా త్రవ్వి పుత్రునికి ఇచ్చేలాగా నీవు కూడా కన్యారత్నాన్ని మా కొసగుము (పుట 246).

ఈ వైదిక గ్రంథాన్ని స్వరసహితంగా సవ్యాఖ్యానంగా శ్రీవారికి సమర్పించిన మహనీయులు బ్రహ్మశ్రీ రామవరపు కృష్ణమూర్తిగారికి శతాధిక వందనములు. ఈ గ్రంథాన్ని రూపకల్పన చేసిన తరువాత ప్రూఫులను చక్కగా సరిచూసిన డా॥ తులసి సావిత్రి, డా॥ భారతి, డా॥ వి.గోపాలకృష్ణమూర్తి గార్లకు సాదరధన్యవాదములు.

– డా॥ఆకెళ్ళ విభీషణశర్మ

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే

ప్రథమో ఽనువాకః

1. మంత్రము : **అఙ్గిరస్వై సత్రమాసత । తేషాం పృశ్నిర్ఘర్మధుగాసీత్ । సర్జీషేణాజీవత్ । తే ఽబ్రువన్ । కస్మై ను సత్రమాస్మహే। యే ఽస్యా ఓషధీర్న జనయామ ఇతి ।తే దివోవృష్టి మసృజన్త ।యావన్తః స్తోకా అవాపద్యన్త। తావతీ రోషధయో ఽజాయన్త, ఇతి ।**

వేదార్థదీపిక

అవతారిక: ఆధానము, వాజపేయము, రాజసూయము, కొన్ని ఇతరములైన కర్మశేషములు తైత్తిరీయ బ్రాహ్మణమునందలి ప్రథమ కాండమునందు చెప్పcబడినవి. ఈ ద్వితీయ కాండమునందు అగ్నిహోత్రము, ఆరణ్యకమునందు ఆమ్నాతములైన హోతృమంత్రములకు బ్రాహ్మణము, ఉపహోమార్థములైన మంత్రములు మున్నగునవి చెప్పcబడుచున్నవి. ఈ ప్రథమానువాకమునందు అగ్నిహోత్రమునందలి ఉపోద్ఘాతము చెప్పcబడుచున్నది. ఈ కాండమందు ఎనిమిది ప్రపాఠకములు కలవు.

అర్థము : అఙ్గిరసఃచతుర్థవేద ప్రవర్తకుcడైన ఆచార్యునియొక్క కులమునందు సముత్పన్నులైన మహర్షులు, సత్రమ్ ఆసత వైసత్రయాగము ననుష్ఠించిరి. తేషామ్వారికి, పృశ్నిఃశ్వేతగోవు, ఘర్మధుక్ప్రవర్గ్య హవిస్సు నొసcగునదిగా, ఆసీత్ఉండెను. సాఆ శ్వేతగోవు ఋజీషేణరసమును పిండి పడవైచిన సోమలతయొక్క కాcడచేత, అజీవత్జీవించెను. తేఆ అంగిరసులు, అబ్రువన్పరస్పరము సంభాషించుకొనిరి. యే వయమ్ఏ మనము, అస్యాఃఈ గోవుయొక్క, (భక్షణాయభక్షణమునకై,) ఓషధీఃఓషధులను(తృణ విశేషములను), న జనయామఃఉత్పాదింపcజేయలేకపోవుచున్నామో, తే వయమ్ఆ మనము, కస్మైఏ ప్రయోజనమునకై, సత్రమ్ ఆస్మహే నుసత్రయాగము ననుష్ఠించుచున్నామో కదా!'', ఇతిఅని, అబ్రువన్మాట్లాడుకొనిరి. తేవారు, దివఃదివినుండి, వృష్టిమ్వర్షమును, అసృజన్తసృష్టించిరి (పుట్టించిరి). యావన్తఃస్తోకాఃఎన్ని జలబిందువులు, అవాపద్యన్తపొందcబడినవో, తావతీఃతావత్యఃఓషధయఃఅన్ని ఓషధులు, అజాయన్తపుట్టినవి.

తాత్పర్యము : ప్రతిపాద్యమైన అర్థమును బుద్ధియందు సంగ్రహపఱచుకొని అందుకై చేయునట్టి అర్థాంతర వర్ణనము ఉపోద్ఘాత మనcబడును. ఇచట ప్రతిపాద్యమైన అగ్నిహోత్ర కర్మను బుద్ధియందు పదిలపఱచుకొని శ్రుతి ప్రథమమున ఆ అగ్నిహోత్ర కర్మ ప్రశంసను చేయుచున్నది. మహాభాగులైన పితృదేవతలు కూడ అగ్నిహోత్ర కర్మయందు హవిర్భాగమును ప్రార్థించుచున్నారనcగా, అగ్నిహోత్రముయొక్క మాహాత్మ్యమెంత గొప్పదియో? ప్రత్యేకముగ చెప్పవలెనా? అని ప్రశంస. అందుకై శ్రుతి యిచట ఒక ఆఖ్యాయికను చెప్పినది.

అంగిరోమహర్షి చతుర్థ (అథర్వ) వేద ప్రవర్తకుఁడైన ఆచార్యుఁడు. అతని కులమందు సముత్పన్నులైన వా రందఱు అంగిరసు లనఁబడుచున్నారు. వారు సత్రయాగము చేయుచుండఁగా వారియొక్క శ్వేతగోవు అరణ్యమందు గడ్డి దొరకక రసమును పిండి పడవైచిన సోమలతను భక్షించుచు జీవించుచుండెను. కృపాళువులైన ఆ అంగిరసులు వారిలో వారు ఇట్లు సంభాషించుకొనిరి. ''మనము గో గ్రాసమునకై తృణవిశేషములను కూడ ఉత్పత్తి చేయలేకపోవుచున్నాము. ఇఁక ఏ ప్రయోజనముకొఱకు ఈ సత్రయాగము ననుష్ఠించుచున్నాము? సమృద్ధికాములు కదా సత్రయాగము ననుష్ఠించవలయును! గోగ్రాసమును కూడ సంపాదించుట కశక్తులమైన మనకు ఏమి సమృద్ధి కలుగఁగలదు?'' అని యీ విధముగ సంభాషించుకొని కారీర్యాది యాగముల ననుష్ఠించి సంపాదించిన వృష్టియందు ఎన్ని జలబిందువులు లభించినవో, అన్ని ఓషధులు ఉత్పన్నము లైనవి.

2. మంత్రము : తా జాతాः పితరో విషేణాలిమ్పన్ (౧) । తాసాం జగ్ధ్వా రుప్యన్త్యైత్ । తే కబ్రువన్ । క ఇదమిత్థమకరితి । వయం భాగధేయమిచ్ఛమానా ఇతి పితరో కబ్రువన్ । కిం వో భాగధేయమితి । అగ్నిహోత్ర ఏవ నో కప్యస్త్విత్యబ్రువన్ । తేభ్య ఏతద్భాగధేయం ప్రాయచ్ఛన్ । యద్ధుత్వా నిమార్ష్టి । తతో వై త ఓషధీ రస్వదయన్, ఇతి ।

అర్థము : జాతాः తాः=పుట్టిన ఆ ఓషధులను, పితరః=పితృదేవతలు, విషేణ=విషముచే, అలిమ్పన్=పూసిరి. తాసామ్=ఆ ఓషధులలో, (కియదపి తృణమ్=ఏదియో తృణమును,) జగ్ధ్వా=భక్షించి, సా=ఆ గోవు, రుప్యన్తీ=పీడితయై, ఐత్=సత్రయాగమును గూర్చి వచ్చెను. కః=ఎవఁడు, ఇదమ్ ఇత్థమ్ అకః=దీనిని ఈ విధముగఁ జేసెను? అని, తే అబ్రువన్=ఆ అంగిరసులనుకొనిరి (విచారించిరి). 'వయమ్=మేము, భాగధేయమ్=యాగహవిర్భాగమును, ఇచ్ఛమానాः=కోరుచున్నవారమై, అకుర్మ=చేసితిమి' ఇతి=అని, పితరః=పితృదేవతలు, అబ్రువన్=పలికిరి. వः=మీకు, కిం భాగధేయమ్=ఏ యజ్ఞహవిర్భాగము?, ఇతి=అని, అప్యచ్ఛన్=అంగిరసు లడిగిరి. అగ్నిహోత్రే ఏవ=అగ్నిహోత్ర యాగమునందే, నः అపి=మాకుఁగూడ, అస్తు ఇతి=హవిర్భాగము ఉండవలెనని, అబ్రువన్=పితరులు పలికిరి. యత్=ఏ హవిస్సును, హుత్వా=హోమముచేసి, నిమార్ష్టి =లేపము మార్జనము చేయఁబడినదో, ఏతత్ భాగధేయమ్=ఈ హవిర్భాగమును, తేభ్యः=ఆ పితరులకొఱకు, ప్రాయచ్ఛన్=ఒసఁగిరి. తతः వై=ఆ లేపమార్జన భాగమువలననే, తే=తుష్టులైన ఆ పితరులు, ఓషధీः=ఓషధులను, అస్వదయన్=(విషమును తొలఁగించి) స్వాదువులనుగాఁ జేసిరి.

తాత్పర్యము : ఇచట శ్రుతి అగ్నిహోత్ర ప్రశంసా ప్రసంగముచే పితృదేవతలకు లేపమార్జనమును విధించుచున్నది. పితృదేవతలు పుట్టిన ఆ ఓషధులను విషముచే పూసిరి. ఆ అంగిరసుల గోవు విషలేపితములైన ఆ ఓషధులలో

ఏదియో ఒక తృణమును భక్షించి విషదోషముచే పీడితయై సత్రయాగమును చేరెను. ఆ గోవును చూచి ఆ యంగిరసులు ఎవఁడు ఈ విధముగఁ జేసెను? అని ఆలోచించిరి. హవిర్భాగమును కోరినమేమే ఈ విధముగఁ జేసితిమని పితరులు చెప్పఁగా, వారి యభీష్టము ననుసరించి అగ్నిహోత్ర క్రతువునందే అంగిరసులు వారికి హవిర్భాగము నొసఁగిరి. అనఁగా హవిస్సును హోమము చేసి ఆ హవిర్లేపమును పితృదేవతలకు మార్జనము చేసిరి. లేపమార్జన భాగముచే సంతుష్టులైన ఆ పితరులు విషమును తొలఁగించి ఆ ఓషధులను స్వాదువులనుగాఁ జేసిరి. ఈ లేపమార్జనమును సూత్రకారుఁడు ఈ విధముగ స్పష్టీకరించెను.- ''ప్రాచీనావీతీ స్వధా పితృభ్యః పితృభ్యో ఽధ్యేతి దక్షిణేన వేదిం భూమ్యాం లేపం నిమృజ్య'' యజమానుఁడు ప్రాచీనావీతియై 'స్వధా పితృభ్యః పితృభ్యో ఽధ్యేత్య' అని పఠించుచు భూమియందు వేదికి దక్షిణ భాగమున హవిర్లేపమును మార్జనము చేయవలెను.

3. మంత్రము : **య ఏవం వేద (౨) । స్వదన్తే ఽస్మా ఓషధయః, ఇతి ।**

అర్థము : యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, అస్మై=ఇతనికొఱకు, ఓషధయః=ఓషధులు, స్వదన్తే=స్వాదువులగుచున్నవి.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఏతద్విషయ వేదనమును ప్రశంసించుచున్నది. ఈ పూర్వోక్త విధముగ తెలిసికొనినవానికి ఓషధులు స్వాదువులగును.

4. మంత్రము : **తే వత్స ముపావాసృజన్ । ఇదం నో హవ్యం ప్రదాపయేతి । సో ఽబ్రవీద్వరం వృణై । దశ మా రాత్రీర్ధాతం న ధోహన్ । ఆసంగవం మాత్రా సహ చరాణీతి । తస్మాద్వత్సం జాతం దశ రాత్రీర్న దుహన్తి । ఆ సంగవం మాత్రా సహ చరతి । వారే వృతగ్ం హ్యస్య । తస్మాద్వత్సగ్ం సగ్ం సృష్టదయగ్ం రుద్రో ఘాతుకః । అతి హి సంధాం ధయతి (౩), ఇతి ।**

అలిమ్పన్వేద ఘాతుక ఏకం చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ప్రథమ ప్రపాఠకే ప్రథమో ఽనువాకః ॥౧ ॥

అర్థము : హే వత్స!=ఓ గోవత్సమా!, నః=మాకొఱకు, (స్తనపాన పూర్వకమ్=స్తనపాన పూర్వకముగ, గాం దోహయిత్వా=గోవును పితికింపఁజేసి, ప్రవర్గ్యార్థమ్=ప్రవర్గ్యము (యాగము)కొఱకు, ఇదం హవ్యమ్=ఈ పయోరూప హవిస్సును, ఇత్థమ్=ఈ విధముగ, ప్రదాపయ=ఇప్పించుమ, ఇతి=అని, (వదన్తః=చెప్పుచున్నవారై,) తే=ఆ యంగిరసులు, వత్సమ్=దూడను, ఉపావాసృజన్=పాశము నుండి

విడిపించి మాతృసమీపమునకు ప్రేరణచేసిరి (తోలిరి). జాతం మా=పుట్టిన నన్ను, (దృష్ట్వా=చూచి,) దశ రాత్రీః=పదిరాత్రులు (దినములు), న దోహన్=పాలు పితుకరాదు. ఆ సంగవమ్=సంగవకాల పర్యంతము, మాత్రా సహ=తల్లితో కూడ, సంచరాణి ఇతి=సంచరింతునని, వరం వృణై=వరమును కోరుదును, ఇతి=అని, సః=ఆ గోవత్సము, అబ్రవీత్=పలికెను.

తస్మాత్=ఆ కారణమువలన, జాతం వత్సం దృష్ట్వా=పుట్టిన దూడను చూచి, దశ రాత్రీః=పది రాత్రులు (దినములు), న దుహన్తి=గోవునుండి పాలు పితుకుట లేదు. ఆ సంగవమ్=సంగవకాల పర్యంతము, మాత్రా సహ=తల్లితో కూడ, చరతి=దూడ సంచరించుచున్నది. అస్య=ఈ వత్సమునకు, వారే వృతం హి=కోరుకొనcబడిన వరము కదా! హి=ఏ కారణమువలన, యః=ఏ వత్సము, సంధామ్=సంగవకాల పర్యంతమే అనెడి తన మాటను, అతి=అతిక్రమించి, ధయతి=స్తనపానము చేయుచున్నదో, తస్మాత్=ఆ కారణమువలన, సంసృష్టధయమ్=తల్లితో కూడ విడువcబడినదై స్తనపానము చేయుచున్న, ఏనం వత్సమ్=ఈ దూడను గూర్చి, రుద్రః=క్రూరదేవుcడు, ఘాతుకః=హింసకుcడు, భవతి=అగుచున్నాcడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి పూర్వోక్త ధేను ప్రసంగమువలన బుద్ధిస్థమైన వత్సవిషయ ధర్మమును సూచించుచున్నది. 'ఓ వత్సమా! మాకొఱకు స్తనపాన పూర్వకముగ గోవునుండి పాలు పితికింపcజేసి ప్రవర్గ్య కర్మ కొఱకు ఈ పయోరూప హవిస్సు నీ విధముగ ఇప్పించుము' అని అంగిరసులు చెప్పుచున్నవారై దూడను పాశమునుండి విడిపించి గో సమీపమునకు పంపిరి. ఆ వత్సము ఈ విధముగ వరము కోరుకొనెను.- 'పుట్టిన నన్నుc జూచి (నేను పుట్టిన నాటినుండి) పది దినములు గోవునుండి పాలు పితుకరాదు. ప్రతిదినము పాలు పితికిన పిమ్మట సంగవకాల పర్యంతము తల్లితో కూడ సంచరింతును.' వత్సము ఈ విధముగ వరమును కోరుటవలన శ్రుతి స్మృత్యభిజ్ఞులైన శిష్టులు దూడ పుట్టిన యనంతరము పది దినములు గోవునుండి పాలు పితుకుచుండుటలేదు. దూడను సంగవకాల పర్యంతము తల్లితో కూడ విడుచుచున్నారు.

సంగవకాల పర్యంతమే తల్లితో కూడ సంచరింతునని దూడ వరమును కోరుటవలన సంగవకాలానంతరము అగ్నిహోత్ర కర్మకొఱకైన ధేనువుతో కూడ విడువcబడిన దూడ స్తనపానము చేయుచున్నచో, ఆ దూడను క్రూరుcడైన అగ్ని హింసించును. ఈ వత్సము సంగవకాల పర్యంతమే అని తాను పలికిన మాట నతిక్రమించి స్తనపానము చేయుచో, దానిని రుద్రుcడు హింసించుట (చంపుట) యుక్తమే. సంగవకాలానంతరము దూడ పాలు కుడిచినచో రాత్రియందు అగ్నిహోత్రకర్మకై పయోరూప హవిస్సు సంభవించదు కదా! ఇచట మూcడు ధర్మము లవగతము లగుచున్నవి.- **(1)** దూడ పుట్టిన యనంతరము పది దినములు క్షీరమును గ్రహించరాదు. **(2)** ప్రతిదినము సంగవకాల పర్యంతము తల్లితో కూడ దూడను విడువవలెను. **(3)** సంగవకాలానంతరము దూడను మాతృ సమీపమునుండి తొలcగించవలెను.

ప్రథమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే

ద్వితీయో ఽనువాకః

1. మంత్రము : ప్రజాపతి రగ్ని మసృజత । తం ప్రజా అన్వసృజ్యన్త । తమభాగ ఉపాస్త । సో ఽస్య ప్రజాభి రపాక్రామత్। తమవరుత్సమానో ఽన్వైత్। తమవరుధ న్నాశక్నోత్ । స తపో ఽతప్యత । సో ఽగ్ని రుపారమతాతాపి వై స్య ప్రజాపతిరితి। స రరాటాదుదసృష్ట (ం) తద్ఘృత మభవత్ । తస్మాద్యస్య దక్షిణతః కేశా ఉన్మృష్టాः । తాం జ్యేష్ఠలక్ష్మీ ప్రాజాపత్యేత్యాహుः । యద్రరాటా దుదమృష్ట । తస్మాద్రరాటే కేశా న సన్తి । తదగ్నౌ ప్రాగృహ్ణత్ । తద్వ్యచికిత్సత్ । జుహవానీ మాహైషా మితి । తద్వీచికిత్సాయై జన్మ, ఇతి ।

వేదార్థదీపిక

అవతారిక: ప్రథమానువాకమునందు అగ్నిహోత్ర కర్మకు ఉపోద్ఘాతము చెప్పఁబడినది. ఈ ద్వితీయానువాకమునందు అగ్నిహోత్ర కర్మ నిరూపించఁబడుచున్నది.

అర్థము : ప్రజాపతిः=ప్రజాపతి, అగ్నిమ్=అగ్నిని, అసృజత=సృజించెను. తమ్ అను=సృజించఁబడిన ఆ యగ్ని ననుసరించి, ప్రజాः=ప్రజలు, అసృజ్యన్త=సృజించఁబడిరి. సः=ఆ అగ్ని, అభాగः=అగ్నిహోత్రహవిర్భాగ రహితుఁడై, తమ్=ఆ ప్రజాపతిని, ఉపాస్త=(కొంతకాలము) సేవించెను. సः=ఆ అగ్ని, ప్రజాభిः=ప్రజలతో కూడ, అస్య=ఈ ప్రజాపతినుండి, (పంచమ్యర్థే షష్ఠీ) అపాక్రామత్=తొలఁగిపోయెను. తమ్=ఆ యగ్నిని, అవరుత్సమానः=నిరోధింప నిచ్ఛ కలవాఁడై, ప్రజాపతిः=ప్రజాపతి, అన్వైత్=అనుసరించి వెళ్ళెను. తమ్=ఆ యగ్నిని, అవరుధన్=అవరోధించుచు (అవరోధించుటకు), న అశక్నోత్=శక్తుఁడు కాకపోయెను. సः=ఆ ప్రజాపతి, తపఃతప్యత=తపస్సు నాచరించెను. స్యఃప్రజాపతిः=ఆ ప్రజాపతి, అతాపివై ఇతి=అలసటచే సంతాపమును పొందినవాఁడే ఆయెనని, సः అగ్నిः=ఆ యగ్ని, ఉపారమత=పలాయనమునుండి విరమించెను.

సः=అలసట చెందిన ఆ ప్రజాపతి, రరాటాత్=నుదుటినుండి, అమృష్ట=స్వేదజలమును తుడిచెను. తత్=ఆ స్వేదజలము, (చెమట), ఘృతమ్=ఆజ్యము, అభవత్=ఆయెను. తస్మాత్=ప్రజాపతి లలాట దక్షిణ భాగమునఁ గల స్వేదజలమును అమంగళమని భావించి తుడుచుటవలన, యస్య=ఏ పురుషునియొక్క, దక్షిణతः=లలాట దక్షిణ భాగమునుండి, కేశాः=కేశములు, ఉన్మృష్టాः=ఊర్ధ్వములై పెనుక అవనతములై పుట్టుచున్నవో, తామ్=ఆ కేశోత్పత్తిని, ప్రాజాపత్యా=ప్రజాపతి సంబంధినియైన,

జ్యేష్ఠలక్ష్మీతి = జ్యేష్ఠలక్ష్మియని, ఆహుః =అభిజ్ఞులు చెప్పుచున్నారు. యత్ =ఏ కారణమువలన, అయమ్ =ఈ ప్రజాపతి, రరాటాత్ =నుదుటినుండి, ఉదమృష్ట =ఉన్మార్జనము చేసెనో, తస్మాత్ =ఆ కారణమువలన, రరాటే =లలాటమునందు, కేశాః =కేశములు, న సన్తి =ఉండుట లేదు.

తత్ =ఆ ఉత్పన్నమైన ఘృతమును, అగ్నౌ =అగ్నియందు, హోతుమ్ =హోమముచేయుటకై, ప్రాగృహ్ణాత్ =హస్తమునందు గ్రహించెను. తత్ జుహవాని ౩ మాహోషామ్ ౩ ఇతి =స్వేదజల మపవిత్ర మగుటచే ఆ ఘృతమును హోమము చేయుదునా? చేయకుందునా? అని, వ్యచికిత్సత్ =సందేహించెను. తత్ =అప్పుడు, విచికిత్సాయై =విచికిత్సయొక్క, జన్మ =జన్మము, సంపన్నమ్ =సంపన్న మైనది. వివిధస్య కేతనస్య =జ్ఞానస్య ఇచ్ఛా, విచికిత్సా =వివిధమైన జ్ఞానముయొక్క ఇచ్ఛ విచికిత్స యనఁబడును. కోటిద్వయాత్మకమైన సందేహమని యర్థము.

తాత్పర్యము : అగ్నిహోత్ర కర్మను నిరూపించుటకు ముందుగా ప్రథమమున ఇచట శ్రుతి స్వాహాకారముయొక్క ఉత్పత్తిని చెప్పుటకై ఆఖ్యాయికను చెప్పుచున్నది.- ప్రజాపతి అగ్ని నిసృజించి వెంటనే ప్రజలను సృష్టించెను. అప్పుడు అగ్ని హవిర్భాగ రహితుఁడే అయి కొంతకాలము ప్రజాపతిని సేవించి ఖిన్నుఁడై ప్రజలతో కూడ ఆ ప్రజాపతినుండి తొలఁగి పాఱిపోయెను. ఆ యగ్నిని నిరోధించుటకై యిచ్ఛయించినవాఁడై ప్రజాపతి వెనువెంటనే వెళ్లి పాఱిపోవుచున్న ఆ యగ్ని నవరోధించుటకై అశక్తుఁ డాయెను. అశక్తుఁడైన ఆ ప్రజాపతి శ్రమచేత సంతాపము నొందెను. అప్పు డగ్ని అతనినిఁ జూచి ప్రజాపతి శ్రమచే సంతప్తుఁ డాయెనని యనుచు పరుగెత్తుటను విరమించెను.

ఆ ప్రజాపతి తన లలాటమునకు దక్షిణమున ఉన్నట్టి శ్రమజన్యమైన స్వేదజలమును (చెమటను) పైకి తుడిచివైచెను. అప్పు డా స్వేదజలము ఘృతరూపమున ప్రాదుర్భవించెను. ప్రజాపతి తన లలాటమునకు దక్షిణ భాగమున ఉన్నటువంటి స్వేదజలమును అమంగళముగా భావించి ఉన్మార్జనము (పైకి తుడుచుట) చేయుటవలన, లోకమునందు కూడ ఏ పురుషునకు దక్షిణ భాగమున కేశములు ఉన్మృష్టములవలె ఊర్ధ్వములై పృష్ఠభాగమున అవనతములై పుట్టుచున్నవో, ఆ పురుషునకు ఆ కేశోత్పత్తిని ప్రజాపతి సంబంధినియైన జ్యేష్ఠలక్ష్మియని అభిజ్ఞులు చెప్పుచున్నారు. లక్ష్మికంటె పూర్వము పుట్టిన జ్యేష్ఠలక్ష్మి దారిద్ర్య స్వామినియైన దేవత నుద్దేశించి జ్యేష్ఠావ్రతము నాచరించినది. తద్రూప మగుటవలననే అటువంటి కేశలక్షణమును చూచి మాతాపిత్రగతమైన ఆ ఫలమునుగా వ్యవహరించుచున్నారు.

ఈ ప్రజాపతి లలాటమునుండి ఉన్మార్జనము చేయుటవలన ఏ ఒక్క పురుషునకుఁ గూడ లలాటమందు కేశములు ఉండుటలేదు. ఆ కారణముచే ఆ స్వేదజలమునుండి పుట్టిన ఘృతమును అగ్నియందు హోమము చేయుటకై ప్రజాపతి హస్తమునందు గ్రహించి స్వేదజలము అపవిత్ర మనెడి సందేహముచే హోమము చేయుదునా? చేయకుందునా? అని యీ విధముగ సందేహించెను. ఆ విధముగ విచికిత్సయొక్క జన్మము సంపన్న మైనది.

2. మంత్రము : **య ఏవం విద్వాన్విచికిత్సతి (ఽ) । వసీయ ఏవ చేతయతే, ఇతి ।**

అర్థము : యః =ఏ పురుషుఁడు, ఏవమ్ =ఈ విధముగ, విద్వాన్ =తెలిసికొనినవాఁడై, విచికిత్సతి =స్వయముగ శాస్త్రార్థమును విచారించుచున్నాఁడో, సః =ఆ పురుషుఁడు, వసీయః ఏవ =వస్తు తత్త్వమునే, చేతయతే =నిశ్చయించుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి విచికిత్సా వేదనమును ప్రశంసించుచున్నది. ఈ పూర్వోక్త విధముగ ప్రజాపతియొక్క విచికిత్సోత్పత్తిని తెలిసికొని స్వయముగ శాస్త్రార్థమును విచారించునట్టి పురుషుఁడు వస్తుతత్త్వమునే నిశ్చయించును.

3. మంత్రము : తం వాగభ్యవద జ్జుహూధీతి । సోఽబ్రవీత్ । కస్త్వమసీతి । సైవ తే వాగిత్యబ్రవీత్ । సోఽజుహోత్స్వాహేతి ।

తత్స్వాహాకారస్య జన్మ, ఇతి ।

అర్థము : తమ్=హోమ విషయమున సందేహించుచున్న ఆ ప్రజాపతిని గూర్చి, జుహూధీతి=హోమము చేయుమని, వాక్=ఒకానొక అదృశ్యవాక్కు, అభ్యవదత్=అభిముఖముగఁ జెప్పెను. త్వమ్=నీవు, కఃఎవరవు, అసి=అగుచున్నావు?, ఇతి=అని, సఃఆ ప్రజాపతి, అబ్రవీత్=పలికెను. తే=నీయొక్క, స్వా వాగేవ=స్వీయవాక్కునే, ఇతి=అని, అబ్రవీత్=అదృశ్యవాక్కు పలికెను. 'స్వాహా' ఇతి=స్వకీయ వాక్కు హోమము చేయుమని చెప్పెనని, సఃఆ ప్రజాపతి, అజుహోత్=హోమము చేసెను. తత్=స్వా, ఆహ అను ఆ పదద్వయము, (మిలిత్వా=కలసి,) స్వాహాకారస్య=స్వాహాకార మంత్రముయొక్క, జన్మ=స్వరూపము, సంపన్నమ్=సంపన్నమైనది.

తాత్పర్యము : ఇచట శ్రుతి స్వాహాకారముయొక్క ఉత్పత్తిని తెలియఁజేయుచున్నది. తన స్వేదజలమునుండి పుట్టిన ఘృతమును హోమము చేయు విషయమున సందేహించుచున్న ఆ ప్రజాపతితో హోమము చేయుమని ఒక అదృశ్యవాక్కు చెప్పెను. నీవు ఎవరవు? అని ప్రజాపతి అడుగఁగా, నీయొక్క స్వీయ వాక్కునే అని వాక్కు సమాధానమొసఁగెను. అప్పుడు ప్రజాపతి 'స్వాహా' అని హోమము చేసెను. స్వా ఆహా - స్వీయవాక్కు హోమము చేయుమని చెప్పెనని 'స్వాహా' అను మంత్రముయొక్క అర్థము. స్వా, ఆహ అను పదద్వయము కలసి స్వాహాకార మంత్రముయొక్క స్వరూపమైనది.

4. మంత్రము : య ఏవగ్ం స్వాహాకారస్య జన్మ వేద । కరోతి స్వాహాకారేణ వీర్యమ్, ఇతి ।

అర్థము : యఃఏ పురుషుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, స్వాహాకారస్య=స్వాహాకారముయొక్క, జన్మ=ఉత్పత్తిని, వేద=తెలిసికొనుచున్నాఁడో, సఃఅతఁడు, స్వాహాకారేణ=స్వాహాకారముచే, వీర్యమ్=వీర్య సామర్థ్యమును, కరోతి=చేయుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి స్వాహాకారోత్పత్తి వేదనమును ప్రశంసించుచున్నది. పూర్వము చెప్పఁబడిన విధముగ స్వాహాకారముయొక్క ఉత్పత్తిని తెలిసికొనినపురుషుఁడు స్వాహాకారముచే ఇంద్రియ సామర్థ్యమును చేయును (పొందును).

5. మంత్రము : యస్యైవం విదుషఃస్వాహాకారేణ జుహ్వతి (ఽ) । భోగాయైవాస్య హుతం భవతి, ఇతి ।

అర్థము : ఏవం విదుషఃఈ విధముగ తెలిసికొనిన, యస్యఎవనికి, స్వాహాకారేణ=స్వాహాకారముతో, జుహ్వతి=అధ్వర్యుఁడు హోమము చేయుచున్నాఁడో, అస్యఇతనికి, భోగాయైవ=భోగముకొఱకే, హుతమ్=హోమము చేయఁబడినది, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి స్వాహాకార మంత్రమును హోమమునందు వినియోగించుచున్నది. అధ్వర్యుడు స్వాహాకారోత్పత్తిని పూర్వోక్త విధముగ తెలిసికొనిన యజమానునకు స్వాహాకారముతో హోమము చేయవలెను. అప్పుడు ఆ హుతము ఆ యజమానునియొక్క భోగము కొఱకగును.

6. మంత్రము : **తస్యా ఆహుతైర్యై పురుష మసృజత । ద్వితీయ మజుహోత్ । సోఽశ్వ మసృజత। తృతీయ మజుహోత్। స గా మసృజత । చతుర్థ మజుహోత్ । సోఽవి మసృజత । పఞ్చమ మజుహోత్ । సోఽజా మసృజత (౪) । సోఽగ్నిరబిభేత్ । ఆహుతీభిర్వై మాఽఽప్నోతీతి । స ప్రజాపతిం పునఃప్రావిశత్ । తం ప్రజాపతి రబ్రవీత్ । జాయస్వేతి । సోఽబ్రవీత్ । కిం భాగధేయ మభిజనిష్య ఇతి । తుభ్య మేవేదగ్ం హూయాతా ఇత్యబ్రవీత్ । స ఏతద్భాగధేయ మభ్యజాయత । యదగ్నిహోత్రమ్ (౫) । తస్మా దగ్నిహోత్ర ముచ్యతే, ఇతి ।**

అర్థము : తస్యాఃఆహుతైర్యై (త్యాఃఆ)=ఆ ఆహుతివలన, ప్రజాపతిఃప్రజాపతి, పురుషమ్=పురుషుని, అసృజత=సృజించెను. ద్వితీయమ్ అజుహోత్=రెండవ పర్యాయము హోమము చేసెను. సఃఆ ప్రజాపతి, అశ్వమ్=గుఱ్ఱమును, అసృజత=సృజించెను. తృతీయమ్=మూడవ పర్యాయము, అజుహోత్. సఃఆ ప్రజాపతి, గామ్=గోవును, అసృజత. చతుర్థమ్=నాల్గవ పర్యాయము, అజుహోత్. సఃఅవిమ్=గొఱ్ఱెను, అసృజత. పఞ్చమమ్=ఐదవ పర్యాయము, అజుహోత్. సఃఅజామ్=మేకను, అసృజత. ఆహుతీభిఃవై=ఆహుతులచేతనే, అయమ్=ఈ ప్రజాపతి, మా=నన్ను, ఆప్నోతి ఇతి=పొందుచున్నాడని, సఃఅగ్నిఃఆ యగ్ని, అబిభేత్=భయపడెను.

సఃఆ యగ్ని, పునఃమఱల, ప్రజాపతిమ్=ప్రజాపతిని, ప్రావిశత్=ప్రవేశించెను. తమ్=ఆ యగ్నిని గూర్చి, ప్రజాపతిఃప్రజాపతి, జాయస్వేతి=పుట్టుమని, అబ్రవీత్=పలికెను. కిం భాగధేయమ్ అభి=ఏ హవిర్భాగము నభిలక్షించి, జనిష్యే=పుట్టగలను?, ఇతి=అని, సఃఆ యగ్ని, అబ్రవీత్=పలికెను. తుభ్యమేవ=నీకొఱకే, ఇదమ్=ఈ హవిస్సును, హూయాతై=హోమము చేయుదును, ఇతి=అని, అబ్రవీత్=ప్రజాపతి పలికెను. సఃఆ యగ్ని, అగ్నిహోత్రం యత్=అగ్నిహోత్రము ఏది కలదో, ఏతత్ భాగధేయమ్ అభి=ఈ హవిర్భాగము నభిలక్షించి, అజాయత=పుట్టెను. తస్మాత్=ఆ కారణమువలన, అగ్నిహోత్రమ్=అగ్నిహోత్రము, ఇతి=అని, ఉచ్యతే=చెప్పబడుచున్నది.

తాత్పర్యము : ఇక ఇచట శ్రుతి అగ్నిహోత్ర శబ్దార్థమును నిరూపించుచున్నది. ప్రజాపతి ప్రథమ పర్యాయము పూర్వోక్త ఘృత హవిస్సును 'స్వాహా' అని పలుకుచు హోమము చేసెను. ఆ ఆహుతివలన అతడు పురుషుని

(మానవుని) సృష్టించెను. ఆ విధముగ రెండు, మూడు, నాలుగు, అయిదు పర్యాయములు హోమము చేసి ఆ ప్రజాపతి వరుసగా అశ్వమును, గోవును, గొఱ్ఱెను, మేకను సృష్టించెను. అప్పుడగ్ని ఆహుతులచేతనే ప్రజాపతి తనను పొందుచున్నాడని భయపడి ప్రజాపతియందు ప్రవేశించెను. ఆ యగ్నియొక్క అభిప్రాయ మిది.

పూర్వము ప్రజాపతియొక్క తాపమును జూచి అగ్నిపలాయనమునుండి విరమించుకొనెను. ప్రజలు తొలగియే పోయిరి. అప్పుడు ప్రజాపతి అగ్నియందు పూర్వోక్త ఘృతముచే స్వాహాకారముతో ఏ యాహుతిని ప్రథమ పర్యాయము హోమము చేసెనో, తదాహుతి సామర్థ్యముచే ప్రజాపతి పురుషుని సృష్టించెను. ఆ విధముగ ద్వితీయాద్యాహుతులచే అశ్వాదులను సృష్టించెను. అనంతరము ప్రజలయొక్క పునరుత్పత్తియందు తనకుగల ప్రజాపతిత్వము సుస్థితమైనది. అప్పుడు అగ్ని భయపడెను. అనగా - ప్రజాపతి మాటి మాటికి ఆహుతులచేతనే నన్ను పొందుచున్నాడు కాని, నాకు హవిర్భాగమును మాత్ర మీయలే దని ఆలోచించి పూర్వమువలె పలాయనమును (పారిపోవుటను) చేయక ఆ ప్రజాపతియందే ప్రవేశించెను.

పుట్టుమని అగ్నితో ప్రజాపతి యనెను. ఆ యగ్ని ప్రజాపతియొక్క ఉదరమునందే యుండి 'హవిర్భాగ రహితుడనైన నేను ఆకలి గొనినవాడనై సేవించుట కశక్తుడను. నేను హవిర్భాగము నపేక్షించితిని. ఏ హవిర్భాగము నభిలక్షించి పుట్టగలను?' అని అగ్ని యనగా, 'ఈ అగ్నిహోత్ర కర్మయందలి హవిస్సును నీకొఱకే హోమము చేయుచున్నానని' ప్రజాపతి అగ్నికి హవిర్భాగము నొసగెను. అప్పుడు అగ్నిహోత్ర హవిస్స్వరూపమైన భాగము నభిలక్షించి అగ్నియుద్భవించెను. అందువలన 'అగ్నయే హోత్రమ్ హోమః, యస్మిన్ కర్మణి, తత్ కర్మ అగ్నిహోత్రమ్' -అగ్నికొఱకు హోమము కల కర్మ అగ్నిహోత్రమని బహువ్రీహి వ్యుత్పత్తిచే కర్మనామము సంపన్నమైనది. అగ్నయే హోత్రమ్, అగ్నిహోత్రమ్ =అగ్నికొఱకు హోమమని తత్పురుష వ్యుత్పత్తిచే హవిర్నామ మేర్పడినది.

7. మంత్రము : తద్ధూయమాన మాదిత్యోఽబ్రవీత్ । మా హౌషీః । ఉభయోర్వై నావేతదితి । సోఽగ్నిరబ్రవీత్ । కథం నో హోష్యన్తీతి । సాయమేవ తుభ్యం జుహవన్ । ప్రాతర్మహ్య మిత్యబ్రవీత్ । తస్మాదగ్నయే సాయగ్ం హూయతే । సూర్యాయ ప్రాతః (౬), ఇతి ।

అర్థము : మా హౌషీః=హోమము చేయవలదు. ఏతత్=ఈ హవిస్సు, నౌ ఉభయోఃవై=మా యుభయులకే, ఇతి=అని, ఆదిత్యః=సూర్యుడు, హూయమానం తత్=హోమము చేయబడుచున్న ఆ హవిస్సును, (దృష్ట్వా=చూచి,) అబ్రవీత్=పలికెను. నౌ=మన ఉభయులకు, కథమ్?=ఎట్లు? హోష్యన్తి ఇతి=హోమము చేయగలరు? అని, సః అగ్నిః=ఆ అగ్ని, అబ్రవీత్=పలికెను. తుభ్యమ్=నీకొఱకు, సాయమేవ=సాయంకాలమే, జుహవన్=హోమము చేయుదురు. ప్రాతః=ప్రాతఃకాలమున, మహ్యమ్=నాకొఱకు, జుహవన్=హోమము చేయుదురు, ఇతి=అని, అబ్రవీత్=ఆదిత్యుడు పలికెను. తస్మాత్=సూర్యుడు ఆ విధముగ కాలభేదముచే వ్యవస్థను చెప్పుటవలన, అగ్నయే=అగ్నికొఱకు, సాయమ్=సాయంకాలము, హూయతే=హోమము

చేయcబడుచున్నది. సూర్యాయ =సూర్యునికొఱకు, ప్రాతః =ప్రాతఃకాలమున, హూయతే =హోమము చేయcబడుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఈ పూర్వోక్త హవిస్సునకు కాలభేదముచే వ్యవస్థను విధించుచున్నది. ఆ పూర్వోక్త హవిస్సును అగ్నికొఱకు ప్రజాపతి హోమము చేయcబోవుచుండcగా సూర్యcడు చూచి, 'హోమము చేయవలదు. ఈ హవిస్సు అగ్నికి, నాకు మా యుభయులకు. ఒక అగ్నికి మాత్రమే కాదు' అని హోమమును నివారించెను. మన ఉభయులకు ఎట్లు హోమము చేయుదురు? అని అగ్ని యడుగcగా, సాయంకాలమున నీకు, ప్రాతఃకాలమున నాకును హోమము చేయుదురని సూర్యcడు కాలభేదముచే వ్యవస్థను చెప్పెను. అందువలన అగ్నికొఱకు సాయంకాలమున హవిస్సు హోమము చేయcబడుచున్నది. సూర్యునికొఱకు ప్రాతఃకాలమున హవిస్సు హోమము చేయcబడుచున్నది.

8. మంత్రము : **ఆగ్నేయీ వై రాత్రిః । ఐన్ద్రమహ్నః । యదనుదితే సూర్యే ప్రాతర్జుహుయాత్ । ఉభయమేవా ऽऽగ్నేయగ్ం స్యాత్ । ఉదితే సూర్యే ప్రాతర్జుహోతి । తథా ऽగ్నయే సాయగ్ం హూయతే । సూర్యాయ ప్రాతః, ఇతి ।**

అర్థము : రాత్రిః =రాత్రి, ఆగ్నేయీ వై =అగ్ని సంబంధినియే. అహ్నః =అహస్సు, ఐన్ద్రమ్ =సూర్య సంబంధి. సూర్యే అనుదితే సతి =సూర్యcడు ఉదయించనివాc డగుచుండcగా, ప్రాతః =ప్రాతఃకాలమున, జుహుయాత్ యత్ = హోమము చేయుచో, ఉభయమ్ =ప్రాతస్సాయంకాలములందు హోమము చేయcబడిన హవిర్ద్వయము, ఆగ్నేయమేవ =అగ్ని సంబంధియే, స్యాత్ =అగును. సూర్యే ఉదితే సతి =సూర్యcడు ఉదయించినవాc డగుచుండcగా, ప్రాతః =ప్రాతఃకాలమున, జుహోతి =హోమము చేయవలెను. తథా =ఆ విధముగ, అగ్నయే, సాయమ్, జుహోతి. సూర్యాయ, ప్రాతః, జుహోతి. (ఈ వాక్యములు, పూర్వమంత్ర వ్యాఖ్యానమున గతార్థములు.)

తాత్పర్యము : ఉదిత హోమ పక్షము, అనుదిత హోమ పక్షము అను రెండు పక్షములలో శ్రుతి యిచట ఉదిత హోమ పక్షమును విధించుచున్నది. 'సూర్యాయ ప్రాతః' అని పూర్వమంత్రమునc జెప్పcబడినది. ప్రాతఃకాలమున సూర్యునికొఱకు హవిస్సును హోమము చేయవలెనని యర్థము. ప్రాతఃకాలమున సూర్యోదయమునకు పూర్వము హవిస్సును హోమము చేయుచో ప్రాతర్హవిస్సు, సాయంతన హవిస్సు అను ఉభయము అగ్ని సంబంధియే యగును. రాత్రియందు అగ్ని అధికప్రకాశముతో నుండును కనుక రాత్రి అగ్ని సంబంధిని యగుచున్నది. అహస్సు సూర్యసంబంధమువలన సూర్య సంబంధి యగుచున్నది. ఇచట ఇంద్ర శబ్దము పరమైశ్వర్య యోగమువలన సూర్యుని చెప్పుచున్నది. ఉభయము ఆగ్నేయము కాకుండుటకై ప్రాతఃకాలమున సూర్యcడు ఉదయించిన పిమ్మట హోమము చేయవలెను. ఆ విధముగ సాయంకాలమున అగ్నికొఱకు హోమము చేయవలెను.

9. మంత్రము : **రాత్రిం వా అను ప్రజాః ప్రజాయన్తే । అహ్నా ప్రతితిష్ఠన్తి । యత్సాయం జుహోతి (౭) । ప్రైవ తేన జాయతే । ఉదితే సూర్యే ప్రాతర్జుహోతి । ప్రత్యేవ తేన తిష్ఠతి, ఇతి ।**

అర్థము : రాత్రిమ్ అను వై=రాత్రి ననుసరించియే, ప్రజాఃప్రజలు, ప్రజాయన్తే=ప్రకర్షముగ పుట్టుచున్నారు. అహ్నా=అహస్సుచేత, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితులగుచున్నారు. సాయం జుహోతి యత్=సాయంకాలము హోమముచేయుచో, తేన=ఆ సాయంకాలహోమముచే, ప్రజాయతే ఏవ=నిశ్చయముగ ప్రజపుట్టుచున్నది. సూర్యే ఉదితే=సూర్యుడు ఉదయించగా, ప్రాతఃప్రాతఃకాలమున, జుహోతి=హోమముచేయవలెను. తేన=ఆ ప్రాతఃకాలపు సూర్యోదయానంతర హోమముచే, ప్రతితిష్ఠత్యేవ=నిశ్చయముగ ప్రజ ప్రతిష్ఠిత మగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి కాలద్వయ హోమమును ప్రశంసించుచున్నది. రాత్రియందు గర్భధారణ మగును కనుక, రాత్రియందు ప్రజలు పుట్టుచున్నారు. కనుక, సాయంకాలము హవిస్సును హోమము చేయుచో ఆ హోమముచే నిశ్చయముగ ప్రజలు పుట్టుదురు. ప్రాతఃకాలమున సూర్యుడుదయించిన పిమ్మట హోమము చేయవలెను. ఆ హోమముచే నిశ్చయముగ ప్రజలు ప్రతిష్ఠితు లగుదురు.

10. మంత్రము :ప్రజాపతి రకామయత ప్రజాయేయేతి। స ఏతదగ్నిహోత్రం మిథున మపశ్యత్ । తదుదితే సూర్యే ఽజుహోత్ । యజుషా ఽన్యత్ । తూష్ణీ మన్యత్ । తతో వై స ప్రాజాయత । యస్యైవంవిదుష ఉదితే సూర్యే ఽగ్నిహోత్రం జుహ్వతి (౮) । ప్రైవ జాయతే । అథో యథా దివా ప్రజాననే్నతి । తాదృగేవ తత్, ఇతి ।

అర్థము : ప్రజాపతిఃప్రజాపతి, ప్రజాయేయ ఇతి=ప్రజలనుపుట్టింతునని, అకామయత=కోరెను (సంకల్పించెను). సఃఆ ప్రజాపతి, ఏతత్ అగ్నిహోత్రమ్=ఈ హవిస్సును, మిథునమ్=మిథున రూపమునుగా, అపశ్యత్=చూచెను (తెలిసికొనెను). తత్=ఆ మిథునరూప హవిస్సును, ఉదితే సూర్యే=సూర్యుడుదయించగా, అజుహోత్=హోమము చేసెను. యజుషా=మంత్రముచే, అన్యత్=ఒక హవిస్సును, తూష్ణీమ్=మంత్ర రహితముగ, అన్యత్=మఱియొక హవిస్సును, అజుహోత్. తతఃవై=ఆ హవిర్హోమమువలననే, సఃఆ ప్రజాపతి, ప్రాజాయత=ప్రజలనుపుట్టించెను. ఏవం విదుషఃఈ విధముగ తెలిసికొనిన, యస్య=ఎవనికి (నిమిత్తము), సూర్యే ఉదితే=సూర్యుడుదయించగా, అగ్నిహోత్రం జుహోతి=అధ్వర్యుడు హవిస్సును హోమము చేయుచున్నాడో, ప్రజాయతే ఏవ=నిశ్చయముగ ప్రజోత్పత్తి కలుగుచున్నది. అథో=మఱియు, యథా=ఏవిధముగ, ప్రజానన్=బాటసారి మార్గవిశేషమును బాగుగ తెలిసికొనుచు, ఏతి=వెళ్లుచున్నాడో, తత్=ఆ సూర్యోదయానంతర హవిర్హోమము, తాదృగేవ=అటువంటిదియే.

తాత్పర్యము : ఇచట శ్రుతి ప్రాతఃకాలమున మంత్రరహితమైన ద్వితీయాహుతిని విధించుచున్నది. ప్రజోత్పత్తిని చేయవలెనని ప్రజాపతి సంకల్పించెను. ఆహుతి ద్వయోపేత మగుటచే మిథున రూపమైన అగ్నిహోత్రమును

(హవిస్సును) ప్రజోత్పత్తి సాధనమునుగా గుర్తించి ప్రజాపతి ప్రాతఃకాలమున సూర్యోదయానంతరము మంత్ర సహితముగ ఒక హవిస్సును, మంత్ర రహితముగ మఱియొక హవిస్సును హోమము చేసి ఆ హవిర్ద్వయ హోమమువలననే ప్రజలనుత్పత్తిచేసెను. ఈ విధముగతెలిసికొనిన యజమానుని నిమిత్తము అధ్వర్యుడు ప్రాతఃకాలమున సూర్యోదయానంతరము హవిర్ద్వయమును హోమము చేయవలెను. తప్పక ప్రజోత్పత్తి కలుగును. లోకమునందు పగలు ప్రయాణము చేయుచున్న పురుషుడు మార్గవిశేషమును చక్షుస్సుతో చూచుచునే వెళ్లుటవంటిదే యీ ప్రాతఃకాలపు సూర్యోదయానంతర హోమము కూడ.

11. మంత్రము :అథో ఖల్వాహుః । యస్య వై ద్వౌ పుణ్యౌ గృహేవసతః । యస్తయోర న్యగ్ం రాధయత్యన్యం న । ఉభౌ వా వసతా వృచ్ఛతీతి । అగ్నిం వావా ऽऽదిత్యః సాయం ప్రవిశతి । తస్మాదగ్ని ర్దూరాన్నక్తం దదృశే । ఉభే హి తేజసీ సంపద్యేతే (౯) । ఉద్యన్తం వావా ऽऽదిత్య మగ్నిరనుసమారోహతి । తస్మాద్ధూమ ఏవాగ్నేర్దివో దదృశే । యదగ్నయే సాయం జుహుయాత్ । ఆ సూర్యాయ వృశ్చ్యేత । యత్సూర్యాయ ప్రాతర్జుహుయాత్। ఆ ऽగ్నయే వృశ్చ్యేత । దేవతాభ్యః సమదం దధ్యాత్ । అగ్నిర్జ్యోతి ర్జ్యోతిః సూర్యః స్వాహేత్యేవ సాయగ్ం హోతవ్యమ్ । సూర్యో జ్యోతి ర్జ్యోతిరగ్నిః స్వాహేతి ప్రాతః తథోభాభ్యాగ్ం సాయగ్ం హూయతే (౧౦) । ఉభాభ్యాం ప్రాతః । న దేవతాభ్యః సమదం దధాతి, ఇతి ।

అర్థము : అథో=పక్షాంతరమును, ఆహుః ఖలు=అభిజ్ఞులు చెప్పుచున్నారు కదా!. యస్య=ఏ పురుషునియొక్క, గృహే వై= గృహమునందే, పుణ్యౌ=పుణ్యాత్ములైన, ద్వౌ=ఇద్దఱు, వసతః=నివసించుచున్నారో, యః=ఏ పురుషుడు, తయోః=ఆ పుణ్యపురుషులలో, ఏకమ్=ఒకనిని, రాధయతి=పూజించుచున్నాడో, అన్యమ్=ఇతర పుణ్యపురుషుని, న రాధయతి=పూజించుటలేదో, సః=ఆ పూజకుడు, వసతౌ ఉభౌ వై=ఒక గృహమందు నివసించుచున్న ఆ ఉభయులను కూడ, ఋచ్ఛతి=హింసించుచున్నాడు, ఇతి=పూజా రాహిత్యము ఒకనికి హింస. రెండవవానికి పూజ ఉన్నను స్నిగ్ధుడైన రెండవవానికి మనస్సును పూజకుడు క్లేశపఱచుచున్నాడని యర్థము.

సాయమ్=సాయంకాలము, ఆదిత్యః=ఆదిత్యుడు, అగ్నిం వావ=అగ్నినే, ప్రవిశతి=ప్రవేశించుచున్నాడు. తస్మాత్=ఆ కారణమువలన, అగ్నిః=అగ్ని, నక్తమ్=రాత్రియందు, దూరాత్=దూరమునుండి, దదృశే= కనబడుచున్నాడు. ఉభే=అగ్న్యాదిత్యులుభయులు, తేజసీ=తేజస్వంతులుగా, సంపద్యన్తే హి=సంపన్ను లగుచున్నారు కదా! ఉద్యన్తం వావ=ఉదయించుచునే ఉన్నటువంటి, ఆదిత్యమ్=సూర్యుని,

అగ్నిః=అగ్ని, అనుసమారోహతి=అనుకూలుఁడై సమారోహము చేయుచున్నాఁడు. తస్మాత్=ఆ కారణమువలన, దివా=పగలు, అగ్నేః=అగ్నినుండి, ధూమఃఏవ=ధూమమే, దదృశే=కనఁబడుచున్నది. సాయమ్=సాయంకాలమున, అగ్నయే=అగ్నికొఱకు, జుహుయాత్ యత్=హోమము చేయుచో, సః=ఆ హోమకర్త, సూర్యాయ=సూర్యునికొఱకు, (నుండి) ఆ వృశ్చే ృత=విచ్ఛిన్నుఁ డగును. ప్రాతఃప్రాతఃకాలమున, సూర్యాయ=సూర్యునికొఱకు, జుహుయాత్ యత్=హోమము చేయుచో, అగ్నయే=అగ్నికొఱకు (నుండి), ఆవృశ్చే ృత=విచ్ఛిన్నుఁ డగును. దేవతాభ్యఃపరివార సహితులైన వహ్న్యాదిత్య రూప దేవతలకొఱకు (కు), సమదమ్=కలహమును, దధ్యాత్=సంపాదించినవాఁ డగును.

'అగ్నిర్జ్యోతి ర్జ్యోతిరగ్నిఃస్వాహా ఇతి ఏవ'='అగ్నిరూప జ్యోతిస్సు, సూర్యరూప జ్యోతిస్సు అను ఉభయముకొఱకు ఈ హవిస్సు అని స్వకీయవాక్కు చెప్పినది. లేదా-'స్వాహా' అను శబ్దము (నిపాతము) దానార్థ వాచి యగుటవలన హవిస్సు ఈయఁబడినది' అను నర్థము గల ''అగ్నిర్జ్యోతిః'' ఇత్యాది మంత్రమునే చదువుచు సాయంకాలమున హోతవ్యమ్=హోమము చేయఁదగినది. ఆ విధముగనే 'సూర్యో జ్యోతి ర్జ్యోతిరగ్నిఃస్వాహా' ఇతి='సూర్యరూప తేజస్సు, అగ్నిరూప జ్యోతిస్సు అను ఉభయముకొఱకు ఈ హవిస్సు ఈయఁబడినదను' మంత్రమును చదువుచు, ప్రాతఃప్రాతఃకాలమున, హోతవ్యమ్=హోమము చేయఁదగినది. తథా=ఆ విధముగ, ఉభాభ్యామ్=అగ్న్యాదిత్యులు ఉభయులకొఱకు, హూయతే= హోమము చేయఁబడవలెను. ఉభాభ్యామ్=ఉభయులకొఱకు, ప్రాతఃప్రాతఃకాలమున, హూయతే ఏవం కృతే సతి=ఇట్లు చేయఁబడుచుండఁగా, దేవతాభ్యఃపరివార సహితులైన అగ్న్యాదిత్యదేవతలకొఱకు, సమదమ్=కలహమును, న దధాతి=సంపాదించినవాఁ డగుటలేదు.

తాత్పర్యము : ఇచట అగ్నిసూర్యులకు అసంసృష్ట హోమము, సంసృష్టహోమము అని రెండు పక్షములు కలవు. వీనిలో అసంసృష్ట హోమ మనునది పూర్వపక్షము. ఇచట శ్రుతి సంసృష్ట హోమమును విధించుచున్నది. మంత్రాదియందు అథో శబ్దము పక్షాంతరోపక్రమార్థము ఆమ్నాతమైనది. లోకమునందు ఒకని గృహమందు పరస్పర స్నేహ యుక్తులు, సమానైశ్వర్యవంతులు, సమాన విద్యావంతులునగు ఇద్దఱు పుణ్యపురుషులు నివసించుచుండఁగా, ఏపురుషుఁడు ఆ ఉభయులలో ఒకనినిపూజించి, మఱియొకరినిపూజించనిచో, ఆ పూజకుఁడు ఆ పుణ్యపురుషుల నుభయులను గూడ హింసించినవాఁ డగును. పూజారాహిత్యమే ఒకనికి హింస యగుచున్నది. మఱియొకనికి పూజ యున్నను, స్నేహయుక్తుఁడైన రెండవవానికి పూజ లేదు కనుక అతని మనస్సునకు కష్టము కలుగును.

పరస్పర స్నేహము ఈ విధముగ తెలిసికొనఁదగినది. సాయంకాలానంతరము సూర్యుఁడు అగ్నిని ప్రవేశించుచున్నాఁడు. కనుకనే తేజోద్వయ మేళనమువలన రాత్రియందు దూరమునఁ గూడ అగ్ని కనఁబడు చున్నాఁడు. ఆ విధముగ ఉదయించుచున్న సూర్యుని అగ్ని అనుకూలుఁడై బాగుగ ఆరోహించుచున్నాఁడు. అందువలన అగ్నియొక్క తేజస్సు సూర్యునియందు ప్రవేశించుటవలన అహస్సునందు దూరమున ధూమమే కనఁబడుచున్నది కాని, అగ్నితేజస్సు కనుపించుట లేదు. ఈ విధముగ సూర్యాగ్నులకు పరస్పర స్నేహ ముండఁగా సాయంకాలమునందు అగ్నికొఱకే హోమముచేసి, సూర్యునికొఱకు హోమము చేయనిచో నతఁడు సూర్యునినుండి విచ్ఛిన్నుఁ డగును. ఈ విధముగ ప్రాతఃకాలమునఁగూడ సూర్యునికొఱకే హోమము

చేసి, అగ్నికొఱకు హోమము చేయనిచో నతఁడు అగ్నినుండి విచ్ఛిన్నుఁ డగును. మఱియు పరివార సహిత వహ్న్యాదిత్య రూప దేవతలకు కలహమును సంపాదించినవాఁ డగును.

ఈ కారణమువలన ఆ దోషము పోవుటకై సాయంకాలమున అగ్నితోఁ గూడ సూర్యుని కలిపి అటువంటిదైన ''అగ్నిర్జ్యోతి ర్జ్యోతిఃసూర్యః స్వాహా'' ఇతి ఏవ- 'అగ్నిరూపమైన జ్యోతిస్సు, సూర్యరూపమైన జ్యోతిస్సు అను ఉభయముకొఱకు స్వకీయ వాక్కు చెప్పినది. లేదా- (స్వాహా శబ్దము దానార్థవాచి యగుటవలన) హవిస్సు ఈ యఁబడినది' అను మంత్రముచేతనే హోమము చేయవలెను. ఈ ప్రాతఃకాలమందుఁ గూడ సూర్యునితోఁ గూడ అగ్నిని కలిపి ''సూర్యో జ్యోతిర్జ్యోతిరగ్నిః స్వాహా'' ఇతి- 'సూర్యరూపమైన తేజస్సు, అగ్నిరూపమైన తేజస్సు అను ఉభయముకొఱకు హవిస్సు ఈయఁబడినది' అను మంత్రముచే హోమము చేయవలెను. ఆ విధముగ అగ్నిసూర్యులు ఉభయులకొఱకు సాయంకాలమునను, సూర్యాగ్నులు ఉభయులకొఱకు ప్రాతఃకాలమునను హవిస్సు హోమము చేయఁబడవలెను. ఈ విధముగ హోమము చేయు నతఁడు పరివారసహితులైన వహ్న్యాదిత్యరూప దేవతలకు కలహమును సంపాదించినవాఁడు కాఁడు.

12. మంత్రము : **అగ్నిర్జ్యోతి రిత్యాహ। అగ్నిర్వై రేతోధాఃఇతి ।**

అర్థము : ''అగ్నిర్జ్యోతిః'' ఇతి ఆహ=అగ్ని జ్యోతిస్స్వరూపమని పూర్వమంత్రము చెప్పినది. అగ్నిఃఅగ్ని, రేతోధాఃవై=గర్భాశయమందు రేతస్సును స్థాపించువాఁడే.

తాత్పర్యము : ఈ బ్రాహ్మణము (శ్రుతి) సాయంకాలీన మంత్రమునందలి పూర్వభాగముయొక్క తాత్పర్యమును తెలియఁజేయుచున్నది. అగ్ని గర్భాశయమునందు రేతస్సును ధరింపఁజేయువాఁడు. కనుక ఈ మంత్రభాగమును పఠించుటచే యజమానుఁడు రేతస్సును గర్భాశయమందు ధరింపఁజేయువాఁ డగును. ''ద్విరఙ్గుల్యా ప్రేశ్నాతి ప్రజా జ్యోతిరితి'' అను బౌధాయన కల్పసూత్రమునుండి ''ప్రజా జ్యోతిః'' అను బ్రాహ్మణ భాగమును ఊహించవలెను. అనఁగా ''ప్రజా జ్యోతిః'' అను ఉత్తర బ్రాహ్మణమును (శ్రుతిని) పఠించుచు రెండు అంగుళులచే హవిశ్శేషమును గ్రహించి భక్షించవలెను.

13. మంత్రము :**ప్రజా జ్యోతి రిత్యాహ। ప్రజా ఏవాస్మై ప్రజనయతి, ఇతి ।**

అర్థము : ''ప్రజా జ్యోతిః'' ఇతి ఆహ='ఉత్పాదనీయ ప్రజ జ్యోతిస్స్వరూపయై ఉత్పన్న మగుఁగాక'అని బౌధాయన సూత్రముచే గ్రహించఁబడిన బ్రాహ్మణ వాక్యము చెప్పినది. అనేన=ఈ మంత్రముచే, అస్మై=ఈ యజమానునికొఱకు, ప్రజాఃప్రజలను, ప్రజనయతి=సూర్యాత్మక జ్యోతిస్సు పుట్టించుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి బుద్ధిస్థమైన ఆ ''ప్రజా జ్యోతిః'' అను మంత్రమును ప్రసంగవశమున వ్యాఖ్యానించుచున్నది. ఉత్పాదనీయమైన ప్రజ జ్యోతిస్స్వరూపయై పుట్టుఁగాక అని యర్థము. ఈ మంత్రముచే యజమానునికొఱకు సూర్యాత్మక జ్యోతిస్సు ప్రజలను పుట్టించును. లేదా-''సూర్యో జ్యోతిః స్వాహా'' అను ఉత్తరభాగమునకు అర్థరూపమున నిర్దేశము 'ప్రజా జ్యోతిః' అను భాగముచే వివక్షిత మైనది. సూర్యాత్మకమైన జ్యోతిస్సు

ప్రజలను పుట్టించుచున్నదని దానియర్థము. దీనిచే ఉపలక్షితమైన మంత్రభాగము పఠించఁబడిన దగుచుండఁగా యజమానునికొఱకు ప్రజలను పుట్టించుచున్నది. ఈ శ్రుత్యభిప్రాయమును మనస్సునందు ఉంచుకొని, ఆపస్తంబ మహర్షి ''ప్రజా జ్యోతిః'' అను మంత్రము నుపేక్షించి, ''పూషాఽసీతి లేపం ప్రాశ్నాతి'' అని 'పూషాఽసి' అను శాఖాంతర మంత్రము నుదాహరించెను. ఓ హవిర్లేపమా! నీవు 'పూషదేవ స్వరూప మగుచున్నావు' అని ఆ మంత్రముయొక్క అర్థము. ఆ మంత్రమును పఠించుచు హవిర్లేపమును యజమానుఁడు భక్షించవలెనని ఆ ఆపస్తంబ సూత్రముయొక్క అర్థము.

14. మంత్రము : సూర్యో జ్యోతిరిత్యాహ। ప్రజాస్త్వేవ ప్రజాతాసు రేతో దధాతి, ఇతి ।

అర్థము : 'సూర్యో జ్యోతిః' ఇతి ఆహ = ''సూర్యో జ్యోతిః'' అను మంత్రభాగ పాఠముచే, ప్రజాతాసు ప్రజాస్త్వేవ = పూర్వమంత్రముయొక్క ఉత్తర భాగమునందు ఉత్పాదితులైన ప్రజలయందే, జ్యోతిః సూర్యః = జ్యోతీరూపుఁడైన సూర్యుఁడు, రేతః = రేతస్సును, దధాతి = స్థాపించుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ప్రాతఃకాలీన మంత్రమునందలి పూర్వభాగముయొక్క తాత్పర్యమును తెలియఁజేయుచున్నది. పూర్వమంత్రముయొక్క ఉత్తరభాగమునందు ఉత్పాదితులైన ప్రజలయందే జ్యోతీరూపుఁడైన సూర్యుఁడు రేతస్సును స్థాపించుచున్నాఁడు.

15. మంత్రము : జ్యోతిరగ్నిః స్వాహేత్యాహ। ప్రజా ఏవ ప్రజాతా అస్యాం ప్రతిష్ఠాపయతి (౧౧), ఇతి ।

అర్థము : జ్యోతిరగ్నిః స్వాహా ఇతి ఆహ = 'జ్యోతిరగ్నిః స్వాహా' అను మంత్రభాగపాఠముచే అస్యామ్ = ఈ భూమియందు, ప్రజాతాః = పుట్టిన, ప్రజాః ఏవ = ప్రజలనే, జ్యోతిః అగ్నిః = జ్యోతీరూపాగ్ని, ప్రతిష్ఠాపయతి = ప్రతిష్ఠింపజేయుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ప్రాతఃకాలీన మంత్రమునందలి ఉత్తర భాగముయొక్క అర్థమును తెలియఁజేయుచున్నది. ''జ్యోతిరగ్నిః'' అను ఉత్తర భాగ పాఠముచే జ్యోతీరూపుఁడైన అగ్ని ఈ భూమియందు పుట్టిన ప్రజలనే ప్రతిష్ఠింపఁజేయుచున్నాఁడు. ఆ పాఠముచే ఆ విధముగనే ప్రతిష్ఠింపఁజేయుఁగాక.

16. మంత్రము : తూష్ణీ ముత్తరా మాహుతిం జుహోతి । మిథునత్వాయ ప్రజాత్యై, ఇతి ।

అర్థము : ఉత్తరామ్ = రెండవదైన, ఆహుతిమ్ = ఆహుతిని, తూష్ణీమ్ = మంత్ర రహితముగ, జుహోతి = హోమము చేయవలెను. ఏతత్ = ఈ ఆహుతిద్వయము, మిథునత్వాయ = మిథునత్వసిద్ధికొఱకు, ప్రజాత్యై = ప్రకృష్ట సంతానముకొఱకును, భవతి = అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి కాలద్వయమునందుఁ గూడ ద్వితీయాహుతిని విధించుచున్నది. ప్రాతఃకాలమందు సాయంకాలమందుఁ గూడ రెండవ ఆహుతిని మంత్ర రహితముగ హోమము చేయవలెను. ఆహుతులు రెండు కనుక మిథున హోమము మిథునత్వ సిద్ధికి, ప్రకృష్ట సంతానమునకు కారణమగును.

17. మంత్రము :యదుదితే సూర్యే ప్రాతర్జుహుయాత్। యథా కతిథయే ప్రద్రుతాయ శూన్యాయా కవసథాయా క హార్యగ్ం హరన్తి । తాదృగేవ తత్ । క్వాహ తతస్తద్భవతీత్యాహుః । యత్స న వేద । యస్మై తద్ధరన్తీతి । తస్మాద్యదౌషసం జుహోతి । తదేవ సంప్రతి । అథో యథా ప్రార్థ మౌషసం పరివేవేష్టి । తాదృగేవ తత్ (౧౨), ఇతి ।

అమృష్ట విచికిత్సతి జుహ్వత్యజా మసృజతాగ్నిహోత్రగ్ం సూర్యాయ ప్రాతర్జుహోతి జుహ్వతి సంపద్యతే హూయతే స్థాపయతి సంప్రతి ద్వే చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే ద్వితీయోఽనువాకః ॥౨ ॥

అర్థము : ప్రాతః=ప్రాతఃకాలమునందు, సూర్యే ఉదితే సతి=సూర్యుడుదయించినవాడగుచుండగా, జుహుయాత్ యత్=హోమము చేయుచో, ప్రద్రుతాయ=ప్రతినివృత్తుడైన, అతిథయే=అతిథికొఱకు, ఆవసథాయ = గృహ సంబంధమైన, శూన్యాయ=శూన్యమునకొఱకు, ఆహార్యమ్=సంపాదించదగిన అర్ఘ్యపాద్యాదికమును, యథా హరన్తి=ఏ విధముగ తీసికొనిపోవుచున్నారో, తత్=ప్రాతఃకాలమున సూర్యోదయానంతర హోమానుష్ఠానము, తాదృగేవ=అటువంటిదియే. యస్మై=ఏ అతిథికొఱకు, తత్ హరన్తీతి=సత్కార సాధనమైన ఆ అర్ఘ్యపాద్యాదికమును తీసికొనిపోవుచున్నారో, సః=ఆ అతిథి, యత్=ఏ కారణమువలన, తత్=ఆ అర్ఘ్యపాద్యాదికమును, నవేద=తెలిసికొనలేదో, తతః=ఆ కారణమువలన, తత్=ఆ అర్ఘ్యపాద్యాదికము, క్వాహ భవతి=ఎక్కడ ఉపయోగించబడుచున్నది? ఇతి=అని, ఆహుః=అభిజ్ఞులు పలికిరి (ప్రశ్నించిరి).

తస్మాత్=ఆ కారణమువలన, ఔషసంయత్=ఉషఃకాల సంబంధియైన ఏ హవ్యమును, జుహోతి=హోమము చేయుచున్నాడో, తదేవ=ఆ ఉషఃకాల సంబంధి హవ్యమే, సంప్రతి=ఇప్పుడు ఆచరణీయమ్=ఆచరింపదగినది. అథో=మఱియు, లోకే=లోకమునందు, యథా =ఏ విధముగ, ఔషసమ్=ఉషఃకాల సంబంధియైన, ప్రార్థ్యమ్=ప్రకృష్ట ప్రయోజనోపేతమైన పాదప్రక్షాళనార్థమైన జల పాదుకాదికమును, పరివేవేష్టి=రాజసేవకమైన జనసమూహము పరివేష్టించి నిరీక్షించుచుండునో, తత్=ఆ ఉషఃకాల సంబంధియైన హవిరనుష్ఠానము, తాదృగేవ =అటువంటిదియే.

తాత్పర్యము : ఉదిత హోమానుదితహోమ రూపములైన రెండు పక్షములలో ఉదిత హోమపక్షము పూర్వము విహితమైనది. ఇచట శ్రుతి అనుదితహోమ పక్షమును విధించుచున్నది. సూర్యుడు అతిథిరూపమున ఉదయకాలమున వచ్చుచున్నాడు. అందువలన ఆ సూర్యుని ఆగమనమునకు పూర్వమే అర్ఘ్య పాద్యాది

స్థానీయమైన ఆహుతిరూప సత్కార సాధనమును సంపాదించవలెను. ఆ సత్కార సాధనమును పరిత్యజించి సూర్యోదయానంతరము హవిస్సును హోమము చేయుచో, ఆ హవిస్సు ఇంటికివచ్చిన అతిథి ఆతిథ్య రహితముగ తిరిగివెళ్లినతరువాత ఆ అతిథికొఱకు తెచ్చిన అర్ఘ్యపాద్యాదికమువంటి దగునని పూర్వపక్షీయుల వాదము.

ఆ వాదము యుక్తము కాదు. ఎందువలన ననఁగా- ఏ అతిథికొఱకు సత్కార ద్రవ్యమును సంపాదించుచున్నాఁడో, ఆ అతిథికి ఆ సత్కార ద్రవ్యము తెలియఁబడనప్పుడు ఆ సత్కార ద్రవ్యము ఎచట ఉపయోగించఁ బడును? అని అభిజ్ఞులడుగుచున్నారు. సూర్యోదయానంతరము హోమము చేయుచో సంభవించునట్టి పూర్వోక్త దోషమును పరిహరించుటకై ఉషఃకాల సంబంధి హవ్యమును హోమము చేయుటయే ఇప్పుడు మంచి యనుష్ఠాన మగును.

మఱియు లోకమునందు రాజును సేవించునట్టి జనసమూహము రాజు శయనమునుండి లేచుటకు పూర్వము ఉషఃకాలమందు రాజును సేవించుటకు ఉచితమైనదియు ప్రకృష్ట ప్రయోజనోపేతమును, పాదప్రక్షాళనార్థ ముపయోగింపఁబడునదియునగు జలపాదుకాదికమును పురోభాగమునుంచి దానిని పరిపేష్టించి, రాజుయొక్క అవసరమును నిరీక్షించుచుండును. సూర్యోదయమునకు పూర్వము ఉషఃకాల సంబంధియైన అనుష్ఠానము అటువంటిదే యగునని గ్రహించవలెను. ఇచట మంత్రమునందలి అగ్నిహోత్ర శబ్దము కర్మనామధేయమే కాని దేవతాపరము కాదని ప్రథమాధ్యాయముయొక్క చతుర్థపాదమునందు మీమాంసిత మైనది.

ద్వితీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే
తృతీయో ఽనువాకః

1. మంత్రము : **రుద్రో వా ఏషః । యదగ్నిః । పత్నీ స్థాలీ । యస్మధ్యే కగ్నే ర్ధిశ్రయేత్ । రుద్రాయ పత్నీమపిదధ్యాత్ । ప్రమాయుకా స్యాత్ । ఉదీచో కఙ్గారా న్నిరూహ్యాధిశ్రయతి । పత్నియై గోపీథాయ, ఇతి ।**

అవతారిక: ద్వితీయానువాకమందు అగ్నిహోత్ర కర్మ నిరూపించఁబడినది. ఈ తృతీయానువాకమందు అధిశ్రయణాది హవిస్సంస్కారములు చెప్పఁబడుచున్నవి.

అర్థము : అగ్నిః యత్=అగ్ని యెవఁడు కలఁడో, ఏషః=ఈ యగ్ని, రుద్రఃవై=క్రూరదేవుడే. అగ్నేః మధ్యే=అగ్నియొక్క మధ్యమందు, యత్=హవిస్సున కాధారమైన యే స్థాలి, అధిశ్రయేత్=ఉంచఁబడునో, ఏషా స్థాలీ=ఈ స్థాలి, పత్నీ=పత్ని స్థానీయము.(తదా=అప్పుడు, యజమానఃయజమానుఁడు,) రుద్రాయ=క్రూరదేవునికొఱకు, పత్నీమ్=పత్నిని, అపిదధ్యాత్=సమర్పించినవాఁ డగును. సఃఆ యజమానుఁడు, ప్రమాయుకా=ఆమె మరణించునట్టిది, స్యాత్=అగును. ఉదీచఃఅఙ్గారాన్=గార్హపత్యమునుండి ఉత్తరపు నిప్పుకణికలను, నిరూహ్య=వేఱుచేసి, అధిశ్రయతి=ఆ అంగారములందు స్థాలిని ఉంచవలెను. తత్=అది, పత్నియై=పత్నియొక్క, గోపీథాయ=రక్షణమునకై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : అగ్నియను నతఁడు క్రూర దేవుఁడు. అగ్నిమధ్యమందు ఉంచఁబడు స్థాలి పత్నీ స్థానీయము, కనుక, అగ్నిమధ్యమందు స్థాలిని ఉంచినచో, క్రూరదేవునకై పత్నిని సమర్పించి నట్లగును. అప్పుడామె మరణించును. ఇందువలన ఆ దోషము పోవుటకై గార్హపత్యమునుండి ఉత్తర దిగ్వర్తులైన నిప్పుకణికలను వేఱుచేసి ఆ అంగారములందు స్థాలిని ఉంచవలెను. అట్లు చేయుటవలన పత్నికి రక్షణము కలుగును. ఇచట శ్రుతి అంగారములనువేఱుచేసి ఆ అంగారములందు స్థాల్యధిశ్రయణమును విధించినది.

2. మంత్రము : **వ్యన్తాన్కరోతి । తథా పత్న్యప్రమాయుకా భవతి (ఁ), ఇతి ।**

అర్థము : వ్యన్తాన్ కరోతి=అంగారములను గార్హపత్య స్థానముతో వియుక్తములనుగాఁ జేయవలెను. తథా=అట్లు కాఁగా, పత్నీ=పత్ని, అప్రమాయుకా=మరణించనది, భవతి=అగును.

తాత్పర్యము : ఇచట శ్రుతి అంగారములను వేఱుచేయుటలో విశేషమును విధించుచున్నది.అంగారములను గార్హపత్య స్థానముతో వియుక్తములనుగా (వేఱుగా) చేయవలెను. అట్లు చేయుటవలన రుద్రస్పర్శ ఉండదు కనుక పత్ని మరణించదు.

3. మంత్రము : **ఘర్మో వా ఏషో కశాన్తః । అహరహః ప్రవృజ్యతే । యదగ్నిహోత్రమ్ । ప్రతిషిఞ్చ త్యశకామస్య । శాన్తమివహి పశవ్యమ్, ఇతి ।**

అర్థము : అగ్నిహోత్రం యత్=అగ్నిహోత్ర కర్మ సంబంధి హవిస్సు ఏది కలదో, ఏషః=ఇది, ఘర్మ్యః వై=ఘర్మ శబ్దవాచ్యమైన ప్రవర్గ్య హవిస్సువలె, అశాన్తః=అశాంతమైనది. అహరహఃః=ప్రతిదినము, ప్రవృజ్యతే=తపింపచేయబడుచున్నది. పశుకామస్య=పశుకాముడైన యజమానుని నిమిత్తము, ప్రతిషిఞ్చేత్= జలముచే ప్రతిషేకము చేయవలెను. శాన్తమివ=శాంతమైన హవిస్సే, పశవ్యం హి=పశువులకొఱకు హిత మగుచున్నది కదా!

తాత్పర్యము : పాత్రముయొక్క ఊర్ధ్వభాగమునకు వచ్చిన క్షీరమునకు సంతాపాధిక్యమువలన బహిష్కృతన వ్యావృత్తికై యీ శ్రుతి జలముచే ప్రతిషేకమును విధించుచున్నది. అగ్నిహోత్ర కర్మయందు ఉపయోగించబడు హవిస్సు ప్రవర్గ్య కర్మయందలి హవిస్సువలె ప్రతిదినము తప్త మగుచుండుటవలన అశాంతమైనది. పశువులకు శాంతహవిస్సు హితము కనుక, పశుకాముడైన యజమానుడు తచ్ఛాంతికై పాత్రమునందు పైకి వెడలిన క్షీరముమీద జలముచే ప్రతిషేకము చేయవలెను (క్షీరముపై నంతటను జలమును చల్లవలెను).

4. మంత్రము : **న ప్రతిషిఞ్చే ద్బ్రహ్మవర్చసకామస్య । సమిద్ధమివ హి బ్రహ్మవర్చసమ్, ఇతి ।**

అర్థము : బ్రహ్మవర్చసకామస్య=బ్రహ్మవర్చసమును కోరునట్టి యజమానుని నిమిత్తము, న ప్రతిషిఞ్చేత్=జలముచే ప్రతిషేకము చేయరాదు. బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చసము, సమిద్ధమివ హి=సముజ్జ్వలమై భాసించునట్టిది కదా! బ్రహ్మవర్చసము=సదాచారాధ్యయనాది సమృద్ధి.

తాత్పర్యము : ఇచట శ్రుతి అధికారి విశేషముచే ప్రతిషేకమును నిషేధించుచున్నది. బ్రహ్మవర్చసము సముజ్జ్వలమై భాసించుచుండును కనుక బ్రహ్మవర్చసకాముడైన యజమానుడు జల ప్రతిషేకముచే క్షీరోత్సేకమును చేయరాదు.

5. మంత్రము : **అథో ఖలు । ప్రతిషిచ్యమేవ । యత్ప్రతిషిఞ్చతి (౨) । తత్పశవ్యమ్ । యజ్జుహోతి । తద్బ్రహ్మవర్చసి । ఉభయమేవాకః, ఇతి ।**

అర్థము : అథో ఖలు ఆహుఃఅభిజ్ఞులు ఈ విధముగ పక్షాంతరమును చెప్పుచున్నారు కదా! ప్రతిషిచ్యమేవ=ప్రతిషేకము చేయదగినదే. ప్రతిషిఞ్చతి యత్=ప్రతిషేకము చేయుచున్నచో, తత్=ఆ ప్రతిషేకము, పశవ్యమ్=పశువులకు హితమైనది. జుహోతి యత్=హోమము చేయుచున్నచో, తత్=అది, బ్రహ్మవర్చసి=బ్రహ్మవర్చసము కల దగును. ఉభయమేవ=పశవ్యత్వము, బ్రహ్మవర్చసము అను ఉభయమునే, అకఃచేసినవాడగుచున్నాడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి పూర్వోక్తమైన పక్షమును దూషించి ప్రతిషేకమునకు ప్రతిప్రసవమును విధించుచున్నది. పూర్వమంత్రమున బ్రహ్మవర్చసకామునకు ప్రతిషేకము నిషేధించబడినది. ఆ నిషేధించబడిన ప్రతిషేకము ఇచట మఱుల విధించబడుచున్నదని యర్థము. అభిజ్ఞులు పూర్వోక్తము సరియైనది కాదని, పక్షాంతరమును చెప్పుచున్నారు.- ప్రతిషేకము చేయదగినదియే. ప్రతిషేకమును చేసినచో అది పశువులకు హిత మగును. హోమము చేసినచో అది బ్రహ్మవర్చసి యగును. కావున జలప్రతిషేకముచే పశవ్యత్వమును, హోమముచే బ్రహ్మవర్చసమును ఉభయమును చేసినవాడే యగును.

6. మంత్రము : **ప్రచ్యుతం వా ఏతదస్మాల్లోకాత్ । అగతం దేవలోకమ్ । యచ్ఛ్రుతగ్ం హవిరనభిఘారితమ్ । అభిద్యోతయతి । అభ్యేవైనద్ధారయతి । అథో దేవత్రైవైన ధ్గమయతి (౩), ఇతి ।**

అర్థము : హవిః=హవిస్సు, శ్రుతమ్=పక్వమై, అనభిఘారితం యత్=అభిఘారితము కానిచో, ఏతత్=ఈ అనభిఘారిత హవిస్సు, అస్మాత్ లోకాత్=ఈ భూ లోకమునుండి, ప్రచ్యుతం వై=సంపూర్ణముగ పతనమే యగును. దేవలోకమ్=స్వర్గము, అగమమ్=పొందcబడని దగును. అభిద్యోతయతి=హవిస్సును జ్వలించుచున్న తృణముచే అంతటను ప్రకాశింపcజేయవలెను. ఏనత్=ఈ హవిస్సును, అభిఘారయత్యేవ=అభిఘారము చేసినవాcడే యగుచున్నాcడు. అథో=మఱియు, ఏనత్=ఈ హవిస్సు, దేవత్రైవ=దేవతలందే, గమయతి= పొందించుచున్నది.

తాత్పర్యము : శాస్త్రీయ శ్రపణముచే హవిస్సునకు ఈ లోకమునుండి పతనము కలుగును. అభిఘారము చేయcబడని దగుటవలన స్వర్గప్రాప్తి కలుగదు. కనుక ఆ దోషమును నివారించుటకై మండుచున్న తృణముచే ఆ హవిస్సు నంతటను ప్రకాశింపcజేయవలెను. దానిచే అది అభిఘారితమే యగును. మఱియు నీ హవిస్సు యజమానుని దేవతలందే పొందించును.

7. మంత్రము : **పర్యగ్ని కరోతి । రక్షసా మపహత్యై, ఇతి ।**

అర్థము : పర్యగ్ని కరోతి=జ్వలించుచున్న తృణము నంతటను ప్రదర్శింపcజేయవలెను. ఏతత్=ఈ పర్యగ్నికరణము, రక్షసామ్=రాక్షసులయొక్క, అపహత్యై=అపహతి (నాశము) కొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి పర్యగ్నికరణమును విధించుచున్నది. మండుచున్న తృణమును అంతటను చూపుట పర్యగ్నికరణ మనcబడును. ఈ హవిస్సునకు పర్యగ్నికరణము చేయవలెను. ఈ పర్యగ్నికరణమువలన రాక్షస నాశము జరుగును.

8. మంత్రము : **త్రిః పర్యగ్ని కరోతి । త్ర్యావృద్ధి యజ్ఞః । అథో మేధ్యత్వాయ, ఇతి ।**

అర్థము : త్రిః=మూcడు మారులు, పర్యగ్ని కరోతి=హవిస్సునకు పర్యగ్నికరణము చేయవలెను. యజ్ఞః=యజ్ఞము, త్ర్యావృత్ హి=మూcడు ఆవృతులు (మూcడు మారులు అనుష్ఠానము) కలది కదా! అథో=మఱియు, ఏతత్=ఈ త్రిః పర్యగ్నికరణము, మేధ్యత్వాయ=హవిస్సుయొక్క పవిత్రత్వముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి పూర్వ విహిత పర్యగ్నికరణమునకు ఆవృత్తిని విధించుచున్నది. యజ్ఞము మూcడు మారులు అనుష్ఠానము కలది కనుక హవిస్సునకు మూcడు మారులు పర్యగ్నికరణము చేయవలెను. ''త్రిషత్యా హి దేవాః'' అను శ్రుత్యంతరమున త్రివారానుష్ఠానము చేయుటవలన దేవతలకు సత్యత్వ బుద్ధి కలుగునని చెప్పcబడుట త్రిరావృత్తమైన యజ్ఞము ప్రశస్త మైనదని తెలియుచున్నది. మఱియు ఈ త్రిఃపర్యగ్నికరణమువలన హవిస్సునకు పవిత్రత్వము కలుగును.

9. మంత్రము : **యత్ప్రాచీన ముద్వాసయేత్ । యజమానగ్ం శుచా కర్పయేత్ । యద్దక్షిణా । పిత్రుదేవత్యగ్ం స్యాత్ । యత్ప్రత్యక్ (ళ) । పత్నీగ్ం శుచా కర్పయేత్ । ఉదీచీన ముద్వాసయతి । ఏషా వై దేవమనుష్యాణాగ్ం శాన్తా దిక్ । తామేవైన దనూద్వాసయతి శాన్త్యై, ఇతి ।**

అర్థము : ప్రాచీనమ్=తూర్పు దిక్కున, ఉద్వాసయేత్ యత్=హవిస్సును ఉద్వాసనము చేయుచో, యజమానమ్=యజమానుని, శుచా=తాపముతో, అర్పయేత్=అర్పించినవాc డగును. దక్షిణా=దక్షిణ దిక్కున, ఉద్వాసయేత్ యత్, పిత్రుదేవత్యం స్యాత్=హవిస్సు పిత్రుదేవతాక మగును. ప్రత్యక్ యత్=పశ్చిమ దిక్కున హవిస్సు నుద్వాసనము చేయుచో, పత్నీమ్=యజమాన పత్నిని, శుచా, అర్పయేత్. ఉదీచీనమ్ ఉద్వాసయతి=ఉత్తర దిశయందు ఉద్వాసనము చేయవలెను. ఏషా వై=ఈ ఉత్తర దిక్కే, దేవ మనుష్యాణామ్=దేవతలకు, మనుష్యులకును, శాన్తా దిక్=శాంతమైన దిక్కు. తామేవ=ఆ ఉత్తర దిక్కు నభిలక్షించియే, ఏనత్ ఉద్వాసయతి=ఈ హవిస్సును ఉద్వాసనము చేయవలెను. ఏతత్=ఉత్తర దిక్కునందు ఈ హవిరుద్వాసనము, శాన్త్యై=శాంతికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి హవిరుద్వాసనమును విధించుచున్నది. ప్రాక్ప్రతీచీ దిక్కులు యజమాన, యజమానపత్నీ స్థానములగుటచే ఆ దిక్కులందు హవిస్సు నుద్వాసనము చేయుచో అధ్వర్యుcడు యజమాన, యజమాన పత్నులను తాపమునకు గురిచేసినవాc డగును. దక్షిణ దిక్కునందు హవిరుద్వాసనము చేయుచో దక్షిణ దిక్కు పిత్రధీన మగుటవలన, ఆ హవిస్సు పిత్రుదేవత్యమగును. దేవతలకు మనుష్యులకును ఉపద్రవము లేకుండుటచే ఉత్తర దిక్కు శాంత మైనది. కనుక ఉత్తర దిక్కునందు హవిరుద్వాసనము చేయవలెను.

10. మంత్రము :**వర్ష్మ కరోతి । యజ్ఞస్య సంతత్యై, ఇతి ।**

అర్థము : వర్ష్మ కరోతి=(హవిస్సును ఏ భూమియందు ఉద్వాసనము చేయుదురో, ఆ భూమియందు)త్రోవను చేయవలెను. ఏతత్=ఈ వర్ష్మము, యజ్ఞస్య=యజ్ఞముయొక్క, సంతత్యై=అవిచ్ఛిత్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : భూమియందు పాత్రముయొక్క ఆకర్షణముచేత భస్మముచే లాంఛితమైన భూమిని త్రోవమాదిరిగాc జేయవలెను. ఇది యజ్ఞముయొక్క అవిచ్ఛిత్తికొఱ కగును. ఇచట వర్ష్మము విధించcబడినది.

11. మంత్రము :**నిష్టపతి । ఉపైవ ఉత్స్నుణాతి, ఇతి ।**

అర్థము : నిష్టపతి=స్రుక్ స్రువములను నిశ్శేషముగ వెచ్చcజేయవలెను (కాcచవలెను). తత్=ఆ నిశ్శేష తపనముచేత, ఉపస్నుణాత్యేవ=స్రుక్ స్రువములను పఱచినవాc డగుచున్నాcడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి స్రుక్ స్రువములకు ప్రతితపనమును విధించుచున్నది. అధ్వర్యుcడు స్రుక్ స్రువములను ఆహవనీయమందుc గాని, గార్హపత్యమునందుcగాని ''ప్రత్యుష్టగ్ రక్షః ప్రత్యుష్టా అరాతయః'' అను

మంత్రమును పఠించుచు నిశ్శేషముగ వెచ్చఁజేయవలెను. ఆ వెచ్చఁజేయుటచే స్రుక్ స్రువములను పఱచినవాఁడగును.

12. మంత్రము: **చతురున్నయతి । చతుష్పాదః పశవః (ఽ) । పశూనేవావ రున్ధే, ఇతి ।**

అర్థము : చతుఃఉన్నయతి=నిష్టప్త స్రుక్కునందు హవిస్సును నాలుగు మాఱులు పూరించవలెను. (ఎత్తి పోయవలెను.) పశవః=పశువులు, చతుష్పాదః=నాలుగు పాదములు కలవి. పశూన్=పశువులను, అవరున్ధే ఏవ=నిశ్చయముగ పొందును.

తాత్పర్యము : నిష్టప్తమైన స్రుక్కునందు నాలుగు మారులు హవిష్కారణమును స్రువముచేఁ జేయవలెనని యీ శ్రుతి విధించుచున్నది. బాగుగ వెచ్చఁజేయఁబడిన స్రుక్కునందు స్రువముచే నాలుగు మారులు హవిస్సును పూరించవలెను. పశువులు నాలుగు పాదములు కలవి. చతుష్ట్వ సంఖ్యా సామ్యముచే నాలుగు మారులు హవిష్కారణము చేసిన అధ్వర్యుఁడు (లేక- యజమానుఁడు) పశువులను నిశ్చయముగ పొందును.

13. మంత్రము :**సర్వాన్పూర్ణా నున్నయతి । సర్వే హి పుణ్యా రాద్ధాః, ఇతి ।**

అర్థము : సర్వాన్ పూర్ణాన్ ఉన్నయతి=అన్ని స్రువములను హవిస్సుచే పూరించవలెను. తయా=ఆ స్రువముల పరిపూర్తిచే, సర్వే=యజమాన సంబంధులగు సర్వపురుషులు, పుణ్యాః=పుణ్యాత్ములు, రాద్ధాః=ధన సమృద్ధులును, భవన్తి హి=అగుచున్నారు కదా!

తాత్పర్యము : హవిర్గ్రహణ కాలమందు స్రువముల పూరణము ఇచట విధించఁబడుచున్నది. అన్ని స్రువములను హవిస్సుచే పూరించవలెను. ఆ పరిపూర్తిచే యజమాన సంబంధులందఱు పుణ్యాత్ములు, ధన సమృద్ధులు నగుదురు.

14. మంత్రము: **అనూచ ఉన్నయతి । ప్రజాయా అనూచీనత్వాయ । అనూచ్యేవాస్య ప్రజార్ద్ధుకా భవతి, ఇతి ।**

అర్థము : అనూచఃఒకదాని ననుసరించి రెండవది అను విధముగ, ఉన్నయతి=నాలుగు పర్యాయములు, హవిష్కారణము చేయవలెను. ఏతత్=ఇది, ప్రజాయాఃసంతానముయొక్క, అనూచీనత్వానత్వాయ=యథాక్రమముకొఱకు, భవతి=అగుచున్నది. అస్య=ఈ యజమానునియొక్క, అనూచీ=అనూచీనమైన, ప్రజా=ప్రజ (సంతానము), ఋధుకా=ద్రవ్యసమృద్ధము, భవత్యేవ=నిశ్చయముగ అగుచున్నది.

తాత్పర్యము : స్రుక్కునందు స్రువముచే హవిస్సును నాలుగు పర్యాయములు పూరించునపుఁడు ఆ నాలుగు పర్యాయముల మధ్యమున వ్యాపారాంతరముతో వ్యవధానాభావమును ఈ శ్రుతి విధించుచున్నది. హవిస్సును నాలుగు పర్యాయములు పూరించునపుడు ఆ మధ్యకాలమున మఱియొక వ్యాపారముతో వ్యవధానము ఉండరాదు. వ్యాపారాంతర రహితముగ నాలుగు పర్యాయములు హవిస్సును స్రుచమునందు గ్రహించవలెను. ఇట్లు చేయుటవలన యజమానునకు జ్యేష్ఠపుత్రు ననుసరించి, ద్వితీయ పుత్రోత్పత్తి అను విధము అనూచీన ప్రజ కలుగును. దానిచే ఈ యజమానునియొక్క అనూచీన ప్రజ (సంతానము) ద్రవ్య సమృద్ధి కలది యగును.

15. మంత్రము:**సంమృశతి వ్యావృత్త్యై, ఇతి ।**

అర్థము : సంమృశతి=చతురున్నతమైన హవిస్సును హస్తముతో బాగుగ స్పృశించ (తాcక) వలెను. ఏతత్=ఈ సంమర్శనము, వ్యావృత్త్యై =పాత్రస్థ హవిస్సుయొక్క వ్యావృత్తికై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ''గార్హపత్యే హస్తం ప్రతాప్య సంమృశతి'' అని సూత్రకారునిచే చెప్పcబడిన సంమర్శనమును ఈ శ్రుతి విధించుచున్నది. హోమము చేయు యజమానుcడు (లేక- అధ్వర్యుcడు) పాత్రమునుండి హవిస్సును స్రుచములోనికి స్రువముచే నాలుగు మారులు దేవతల నిమిత్తము గ్రహించిన తరువాత తన హస్తమును గార్హపత్యాగ్నియందు వెచ్చcజేసికొని స్రుచమునందు చతురున్నతమైన హవిస్సును బాగుగ సంమర్శనము చేయవలెను. ఇట్లు చేయుటవలన దేవార్థము చతురున్నతమైన ఈ హవిస్సునకు పాత్రస్థ హవిస్సుకంటె వ్యావృత్తి సిద్ధించును.

16. మంత్రము :నాహోష్యన్నుపసాదయేత్। యదహోష్యన్నుపసాదయేత్। యథా కన్యస్మా ఉపనిధాయ (ఓ)। అన్యసై్మ ప్రయచ్ఛతి। తాదృగేవ తత్। ఆ కసై్మ వృశ్చేత। యదేవ గార్హపత్యే కధిశ్రయతి। తేన గార్హపత్యం ప్రీణాతి, ఇతి।

అర్థము : అహోష్యన్=హోమము చేయనట్టి గార్హపత్యమునందు, న ఉపసాదయేత్=హవిస్సును ఉపసాదనము చేయరాదు. అహోష్యన్=హోమము చేయని గార్హపత్యమందు, ఉపసాదయేత్ యత్=ఉపసాదనము చేయుచో, యథా=ఏ విధముగ, అన్యసై్మ=ఇతరునికొఱకు, ఉపనిధాయ=సమీపమున ఉంచి, అన్యసై్మ=మఱియొకనికొఱకు, ప్రయచ్ఛతి=ఇచ్చుచున్నాcడో, తత్=అది, తాదృగేవ=అటువంటిదియే, భవతి=అగుచున్నది. అసై్మ=ఈ గార్హపత్యమునుండి, ఆవృశ్చేత=విచ్ఛిన్నుc డగును. యదేవ=ఆ హవిస్సునే, గార్హపత్యే=గార్హపత్యాగ్నియందు, అధిశ్రయతి=అధిశ్రయణము (పక్వము) చేయుచున్నాcడో, తేన=ఆ హవిరధిశ్రయణముచేత, యజమానః=యజమానుcడు, గార్హపత్యమ్=గార్హపత్యాగ్నిని, ప్రీణాతి=సంతోషపఱచుచున్నాcడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి గార్హపత్యమునందు హవిరుపసాదనమును నిషేధించుచున్నది. అగ్నియందు హవిస్సును హోమము చేయcబోవునపుడు ఆ యగ్ని సమీపమున హవిస్సు నుంచుట ఉపసాదన మనcబడును. ఇచట హవిస్సు ఆహవనీయమునందు హోమము చేయcబడును కాని గార్హపత్యమునందు కాదు. కనుక హోమము చేయనట్టి గార్హపత్యమునందు హవిస్సు నుపసాదనము చేయరాదు (గార్హపత్యము సమీపమున ఆ హవిస్సు నుంచరాదు). గార్హపత్యమునందు ఉపసాదనము చేయుచో, ఒకనికై అన్నమును పరిపేషణము చేసి (వడ్డించి) ఆ యన్నమును మఱియొకని కిచ్చుట యెటువంటిదో, ఆ హవిరుపసాదనము కూడ అటువంటిదే యగును. అందువలన గార్హపత్యమునందు హోమము లేకుండుటచే కుద్ధcడైన (కలతపెట్టcబడిన) గార్హపత్యాగ్నినుండి ఉపసాదనకర్త విచ్ఛిన్నుc డగును. అందువలన గార్హపత్యమునందు హవిరుపసాదనము చేయరాదు. గార్హపత్యమునందు అధిశ్రయణము చేయcబడిన హవిస్సుచే గార్హపత్యాగ్ని సంప్రీతుcడగును. ఆజ్యాది హవిస్సును వెచ్చcజేయుటకుc గాని, చర్వాది హవిస్సును పక్వము చేయుటకుcగాని ఆ హవిష్పాత్రమును అగ్ని యందుంచుట అధిశ్రయణ మనcబడును.

17. మంత్రము :అగ్నిరబిభేత్ । ఆహుతయో మా ऽత్యేష్యన్తీతి । స ఏతాగ్ం సమిధ మపశ్యత్ । తామాధత్త । తతో వా అగ్నా వాహుతయో ऽధియన్త (ఽ) ।యదేనగ్ం సమయచ్ఛత్ ।తత్సమిధః సమిత్త్వమ్ ।సమిధ మాదధాతి। సమేవైనం యచ్ఛతి ।ఆహుతీనాం ధృత్యై ।అథో అగ్నిహోత్ర మేవేధ్మవత్కరోతి ।ఆహుతీనాం ప్రతిష్ఠిత్యై, ఇతి ।

అర్థము : ఆహుతయః=ఆహుతులు, మా=నన్ను (అగ్నిని), అత్యేష్యన్తీతి=అతిక్రమించి పోcగలవని, అగ్నిః=అగ్ని, అబిభేత్=భయపడెను. సః=ఆ యగ్ని, ఏతాం సమిధమ్=ఈ సమిధను, ఆధత్త=తనయందు ఆధానము చేసికొనెను (ఉంచుకొనెను). తతః వై=ఆ సమిదాధానమువలననే, అగ్నౌ=అగ్నియందు, ఆహుతయః=ఆహుతులు, అధ్రియన్త=ధరించcజేయcబడినవి. యత్=ఏ కారణమువలన, ఏనమ్=ఈ యగ్నిని, సమయచ్ఛత్=ఆహుతులు అతిక్రమించకుండ సమర్థనిc జేసి బాగుగ నియమించెనో, తత్=ఆ కారణమువలన, సమిధః=సమిధకు, సమిత్త్వమ్=సమిత్ అను పేరు, నిష్పన్నమ్=నిష్పన్నమైనది. సమిధమ్=సమిధను, ఆదధాతి=అగ్నియందు ఆధానము చేయవలెను (ఉంచవలెను). ఏనమ్=ఈ యగ్నిని, సంయచ్ఛత్యేవ=సమిధ ఆహుతు లతిక్రమించకుండునట్లు ఈ యగ్నిని సమర్థనిగానే చేయుచున్నది. ఏతత్=ఈ సమిదాధానము, ఆహుతీనామ్=ఆహుతులయొక్క, ధృత్యై=ధారణముకొఱకు, భవతి=అగుచున్నది. అథో=మఱియు, అగ్నిహోత్రమ్=అగ్నిహోత్రకర్మను, ఇధ్మవదేవ=ఇధ్మవంతముగానే, కరోతి=(సమిదాధానకర్త) చేసినవాc డగుచున్నాcడు.

తాత్పర్యము : ''హోష్యన్నుప స్పృశ్య పాలాశీం సమిధ మాదధాతి'' 'హోమము చేయcబోవు నగ్నియందు పాలాశ సమిధను స్పృశించి ఉంచవలెను' అని సూత్రకారుcడు చెప్పినవిధముగ శ్రుతి సమిదాధానమును విధించుచున్నది. ఆహుతికై హవిస్సును సమీపమునకు తీసికొనిరాcగానే ఆహుతులు తనను అతిక్రమించి పోcగలవేమో! అని అగ్ని భయపడెను. అప్పుడు ఆ యగ్ని ఒకానొక (పాలాశ) సమిధను ఆహుతుల అతిక్రమణ నివారణ సాధనమునుగా నిశ్చయించి ఆ పాలాశ సమిధను అగ్ని తనయందు ఉంచుకొనెను. ఆ సమిధచే నియమితములైన ఆహుతులు అగ్నియందే యుండెను. ఆహుతులు అగ్ని నతిక్రమించి వెళ్లకుండునట్లు అగ్నిని సమర్థనిగాc జేసి నియతమై ఉండుటవలన 'సమయచ్ఛదితి సమిత్' అను వ్యుత్పత్తిచే 'సమిత్' అను పదము నిష్పన్నమైనది.

కావున సమిధ నాధానము చేయవలెను. ఆ సమిధాధానముచే యజమానుcడు ఆహుతి ధారణకై సామర్థ్యము నిచ్చి అగ్నిని సమర్థనిగాc జేసినవాc డగుచున్నాcడు. మఱియు దర్శపూర్ణమాస యాగములందువలె అగ్నిహోత్ర యాగమునందు పూర్వము ఇధ్మము లేదు. ఇప్పుడు ఆ అగ్నిహోత్ర యాగమును ఈ సమిదాధానముచే ఇధ్మవంతమునుగాc జేసినవాc డగుచున్నాడు.అందుచేత ఆహుతులు ప్రతిష్ఠితము లగుచున్నవి. ఇచట సూత్రకారుcడు శాఖాంతరము ననుసరించి ''ఏకాం ద్వే తిస్రో వా'' ఒకటి గాని, రెండు కాని, మూcడు కాని సమిధల నాధానము చేయవలెనని సమిధల సంఖ్యావిషయమున వికల్పమును చెప్పెను.

18. మంత్రము : **బ్రహ్మవాదినో వదన్తి । యదేకాగ్ం సమిధ మాధాయ ద్వే ఆహుతీ జుహోతి । అథ కస్యాగ్ం సమిధి ద్వితీయా మాహుతిం జుహోతీతి (౮) । యద్ద్వే సమిధా వాదధ్యాత్ । భ్రాతృవ్యమస్మై జనయేత్ । ఏకాగ్ం సమిధ మాధాయ । యజుషా కన్యామాహుతిం జుహోతి । ఉభే ఏవ సమిద్వతీ ఆహుతీ జుహోతి। నాస్మై భ్రాతృవ్యం జనయతి, ఇతి ।**

అర్థము : ఏకాం సమిధమ్=ఒక సమిధను, ఆధాయ=అగ్నియందు ఆధానము చేసి, ద్వే ఆహుతీ=రెండు ఆహుతులను, జుహోతి యత్=హోమము చేయుచున్నచో, అథ=అనంతరము, కస్యాం సమిధి=ఏ సమిధయందు, ద్వితీయామ్ ఆహుతిమ్=రెండవ ఆహుతిని, జుహోతీతి=హోమము చేయుచున్నాడని, బ్రహ్మవాదినః= మంత్రజ్ఞులు, వదన్తి=చెప్పుచున్నారు (ప్రశ్నించుచున్నారు). ద్వే సమిధౌ=రెండు సమిధలను, ఆదధ్యాత్ యత్=ఆధానము చేయుచో, అస్మై=ఈ యజమానునికొఱకు, భ్రాతృవ్యమ్=శత్రువును, జనయేత్=పుట్టించువాడగును. ఏకాం సమిధమ్=ఒకసమిధను, ఆధాయ=ఆధానము చేసి, యజుషా=మంత్రముచే, అన్యామ్ ఆహుతిమ్=మఱియొక (రెండవ) ఆహుతిని, జుహోతి=హోమము చేయవలెను. ఉభే ఆహుతీ=రెండు ఆహుతులను, సమిద్వతీ ఏవ=సమిధ కలవానినిగానే, జుహోతి= హోమము చేసినవాడగుచున్నాడు. అస్మై=ఈ యజమానునికొఱకు, భ్రాతృవ్యమ్=శత్రువును, న జనయతి=పుట్టించినవాడగుటలేదు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఆక్షేప సమాధానములచే స్వకీయమైన ఏకత్వ పక్షమును దృఢపఱుచుచున్నది. ఇచట రెండవ సమిధ నాధానము చేయవలెనా? చేయరాదా? అను విచారము కలుగుచున్నది. ఒక సమిధ నాధానము చేసి, రెండు ఆహుతులను హోమము చేయుచో, రెండవ యాహుతిని ఏ సమిధయందు హోమము చేయవలెను? అని మంత్రజ్ఞులు ప్రశ్నించుచున్నారు. సమాధానము:-రెండు సమిధల నాధానము చేయుచో, మొదటి సమిధకు రెండవ సమిధ ప్రతియోగిరూప మగుటచే రెండవ సమిధ నాధానము చేసిన అధ్వర్యుడు ఈ యజమానునకు శత్రువును పుట్టించువాడగును. కనుక ఒక సమిధ నాధానము చేసి ప్రథమాహుతి మంత్రముచేత రెండవ ఆహుతిని హోమము చేయవలెను. ఇట్లు చేయుటవలన అధ్వర్యుడు రెండు ఆహుతులను సమిదాధారములుగానే హోమము చేసినవాడగును. ఈ పక్షమున రెండవ సమిధ లేదు కనుక శత్రూత్పత్తి కలుగదు.

19. మంత్రము : **ఆదీప్తాయాం జుహోతి । సమిద్ధమివ హి బ్రహ్మవర్చసమ్ । అథో యథా కతిథిం జ్యోతిష్కృత్వా పరివేవేష్టి। తాదృగేవ తత్, ఇతి ।**

అర్థము : ఆదీప్తాయామ్=సమిధ అంతటను జ్వలించుచుండగా, జుహోతి=హోమము చేయవలెను. బ్రహ్మవర్చసమ్= బ్రహ్మవర్చసము, సమిద్ధమివ హి=ఉజ్జ్వలమువలె కనబడుచున్నది కదా! అథో=మఱియు,

యథా=ఏ విధముగ, అతిథిమ్=అతిథిని, జ్యోతిష్కృత్వా=భోజనము చేయుటకై కూర్చుండఁజేసి, సమీపమున దీపమును ఉంచి, పరివేష్టి=పరివేషణమును చేయుచున్నాఁడో, తత్=సమిధ అంతటను దీపించుచుండఁగా ఆ హోమము చేయుట, తాద్యగేవ=అటువంటిదే.

తాత్పర్యము : సమిదాధానానంతరము ఆ సమిధ బాగుగ జ్వలించుచుండుటవఱకు నిరీక్షించి ఆ హోమము చేయవలెనని యిచట శ్రుతి విధించుచున్నది. అగ్నియందు ఆధానము చేయఁబడిన (ఉంచఁబడిన) సమిధ బాగుగ జ్వలించువఱకు నిరీక్షించి అనంతరము హోమము చేయవలెను. లోకమునందు ఇంటికి వచ్చిన అతిథిని భుజింపఁజేయుటకై కూర్చుండఁజేసి, సమీపమున దీపమును వెలిగించి, పిమ్మట అన్నమును వడ్డించుటవంటిదే ఆ సమిజ్జ్వలనానంతరము హోమము చేయుట కూడ.

20. మంత్రము :చతురున్నయతి । ద్విర్జుహోతి । తస్మాద్ద్విపా చ్చతుష్పాద మత్తి । అథో ద్విపద్యేవ చతుష్పదః

ప్రతిష్ఠాపయతి, ఇతి ।

భవతి ప్రతిషిఞ్చతి గమయతి ప్రత్యక్షవ ఉపనిధాయాద్ధియన్తేతి తచ్చత్వారి చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ప్రథమ ప్రపాఠకే తృతీయోఽనువాకః ॥3 ॥

అర్థము : చతుఃఉన్నయతి=నాలుగు మారులు స్రుచమునందు స్రువముచే హవిస్సును పూరించవలెను. ద్విఃజుహోతి=ఒక సమిధయందు రెండు ఆహుతులను హోమము చేయవలెను. తస్మాత్=ఆ చతుస్సంఖ్యయు, ద్విత్వ సంఖ్యయు పరస్పరము ఉపకార్యోపకారకముగ ఒక అనుష్ఠానమునందు ఉండుటవలన, (లోకేఽపి=లోకమునందుఁ గూడ,) ద్విపాత్=రెండు పాదములు కల మనుష్యుఁడు, చతుష్పాదమ్ అత్తి=నాలుగు పాదములు గల గోవుల క్షీరాదికము ననుభవించుచున్నాఁడు. (ఇచట చతుష్పాదులైన గవాది పశువులు ద్విపాదులైన మనుష్యులకు ఉపకారకములైనవి.) అపిచ=మఱియు, ద్విపది ఏవ=ద్విపాదుఁడైన మనుష్యునియందే, చతుష్పదఃగవాది పశువులను, ప్రతిష్ఠాపయతి=మనుష్యుఁడు ప్రతిష్ఠింపఁజేయుచున్నాఁడు. (మనుష్యుఁడు శాలా నిర్మాణాదికముచే గవాది పశువులను పాలించుచున్నాఁడు. కనుక ఇచట మనుష్యులు ఉపకారకులగుచున్నారు.)

తాత్పర్యము : ఇచట శ్రుతి పూర్వోక్తమైన ఉన్నయన సంఖ్యను, ఆహుతిసంఖ్యను ప్రశంసించినది. తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది.

తృతీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే
చతుర్థోఽనువాకః

1. మంత్రము : **ఉత్తరావతీం వై దేవా ఆహుతి మజుహవుః । అవాచీ మసురాః । తతో దేవా అభవన్ । పరాఽసురాః ।**

యం కామయేత వసీయాన్త్స్యాదితి । కనీయస్తస్య పూర్వగ్ం హుత్వా । ఉత్తరం భూయో జుహుయాత్ ।

ఏషా వా ఉత్తరావత్యాహుతిః । తాం దేవా అజుహవుః । తతస్తేఽభవన్ (౧)। యస్యైవం జుహ్వతి ।

భవత్యేవ, ఇతి ।

అవతారిక: తృతీయానువాకమునందు అగ్నిహోత్ర యాగమునందు ఉపయోగించబడబోవు హవిస్సునకు సంస్కారము చెప్పబడినది. ఈ చతుర్థానువాకమునందు ఉపయుక్తమైన హవిస్సునకు ఉపసంస్కారము చెప్పబడుచున్నది. అందు ప్రథమమున ఇచట అన్వయ వ్యతిరేకములచే ఆహుతి ప్రకారమును వివక్ష చేసి, ప్రథమమున శ్రుతి అన్వయమును చూపించుచున్నది.

అర్థము : దేవాః=దేవతలు, ఉత్తరావతీమ్ ఆహుతిం వై=ఉత్తరావతియైన ఆహుతినే, అజుహవుః=హోమము చేసిరి. తతః=ఆ ఉత్తరావత్యాహుతి హోమమువలన, దేవాః=దేవతలు, అభవన్=ధనికులైరి. అసురాః=అసురులు, అవాచీమ్=అవాచియైన ఆహుతిని, అజుహవుః=హోమము చేసిరి. తతః=ఆ అవాచీచ్యాహుతివలన, అసురాః=అసురులు, పరాఽభవన్=పరాభూతులైరి. అధ్వర్యుః=అధ్వర్యుడు, యమ్=ఏ యజమానుని నుద్దేశించి, వసీయాన్ స్యాదితి=ధనవంతుడు కావలెనని, కామయేత=కోరుకొనునో, తస్య=ఆ హవిస్సుయొక్క, కనీయః=అల్పభాగమును, పూర్వమ్=పూర్వము, హుత్వా=హోమము చేసి, ఉత్తరమ్=ఉత్తరపుదైన, భూయః=అధిక హవిస్సును, జుహుయాత్=హోమము చేయవలెను. ఏషా వై=ఇదియే, ఉత్తరావతీ ఆహుతిః=ఉత్తరావతి యను నాహుతి. తామ్=ఆహుతిని, దేవాః=దేవతలు, అజుహవుః=హోమము చేసిరి. తతః=ఆ ఆహుతి హోమమువలన, తే=ఆ దేవతలు, అభవన్=ధనికులైరి. యస్య=ఏ యజమానుని నిమిత్తము, ఏవమ్=ఈ విధముగ, జుహ్వతి=హోమము చేయుచున్నారో, సః=ఆ యజమానుడు, భవత్యేవ=నిశ్చయముగ ధనికుడగును.

తాత్పర్యము : ప్రథమాహుతియందు హోమద్రవ్యముయొక్క అల్పభాగమును హోమము చేసి, ద్వితీయాహుతియందు హోమద్రవ్యముయొక్క అధిక భాగమును హోమము చేసినచో ఆహుతి ఉత్తరావతి యనబడును. ప్రథమాహుతియందు అధికమును, ద్వితీయాహుతియందు అల్పమును గ్రహించినచో ఆ ఆహుతి అవాచి యనబడును. దేవతలు ఉత్తరావతి యను నాహుతిని హోమము చేసి ధనికులైరి. అసురులు అవాచి యను నాహుతిని హోమము చేసి పరాభూతులైరి. అధ్వర్యుడు ఏ యజమానుడు ధనికుడు కావలెనని కోరుకొనునో, ఆ యజమానునిమిత్తము ఉత్తరావత్యాహుతిని హోమము చేయవలెను. ఆ యాహుతి హోమముచే ఆ యజమానుడు ధనికుడగును. ఇచట శ్రుతి అన్వయముచే ఆహుతి ప్రకారమును చూపించినది.

2. మంత్రము : **యం కామయేత పాపీయాన్త్స్యాదితి । భూయస్తస్య పూర్వగ్ం హుత్వా । ఉత్తరం కనీయో జుహుయాత్। ఏషా వా అవాచ్యాహుతిః । తామసురా అజుహవుః । తతస్తే పరాభవన్ । యస్యైవం జుహ్వతి । పరైవ భవతి (౨), ఇతి ।**

అర్థము : యమ్=ఏ యజమానుని నుద్దేశించి, పాపీయాన్ స్యాదితి=దరిద్రుడు కావలెనని కోరునో, తస్య=ఆ యజమాను నిమిత్తము, భూయః=అధిక హోమద్రవ్యమును, పూర్వమ్=పూర్వము, హుత్వా=హోమము చేసి, ఉత్తరమ్=ఉత్తరమున, కనీయః=అల్ప హోమ ద్రవ్యమును, జుహుయాత్=హోమము చేయవలెను. ఏషా వై =ఇదియే, అవాచీ ఆహుతిః=అవాచి యను నాహుతి. తామ్=ఆ అవాచ్యాహుతిని, అసురాః=అసురులు, అజుహవుః=హోమము చేసిరి. తతః=ఆ అవాచ్యాహుతి హోమమువలన, తే=ఆ అసురులు, పరాభవన్=తిరస్కృతులైరి. యస్య=ఎవని నిమిత్తము, ఏవమ్=ఈ విధముగ, జుహ్వతి=హోమము చేయునో, సః=ఆ యజమానుడు, పరాభవత్యేవ=నిశ్చయముగ తిరస్కృతుడగును.

తాత్పర్యము : ఇచట శ్రుతి వ్యతిరేకముచే ఆహుతి ప్రకారమును చూపించుచున్నది. అధ్వర్యుడు ఏ యజమానుడు దరిద్రుడు కావలెనని కోరునో, ఆ యజమానుని నిమిత్తము ప్రథమాహుతియందు అధిక హోమద్రవ్యమును హోమము చేసి, ఉత్తరమున అల్ప హోమ ద్రవ్యమును హోమము చేయవలెను. ఇదియే అవాచి యను నాహుతి. అసురులు ఆహుతిని హోమము చేసి తిరస్కృతులైరి. ఏ యజమానుని నిమిత్తము అవాచ్యాహుతిని హోమము చేయుదురో, ఆ యజమానుడు తప్పక తిరస్కృతుడగును.

3. మంత్రము : **హుత్వోపసాదయత్యజామిత్వాయ । అథో వ్యావృత్త్యై, ఇతి ।**

అర్థము : అజామిత్వాయ=ఆలస్యము లేకుండుటకై హుత్వా=హోమము చేసి, ఉపసాదయతి=స్రుచమును క్రింద నుంచవలెను. అథో=మఱియు, వ్యావృత్త్యై =వ్యావృత్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ప్రథమాహుతి కనంతరము స్రుచమునకు క్రింద ఉపసాదనము నీ శ్రుతి విధించుచున్నది. నైరంతర్యముగ ఆహుతి ద్వయమును హోమము చేసినచో ఆలస్య మగును. ఆహుతిద్వయ మధ్యమునందు స్రుక్కును క్రింద నుంచవలెను. మఱియు నైరంతర్యముగ ఆహుతిద్వయ హోమము జరిగినచో వ్యావృత్తి ప్రతీయమాన మగుటలేదు కనుక ఒక్కటియే ఆహుతి యగును. కనుక స్రుచము నుపసాదనము చేయవలెను. ఈ ఉపసాదనము ఆలస్యము కలుగకుండుటకును, వ్యావృత్తికొఱకును అగును.

4. మంత్రము : **గార్హపత్యం ప్రతీక్షతే । అనుధ్యాయిన మేవైనం కరోతి, ఇతి ।**

అర్థము : గార్హపత్యమ్=గార్హపత్యాగ్నిని, ప్రతీక్షతే=ప్రతీక్షించవలెను. సః=ఆ ప్రతీక్షించిన యజమానుడు, ఏనమ్=ఈ గార్హపత్యాగ్నిని, అనుధ్యాయినమేవ=తనను హింసించుటకై ఆలోచింపనివానినిగానే, కరోతి=చేసినవాడగుచున్నాడు.

తాత్పర్యము : ఉపసాదనానంతరము ఆహవనీయ సమీపముననే ఉన్నటువంటి యజమానునకు పశ్చిమాభిముఖునిగా గార్హపత్యాగ్ని ప్రతీక్షణమును ఈ శ్రుతి విధించుచున్నది. యజమానుడు స్వసేవను (గార్హపత్య సేవను)

పరిత్యజించి ఆహవనీయ సేవను చేయుచుండఁగా కుపితుఁడైన గార్హపత్యాగ్ని ఈ యజమానుని హింసించుటకై ఆలోచించుచుండును. అందువలన యజమానుఁడు ఉపసాదనానంతరము గార్హపత్యాగ్నిని ప్రతీక్షించవలెను. (పశ్చిమాభిముఖుఁడై చూడవలెను). అచట ప్రతీక్షణముచే సేవించి యజమానుఁడు ఈ గార్హపత్యాగ్నిని ధ్యాన రహితునిగాఁ జేసినవాఁడగును.

5. మంత్రము : **అగ్నిహోత్రస్య వై స్థాణురస్తి । తం య ఋచ్ఛేత్ । యజ్ఞస్థాణు మృచ్ఛేత్ । ఏష వా అగ్నిహోత్రస్య స్థాణుః । యత్పూర్వా ఽఽహుతిః। తాం యదుత్తరయా ఽభిజుహుయాత్(౩)। యజ్ఞస్థాణు మృచ్ఛేత్ । అతిహాయ పూర్వా మాహుతిం జుహోతి । యజ్ఞస్థాణుమేవ పరివృణక్తి । అథో భ్రాతృవ్యమేవా ఽఽప్త్వా ఽతి క్రామతి, ఇతి ।**

అర్థము : అగ్నిహోత్రస్య=అగ్నిహోత్ర యాగమునకు, స్థాణుః=స్తంభము, అస్తి వై=ఉన్నది కదా! తమ్=ఆ స్థాణువును, యః=ఏ యజమానుఁడు, ఋచ్ఛేత్=పొందునో, సః=ఆ యజమానుఁడు, యజ్ఞస్థాణుమ్=యజ్ఞస్తంభమును, ఋచ్ఛేత్=అభిఘాతముచే పడవేసినవాఁ డగును. పూర్వా ఆహుతిః యత్=ఆహుతి ద్వయములోని పూర్వాహుతి యేది కలదో, ఏషా వై=ఈ పూర్వాహుతియే, అగ్నిహోత్రస్య స్థాణుః=అగ్నిహోత్ర యాగముయొక్క స్తంభము. తామ్=ఆ పూర్వాహుతిని, ఉత్తరయా=ఉత్తరాహుతిచే, అభిజుహుయాత్ యత్= అభిలక్షించి అనుష్ఠానము చేయుచో, యజ్ఞస్థాణుమ్=యజ్ఞస్థాణువును, ఋచ్ఛేత్=పొందును. (అతః=ఈ కారణమువలన, సః=ఆ యజమానుఁడు,) పూర్వామ్ ఆహుతిమ్=పూర్వాహుతిని, అతిహాయ= అతిక్రమించి, జుహోతి=ఉత్తరాహుతిని హోమము చేయవలెను. (ఏవం సతి=ఇట్లు కాఁగా,) యజ్ఞస్థాణుమేవ=యజ్ఞస్థాణువునే, పరివృణక్తి=అంతటను రక్షించినవాఁ డగుచున్నాఁడు. అథో=మఱియు, భ్రాతృవ్యమేవ=శత్రువునే, ఆప్త్వా=పొంది, అతిక్రామతి=అతిక్రమించినవాఁ డగుచున్నాఁడు. నశింపఁజేయుచున్నాఁడని యర్థము.

తాత్పర్యము : ఇచట శ్రుతి ద్వితీయాహుతికి హోమదేశమును విధించుచున్నది. స్థాణువనఁగా స్తంభము. గృహమునకు స్తంభము ఆధారమగు విధముగనే అగ్నిహోత్ర యాగమునకు పూర్వాహుతి ఆధారభూతము. ఆ పూర్వాహుతి నభిలక్షించి దానిపైని ఉత్తరాహుతిచే అనుష్ఠానమును నిర్వర్తించినచో అప్పుడు యజ్ఞసంబంధియైన మూలస్తంభమును పొందును. అభిఘాతముచే పడవేయునని యర్థము. అందువలన ఆ ఆహుతి ప్రదేశమును పరిత్యజించి ప్రథమాహుతికి పూర్వభాగమున హోమము చేయవలెను. ఇట్లు చేయుటవలన యజ్ఞస్తంభమైన పూర్వాహుతి రక్షింపఁబడిన దగును. మఱియు ఈ ఉత్తరాహుతి శత్రువునే పొంది అతిక్రమించును. అనఁగా శత్రువును నశింపఁజేయునని యర్థము. కనుకనే సూత్రకారుఁడు అగ్నియందలి సమిధయొక్క పూర్వార్ధమందు హోమము చేయవలెనని చెప్పెను.

6. మంత్రము : **అవాచీనగ్ం సాయముపమార్ష్టి । రేత ఏవ తద్ధాతి । ఊర్ధ్వం ప్రాతః । ప్రజనయత్యేవ తత్, ఇతి ।**

అర్థము : సాయమ్=సాయంకాలమున, అవాచీనమ్ ఉపమార్ష్టి =స్రుక్కు-యొక్క అగ్రభాగమునుండి బిలపర్యంతము, హవిర్లేపమును పూయవలెను. తత్=ఆ లేప మార్జనముచేత, యజమానఃc=యజమానుcడు, రేతః ఏవ=రేతస్సునే, దధాతి=ధరింపcజేయును. ప్రాతఃc=ప్రాతఃకాలమున, ఊర్ధ్వమ్=బిలమునుండి అగ్రమువఱకు, ఉపమార్ష్టి =హవిర్లేపమును పూయవలెను. తత్=ఆ లేప మార్జనముచే, ప్రజనయత్యేవ=తప్పక సంతానమును పుట్టించును.

తాత్పర్యము : ''ఇషే త్వా'' అను మంత్రమును పఠించుచు యజమానుcడు సాయంకాలమున స్రుక్కు-యొక్క అగ్రమునుండి అవాచీనముగను, ప్రాతఃకాలమున ఊర్ధ్వముగను స్రుక్కు-నకు హవిర్లేపమును పూయవలెనని యీ శ్రుతి విధించుచున్నది. ''ముఖ మష్టాఙ్గులం ప్రోక్తం బిలం తు చతురఙ్గులమ్ ద్వాదశాఙ్గులదణ్డస్తు స్రుగ్లక్షణ ముదాహృతమ్'' స్రుక్కు-యొక్క అగ్రము (ముఖము) ఎనిమిది అంగుళముల పరిమాణమును, బిలము నాలు గంగుళముల పరిమాణమును, స్రుక్కు-యొక్క దండము పండ్రెండు అంగుళముల పరిమాణమును కలిగియుండవలెనని స్రుక్కు-యొక్క లక్షణము చెప్పబడినది. ఆ స్రుక్కు యొక్క ముఖాగ్రమునుండి బిలపర్యంతము హోమానంతరము సాయంకాలమున లేపము నవాచీనముగ పూయవలెను. ఆ మార్జనముచే బిలమధ్యమందు లేపాపనయనమువలన యజమానుcడు రేతస్సును ధరింపcజేయును. ప్రాతఃకాలమందు బిలమునుండి ముఖాగ్ర పర్యంతము ఊర్ధ్వముఖముగ లేపమును పూయవలెను. ఆ మార్జనముచే యజమానుcడు ప్రజను పుట్టించును.

7. మంత్రము : బ్రహ్మవాదినో వదన్తి । చతురున్నయతి (౪) । ద్విరుజుహోతి । అథ క్వ ద్వే ఆహుతీ భవత ఇతి । అగ్నౌ వైశ్వానర ఇతి । బ్రూయాత్ । ఏష వా అగ్నిర్వైశ్వానరః । యద్బ్రాహ్మణః । హుత్వా ద్విః ప్రాశ్నాతి । అగ్నా వేవ వైశ్వానరే ద్వే ఆహుతీ జుహోతి, ఇతి ।

అర్థము : చతుఃఉన్నయతి=స్రువముచే స్రుచమునందు నాలుగు మారులు హవిస్సును పూరించవలెను. ద్విఃc=రెండు ఆహుతులను, జుహోతి=హోమము చేయవలెను. అథ=ఇcక, ద్వే ఆహుతీ=రెండు ఆహుతులు, క్వ భవతఃc=ఎచట ఉంటున్నవి? ఇతి=అని, బ్రహ్మవాదినఃc=మంత్రజ్ఞులు, వదన్తి=చెప్పు (ప్రశ్నించు)చున్నారు. వైశ్వానరే అగ్నౌ=వైశ్వానరాగ్నియందు, ఇతి=అని, బ్రూయాత్=సమాధానము చెప్పవలెను. బ్రాహ్మణఃc యత్=బ్రాహ్మణుcడు ఎవcడు కలcడో, ఏషఃc వై=ఇతcడే, వైశ్వానరఃc అగ్నిఃc=వైశ్వానరాగ్ని. హుత్వా=రెండు ఆహుతులను హోమము చేసి, ద్విఃc=రెండు ఆహుతులను, ప్రాశ్నాతి=ప్రాశనము చేయవలెను (భుజించవలెను). (ఏవం సతి=ఇట్లు కాcగా,) వైశ్వానరే అగ్నావేవ=వైశ్వానరాగ్నియందే, ద్వే ఆహుతీ=రెండు ఆహుతులను, జుహోతి=హోమము చేసినవాc డగుచున్నాcడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి హవిశ్శేష ప్రాశనమును విధించుచున్నది. స్రువముచే నాలుగు మారులు హవిస్సును స్రుచమునందు పూరించవలెనని, రెండు ఆహుతులను హోమము చేయవలెననియు తృతీయానువాకమునందు చెప్పcబడినది. నాలుగు మారులు హవిస్సును స్రుచమునందు స్రువముచే పూరించుటవలన ఆ చతుర్గృహీతమైన హవిస్సు ఆహుతి చతుష్టయమునకై పర్యాప్తమైనది (సరిపోయినది).

అందు రెండు ఆహుతులను ఆహవనీయాగ్నియం దుంచఁబడిన సమిధయందు హోమము చేయఁగా, మిగిలిన రెండు ఆహుతుల హవిస్సు ఎచట ఉండవలెను? అని మంత్రజ్ఞులు ప్రశ్నించుచున్నారు.

సర్వనరులకు సంబంధించిన అగ్ని (వైశ్వానరాగ్ని) యందు ఆహుతి ద్వయము ఉండునని సమాధానము చెప్పవలెను. హవిర్దాతకు అగ్నివలె ఫలము నొసఁగువాఁడగుటవలన బ్రాహ్మణుఁడు వైశ్వానరాగ్ని రూపుఁడే. కావున రెండు ఆహుతులను హోమము చేసి శేషించిన రెండు ఆహుతుల హవిస్సును బ్రాహ్మణుఁడు ప్రాశనము చేయవలెను. ఇతరుఁడు హోమము చేసినప్పుడు ఇతరుఁడు ప్రాశనము చేయవలెను. ఇట్లు చేయుటవలన బ్రాహ్మణ రూప వైశ్వానరాగ్నియందే ఆహుతి ద్వయము ఉంటున్నది.

8. మంత్రము : ద్విర్జుహోతి । ద్విర్నిమార్ష్టి । ద్విః ప్రాశ్నాతి (౫) । షట్ సంపద్యన్తే । షడ్వా ఋతవః । ఋతూనేవ ప్రీణాతి, ఇతి ।

అర్థము : ద్విః జుహోతి=యజమానుఁడు రెండు ఆహుతులను హోమము చేయుచున్నాఁడు. ద్విః నిమార్ష్టి =రెండు మారులు స్రుచమునకు హవిర్లేపమును పూయుచున్నాఁడు. ద్విః ప్రాశ్నాతి=రెండు ఆహుతుల హవిస్సును ప్రాశనము చేయుచున్నాఁడు. షట్ సంపద్యన్తే=మొత్తము ఆఱు మారులు అగుచున్నవి. ఋతవః=ఋతువులు, షట్ వై=ఆఱే. (తేన=ఆ షట్సంఖ్యా సామ్యముచే, యజమానః=యజమానుఁడు,) ఋతూనేవ=ఋతువులనే, ప్రీణాతి=సంతోషపఱచినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి హోమ, మార్జన, ప్రాశన సంఖ్యను ప్రశంసించుచున్నది. హోమ ద్వయము, మార్జన ద్వయము ప్రాశన ద్వయము పూర్వము విహితము లైనవి. మొత్తము షట్సంఖ్య ఏర్పడుచున్నది. ఋతువులు ఆఱే. కనుక ఈ షట్సంఖ్యా సామ్యముచే యజమానుఁడు ఋతువులనే సంతోషపఱచినవాఁ డగుచున్నాఁడు.

9. మంత్రము : బ్రహ్మవాదినో వదన్తి । కిం దేవత్యమగ్నిహోత్రమితి । వైశ్వదేవమితి బ్రూయాత్ । యద్యజుషా జుహోతి। తదైన్ద్రాగ్నమ్ । యత్తూష్ణీమ్ । తత్ప్రాజాపత్యమ్ (౬) । యన్నిమార్ష్టి । తదోషధీనామ్ । యద్ద్వితీయమ్। తత్పితౄణామ్ । యత్ప్రాశ్నాతి । తద్గర్భాణామ్ । తస్మాద్గర్భా అనశ్నన్తో వర్ధన్తే । యదాచామతి । తన్మనుష్యాణామ్, ఇతి ।

అర్థము : అగ్నిహోత్రమ్=అగ్నిహోత్ర కర్మ, కిం దేవత్యమ్?=ఏ దేవతలు కలది? ఇతి=అని, బ్రహ్మవాదినః= మంత్రజ్ఞులు, వదన్తి=చెప్పు (ప్రశ్నించు)చున్నారు. వైశ్వదేవమ్=సర్వదేవతలు కలది, ఇతి=అని, బ్రూయాత్=సమాధానము చెప్పవలెను. యత్=ఏ హవిస్సును, యజుషా=మంత్రముచే, జుహోతి=హోమము చేయుచున్నాఁడో, తత్=అది, ఐన్ద్రాగ్నమ్=సూర్యాగ్నులు కలది (ఇంద్రాగ్నులకు ప్రీతికరము). ఇచట ఇంద్ర శబ్దముచే సూర్యుఁడు వివక్ష చేయఁబడినాఁడు. యత్=ఏ హవిస్సును, తూష్ణీమ్=మంత్ర రహితముగ,

జుహోతి=హోమము చేయుచున్నాఁడో, తత్=అది, ప్రాజాపత్యమ్=ప్రజాపతి దేవతాకము (ప్రజాపతికి ప్రీతికరము), భవతి=అగుచున్నది.

యత్=ఏ లేపమును, నిమార్ష్టి=పూయుచున్నాఁడో, తత్=అది, ఓషధీనామ్=ఓషధులకు, భవతి=ప్రీతికర మగుచున్నది. ద్వితీయం యత్=ద్వితీయ నిమార్జనమేది కలదో, తత్=అది, పితృణామ్=పితృ దేవతలకు, భవతి=ప్రీతికర మగుచున్నది. యత్=ఏ హవిస్సును, ప్రాశ్నాతి=ప్రాశనము చేయుచున్నాఁడో, తత్=ఆ ప్రాశనము, గర్భాణామ్=గర్భములకు భవతి=ప్రీతికర మగుచున్నది. తస్మాత్=ప్రాశనముచే గర్భములకు ప్రీతి కలుగుటవలన, గర్భాః=గర్భములు, అనశ్నన్తః=భోజనము లేనివై, వర్ధన్తే=వృద్ధి నొందుచున్నవి. యత్=దేనిని ఆచమించు (భక్షించు)చున్నాఁడో, తత్=ఆ భక్షణము మనుష్యాణామ్=మనుష్యులకు, భవతి=ప్రీతికర మగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి ప్రశ్నోత్తరములచే సర్వదేవతా సంబంధిగా అగ్నిహోత్ర కర్మను ప్రశంసించుచున్నది. హోమద్రవ్యము అగ్ని సూర్యుల భాగమైనను, అగ్నిహోత్ర ప్రయోగముచేత ఏ దేవతలకు ప్రీతికరము? అని బ్రహ్మవాదులు ప్రశ్నించుచున్నారు. విశ్వ (సర్వ) దేవతలకు ప్రీతికరమని సమాధానము చెప్పవలెను. ఎట్లనఁగా:- సమంత్రక హోమముచే ఇంద్రాగ్నులకు ప్రీతి కలుగుచున్నది. ''ఇది- పరమైశ్వర్యే'' అను ధాతువు నుండి నిష్పన్నమైన ఇంద్ర శబ్దముచే పరమైశ్వర్య యోగమువలన సూర్యుఁడు వివక్షచేయఁబడినాఁడని పూర్వము చెప్పఁబడినది. ఇతర స్థలములందు ఆఘూర హోమము అమంత్రకముగ ప్రజాపతికి చేయఁబడుటవలన అమంత్రక హోమముచే ప్రజాపతికి ప్రీతి కలుగుచున్నది.

నిమార్జనము రెండు విధములని సూత్రకారుఁడు ''ఓషధీభ్య స్త్వౌషధీర్జిన్వేతి బర్హిషి లేపం నిమృజ్య'' అని, ''ప్రాచీనావీతీ స్వధా పితృభ్యః పితౄఀ్జిన్వేతి దక్షిణేన వేదిం భూమ్యాం లేపం నిమృజ్య'' అని ఉదాహరించెను. ఆ ఉభయవిధ నిమార్జనముచే ఓషధులకు, పితృదేవతకులను ప్రీతి కలుగుచున్నది. బ్రాహ్మణుఁడు హవిస్సును ప్రాశనము చేయుటచే గర్భములకు ప్రీతి కలుగుచున్నది. కనుకనే స్వతంత్ర భోజనము లేకున్నను గర్భములు వృద్ధి నొందుచున్నవి. ప్రాశన వ్యతిరిక్తమైన శేష భక్షణముచే మనుష్యులకు ప్రీతి కలుగుచున్నది. సూత్రకారుఁడు ప్రాశన భక్షణములను వేఱు వేఱుగా నిర్వచించినాఁడు. ఇచట ప్రాశన మనునది ''ద్విః ప్రాశ్నాతి'' అను వాక్యముచే పూర్వమే చెప్పఁబడినది.

10. మంత్రము : ఉదఙ్పర్యావృత్యాऽऽచామతి (ఽ)। ఆత్మనో గోపీథాయ, ఇతి।

అర్థము : ఉదఙ్=ఉత్తర దిఙ్ముఖుఁడై, పర్యావృత్య=కొంచెము దూరమువెళ్లి, ఆచామతి=హవిశ్శేషమును భక్షించవలెను. (ఏతత్=ఈ భక్షణము,) ఆత్మనః=తనయొక్క, గోపీథాయ=రక్షణముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : పూర్వమంత్రమున 'యదాచామతి' అను వాక్యముచే చెప్పఁబడిన భక్షణమును ఈ శ్రుతి విధించుచున్నది. యజమానుఁడు హోమానంతరము హవిశ్శేష సహితమైన స్రుక్కును తీసికొని, ఉదఙ్ముఖుఁడై కొంచెము దూరము వెళ్లి అచటనే స్రుక్కుచే హవిశ్శేషమును నోటియందు వేసికొని భక్షించవలెను. ఇట్టి భక్షణముచే తనకు రక్ష కలుగును.

11. మంత్రము : నిర్లేనేక్తి శుద్ధ్యై, ఇతి।

అర్థము : శుద్ధ్యై=శుద్ధికొఱకు, నిర్ణేనేక్తి=ఆహవనీయమున కెదుట దర్భలచే అగ్నిహోత్ర హవణులను ప్రక్షాళనము చేయవలెను.

తాత్పర్యము : ''అగ్రేణాऽऽహవనీయం దర్భైరగ్నిహవణీ ప్రక్షాలయతి'' అని సూత్రకారుఁడు చెప్పిన అగ్నిహోత్రహవణి ప్రక్షాళనమును ఈ శ్రుతి విధించినది. తాత్పర్యము స్పష్టము.

12. మంత్రము :నిష్టపతి స్వ్గాకృత్యై । ఉద్దిశతి । సప్తర్షీనేవ ప్రీణాతి, ఇతి ।

అర్థము : నిష్టపతి=స్రుక్కును గాని, హస్తములను గాని బాగుగ వెచ్చఁజేయవలెను. ఏతత్=ఈ నిష్టపనము, స్వ్గాకృత్యై=స్వర్గప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది. ఉద్దిశతి=స్రుక్కుచే ఉద్దేశించవలెను. (తేన=ఆ ఉద్దేశనము చేత, యజమానఃయజమానుఁడు,) సప్తర్షీన్ ఏవ=సప్తర్షులనే, ప్రీణాతి=సంతోషపఱచుచున్నాఁడు.

తాత్పర్యము : సూత్రకారుఁడు ''ఆహవనీయే స్రుచం ప్రతాప్య'' ఇత్యాది సూత్రముచే స్రుక్కును గాని, హస్తమును- లేదా- హస్తములను గాని ఆహవనీయమందు వెచ్చఁజేసి స్రుక్కునందు హస్తమునుంచి ఆ స్రుక్కుచే ''సప్తర్షులను తృప్తిపఱచుము'' అని సప్తర్షుల నుద్దేశింపఁజేయుచు పలుకవలెను అని చెప్పెను. ఆ నిష్టపనమును, ఉద్దేశనమును ఈ శ్రుతి విధించినది. స్రుక్కును, లేక- హస్తము (ల)ను వెచ్చఁజేయుటచే స్వర్గప్రాప్తి కలుగును. స్రుక్కుచేతనైన ఉద్దేశనముచే సప్తర్షులను యజమానుఁడు సంతోషపఱచినవాఁ డగును.

13. మంత్రము :దక్షిణా పర్యావర్తతే । స్వమేవ వీర్య మనుపర్యావర్తతే । తస్మాద్దక్షిణోऽర్ధ ఆత్మనో వీర్యావత్తరః । అథో ఆదిత్యస్యైవాऽऽవృత మనుపర్యావర్తతే, ఇతి ।

అర్థము : (యజమానఃయజమానుఁడు, ఉదఙ్ముఖఃఉత్తరపు ముఖము కలవాఁడై, ఉద్దేశనాత్ ఊర్ధ్వమ్=ఉద్దేశనానంతరము,) దక్షిణా=కుడివైపున, పర్యావర్తతే=తిరుగవలెను. తథా సతి=అట్లు కాఁగా, స్వం వీర్యమేవ అను=స్వ శక్తినే అనుసరించి, పర్యావర్తతే=తిరిగినవాఁ డగుచున్నాఁడు. తస్మాత్=ఆ కారణమువలన, ఆత్మనఃపురుషునియొక్క (తనయొక్క), దక్షిణఃఅర్ధఃదక్షిణపు అర్ధభాగము, వీర్యావత్తరఃమిక్కిలి శక్తి కలది. అథో=మఱియు, ఆదిత్యస్య ఆవృతమేవ=సూర్యునియొక్క ఆవృత్తినే, అను=అనుసరించి, పర్యావర్తతే=పర్యావర్తనము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఉద్దేశనానంతరము ప్రదక్షిణముగ పర్యావృత్తిని (తిరుగుటను) ఈ శ్రుతి విధించుచున్నది. ఉదఙ్ముఖుఁడై సప్తర్షులకు ఉద్దేశమును చేసిన యజమానుఁడు (వామ భాగమునందు తిరుగఁగూడదు.) దక్షిణ భాగమున తిరుగవలెను. అప్పు డతఁడు స్వశక్తి ననుసరించియే తిరిగినవాఁ డగును. కనుక పురుషుని శరీరముయొక్క దక్షిణార్ధభాగము మిక్కిలి శక్తి కలిగియుండును. మఱియు దక్షిణముగ తిరిగిన యజమానుఁడు గోలోకమున ప్రదక్షిణముగ ఉంటున్న సూర్యు ననుసరించి పర్యావర్తుఁ డగుచున్నాఁడు.

14. మంత్రము :హుత్వోపసమిన్ధే (ఴ) । బ్రహ్మవర్చసస్య సమిద్ధ్యై, ఇతి ।

అర్థము : హుత్వా=హోమము చేసి, ఉపసమిన్ధే=అగ్నిని బాగుగ జ్వలింపc జేయవలెను. ఏతత్=ఈ ఉపసమింధనము, బ్రహ్మవర్చసస్య=బ్రహ్మవర్చసముయొక్క, సమిద్ధ్యై=మంచి ప్రకాశనముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి అగ్ని సమింధనమును విధించుచున్నది. యజమానుcడు హోమము చేసి, పిమ్మట అగ్నిని బాగుగ జ్వలింపcజేయవలెను. ఈ సమింధనము బ్రహ్మవర్చస ప్రకాశనముకొఱకగును.

15. మంత్రము :న బర్హిరనుప్రహరేత్ । అసగ్ంస్థితో వా ఏష యజ్ఞః । యదగ్నిహోత్రమ్ । యదనుప్రహరేత్ । యజ్ఞం విచ్ఛిన్ద్యాత్ । తస్మాన్నానుప్రహృత్యమ్ । యజ్ఞస్య సంతత్యై, ఇతి ।

అర్థము : బర్హిః న అనుప్రహరేత్=అగ్నిహోత్ర యజ్ఞానుష్ఠానానంతరము బర్హిస్సును పడవేయరాదు. అగ్నిహోత్రం యత్=అగ్నిహోత్రాఖ్య యజ్ఞము ఏది కలదో, ఏషః=ఈ యజ్ఞము, అసంస్థితఃవై=సమాప్తము కానిదియే. అనుప్రహరేత్ యత్=యజ్ఞానుష్ఠానాంతరమే బర్హిస్సును పడవేయుచో, యజ్ఞమ్=యజ్ఞమును, విచ్ఛిన్ద్యాత్=విచ్ఛిన్నమగును. తస్మాత్=ఆ కారణమువలన, న అనుప్రహరేత్=పడవేయరాదు. ఏతత్=ఈ పడవేయకుండుట, యజ్ఞస్య=యజ్ఞముయొక్క, సంతత్యై=అవిచ్ఛిత్తి (సంతతి) కొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : దర్శపూర్ణమాసాదికమునందువలె బర్హిఃప్రహరణ శంకను వారించుటకై ఈ శ్రుతి బర్హిఃప్రహరణమును నిషేధించుచున్నది. చేయcబడcబోవు యజ్ఞములకు అగ్ని ఆధారమగుటవలనను, ఆ యజ్ఞములు ఇప్పుడు కూడ అనుష్ఠితములగుటవలనను, ఆ యగ్ని అగ్నిహోత్రమునందు ఉండుటవలనను, సర్వ యజ్ఞానుష్ఠానము లేకుండ అగ్నిహోత్రాఖ్య యజ్ఞము సమాప్తము కాదు. ఆ కారణమువలన సమాప్తి ద్యోతకమైన బర్హిఃప్రహరణము చేయరాదు. బర్హిఃప్రహరణము చేసినచో యజ్ఞము విచ్ఛిన్న మగును. అందువలన బర్హిస్సు ప్రహరింపcదగినది కాదు. బర్హిఃప్రహరణముచేయకుండుటవలన యజ్ఞము సంతతము అనుష్ఠింపc బడుచుండును. ప్రహరణము - పడవేయుట.

16. మంత్రము :అపో నినయతి । అవభృథస్యైవ రూపమకః (౯) ।

అభవన్భవతి జుహూయా న్నయతి మార్ష్టిద్వీః ప్రాశ్నాతి ప్రాజాపత్య మాచామతీన్ధే కకః ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥౪॥

అర్థము : అపః=ఉదకములను, నినయతి=పొందించవలెను. తథా సతి=అట్లు కాcగా, అవభృథస్య=అవభృథము యొక్క, రూపమేవ=రూపమునే, అకః=చేసినవాc డగుచున్నాcడు.

తాత్పర్యము : ఈ శ్రుతి అగ్నిహోత్ర స్థాలిని అంతర్వేదికి కొనిపోవుటను విధించుచున్నది. సోమయాగమునందు అవభృథ కర్మకువలె అగ్నిహోత్ర స్థాలిని నీటితో ప్రక్షాళనము చేసి ''అక్షితమక్షిత్యై జుహోమి స్వాహా'' అని పఠించుచు ఉన్నయన ప్రదేశమునకుcగాని, అంతర్వేదికిc గాని తీసికొనిపోవలెను. అట్లు చేసిన యజమానుcడు సోమయాగమందలి అవభృథ స్వరూపమునే చేసినవాc డగును.

చతుర్థానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే

పఞ్చమో ఽనువాకః

1. మంత్రము : **బ్రహ్మవాదినో వదన్తి । అగ్నిహోత్రప్రాయణా యజ్ఞాః । కింప్రాయణ మగ్నిహోత్రమితి । వత్సో వా అగ్నిహోత్రస్య ప్రాయణమ్ । అగ్నిహోత్రం యజ్ఞానామ్, ఇతి ।**

అవతారిక: చతుర్థానువాకమునందు ఉపయుక్త హవిస్సంస్కారములు చెప్పఁబడినవి. ఈ పంచమానువాకమునందు అవశిష్టములైన కామ్యములైన హోమద్రవ్యములు చెప్పఁబడుచున్నవి. అందు ప్రథమమున ఇచట శ్రుతి ప్రశ్నోత్తరములచే అగ్నిహోత్ర హవిస్సంస్కారోపక్రమమును నిశ్చయించుచున్నది.

అర్థము : యజ్ఞాః=యజ్ఞములు, అగ్నిహోత్ర ప్రాయణాః=అగ్నిహోత్రము ప్రారంభమునఁ గలవి. అగ్నిహోత్రమ్=అగ్నిహోత్ర కర్మ, కింప్రాయణమ్=ఏది ప్రారంభమున కలది?, ఇతి=అని, బ్రహ్మవాదినః=మంత్రజ్ఞులు, వదన్తి=చెప్పుచున్నారు (ప్రశ్నించుచున్నారు). అగ్నిహోత్రస్య=అగ్నిహోత్రమునకు (అగ్నిహోత్ర హవిస్సంస్కారమునకు), వత్సఃవై=(పాలు త్రాగుటకై దూడను విడుచుటయే) వత్సోత్సర్జనమే, ప్రాయణమ్=ఆది. యజ్ఞానామ్=ఉత్తర క్రతువులకు, అగ్నిహోత్రమ్=అగ్నిహోత్రము, ప్రాయణమ్=ఆది.

తాత్పర్యము : సర్వ యజ్ఞములలో అగ్నిహోత్రము ప్రథమభావి. ''అగ్నీనాధాయ హస్తావవనిజ్య సంవత్సర మగ్నిహోత్రం హుత్వా దర్శపూర్ణమాసా వారభేత. తాభ్యాం సంవత్సరమిష్ట్వా సోమేనపశునా వా యజేత. తత ఊర్ధ్వమన్యాని కర్మాణి కురుతే'' అని కల్పసూత్రకారులు చెప్పియున్నారు. అనఁగా అగ్న్యాధానము చేసి, సంవత్సరకాలము అగ్నిహోత్ర హవిస్సును హోమము చేసి, దర్శపూర్ణమాస కర్మల నారంభించవలెను. సంవత్సరకాలము ఆ దర్శపూర్ణమాస కర్మల ననుష్ఠించి అనంతరము సోమయాగమును కాని, పశుయాగమును కాని అనుష్ఠించవలెను. సర్వ యజ్ఞములకు అగ్నిహోత్రాదిత్వము ఉన్నవిధముగనే అగ్నిహోత్ర హవిస్సంస్కారములకు కూడ ఒక ఆదిని చెప్పవలసియున్నది కదా! ఆ ఆది యేది? అని బ్రహ్మవాదుల ప్రశ్న. శాఖాంతరానుసారముగ ''పూషాఽసీతి వత్సముపస్పృజ్య'' 'ఓ వత్సమా! నీవు పూష వగుచున్నావు' అని ఆవుదూడను గూర్చి పలుకుచు ఆ దూడను పాలు త్రాగుటకై విడువలెనని చెప్పఁబడిన విధముగ వత్సోత్సర్జనము అగ్నిహోత్ర హవిస్సంస్కారమునకు ఆది. ఆ అగ్నిహోత్ర కర్మ ఉత్తర క్రతువులకు ఆది అని సమాధానము. వత్సోత్సర్జనము=దూడను విడుచుట.

2. మంత్రము : **తస్య పృథివీ సదః । అన్తరిక్ష మాగ్నీధ్రమ్ । ద్యౌర్విధానమ్ । దివ్యా ఆపః ప్రోక్షణయః । ఓషధయో బర్హిః (౧) । వనస్పతయ ఇధ్మః । దిశః పరిధయః । ఆదిత్యో యూపః । యజమానః పశుః । సముద్రో ఽవభృథః । సంవత్సరః స్వగాకారః । తస్మాదాహితాగ్నేః । సర్వమేవ బర్హిష్యం దత్తం భవతి । యత్సాయం**

జుహోతి । రాత్రిమేవ తేన దక్షిణ్యాం కురుతే । యత్ప్రాతః (౨) । అహరేవ తేన దక్షిణ్యం కురుతే ।

యత్తతో దదాతి । సా దక్షిణా, ఇతి ।

అర్థము : తస్య=ఆ అగ్నిహోత్ర కర్మకు, పృథివీ=పృథివి, సదః=సస్థానీయము, అన్తరిక్షమ్=అంతరిక్షము, ఆగ్నీధ్రమ్=ఆగ్నీధ్రీయ ధిష్ణ్య స్థానీయము, ద్యౌః=దివి, హవిర్ధానమ్=హవిర్ధాన స్థానీయము. దివ్యాఃఆపః=దివ్యములైన వర్షోదకములు, ప్రోక్షణయః=ప్రోక్షణార్థ జల స్థానీయములు. ఓషధయః=వ్రీహ్యాదులైన ఓషధులు, బర్హిః=బర్హిస్థానీయములు. వనస్పతయః=పూయక కాచెడు చెట్లు (లేదా-చెట్లు), ఇధ్మాః=ఇధ్మస్థానీయములు, దిశః=దిక్కులు, పరిధయః=గార్హపత్యాదులకు నలువైపుల నుండెడి పరిధులు (పరిధి స్థానీయములు). ఆదిత్యః=ఆదిత్యుడు, యూపఃయూప స్థానీయుడు. యజమానఃయజమానుడు, పశుఃపశు స్థానీయుడు. సముద్రఃసముద్రము, అవభృథఃఅవభృథ స్థానీయము. సంవత్సరఃసంవత్సరము, స్వగాకారఃఆ యా దేవతల హవిస్సును స్వగతముగా జేసికొనునది.

తస్మాత్=ఆ సోమయాగాంగము లన్నియు అగ్నిహోత్ర యాగమునందు సంపన్నము లగుటవలన, ఆహితాగ్నేః=అగ్నిహోత్రికి, బర్హిష్యమ్=సోమయాగార్హమైన, సర్వమేవ=సమస్తమైన అంగజాతము కూడ, దత్తమ్=సంపాదితము, భవతి=అగుచున్నది. సాయం జుహోతి యత్=సాయంకాలము దేనిని హోమము చేయుచున్నాడో, తేన=దానిచే, రాత్రిమేవ=రాత్రినే, దక్షిణ్యామ్=దక్షిణార్హమునుగా, కురుతే=చేయుచున్నాడు. ప్రాతఃజుహోతి యత్=ప్రాతఃకాలమున దేనిని హోమము చేయుచున్నాడో, తేన=దానిచే, అహరేవ=అహస్సునే, దక్షిణ్యమ్=దక్షిణార్హమునుగా, కురుతే=చేయుచున్నాడు. తతఃఅనంతరము, యత్ దదాతి=(అగ్నిహోత్రి బంధువులకు గాని, ఇతరులకు గాని) దేనిని ఇచ్చుచున్నాడో, సా=అది, దక్షిణా=దక్షిణా స్థానీయము.

తాత్పర్యము : ప్రతివాదులందు విష్ణ్వాది బుద్ధి యే విధముగ గలుగుచున్నదో, గోత్రాంతరోత్పన్నుడైన బ్రాహ్మణునియందు పితృపితామహాది బుద్ధి యే విధముగ గలుగుచున్నదో, ఆ విధముగ ప్రశంసకొఱకు, భావనకొఱకును అగ్నిహోత్ర కర్మయందు సోమయాగ బుద్ధిని ఈ శ్రుతి సంపాదించుచున్నది. సోమయాగ రూపమున భావన చేయబడుచున్న అగ్నిహోత్ర కర్మకు సదఃప్రభృతి సోమయాగాంగము కల్పించదగినది. సోమయాగము నందు సదస్సు, ఆగ్నీధ్ర ధిష్ణ్యము, హవిర్ధానము మున్నగునవి అంగములుగా నున్నవి. అగ్నిహోత్ర కర్మయందు పృథివ్యంతరిక్షాదులు తత్తత్స్థానీయములుగా ఇచట చెప్పబడినవి. ఆ విధాన మంతయు అర్థమునందే వివరించబడినది.

3. మంత్రము : **యావన్తో వై దేవా అహుత మాదన్।తే పరాభవన్।త ఏతదగ్నిహోత్రగ్ం సర్వైర్య సమవదాయాజుహవుఃతస్మాదాహుః ।అగ్నిహోత్రం వై దేవా గృహాణాం నిష్కృతి మపశ్యన్నితి ।యత్సాయం జుహోతి ।రాత్రియా ఏవ తద్ధుతాద్యాయ (౩) ।యజమానస్యాపరాభావాయ ।యత్ప్రాతః ।అహ్న ఏవ తద్ధుతాద్యాయ ।**

యజమానస్యాపరాభావాయ ।యత్తతో కశ్చాతి ।హుతమేవ తత్, ఇతి ।

అర్థము : యావన్తః దేవాః=ఎందఱు దేవతలు, అహుతం వై=హోమము చేయకయే, ఆదన్=హవిశ్శేషమును భక్షించిరో, తే=ఆ దేవతలందఱు, పరాభవన్=పరాభూతులైరి. తే=ఆ దేవతలు, (పునః విచార్య=మఱల విచారించి,) ఏతత్ అగ్నిహోత్రమ్=ఈ అగ్నిహోత్ర హవిస్సును, సర్వస్యై వ=అగ్ని సూర్యులనెడి ఉభయుల నిమిత్తము, సమవదాయ=హవిస్సును బాగుగ అవదానము చేసి, అజుహవుః=హోమము చేసిరి. తస్మాత్=ఆ కారణము వలన, అగ్నిహోత్రం వై=అగ్నిహోత్రమునే, దేవాః=దేవతలు, గృహాణాం నిష్కృతిమ్=గృహములకు పునః ప్రాప్త్యుపాయమునుగా, అపశ్యన్నితి=చూచిరని (నిశ్చయించిరని), ఆహుః=అభిజ్ఞులు చెప్పిరి. సాయం యత్ జుహోతి=సాయంకాలమున ఏ హవిస్సును హోమము చేయుచున్నాఁడో, తత్=ఆ హోమము, రాత్రియా హుతాద్యాయ=రాత్రియందు హుత శేష భక్షణముకొఱకు, యజమానస్య= యజమానునకు, అపరాభావాయైవ=పరాభవము లేకుండుటకొఱకును, భవతి=అగుచున్నది. ప్రాతః=ప్రాతఃకాలమున, యత్ జుహోతి=ఏ హవిస్సును హోమము చేయుచున్నాఁడో, తత్=ఆ హోమము, అహ్నాః= పగటియందు,హుతాద్యాయ=హుత శేషమును భక్షించుటకొఱకు, యజమానస్య=యజమానునకు, అపరాభవాయైవ=పరాభవము లేకుండుటకొఱకును, భవతి=అగుచున్నది. తతః=హోమానంతరము, యత్ అశ్నాతి=ఏ హవిస్సును భక్షించుచున్నాఁడో, తత్=అదియంతయు, హుతమేవ=హోమము చేయఁబడినదియే, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : దేవతలలో కొందఱు అగ్నిహోత్ర హవిస్సును హోమము చేసి, తచ్ఛేషమును భక్షించినవారు కలరు. హోమము చేయక అగ్నిహోత్రహవిస్సునే భక్షించినవారు మఱికొందఱు కలరు. ఇటువంటివారు ఎందఱు కలరో, వారందఱు పరాభూతులైరి. ఆ దేవతలు మఱల ఆలోచించి ఆ అగ్నిహోత్ర హవిస్సును అగ్నికి, సూర్యునకు ఉభయులకు నుద్దేశించి బాగుగ అవదానము చేసి హోమము చేయ నిశ్చయించిరని అభిజ్ఞులు చెప్పిరి. ఇఁక సాయంహోమము రాత్రియందు హుత శేష భక్షణముకొఱకు, ప్రాతర్హోమము పగలు హుత శేష భక్షణముకొఱకును అగుచున్నది. దానిచే కాలద్వయమునందును యజమానునకు పరాభవము కలుగదు. హోమానంతరము భక్షించిన హవిస్సు సర్వము హుతమే యగుచున్నది.

4. మంత్రము : ద్వయోః పయసా జుహుయా త్పశుకామస్య । ఏతద్వా అగ్నిహోత్రం మిథునమ్ । య ఏవం వేద । ప్ర ప్రజయా పశుభి ర్మిథునై ర్జాయతే (౪) । ఇమామేవ పూర్వయా దుహే । అమూముత్తరయా । అధిశ్రి త్యోత్తర మానయతి । యోనావేవ తద్రేతః సిఞ్చతి ప్రజననే, ఇతి ।

అర్థము : పశుకామస్య=పశువులను కోరునట్టి యజమానుని నిమిత్తము, ద్వయోః=రెండు గోవులయొక్క, పయసా=క్షీరముచేత, జుహుయాత్=హోమము చేయవలెను. ఏతత్ వై = ఇదియే, మిథునమ్=మిథున రూపమైన, అగ్నిహోత్రమ్=అగ్నిహోత్ర హవిస్సు, యః=ఏపురుషుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, సః=అతఁడు, మిథునైః=మిథున రూపములైన, ప్రజయా=ప్రజలతోను, పశుభిః=పశువులతోను, ప్రజాయతే=ప్రకర్షముగ పుట్టుచున్నాఁడు. పూర్వయా=పూర్వ గోవుచేత,

ఇమామేవ=ఈ భూమినే, దుహే=పాలు పితికినవాc డగుచున్నాcడు. ఉత్తరయా=ఉత్తర గోవుచేత, అమూమ్=దివిని, దుహే=పాలు పితికినవాc డగుచున్నాcడు. అధిశ్రిత్య=ప్రథమ గో క్షీరమును అగ్నియందు అధిశ్రయణము చేసి, ఉత్తరమ్=ద్వితీయ గో క్షీరమును, ఆనయతి=ఆ పూర్వ గో క్షీరమునందు తీసికొనిరావలెను (పోయవలెను). ప్రజననే=ప్రజోత్పత్తియందు, తద్రేతః=అతని రేతస్సును, యోనౌ ఏవ=యోనియందే, సిఞ్చతి=సేచనము చేసినవాc డగుచున్నాcడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి అగ్నిహోత్ర హవిస్సునకై రెండు గోవులనుండి పాలు పితుకవలెననియు, ప్రథమ గో క్షీరమును అగ్నియందు ఉంచి, ద్వితీయ గో క్షీరమును ఆ ప్రథమ గో క్షీరమునందు ఉంచవలెననియు సూత్రకారుcడు చెప్పినదానిని విధించుచున్నది.పశుకాముcడైన యజమానుని నిమిత్తము అగ్నిహోత్ర హవిస్సునకై రెండు గోవులనుండి పాలు పితుకవలెను. గో ద్వయ క్షీరముచే హోమము జరుగునపుడు ద్విత్వమువలన అగ్నిహోత్ర హవిస్సునకు మిథున రూపత్వము సిద్ధించుచున్నది. ఈ విధమును తెలిసికొనిన యజమానుcడు మిథున రూపములైన ప్రజలతోను, పశువులతోను పుట్టును. రెండు గోవులలోను పూర్వ గోవుచే భూమి దుగ్ధయగును. ఉత్తర గోవుచే దివి దుగ్ధయగును. ప్రథమ గో క్షీరమును వహ్నియందు ఉంచి, అనంతరము ఉత్తర గో క్షీరమును ఆ పూర్వ గో క్షీరమునందు పోయవలెను. దానిచే పూర్వక్షీరమునందు క్షీరాంతర సేచనము చేయcబడగా, ప్రజోత్పత్తియందు యోనియందు రేతస్సు సిక్తము (చల్లcబడినది) అగును.

5. మంత్రము : **ఆజ్యేన జుహుయా త్తేజస్కామస్య, తేజో వా ఆజ్యమ్। తేజస్వ్యేవ భవతి । పయసా పశుకామస్య । ఏతద్ధి పశూనాగ్o రూపమ్ । రూపేణైవాస్మై పశూ నవరున్ధే (ఞ)। పశుమానేవ భవతి । దధ్నేన్ద్రియకామస్య । ఇన్ద్రియం వై దధి । ఇన్ద్రియావ్యేవ భవతి । యవాగ్వా గ్రామకామస్యౌషధా వై మనుష్యాః । భాగధేయేనైవాస్మై సజాతా నవరున్ధే । గ్రామ్యేవ భవతి, ఇతి ।**

అర్థము : తేజస్కామస్య=తేజస్సును కోరునట్టి యజమానుని నిమిత్తము, ఆజ్యేన=నేతితో, జుహుయాత్=హోమము చేయవలెను. ఆజ్యమ్=నేయి, తేజః వై=తేజోరూపమే. (తదా=అప్పుడు, సః=ఆ యజమానుcడు,) తేజస్వ్యేవ=తేజస్వంతుcడే, భవతి=అగుచున్నాcడు. పశుకామస్య=పశుకాముcడైన యజమానుని నిమిత్తము, పయసా=క్షీరముతో, జుహుయాత్=హోమము చేయవలెను. ఏతత్ వై=ఈ క్షీరమే (పయస్సు), పశూనామ్=పశువులయొక్క, రూపమ్=రూపము. (అధ్వర్యుః=యజమాన ప్రతినిధిగా హోమము చేసిన అధ్వర్యుcడు,) రూపేణైవ=పశురూపమైన క్షీరము (క్షీర హవిర్హోమము) చేతనే, అస్మై=ఈ యజమానునికొఱకు, పశూన్=పశువులను, అవరున్ధే=పొందుచున్నాcడు. సః=ఆ యజమానుcడు, పశుమానేవ=పశుమంతుcడే, భవతి=అగు(చున్నాcడు)ను.

ఇన్ద్రియకామస్య=ఇంద్రియ సామర్థ్యమును కోరునట్టి యజమానుని నిమిత్తము, దధ్నా=దధితో (పెరుcగుతో), జుహుయాత్=హోమము చేయవలెను. దధి=పెరుcగు, ఇన్ద్రియం వై=ఇంద్రియ రూపమే. (తేన=ఆ దధి హోమముచే, సః=ఆ యజమానుcడు,) ఇన్ద్రియావ్యేవ=ఇంద్రియవంతుడే, భవతి=అగును.

గ్రామకామస్య = గ్రామకాముఁడైన యజమానుని నిమిత్తము, యవాగ్వా = గంజితో (లేదా - జావతో), జుహుయాత్ = హోమము చేయవలెను. మనుష్యాః = మనుష్యులు, ఔషధాః వై = ఓషధిమద్ద్రవ్య భోజనులే. అతః = ఈ కారణమువలన, (అధ్వర్యుః = అధ్వర్యుఁడు,) అస్మై = ఈ యజమానునికొఱకు, భాగధేయేనైవ = సజాతులకు ఉచిత భాగధేయమైన యవాగువు (హోమము) చేతనే, సజాతాన్ = సహోత్పన్నులను, అవరున్ధే = పొందుచున్నాఁడు. తేన = ఆ యవాగూ హోమముచే, సః = ఆ యజమానుఁడు, గ్రామ్యేవ = గ్రామవంతుఁడే, భవతి = అగు(చున్నాఁడు)ను.

తాత్పర్యము : ఇచట శ్రుతి నాలుగు కామ్యద్రవ్యములను క్రమమున విధించుచున్నది. ఆజ్యము స్నిగ్ధము కావున తేజోరూపముగ వర్ణించఁబడినది. పశుకామునకు నిత్యహోమద్రవ్య మైన పయస్సే హోమద్రవ్యము కాని, పయోఽంతరమును హోమద్రవ్యమునుగా సంపాదించ నవసరము లేదు. ఏక గో క్షీర హోమముచే పశుమాత్రము ఫలము. గో ద్వయ హోమముచే పశుబాహుళ్య ఫలప్రాప్తి కలుగును. కర్మభూయస్త్వమువలన ఫలభూయస్త్వము కలుగునని న్యాయము కలదు కదా! క్షీరముకొఱకే సంపాదించఁబడుచున్నవి కనుక పశువులు క్షీర రూపములుగా వర్ణించఁబడినవి. దధి ఇంద్రియ వృద్ధి హేతు వగుటవలన ఇంద్రియ రూపముగ వర్ణించఁబడినది. మనుష్యులు ఓషధిమద్ద్రవ్య భోజనులు. కనుక యవాగువు గ్రామముతోఁగూడ పుట్టిన మనుష్యులకు ఉచితమైన భాగధేయము. శేషము అర్థమునందే వివరించఁబడినది.

6. మంత్రము : అయజ్ఞో వా ఏషః । యో ఽసామా (౬) । చతురున్నయతి । చతురక్షరగ్ం రథంతరమ్ । రథంతరస్యైష వర్ణః । ఉపరీవ హరతి । అన్తరిక్షం వామదేవ్యమ్ । వామదేవ్యస్యైష వర్ణః । ద్విర్జుహోతి । ద్వ్యక్షరం బృహత్ । బృహత ఏష వర్ణః । అగ్నిహోత్రమేవ తత్సామన్వత్కరోతి (౭), ఇతి ।

అర్థము : యః = ఏ యజ్ఞము, అసామా = సామ రహితమో, ఏషః = ఈ సామ రహిత యజ్ఞము, అయజ్ఞః వై = యజ్ఞము కానిదియే, భవతి = అగుచున్నది. చతురున్నయతి = స్రుక్కునందు స్రువముతో నాలుగు మారులు హవిర్ద్రవ్యమును ఉన్నయనము (అవదానము) చేయుచున్నాఁడు. రథంతరమ్ = రథంతర మనెడి సామ నామము, చతురక్షరమ్ = నాలుగక్షరములు కలది. ఏషః = ఈ ఉన్నయన వ్యాపారము, రథంతరస్య = రథంతర సామమునకు, వర్ణః = స్వరూపము. ఉపరీవ హరతి = (భూస్పర్శ లేకుండ) హవిస్సును ఆహవనీయ ప్రదేశమునకు ఉపరిభాగముననే తీసికొని వచ్చుచున్నాఁడు. వామదేవ్యమ్ = వామదేవ్య సామము, అన్తరిక్షమ్ = అంతరిక్ష స్వరూపము. ఏషః = ఈ హరణ వ్యాపారము (హవిస్సును ఉపరిభాగమున ఆహవనీయమునకు తెచ్చుట). వామదేవ్యస్య = వామదేవ్య సామముయొక్క, వర్ణః = స్వరూపము.

ద్విః జుహోతి = హవిస్సును రెండు మారులు హోమము చేయుచున్నాఁడు. బృహత్ = బృహత్ అను సామ నామము, ద్వ్యక్షరమ్ = రెండక్షరములు కలది. ఏషః = ఈ ఆహుతి గత ద్విత్వ సంఖ్యా విశేషము, బృహతః = బృహత్సామముయొక్క, వర్ణః = స్వరూపము. తత్ = తత్తత్సామతోపచారముచే, (యజమానః = యజమానుఁడు,) అగ్నిహోత్రమ్ = అగ్నిహోత్ర యాగమును, సామన్వదేవ = సామయుక్తముగానే, కరోతి = చేయుచున్నాఁడు.

తాత్పర్యము : పూర్వము అగ్నిహోత్ర యాగమునందు చెప్పబడిన చతురున్నయనాదికమును ఈ శ్రుతి ప్రశంసించుచున్నది. ప్రసిద్ధములైన అగ్నిష్టోమాది యజ్ఞములు సామములతో కూడియుండుటవలన, సామములు లేని అగ్నిహోత్ర కర్మకుc గల యజ్ఞత్వము ముఖ్యమైనది కాదని ప్రశ్న కలుగుచున్నది. ఈ ప్రశ్న సరియైనది కాదు. అగ్నిహోత్ర కర్మయందు ఉపచరిత సామములను సంపాదించవచ్చును. కనుక అగ్నిహోత్ర కర్మ యజ్ఞమని చెప్పవలెను. ఉపచార మనcగా - ఒకదానియందుండు ధర్మమును మఱియొకదానియందారోపించుట. అట్టి ఉపచారముచే అగ్నిహోత్రము సామవంత మగుచున్నది. ఎట్లనcగా -

అగ్నిహోత్ర యాగమునందు 'చతురున్నయతి,' 'ద్విర్జుహోతి' అనువాక్యములచే చతురున్నయనము, ద్విర్హోమము పూర్వము విధించబడినవి. నాలుగు మారులు హవిస్సును స్రుక్కునందు స్రువముచే ఉన్నయనము చేయవలెను. ఉన్నయన మనcగా - హవిస్సును ఎత్తి స్రుక్కునందుంచుట. ఈ ఉన్నయనము నందలి చతుస్సంఖ్య 'రథంతర' అను సామ నామమందుc గలదు. ఆ చతుష్ట్వ సంఖ్యా సామ్యముచే ఉన్నయన వ్యాపారము రథంతర సామమునకు స్వరూపమైనది. హవిస్సును పైకి ఎత్తి భూ స్పర్శ లేకుండ ఆహవనీయమునకు తెచ్చుట (హరణము) అనునది అంతరిక్షవర్తి యగుటవలన అంతరిక్షముద్వారా వామదేవ్య సామముయొక్క స్వరూపముగ ఉపచరించుటకు శక్యమైనది. వామదేవ్య సామము అంతరిక్షముగా శ్రుత్యంతరమునc జెప్పబడినది. 'ద్విర్జుహోతి' అను ఆహుతి గత ద్విత్వ సంఖ్య 'బృహత్' అను సామ నామమునందు కలదు కనుక, బృహత్సామతోపచారము చేయబడినది. ఈ విధముగ ఉపచరిత సామములుండుటవలన అగ్నిహోత్ర యజ్ఞము సామయుక్తమే యగుచున్నది.

7. మంత్రము : యో వా అగ్నిహోత్రస్యోపసదో వేద । ఉపైన ముపసదో నమన్తి । విన్దత ఉపసత్తారమ్ । ఉన్నీయోపసాదయతి । పృథివీమేవ ప్రీణాతి । హోష్యన్నుపసాదయతి అన్తరిక్షమేవ ప్రీణాతి । హుత్వోపసాదయతి। దివమేవ ప్రీణాతి । ఏతా వా అగ్నిహోత్రస్యోపసదః (౮) । య ఏవం వేద । ఉపైన ముపసదో నమన్తి । విన్దత ఉపసత్తారమ్, ఇతి ।

అర్థము : యః=ఏ పురుషుడు, అగ్నిహోత్రస్య=అగ్నిహోత్ర యాగముయొక్క, ఉపసదః=ఉపసాదనములు, వేద=తెలిసికొనుచున్నాడో, ఏనమ్=ఈ తెలిసికొనిన యీ పురుషుని, ఉపసదః=ఉపసాదనములు, ఉపనమన్తి=పొందుచున్నవి. అయమ్=ఈ పురుషుడు, ఉపసత్తారమ్=స్వ సేవకుని, విన్దతే=పొందుచున్నాడు. ఉన్నీయ=హవిస్సును స్రువముచే స్రుక్కునందు ఉన్నయనము చేసి (ఎత్తి ఉంచి), ఉపసాదయతి=అభిమర్శనమునకై (స్పృశించుటకై) గార్హపత్య సమీపమున ఉపసాదనము (భూమియం దుంచుట) చేయవలెను. (తేన=ఆ హవిరుపసాదనముచే, యజమానః=యజమానుడు,) పృథివీమేవ=భూమినే, ప్రీణాతి=సంతోషపఱచుచున్నాడు.(తతః=పిమ్మట,) హోష్యన్=హవిస్సును హోమము చేయబోవుచు, ఉపసాదయతి=హవిస్సునుపసాదనము చేయవలెను. తేన=ఆ

ద్వితీయోపసాదనమునేత, అన్తరిక్షమేవ =అంతరిక్షమునే, ప్రీణాతి =సంతోషపఱచుచున్నాఁడు. హుత్వా =హోమము చేసి, ఉపసాదయతి =గార్హపత్య సమీపముననే హవిశ్శేషము నుపసాదనము చేయవలెను. తేన =ఆ తృతీయోపసాదనముచేత, దివమేవ =దివినే, ప్రీణాతి =సంతోషపఱచుచున్నాఁడు. ఏతాఃవై =ఈ త్రివిధోపసాదనక్రియలే, అగ్నిహోత్రస్య ఉపసదః =అగ్నిహోత్ర సంబంధములైన ఉపచరితోపసత్తులు.

యః =ఏ పురుషుఁడు, ఏవమ్ =ఈ విధముగ, వేద =తెలిసికొనుచున్నాఁడో, ఉపసదః =ఉపసత్తులు, ఏనమ్ =ఈ తెలిసికొనిన పురుషుని, ఉపనమన్తి =పొందుచున్నవి. అయమ్ =ఈ పురుషుఁడు, ఉపసత్తారమ్ =స్వసేవకుని, విన్దతే =పొందుచున్నాఁడు.

తాత్పర్యము : అగ్నిహోత్ర యాగమునందు భూమియందలి హవిరుపసాదనమును జ్యోతిష్టోమగతోపసదుపచారముచే ఈ శ్రుతి ప్రశంసించుచున్నది. జ్యోతిష్టోమమునందు అసుర విజయమునకై ''యా తే అగ్నేఽయాశయా రజాశయా హరాశయా తనూః'' (కా. 1. ప్ర. 2. అ. 11. ఉపసద్వర్ణనము.) అను మంత్రములచే హోమము చేయఁబడు నాహుతులకు ఉపసత్తు లనఁబడుచున్నవి. ఈ అగ్నిహోత్ర యాగమునందు ఆ ఉపసత్తులు లేకున్నను ఇచటఁగల హవిరుపసాదనములే ఆ ఉపసత్తులుగా ఉపచరించఁబడినవి. 'ఉపసత్,' 'ఉపసాదనమ్' అను రెండు పదములలోఁ గల ఉప పూర్వక సది ధాత్వర్థము సమానమే.

అగ్నిహోత్ర యాగమునకు సంబంధించిన ఉపచరితోపసత్తులను తెలిసికొనిన పురుషుని ఉపసత్తుల ఫలము పొందును. అతఁడు స్వసేవకుని పొందును. స్రుక్కునందు స్రువముచే హవిస్సును ఎత్తి ఉంచి (ఉన్నయనము చేసి) హవిస్సు నభిమర్శించుటకై గార్హపత్య సమీపమున భూమియందు ఉపసాదనము చేయవలెను (ఉంచవలెను). ఇది ప్రథమోపసాదనము. ఈ ఉపసాదనముచే యజమానుఁడు భూమిని సంతోషపఱచినవాఁ డగును. ఈ విధముగనే హోమమునకు పూర్వము, హోమానంతరము హవిస్సు నుపసాదనము చేయుటచే వరుసగా అంతరిక్షమును, దివిని సంతోషపఱచినవాఁ డగును. ఈ మూఁడు ఉపసాదనక్రియలే అగ్నిహోత్రయాగమునకు సంబంధించిన ఉపచరితోపసత్తులు. జ్యోతిష్టోమమందుఁ గూడ మూఁడు ఉపసత్తులే హోమము చేయఁబడును. మంత్రమునందుఁ గల ''ఉపైన ముపసదః'' అను వాక్యముయొక్క పునరుక్తి వేదన ఫలోపసంహారార్థమని గ్రహించవలెను.

8. మంత్రము : యో వా అగ్నిహోత్రస్యాऽऽశ్రావితం ప్రత్యాశ్రావితగ్ం హోతారం బ్రహ్మాణం వషట్కారం

వేద । తస్య త్వేవ హుతమ్ । ప్రాణో వా అగ్నిహోత్రస్యాऽऽశ్రావితమ్ । అపానః ప్రత్యాశ్రావితమ్ । మనో హోతా । చక్షుర్బ్రహ్మా । నిమేషో వషట్కారః (౯) । య ఏవం వేద । తస్య త్వేవ హుతమ్, ఇతి ।

అర్థము : యః =ఏ పురుషుఁడు, అగ్నిహోత్రస్య =అగ్నిహోత్ర యాగమునకు సంబంధించిన, ఆశ్రావితమ్ =ఆశ్రావితమును, ప్రత్యాశ్రావితమ్ =ప్రత్యాశ్రావితమును, హోతారమ్ =హోతను, బ్రహ్మాణమ్ =బ్రహ్మను, వషట్కారమ్ =వషట్కారమును, వేద =తెలిసికొనుచున్నాఁడో, తస్య హుతం త్వేవ =అతనియొక్క హోమమే (ముఖ్యం భవతి =ముఖ్యమగుచున్నది). అగ్నిహోత్రస్య =అగ్నిహోత్ర సంబంధియైన, ఆశ్రావితమ్ =

ఆశ్రావితము, ప్రాణః వై=ప్రాణవృత్తియే. ప్రత్యాశ్రావితమ్=ప్రత్యాశ్రావితము, అపానః=అపానవృత్తి. హోతా=హోత, మనః=మనస్సు. బ్రహ్మా=బ్రహ్మ. వషట్కారః=వషట్కారము, నిమేషః=నిమేషము (ఱెప్పపాటు). యః=ఏ యజమానుడు, ఏవమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనుచున్నాడో, తస్య త్వేవ హుతమ్=అతనియొక్క హోమమే, ముఖ్యం భవతి=ముఖ్య మగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఉపచరితాశ్రావణాది సంపాదనముచే అగ్నిహోమమును ప్రశంసించుచున్నది. జ్యోతిష్టోమము నందు హోతృ బ్రహ్మాది ఋత్విక్కులు 'ఆశ్రావయ,' 'ప్రత్యాశ్రావయ,' 'వౌషట్' అని ఆశ్రావణ ప్రత్యాశ్రావణాలు చేయుచుందురు. ఈ అగ్నిహోత్ర యాగమునందు ప్రాణాపానాదులు ఉపచరితాశ్రావణ ప్రత్యాశ్రావణాదులుగా చెప్పఁబడినవి. ఆ ఆశ్రావణాదులను చేయు హోతృ, బ్రహ్మాదులు మనశ్చక్షురాదులుగా ఉపచరింపఁబడిరి. ఈ ఉపచరితాశ్రావణాదులను తెలిసికొనిన యజమానునియొక్క హోమము ముఖ్యహోమ మగును.

9. మంత్రము : సాయం యావానశ్చ వై దేవాః ప్రాతర్యావాణశ్చాగ్నిహోత్రిణో గృహమాగచ్ఛన్తి । తాన్యన్న తర్పయేత్ । ప్రజయా కస్య పశుభి ర్వితిష్ఠేరన్ । యత్తర్పయేత్ । తృప్తా ఏనం ప్రజయా పశుభి స్తర్పయేయుః,

ఇతి।

అర్థము : సాయం యావానః=సాయంకాలము అగ్నిహోత్రియొక్క గృహమునకు వెళ్లువారును, ప్రాతర్యావాణశ్చ=ప్రాతఃకాలమున అగ్నిహోత్రియొక్క గృహమునకు వెళ్లువారునగు, దేవాః=దేవతలు, అగ్నిహోత్రిణః=అగ్నిహోత్రులు (అగ్నిహోత్రము ననుష్ఠించినవారు), గృహమ్=గృహమును గూర్చి, ఆగచ్ఛన్తి వై=వచ్చుచున్నారు కదా!. తాన్=ఆ అతిథులను, న తర్పయేత్ యత్=(హవిర్హోమముచే) తృప్తులను చేయనిచో, అస్య=ఈ తృప్తిపఱచని యజమానునియొక్క, ప్రజయా=సంతానముతోను, పశుభిః=పశువులతోను, వితిష్ఠేరన్=వియుక్తులగుదురు. తర్పయేత్ యత్=తృప్తులను చేయుచో, తే=ఆ అతిథులైన దేవతలు, అగ్నిహోత్రులును, ఏనమ్=ఈ యజమానుని, ప్రజయా=సంతానముచేతను, పశుభిః=పశువుల చేతను, తర్పయేయుః=తృప్తుని చేయుదురు.

తాత్పర్యము : ఇచట శ్రుతి గృహగతాతిథి తర్పణమును విధించుచున్నది. సాయంయావానులు, ప్రాతర్యావాణులునైన దేవతలు, అగ్నిహోత్రులును గృహమునకు అతిథులుగా వచ్చుచుందురు. ఆ వచ్చిన అతిథులను గృహ యజమానుడు హవిర్హోమాదులచే తృప్తులను చేయనిచో నతనికి ప్రజా, పశు వియోగము కలుగును. సంతృప్తులను చేసినచో ఆ దేవతలు, అగ్నిహోత్రులును ఇతనిని సంతానముచేతను, పశువులచేతను తృప్తుని చేయుదురు. సాయమ్- సాయంయాన్తి-అగ్నిహోత్రిణః గృహం గచ్ఛన్తీతి, సాయంయావానః. సాయంకాలము అగ్నిహోత్రియొక్క గృహమునకు వెళ్లువారని వ్యుత్పత్తి. ఇట్లే ప్రాతః=ప్రాతఃకాలే, యాన్తి=అగ్నిహోత్రిణః గృహం గచ్ఛన్తీతి, ప్రాతర్యావాణః అని వ్యుత్పత్తి.

10. మంత్రము :సజూర్దేవైః సాయంయావభిరితి సాయగ్ం సంమృశతి । సజూర్దేవైః ప్రాతర్యావభిరితి ప్రాతః । యే చైవ దేవాః సాయంయావానో యే చ ప్రాతర్యావాణః (౧౦) । తానేవోభయాగ్ంస్తర్పయతి । త ఏనం తృప్తాః ప్రజయా పశుభి స్తర్పయన్తి, ఇతి ।

అర్థము : 'హే హవిః! =ఓ హవిర్ద్రవ్యమా! త్వమ్ =నీవు, సాయంయావభిః =సాయంకాలము గృహమునకుcబోవునట్టి, దేవైః =దేవతలతో గూడ, సజూః =ఉండుము' ఇతి =అను మంత్రముచే, సాయమ్ =సాయంకాలము, సంమృశతి =హవిస్సును బాగుగ స్పృశించవలెను. 'హే హవిః! =ఓ హవిర్ద్రవ్యమా!, ప్రాతర్యావభిః =ప్రాతఃకాలమున గృహమునకుcబోవునట్టి, దేవైః =దేవతలతోc గూడ, సజూః =ఉండుము' ఇతి =అను మంత్రముచే, ప్రాతః =ప్రాతఃకాలమున, సంమృశతి =హవిస్సును బాగుగ స్పృశించవలెను. యే సాయంయావానః దేవాశ్చైవ= ఏ సాయంయావలైన దేవతలును, చ =మఱియు, యే ప్రాతర్యావాణః దేవాః =ప్రాతర్యావ దేవతలు, సన్తి =కలరో, (తేన =ఆ హవిస్స్పర్శనముచే, యజమానః =యజమానుcడు,) తాన్ ఉభయానేవ =ఆ ఉభయవిధ దేవతలనే, తర్పయతి =తృప్తులను చేయుచున్నాcడు. తృప్తాః =తృప్తులైన, తే =ఆ ఉభయవిధ దేవతలు, ఏనమ్ =ఈ యజమానుని, ప్రజయా =సంతానముచేత, పశుభిః =పశువులచేతను, తర్పయన్తి =తృప్తుని చేయుచున్నారు.

తాత్పర్యము : గృహగతాతిథి తర్పణము పూర్వ మంత్రమున విధించcబడినది. కనుక ఇచట శ్రుతి సమంత్రక హవిస్స్పర్శనమును విధించుచున్నది. యజమానుcడు ''సజూర్దేవైః సాయంయావభిः''ఓ హవిర్ద్రవ్యమా! నీవు సాయంయావ దేవతలతోc గూడ నుండుము' అను మంత్రమును పఠించుచు సాయంకాలమున హవిస్సును బాగుగ స్పృశించవలెను. ఈ విధముగనే ''సజూర్దేవైః ప్రాతర్యావభిः'' ' ఓ హవిర్ద్రవ్యమా! నీవు ప్రాతర్యావ దేవతలతోc గూడ నుండుము' అను మంత్రమును పఠించుచు ప్రాతఃకాలమున హవిస్సును బాగుగ స్పృశించవలెను. ఆ హవిస్స్పర్శనముచే యజమానుcడు ఆ ఉభయవిధ దేవతలను తృప్తులను చేసినవాc డగును. తృప్తులైన ఆ దేవతలు ఈ యజమానుని ప్రజా పశు సంపదచే తృప్తునిc జేయుదురు. మఱల ఫలోక్తి ఉపసంహారార్థము.

11. మంత్రము :అరుణో హ స్మా కకహౌపవేశిः। అగ్నిహోత్ర ఏవాహగ్ం సాయం ప్రాతర్వ్రజం భ్రాతృవ్యేభ్యः ప్రహరామి। తస్మాన్మత్పాపీయాగ్ంసో భ్రాతృవ్యా ఇతి । చతురున్నయతి । ద్విర్జుహోతి । సమిత్సప్తమీ । సప్తపదా శక్వరీ । శాక్వరో వజ్రः । అగ్నిహోత్ర ఏవ తత్సాయం ప్రాతర్వ్రజం యజమానో భ్రాతృవ్యాయ ప్రహరతి। భవత్యాత్మనా । పరా కస్య భ్రాతృవ్యో భవతి (౧౧), ఇతి ।

బర్హిః ప్రాతర్యుతాద్యాయ జాయతే రున్ధేకసామా కరోత్యేతా వా అగ్నిహోత్రస్యోపసదో వషట్కారశ్చ ప్రాతర్యావ్ణో వజ్రస్త్రీణి చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే పఞ్చమోఽనువాకః ॥౫ ॥

అర్థము : ఔపవేశిః=ఉపవేశుని కుమారుఁడైన, అరుణఃఅరుణ నామక ఋషి, ఆహ స్మ హ=ఈ విధముగ చెప్పెనఁట!. 'అహమ్=నేను, అగ్నిహోత్రే ఏవ=అగ్నిహోత్ర కర్మయందే, సాయమ్=సాయంకాలమున, ప్రాతఃప్రాతఃకాలమున, వజ్రమ్=అనుష్ఠాన రూపమైన వజ్రాయుధమును, భ్రాతృవ్యేభ్యఃశత్రువులకొఱకు, ప్రహరామిప్రయోగించుచున్నాను. తస్మాత్=ఆ కారణమువలన, భ్రాతృవ్యాఃశత్రువులు, మత్=నాకంటె, పాపీయాంసఃఇతి=అతి దరిద్రులని', ఆహ స్మ హ=చెప్పెనఁట!. చతురున్నయతి=హవిస్సును స్రుక్కునందు స్రువముతో నాలుగు మారులు అవదానము చేయుచున్నాఁడు. ద్విర్జుహోతి=రెండు మారులు హోమము చేయుచున్నాఁడు. సమిత్=సమిధ, సప్తమీ=ఏడవది.

శక్వరీ=శక్వరీ చ్ఛందస్సు, సప్తపదా=ఏడు పాదములు కలది. వజ్రఃవజ్రాయుధము, శాక్వరఃశక్వరీ సంబంధి. తత్=అందువలన, యజమానఃయజమానుఁడు, అగ్నిహోత్రే ఏవ=అగ్నిహోత్ర యాగమునందే, వజ్రమ్=ఆ అనుష్ఠాన రూప వజ్రాయుధమును, సాయమ్=సాయంకాలమునందు, ప్రాతఃప్రాతఃకాలమందు, భ్రాతృవ్యాయశత్రువుకొఱకు, ప్రహరతిప్రయోగించుచున్నాడు. ఆత్మనాస్వయముగ, భవతియజమానుఁడు, స్వయంసంపన్నుఁ డగుచున్నాఁడు. అస్యఈ యజమానునియొక్క, భ్రాతృవ్యఃశత్రువు, పరాభవతిపరాజితుఁ డగుచున్నాఁడు (అతిదరిద్రుఁ డగుచున్నాఁడు).

తాత్పర్యము : ఇచట శ్రుతి అగ్నిహోత్రకర్మయందలి ఉన్నయనాదికమును వజ్రత్వ కల్పనచే ప్రశంసించుచున్నది. ఉపవేశుని కుమారుఁడైన అరుణుఁడను నొక ఋషి ఒకానొకప్పుడు సభామధ్యమున ఈ విధముగ పలికెనఁట!- 'నేను సాయం ప్రాతఃకాలములందు చేయునగ్నిహోత్రానుష్ఠాన మనెడి వజ్రాయుధమును శత్రువుమీఁద ప్రయోగించుచున్నాను. అందువలన శత్రువు నాకంటె అతిదరిద్రుఁ డగుచున్నాఁడు' అని అరుణ ఋషి సభయందు పలికెనఁట!

అగ్నిహోత్ర యాగమునందు యజమానుఁడు నాలుగు మారులు హవిస్సు నవదానము చేసి, రెండు మారులు హోమము చేయుచున్నాఁడు. సమిధను కూడ హోమము చేయుచున్నాఁడు. ఈ విధముగ ఉన్నయనాదికమందు సప్తసంఖ్య ఏర్పడినది. శక్వరీ చ్ఛందస్సు ఏడు పాదములు కలిగియున్నది. ''వజ్రో వై శాక్వరః'' అను శ్రుతి వజ్రమును శక్వరీ సంబంధినిగాఁ బేర్కొనినది. సప్తపాదయుత శక్వరీ సంబంధి యగు వజ్రమునందు అగ్నిహోత్ర యాగమునందలి ఉన్నయనాద్యనుష్ఠానమునందు సప్తసంఖ్యా సాదృశ్య ముండుటచే యజమానుఁడు సాయం ప్రాతఃకాలములందు అగ్నిహోత్ర యాగానుష్ఠాన రూప వజ్రాయుధమును శత్రువుమీఁద ప్రయోగించినవాఁ డగుచున్నాఁడు. అందువలన ఇటువంటి అగ్నిహోత్ర ప్రయోగముచే యజమానుఁడు స్వయంసంపన్నుఁ డగుచున్నాఁడు. శత్రువులు పరాభూతులు (అతిదరిద్రులు) అగుచున్నారు.

పంచమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే
షష్ఠోఽనువాకః

1. మంత్రము : **ప్రజాపతి రకామయతా కత్మన్వన్మే జాయేతేతి । సో కజుహోత్ । తస్యాత్మన్వదజాయత । అగ్నిర్వాయు రాదిత్యః । తే కబ్రువన్ । ప్రజాపతి రహౌషీదాత్మన్వన్మే జాయేతేతి । తస్య వయ మజనిష్మహి। జాయతాం న ఆత్మన్వదితి తే కజుహువుః । ప్రాణానామగ్నిః । తనువై వాయుః (౧) । చక్షుష ఆదిత్యః । తేషాగ్ం హుతాదజాయత గౌరేవ, ఇతి ।**

అవతారిక: పంచమానువాకమునందు కామ్య హోమ ద్రవ్యములు చెప్పcబడినవి. ఈ షష్ఠానువాకమునందు అభ్యుద్రవణము, హోమాభావ ప్రతీకారము అను ఉభయము చెప్పcబడుచున్నది. అందు ప్రథమమున అభ్యుద్రవణమును విధించుటకై ఉపాఖ్యానముచే అగ్నిహోత్ర రూప యాగోత్పత్తి చూపcబడుచున్నది.

అర్థము : 'మే=నాకు, ఆత్మన్వత్=చేతనమైన వస్తుజాతము, జాయేత ఇతి=పుట్టుcగాక' అని, ప్రజాపతిః=ప్రజాపతి, అకామయత=కోరెను (సంకల్పించెను). సః=ఆ ప్రజాపతి, అజుహోత్=హోమము చేసెను. తస్య=ఆ ప్రజాపతికి, అగ్నిః=అగ్ని, వాయుః=వాయువు, ఆదిత్యః=ఆదిత్యుcడు, అను, ఆత్మన్వత్=చేతన వస్తు జాతము, అజాయత=పుట్టెను. తే=ఆ అగ్న్యాదులు, (పరస్పరం విచార్య=ఒండొరు లాలోచించుకొని,) అబ్రువన్=పలికిరి. ప్రజాపతిః=ప్రజాపతి, మే=నాకు (ప్రజాపతికి), ఆత్మన్వత్=చేతన వస్తుజాతము జాయేతేతి=పుట్టుcగాక యని, అహౌషీత్=హోమము చేసెను. తస్య=ఆ ప్రజాపతికి, వయమ్=మనము, అజనిష్మహి=పుట్టితిమి. నః=మనకు, ఆత్మన్వత్=చేతన వస్తుజాతము, జాయతామ్ ఇతి=పుట్టుcగాక యని, తే=ఆ అగ్న్యాదులు, అజుహువుః=హోమము చేసిరి.

అగ్నిః=అగ్ని, ప్రాణేభ్యః స్వాహా=ప్రాణములకొఱకు స్వాహా యని, ప్రాణానామ్=ప్రాణముల నిమిత్తము, అజుహోత్=హోమము చేసెను. వాయుః=వాయువు, తనువై=శరీరము నిమిత్తము, 'తనువే స్వాహా' ఇతి=శరీరముకొఱకు స్వాహా యని, అజుహోత్=హోమము చేసెను. ఆదిత్యః=ఆదిత్యుcడు, చక్షుషః=చక్షుర్నిమిత్తము, 'చక్షుషే స్వాహా' ఇతి=చక్షువుకొఱకు స్వాహా యని, అజుహోత్=హోమము చేసెను. తేషామ్=ఆ ముగ్గురియొక్క, హుతాత్=హోమముకంటె, (ఊర్ధ్వమ్=అనంతరము,) గౌరేవ=గోవు మాత్రము, అజాయత=పుట్టెను.

తాత్పర్యము : పూర్వమొకప్పుడు ప్రజాపతి అచేతనమైన గిరి నగరాదికమును ఉత్పన్నముc జేసి అనంతరము జీవాత్మ యుక్తమైన చేతన వస్తుజాతము అగ్నియందు ఉత్పన్న మగుcగాక యని తలcచి తత్సాధనమైన హోమము చేసెను. ఆ హోమముచేత అగ్ని వాయ్వాదిత్య రూప చేతనము పుట్టెను. ఆ అగ్న్యాదులు ఒండొరు లాలోచించుకొని ఈ విధముగ పలికిరి.- ప్రజాపతియొక్క హోమమువలన మనము పుట్టిన విధముగనే మనకుc గూడ చేతన

పదార్థము పుట్టఁగాక యని వారు హోమము చేసిరి. వారిలో అగ్ని 'ప్రాణేభ్యః స్వాహా' అని ప్రాణముల నిమిత్తము హోమము చేసెను. వాయువు 'తనువే స్వాహా' అని తనువు నిమిత్తము హోమము చేసెను. ఆదిత్యుఁడు 'చక్షుషే స్వాహా' అని చక్షువు నిమిత్తము హోమము చేసెను. ఆ మువ్వురి హోమమున కనంతరము గోవు మాత్రము పుట్టెను.

2. మంత్రము : **తస్యై పయసి వ్యాయచ్ఛన్త। మమ హుతాదజని మమేతి। తే ప్రజాపతిం ప్రశ్నమాయన్। స ఆదిత్యోఽగ్నిమబ్రవీత్। యతరో నౌ జాయాత్। తన్నౌ సహాసదితి। కస్యై కోఽహౌషీదితి ప్రజాపతి రబ్రవీత్కస్యై కఇతి। ప్రాణానామహ మిత్యగ్నిః (౨)। తనువా అహమితి వాయుః। చక్షుషోఽహమిత్యాదిత్యః। య ఏవ ప్రాణానా మహౌషీత్। తస్య హుతాదజనీతి। అగ్నేర్హుతా దజనీతి। తదగ్నిహోత్రస్యాగ్నిహోత్రత్వమ్। గౌర్వా అగ్నిహోత్రమ్। య ఏవం వేద గౌరగ్నిహోత్రమితి। ప్రాణాపానాభ్యా మేవాగ్నిగ్ం సమర్ధయతి। అవ్యర్ధుకః ప్రాణాపానాభ్యాం భవతి (౩)। య ఏవం వేద, ఇతి।**

అర్థము : మమ హుతాత్=నాయొక్క హోమమువలన, అజని=గోవు పుట్టెను. మమ హుతాత్=నాయొక్క హోమమునుండి, అజని=గోవు పుట్టెను. ఇతి=అని, తే=ఆ అగ్న్యాదులు, తస్యై=ఆ గోవుయొక్క, పయసి=క్షీరము విషయమున, వ్యాయచ్ఛన్త=కలహము చేసిరి. తే=ఆ మువ్వురు, ప్రజాపతిం ప్రతి=ప్రజాపతినిఁ గూర్చి, ప్రశ్నం (కర్తుమ్)=ప్రశ్నించుటకై, ఆయన్=వచ్చిరి. 'నౌ=మన ఉభయులలో, యతరః=ఎవఁడు, జయాత్=జయించునో, తత్=ఆ వస్తువు, నౌ=మనకు, సహ అసదితి=కలసి యుండవలెనని, సః ఆదిత్యః=ఆ ఆదిత్యుఁడు, అగ్నిమ్=అగ్నినిఁ గూర్చి, అబ్రవీత్=పలికెను. కస్యై కః అహౌషీత్ ? కస్యై కః అహౌషీత్?=ఎవఁడు ఏ దేవతకొఱకు హోమము చేసెను?, ఎవఁడు ఏ దేవతకొఱకు హోమము చేసెను?, ఇతి=అని, ప్రజాపతిః=ప్రజాపతి, అబ్రవీత్=పలికెను (అనేకులను గూర్చి ప్రశ్నయని తెలియఁజేయుటకై యిచట వీప్సకొఱకు ద్విరుక్తి.)'.

ప్రాణానామర్థే=ప్రాణములకొఱకు, అహమ్=నేను, హుతవాన్=హోమము చేసినవాఁడను, ఇతి=అని, అగ్నిః=అగ్ని, ఉవాచ=పలికెను. తనువై=శరీరము నిమిత్తము, అహమ్=నేను, హుతవాన్=హోమము చేసినవాఁడను, ఇతి=అని, వాయుః=వాయువు, ఉవాచ=పలికెను. చక్షుషః అర్థే=చక్షువు నిమిత్తము, అహమ్=నేను, హుతవాన్=హోమము చేసినవాఁడను, ఇతి=అని, ఆదిత్యః=ఆదిత్యుఁడు, ఉవాచ=పలికెను. యః ఏవ=ఏ వ్యక్తియే, ప్రాణానామ్=ప్రాణముల నిమిత్తము, అహౌషీత్=హోమము చేసెనో, తస్య హుతాత్=అతని హోమమువలన, అజని ఇతి=గోవు పుట్టినది కనుకను, అగ్నేః హుతాత్=అగ్నియొక్క హోమమువలన, అజనీతి=గోవు పుట్టినదని, తత్=అందువలన, అగ్నిహోత్రస్య=అగ్నిహోత్ర కర్మకు, అగ్నిహోత్రత్వమ్=అగ్నిహోత్ర మనెడి నామము, నిష్పన్నమ్=నిష్పన్న మైనది.

గౌఃవై=గోవే, అగ్నిహోత్రమ్=అగ్నిహోత్ర కర్మము, యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, గౌః అగ్నిహోత్రమితి=గోవు అగ్నిహోత్ర కర్మమని, వేద=తెలిసికొనుచున్నాఁడో, సః=అతఁడు, ప్రాణాపానాభ్యామేవ=ప్రాణాపానములచేతనే, అగ్నిమ్=అగ్నిని, సమర్ధయతి=సమృద్ధునిఁ జేయుచున్నాఁడు. యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, సః=అతఁడు, ప్రాణాపానాభ్యామ్=ప్రాణాపానములచే, అవ్యర్ధుకః=వియోగము లేనివాఁడు, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి అగ్నిచేసిన హోమమువలన పుట్టిన గోవునకు అగ్నిహోత్రత్వమును సంపాదించి ప్రశంసను చూపుచున్నది. అగ్ని వాయ్వాదిత్యులు ముగ్గురు చేసిన హోమమువలన పుట్టిన గోవుయొక్క పయస్సువిషయమున వివాదపడిరి. అనఁగా - 'నా హోమమువలననే గోవు పుట్టినది, నా హోమమువలననే గోవు పుట్టినది' అని ఆ ముప్పురిలో ప్రతియొక్కరు వాదించుటవలన కలహమేర్పడుటచే నిర్ణయమునకై ఆ ముగ్గురు ప్రజాపతియొద్దకు వెళ్లి ఈ విషయమై అతనిని ప్రశ్నించిరి. ప్రజాపతియొద్దకు వచ్చుచుండఁగా ఆదిత్యుఁడు 'మన ఉభయులలో ఎవరికి జయము కలిగినను ఆ గోవు మన ఉభయులకు ఉమ్మడి వస్తువుగా నుండవలె'నని వాయువుతో ఒక ఒప్పందము చేసికొనెను. (లేదా - శపథము చేసెను.)

ఆ అగ్ని వాయ్వాదిత్యులచే నడుగఁబడిన ప్రజాపతి మీలో ఎవరు ఏ దేవతకై హోమము చేసిరి? అని వారి హోమప్రకారము నడిగెను. ప్రాణములకొఱకు హోమము చేసితినని అగ్నియు, శరీరముకొఱకు హోమము చేసితినని వాయువు, చక్షువులకొఱకు హోమము చేసితినని ఆదిత్యుఁడును సమాధానము చెప్పిరి. అప్పుడు ప్రజాపతి శరీర చక్షువులు ప్రాణాధీనము లగుటచే ప్రాణములు ముఖ్యము లగుటవలన, ఆ ప్రాణములకు సంబంధించిన హోమమువలన గోవు పుట్టినదని సమాధానము చెప్పెను. అగ్నిసంబంధ హోమము వలన పుట్టినదను వ్యుత్పత్తిచే అగ్నిహోత్రమని గోవుయొక్క నామము సంపన్నమైనది. గోవు అగ్నిహోత్రమని తెలిసికొనిన యతఁడు అగ్నిని ప్రాణాపానములచేతనే సమృద్ధునిచేసినవాఁడగును. ఈ విధముగతెలిసికొనిన యతఁడు నిర్దిష్టమైన ఆయువుకంటె పూర్వము అపమృత్యువుచే ప్రాణాపాన వియుక్తుఁడు కాఁడు.

3. మంత్రము : తౌ వాయురబ్రవీత్। అను మా భజతమితి। యదేవ గార్హపత్యేఽధిశ్రిత్యాఽఽహవనీయమభ్యుద్రవాన్। తేన త్వాం ప్రీణానిత్యబ్రూతామ్। తస్మాద్యద్గార్హపత్యేఽధిశ్రిత్యాఽఽహవనీయమభ్యుద్రవతి। వాయుమేవ తేన ప్రీణాతి, ఇతి।

అర్థము : అను=మీ యుభయుల ననుసరించి, మా=నన్ను, భజతమితి=గో పయస్సు విషయమున భాగము కలవానినిగఁ జేయుఁడని, వాయుః=వాయువు, తౌ=ఆ అగ్ని సూర్యులను గూర్చి, అబ్రవీత్=పలికెను (ప్రార్థించెను). యదేవ=ఏ పయస్సునే, గార్హపత్యే=గార్హపత్యమునందు, అధిశ్రిత్య=పాకమునకై ఉంచి, ఆహవనీయమభి = ఆహవనీయము నభిలక్షించి, ఉద్రువాన్=ఊర్ధ్వముగ పొందించుచున్నారో, తేన=ఆ ఉద్రువణ వ్యాపారము చేత, త్వామ్=నిన్ను, ప్రీణాన్=అగ్నిహోత్రులు తృప్తునిఁ జేయుదురుగాక, ఇతి=అని, అబ్రూతామ్= అగ్నిసూర్యులు (వాయువునిఁ గూర్చి) పలికిరి. తస్మాత్=ఆ కారణమువలన,

గార్హపత్యే=గార్హపత్యమునందు, అధిశ్రిత్య=పయస్సును కాఁగబెట్టి, ఆహవనీయ ముఖి=ఆహవనీయము నభిలక్షించి, ఉద్రవతి=పైకి పొందించ వలెను (ద్రవింపఁజేయవలెను). తేన=ఆ అభ్యుద్రవణముచే, వాయుః=వాయువు, ప్రీణాతి=తృప్తుఁ డగును.

తాత్పర్యము : ఇచట శ్రుతి అభ్యుద్రవణమును విధించుచున్నది.ఓ అగ్ని సూర్యులారా! మీ యుభయుల ననుసరించి నన్నుఁ గూడ గో పయస్సువిషయమున భాగినిగాఁ (భాగము కలవానినిగాఁ) జేయుఁడని వాయువు అగ్ని సూర్యులను ప్రార్థించెను. గోక్షీరమును పాకమునకై గార్హపత్యమునందు కాఁగఁబెట్టి గార్హపత్యమున కభిముఖముగ ఊర్ధ్వముగ ద్రవింపఁజేయు నగ్నిహోత్రులు ఆ అభ్యుద్రవ వ్యాపారముచే నిన్నుఁ బ్రీతునిఁ జేయుదురు గాక యని అగ్న్యాదులు వాయువుతో ననిరి. ఆ కారణమువలన అగ్నిహోత్రి (యజమానుఁడు) గో క్షీరమును గార్హపత్యమునందు కాఁగఁబెట్టి ఆహవనీయమున కభిముఖముగ ఊర్ధ్వముగ ద్రవింపఁజేయవలెను. ఆ యభ్యుద్రవణముచే వాయువు ప్రీతుఁ డగును.

4. మంత్రము : ప్రజాపతి ర్దేవతాఃసృజమానఃఅగ్నిమేవ దేవతానాం ప్రథమ మసృజత ।సోఽన్యదాలమ్బ్యమవిత్వా (౪) । ప్రజాపతిమభి పర్యావర్తత । స మృత్యో ర్బిభేత్ । సోఽము మాదిత్య మాత్మనో నిరమిమీత । తగ్ం హుత్వా పరాఙ్ పర్యావర్తత ।తతో వై స మృత్యు మపాజయత్ ।అపమృత్యుం జయతి ।య ఏవం వేద, ఇతి ।

అర్థము : ప్రజాపతిఃప్రజాపతి, దేవతాఃదేవతలను, సృజమానఃసృజించుచున్నవాఁడై (సృజింపఁదలఁచినవాఁడై), దేవతానామ్=దేవతలలో, ప్రథమమ్=ప్రథమమున, అగ్నిమేవ=అగ్నినే, అసృజత=సృజించెను. సఃఆ యగ్ని, ఆలమ్బ్యమ్=ఆలంభనీయమైన, అన్యత్=పశు స్థానీయమైన మఱియొక చేతనమును, అవిత్వా=పొందక, ప్రజాపతిమ్ అభి=ప్రజాపతినే ఆలంభనము చేయుటకై అభిలక్షించి, పర్యావర్తత=(ప్రజాపతియొద్దకు) తిరిగివచ్చెను. సఃఆ ప్రజాపతి, మృత్యోఃమృత్యువువలన, అబిభేత్=భయపడెను. సఃఆ ప్రజాపతి, అముమ్ ఆదిత్యమ్=ఈ ఆదిత్యుని, ఆత్మనఃతననుండి, నిరమిమీత=నిర్మించెను. తమ్=ఆ యాదిత్యుని, హుత్వా=హోమముచేసి, పరాఙ్పర్యావర్తత=స్వయముగ పరాఙ్ముఖుఁ డయ్యెను. తతఃవై=దానివలననే, సఃఆ ప్రజాపతి, మృత్యుమ్=మృత్యువును, అపాజయత్=తొలఁగించెను. యఃఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనెనో, సఃఅతఁడు, అపమృత్యుమ్=అపమృత్యువును, జయతి= జయించుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి హోమాభావమును చూపించుటకై ప్రస్తుతించుచున్నది. పూర్వము ప్రజాపతి దేవతలను సృజింపఁదలఁచి దేవతలలో ప్రథమమున అగ్నిని సృజించెను. ఆ యగ్ని మఱియొక దేవత పుట్టలేదు కనుక, స్వార్థము ఆలంభనీయము, పశుస్థానీయమునైన మఱియొక చేతనమును పొందలేక ప్రజాపతినే ఆలంభించుటకై అతని సమీపమునకు తిరిగివచ్చెను. ఆ ప్రజాపతి మృత్యువువలన భయపడినవాఁడై తన సమీపమునుండి ఈ ఆదిత్యుని నిర్మించి ఆ యాదిత్య నగ్నియందు హోమము చేసి, స్వయముగ

పరాఙ్ముఖుc డయ్యెను. ఆ విధముచే నపమృత్యువును జయించెను. ఈ విధముగc దెలిసికొనిన యతcడు అపమృత్యువును జయించును.

5. మంత్రము : **తస్మాద్యస్యై వం విదుషః। ఉతైకాహముత ద్వ్యహం న జుహ్వతి। హుతమేవాస్య భవతి। అసౌ హ్యాదిత్యో ఽగ్నిర్హోత్రమ్, ఇతి ।**

తనువై వాయు రగ్నిర్భవత్యవిత్వా భవత్యేకం చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే షష్ఠో ఽనువాకః ॥ ౬ ॥

అర్థము : హి=ఏ కారణమువలన, అసౌ ఆదిత్యః=ఈఆదిత్యుcడు, అగ్నిర్హోత్రమ్=అగ్నిహోత్రమో, తస్మాత్=ఆ కారణమువలన, ఏవం విదుషః=ఆదిత్యుని హోమద్రవ్యమునుగాc దెలిసికొనిన, యస్య=ఏ యజమానునకు సంబంధించిన, కేఽపి=కొందఱు, ఉత ఏకాహమ్=ఒక దినము గాని, ఉత ద్వ్యహమ్=రెండు దినములు గాని, (కేనాపి నిమిత్తేన=ఏదియేని నిమిత్తముచే, ప్రతిబద్ధాః=ప్రతిబంధితులై,) న జుహ్వతి=హోమము చేయరో, అస్య=ఈ యజమానునకు, హుతమేవ భవతి=హవిస్సు హుతమే అగును.

తాత్పర్యము : ఇచట శ్రుతి హోమాభావ ప్రతీకారమును తెలియcజేయుచున్నది. 'ఆదిత్యుcడు హోమద్రవ్య'మని యీ విధముగc దెలిసికొని యే అగ్నిహోత్రి ధ్యానము చేయుచుండునో, ఈ విధముగc దెలిసికొనిన యతనికి ఒక దినము కాని, రెండు దినములు కాని ఏదియేని నిమిత్తముచే ప్రతిబద్ధులై హోమము చేయరో, అయినను ధ్యానశీలుcడైన ఆ అగ్నిహోత్రికి ఆ యగ్నిహోత్రమే ఉండును. ఆదిత్యుcడనెడి హోమద్రవ్యము సర్వదా ఉండును కనుక, యజమానుcడు కూడ ఆహుతిగా ధ్యానించుచుండును కనుకను అతనికి అహోమ (హోమాభావ) ప్రయుక్తమైన ప్రత్యవాయము లేదు.

షష్ఠానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే
సప్తమోఽనువాకః

1. మంత్రము : రౌద్రం గవీ ।వాయవ్య ముపసృష్టమ్ ।ఆశ్వినం దుహ్యమానమ్ ।సౌమ్యం దుగ్ధమ్ ।వారుణ మధిశ్రితమ్।
వైశ్వదేవా భిన్దవః ।పౌష్ణ ముదన్తమ్ ।సారస్వతం బిష్యన్దమానమ్ ।మైత్రగ్ం శరః ।ధాతు రుద్వాసితమ్।
బృహస్పతే రున్నీతమ్ ।సవితుః ప్రక్రాన్తమ్ ।ద్యావాపృథివ్యగ్ం హ్రియమాణమ్ ।ఐన్ద్రాగ్న ముపసన్నమ్।
అగ్నేః పూర్వాऽऽహుతిః ।ప్రజాపతే రుత్తరా ।ఐన్ద్రగ్ం హుతమ్ (౧), ఇతి ।
ఉద్వాసితగ్ం సప్త చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ప్రథమ ప్రపాఠకే సప్తమోఽనువాకః ॥౭ ॥

అవతారిక: షష్ఠానువాకమునందు హోమా భావ ప్రతీకార మభిహిత మైనది. సప్తమానువాకమున హోమము చేయcదగిన హవిస్సునకు అవస్థా భేదముచే సర్వదేవతా ప్రియత్వమును ప్రశంసకొఱకు, అనుసంధానముకొఱకును ఈ శ్రుతి చూపించుచున్నది.

అర్థము : గవి=గోవునందుcగల, పయః=క్షీరము, రౌద్రమ్=రుద్రునకు ప్రియమైనది. ఉపసృష్టమ్=దూడచే విడువcబడినదియు, (క్రాగcదగినదియునగు) పయస్సు, వాయవ్యమ్=వాయువునకు ప్రియమైనది. దుహ్యమానమ్=పితుకcబడుచున్న పయస్సు, ఆశ్వినమ్=అశ్వినీ దేవతలకు ప్రియమైనది. దుగ్ధమ్=పితుకcబడిన పయస్సు, సౌమ్యమ్=సోమునకు ప్రియమైనది. అధిశ్రితమ్=కాcచుటకై (కాcగఁజేయుటకై) అగ్నియందు ఉంచcబడిన పయస్సు, వారుణమ్=వరుణునకు ప్రియ మైనది. భిన్దవః=క్షీరబిందువులు, వైశ్వదేవాః=విశ్వేదేవ దేవతలకు ప్రియము లైనవి. ఉదన్తమ్=పైకి పొంగిన పయస్సు, పౌష్ణమ్=పూష దేవతకు ప్రియమైనది. విష్యన్తమానమ్=పాత్రమందు వివిధముగ స్రవించిన పయస్సు, సారస్వతమ్=సరస్వతీదేవికి ప్రియ మైనది. శరః=క్షీర మధ్యమున ఘనీభూతమైన సారము, మైత్రమ్=మిత్ర దేవునకు ప్రియ మైనది.

ఉద్వాసితమ్=పాత్రమునుండి వెలుపలకు వెలువడిన పయస్సు, ధాతుః ప్రియమ్= ధాతకు ప్రియ మైనది. ఉన్నీతమ్=హోమము చేయుటకై స్రుక్కునందు గ్రహించcబడిన పయస్సు, బృహస్పతేః=బృహస్పతికి, ప్రియమ్. ప్రక్రాన్తమ్=ఆహవనీయ సమీపమునందు వెళ్లుటకై ఆరంభించcబడిన పయస్సు, సవితుఃసవిత్ర దేవునకు, ప్రియమ్. హ్రియమాణమ్=ఆహవనీయ సమీపమునకు తీసికొనిపోcబడుచున్న పయస్సు, ద్యావా పృథివ్యమ్=ద్యావాపృథువులకు ప్రియ మైనది. ఉపసన్నమ్=ఆహవనీయ సమీపమునకు తీసికొనిపోcబడి అచట ఉంచcబడిన పయస్సు, ఐన్ద్రాగ్నమ్=ఇంద్రాగ్నులకు ప్రియ మైనది. పూర్వా ఆహుతిః=ప్రథమాహుతి, అగ్నేః=అగ్నికి, ప్రియా=ఇష్ట మైనది. ఉత్తరా=ద్వితీయాహుతి,

ప్రజాపతేఃప్రజాపతికి, ప్రియా. హుతమ్=హోమము చేయఁబడిన పయస్సు, ఐన్ద్రమ్=ఇంద్రునకు ప్రియమైనది. హోమానంతర స్థితి కల పయస్సు ఇంద్రునకు ప్రియమని యర్థము.

తాత్పర్యము : గోవునందు పయస్సు ఉన్నప్పుడు ఆ పయస్సు రుద్రునకు ప్రియమైనది. దోహన స్థితిని పొందిన పయస్సు అశ్వినీదేవతలకు ప్రియమైనది. దోహనంతర స్థితి కల పయస్సు సోమునకు ప్రియమైనది. కాఁగఁజేయుటకై వహ్నియందు అధిశ్రితమైన (ఉంచఁబడిన) పయస్సు వరుణునకు ప్రియమైనది. దర్విచే కదలించఁబడుచున్నపుడు వెలువడుచున్న పయస్సుయొక్క బిందువులు విశ్వేదేవదేవతలకు ప్రియములు. తాపాధిక్యముచే పాత్రముయొక్క అంతమువఱకు పొంగిన పయస్సు పూష దేవునకు ప్రియము. పాత్రములోని సర్వ ప్రదేశములందు వివిధముగ వ్యాపించిన పయస్సు సరస్వతీ దేవికి ప్రియము. ఈ విధముగనే శేష తాత్పర్యమును గ్రహించునది. అర్థమునందే వివరించఁబడినది కూడ.

సప్తమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే
అష్టమో ఽనువాకః

1. మంత్రము : **దక్షిణత ఉపస్పృజతి । పిత్తృలోకమేవ తేన జయతి, ఇతి।**

అవతారిక: సప్తమానువాకమునందు హవిస్సునకు సర్వదేవతా సంబంధమును వర్ణించుటచే పయోరూప హవిస్సుయొక్క ప్రశంస చేయcబడినది. ఈ యష్టమానువాకమునందు దోహన ప్రకార మభిహిత మగుచున్నది. దోహనము=పాలు పితుకుట.

అర్థము : దక్షిణతః=ధేనువునకు దక్షిణ భాగమున, ఉపస్పృజతి=గో వత్సమును గో సమీపమున విడువవలెను. తేన=ఆ ఉపసర్జనముచే, (యజమానః=యజమానుcడు,) పిత్తృలోకమేవ =పిత్తృలోకమునే, జయతి= జయించుచున్నాcడు.

తాత్పర్యము : పాలు పితుకుటకు ముందుగా దూడను ధేనువునకు దక్షిణ భాగమున విడువవలెను. దక్షిణ భాగమున విడుచుటచే యజమానుcడు పిత్తృలోకమునే జయించును.

2. మంత్రము : **ప్రాచీమావర్తయతి । దేవలోకమేవ తేన జయతి । ఉదీచీ మావృత్య దోగ్ధి । మనుష్యలోకమేవ తేన జయతి, ఇతి ।**

అర్థము : ప్రాచీమ్ ఆవర్తయతి=ధేనువును తూర్పుముఖము కలదానినిగా త్రిప్పవలెను. తేన=ఆ ఆవర్తనముచే, (యజమానః=యజమానుcడు,) దేవలోకమేవ=దేవలోకమునే, జయతి=జయించుచున్నాcడు. ఉదీచీమ్ ఆవృత్య=ధేనువును ఉత్తరముఖము కలదానినిగా, ఆవృత్య త్రిప్పి, దోగ్ధి=పాలు పితుకవలెను. తేన=ధేనువును ఉత్తరాభిముఖముగ త్రిప్పుటచే, మనుష్య లోకమేవ =మనుష్య లోకమునే, జయతి=జయించుచున్నాcడు.

తాత్పర్యము : పాలు పితుకుటకు ముందుగా ధేనువును ప్రాఙ్ముఖము కలదానినిగా త్రిప్పవలెను. ఇది వికల్పము. ప్రాఙ్ముఖము కలదానినిగాc జేయుటచే యజమానుcడు దేవలోకమునే జయించును. పితుకునప్పుడు ధేనువు నుదఙ్ముఖముగా త్రిప్పి పాలు పితుకవలెను. దానిచే యజమానుcడు మనుష్య లోకమునే జయించును.

3. మంత్రము : **పూర్వో దుహ్యాజ్జ్యేష్ఠస్య జ్యైష్ఠినేయస్య। యో వా ఽఽగతశ్రీః స్యాత్ । అపరో దుహ్యాత్కనిష్ఠస్య కానిష్ఠినేయస్య। యో వా బభూవేత్ (ం), ఇతి ।**

అర్థము : జ్యైష్ఠినేయస్య=జ్యేష్ఠ భార్యయొక్క కుమారుcడును, జ్యేష్ఠస్య=సోదరులలో జ్యేష్ఠుcడునగు యజ్ఞకర్త (చేయు హోమము) నిమిత్తము, పూర్వో=ధేనువుయొక్క ప్రాగ్భాగమునందలి స్తనములను, దుహ్యాత్=పాలు పితుకవలెను. యః వా = ఏ యజమానుcడైతే, ఆగతశ్రీః=ప్రాప్తమైన సిరి కల శ్రుతాధ్యయన సంపన్నుcడు, లేదా - గ్రామణి కాని, లేదా - రాజు కాని అయినచో, తస్య=అతని (హోమ) నిమిత్తము కూడ, పూర్వో

దుహ్యేత్=ప్రాగ్భాగమునందలి స్తనములను పాలు పితుకవలెను. కానిష్ఠినేయస్య=కనిష్ఠభార్యయొక్క పుత్రుcడును, కనిష్ఠస్య=సోదరులలో కనిష్ఠుcడునగు యజమానుని హోమ నిమిత్తము, అపరౌ=ధేనువుయొక్క పశ్చిమ భాగమునందలి స్తనములను, దుహ్యేత్=పాలు పితుకవలెను. యఃవా=ఎవడైతే, బభూవేత్=ఇతఃపరము శ్రేయస్సును కోరునో, తస్య=అతని హోమము నిమిత్తము కూడ, అపరౌ=పశ్చిమ భాగమునందలి స్తనములను, దుహ్యేత్=పాలు పితుకవలెను.

4. మంత్రము : **న సంమృశతి । పాపవస్యసస్య వ్యావృత్త్యై, ఇతి ।**

అర్థము : న సంమృశతి=దోగ్ధ ధేను స్తనములను మర్దనము చేయరాదు. ఏషఃఈ మర్దనాభావము, పాపవస్యసస్య=పాపయుక్తమైన వస్తువుయొక్క, వ్యావృత్త్యై=వ్యావృత్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : లోకమునందు పాలు పితుకుటకు పూర్వము దూడస్తన చూషణము చేసిన తరువాత పాలు స్రవించుటచే ద్రేళ్లతో ధేను స్తనములను మర్దనము చేయుచుందురు. ఆ స్తన మర్దనము ఇచట నిషేధించcబడినది. శేషము స్పష్టము.

5. మంత్రము : **వాయవ్యం వా ఏతదుపసృష్టమ్ । ఆశ్వినం దుహ్యమానమ్ । మైత్రం దుగ్ధమ్ । అర్యమ్ణ ఉద్వాస్యమానమ్। త్వాష్ట్ర మున్నీయమానమ్ । బృహస్పతే రున్నీతమ్ । సవితుః ప్రక్రాన్తమ్ । ద్యావాపృథివ్యగ్ం హ్రియమాణమ్ (౨) । ఐన్ద్రాగ్న ముపసాదితమ్ । సర్వాభ్యో వా ఏష దేవతాభ్యో జుహోతి । యో కగ్నిహోత్రం జుహోతి, ఇతి ।**

వివరణము: ఈ మంత్రము సప్తమానువాకమునందు వ్యాఖ్యానించcబడినది. ఇందు చెప్పcబడిన రీతిగ హవిస్సు సర్వ దేవతా ప్రియము కనుక అటువంటి హవిస్సును హోమము చేయవలెను. ఆ హోమముచే సర్వదేవతల కొఱకు ఆ హవిస్సు హుతమైన దగును.

6. మంత్రము : **యథా ఖలు వై ధేనుం తీర్థే తర్పయతి । ఏవ మగ్నిహోత్రీ యజమానం తర్పయతి । తృప్యతి ప్రజయా పశుభిః । ప్ర సువర్గం లోకం జానాతి । పశ్యతి పుత్రమ్ । పశ్యతి పౌత్రమ్ । ప్ర ప్రజయా పశుభి ర్మిథునై ర్జాయతే । యస్యై వం విదుషో కగ్నిహోత్రం జుహ్వతి । య ఉ చైనదేవం వేద (౩), ఇతి । బభూవేద్ధియమాణం జాయతే ద్వే చ ।**

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ప్రథమ ప్రపాఠకే అష్టమో కనువాకః ॥౮ ॥

అర్థము : (లోకే=లోకమునందు, గోస్వామీ=గవాధిపతి,) ధేనుమ్=పాలిచ్చునట్టి గోవును, తీర్థే=స్వీయ భోగస్థానమునందు, తర్పయతి ఖలు వై=వివిధ ఘాసాది ప్రదానముచే తృప్తిపఱచుచున్నాఁడో, ఏవమ్=ఈ విధము, అగ్నిహోత్రీ=అగ్నిహోత్ర కర్మకు సంబంధించిన యీ ధేనువు, యజమానమ్=యజ్ఞకర్తను, తర్పయతి=క్షీరప్రదానముచే తృప్తి పఱచుచున్నది. సః చ=ఆ యజమానుఁడును, ప్రజయా=సంతానముచేత, పశుభిః=పశువులచేతను, తృప్యతి=తృప్తుc డగుచున్నాఁడు. సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, ప్రజానాతి=ప్రకర్షముగ తెలిసికొనుచున్నాఁడు. పుత్రమ్=పుత్రుని, పశ్యతి=చూచుచున్నాఁడు. పౌత్రమ్=మనుమని, పశ్యతి=చూచుచున్నాఁడు..... ఏవం విదుషః=ఈ విధముగతెలిసికొనిన, యస్య=ఏ యజమానుని నిమిత్తము జుహ్వతి=అధ్వర్యుడు కాని, పుత్రాదులు కాని హోమము చేయుచున్నారో, చ=మఱియు, యః=ఏ పురుషుడు, ఏనత్=దీనిని, ఏవమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనుచున్నాడో, సః చ=అతడును, ప్రజయా=సంతానముతోను, పశుభిః=పశువులతోను, మిథునైః= మిథునములతోc గూడ, ప్ర జాయతే=ప్రకర్షముగ పుట్టుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఆ హోమమునే తద్వేదన బహువిధ ఫలప్రదానముచే ప్రశంసించుచున్నది. లోకమునందు క్షీరము నొసఁగు గోవును (ధేనువును)వివిధములైన పచ్చిగడ్డి మొదలగు నాహారములనుపెట్టి పశుస్వామి తృప్తి పఱచుచున్నవిధముగ అగ్నిహోత్ర కర్మకు సంబంధించిన యీ ధేనువు హోమద్రవ్యమైన బహుక్షీరము నొసఁగుచున్నదై సాంగకర్మను సంపాదించుట ద్వారా యజ్ఞకర్తను తృప్తిపఱచుచున్నది. లేదా - అగ్నిహోత్ర యాగార్థమైన ధేనువును యజ్ఞకర్త అగ్నిహోత్ర నామక కర్మయందు తృప్తిపఱచుచున్నవిధముగ ఈ అగ్నిహోత్రియైన ధేనువు కర్మఫలముచే యజ్ఞకర్తను తృప్తిపఱచుచున్నది. ఆ యజమానుఁడు సంతానముచేతను, పశువులచేతను తృప్తుఁడై దేహపాతానంతరము స్వర్గమును ప్రకర్షముగతెలిసికొనును. దేహపాతమునకు పూర్వము ఆ యజ్ఞకర్త దీర్ఘాయువుతోc గూడినవాఁడై పుత్రుని, పౌత్రుని చూచును.

ఈ అగ్నిహోత్రీ (ధేను) మహిమను తెలిసికొనిన యే యజమానునియొక్క అగ్నిహోత్ర కర్మయందు అధ్వర్యుcడు కాని, పుత్రాదులు కాని హోమము చేయుదురో, మఱియు, ఏ పురుషుcడు కేవలము ఉక్త వృత్తాంతమును తెలిసికొనునో, ఆ యుభయులు కూడ మిథున రూపములైన సంతానములతోను, పశువులతోను సమృద్ధులగుదురు.

అష్టమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే

నవమోఽనువాకః

1. మంత్రము : త్రయో వై ప్రైయమేధా ఆసన్ । తేషాం త్రిరేకో కగ్నిహోత్ర మజుహోత్ । ద్విరేకః । సకృదేకః । తేషాం యస్త్రిరజుహోత్ । స ఋచా కజుహోత్ । యో ద్విః । స యజుషా । యః సకృత్ । స తూష్ణీమ్ (౧) । యశ్చ యజుషా కజుహోద్యశ్చ తూష్ణీమ్ । తావుభావార్ధ్నుతామ్ । తస్మాద్యజుషా కకహుతిః పూర్వా హోతవ్యా । తూష్ణీముత్తరా । ఉభే ఏవర్ద్ధీ అవరున్ధే । అగ్నిర్జ్యోతి ర్జ్యోతిరగ్నిః స్వాహేతి సాయం జుహోతి । రేత ఏవ తద్ధాతి । సూర్యో జ్యోతిర్జ్యోతిః సూర్యః స్వాహేతి ప్రాతః । రేత ఏవ హితం ప్రజనయతి, ఇతి ।

అవతారిక: అష్టమానువాకమునందు అగ్నిహోత్ర విధి చెప్పcబడినది. ఈ నవమానువాకమునందు ఆ అగ్నిహోత్ర సంబంధియైన మంత్రము చెప్పcబడుచున్నది. ద్వితీయానువాకమునందు సంస్యష్ట మంత్రములు చెప్పcబడినవి. కాని, అసంస్యష్టహోమమే అచట చెప్పcబడినది. తన్మంత్రములు మాత్రమచట చెప్పcబడలేదు. అందువలన ఈ శ్రుతి ఆ మంత్రముల నిచట విధించుచున్నది.

అర్థము : త్రయః ప్రైయమేధాః=ప్రియమేధ నామక ఋషియొక్క కుమారులు ముగ్గురు, ఆసన్ వై=ఉండిరcట! తేషామ్=ఆ మువ్వురిలో, ఏకః=ఒకcడు (జ్యేష్ఠcడు), త్రిః=మూcడు మాఱులు, అజుహోత్=హోమము చేసెను. ఏకః=ఒకcడు (ద్వితీయుcడు), ద్విః=రెండు మాఱులు, అజుహోత్=హోమము చేసెను. ఏకః=ఒకcడు (తృతీయుcడు), సకృత్=ఒకమాఱు, అజుహోత్=హోమము చేసెను. తేషామ్=ఆ మువ్వురిలో, యః=ఎవcడు, త్రిః=మూcడు తడవలు, అజుహోత్=హోమము చేసెనో, సః=అతcడు ఋచా=ఋక్కుచే, అజుహోత్=హోమము చేసెను. యః=ఎవcడు, ద్విః=ద్వివారము, అజుహోత్=హోమము చేసెనో, సః=అతcడు, యజుషా=యజుస్సుచే, అజుహోత్. యః=ఎవడు, సకృత్=ఒక తడవ, అజుహోత్=హోమము చేసెనో, సః=అతడు, తూష్ణీమ్=మంత్రోచ్చారణ రహితముగ, అజుహోత్.

యశ్చ=ఎవcడైతే, యజుషా=యజుస్సుచే, అజుహోత్=హోమము చేసెనో, చ=మఱియు, యః=ఎవcడు, తూష్ణీమ్=మంత్రోచ్చారణ రహితముగ, అజుహోత్=హోమము చేసెనో, తౌ ఉభౌ=ఆ యుభయులు, ఆర్ధ్నుతామ్=సమృద్ధిని పొందిరి. తస్మాత్=ఆ కారణమువలన, యజుషా='అగ్నిర్జ్యోతి' రిత్యాది యజుస్సుచే, పూర్వా ఆహుతిః=పూర్వాహుతి, హోతవ్యా=హోమము చేయcదగినది. ఉత్తరా=ఉత్తరాహుతి, తూష్ణీమ్=మంత్రోచ్చారణ రహితముగ, హోతవ్యా=హోమము చేయcదగినది. ఉభే

ఋద్ధ్యేవ=రెండు సమృద్ధులనే అవరున్ధే=పొందుచున్నాడు. ''అగ్నిర్జ్యోతిర్జ్యోతిరగ్నిః స్వాహా'' ఇతి='అగ్నిర్జ్యోతి' రిత్యాది మంత్రముచేత, సాయమ్=సాయంకాలమున, జుహోతి=హోమము చేయవలెను. తత్=ఆ మంత్రముచే సాయంకాలము హోమము చేయుటచేత, రేతః దధాత్యేవ=యజమానుడు రేతస్సును ధరింపఁజేసినవాఁడే యగుచున్నాఁడు. 'సూర్యో జ్యోతిర్జ్యోతిః సూర్యః స్వాహా' ఇతి='సూర్యో జ్యోతి' రిత్యాది యజుస్సుచే, ప్రాతః=ప్రాతఃకాలమున, జుహోతి=హోమము చేయవలెను. హితం రేతః ఏవ=యోనియందుంచఁబడినరేతస్సే, ప్రజనయతి= ప్రజోత్పత్తిని చేయుచున్నది.

సాయం మంత్రార్థము : అగ్నిః=అంగారాత్మకుఁడైన అగ్ని, జ్యోతిః=ప్రభాద్రవ్య రూపుఁడు. జ్యోతిః=ప్రభాద్రవ్యము, అగ్నిః=అంగారాత్మకము. స్వాహా=ఈ యర్థమును స్వకీయ వాక్కు చెప్పినది. ప్రాతర్మంత్రార్థము - సూర్యః=సూర్యమండలము, జ్యోతిః=ప్రభారూపము. జ్యోతిః=ప్రభాద్రవ్యము, సూర్యః=సూర్యమండల రూపము. స్వాహా=ఈ యర్థమును స్వీయ వాక్కు చెప్పినది. ('అగ్నిః=అఙ్గారాత్మకః. జ్యోతిః=ప్రభాద్రవ్యమ్. సూర్యః=సూర్యమణ్డలమ్' ఇతి విద్యారణ్యమ్.)

2. మంత్రము : **రేతో వా ఏతస్య హితం న ప్రజాయతే (౨) । యస్యాగ్నిహోత్ర మహుతగ్ం సూర్యో ఽభ్యుదేతి । యద్యన్తే స్యాత్ । ఉన్నీయ ప్రాఞ్చుదాద్రవేత్ । స ఉపసాద్యా ఽఽతమితోరాసీత । స యదా ఽఽతామ్యేత్ । అథ భూఃస్వాహేతి జుహుయాత్ । ప్రజాపతిర్వై భూతః । తమేవాపాసరత్ । స ఏవైనం తత ఉన్నయతి । నార్తిమార్ఛతి యజమానః (౩), ఇతి ।**

తూష్ణీఞ్జాయతే యజమానః ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ప్రథమ ప్రపాఠకే నవమో ఽనువాకః ॥౯॥

అర్థము : యస్య=ఏ యజమానునియొక్క, అహుతమ్ అగ్నిహోత్రమ్=హోమము చేయఁబడని హవిస్సు గల అగ్నిహోత్ర కర్మ నభిలక్షించి, సూర్యః=సూర్యుఁడు, అభ్యుదేతి=అభిముఖముగ ఉదయించుచున్నాఁడో, ఏతస్య=ఈ యజమానునియొక్క, హితం రేతః=యోనియం దుంచఁబడిన రేతస్సు, న ప్రజాయతే వై=ప్రజోత్పత్తినే చేయుట లేదు. (యజమానః=యజమానుఁడు,) అన్తే=సమీపమునందు, స్యాత్ యది=ఉండుచో, ఉన్నీయ=హవిస్సును పైకి తీసికొని, ప్రాఞ్=ప్రాఙ్ముఖమైన ఆహవనీయమును గూర్చి, ఆద్రవేత్=రావలెను. సః=ఆ యజమానుఁడు, ఉపసాద్య=హవిస్సును ఆహవనీయ సమీపమున నుంచి, ఆతమితోః= శ్రమపర్యంతము (నిరుద్ధశ్వాసుఁడై), ఆసీత=కూర్చుండవలెను. సః=ఆ యజమానుఁడు, యదా=ఎప్పుడు, ఆతామ్యేత్=శ్రాంతుఁడగునో, అథ=అప్పుడు, (నిరోధం పరిత్యజ్య=శ్వాస

నిరోధమును పరిత్యజించి,) ''భూఃస్వాహా'' ఇతి=''భూఃస్వాహా'' అను మంత్రముచే, జుహుయాత్=హోమము చేయవలెను.

ప్రజాపతిఃప్రజాపతి, భూతఃవై=నిత్యసిద్ధుఁడే, (ఇతి తస్యార్థఃఅని ఆ మంత్రముయొక్క అర్థము. తేన=ఆ మంత్రముచే, సఃఆ యజమానుఁడు,) తమేవ=ఆ ప్రజాపతినే, ఉపాసరత్=పొందినవాఁడగును. సఃఏవ=ఆ ప్రజాపతియే, ఏనమ్=ఈ యజమానుని, తతఃఆ కాలాపరాధ దోషమునుండి, ఉన్నయతి=ఉద్ధరించును. యజమానఃయజమానుఁడు, ఆర్తిమ్=వినాశమును, నార్ఛతి=పొందఁడు.

తాత్పర్యము : ''అనుదితే సూర్యే జుహోతి। ఉదితే జుహోతి'' 'ప్రాతఃకాలమున సూర్యుఁడుదయించుటకు పూర్వము హోమము చేయవలెను. ఉదయించిన పిమ్మట హోమము చేయవలెను' అను రెండు పక్షములలో యజమానుఁడు అనుదిత హోమము నారంభించి అనుష్ఠానము చేయుచుండఁగా, ప్రమాదవశమున అతని హోమము కంటె పూర్వమే సూర్యుఁడుదయించుచో అప్పు డీ శ్రుతి ప్రాయశ్చిత్తమును విధించుచున్నది.

అనుదిత హోమము నుపక్రమించి అనుష్ఠానము చేయుచున్న యజమానుఁడు చేయు హోమముకంటె పూర్వమే సూర్యుఁడుదయించినచో, గర్భాశయమునందు నిషిక్తమైనను యజమానుని రేతస్సు ప్రజోత్పత్తిని కలుగఁజేయదు. అప్పుడు యజమానుఁడు గ్రామాంతరమునకు వెళ్లక సమీపముననే ఉన్నచో, అప్పు డతఁడు స్వయముగనే హవిస్సును తీసికొని ప్రాఙ్ముఖమైయున్న ఆహవనీయ సమీపమునకు వచ్చి అచట హవిస్సునుంచి శ్రమ కలుగునంతవఱకు శ్వాసమును నిరోధించి యుండవలెను. శ్రాంతుఁడు కాఁగానే శ్వాస నిరోధమును పరిత్యజించి 'భూఃస్వాహా' అను మంత్రముచే హోమము చేయవలెను. 'ప్రజాపతి నిత్యసిద్ధుఁడని' ఆ మంత్రముయొక్క యర్థము. ఇందువలన యజమానుఁడు ఆ ప్రజాపతినే పొందినవాఁడగును. అప్పు డా ప్రజాపతియే ఈ యజమానుని కాలాపరాధ దోషమునుండి ఉద్ధరించి అగ్నిహోత్ర కర్మను సగుణముగాఁ జేయును. యజమానుఁడు వినాశము నొందఁడు.

నవమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే

దశమో ఽనువాకః

1. మంత్రము : **యదగ్నిముద్ధరతి । వసవ స్తర్హ్యగ్నిః । తస్మిన్యస్య తథావిధే జుహ్వతి । వసుష్ఠ్వేవాస్యాగ్నిహోత్రగ్ం హుతం భవతి, ఇతి ।**

అవతారిక : నవమానువాకమునందు అసంస్కృష్ట హోమ మంత్రము లభిహితము లైనవి. ఈ దశమానువాకమునందు వహ్నికి అవస్థా విశేషము ననుసరించి హోమము విధించఁబడుచున్నది. అందు ప్రథమావస్థను ఈ శ్రుతి చూపించుచున్నది.

అర్థము : యత్=ఎప్పుడు, యజమానః=యజమానుఁడు, అగ్నిమ్=అగ్నిని, ఉద్ధరతి=గార్హపత్యమునుండి తీసి ఆహవనీయమందు ప్రతిష్ఠించుచున్నాఁడో, తర్హి=అప్పుడు, వసవః=వసువులు, అగ్నిః=అగ్నిరూపులు. యస్య=ఏ యజమానుని నిమిత్తము, తథావిధే తస్మిన్=అటువంటి ఆ యగ్నియందు, జుహ్వతి=ఋత్విజులు హోమము చేయుచున్నారో, అస్య=ఈ యజమానునియొక్క, అగ్నిహోత్రమ్=అగ్నిహోత్ర హవిస్సు, వసుష్ఠ్వేవ=వసువులందే, హుతం భవతి=హుతమగుచున్నది.

తాత్పర్యము : యజమానుఁడు గార్హపత్యమునుండి అగ్నిని తీసి ఆహవనీయమునందు ప్రతిష్ఠించు సమయమున, అనఁగా ఉద్ధరణ సమయమున అగ్ని వసుప్రియుఁడు కనుక వసువులు అగ్నిరూపమున వర్తించుదురు. ఏ యజమాను నిమిత్తము ఋత్విజులు అటువంటి ఆ యగ్నియందు హోమము చేయుదురో, ఆ అగ్నిహోత్ర హవిస్సు వసువులందే హుత మగును.

2. మంత్రము : **నిహితో ధూపాయచ్ఛేతే । రుద్రాస్తర్హ్యగ్నిః । తస్మిన్యస్య తథావిధే జుహ్వతి । రుద్రేష్వేవా స్యాగ్నిహోత్రగ్ం హుతం భవతి, ఇతి ।**

అర్థము : నిహితః=ఆహవనీయమునందు ప్రతిష్ఠితమైన అగ్ని, యత్=ఎప్పుడు, ధూపాయచ్ఛేతే=ధూమముతో కూడిన దగుచున్నదో, తర్హి=అప్పుడు, రుద్రాః=రుద్రులు, అగ్నిః=ధూమ యుక్తమైన అగ్ని రూపులు. యస్య=ఏ యజమానుని నిమిత్తము, తథావిధే, తస్మిన్, జుహ్వతి, అస్య, అగ్నిహోత్రమ్, రుద్రేష్వేవ=రుద్రులందే, హుతం భవతి. (అర్థము వ్రాయని పదములకు అర్థమును **1** వ మంత్ర వ్యాఖ్యానమునందు చూడుఁడు.)

తాత్పర్యము : ఆహవనీయమందు ప్రతిష్ఠితమైన అగ్ని ధూమయుక్తమైనపుడు రుద్రులు అగ్నిరూపమున వర్తింతురు. (శేషము **1** వ మంత్ర తాత్పర్యమువలె గ్రహించఁదగినది. వసువులకు మాఱుగా రుద్రులను గ్రహించవలెను. అది అగ్నియొక్క రెండవ అవస్థ.)

3. మంత్రము : **ప్రథమ మిధ్మమర్చి రాలభతే । ఆదిత్యాస్తర్హ్యగ్నిః (౧) । తస్మిన్యస్య తథావిధే జుహ్వతి । ఆదిత్యేష్వేవాస్యాగ్నిహోత్రగ్ం హుతం భవతి, ఇతి ।**

అర్థము : యత్=ఎప్పుడు, అర్చిః=జ్వాల, ఇధ్మమ్=ఇధ్మకాష్ఠమును, ప్రథమమ్=ప్రథమమున, ఆలభతే=పొందుచున్నదో (స్పృశించుచున్నదో), తర్హి=అప్పుడు, ఆదిత్యాః=ఆదిత్యులు, అగ్నిః=అగ్నిరూపులు. యస్య, తథావిధే,తస్మిన్, (ఋత్విజః), జుహ్వతి, అస్య, అగ్నిహోత్రమ్, ఆదిత్యేష్వేవ=ఆదిత్యులందే, హుతం భవతి. (1వ మంత్రమువలె అర్థము గ్రహించఁదగినది.)

తాత్పర్యము : అగ్నియందు ఉంచఁబడిన ఇధ్మమును (కాష్ఠ విశేషమును) జ్వాల ప్రథమమున స్పృశించునపుడు ఆదిత్యులు అగ్నిరూపమున వర్తింతురు. శేషము పూర్వవత్తు. (ఇది మూఁడవ అవస్థ.)

4. మంత్రము : సర్వ ఏవ సర్వశ ఇధ్మ ఆదీప్తో భవతి । విశ్వేదేవాస్తర్హ్యగ్నిః । తస్మిన్యస్య తథావిధే జుహ్వతి । విశ్వేష్వేవాస్య దేవేష్వగ్నిహోత్రగ్ం హుతం భవతి, ఇతి ।

అర్థము : యత్ = ఎప్పుడు, సర్వ ఇధ్మః ఏవ= సమస్తమైన ఇధ్మకాష్ఠ సమూహము, సర్వశః = సర్వప్రదేశములందు, ఆదీప్తః భవతి=అంతటను జ్వలిత మగుచున్నదో, తర్హి=అప్పుడు, విశ్వేదేవాః=విశ్వేదేవ దేవతలు, అగ్నిః= అగ్నిరూపులు. యస్య, తథావిధే, తస్మిన్, (ఋత్విజః), జుహ్వతి, అస్య, అగ్నిహోత్రమ్, విశ్వేషు దేవేష్వేవ, హుతం భవతి. (ఈ పదముల అర్థము పూర్వమువలె గ్రాహ్యము. ఇది నాల్గవ అవస్థ.)

5. మంత్రము : నితరామర్చి రుపావైతి లోహినీకేవ భవతి । ఇన్ద్రస్తర్హ్యగ్నిః । తస్మిన్యస్య తథావిధే జుహ్వతి । ఇన్ద్ర ఏవాస్యాగ్నిహోత్రగ్ం హుతం భవతి, ఇతి ।

అర్థము : యత్=ఎప్పుడు, అర్చిః=జ్వాల, నితరామ్=అత్యంతము, ఉపావైతి=సర్వకాష్ఠములను సమీపమున పొందుచున్నదో, (తేషు చ =ఆ కాష్ఠములందును,) లోహినీకా ఇవ=లోహిత్వమువలె, భవతి=అగుచున్నదో, తర్హి=అప్పుడు, ఇన్ద్రః=ఇంద్రుఁడు, అగ్నిః=అగ్నిస్వరూపుఁడు. యస్య, తథావిధే, తస్మిన్, (ఋత్విజః,) జుహ్వతి, అస్య, అగ్నిహోత్రమ్, ఇన్ద్రే ఏవ=ఇంద్రునియందే, హుతం భవతి. (అర్థము పూర్వమువలె గ్రాహ్యము.)

తాత్పర్యము : జ్వాల సర్వకాష్ఠములను అత్యంతము సమీపించి తాఁకునో (పొందునో), అప్పుడు ఇంద్రుఁడు అగ్నిస్వరూపుఁ డగును. (శేషము పూర్వవత్తు. ఇది పంచమావస్థ.)

6. మంత్రము : అఙ్గారా భవన్తి । తేభ్యోఽఙ్గారేభ్యోఽర్చిరుదేతి । ప్రజాపతిస్తర్హ్యగ్నిః । తస్మిన్యస్య తథావిధే జుహ్వతి । ప్రజాపతావేవాస్యాగ్నిహోత్రగ్ం హుతం భవతి, ఇతి ।

అర్థము : యత్=ఎప్పుడు, అఙ్గారాః భవన్తి=మండిన కాష్ఠములు బొగ్గు లగునో, తేభ్యః అఙ్గారేభ్యః=ఆ అంగారములనుండి, అర్చిః=కొంచెము జ్వాల, ఉదేతి=పైకి వచ్చుచున్నదో, తర్హి=అప్పుడు, ప్రజాపతిః=ప్రజాపతి, అగ్నిః=అగ్నిస్వరూపుఁడు. యస్య, తథావిధే, తస్మిన్, (ఋత్విజః,) జుహ్వతి, అస్య, అగ్నిహోత్రమ్, ప్రజా పతావేవ=ప్రజాపతియందే, హుతం భవతి. (అర్థము పూర్వవత్తు.)

తాత్పర్యము : ప్రౌఢజ్వాలలు శాంతించిన పిమ్మట జ్వలించిన కాష్ఠములు అంగారము లగును. ఆ అంగారములనుండి కొంచెము జ్వాలవైకి వచ్చుచుండును. ఆ సమయమున ప్రజాపతి అగ్నిస్వరూపుడుగా వర్తించును. (శేషము పూర్వవత్తు. ఇది షష్ఠావస్థ.)

7. మంత్రము : **శరో ऽజ్గారా అభ్యూహన్తే । బ్రహ్మ తర్హ్యగ్నిః । తస్మిన్యస్య తథావిధే జుహ్వతి । బ్రహ్మన్నేవాస్యాగ్నిహోత్రగ్ం హుతం భవతి, ఇతి ।**

అర్థము : శరో ऽజ్గారాః=క్షీరసారమైన మీఁగడయొక్క చాంచల్య రూపమున భాసించునట్టి జ్వాలాలేశములు, యత్=ఎప్పుడు, అభ్యూహన్తే=ఉపరిభాగమున పయనించుచుండునో, తర్హి=అప్పుడు, బ్రహ్మ=బ్రహ్మ, అగ్నిః=అగ్నిస్వరూపుఁడు, యస్య, తథావిధే, తస్మిన్, (ఋత్విజః,) జుహ్వతి, అస్య, అగ్నిహోత్రమ్, బ్రహ్మన్నేవ=బ్రహ్మయందే, హుతం భవతి. (అర్థము పూర్వవత్తు.)

తాత్పర్యము : క్షీరసారమైన మీఁగడయొక్క చంచలత్వ రూపమున భాసించునట్టి జ్వాలాలేశము లెప్పుడు ఉపరిభాగమున పయనించుచుండునో, అప్పుడు బ్రహ్మ అగ్నిరూపుఁడై వర్తించుచుచుండును. శేషము పూర్వవత్తు. ఇది సప్తమావస్థ.

8. మంత్రము : **వసుషు రుద్రేష్వాదిత్యేషు విశ్వేషు దేవేషు । ఇన్ద్రే ప్రజాపతౌ బ్రహ్మన్ । అపరివర్గమేవాస్యైతాసు దేవతాసు హుతం భవతి । యస్యైవం విదుషో ऽగ్నిహోత్రం జుహ్వతి । య ఉ చైనదేవం వేద, ఇతి ।**

ఆదిత్యాస్తర్హ్యగ్నిరిన్ద్ర ఏవాస్యాగ్నిహోత్రగ్ం హుతం భవతి దేవేషు చత్వారి చ ।

యదగ్నిం నిహితః ప్రథమగ్ం సర్వ ఏవ నితరామజ్గారాః శరో ऽజ్గారా వసుష్వష్టౌ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే దశమో ऽనువాకః ॥ ౧౦ ॥

అర్థము : ఏవంవిదుషః=ఈ విధముగఁ దెలిసికొనిన, యస్య=ఏ పురుషుని నిమిత్తము, అగ్నిహోత్రమ్=అగ్నిహోత్ర హవిస్సును, జుహ్వతి=ఋత్విజులు హోమము చేయుచున్నారో, చ=మఱియు, యః=ఏ పురుషుఁడు, ఏనత్ ఉ=ఈ అగ్నిహోత్ర హవిస్సును మాత్రమే, ఏవంవేద=ఈ పూర్వోక్త విధముగఁ దెలిసికొనెనో, అస్య=ఈ ఉభయవిధములకు చెందిన పురుషునకు, వసుషు రుద్రేషు ఆదిత్యేషు విశ్వేషు దేవేషు, ఇన్ద్రే ప్రజాపతౌ, బ్రహ్మన్ ఏతాసు దేవతాసు=ఈ వస్వాది బ్రహ్మాంత దేవతలందు, అపరివర్గమేవ=పరివారమును విడువకయే, హుతం భవతి=హుతమగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఏవంవిధ జ్ఞానపూర్వకానుష్ఠానమునకు, అటువంటి ధ్యానమునకును ప్రయోజనమును చూపించుచున్నది. ఈ పూర్వోక్త విధముగ తెలిసికొనిన యజమానుని నిమిత్తము ఋత్విజులు అగ్నిహోత్ర హవిస్సును హోమము చేయుదురో, ఏ పురుషుఁడు కేవలము తెలిసికొనెనో, ఆ ఉభయవిధములకు చెందిన పురుషునకై వసు రుద్రా దిత్యా ది దేవతలందు సపరివారముగనే హవిస్సు హుత మగును.

దశమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే
ఏకాదశోఽనువాకః

1. మంత్రము : **ఋతం త్వా సత్యేన పరిషిఞ్చామీతి సాయం పరిషిఞ్చతి । సత్యం త్వర్తేన పరిషిఞ్చామీతి ప్రాతః । అగ్నిర్వా ఋతమ్ । అసావాదిత్యః సత్యమ్। అగ్నిమేవ తదాఽఽదిత్యేన సాయం పరిషిఞ్చతి । అగ్నినాఽఽదిత్యం ప్రాతః సః । యావదహోరాత్రే భవతః । తావదస్య లోకస్య । నార్తిర్న రిష్టిః నాన్తేన పర్యన్తోఽస్తి । యస్యైవంవిదుషోఽగ్నిహోత్రం జుహ్వతి। య ఉ చైనదేవం వేద(ం), ఇతి।**

అస్తి ద్వే చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకే ఏకాదశోఽనువాకః ॥౧౧ ॥

అఙ్గిరసః ప్రజాపతి ర్గ్నిగ్ం రుద్ర ఉత్తరావర్తీ బ్రహ్మవాదినోఽగ్నిహోత్రప్రాయణా యజ్ఞాః ప్రజాపతి రకామ యతాఽఽత్మన్వద్రౌద్రం గవి దక్షిణతస్త్రయో వై యదగ్నిమ్మృతం త్వా సత్యేనైకాదశ ॥౧౧ ॥
అఙ్గిరసః ప్రైవ తేన పశూనేవ యన్నిమార్ష్టి యో వా అగ్నిహోత్రస్యోపసదో దాణతః షష్టిః ॥౬౦॥
అఙ్గిరసోయ ఉచైనదేవం వేద ॥ హరిః ఓమ్ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ప్రథమప్రపాఠకః ॥౧ ॥

అవతారిక: దశమానువాకమునందు వహ్నియొక్క అవస్థావిశేషమైన హోమ ప్రాశస్త్యము ప్రదర్శిత మైనది. ఈ యేకాదశానువాకమునందు కాలభేదముచే సమంత్రక పరిషేచనము విధించబడుచున్నది.

అర్థము : ''ఋతం త్వా సత్యేన పరిషిఞ్చామి'' ఇతి='ఓ అగ్నీ! మానసిక సత్య స్వరూపుడవైన నిన్ను వాచిక సత్య స్వరూపుడైన ఆదిత్యునితో పరిషేచనము చేయుచున్నాను' అను మంత్రముచే, సాయమ్=సాయంకాలమున, పరిషిఞ్చతి=పరిషేచనము చేయవలెను. ''సత్యం త్వర్తేన పరిషిఞ్చామి'' ఇతి='ఓ ఆదిత్యుడా! వాచిక సత్యస్వరూపుడవైన నిన్ను మానసిక సత్య స్వరూపుడైన అగ్నితో పరిషేచనము చేయుచున్నాను' అను మంత్రముచే, ప్రాతః=ప్రాతఃకాలమున, పరిషిఞ్చతి=పరిషేచనము చేయవలెను. అగ్నిః=అగ్ని, ఋతం వై=మానసిక సత్య స్వరూపుడే. అసౌ ఆదిత్యః=ఈ కనబడుచున్న ఆదిత్యుడు, సత్యమ్=వాచిక సత్య స్వరూపుడు.

తదా=అప్పుడు, సః=ఆ యజమానుడు, అగ్నిమేవ=అగ్నినే, ఆదిత్యేన=ఆదిత్యునితో, సాయమ్=సాయంకాలమున, పరిషిఞ్చతి=పరిషేచనము చేసినవాడగుచున్నాడు. ప్రాతః=ప్రాతఃకాలమున, అగ్నినా=అగ్నిచే, ఆదిత్యమ్=ఆదిత్యుని, పరిషిఞ్చతి=పరిషేచనము చేసినవాడగుచున్నాడు. ఏవంవిదుషః=ఈ విధముగ తెలిసికొనిన, యస్య=ఏ యజమానుని నిమిత్తము, అగ్నిహోత్రమ్=అగ్నిహోత్ర హవిస్సును, (ఋత్విజః=ఋత్విజులు,) జుహ్వతి=హోమము చేయుచున్నారో, చ=మఱియు, యః=ఏ పురుషుడు, ఏనత్=దీనిని మాత్రము, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, వేద=తెలిసికొనెనో, అస్య లోకస్య=ఈ లోకమునకు, యావత్=ఎంతకాలము, అహోరాత్రే=అహోరాత్రములు, భవతః=సుస్థిరములై యుంటున్నవో, తావత్=అంతకాలము, ఆర్తిః న=కాలార్తి లేదు. రిష్టిః న=వినాశము లేదు. అన్తః న=భోగ్యవస్తువులకు ప్రతిబంధము లేదు. పర్యన్తః న=సర్వాత్మనా వినాశము లేదు.

తాత్పర్యము: ఇచట మానస సత్యవాచియైన ఋత శబ్దముచే అగ్ని వివక్షితుడు. వాచిక సత్య వాచియైన సత్య శబ్దముచే ఆదిత్యుడు వివక్షితుడు. అట్లు వివక్ష చేయబడగా, ''ఋతం త్వా సత్యేన పరిషిఞ్చామి'' అని సాయంకాలమునను, ''సత్యం త్వర్తేన పరిషిఞ్చామి'' అని ప్రాతఃకాలమునను పరిషేచనము చేయవలెను. (ఈ మంత్రముల యర్థము అర్థమున వివరించబడినది.) ఏవంవిధ జ్ఞానపూర్వకానుష్ఠానమునను, తథావిధ జ్ఞానమునందును, ఎంతకాలము అహోరాత్రములు సుస్థిరములై యుండునో, అంతకాలము ఏతదీయ పుత్ర పౌత్రాది పరంపరయందు అగ్నిహోత్రానుష్ఠానోపయుక్తమైన యీ హవిస్సునకు కాలార్తి కాని, సంపూర్ణముగ వినాశము కాని లేదు. ఆ విధముగ భోగ్యవస్తువులకు ఒకప్పుడు కూడ అంత పర్యంతములు లేవు. కావున ఈ ప్రశస్తమైన అగ్నిహోత్ర కర్మ అనుష్ఠేయమని యీ ప్రపాఠకముయొక్క తాత్పర్యార్థము. అంతము=ప్రతిబంధము. పర్యంతము=సంపూర్ణముగ నాశము.

ఏకాదశానువాకము సమాప్తము.

తైత్తిరీయ బ్రాహ్మణమునందు ద్వితీయకాండమున ప్రథమప్రపాఠకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే

ప్రథమో ఽనువాకః

1. మంత్రము : **ప్రజాపతి రకామయత ప్రజాః సృజేయేతి । స ఏతం దశహోతార మపశ్యత్ । తం మనసా ఽనుద్రుత్య దర్భస్తమ్బే ఽజుహోత్। తతో వై స ప్రజా అసృజత। తా అస్మాత్సృష్టా అపాక్రామన్। తా గ్రహేణాగృహ్ణాత్। తద్గహస్య గ్రహత్వమ్ । యః కామయేత ప్రజాయేయేతి । స దశహోతారం మనసా ఽనుద్రుత్య దర్భస్తమ్బే జుహుయాత్ । ప్రజాపతిర్వై దశహోతా (ం) । ప్రజాపతిరేవ భూత్వా ప్రజాయతే, ఇతి ।**

అవతారిక: ఆరణ్యకాండ తృతీయ ప్రపాఠకములోని ప్రథమానువాకమునందు ''చిత్తిః స్రుక్'' ఇత్యాది దశహోతృ హోమమంత్ర మభిహిత మైనది. ఆ దశహోతృ హోమము ఈ ప్రథమానువాకమునం దభిహిత మగుచున్నది. హోతృ మంత్రముల ప్రయోగ వ్యవస్థ ''త ఇమే చతుర్హోతారో యత్ర హోమార్థాః సగ్రహాః సస్వాహాకారా స్తత్ర ప్రయుజ్యేరన్, యత్రాహోమార్థా అగ్రహా అస్వాహాకారా యత్ర జపా యాజమానాస్తేషాం యే విహారసంయుక్తా ఆహితాగ్నిస్తాన్ప్రతీయా దుభయో రితరాన్'' అను సూత్రమున సూత్రకారునిచే విస్పష్టముగ ప్రదర్శిత మైనది.

ఈ సూత్రమునఁగల చతుర్హోతృ శబ్దము కృత్స్నహోతృమంత్ర విషయము. ఈ విషయము ప్రశ్నోత్తర రూపమున శ్రుతి స్పష్టీకరించఁగలదు. చిత్తిపన్నమునందలి యీ చతుర్హోతృ మంత్రములందు పూర్వభాగమున వినఁబడుచున్న హోమసాధన నామముల కన్నిటికి దశహోతృ మంత్రత్వ మున్నది. ఉపరిభాగము గ్రహశబ్ద వాచ్యము. తదంతమున స్వాహాకారము పఠితమైనది. ఆ గ్రహ స్వాహాకారములు హోమములందే ప్రయోక్తవ్యములు. జపాదికమునందు తద్విహిత హోతృభాగమే ప్రయోక్తవ్యము. విహార మనునది ఆహవనీయాది యుక్తమైన కర్మ. తద్విహిత విధులందు ఆహితాగ్నియే అధికారి. ఇతరములందు అనాహితాగ్ని కూడ అధికారి కావచ్చును. కనుకనే వానికి క్రత్వర్థము, పురుషార్థము అను ఉభయవిధ ప్రయోగము కలదు. ఇది యిట్లుండఁగా ఇచట శ్రుతి ప్రథమమున పురుషార్థప్రయోగమును విధించుచున్నది.

అర్థము : ప్రజాః=ప్రజలను, సృజేయ ఇతి=సృష్టింతునని, ప్రజాపతిః అకామయత=ప్రజాపతి తలఁచెను. సః=ఆ ప్రజాపతి, ఏతం దశహోతారమ్=ఈ ''చిత్తిః స్రుక్'' ఇత్యాది దశహోతృమంత్రమును, అపశ్యత్=ప్రజోత్పాదన సాధనముగా కనుఁగొనెను. తమ్=ఆ దశహోతృ మంత్రమును, మనసా=మనస్సుచే, అనుద్రుత్య= అనువచనము చేసి (ఉచ్చరించి), దర్భస్తమ్బే=దర్భస్తంబమునందు, అజుహోత్=హోమము చేసెను. తతః వై=ఆ హోమ సామర్థ్యమువలననే, సః=ఆ ప్రజాపతి, ప్రజాః=ప్రజలను, అసృజత=సృజించెను. సృష్టాః తాః=సృజించఁబడిన ఆ ప్రజలు, అస్మాత్=ఈ ప్రజాపతి నుండి, అపాక్రామన్=తొలఁగిపోయిరి.

తాః=ఆ ప్రజలను, గ్రహేణ=గ్రహము (ఆజ్యపాత్రము) చేత, అగృహ్ణాత్=ప్రజాపతి గ్రహించెను. తత్=ఆ గ్రహించుటవలన, గ్రహస్య=గ్రహమునకు, గ్రహత్వమ్='గ్రహము' అనుపేరు, నిష్పన్నమ్=నిష్పన్నమైనది. ప్రజాయేయ ఇతి=పుట్టింతునని, యః=ఏ పురుషుఁడు, కామయేత=కోరుకొనునో, సః=ఆ పురుషుఁడు, దశహోతారమ్=దశహోత్ర మంత్రమును, మనసా=మనస్సుచే, అనుద్రుత్య=ఉచ్చరించి (స్మరించి), దర్భస్తమ్బే=దర్భస్తంబమునందు, జుహుయాత్=హోమము చేయవలెను.

ప్రజాపతిః=ప్రజాపతి, దశహోతా వై=దశహోత్ర మంత్ర స్వరూపుఁడే. సః=ఆ హోమము చేసిన యజమానుఁడు, ప్రజాపతిరేవ భూత్వా=ప్రజాపతియే అయి, ప్రజాయతే=ప్రజోత్పత్తిని చేయును.

తాత్పర్యము : పూర్వము ఒకప్పుడు ప్రజాపతి ప్రజల నుత్పత్తి చేయవలెనని తలఁచినవాఁడై తదుపాయమును వేదములందు పరీక్షించి ''చిత్తిః స్రుక్'' ఇత్యాది దశహోత్రమును చూచెను. ''చిత్తిః స్రుక్. చిత్తమాజ్యమ్. వాగ్వేదిః. ఆధీతం బర్హిః. కేతో అగ్నిః. విజ్ఞాతమగ్నిః. వాక్పతిర్హోతా. మన ఉపవక్తా. ప్రాణో హవిః. సామాధ్వర్యుః''అను ఈ మంత్రము ఆరణ్యకాండమునందు సమామ్నాత మైనది. ఇచట చిత్తి చిత్త శబ్దములచే వరుసఁగా నిర్వికల్పక, సవికల్పక భేదజనకములైన అంతఃకరణ భేదములు వివక్షితము లైనవి. వాక్- (ప్రసిద్ధమైన) వాక్కు. ఆధీతమ్- ఉచ్చార్యమాణము. కేత విజ్ఞాన శబ్దములచే నిర్వికల్పక, సవికల్పక విజ్ఞాన విషయములు అభిహితము లగుచున్నవి. వాక్పతి శబ్దముచే వాక్కునకు ప్రవర్తకమైన కంఠ తాల్వాది స్థానములందు సంయుక్త మగుచున్న వాయువు చెప్పఁబడుచున్నది. మనః ప్రాణ శబ్దములు ప్రసిద్ధార్థకములు. సామ శబ్దముచే తద్ధేతువైన స్వరోచ్చారణ శక్తి చెప్పఁబడుచున్నది. ఈ విధముగ చిత్తాదులు పది శరీరగతములైన పదార్థ విశేషములు.

స్రుగాదులైన పది పదార్థములు హోమ నిష్పాదకములు. అగ్ని శబ్ద ద్వయముచే వరుసఁగా ఆహవనీయ, గార్హపత్యములు వివక్షితము లైనవి. ఉపవక్తృ శబ్దముచే అనువచన కర్తయైన హోతకు పురోభాగమున నుండెడి ప్రైషవక్తయైన మైత్రావరుణుడు వివక్షితుఁడు. శారీర పదార్థములైన చిత్తాదులు స్రుగాది రూపములని వాక్యార్థము. ఈ మంత్రమునందు దశసంఖ్యాకములైన స్రుగాది హోమ సాధనములు అభిహితము లగుటవలన ఈ మంత్రము దశహోత యని చెప్పఁబడుచున్నది. 'సామాధ్వర్యుః' వఱకుఁ గల యీ భాగము ఈ మంత్రముయొక్క పూర్వభాగము. ''వాచస్పతే విధే నామన్. విధేమ తే నామ. విధేస్త్వమస్మాకం నామ. వాచస్పతిః సోమం పిబతు । అస్మాసు నృమ్ణం ధాత్స్వాహా'' గ్రహ శబ్దవాచ్యమైన ఉత్తర భాగము ఈ విధముగ ఆమ్నాత మైనది.

హే వాచస్పతే!-ఓ వాక్పాలకా!, హే విధే!-ఓ జగద్విధాతా!, హే నామన్=సర్వమునకు వశీకర్తవైన యో దేవా!, తే=నీకు, నామ విధేమ=ఈ దేవుఁడు మదను గ్రహకారియనువిధముగ ప్రసిద్ధిని చేయుదుము. త్వమ్ (అపి)=నీవు కూడ, అస్మాకం నామ విధేః=ఈ యజమానుఁడు యథాశాస్త్రము హోమము చేసెనని దేవతలలో ప్రసిద్ధిని చేయుము. వాచస్పతిః సోమం పిబతు=ఈ వాచస్పతి మా యాగములందు సోమ సదృశమైన ఆజ్యమును త్రాగుఁగాక. అస్మాసు=హోమకర్తలమైన మాయందు, నృమ్ణం ధాత్=అపేక్షిత ధనమును వాచస్పతి సంపాదించుఁగాక. స్వాహా=ఈ వృత్తాంతము నుద్దేశించి హోమము చేయుమని స్వకీయ వాక్కు చెప్పెను.

ఇచట ''వాచస్పతే.....నృమ్ణమ్'' అను మంత్రభాగము గ్రహభాగము. ఆ గ్రహభాగముతోను, స్వాహాకారముతోను కూడిన ఆ దశహోత్ర మంత్రమును ప్రజాపతి మనస్సుచే ఉచ్చరించి ఒకానొక దర్భస్తంబమునందు ఆజ్యముతో హోమముచేసెను. ఆ హోమ సామర్థ్యమువలన ఆ ప్రజాపతి తాను కోరిన ప్రజలను సృజించెను. సృజించఁబడిన ఆ ప్రజలు అనురాగ రహితులై యీ ప్రజాపతినుండి తొలఁగిపోయిరి. ఆ ప్రజాపతియు ''వాచస్పతే'' ఇత్యాది గ్రహభాగ పఠన సామర్థ్యముచే ఆ ప్రజలను మఱల గ్రహించెను. 'గృహ్ణాతి అనేన' అను వ్యుత్పత్తిచే గ్రహత్వము సంపన్నమైనది. ప్రజాపతివలె ఇతరుఁడు కూడ హోమము చేసి ప్రజాపతియొక్క సామర్థ్యమును సంపాదించి ప్రజోత్పత్తిని చేయవలెను. ఈ హోమవిధానమును సూత్రకారుఁడు ఈ విధముగ వివరించెను.- ''యః కామయేత ప్రజాయేయేతి స ద్వాదశగృహీతేన స్రుచం పూరయిత్వా దశహోతారం మనసాఽనుద్రుత్య దర్భస్తమ్బే సగ్రహం జుహుయాదర్ధం వా పూర్వేణ గ్రహణార్ధ ముత్తరేణ.''

2. మంత్రము : **మనసా జుహోతి । మన ఇవ హి ప్రజాపతిః । ప్రజాపతే రాప్త్యై, ఇతి ।**

అర్థము : మనసా =మనస్సుతో, జుహోతి =దశహోత్ర మంత్రము నుచ్చరించి హోమము చేయవలెను. ప్రజాపతిః =ప్రజాపతి, మనః ఇవ హి =మనస్సువంటివాఁడు కదా! ఏషః =ఈ హోమము, ప్రజాపతేః ఆప్త్యై =ప్రజాపతియొక్క ప్రాప్తికొఱకు, భవతి =అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి మానసమైన మంత్రోచ్చారణమును ప్రశంసించుచున్నది. మన మనస్సు సంకల్ప మాత్రముచే మనోరాజ్యమునందలి గిరి నద్యాదులను సృజించువిధముగ ప్రజాపతి కూడ సంకల్ప మాత్రముచే సృజించుచున్నాఁడు కనుక, ఆ సామ్యమువలన మానసోచ్చారణము ప్రజాపతి ప్రాప్తికి సాధన మగును.

3. మంత్రము : **పూర్ణయా జుహోతి । పూర్ణ ఇవ హి ప్రజాపతిః । ప్రజాపతే రాప్త్యై, ఇతి ।**

అర్థము : పూర్ణయా =ద్వాదశ గృహీతమైన ఆజ్యముతో నిండిన స్రుక్కుతో, జుహోతి =హోమము చేయవలెను. ప్రజాపతిః =ప్రజాపతి, పూర్ణః ఇవ హి =పూర్ణునివంటివాఁడు కదా! అయమ్ =ఈ హోమము, ప్రజాపతేః =ప్రజాపతియొక్క, ఆప్త్యై =ప్రాప్తికొఱకు, భవతి =అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి హోమవిధానమును విధించుచున్నది. పండ్రెండు మాఱులు ఆజ్యముచే స్రుక్కును పూరించి ఆ పూర్ణమైన స్రుక్కుతో హోమము చేయవలెను. ప్రజాపతి సర్వాత్మకుఁడు కనుక పూర్ణుఁడు. ఈ విధముగ చేసిన హోమము ప్రజాపతి ప్రాప్తికి సాధనమగును.

4. మంత్రము : **న్యూనయా జుహోతి । న్యూనాధి ప్రజాపతిః ప్రజా అసృజత । ప్రజానాగ్ం సృష్ట్యై, ఇతి ।**

అర్థము : న్యూనయా =చతుర్గృహీతమైన ఆజ్యముచే పూర్ణము కాని స్రుక్కుచే, జుహోతి =హోమము చేయవలెను. ప్రజాపతిః =ప్రజాపతి, న్యూనాత్ =అవ్యాకృతమైన (పూర్ణముకాని) స్వ స్వరూపమునుండి, ప్రజాః =వ్యాకృత రూప ప్రజలను, అసృజత హి =సృజించెను కదా? అయమ్ =ఈ హోమము, ప్రజానామ్ =ప్రజలయొక్క, సృష్ట్యై =సృష్టికొఱకు, భవతి =అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి పక్షాంతరమును విధించుచున్నది. పండ్రెండు మారులు గ్రహించిన ఆజ్యముచే స్రుక్కు పూర్ణ మగును. నాలుగు మాఱులు గ్రహించిన ఆజ్యముచే స్రుక్కు పూర్ణము కాదు. అది న్యూన మగును. అట్టి న్యూనమైన (పూర్ణముకాని) స్రుక్కుతో హోమము చేయవలెను. సృష్టికి పూర్వము ప్రజాపతియొక్క స్వరూపము సర్వజగద్బీజావస్థాపన్నమై యున్నది. అప్పు డా స్వరూపము అవ్యాకృతము. అనఁగా సర్వవిశేష రాహిత్యముచేత న్యూనమైనది. ఆ అవ్యాకృత స్వస్వరూపమునుండి వ్యాకృత రూప ప్రజలను సృజించెను. కనుక న్యూనమైన స్రుక్కుచేఁ జేయునట్టి హోమము ప్రజాసృష్టికి సాధన మగును. పూర్వమంత్రమున పూర్ణత్వ పక్షము, ఇచట న్యూనత్వ పక్షమును చెప్పఁబడినవి. ఈ రెండు పక్షములు సమబలము కలవి కనుక వికల్పితములు. గ్రహ సహితమైన హోతృ మంత్రముచే సర్వద్రవ్యమును ఒక్కమాఱు హోమము చేయవలె ననునది ఒక పక్షము. హోతృభాగముచే అర్ధభాగమును హోమము చేసి, మఱల అర్ధభాగమును గ్రహభాగముచే హోమము చేయవలె ననునది ద్వితీయ పక్షము. ఈ రెండు పక్షములును కల్పసూత్రోక్తములు.

5. మంత్రము : **దర్భస్తమ్బే జుహోతి । ఏతస్మాద్వై యోనేః ప్రజాపతిః ప్రజా అసృజత । యస్మాదేవ యోనేః ప్రజాపతిః ప్రజా అసృజత । తస్మాదేవ యోనేః ప్రజాయతే, ఇతి ।**

అర్థము : దర్భస్తమ్బే=దర్భస్తంబమునందు, జుహోతి=హోమము చేయవలెను. ఏతస్మాత్ యోనేః=ఈ దర్భస్తంబ రూప యోనినుండియే, ప్రజాపతిః=ప్రజాపతి, ప్రజాఃః=ప్రజలను, అసృజత=సృజించెను. ప్రజాపతిః=ప్రజాపతి, యస్మాత్ యోనేః ఏవ=ఏ యోనినుండియే, ప్రజాఃః=ప్రజలను, అసృజత=సృజించెనో, తస్మాత్ యోనేః ఏవ=ఆ యోనినుండియే, ప్రజాయతే=ప్రజ పుట్టుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి హోమాధారమును విధించుచున్నది. పూర్వోక్తహోమమును దర్భస్తంబమునందు చేయవలెను. ప్రజాపతి యే యోనినుండి ప్రజలను సృజించెనో, ఆ యోని దర్భస్తంబమే. కావున ఆ యోనినుండియే ప్రజ పుట్టుచున్నది. భూమియందలి దర్భస్తంబమునకు ప్రజాయోనిత్వము. పంచమకాండమున ''యద్వా అస్యా అమృతం యద్వీర్యం తద్దర్భా స్తస్మిఞ్జుహోతి వైవ జాయతే'' సమామ్నాతమైనది. ఈ భూమికి ఏ వీర్యము అమృతమో, అది దర్భలుగా అయినది. ఆ దర్భస్తంబమునందు హోమము చేయవలెను. ఆ యోనినుండి ప్రజ ప్రకర్షముగ పుట్టుచున్నది అని ఆ శ్రుతి యొక్క యర్థము.

6. మంత్రము : **బ్రాహ్మణో దక్షిణత ఉపాస్తే । బ్రాహ్మణో వై ప్రజానా ముపద్రష్టా । ఉపద్రష్టృమత్యేవ ప్రజాయతే, ఇతి ।**

అర్థము : బ్రాహ్మణఃః=బ్రాహ్మణుఁడు,దక్షిణతఃః=దర్భస్తంబమునకు దక్షిణ భాగమున, ఉపాస్తే=సమీపమున నుండవలెను. బ్రాహ్మణఃః వై=బ్రాహ్మణుఁడే, ప్రజానామ్=ప్రజలకు, ఉపద్రష్టా=ఉపదేష్ట. ఉపద్రష్టృ మత్యేవ=ఉపదేష్ట కల దేశమునందే, ప్రజాయతే=ప్రజ పుట్టుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి హోమవిషయమున మఱియొక విశేషమును విధించుచున్నది. యజమానుఁడు దర్భస్తంబము నందు హోమము చేయవలెనని పూర్వమంత్రము చెప్పినది. ఆ దర్భస్తంబమునకు దక్షిణ భాగమున సమీపమున బ్రాహ్మణుఁడు ఉండవలెను. బ్రాహ్మణుఁడే ప్రజలకు హితాహితముల నుపదేశించునట్టి ఉపద్రష్ట. కనుక ప్రజ ఉపదేష్ట కల దేశమునందే పుట్టుచున్నది.

7. మంత్రము : గ్రహో భవతి । ప్రజానాగ్ం సృష్టానాం ధృత్యై, ఇతి ।

అర్థము : గ్రహః భవతి=హోమ సమయమున దశహోత్ర మంత్రమునందలి గ్రహ భాగము ఉచ్చరింపcబడిన దగు చున్నది. ఏషః=ఈ గ్రహ భాగము, సృష్టానాం ప్రజానామ్=సృజింపcబడిన ప్రజలయొక్క ధృత్యై=ధారణముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి దశహోత్ర మంత్రమునందలి గ్రహ భాగమును ప్రశంసించుచున్నది. ప్రజాపతి తననుండి తొలcగి పోయిన ప్రజలను గ్రహ భాగముచే ధరించెను (గ్రహించెను) కనుక యజమానుcడు గ్రహ భాగోచ్చారణముచే ప్రజలను ధరించును (గ్రహించును).

8. మంత్రము : యం బ్రాహ్మణం విద్యాం విద్వాగ్ంసం యశో నర్ఛేత్ (3) । సో కరణ్యం పరేత్య । దర్భస్తమ్బ ముద్గథ్య। బ్రాహ్మణం దక్షిణతో నిషాద్య । చతుర్హోత్రా న్వ్యాచక్షీత । ఏతద్వై దేవానాం పరమం గుహ్యం బ్రహ్మ। యచ్చతుర్హోతారః । తదేవ ప్రకాశం గమయతి । తదేనం ప్రకాశం గతమ్ । ప్రకాశం ప్రజానాం గమయతి, ఇతి ।

అర్థము : విద్యామ్=వేద శాస్త్ర విద్యను, విద్వాంసమ్=తెలిసికొనుచున్న, యం బ్రాహ్మణమ్=ఏ బ్రాహ్మణుని, యశః=కీర్తి, న ఋచ్ఛేత్=పొందలేదో, సః=ఆ వేద శాస్త్ర విద్వాంసుcడైన బ్రాహ్మణుcడు, అరణ్యమ్=అరణ్యమును, పరేత్య=పొంది, దర్భస్తమ్బమ్=దర్భస్తంబమును, ఉద్గథ్య=పైని ముడివేసి, బ్రాహ్మణమ్=బ్రాహ్మణుని, దక్షిణతః=దక్షిణ భాగవలన, నిషాద్య=కూర్చుండcజేసి, చతుర్హోత్రూన్=''పృథివీ హోతా'' ఇత్యాదులైన చతుర్హోత్ర మంత్రములను, వ్యాచక్షీత=విస్పష్టముగ ఉచ్చరింపcజేయవలెను. చతుర్హోతారః యత్=చతుర్హోత్ర మంత్రము లేవి కలవో, ఏతత్ వై=ఇదియే, దేవానామ్=దేవతలకు, పరమమ్=ఉత్కృష్టము, గుహ్యమ్=గోప్యమునైన, బ్రహ్మ=బ్రహ్మము. తదేవ=ఆ దేవాభిమంత్రరూప బ్రహ్మమే, ప్రకాశం గమయతి=దేవతలలో ఈ విద్వద్బ్రాహ్మణుని ప్రసిద్ధునిగాc జేయుచున్నది (పొందించుచున్నది). తతః=అనంతరము, ప్రకాశం గతమ్ ఏనమ్=దేవతలలో ఖ్యాతిని పొందిన యీ బ్రాహ్మణుని, ప్రజానామ్=ప్రజలలో, ప్రకాశమ్=ఖ్యాతిని, గమయతి=పొందించుచున్నది.

తాత్పర్యము : పూర్వము ప్రజాకామునకు మంత్రప్రయోగమును చెప్పి యిచట శ్రుతి యశస్కామునకు మంత్రప్రయోగమును చెప్పుచున్నది. వేద శాస్త్ర విద్యను తెలిసికొనుచున్న బ్రాహ్మణుcడు తదనురూప యశస్సును పొందనిచో, అతc డరణ్యమునకు వెళ్లి యచట దర్భస్తంబము నగ్రభాగమును ముడి వేసి, దానిమీcద కూర్చుండి దక్షిణ భాగమున కించిద్విశిష్టcడైన బ్రాహ్మణుని కూర్చుండcజేసి, తత్సమీపమున ''పృథివీ హోతా,'' ''అగ్నిర్హోతా'' ఇత్యాది చతుర్హోత్ర, పంచహోత్రాది మంత్రముల నుచ్చరింపcజేయవలెను. ఈ చతుర్హోత్రాది మంత్ర సముదాయము దేవతలకు ఉత్కృష్టమును, గోప్యమునైన పరబ్రహ్మము. అనcగా-దేవతలు పరబ్రహ్మమునందు ఎటువంటి గౌరవమును చేయుదురో, ఈ చతుర్హోత్రాది మంత్రములందును

అటువంటి గౌరవమును చేయుచున్నారు (కలిగియున్నారు). ఆ దేవాభిమంత్ర రూప బ్రహ్మమే దేవతలలో ఈ విద్వద్బ్రాహ్మణుని విఖ్యాతునిగాc జేయును. అనంతరము దేవతలలో ఖ్యాతిని పొందిన యీ బ్రాహ్మణుని ప్రజలలో విఖ్యాతునిగాc జేయును. అప్పు డితcడు లోకద్వయమునందును విఖ్యాతుcడగును.

9. మంత్రము : **దర్భస్తమ్బ ముద్గథ్య వ్యాచష్టే (౪) । అగ్నివాన్వై దర్భస్తమ్బః । అగ్నివత్యేవ వ్యాచష్టే, ఇతి ।**

అర్థము : దర్భస్తమ్బమ్=దర్భస్తంబమును, ఉద్గథ్య=పైని ముడివైచి, వ్యాచష్టే=చతుర్హోత్రాది మంత్రములను ఉచ్చరించుచున్నాcడు. దర్భస్తమ్బః=దర్భస్తంబము, అగ్నివాన్ వై=అగ్నివత్తే, (తతః=అందువలన,) అగ్నివత్యేవ=అగ్నివత్తునందే, వ్యాచష్టే=మంత్రములను ఉచ్చరించినవాc డగుచున్నాcడు.

తాత్పర్యము : పూర్వోక్తమైన దర్భస్తంబము నీ శ్రుతి ప్రశంసించుచున్నది. అగ్ని హోమమున కాధారమైన విధముగ దర్భస్తంబము కూడ అచట హోమాధారముగ విహితమైనది. అగ్నివాన్=అగ్నివంటిది. అనcగా - అగ్నివలె హోమాధారమైనదని యర్థము. కనుక ఇచట దర్భస్తంబము అగ్నివంటిదిగా ప్రశంసించcబడినది.

10. మంత్రము : **బ్రాహ్మణో దక్షిణత ఉపాకాస్తే। బ్రాహ్మణో వై ప్రజానా ముపద్రష్టా । ఉపద్రష్ట్యమత్యేవైనం యశ ఋచ్ఛతి, ఇతి ।**

అర్థము : బ్రాహ్మణః=బ్రాహ్మణుcడు, దక్షిణతః=యశస్కామునకు దక్షిణ భాగమునందు, ఉపాస్తే=సమీపమున కూర్చొని యుంటున్నాcడు. బ్రాహ్మణః వై=బ్రాహ్మణుcడే, ప్రజానామ్=ప్రజలకు, ఉపద్రష్టా=హితాహితముల నుపదేశించువాcడు. ఉపద్రష్ట్యమత్యేవ=ఉపద్రష్టతోc గూడియున్న దేశమునందే, ఏనమ్=ఈ యశస్కాముcడైన విద్వాంసుని, యశః=కీర్తి, ఋచ్ఛతి=పొందుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి హితాహిత సాక్షిగా కూర్చుండcజేసిన బ్రాహ్మణుని ప్రశంసించుచున్నది. యశస్కాముcడైన విద్వాంసుcడు దర్భస్తంబముమీcద కూర్చుండి కొంచెము విశేషము గల బ్రాహ్మణుని తనకు దక్షిణ భాగమునందు సమీపమున కూర్చుండcజేయుచున్నాcడు. బ్రాహ్మణుcడే 'ఇది హితము, ఇది అహితము' అని ప్రజలకు ఉపదేశించువాcడు. బ్రాహ్మణుcడు అట్టి విశేషము కలవాcడు. అటువంటి బ్రాహ్మణుcడు ఉన్నటువంటి దేశమునందే విద్వాంసుcడైన యీ యశస్కాముని యశస్సు పొందును.

11. మంత్రము : **ఈశ్వరం తం యశో కర్తోరిత్యాహుః। యస్యాంతే వ్యాచష్ట ఇతి। వరస్తస్మై దేయః। యదేవైనం తత్రోపనమతి। తదేవావరున్ధే, ఇతి ।**

అర్థము : యస్య=ఏ బ్రాహ్మణునియొక్క, అంతే=సమీపమున, వ్యాచష్టే=చతుర్హోత్రాది మంత్రములను యశస్కాముc డైన విద్వాంసుcడు, పఠించుచున్నాcడో, తమ్=ఆ బ్రాహ్మణుని, యశః అర్తోః=యశస్సును పొందుటకై, ఈశ్వరమ్ ఇతి=సమర్థునిగా, ఆహుః=అభిజ్ఞులు చెప్పుచున్నారు. ఇతి=ఈ కారణమువలన,

తస్మై=మంత్రపఠనమున సాక్షియైన ఆ బ్రాహ్మణునికొఱకు, వరః=శ్రేష్ఠమైన గోవు, దేయః=ఈయవలెను. తత్ర=అచట, యత్ ఏవ=ఏ యశస్సు, ఏనమ్=ఈ సాక్షియైన బ్రాహ్మణుని, ఉపనమతి=పొందుచున్నాడో, తత్=ఆ యశస్సు, ఏవ=తానే (యశస్కాముడైన విద్వాంసుడే) అవరున్ధే=స్వీకరించుచున్నాడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి సాక్షియైన బ్రాహ్మణునకు గోదానమును విధించుచున్నది. యశస్కాముడైన తనకు సమీపమున ఒక బ్రాహ్మణుని సాక్షిగా నివసింపజేసి చతుర్హోత్రాది మంత్రములను పఠించుచున్నాడు కనుక, సాక్షియైన ఆ బ్రాహ్మణుడే యశస్సును పొందుటకు సమర్థుడని అభిజ్ఞులు చెప్పుచున్నారు. అందువలన ఆ సాక్షియైన బ్రాహ్మణునకు శ్రేష్ఠమైన గోవు నీయవలెను. అచట సాక్షియైన బ్రాహ్మణుని పొందనట్టి యశస్సునే ఈ గోదానముచేత తానే (యశస్కాముడైన విద్వాంసుడే) స్వయముగ స్వీకరించును.

12. మంత్రము : **అగ్నిమాదధానో దశహోత్రారణిం మవదధ్యాత్। ప్రజాతమేవైన మాధత్తే। తేనైవోద్రుత్యాగ్నిహోత్రం జుహుయాత్। ప్రజాతమేవైనజ్జుహోతి। హవిర్నిర్వప్స్యన్దశహోతారం వ్యాచక్షీత। ప్రజాతమేవైనం నిర్వపతి। సామిధేనీరనువక్ష్యన్దశహోతారం వ్యాచక్షీత। సామిధేనీరేవ సృష్ట్వా ఽఽరభ్య ప్రతనుతే। అథో యజ్ఞో వై దశహోతా। యజ్ఞమేవ తనుతే (౬), ఇతి।**

అర్థము : దశహోత్రా=దశహోత్ర మంత్రముచే, అగ్నిమ్ ఆదధానః=అగ్నిని ఆధానము చేయుచున్నవాడై, అరణిమ్= అగ్నిహేతువైన అరణిని, అవదధ్యాత్=క్రింద నుంచవలెను. (తదా=అప్పుడు, యజమానః=యజమానుడు,) ప్రజాతమేవ=ప్రభూతముగానే, ఏనమ్=ఈ యగ్నిని, ఆధత్తే=ఆధానము చేసినవాడగుచున్నాడు. తేనైవ=ఆ దశహోత్ర మంత్రముచేతనే, ఉద్రుత్య=పైకి తీసికొని, అగ్నిహోత్రమ్=అగ్నిహోత్ర హవిస్సును, జుహుయాత్=హోమము చేయవలెను. ప్రజాతమేవ ఏనత్=ప్రభూతమైన ఈ హవిస్సునే, జుహోతి=హోమము చేసినవాడగుచున్నాడు. హవిః=హవిస్సును, నిర్వప్స్యన్=నిర్వాపము చేయుచుంబోవుచు, దశహోతారమ్= దశహోత్ర మంత్రమును, వ్యాచక్షీత=పఠించవలెను. ప్రజాతమేవ ఏనం నిర్వపతి=ప్రభూతమైన ఈ యగ్నినే ఉంచినవాడగుచున్నాడు.

సామిధేనీః=సామిధేనీ ఋక్కులను, అనువక్ష్యన్=అనుసరించి (వెంటనే) ఉచ్చరించుచుంబోవుచు, దశహోతారమ్=దశహోత్ర మంత్రమును, వ్యాచక్షీత=పఠించవలెను. సామిధేనీరేవ=సామిధేనీ ఋక్కులనే, సృష్ట్వా=సృజించి, ఆరభ్య=తదనుష్ఠానము నారంభించి, ప్రతనుతే=విస్తరింపజేసినవాడగుచున్నాడు. అథో=మఱియు, దశహోతా=దశహోత్ర మంత్రము, యజ్ఞః వై=యజ్ఞస్వరూపమే. తత్=ఆ కారణమువలన, యజ్ఞమేవ=యజ్ఞమునే, తనుతే =విస్తరింపజేసినవాడగుచున్నాడు.

తాత్పర్యము : శ్రుతి యింతవఱకు పురుషార్థ ప్రయోగ ద్వయమును చెప్పి, క్రతువునిమిత్తము దశహోత్ర మంత్రమునకు ప్రయోగ చతుష్టయమును క్రమముగ విధించుచున్నది. ఆధేయమైన అగ్ని, హోతవ్యము, నిర్వపణీయమునైన

హవిస్సు దశహోత్ర మంత్రముచే వృద్ధినొందును. ఆ విధముగ యజమానుడు సామిధేనీ ఋక్కులనే దశహోత్ర పాఠముచే సృష్టించి, తదనుష్ఠానమును ప్రారంభించి విస్తరింపజేసినవాడగును. మఱియు దశహోత్ర మంత్రము యజ్ఞసాధన మగుటచేత యజ్ఞస్వరూప మగుటవలన, యజ్ఞమునే విస్తరింపజేసినవాడగుచున్నాడు.

13. మంత్రము :అభిచర న్దశహోతారం జుహుయాత్ । నవ వై పురుషే ప్రాణాః । నాభిర్దశమీ । సప్రాణమేవైన మభిచరతి। ఏతావద్వై పురుషస్య స్వమ్ । యావత్ప్రాణాః । యావదేవాస్యాస్తి। తదభిచరతి, ఇతి ।

అర్థము : (యజమానః=యజమానుడు,)అభిచరన్=శత్రువును హింసించువాడై, దశహోతారం జుహుయాత్=దశ హోత్ర మంత్రముచే హోమము చేయవలెను, పురుషే=పురుషునియందు, ప్రాణాః=ప్రాణములు, నవ వై=తొమ్మిదే. నాభిః=నాభి, దశమీ=పదవది. (ఏతేన=ఈ హోమముచే, అసౌ=ఈ యజమానుడు, ఏనమ్=ఈ శత్రువును, సప్రాణమేవ=ప్రాణ సహితునిగానే, అభిచరతి=హింసించును. ప్రాణాః యావత్=ప్రాణములనెడి స్వీయ మెంత కలదో, ఏతావదేవ=ఈ మాత్రమే, పురుషస్య=పురుషునియొక్క, స్వమ్=స్వీయము. అస్య=ఈ శత్రువునకు, యావదేవ=ఎంత మాత్రమే, అస్తి=కలదో, తత్=దానిని, అభిచరతి=హింసించును.

తాత్పర్యము : ''దశహోత్రాఽభిచరన్యజేత స్వకృత ఇరిణే ప్రదరే వా జుహుయాత్''-'శత్రువును హింసించువాడై దశహోత్ర యాగమును చేయవలెను. స్వయముగ సిద్ధమైన చవుటినేలయందుగాని, భూఛిద్రమందుగాని హోమము చేయవలెనని' సూత్రకారుడు చెప్పిన ఆభిచారికహోమము నిచట శ్రుతిపురుషార్థమునుగా విధించుచున్నది. శత్రువును హింసించువాడైన పురుషుడు దశహోత్ర హోమము చేయవలెను. పురుషుని శిరస్సునందు ఏడు ఛిద్రములు, అధోభాగమున రెండు ఛిద్రములును గలవు. ఆ తొమ్మిది ఛిద్రములందు సంచరించుటచే ప్రాణములు నవసంఖ్యాకము లైనవి. నాభి దశమము. ఇట్లుండగా, హోత్ర మంత్రగత దశ సంఖ్యచే సర్వప్రాణ యుక్తుడైన శత్రువు నుద్దేశించియే అభిచార హోమము చేయబడిన దగును. మఱియు ప్రాణము లనెడి స్వమ్మే పురుషునకు ముఖ్యమైనది. కనుక తత్సర్వము నుద్దేశించియే అభిచార హోమము చేయబడిన దగును. అభిచారము=హింసార్థమైన హోమము (లేక-హోమకర్మము).

14. మంత్రము :స్వకృత ఇరిణే జుహోతి ప్రదరే వా । ఏతద్వా అస్యై నిర్ఋతి గృహీతమ్ । నిర్ఋతి గృహీత ఏవైనం నిర్ఋత్యా గ్రాహయతి, ఇతి ।

అర్థము : స్వకృతే=స్వయంసిద్ధమైన, ఇరిణే=చవుటినేలయందు, వా=లేదా, ప్రదరే=భూఛిద్రమునందు, జుహోతి=దశహోత్ర హోమము చేయవలెను. ఏతత్ వై=ఈ చవుటినేల, భూఛిద్రము అను నుభయమే, అస్యై=ఈ నిర్ఋతికి, నిర్ఋతి గృహీతమ్=నిర్ఋతి అను రాక్షస దేవతచే గ్రహించబడిన స్థానము.

నిర్ఋతి గృహీతే ఏవ = నిర్ఋతిచే గ్రహింపఁబడిన స్థానమునందే, ఏనమ్ = ఈ వైరిని, గ్రాహయతి = గ్రహింపఁజేసినవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి హోమదేశమును విధించుచున్నది. ఈ అభిచారహోమకర్త స్వయంసిద్ధమైన చవుటినేలయందుఁ గాని, భూఛిద్రమునందుఁ గాని అభిచారహోమము చేయవలెను. ఈ ప్రదేశద్వయమే ఈ నిర్ఋతి రాక్షస రూప దేవతకు ఆ నిర్ఋతి రాక్షస రూప దేవతచే గ్రహింపఁబడిన స్థానము. ఈ స్థానమునందు అభిచార హోమము చేయుటచే హోమకర్తతనవైరిని నిర్ఋతి గృహీతమైన స్థానమునందే నిర్ఋతిచే గ్రహింపఁజేసినవాఁడగును.

15. మంత్రము : **యద్వాచః క్రూరమ్ । తేన వషట్ కరోతి । వాచ ఏవైనం క్రూరేణ ప్రవృశ్చతి । తాజగార్తి మార్ఛతి, ఇతి।**

దశహోతా సృష్ట్యై ఋచ్ఛేద్వ్యృచ్ఛే రుద్ధ ఏవ తనుతే నిర్ఋతిగృహీతం పఞ్చ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే ప్రథమోఽనువాకః ॥ ౧ ॥

అర్థము : వాచః క్రూరం యత్ = వాక్కుయొక్క క్రూరమైన పదమేది కలదో, తేన = ఆ పదముచే, వషట్ కరోతి = వషట్కార్యమును చేయవలెను. వాచః క్రూరేణైవ = వాక్కుయొక్క క్రూరపదముచేతనే, ఏనమ్ = ఈ శత్రువును, ప్రవృశ్చతి = ప్రకర్షతి ఛేదించుచున్నాఁడు. సః = ఆ శత్రువు, తాజక్ = అప్పుడే, ఆర్ఛతి = మరణమును పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి అభిచార ప్రయోగమును విధించుచున్నది. 'ఖట్, ఘట్, జహి, ఛిన్ధి, భిన్ధి, ఇన్ధి, కట్,' అను వాక్కుయొక్క క్రూరములు ఆరణ్యకాండమునందు సమామ్నాతము లైనవి. ఆ 'ఖట్' ఇత్యాదులలో నొక పదమును దశహోతృ మంత్రముయొక్క అంతమున 'వషట్' అను పదమునకు ప్రత్యామ్నాయముగ ప్రయోగించి యజమానుఁడు ఆ దశహోతృ మంత్రము నుచ్చరించుచు హోమము చేయవలెను. యజమానుఁడు వాక్కుయొక్క క్రూర పదముచేతనే తన శత్రువును ఛేదించువాఁడగును. అప్పుడే శత్రువు మరణించును.

ప్రథమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే

ద్వితీయోఽనువాకః

1. మంత్రము : ప్రజాపతి రకామయత దర్శపూర్ణమాసౌ సృజేయేతి । స ఏతం చతుర్హోతార మపశ్యత్ । తం మనసా కను ద్రుత్యాహవనీయే కజుహోత్ । తతో వై స దర్శపూర్ణమాసా వసృజత । తావస్మాత్సృష్ట వపాక్రామతామ్ । తౌ గ్రహేణాగృహ్ణాత్ । తద్గ్రహస్య గ్రహత్వమ్ । దర్శపూర్ణమాసావాలభమానః । చతుర్హోతారం మనసా కను ద్రుత్యా కహవనీయే జుహుయాత్ । దర్శపూర్ణమాసావేవ సృష్ట్వా కరభ్య ప్రతనుతే (౧) । గ్రహో భవతి । దర్శపూర్ణమాసయోః సృష్టయోర్ధృత్యై, ఇతి ।

అవతారిక: దశహోత్ర మంత్రమునకు క్రత్వర్థ పురుషార్థ ప్రయోగ ద్వయము ప్రథమానువాకమునందు చూపఁబడినది. ఈ ద్వితీయానువాకమునందు చతుర్హోమా ది మంత్రములకు క్రత్వర్థ ప్రయోగము ప్రదర్శింపఁబడుచున్నది. అందు ప్రథమమున చతుర్హోత్ర ప్రయోగము ఇచట విధించఁబడుచున్నది.

అర్థము : దర్శపూర్ణమాసౌ =దర్శపూర్ణమాసములను, సృజేయ ఇతి =సృజింతునని, ప్రజాపతిః =ప్రజాపతి, అకామయత =కోరుకొనెను. సః =ఆ ప్రజాపతి, ఏతం చతుర్హోతారమ్ =ఈ చతుర్హోత్ర మంత్రమును, అపశ్యత్ =తత్సాధనముగ చూచెను. (తెలిసికొనెను). తమ్ =ఆ చతుర్హోత్ర మంత్రమును, మనసా =మనస్సుచే, అనుద్రుత్య =ఉచ్చరించి, ఆహవనీయే =ఆహవనీయాగ్నియందు, అజుహోత్ =హోమము చేసెను. తతః వై =దానివలననే, సః =ఆ ప్రజాపతి, దర్శపూర్ణమాసౌ =దర్శపూర్ణమాసములను, అసృజత =సృజించెను. సృష్టౌ = సృజింపఁబడిన, తౌ =ఆ దర్శపూర్ణమాసములు, అస్మాత్ =ఈ ప్రజాపతినుండి, అపక్రామతామ్ = తొలఁగిపోయినవి. తౌ =ఆ దర్శపూర్ణమాసములను, గ్రహేణ =చతుర్హోత్ర మంత్రమందలి గ్రహభాగముచే, అగృహ్ణాత్ =గ్రహించెను. తత్ =ఆ గ్రహించుటవలన, గ్రహస్య =మంత్రమునందలి గ్రహభాగమునకు, గ్రహత్వమ్ = 'గృహ్ణాతీతి గ్రహః' అను వ్యుత్పత్తిచే గ్రహ నామము, నిష్పన్నమ్ =ఏర్పడినది.

దర్శపూర్ణమాసౌ =దర్శపూర్ణ యాగములను, ఆలభమానః =ఉపక్రమించుచున్నవాఁడై, (యజమానః = యజమానుఁడు,) చతుర్హోతారమ్ =చతుర్హోత్ర మంత్రమును, మనసా =మనస్సుచే, అనుద్రుత్య =ఉచ్చరించి, ఆహవనీయే =ఆహవనీయాగ్నియందు, జుహుయాత్ =హోమము చేయవలెను. (తదా =అప్పుడు, సః =ఆ యజమానుఁడు,)దర్శపూర్ణమాసావేవ =దర్శపూర్ణమాస యాగములనే, సృష్ట్వా =సృజించి, ఆరభ్య = తదనుష్ఠానము నారంభించి, ప్రతనుతే =ప్రకర్షముగ విస్తరింపఁజేసినవాఁడగుచున్నాఁడు. గ్రహః భవతి = చతుర్హోత్ర మంత్రమునందలి గ్రహభాగము అనుష్ఠేయము కావలెను. ఏతత్ =ఈ గ్రహవంత్రానుష్ఠానము, సృష్టయోః దర్శపూర్ణమాసయోః =సృజింపఁబడిన దర్శపూర్ణమాసములయొక్క, ధృత్యై =ధారణముకొఱకు, భవతి =అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి చతుర్హోత్ర మంత్ర ప్రయోగమును విధించినది. ఆరణ్యకాండమునందు చతుర్హోత్ర మంత్రము ఈ విధముగ సమామ్నాత మైనది.- ''పృథివీ హోతా। ద్యౌరధ్వర్యుఃl రుద్రోऽగ్నిత్। బృహస్పతి రుపవక్తా'' ఇది హోతృ భాగము. ఇచట పృథివ్యాదులు ప్రసిద్ధములు. ఉపవక్తృ శబ్దముచే సమీపమున ఆ కర్మను గుర్తించుచున్న బ్రహ్మయనెడి ఋత్విజుడు వివక్షితుడు. ఆ మంత్రమునందు గ్రహభాగ మీ విధముగ ఆమ్నాత మైనది.- ''వాచస్పతే వాచో వీర్యేణऽ సంభృతమేనాऽऽయక్ష్యసే। యజమానాయ వార్యమ్। ఆ సువస్కరస్మై। వాచస్పతిఃl సోమం పిబతి. జజనదిన్ద్ర మిన్ద్రియాయ స్వాహా.''

'ఓ వాచస్పతీ! అత్యంతము సంపాదించబడిన మంత్రాత్మికయైన వాక్కుయొక్క సామర్థ్యముచే నీ వంతటను యజించబడగలవు. ఈ యజమానునికొఱకు వరణీయమైన స్వర్గము నంతటను చేయుము. ఈ వాచస్పతి మా యాగములందు సోమమును త్రాగుచున్నాడు. ఇంద్రదేవుని ఇంద్రియ వృద్ధికై ప్రేరణ చేయుగాక. దీని నుద్దేశించి హోమము చేయుమని స్వకీయ వాక్కు చెప్పిన' దని యీ మంత్రమున కర్థము. హోమ కాలమునందు యథోక్త గ్రహముతోను, స్వాహాకారముతోను కూడిన చతుర్హోత్ర మంత్రము ప్రయోక్తవ్యము.

2. మంత్రము : **సోऽకామయత చాతుర్మాస్యాని సృజేయేతి। స ఏతం పఞ్చహోతార మపశ్యత్। తం మనసాऽనుద్రుత్యాऽऽహవనీయేऽజుహోత్। తతో వై స చాతుర్మాస్యాన్యసృజత। తాన్యస్మాత్సృష్టాన్యపాక్రామన్। తాని గ్రహేణాగృహ్ణాత్। తద్గ్రహస్య గ్రహత్వమ్। చాతుర్మాస్యాన్యాలభమానః (౨)। పఞ్చహోతారం మనసాऽనుద్రుత్యాऽऽహవనీయే జుహుయాత్। చాతుర్మాస్యాన్యేవ సృష్ట్వాऽऽరభ్య ప్రతనుతే। గ్రహో భవతి। చాతుర్మాస్యానాగ్ం సృష్టానాం ధృత్యై, ఇతి।**

అర్థము : చాతుర్మాస్యాని=చాతుర్మాస్య యాగములను, సృజేయేతి=సృష్టింతునని, సః=ఆ ప్రజాపతి అకామయత=కోరుకొనెను. సః=ఆ ప్రజాపతి, ఏతమ్=ఈ, పఞ్చహోతారమ్=పంచహోత్ర మంత్రమును, అపశ్యత్=కనుగొనెను. తమ్=ఆ పంచహోత్ర మంత్రమును, మనసా=మనస్సుచే, అనుద్రుత్య=పఠించి, ఆహవనీయే=ఆహవనీయాగ్నియందు, అజుహోత్=హోమము చేసెను. తతఃవై=ఆ హోమమువలననే, సః=ఆ ప్రజాపతి, చాతుర్మాస్యాని=చాతుర్మాస్యములను, అసృజత=సృజించెను. సృష్టాని తాని = సృజించబడిన ఆ చాతుర్మాస్యములు, అస్మాత్=ఈ ప్రజాపతి నుండి, అపాక్రామన్=తొలగిపోయినవి, తాని = ఆ చాతుర్మాస్యములను, గ్రహేణ = పంచహోత్ర మంత్రమునందలి గ్రహభాగముచే, అగృహ్ణాత్=గ్రహించెను. తత్=ఆ గ్రహించుటవలన, గ్రహస్య=గ్రహ మంత్రభాగమునకు, గ్రహత్వమ్=గ్రహ నామము నిష్పన్నమ్=ఏర్పడినది.

చాతుర్మాస్యాని=చాతుర్మాస్య కర్మలను, ఆలభమానఃl=ఉపక్రమించుచున్న యజమానుడు, పఞ్చహోతారమ్=పంచహోత్ర మంత్రమును, మనసా=మనస్సుచే, అనుద్రుత్య=పఠించి,

ఆహవనీయే=ఆహవనీయాగ్నియందు, జుహుయాత్=హోమము చేయవలెను. (తేన=ఆ హోమముచేత, సః=ఆ యజమానుఁడు,) చాతుర్మాస్యానేవ=చాతుర్మాస్య కర్మలనే, సృష్ట్వా=సృజించి, ఆరభ్య=తదనుష్ఠానము నారంభించి, ప్రతనుతే=ప్రకర్షముగ విస్తరింపఁజేసినవాఁ డగుచున్నాఁడు. గ్రహాఃభవతి=పంచహోత్ర మంత్రమునందలి గ్రహ మంత్ర భాగము అనుష్ఠేయము కావలెను. ఏతత్=ఈ అనుష్ఠానము, సృష్టానాం చాతుర్మాస్యానామ్=సృజించఁబడిన చాతుర్మాస్య కర్మలయొక్క, ధృత్యై=ధారణముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి పంచహోత్ర మంత్ర ప్రయోగమును విధించుచున్నది. చాతుర్మాస్య కర్మలను సృజింతునని పూర్వోక్త ప్రజాపతి తలఁచెను. అతఁ డీ పంచహోత్ర మంత్రమును కనుఁగొనెను. ఆ పంచహోత్ర మంత్రమును మనస్సుచే ఉచ్చరించి ఆహవనీయమందు హోమము చేసెను. ఆ హోమమువలననే ఆ ప్రజాపతి చాతుర్మాస్యములను సృజించెను. ఆ సృష్టములైన చాతుర్మాస్యములు ఈ ప్రజాపతినుండి తొలఁగిపోఁగా, పంచహోత్ర మంత్రమునందలి గ్రహ మంత్ర భాగముచే ఆ చాతుర్మాస్యములను గ్రహించెను. ఆ గ్రహణమువలన గ్రహ మంత్ర భాగమునకు గ్రహ మనెడి నామమేర్పడినది. చాతుర్మాస్య కర్మల నుపక్రమించుచున్న యజమానుఁడు పంచహోత్ర మంత్రమును మనస్సుచే ఉచ్చరించి ఆహవనీయమునందు హోమము చేయవలెను. అప్పు డా యజమానుఁడు చాతుర్మాస్యములనే సృష్టించి తదనుష్ఠానము నారంభించి ప్రకర్షముగ విస్తరింపఁజేసినవాఁ డగును. గ్రహ మంత్ర భాగము అనుష్ఠింపఁబడవలెను. ఈ యనుష్ఠానము సృష్టములైన చాతుర్మాస్యముల ధృతి కగును.

పంచహోత్ర మంత్రము ఆరణ్యకాండమునందు ఈ విధముగ ఆమ్నాతమైనది. ''అగ్నిర్హోతా అశ్వినాऽధ్వర్యూ। త్వష్టాऽగ్నీత్. మిత్ర ఉపవక్తా.'' ఇచట అగ్న్యాదులు ప్రసిద్ధులే. 'అధ్వర్యూ' అను ద్వివచనాంతముచే అధ్వర్యు ప్రతిప్రస్థాతలు గ్రహింపఁబడుటవలన హోత్రపంచకము పూరిత మగుచున్నది. కనుకనే ఈ పంచహోత్రక మగుచున్నది. అందు గ్రహభాగ మీ విధముగ ఆమ్నాతమైనది.- ''సోమా సోమస్య పురోగాः। శుక్రः శుక్రస్య పురోగాः। త్రాతాస్త ఇన్ద్రసోమాः। వాతాపేర్హవనశ్రుతः స్వాహా.'' దేవతాత్మక సోమము లతాత్మక సోమమునకు యాగదేశమును గూర్చి వచ్చుచుండఁగా పురోగమించుచున్నది. దేవతాది ప్రకాశక మంత్రము గ్రహింపఁబడుటచే భాసించుచున్న సోమమునకు పురోభాగమునఁ బోవుచున్నది.

ప్రథమమున మంత్రమును పఠించి అనంతరము సోమములు గ్రహించఁబడుచున్నవి. ఆహ్వానమును వినునట్టి ఓ యింద్రా! నీకొఱకు ఈ సోమములు పక్వము లైనవి. నీవు వాయువువలె శీఘ్రముగఁ బోవువాఁడవు. ఈ యింద్రునికొఱకు హోమము చేయుమని స్వకీయ వాక్కు చెప్పినది.

3. మంత్రము : సో ऽకామయత పశుబన్ధగ్ం సృజేయేతి। స ఏతగ్ం షడ్ధోతార మపశ్యత్। తం మనసా ऽనుద్రుత్యా ऽऽహవనీయే ऽజుహోత్। తతో వై స పశుబన్ధ మసృజత। సో ऽస్మాత్సృష్టో ऽపాక్రామత్। తం గ్రహేణా

గృహ్ణాత్ (౩) । తద్గ్రహస్య గ్రహత్వమ్ । పశుబన్ధేన యక్ష్యమాణః । షడ్ధోతారం మనసా కనుద్రుత్యా కహవనీయే జుహుయాత్। పశుబన్ధమేవ సృష్ట్వా కరభ్య ప్రతనుతే । గ్రహో భవతి । పశుబన్ధస్య సృష్టస్య ధృత్యై, ఇతి ।

అర్థము : సః=పూర్వోక్త ప్రజాపతి. పశుబన్ధమ్=పశుబంధమనెడి కర్మను, షడ్ధోతారమ్=షడ్ధోత్ర నామక మంత్రమును. శేషము పూర్వమువలె గ్రహించఁదగినది.

తాత్పర్యము : ఇచట శ్రుతి షడ్ధోత్ర మంత్ర ప్రయోగమును విధించినది. పూర్వము చెప్పఁబడిన ఆ ప్రజాపతి పశుబంధ నామక కర్మను సృష్టింపఁదలఁచి షడ్ధోత్ర మంత్రమును తత్సాధనముగఁ దెలిసికొని, ఆ మంత్రమును మనస్సుచే ఉచ్చరించి ఆహవనీయాగ్నియందు హోమము చేసెను. ఆ హోమమువలననే అతఁడు పశుబంధ నామకమైన కర్మను సృష్టించెను కాని, ఆ పశుబంధ మితనినుండి తొలఁగిపోయెను. తొలఁగిపోయిన పశుబంధమును షడ్ధోత్ర మంత్రమందలి గ్రహ మంత్ర భాగముచే గ్రహించుటవలన ఆ మంత్ర భాగమునకు గ్రహ మనెడి నామ మేర్పడినది. పశుబంధము నుపక్రమించుచున్న యజమానుఁడు షడ్ధోత్ర మంత్రమును మనస్సుచే ఉచ్చరించి ఆహవనీయాగ్నియందు హోమము చేయవలెను. ఆ హోమముచే నతఁడు పశుబంధమునే సృష్టించి తదనుష్ఠానము నారంభించి ప్రకర్షముగ విస్తరింపఁజేసినవాఁ డగును. గ్రహ మంత్ర భాగము ననుష్ఠించవలెను. ఈ గ్రహ మంత్రానుష్ఠానము సృష్టమైన పశుబంధముయొక్క ధృతి కగును.

ఆరణ్యకాండమందు షడ్ధోత్ర మంత్ర మీ విధముగ ఆమ్నాతమైనది.- ''సూర్యంతే చక్షుః. వాతం ప్రాణః. ద్యాం పృష్ఠమ్. అన్తరిక్ష మాత్మా. అజైర్యజ్ఞమ్. పృథివీగ్ం శరీరైః.'' ఓ పశువా! సూర్యుఁడు నీకు చక్షువు. వాయువు నీకు ప్రాణము. ఊపరివర్తిత్వ సామ్యమువలన దివి నీకు పృష్ఠభాగము. మధ్యవర్తిత్వ సామ్యమువలన అంతరిక్షము నీయొక్క జీవాత్మ. లేదా, నీ చక్షురాదులు సూర్యాదులను పొందుఁగాక యనియు సమన్వయము చేయవచ్చును. నీ హృదయాద్యంగములచే యజ్ఞమును సంపాదించుము. శరీర గతములైన అస్థ్యాదులచే పృథివిని పొందుము. హోమ నిష్పాదకమైన పశువుయొక్క చక్షురాది షడంగము లీమంత్రమునందు చెప్పఁబడుటవలన ఈ మంత్రము షడ్ధోత్ర నామకమైనది.

ఈ షడ్ధోత్ర మంత్రమునందలి గ్రహ భాగ మీ విధముగ నామ్నాతమైనది.- ''వాచస్పతేఽచ్ఛిద్రయా వాచా। అచ్ఛిద్రయా జుహ్వా। దివిదేవవ్యధగ్ం హోత్రామైరయస్వ స్వాహా.'' ఓ వాచస్పతీ! స్వరాక్షరపూర్ణమైన మంత్రముచే ఘృత సంపూర్ణమైన స్రుక్కుతో దేవతలను వృద్ధి నొందించునట్టి హోమక్రియను ద్యులోకమందంతటను ప్రేరణ చేయుము. ఈ యర్థము నుద్దేశించి హోమము చేయుమని స్వకీయ వాక్కు చెప్పినదని యీ మంత్రార్థము.

4. మంత్రము : సోకకామయత సౌమ్యమధ్వరగ్ం సృజేయేతి । స ఏతగ్ం సప్తహోతార మపశ్యత్ । తం మనసా కనుద్రుత్యా కహవనీయే కజుహోత్ । తతో వై స సౌమ్యమధ్వర మసృజత (౪) । సోకస్మాత్సృష్టే క

పాక్రామత్ । తం గ్రహేణాగృహ్ణాత్ । తద్గ్రహస్య గ్రహత్వమ్ । దీక్షిష్యమాణః । సప్తహోతారం మనసాఽ

నుద్రుత్యాఽఽహవనీయే జుహుయాత్। సౌమ్యమేవాధ్వరగ్ం సృష్ట్వాఽఽరభ్య ప్రతనుతే। గ్రహో భవతి।

సౌమ్యస్యాధ్వరస్య సృష్టస్య ధృత్యై, ఇతి ।

అర్థము : సః=ఆ ప్రజాపతి, సౌమ్యమ్=సోమద్రవ్య నిష్పాద్యమును, అధ్వరమ్=హింస లేనిదియునగు అగ్నిష్టోమాదికమును, సృజేయ ఇతి=సృజింతునని, అకామయత=కోరుకొనెను. సః=అతఁడు, ఏతం సప్తహోతారమ్=ఈ సప్తహోత్ర మంత్రమును, అపశ్యత్=కనుఁగొనెను. తమ్, మనసా, అనుద్రుత్య, ఆహవనీయే, అజుహోత్. తతః వై, సః, సౌమ్యమ్, అధ్వరమ్, అసృజత. సృష్టః సః=సృజించఁబడిన ఆ సోమయాగము, అస్మాత్, అపాక్రామత్. తమ్, గ్రహేణ=సప్తహోత్ర మంత్ర గత గ్రహభాగముచే, అగృహ్ణత్. తత్ గ్రహస్య, గ్రహత్వమ్. దీక్షిష్యమాణః=సోమయాగ దీక్షను గ్రహించఁబోవు యజమానుఁడు, సప్తహోతారమ్, మనసా, అనుద్రుత్య, ఆహవనీయే, జుహుయాత్. సౌమ్యమ్ అధ్వరమేవ, సృష్ట్వా, ఆరభ్య, ప్రతనుతే. గ్రహః, భవతి. ఏతత్, సౌమ్యస్య అధ్వరస్య, ధృత్యై, భవతి. (ఇచట అర్థము వ్రాయని పదముల కర్థము పూర్వ మంత్ర వ్యాఖ్యానమునందు చూచుకొనవలసినది. ధ్వర మనఁగా - హింస. న విద్యతే ధ్వరః=హింసా, యస్య అగ్నిష్టోమాదేః, సః అధ్వరః=హింస లేని అగ్నిష్టోమాది యాగమని వ్యుత్పత్త్యర్థము. అగ్నిష్టోమాదికము స్వర్గకామునకుఁ గూడ హేతువగుటవలన హింస లేనిదని యర్థము. ఆ యగ్నిష్టోమాదికము సోమద్రవ్యముచే నిష్పన్నమగును కనుక, సౌమ్య మనఁబడును.

తాత్పర్యము : ఇచట శ్రుతి సప్తహోత్ర మంత్ర ప్రయోగమును విధించినది. సప్తహోత్ర మంత్రము ఆరణ్యకాండమునందు ఈ విధముగ ఆమ్నాత మైనది.- ''మహోహవి ర్హోతా । సత్యహవి రధ్వర్యుః । అచ్యుతపాజా అగ్నీత్ । అచ్యుతమనా ఉపవక్తా । అనాధృష్యశ్చాప్రతిధృష్యశ్చ యజ్ఞస్యాభిగరౌ । అయాస్య ఉద్గాతా ।'' మహోహవి, సత్యహవీత్యాదులును, అయాస్యాంతులునైన సప్తసంఖ్యాకులు మహర్షులు. మంత్రగతులైన హోత్రాదులు తన్మహర్షి స్వరూపులని యర్థము. అనాధృష్య ప్రతిధృష్యులనెడి మహర్షులు ఈ సోమయాగమునకు అంతటను (ఉద్గాతకు పురోభాగమునందు, పశ్చిమ భాగమునందు) ప్రస్తర ప్రతీహారములను గానము చేయునట్టి ప్రస్తోత్ర ప్రతిహర్తలు. (అభితః గృణీతః గాయతః ఇతి అభిగరౌ - ప్రస్తోత్ర ప్రతిహర్తలు.) హోత, అధ్వర్యుఁడు, ఆగ్నీధ్రుఁడు, బ్రహ్మ, ప్రస్తోత, ప్రతిహర్త, ఉద్గాత అను సప్తసంఖ్యాకులైన హోమనిష్పాదకులు ఈ మంత్రమునఁ జెప్పఁబడుటచే ఈ మంత్రము సప్తహోతయైనది.

ఈ మంత్రమునందలి గ్రహభాగ మీ విధముగ నారణ్యకాండమునం దామ్నాత మైనది.- ''వాచస్పతే హృద్విధే నామన్ । విధేమ తే నామ । విధేస్త్వమస్మాకం నామ । వాచస్పతిః సోమమపాత్ । మా దైవ్యస్తన్తుశ్ఛేది మా మనుష్యః నమో దివే । నమః పృథివ్యై స్వాహా ।'' 'ఓ వాచస్పతీ!, ఓ హృదయవిధాతా, (చిత్తప్రేరకుఁడని యర్థము.) 'ఓ సర్వజన సంబంధి ప్రాణయుక్తుఁడా! నీకొఱకు ప్రణతిని చేయుచున్నాము. నీవును ఈ యజమానుఁడు బాగుగ యజ్ఞము చేసెనని దేవతల మధ్యమున మా నామధేయమును ప్రసిద్ధము చేయుము. ఈ వాచస్పతి సోమమును త్రాగెను. మాగృహమునందు హవిస్స్వీకారమునకై వచ్చిన దేవసంబంధియగు సంతానము ఒకప్పుడును విచ్ఛిన్నము కాకుండుఁగాక.

ఆవిధముగనే మా మనుష్యఁడు (ఋత్విక్ప్రవాహము) కూడ విచ్చిన్నుఁడు కాకుండుఁగాక. ద్యావాపృథువులకు నమస్కారమగుఁగాక. ఈ యర్థము నుద్దేశించి హోమము చేయుమని మదీయ వాక్కు చెప్పినది.

గ్రహ స్వాహాకార సహితమైన యీ సప్తహోత్ర మంత్రముచే సోమయాగ దీక్షార్థియైన యజమానుఁడు హోమము చేయవలెను. దీక్షాస్వీకారముతో సోమయాగము ప్రారంభ మగును కనుక ఆ దీక్షారంభముకొఱకే యీ హోమము. దీక్షాద్యంగములందు అగ్నీషోమీయ పశు వంతర్భూత మగుటవలన దానికి పృథగుపక్రమము లేదు కాని, నిరూఢపశుబంధ వాయవ్యాదు లంతర్భావమును పొందకపోవుటవలన అందుకై పూర్వహోమము చెప్పఁబడినదని గ్రహించవలెను.

5. మంత్రము : దేవేభ్యో వై యజ్ఞో న ప్రాభవత్ । తమేతావచ్ఛఃసమభరన్ (ఋ) । యత్సంభారాః । తతో వై తేభ్యో యజ్ఞః ప్రాభవత్ । యత్సంభారా భవన్తి । యజ్ఞస్య ప్రభూత్యై, ఇతి ।

అర్థము : దేవేభ్యఃవై=దేవతలకొఱకే, యజ్ఞఃఅగ్నిష్టోమాదికమైన యజ్ఞము, న ప్రాభవత్=పర్యాప్తము కాలేదు. తే=ఆ దేవతలు, తమ్=ఆ యజ్ఞమును, యత్సంభారాఃఏతావచ్ఛఃసంభార యజుస్సులనెడి మంత్రము లెన్ని కలవో ఆ సర్వ మంత్రములచే, సమభరన్=సంపూర్తి యగువిధముగ పోషించిరి. తతఃవై=ఆ సంభార యజుస్సులచే పోషించుటవలననే, తేభ్యఃఆ దేవతలకొఱకు, యజ్ఞఃయజ్ఞము, ప్రాభవత్=పర్యాప్తమైనది. యత్సంభారాఃభవన్తి=సంభార యజుస్సు లేవి కలవో, తే=అవి, యజ్ఞస్యయజ్ఞముయొక్క, ప్రభూత్యై=పర్యాప్తికొఱకు, భవన్తి=అగుచున్నవి.

తాత్పర్యము : ఇంతవఱకు చతుర్హోత్రాది మంత్ర చతుష్టయమునకు క్రత్వర్థ ప్రయోగము చెప్పఁబడినది. ఇఁక నిచట శ్రుతి సంభార యజుర్మంత్రములకు క్రత్వర్థ ప్రయోగమును విధించుచున్నది. అగ్నిష్టోమాది యజ్ఞసాధనములందు వైకల్పము సంభవించుటవలన ఆ అగ్నిష్టోమాది రూప యజ్ఞము దేవతలకు పర్యాప్తము కాలేదు. అప్పు డా దేవతలు ఆ యజ్ఞమును సంభారయజుస్సులనెడి మంత్రము లెన్ని కలవో అన్నింటిచేతను పోషించఁగా అది వారికి పర్యాప్త మైనది. కనుక యజ్ఞముయొక్క పర్యాప్తికై సంభార మంత్రములను ప్రయోగించవలెను.

సంభారయజుస్సులు ఆరణ్య కాండమునందు ఈ విధముగ సమామ్నాతము లైనవి.- ''అగ్నిర్యజుర్భిఃసవితా స్తోమైఃఇన్ద్ర ఉక్థామదైఃమిత్రావరుణా వాశిష్ఠైఃఅఙ్గిరసోऽధిష్ణియైరగ్నిభిఃమరుతఃసదోహవిర్ధానాభ్యామ్ఆపఃప్రోక్షణీభిఃఓషధయో బర్హిషఃఅదితిర్వేద్యాసోమో దీక్షయాత్వష్టేధ్మేనవిష్ణుర్యజ్ఞేనవసవ ఆజ్యేనఆదిత్యా దక్షిణాభిఃవిశ్వే దేవా ఊర్జాపూషా స్వగాకారేణబృహస్పతిఃపురోధయాప్రజాపతి రుద్గీథేనఅన్తరిక్షం పవిత్రేణవాయుఃపాత్రైఃఅహగ్ం శ్రద్ధయా।''

ఇచట అగ్ని సవిత్రాదులు దేవతలు. యజుస్స్తోమాదులు యజ్ఞమునందు సంభరణీయములైన యంగములు. ఈ అగ్ని సవిత్రాది దేవతలు ఆ సంభరణీయములైన యజుస్స్తోమాదులతోఁ గూడ ఈ కర్మయందు వత్తురు గాక యని వాక్యార్థము. ఉక్థామద శబ్దము శస్త్రవాచి. యజ్ఞ శబ్దము హవిష్ప్రక్షేపవాచి. స్వగాకార

మనునది శంయువాక మంత్రము. పురోధ యనునది గ్రహణ కాలమందు పఠనీయమైన ఋక్కు. పవిత్ర శబ్దము దశాపవిత్రవాచి. అహం శ్రద్ధయా ఆగచ్ఛామి=యజమానుడనైన నేను శ్రద్ధతో గూడ వచ్చుచున్నాను. ఈ సంభార మంత్రములు ప్రయోక్తవ్యములు. ఆ ప్రయోగముచే యజ్ఞమునకు ప్రభూతమైన పర్యాప్తి కలుగును.

6. మంత్రము : **ఆతిథ్య మాసాద్య వ్యాచష్టే । యజ్ఞముఖమ్ । ఆతిథ్యమ్ । ముఖత ఏవ యజ్ఞగ్ం సంభృత్య ప్రతనుతే, ఇతి ।**

అర్థము : ఆతిథ్యమ్ ఆసాద్య=''అగ్నిరాతిథ్యమసి'' ఇత్యాది మంత్రములచే నిరుప్తమైన హవిస్సును వేదిమధ్యమందు ఉంచి, వ్యాచష్టే=''అగ్నిర్యజుర్భిః'' ఇత్యాదులైన పూర్వోక్త సంభార యజుస్సులను పఠించవలెను. ఆతిథ్యమ్=అనుష్ఠించబడబోవు నాతిథ్య హవిస్సు, యజ్ఞముఖమ్=సోమయజ్ఞ ముఖము. (అతః=ఈ కారణమువలన, అయమ్=ఈ యజమానుడు,) ముఖతః ఏవ=ముఖమునుండియే, యజ్ఞమ్=సంపూర్ణావయవ యజ్ఞమును, సంభృత్య=సంపాదించి, ప్రతనుతే=విస్తరింపజేసినవాడగుచున్నాడు.

తాత్పర్యము : సామాన్యముగ యజ్ఞసంబంధముచే విహితములైన సంభార యజుస్సులకు మఱల స్థానవిశేషము నీ శ్రుతి విధించుచున్నది. ఆతిథ్యేష్టియందు 'అగ్నిరాతిథ్యమసి' ఇత్యాది మంత్రములచే నిర్వాపము చేయబడిన హవిస్సును వేదిమధ్యమందు ఉంచి, పూర్వోక్తములైన 'అగ్నిర్యజుర్భిః' ఇత్యాది సంభార యజుస్సులను పఠించవలెను. అనుష్ఠింపబడబోవునట్టి ఆతిథ్యహవిస్సు సోమయజ్ఞమునకు ముఖము (ప్రారంభము) కనుక, యజమానుడు ముఖమునుండియే సంపూర్ణావయవ యజ్ఞమును సంపాదించి విస్తరింపజేసినవాడగును.

7. మంత్రము : **అయజ్ఞో వా ఏషః । యో కపత్నీకః । న ప్రజాః ప్రజాయేరన్ । పత్నీర్వ్యాచష్టే । యజ్ఞమేవాకః । ప్రజానాం ప్రజననాయ, ఇతి ।**

అర్థము : యః=ఏ యజ్ఞము, అపత్నీకః=దేవపత్నీ మంత్ర రహితమో, ఏషః=దేవపత్నీ మంత్ర రహితమైన యీ యజ్ఞము, అయజ్ఞః వై=యజ్ఞము కానిదియే, భవతి=అగుచున్నది. తాదృశానుష్ఠానే సతి=అటువంటి దేవపత్నీ మంత్ర రహిత యజ్ఞానుష్ఠానము కలుగగా, ప్రజాః=ప్రజలు (సంతానము), న ప్రజాయేరన్=జనించరు. తస్మాత్=ఆ కారణమువలన, పత్నీః=దేవపత్నీ మంత్రములను, వ్యాచష్టే=విస్పష్టముగ పఠించవలెను. యజ్ఞమేవ అకః=సంపూర్ణ యజ్ఞమునే చేసినవాడగును. (ఏతత్=ఈ దేవపత్నీ మంత్ర పఠనము,) ప్రజానామ్=సంతానముయొక్క, ప్రజననాయ=ప్రకృష్టోత్పత్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి దేవపత్నీ నామక మంత్రములను క్రత్వర్థములుగా విధించుచున్నది. దేవపత్నీ మంత్రముల పఠనము లేని యజ్ఞము ఫలపర్యవసాయి కాదు కనుక, అది యజ్ఞమే కాదు. ఆ కారణమువలన సంతానము

కలుగదు. కనుక దేవపత్నీ నామక మంత్రములను విస్పష్టముగ పఠించవలెను. ఆ పఠనమువలన యజమానుఁడు సంపూర్ణ యజ్ఞమునే చేసినవాఁ డగును. ఆ మంత్ర పఠనము ప్రజోత్పత్తికి కారణమగును.

ఆ దేవపత్నీ నామక మంత్రములు ఆరణ్యకాండమునందీ విధముగ సమామ్నాతము లైనవి.- ''సేనేన్ద్రస్య, ధేనా బృహస్పతేః। పథ్యా పూష్ణః। వాగ్వాయోః। దీక్షా సోమస్య। పృథివ్యగ్నేః। వసూనాం గాయత్రీ। రుద్రాణాం త్రిష్టుప్। ఆదిత్యానాం జగతీ। విష్ణో రనుష్టుప్। వరుణస్య విరాట్। యజ్ఞస్య పఙ్క్తిఃి। ప్రజాపతే రనుమతిః। మిత్రస్య శ్రద్ధా। సవితుః ప్రసూతిః। సూర్యస్య మరీచిః। చన్ద్రమసో రోహిణీ। ఋషీణా మరున్ధతీ। పర్జన్యస్య విద్యుత్। చతస్రో దిశః। చతస్రోఽవాన్తరదిశాఃి। అహశ్చ రాత్రిశ్చ। కృషిశ్చ వృష్టిశ్చ। త్విషిశ్చాపచితిశ్చ। ఆపశ్చౌషధయశ్చ। ఊర్క్చ సూనృతా చ దేవానాం పత్నయఃి।''

ఇంద్రాది దేవతలు పతులు. సేనాదులు పత్నులు. దిశలు, విదిశలు కూడ కొందఱు దేవతలకు పత్నులు. వీ రందఱు వచ్చి యజ్ఞమును వైకల్య రహితముగాఁ జేయుదురు గాక యని వాక్యార్థము. ఈ దేవపత్నీ మంత్ర పఠనముచే వైకల్య కృతమైన అయజ్ఞత్వమును పరిహరించి యజమానుఁడు సంపూర్ణ యజ్ఞమునే చేసినవాఁ డగును. ఇచట పత్నీ సంబంధమువలన ప్రజోత్పత్తి కలుగును.

8. మంత్రము : **ఉపసత్సు వ్యాచష్టే। ఏతద్వై పత్నీనా మాయతనమ్। స్వ ఏవైనా ఆయతనే ఽవకల్పయతి (౬), ఇతి।**

తనుత ఆలభమానో ఽగృహ్ణాదసృజతాభరజ్జాయేరన్ షట్ చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే ద్వితీయో ఽనువాకఃి ॥ ౨ ॥

అర్థము : ఉపసత్సు=ఉపసత్తులందు, వ్యాచష్టే=దేవపత్నీ మంత్రములను పఠించవలెను. ఏతత్ వై=ఈ ఉపసదుల సామీప్యమే, పత్నీనామ్=దేవపత్నీ మంత్రములకు, ఆయతనమ్=స్థానము. తథా సతి=అట్లు కాఁగా, అయమ్=ఈ యజమానుఁడు, ఏనాఃి=ఈ దేవపత్నులను, స్వే ఆయతనే ఏవ=స్వీయ స్థానమునందే, అవకల్పయతి=స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : దేవపత్నీ మంత్రములకు సామాన్యముగ యజ్ఞసంబంధమును విధించి శ్రుతి యిచట స్థానవిశేషమును విధించుచున్నది. ''యా తే అగ్నేఽయాశయా'' ఇత్యాది మంత్ర సాధ్యములైన ఆహుతులు ఉపసత్తులనఁబడును. ఆ ఉపసత్తులను స్త్రీత్వవివక్షచే స్త్రీలింగమైన ఉపసచ్ఛబ్దముచే నిర్దేశించుటవలన ఆ ఉపసత్తుల సామీప్యము దేవపత్నులకు ఉచితమైన స్థానము. కావున యజమానుఁడీ దేవపత్నులను స్వీయస్థానమునందే స్థాపించినవాఁ డగును.

ద్వితీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే
తృతీయోఽనువాకః

1. మంత్రము : ప్రజాపతి రకామయత ప్రజాయేయేతి । స తపోఽతప్యత । స త్రివృతగ్ం స్తోమ మసృజత । తం పఞ్చదశస్తోమో మధ్యత ఉదతృణత్ । తౌ పూర్వపక్ష శ్చాపరపక్ష శ్చాభవతామ్ । పూర్వపక్షం దేవా అన్వసృజ్యన్త । అపరపక్ష మన్వసురాః । తతో దేవా అభవన్ । పరాఽసురాః । యం కామయేత వసీయాన్థ్స్యాదితి (౧) । తం పూర్వపక్షే యాజయేత్ । వసీయానేవ భవతి । యం కామయేత పాపీయాన్థ్స్యాదితి । తమపరపక్షే యాజయేత్ । పాపీయానేవ భవతి । తస్మాత్పూర్వపక్షోఽపరపక్షాత్కృణ్యం తరః, ఇతి ।

అవతారిక: ద్వితీయానువాకమునందు చతుర్హోత్రాది మంత్రములకు క్రత్వర్థ ప్రయోగ మభిహిత మైనది. ఈ తృతీయానువాకమునందు ప్రథమమున కాలవిశేషము చెప్పcబడని కర్మలకు సామాన్యముగ శుక్లపక్షమును అన్వయ వ్యతిరేకములచే ఈ శ్రుతి విధించుచున్నది.

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, ప్రజాయేయ ఇతి =సృష్టింతునని, అకామయత=కోరుకొనెను. సః=అతcడు, తపః=తపస్సును, అతప్యత=అనుష్ఠించెను. సః=ఆ ప్రజాపతి, త్రివృతం స్తోమమ్=త్రివృత్స్తోమమును, అసృజత=సృష్టించెను. తమ్=ఆ త్రివృత్స్తోమమును, పఞ్చదశ స్తోమః=పంచదశ స్తోమము, మధ్యతః=మధ్యభాగమున, ఉదతృణత్=విచ్ఛిన్నము చేసెను. తౌ =ఆ ఛిన్న భాగములు, పూర్వపక్షః చ, అపరపక్షః చ=పూర్వోత్తర (శుక్ల కృష్ణ) పక్షములుగా, అభవతామ్=అయినవి. పూర్వపక్షమ్ అను=పూర్వ (శుక్ల) పక్షము ననుసరించి, దేవాః=దేవతలు, అసృజ్యన్త=సృజింపcబడిరి. అపరపక్షమ్ అను=అపర (కృష్ణ) పక్షము ననుసరించి, అసురాః=అసురులు, అసృజ్యన్త=సృజింపcబడిరి. తతః=ఆ కారణమువలన, దేవాః=దేవతలు, అభవన్=విజయు లైరి. అసురాః=అసురులు, పరా భవన్=పరా భూతు లైరి.

వసీయాన్ స్యాత్ ఇతి=ధనవంతుcడు కావలెనని, (అధ్వర్యుఃఅధ్వర్యుcడు,) యమ్=ఏ పురుషు నుద్దేశించి, కామయేత=కోరుకొనునో, తమ్=ఆ పురుషుని, పూర్వపక్షే=శుక్లపక్షమునందు, యాజయేత్=యజింపఁజేయవలెను. సః=ఆ పురుషుcడు, వసీయానేవ=ధనవంతుcడే, భవతి=అగుచున్నాcడు. పాపీయాన్ స్యాత్ ఇతి=దరిద్రుcడు కావలెనని, యమ్=ఏ పురుషు నుద్దేశించి, కామయేత=కోరుకొనునో, తమ్=ఆ పురుషుని, అపరపక్షే=కృష్ణపక్షమునందు, యాజయేత్=యజింపcజేయవలెను. సః=ఆ పురుషుcడు, పాపీయానేవ=దరిద్రుcడే, భవతి=అగుచున్నాcడు. తస్మాత్=ఆ కారణమువలన, అనుక్త కాలవిశేష

కర్మసు=కాలవిశేషము చెప్పఁబడని కర్మలందు, పూర్వపక్షః=శుక్లపక్షము, అపరపక్షాత్=కృష్ణపక్షముకంటె, కరుణ్యతరః=అతిశయముగ ప్రశస్త మైనది.

తాత్పర్యము : సృష్టి చేయవలెనని తలఁచిన ప్రజాపతి తత్సాధనమైన తపస్సు నాచరించెను. ఆ తపస్సామర్థ్యమువలన అతఁడు తొమ్మిది ఋక్కులతోఁ గూడియున్న త్రివృత్ స్తోమమును సృష్టించెను. సృష్టమైన ఆ త్రివృత్ స్తోమమును పంచదశ స్తోమము ఏదియో ఒక వైరముచేత మధ్యభాగమున విచ్ఛిన్నము చేసెను. త్రివృత్ స్తోమముయొక్క ఆ పూర్వోత్తర భాగములు శుక్ల కృష్ణపక్ష రూపమున పరిణమించినవి. అందు శుక్ల పక్షము ననుసరించి దేవతలు సృజింపఁబడుటవలన విజయులైరి. కృష్ణపక్షము ననుసరించి సృజింపఁబడుటవలన అసురులు పరాభూతు లైరి. అధ్వర్యుఁడు ఏ పురుషుఁడు ధనవంతుఁడు కావలెనని కోరుకొనునో, ఆ పురుషునిచే శుక్లపక్షమునందు యాగమును చేయించవలెను. అప్పు డా పురుషుఁడు ధనవంతుఁ డగును. ఏ పురుషుఁడు దరిద్రుఁడు కావలెనని కోరుకొనునో, ఆ పురుషుఁనిచే కృష్ణపక్షమునందు యాగమును చేయించవలెను. ఆ పురుషుఁడు దరిద్రుఁ డగును. కనుక కాలవిశేషము చెప్పఁబడని కర్మలయందు శుక్లపక్షము కృష్ణపక్షముకంటె నతిశయముగ ప్రశస్త మైనది.

2. మంత్రము : ప్రజాపతిర్వై దశహోతా । చతుర్హోతా పఞ్చహోతా । షడ్హోతా సప్తహోతా । ఋతవః సంవత్సరః (౨) ।

ప్రజాః పశవ ఇమే లోకాః । య ఏవం ప్రజాపతిం బహోర్భూయాగ్ంసం వేద । బహోరేవ భూయాన్భవతి,

ఇతి ।

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, దశహోతా వై=దశహోత్ర స్వరూపుఁడే. చతుర్హోతా=చతుర్హోత్ర స్వరూపుఁడు. పఞ్చహోతా=పంచహోత్ర స్వరూపుఁడు. షడ్హోతా=షడ్హోత్ర స్వరూపుఁడు. సప్తహోతా=సప్తహోత్ర స్వరూపుఁడు. ఋతవః=ఋతు స్వరూపుఁడు. సంవత్సరః=సంవత్సర స్వరూపుఁడు. ప్రజాః=ప్రజా స్వరూపుఁడు. పశవః=పశు స్వరూపుఁడు. ఇమే లోకాః=ఈ లోకముల స్వరూపుఁడు. యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, ప్రజాపతిమ్=ప్రజాపతిని, బహోః భూయాంసమ్=అతిశయ భూయిష్ఠునిగా, వేద=తెలిసికొనుచున్నాఁడో, సః=ఆ పురుషుఁడు, బహోః భూయానేవ=అతిశయముగ భూయిష్ఠుఁడే, భవతి= అగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇఁక ప్రసంగవశమున శ్రుతి సృష్టయైన ప్రజాపతిని సర్వాత్మకునిగా స్తుతించుచు తదనుధానమును పురుషార్థమునుగా విధించుచున్నది. ప్రజాపతి దశహోత్ర ప్రభృతి లోకపర్యంత సర్వవస్తు స్వరూపుఁడు కనుక బహ్వోధిక్యముకంటె నింకను అతిశయముగ భూయిష్ఠుఁడు. ప్రజాపతిని ఇటువంటివానినిగాఁ దెలిసికొనినవాఁడు అతిశయముగ భూయిష్ఠుఁడే యగును.

3. మంత్రము : ప్రజాపతి ర్దేవాసురా నసృజత । స ఇన్ద్రమపి నాసృజత । తం దేవా అబ్రువన్ । ఇన్ద్రం నో జనయేతి ।

సో కబ్రవీత్ । యథా కహం యుష్మాగ్ంస్తపసా కసృక్షి । ఏవమిన్ద్రం జనయధ్వమితి (౩) । తే తపో కతప్యన్త ।

త ఆత్మన్నింద్ర మపశ్యన్। తమబ్రువన్। జాయస్వేతి । సోకబ్రవీత్ । కిం భాగధేయ మభిజనిష్య ఇతి। ఋతూన్త్సంవత్సరమ్ । ప్రజాః పశూన్ । ఇమాంల్లోకానిత్యబ్రువన్। తం వై మా కకహుత్యా ప్రజనయతేత్యబ్రవీత్ (౪) । తం చతుర్హోత్రా ప్రాజనయన్, ఇతి ।

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, దేవాసురాన్=దేవతలను, అసురులను, అసృజత=సృజించెను. సః=ఆ ప్రజాపతి, ఇన్ద్రమపి=ఇంద్రునిc గూడ, న అసృజత=సృజించలేదు. (అపి శబ్దమువలన అసుర స్వామిని కూడ సృజించ లేదని స్పష్ట మగుచున్నది.) 'నః=మాకు, ఇన్ద్రమ్=ఇంద్రుని, జనయ ఇతి=పుట్టించు'మని, దేవాః=దేవతలు, తమ్=ఆ ప్రజాపతిని గూర్చి అబ్రువన్=పలికిరి. 'యథా=ఏ విధముగ, అహమ్=నేను, యుష్మాన్=మిమ్ము, తపసా=తపస్సుచే, అసృక్షి=సృజించితినో, ఏవమ్=ఈ విధముగ, ఇన్ద్రమ్=ఇంద్రుని, జనయధ్వమ్ ఇతి=పుట్టించుc'డని, సః=ఆ ప్రజాపతి, అబ్రవీత్=పలికెను.

తే=ఆ దేవతలు, తపః అతప్యన్త=తపస్సు నాచరించిరి. తే=వారు, ఆత్మన్=స్వ హృదయమందు, ఇన్ద్రమ్=ఇంద్రుని, అపశ్యన్=చూచిరి. 'జాయస్వ ఇతి=పుట్టు'మని, తమ్=ఆ యింద్రునిc గూర్చి, అబ్రువన్=పలికిరి. 'కిం భాగధేయమ్ అభిజనిష్యే ఇతి=ఏ భాగధేయము నభిలక్షించి పుట్టcగలను (పుట్టుదును?)'? సః=ఆ యింద్రుcడు, అబ్రవీత్=పలికెను. 'ఋతూన్=ఋతువులను, సంవత్సరమ్=సంవత్సరమును, ప్రజాః=ప్రజలను, పశూన్=పశువులను, ఇమాన్ లోకాన్=ఈ లోకములను, ఇతి=స్వభోగ్యవస్తువులనుగా నభిలక్షించి' యని, అబ్రువన్=దేవతలు పలికిరి. 'తం మా=అటువంటి నన్ను, ఆహుత్యా వై=మంత్రాహుతిచేతనే, ప్రజనయత=ప్రకర్షముగ పుట్టించుcడు' ఇతి=అని, అబ్రవీత్=ఇంద్రుcడు, పలికెను. తమ్=ఆ యింద్రుని, చతుర్హోత్రా=చతుర్హోత్ర మంత్రాహుతిచే ప్రాజనయన్=ప్రకర్షముగ పుట్టించిరి.

తాత్పర్యము : ఇcక శ్రుతి యిచట చతుర్హోత్ర మంత్రమునకు పురుషార్థ ప్రయోగమును విధించుటకై ప్రస్తుతించుచున్నది. ప్రజాపతి దేవతలను, అసురులను గూడ సృష్టించి, దేవస్వామియైన యింద్రుని సృజించలేదు. మంత్రమునందు 'ఇన్ద్రమపి' అని యుండుటచే అసుర స్వామిని గూడ సృజించలేదని అపి శబ్దమువలన తెలియుచున్నది. అప్పుడు ఇంద్ర సృష్టికై దేవతలచే ప్రార్థించcబడినవాcడై ప్రజాపతి సృష్టి సాధనమైన తపస్సును దేవతల కుపదేశించెను. అనంతరము దేవతలు తపస్సు చేసి తమ హృదయమందే ఉన్నటువంటి యింద్రునిc జూచి పుట్టుమని యింద్రుని ప్రార్థించిరి. ఇంద్రుcడు భాగధేయమును కోరుచున్నవాcడై ఋత్వాది లోకపర్యంతమైన జగత్తును తనకు భోగ్యమునుగా దేవతలవలన పొంది సోత్పాదన హేతువైన ఆహుతిని వారి కుపదేశించెను. ఆ దేవతలును చతుర్హోత్ర మంత్రాహుతిచే నా యింద్రుని పుట్టించిరి.

4. మంత్రము : **యః కామయేత వీరో మ ఆజాయేతేతి । స చతుర్హోతారం జుహుయాత్। ప్రజాపతిర్వై చతుర్హోతా। ప్రజాపతిరేవ భూత్వా ప్రజాయతే । జజనదిన్ద్ర మిన్ద్రియాయ స్వాహేతి గ్రహేణ జుహోతి। ఆకస్య వీరో జాయతే । వీరగ్ం హి దేవా ఏతయా కకహుత్యా ప్రాజనయన్, ఇతి ।**

అర్థము : యః=ఏ పురుషుఁడు, మే=నాకు (తనకు), వీరః=లౌకికవైదిక కర్మలందు శూరుఁడైన పుత్రుఁడు, ఆజాయేత ఇతి=అంతటను పుట్టుఁగాక యని, కామయేత=కోరుకొనునో, సః=ఆ పురుషుఁడు, చతుర్హోతారమ్=''పృథివీ హోతా....బృహస్పతి రుపవక్తా'' అను చతుర్హోత్ర మంత్ర హవిస్సును, జుహుయాత్=హోమము చేయవలెను. ప్రజాపతిః వై=ప్రజాపతియే చతుర్హోతా=చతుర్హోత్ర మంత్రము. (తదా=అప్పుడు, సః=ఆ వీరుఁడు,) ప్రజాపతిరేవ భూత్వా=ప్రజాపతియే అయి, ప్రజాయతే=ప్రకర్షముగ పుట్టుచున్నాఁడు. ''జజనదిన్ద్రమిన్ద్రియాయ స్వాహా'' ఇతి గ్రహణ='జజనదిన్ద్ర' మిత్యాది గ్రహ మంత్రభాగముచే, జుహోతి=హోమము చేయవలెను. అస్య=ఈ హోమకర్తకు, వీరః=వీరుఁడైన కుమారుఁడు, ఆ జాయతే=అంతటను పుట్టుచున్నాఁడు. దేవాః=దేవతలు, ఏతయా ఆహుత్యా=ఈ చతుర్హోత్ర మంత్రాహుతిచే, వీరమ్=వీరుఁడైన పుత్రుని, ప్రాజనయన్ హి=ప్రకర్షముగ పుట్టించిరి కదా! (పుట్టింతురని భావము.)

తాత్పర్యము : ఇచట శ్రుతి చతుర్హోత్ర మంత్రముచే జేయఁదగిన హవిర్హోమమును విధించుచున్నది. చతుర్హోత్రాది మంత్రములందు గ్రహ మంత్ర భాగములు కూడ కలవు. తనకు వీర కుమారుఁడు పుట్టవలెనని కోరుకొను యజమానుఁడు చతుర్హోత్ర మంత్రభాగముచేత ఒక యాహుతిని, గ్రహ మంత్ర భాగముచే ఇంకొక ఆహుతిని హోమము చేయవలెనని యొక పక్షము. రెండు మంత్ర భాగములచేతను ఒక యాహుతినే హోమము చేయవలెనని మఱియొక పక్షము. ప్రథమాహుతి హోమముచే వీరుఁడు ప్రజాపతియే అయి పుట్టును. ద్వితీయాహుతిచే దేవతలు వీరుని పుట్టింతురు.

5. మంత్రము : **ఆదిత్యా శ్చాఙ్గిరసశ్చ సువర్గే లోకే కస్పర్ధన్త । వయం పూర్వే సువర్గం లోకమభియామ వయం పూర్వ ఇతి (ఽ) । త ఆదిత్యా ఏతం పఞ్చహోతార మపశ్యన్ । తం పురా ప్రాతరనువాకా దాగ్నీధ్రే కజుహవుఃl । తతో వై తే పూర్వే సువర్గం లోకమాయన్।యః సువర్గకామః స్యాత్ ।స పఞ్చహోతారం పురా ప్రాతరనువాకా దాగ్నీధ్రే జుహుయాత్ । సంవత్సరో వై పఞ్చహోతా । సంవత్సరః సువర్గో లోకః । సంవత్సర ఏవర్తుషు ప్రతిష్ఠాయ సువర్గం లోకమేతి, ఇతి ।**

అర్థము : ఆదిత్యాఃచ=ఆదిత్యులును, అఙ్గిరసఃచ=అంగిరసులును, సువర్గే లోకే=స్వర్గలోక విషయమున, 'వయం పూర్వే సువర్గం లోకమ్ అభియామ=ప్రథమమున మేము స్వర్గలోకమును పొందుదుము, పూర్వే వయమ్ = ప్రథమమున మేము పొందుదుము, ఇతి=అని, అస్పర్ధన్త=మాత్సర్యమును వహించిరి. తే ఆదిత్యాఃl=ఆ యాదిత్యులు, ఏతం పఞ్చహోతారమ్=ఈ పూర్వోక్తమైన 'అగ్నిర్హోతా । అశ్వినాऽధ్వర్యూ' అను పంచహోత్ర మంత్రమును, అపశ్యన్=కనుఁగొనిరి. తమ్=ఆ పంచహోత్ర మంత్ర సాధ్య హవిస్సును, ప్రాతరనువాకాత్ పురా=ప్రాతరనువాక శస్త్ర పాఠముకంటె పూర్వము, ఆగ్నీధ్రే అజుహవుఃl=ఆగ్నీధ్రమందు

హోమము చేసిరి. తతఃవై=ఆ హవిర్హోమమువలననే, తే=ఆ యాదిత్యులు, పూర్వే=ప్రథమమున, సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, ఆయన్=పొందిరి.

యఃఏ పురుషుఁడు, స్వర్గకామఃస్వర్గమును కోరువాఁడు, స్యాత్=అగునో, సఃఅతఁడు, పఞ్చహోతారమ్=పంచహోత్ర మంత్ర సాధ్య హవిస్సును, ఆగ్నీధ్రే=ఆగ్నీధ్ర స్థానమునందు, జుహుయాత్=హోమము చేయవలెను. సంవత్సరఃవై=సర్వాత్మక ప్రజాపతి రూపమైన సంవత్సరమే, పఞ్చహోతా=పంచహోత్ర మంత్రస్వరూపము. సంవత్సరఃసర్వాత్మక ప్రజాపతి రూపమైన సంవత్సరము, సువర్గఃలోకఃస్వర్గలోకస్వరూపము. సఃఆ హోమకర్త, సంవత్సరే ఏవ ఋతుషుసంవత్సరావయవములే అయిన ఋతువులందు, ప్రతిష్ఠాయప్రతిష్ఠను పొంది, సువర్గం లోకమ్స్వర్గలోకమును, ఏతిపొందుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి క్రతుమధ్యమందే గోదోహనమునే పశుకామునకు వలెపురుషార్థమందు పంచహోత్ర మంత్రమునే గ్రహ హోమమును విధించుచున్నది. ప్రథమమున స్వర్గమును పొందుటయందు మాత్సర్య గ్రస్తులైన ఆదిత్యులు యాగమధ్యమున ప్రాతరనువాకశస్త్ర పాఠమునకు పూర్వము పంచహోత్ర మంత్రముచే హోమము చేసి ప్రతిస్పర్ధులైన అంగిరసులకంటె పూర్వమే స్వర్గమును పొందిరి. కనుక ఇతరుఁడు కూడ ఆ విధముగ హోమము చేసినచో స్వర్గమును పొందును. (హోమము చేయవలెనని విధి.) సంవత్సరము సర్వాత్మక ప్రజాపతి రూపము కనుక పంచహోత్ర స్వరూప మగుచున్నది. ఆ విధముగ స్వర్గ స్వరూపము కూడ నగుచున్నది. అతఁడు సర్వ ఋతువులలోను ప్రతిష్ఠితుఁడై స్వర్గమును పొందునని యర్థము.

6. మంత్రము : తే కబ్రువన్నఙ్గిరస ఆదిత్యాన్ (౬) । క్వ స్థ । క్వ వ సద్భ్య హవ్యం వక్ష్యామ ఇతి । ఛన్దస్స్వ్త్యబ్రువన్। గాయత్రియాం త్రిష్టుభి జగత్యామితి । తస్మాచ్ఛన్దస్సు సద్భ్య ఆదిత్యేభ్యః । ఆఙ్గిరసీః ప్రజా హవ్యం వహన్తి । వహన్త్యస్మై ప్రజా బలిమ్ । ఐనమప్రతిఖ్యాతం గచ్ఛతి । య ఏవం వేద, ఇతి ।

అర్థము : తే అఙ్గిరసఃస్వర్గప్రాప్తి రహితులైన ఆ యంగిరసులు, ఆదిత్యాన్=ఆదిత్యులను గూర్చి, 'హే ఆదిత్యాఃఓ యాదిత్యులారా!, క్వ స్థ?=మీ రెచట నున్నారు?, క్వ సద్భ్యఃవఃఎచట ఉన్న మీకొఱకు, హవ్యం వక్ష్యామ?=హవిర్వహనమును చేయుదుము?' ఇతి=అని, అబ్రువన్=పలికిరి. గాయత్రియాం త్రిష్టుభి జగత్యామ్ ఇతి ఛన్దస్సు ఇతి=గాయత్రీ త్రిష్టుప్ జగతీ రూపములైన ఛందస్సులందు' అని, అబ్రువన్=ఆదిత్యులు పలికిరి. తస్మాత్=ఆ కారణమువలన, ఛన్దస్సు సద్భ్యఃఆదిత్యేభ్యఃఛందస్సులందు ఉంటున్న ఆదిత్యులకొఱకు, ఆఙ్గిరసీఃప్రజాఃఅంగిరోగోత్రజులైన ప్రజలు, హవ్యమ్=హవిస్సును, వహన్తి=వహించుచున్నారు (ఇచ్చుచున్నారు). యఃఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, అస్మై=ఈ తెలిసికొనినవానికొఱకు, ప్రజాఃసర్వ ప్రజలు, బలిం వహన్తి=పూజను వహించుచున్నారు (చేయుచున్నారు). అప్రతిఖ్యాతమ్ ఏనమ్=ఎవనిచేతను తెలియఁబడని యీ ఆదిత్య సమూహమును, అసౌ=ఈ తెలిసికొనిన యతఁడు, ఆగచ్ఛతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : 'ఓ యాదిత్యులారా! మీ రెచట నున్నారు? ఎచటనున్న మీకొఱకు మేము హవ్యమును వహించఁగలము (చేయఁగలము)'? అని స్వర్గప్రాప్తి రహితులైన అంగిరసులు ఆదిత్యుల నడిగిరి. 'గాయత్రీ త్రిష్టుప్ జగతీ చ్ఛందస్సులందు మేము గూఢముగ నున్నా'మని ఆదిత్యులు సమాధానము చెప్పిరి. ఆ కారణమువలన అంగిరో గోత్రోత్పన్నులైన ప్రజలు గాయత్ర్యాది చ్ఛందస్సుల నుచ్చరించి ఆ ఛందస్సులందు ఆదిత్యులను భావించు చున్నవారై ఆ యాదిత్యులకు హవ్యము నొసఁగుచున్నారు. ఈ విధముగ నాదిత్య వృత్తాంతమును తెలిసికొనినవానిని సర్వప్రజలు పూజించుచున్నారు. ఈ యాదిత్య వృత్తాంత వేత్త ఎవరును తెలిసికొనని ఆదిత్య సమూహమును పొందుచున్నాఁడు.

7. మంత్రము : **ద్వాదశ మాసాः పఞ్చర్తవः । త్రయ ఇమే లోకాः । అసావాదిత్య ఏకవిగ్ంశः । ఏతస్మిన్వా ఏష శ్రితः । ఏతస్మిన్నుప్రతిష్ఠితः । య ఏవ మేతగ్ం శ్రితం ప్రతిష్ఠితం వేద । ప్రత్యేవ తిష్ఠతి (౭), ఇతి । త్వాదితి సంవత్సరో జనయధ్వ మితీత్యబ్రవీత్పూర్వ ఇత్యాదిత్యానృతవः షట్ చ ।**

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే తృతీయోఽనువాకः ॥౩ ॥

అర్థము : మాసాः=మాసములు, ద్వాదశ=పండ్రెండు. ఋతవः=ఋతువులు, పఞ్చ=అయిదు. ఇమే లోకాः=ఈ భూరాది లోకములు, త్రయः=మూఁడు. అసౌ ఆదిత్యः=ఈ కనఁబడుచున్న ఆదిత్యుఁడు, ఏకవింశः=మాసాద్యపేక్షచే ఏకవింశుఁడు (ఇరువదియొక్కటవవాఁడు). ఏషः=ఏకవింశుఁడైన యీ యాదిత్యుఁడు, ఏతస్మిన్ వై=ఈ పంచహోత్ర మంత్రమునందే, శ్రితः=ఆశ్రితుఁడై, భవతి=ఉంటున్నాఁడు. ఏతస్మిన్=ఈ పంచహోత్ర మంత్రమునందు, ప్రతిష్ఠితः=ప్రతిష్ఠితుఁడై, భవతి=ఉంటున్నాఁడు. యः=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, శ్రితమ్=పంచహోత్ర మంత్రమునం దాశ్రితుఁడును, ప్రతిష్ఠితమ్=ప్రతిష్ఠితుఁడునైన, ఏతమ్=ఈ యాదిత్యుని, వేద=తెలిసికొనుచున్నాఁడో, సः=ఆ పురుషుఁడు, ప్రతితిష్ఠత్యేవ=ప్రతిష్ఠితుఁడే యగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ప్రకారాంతరముగ ఆదిత్య ప్రశంసా ముఖమున ధ్యానమును విధించుచున్నది. మాసములు, ఋతువులు, ఈ లోకములు కలసి యిరువది యైనవి. తన్మాసాద్యపేక్షచే ఈ కనఁబడుచున్న యాదిత్యుఁడు ఏకవింశుఁడు (ఇరువదియొక్కటవవాఁడు). ఏకవింశుఁడైన యీ యాదిత్యుఁడు పంచహోత్ర మంత్ర విషయానుష్ఠాన యుక్తుఁ డగుటవలన పంచహోత్ర మంత్రమునం దాశ్రితుఁడు. తన్మంత్రానుష్ఠాన జన్య ఫలభాక్కు కనుక, ఆ మంత్రమందు ప్రతిష్ఠితుఁడు . ఈ విధముగ పంచహోత్ర మంత్రమందు శ్రితుఁడు, ప్రతిష్ఠితుఁడునైన యీ యాదిత్యుని తెలిసికొను నతఁడు నిశ్చయముగ ప్రతిష్ఠితుఁ డగును.

తృతీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే చతుర్థోఽనువాకః

1. మంత్రము : ప్రజాపతి రకామయత ప్రజాయేయేతి।స ఏతం దశహోతార మపశ్యత్ ।తేన దశధా ఽఽత్మానం విధాయ।

దశహోత్రా ఽతప్యత।తస్య చిత్తిః స్రుగాసీత్ ।చిత్తమాజ్యమ్ ।తస్యై తావత్యేవ వాగాసీత్ ।ఏతావాన్యజ్ఞక్రతుః,

ఇతి ।

అవతారిక: తృతీయానువాకమునందు చతుర్హోత్ర పఞ్చహోత్ర మంత్ర గ్రహభాగములకు పురుషార్థ ప్రయోగము విహిత మైనది. ఈ చతుర్థానువాకమునందు జగత్సృష్టి కథనము మూలమున హోత్రమంత్ర ప్రశంస చేయఁబడుచున్నది.

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, ప్రజాయేయ ఇతి=సృష్టించుదునని, అకామయత=కోరుకొనెను. సః=ఆ ప్రజాపతి, ఏతం దశహోతారమ్=ఈ దశహోత్ర మంత్రమును, అపశ్యత్=చూచెను. తేన=ఆ దశహోత్ర మంత్రముచేత, ఆత్మానమ్=స్వ స్వరూపమును, దశధా=పదివిధములుగా, విధాయ=చేసి, దశహోత్రా=దశహోత్ర మంత్రముచే, అతపత=తపస్సు చేసెను. తస్య=ఆ ప్రజాపతియొక్క, చిత్తిః=నిర్వికల్పక జ్ఞానహేతువైన అంతఃకరణవృత్తి, స్రుక్=స్రుక్కుగా, ఆసీత్=ఆయెను. చిత్తమ్=సవికల్పక జ్ఞాన సాధనమైన అంతఃకరణము, ఆజ్యమ్=నేయిగా, ఆసీత్=అయినది. తస్య=ఆ ప్రజాపతియొక్క, ఏతావత్యేవ=ఆ సమయమున ఉచ్చరింపఁబడిన మంత్రరూపమే, వాక్=వాక్కుగా, ఆసీత్=ఆయెను. ఏతావానేవ=ఆ మంత్రమున ప్రతీయమానార్థమే, యజ్ఞక్రతుః=యజ్ఞక్రతువు.

తాత్పర్యము : ఇచట శ్రుతి దశహోత్ర మంత్రమును ప్రశంసించుచున్నది. ప్రజాపతి సృష్టకాముఁడై తత్సాధనమును వేదములందు విచారించి దశహోత్ర మంత్రమును జూచి, తన్మంత్రోక్త ప్రకారముగ స్వ స్వరూపమే చిత్తి చిత్త వాగాద్యవయవములచే దశప్రకార జాతమైన దశహోత్ర మంత్రముచే తపస్సును చేసెను. ఇచట తపశ్శబ్దము పర్యాలోచనవాచి. పర్యాలోచన రూప మానస యజ్ఞమును చేసెనని యర్థము. మానస యజ్ఞమునందు ప్రవృత్తుఁడైన అతనికి బాహ్య సాధనము లేకుండుటవలన, స్వకీయమైన నిర్వికల్పక జ్ఞానహేతువైన అంతఃకరణ వృత్తియే (చిత్తియే) స్రుక్కు అయినది. సవికల్పక జ్ఞానసాధనమైన అంతఃకరణము (చిత్తము) ఆజ్య మైనది. ఈ విధముగ మిగిలిన అవయవములు కూడ మిగిలిన యజ్ఞాంగములుగా అయినవి. ఆ ప్రజాపతికి ఆ సమయమున ఉచ్చరించఁబడిన దశహోత్ర మంత్రరూపము వాక్కు అయినది. ఆ మంత్రమునందు ప్రతీయమానార్థమే అతని యజ్ఞక్రతు వైనది. బాహ్యానుష్ఠానము మాత్రము కాదు. యజ్ఞశబ్దము హవిస్త్యాగవాచి. క్రతుశబ్దము హవిస్త్యాగ యుక్తమైన కృత్స్నప్రయోగమును చెప్పునట్టిది. ఈ విధముగ ప్రజాపత్యనుష్ఠాన వాచి యగుటవలన ఈ దశహోత్ర మంత్రము ప్రశస్త మైనది.

2. మంత్రము : స చతుర్హోతార మసృజత । సోకనన్దత్ (౧) । అస్రక్షి వా ఇమమితి । తస్య సోమో హవిరాసీత్ । స చతుర్హోత్రా కతపయత । సోకతామ్యత్ । స భూరితి వ్యాహరత్ । స భూమి మసృజత। అగ్నిహోత్రం దర్శపూర్ణమాసా యజూగ్ంషి। స ద్వితీయ మతపయత । సోకతామ్యత్।స భువ ఇతి వ్యాహరత్ (2) । సోకన్తరిక్ష మసృజత । చాతుర్మాస్యాని సామాని ।స తృతీయ మతపయత ।సోకతామ్యత్ । స సువరితి వ్యాహరత్।స దివ మసృజత ।అగ్నిష్టోమముక్థ్య మతిరాత్రమ్యచః ।ఏతా వై వ్యాహృతయ ఇమే లోకాః। ఇమాన్థలు వై లోకానను ప్రజాః పశవ శ్ఛన్దాగ్ంసి ప్రాజాయన్త । య ఏవమేతాః ప్రజాపతేః ప్రథమా వ్యాహృతీః ప్రజాతా వేద (౩) । ప్র প্রজয়া পশুভির্মিথুনৈ র্జায়তে, ఇతి ।

అర్థము : సః=ఆ ప్రజాపతి, చతుర్హోతారమ్=చతుర్హోత్ర మంత్రమును, అసృజత=సృజించెను. ఇమమ్=ఈ చతుర్హోత్ర మంత్రమును, అస్రక్షి వై ఇతి=సృజించినవాడనైతినని, అనన్దత్=సంతోషించెను. తస్య=ఆ ప్రజాపతికి, (సంకల్పమాత్రేణ=సంకల్పము చేతనే,) సోమః=సోమవల్లీ రసము, హవిః=హవిస్సుగా, ఆసీత్=ఆయెను. సః=ఆ ప్రజాపతి, చతుర్హోత్రా=చతుర్హోత్ర మంత్రముచే, అతప్యత=హోమానుష్ఠాన రూపమైన తపస్సు చేసెను. సః=ఆ ప్రజాపతి, అతామ్యత్=అలసటచే దీర్ఘశ్వాసమును విడిచెను. సః=ఆ ప్రజాపతి, భూః ఇతి=ఆ శ్వాసానుకరణ శబ్దమును 'భూ' అని వ్యాహరత్=ఉచ్చరించెను. సః=ఆ ప్రజాపతి, భూమిమ్=భూమిని, అసృజత=సృజించెను. (తతః=పిమ్మట,) అగ్నిహోత్రమ్ = అగ్నిహోత్రమును, దర్శపూర్ణమాసా=దర్శపూర్ణమాస యాగములను, యజూంషి=యజుస్సులను, అసృజత= సృజించెను.

సః=ఆ ప్రజాపతి, ద్వితీయమ్=రెండవ పర్యాయము, అతప్యత=చతుర్హోత్ర మంత్రముచే హోమానుష్ఠాన రూపమైన తపస్సు చేసెను. సః, అతామ్యత్. సః, భువః ఇతి=భువః అని, వ్యాహరత్. సః, అన్తరిక్షమ్= అన్తరిక్షమును, అసృజత. తతః, చాతుర్మాస్యాని=చాతుర్మాస్య యాగములను, సామాని=సామములను, అసృజత. సః, తృతీయమ్=మూడవ పర్యాయము, అతప్యత. సః, అతామ్యత్. సః, సువః ఇతి=సువః అని, వ్యాహరత్. సః, దివమ్=ద్యులోకమును, అసృజత. తతః, అగ్నిష్టోమమ్=అగ్నిష్టోమమును, ఉక్థ్యమ్=ఉక్థ్యమును, అతిరాత్రమ్=అతిరాత్రమును, ఋచః=ఋక్కులను, అసృజత. (అగ్నిష్టోమాదులు యాగ విశేషములు.)

ఇమాః వ్యాహృతయః వై=ఈ భూః, భువః, సువః అను వ్యాహృతులే, ఇమే లోకాః పరిణతాః=భూరంతరిక్ష ద్యు లోకములుగా పరిణమించినవి. ఇమాన్ లోకాన్ అను వై=ఈ లోకముల ననుసరించియే, ప్రజాః=ప్రజలు, పశవః=పశువులు, ఛన్దాంసి=ఛందస్సులు, ప్రాజాయన్త ఖలు=ప్రకర్షముగ పుట్టినవి కదా! యః=ఏ పురుషుడు, ఏవమ్=ఈ విధముగ, ప্রজাপতেঃ=ప్రజాపతినుండి, ప్రజాతాః=ప్రభవించిన,

ఏతాః=ఈ, ప్రథమాః వ్యాహృతీః=ప్రథమములైన 'భూః, భువః, సువః' అను వ్యాహృతులను, వేద=తెలిసికొనుచున్నాఁడో, సః=అతఁడు, మిథునైః=మిథున రూపమైన, ప్రజయా=సంతానముతోను, పశుభిః=పశువులతోను, ప్రజాయతే=ప్రకర్షముగ పుట్టుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి చతుర్హోత్ర మంత్రమును ప్రశంసించుచున్నది. ప్రజాపతి దశహోత్ర మంత్రానుష్ఠానముచేత సత్యసంకల్పుఁడగుచు, తన సంకల్పముచే చతుర్హోత్ర మంత్రమును సృజించెను. ఈ మంత్రమును సృష్టించినవాఁడ నైతినని యతఁడు సంతోషించెను. సంతోష యుక్తుఁడైన ఆ ప్రజాపతియొక్క సంకల్ప మాత్రముచే సోమవల్లీ రసము హవిస్సుగా నైనది. ఆ ప్రజాపతి ముఖ చతుర్హోత్ర మంత్రముచే సోమ నామకమైన హవిస్సునుంచి హోమానుష్ఠాన రూపమైన తపస్సు చేసెను. ఆ తపో ऽనుష్ఠాన రూప వ్యాపారముచే నతఁడు శ్రాంతుఁడై దీర్ఘశ్వాసమును చేసెను. తదనుకరణ రూపమైన భూ శబ్దము ప్రజాపతిచే వ్యాహృత మగుటవలన ప్రథమ లోక ప్రకాశక వ్యాహృతి రూప మంత్రమని చెప్పఁబడుచున్నది.

ఆ మంత్రముచే దెలియఁబడినదియు, తదర్థ రూపమునైన భూమిని సంకల్పించి సృజించెను. ఆ సంకల్పమువలననే అగ్నిహోత్రాదికమును సృజించెను. ఈ విధముగ ద్వితీయపర్యాయము చతుర్హోత్ర మంత్రముచే సోమరస హవిస్సును ప్రక్షేపించి హోమానుష్ఠాన రూప తపస్సు చేసెను. ఆ తపో ऽనుష్ఠాన వ్యాపారముచే శ్రాంతుఁడై దీర్ఘశ్వాసమును జేసెను. తదనుకరణ రూపమైన భువ శబ్దము ప్రజాపతిచే నుచ్చరించఁబడుటవలన ద్వితీయ లోక ప్రకాశక వ్యాహృతి రూప మంత్రమని చెప్పఁబడుచున్నది. ఆ మంత్రముచేఁ దెలియఁబడినదియు, తదర్థ రూపమునైన అంతరిక్షమును సంకల్పించి సృజించెను. ఆ సంకల్పమువలననే చాతుర్మాస్యాదులను సృజించెను.

ఈ విధముగనే ఆ ప్రజాపతి తృతీయ పర్యాయము చతుర్హోత్ర మంత్రముచే సోమరస హవిస్సును ప్రక్షేపించి హోమానుష్ఠాన రూప తపము చేసెను. అతఁ డా తపో ऽనుష్ఠాన వ్యాపారముచే శ్రాంతుఁడై దీర్ఘశ్వాసమును జేసెను. తదనుకరణ రూపమైన సువ శబ్దము ప్రజాపతిచే నుచ్చరించఁబడుటవలన తృతీయ లోక ప్రకాశక వ్యాహృతి రూప మంత్రమని చెప్పఁబడుచున్నది. ఈ మంత్రముచేఁ దెలియఁబడినదియు, తదర్థ రూపమునైన ద్యులోకమును సంకల్పించి సృజించెను. ఆ సంకల్పమువలన అగ్నిష్టోమాది యాగవిశేషములను, ఋక్కులను, ఈ లోకమును సృష్టించెను. ఈ లోకముల ననుసరించి ప్రజాదికము పుట్టినది. ఈ విధముగ ప్రజాపతినుండి ప్రభవించిన యీ వ్యాహృతులను తెలిసికొనిన పురుషుఁడు మిథున యుక్త సంతానముతోను, పశువులతోను పుట్టును.

3. మంత్రము : స పఞ్చహోతార మసృజత । స హవిర్ధానిన్దత । తస్మై సోమస్తనువం ప్రాయచ్ఛత్ । ఏతత్తే హవిరితి । స పఞ్చహోత్రా ऽతప్యత । సో ऽతామ్యత్ । స ప్రత్యఙ్బాధత । సో ऽసురా నసృజత । తదస్యాప్రియ మాసీత్ (౪) । తద్దుర్వర్ణగ్ం హిరణ్య మభవత్ । తద్దుర్వర్ణస్య హిరణ్యస్య జన్మ । స ద్వితీయ మతప్యత । సో ऽతామ్యత్ । స ప్రాజబాధత । స దేవానసృజత । తదస్య ప్రియమాసీత్ । తత్సువర్ణగ్ం హిరణ్య

మభవత్ । తత్సువర్ణస్య హిరణ్యస్య జన్మ । య ఏవగ్ం సువర్ణస్య హిరణ్యస్య జన్మ వేద (ఽ) । సువర్ణ ఆత్మనా భవతి । దుర్వర్ణోకస్య భ్రాతృవ్యః । తస్మాత్సువర్ణగ్ం హిరణ్యం భార్యమ్ । సువర్ణ ఏవ భవతి । ఐనం ప్రియం గచ్ఛతి నాప్రియమ్, ఇతి ।

అర్థము : సః=ఆ ప్రజాపతి, పఞ్చహోతారమ్=పంచహోత్ర మంత్రమును, అసృజత=సృజించెను. సః=ఆ ప్రజాపతి, హవిః=హవిస్సును, న అవిన్దత=పొందలేదు. తస్మై=ఆ ప్రజాపతికొఱకు, సోమః=సోమము, తనువమ్=తన శరీరమును, ప్రాయచ్ఛత్=ప్రకర్షముగ నొసఁగెను. 'ఏతత్=ఈ శరీరము, తే=నీకొఱకు' ఇతి=అని, ప్రాయచ్ఛత్. సః=ఆ ప్రజాపతి, పఞ్చహోత్రా=పంచహోత్ర మంత్రముచే, అతప్యత=హోమానుష్ఠాన రూప తపస్సు చేసెను. సః=ఆ ప్రజాపతి, అతామ్యత్=శ్రాంతుఁ డాయెను. సః=అతఁడు, ప్రత్యఙ్ అబాధత=నిరుద్ధ ప్రాణ వృత్తి కలవాఁడై, అధిక బాధ నొందెను. సః=అతఁడు, అసురాన్ అసృజత=అసురులను సృజించెను. తత్=అసురసృష్టి హేతువును, పీడాయుక్తమునగు ఆ శరీరము, అస్య=ఈ ప్రజాపతికి, అప్రియమ్=ప్రియము కానిది, ఆసీత్=ఆయెను.

తత్=ఆ అప్రియ శరీరము, దుర్వర్ణం హిరణ్యమ్ అభవత్=దుర్వర్ణ హిరణ్య రూపమున నిష్పన్న మైనది. తత్=అది, దుర్వర్ణస్య హిరణ్యస్య=రజత తామ్రాది రూప లోహమునకు, జన్మ సంపన్నమ్=జన్మ సంపన్నమైనది. సః=ఆ ప్రజాపతి, ద్వితీయమ్=ద్వితీయ పర్యాయము, అతప్యత=హోమానుష్ఠాన రూపమైన తపస్సు చేసెను. సః=ఆ ప్రజాపతి, అతామ్యత్=అలసట చెందెను. సః=అతఁడు, ప్రాఙ్ అబాధత=శ్రమమాత్రబాధను పొందెను. (తదా=ఆ సమయమునందు,) సః=అతఁడు, దేవాన్=దేవతలను, అసృజత=సృజించెను. తస్య=ఆ ప్రజాపతికి, తత్=దేవతాసృష్టియందుఁ గల అతని శరీరము, ప్రియమ్ ఆసీత్=ప్రియ మైనది. తత్=ఆ శరీరము, సువర్ణం హిరణ్యమ్=సువర్ణమైన హిరణ్య మాయెను. తత్=అది, సువర్ణస్య హిరణ్యస్య= సువర్ణమైన హిరణ్యముయొక్క, జన్మ=పుట్టుక.

యః=ఏ పురుషుఁడు, సువర్ణస్య హిరణ్యస్య=సువర్ణమైన హిరణ్యముయొక్క, జన్మ=పుట్టుకను, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, సః=అతఁడు, ఆత్మనా=శరీరముచేత (స్వయముగ) సువర్ణః=సువర్ణుఁడు, భవతి=అగుచున్నాఁడు. అస్య=ఇతనియొక్క, భ్రాతృవ్యః=శత్రువు, దుర్వర్ణః=దుర్వర్ణుఁడు, భవతి=అగుచున్నాఁడు. తస్మాత్=ఆ కారణమువలన, సువర్ణం హిరణ్యమ్=సువర్ణమైన హిరణ్యము, భార్యమ్=భరింపఁదగినది (ధరింపఁదగినది). సువర్ణః ఏవ=సువర్ణుఁడే, భవతి=అగుచున్నాఁడు. ఏనమ్=సువర్ణమును ధరించిన యీ పురుషుని, ప్రియమ్=సత్కార రూప ప్రియము, గచ్ఛతి=పొందుచున్నది. అప్రియమ్=తిరస్కార రూపమైన అప్రియము, న గచ్ఛతి=పొందుటలేదు.

తాత్పర్యము : ఇచట శ్రుతి పంచహోత్ర మంత్రమును ప్రశంసించుచున్నది. పూర్వోక్తుఁడైన ఆ ప్రజాపతి పంచహోత్ర మంత్రమును సృజించి ఆ మంత్రముచే హోమము చేయుటకై హవిస్సు లభించనందున సోమము (సోమలత) యొక్క శరీరమును హవిస్సుగా పొంది పంచహోత్ర మంత్రముచే ఆ సోమమును హోమము చేసి శ్రాంతుఁ

డాయెను. శ్రాంతుడై యతడు నిరుద్ధ ప్రాణవృత్తి కలవాడగుచు శరీరమునందే అధికమైన బాధ నొందెను. ఆ యుపద్రవ సమయమునందతడసురులను సృజించెను. ఆ యసురుల సృష్టికి హేతువును, ఆ బాధతోడగూడినదియునగు శరీర మతని కప్రియ మాయెను.

ఆ యప్రియ శరీరము దుర్వర్ణ హిరణ్య రూపమున నిష్పన్న మైనది. ఇచట హిరణ్య శబ్దము సర్వలోహ వాచి. దుర్వర్ణ విశేషణమువలన విశేష్యమైన హిరణ్య శబ్దము రజత సీస తామ్రాది వాచి యగుచున్నది. అదియే రజత తామ్రాది రూప లోహమునకు లోకమునందు జన్మ మైనది.

ఆ ప్రజాపతి రెండవ పర్యాయము పంచహోత్ర మంత్రముచే హోమానుష్ఠాన రూపమైన తపస్సు చేసి శ్రాంతుడై ప్రాజ్ఞవృత్తిప్రాణుడగుటవలన శ్వాసనిరోధము లేకుండ ఆ సమయమున దేవతలను సృజించెను. అప్పు డతడు శ్రమమాత్ర బాధ నొందెను. దేవతాసృష్టి సమయమున ఉన్నటువంటి ఆ శరీరమే ప్రజాపతికి ప్రియమై సువర్ణ హిరణ్య రూపమున పరిణమించినది. రజతాది వ్యావృత్తికై యిచట హిరణ్యమునకు సువర్ణము విశేషణ మైనది. ఈ విధముగ లోకమునందు హిరణ్య జన్మము సంపన్న మైనది. ఆ సువర్ణ హిరణ్య జన్మమును తెలిసికొనిన యతడు స్వ శరీర సౌందర్యమున మణిముక్తాద్యాభరణములచే సువర్ణుడగును. తద్వైపరీత్యమున శత్రువు దుర్వర్ణుడగును. ఈ విధముగ సువర్ణము (హిరణ్యము) ప్రశస్త మైనది కనుక పురుషుడు హస్త కర్ణాదులందు సువర్ణాభరణమును ధరించుచున్నాడు. ఆ కారణముచే లోకద్వయమందు నతడు రమణీయుడగుచున్నాడు. సువర్ణమును ధరించిన యీ పురుషుని సత్కార రూప ప్రియమే పొందును. ఒకానొకప్పుడును తిరస్కారాది రూపమైన అప్రియము పొందదు.

4. మంత్రము : **స స॒ప్తహో॑తార మసృజత । స స॒ప్తహో॒త్రైవ సు॒వర్గం లో॒కమై॑త్, ఇతి ।**

అర్థము : సః=ఆ ప్రజాపతి, సప్తహోతారమ్=సప్తహోత్ర మంత్రమును, అసృజత=సృజించెను. సః=అతడు, సప్తహోత్రైవ=సప్తహోత్ర మంత్రముచేతనే (హోమము చేసి), సువర్గం లోకమ్=స్వర్గలోకమును, ఐత్=పొందెను.

తాత్పర్యము : ఇచట శ్రుతి సప్తహోత్ర మంత్రమును ప్రశంసించుచున్నది. తాత్పర్యము స్పష్టము.

5. మంత్రము : **త్రి॒ణవే॑న స్తో॒మేనై॒భ్యో లో॒కేభ్యో ఽసు॑రా॒న్ప్రాణు॑దత । త్ర॒యస్త్రి॑ంశేన ప్ర॒త్యతి॑ష్ఠత్ । ఏ॒కవి॑గ్ంశేన రు॒చమ॑ధత్త (౬) । స॒ప్తద॑శేన ప్రా॒జా॑యత । య ఏ॒వం వి॒ద్వాన్త్స్తో॒మేన॑ య॒జతే । స॒ప్తహో॒త్రైవ సు॒వర్గం లో॒కమే॑తి ।**

త్రి॒ణవే॑న స్తో॒మేనై॒భ్యో లో॒కేభ్యో భ్రా॑తృ॒వ్యా న్ప్రణు॑దతే । త్ర॒యస్త్రి॑గ్ంశేన ప్ర॒తితి॑ష్ఠతి । ఏ॒కవి॑గ్ంశేన రు॒చం ధ॑త్తే । స॒ప్తద॑శేన ప్ర॒జా॑యతే । తస్మా॑త్స॒ప్తద॑శ స్తో॒మో న ని॒ర్వృత్యాః । ప్ర॒జా॒ప॒తిరై॒ స॒ప్తద॑శః । ప్ర॒జా॒ప॒తిమే॒వ మ॑ధ్య॒తో ధ॑త్తే ప్ర॒జాత్యై, ఇతి ।

అనన్దద్భువ ఇతి వ్యాహరద్వేదా ఽకసీ ద్వేదా ఽధత్త ప్రజాతై్య ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే చతుర్థో ఽనువాకః ॥ ౪ ॥

అర్థము : సః=ఆ ప్రజాపతి, త్రిణవేన స్తోమేన=త్రిణవ స్తోమముచేత (త్రిణవ స్తోమానుష్ఠానముచే), ఏభ్యః లోకేభ్యః=ఈ లోకములనుండి, అసురాన్=అసురులను, ప్రాణుదత=పోcదోలెను. త్రయస్త్రింశేన=త్రయస్త్రింశ స్తోమముచే, ప్రత్యతిష్ఠత్=ప్రతిష్ఠితుc డయ్యెను. ఏకవింశేన=ఏకవింశ స్తోమముచే, రుచమ్=కాంతిని, అధత్త= స్థాపించుకొనెను. సప్తదశేన=సప్తదశ స్తోమముచే, ప్రాజాయత=ప్రకర్షముగ ప్రజోత్పత్తిని జేసెను. యః=ఏ పురుషుcడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాcడై, సోమేన యజతే=సోమయాగము చేయునో, సః=అతcడు, సప్తహోత్రైవ=సప్తహోత్ర మంత్రముచేతనే, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, ఏతి=పొందుచున్నాcడు.

త్రిణవేన స్తోమేన=త్రిణవ స్తోమముచే, ఏభ్యః లోకేభ్యః=ఈ లోకములనుండి, భ్రాతృవ్యాన్=శత్రువులను, ప్రణుదతే=పోcగొట్టును. త్రయస్త్రింశేన=తయస్త్రింశస్తోమముచే, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుc డగును. ఏకవింశేన=ఏకవింశ స్తోమముచేత, రుచమ్=కాంతిని, ధత్తే=ధరించును. సప్తదశేన=సప్తదశ స్తోమముచే, ప్రజాయతే=ప్రజోత్పత్తినిc జేయును. తస్మాత్=ఆ కారణమువలన, సప్తదశః స్తోమః=సప్తదశ స్తోమము, న నిర్హన్తవ్యః=సోమయాగమునుండి వెలుపల నిస్సారణీయము కాదు. ప్రజాపతిః వై=ప్రజాపతియే, సప్తదశః=సప్తదశ స్తోమము. తదా=అప్పుడు, ప్రజాపతిమేవ=ప్రజాపతినే, మధ్యతః=యాగ మధ్యమందు, ధత్తే=స్థాపించినవాc డగును. తత్=అది, ప్రజాతై్య=ప్రజోత్పత్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి హోత్ర మంత్ర ప్రశంసా ప్రసంగముచే సామవేద గతములైన స్తోమములను ప్రశంసించుచున్నది. పూర్వము చెప్పcబడిన ఆ ప్రజాపతి త్రిణవాది స్తోమములచే నసురులను పోcగొట్టి ప్రతిష్ఠాదులను పొందెను. కనుక ఇతరుcడు కూడ ఈ విధముగ తెలిసికొని, సోమయాగము చేయుచు దీక్షాకాలీన సప్తహోత్ర హోమముచే స్వర్గమును పొందును. త్రిణవాది స్తోమములచే భ్రాతృవ్య నిరాకరణాది ఫలమునుc గూడ పొందును. సప్తదశ స్తోమము ప్రజోత్పత్తి హేతు వగుటవలన దానిని సోమయాగమునకు వెలుపల అనుష్ఠించరాదు. సోమయాగ మధ్యమందే ఆ సప్తదశ స్తోమమును ప్రయోగించవలెను. ఆ సప్తదశ స్తోమము సప్తదశాక్షరాత్మక ప్రజాపతి సామ్యమువలన ప్రజాపతినే సోమయాగ మధ్యమందు స్థాపించినవాc డగును. అది ప్రజోత్పత్తికొఱ కగును.

చతుర్థానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే పఞ్చమోఽనువాకః

1. మంత్రము : **దేవా వై వరుణ మయాజయన్ । స యస్యై యస్యై దేవతాయై దక్షిణా మనయత్ । తామప్లీనాత్ । తే ఽబ్రువన్ । వ్యావృత్య ప్రతిగృహ్ణామ । తథా నో దక్షిణా న వ్లేష్యతీతి । తే వ్యావృత్య ప్రత్యగృహ్ణన్ । తతో వై తాన్దక్షిణా నాప్లీనాత్ । య ఏవం విద్వాన్వ్యావృత్య దక్షిణాం ప్రతిగృహ్ణాతి । నైనం దక్షిణా ప్లీనాతి, (౧), ఇతి ।**

అవతారిక: చతుర్థానువాకమందు హోత్ర మంత్ర ప్రశంస చేయబడినది. ఈ పంచమానువాకమునందు దక్షిణా ప్రతిగ్రహ మంత్రానువాక వ్యాఖ్యానము చేయబడుచున్నది. దక్షిణా ప్రతిగ్రహ మంత్రానువాకము ఆరణ్యకాండమునందలి తృతీయ ప్రపాఠకమునందు పదవది (దశమానువాకము). ''దేవస్య త్వా సవితుః ప్రసవే.,'' ''సోమాయ వాసః,'' ''వైశ్వానరః ప్రత్నయా నాకమారుహత్,'' ''రాజా త్వా వరుణో నయతు దేవి దక్షిణేవైశ్వానరాయ రథమ్'' ఈ ప్రతీకములు గల నాలుగు మంత్రములు ఆ యనువాకమునం దామ్నాతము లైనవి. ఆ మంత్రములు అచటనే వ్యాఖ్యానింపబడినవి. అందు ప్రథమమున ఈ శ్రుతి ప్రతిగ్రహ ప్రకారమును విధించుచున్నది.

అర్థము : దేవాఃవై=దేవతలే, వరుణమ్=వరుణుని, అయాజయన్=యాగముచే జేయింపచేసిరి. సః=ఆ వరుణుడు, యస్యై యస్యై దేవతాయై=ఏ యే దేవతకొఱకు, దక్షిణామ్=దక్షిణను, అనయత్=పొందించెనో (ఇచ్చెనో), తామ్=ఆ దేవతను, అప్లీనాత్=విశీర్ణనుగాచ జేసెను. 'వ్యావృత్య=దేవతాంతర వ్యవధానముచే వ్యావృత్తిని పొంది, ప్రతిగృహ్ణామ=దక్షిణను ప్రతిగ్రహింతుము (స్వీకరింతుము) తథా=ఆ విధముగ, నః=మమ్ము, దక్షిణా=దక్షిణ, నవ్లేష్యతి=విశీర్ణులనుచ జేయలేదు', ఇతి=అని, తే=ఆ దేవతలు, అబ్రువన్=పలికిరి. తే=ఆ దేవతలు, వ్యావృత్య=దేవతాంతర వ్యవధానముచే వ్యావృత్తిని పొంది, ప్రత్యగృహ్ణన్=దక్షిణను ప్రతిగ్రహించిరి. తతఃవై=ఆ దేవతాంతర వ్యవధానమువలననే, తాన్=ఆ దేవతలను, దక్షిణా=దక్షిణ, న అప్లీనాత్=విశీర్ణులను చేయలేదు. యఃఏ ప్రతిగ్రహీత, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాడై, వ్యావృత్య=వ్యావృత్తిని పొంది, దక్షిణామ్=దక్షిణను, ప్రతిగృహ్ణాతి=స్వీకరించుచున్నాడో, ఏనమ్=ఈ ప్రతిగ్రహీతను, దక్షిణా=దక్షిణ, న ప్లీనాతి=విశీర్ణునిగాచ జేయుటలేదు.

తాత్పర్యము : ఆరణ్యకాండమునందు ''దేవస్య త్వా సవితుః ప్రసవే'' ఇత్యాది మంత్రము లామ్నాతము లగుటవలన అవి యచటనే వ్యాఖ్యానించబడినవి. ఆ ప్రతిగ్రహ ప్రకారమును ఈ శ్రుతి వివరించుచున్నది. దేవతలే ఋత్విజులుగా ఉండి వరుణునిచే యాగమును చేయించిరి. వరుణుడా యా దేవతలకు యాగదక్షిణ నొసగి యా దేవతను విశీర్ణను జేసెను. ఆ దేవతలు ఆ దోషము పోవుటకై అన్యవ్యవధాన రూపమైన ఉపాయమును

నిశ్చయించి, అగ్నికి హిరణ్యము, సోమునకు వజ్రము అని యీ విధముగ స్వయముగ వ్యావృత్తులై దక్షిణను ప్రతిగ్రహించిరి. ఆ వ్యవధానమువలన ఈ దక్షిణ ఆ దేవతలను విశీర్ణులనుc జేయలేదు. ఇచట ఇతరుcడు కూడ ఈ ప్రతిగ్రహ మంత్రములచే దేవతాంతర వ్యవధానమును చేసి దక్షిణను ప్రతిగ్రహించినచో విశీర్ణుcడే కాcడు. (ఆరణ్యకాండములోని ప్రతిగ్రహ మంత్రముల వ్యాఖ్యానమును పరిశీలించి దాని నిచట సమన్వయము చేసికొనవలెను.)

2. మంత్రము : **రాజా త్వా వరుణో నయతు దేవి దక్షిణే కగ్నయే హిరణ్య మిత్యాహ। ఆగ్నేయం వై హిరణ్యమ్। స్వయైవైన ద్దేవతయా ప్రతిగృహ్ణాతి । సోమాయ వాస ఇత్యాహ। సౌమ్యం వై వాసః । స్వయైవైన ద్దేవతయా ప్రతి గృహ్ణాతి । రుద్రాయ గామిత్యాహ। రౌద్రీ వై గౌః । స్వయైవైనాం దేవతయా ప్రతిగృహ్ణాతి । వరుణాయాశ్వ మిత్యాహ(౨) । వారుణో వా అశ్వః । స్వయైవైనం దేవతయా ప్రతిగృహ్ణాతి । ప్రజాపతయే పురుష మిత్యాహ । ప్రాజాపత్యో వై పురుషః । స్వయైవైనం దేవతయా ప్రతిగృహ్ణాతి । మనవే తల్పమిత్యాహ। మానవో వై తల్పః। స్వయైవైనం దేవతయా ప్రతిగృహ్ణాతి। ఉత్తానాయా కఽఙ్గిరసాయాన ఇత్యాహ। ఇయం వా ఉత్తాన అఙ్గిరసః (౩) । అనయైవైన త్ప్రతిగృహ్ణాతి, ఇతి ।**

అర్థము : ''రాజా త్వా వరుణో నయతు దేవి దక్షిణేకగ్నయే హిరణ్యమ్'' ఇతి ఆహ = 'ఓ దక్షిణా దేవీ! వరుణ రాజు హిరణ్య రూపమైన నిన్ను అగ్నికొఱకు పొందించుcగాక' అని శ్రుతి చెప్పినది. హిరణ్యమ్ = బంగారము, ఆగ్నేయం వై = అగ్ని సంబంధి కదా! అతః = ఇందువలన, ఏనత్ = ఈ హిరణ్యమును, స్వయైవ దేవతయా = హిరణ్యమునకు స్వకీయయైన దేవతచేతనే, ప్రతిగృహ్ణాతి = వరుణుcడిచ్చిన దక్షిణను ప్రతిగ్రహించినవాc డగుచున్నాcడు. ''సోమాయ వాసః'' ఇతి ఆహ = 'సోమదేవునికొఱకు వస్త్రము' అని శ్రుతి చెప్పినది. వాసః = వస్త్రము, సౌమ్యం వై = సోమ దేవ సంబంధి కదా!. అతః = ఇందువలన, ఏనత్ = ఈ వస్త్రమును, స్వయైవ దేవతయా = వస్త్రమునకు స్వకీయయైన దేవతచేతనే, ప్రతిగృహ్ణాతి = ప్రతిగ్రహించినవాc డగుచున్నాcడు. ''రుద్రాయ గామ్'' ఇతి ఆహ = 'రుద్రదేవునికొఱకు గోవును' అని శ్రుతి చెప్పినది. గౌః = గోవు, రౌద్రీ వై = రుద్ర సంబంధిని కదా! అతః = ఇందువలన, ఏనామ్ = ఈ గోవును, స్వయైవ దేవతయా = గో సంబంధినియైన దేవతచేతనే, ప్రతిగృహ్ణాతి = ప్రతిగ్రహించినవాc డగుచున్నాcడు.

''వరుణాయ అశ్వమ్'' ఇతి ఆహ = 'వరుణుని కొఱకు అశ్వమును' అని శ్రుతి చెప్పినది. అశ్వః = అశ్వము, వారుణః వై = వరుణ సంబంధి కదా!. ఏనామ్ = ఈ యశ్వమును, స్వయైవ దేవతయా ప్రతిగృహ్ణాతి. ''ప్రజాపతయే పురుషమ్'' ఇతి ఆహ = 'ప్రజాపతికొఱకు పురుషుని' అని శ్రుతి చెప్పినది.

పురుషః=పురుషుcడు, ప్రాజాపత్యఃవై=ప్రజాపతి సంబంధి కదా!. అతఃస్వయైవ దేవతయా ప్రతిగృహ్ణాతి. ''మనవే తల్పమ్'' ఇతి ఆహ='మనువుకొఱకు తల్పమును (దూదిపఱుపును)' అని శ్రుతి చెప్పినది. తల్పఃతల్పము, మానవఃవై=మను సంబంధి కదా! అతఃస్వయైవ దేవతయా, ప్రతిగృహ్ణాతి. ''ఉత్తానాయ ఆఙ్గీరసాయ'' ఇతి ఆహ='అంగిరసుని కుమారుcడైన ఉత్తాన నామక మహర్షికొఱకు శకటమును' అని శ్రుతి చెప్పినది. ఆఙ్గీరసఃఉత్తానఃఅంగిరసుని కుమారుcడైన ఉత్తాన నామక దేవుcడు, ఇయంవై=ఈ భూమియే కదా!. అతఃఏనత్=ఈ శకటమును, అనయైవ=ఈ భూమిచేతనే, ప్రతిగృహ్ణాతి=ప్రతిగ్రహించినవాcడగుచున్నాcడు.

తాత్పర్యము : పూర్వోక్తములైన ప్రతిగ్రహ మంత్రములందు ద్రవ్యాధిపతులైన దేవతలే ప్రతిగ్రహీతలుగా నిర్దేశించుటవలన తద్దేవతా వ్యవధానముతోనే ప్రతిగ్రహము కాని, సాక్షాత్తుగా ప్రతిగ్రహము లేదను మంత్రముల అభిప్రాయమును ఈ శ్రుతి తెలియcజేయుచున్నది.''సోమాయ వాసః,'' ''రుద్రాయ గామ్'' ఇత్యాది మంత్రములందు పూర్వభాగమున ''దేవి దక్షిణే'' అను మంత్ర భాగమును, ఉత్తర భాగమున ''తేనామృతత్వమశ్యామ్'' అను మంత్రభాగమును అనుషంగము చేసికొని ప్రతి మంత్రమును సమన్వయించవలెను. హిరణ్యము అగ్నిరేతో రూపమని ఆధాన బ్రాహ్మణమందు శ్రుత మగుటవలన, హిరణ్యము అగ్నిసంబంధిగా (ఆగ్నేయముగా) వర్ణించcబడినది. వస్త్రాదులకు సోమాది సంబంధము శాఖాంతరములోని యర్థవాదములందు ప్రసిద్ధమను నర్థము వై శబ్దముచే సూచిత మగుచున్నది. శకట మంత్రమునందు ఉత్తాన నామక దేవుcడు భూమిగా ప్రశంసింపcబడుటవలన భూమిచేతనే శకటము దక్షిణగా పరిగృహీత మగుచున్నది. ఈ విధముగ అన్య దేవతా వ్యవధానముతో దక్షిణా పరిగ్రహణ మిచటc జూపcబడినది.

3. మంత్రము : **వైశ్వానర్యర్చా రథం ప్రతిగృహ్ణాతి । వైశ్వానరో వై దేవతయా రథః । స్వయైవైనం దేవతయా ప్రతి గృహ్ణాతి, ఇతి ।**

అర్థము : వైశ్వానరయా ఋచా=వైశ్వానర ఋక్కుచే, రథమ్=రథమును, ప్రతిగృహ్ణాతి=దక్షిణగా గ్రహించవలెను. రథఃరథము, దేవతయా వైశ్వానరఃదేవతచే వైశ్వానరాగ్ని సంబంధి (వైశ్వానర దేవతాకము). అతఃఈ వైశ్వానర ఋక్కుచే గ్రహించుటవలన, స్వయైవ దేవతయా=రథమునకు స్వకీయయైన వైశ్వానరాగ్ని దేవతచేతనే, ప్రతిగృహ్ణాతి=దక్షిణను ప్రతిగ్రహించినవాc డగుచున్నాcడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి రథ ప్రతిగ్రహమునందు ''వైశ్వానరఃప్రత్నయా'' అను ఋక్కును విధించుచున్నది. ప్రతి గృహీత ''వైశ్వానరఃప్రత్నయా'' అను వైశ్వానర ఋక్కుచే రథమును దక్షిణగా గ్రహించవలెను. రథము వైశ్వానరదేవతాకము కదా! వైశ్వానర ఋక్కుచే ప్రతిగ్రహించుటవలన ప్రతిగృహీత రథమునకు స్వకీయయైన వైశ్వానరాగ్ని దేవతచేతనే రథమును దక్షిణగా గ్రహించినవాc డగును.

4. మంత్రము : **తేనా మృతత్వమశ్యా మిత్యాహ। అమృతమేవా ऽऽత్మన్ధత్తే, ఇతి ।**

అర్థము : ''తేన అమృతత్వమ్ అశ్యామ్'' ఇతి ఆహ= 'ఆ యగ్ని ప్రాపణముచే ప్రతిగ్రహ దోషము లేదు కనుక, నరకాభావ రూపమైన అమృతత్వమును పొందుదును' అని ''రాజా త్వా వరుణో నయతు'' అను ప్రతిగ్రహమందలి ''తేనామృతత్వమశ్యామ్'' అను మంత్ర భాగము చెప్పినది. (అతః=ఇందువలన, సః=ఆ ప్రతిగృహీత,) ఆత్మన్=తనయందు, అమృతమేవ=అమృతమునే, ధత్తే=ధరించుచున్నవాc డగుచున్నాcడు.

తాత్పర్యము : మంత్రమునందలి 'అశ్యామ్' అను ఉత్తమ పురుషముయొక్క తాత్పర్యమును ఈ శ్రుతి తెలియcజేయుచున్నది. తాత్పర్యము స్పష్టము.

5. మంత్రము : వయో దాత్ర ఇత్యాహ। వయ ఏవైనం కృత్వా । సువర్గం లోకం గమయతి, ఇతి ।

అర్థము : ''వయో దాత్రే'' ఇతి ఆహ='ఈ దక్షిణ దాతకొఱకు పక్షియగుcగాక (పక్షియై ఈ దాతను స్వర్గమునకుc జేర్చుcగాక') అని 'వయో దాత్రే' అను మంత్ర భాగము చెప్పినది. వయః ఏవ భూత్వా=ఈ దక్షిణ పక్షియే అయి, ఏనమ్=ఈ దాతను, సువర్గం లోకం గమయతి=స్వర్గ లోకమును పొందించుచున్నది.

తాత్పర్యము : 'వయో దాత్రే' అను మంత్రభాగమందలి పక్షివాచకమైన వయశ్శబ్దముయొక్క తాత్పర్యమును ఈ శ్రుతి తెలియcజేయుచున్నది. 'ఈ దక్షిణ దాతకొఱకు పక్షి అయి' మంత్రము చెప్పుటవలన, ఈ దక్షిణ పక్షియే అయి యీ దాతను స్వర్గమునకుcజేర్చునని తాత్పర్యము.

6. మంత్రము : ''మయో మహ్యమస్తు ప్రతిగ్రహీత్ర'' ఇత్యాహ(ళ) । యద్వై శివమ్ । తన్మయః । ఆత్మన ఏవైషా పరీతిః, ఇతి ।

అర్థము : ''మయో మహ్యమస్తు ప్రతిగ్రహీత్రే'' ఇతి ఆహ=''ప్రతిగ్రహీతయైన నాకొఱకు సుఖ మగుcగాక'' అని శ్రుతి చెప్పినది. శివం యత్ వై=మంగళమేదియో, తత్=ఆ మంగళము, మయః=సుఖము. ఏషా పరీతిః=ఈ రక్ష, ఆత్మనః ఏవ=తనకే (ప్రతిగ్రహీతకే).

తాత్పర్యము : మయశ్శబ్ద వాచ్యమైన మంగళ రూప సుఖమునకు స్వ (ప్రతిగ్రహీత్ర) సంబంధ ప్రార్థనచే తనకు (ప్రతిగ్రహీతకు) పరిరక్ష చేయcబడుచున్నదనునట్టి తాత్పర్యమును ఈ శ్రుతి తెలియcజేయుచున్నది. శేషము స్పష్టము.

7. మంత్రము : క ఇదం కస్మా అదాదిత్యాహ। ప్రజాపతిర్వై కః । స ప్రజాపతయే దదాతి, ఇతి ।

అర్థము : ''కః ఇదం కస్మై అదాత్'' ఇతి ఆహ='ఈ దక్షిణా ద్రవ్యమును ప్రజాపతి ప్రజాపతికొఱకు ఇచ్చెను' అని శ్రుతి చెప్పినది. కః=క శబ్దార్థము, ప్రజాపతిః వై=ప్రజాపతియే. తత్=ఆ కారణమువలన, సః=ఆ దాత, ప్రజాపతయే=ప్రజాపతికొఱకు, దదాతి=ఇచ్చుచున్నవాc డగుచున్నాcడు.

తాత్పర్యము : మంత్రమునందలి క శబ్దమునకు ప్రజాపతి వాచకత్వమును ఈ శ్రుతి చూపుచున్నది. ఈ దక్షిణా ద్రవ్యమును ప్రజాపతి ప్రజాపతి కొసఁగెనని శ్రుతి చెప్పినది. దాతకు, ప్రతిగ్రహీతకుc గూడ ప్రజాపతి ప్రేరకుc డగుటవలన

ఈ విధముగc జెప్పcబడినది. క శబ్ద వాచ్యుcడు ప్రజాపతియే కనుక ఆ దాత ప్రజాపతికే దక్షిణా ద్రవ్యము నొసcగినవాc డగుచున్నాcడు.

8. మంత్రము : **కామ॑ः కామా॑యేత్యా॑హ। కామే॑న హి ద॑దాతి । కామే॑న ప్రతిగృ॑హ్ణా॑తి, ఇతి ।**

అర్థము : ''కామఃకామాయ'' ఇతి ఆహ = 'కామ దేవుcడు కామ దేవుని కొఱకు ఇచ్చెను' అని శ్రుతి చెప్పినది. కామేన = కోఱికచేత, దదాతి = ఇచ్చుచున్నాcడు కదా! కామేన = కోఱికతో, ప్రతిగృహ్ణాతి = గ్రహించుచున్నాcడు.

తాత్పర్యము : దాతకు, ప్రతిగ్రహీతకును కామమే (కోఱికయే) ప్రేరక మనునది ప్రసిద్ధమే యని యీ శ్రుతి తెలియcజేయుచున్నది. పూర్వమంత్ర భాగమున దాతృ ప్రతిగ్రహీతలకు ప్రజాపతి అంతర్యామి రూపమున ప్రేరకుcడు కాcగా, ఇచట దాతృ ప్రతిగ్రహీతలకు కాముcడు (కోఱిక) దృష్ట ప్రేరకుc డగుచున్నాcడని యర్థము. శేషము స్పష్టము. కామఃకాముcడు. అనcగా - కోఱిక నధిష్ఠించియుండు దేవత.

9. మంత్రము : **కామో॑ దా॑తా కామ॑ः ప్రతిగ్రహీతే॑త్యా॑హ(ఽ) । కామో॑ హి దా॑తా । కామ॑ः ప్రతిగ్రహీ॑తా, ఇతి ।**

అర్థము : 'కామఃదాతా కామఃప్రతిగ్రహీతా' ఇతి ఆహ = కామ దేవత దాత, కామ దేవత ప్రతిగ్రహీత యని శ్రుతి చెప్పినది. కామఃకామ దేవత, దాతా హి = దాత కదా! కామఃకామ దేవత, ప్రతిగ్రహీతా = ప్రతిగ్రహీత.

తాత్పర్యము : కామ దేవుcడు ప్రేరకుc డగుచుండcగా అన్వయ వ్యతిరేకములచే దాతృత్వము, ప్రతిగ్రహీత్వము కూడ కామ దేవతకే పర్యవసన్నము లగుచున్నవని యీ శ్రుతి తెలియcజేయుచున్నది. ప్రజాపతి అదృష్ట ప్రేరకుc డును, కామ దేవుcడు దృష్ట ప్రేరకుcడు నగుటవలననే కాముcడే (కోఱికయే) దాతయు, ప్రతిగ్రహీతయు నగుచున్నాcడు. అనcగా - స్వర్గాది విషయ కామము దాత యనియు, ఐహిక విషయ కామము ప్రతిగ్రహీత యనియు తాత్పర్యార్థము.

10. మంత్రము :**కామగ్॑ం సము॑ద్ర మావిశే॑త్యా॑హ। సము॑ద్ర ఇ॑వ హి కా॑మ॑ः । నే॑వ హి కామస్యాన్తో॑ కస్తి । న స॑ము॑ద్రస్య,**

ఇతి ।

అర్థము : ''కామగ్ం సముద్రమ్ ఆవిశ'' ఇతి ఆహ = 'ఓ దక్షిణా! నీవు సముద్ర సమమైన కామమును ప్రవేశించుము' అని శ్రుతి చెప్పినది. కామఃకోఱిక, సముద్రఃఇవ హి = సముద్రమువంటిది కదా! కామస్య = కోఱికకు, అన్తఃఅంతము, నాస్తీవ హి = లేనిదానివంటిదియే కదా! సముద్రస్య = సముద్రమునకు, అన్తఃన = అంతము లేదు.

తాత్పర్యము : కామమునకు (కోఱికకు) అవసానము లేకుండుట సముద్ర సామ్యమున నీ శ్రుతి చూపుచున్నది. ఓ దక్షిణా! నీవు సముద్ర సదృశమైన కామమును ప్రవేశించుమని కామమునకు, సముద్రమునకును అంతము లేదని యీ శ్రుతి స్పష్టపఱచినది.

11. మంత్రము : **కామేన త్వా ప్రతిగృహ్ణామీత్యాహ। యేన కామేన ప్రతిగృహ్ణాతి । స ఏవైన మముష్మిల్లోకే కామ ఆగచ్ఛతి, ఇతి ।**

అర్థము : ''కామేన త్వా ప్రతిగృహ్ణామి'' ఇతి ఆహ = 'ఓ దక్షిణా ద్రవ్యమా! కామము (కోఱిక) నిమిత్తముగా నిన్ను ప్రతిగ్రహించుచున్నానని పై మంత్ర భాగము చెప్పినది. యేన కామేన = ఏ కోఱికచే, ప్రతిగృహ్ణాతి = ప్రతిగ్రహీత గ్రహించుచున్నాఁడో, సః కామః ఏవ = ఆ కోఱికయే, ఏనమ్ = ఈ ప్రతిగ్రహీతను గూర్చి, ఆగచ్ఛతి = వచ్చుచున్నది.

తాత్పర్యము : 'కామేన' అను నిమిత్త నిర్దేశము పరలోకమునందు కామ్యమాన ఫల సిద్ధికొఱకే యని యీ శ్రుతి చెప్పుచున్నది. ఓ దక్షిణా ద్రవ్యమా! కామ నిమిత్తముగ నిన్ను గ్రహించుచున్నానని చెప్పుటచే ప్రతిగ్రహీత యే కోఱికతో దక్షిణను ప్రతిగ్రహించుచున్నాఁడో, ఆ కోఱికయే పరలోకమున ఈ ప్రతిగ్రహీత ననుసరించుచున్నది.

12. మంత్రము : **కామైతత్తే ఏషా తే కామ దక్షిణేత్యాహ। కామ ఏవ తద్యజమానోఽ ముష్మిల్లోకే దక్షిణా మిచ్ఛతి । న ప్రతిగ్రహీతరి, ఇతి ।**

అర్థము : కామ ఏతత్ తే ఏషా తే కామ దక్షిణా ఇతి ఆహ = 'నా హృదయమందు ఉంటున్న ఓ కామమా! ఈ దక్షిణా ద్రవ్యము నీకొఱకగుచున్నది. ఓ కామమా! నీ ప్రీతికొఱకు ఈ దక్షిణ ప్రవృత్తమైనది' అని శ్రుతి చెప్పినది. కామే ఏవ = కోఱికయందే, తద్యజమానః = ఆ యజమానుఁడు, అముష్మిన్ లోకే = స్వర్గలోకమునందు, దక్షిణామ్ = దక్షిణను, ఇచ్ఛతి = కోరుచున్నాఁడు. ప్రతిగ్రహీతరి = ప్రతిగ్రహీతయందు, దక్షిణామ్ = దక్షిణను, నేచ్ఛతి = కోరుట లేదు.

తాత్పర్యము : కామమును సంబోధించి పరలోకమునందు కామదేవతయందే దక్షిణా ఫలవాంఛచే, ద్రవ్యసమర్పణము, దక్షిణా నిర్దేశము కూడ నని శ్రుతి యిచట తెలియఁజేయుచున్నది. 'నా హృదయమందు ఉన్నట్టియో కామమా! ఈ దక్షిణా ద్రవ్యము నీకొఱకగుచున్నది. ఓ కామమా! ఈ దక్షిణ నీకొఱకు ప్రవృత్తమైనదని' శ్రుతి చెప్పుటవలన, ఆ యజమానుఁడు కామమునందే పరలోకమునందు దక్షిణను కోరుచున్నాఁడు కాని, ప్రతిగ్రహీతయందు దక్షిణను కోరుట లేదు.

13. మంత్రము : **య ఏవం విద్వాన్దక్షిణాం ప్రతిగృహ్ణాతి । అనృణా మేవైనాం ప్రతిగృహ్ణాతి (౬), ఇతి ।**

నాత్యశ్వ మిత్యాహ కకుభ్గీరసః ప్రతిగ్రహీత్ర ఇత్యాహ ప్రతిగ్రహీతేత్యాహ దక్షిణేత్యాహ చత్వారి చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే పఞ్చమోఽనువాకః ॥ ౫ ॥

అర్థము : యఃఁ=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్త ప్రకారముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, దక్షిణామ్=దక్షిణను, ప్రతిగృహ్ణాతి=ప్రతిగ్రహించుచున్నాఁడో, సఃఁ=ఆ యజమానుఁడు, ఏనామ్=ఈ దక్షిణను, అనృణామేవ=ఋణ రహితమైన దానినిగానే, ప్రతిగృహ్ణాతి=ప్రతిగ్రహించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ప్రతిగ్రహ మంత్ర తాత్పర్యమును సంగ్రహించి తెలియఁజేయుచున్నది. ఉక్తప్రకారమును తెలిసికొనిన యజమానుఁడు ఈ ప్రతిగ్రహ మంత్రములచే దేవతాంతర వ్యవధానముచేసి దక్షిణను ప్రతిగ్రహించినచో ఆ దక్షిణను ఋణ రహితమునుగానే ప్రతిగ్రహించినవాఁ డగును. అట్లు గ్రహించనిచో పరద్రవ్య స్వీకారమువలన దక్షిణ ఋణవతి యగును.

పంచమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే

షష్ఠోఽనువాకః

1. మంత్రము : **అన్తో వా ఏష యజ్ఞస్య । యద్దశమ మహః । దశమే కహన్త్సర్పరాజ్ఞియా ఋగ్భిః స్తువన్తి । యజ్ఞస్యైవాన్తం గత్వా । అన్నాద్య మవరున్ధతే, ఇతి ।**

అవతారిక: పంచమానువాకమందు ప్రతిగ్రహ మంత్రములు వ్యాఖ్యానించఁబడినవి. అనఁగా ప్రతిగ్రహ మంత్రములకు బ్రాహ్మణము చెప్పఁబడినది. షష్ఠానువాకమందు ద్వాదశాహ యజ్ఞాంతర్భాగమైన దశరాత్రముయొక్క దశమాహస్సునందు హోత్యమంత్రములను విధించఁబోవుచు శ్రుతి ప్రథమమున సప్తరాజ్ఞీ నామకములైన ఋక్కులచేఁ జేయఁదగిన స్తుతిని విధించుచున్నది.

అర్థము : యత్ దశమమ్ అహః=దశమాహస్సు ఏది కలదో, ఏషః=ఇది, యజ్ఞస్య=దశరాత్ర యజ్ఞమునకు, అన్తః వై=అంతిమము (కడపటిది) కదా!. దశమే అహన్=దశమాహస్సునందు, సర్పరాజ్ఞియై (యాః)=భూమికి సంబంధించిన, ఋగ్భిః=ఋక్కులచే, స్తువన్తి=స్తుతించవలెను. (తదా=అప్పుడు, తే=ఆ యజమానులు,) యజ్ఞస్య=ద్వాదశాహ యజ్ఞముయొక్క, అన్తమేవ=అంతమునే (పరిసమాప్తినే), గత్వా=పొంది, అన్నాద్యమ్=శ్రేష్ఠమైన యన్నమును, అవరున్ధతే=పొందుచున్నారు.

తాత్పర్యము : ఇచట శ్రుతి సర్పరాజ్ఞీ ఋక్కులచే చేయవలసిన స్తుతిని విధించుచున్నది. పరిశీలించినచో దశమమైన అహస్సున కనంతరభావియైన ఉదయనీయ మనెడి నహస్సు ద్వాదశాహ యజ్ఞమున కంతిమ మైనదియే కాని, దశమాహస్సు ఉపాంత్యము కనుక అంతత్వోపచారముచే యజ్ఞాంతముగా నిర్దేశించఁబడినది. ఈ విధముగ ద్వాదశాహ యజ్ఞముయొక్క అంతర్భాగమైన దశాహ యజ్ఞముయొక్క దశమాహస్సు ద్వాదశాహ యజ్ఞమునకు అంతమైనది. ఆ దశమాహస్సునందు సర్పరాజ్ఞీ నామకములైన ఋక్కులచే స్తుతి చేయవలెను. సర్పరాజ్ఞి యనఁగా భూమి. ఆ భూమికి సంబంధించిన ఋక్కులు ''భూమిర్భూమ్నా'' ఇత్యాదులు. ఈ ఋక్కులచే స్తుతి చేయుటవలన యజ్ఞకర్త యజ్ఞముయొక్క సమాప్తినే (అంతమునే) పొంది సమీచీనమైన అన్నమును పొందును.

2. మంత్రము : **తిసృభిః స్తువన్తి । త్రయ ఇమే లోకాః । ఏభ్య ఏవ లోకేభ్యోఽన్నాద్య మవరున్ధతే । పృశ్నివతీర్భవన్తి । అన్నం వై పృశ్నిః (ఌ) । అన్నమేవావరున్ధతే, ఇతి ।**

అర్థము : తిసృభిః=మూఁడు ఋక్కులచే, స్తువన్తి=స్తుతించవలెను. ఇమే లోకాః=ఈ భూరాది లోకములు, త్రయః=త్రిసంఖ్యాకములు. ఏభ్యః లోకేభ్యః ఏవ=ఈ ముల్లోకములనుండియే, అన్నాద్యమ్=శ్రేష్ఠమైన అన్నమును, అవరున్ధతే=పొందుచున్నారు. పృశ్నివతీః=పృశ్నిశబ్ద ఘటితములైన ఋక్కులు, భవన్తి=స్తుతి సాధనములై యుండవలెను. అన్నం వై=అన్నమే, పృశ్నిః=పృశ్ని శబ్దార్థము. అన్నమేవ=అన్నమునే, అవరున్ధతే=పొందుచున్నారు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఋక్సంఖ్యను విధించుచున్నది. పూర్వోక్త సర్పరాజ్ఞీ ఋక్కులలో మూఁడు ఋక్కులచే స్తుతించవలెను. ఈ భూరాది లోకములు త్రిసంఖ్యాకములు కనుక త్రిత్వ సంఖ్యా సామ్యముచే స్తుతికర్త లీ ముల్లోకములనుండియే శ్రేష్ఠమైన యన్నమును పొందుదురు. ఆ ఋక్కులు పృశ్ని శబ్ద ఘటితములై యుండవలెను. అన్నము శ్వేతవర్ణము కలది కావున అది పృశ్ని యని వర్ణించఁబడినది. కనుక పృశ్నిపత్తులైన మూఁడు సర్పరాజ్ఞీ ఋక్కులచే స్తుతించినవారు అన్నమునే పొందుదురు.

3. మంత్రము : **మనసా ప్రస్తౌతి । మనసోద్గాయతి । మనసా ప్రతిహరతి । మన ఇవ హి ప్రజాపతిః । ప్రజాపతేరాప్త్యై, ఇతి ।**

అర్థము : మనసా=మనస్సుచే, ప్రస్తౌతి=ప్రస్తోత యను ఋత్విజుఁడు ప్రస్తుతించవలెను. మనసా=మనస్సుచే, ఉద్గాయతి=ఉద్గాతయను ఋత్విజుఁడు గానము చేయవలెను. మనసా=మనస్సుచే, ప్రతిహరతి=ప్రతిహర్త యను ఋత్విజుఁడు ప్రహారములను చేయవలెను. ప్రజాపతిః=ప్రజాపతి, మనః ఇవ హి=మనస్సువంటివాఁడే కదా! (ఏతత్=ఈ మానస గానము,) ప్రజాపతేః=ప్రజాపతియొక్క, ఆప్త్యై=ప్రాప్తికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : పూర్వోక్తములైన సర్పరాజ్ఞీ ఋక్కుల గాన సమయమునందు ప్రస్తోత, ఉద్గాత, ప్రహర్త అను ఋత్విజుల భాగములందు మానస గానము నీ శ్రుతి విధించుచున్నది. జగత్సృష్టికి పూర్వము అవ్యక్త రూపుఁ డగుటవలన ప్రజాపతికి మనస్సామ్యము చూపఁబడినది. పూర్వోక్తములైన ఋక్కులను ప్రస్తోతాది ఋత్విజులు మనస్సున గానము చేయవలెను. జగత్తును సృష్టించుటకు పూర్వము ప్రజాపతి అవ్యక్త రూపుఁడు కనుక, మనస్సువంటివాఁ డగుచున్నాఁడు. ఈ మానస గానమువలన యజ్ఞకర్తకు ప్రజాపతి ప్రాప్తి కలుగును.

4. మంత్రము : **దేవా వై సర్పాః । తేషామియగ్ం రాజ్ఞీ । యత్సర్పరాజ్ఞియా ఋగ్భిః స్తువన్తి । అస్యామేవ ప్రతితిష్ఠన్తి (౨), ఇతి ।**

అర్థము : దేవాః వై=దేవతలే, సర్పాః=సర్ప శబ్ద వాచ్యులు, తేషామ్=ఆ దేవతలకు, ఇయం రాజ్ఞీ=ఈ భూమి. సర్పరాజ్ఞియాః ఋగ్భిః=దేవభూమికి సంబంధించిన ఋక్కులచే, స్తువన్తి యత్=స్తుతించుచో, అస్యామేవ=ఈ భూమియందే, ప్రతితిష్ఠన్తి=ప్రతిష్ఠితులగుదురు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఋక్కులకుఁ గల సర్పరాజ్ఞీ సంబంధమును ప్రశంసించుచున్నది. ''సృప్ల్-గతౌ'' అను ధాతువునుండి సర్ప శబ్ద ముత్పన్నమైన సర్పశబ్దమునకు సర్పన్తి-గచ్ఛన్తీతి సర్పాః అను వ్యుత్పత్తి ననుసరించి దేవతలని యర్థము. రాజ్ఞియనఁగా భూమి యని యర్థము. సర్పాణాం రాజ్ఞీ సర్పరాజ్ఞీ. దేవతలయొక్క భూమి. ఆ దేవతల భూమికి సంబంధించిన 'భూమిర్భూమ్నా' అను మంత్రములచే స్తుతించినచో స్తుతించినవారీ భూమియందే ప్రతిష్ఠితులగుదురు.

5. మంత్రము : చతుర్హోత్రూన్హోతా వ్యాచష్టే । స్తుతమనుశగ్ంసతి శాన్త్యై, ఇతి ।

అర్థము : హోతా=హోత, చతుర్హోత్రూన్=చతుర్హోత్ర మంత్రములను, వ్యాచష్టే=పఠించవలెను. స్తుతమ్ అనుశంసతి=స్తుతము ననుసరించి హోత స్తుతించినవాఁడగును. (ఇదమ్=ఈ యనుశంసనము,) శాన్త్యై=శాంతికొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇతట శ్రుతి యథోక్త స్తుతి కనంతరము హోత్ర మంత్ర పాఠమును విధించుచున్నది. పూర్వము విహితమైన స్తోత్రమున కనంతరము హోత చతుర్హోత్ర మంత్రములచే స్తుతించినవాఁడగును. ఈ యనుశంసనముచే దేవతలు శాంతులై అనుగ్రహకరులగుదురు.

6. మంత్రము : అన్తో వా ఏష యజ్ఞస్య । యద్దశమమహః । ఏతత్ఖలు వై దేవానాం పరమం గుహ్యం బ్రహ్మ ।

యచ్చతుర్హోతారః। దశమే కహగ్ంశ్చతుర్హోత్రూన్వ్యాచష్టే। యజ్ఞస్యైవాన్తం గత్వా । పరమం

దేవానాం గుహ్యం బ్రహ్మావరున్ధే । తదేవ ప్రకాశం గమయతి (3) । తదేనం ప్రకాశం గతమ్ ।

ప్రకాశం ప్రజానాం గమయతి, ఇతి ।

అర్థము : దశమమ్ అహః యత్=దశమాహస్సు ఏది కలదో, ఏషః=ఇది, యజ్ఞస్య=ద్వాదశాహ యజ్ఞమునకు, అన్తః వై=అంతముకదా! చతుర్హోతారః=''పృథివీ హోతా'' ఇత్యాదులైన చతుర్హోత్ర మంత్రము లేవి కలవో, ఏతత్ ఖలు వై=ఇదియే కదా! దేవానామ్=దేవతలకు, పరమమ్=ఉత్కృష్టమును, గుహ్యమ్=గోప్యమునైన, బ్రహ్మ=పరబ్రహ్మము. దశమే అహన్=యజ్ఞము యొక్క దశమాహస్సునందు, చతుర్హోత్రూన్=చతుర్హోత్ర మంత్రములను, వ్యాచష్టే=హోత పఠించుచున్నాఁడు. (తదా=అప్పుడు, సః=ఆ యజ్ఞకర్త,) యజ్ఞస్య అన్తమేవ గత్వా=యజ్ఞముయొక్క సమాప్తినే పొందు, దేవానామ్=దేవతలయొక్క పరమం గుహ్యం బ్రహ్మ=ఉత్కృష్టమును, గోప్యమునైన పరబ్రహ్మమునే, అవరున్ధే=పొందుచున్నాఁడు. తదేవ=దేవతలయొక్క మంత్ర రూపమైన పరబ్రహ్మమే, ప్రకాశం గమయతి=దేవతల మధ్యమున ఈ యజ్ఞకర్తను ఖ్యాతిని పొందించును. ప్రకాశం గతమ్ ఏనమ్=దేవతల మధ్యమున ఖ్యాతిని పొందిన యీ యజ్ఞకర్తను, తత్=ఆ మంత్రరూప బ్రహ్మము, ప్రజానామ్=ప్రజలలో, ప్రకాశం గమయతి=ఖ్యాతిని పొందించును.

తాత్పర్యము : ఇచట శ్రుతి అహర్విశేష మంత్ర విశేషములయొక్క సంబంధమును ప్రశంసించుచున్నది. ద్వాదశాహ యజ్ఞము యొక్క దశమాహస్సు యజ్ఞముయొక్క అంతము. చతుర్హోత్ర, పంచహోత్ర, షడ్హోత్ర, సప్తహోత్ర మంత్రములు దేవతలకు గోప్యమైన పరబ్రహ్మమువంటివి. యజ్ఞకర్తయొక్క ద్వాదశాహ యజ్ఞ దశమాహ స్సునందు యథోక్త ములైన చతుర్హోత్ర మంత్రములను పఠించుటవలన యజ్ఞకర్త దేవతల మంత్రరూపమైన గోప్యమైన పరబ్రహ్మమును పొందును. ఆ పరబ్రహ్మమే ఈ యజ్ఞకర్తకు దేవతలలో ఖ్యాతిని కలుగఁజేయును. దేవతలలో ఖ్యాతి నొందిన యీ యజ్ఞకర్తకు ఆ పరబ్రహ్మమే ప్రజలలోఁగూడ ఖ్యాతిని కలుగఁజేయును. యజ్ఞకర్త యీ విధముగ లోకద్వయ ఖ్యాతుఁడగును.

7. మంత్రము : **వాచం యచ్ఛతి । యజ్ఞస్య ధృత్యై, ఇతి ।**

అర్థము : (యజమానః=యజమానుcడు), వాచం యచ్ఛతి=వాక్కును విడువవలెను (మాట్లాడవలెను). ఏతత్=వాగ్విసర్జనము, యజ్ఞస్య=యజ్ఞముయొక్క, ధృత్యై=ధారణముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి వాగ్విసర్జనమును విధించుచున్నది. యజమానుcడు హోతచతుర్హోత్ర మంత్రములను పఠించు సమయమున వాగ్విసర్జనమును చేయవలెను. ఈ వాగ్విసర్జనము యజ్ఞ ధారణమునకు సాధనమగును.

8. మంత్రము : **యజమానదేవత్యం వా అహః । భ్రాతృవ్యదేవత్యా రాత్రిః । అహ్నా రాత్రిం ధ్యాయేత్ । భ్రాతృవ్యస్యైవ తల్లోకం వృఙ్క్తే । యద్ధి వా వాచం విసృజేత్ । అహర్భ్రాతృవ్యాయోచ్ఛిగ్ంషేత్ । యన్నక్తం విసృజేత్ । రాత్రిం భ్రాతృవ్యాయోచ్ఛిగ్ంషేత్ । అధివృక్షసూర్యే వాచం విసృజతి । ఏతావన్తమేవాస్మై లోకముచ్ఛిగ్ంషతి । యావదాదిత్యోఽస్తమేతి (౪), ఇతి ।**

పృశ్నీ తిష్ఠన్తి గమయతి శిగ్ంషేత్పఞ్చ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే షష్ఠోఽనువాకః ॥ ౬ ॥

అర్థము : అహః=అహస్సు, యజమాన దేవత్యం వై=యజమానుcడు దేవతగాcగలది కదా! రాత్రిః=రాత్రి, భ్రాతృవ్య దేవత్యా=శత్రువు దేవతగాc గలది. (యజమానః=యజమానుcడు,) అహ్నా=అహస్సుచే, రాత్రిమ్=రాత్రిని, ధ్యాయేత్=ధ్యానించవలెను. తత్=ఆ రాత్రిస్వరూపము, భ్రాతృవ్యస్య లోకమేవ=శత్రువుయొక్క లోకమునే, వృఙ్క్తే=విడిచిన దగుచున్నది. దివా=పగలు, వాచం విసృజేత్ యత్=యజమానుcడు వాక్కును విడుచుచో (మాట్లాడినచో), అహః=అహస్సును, భ్రాతృవ్యాయ=శత్రువుకొఱకు, ఉచ్ఛింషేత్=మిగిల్చినవాc డగును. నక్తమ్=రాత్రియందు, విసృజేత్ యత్ =విడుచుచో, రాత్రిమ్=రాత్రిని, భ్రాతృవ్యాయ=శత్రువుకొఱకు, ఉచ్ఛింషేత్ =మిగిల్చినవాc డగును. (తద్దోష పరిహారాయ=ఆ దోషము పోవుటకై,) అధివృక్షసూర్యే=ఆతపము (ఎండ) వృక్షము నాశ్రయించియుండగా, వాచమ్=వాక్కును, విసృజేత్=విడువవలెను. ఆదిత్యః=ఆదిత్యుcడు, యావత్=ఎంతవఱకు, అస్తమేతి=అస్తమ్ ఏతి=అస్తమించుచున్నాcడో! ఏతావన్తం లోకమేవ=ఈ యల్పకాలమునే, అస్మై=ఈ శత్రువుకొఱకు, ఉచ్ఛింషతి=విడిచినవాc డగును.

తాత్పర్యము : ''భూర్భువఃసువః'' అని అహస్సుచే రాత్రిని ధ్యానించి, యజమానుcడు 'సుబ్రహ్మోయమ్' అని ఆతపము వృక్షముపైని ఉన్న సమయమునపలుకవలెనని యీ శ్రుతి ధ్యానవాగ్విసర్జనములను విధించుచున్నది. అహస్సు ప్రకాశమును కలుగcజేయుచున్నవిధముగ యజమానుcడు దేవతలకొఱకు హవిస్సును ప్రకాశింపcజేయుచున్నాcడు కనుక అహస్సునకు యజమానుcడు దేవత యగుచున్నాcడు. ''పాప్మా భ్రాతృ

వ్యః'' అను శ్రుత్యంతరమువలన పాపము శత్రువని తెలియుటవలన పాపమునకు దేవహవిర్విరోధమువలనను, రాత్రికి ప్రకాశ రాహిత్యమువలను, రాత్రికి భ్రాతృవ్యుcడు (శత్రువు) అగుచున్నాcడు. కనుక అహస్సు యజమానదేవత్య మనియు, రాత్రి భ్రాతృవ్య దేవత్య మనియు నిచటc జెప్పcబడినది.

ఇట్లుండcగా యజమానుc డహోరూపమున రాత్రిని 'భూర్భువఃసువః' అని ధ్యానము చేయుచో ఆ ధ్యానముచే రాత్రిస్వరూపము శత్రువుయొక్క లోకమునే విడిచిన దగును. పగటియందుc గాని, రాత్రియందుc గాని యజమానుcడు పూర్వోక్త ధ్యానానంతరము 'సుబ్రహ్మోమ్' అని వాగ్విసర్జనము చేసినచో (ఉచ్చరించినచో) ఆ కాలము శత్రువునకు మిగిలిన దగును. అందువలన ఆ దోషము పోవుటకై ఆతపము భూమిని విడిచి వృక్షమువైని ఉండcగా వాగ్విసర్జనము చేయవలెను. అప్పుడు ఆ సమయమునుండి సూర్యాస్తమయమువఱకుc గల కాలమే అవశిష్ట మగును.

షష్ఠానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే సప్తమోఽనువాకః

1. మంత్రము : ప్రజాపతిః ప్రజా అసృజత । తాః సృష్టాః సమ్శ్లిష్యన్ । తా రూపేణానుప్రావిశత్ । తస్మాదాహుః । రూపం వై ప్రజాపతిరితి । తా నామ్నాఽనుప్రావిశత్ । తస్మాదాహుః । నామ వై ప్రజాపతిరితి । తస్మాదప్యమిత్రౌ సంగత్య । నామ్నా చేద్ధ్వయేతే (౧) । మిత్రమేవ భవతః, ఇతి ।

అవతారిక: షష్ఠానువాకమునందు ద్వాదశాహ దశమాహస్సునందు హోత్ర మంత్రములు విహితములైనవి. ఈ సప్తమానువాకమునందు కామ్యఫల సాధనత్వాభిప్రాయముతో సప్తహోత్ర మంత్రమును ప్రశంసించుటకై యిచట శ్రుతి ఉపాఖ్యానమును చెప్పుచున్నది.

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, ప్రజాః=ప్రజలను, అసృజత=సృజించెను. సృష్టాః తాః=సృజింపcబడిన యా ప్రజలు, సమ్శ్లిష్యన్=సంశ్లిష్టులైరి. సః=ఆ ప్రజాపతి, తాః=ఆ ప్రజలను, రూపేణ=రూపముతో, అనుప్రావిశత్=అనుసరించి ప్రవేశించెను. తస్మాత్=ప్రజాపతి రూపముతో ప్రజలలో ప్రవేశించుటవలన, రూపమ్=రూపము, ప్రజాపతిః వై=ప్రజాపతియే, ఇతి=అని, ఆహుః=అభిజ్ఞులు చెప్పుచున్నారు. నామ్నా=పేరుతో, తాః అనుప్రావిశత్=ఆ ప్రజలననుసరించి ప్రవేశించెను. తస్మాత్=ఆ నామముతో ప్రవేశించుటవలన, నామ=నామము, ప్రజాపతిః వై=ప్రజాపతియే, ఇతి=అని, ఆహుః=అభిజ్ఞులు చెప్పుచున్నారు. తస్మాత్=ఆ కారణమువలన, అమిత్రావపి=మిత్రులు కానివారు కూడ, సంగత్య=కలసికొని, నామ్నా=పేరుతో, ధ్వయేతే చేత్=ఆహ్వానించుకొనుచో, మిత్రమేవ=మిత్రులే, భవతః=అగుచున్నారు.

తాత్పర్యము : ప్రజాపతిచే సృజించcబడిన ప్రజలందఱు సంశ్లిష్టులైరి. రూప విశేషమును, నామ విశేషమును సృష్టించనందున ఒకవిధమే అయి, 'ఇతcడు దేవుcడు, ఇతcడు మనుష్యcడు, ఇది పశువు' అని యీ విధముగ విశేష వ్యవహార యోగ్యులు కాకుండిరి. అప్పుడు ప్రజాపతి విచారించి తాను స్వయముగనే రూప విశేషాకారముతోను, నామ విశేషాకారముతోను ఆ ప్రజలలో ప్రవేశించెను. కనుకనే నామరూపములకుc గల సర్వవస్తు వ్యాప్తినిc జూచి యా నామ రూపములకు ప్రజాపత్యాత్మకత్వమును చెప్పిరి. నామము ప్రజాపత్యాత్మకము కనుకనే, యిద్దఱు పురుషులు ఒకానొకప్పుడు మార్గమునందుc గాని, గ్రామాంతరమునందుc గాని కలసికొని, 'ఓ దేవదత్తా!, ఓ యజ్ఞదత్తా!' అని యీ విధముగ ఆ యా పేరులతో పరస్పరము పిలుచుకొనినచో అప్పుడు వారుభయులు మిత్రులగుచున్నారు. ప్రజాపతి సర్వమిత్రుcడు కనుక, తత్ప్రజాపత్యాత్మక నామము మిత్రత్వ సంపాదకమగుట యుక్తమే. కావుననే లౌకికులు 'సాప్తపదీనం సఖ్యమ్' అని చెప్పినారు.

2. మంత్రము : ప్రజాపతి ర్దేవాసురా నసృజత । స ఇన్ద్రమపి నాసృజత । తం దేవా అబ్రువన్ । ఇన్ద్రం నో జనయేతి । స ఆత్మన్నిన్ద్ర మపశ్యత్ । తమసృజత । తం త్రిష్టుగ్వీర్యం భూత్వాఽనుప్రావిశత । తస్య వజ్రః పఞ్చదశో హస్త ఆపద్యత । తేనోదయ్యాసురా నభ్యభవత్ (౨), ఇతి ।

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, దేవాసురాన్=దేవతలను, రాక్షసులను, అసృజత=సృజించెను. సః=ఆ ప్రజాపతి, ఇన్ద్రమపి=ఇంద్రునిc గూడ, నాసృజత=సృజించలేదు. (అపి శబ్దమువలన అసుర స్వామిని కూడ సృజించలేదని స్పష్టమగుచున్నది.) 'నః=మాకు, ఇన్ద్రమ్=ఇంద్రుని, జనయ=పుట్టించుము' ఇతి=అని, దేవాః =దేవతలు, తమ్=ఆ ప్రజాపతిని గూర్చి, అబ్రువన్=పలికిరి. సః=ఆ ప్రజాపతి, ఆత్మన్ =తనయందు, ఇన్ద్రమ్=ఇంద్రుని, అపశ్యత్=చూచెను. తమ్=ఆ యింద్రుని, అసృజత=సృజించెను. తమ్=ఆ యింద్రుని, త్రిష్టుక్ =త్రిష్టుక్ఛందో దేవత, వీర్యం భూత్వా=వీర్యరూపమై, ప్రావిశత్=ప్రవేశించెను. తస్య హస్తే=ఆ వీర్యవంతుcడైన యింద్రునియొక్క, హస్తే=హస్తమునందు, పఞ్చదశః వజ్రః=పదునైదు అంచులతోc గూడిన ఒక వజ్రము, ఆపద్యత=ఆవిర్భవించెను. సః=ఆ యింద్రుcడు, తేన=ఆ వజ్రముతోcగూడిన, హస్తమ్=హస్తమును, ఉదయ్య=ఎత్తి, అసురాన్=అసురులను, అభ్యభవత్=అభిభవించెను (తిరస్కరించెను).

తాత్పర్యము : ఇంతవఱకు సాధారణముగ నామ రూప సృష్టినిc జెప్పి శ్రుతి యిచట విశేషాకారమున ఇంద్రసృష్టినిc జెప్పుచున్నది. ప్రజాపతి దేవతలను, అసురులను సృష్టించి, దేవస్వామియైన యింద్రుని, అసుర స్వామినిc గూడ సృజించలేదు. అప్పుడు దేవతలు తమకు ఇంద్రుని పుట్టించుమని ప్రజాపతిని ప్రార్థించిరి. అనంతరము దేవతలచే ప్రార్థితుcడైన ప్రజాపతి స్వాత్మయందే ఉంటున్న యింద్రునిc జూచి యతనిని వెలుపల సృజించెను. త్రిష్టుక్ఛందో దేవత వీర్యరూపమై ఆ యింద్రుని ప్రవేశించెను. వీర్యవంతుడైన ఆ యింద్రుని హస్తమునందు పదునైదు అంచులతోc గూడిన ఒకానొక వజ్రము ప్రాదుర్భవించెను. ఇంద్రుc డా వజ్రముతోc గూడిన హస్తము నెత్తి యసురులను పరాభవించెను.

3. మంత్రము : య ఏ॒వం వేద॑ । అ॒భి భ్రా॑తృ॒వ్యా॑న్భవతి, ఇతి ।

అర్థము : యః=ఏ పురుషుcడు, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, వేద=తెలిసికొనెనో, సః=అతcడు, భ్రాతృవ్యాన్=శత్రువులను, అభిభవతి=తిరస్కరించును.

తాత్పర్యము : ఏతద్వేద మిచట శ్రుతి ప్రశంసించుచున్నది. ఈ పూర్వోక్త విధముగ తెలిసికొనిన యతcడు శత్రువుల నభిభవించును.

4. మంత్రము : తే దే॒వా అ॑సు॒రైర్విజి॑త్య । సు॒వర్గం॑ లో॒కమా॑యన్ । తే కమ॑ుష్మింల్లో॒కే వ్య॑క్షుధ్యన్ । తే కబ్రువన్ । అము॑తః

ప్రదా॑నం వా ఉపజిజీవిమే॑తి । తే స॒ప్తహో॑తారం య॒జ్ఞం విధా॑యాయాస్యమ్ । ఆజ్ఞీ॑రసం ప్రా॒హిణ్వ॑న్ ।

ఏతే॑నాము॒త్ర కల్పయే॑తి (౩) । తస్య వా ఇయం క్లప్తిః । య॒దిదం కించ । య ఏ॒వం వేద । కల్ప॑తే కస్మై ।

స వా అయం మ॑నుష్యే॒షు య॒జ్ఞః స॒ప్తహో॑తా । అము॒త్ర స॒ద్భ్యో దే॒వేభ్యో హ॒వ్యం వ॑హతి । య ఏ॒వం

వేద॑ । ఉ॒పై॑నం య॒జ్ఞో న॑మతి, ఇతి ।

అర్థము : తే దేవాః=ఆ దేవతలు, అసురైః (సహ)=అసురులతోc గూడ, విజిత్య=(జరిగిన) యుద్ధమునందు విజయమును పొంది, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, ఆయన్=పొందిరి. తే=ఆ దేవతలు, అముష్మిన్ లోకే= స్వర్గలోకమునందు, వ్యక్షుభ్యన్=విశేషముగ క్షుభితులైరి. అముతః ప్రదానం వై ఉపజిజీవిమ ఇతి=స్వర్గమునకు పరోక్షమైన భూలోకమున ఈయcబడు హవిస్సునే ఆశ్రయించి జీవించుదమని, తే=ఆ దేవతలు, అబ్రువన్=పరస్పరము మాటలాడుకొనిరి. తే=ఆ దేవతలు, సప్తహోతారం యజ్ఞమ్=సప్తహోత్ర మంత్ర సాధ్యమైన యజ్ఞమును, విధాయ=విధించి, 'ఏతేన=ఈ సప్తహోత్ర యజ్ఞముచే, అముత్ర=భూలోకమందు, కల్పయ=అనుష్ఠానము చేయుము'. ఇతి=అని, ఆఙ్గీరసమ్=అంగిరో గోత్ర సముత్పన్నుcడైన అయాస్య నామకుcడైన ఋషిని, ప్రాహిణ్వన్=పంపిరి.

యత్ ఇదం కించ=ఏ యీ కొంచె మనుష్యానవము,(లోకే దృశ్యతే=లోకమునందు కనcబడుచున్నదో,) ఇయమ్=ఇది, తస్యక్లుప్తిఃవై=ఆ అయాస్య నామక మహర్షియొక్క ప్రవర్తనయే. యః=ఏ పురుషుcడు, ఏవం వేద=ఈ విధముగ మునియొక్క ప్రవర్తనను (క్లప్తిని) తెలిసికొనెనో, అస్మై కల్పతే=అతనికొఱకు అనుష్ఠానము బాగుగ ప్రవర్తించును. సః అయం సప్తహోతా యజ్ఞఃవై=ఆ యీ సప్తహోత్ర మంత్ర సాధ్యయజ్ఞమే, మనుష్యేషు=మనుష్యులయందు, (ప్రవృత్తఃసన్=ప్రవర్తించుచున్న దగుచు,) అముత్ర=స్వర్గలోకమునందు, సద్భ్యఃఉంటున్న, దేవేభ్యఃదేవతలకొఱకు, హవ్యమ్=హవిస్సును, వహతి=పొందించుచున్నది (వహించుచున్నది). యః=ఏ పురుషుcడు, ఏవం వేద=ఈ విధముగ సప్తహోత్ర యజ్ఞ మహిమను తెలిసికొనెనో, ఏనమ్=ఈ తెలిసికొనినవానిని, యజ్ఞఃయజ్ఞము, ఉపనమతి=పొందుచున్నది. అతcడు యజ్ఞానుష్ఠాన సమర్థుc డగునని యర్థము.

తాత్పర్యము : ఇచట శ్రుతి సప్తహోత్ర మంత్రమును ప్రశంసించుచున్నది. దేవతలు ఇంద్ర సాహాయ్య వశమున అసురులను యుద్ధమునందు జయించి స్వర్గమును పొంది, యచట విశేషముగ ఆకలిcజెందినవారై పరస్పర మీ విధముగ మాటలాడుకొనిరి. -'ఈ స్వర్గము కర్మభూమి కాదు కనుక, భోగ్యవస్తు సంపాదన స్థానము కాదు. ఆ కారణమువలన మనుష్య లోకమునందీయcబడుచున్న హవిస్సు నాశ్రయించి జీవించుదము' అని, యాలోచించి సప్తహోత్ర మంత్ర సాధ్యమైన యజ్ఞము నొకదానిని నిర్మించి యీ యజ్ఞమును మనుష్యలోకమునం దనుష్ఠించుమని అంగిరో గోత్రసముత్పన్నుcడైన అయాస్య నామక మహర్షితోc జెప్పి యతనిని భూలోకమునకు పంపిరి.

కావున లోకమునందు కనcబడుచున్న యనుష్ఠాన మంతయు ఆ అయాస్య నామక మహర్షియొక్క ప్రవర్తనయే. ఈ విధముగ మహర్షియొక్క క్లప్తిని (ప్రవర్తనను) తెలిసికొనిన యతని యనుష్ఠానము బాగుగ ప్రవృత్తమగును. ఆ సప్తహోత్ర మంత్ర సాధ్య యజ్ఞమే మనుష్యులయందు ప్రవృత్తమగుచు స్వర్గలోక నివాసులైన దేవతలకు హవిస్సు నొసగుచున్నది. ఈ విధముగసప్తహోత్ర యజ్ఞ మహిమ నెఱిగిన యతcడు యజ్ఞానుష్ఠాన సమర్థుc డగును.

5. మంత్రము : సో ऽమన్యత। అభి వా ఇమే ऽస్మాల్లోకాదముం లోకం కమిష్యన్త ఇతి। స వాచస్పతే హృదితి వ్యాహరత్। తస్మాత్పుత్రో హృదయమ్। తస్మా దస్మాల్లోకాదముం లోకం నాభికామయన్తే। పుత్రో హి హృదయమ్ (౪), ఇతి।

హ్యేతే అభవత్కల్పయేతేతీతి చత్వారి చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే సప్తమో ऽనువాకః ॥౭॥

అర్థము : ఇమే=ఈ మనుష్యులు, అస్మాత్ లోకాత్=ఈ భూ లోకమునుండి, అముం లోకమ్=స్వర్గ లోకమును, అభికమిష్యన్తఃవై=అంతటను కోరుచున్నవారే, ఇతి=అని, సః=మనుష్య లోకమునందు యజ్ఞ ప్రవర్తకుఁడైన ఆ అయాస్య మహర్షి, అమన్యత=తలఁచెను. సః=ఆ మహర్షి, ''వాచస్పతే హృత్'' ఇతి=''వాచస్పతే హృత్'' అను గ్రహభాగ మంత్రమును, వ్యాహరత్=ఉచ్చరించెను. తస్మాత్=ఆ కారణమువలన, పుత్రఃహృదయమ్=పుత్ర విషయమే అయిన చిత్తము, (లోకే=లోకమునందు, సర్వదా=ఎల్లప్పుడు, ప్రవర్తతే=ప్రవర్తించుచున్నది.) తస్మాత్=ఆ కారణమువలన, అస్మాత్లోకాత్=ఈ భూ లోకమునుండి, అముం లోకమ్=స్వర్గ లోకమును, న అభికామయన్తే=అంతటను కోరుటలేదు. పుత్రః=పుత్రుఁడు, హృదయం హి=చిత్తస్వరూపుఁడు కదా!

తాత్పర్యము : ఇచట శ్రుతి ''వాచస్పతే హృద్విధే నామన్'' అను చతుర్థోత్త మంత్రశేషమైన గ్రహభాగ మంత్రమును ప్రశంసించుచున్నది. మనుష్య లోకమందు యజ్ఞప్రవర్తకుఁడైన అయాస్య ముని యీవిధముగ నాలోచించెను.- 'ఈ మనుష్యులందఱు తమకు స్వర్గము కావలెనని (స్వర్గో మే భూయా దితి') కోరుచున్నవారై యజ్ఞము ననుష్ఠించఁగలరు. పుత్రుల నుత్పాదింపఁజేయరు. దానివలన సంతతి విచ్ఛేదము కలుగఁగా స్వర్గవాసులైన దేవతలకు హవిర్భాగము కూడ విచ్ఛిన్నము కాఁగలదు' అని యాలోచించి తత్పరిహారమునకై ''వాచస్పతే హృద్విధే'' ఇత్యాది గ్రహభాగ మంత్రము నుచ్చరించెను. అందు మనోవాచియైన హృచ్ఛబ్దముచే మనఃకార్యమైనపుత్రుఁడు వివక్షచేయఁబడెను. ఈ మంత్రమందు పుత్రవివక్షచే హృచ్ఛబ్దము వివక్షిత మగుటవలన లోకమునందు పుత్రవిషయ చిత్తమే ప్రవర్తించుచున్నది. మనుష్యులు పుత్రాసక్త చిత్తులగుటవలన ప్రధానముగ పుత్రులనే కోరుచున్నవారై స్వర్గలోకము నత్యంతము కోరుటలేదు. కనుకనే సంతాన విచ్ఛేదము, దేవహవిర్విచ్ఛేదమును కలుగవు. ఆ విధముగ తన్మంత్రశేషమందు ''మా దైవ్యస్తన్తుశ్ఛేది మా మనుష్యః'' అని ఆమ్నాతమైనది.

సప్తమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే అష్టమోఽనువాకః

1. మంత్రము : దేవా వై చతుర్హోతృభిర్యజ్ఞ మతన్వత । తే వి పాప్మనా భ్రాతృవ్యేణాజయన్త । అభి సువర్గం లోక మజయన్ । య ఏవం విద్వాగ్ం శ్చతుర్హోతృభిర్యజ్ఞం తనుతే । వి పాప్మనా భ్రాతృవ్యేణ జయతే । అభి సువర్గం లోకం జయతి, ఇతి ।

అవతారిక: సప్తమానువాకమునందు సప్తహోత్ర మంత్ర సాధ్య యజ్ఞప్రశంస చేయఁబడినది. హోత్ర మంత్రములకు సోమయజ్ఞాంగత్వ మీ యష్టమానువాకమునం దభిహిత మగుచున్నది. అందు ప్రథమమున సామాన్యముగ యజ్ఞసంబంధము నీ శ్రుతి విధించుచున్నది.

అర్థము : దేవాఃదేవతలు, చతుర్హోతృభిః వై=''పృథివీ హోతా'' ఇత్యాది హోత్ర మంత్రములచేతనే యజ్ఞమ్ అతన్వత=యజ్ఞము ననుష్ఠించిరి. తే=ఆ దేవతలు, పాప్మనా భ్రాతృవ్యేణ=పాప రూప శత్రువుచే, వ్యజయన్త=వియుక్తులైరి. సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, అభిజయన్=అంతటను జయించిరి. యఃఏ యజమానుఁడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, చతుర్హోతృభిః=హోత్ర మంత్రములచే, యజ్ఞమ్=యజ్ఞమును, తనుతే=విస్తరింపఁజేయుచున్నాఁడో (అనుష్ఠించుచున్నాఁడో), సఃఅతఁడు, పాప్మనా భ్రాతృవ్యేణ=పాపరూప శత్రువుచే (శత్రువును), జయతే=జయించుచున్నాఁడు. సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, అభిజయతి=అంతటను జయించుచున్నాఁడు.

తాత్పర్యము : ఏకవచనాంతమైన చతుర్హోతృ శబ్దము ''పృథివీ హోతా'' అను మంత్రమునే చెప్పుచున్నది. బహువచనాంతమైన చతుర్హోతృ శబ్దము మాత్రము హోత్రమంత్రముల నన్నింటిని చెప్పుచున్నది. దేవతలు హోత్రమంత్రములచే యజ్ఞము ననుష్ఠించుచున్నవారై (విస్తరింపఁజేయుచున్నవారై) పాపరూప శత్రువుచే వియుక్తులై యీ లోకమునందు జయమును పొందిస్వర్గమును కూడ జయించిరి. ఆ విధముగ నితరుఁడు కూడ లోకద్వయమును జయించును.

2. మంత్రము : షడ్ధోత్రా ప్రాయణీయ మాసాదయతి । అముష్మై వై లోకాయ షడ్ధోతా । ఘ్నన్తి ఖలు వా ఏతత్సోమమ్। యదభిషుణ్వన్తి (౧) । ఋజుధైవైనమముం లోకం గమయతి । చతుర్హోత్రా ఽకతిథ్యమ్ । యశో వై చతుర్హోతా । యశ ఏవా ఽకత్మన్ధత్తే । పఞ్చహోత్రా పశుముపసాదయతి । సువర్గ్యో వై పఞ్చహోతా । యజమానః పశుః । యజమానమేవ సువర్గం లోకం గమయతి। గ్రహాన్గృహీత్వా సప్తహోతారం జుహోతి। ఇన్ద్రియం వై సప్తహోతా (౨) । ఇన్ద్రియమేవా ఽకత్మన్ధత్తే, ఇతి ।

అర్థము : షడ్ధోత్రా = ''సూర్యం తే చక్షుః'' అను షడ్ధోత్ర మంత్రముచే, ప్రాయణీయమ్ = ప్రాయణీయేష్టికి సంబంధించిన హవిస్సును, ఆసాదయతి = వేదియందు ఆసాదనము చేయవలెను (ఉంచవలెను). అముష్మై లోకాయ వై = స్వర్గ లోకముకొఱకే, షడ్ధోతా = షడ్ధోత్ర మంత్రము, (ప్రవృత్తః = ప్రవృత్త మైనది). యత్ అభిషుణ్వన్తి = ఏ సోమము నభిషవము చేయుచున్నారో, ఏతత్ సోమమ్ = ఈ సోమమును, ఘ్నన్తి ఖలు వై = హింసించుచున్నారే కదా! ఋజుధైవ = సరియైన మార్గము చేతనే, అముం లోకమ్ = స్వర్గ లోకమును, గమయతి = ఈ షడ్ధోత్ర మంత్రము యజమానుని స్వర్గ లోకమునకు పొందించుచున్నది.

చతుర్హోత్రా = ''పృథివీ హోతా'' అను చతుర్హోత్ర మంత్రముచే, ఆతిథ్యమ్ = ఆతిథ్యేష్టి సంబంధియైన హవిస్సును, ఆసాదయతి = వేదియం దాసాదనము చేయవలెను. చతుర్హోతా = చతుర్హోత్ర మంత్రము, యశః వై = యశోహేతువే. సః = ఆ యజమానుఁడు, యశః ఏవ = యశస్సునే, ఆత్మన్ = తనయందు, ధరించుచున్నాఁడు. పఞ్చహోత్రా = ''అగ్నిర్హోతా'' అను పంచహోత్ర మంత్రముచే, పశుమ్ = అగ్నీషోమీయ పశు సంబంధి హవిస్సును, ఉపసాదయతి = వేదియందు ఉపసాదనము చేయవలెను (ఉంచవలెను). యజమానః = యజమానుఁడు, పశుః = యజమాన నిష్క్రయణార్థ మగుటవలన పశుస్వరూపుఁడు. (అతః = ఈ కారణమువలన, అయమ్ = పంచహోత్ర మంత్రము,) యజమానమేవ = యజమానునే, సువర్గం లోకమ్ = స్వర్గ లోకమును, గమయతి = పొందించుచున్నది.

గ్రహాన్ = ఐంద్ర వాయవాది గ్రహములను, గృహీత్వా = తీసికొని, సప్తహోతారం జుహోతి = ''మహాహవిర్హోతా'' అను సప్తహోత్ర మంత్రముచే హోమము చేయవలెను. సప్తహోతా = సప్తహోత్ర మంత్రము, ఇన్ద్రియం వై = ఇంద్రియ సామర్థ్య సాధన మగుటవలన ఇంద్రియ స్వరూపమే. (అనేన = ఈ హోమముచే, అయమ్ = ఈ యజమానుఁడు,) ఇన్ద్రియమేవ = ఇంద్రియ సామర్థ్యమునే, ఆత్మన్ = తనయందు, ధత్తే = ధరించుచున్నాఁడు.

తాత్పర్యము : ఈ శ్రుతి ప్రతి హోత్రమంత్రమునకు విశేషముగ యజ్ఞసంబంధమును విధించుచున్నది. యజ్ఞకర్త షడ్ధోత్ర మంత్రముచే ప్రాయణీయేష్టి హవిస్సును, వేదియం దాసాదనము చేయవలెను. ''సూర్యం తే చక్షుః'' అను షడ్ధోత్ర మంత్రము స్వర్గముకొఱకు ప్రవృత్త మైనది. అది యెట్లనఁగా - సోమాభిషవ రూప హననము సోమయాగమునందు చేయఁబడుచుండును. ఆ హనన రూప ప్రత్యవాయమును పరిహరించి ఋజుమార్గముననే నరకలోకమును పరిత్యజించి యీ మంత్రము ఈ యజమానుని ఋజుమార్గము చేతనే స్వర్గమునకు చేర్చును. కనుక ఈ షడ్ధోత్ర మంత్రము స్వర్గమునకై ప్రవృత్త మైనదని యర్థము.

ఈ విధముగనే యజ్ఞకర్త ''పృథివీ హోతా'' అను చతుర్హోత్ర మంత్రముచే ఆతిథ్యేష్టి సంబంధ హవిస్సును వేదియం దాసాదనము చేయవలెను. ఈ చతుర్హోత్ర మంత్రము యశోహేతు వగుటవలన యజమానునియందు యశస్సునే సంపాదించును. అగ్నీషోమీయ పశు హవిస్సును ''అగ్నిర్హోతా'' అను పంచహోత్ర మంత్రముచే వేదియం దుపసాదనము చేయవలెను. ఆ పంచహోత్ర మంత్రము స్వర్గ సాధన మగుటవలన, పశువు యజమాన నిష్క్రయణార్థ మగుటవలనను యజమానుని స్వర్గమునకు పొందించును. ఐంద్ర వాయవాది గ్రహములను గ్రహించిన యనంతరము ''మహాహవిర్హోతా'' అను సప్తహోత్ర మంత్రముచే హోమము చేయవలెను. ఆ సప్తహోత్ర మంత్రము ఇంద్రియ సామర్థ్య సాధన మగుటవలన యజమానునియందు ఇంద్రియ సామర్థ్యమును సంపాదించును.

3. మంత్రము : **యో వై చతుర్హోతృ ణానుసవనం తర్పయతి । తృప్యతి ప్రజయా పశుభిః । ఉపైనగ్ం సోమపీథో నమతి । బహిష్పవమానే దశహోతారం వ్యాచక్షీత । మాధ్యందినే పవమానే చతుర్హోతారమ్ । ఆర్భవే పవమానే పఞ్చహోతారమ్ । పితృయజ్ఞే షడ్హోతారమ్ । యజ్ఞాయజ్ఞియస్య స్తోత్రే సప్తహోతారమ్ । అనుసవన మేవైనాగ్ం స్తర్పయతి (౩) । తృప్యతి ప్రజయా పశుభిః ఉపైనగ్ం సోమపీథో నమతి, ఇతి ।**

అర్థము : యఃవై=ఏ యజమానుడైతే, చతుర్హోతౄన్=చతుర్హోతృ మంత్రాభిమాని దేవతలను, అనుసవనమ్=ప్రాతఃసవనాదులైన సవనముల ననుసరించి, తర్పయతి=ఆ యా మంత్రముల ప్రయోగముచే తృప్తిపఱచుచున్నాడో, సఃఆ యజమానుడు, ప్రజయా=సంతానముచేతను, పశుభిఃపశువులచేతను, తృప్యతి=తృప్తుడగుచున్నాడు. ఏనమ్=తృప్తుడైన యీ యజమానుని, సోమపీథఃఉత్తర క్రతు గత సోమపానము, ఉపనమతి=పొందుచున్నది. (తస్మాత్=ఆ కారణమువలన, సఃఆ యజమానుడు,) బహిష్పవమానే=బహిష్పవమాన స్తోత్ర కాలమందు, దశహోతారమ్=దశహోతృ మంత్రమును, వ్యాచక్షీత=పఠించవలెను.

మాధ్యందినే పవమానే=మాధ్యందిన సవన పవమాన స్తోత్ర కాలమందు, చతుర్హోతారమ్=చతుర్హోతృ మంత్రమును, వ్యాచక్షీత=పఠించవలెను. ఆర్భవే పవమానే=ఆర్భవ పవమాన స్తోత్ర కాలమందు, పఞ్చహోతారమ్=పంచహోతృ మంత్రమును, వ్యాచక్షీత. పితృయజ్ఞే=పితృయజ్ఞ సమయమునందు, షడ్హోతారమ్=షడ్హోతృ మంత్రమును, వ్యాచక్షీత. యజ్ఞాయజ్ఞియస్య=యజ్ఞాయజ్ఞియ సామముయొక్క, స్తోత్రే=స్తోత్ర కాలమందు, సప్తహోతారమ్=సప్తహోతృ మంత్రమును, వ్యాచక్షీత. అనుసవనమ్=ఆ యా సవనముల ననుసరించి, ఏనాన్=ఈ హోతృ మంత్రాభిమాని దేవతలను, తర్పయతి=తత్తన్మంత్ర ప్రయోగముచే తృప్తులను చేయవలెను. సఃఆ యజమానుడు, ప్రజయా, పశుభిఃతృప్యతి. ఏనమ్, సోమపీథఃఉపనమతి. (ఈ పదములకర్థము ప్రారంభమున వ్రాయబడినది.)

తాత్పర్యము : ఇచట శ్రుతి సవనములందు హోతృమంత్ర ప్రయోగమును విధించుచున్నది. సోమయాగము ననుష్ఠించు యజమానుడు చతుర్హోత్రాది మంత్రాభిమానులైన దేవతలను ఆ యా మంత్రముల ప్రయోగముచే తృప్తులను చేయవలెను. అట్లు చేయుటవలన యజమానుడు కూడ సంతానముచేతను, పశువులచేతను తృప్తుడై ఉత్తర క్రతు గతమైన సోమపానమును పొందును. ఆ కారణమువలన యజమానుడు బహిష్పవమానాది స్తోత్రాది కాలమునందు గ్రహమంత్ర భాగసహితములైన హోతృమంత్రములను పఠించవలెను. శేషము అర్థమునందు వివరించబడినది. పితృయజ్ఞమునందు మంత్ర ప్రయోగము ''సన్నేషు నారాశగ్ంసేషు'' అను కల్పసూత్రమునందు వివరించబడినది. ఉపసంహారమును సూచించుటకై అనుసవన మిత్యాదికము పునరుక్తమైనది.

4. మంత్రము : **దేవా వై చతుర్హోతృభిః సత్రమాసత । ఋద్ధిపరిమితం యశస్కామాः । తే ऽబ్రువన్ । యన్నः ప్రథమం యశ ఋచ్ఛాత్ । సర్వేషాం నస్తత్సహ ऽऽసదితి। సోమశ్చతుర్హోత్రా । అగ్నిः పఞ్చహోత్రా । ధాతా షడ్హోత్రా (౪) । ఇన్ద్రः సప్తహోత్రా । ప్రజాపతి ర్దశహోత్రా । తేషాగ్ం సోమగ్ం రాజానం యశ ఆర్ఛత్, ఇతి ।**

అర్థము : దేవాः వై=సోమాగ్న్యాది దేవతలే, ఋద్ధిపరిమితం యశః=ధనాది సమృద్ధిచే పరిమితమైన యశస్సును, కామాः=కోరుచున్నవారై, చతుర్హోతృభిः=చతుర్హోత్రాది మంత్రములచే, సత్రమ్ ఆసత=సత్ర మనెడి యాగము ననుష్ఠించుటకై యారంభించిరి. 'నः=మనలో, యమ్=ఎవనిని, ప్రథమమ్=ప్రథమమున, యశః=ధన సమృద్ధమైన యశస్సును, ఋచ్ఛాత్ యత్=పొందునో, తత్=ఆ యశస్సు, నः సర్వేషామ్=మనకందఱకు, సహ అసత్ ఇతి=సాధారణ మగుఁగాక' అని, తే=ఆ సోమాగ్న్యాది దేవతలు, అబ్రువన్=పరస్పరము మాటలాడుకొనిరి.

సోమః=సోముఁడు, చతుర్హోత్రా=చతుర్హోత్ర మంత్రముచేతను, అగ్నిః=అగ్ని, పఞ్చహోత్రా=పంచహోత్ర మంత్రముచేతను, ధాతా=ధాత (బ్రహ్మ), షడ్హోత్రా=షడ్హోత్ర మంత్రముచేతను, ఇన్ద్రః=ఇంద్రుఁడు, సప్తహోత్రా=సప్తహోత్ర మంత్రముచేతను, ప్రజాపతిः=ప్రజాపతి, దశహోత్రా=దశహోత్ర మంత్రముచేతను, సత్రమ్ ఆసత=సత్రయాగము ననుష్ఠించిరి. తేషామ్=ఆ సోమాది దేవతలలో, సోమగ్ం రాజానమ్=సోమరాజును, యశః=ధనాది సమృద్ధియుక్తమైన యశస్సు, ఆర్ఛత్=పొందెను.

తాత్పర్యము : ఇచట శ్రుతి యజ్ఞాంగములుగా విహితములైన హోత్రమంత్రములను ప్రశంసించుచున్నది. సోమాగ్న్యాది దేవతలు ధనాది సమృద్ధితోఁ గూడిన యశస్సును కోరుచున్నవారై సత్ర యాగము ననుష్ఠింప నారంభించిరి. అప్పుడు వా రీ విధముగ పరస్పరము మాటలాడుకొనిరి.- 'మనలో ప్రథమమున ఎవనిని ధన సమృద్ధి యుక్త యశస్సు పొందునో, అతనియొక్క ఆ ధన సమృద్ధి యుక్త యశస్సు మన కందఱకు సాధారణము కావలెను.' అనంతరము సోమాదులు యథాయథముగ (అర్థమునందు వివరించిన విధముగ) హోత్రమంత్రముల ననుష్ఠించిరి. అప్పుడు వారిలో సోమరాజునే ప్రథమమున ధనాది సమృద్ధ యశస్సు పొందినది.

5. మంత్రము : **తన్న్యకామయత । తేనాపాక్రామత్ । తేన ప్రలాయ మచరత్ । తం దేవాः ప్రైషైः ప్రైషమైచ్ఛన్ । తత్రైషాణాం ప్రైషత్వమ్ । నివిద్భిర్న్యవేదయన్ । తన్నివిదాం నివిత్త్వమ్ (౫) । ఆప్రీభి రాప్నువన్ । తదాప్రీణామాప్రిత్త్వమ్ । తమఘ్నన్ । తస్య యశో వ్యగృహ్ణత।తే గ్రహా అభవన్ । తద్గ్రహాణాం గ్రహత్వమ్। యస్యైవం విదుషో గ్రహా గృహ్యన్తే । తస్య త్వేవ గృహీతాः, ఇతి ।**

అర్థము : (సోమః=సోమరాజు,) తత్=ఆ ధనయుక్త యశస్సును, న్యకామయత=మిక్కిలి (అధికముగ) కాంక్షించెను. తేన=ఆ ధనయుక్త యశస్సుతో, అపాక్రామత్=(పాఱి) తొలగిపోయెను. తేన=ఆ యశస్సుతో, ప్రలాయమ్ అచరత్=ప్రకర్షముగ లీనత్వము నొందెను (దాగెను). తమ్=ఆ సోమరాజును గూర్చి, దేవాః=దేవతలు, ప్రైషైః=''హోతా యక్షత్'' ఇత్యాది ప్రైష మంత్రములచే, ప్రైషమ్=ప్రకృష్టమైన అన్వేషణమును, ఐచ్ఛన్=కోరిరి. తత్=ఆ ప్రకృష్టాన్వేషణమువలన, ప్రైషాణామ్=ప్రైష మంత్రములకు, ప్రైషత్వమ్='ప్రేష్యతే ఏభిః ఇతి ప్రైషః'='ఈ మంత్రములచే ప్రకృష్టముగ అన్వేషింపబడుచున్నది' అను వ్యుత్పత్తిచే, 'ప్రైష' అను పేరు, (సిధ్యతి=సిద్ధించుచున్నది).

నివిద్భిః=''అగ్నే మహానసి'' ఇత్యాది నివిన్మంత్రములచే, న్యవేదయన్=అచ్చటచ్చట ఎక్కువగా దెలియబఱచిరి. తత్=ఆ యావేదనమువలన, నివిదామ్=నివిన్మంత్రములకు, నివిత్త్వమ్='నివేద్యతే ఏభిః'=ఈ మంత్రములచే దెలియబఱచబడుచున్నది అను వ్యుత్పత్తిచే 'నివిత్' అను పేరు సిధ్యతి=సిద్ధించుచున్నది. ఆప్రీభిః=''సమిద్ధో అథ మనుషో దురోణే'' ఇత్యాదులైన ఆప్రీ మంత్రములచే, ఆప్నువన్=సోమరాజును పొందిరి. తత్=ఆ ప్రాప్తివలన, ఆప్రీణామ్=ఆప్రీ మంత్రములకు, ఆప్రిత్వమ్=''ఆప్య (ప్రీయ)తే ఏభిః'' ఇతి='ఈ మంత్రములచే పొందబడుచున్నది' అను వ్యుత్పత్తిచే, ఆప్రిత్వమ్='ఆప్రి' అను పేరు, (సంపన్నమ్=సంపన్నమైనది.)

తమ్=ఆ సోమరాజును, అఘ్నన్=సంహరించిరి. తస్య=ఆ సోమరాజుయొక్క, యశః=ధనాది యుక్త యశస్సును, వ్యగృహ్ణత=విభజించి గ్రహించిరి. తే=ఆ విభజింపబడిన భాగములు, గ్రహాః=ఐంద్ర వాయవాది గ్రహములుగా, అభవన్=అయినవి. తత్=ఆ గ్రహణమువలన, గ్రహాణామ్=ఐంద్ర వాయవాది గ్రహములకు, గ్రహత్వమ్='గృహ్యన్తే ఇతి గ్రహాః'='గ్రహింపబడుచున్నవి' అను వ్యుత్పత్తిచే గ్రహ నామము, సంపన్నమ్=సంపన్నమైనది. ఏవం విదుషః=ఈ విధముగ తెలిసికొనుచున్న, యస్య=ఏ యజమానునకు, గ్రహాః=గ్రహములు, గృహ్యన్తే=గ్రహింపబడుచున్నవో, తస్య త్వేవ=అతనికే, గృహీతాః=గ్రహములు ముఖ్యముగ గ్రహింపబడిన వగుచున్నవి.

6. మంత్రము : **తే ఽబ్రువన్। యో వై నః శ్రేష్ఠో ఽభూత్ (౬)। తమవధిష్మ। పునరిమగ్ం సువామహా ఇతి। తం ఛన్దోభి రసువన్త। తచ్ఛన్దసాం ఛన్దస్త్వమ్। సామ్నా సమానయన్। తత్సామ్నాం సామత్వమ్। ఉత్తైరుదస్థాపయన్। తదుక్థానా ముక్థత్వమ్। య ఏవం వేద। ప్రత్యేవ తిష్ఠతి (౭)। సర్వమాయురేతి, ఇతి।**

అర్థము : 'యః వై=ఏ సోమరాజైతే, నః=మనలో, శ్రేష్ఠః అభూత్=శ్రేష్ఠుడాయెనో, తమ్=అతనిని, అవధిష్మ=సంహరించితిమి. పునః=మఱల, ఇమమ్=ఈ సోమరాజును, సువామహై=పుట్టింతుము' ఇతి=అని, తే=ఆ దేవతలు, అబ్రువన్=పరస్పరము మాటలాడుకొనిరి. తమ్=ఆ సోమరాజును, ఛన్దోభిః=గాయత్ర్యాది చ్ఛందస్సులచే, అసువన్త=పుట్టించిరి. తత్=ఆ యుత్పాదనమువలన, ఛన్దసామ్=ఛందస్సులకు, ఛన్దస్త్వమ్='ఉత్పాదన విషయా ఛన్దసీచ్ఛా సిధ్యత్యభిరితి ఛన్దః'='ఉత్పాదన విషయమైన

ఇచ్ఛ ఈ గాయత్ర్యాది చ్ఛందస్సులచే సిద్ధించుచున్నది' అను వ్యుత్పత్తిచే ఛందోనామము సంపన్నమ్=సంపన్న మైనది.

సామ్నా=సామముచే, సమానయన్=సోమరాజును తెచ్చిరి. తత్=ఆ సమానయనమువలన, సామ్నామ్= సామములకు, సామత్వమ్= 'సమానీయతే అనేనేతి సామ' = 'దీనిచే తీసికొనిరాcబడుచున్నది కనుక సామము' అను వ్యుత్పత్తిచే 'సామము' అను పేరు, సిధ్యతి=సిద్ధించుచున్నది. ఉష్ణైఃఉష్ణ నామక శత్రుములచే, ఉదస్థాపయన్=భూమియందుపవిష్టమైయున్న సోమరాజును లేవనెత్తిరి. తత్=ఆ యుత్థాపనమువలన, ఉక్థానామ్=ఉక్థ నామక శత్రుములకు, ఉక్థత్వమ్= 'ఉత్థాప్యతే సోమో ఽనేనేతి సోమఃఁ = 'దీనిచే సోమము లేవనెత్తcబడుచున్నది కనుక ఉక్థము' అను వ్యుత్పత్తిచే ''ఉక్థము'' అను పేరు, నిష్పన్నమ్=ఏర్పడినది. యఃఏపురుషుcడు, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, వేద=తెలిసికొనుచున్నాcడో, సఃఅతcడు, ప్రతితిష్ఠత్యేవ=నిశ్చయముగ ప్రతిష్ఠితుc డగుచున్నాcడు. సర్వమ్ ఆయుఃసంపూర్ణాయువును, ఏతి=పొందుచున్నాcడు.

తాత్పర్యము : గ్రహ ప్రసంగ వశమున ఇచట శ్రుతి ఛందస్సామోక్థములను ప్రశంసించుచున్నది. ఆ దేవతలు పరస్పర మీ విధముగ విచారణచేసిరి.- 'మనలో శ్రేష్ఠుడైన సోమరాజును సంహరించితిమి. అది మహాదోషము (మిక్కిలి యనుచితము). అందువలన మఱల నీ సోమరాజు నుత్పాదింపcజేయుదము' అని యా సోమరాజును గాయత్ర్యాది చ్ఛందస్సులచే నుత్పాదింపcజేసిరి. కనుకనే గాయత్ర్యాది చ్ఛందస్సులకు ఛందో నామ మేర్పడినది. అనంతర మా సోమరాజును సామముచే తీసికొనివచ్చిరి. అందువలననే సామములకు సామ నామము సిద్ధించినది. ఉక్థ నామక శత్రు సామర్థ్యముచే భూమియం దుపవిష్టమైయున్న ఆ సోమమును లేవనెత్తిరి. కనుక ఉక్థములకు 'ఉక్థము' అను పేరు కలిగినది. ఈ విధమును తెలిసికొనిన యతcడు ప్రతిష్ఠితుc డగును. మఱియు సంపూర్ణాయువు నొందును. ఛందస్సామోక్థముల వ్యుత్పత్త్యర్థములు అర్థమునందు వివరించcబడినవి.

7. మంత్రము : **సోమో వై యశఃఁ । య ఏవం విద్వాన్త్సోమ మాగచ్ఛతి । యశ ఏవైనమృచ్ఛతి । తస్మాదాహుఃఁ । యశ్చైవం వేద । యశ్చ న । తావుభౌ సోమ మాగచ్ఛతఃఁ । సోమో హి యశఃఁ । తం త్వా వ యశ ఋచ్ఛతీత్యాహుఃఁ । యఃఁ సోమే సోమం ప్రాహేతి । తస్మాత్సోమే సోమఃఁ ప్రోచ్యఃఁ । యశ ఏవైనమృచ్ఛతి (౮), ఇతి । అభిషుణ్వన్తి సప్తహోతా తర్పయతి షడ్ధోత్రా నివిత్త్వ మధూత్తిష్ఠతి ప్రహితి ద్వే చ ।**

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ద్వితీయ ప్రపాఠకే అష్టమో ఽనువాకఃఁ ॥౮ ॥

అర్థము : సోమఃసోమయాగము, యశఃవైయశో రూపమే. యఃఏ పురుషుcడు, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్=తెలిసికొనినవాcడో, సఃఅతcడు, సోమమ్=సోమయాగ స్థానమును గూర్చి, ఆగచ్ఛతి=రావలెను. ఏనమ్=ఇతనిని, యశఃయశస్సు, ఋచ్ఛత్యేవ=నిశ్చయముగ పొందుచున్నది. తస్మాత్=ఆ కారణమువలన, ఆహుఃఇతcడభిజ్ఞుcడు, మహాత్ముcడును అని సర్వ జనులు చెప్పుచున్నారు.

చ=మఱియు, యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, వేద=తెలిసికొనెనో, చ=మఱియు, యః=ఏ పురుషుఁడు, న వేద=తెలిసికొనలేదో, తౌ ఉభౌ=ఆ యుభయులు, సోమమ్=సోమయాగ స్థానమును గూర్చి, ఆగచ్ఛతః=వచ్చుచున్నారు. సోమః=సోమయాగము, యశః హి=యశో హేతువు కదా!, యః=ఏ పురుషుఁడు, సోమే=సోమయాగమునందు, సోమమ్=సోమ ప్రయోగమును, ప్రాహ=చెప్పెనో, ఇతి=ఇందువలన, తమ్=అతనిని గుఱించి, 'త్వా వ=నిన్నే, యశః=యశస్సు, ఋచ్ఛతీతి=పొందుచున్నదని', ఆహుః=అభిజ్ఞులు చెప్పుచున్నారు. తస్మాత్=ఆ కారణమువలన, సోమే=సోమయాగమునందు, సోమమ్=సోమ ప్రయోగము, ప్రోచ్యః=ప్రకర్షముగఁ జెప్పఁదగినది. యశః=యశస్సు, ఏనమ్=ఇతనిని, ఋచ్ఛత్యేవ=నిశ్చయముగ పొందుచున్నది.

తాత్పర్యము : సోమయాగ ప్రశంసా ప్రసంగమున ఇచట శ్రుతి సోమయాగ సమీప గమనమును పురుషార్థమునుగా విధించుచున్నది. సోమయాగము యశో హేతు వగుటవలన యశో రూపమే. కనుక సోమయాగముయొక్క యశోహేతుత్వమును తెలిసికొనిన పురుషుఁడు సోమయాగ స్థానమునకు రావలెను. తత్తదనుష్ఠాన ప్రకారము నుపన్యసించుటచే ఆ తెలిసికొనిన పురుషుని యశస్సు పొందును. అందువలన ఇతనిని అభిజ్ఞుఁడని, మహాత్ముఁడనియు జనులు చెప్పుకొనుచుందురు. సోమ ప్రయోగమును యశోహేతువునుగా తెలిసికొనినవాఁడును, తెలిసికొనని యతఁడును సోమయాగ స్థానమునకు వచ్చుచున్నారు. సోమయాగము యశోహేతు వగుటయే యిందుకు కారణము. సోమయాగమునందు సోమ ప్రయోగమును చెప్పినయతనిని యశస్సు పొందునని యభిజ్ఞులు చెప్పుచున్నారు. కావున సోమయాగమునందు సోమ ప్రయోగము చెప్పఁదగినది.

అష్టమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే
నవమోఽనువాకః

1. మంత్రము : **ఇదం వా అగ్రే నైవ కించనాऽऽసీత్ । న ద్యౌరాసీత్ । న పృథివీ । నాన్తరిక్షమ్ । తదసదేవ సన్మనోऽకురుత స్యామితి । తదప్యత । తస్మాత్తేపానాద్ధూమోऽజాయత। తదభ్యోऽతప్యత। తస్మాత్తేపానా దగ్నిరజాయత। తదభ్యోऽతప్యత (౧) । తస్మాత్తేపానా జ్యోతిరజాయత । తదభ్యోऽతప్యత । తస్మాత్తేపానా దర్చిరజాయత । తదభ్యోऽతప్యత । తస్మాత్తేపానా న్మరీచయోऽజాయన్త । తదభ్యోऽతప్యత । తస్మాత్తేపానా దుదారా అజాయన్త । తదభ్యోऽతప్యత । తదభ్రమివ సమహన్యత, ఇతి ।**

అవతారిక: సోమయాగాంగములుగ హోతృమంత్రములకు ప్రయోగ మష్టమానువాకమునం దభిహిత మైనది. ఇక హోతృ మంత్రోత్పత్తి కథన ప్రసంగ వశమున జగత్సృష్టి యా నవమానువాకమునం దభిహిత మగుచున్నది.

అర్థము : ఇదమ్=ఈ కనఁబడుచున్న భూ లంకాది రూపమైన స్థావర జంగమాత్మక జగత్తు, అగ్రే=సృష్టికంటెపూర్వము, కించన=కొంచెము కూడ, న ఆసీత్ వై=లేనేలేదు. ద్యౌః=దివి, నాసీత్=లేదు. పృథివీ=భూమి, నాసీత్=లేదు. అన్తరిక్షమ్=అంతరిక్షము, నాసీత్=లేదు. తత్ అసదేవ=అటువంటి యసద్రూపమే, సత్ స్యామ్ ఇతి=సద్రూపము నగుదుననెడి, మనః అకురుత=మనస్సును (సంకల్పమును) చేసెను. తత్=నామ రూప రహితముగ అసచ్ఛబ్ద వాచ్యమైన సద్రూప పరమాత్మతత్త్వము, అతప్యత=నామ రూపాకారముగ నావిర్భవింతుననెడి పర్యాలోచనరూపమైన తపస్సును చేసెను. తస్మాత్=అటువంటి యా పరమేశ్వరునినుండి, తేపానాత్=స్వకల్పమువలన, ధూమః=ధూమము (పొగ), అజాయత=పుట్టెను.

తత్=ఆ పరమాత్మ తత్త్వము, భూయః=మఱల, అతప్యత=పూర్వోక్తవిధమైన తపస్సును చేసెను. తస్మాత్=అటువంటి యా పరమేశ్వరునినుండి, తేపానాత్=స్వ సంకల్పమువలన, అగ్నిః=అగ్ని, అజాయత= పుట్టెను. తత్, భూయః, అతప్యత. తస్మాత్తేపానాత్, (ఈ పదముల యర్థము పూర్వమువలె గ్రాహ్యము.) జ్యోతిః=ప్రకాశము, అజాయత=పుట్టెను. తత్, భూయః, అతప్యత తస్మాత్, తేపానాత్, అర్చిః=జ్వాల, అజాయత. తత్, భూయః, అతప్యత. తస్మాత్, తేపానాత్, మరీచయః=అంతటను ప్రసరించునట్టి ప్రభలు, అజాయన్త=పుట్టినవి. తత్, భూయః, అతప్యత. తస్మాత్, తేపానాత్, ఉదారాః=ఉల్బణ జ్వాలలు, అజాయన్త. తత్, భూయః, అతప్యత. తత్=ఆ ధూమాదిక మంతయు, అభ్రమివ=మేఘమువలె, సమహన్యత=సంఘాత రూప వస్తువుగా ఆయెను.

తాత్పర్యము : ఇప్పుడు కనఁబడుచున్న భూ లంకాది రూపమైన స్థావర జంగమాత్మక జగత్తు సృష్టికి పూర్వము లేదు. దివి, భూమి, అంతరిక్షము కూడ సృష్టికి పూర్వము లేవు. ఆ యసద్రూపమే సద్రూపత్వమును పొందుదుననెడి

పర్యాలోచన రూప తపస్సును చేసెను. ఈ విషయమునే ''అసద్వా ఇదమగ్ర ఆసీత్. తతో వై సదజాయత'' ఇత్యాదులైన యుపనిషద్వాక్యములు చెప్పుచున్నవి. అనఁగా - గాఢనిద్రను పొందియున్న పురుషునకు కర్మఫలము ననుభవించుటకై ప్రబోధము కలుగుచున్నవిధముగ సర్వప్రాణులచేత స్వ స్వ కర్మఫలము ననుభవింపఁజేయుటకై యిటువంటి విచారము పరమాత్మకు ప్రాదుర్భవించెను. అటువంటి విచారముతోఁ గూడిన యా పరమాత్మతత్త్వము నామ రూప సృష్టి సాధన రూపమైన తపస్సు నాచరించెను. ఇచట తపస్సనఁగా కృచ్ఛ్ర చాంద్రాయణాది రూపము కాదు. స్రష్టవ్య పదార్థ విశేష విషయ పర్యాలోచనమే యిచట తపశ్శబ్దార్థము. ''యః సర్వజ్ఞః సర్వవిద్యస్య జ్ఞానమయం తపః'' అని శ్రుతి చెప్పుటవలన, కృచ్ఛ్ర చాంద్రాయణాది రూప తపస్సు కాదు కనుక అశరీరమైనను సర్వశక్తియుక్తమైన పరమాత్మ తత్త్వమునకు పర్యాలోచనము ఉపపన్నమే. ఈ విషయమునే ''పరాఽస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ'' అని శ్వేతాశ్వతరోపనిషత్తు వివరించినది.

అట్టి పరమేశ్వరునినుండి స్వ సంకల్పానుసారముగ ఒకానొక ధూమము పుట్టినది. ఈ విధముగ స్వ సంకల్పమువలన అంగారవత్తైన అగ్ని, అంగార నిష్ఠ ప్రకాశ రూపమైన జ్యోతిస్సు, జ్వాల, అంతటను ప్రసరించునట్టి ప్రభా ద్రవ్యము, ఉల్బణ (పొంగు) జ్వాలలు పుట్టినవి. ఆ ధూమ జ్వాలాదిక మంతయు 'ధూమ జ్యోతి స్సలిలమరుతాం సన్నిపాతః క్వమేఘః' అని కాళిదాస మహాకవి పలికిన విధముగ ఘనీభూత వస్తు వైనది. ఆ కఠిన వస్తువు పరమాత్మకు వస్తి (పొత్తికడుపు) స్థాన మైనది. ''మూత్రాశయో ధనుర్వక్రో వస్తిరిత్యభిధీయతే'' అని వస్తి శబ్దార్థము వివరించఁబడినది.

2. మంత్రము : తద్వస్తి మభినత్ (ఽ) । స సముద్రో ఽభవత్ । తస్మాత్సముద్రస్య న పిబన్తి । ప్రజననమివ హి మన్యన్తే।

తస్మాత్పశోర్జాయమానాదాపః పురస్తాద్యన్తి, ఇతి ।

అర్థము : తద్వస్తిమ్=సముద్ర పర్యంతమైన వస్తువునకు స్రష్టయైన పరమాత్మయొక్క వస్తి స్థానీయమైన యా రూపమును, అభినత్=భేదించెను (పగులఁగొట్టెను). సః=ప్రభిన్న వస్తి గతమైన జలసంఘము, సముద్రః=సముద్రము, అభవత్=అయినది. తస్మాత్=వస్తిగత జలసంఘము సముద్ర మగుటవలన, సముద్రస్య (జలమ్)=సముద్రముయొక్క జలమును, నపిబన్తి=శిష్టులు త్రాగుట లేదు. ప్రజననమివ=గర్భాశయ గతమైన యుదకమును వలె, మన్యన్తే హి=అస్పృశ్యమునుగా తలఁచుచున్నారు కదా! తస్మాత్=గర్భాశయమందు జల ముండుటవలన, జాయమానాత్ పశోః=పుట్టుచున్న ప్రాణికంటె, పురస్తాత్=పూర్వము, ఆపః=ఉదకములు, యన్తి=వెడలుచున్నవి (పోవుచున్నవి.).

తాత్పర్యము : శ్రుతి యిచట సముద్రోత్పత్తిని చూపుచున్నది. సముద్ర పర్యంతమైన వస్తువును సృష్టించిన పరమాత్మయొక్క వస్తి స్థానీయమైన రూపమును పగులఁగొట్టెను. ప్రభిన్న వస్తిగతమైన యా జలసంఘము సముద్రముగా ప్రాదుర్భవించినది. సముద్ర జలమును గర్భాశయమునందలి యుదకమువలె స్పృశించరానిదానినిగాఁ జూచుచున్నారు కనుక, వస్తి గత జలసంఘము సముద్ర మగుటవలన శిష్టు లా సముద్ర జలమును త్రాగుట లేదు. గర్భాశయమునందు ఉదక ముండుటవలననే ప్రాణి వెలువడుటకు ముందు (పూర్వము)

గర్భాశయమునుండి ఉదకము వెలువడుచున్నది. (మూత్రాశయము సంపూర్ణముగ నిండిన పిమ్మట లోకమునందు మేహన ద్వారమునుండి విడుచుచున్నవిధముగ వస్తినుండి జలసంఘము వెలువడినదని యర్థము.)

3. మంత్రము : తద్దశహోతా కన్వసృజ్యత । ప్రజాపతిర్వై దశహోతా, ఇతి ।

అర్థము : తత్ అను=సముద్ర పర్యంతమైన జగత్తుయొక్క సృష్టియనంతరము, దశహోతా = ''చిత్తిః స్రుక్'' ఇత్యాది దశహోత్ర మంత్రము, అసృజ్యత=సృజించబడెను. ప్రజాపతిః వై=ప్రజాపతియే, దశహోతా=దశహోత్ర మంత్రము.

తాత్పర్యము : సముద్ర పర్యంత సృష్ట్యనంతరము ''చిత్తిః స్రుక్'' ఇత్యాది దశహోత్ర మంత్రము సృజించబడెను. తన్మంత్ర ప్రతిపాద్యాకార యుక్త ప్రజాపతియే యిచట దశహోత. ఇచట శ్రుతి ప్రకృతమైన హోత్రమంత్రముయొక్క సృష్టిని చెప్పినది.

4. మంత్రము : య ఏవం తపసో వీర్యం విద్వాగ్ంస్తప్యతే । భవత్యేవ, ఇతి ।

అర్థము : యః=ఏ పురుషుడు, తపసః=పూర్వోక్త తపస్సుయొక్క, వీర్యమ్=సామర్థ్యమును, విద్వాన్=తెలిసికొనినవాడై, తప్యతే=స్వయముగ తపస్సు చేయుచున్నాడో, సః=అతడు, భవత్యేవ=నిశ్చయముగ ఐశ్వర్యవంతుడగుచున్నాడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి యథోక్తపరమాత్మ తపస్సుయొక్క వేదనమును ప్రశంసించుచున్నది. పూర్వోక్త తపస్సామర్థ్యమును తెలిసికొని స్వయముగ తపస్సు నాచరించు నతడు నిశ్చయముగ నైశ్వర్యమును పొందును. ఇచట శ్రుతి పరమాత్మతపస్సును ప్రశంసించినది.

5. మంత్రము : తద్వా ఇదమాపః సలిల మాసీత్ । సో కరోదీత్ప్రజాపతిః (౩) । స కస్మా అజ్ఞి । యద్యస్యా అప్రతిష్ఠాయా ఇతి । యదప్స్వాపద్యత । సా పృథివ్యభవత్ । యద్వ్యమృష్ట । తదన్తరిక్ష మభవత్ । యదూర్ధ్వ ముదమృష్ట । సా ద్యౌరభవత్ । యదరోదీత్ । తదనయోరోదస్త్వమ్ (౪) । య ఏవం వేద । నాస్య గృహే రున్దతి । ఏతద్వా ఏషాం లోకానాం జన్మ । య ఏవమేషాం లోకానాం జన్మ వేద । నైష లోకేష్వార్తి మార్ఛతి । స ఇమాం ప్రతిష్ఠా మవిన్దత, ఇతి ।

అర్థము : తత్ ఇదమ్=పరమాత్మచే సృజించబడిన ఆ యీ జగత్తు, ఆపః సలిలమ్ ఆసీత్ వై=సముద్ర రూపమునకేవలము జలముగానే అయినది. సః=ఆ దశహోత్ర రూప ప్రజాపతి, అప్రతిష్ఠాయాః అస్యాః=ఉండుటకు యోగ్యము కాని (అవిద్యమానమైన) యీ పృథివినుండి, యది ఇతి=ఏ ప్రాణిజాతమును సృజించుటకు

సమర్థుcడను కానియెడల, కస్మై అఙ్జి=నేను ఎందుకొఱకు పుట్టింపcబడితిని? ఇతి=అని, సః ప్రజాపతిః=ఆ ప్రజాపతి, అరోదీత్=రోదించెను (ఏడ్చెను). అప్సు=జలములందు, యత్ అవాపద్యత=రోదన సమయమున ఏది పడెనో, సా పృథివీ అభవత్=అది పృథివి యైనది. యత్ వ్యమృష్ట=(ఆ భూమియొక్క ఉపరిభాగమున నానావిధమైనదానిని వారించుటకై) ఏ వివిధ మార్జనమును చేసెనో, తత్=ఆ స్థానము, అన్తరిక్షమ్=అంతరిక్షము, అభవత్=అయినది. యత్ ఊర్ధ్వమ్ ఉదమృష్ట=అచటనుండి హస్తమును ఊర్ధ్వభాగమునకు చాcచి యే స్థానమును శుద్ధము చేసెనో, సా ద్యౌః అభవత్=అది దివి యైనది.

యత్=ఏ కారణమువలన, అరోదీత్=ప్రజాపతి రోదించెనో, తత్=ఆ రోదనముచే, అనయోఃఈ ద్యావాపృథువులకు, రోదస్త్వమ్=రోదశ్శబ్దాభిధేయత్వము, సంపన్నమ్=ఏర్పడినది. యః=ఏ పురుషుcడు, ఏవమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనెనో, అస్య=ఇతనియొక్క, గృహే=గృహమునందు, న రున్ధతి=రోదించుచుండరు. ఏతత్ వై=ఇదియే, ఏషాం లోకానామ్=ఈ పృథివ్యంతరిక్షద్యులోకములయొక్క, జన్మ=పుట్టుక, యః=ఏ పురుషుcడు, ఏషాం లోకానామ్=ఈ లోకములయొక్క, జన్మ=పుట్టుకను, వేద=తెలిసికొనుచున్నాcడో, ఏషః=ఇతడు, లోకేషు=లోకములందు, ఆర్తిమ్=దుఃఖమును, నార్ఛతి= పొందుట లేదు. సః=ఆ ప్రజాపతి, ఇమామ్=ఈ పృథివిని, ప్రతిష్ఠామ్=సృజ్యమాణ ప్రాణ్యాధారమునుగా, అవిన్దత=పొందెను.

తాత్పర్యము : ఇచట శ్రుతి లోకత్రయ సృష్టిని తెలియcజేయుచున్నది. పరమాత్మ సృజించిన జగత్తు సముద్ర రూపమున కేవలము జలముగానే అయినది. 'నేను ఉండుట కయోగ్యమైన (అవిద్యమానమైన) యీ పృథివినుండి యే యొక ప్రాణిని సృజించుటకు సమర్థుcడ నగుట లేదు. నే నెందుకొఱకు పుట్టించcబడితిని?' అని యా దశహోత్ర రూప ప్రజాపతి రోదించెను. రోదించుచుండcగా నతని నేత్ర జలము సముద్ర రూప జలములందు పడెను. ఆ పడిన నేత్రజలము పృథివి యైనది. ఆ పృథివికి పైని గల నానావిధమును పోcగొట్టుటకై ప్రజాపతి వివిధమైన మార్జనమును చేసెను. ఆ మార్జనము చేయcబడిన స్థాన మంతరిక్ష మైనది. ఆ యంతరిక్షమునుండి హస్తము నూర్ధ్వముగ చాcచి యా స్థానమును శుద్ధము చేసెను. అది దివి యైనది.

ప్రజాపతియొక్క రోదనముచే ద్యావా పృథువు లుత్పన్నము లైనవి కావున, ఆ ద్యావా భూములు రోదస్సులుగా వ్యవహరింపcబడినవి. ఆ ప్రకారమును తెలిసికొనినవాని గృహమందు బంధు మరణముండదు కనుక ఎవ్వరును రోదించరు. ఈ లోకత్రయ జన్మప్రకారమును తెలిసికొనిన యతcడు లోకత్రయమునందు నాశనమును పొందcడు. ఆ ప్రజాపతి యీ పృథివిని తాను సృష్టించcబోవు ప్రాణుల కాధారమునుగా పొందెను.

6. మంత్రము : స ఇమాం ప్రతిష్ఠాం విత్త్వా కామయత ప్రజాయేయేతి । స తపో కతప్యత । సో కన్తర్వా నభవత్ ।

స జఘనా దసురా నసృజత (ఋ) । తేభ్యో మృన్మయే పాత్రే కన్న మదుహత్ । యా కస్య సా తనురాసీత్

తామపాహత । సా తమిస్రా కభవత్, ఇతి ।

అర్థము : సః=ఆ ప్రజాపతి, ఇమామ్=ఈ పృథివిని, ప్రతిష్ఠామ్=సృజ్యమాణ ప్రాణ్యాధార యోగ్యమునుగా, విత్త్వా=పొంది, ప్రజాయేయ ఇతి=ప్రజోత్పాదనమును చేయుదునని, సః=ఆ ప్రజాపతి, తపః=తదుపాయ పర్యాలోచన రూప తపస్సును, అతప్యత=చేసెను. సః=ఆ ప్రజాపతి, అన్తర్వాన్=దేహాంతరముచే గర్భవంతుc డాయెను. సః=అతcడు, జఘనాత్=జఘనము (మొల)నుండి, అసురాన్=అసురులను, అసృజత= సృజించెను. తేభ్యః=ఆ యసురులకై, మృన్మయే పాత్రే=మట్టితోcజేయcబడిన పాత్రమునందు, అన్నమును, అదుహత్=ఇచ్చెను. అస్య=ఈ ప్రజాపతియొక్క, యా సా తనూః=అసురుల కుత్పాదకమైన ఆ తనువు ఏది, ఆసీత్=ఉండెనో, తామ్=ఆ తనువును, అపాహత=నశింపcజేసెను. సా=ఆ తనువు, తమిస్రా=చీcకటిరేయి, అభవత్=ఆయెను.

తాత్పర్యము : ఇచట శ్రుతి పూర్వోక్త పృథివియందు అసురసృష్టిని చూపించుచున్నది. ప్రజాపతి యీ భూమిని సృజ్యమాణ ప్రాణ్యాధార యోగ్యమునుగా పొంది, ప్రజోత్పాదనమును కోరుచున్నవాcడై తదుపాయ పర్యాలోచన రూప తపస్సు చేసి తానే దేహాంతరముచే గర్భవంతుc డాయెను. గర్భయుక్తమైన ఆ శరీరముయొక్క జఘనభాగమునుండి యతc డసురులను సృజించెను. వారికై మృన్మయ పాత్రమునందు అన్నము నొసగెను. అసురుల కుత్పాదకమైన తన యా శరీరమును నాశనము చేయcగా ఆ తనువు శరీరాకారమును పరిత్యజించి తమోయుక్త రాత్రి (చీcకటిరేయి) ఆయెను.

7. మంత్రము : **సో ऽకామయత ప్రజాయేయేతి । స తపో ऽతప్యత । సో ऽన్తర్వా నభవత్ । స ప్రజననాదేవ ప్రజా అసృజత । తస్మాదిమా భూయిష్ఠాः । ప్రజననాద్ధ్యేనా అసృజత (౬) । తాభ్యో దారుమయే పాత్రే పయో ऽదుహత్। యా ऽస్య సా తనూరాసీత్ । తామపాహత । సా జ్యోత్స్నా ऽభవత్, ఇతి ।**

అర్థము : సః=ఆ ప్రజాపతి, ప్రజాయేయ ఇతి=ప్రజోత్పాదనము చేయుదునని, అకామయత=కోరుకొనెను. సః=ఆ ప్రజాపతి, తపః అతప్యత=తదుపాయ పర్యాలోచన రూప తపస్సు చేసెను. సః అన్తర్వాన్ అభవత్=అతcడు దేహాంతరముచే గర్భవంతుc డాయెను. సః=అతcడు, ప్రజననాదేవ=ప్రజోత్పాదన సమర్థమైన యుదరమునుండియే, ప్రజాః=ప్రజలను, అసృజత=సృజించెను. హి=ఏ కారణమువలన, ప్రజననాత్=ప్రజోత్పాదన సమర్థమైన యుదరమునుండి, ఏనాః=ఈ ప్రజలను, అసృజత=సృజించెనో, తస్మాత్=ఆ కారణమువలన, ఇమాః=ఈ ప్రజలు, భూయిష్ఠాः=అత్యంత మధికులు. తాభ్యః=ఆ ప్రజలకై, దారుమయే=కొయ్యతో నిర్మించcబడిన, పాత్రే=పాత్రమునందు, పయః=క్షీరమును, అదుహత్=ఒసగెను. అస్య=ఈ ప్రజాపతికి, యా సా తనూః ఆసీత్=ప్రజోత్పాదకమైన యా తనువేది యుండెనో, తామ్ అపాహత=ఆ తనువును నశింపజేసెను. సా=ఆ తనువు, జ్యోత్స్నా అభవత్=వెన్నెలరేయి లేదా వెన్నెల ఆయెను.

తాత్పర్యము : ఇచట శ్రుతి మనుష్యాది సృష్టిని చూపించుచున్నది. ఈ తాత్పర్యమును ఆఱవ మంత్ర తాత్పర్యమువలెనే గ్రహించవలెను.

8. మంత్రము : **సోకకామయత ప్రజాయేయేతి । స తపోకతప్యత । సోకన్తర్వా నభవత్ । స ఉపపక్షాభ్యామేవర్తూ నసృజత । తేభ్యో రజతే పాత్రే ఘృత మదుహత్। యా కస్య సా తనూరాసీత్ (౭)। తామపాహత। సోకహోరాత్రయోః సంధి రభవత్, ఇతి ।**

అర్థము : సః, ప్రజాయేయ ఇతి, అకామయత।సః, తపః అతప్యత।సః, అన్తర్వాన్, అభవత్। (అర్థము పూర్వోక్తము.) సః=ఆ ప్రజాపతి, ఉపపక్షాభ్యామేవ=తనువుయొక్క యురుప్రక్కలనుండియే, ఋతూన్=వసంతాది కాలాభిమాని పురుషులను, అసృజత=సృజించెను. తేభ్యః=వారికొఱకు, రజతే పాత్రే=వెండితో నిర్మితమైన పాత్రమందు, ఘృతమ్=ఆజ్యమును, అదుహత్=ఇచ్చెను. అస్య=ఈ ప్రజాపతియొక్క, యా సా తనూః ఆసీత్=ఆ తను వేది కలదో, తామ్=ఆ తనువును, అపాహత=నశింపచేసెను. సః=ఆ తనువు, అహోరాత్రయోః= అహోరాత్రములయొక్క, సంధిః=సంధి (కూడిక), అభవత్=ఆయెను.

తాత్పర్యము : ఇచట శ్రుతి వసంతాది కాలాభిమాని పురుషునియొక్క సృష్టిని చూపించుచున్నది. తాత్పర్యము పూర్వమంత్ర తాత్పర్యములవలె గ్రహించవలెను.

9. మంత్రము : **సోకకామయత ప్రజాయేయేతి।స తపోకప్యత।సోకన్తర్వా నభవత్।స ముఖా ద్దేవా నసృజత। తేభ్యో హరితే పాత్రే సోమ మదుహత్ । యా కస్య సా తనూరాసీత్। తామపాహత। తదహరభవత్ (౮), ఇతి ।**

అర్థము : సః=ప్రజాయేయ ఇతి, అకామయత. సః, తపః, అతప్యత. సః, అన్తర్వాన్, అభవత్. సః=ఆ ప్రజాపతి, ముఖాత్=ముఖమునుండి, దేవాన్=దేవతలను, అసృజత. తేభ్య=వారికొఱకు, హరితే పాత్రే=ఆకుపచ్చ వర్ణము గల పాత్రమునందు, సోమమ్=సోమరసమును, అదుహత్=ఇచ్చెను. అస్య, యా, సా, తనూః, ఆసీత్. తామ్, అపాహత. తత్ అహః=ఆ తను వహస్సు, అభవత్=ఆయెను. (ఇచట అర్థము వ్రాయని పదముల కర్థమును షష్ఠ మంత్ర వ్యాఖ్యానమునc జూడుcడు.)

తాత్పర్యము : ఇచట శ్రుతి దేవసృష్టిని చూపుచున్నది. తాత్పర్యము స్పష్టము.

10. మంత్రము :**ఏతే వై ప్రజాపతేర్దోహాః । య ఏవం వేద । దుహ ఏవ ప్రజాః, ఇతి ।**

అర్థము : ఏతేవై=ఇవియే, ప్రజాపతేః=ప్రజాపతియొక్క, దోహాః=అన్న, పయో, ఘృత, సోమములు (దోహములు). యః=ఏ పురుషcడు, ఏవమ్=పూర్వోక్త విధముగ, వేద=తెలిసికొనుచున్నాcడో, సః=అతcడు, ప్రజాః=ప్రజలను, దుహే ఏవ=నిశ్చయముగ దోహనము చేయుచున్నాcడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి యథోక్తములయిన అన్న పయో ఘృత సోమముల వేదనమును (తెలిసికొనుటను) ప్రశంసించుచున్నది. ఈ యన్న, పయో, ఘృత, సోమములే ప్రజాపతియొక్క దోహములు.

పూర్వోక్తవిధముగc తెలిసికొనిన పురుషుఁడు గోవులనుండి క్షీరమునువలె ప్రజలనుండి ధనమును పొందుచున్నాcడు.

11. మంత్రము : **దివా వై నో ఽభూదితి । తద్దేవానాం దేవత్వమ్ । య ఏవం దేవానాం దేవత్వం వేద । దేవవానేవ భవతి, ఇతి ।**

అర్థము : నః=మాకు, దివా వై=పగలే, అభూత్ ఇతి=ఉండెనని, దేవాః ఉచ్చారితవన్తః=దేవత లుచ్చరించిరి. తత్=ఆ దివాయోగమువలన, దేవానామ్=దేవతలకు, దేవత్వమ్='దేవ' అను వ్యవహారము, అభూత్=అయినది. యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, దేవానామ్=దేవతలయొక్క, దేవత్వమ్=దేవత్వమును ('దేవ' అను పేరును), వేద=తెలిసికొనుచున్నాcడో, సః=అతcడు, దేవవానేవ=దేవవంతుcడే (ప్రకాశవంతుcడే), భవతి=అగుచున్నాcడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి దేవతా వేదనమును ప్రశంసించుచున్నది. దేవతల కుత్పాదకమైన ప్రజాపతియొక్క తనువు అహోరూపమున నిష్పన్నమగుటవలన ఆ దేవతలు 'మాకు పగలే అయినది' అని యుచ్చరించిరి.ఇందువలన దివాయోగముచే దేవతలకు దేవత్వము సంపన్నమైనది. ఈ విధముగ దేవతల దేవత్వము నెఱిగిన యతcడు దేవవంతుc (ప్రకాశవంతుc) డగును.

12. మంత్రము : **ఏతద్వా అహోరాత్రాణాం జన్మ య ఏవ మహోరాత్రాణాం జన్మ వేద । నాహోరాత్రేష్వార్తి మార్ఛతి (ఽ), ఇతి ।**

అర్థము : ఏతత్ వై=ఇదియే, అహోరాత్రాణామ్=అహోరాత్రములయొక్క, జన్మ=పుట్టుక. యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధమున, అహోరాత్రాణామ్=అహోరాత్రములయొక్క, జన్మ=పుట్టుకను, వేద=తెలిసికొనుచున్నాcడో, సః=అతcడు, అహోరాత్రేషు=అహస్సునందు, రాత్రియందును, ఆర్తిమ్=దుఃఖమును, నార్ఛతి=పొందుట లేదు.

తాత్పర్యము : పూర్వోక్త విధముగదేవాసురోత్పాదక తనువులనుండి ఏర్పడిన అహోరాత్రముల జన్మముయొక్క వేదనము నిచట శ్రుతి ప్రశంసించుచున్నది.దేవతోత్పాదక తనువునుండి అహస్సు నిష్పన్నమైనదని తొమ్మిదవ మంత్రము చెప్పినది. అసురోత్పాదక తనువునుండి రాత్రి యేర్పడినదని యాఱవ మంత్రము చెప్పినది. ఇట్టి యహోరాత్రముల జన్మము నెఱిగిన యతనికి అహస్సునందు, రాత్రియందును బాధ (దుఃఖము) కలుగదు.

13. మంత్రము : **అసతో ఽధి మనో ఽసృజ్యత । మనః ప్రజాపతి మసృజత । ప్రజాపతిః ప్రజా అసృజత । తద్వా ఇదం మనస్యేవ పరమం ప్రతిష్ఠితమ్ । యదిదం కించ । తదేతచ్ఛ్లోఽవస్యసం నామ బ్రహ్మ, ఇతి ।**

అర్థము : అసతః అధి=అసత్తు నధిశ్రయించి, మనః=మనస్సు, అసృజ్యత=సృజించcబడెను. మనః=మనస్సు, ప్రజాపతిమ్=ప్రజాపతిని, అసృజత=సృజించెను. ప్రజాపతిః=ప్రజాపతి, ప్రజాః=ప్రజలను, అసృజత=సృజించెను. యత్ కించ ఇదమ్=ఏ కొంచెమైన యీ జగత్తు, (దృశ్యతే=కనcబడుచున్నదో,) తత్ వై ఇదమ్= ఆ యిది యంతయు, మనస్యేవ=మూలకారణమైన పరమాత్మ మనస్సునందే, పరమం ప్రతిష్ఠితమ్=బాగుగ ప్రతిష్ఠిత మైనది. తత్ ఏతత్=ఆ యీ సంకల్పితార్థమైన మనస్సు, శ్వోవస్యసం నామ బ్రహ్మ=ఉత్తరోత్తర దినమందతిశయముగ శ్రేష్ఠమైన శ్వోవస్యస మనెడి, బ్రహ్మ=బ్రహ్మము.

తాత్పర్యము : 'తదసదేవ సన్మనోకురుత స్యామ్' అని పూర్వము చెప్పcబడిన ప్రథమభావియగు పరమాత్మయొక్క మనస్సును ఈ శ్రుతి ప్రశంసించుచున్నది. సృష్టికి పూర్వము స్థావర జంగమాత్మకమై కనcబడుచున్న యీ అసద్రూపమే సద్రూపత్వమును పొందుదునని మనస్సును (సంకల్పమును) చేసెను. అనcగా - సృష్టవ్య పదార్థ విశేష విషయ పర్యాలోచనము చేసెను.కనుక అసత్తునందు మనస్సు సృజింపcబడెనని యర్థము. మనస్సు ప్రజాపతిని సృజించెను. ('తద్దశహోతా కన్వసృజ్యత! ప్రజాపతిర్వై దశహోతా' అను మంత్రమునందీ యర్థము చెప్పcబడినది.) ప్రజాపతి ప్రజలను సృష్టించెను. (ఆఱవ మంత్రమునుండి తొమ్మిదవ మంత్రమువఱకు గల మంత్రము లీ ప్రజాసృష్టినే వివరించినవి.) ఈ కనcబడుచున్న జగత్తంతయు మూలకారణమైన పరమాత్మయొక్క మనస్సునందే బాగుగ ప్రతిష్ఠిత మైనది. అట్టి యీ సంకల్పితార్థమైన మనస్సు శ్వోవస్యస నామకమైన బ్రహ్మము.

శ్వః= ఉత్తరోత్తర దినే, వసీయః=అతిశయేన శ్రేష్ఠమ్, శ్వోవస్యసమ్. ఉత్తరోత్తర దినమందు అతిశయముగ శ్రేష్ఠమైనదని వ్యుత్పత్త్యర్థము. బ్రహ్మము ద్వివిధము. 'సత్యం జ్ఞాన మనన్తం బ్రహ్మ' అను లక్షణము కలదియు, సజాతీయ విజాతీయ స్వగత భేదరహిత మగుటవలన నిజస్వరూప మాత్రమున పర్యవసితమును, సర్వజనైక రూపమునైన బ్రహ్మమొకటి. కనుకనే యీ బ్రహ్మము శ్వోవస్యసము కాదు. నిర్వికార మగుటవలన ఈ బ్రహ్మమునకు సృష్టత్వము లేదు. అదియే సర్వ సృష్టి గోచర శక్తియుక్త మగుచు సోపాధికమైన మఱియొక బ్రహ్మ యగుచున్నది. సంకల్ప పరంపరచే ప్రతిక్షణము ఉత్తరోత్తరాధిక జగత్తును సృష్టించుటవలన ఇటువంటి బ్రహ్మ రూపమైన మనస్సు ప్రశస్త మైనది. ఇదియే శ్వోవస్యస నామకము.

14. మంత్రము : **వ్యుచ్ఛన్తీ వ్యుచ్ఛన్త్యై మ వస్యసీ వస్యసీ వ్యుచ్ఛతి । ప్రజాయతే ప్రజయా పశుభిః । ప్ర పరమేష్ఠినో మాత్రా మాప్నోతి । య ఏవం వేద (౧౦), ఇతి ।**

అగ్నిరజాయత తదూర్ధ్వో కతప్యతాభినదరోదీ త్ప్రజాపతీ రోదస్త్వ మసృజతాసృజత ఘృతమదుహ ద్యా కస్య సా తనూరాసీ దహ రభవ దృచ్ఛతి వేద ।

ఇదం ధూమో ఽగ్నిర్జ్యోతి రర్చిర్మరీచయ ఉదారాస్తదభ్రం జఘనాత్సా తమిస్రా సప్రజననాత్సా జ్యోత్స్నా స ఉపపక్షాభ్యాగ్ం సో ఽహోరాత్రయోః సంధిః స ముఖాత్తదహ ర్దేవవానసతో ఽధి మృన్మయే దారుమయే రజతే హరితే తేభ్యస్తాభ్యో ద్వే తే ఽన్నం పయో ఘృతగ్ం సోమం య ఏవం వేదోపైనం తస్య తావభి భ్రాతృవ్యాన్న మదుహ త్పయో ఽదుహద్ధృత మదుహత్సోమ మదుహత్ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ద్వితీయ ప్రపాఠకే నవమో ఽనువాకః ॥౯ ॥

అర్థము : యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, (యథోక్త బ్రహ్మను, సృష్టిప్రకారమును,) వేద=తెలిసికొనుచున్నాఁడో, అస్మై=ఈ తెలిసికొనునట్టి పురుషునికొఱకు, వ్యుచ్ఛన్తీ వ్యుచ్ఛన్తీ=ప్రతిదినము ప్రభాతమును చేయుచున్న దేవత, వస్యసీ వస్యసీ=మఱల మఱల అధిక శ్రేయస్సును చేయుచున్నదై, వ్యుచ్ఛన్తి=ప్రభాతమును చేయుచున్నది. సః=ఆ పురుషుఁడు, ప్రజయా=సంతానముతోడను, పశుభిః=పశువులతోడను, ప్రజాయతే=ప్రకర్షముగ పుట్టుచున్నాఁడు. పరమేష్ఠినః=పరలోకమునందు ప్రజాపతియొక్క, మా త్రామ్=ఐశ్వర్య పరిచ్ఛితిని, ఆప్నోతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి పూర్వోక్త వృత్తాంత వేదనమును ప్రశంసించుచున్నది. యథోక్త బ్రహ్మను, సృష్టిప్రకారమును తెలిసికొని ఉపాసించుచున్న పురుషునికొఱకు ప్రతిదినము ప్రభాతమును చేయుచున్న దేవత మఱల అధిక శ్రేయస్కరయై ప్రభాతమును చేయుచున్నది. ప్రతిదినము శ్రేయస్సు వృద్ధియగుచున్నదని యర్థము. ఇహలోకమున ప్రజా పశు సంపన్నుఁడై పరలోకమున ప్రజాపతియొక్క ఐశ్వర్య పరిచ్ఛిత్తిని పొందుచున్నాఁడు.

నవమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే
దశమోఽనువాకః

1. మంత్రము : **ప్రజాపతిరిన్ద్ర మసృజతా ఽకనుజావరం దేవానామ్ । తం ప్రాహిణోత్ । పరేహి। ఏతేషాం దేవానా మధిపతిరేధీతి । తం దేవా అబ్రువన్ । కస్త్వమసి । వయం వై త్వచ్ఛ్రేయాగ్ంసః స్మ ఇతి । సో ఽబ్రవీత్। కస్త్వమసి వయం వై త్వచ్ఛ్రేయాగ్ంసః స్మ ఇతి మా దేవా అవోచన్నితి, ఇతి ।**

అవతారిక: నవమానువాకమునందు హోత్రసృష్టి ప్రసంగమున సర్వ జగత్సృష్టి చెప్పcబడినది. ఈ దశమానువాకమున దేవసృష్టి మధ్యమునc గల యింద్రునకు దేవతాధిపతిత్వము చెప్పcబడుచున్నది. అందుకై ప్రథమమున ఆఖ్యాయిక నొకదానిని ఈ శ్రుతి చెప్పుచున్నది.

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, దేవానామ్=దేవతలలో, ఆనుజా ఽవరమ్=సోదరులలో నికృష్టునిగా, ఇన్ద్రమ్=ఇంద్రుని, అసృజత=సృజించెను. 'హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, పరేహి=స్వర్గమునకు పొమ్ము. ఏతేషాం దేవానామ్=నేను సృష్టించిన యీ దేవతలకు, అధిపతిః ఏధి=అధిపతిగా నగుము' ఇతి=అని, తమ్=ఆ యింద్రుని, ప్రాహిణోత్=స్వర్గమునకు పంపెను. 'త్వమ్=నీవు, కః?=ఎవరవు?, వయం వై=మేమే, త్వచ్ఛ్రేయాంసః స్మ=నీతోcగూడ శ్రేయస్సు కలవారము కదా!' ఇతి=అని, దేవాః=దేవతలు, తమ్=ఆ యింద్రునిc గూర్చి, అబ్రువన్=పలికిరి.

సః=ఆ యింద్రుcడు, పరావృత్య=ప్రజాపతి సమీపమునకు తిరిగివచ్చి, 'త్వమ్, కః అసి?, వయమ్, త్వచ్ఛ్రేయాంసః స్మ వై,' ఇతి, (ఈ పదముల కర్థము పైని వ్రాయcబడినది.) దేవాః=దేవతలు, మా=నన్నుc గూర్చి, అవోచన్=పలికిరి, ఇతి=అని, అబ్రవీత్=ప్రజాపతితో పలికెను.

తాత్పర్యము : ప్రజాపతి దేవతలలో సోదరులలో అవరజునిగా నింద్రుని సృజించి ' దేవలోకముకుc బోయి, నేను సృజించిన యీ దేవతల కధిపతివి కమ్ము' అని యీ యింద్రుని దేవలోకమునకు పంపెను. దేవలోకమునకు పంపcబడిన యింద్రుని 'నీవెవరవు?' అని దేవతలు ప్రశ్నించిరి. నేను ప్రజాపతిచే పంపcబడితినని యింద్రుcడు సమాధానము చెప్పcగా మేమే నీతోc గూడ శ్రేయస్సు కలవారము కదా! యని దేవతలా యింద్రునితో ననిరి. అప్పు డింద్రుcడు ప్రజాపతి యొద్దకు తిరిగివచ్చి 'నీవెవరవు? మేమే నీతోc గూడ శ్రేయస్సు కలవారము కదా! యని దేవతలు పలికి'రని ప్రజాపతికి చెప్పెను.

2. మంత్రము : **అథ ఇదం తర్హి ప్రజాపతౌ హర ఆసీత్ (ం) । యదస్మిన్నాదిత్యే । తదేన మబ్రవీత్ । ఏతన్మే ప్రయచ్ఛ। అథాహమేతేషాం దేవానా మధిపతి ర్భవిష్యామీతి । కోఽహగ్ం స్యామిత్యబ్రవీత్ । ఏతత్ప్రదాయేతి ।**

ఏతత్సా ఇత్యబ్రవీత్। యదేతద్బవీషీతి। కో హ వై నామ ప్రజాపతిః। య ఏవం వేద (౨)।

విదురేనం నామ్నా। తదస్మై రుక్మం కృత్వా ప్రత్యముఞ్చత్। తతో వా ఇన్ద్రో దేవానా మధిపతి రభవత్।

య ఏవం వేద। అధిపతిరేవ సమానానాం భవతి, ఇతి।

అర్థము : అస్మిన్ ఆదిత్యే=ఈ యా దిత్యునియందు, యత్=సంతాపకమైన యే తేజస్సు, అస్తి=కలదో, ఇదం హరః=ఈ తేజస్సు, తర్హి=ఆ కాలమునందు, ప్రజాపతౌ=ప్రజాపతియందు, ఆసీత్=ఉండెను. 'హే ప్రజాపతే!=ఓ ప్రజాపతీ!, ఏతత్=ఈతేజస్సును, మే=నాకొఱకు, ప్రయచ్ఛ=ఒసఁగుము. అథ=అప్పుడు, అహమ్=నేను (ఇంద్రుఁడు), ఏతేషాం దేవానామ్=ఈ దేవతలకు, అధిపతిః=అధిపతిని, భవిష్యామి=కాఁగలను', ఇతి=అని, (ఇన్ద్రుః=ఇంద్రుఁడు,) తత్=ఆ తేజస్సు నుద్దేశించి, ఏనమ్=ఈ ప్రజాపతినిఁ గూర్చి, అబ్రవీత్=పలికెను. 'ఏతత్=ఈ తేజస్సును, ప్రదాయ=ఇచ్చి, అహమ్=నేను, కఃస్యామ్=ఏ మగుదును?' ఇతి=అని, అబ్రవీత్=ప్రజాపతి పలికెను. (హే ప్రజాపతే!=ఓ ప్రజాపతీ!,) యత్ ఏతత్ బ్రవీషీతి='కోఽహమ్' అను వాక్యమునందు 'కః' అను శబ్దముచేత ఏ దీనిని పలికితివో, ఏతత్=ఇదియే, స్యాఃనీ వగుదువు, ఇతి=అని, అబ్రవీత్=ఇంద్రుఁడు పలికెను. ప్రజాపతిః=ప్రజాపతి, కఃవై నామ హ=అకారాంత 'క' శబ్దార్థమే కదా!.

యఃఏపురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, ఏనమ్=ఈ ప్రజాపతిని, సర్వేపి=అందఱును, నామ్నా=పేరుచే, విదుఃతెలిసికొనుచున్నారు. తత్=ఆ ప్రజాపతి తేజస్సును, రుక్మం కృత్వా=బంగారపు ఆభరణముగఁ జేసి, అస్మై=ఈ యింద్రునికొఱకు, ప్రత్యముఞ్చత్=విడిచెను (ప్రజాపతి యిచ్చెను). తతఃవై=ఆ యాభరణమువలననే, ఇన్ద్రుఃఇంద్రుఁడు, దేవానామ్=దేవతలకు, అధిపతిఃఅధిపతి, అభవత్=ఆయెను. యఃఏపురుషుఁడు, వేద=తెలిసికొనుచున్నాఁడో, సఃఅతఁడు, సమానానామ్=తనతో సమానులైన వారికి, అధిపతిఃఏవ=అధిపతియే, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము : ప్రజాపతి సమక్షమున స్వకీయ తిరస్కరణానంతరము ఈ విధముగ ఒక వృత్తాంతము జరిగినది:- ఈ కనఁబడుచున్న యా దిత్యునియందలి సంతాపకమైన తేజస్సు ఆ కాలమున ప్రజాపతియందుండెను. తేజోవంతుఁడైన యా దిత్యుఁ డంధకారమును నశింపఁజేయుటయందు సమర్థుఁ డైనవిధముగ ప్రజాపతి కూడ దుష్టశిక్షయందు సమర్థుఁడై యుండెను. ఆతేజస్సు నుద్దేశించి యింద్రుఁడు 'ఓ ప్రజాపతీ! ఈతేజస్సును నాకొసఁగుము. అప్పుడు నేను తేజస్వినై దేవతల కధిపతి నగుదు' నని ప్రజాపతినిఁ గూర్చి పలికెను. 'ఈ తేజస్సును నీ కిచ్చి (కోఽహం స్యామ్) నే నేమగుదును? (అసమర్థుఁడనైన నన్ను ఎవరు గణింతురు?') అని ప్రజాపతి యింద్రునితో ననెను.

'కోఽహమ్' అని నీవు పలికిన వాక్యమునందలి 'క' శబ్దముచే నేది పలికితివో, అదే నీవు' అని యింద్రుఁ డనెను. ఇచట 'కిం' శబ్దము, 'క' శబ్దమునని మకారాంతము, అకారాంతమునైన రెండు శబ్దములలోఁ గూడ పుంలింగైకవచనము 'కఃఅను రూపము గానే యుండును. అకారాంతము ప్రజాపతి

వాచకము. మకారాంత మను నభిప్రాయముతో ప్రజాపతి ప్రయోగించెను. తేజోబలమువలననే ప్రాణులకు గౌరవముండును. అట్టితేజస్సును నీకొసఁగినచో ప్రజాపతిత్వ గౌరవము పోవును కనుక 'కో నామాహమ్' అని ప్రజాపతి ప్రశ్నము. 'నే నేమియు కాను. ప్రజాపతిత్వమే నశించునని యూహింపము.

ఇంద్రుఁడు మాత్రము, 'క' శబ్దచ్ఛలమువలన అకారాంతత్వము నాశ్రయించి 'కోఽహం స్యామ్'=నేను ప్రజాపతి నగుదునని నీవు పలికినవిధముగ ప్రజాపతివే యగుమని యర్థము. తేజస్సు ఉపాదానము కాదు కనుక నీకు తేజోనిమిత్తమైన ప్రజాపతిత్వము ప్రజాజనకత్వము కాదు. నీకు ప్రజాజనకత్వము స్వాభావికము. కనుక తేజస్సు దత్తమైనపుడు స్వభావము తొలఁగిపోదు' అని పలికెను. ఏ పురుషుఁడు ప్రజాపతియొక్క 'క' అను నామమును తెలిసికొనునో, ఇతని నందఱును పేరుచే తెలిసికొందురు. ప్రఖ్యాతుఁ డగునని యర్థము. అప్పుడు ప్రజాపతి ఆ తేజస్సును 'పట్ట' అను బంగారపు నాభరణముగాఁ జేసి యింద్రుని లలాటమునందు బంధించెను. అనంతర మా పట్టబంధనమువలన నింద్రుఁడు దేవతల కధిపతి యాయెను. ఆ యీ యాధిపత్యమును తెలిసికొనిన పురుషుఁడు సమానులైన పురుషుల కధిపతి యగును.

3. మంత్రము : సోఽమన్యత । కిం కిం వా అకరమితి । స చన్ద్రం మ ఆహరేతి ప్రాలపత్ । తచ్చన్ద్రమస శ్చన్ద్రమస్త్వమ్।

య ఏవం వేద (3) । చన్ద్రవానేవ భవతి, ఇతి ।

అర్థము : కిం కిం వా అకరమ్ ఇతి='దేవాధిపత్యమునందు స్థాపించఁబడిన యింద్రునకు ఏమేమి మహాకార్యము నాచేఁ జేయఁబడినది'? అని, సఃఆ ప్రజాపతి తలఁచెను (ఆలోచించెను). సఃఆ యింద్రుఁడు, 'చన్ద్రమ్=ఆహ్లాదకరమైనతేజస్సును, మే=నాకొఱకు, ఆహర=తెమ్ము' ఇతి=అని, ప్రాలపత్=బాలునివలె ప్రలాపము చేసెను. తత్=ఆహ్లాదవాచియైన చంద్ర శబ్దమును, దానితోఁ గూడ స్వార్థమైన 'మ' అని అస్మచ్ఛబ్దమును గూడ నుచ్చరించుటవలన, చన్ద్రమసఃచంద్రునకు, చన్ద్రమస్త్వమ్=తదక్షర సదృశమైన 'చన్ద్రమాఃఅను నామము, సంపన్నమ్=సమకూరెను. చన్ద్రమ్=ఆహ్లాదకం తేజఃమీయతే అత్రేతి 'చన్ద్రమాఃఅని వ్యుత్పత్తి. యఃఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, వేదతెలిసికొనుచున్నాఁడో, సఃఅతఁడు, చన్ద్రవానేవచంద్రవంతుఁడే (ఆహ్లాదకర తేజస్వంతుఁడే), భవతిఅగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇఁక ఇంద్రుని బహువిధవముల స్తుతించుటకై ప్రథమమున నిచట శ్రుతి తదుపయుక్తమైన చంద్రమశ్శబ్దముయొక్క నిర్వచనమును చూపుచున్నది. దేవాధిపత్యమునందు స్థాపితుఁడైన యింద్రున కపేక్షితమైనది ఏమేమి నేను చేసితినని ప్రజాపతి యాలోచించెను. అటువంటి ప్రజాపతినిఁ జూచి యింద్రుఁడు '(చన్ద్రం మ) ఆహ్లాదకరమైనతేజస్సు నాకు తెమ్ము' అని బాలునివలె ప్రలాపము చేసెను. ఆహ్లాద వాచియైన చంద్ర శబ్దోచ్చారణమువలనను, 'మ' అని యస్మచ్ఛబ్దోచ్చారణమువలనను చంద్రునకు 'చన్ద్రమాఃఅను నామము సంపన్నమైనది. ఈ విధముగతెలిసికొనిన యతఁడు చంద్రవంతుఁడు (ఆహ్లాదకరతేజస్వంతుఁడు) అగును.

4. మంత్రము : తం దేవా అబ్రువన్ । సువీర్యో మర్యా యథా గోపాయత ఇతి । తత్సూర్యస్య సూర్యత్వమ్ । య ఏవం

వేద । నైనం దభ్నోతి, ఇతి ।

అర్థము : హే అమర్యాః!=ఓ యమరులారా! (మరణ రహితులారా!), సువీర్యః=శోభన వీర్యోపేతుఁడైన, అయమ్=ఈ యింద్రుఁడు, యథా గోపాయతే=బాగుగ రక్షించుటకు అసమర్థుఁ డగుచున్నాఁడు, ఇతి=అని, దేవాఃదేవతలు, తమ్=ఆ యింద్రుని, (దృష్ట్వా=చూచి,) అబ్రువన్=పరస్పరము మాటలాడుకొనిరి. తత్=సువీర్య శబ్దాక్షర సాదృశ్యమువలన, సూర్యస్య=సూర్యునకు, సూర్యత్వమ్=సూర్య నామము, సంపన్నమ్=సంపన్న మైనది. యఃఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, ఏనమ్=ఈ పురుషుని, (వైరీ=శత్రువు,) న దభ్నోతి=హింసించుట లేదు.

తాత్పర్యము : ఇచట శ్రుతి సూర్యనామ నిర్వచనమును చూపించుచున్నది. దుష్ట శిక్షణ క్షమమైన సూర్య తేజస్సుతోను, శిష్ట పరిపాలన క్షమమైన చంద్ర తేజస్సుతోను కూడియున్న యింద్రునిఁ జూచి దేవతలు ' ఓ యమరులైన (మరణ రహితులైన) దేవతలారా! శోభన వీర్యోపేతుఁడైన యీ యింద్రుఁడు మమ్ము బాగుగ రక్షించుటకు సమర్థుఁ డగుచున్నాఁడని' పరస్పరము మాటలాడుకొనిరి. సువీర్య శబ్దాక్షర సాదృశ్యమువలన సూర్యునకు సూర్య నామమేర్పడినది. ఆ నామము నెఱిఁగిన పురుషుని శత్రువు హింసించఁడు.

5. మంత్రము : **కశ్చనాస్మిన్వా ఇదమింద్రియం ప్రత్యస్థాదితి । తదింద్రస్యేన్ద్రత్వమ్ । య ఏవం వేద । ఇన్ద్రియావ్యేవ భవతి (౪), ఇతి ।**

అర్థము : అస్మిన్=ఈ యధిపతియందు, ఇదమిన్ద్రియమ్=ఈ యున్నటువంటి సామర్థ్యమును, కశ్చ=ఒక్కఁడును, న ప్రత్యస్థాత్ వై=నిరాకరించుటకు సమర్థుఁడే కాఁడు, ఇతి=అని, పరస్పరమ్ ఊచుఃదేవతలు పరస్పరము మాటలాడుకొనిరి. తత్='ఇదమిన్ద్రియమ్' అను నక్షర సామ్యమువలన, ఇన్ద్రస్య=ఇంద్రునకు, ఇన్ద్రత్వమ్=ఇంద్ర నామము, సంపన్నమ్=సంపన్నమైనది. యఃఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, సఃఅతఁడు, ఇన్ద్రియావీ ఏవ=సామర్థ్యాతిశయము కలవాఁడే, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఇంద్ర శబ్ద నిర్వచనమును చూపించుచున్నది. ఈ యధిపతియందు ఉన్నటువంటి యీ సామర్థ్యము నొక్కఁడును నిరాకరించుటకు సమర్థుఁడు కాఁడని దేవతలు పరస్పరము మాటలాడుకొనిరి. 'ఇదమిన్ద్రియమ్' అను నక్షర సామ్యమువలన ఇంద్రునకు ఇంద్ర నామము సంపన్నమైనది. ఆ నామము నెఱిఁగిన యతఁడు సామర్థ్యాతిశయము కలవాఁడగును.

6. మంత్రము : **అయం వా ఇదం పరమోఽభూదితి । తత్పరమేష్ఠినః పరమేష్ఠిత్వమ్ । య ఏవం వేద । పరమామేవ కాష్ఠాం గచ్ఛతి, ఇతి ।**

అర్థము : పరమఃఅయం వై=సర్వోత్తముఁడైన యీ ప్రజాపతియే, ఇదమ్ అభూత్=ఈ యింద్ర రూపుఁడాయెను, ఇతి=అని, దేవాఃదేవతలు, అబ్రువన్=పలికిరి. తత్='పరమే స్థితః' అను నక్షర సామ్యమువలన, పరమేష్ఠినఃపరమేష్ఠికి, పరమేష్ఠిత్వమ్=పరమేష్ఠి నామము, సంపన్నమ్=సంపన్నమైనది. యఃఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనుచున్నాడో, సఃఅతఁడు పరమాం కాష్ఠామేవ=ఐశ్వర్యముయొక్క పరాకాష్ఠను, గచ్ఛతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట పరమేష్ఠి నామ నిర్వచనమును శ్రుతి తెలియఁజేయుచున్నది. సర్వోత్తముఁడైన ప్రజాపతియే ఇంద్ర రూపుఁ డాయెనని దేవతలు పలికిరి. ' పరమే ష్ఠితః' అను నక్షర సామ్యమువలన పరమేష్ఠికి పరమేష్ఠి నామ మేర్పడినది. ఈ నామ మెఱిఁగిన యతఁడైశ్వర్యముయొక్క పరాకాష్ఠను పొందును.

7. మంత్రము : **తం దేవాఃసమన్తం పర్యవిశన్ । వసవఃపురస్తాత్ । రుద్రా దక్షిణతః । ఆదిత్యాఃపశ్చాత్ । విశ్వే దేవా ఉత్తరతః । అఙ్గిరసఃప్రత్యఞ్చమ్ (౫) । సాధ్యాఃపరాఞ్చమ్ । య ఏవం వేద । ఉపైనగ్ం సమానాఃసంవిశన్తి, ఇతి ।**

అర్థము : వసవఃవసు దేవతలు, పురస్తాత్=ప్రాగ్భాగమునను, రుద్రాఃరుద్ర దేవతలు, దక్షిణతఃదక్షిణ భాగమునను, ఆదిత్యాఃఆదిత్య దేవతలు, పశ్చాత్=పశ్చిమ భాగమునను, విశ్వే దేవాఃవిశ్వేదేవ దేవతలు, ఉత్తరతఃఉత్తర భాగమునను, అఙ్గిరసఃఅఙ్గిరః ప్రభృతులైన మహర్షులు, ప్రత్యఞ్చమ్=అభిముఖమునను, సాధ్యాఃసాధ్య నామక దేవతలు, పరాఞ్చమ్=పృష్ఠభాగమునను, ఇతి=ఈ విధముగ, దేవాఃదేవతలు, తమ్=ఆ యింద్రుని, సమన్తమ్=అంతటను, పర్యవిశన్=పరివేష్టించిరి.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఇంద్రునకు సర్వదేవ సేవ్యత్వమును తెలియఁజేయుచున్నది. సభయం దుపవిష్టుఁడైయున్న యా యింద్రుని వసు రుద్రాదిత్య విశ్వేదేవ దేవతలు వరుసగ ప్రాగ్దక్షిణ పశ్చిమోత్తర దిశలందు ఉండి సేవించిరి. అంగిరఃప్రభృతులైన మహర్షులు ఇంద్రున కభిముఖముగను, సాధ్య నామక దేవతలు ఇంద్రునకు పృష్ఠ భాగమునను ఉండి యా యింద్రుని సేవించిరి.

8. మంత్రము : **సప్రజాపతిరేవ భూత్వా ప్రజా ఆవయత్ । తా అస్మై నాతిష్ఠన్తాన్నాద్యాయ । తా ముఖం పురస్తాత్పశ్యన్తీఃదక్షిణతఃపర్యాయన్ । స దక్షిణతఃపర్యవర్తయత । తా ముఖం పురస్తా త్పశ్యన్తీఃముఖం దక్షిణతః (౬) ।పశ్చాత్పర్యాయన్ ।స పశ్చాత్పర్యవర్తయత । తా ముఖం పురస్తాత్పశ్యన్తీఃముఖం దక్షిణతః । ముఖం పశ్చాత్ । ఉత్తరతఃపర్యాయన్ । స ఉత్తరతఃపర్యవర్తయత। తా ముఖం పురస్తా త్పశ్యన్తీఃముఖం దక్షిణతఃముఖం పశ్చాత్ ।ముఖముత్తరతఃఊర్ధ్వా ఉదాయన్ ।స ఉపరిష్టాన్న్యవర్తయత। తాఃసర్వతోముఖో భూత్వాఽఽవయత్ ।తతో వై తస్మై ప్రజా అతిష్ఠన్తాన్నాద్యాయ, ఇతి ।**

అర్థము : సఃఆ యింద్రుఁడు, ప్రజాపతిరేవ భూత్వా=ప్రజాపతి సమానసామర్థ్య యుక్తుఁడే అయి, ప్రజాఃప్రజలను, ఆవయత్=స్వాధీనులనుగాఁ జేసికొనెను (తమకు తమకు ఉచితమైన కొప్పు నిచ్చుట కాజ్ఞాపించెను). తాఃఆ

ప్రజలు, అస్మై=ఈ యింద్రునియొక్క, అన్నాద్యాయ=అన్నభోగ రూపమైన కప్పము నిచ్చుటకొఱకు, నాతిష్ఠన్త=అంగీకరించిరి. పురస్తాత్=తూర్పు దిక్కునందు, తాః=ఆ ప్రజలు, ముఖమ్=ఇంద్ర ప్రేషితుఁడును, కప్పమును తీసికొనుటయందు సమర్థఁడును, ఇంద్రునకు ముఖ్యఁడునైన పురుషుని, పశ్యన్తీః=చూచుచున్నవారై, దక్షిణతః=దక్షిణ దిక్కునందు, పర్యాయన్=తిరిగివచ్చిరి. సః=ఆ యింద్రుఁడు, దక్షిణతః=దక్షిణ దిక్కునందు, పర్యవర్తయత=ఆ ముఖ్యుఁడైన పురుషుని పంపెను (ప్రేరణ చేసెను).

తాః=ఆ ప్రజలు, ముఖమ్=ప్రబలుఁడైన యింద్ర ప్రేషిత పురుషుని, పురస్తాత్=తూర్పు దిక్కునందును, దక్షిణతః=దక్షిణ దిక్కునందును, పశ్యన్తీః=చూచుచున్నవారై, పశ్చాత్=పశ్చిమ దిక్కునందు, పర్యాయన్=తిరిగివచ్చిరి. సః=ఆ యింద్రుఁడు, పశ్చాత్=పశ్చిమ దిక్కునందు, పర్యవర్తయత=ఆ పురుషుని పంపెను. తాః=ఆ ప్రజలు, పురస్తాత్=తూర్పు దిక్కునందు, దక్షిణతః=దక్షిణ దిక్కునందును, పశ్చాత్=పశ్చిమ దిక్కునందును, ముఖమ్=ఇంద్రునకు ముఖ్యుఁడైన పురుషుని, పశ్యన్తీః=చూచుచున్నవారై, ఉత్తరతః=ఉత్తర దిక్కునందు, పర్యాయన్=తిరిగివచ్చిరి. సః=ఆ యింద్రుఁడు, ఉత్తరతః=ఉత్తర దిక్కునందు, పర్యవర్తయత=ఆ ముఖ్యపురుషుని పంపెను.

తాః=ఆ ప్రజలు, ముఖమ్=ఇంద్రునకు ముఖ్యుఁడైన పురుషుని, పురస్తాత్=తూర్పు దిక్కునందును, దక్షిణతః=దక్షిణ దిక్కునందును, పశ్చాత్=పశ్చిమ దిక్కునందును, ఉత్తరతః=ఉత్తర దిక్కునందును, పశ్యన్తీః=చూచుచున్నవారై, ఊర్ధ్వాః=ఊర్ధ్వముఖులై, ఉదాయన్=ఊర్ధ్వ దిక్కునకు వచ్చిరి. సః=ఆ యింద్రుఁడు, ఉపరిష్టాత్=ఊర్ధ్వ దిక్కునందు, న్యవర్తయత=ఆ ముఖ్య పురుషుని మఱలించి పంపెను. సః=ఆ యింద్రుఁడు, ఏవమ్=ఈ విధముగ, సర్వతోముఖః=సర్వతోముఖుఁడుగా, భూత్వా=అయి, ఆవయత్=ఆ ప్రజలను స్వాధీనులను చేసికొనెను. తతః వై=పాఱిపోవుటకై దిగంతరము లభించనందువలననే, ప్రజాః=ప్రజలు, తస్మై=ఆ యింద్రుని యొక్క, అన్నాద్యాయ=అన్నాద్య రూపమైన కప్పము నొసఁగుటకై అతిష్ఠన్=అంగీకరించి యుండిరి.

తాత్పర్యము : అనంతరము రాజనీతిచే ప్రజలనుండి సంపాదించు విధమును శ్రుతి యిచట చూపించుచున్నది. ఆ యింద్రుఁడు స్వయముగ ప్రజాపతి సమాన సామర్థ్య యుక్తుఁడే అయి ప్రజలను స్వాధీనులనుగాఁ జేసికొని, తగిన విధముగ కప్పము నిచ్చుటకై వారి నాజ్ఞాపించెను. ఆ ప్రజలందఱు ఇంద్రునకు భోగమునకై అన్నాద్య రూపమైన కప్పము నిచ్చుట కంగీకరించక యుండిరి. అప్పుడింద్రుఁడు తనకు ముఖ్యుఁడును, కప్పమును తీసికొనుటకు సమర్థుఁడునైన యొక పురుషుని ప్రజలనుండి కప్పమును రాఁబట్టుటకై తూర్పు దిక్కునందు ఉన్నటువంటి ప్రజలయొద్దకు పంపెను. ప్రజ లా పురుషునిఁ జూచి దక్షిణాదూర్ధ్వాంతములైన యైదు దిక్కులకు పాఱిపోయినను అతఁడు వారిని వెంటాడెను. ఇఁక పాఱిపోవుటకై దిగంతరము లభించనందున ప్రజలింద్రునకు అన్నాద్య రూపమైన కప్పము నిచ్చుట కంగీకరించి యుండిరి. అన్నాద్యము= రాజామాత్యాదులు భుజింప నర్హమైన యన్నము.

9. మంత్రము : య ఏవం విద్వాన్పరి చ వర్తయతే ని చ। ప్రజాపతిరేవ భూత్వా ప్రజా అత్తి। తిష్ఠన్తే కస్మై ప్రజా అన్నాద్యాయ। అన్నాద ఏవ భవతి (౯), ఇతి।

ఆసీద్వేద చన్ద్రమస్త్వం య ఏవం వేదేన్ద్రియాన్వేవ భవతి ప్రత్యఞ్చం ముఖం దక్షిణతో ముఖం పశ్చాన్నవ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే దశమోఽనువాకః ॥౧౦ ॥

అర్థము : యుఃఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ (ఇంద్రునియొక్క పరిపాలన ప్రకారమును), విద్వాన్=తెలిసికొనినవాఁడై, పరివర్తయతే=ప్రేరణ చేయుచున్నాఁడో, చ=మఱియు, నివర్తయతే చ=తన పురుషుని ప్రజలనుండి నివారింపఁజేయుచున్నాఁడో, సఃఅతఁడు, ప్రజాపతిరేవ భూత్వా=ప్రజాపాలకుఁడే అయి, ప్రజాఃసర్వప్రజలను, అత్తిఅనుభవించుచున్నాఁడు. అస్మైఇతనికొఱకు, ప్రజాఃప్రజలు, అన్నాద్యాయఅన్నాద్య రూపమైన కప్పము నిచ్చుటకై, తిష్ఠన్తేఉంటున్నారు. అసౌఇతఁడు, అన్నాదఃఏవ భవతిభోగసంపన్నుఁడే యగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి యేతద్విజ్ఞానమును ప్రశంసించుచున్నది. ఈ విధముగ నింద్రునియొక్క పరిపాలన ప్రకారమును తెలిసికొనినవాఁడై పరివర్తనమును, నివర్తనమును చేయునట్టి పురుషుఁడు తదుభయ కుశలుఁడై స్వయముగ ప్రజాపాలకుఁడై సర్వ ప్రజల ననుభవించును. ఆ ప్రజ లితనికి కప్పము నిచ్చుటకై వచ్చుచుందురు. ఇతఁడు నిస్సంశయముగ భోగసంపన్నుఁ డగును.

దశమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే
ఏకాదశో ఽనువాకః

1. మంత్రము : ప్రజాపతి రకామయత బహోర్భూయాన్త్స్యమితి । స ఏతం దశహోతార మపశ్యత్ । తం ప్రాయుఙ్క్త ।

తస్య ప్రయుక్తి బహోర్భూయా నభవత్ । యఃకామయేత బహోర్భూయాన్త్స్యమితి । స దశహోతారం

ప్రయుఞ్జీత । బహోరేవ భూయాన్భవతి, ఇతి ।

అవతారిక: దశమానువాకమునందు ఇంద్రాధిపత్యము వివరింపcబడినది. హోత్రమంత్రసృష్టి ప్రసక్తానుప్రసక్తమైన యా ప్రసంగమును పరిత్యజించి యీ యేకాదశానువాకమునందు హోత్రమంత్రములకే పురుషార్థములైన కొన్ని ప్రయోగము లభిహితములగుచున్నవి. అందు ప్రథమమున దశహోత్ర మంత్రముయొక్క ప్రయోగమునీ శ్రుతి విధించుచున్నది.

అర్థము : బహోఃభూయాన్ స్యామ్ ఇతి=సాధారణ విద్యైశ్వర్య సంపన్నునికంటె నధికుcడ నగుదును గాక యని, ప్రజాపతిఃఅకామయత=ప్రజాపతి కోరుకొనెను. సఃఆ ప్రజాపతి, ఏతం దశహోతారమ్=(ఈ ప్రపాఠకారంభమున ప్రదర్శింపcబడిన) ''చిత్తిఃస్రుక్'' ఇత్యాదికమైన యీ దశహోత్ర మంత్రమును, అపశ్యత్=తత్ప్రాప్తి సాధనముగా కనుcగొనెను. తమ్=ఆ దశహోత్ర మంత్రమును, ప్రాయుఙ్క్త=ప్రయోగించెను. తస్యప్రయుక్తి=ఆ దశహోత్ర మంత్రముచే జపహోమాదిరూపమైన ప్రయోగమును చేసి, బహోఃభూయాన్అభవత్=సాధారణ విద్యైశ్వర్య సంపన్నునికంటె నధికుcడాయెను. యఃఏపురుషుcడు, బహోఃభూయాన్ స్యామ్ ఇతి=సాధారణ విద్యైశ్వర్య సంపన్నునికంటె నధికుcడ నగుదును గాక యని, కామయేత=కోరుకొనునో, సఃఆపురుషుcడు, దశహోతారమ్=దశహోత్ర మంత్రమును, ప్రయుఞ్జీత=ప్రయోగించవలెను. బహోరేవ భూయాన్=సాధారణ విద్యైశ్వర్య సంపన్నునికంటెనే భూయాంసుcడు, భవతి=అగును.

తాత్పర్యము : లోకమునందు విద్యైశ్వర్యాది సంపన్నుcడు బహువని చెప్పcబడుచున్నాcడు.అతనికంటెను భూయస్త్వమును కోరుకొనినవాcడై ప్రజాపతి దశహోత్ర మంత్రమును తత్సాధనముగా కనుcగొని యా మంత్రముచే జపహోమ రూప ప్రయోగమును చేసి తాను కోరుకొనిన భూయస్త్వమును పొందెను. ఆ విధముగ కోరుకొనునట్టి యితర పురుషుcడు దశహోత్ర మంత్రముచే జపహోమ రూప ప్రయోగమును చేయవలెను. అప్పుడతcడు తాను కోరుకొనిన భూయస్త్వమును పొందును.

2. మంత్రము : సోకకామయత వీరో మ ఆజాయేతేతి । స దశహోతు శ్చతుర్హోతారం నిరమిమీత । తం ప్రాయుఙ్క్త

(ం)। తస్య ప్రయుక్తీన్ద్రో కజాయత । యఃకామయేత వీరో మ ఆజాయేతేతి । స చతుర్హోతారం ప్రయుఞ్జీత।

ఆ కస్య వీరో జాయతే, ఇతి ।

అర్థము : వీరః=వైదిక లౌకిక కర్మలందు శూరుఁడైన యతఁడు, మే=నాకు, ఆజాయేత ఇతి=జనించవలెనని, సః=ఆ ప్రజాపతి, అకామయత=కోరుకొనెను. సః=ఆ ప్రజాపతి, దశహోతుః=దశహోత్ర మంత్రమునుండి, చతుర్హోతారమ్=''పృథివీ హోతా'' ఇత్యాది యైన చతుర్హోత్ర మంత్రమును, నిరమిమీత=నిర్మించెను. తమ్=ఆ చతుర్హోత్ర మంత్రమును, ప్రాయుఙ్క్త=ప్రయోగించెను. తస్య ప్రయుక్తి=ఆ చతుర్హోత్ర మంత్ర ప్రయోగముచే, ఇన్ద్రః=ఇంద్రుఁడు, అజాయత=పుట్టెను. మే=నాకు, వీరః=వైదిక లౌకిక కర్మలందు శూరుఁడు, ఆజాయేత ఇతి=పుట్టవలెనని, యః=ఏ పురుషుఁడు, కామయేత=కోరుకొనునో, సః=అతఁడు, చతుర్హోతారమ్=''పృథివీ హోతా'' ఇత్యాది చతుర్హోత్ర మంత్రమును, ప్రయుఙ్క్తే=ప్రయోగించవలెను. అస్య=ఇతనికి, వీరః=పూర్వోక్త శూరుఁడు, ఆజాయతే=పుట్టును.

తాత్పర్యము : ఇచట శ్రుతి ''పృథివీ హోతా'' ఇత్యాది చతుర్హోత్ర మంత్ర ప్రయోగమును విధించుచున్నది. ప్రజాపతి తనకు వైదిక లౌకిక కర్మలందు శూరుఁడు పుట్టవలెనని కోరుకొని, తత్సాధనముగ దశహోత్ర మంత్రమునుండి చతుర్హోత్ర మంత్రమును ప్రయోగించెను. ఆ మంత్రముయొక్క ప్రయోగముచే ఇంద్రుఁడు పుట్టెను. ఈ విధముగ నితరుఁడు తనకు వీరుఁడు పుట్టవలెనని కోరుకొనినచో నతఁడు ''పృథివీ హోతా'' ఇత్యాదికమైన చతుర్హోత్ర మంత్రముచే జుహ హోమ రూప ప్రయోగము చేయవలెను. అతనికి వీరుఁడు పుట్టును.

3. మంత్రము : సోఽకామయత పశుమాన్త్స్యమితి । స చతుర్హోతుః పఞ్చహోతారం నిరమిమీత । తం ప్రాయుఙ్క్త ।

తస్య ప్రయుక్తి పశుమా నభవత్ । యః కామయేత పశుమాన్త్స్యమితి । స పఞ్చహోతారం ప్రయుఙ్క్తే

(౨) । పశుమానేవ భవతి, ఇతి ।

అర్థము : పశుమాన్ స్యామ్ ఇతి=పశువులు కలవాఁడ నగుదును గాక యని, సః=ఆ ప్రజాపతి, అకామయత=కోరుకొనెను. సః=ఆ ప్రజాపతి, చతుర్హోతుః=చతుర్హోత్ర మంత్రానుష్ఠానమువలన, పఞ్చహోతారమ్=''అగ్నిర్హోతా'' అను పంచహోత్ర మంత్రమును, నిరమిమీత=నిర్మించెను. తమ్=ఆ పంచహోత్రమంత్రమును, ప్రాయుఙ్క్త=ప్రయోగించెను. తస్య ప్రయుక్తి=ఆ పంచహోత్ర మంత్ర ప్రయోగమువలన, పశుమాన్=పశుమంతుఁడు, అభవత్=ఆయెను. పశుమాన్ స్యామ్ ఇతి=పశుమంతుఁడ నగుదును గాక యని, యః=ఏ పురుషుఁడు, కామయేత=కోరుకొనునో, సః=అతఁడు, పఞ్చహోతారం ప్రయుఙ్క్తే=''అగ్నిర్హోతా'' అను పంచహోత్ర మంత్రముచే జుహహోమ రూప ప్రయోగమును చేయవలెను. పశుమానేవ=పశుమంతుఁడే, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ''అగ్నిర్హోతా'' అను పంచహోత్ర మంత్రముయొక్క ప్రయోగమును విధించుచున్నది. ఒక మంత్రముయొక్క యనుష్ఠానమువలన మంత్రాంతరమును సృష్టించి, యా మంత్రాంతరానుష్ఠానముచే పశ్వాది ఫలప్రాప్తియందు ప్రజాపతియొక్క యిచ్ఛయే నియామకము. తాత్పర్యము పూర్వమువలె గ్రాహ్యము.

4. మంత్రము : **సో ఽకామయతర్తవో మే కల్పేరన్నితి । స పఞ్చహోతుఃషడ్ధోతారం నిరమిమీత । తం ప్రాయుఙ్క్త । తస్య ప్రయుక్త్యృతమో ఽస్మా అకల్పన్త । యఃకామయేతర్తవో మే కల్పేరన్నితి । స షడ్ధోతారం ప్రయుఞ్జీత । కల్పన్తే ఽస్మా ఋతవఃఇతి ।**

అర్థము : ఋతవఃఋతువులు, మే=నాకొఱకు, కల్పేరన్ ఇతి=స్వ సోచిత ఫలప్రదములగును గాక యని, సఃఆ ప్రజాపతి, అకామయత=కోరుకొనెను. సఃఆ ప్రజాపతి, పఞ్చహోతుఃఅగ్నిర్హోతా అను పంచహోత్ర మంత్రానుష్ఠానమువలన, షడ్ధోతారమ్ సూర్యం తే చక్షుఃఅను షడ్ధోత్ర మంత్రమును, నిరమిమీత=నిర్మించెను. తం ప్రాయుఙ్క్త=ఆ మంత్రమును ప్రయోగించెను. తస్య ప్రయుక్తి=ఆ మంత్రముయొక్క ప్రయోగమువలన, అస్మై=ఈ ప్రజాపతికొఱకు, అకల్పన్త=స్వ సోచిత ఫలప్రదము లాయెను. యఃమే, ఋతవఃకల్పేరన్ ఇతి, కామయేత, సఃషడ్ధోతారం ప్రయుఞ్జీత. (ఈ పదముల యర్థము స్పష్టము.) అస్మై=ఇతనికొఱకు, ఋతవఃఋతువులు, కల్పన్తే=స్వ సోచిత ఫలప్రదములగుచున్నవి.

తాత్పర్యము : ఇచట శ్రుతి సూర్యం తే చక్షుఃఅను షడ్ధోత్ర మంత్రముయొక్క ప్రయోగమును విధించుచున్నది. తాత్పర్యము సుగ్రాహ్యము.

5. మంత్రము : **సో ఽకామయత సోమపాఃసోమయాజీ స్యామ్ । ఆ మే సోమపాఃసోమయాజీ జాయేతేతి (౩) । స సప్తధోతారం నిరమిమీత । తం ప్రాయుఙ్క్త । తస్య ప్రయుక్తి సోమపాఃసోమయాజ్యభవత్ । ఆ ఽస్య సోమపాఃసోమయాజ్యజాయత । యఃకామయేత సోమపాఃసోమయాజీ స్యామ్ । ఆ మే సోమపాఃసోమయాజీ జాయేతేతి । స సప్తధోతారం ప్రయుఞ్జీత । సోమప ఏవ సోమయాజీ భవతి । ఆ ఽస్య సోమపాఃసోమయాజీ జాయతే, ఇతి ।**

అర్థము : 'సోమపాఃసోమపుఁడను, సోమయాజీసోమయాజియు, స్యామ్=అగుదును గాక. మే=నాకొఱకు, సోమపాఃసోమపుఁడు, సోమయాజీసోమయాజియునగు కుమారుఁడు, ఆ జాయేత ఇతి=అంతటను పుట్టుఁగాక' యని, సఃఆ ప్రజాపతి, అకామయత=కోరుకొనెను. సఃఆ ప్రజాపతి, షడ్ధోతుఃషడ్ధోత్ర మంత్రానుష్ఠానమువలన, సప్తధోతారమ్ మహాహవిర్హోతా అను సప్తధోత్ర మంత్రమును, నిరమిమీత=నిర్మించెను. తం ప్రాయుఙ్క్త=ఆ సప్తధోత్ర మంత్రమును ప్రయోగించెను. తస్య ప్రయుక్తి=ఆ మంత్రముయొక్క ప్రయోగమువలన, సోమపాఃసోమపుఁడు, సోమయాజీసోమయాజియు, అభవత్=ఆయెను. అస్య=ఈ ప్రజాపతికి, సోమపాఃసోమపుఁడును, సోమయాజీసోమయాజియునైన పుత్రుఁడు, అజాయత=పుట్టెను.

యః ఏ పురుషుఁడు, సోమపః, సోమయాజీ, స్యామ్, మే, సోమపః, సోమయాజీ, ఆజాయేత ఇతి, కామయేత, సః, సప్తహోతారమ్, ప్రయుఙ్క్తే। సోమపః, సోమయాజీ, భవత్యేవ. అస్య, సోమపః, సోమయాజీ, ఆ జాయతే. (ఈ పదముల కర్థము పైని వ్రాయఁబడినది.)

తాత్పర్యము : ఇచట శ్రుతి ''మహాహావిర్హోతా'' అను సప్తహోత్ర మంత్రమునొక్క ప్రయోగమును విధించుచున్నది. ఆ ప్రజాపతి తాను సోమపుఁడు, సోమయాజియు కావలెననియు, తనకు సోమపుఁడు, సోమయాజియునగు కుమారుఁడు పుట్టవలెననియు, కోరుకొని షడ్ధోత్రమంత్రానుష్ఠానమువలన ''మహాహావిర్హోతా'' అను సప్తహోత్ర మంత్రమును సృష్టించి, యా మంత్రముచే జప హోమ రూప ప్రయోగము చేసి, దానివలన తాను సోమపుఁడు, సోమయాజియునాయెను. ప్రజాపతికి సోమపుఁడు, సోమయాజియునగు కుమారుఁడు పుట్టెను. శేషము స్పష్టము. సోమపః = ఇతరుల యజ్ఞమునందు స్వయముగ ఋత్విజుఁడుగానుండి సోమపానము చేసినవాఁడు. సోమయాజీ = స్వయము సోమయాగము ననుష్ఠించినవాఁడు.

6. మంత్రము : **స వా ఏష పశుః పఞ్చధా ప్రతితిష్ఠతి (౪) । పద్భిర్ముఖేన, ఇతి ।**

అర్థము : సః ఏషః=ఆ పంచహోత్ర మంత్ర సంఘము, పశుః వై=పశువు వంటిదియై, పఞ్చధా=అయిదు విధములుగ, పద్భిః=దశహోత్రాది చతుర్మంత్ర రూపములైన నాలుగు పాదములచేతను, ముఖేన=పంచమమైన సప్తహోత్ర మంత్రరూపమైన ముఖముచేతను, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితమగుచున్నది.

తాత్పర్యము : పూర్వోక్త మంత్రపంచకమునకు కామధేను రూపత్వ వివక్షచే పశుత్వమును సంపాదించి, శ్రుతి ప్రశంసించుచున్నది. ఈ దశహోత్రాది పంచ హోత్రమంత్రసంఘము నాలుగు పాదములచేతను, ఒక ముఖముచేతను ప్రతిష్ఠితమైయున్న పశువువంటిదే. ఈ మంత్రసంఘమునందలి మొదటి నాలుగు మంత్రములు నాలుగు పాదములు. పంచమమైన సప్తహోత్ర మంత్రము ఒక ముఖము. ఆ యీ పంచమంత్ర సంఘమనెడి పశువు అయిదు విధములుగ ఫలప్రదమై లోకమునందు ప్రతిష్ఠితమైయున్నది.

7. మంత్రము : **తే దేవాః పశూన్విత్త్వా । సువర్గం లోకమాయన్, ఇతి ।**

అర్థము : తే దేవాః=ఆ దేవతలు, పశూన్=దశహోత్రాది పంచ హోత్రమంత్రములను కామధేనురూప పశువులనుగా, విత్త్వా=తెలిసికొని, సువర్గం లోకమ్=స్వర్గ లోకమును, ఆయన్=పొందిరి.

తాత్పర్యము : ఇచట శ్రుతి కామధేను రూప పశువులను స్వర్గహేతువులనుగా ప్రశంసించుచున్నది. దేవతలు దశహోత్రాది పంచహోత్రమంత్రములను కామధేనురూప పశువులనుగా తెలిసికొని స్వర్గ లోకమును పొందిరి.

8. మంత్రము : **తే కముష్మింల్లోకే వ్యక్షుధ్యన్ । తే కబ్రువన్ । అముతః ప్రదానం వా ఉపజిజీవిమేతి । తే సప్తహోతారం యజ్ఞం విధాయాయాస్యమ్ । అఙ్గీరసం ప్రాహిణ్వన్ । ఏతేనాముత్ర కల్పయేతి । తస్య వా ఇయం**

క్ల ప్తిః (౫) । యదిదం కించ । య ఏవం వేద । కల్పతే కస్మై । స వా అయం మనుష్యేషు యజ్ఞః సప్తహోతా । అముత్ర సద్భ్యో దేవేభ్యో హవ్యం వహతి। య ఏవం వేద ఉపైనం యజ్ఞో నమతి, ఇతి ।

గమనిక: ఈ మంత్రము సప్తమానువాకమునందు వ్యాఖ్యానించబడినది. ఈ శ్రుతి సప్తహోత్ర మంత్రమును స్వర్గవాస ప్రదమునుగా విశేషముగ ప్రశంసించుచున్నది.

9. మంత్రము : యో వై చతుర్హోతృణాం నిదానం వేద । నిదానవాన్భవతి । అగ్నిహోత్రం వై దశహోతుర్నిదానమ్ । దర్శపూర్ణమాసౌ చతుర్హోతుః । చాతుర్మాస్యాని పఞ్చహోతుః । పశుబన్ధః షడ్హోతుః । సౌమ్యోఽధ్వరః సప్తహోతుః । ఏతద్వై చతుర్హోతృణాం నిదానమ్ । య ఏవం వేద । నిదానవాన్భవతి (౬), ఇతి । అమిమీత తం ప్రాయుఙ్క్త పఞ్చహోతారం ప్రయుఞ్జీత జాయేతేతి తిష్ఠతి క్ల ప్తి ర్దశహోతు ర్నిదానగ్ం సప్త చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకే ఏకాదశోఽనువాకః ॥౧౧॥

ప్రజాపతి రకామయత ప్రజాః సృజేయేతి ప్రజాపతి రకామయత దర్శపూర్ణమాసౌ సృజేయేతి । ప్రజాపతి రకామయత ప్రజాయేయేతి స తపః స త్రివృతం ప్రజాపతిస్తేన దశధా కమాత్మానం దేవా వై వరుణమన్తో వై ప్రజాపతిస్తాః సృష్టాః సమశిష్యన్తేవా వై చతుర్హోతృభిరిదం వా అగ్రే ప్రజాపతిరిన్ద్రం ప్రజాపతి రకామయత బహోర్భూయా నేకాదశ ॥ ౧౧ ॥

ప్రజాపతి స్తద్గ్రహస్య గ్రహత్వం ప్రజాపతి రకామయతానయైవైనత్తస్య వా ఇయం తస్మాత్తేపేనాద్యదస్మిన్నా దిత్యే స షడ్హోతుః సప్తహోతారం త్రిసప్తతిః ॥ ౭౩॥

ప్రజాపతిరకామయత నిదానవాన్భవతి ॥ హరిః ఓమ్ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ద్వితీయప్రపాఠకః ౨ ॥

అర్థము : యఃవై=ఏపురుషుఁడైతే, చతుర్హోతృణామ్=హోతృమంత్రములయొక్క, నిదానమ్=ప్రయోగస్థానమును, వేద=తెలిసికొనుచున్నాఁడో, సఃఅతఁడు, నిదానవాన్=ఉపజీవనస్థానవంతుఁడు, భవతి=అగుచున్నాఁడు. దశహోతుఃహోత్రకాయై స్రుక్'' అను దశహోతృ మంత్రమునకు, అగ్నిహోత్రంవై=అగ్నిహోత్ర కర్మయే, నిదానమ్=ప్రయోగ స్థానము. చతుర్హోతుఃపృథివీ హోతా'' అను చతుర్హోతృ మంత్రమునకు, దర్శపూర్ణమాసౌ=దర్శపూర్ణమాస యాగములు, నిదాననే=ప్రయోగ స్థానములు. పఞ్చహోతుఃఅగ్నిర్హోతా'' అను పంచహోతృ మంత్రమునకు, చాతుర్మాస్యాని=చాతుర్మాస్య యాగములు, నిదానాని=ప్రయోగస్థానములు. షడ్హోతుఃసూర్యంతే చక్షుఃఅను షడ్హోతృ మంత్రములకు, పశుబన్ధఃపశుబంధ కర్మము, నిదానమ్=ప్రయోగస్థానము. సప్తహోతుఃమహాహవిర్హోతా'' అను సప్తహోతృ మంత్రమునకు, సౌమ్యఃఅధ్వరఃసోమయాగము, నిదానమ్=ప్రయోగ స్థానము.

ఏతత్ వై=ఈ యగ్నిహోత్రాది రూపమే, చతుర్హోతృణామ్=హోతృ మంత్రములకు, నిదానమ్=ప్రయోగ స్థానము. యఃఏపురుషుఁడు, ఏవమ్=హోతృ మంత్రముల ప్రయోగస్థానము నీ విధముగ, వేద=తెలిసికొను చున్నాఁడో, సఃఅతఁడు, నిదానవాన్ భవతి=ఉపజీవన స్థానవంతుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : హోతృమంత్రముల కగ్నిహోత్రాది కర్మలయందలి ప్రయోగమేది వివక్షిత మైనదో తత్ప్రయోగవేదనము నీశ్రుతి ప్రశంసించుచున్నది. నితరాం దీయతే=ప్రయుజ్యతే అస్మిన్నితి నిదానమ్. మంత్ర ప్రయోగ స్థానమని వ్యుత్పత్త్యర్థము. ''అగ్నిహోత్రమారభ్యమాణో దశహోతారం మనసాఽనుద్రుత్యాऽऽహవనీయే హుత్వా సాయ మగ్నిహోత్రం జుహోతి। దర్శపూర్ణమాసా వారప్స్యమానా శ్చతుర్హోతారం మనసాऽనుద్రుత్య'' ఇత్యాది సూత్రముచే సూత్రకారుఁడు అగ్నిహోత్రాదులందలి హోతృమంత్రముల ప్రయోగ స్థానమును విశదీకరించియుండెను. అనఁగా అగ్నిహోత్ర క్రతువు నారంభించుచున్న యజమానుఁడు దశహోతృ మంత్రమును మనస్సుతో నుచ్చరించుచు ఆహవనీయమందు హోమము చేసి సాయంకాలమున అగ్నిహోత్ర హవిస్సును హోమము చేయవలెనని చెప్పుటచే దశహోత్రాది హోతృ మంత్రములకు యథోక్తవిధముగ అగ్నిహోత్రాది కర్మలు ప్రయోగ స్థానములని యర్థము. ఈ విధముగ ప్రయోగ స్థానము నెఱిఁగిన యతఁడు ఉపజీవన స్థానవంతుఁ డగును. చతుర్హోతృణామ్=దశహోత్రాదులైన పంచహోతృ మంత్రములకని యర్థము.

ఏకాదశానువాకము సమాప్తము.

తైత్తిరీయ బ్రాహ్మణమందలి ద్వితీయకాండమందు ద్వితీయప్రపాఠకము పరిసమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే
ప్రథమోఽనువాకః

1. మంత్రము : బ్రహ్మవాదినో వదన్తి । కిం చతుర్హోతృణాం చతుర్హోతృత్వమితి । యదైవైషు చతుర్ధా హోతారః । తేన చతుర్హోతారః । తస్మాచ్చతుర్హోతార ఉచ్యన్తే । తచ్చతుర్హోతృణాం చతుర్హోతృత్వమ్, ఇతి ।

అవతారిక: ద్వితీయ ప్రపాఠకమునందు హోతృబ్రాహ్మణము చెప్పఁబడినది. ఆ బ్రాహ్మణముయొక్క శేష మీ తృతీయ ప్రపాఠకమునందభిహిత మగుచున్నది. అందు ప్రథమానువాకమున సర్వ హోతృమంత్రములకు చతుర్హోత్ర మంత్రముతోడి వ్యవహారమును ప్రశ్నోత్తరములచే శ్రుతి యిచట ప్రతిపాదించుచున్నది.

అర్థము : చతుర్హోతృణామ్=చతుర్హోతృ శబ్దముచే వ్యవహరింపఁబడుచున్న ''చిత్తిఃస్రుక్'' ఇత్యాది మంత్రములకు, చతుర్హోతృత్వమ్=చతుర్హోతృ శబ్ద వాచ్యత్వము, కిమ్?=ఎట్లు?, ఇతి=అని, బ్రహ్మవాదినఃమంత్రజ్ఞులు, వదన్తి=చెప్పుచున్నారు (ప్రశ్నించుచున్నారు). యత్=ఏ కారణమువలన, చతుర్ధా=హోత, అధ్వర్యుఁడు, ఆగ్నీధ్రుఁడు, బ్రహ్మ అని నాలుగు విధములుగ, హోతారఃహోమకర్తలు, ఏతేష్వేవ=ఈ ''చిత్తిఃస్రుక్'' ఇత్యాదులైన నాలుగు మంత్రములందే, (శ్రూయన్తే=వినఁబడుచున్నారో,)తేన=ఆ కారణముచే, ఏతే=ఈ మంత్రములు, చతుర్హోతారఃచతుర్హోతృ మంత్రములు. తస్మాత్=ఆ కారణములు, చతుర్హోతారఃచతుర్హోతృ మంత్రములుగా, ఉచ్యన్తే=చెప్పఁబడుచున్నవి. తత్=ఆ కారణమువలన, చతుర్హోతృణామ్=చతుర్హోతృ మంత్రములకు, చతుర్హోతృత్వమ్=చత్వారఃహోతారఃహోమకర్తారఃయేషు మన్త్రేషు' అను వ్యుత్పత్తిచే చతుర్హోతృ నామము, సంపన్నమ్=సంపన్నమైనది.

తాత్పర్యము : చతుర్హోతృ శబ్దముచే వ్యవహరించఁబడుచున్న ''చిత్తిఃస్రుక్'' ఇత్యాది మంత్రములకు చతుర్హోతృ శబ్దవాచ్యత్వ మెట్లు ఏర్పడినది ? అని మంత్రజ్ఞులు ప్రశ్నించుచున్నారు. సమాధానము.- ''చిత్తిఃస్రుక్'' ఇత్యాది మంత్రములందు హోత, అధ్వర్యుఁడు, ఆగ్నీధ్రుఁడు, బ్రహ్మ అను నలుగురు హోమకర్తలు వినఁబడుచుండుటచే ఈ సర్వ మంత్రములు చతుర్హోతృ మంత్రములుగా వైదికులచే వ్యవహరింపఁబడుచున్నవి. చత్వారఃహోతారఃహోమకర్తారఃయేషు మన్త్రేషు 'నలుగురు హోమకర్తలు కలవి' అను వ్యుత్పత్తిచే ఈ మంత్రములకు చతుర్హోతృ నామము సిద్ధించినది.

''పృథివీహోతా ద్యౌరధ్వర్యుఃరుద్రోఽగ్నీత్. బృహస్పతిరుపవక్తా.'' అను ముఖ్యమైన చతుర్హోతృ మంత్రమునందు హోత్రాదులు నలుగురు వినఁబడుచున్నారు. ఉపవక్త యనఁగా బ్రహ్మ. ఆ విధముగనే ''అగ్నిర్హోతా । అశ్వినావధ్వర్యూ । త్వష్టాఽగ్నీత్ । మిత్ర ఉపవక్తా ।'' ఇత్యాది మంత్రములందుఁ గూడ హోత్రాదులు వినఁబడుచున్నారు ''చిత్తిఃస్రుక్'' అను మంత్రమునందు మాత్రము ఆగ్నీధ్రుఁడు వినఁబడకపోయినను హోత్రాదులచే నితఁడు ఉపలక్షణీయుఁడని గ్రహించవలెను. ''సూర్యంతే చక్షుఃగచ్ఛతాత్'' అను మంత్రమునందు హోత్రాదులు వినఁబడుట లేదు కాని, సృష్టిన్యాయముచే బాహుళ్యమువలన ఆ హోత్రాదులు కూడ నుపలక్షింపఁబడుచున్నారు. ''సృష్టీరుపదధాతి'' అను నొకమంత్రమునందు సృష్టి

లింగములు లేకున్నను, ఇతర మంత్రములందు సృష్టిలింగములుండుటవలన అచట ''సృష్టిరుపదధాతి'' అను దానితోఁగూడ సృష్టిశబ్దార్థత్వము నిర్ణయించఁబడినది. ఈ విధముగ నిచటఁ గూడ హోత్ర ప్రతిపాదన రహిత మంత్రముతోఁ గూడ తత్సహితములైన ఉత్తర మంత్రము లన్నియు చతుర్హోత్ర శబ్దముచే వ్యవహరించఁబడుటకు సాధ్య మగుచున్నది. ఇచట ''ఏకో హి దోషో గుణసన్నిపాతే నిమజ్జతీన్దోఃకిరణేష్వివాఙ్కఃఁ'' అను లౌకిక దృష్టాంతము కూడఁ గలదు. ఈ కారణమువలనవైదికులచే నీ సర్వమంత్రములు చతుర్హోత్ర మంత్రములని వ్యవహరించఁబడుచున్నవి.

2. మంత్రము : **సోమో వై చతుర్హోతా । అగ్నిఃపఞ్చహోతా । ధాతా షడ్ధోతా । ఇన్ద్రఃసప్తహోతా (౧) । ప్రజాపతిర్దశహోతా।**

య ఏవం చతుర్హోతౄణామృద్ధిం వేద । ఋధ్నోత్యేవ, ఇతి ।

అర్థము : సోమఃవై =సోమ దేవుఁడే, చతుర్హోతా =చతుర్హోత్ర మంత్రస్వరూపుఁడు. అగ్నిఃఁ=అగ్ని దేవుఁడు, పఞ్చహోతా =పంచహోత్ర మంత్ర స్వరూపుఁడు. ధాతా =ధాత (బ్రహ్మ), షడ్ధోతా =షడ్ధోత్ర మంత్ర స్వరూపుఁడు. ఇన్ద్రఃఁ=ఇంద్రుఁడు, సప్తహోతా =సప్తహోత్ర మంత్ర స్వరూపుఁడు. యఃఁ=ఏ పురుషుఁడు, ఏవమ్ =ఈ విధముగ, చతుర్హోతౄణామ్ =చతుర్హోత్ర మంత్రములయొక్క, ఋద్ధిమ్ =సమృద్ధిని, వేద =తెలిసికొనుచున్నాఁడో, సఃఁ =అతఁడు, ఋధ్నోత్యేవ =నిశ్చయముగ సమృద్ధుఁడగుచున్నాఁడు.

తాత్పర్యము : ఈ చతుర్హోత్ర మంత్రములకు తదభిమాని దేవతా తాదాత్మ్యముచే సమృద్ధి ఫలము నిచట శ్రుతి చూపించుచున్నది. చతుర్హోత్ర పంచహోత్ర షడ్ధోత్ర సప్తహోత్ర మంత్రములకు వరుసగా సోముఁడు, అగ్ని, ధాత, యింద్రుఁడు అభిమాని దేవత లగుటవలన చతుర్హోత్రాది మంత్రములు సోమాది దేవతా రూపములుగా వర్ణించఁబడినవి. ఈ మంత్రములయొక్క సమృద్ధిని తెలిసికొనిన యతఁడు సమృద్ధుఁడగును. మంత్రములకు సోమాది దేవతా రూపత్వమే సమృద్ధి.

3. మంత్రము : **య ఏషామేవం బన్ధుతాం వేద । బన్ధుమాన్భవతి । య ఏషామేవం క్లప్తిం వేద । కల్పతే ఽస్మై । య ఏషామేవ మాయతనం వేద । ఆయతనవాన్భవతి । య ఏషామేవంప్రతిష్ఠాం వేద (౨) । ప్రత్యేవ తిష్ఠతి, ఇతి ।**

అర్థము : యఃఁ=ఏ పురుషుఁడు, ఏషామ్ =ఈ చతుర్హోత్ర మంత్రములయొక్క, బన్ధుతామ్ =బంధుత్వమును, వేద =తెలిసికొనుచున్నాఁడో, సఃఁ =అతఁడు, బన్ధుమాన్ =బంధుయుక్తుఁడు, భవతి =అగుచున్నాఁడు. యఃఁ=ఏ పురుషుఁడు, ఏషామ్ =ఈ చతుర్హోత్ర మంత్రములయొక్క, క్లప్తిమ్ =అనుష్ఠాన జప హోమాదికమును, వేద =తెలిసికొనుచున్నాఁడో, అస్మై =ఇతనికొఱకు, కల్పతే =స్వాభిమత మంత్రక్రియ నిష్పన్నమగుచున్నది. యఃఁ=ఏ పురుషుఁడు, ఏషామ్ =ఈ మంత్రములయొక్క, ఆయతనమ్ =తదనుష్ఠానాధారమైన అగ్నిహోత్రాది కర్మను, వేద =తెలిసికొనుచున్నాఁడో, సఃఁ =అతఁడు, ఆయతనవాన్ =నివాస స్థానము కలవాఁడు,

భవతి=అగుచున్నాఁడు. యః=ఏ పురుషుఁడు, ఏషామ్=ఈ చతుర్హోత్ర మంత్రములయొక్క, ప్రతిష్ఠామ్=ప్రతిష్ఠను, వేద=తెలిసికొనుచున్నాఁడో, సః=అతఁడు, ప్రతితిష్ఠత్యేవ=నిశ్చయముగ ధనాదులచే ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి మఱల చతుర్ధాఫలప్రదర్శనముచే ప్రశంసించుచున్నది. బన్ధూనాం సమూహః, బన్ధుతా. బంధువుల సమూహమని యర్థము. లోకమునందు బ్రాహ్మణులు, క్షత్రియులు, భారద్వాజ గోత్రీయులని ఒక్కొక్క యుపాధిచే వ్యవహరించుచున్న విధముగ నీ మంత్రములు కూడ ఒక్క హోతృత్వోపాధిచే వ్యవహరించఁబడుచుండుటవలన పరస్పరము బంధువు లగుచున్నవి. ఆ మంత్రముల సమూహమునందలి బంధుభావమును తెలిసికొనిన పురుషుఁడు బంధువులతో కూడియుండును. క్లప్తిః=అనుష్ఠాన జపహోమాదికము. తద్వేదనముచే స్వాభిమత మంత్రక్రియ నిష్పన్నమగును. ఆయతనమ్=తదనుష్ఠానాధారమైన అగ్నిహోత్రాదికమైన కర్మము. ఈ యర్థమును పూర్వమే ''అగ్నిహోత్రం వై దశహోతు ర్నిదానమ్'' అను మంత్రము చెప్పినది. తద్వేత్త నివాస స్థానమును పొందును. ''ఆకస్య వీరో జాయతే''=ఇతనికి వైదిక లౌకిక కర్మశూరుఁడు పుట్టునని ప్రతిష్ఠాఫలము చెప్పఁబడినది. తద్వేత్త ధనాదులచే ప్రతిష్ఠితుఁ డగును.

4. మంత్రము : **బ్రహ్మవాదినో వదన్తి । దశహోతా చతుర్హోతా । పఞ్చహోతా । షడ్హోతా । సప్తహోతా । అథ కస్మాచ్చతుర్హోతార ఉచ్యన్త ఇతి । ఇన్ద్రో వై చతుర్హోతా । ఇన్ద్రః ఖలు వై శ్రేష్ఠో దేవతానా ముపదేశనాత్ । య ఏవమిన్ద్రగ్ం శ్రేష్ఠం దేవతానా ముపదేశనాద్వేద వసిష్ఠః సమానానాం భవతి । తస్మాచ్ఛ్రేష్ఠమాయన్తం ప్రథమేనైవాను బుధ్యన్తే । అయమాగన్ । అయ మవాసాదితి । కీర్తిరస్య పూర్వా కగచ్ఛతి జనతా మాయతః । అథో ఏనం ప్రథమేనైవానుబుధ్యన్తే । అయమాగన్ । అయ మవాసాదితి (3), ఇతి ।**

సప్తహోతా ప్రతిష్ఠా వేద బుధ్యన్తే షట్ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే ప్రథమో ఽనువాకః ॥౧॥

అర్థము : దశహోతా, చతుర్హోతా, పఞ్చహోతా, షడ్హోతా, సప్తహోతా ఇతి=దశహోత్రాదులు ఐదు శబ్దములు, విద్యన్తే=ఉంటున్నవి. అథ=ఆ విధముగ నుండఁగా, కస్మాత్=ఏ కారణమువలన, చతుర్హోతారః ఉచ్యన్తే?=చతుర్హోత్ర శబ్దముచే ఉపలక్షింపఁబడుచున్నవి?, ఇతి=అని, బ్రహ్మవాదినః=మంత్రజ్ఞులు, వదన్తి=అనుచున్నారు (ప్రశ్నించుచున్నారు). చతుర్హోతా=చతుర్హోత్ర మంత్రము, ఇన్ద్రో వై=ఇంద్రస్వరూపమే. ఇన్ద్రః=ఇంద్రుఁడు, దేవతానామ్=దేవతలకు, ఉపదేశనాత్=ఉపదేశనమువలన, శ్రేష్ఠః ఖలు వై=శ్రేష్ఠుఁడే కదా! యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, దేవతానామ్=దేవతలకు, ఉపదేశనాత్=ఉపదేశనమువలన.

ఇన్ద్రమ్=ఇంద్రుని, శ్రేష్ఠమ్=శ్రేష్ఠునిగా, వేద=తెలిసికొనుచున్నాఁడో, సః=అతఁడు, సమానానామ్=స్వకీయులకు, వసిష్ఠః=నివాస హేతువు, భవతి=అగుచున్నాఁడు.

తస్మాత్=ఆ కారణమువలన, ఆయన్తమ్=అనేక జనులతోఁ గూడ వచ్చుచున్న, శ్రేష్ఠమ్=శ్రేష్ఠుని (రాజును గాని, అమాత్యుని గాని), ప్రథమేనైవ=శ్రేష్ఠపురుష నామముతోనే, అయమ్ ఆగన్ ఇతి=ఈ రాజు వచ్చుచున్నాఁడని, అయమ్ అవాసాత్ ఇతి=ఈ స్వామి యీ గ్రామమునందు నివసించుచున్నాఁడనియు, అనుబుధ్యన్తే=వ్యవహరించుచున్నారు. ఆయతః అస్య=దూరదేశమునుండి వచ్చుచున్న యీ రాజుయొక్క, కీర్తిః=కీర్తి, పూర్వా=పూర్వభావిని యగుచు, జనతామ్=దేశవిశేషమునం దున్నటువంటి జనసమూహమును, ఆగచ్ఛతి=పొందుచున్నది. అథో=ఈ కారణమువలన గూడ, ఏనమ్=ఈ వచ్చుచున్న జనసంఘమును గూర్చి, అయమ్ ఆగన్=ఈ రాజు వచ్చుచున్నాఁడు, అయమ్=ఈ స్వామి, అవాసాత్=ఈ గ్రామమునందు నివసించెను, ఇతి=అని, ప్రథమేనైవ=ముఖ్యునియొక్క పేరుతోనే, అనుబుధ్యన్తే=వ్యవహరించుచున్నారు.

తాత్పర్యము : పూర్వము చతుర్హోత్ర శబ్దముచే సర్వ హోత్ర మంత్రములయొక్క వ్యవహార కారణము చెప్పఁబడినది. ఇచట శ్రుతి దశహోత్రాది శబ్దములచే సర్వ హోత్ర మంత్రములు వ్యవహరింపఁబడనందుకు కారణమును తెలియఁ జేయుచున్నది. దశహోత్రాది శబ్దము లైదు ఉండఁగా చతుర్హోత్ర శబ్దముచేతనే దశహోత్రా లెందుకుపలక్షింపఁబడుచున్నవి? దశహోత్రాది శబ్దములచే సర్వ హోత్ర మంత్రము లెందుకు ఉపలక్షింపఁబడుట లేదు? అని మంత్రజ్ఞులు ప్రశ్నించుచున్నారు.

సమాధానము : ''తం చతుర్హోత్రా ప్రాజనయన్''='ఆ యింద్రుని చతుర్హోత్ర మంత్రాహుతిచే దేవతలు ప్రకర్షముగపుట్టించిరి' అను శ్రుతి యింద్రోత్పత్తికి చతుర్హోత్ర మంత్రమును కారణముగాఁ జెప్పుటవలన చతుర్హోత్ర మంత్రము ఇంద్ర స్వరూపముగాఁజెప్పఁబడినది. అందువలన చతుర్హోత్ర మంత్రము శ్రేష్ఠ మైనది. మఱియు ఇంద్రునకు దేవతాధిపత్యము శ్రుత్యుపదిష్ట మైనది. అట్టి యింద్ర రూప మగుటవలనఁ గూడ చతుర్హోత్ర మంత్రము తదితర మంత్రములలో శ్రేష్ఠ మైనది. శ్రేష్ఠముతోడనే సర్వమునకు వ్యవహారము చేయుట యుక్తము కాని, ఇతరముతో వ్యవహారము చేయుట యుక్తము కాదు. శ్రుత్యుపదిష్టమైన యింద్రశ్రేష్ఠత్వమును తెలిసికొనిన పురుషుఁడు స్వకీయులకు నివాస హేతువగును.

ఇచట శ్రేష్ఠమైన చతుర్హోత్ర మంత్రముచేతనే సర్వమంత్రములకు వ్యవహారము (వ్యపదేశము) జరుగుచుండుట వలన, శ్రేష్ఠము కానిదానితో జరుగకుండుటవలనను, లోకమునందుఁ గూడ సహస్ర సంఖ్యాకులైన జనులతోఁ గూడ వచ్చుచున్న శ్రేష్ఠుఁడైన రాజును గాని, అమాత్యునిఁ గాని చూచి ప్రజలందఱు 'ఈ రాజు వచ్చుచున్నాఁ డనియు, ఈ స్వామి యీ గ్రామమునం'దుండెననియు శ్రేష్ఠునియొక్క పేరుతోనే వ్యవహరించుచున్నారు. అందువలన లోకమునందువలె నిచటఁ గూడ శ్రేష్ఠమైన చతుర్హోత్ర మంత్రముతోనే సర్వమంత్ర వ్యవహారము కాని, ఇతరము లైన దశహోత్రాది మంత్రములతోఁ గాదని యర్థము.

ప్రథమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే

ద్వితీయోఽనువాకః

1. మంత్రము : **దక్షిణాం ప్రతిగ్రహీష్యన్త్సప్తదశకృత్వో ఽపాన్యాత్ । ఆత్మానమేవ సమిన్ధే । తేజసే వీర్యాయ । అథో ప్రజాపతిరేవైనాం భూత్వా ప్రతిగృహ్ణాతి । ఆత్మనో ఽనార్త్యై, ఇతి ।**

అవతారిక : ప్రథమానువాకమునందు చతుర్హోత్ర శబ్దముచే సర్వహోత్ర మంత్ర వ్యవహారము ప్రతిపాదించఁబడినది. ఈ ద్వితీయానువాకమునందు హోత్రమంత్రముచే నైమిత్తికము లభిహితము లగుచున్నవి. అందు ప్రథమమున దక్షిణా ప్రతిగ్రహ విషయమున ఒకానొక విశేషము విధించఁబడుచున్నది.

అర్థము : దక్షిణామ్=దక్షిణను, ప్రతిగ్రహీష్యన్=స్వీకరింపఁబోవుచున్నవాఁ డగుచు,సప్తదశకృత్వఃపదునేడు పర్యాయములు, అపాన్యాత్=వాయువును లోపల కాకర్షించుట రూపమైన నిశ్వాసమును చేయవలెను, (నిశ్వాసమును లోపలకు పదునేడు మారులు పీల్చవలెను), తేన=అట్టి నిశ్వాసముచే, ఆత్మానమేవ=ఆత్మనే, తేజసే=ప్రతిగ్రహ యోగ్యతా రూప తేజస్సుకొఱకు, వీర్యాయ=ప్రతిగ్రహ ప్రయుక్త దోష నివారణ రూప వీర్యముకొఱకును, సమిన్ధే=బాగుగ దీపింపఁజేసినవాఁ డగుచున్నాఁడు. అథో=మఱియు, ప్రజాపతిరేవ భూత్వా=ప్రజాపతియే అయి, ఏనామ్=ఈ దక్షిణను, ప్రతిగృహ్ణాతి=ప్రతిగ్రహించినవాఁ డగుచున్నాఁడు. ఏషఃఈ దక్షిణా ప్రతిగ్రహము, ఆత్మనఃఆత్మయొక్క, అనార్త్యై=ప్రత్యవాయ రూపమైన ఆర్తి లేకుండుటకై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి దక్షిణను గ్రహించువిషయమున విశేషమును విధించుచున్నది. దక్షిణను గ్రహింపఁబోవునపుడు పదునేడు మారులు వాయువును లోపల కాకర్షించుట రూపమైన నిశ్వాసమును చేయవలెను. అప్పు డా వాయువు శరీర మధ్యమున నుండును. ఈ నిశ్వాసముచే ప్రతిగ్రహ యోగ్యతా రూపమైన తేజస్సు, ప్రతిగ్రహ ప్రయుక్త దోష నివారణ సామర్థ్యము శరీర మధ్యమున నుండును. మఱియు ప్రజాపతి సప్తదశాక్షరాత్మకుఁ డగుటవలన సప్తదశ సంఖ్యా సామ్యమువలన ప్రతిగృహీత ప్రజాపతియే అయి దక్షిణను స్వీకరించినవాఁ డగును. ఇట్టి దక్షిణా ప్రతిగ్రహము తనకు ప్రత్యవాయ రూపమైన ఆర్తి లేకుండుటకై కారణ మగును.

2. మంత్రము : **యద్యేన మార్త్విజ్యాద్వ్యతగ్ం సన్తం నిర్భరేరన్। ఆగ్నీధ్రే జుహుయా ద్దశహోతారమ్ । చతుర్గృహీతేనా ఽఽజ్యేన। పురస్తాత్ప్రత్యఙ్తిష్ఠన్। ప్రతిలోమం విగ్రాహమ్(ం) ప్రాణానేవాస్యోపదాసయతి, ఇతి ।**

అర్థము : వ్యతం సన్తమ్ ఏనమ్=ఆర్త్విజ్యముకొఱకు వరించఁబడియుంటున్న యితనిని (ఒకానొక పురుషుని), ఆర్త్విజ్యాత్=ఆర్త్విజ్యమునుండి, నిర్భరేన్ యది=కొందఱు ద్వేషముచే నిరాకరించుచో, నిరాకృతఃపురుషఃనిరాకరించఁబడిన పురుషుఁడు, పురస్తాత్=తూర్పుదిక్కునందు, ప్రత్యఙ్ తిష్ఠన్=పశ్చిమ ముఖాభిముఖుడుగ నిలుచున్నవాఁడై, దశహోతారమ్=''చిత్తిఃస్రుక్'' అను దశహోత్ర మంత్రమును,

ప్రతిలోమమ్=ప్రతి లోమముగ, విగ్రాహమ్=ప్రతివాక్యమును వేఱు వేఱుగా నుచ్చరించి, ఆగ్నీధ్రే=ఆగ్నీధ్రీయ స్థానమందు, చతుర్గృహీతేన ఆజ్యేన=నాలుగు మారులు అవదానము చేయఁబడిన యాజ్యముచే, జుహుయాత్=హోమము చేయవలెను. (తదా=అప్పుడు, అయమ్=నిరాకృతుఁడైన యీ హోమకర్త,) అస్య=ఈ నిరాకరించినవానియొక్క, ప్రాణానేవ=ప్రాణములనే, ఉపదాసయతి=నశింపఁజేయుచున్నవాఁడగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి హోతృమంత్రముచే నైమిత్తిక కర్మను విధించుచున్నది. యజ్ఞాదులందు యజ్ఞకర్తచే ఋత్విజుఁడుగా వరింపఁబడియున్న పురుషుని, ఇతరులు కొందఱు ద్వేషముచే నిరాకరించినచో నిరాకృతుఁడైన యతఁడు దశహోతృ మంత్రమును ప్రతిలోమముగ నుచ్చరించుచు ప్రతివాక్యమునకు ఒక్కొక్క యాహుతి చొప్పున తూర్పు దిక్కునందు పశ్చిమాభిముఖుఁడై నిలుచుండి ఆగ్నీధ్రీయ స్థానమందు నాలుగు మారు లవదానము చేయఁబడిన యాజ్యముచే హోమము చేయవలెను. ఆ హోమముచే హోమకర్త నిరాకరించిన వానియొక్క ప్రాణములను నశింపఁజేయును.

3. మంత్రము : **యదేనం పునరుపశిక్షేయుః । ఆగ్నీధ్ర ఏవ జుహుయా ద్దశహోతారమ్ । చతుర్గృహీతేనా ऽऽజ్యేన। పశ్చాత్ప్రాఙాసీనః । అనులోమ మవిగ్రాహమ్ । ప్రాణానేవాస్మై కల్పయతి, ఇతి ।**

అర్థము : ఏనమ్=ఆర్త్విజ్యమునుండి నిరాకరించఁబడిన యీ పురుషుని, పునఃమఱల, ఉపశిక్షేయుఃయది=నిరాకర్తలు స్వీకరించుచో, (తదానీమ్=అప్పుడు, ఏషఃపూర్వము నిరాకృతుఁ డైన యీ పురుషుఁడు,) చతుర్గృహీతేన ఆజ్యేన=నాలుగు మారు లవదానము చేయఁబడిన యాజ్యముచే, ఆగ్నీధ్రే ఏవ=ఆగ్నీధ్రీయ స్థానమునందే, దశహోతారమ్=''చిత్తిఃస్రుక్'' అను మంత్రమును, అనులోమమ్=అనులోమముగా, అవిగ్రాహమ్=ప్రతివాక్యమునకు ఒక్కొక్క యాహుతి కాకుండ (ఒక్క ఆహుతిగా), పశ్చాత్=పశ్చిమ దిక్కునందు, ప్రాఙ్ ఆసీనఃప్రాగభిముఖుఁడుగా కూర్చుండినవాఁడై, జుహుయాత్=హోమము చేయవలెను.

తాత్పర్యము : ఇచట శ్రుతి ప్రకారాంతరముగ నైమిత్తిక హోమమును విధించుచున్నది- నిరాకృతుఁడు చేసిన హోమమువలన భయపడిన నిరాకర్తలు ఆర్త్విజ్యమునుండి నిరాకరించఁబడిన పురుషుని ఆర్త్విజ్యమునకై మఱల స్వీకరించినచో, అప్పుడా హోమము చేసిన పురుషుఁడు విరోధి నిగ్రహమునకై పూర్వానుష్ఠితమైన హోమముకంటె విపర్యయముగ వారిననుగ్రహించుటకై హోమము చేయవలెను. అందుకై యతఁడు పశ్చిమ దిశయందు ప్రాగభిముఖముగ కూర్చుండి, దశహోతృ మంత్రము ననులోమముగ పఠించుచు నాలుగు మారు లవదానమైన నేతిచే ఆగ్నీధ్రీయ స్థానమునందే ఒక్కయాహుతిగానే హోమము చేయవలెను. ఈ హోమముచే ఆ నిరాకర్తృ ప్రాణములను స్వస్థములుగాఁ జేసినవాఁ డగును. అనులోమము=ఆదినుండి అంతమువఱకు యథాక్రమముగ పఠించుట మొదలగునది.

4. మంత్రము : **ప్రాయశ్చిత్తీ వాగ్వై తేత్యృతుముఖ ఋతుముఖే జుహోతి । ఋతూనేవాస్మై కల్పయతి । కల్పన్తే ऽస్మా ఋతవః (౨) । క్లప్తా అస్మా ఋతవ ఆయన్తి, ఇతి ।**

అర్థము : ప్రాయశ్చిత్తీ = ప్రాయశ్చిత్తము చేయcదగిన దనునట్టి బుద్ధిమంతుcడు, ''వాగ్ఘోతా'' ఇతి = ''వాగ్ఘోతా దీక్షా పత్నీ'' అను అనువాకముచే, ఋతుముఖే = ప్రతి ఋతువుయొక్క ప్రారంభమునందు, జుహోతి = హోమము చేయవలెను. (అనేన మంత్రేణ హోమే సతి = ఈ వాగ్ఘోతాత్యాది మంత్రముచే హోమము జరుగcగా, శఙ్కిత ప్రాయశ్చిత్తపరిహారేణ = శంకించcబడిన ప్రాయశ్చిత్తపరిహారముచే, స్వయంభు బ్రహ్మా = స్వయంభువు అయిన బ్రహ్మ,) అస్మై = ఈ హోమకర్తకొఱకు, ఋతూన్ = ఋతువులను, కల్పయత్యేవ = నిశ్చయముగ ఫలప్రదములనుగాc జేయుచున్నాcడు. అస్మై = ఈ హోమకర్తకొఱకు, ఋతవః = ఋతువులు, కల్పన్తే = ఫలప్రదాన సమర్థము లగుచున్నవి. ఋతవః = ఋతువులు, క్లప్తాః సన్తః = సమర్థము లగుచు, అస్మై = ఈ హోమకర్తకొఱకు, ఆయన్తి = వచ్చుచున్నవి.

తాత్పర్యము : ఇచట శ్రుతి మఱియొక ప్రయోగమును విధించుచున్నది. ప్రాయశ్చిత్తము చేయవలసిన దనెడి బుద్ధి కలవాcడు ప్రాయశ్చిత్తి యనcబడును. అట్టి ప్రాయశ్చిత్తి ''వాగ్ఘోతా. దీక్షా పత్నీ.'' అను అనువాకమును పఠించుచు ఋతూపక్రమమునందు హోమము చేయవలెను. అనcగా - తనకు విహితమైన యనుష్ఠానము శంకితమైనపుడు, అందుకుc దగిన ప్రాయశ్చిత్తము శాస్త్రమునందు కనcబడనిచో, అప్పు డతcడు శంకిత దోష పరిహారమునకై సమనంతరభావియైన ఋతువుయొక్క ప్రారంభ దినమునందు ఆ యనువాకము నుచ్చరించుచు హోమము చేయవలెను.

ఆ యనువాకము ఆరణ్యకాండమునందు ఈ విధముగ నామ్నాత మైనది.- '' వాగ్ఘోతా । దీక్షా పత్నీ। వాతోऽధ్వర్యుః । ఆపోऽభిగరః । మనో హవిః । తపసి జుహోమి । భూర్భువః సువః । బ్రహ్మ స్వయంభు । బ్రహ్మణే స్వయంభువే స్వాహా ।'' ఇందు వాగాది దేవతలకు హోత్రాది రూపత్వము ననుసంధానము చేయవలెను. ఈ యనువాకము ఆరణ్యకాండమునందు (8వ సంపుటము) వ్యాఖ్యానించcబడినది. ఈ మంత్రముచే హోమము చేయcగా శంకిత ప్రాయశ్చిత్త పరిహారముచే సర్వ ఋతువుల నీ హోమకర్తకొఱకు స్వయంభువైన బ్రహ్మ ఫలప్రదములనుగాc జేయును. ఆ ఋతువు లితనికొఱకు ఫలప్రదాన సమర్థము లగును. సమర్థము లగుచు, ఈ హోమకర్త సమీపమునకు వచ్చును.

5. మంత్రము : ష॒ష్ఠో॒తా వై భూ॒త్యా ప్ర॒జాప॑తిరిద॒గ్ం సర్వ॒మసృజత । స మనో॑ऽసృజత । మన॑సోऽధి గా॒యత్రీ॑ మసృజత । తద్గా॒యత్రీ॑ యశ॑ ఆర్ఛత్ । తామాల॑భత । గా॒యత్రి॑యా అధి॑ ఛన్దా॒గ్ం స్యసృజత । ఛన్దో॑భ్యోऽధి॑ సా॒మ । తత్సా॒మ యశ॑ ఆర్ఛత్ । తదా॑లభత (౩) । సామ్నోऽధి॑ యజూ॒గ్ంష్యసృజత । యజు॑ర్భ్యోऽధి॑ విష్ణు॒మ్ । తద్విష్ణు॑ం యశ॑ ఆర్ఛత్ । తమాల॑భత । విష్ణో॒రధ్యోష॑ధీ రసృజత । ఓష॑ధీభ్యోऽధి॑ సో॒మమ్ । తత్సో॒మం యశ॑ ఆర్ఛత్ । తమాల॑భత । సో॒మా॑దధి॑ ప॒శూనసృజత । ప॒శుభ్యోऽధీ॑న్ద్రమ్ (౪) తదిన్ద్ర॑ం

యశ॑ ఆర్ఛత్ । తదే॑నం నాతి॒ప్రాచ్య॑వత । ఇన్ద్ర ఇవ యశ॑స్వీ భ॑వతి । య ఏ॑వం వే॑ద । నై॒నం యశో॑ఽతి॒ప్రచ్య॑వతే, ఇతి ।

అర్థము : ప్రజాపతిః వై=షడ్ధోత్ర మంత్రమే, భూత్వా=అయి, ఇదం సర్వమ్ అసృజత=ఈ సమస్తమును సృజించెను. స=ఆ షడ్ధోతగా అయిన ప్రజాపతి, మనః=సర్వ సంకల్ప క్షమమైన మనస్సును, అసృజత=సృజించెను. (తతః=అనంతరము, మనసా సంకల్ప్య=మనస్సులో సంకల్పించి,) మనసః అధి=మనస్సుకంటె అధికముగ, గాయత్రీమ్=గాయత్రీ దేవతను, అసృజత=సృజించెను. గాయత్రీమ్=గాయత్రీ దేవతను, తత్ యశః=ఆ ప్రజాపతి సంబంధియైన సామర్థ్యము, ఆర్ఛత్=పొందెను. తామ్=ఆ గాయత్రిని, ఆలభత=పశువునువలె నాలంభనము చేసెను. గాయత్రియాః అధి=గాయత్రికంటె అధికములైన, ఛన్దాంసి=ఉష్ణిగాది ఛందస్సులను, అసృజత=సృజించెను. తతః=అనంతరము, ఛన్దోభ్యః అధి=ఛందస్సులకంటె నధికముగ, సామ=సప్త స్వరోపేతమైన సామమును, అసృజత=సృజించెను. సామ=సామదేవతను, తత్ యశః=ఆ ప్రజాపతి సంబంధియైన సామర్థ్యము, ఆర్ఛత్=పొందెను. తత్=ఆ సామమును, ఆలభత=పశువునుగా నాలంభనము చేసెను.

తతః=అనంతరము, సామ్నః అధి=సామముకంటె నధికములైన, యజూంషి=యజుస్సులను, అసృజత=సృజించెను. తతః=అనంతరము, యజుర్భ్యః=యజుస్సులకంటె, అధి=అధికుఁడైన, విష్ణుమ్=విష్ణువును, అసృజత=సృజించెను. విష్ణుమ్=విష్ణువును, తత్ యశః=ప్రజాపతి సంబంధియైన సామర్థ్యము, ఆర్ఛత్=పొందెను. తమ్=ఆ విష్ణువును, ఆలభత=ఆలంభనము చేసెను. విష్ణోః అధి=విష్ణువుకంటె నధికములైన, ఓషధీః=ఓషధులను, అసృజత=సృజించెను. తతః=అనంతరము, ఓషధీభ్యః అధి=ఓషధులకంటె నధికమైన, సోమమ్=సోమమనెడి ఓషధిరాజును, అసృజత=సృజించెను. సోమమ్=సోమమును, తత్ యశః=ఆ ప్రజాపతి సంబంధియైన సామర్థ్యము, ఆర్ఛత్=పొందెను. తమ్=ఆ సోమమును, ఆలభత=ఆలంభనము చేసెను.

తతః=అనంతరము, సోమాత్ అధి=సోమముకంటె నధికములైన, పశూన్=పశువులను, అసృజత. తతః, పశుభ్యః అధి=పశువులకంటె నధికుఁడైన, ఇన్ద్రమ్=ఇంద్రుని, అసృజత. ఇన్ద్రమ్=ఇంద్రుని, తత్ యశః=ఆ ప్రజాపతి సంబంధియైన సామర్థ్యము, ఆర్ఛత్=పొందెను. తత్=ఆ ప్రజాపతి సంబంధియైన సామర్థ్యము, ఏనమ్=ఈ యింద్రుని, న అతిప్రాచ్యవత=అతిక్రమించి పోలేదు. యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ మంత్రవృత్తాంతమును, వేద=తెలిసికొనుచున్నాఁడో, సః=అతఁడు, ఇన్ద్రః ఇవ=ఇంద్రునివలె, యశస్వీ=సామర్థ్యవంతుఁడు, భవతి=అగుచున్నాఁడు. ఏనమ్=ఇతనిని, యశః=సామర్థ్యము, న అతిప్రచ్యవతే=అతిక్రమించిపోదు.

తాత్పర్యము : ఇచట శ్రుతి ''వాగ్వోతా'' అను మంత్రమును ప్రశంసించుచున్నది. ''వాగ్వోతా'' అను మంత్రమునందు హోత్ర, పత్న్యాదులైన సప్తదశ వర్ణము లుండుటవలన ఈ షడ్ధోత్ర మంత్రము ప్రజాపతి యగుచున్నది. ప్రజాపతి ఆ షడ్ధోత్రమంత్రము ననుష్ఠించుటచే తద్రూపుఁడై యీ సమస్తమును సృజించెను. అందు

ప్రథమమున సర్వ సంకల్ప క్షమమైన మనస్సును సృజించి, ఆ మనస్సుచే సంకల్పించి తదనంతరము గాయత్రీ దేవతను సృజించెను. అప్పుడు ప్రజాపతి సంబంధియైన సామర్థ్యము గాయత్రీ దేవతను పొందెను. అనంతరము ప్రజాపతి గాయత్రీ దేవతను పశువునువలె నాలంభనము చేసి, యా గాయత్రికంటె నధికములైన ఉష్ణిగాది ఛందస్సులను సృజించెను. ఈ విధముగ షడ్ధోత్ర మంత్ర సామర్థ్యమువలన ఇంద్రాధిపత్య పర్యంతమైన సృష్టి జరిగినది. అందువలన ఈ మంత్ర మత్యంత ప్రశస్తమైనది. ఈ విధముగ ఈ మంత్ర వృత్తాంతమును తెలిసికొనిన యతఁడు సామర్థ్యవంతుఁ డగును. ఆ ప్రజాపతి సంబంధియైన సామర్థ్యము ఈ తెలిసికొనిన యతనిని ఒకానొకప్పుడు నతిక్రమించి పోదు. సృష్టిక్రమము అర్థమునందు వివరించఁబడినది.

6. మంత్రము : యద్వా ఇదం కించ। తత్సర్వముత్తాన ఏవా ఽఽజ్గీరసః ప్రత్యగృహ్ణాత్। తదేనం ప్రతిగృహీతం నాహినత్।

యత్కించ ప్రతిగృహ్ణీయాత్ । తత్సర్వముత్తానస్త్వా ఽఽజ్గీరసః ప్రతిగృహ్ణాత్విత్యేవ ప్రతిగృహ్ణీయాత్ ।

ఇయం వా ఉత్తాన ఆజ్గీరసః । అనయైవైన త్ప్రతిగృహ్ణాతి నైనగ్ం హినస్తి, ఇతి ।

అర్థము : యత్=ఇదం కించ వై అస్తి=(లోకమునందు ప్రతిగ్రహ యోగ్యమైన) ఏ కొంచెము ద్రవ్యము కలదో, తత్ సర్వమ్=ఆ సర్వ ద్రవ్యమును, ఆజ్గీరసః ఉత్తానః ఏవ=ఉత్తానుఁడను పేరు కల అంగిరస్సుత్రుఁడే, ప్రత్యగృహ్ణాత్=(పూర్వమొకప్పుడు) ప్రతిగ్రహించెను (స్వీకరించెను). తత్=ఆ ప్రతిగృహీతమైన ద్రవ్యము, ఏనమ్=ఈ ప్రతిగృహీతయైన యుత్తానుని, న అహినత్=హింసించలేదు. (అతః=ఈ కారణమువలన, అన్యోఽపి=ఇతరుఁడు కూడ,) కించ=ఏ కొంచెమైన ద్రవ్యమును, ప్రతిగృహ్ణీయాత్ యత్=ప్రతిగ్రహించుచో, తత్సర్వమ్=ప్రతిగ్రహ యోగ్యమైన యా సమస్త ద్రవ్యమును, ''ఉత్తానస్త్వా ఽఽజ్గీరసః'' ఇతి ఏవ=ఉత్తానస్త్వా ఽఽ జ్గీరసః ప్రతిగృహ్ణాతు అను మంత్రముచేతనే, ప్రతిగృహ్ణీయాత్=ప్రతిగ్రహించవలెను. ఆజ్గీరసః ఉత్తానః=అంగిరస్సుత్రుఁడైన యుత్తానుఁడు, ఇయం వై=ఈ భూమి స్వరూపుఁడే. అనయైవ=ఈ భూమిచేతనే, ఏనత్=ఈ సర్వ ప్రతిగ్రహయోగ్య ద్రవ్యము, ప్రతిగృహ్ణాతి=ప్రతిగ్రహించినవాఁ డగుచున్నాఁడు. ఏనమ్=ఈ ప్రతిగృహీతను, న హినస్తి=ప్రతిగ్రహ దోషము హింసించుట లేదు.

తాత్పర్యము : ''సోమాయ వాసః. రుద్రాయ గామ్'' ఇత్యాది మంత్రముచే ఆమ్నాతములైన ద్రవ్యములకంటె నితరములైన ద్రవ్యముల విషయమున ప్రతిగ్రహ మంత్ర మిచట విధించఁబడుచున్నది. లోకమునందు ప్రతిగ్రహ యోగ్యమైన ద్రవ్యమును సర్వమును అంగిరస్సుత్రుఁడైన యుత్తానుఁడు పూర్వమొకప్పుడు ప్రతిగ్రహించెను. ఆ విధముగ ప్రతిగ్రహము చేసిన యీ యుత్తానుని ప్రతిగ్రహ దోషము హింసించలేదు. కనుక ఇతరుఁడు కూడ ప్రతిగ్రహ యోగ్య ద్రవ్యమును ఏ కొంచెమునైనను ప్రతిగ్రహించుచో ''ఉత్తానస్త్వా ఽఽజ్గీరసః ప్రతిగృహ్ణాతు-'' అను (తై. ఆ. ప్ర. 3.) మంత్రము నుచ్చరించుచు ప్రతిగ్రహించవలెను. భూమి సర్వంసహయైన విధముగ

ఉత్తానుఁడు సర్వప్రతిగ్రహ సహిష్ణుఁడు. ఆ కారణముచే భూమిరూపుఁడగుటవలన ప్రతిగృహీత భూమిచేతనే ప్రతిగ్రహించినవాఁ డగును. ప్రతిగ్రహ దోషము ఈ ప్రతిగృహీతను హింసించదు. ప్రతిగ్రహము=దానము పుచ్చుకొనుట.

7. మంత్రము : **బర్హిషా ప్రతీయాద్గాం వా కశ్వం వా । ఏతద్వై పశూనాం ప్రియం ధామ । ప్రియేణైవైనం ధామ్నా ప్రత్యేతి (ఈ), ఇతి ।**

విగ్రాహమృతవ స్తదాలభతేన్ద్రం గృహ్ణీయాత్షట్ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే ద్వితీయోఽనువాకః ॥ ౨ ॥

అర్థము : గామ్=గోవును, వా=లేదా, అశ్వమ్=గుఱ్ఱమును, (ప్రతిగ్రహీష్యన్ పురుషః=ప్రతిగ్రహించఁబోవునట్టి పురుషుఁడు,) బర్హిషా యుక్తః=బర్హిస్సుతోఁ (తృణముతోఁ) గూడినవాఁడై, ప్రతీయాత్=అభిముఖముగఁ బోవలెను. ఏతత్=ఈ తృణము, పశూనామ్=పశువులకు, ప్రియం ధామ హి=ప్రియమైన వస్తువు కదా! (తథా కృతే సతి=అట్లు చేయఁబడఁగా, అయమ్=ఇతఁడు,) ప్రియేణ ధామ్నైవ=ప్రియమైన వస్తువుతోనే, ఏనం ప్రత్యేతి=ఈ గవాది పశువు నభిముఖముగ పొందినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి గవాశ్వ ప్రతిగ్రహమున విశేషమును విధించుచున్నది. గోవును గాని, యశ్వమును గాని ప్రతిగ్రహించఁబోవునట్టి పురుషుఁడు తృణముష్టితోఁ గూడినవాఁడై గవాశ్వముల కభిముఖముగ వెళ్లవలెను. తృణము పశువులకు ప్రియమైన వస్తువు కనుక అతఁడు ప్రియమైన వస్తువుతోఁడనే సమ్ముఖుఁడైనవాఁ డగును.

ద్వితీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే
తృతీయోఽనువాకః

1. మంత్రము : **యో వా అవిద్వాన్నివర్తయతే । విశీర్షా స పాప్మా కముష్మింల్లోకే భవతి । అథ యో విద్వాన్నివర్తయతే ।**

సశీర్షా విపాప్మా కముష్మింల్లోకే భవతి, ఇతి ।

అవతారిక: ద్వితీయానువాకమునందు నైమిత్తికమైన హోతృమంత్ర హోమము చెప్పఁబడినది. ఈ తృతీయానువాకమునందు కేశనివర్తన విషయమున ఒకానొక ధ్యానవిశేషము ప్రదర్శిత మగుచున్నది. హోతృ మంత్ర యుక్తములైన కర్మలందు, చాతుర్మాస్యాది కర్మలందును ఎచ్చటెచ్చట కేశనికృంతనము కలదో, ఆ యన్ని స్థలములందును ఈకేశకృంతన వేదనము నంగముగాఁ జూడవలెను. అట్టి వేదనము నీ మంత్రము అన్వయ వ్యతిరేకములచే విధించుచున్నది.

అర్థము : యఃవై=ఏ పురుషుఁడైతే, అవిద్వాన్=వక్ష్యమాణ ప్రకారముగ అగ్న్యాది దేవతలు కేశనివర్తనముచే పుష్టిని సంపాదించిన విధమును తెలియనివాఁడై, నివర్తయతే=కేశములను నివర్తింపఁజేయుచున్నాఁడో, సఃఆ పురుషుఁడు, అముష్మిన్ లోకే=స్వర్గ లోకమునందు, విశీర్షా=శిరో రహితుఁడై, పాప్మా భవతి=పాపి యగుచున్నాఁడు. అథ=ఆ కారణమువలన, యఃఏ పురుషుఁడు, విద్వాన్=తెలిసికొనినవాఁడై, నివర్తయతే=కేశములను నివర్తింపఁజేయుచున్నాఁడో, సఃఅతఁడు, అముష్మిన్ లోకే=స్వర్గ లోకమునందు, సశీర్షా=శిరస్సహితుఁడును, విపాప్మా=పాప రహితుఁడును, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి వేదన మంత్రము నన్వయ వ్యతిరేకములచే విధించుచున్నది. హోతృమంత్ర ప్రయుక్త కర్మలందు, చాతుర్మాస్యాది కర్మలందును యజమానుఁడు కేశఖండనము చేయించుకొనవలెను. ఆకేశకర్తనము కర్మాంగము. అగ్న్యాది దేవత లా యా కర్మలయందు కేశకర్తనమును చేయించుకొని ఆ యా సమృద్ధుల పొందిరని తెలియనివాఁడై తాను చేయుకర్మలందు కేశకర్తనమును చేయించుకొను యజమానుఁడు స్వర్గలోకమునందు శిరో రహితుఁడై పాపి యగును. తెలిసికొని కేశకర్తనమును చేయించుకొను యజమానుఁడు స్వర్గమునందు శిరస్సహితుఁడును, పాప రహితుఁడు నగును.

2. మంత్రము : **దేవతా వై సప్త పుష్టికామా న్యవర్తయన్త । అగ్నిశ్చ పృథివీ చ । వాయుశ్చాన్తరిక్షం చ । ఆదిత్యశ్చ ద్యౌశ్చ చన్ద్రమాః । అగ్నిర్న్యవర్తయత । స సాహస్రమపుష్యత్ (౧) । పృథివీ న్యవర్తయత । సౌషధీభి ర్వనస్పతిభి రపుష్యత్ । వాయుర్న్యవర్తయత । స మరీచిభి రపుష్యత్ । అన్తరిక్షం న్యవర్తయత । తద్వయోభి రపుష్యత్ । ఆదిత్యో న్యవర్తయత । స రశ్మిభి రపుష్యత్ । ద్యౌర్న్యవర్తయత । సా నక్షత్రై రపుష్యత్ ।**

చన్ద్రమా న్యవర్తయత । సో కహోరాత్రై రర్ధమాసైర్మాసై ర్ఋతుభిః సంవత్సరేణాపుష్యత్ । తాన్పోషాన్పుష్యతి।

యాగ్ంస్తే కపుష్యన్ । య ఏవం విద్వాన్ని చ వర్తయతే పరి చ (౨), ఇతి ।

అపుష్య న్నక్షత్రై రపుష్యత్ప్ఞ్చ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే తృతీయోఽనువాకః ॥౩ ॥

అర్థము : అగ్నిశ్చ=అగ్నియు, పృథివీ చ=పృథివియు, వాయుశ్చ=వాయువును, అన్తరిక్షం చ=అంతరిక్షమును, ఆదిత్యశ్చ=ఆదిత్యుఁడును, ద్యౌశ్చ=దివియు, చన్ద్రమాఃచంద్రుఁడు అను, సప్తదేవతాఃవై=ఏడుగురు దేవతలే, పుష్టికామాఃధనాది పుష్టిని కోరినవారై, న్యవర్తయన్త=కేశములను నివర్తింపఁజేసిరి (మఱలింపఁజేసిరి). అగ్నిఃన్యవర్తయత=అగ్ని కేశములను నివర్తింపఁజేసెను. సఃఆ యగ్ని, సాహస్రమ్=సహస్ర సంఖ్యోపేతమైన ధనమును, అపుష్యత్=పోషించెను (సమృద్ధముగఁ జేసెను). పృథివీ=పృథివీ దేవత, న్యవర్తయత=కేశములను నివర్తింపఁజేసెను. సాఆ పృథివీ దేవత, ఓషధీభిఃఓషధులచేతను, వనస్పతిభిఃవనస్పతులచేతను, అపుష్యత్=జగత్పుష్టినిఁ జేసెను. వాయుఃవాయు దేవుఁడు, న్యవర్తయత. సఃఆ వాయు దేవుఁడు, మరీచిభిఃఅగ్నులచే, అపుష్యత్=పుష్టినిఁ జేసెను (వాయువుచే నగ్నులు ప్రజ్వరిల్లఁజేయఁబడినవి).

అన్తరిక్షమ్=అంతరిక్షము, న్యవర్తయత. తత్=ఆ యంతరిక్షము, వయోభిఃపక్షులచే, అపుష్యత్=పుష్టినిఁ జేసెను. ఆదిత్యఃసూర్యుఁడు, న్యవర్తయత. సఃఅతఁడు, రశ్మిభిఃకిరణములచే (వెలుగుచే), అపుష్యత్=పుష్టినిఁ జేసెను. ద్యౌఃదివి, న్యవర్తయత. సాఆ దివి, నక్షత్రైఃనక్షత్రములచే, అపుష్యత్=పుష్టినిఁ జేసెను. చన్ద్రమాఃచంద్రుఁడు, న్యవర్తయత. సఃఆ చంద్రుఁడు, అహోరాత్రైఃఅహోరాత్రములచేతను, అర్ధమాసైఃఅర్ధమాసముల (పక్షముల) చేతను, మాసైఃమాసములచేతను, ఋతుభిఃఋతువులచేతను, సంవత్సరేణసంవత్సరముచేతను, అపుష్యత్=పుష్టినిఁ జేసెను. యఃఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ అగ్న్యాది దేవతలచే సంపాదించఁబడిన పుష్టిని, కేశనివర్తనమునకు తత్సాధనత్వమును, విద్వాన్=తెలిసికొనినవాఁడై, నివర్తయతే చ=కేశములను నివర్తిల్లఁజేయుచున్నాఁడో, చ=మఱియు, పరివర్తయతే=పరివర్తింపఁజేయుచున్నాఁడో, తే=ఆ యగ్న్యాది దేవతలు, యాన్=ఏ ధనాది సమృద్ధులను, అపుష్యన్=పోషించిరో, సఃఆ తెలిసికొని కేశములను నివర్తిల్లఁజేసిన యతఁడు, తాన్ పోషాన్=ఆ ధనాది సమృద్ధులను, పుష్యతి=పోషించుచున్నాఁడు (పోషించును).

తాత్పర్యము : ఇచట శ్రుతి ఆ యగ్న్యాది దేవతలు సంపాదించిన ధనాది పుష్టులను క్రమముగఁ జూపుచున్నది. అగ్ని, పృథివీత్యాది దేవత లేడుగురు ధనాది సమృద్ధులను కోరినవారై యా ధనాది సమృద్ధి సంపాదనమునకు సాధనమైన కేశనివర్తనము చేసికొని, దానిచే ధనాది పుష్టులను కలుగఁజేసికొనిరి. ఈ విధముగఁ దెలిసికొని కేశ నివర్తనమును, కేశ పరివర్తనమును జేసికొనిన పురుషుఁడు ఆ యగ్న్యాది దేవతలవలెనే ధనాది సమృద్ధులను సంపాదించుకొనును. నివర్తనము=నివర్తిల్లఁజేయుట (తొలఁగించుట). పరివర్తనము=మార్పు. వస్తువుల మాఱుపు.

తృతీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే చతుర్థో ఽనువాకః

1. మంత్రము : తస్య వా అగ్నేర్హిరణ్యం ప్రతిజగ్రహుషః । అర్ధమిన్ద్రియస్యాపాక్రామత్ । తదేతేనైవ ప్రత్యగృహ్ణాత్ । తేన వై సోఽర్ధమిన్ద్రియస్యాఽకరోత్ । అర్ధమిన్ద్రియస్యాఽకరోత్తే । య ఏవం విద్వాన్హిరణ్యం ప్రతిగృహ్ణాతి । అథ యోఽవిద్వాన్ప్రతిగృహ్ణాతి । అర్ధమస్యేన్ద్రియస్యాపక్రామతి, ఇతి ।

అవతారిక: తృతీయానువాకమునందు కేశవపనాంగమైన పుష్టివేదన మభిహితమైనది. ఇఁక ప్రతిగ్రహ మంత్రములం దాయా మంత్రముల విజ్ఞానము చతుర్థానువాకమునందు చెప్పఁబడుచున్నది. అందు ప్రథమమున హిరణ్య ప్రతిగ్రహ మంత్ర మహిమ వేదన మన్వయ వ్యతిరేకములచే విధించఁబడుచున్నది.

అర్థము : హిరణ్యమ్=బంగారమును, ప్రతిజగ్రహుషః=మంత్రరహితముగ ప్రతిగ్రహించిన, తస్య అగ్నేః వై=ఆ యగ్నియొక్కయే, ఇన్ద్రియస్య=శరీరవర్తియైన యింద్రియముయొక్క, అర్ధమ్=సగము, అపాక్రామత్=తొలఁగిపోయెను. సః=ఆ యగ్ని, తత్=ఆ హిరణ్యమును, ఏతేనైవ=''రాజా త్వా వరుణో నయతు దేవి దక్షిణేఽగ్నయే హిరణ్యమ్'' - అను నీ మంత్రముచేతనే, ప్రత్యగృహ్ణాత్=మఱల గ్రహించెను. సః=ఆ యగ్ని, తేన వై=ఆ మంత్రముచేతనే, ఇన్ద్రియస్య అర్ధమ్=ఇంద్రియముయొక్క అర్ధమును, ఆత్మన్=తనయందు, ఉపాధత్త=బాగుగ ధరించెను.

యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ మంత్రమహిమను, విద్వాన్=తెలిసికొనినవాఁడై, హిరణ్యమ్=బంగారమును, ప్రతిగృహ్ణాతి=ప్రతిగ్రహించుచున్నాఁడో, సః=అతఁడు, ఇన్ద్రియస్య=ఇంద్రియ సామర్థ్యముయొక్క, అర్ధమ్=సగమును, ఆత్మన్=తనయందు, ఉపాధత్తే=ధరించుచున్నాఁడు. అథ=మఱియు, యః=ఏ పురుషుఁడు, అవిద్వాన్=ప్రతిగ్రహమంత్రమహిమను తెలియనివాఁడై, ప్రతిగృహ్ణాతి=హిరణ్యమును ప్రతిగ్రహము చేయుచున్నాఁడో, సః=అతఁడు, అస్య ఇన్ద్రియస్య=ఇతని యింద్రియ సామర్థ్యముయొక్క సగము, అపక్రామతి=తొలఁగిపోవుచున్నది.

తాత్పర్యము : పూర్వ మొకప్పుడు అగ్ని మంత్ర రహితముగ హిరణ్యమును దానముగ గ్రహించెను. అప్పు డతని శరీరమునందలి వీర్యముయొక్క సగము ఆ యగ్నినుండి తొలఁగిపోయెను. అప్పుడు తనకు కలిగిన బలక్షయమును తెలిసికొని ''రాజా త్వా వరుణో నయతు దేవి దక్షిణేఽగ్నయే హిరణ్యమ్-'' అను మంత్రముచేతనే హిరణ్యదానమును పుచ్చుకొనెను. (అగ్ని పఠించిన మంత్రమునందలి 'అగ్నయే' అను పదమునకు కల్పాంతరమునందలి యగ్ని యని యర్థము.) తన్మంత్ర వ్యవధానముచే ప్రతిగ్రహముచేయఁగా, ఆ మంత్రముచేతనే పూర్వ మపగతమైన స్వకీయ వీర్యముయొక్క సగమును తనయందే మఱల ధరించెను. ఈ విధముగ ప్రతిగ్రహ మంత్ర మహిమను తెలిసికొని హిరణ్యమును ప్రతిగ్రహించిన పురుషుని వీర్యము తొలఁగిపోదు. ఇంక తనయందే సమాహిత మగును.

2. మంత్రము : తస్య వై సోమస్య వాసః ప్రతిజగ్రహుషః । తృతీయ మిన్ద్రియస్యాపాక్రామత్ (౧) । తదేతేనైవ ప్రత్య గృహ్ణాత్।తేన వై స తృతీయ మిన్ద్రియస్యా ఽకత్మ న్నుపాధత్త । తృతీయ మిన్ద్రియస్యా ఽకత్మన్నుపాధత్తే। య ఏవం విద్వాన్వాసః ప్రతిగృహ్ణాతి । అథ యో ఽవిద్వా న్ప్రతిగృహ్ణాతి । తృతీయ మస్యేన్ద్రి య స్యాపక్రామతి।

తస్య వై రుద్రస్య గాం ప్రతిజగ్రహుషః । చతుర్థ మిన్ద్రియస్యాపాక్రామత్ । తామేతేనైవ ప్రత్యగృహ్ణాత్। తేన వై స చతుర్థ మిన్ద్రియస్యా ఽకత్మ న్నుపాధత్త (౨) । చతుర్థ మిన్ద్రియస్యా ఽకత్మ న్నుపాధత్తే । య ఏవం విద్వాన్గాం ప్రతిగృహ్ణాతి । అథ యో ఽవిద్వా న్ప్రతిగృహ్ణాతి । చతుర్థ మస్యేన్ద్రియస్యాపక్రామతి । తస్య వై వరుణస్యాశ్వం ప్రతిజగ్రహుషః । పఞ్చమమిన్ద్రియస్యాపాక్రామత్ । తమేతేనైవ ప్రత్యగృహ్ణాత్ । తేన వై స పఞ్చమ మిన్ద్రియస్యా ఽకత్మ న్నుపాధత్త । పఞ్చమ మిన్ద్రియస్యా ఽకత్మ న్నుపాధత్తే । య ఏవం విద్వానశ్వం ప్రతిగృహ్ణాతి (౩) । అథ యో ఽవిద్వా న్ప్రతిగృహ్ణాతి । పఞ్చమ మస్యేన్ద్రియస్యాప క్రామతి ।

తస్య వై ప్రజాపతేః పురుషం ప్రతిజగ్రహుషః । షష్ఠ మిన్ద్రియస్యాపాక్రామత్ । తమేతేనైవ ప్రత్య గృహ్ణాత్ ।తేన వై స షష్ఠ మిన్ద్రియస్యా ఽకత్మ న్నుపాధత్త । షష్ఠ మిన్ద్రియస్యా ఽకత్మ న్నుపాధత్తే । య ఏవం విద్వాన్పురుషం ప్రతిగృహ్ణాతి । అథ యో ఽవిద్వా న్ప్రతిగృహ్ణాతి। షష్ఠ మస్యేన్ద్రియస్యాపక్రామతి (౪) ।

తస్య వై మనోస్తల్పం ప్రతిజగ్రహుషః । సప్తమ మింద్రియ స్యాపాక్రామత్ । తమేతేనైవ ప్రత్యగృహ్ణాత్ ।

తేన వై స సప్తమ మింద్రియస్యా కకత్మ న్నుపాధత్త । సప్తమ మింద్రియస్యా కకత్మ న్నుపాధత్తే । య

ఏవం విద్వాగ్ం స్తల్పం ప్రతిగృహ్ణాతి । అథ యో కవిద్వా న్ప్రతిగృహ్ణాతి।సప్తమ మస్యేంద్రియస్యాపక్రామతి।

తస్య వా ఉత్తానస్యా కజ్ఞీరసస్యాప్రాణ త్ప్రతిజగ్రహుషః । అష్టమ మింద్రియస్యాపాక్రామత్ (౫) ।

తదేతేనైవ ప్రత్యగృహ్ణాత్।తేన వై సో కష్టమ మింద్రియస్యా కకత్మ న్నుపాధత్త । అష్టమ మింద్రియస్యా కకత్మన్ను

పాధత్తే । య ఏవం విద్వానప్రాణ త్ప్రతిగృహ్ణాతి । అథ యో కవిద్వా న్ప్రతిగృహ్ణాతి । అష్టమ మస్యేంద్రి

యస్యాపక్రామతి, ఇతి ।

వివరణము: ఈ యనువాకమునందు ప్రథమమున హిరణ్య ప్రతిగ్రహ మంత్ర మహిమ వేదన విధాయకమైన మంత్ర మభిహిత మైనది. అది వ్యాఖ్యానించఁబడినది కూడ. ఆ విధముగనే యిచట వప్ర గవాశ్వ పురుష తల్ప శకట ప్రతిగ్రహ మంత్రముల యాఱింటియొక్క వేదనమును అన్వయ వ్యతిరేకములచే శ్రుతి విధించినది. ఈ మంత్రముల నాఱింటికి హిరణ్య ప్రతిగ్రహ మంత్ర వ్యాఖ్యానము ననుసరించి యర్థ తాత్పర్యములను గ్రహించవలెను. తృతీయ చతుర్థాది శబ్దములు వీర్యభాగపరములు. అప్రాణత్=ప్రాణవాయు రహితమైన శకటము. అంగిరస్సు త్రుఁడైన యుత్తానుఁడు మంత్ర రహితముగ శకటమును ప్రతిగ్రహించుటచే నతని శరీరగత వీర్యములోని యష్టభాగము తొలగిపోయెనని యర్థము. మిగిలిన దంతయు సులభ గ్రాహ్యము. తల్పము=దూదిపఱుపు. విద్వాన్, తల్పమ్ అని పదవిభాగము. మనోః =మనువుయొక్క.

3. మంత్రము : యద్వా ఇదం కించ।తత్సర్వ ముత్తాన ఏవా కజ్ఞీరసః ప్రత్యగృహ్ణాత్।తదేనం ప్రతిగృహీతం నాహినత్।

యత్కించ ప్రతిగృహ్ణీయాత్ । తత్సర్వ ముత్తానస్యా కజ్ఞీరసః ప్రతిగృహ్ణాత్యేవ ప్రతిగృహ్ణీయాత్ ।

ఇయం వా ఉత్తాన అజ్ఞీరసః । అనయైవైన త్ప్రతిగృహ్ణాతి । నైనగ్ం హినస్తి (౬), ఇతి ।

తృతీయ మింద్రియస్యాపాక్రామ చ్చతుర్థ మింద్రియస్యా కకత్మ న్నుపాధత్తాశ్వం ప్రతిగృహ్ణాతి షష్ఠ

మస్యేంద్రియ స్యాపక్రామత్యష్టమ మింద్రియ స్యాపాక్రామ త్ప్రతిగృహ్ణీయా చ్చత్వారి చ ।

తస్య వా అగ్నేర్వరణ్యగ్ం సోమస్య వాసస్తదేతేన రుద్రస్య గాం తామేతేన వరుణస్యాశ్వం ప్రజాపతేః పురుషం

మనోస్తల్పం తమేతేనోత్తానస్య తదేతేనాప్రాణద్యద్వై । అర్ధం తృతీయ మష్టమం తచ్చతుర్థం తాం

పఞ్చమగ్ం షష్ఠగ్ం సప్త మన్తమ్ తదేతేన ద్వే తామేతేనైకం తమేతేన త్రీణి తదేతేనైకమ్ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥౪ ॥

వివరణము: ''యద్వా ఇదం కించ-'' అనెడి ఈ మంత్రము ద్వితీయానువాకాంతమునం దామ్నాత మైనది. అచట వ్యాఖ్యానించఁబడినది కూడ. కనుక దీని యర్థ తాత్పర్యాదుల నచటనే చూడవలెను. ఈ విధముగ మంత్రమహిమ కూడ ననుసంధేయమని యా మంత్రముయొక్క తాత్పర్యార్థము.

చతుర్థానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే పఞ్చమోఽనువాకః

1. మంత్రము : **బ్రహ్మవాదినో వదన్తి, ఇతి ।**

అవతారిక: చతుర్థానువాకమునందు ప్రతిగ్రహ మంత్ర మహిమ, జ్ఞానము విహితమైనది. ద్వాదశాహ గతమైన దశరాత్రము యొక్క దశమాహస్సునందు ప్రష్టలైన యధ్వర్యు ప్రభృతులయొక్కయు, ప్రతివక్తయైన గృహపతి యొక్కయు ప్రశ్నోత్తర రూప సంవాదమీ పంచమానువాకమున విధించబడుచున్నది.

అర్థము : బ్రహ్మవాదినః=వక్ష్యమాణ ప్రశ్నోత్తర రూప వేదవాక్యమును తెలిసికొనవలెనను శీలము కలవారగు బ్రహ్మవాదులు, వదన్తి=సంవాదమును చేయవలెను.

తాత్పర్యము : బ్రహ్మ=వక్ష్యమాణ ప్రశ్నోత్తర రూపం వేదవాక్యమ్. తద్వేదవాక్యవేదన శీలము కలవారు బ్రహ్మవాదులు. అట్టి బ్రహ్మవాదులు పరస్పరము సంవాదము చేయవలెను.

2. మంత్రము : **యద్దశహోతారః సత్రమాసత ।కేన తే గృహపతినా ऽऽర్ధ్నువన్ ।కేన ప్రజా అసృజన్తేతి।ప్రజాపతినా వై తే గృహపతినా ऽऽర్ధ్నువన్ ।తేన ప్రజా అసృజన్త, ఇతి ।**

అర్థము : యత్=ఎప్పుడు, దశహోతారః=దశహోత్ర మంత్రాభిమాని దేవతలు, సత్రమ్ ఆసత=సత్రము (యాగ విశేషము)ననుష్ఠించిరి? తే=ఆ దశహోత్ర మంత్రాభిమాని దేవతలు, కేన గృహపతినా=ఏ గృహపతిచే, ఆర్ధ్నువన్=సత్రరూప సమృద్ధిని పొందిరి? కేన=ఏ గృహపతిచే, ప్రజాః=ప్రజలు, అసృజన్త=సృజింపబడిరి? ఇతి=అని, (అధ్వర్యుః పప్రచ్ఛ=అధ్వర్యుడడిగెను.)ప్రజాపతినా వై=ప్రజాపతియే అయిన, గృహపతినా = గృహపతిచే, తే=ఆ దశహోత్ర మంత్రాభిమాని దేవతలు, ఆర్ధ్నువన్=ఫలసమృద్ధిని పొందిరి. తేన=ఆ ప్రజాపతిచే, ప్రజాః=ప్రజలు, అసృజన్త=సృజింపబడిరి.

తాత్పర్యము : ఆ ప్రశ్నోత్తర రూప వేదమునందలి అధ్వర్యు గృహపతుల ప్రశ్నోత్తర రూప వాక్యముల నీ శ్రుతి యిచట ప్రదర్శించుచున్నది. దశహోత్ర మంత్రాభిమానులగు దేవతలు సత్రయాగము ననుష్ఠించినపుడు వారు ఏ గృహపతిచే ఫల సమృద్ధిని పొందిరి? ఏ గృహపతిచే ప్రజలు సృజింపబడిరి? అని ప్రశ్నము. సత్రయాగ మున్నచో దీక్ష వహించినవారిలో ముఖ్యుడు గృహపతి. ఇతరులైన యధ్వర్యు ప్రభృతులు ఋత్విజులు. అందు అధ్వర్యు ప్రశ్నమునకు 'ప్రజాపతియే దశహోతల సత్రమునందు గృహపతిగా నుండెను. ఆ ప్రజాపతిచే ఫల సమృద్ధియు, ప్రజోత్పత్తియు సంపాదించ బడినవి' అని గృహపతిచే సమాధాన మీయబడినది.

3. మంత్రము : **యచ్చతుర్హోతారః సత్రమాసత ।కేన తే గృహపతినా ऽऽర్ధ్నువన్ ।కేనౌషధీ రసృజన్తేతి ।సోమేన వై తే గృహపతినా ऽऽర్ధ్నువన్ (ం) తేనౌషధీ రసృజన్త, ఇతి ।**

అర్థము : యత్=ఎప్పుడు, చతుర్హోతారః=చతుర్హోత్ర మంత్రాభిమానులైన దేవతలు, సత్రమాసత=సత్రయాగము ననుష్ఠించిరో, తే=ఆ చతుర్హోత్ర మంత్రాభిమాని దేవతలు, కేన గృహపతినా=ఏ గృహపతిచే, ఆర్ధ్నువన్=ఫల సమృద్ధిని పొందిరి? కేన=ఏ గృహపతిచే, ఓషధీః (ఓషధయః)=ఓషధులు, అసృజన్త=సృజింపబడినవి? ఇతి=అని, (హోతా=హోత, పప్రచ్ఛ=అడిగెను). సోమేన గృహపతినా వై=గృహపతియైన సోమునిచేతనే, తే=ఆ చతుర్హోత్రభిమాని దేవతలు, ఆర్ధ్నువన్=ఫల సమృద్ధిని పొందిరి. తేన=ఆ సోమునిచే, ఓషధీః=ఓషధులు, అసృజన్త=సృజింపబడినవి.

తాత్పర్యము : ఇచట శ్రుతి హోతయొక్క ప్రశ్నమును, ఆ ప్రశ్నకు సమాధానమును ప్రదర్శించుచున్నది. తాత్పర్యము పూర్వము వలెనే గ్రాహ్యము.

4. మంత్రము : యత్పఞ్చహోతారః సత్రమాసత। కేన తే గృహపతినా కర్ధ్నువన్। కేనైభ్యో లోకేభ్యో కసురాన్ ప్రాణుదన్త।

కేనైషాం పశూనవృఞ్జతేతి। అగ్నినా వై తే గృహపతినా కర్ధ్నువన్। తేనైభ్యో లోకేభ్యో కసురాన్ ప్రాణుదన్త।

తేనైషాం పశూనవృఞ్జత, ఇతి ।

అర్థము : యత్=ఎప్పుడు, పఞ్చహోతారః=పంచహోత్ర మంత్రాభిమాని దేవతలు, సత్రమ్ ఆసత=సత్రయాగము ననుష్ఠించిరో, తే=ఆ దేవతలు, కేన గృహపతినా=ఏ గృహపతిచే, ఆర్ధ్నువన్=ఫల సమృద్ధిని పొందిరి? కేన=ఏ గృహపతిచే, ఏభ్యః లోకేభ్యః=ఈ భూరాది లోకములనుండి, అసురాన్=అసురులను, ప్రాణుదన్త=పోచదోలిరి? కేన=ఏ గృహపతిచే, ఏషామ్=ఈ యసురులయొక్క, పశూన్=పశువులను, అవృఞ్జత=నశింపచ జేసిరి?, ఇతి=అని, (బ్రహ్మా=బ్రహ్మ యను ఋత్విజుడు, అప్రచ్ఛత=ప్రశ్నించెను). అగ్నినా గృహపతినా వై=గృహపతియైన యగ్నిచేతనే, తే=ఆ దేవతలు, ఆర్ధ్నువన్=ఫల సమృద్ధిని పొందిరి. తేన=ఆ గృహపతిచే, ఏభ్యః లోకేభ్యః=ఈ భూరాది లోకములనుండి, అసురాన్=అసురులను, ప్రాణుదన్త=పోచదోలిరి. తేన=ఆ గృహపతిచే, ఏషామ్=ఈ యసురులయొక్క, పశూన్=పశువులను, అవృఞ్జత=నశింపచజేసిరి.

తాత్పర్యము : ఇచట శ్రుతి బ్రహ్మయను ఋత్విజునియొక్క ప్రశ్నమును, ఆ ప్రశ్నమునకు సమాధానమును ప్రదర్శించుచున్నది. తాత్పర్యము పూర్వమువలెనే గ్రహింపదగినది.

5. మంత్రము : యత్షడ్ఢోతారః సత్రమాసత । కేన తే గృహపతినా కర్ధ్నువన్ (ఎ)। కేనర్తూ నకల్పయన్తేతి। ధాత్రా వై తే

గృహపతినా కర్ధ్నువన్ । తేనర్తూ నకల్పయన్త, ఇతి ।

అర్థము : యత్, షడ్ఢోతారః=షడ్ఢోత్ర మంత్రాభిమాని దేవతలు, సత్రమ్ ఆసత. తే, కేన గృహపతినా, ఆర్ధ్నువన్? కేన, ఋతూన్=ఋతువులను, అకల్పయన్త=స్వీయ ఋతు ధర్మములను కలవానినిగాచ జేసిరి? ఇతి,

అప్యచ్ఛన్. తే, ధాత్రా గృహపతినా వై=గృహపతియైన ధాత (బ్రహ్మ)చేతనే, ఆర్ధ్నవన్. తేన, ఋతూన్, అకల్పయన్త.

తాత్పర్యము : ఇచట శ్రుతి హోతృకుల ప్రశ్నమును, తత్సమాధానమును ప్రదర్శించుచున్నది. అర్థ తాత్పర్యములను పూర్వమువలెనే గ్రహించవలెను.

6. మంత్రము : యత్సప్తహోతారఃసత్రమాసత । కేన తే గృహపతినా ऽऽర్ధ్నవన్ । కేన సువరాయన్ । కేనేమాంల్లోకాన్సమతన్వన్నితి । అర్యమ్ణా వై తే గృహపతినా ऽऽర్ధ్నవన్ । తేన సువరాయన్ । తేనేమాంల్లోకాన్సమతన్వన్నితి (౩), ఇతి ।

అర్థము : యత్, సప్తహోతారఃసప్తహోతృ మంత్రాభిమాని దేవతలు, సత్రమ్ ఆసత. తే, కేన గృహపతినా, ఇమాన్ లోకాన్, సమతన్వన్=సంతతము అవిచ్ఛిన్నములనుగాc జేసిరి? ఇతి=అని, (ఉద్గాతా=ఉద్గాత యను ఋత్విజుcడు, అప్యచ్ఛత్=ప్రశ్నించెను). అర్యమ్ణా గృహపతినా వై=గృహపతియైన అర్యముని (సూర్యుని) చేతనే, తే ఆర్ధ్నవన్. తేన=ఆ గృహపతిచే, సువఃఆయన్=స్వర్గమును పొందిరి. తేన, ఇమాన్ లోకాన్, సమతన్వన్, ఇతి=అని, గృహపతిఃఅవోచత్=గృహపతిపలికెను.

తాత్పర్యము : ఇచట శ్రుతి ఉద్గాతయొక్క ప్రశ్నమును, ఆ ప్రశ్నమునకు సమాధానమును ప్రదర్శించినది. తాత్పర్యమును పూర్వమువలెనే గ్రహించవలెను.

7. మంత్రము : ఏతే వై దేవా గృహపతయఃతాన్య ఏవం విద్వాన్ । అప్యన్యస్య గార్హపతే దీక్షతే । అవాన్తరమేవ సత్రిణామృధ్నోతి, ఇతి ।

అర్థము : ఏతే దేవాఃఏవ=ఈ ప్రజాపతి సోమాగ్ని ధాత్రర్యములైన దేవతలే, గృహపతయఃపూర్వోక్త ప్రశ్నోత్తరములందు నిర్ణయించcబడిన గృహపతులు. తాన్=ఆ ప్రజాపత్యాది గృహపతులను, యఃఏ పురుషుcడు, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, విద్వాన్=తెలిసికొనినవాcడై, (ధ్యాయేత్=ధ్యానించునో, సఃఅతcడు), అన్యస్యాపి= ఇతరునియొక్కయు, గార్హపతే=గార్హపత్య కర్మయందు, యది దీక్షతే=సత్ర దీక్షను వహించు చున్నచో, (తదానీమ్=అప్పుడు), అవాన్తరమేవ=ప్రత్యేకముగనే, సత్రిణామ్ ఋధ్నోతి=సత్రయాగకర్తల ఫల సమృద్ధిని పొందుచున్నాcడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి పూర్వోక్త ప్రశ్నోత్తరములందు నిర్ణీతులైన గృహపతులను తెలిసికొనుటను (వేదనమును) ప్రశంసించుచున్నది. ఈ ప్రజాపతి సోమాగ్ని ధాత్రర్యమ దేవతలే పూర్వోక్త ప్రశ్నోత్తరములందు

నిర్ణయించcబడిన గృహపతులు. ఆ గృహపతులను తెలిసికొని ధ్యానించిన యతcడు ఇతరునియొక్క గార్హపత్య కర్మయందు దీక్షను వహించుచో నప్పు డతcడు ప్రత్యేకముగనే సత్రయాగ కర్తల ఫల సమృద్ధి నొందును.

8. మంత్రము : **యో వా అర్యమణం వేద । దానకామా అస్మై ప్రజా భవన్తి । యజ్ఞో వా అర్యమా । ఆర్యావసతిరితి వై తమాహుర్యం ప్రశగ్ంసన్తి, ఇతి ।**

అర్థము : అర్యమా =అర్యమన్ శబ్ద వాచ్యుcడైన సూర్యుcడు, యజ్ఞః వై=యజ్ఞ నిష్పాదకుc డగుటవలన యజ్ఞ స్వరూపుcడే. యః=ఏ పురుషుcడు, అర్యమణం వై=అర్యమునే, వేద=తెలిసికొనుచున్నాcడో, అస్మై=ఈ వేత్తయొక్క, ప్రజాః=పుత్రాదులైన ప్రజలు, దానకామాః=స్వకర్తృక దానమును కోరుచున్నవారు, భవన్తి=అగుచున్నారు. యమ్=అర్యమని తెలిసికొనిన యే పురుషుని, ప్రశంసన్తి=ప్రశంసించుటకై యిచ్ఛయించుచున్నారో, (తే=వారు), తమ్=అతనిని, ఆర్యావసతిః ఇతి వై=పూజ్యులైన గుర్వాదులకు సాకల్యముగ నివాస హేతువని ఆహుః=చెప్పుచున్నారు.

తాత్పర్యము : ఇచట శ్రుతి పూర్వోక్తుcడైన పంచమ గృహపతియగు నర్యముని తెలిసికొనుటను మఱుల విశేషముగ ప్రశంసించుచున్నది. దేవతలలో గృహపతిగాc జెప్పcబడిన యర్యముcడు యజ్ఞ నిష్పాదకుc డగుటవలన యజ్ఞ స్వరూపుcడే. ఈ విధముగ నర్యమునిc దెలిసికొనిన పురుషునియొక్క పుత్రాదులైన ప్రజలు స్వకర్తృక దానమును కోరుచున్నవా రగుదురు (దాత లగుదురు.) ఇతనిని ప్రశంసింప నిచ్ఛయించువారు ఆర్యావసతి వాచ్యుcడని ప్రశంసించుదురు. ఆర్యాః=పూజ్యాః గుర్వాదయః. తేషాం ఆవసతిః=సాకల్యేన నివాసహేతుః, ఆర్యావసతిః=పూజ్యులైన గుర్వాదులకు సాకల్యముగ నివాస హేతువని యర్థము. అనcగా:-లోకమునందు దానశీలుcడైన రాజునుc గాని, యమాత్యునిc గాని ప్రశంసించు సమయమున 'ఈ రాజు ఆర్యులకు, సాధువులకు, విద్వాంసులకు, యష్టలకు, గురువులకును స్వకీయ గృహనివాస హేతు' వని ప్రశంసించువిధముగ నితనిని ప్రశంసించుదురని యర్థము. అందువలన ఆర్యావసతి శబ్దము నిరతిశయ ప్రశంసా వాచి. అర్యాః పూజ్యన్తే మన్యన్తే అని ఆర్య శబ్ద వ్యుత్పత్తి.

9. మంత్రము : **ఆర్యావసతిర్భవతి । య ఏవం వేద, ఇతి ।**

అర్థము : యః=ఏ పురుషుcడు, ఏవమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనుచున్నాcడో, సః=అతcడు, ఆర్యావసతిః=ఆర్యావసతి, భవతి=అగుచున్నాcడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి యర్యముని ప్రకారాంతరమున ప్రశంసించుచున్నది. ఇట్టి యర్యముని ఆర్యుల కందఱకు నివాస హేతువని తెలిసికొనిన పురుషుcడు కూడ ఆర్యులకు నివాస స్థాన మగును.

10. మంత్రము :**యద్వా ఇదం కించ। తత్సర్వం చతుర్హోతారః। చతుర్హోతృభ్యోఽధి యజ్ఞో నిర్మితః। స య ఏవం విద్వాన్వివదేత। అహమేవ భూయో వేద। యశ్చతుర్హోత్రూన్వేదేతి। స హ్యేవ భూయో వేద। యశ్చతుర్హోత్రూన్వేద, ఇతి।**

అర్థము : యత్ ఇదం కించ వై=ప్రజాపతి సృష్టమైన యే యీ జగత్తు, దృశ్యతే=కనcబడుచున్నదో, తత్ సర్వమ్=ఆ జగ త్తంతయు, చతుర్హోతారః=హోతృ మంత్రముల స్వరూప భూతము. (ఆ మంత్ర బలమువలననే ఆ సృష్టి జరిగినదని పూర్వ ప్రపాఠకమునందు బహువిధముల వివరించcబడినది.) కించ=మఱియు, చతుర్హోతృభ్యః అధి=చతుర్హోతృ మంత్రములకంటె పిమ్మట, యజ్ఞః=సర్వ యజ్ఞము, నిర్మితః= నిర్మించcబడినది. ''యః అహమ్=ఏనేను, చతుర్హోత్రూన్=హోతృ మంత్రముల మాహాత్మ్యమును, వేద=తెలిసికొంటినో, సః అహమేవ=ఆ నేనే, భూయః=అధికముగc దెలిసికొంటిని. యః అహమ్=ఏ నేను, చతుర్హోత్రూన్=హోతృ మంత్రముల రహస్యమును, వేద=తెలిసికొంటినో, సః అహమేవ=ఆ నేనే, భూయః= అధికముగ, వేద హి=తెలిసికొంటిని కదా!'' ఇతి=అని, ఏవమ్=ఈ విధముగ, విద్వాన్= తెలిసికొనినవాcడై, యః (కోఽపి)= ఏ పురుషుcడైనను, వివదేత=ఇతరులతోc గూడ సంవాదమును చేయవలెను.

తాత్పర్యము : ఇచట శ్రుతి చతుర్హోతృ మంత్ర వేదనమును ప్రశంసించుచున్నది. హోతృ మంత్ర బలమువలననే జగత్సృ ష్టి పూర్వ ప్రపాఠకమునందు బహువిధముల వివరించcబడుటవలన,ఈ కనcబడుచున్న జగ త్తంతయు హోతృమంత్ర స్వరూప భూతము. మఱియు నా యా యజ్ఞముల ప్రారంభమునందు హోతృమంత్ర హోమము విహితమై యుండుటవలన హోతృమంత్రానంతరమే సర్వ యజ్ఞము నిర్మితమై యున్నది. ఇట్లు కాcగా, 'హోతృమంత్ర మాహాత్మ్యమును తెలిసికొన్నవారిలో నేనే యధికముగ తెలిసికొంటిని, హోతృమంత్ర రహస్యమును తెలిసికొనినవారిలో నేనే యధికముగ తెలిసికొంటి'నని యీ విధముగ తెలిసికొనినవాcడై యితరులతోc గూడ వివాదమును చేయవలెను. హోతృ మంత్ర రహస్యమును తెలిసినవాcడే అధికముగ తెలిసికొనె ననువిషయము ప్రసిద్ధమును నర్థమును ప్రసిద్ధ వాచియైన హి శబ్దము స్పష్టీకరించుచున్నది.

11. మంత్రము :**యో వై చతుర్హోతృణాగ్ం హోత్రూన్వేద। సర్వాసు ప్రజాస్వన్నమత్తి (౫)। సర్వా దిశోఽభిజయతి। ప్రజాపతిర్వై దశహోతృణాగ్ం హోతా। సోమశ్చతుర్హోతృణాగ్ం హోతా। అగ్నిః పఞ్చహోతృణాగ్ం హోతా। ధాతా షడ్ధోతృణాగ్ం హోతా। అర్యమా సప్తహోతృణాగ్ం హోతా। ఏతే వై చతుర్హోతృణాగ్ం హోతారః। తాన్య ఏవం వేద। సర్వాసు ప్రజాస్వన్నమత్తి। సర్వా దిశోఽభిజయతి (౬), ఇతి।**

ఆర్ధ్నవన్నార్ధ్నవన్నిత్యేవం వేదాత్తి సర్వా దిశోఽభిజయతి ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే తృతీయ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ॥౫ ॥

అర్థము : యః వై=ఏ పురుషుఁడైతే, చతుర్హోతౄణామ్=హోతృ మంత్రముల హోమములయొక్క, హోతౄన్=హోతలను, వేద=తెలిసికొనుచున్నాఁడో, సః=అతఁడు, సర్వాసు ప్రజాసు=సర్వ ప్రజలయందు, అన్నమ్=అన్నమును, అత్తి=తినుచున్నాఁడు. సర్వాః దిశః=సర్వదిక్కులను, అభిజయతి=అంతటను జయించుచున్నాఁడు.

ప్రజాపతిః వై=ప్రజాపతియే, దశహోతౄణామ్=దశహోతృమంత్ర హోమములకు, హోతా=హోత. సోమః=సోమ దేవుఁడు, చతుర్హోతౄణామ్=చతుర్హోతృ మంత్ర హోమములకు, హోతా=హోత. అగ్నిః=అగ్ని దేవుఁడు, పఞ్చహోతౄణామ్=పంచహోతృ మంత్ర హోమములకు, హోతా=హోత. ధాతా=ధాత, షడ్ధోతౄణామ్=షడ్ధోతృ మంత్ర హోమములకు, హోతా=హోత. అర్యమా=అర్యమన్ శబ్ద వాచ్యుఁడైన సూర్య దేవుఁడు, సప్తహోతౄణామ్=సప్తహోతృ మంత్రములకు, హోతా=హోత. ఏతే వై=ఈ ప్రజాపతి సోమాగ్ని ధాత్రర్యమ దేవతలే, చతుర్హోతౄణామ్=హోతృమంత్ర హోమములకు, హోతారః=హోతలు. తాన్=ఆ హోతలను, యః=ఏ పురుషుఁడు, వేద=తెలిసికొనుచున్నాఁడో, సః=అతఁడు, సర్వాసు ప్రజాసు, అన్నమ్, అత్తి. సర్వాః దిశః, అభిజయతి. (ఈ మంత్రముల కర్థము ప్రారంభమున వ్రాయఁబడినది. పునరుక్తి ఉపసంహారార్థము.)

తాత్పర్యము : హోతృమంత్రాభిమాని దేవ విషయమైన వేదనము నీ శ్రుతి ప్రశంసించుచున్నది. హోతృమంత్రములచే హోమాదికమును నిష్పన్నము చేసి, ఫల సాధకులైన ప్రజాపతి సోమాగ్ని ధాత్రర్యమ దేవతలు హోతృ మంత్రములకు హోతలు. వారినితెలిసికొనిన పురుషుఁడు సర్వ ప్రజలయందుఁ గల యన్నమును తినును. అనఁగా సర్వ ప్రజ లితనికి ప్రశస్తమైన యన్నమును సమర్పించుదురు. మఱియు సర్వదిక్కులందుఁ గల ప్రజ లితనికి వశ్యు లగుదురు.

పంచమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే షష్ఠో ఽనువాకః

1. మంత్రము : ప్రజాపతిః ప్రజాః సృష్ట్వా వ్యస్రగ్ంసత । స హృదయం భూతో ఽశయత్ । ఆత్మన్ హా 3 ఇత్యహ్వాయత్। ఆపః ప్రత్యశృణ్వన్ । తా అగ్నిహోత్రేణైవ యజ్ఞక్రతునోపపర్యావర్తన్త । తాః కుసింధముపాహన్ । తస్మాదగ్నిహోత్రస్య యజ్ఞక్రతోః । ఏక ఋత్విక్, ఇతి ।

అవతారిక: పంచమానువాకమునందు ప్రశ్నోత్తర రూపమైన బ్రహ్మవిషయ సంవాద ముక్తమైనది. ఈ షష్ఠానువాకమునందు హోత్రమంత్ర ప్రశంసకై యగ్నిహోత్రాది కర్మలచే ప్రజాపతి శరీర నిష్పాదనమును చెప్పుచు కర్మవిశేషములందు ఋత్విగ్విశేష నిర్ణయ మభిహిత మగుచున్నది. అందు ప్రథమమున నిచట అగ్నిహోత్ర కర్మకు ఒక ఋత్విజుని శ్రుతి చూపుచున్నది.

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, ప్రజాః=ప్రజలను, సృష్ట్వా=సృజించి, వ్యస్రంసత=విస్రస్త సర్వపాదాది శరీరావయవములు కలవాఁ డాయెను. సః=అతఁడు, హృదయం భూతః=హృదయ మాత్రము కలవాఁడై, అశయత్=శయనించెను. ఆత్మన్ హా ౩! ఇతి అహ్వాయత్=ఓ శరీరమా! అని ఆహ్వానించెను. ఆపః=ఉదకములు, ప్రత్యశృణ్వన్=ఆ పిలుపును వినెను. తాః=ఆ యుదకములు, అగ్నిహోత్రేణ యజ్ఞక్రతునైవ=అగ్నిహోత్రమనెడి యజ్ఞక్రతువుతోడనే, ఉపావర్తన్త=ప్రజాపతి సమీపమును చేరినవి. తాః=ఆ యుదకములు, కుసింధమ్=శిరోవ్యతిరిక్తదేహమును ఉపాహన్=పొందించినవి. తస్మాత్=ఆ కారణమువలన, అగ్నిహోత్రస్య యజ్ఞక్రతోఃఅగ్నిహోత్రమనెడి యజ్ఞక్రతువునకు, ఏకః ఋత్విక్=అధ్వర్యుఁ డొక్క ఋత్విజుఁడు.

తాత్పర్యము : ప్రజాపతి ప్రజలను సృష్టించి యా ప్రయాసముచే విస్రస్త హస్త పాదాది సర్వావయవుఁడై హృదయ మాత్రావశేషుఁ డగుచు వ్యవహరించుట కశక్తుఁడై యొకచోట శయనించి యుండెను. అప్పు డతఁడు హే ఆత్మన్! (ఓ శరీరమా!) అని యీ విధముగ తనశరీరము నాహ్వానించెను. ఆ శరీరాహ్వానము నుదక దేవత విని, అగ్నిహోత్ర మనెడి యజ్ఞక్రతువుతో మాత్రము ప్రజాపతి సమీపమునకు వచ్చి శిరోవ్యతిరిక్తమైన శరీరమును పొందించెను. ఆ కారణమువలన అగ్నిహోత్ర యజ్ఞక్రతువునకు ఒక్క యధ్వర్యుఁడు మాత్రము ఋత్విజుఁడు. 'ఆత్మన్ హా ౩' అను చోట దూరాదాహ్వానార్థమైన ప్లుతము ప్రయుక్త మైనది. 'ఆత్మన్' శబ్ద మిచట శరీర వాచి. కుసిమ్-ఆత్మోకమ్, దధాతీతి 'కుసింధః' అని వ్యుత్పత్తి. యూపములు కలవియే యజ్ఞక్రతువు లనఁబడును. అగ్నిహోత్ర కర్మయందు యూపము లేకున్నను అగ్నిహోత్ర కర్మకు యజ్ఞక్రతు రూపత్వము ఉపచరించఁబడినది. సకృదాహ్వానమువలన ఉదకములతోఁ గూడా నగ్నిహోత్రము ప్రజాపతి యొద్దకు వచ్చుటవలన ఆ యగ్నిహోత్ర కర్మకు ఒక్క ఋత్విక్కు.

2. మంత్రము : **చతుష్కృత్వో కహ్వాయత । అగ్నిర్వాయు రాదిత్యశ్చన్ద్రమాः (౧) । తే ప్రత్యశృణ్వన్ । తే దర్శపూర్ణమాసాభ్యామేవ యజ్ఞక్రతునోపపర్యావర్తన్త । త ఉపాహగ్ం శ్చత్వార్యజ్గాని । తస్మాద్దర్శపూర్ణమాసయోర్యజ్ఞక్రతోः । చత్వార ఋత్విజः, ఇతి ।**

అర్థము : ప్రజాపతిः=ప్రజాపతి, చతుష్కృత్వः=నాలుగు పర్యాయములు, అహ్వాయత=ఆహ్వానించెను. అగ్నిः వాయుः ఆదిత్యः చన్ద్రమాः=అగ్ని, వాయువు, ఆదిత్యుడు, చంద్రుడు అనునట్టి, తే=ఆ నలుగురు. ప్రత్యశృణ్వన్= ఆ ప్రజాపతి యాహ్వానమును వినిరి. తే=ఆ యగ్నాగ్నేయులు నలుగురు, దర్శపూర్ణమాసాభ్యామేవ యజ్ఞక్రతునా =దర్శపూర్ణమాస రూపమైన యజ్ఞక్రతువుతో గూడ, ఉపపర్యావర్తన్త=ప్రజాపతి సమీపమునకు వచ్చిరి. తే=ఆ యగ్నాగ్నేయులు నలుగురు, చత్వారి అజ్గాని=రెండు హస్తములు, రెండు పాదములు అను నాలు గంగములను, ఉపాహన్=తెచ్చిరి. తస్మాత్=ఆ నాలు గవయవములను తెచ్చుటవలన, దర్శపూర్ణమాసయోః యజ్ఞక్రతోః=దర్శపూర్ణమాస రూపమైన యజ్ఞక్రతువునకు, చత్వారः ఋత్విజः=బ్రహ్మ, అధ్వర్యుడు, హోత, ఆగ్నీధ్రుడు అను నలుగురు ఋత్విజులు.

తాత్పర్యము : ఇక దర్శపూర్ణమాస క్రతువునకు బ్రహ్మ, అధ్వర్యుడు, హోత, ఆగ్నీధ్రుడు అను నలుగురు ఋత్విజులని యీ శ్రుతి తెలియజేయుచున్నది. తాత్పర్యము సులభ గ్రాహ్యము.

3. మంత్రము : **పఞ్చకృత్వో కహ్వాయత్ । పశవः ప్రత్యశృణ్వన్ । తే చాతుర్మాస్యైరేవ యజ్ఞక్రతునోపపర్యావర్తన్త । త ఉపాహం ల్లోమ చ్ఛవీం మాగ్ంస మస్థి మజ్జానమ్ । తస్మాచ్చాతుర్మాస్యానాం యజ్ఞక్రతోः (౨) । పఞ్చర్త్విజः, ఇతి ।**

అర్థము : ప్రజాపతిः=ప్రజాపతి, పఞ్చకృత్వः=ఐదు పర్యాయములు, అహ్వాయత్=ఆహ్వానించెను. పశవः= పశ్వభిమాని దేవతలు, ప్రత్యశృణ్వన్=ఆ యాహ్వానమును వినిరి. తే=ఆ పశ్వభిమాని దేవతలు, చాతుర్మాస్యైः ఏవ యజ్ఞక్రతునా=చాతుర్మాస్య నామక యజ్ఞక్రతువుతోడనే, ఉపపర్యావర్తన్త=ప్రజాపతి సమీపమునకు వచ్చిరి. తే=వారు, లోమ=రోమమును, ఛవిమ్=చర్మమును, మాంసమ్=మాంసమును, అస్థి=ఎముకను, మజ్జానమ్=మజ్జను (ఎముకలయందలి నేయి), ఉపాహన్=తెచ్చి యిచ్చిరి. తస్మాత్=ఆ లోమాదుల నైదింటిని తెచ్చియిచ్చుటవలన, చాతుర్మాస్యానాం యజ్ఞక్రతోः=చాతుర్మాస్య యజ్ఞక్రతువునకు, పఞ్చ ఋత్విజः='బ్రహ్మ, అధ్వర్యుడు, హోత, ఆగ్నీధ్రుడు, ప్రతిప్రస్థాత' అను నైదుగురు ఋత్విజులు.

తాత్పర్యము : చాతుర్మాస్య క్రతువునకు ప్రతిప్రస్థాతతో గూడ పూర్వోక్తులైన నలుగురు ఋత్విజుల నీ శ్రుతి చూపించుచున్నది. ప్రథమ పర్యాయము సకృదాహ్వానము, ద్వితీయ పర్యాయము చతురాహ్వానము నెట్లో, ఆ విధముగ తృతీయ పర్యాయము పంచవార మాహ్వానము చేయబడినది. శేషము పూర్వమువలెనే గ్రాహ్యము.

4. మంత్రము : **ష॒ట్కృ॒త్వో కఽహ్వ॑యత్ । ఋ॒తవ॒ః ప్రత్యృ॑ణ్వన్ । తే ప॑శు॒బన్ధే॑నైవ య॑జ్ఞక్ర॒తునోఽప॑ర్యావర్తన్త । త ఉ॑పాఽహ॑న్తస్తనా॒వా॒ణ్డౌ శి॒శ్నమ॑వాఞ్చం ప్రా॒ణమ్ । తస్మా॑త్పశు॒బన్ధ॑స్య య॒జ్ఞ॒క్ర॒తోః । ష॒డృ॒త్విజ॑ఃఽ, ఇతి ।**

అర్థము : ప్రజాపతిః, షట్కృత్వః=ఆఱు మారులు, అహ్వాయత్. ఋతవః=ఋత్వభిమాని దేవతలు, ప్రత్యశృణ్వన్. తే=ఆ ఋత్వభిమాని దేవతలు, పశుబన్ధేనైవ యజ్ఞక్రతునా=పశుబంధనామక యజ్ఞక్రతువుతోడనే, ఉపపర్యావర్తన్త=ప్రజాపతి సమీపమునకు వచ్చిరి. తే=వారు, స్తనౌ=స్తనములను రెండింటిని, అణ్డౌ=వృషణములను రెండింటిని, శిశ్నమ్=మగగుఱిని (పురుషాంగమును), అవాఞ్చం ప్రాణమ్=అపాన వాయువును, ఉపాహన్=తెచ్చియిచ్చిరి. తస్మాత్=ఆ స్తనాదుల నాఱింటి నిచ్చుటవలన, పశుబన్ధస్య యజ్ఞక్రతోఃపశుబంధ నామక యజ్ఞక్రతువునకు, ఋత్విజఃషట్='బ్రహ్మ అధ్వర్యుఁడు, హోత, ఆగ్నీధ్రుఁడు, ప్రతిప్రస్థాత, మైత్రావరుణుఁడు' అను నాఱుగురు ఋత్విజులు, సంపన్నాఃసంపన్నులైరి.

తాత్పర్యము : ఇచట శ్రుతి నిరూఢపశుబంధాది యజ్ఞక్రతువులందు మైత్రావరుణ సహితులైన యాఱుగురు ఋత్విజులను చూపించుచున్నది. తాత్పర్యము పూర్వమువలెనే సులభ గ్రాహ్యము. ప్రజాపతి రిత్యాది పదములు పూర్వమంత్ర వ్యాఖ్యానమున గతార్థములు.

5. మంత్రము : **స॒ప్తకృ॒త్వో కఽహ్వ॑యత్ । హో॒త్రాఃప్రత్యృ॑ణ్వన్ । తాఃసౌ॒మ్యే॒నైవాధ్వరే॑ణ య॒జ్ఞ॒క్ర॒తునోఽప॑ర్యావర్తన్త (౩)। త ఉ॑పాఽహ॑న్త్స॒ప్తశీ॑ర్ష॒ణ్యా॒న్ప్రా॒ణాన్ । తస్మా॑త్సౌ॒మ్యస్యాధ్వ॑రస్య య॒జ్ఞ॒క్ర॒తోః । స॒ప్తహో॒త్రాఃప్రా॒చీర్వ॑ష॒ట్కు॒ర్వ॒న్తి, ఇతి ।**

అర్థము : ప్రజాపతిః, సప్తకృత్వఃఏడు పర్యాయములు, అహ్వాయత్. హోత్రాఃహోత్ర మైత్రావరుణాద్యభిమాని దేవతలు, ప్రత్యశృణ్వన్. తాఃసౌమ్యేన అధ్వరేణ యజ్ఞక్రతునైవసోమాధ్వర నామకమైన యజ్ఞక్రతువు తోడనే, ఉపపర్యావర్తన్త. తాఃసప్త శీర్షణ్యాన్ ప్రాణాన్=శిరోగత సప్త రంధ్రములం దుండునట్టి ప్రాణములను, ఉపాహన్. తస్మాత్=శిరోగత సప్త రంధ్రములం దుండెడి ప్రాణములను తెచ్చి యిచ్చుటవలన, సౌమ్యస్య అధ్వరస్య యజ్ఞక్రతోఃసోమాధ్వర నామకమైన యజ్ఞక్రతువునకు, సప్త హోత్రాఃహోత, మైత్రావరుణుఁడు, బ్రాహ్మణాచ్ఛంసి, నేష్ట, పోత, ఆగ్నీధ్రుఁడు' అను నేడుగురు హోత్రాదులు, ప్రాచీఃప్రాఙ్ముఖముగ నాసీనులై, వషట్కుర్వన్తి='వషట్' అను శబ్దమును యాజ్యాంతమునందు పఠించు చుందురు.

తాత్పర్యము : ఇచట శ్రుతి సోమయాగమునందలి హోత్రాదుల నేడుగురిని చూపుచున్నది. తాత్పర్యము పూర్వమువలెనే సుగ్రాహ్యము.

6. మంత్రము : దశకృత్వో కహ్వాయత్ । తపః ప్రత్యశృణోత్ । తత్కర్మణైవ సంవత్సరేణ సర్వైర్యజ్ఞక్రతుభి రుపపర్యావర్తన్త తత్సర్వ మాత్మాన మపరివర్గ ముపాహన్ । తస్మాత్సంవత్సరే సర్వే యజ్ఞక్రతవో కవరుధ్యన్తే, ఇతి ।

అర్థము : ప్రజాపతిః, దశకృత్వః=పదిమారులు, అహ్వాయత్. తపః=తపోభిమానియగు దేవుడు, ప్రత్యశృణోత్=వినెను. తత్=ఆ తపోభిమానియగు దేవుడు, సంవత్సరేణ కర్మణా=సంవత్సరసత్ర రూపకర్మతోడను, సర్వైః యజ్ఞక్రతుభిః=తదవయవ భూత సర్వ యజ్ఞక్రతువులతోడను కూడ, ఉపపర్యావర్తత=ప్రజాపతి సమీపమునకు వచ్చెను. తత్సర్వమ్ ఆత్మానమ్=ఆ ప్రజాపతి దేహమును సర్వమును, అపరివర్గమ్ ఉపాహత్=సంపూర్ణముగ పొందించెను. తస్మాత్=ఆ కారణమువలన, సంవత్సరే సత్రే=సంవత్సర రూప సత్రయాగమునందు, సర్వే యజ్ఞక్రతవః=అగ్నిష్టోమము, ఉక్థ్యము మొదలగున వన్నియు, అవరుధ్యన్తే=అంతర్భూతము లగుచున్నవి.

తాత్పర్యము : ఇచట శ్రుతి సంవత్సరసత్ర మనెడి గవామయనమునందు సర్వక్రతత్వాంతర్భావమును చూపుచున్నది. తాత్పర్యము పూర్వమువలెనే గ్రహింపదగినది.

7. మంత్రము : తస్మాద్దశహోతా చతుర్హోతా । పఞ్చహోతా షడ్హోతా సప్తహోతా । ఏకహోత్రే బలిగ్ం హరన్తి । హరన్త్యస్మై ప్రజా బలిమ్ । ఐన మప్రతిఖ్యాతం గచ్ఛతి । య ఏవం వేద (౪), ఇతి ।

చన్ద్రమా శ్చాతుర్మాస్యానాం యజ్ఞక్రతోరధ్వరేణ యజ్ఞక్రతునోపపర్యావర్తన్త సప్తహోతా చత్వారి చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే తృతీయ ప్రపాఠకే షష్ఠోనువాకః ॥౬॥

అర్థము : తస్మాత్=ఏకహోత్రకమైన అగ్నిహోత్రముచే ప్రథమమున కుసింధము (దేహము) తీసికొనిరాబడగా, అనంతరము దర్శపూర్ణమాసాదులచే తదంగములం దుపకారము చేయబడుట వలన, దశహోతా చతుర్హోతా పఞ్చహోతా షడ్హోతా సప్తహోతా=దశహోత్రాదులైన అయిదు ఆత్మవిశేషములు, ఏకహోత్రే=పరమాత్మయందు, బలిం హరన్తి=పూజను చేయుచున్నవి. యః=ఏ పురుషుడు, ఏవమ్=ఈ విధముగ పరమాత్మ పూజ్యత్వమును, వేద=తెలిసికొనుచున్నాడో, అస్మై=ఈ తెలిసికొనిన యతనికొఱకు, ప్రజాః=ప్రజలు, బలిం హరన్తి=పూజను సమర్పించుచున్నారు. ఏనమ్=ఇతనిని, అప్రతిఖ్యాతిమ్=అవమాన రహితముగ, (కీర్తిశ్చ=కీర్తియు,) గచ్ఛతి=పొందుచున్నది.

తాత్పర్యము : ఇంక ఈ శ్రుతి ఒక యధ్వర్యునిచే నిష్పాద్యమైన యగ్నిహోత్ర యాగమును ప్రథమ భావిగా ప్రశంసించుచున్నది. ఒక యధ్వర్యుడు కల యగ్నిహోత్ర యాగముచే ప్రజాపతి శరీరము తీసికొనిరాబడగా, అనంతరము దర్శపూర్ణమాసాదులచే తదంగములు తీసికొనిరాబడినవి. అందువలన దశహోత్రాదులైన అయిదు ఆత్మవిశేషములు పరమాత్మయందు పూజను చేయుచున్నవి. ఈ విధముగ పరమాత్మయొక్క పూజ్యత్వము నెఱిగిన పురుషునకు సర్వ ప్రజలు పూజను సమర్పింతురు (వేత్తయైన యతనిని పూజింతురు). అవమాన రహితమైన కీర్తియు నితనిని పొందును.

షష్ఠానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే
సప్తమోఽనువాకః

1. మంత్రము : **ప్రజాపతిః పురుష మసృజత । సోఽగ్నిరబ్రవీత్ । మమాయ మన్నమస్త్వితి । సోఽబిభేత్ । సర్వం వై మాఽయం ప్రధక్ష్యతీతి । స ఏతాగ్ంశ్చతుర్హోతౄ నాత్మస్పరణా నపశ్యత్ । తానజుహోత్ । తైర్వై స ఆత్మాన మస్పృణోత్, ఇతి ।**

అవతారిక: షష్ఠానువాకమునందు హోతృ ప్రశంసా ప్రసంగముచే క్రతువులకు ఋత్విగ్విశేషమును వ్యవస్థాపించి యా క్రతువుల మధ్యమున అగ్నిహోత్రమునకు ప్రాశస్త్యము చూపఁబడినది. అనంతరమా యగ్నిహోత్రమునందు సర్వక్రతు సద్భావ సంపాదనముచే ఆ యగ్నిహోత్రమును ఈ సప్తమానువాకమునందు శ్రుతి ప్రశంసించుచున్నది. అందు ప్రథమమున హోతృమంత్రములకు ప్రజాపతి శరీర రక్షకత్వము నీ శ్రుతి చూపుచున్నది.

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, పురుషమ్=పురుషుని, అసృజత=సృజించెను. మమ=నాకు, అయమ్=ఈ పురుషుఁడు, అన్నమ్=అన్నముగా, అస్తు=అగుఁగాక. ఇతి=అని, సః అగ్నిః=ప్రసిద్ధుఁడైన యా యగ్ని, అబ్రవీత్=పలికెను. అయమ్=ఈ యగ్ని, మా వై=పురుషాకారుఁడైన నన్నే, సర్వమ్=సర్వమును, ప్రధక్ష్యతి=ప్రకర్షముగ దహించఁగలఁడు, ఇతి=అని, సః=ఆ ప్రజాపతి, అబిభేత్=భయపడెను. సః=ఆ ప్రజాపతి, ఏతాన్ చతుర్హోతౄన్=ఈ హోతృమంత్రములను, ఆత్మస్పరణాన్=స్వ శరీర రక్షకములనుగా, అపశ్యత్=కనుఁగొనెను. తాన్ అజుహోత్=ఆ హోతృ మంత్ర హోమములను చేసెను. తైఃవై=ఆ హోతృ మంత్ర హోమములచేతనే, సః=ఆ ప్రజాపతి, ఆత్మానమ్=స్వ శరీరమును, అస్పృణోత్=రక్షించెను.

తాత్పర్యము : ప్రజాపతి పూర్వ మశరీరుఁడగుచు పూర్వానువాకోక్త ప్రకారముగ కుసింధాది లోమాంతముల యన్నింటిచేత పురుషాకారమైన దేహమును సృజించెను. అప్పు డగ్ని ప్రజాపతి దేహమును జూచి 'ఈ సృజించఁబడిన పురుషుఁడు నాకు అన్న మగుఁగాక' యని పలికెను. అనంతరము ప్రజాపతి పురుషాకారమైన నన్నే సర్వము నగ్ని భక్షించఁగలదని భయపడి హోతృమంత్రములను స్వ శరీర రక్షకములనుగాఁ జూచి యా హోతృ మంత్రాహుతులచే హోమము చేసెను. అతఁడా హోమములచే స్వ శరీరమును రక్షించుకొనెను.

2. మంత్రము : **యదగ్నిహోత్రం జుహోతి । ఏకహోతారమేవ తద్యజ్ఞక్రతు మాప్నోత్యగ్నిహోత్రమ్ (ఁ) । కుసింధం చాఽకత్మనః స్పృణోతి । ఆదిత్యస్య చ సాయుజ్యం గచ్ఛతి, ఇతి ।**

అర్థము : (పురుషః=పురుషుఁడు,) అగ్నిహోత్రం జుహోతి యత్=అగ్నిహోత్ర కర్మ హవిస్సును హోమము చేయుచో, తత్=అప్పుడు, ఏకహోతారమేవ=ఏకహోతృకమేయైన, యజ్ఞక్రతుమ్ అగ్నిహోత్రమ్ =అగ్ని

హోత్ర నామక యజ్ఞక్రతువునే, ఆప్నోతి=పొందుచున్నాఁడు. చ=మఱియు, ఆత్మనః=తనయొక్క, కుసింధమ్=దేహమును, స్పృణోతి=రక్షించుకొనుచున్నాఁడు. చ=మఱియు ఆదిత్యస్య=ఆదిత్యునియొక్క, సాయుజ్యమ్=సాయుజ్యమును, గచ్ఛతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : హోతృమంత్రములందు దశహోతృ మంత్రము ప్రథమమున నుండుటవలన, అది యగ్నిహోత్ర ప్రక్రమ రూప మగుటవలనను, అగ్నిహోత్ర హోమముచేతనే సర్వరక్షణ మనెడి వివక్షచే శ్రుతి ప్రథమమున కుసింధ (దేహ) రక్షను చూపించుచున్నది. అగ్నిహోత్ర హోమము చేయునట్టి పురుషుఁడు పూర్వానువాక్తోక్త ప్రకారముగ నగ్నిహోత్ర కర్మ యేకహోతృక మగుటవలన ఏకహోతృకమైన యజ్ఞక్రతువును పొందును. అప్పు డతఁడు తత్ఫలభూతమైన యాదిత్య సాయుజ్యమును పొందును. మఱియు తన కుసింధమును (దేహమును) రక్షించుకొనును.

3. మంత్రము : **చతురున్నయతి । చతుర్హోతారమేవ తద్యజ్ఞక్రతు మాప్నోతి దర్శపూర్ణమాసౌ । చత్వారి చాఽఽత్మనోఽఙ్గాని స్పృణోతి । ఆదిత్యస్య చ సాయుజ్యం గచ్ఛతి, ఇతి ।**

అర్థము : హోమకర్త చతుఃఉన్నయతి=స్రువములోనికి నాలుగు మాఱు లాజ్యమును తీసికొనుచున్నాఁడు. తత్=నాలుగు మారులు ఆజ్యముచే స్రువమును పూరించుటచే, చతుర్హోతారమేవ దర్శపూర్ణమాసౌ యజ్ఞక్రతుమ్=చతుర్హోతృకమేయైన దర్శపూర్ణమాస రూప యజ్ఞక్రతువును, ఆప్నోతి=పొందుచున్నాఁడు. చ=మఱియు, ఆత్మనః=దేహముయొక్క చత్వారి అఙ్గాని=హస్త పాద చతుష్టయమును, స్పృణోతి=రక్షించుచున్నాఁడు. చ=మఱియు, ఆదిత్యస్య, సాయుజ్యమ్, గచ్ఛతి. (ఈ వాక్యము పూర్వమంత్ర వ్యాఖ్యానమున గతార్థము.)

తాత్పర్యము : ఇచట శ్రుతి అగ్నిహోత్రమునందే చతుర్హోతృ ఫలమును చూపించుచున్నది. హోమకర్త అగ్నిహోత్ర కర్మయందు స్రువములోని కాజ్యమును నాలుగు పర్యాయములు గ్రహించుటవలన చతుస్సంఖ్యాసామ్యమువలన చతుర్హోతృక దర్శపూర్ణమాస రూప యజ్ఞక్రతువును పొంది హస్త పాదాంగ చతుష్టయ రక్షా పూర్వకముగ నాదిత్యుని సాయుజ్యమును పొందును.

4. మంత్రము : **చతురున్నయతి । సమిత్పఞ్చమీ । పఞ్చహోతారమేవ తద్యజ్ఞక్రతు మాప్నోతి చాతుర్మాస్యాని । లోమచ్ఛవీం మాగ్ంసమస్థి మజ్జానమ్ (ఎ) । తాని చాఽఽత్మనః స్పృణోతి । ఆదిత్యస్య చ సాయుజ్యం గచ్ఛతి, ఇతి ।**

అర్థము : (అగ్నిహోత్రే=అగ్నిహోత్ర నామక యజ్ఞక్రతువునందు, యజమానఃయజమానుఁడు,) చతురున్నయతి=స్రువమునందు నాలుగు మాఱు లాజ్యమును గ్రహించుచున్నాఁడు. సమిత్=ఆహుత్యాధారముగ నగ్నియందుంచఁబడు సమిధ, పఞ్చమీ=ఐదవది. తత్=ఆ పంచత్వ సంఖ్యా సామ్యముచే, పఞ్చహోతారమేవ=పంచహోతృకమేయైన, చాతుర్మాస్యాని యజ్ఞక్రతుమ్=చాతుర్మాస్య నామక

యజ్ఞక్రతువును, (సః=ఆ యజమానుఁడు,) ఆప్నోతి=పొందుచున్నాఁడు. చ=మఱియు, లోమ, ఛవిమ్, మాంసమ్, అస్థి, మజ్జానమ్, ఆత్మనః తాని=దేహావయవములైన లోమాదుల నైదింటిని, స్పృణోతి=రక్షించుచున్నాఁడు. చ=మఱియు, ఆదిత్యస్య=ఆదిత్యునియొక్క, సాయుజ్యమ్=సాయుజ్యమును, గచ్ఛతి=పొందుచున్నాఁడు. సాయుజ్యము=పరబ్రహ్మములో లీనమయ్యెడు పదవి.

తాత్పర్యము : ఇచట శ్రుతి అగ్నిహోత్ర కర్మయందు పంచహోతృ ఫలమును కనఁబఱుచుచున్నది. యజమానుఁడగ్నిహోత్రహోమ సమయమునం దాజ్యమును స్రువములోనికి నాలుగు మాఱులు గ్రహించి యగ్నియందాహుత్యాధారముగ సమిధ నుంచుటవలన పంచత్వ సంఖ్య యేర్పడును. పంచహోతృకమైన చాతుర్మాస్య నామక యజ్ఞక్రతువుచే ప్రజాపతి దేహావయవములైన లోమాదుల నైదింటిని పొందెను. ఇచటఁ గల పంచత్వ సంఖ్యా సామ్యమువలన అగ్నిహోత్రి చాతుర్మాస్య నామక యజ్ఞక్రతువు నొంది, దేహావయవములైన లోమాదుల నైదింటిని రక్షించును. మఱియు నాదిత్య సాయుజ్యము నొందును.

5. మంత్రము : **చతురున్నయతి । ద్విర్జుహోతి । షడ్ధోతారమేవ తద్యజ్ఞక్రతు మాప్నోతి పశుబన్ధమ్ । స్తనావాణ్డౌ శిశ్న మవాఞ్చం ప్రాణమ్ । తాని చాఽఽత్మనః స్పృణోతి । ఆదిత్యస్య చ సాయుజ్యం గచ్ఛతి, ఇతి ।**

అర్థము : (అగ్నిహోత్రీ=అగ్నిహోత్ర కర్మయజమానుఁడు,) చతుఃఉన్నయతి=అగ్నిహోత్రహవిస్సును హోమము చేయునపుడు నాలుగు మాఱులు స్రువమునం దాజ్యమును గ్రహించుచున్నాఁడు. ద్విఃజుహోతి=రెండు ఆజ్యాహుతులను హోమము చేయుచున్నాఁడు. (అనేన=దీనిచే, షట్సంఖ్యా=షట్సంఖ్య, భవతి=అగుచున్నది.) తత్=అప్పుడు, షడ్ధోతారమేవ=షడ్ధోతృకమేయైన, యజ్ఞక్రతుం పశుబన్ధమ్=పశుబంధ నామక యజ్ఞక్రతువును, ఆప్నోతి=పొందుచున్నాఁడు. చ=మఱియు, స్తనౌ ఆణ్డౌ శిశ్నమ్ అవాఞ్చం ప్రాణం తాని ఆత్మనఃదేహావయవములైన స్తనాదుల నాఱింటిని, స్పృణోతి=రక్షించుచున్నాఁడు. చ=మఱియు, ఆదిత్యస్య=ఆదిత్యునియొక్క, సాయుజ్యమ్=సాయుజ్యమును, గచ్ఛతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి అగ్నిహోత్ర యజ్ఞక్రతువునందు షడ్ధోతృ ఫలమును కనఁబఱుచుచున్నది. ఉన్నయన హోమ గత షట్సంఖ్యచే యజమానుఁడు షడ్ధోతృఫలమైన స్తనాది షట్కరక్షణమును, ఆదిత్య సాయుజ్యమును గూడ పొందుచున్నాఁడు.

6. మంత్రము : **చతురున్నయతి । ద్విర్జుహోతి (౩) । సమిత్సప్తమీ । సప్తహోతారమేవ తద్యజ్ఞక్రతు మాప్నోతి సౌమ్యమధ్వరమ్ । సప్త చాఽఽత్మనః శీర్షణ్యా న్ప్రాణా న్స్పృణోతి । ఆదిత్యస్య చ సాయుజ్యం గచ్ఛతి, ఇతి ।**

అర్థము : (యజమానఃయజమానుఁడు, అగ్నిహోత్రీ=అగ్నిహోత్ర యజ్ఞక్రతువునందు,) చతుఃఉన్నయతి. ద్విఃజుహోతి. సమిత్, సప్తమీ. తత్, సప్తహోతారమేవ=సప్తహోతృకమేయైన, సౌమ్యమ్ అధ్వరం యజ్ఞక్రతుమ్=జ్యోతిష్టోమాధ్వర నామక యజ్ఞక్రతువును, ఆప్నోతి. ఆత్మనఃసప్త శీర్షణ్యాన్ ప్రాణాన్,

స్పృణోతి. చ, ఆదిత్యస్య సాయుజ్యమ్, గచ్ఛతి. (ఇందలి పదము లన్నియు పూర్వము వ్యాఖ్యానించబడినవే.)

తాత్పర్యము : అగ్నిహోత్రి అగ్నిహోత్రకర్మయందు హోమము చేయునపుడు స్రువములోని కాజ్యమును నాలుగు మాఱులు గ్రహించి రెండు ఆజ్యాహుతులను అగ్నియందు ఆహుత్యాధారముగ నుంచబడిన సమిధయందు హోమము చేయుచున్నాడు. ఇందువలన ఉన్నయన, హోమ సమిద్గత సప్తసంఖ్యా సామ్యముచే సప్తహోత్ర ఫలమును, ఆదిత్య సాయుజ్యమును గూడ పొందును. ఇచట శ్రుతి యగ్నిహోత్ర యజ్ఞక్రతువునందు సప్తహోత్ర ఫలమును కనబఱచినది.

7. మంత్రము : చతురున్నయతి । ద్విర్జుహోతి । ద్విర్నిమార్ష్టి । ద్వీ ప్రాశ్నాతి । దశహోతారమేవ తద్యజ్ఞక్రతు మాప్నోతి సంవత్సరమ్ । సర్వం చాకాత్మాన మపరివర్గగ్ం స్పృణోతి । ఆదిత్యస్య చ సాయుజ్యం గచ్ఛతి (౪), ఇతి ।

అగ్నిహోత్రం మజ్జానం ద్విర్జుహోత్యపరివర్గగ్ం స్పృణోత్యేకం చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే తృతీయ ప్రపాఠకే సప్తమోనువాకః ॥౭ ॥

అర్థము : చతుః ఉన్నయతి=అగ్నిహోత్ర యజ్ఞక్రతువునందు యజమానుడు స్రువములోనికి నాలుగు మాఱు లాజ్యమును గ్రహించుచున్నాడు. ద్విః జుహోతి=రెండు ఆజ్యాహుతులను హోమము చేయుచున్నాడు. ద్విః=రెండు మాఱులు, ప్రాశ్నాతి=ఆహుతి ద్వయ శేషములను రెండు మాఱులు ప్రాశనము (భక్షణము) చేయుచున్నాడు. ద్విః నిమార్ష్టి =బర్హిస్సునందు, భూమియందును రెండు మాఱులు లేప నిమార్జనము చేయుచున్నాడు. తత్=తద్గత దశ సంఖ్యచే, దశహోతారమేవ యజ్ఞక్రతుం సంవత్సరమ్ ఆప్నోతి=తత్సాధ్యమైన దశహోత్రకమేయైన సంవత్సర సత్ర నామక యజ్ఞక్రతువును పొందుచున్నాడు. చ=మఱియు, సర్వమ్ ఆత్మానమ్ అపరివర్గమ్=సమస్తమైన క్రతు సంపూర్తిని, స్పృణోతి=రక్షించుచున్నాడు. చ=మఱియు, ఆదిత్యస్య, సాయుజ్యమ్, గచ్ఛతి.

తాత్పర్యము : ఇచట శ్రుతి అగ్నిహోత్ర యజ్ఞక్రతువునందు దశహోత్ర ఫలమును కనబఱచుచున్నది. అగ్నిహోత్ర కర్మయందు యజమానుడు నాలుగు మాఱులు స్రువము నాజ్యముచే బూరించుట, ఆహుతి ద్వయమును హోమము చేయుట, బర్హిస్సునందు, భూమియందును రెండు మాఱులు లేపనిమార్జనము, ఆహుతి ద్వయ శేషమును రెండు మాఱులు ప్రాశనము చేయుట అను ప్రక్రియను చేయుటచే దశసంఖ్య యేర్పడుచున్నది. ఈ దశసంఖ్యా సామ్యముచే యజమానుడు దశహోత్రకమైన సర్వక్రతు సంపూర్ణ సంవత్సరసత్ర నామక యజ్ఞక్రతువును పొంది రక్షించుకొనును. మఱియు నాదిత్య సాయుజ్యమును పొందును. ఈ విధముగ పూర్వానువాకమునందలి 'ఏకహోత్రే బలిం హరన్తి' అను నేకహోత్రకాగ్నిహోత్ర ప్రశంసనము, ఇచట అగ్నిహోత్రమునందు సర్వహోత్రక సర్వక్రతు సంపాదనముచే విస్తృతముగ చెప్పబడినది.

సప్తమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే అష్టమోఽనువాకః

1. మంత్రము : **ప్రజాపతి రకామయత ప్రజాయేయేతి । స తపోఽతప్యత । సోఽన్తర్వానభవత్ । స హరితః శ్యావోఽభవత్। తస్మాత్స్త్రీన్తర్వతీం । హరిణీ సతీ శ్యావా భవతి । స విజాయమానో గర్భేణాతామ్యత్ । స తాన్తః కృష్ణః శ్యావోఽభవత్। తస్మాత్తాన్తః కృష్ణః శ్యావో భవతి। తస్యాసురేవాజీవత్ (౧)। తేనాసునాఽసురా నసృజత। తదసురాణా మసురత్వమ్ । య ఏవ మసురాణా మసురత్వం వేద । అసుమానేవ భవతి । నైన మసుర్జహాతి, ఇతి ।**

అవతారిక: సప్తమానువాకమునందు ఏకహోతృకాగ్నిహోత్రమునందు సర్వయజ్ఞక్రతు హోతృఫలాంతర్భావము ద్వారా సర్వఋత్విజులం దనుగతుఁడైయున్న యేకహోత ప్రశంసింపఁబడెను. ఇఁక ఈ యష్టమానువాకమందు హోత్రమంత్ర సామర్థ్యము ప్రశంసింపఁబడుచున్నది. అందు ప్రథమమున నీ శ్రుతి యాసుర సృష్టిని ప్రదర్శించుచున్నది.

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, ప్రజాయేయ ఇతి=ప్రజను సృష్టింతునని, అకామయత=కోరుకొనెను (తలఁచెను). సః=ఆ ప్రజాపతి, తపః అతప్యత=హోత్రమంత్రానుష్ఠాన రూపమైన తపస్సును చేసెను. సః=అతఁడు, అన్తర్వాన్= గర్భవంతుఁడు, అభవత్=ఆయెను. సః=అతఁడు, హరితః శ్యావః=నీల శ్వేత మిశ్రవర్ణుఁడు, అభవత్=ఆయెను. తస్మాత్=ఆ కారణమువలన, (లోకే=లోకమునందు,) అన్తర్వత్నీ స్త్రీ=గర్భవతియగు స్త్రీ, హరిణీ సతీ=ఆకుపచ్చ వర్ణము కలదగుచు, శ్యావా=శ్యావ వర్ణము కలదిగా, భవతి=అగుచున్నది. సః=ఆ ప్రజాపతి, విజాయమానః=పుట్టుచున్నవాఁడై, గర్భేణ=గర్భస్థ జంతు విశేషమున, అతామ్యత్=గ్లానిని పొందెను. సః తాన్తః=గ్లాని నొందిన యతఁడు, కృష్ణః శ్యావః=కృష్ణశ్వేత మిశ్ర రూపుఁడు, అభవత్=ఆయెను. తస్మాత్=ఆ కారణమువలన, (లోకే=లోకమునందు,) తాన్తః=మార్గశ్రమ రోగశ్రమాదికముచే గ్లాని నొందిన పురుషుఁడు, కృష్ణ శ్యావః=కృష్ణశ్వేత మిశ్ర రూపుఁడు, భవతి=అగుచున్నాఁడు.

తస్య=అట్టి గ్లాని నొందిన యా ప్రజాపతికి, అసురేవ=శ్వాసము మాత్రము, అజీవత్=స్వ వ్యాపార సమర్థ మాయెను. తేన అసునా=ఆ ప్రాణవాయువుచే, అసురాన్=అసురులను, అసృజత=సృజించెను. తత్=ప్రాణవాయువుచే పుట్టించుటవలన, అసురాణామ్=అసురులకు, అసురత్వమ్=అసుః=బలహేతుః ప్రాణవాయుః, ఏషామ్ అస్తీతి అసురాః అను వ్యుత్పత్తిచే ('బలహేతువైన ప్రాణవాయువు కలవారు' అను వ్యుత్పత్తిచే) అసుర నామము, సంపన్నమ్=సమకూడినది. యః=ఏ పురుషుఁడు, ఏవం =ఈ విధముగ, అసురాణామ్=అసురులయొక్క, అసురత్వమ్=అసుర జన్మమును, వేద=తెలిసికొనుచున్నాఁడో,

సః=అతఁడు, అసుమాన్=బలకారియైన ప్రాణవాయువుతో కూడినవాఁడే, భవతి=అగుచున్నాఁడు. అసుః=ప్రాణము, ఏనమ్=ఇతనిని, న జహాతి=విడుచుచుండుట లేదు.

తాత్పర్యము : ప్రజాపతి ప్రజలను సృష్టించుటకై తలఁచినవాఁడై హోత్ర మంత్రానుష్ఠాన రూప తపస్సు చేసి, తన యుదరమందు గర్భమును ధరించి నీలశ్వేత మిశ్ర వర్ణుఁ డాయెను. కనుకనే లోకమునందు గర్భిణియైన స్త్రీ యటువంటి వర్ణము కలిగియుండును. ఆ ప్రజాపతి విశేషముగ పుట్టుచున్నవాఁడై గర్భస్థ జంతు విశేషమున ప్రసవకాలమందు గ్లానిని పొందెను. అప్పుడు గ్లానివశమున నతఁడు కృష్ణశ్వేత మిశ్ర రూపుఁ డాయెను. ఆ కారణమువలననే లోకమునందు మార్గశ్రమ రోగశ్రమాదికముచే పురుషుఁడు అటువంటి వర్ణము కలవాఁడగుచున్నాఁడు. అట్టి గ్లాని నొందిన ప్రజాపతికి శ్వాసము మాత్రము స్వ వ్యాపార సమర్థముగ నుండెను కాని, హస్త పాదాదులు స్వ వ్యాపార క్షమములుగా లేవు. అప్పు డా ప్రజాపతి యా ప్రాణవాయువుచే బలాధికులైన యసురులను సృష్టించెను. బలహేతువైన అసువు కలవారు కనుక 'అసురులు' అను పేరు వారికి సమకూరినది. ఈ విధముగ నసురుల జన్మము నెఱిగిన యతఁడు బలకారియైన ప్రాణవాయువుతోఁ గూడియుండును. ప్రాణ మితనిని అపమృత్యువుచే పరిత్యజింపదు.

2. మంత్రము : సో కసురాన్త్సృష్ట్వా పితేవామన్యత । తదను పిత్రా నసృజత । తత్పితౄణాం పితృత్వమ్ । య ఏవం పితౄణాం పితృత్వం వేద । పితేవైవ స్వానాం భవతి (౨) । యన్త్యస్య పితరో హవమ్, ఇతి ।

అర్థము : సః=ఆ ప్రజాపతి, అసురాన్=అసురులను, సృష్ట్వా=సృష్టించి, పితేవ=తనను తండ్రివలె, అమన్యత=తలఁచెను. తదను=తదనంతరము, పిత్రా=పితృదేవతలను అసృజత=సృజించెను. తత్=పితృత్వాభిమానముచే పితరులను సృష్టించుటవలన, పితౄణామ్=పితరులకు, పితృత్వమ్=పితృ నామము, సంపన్నమ్=సంపన్న మైనది. యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, పితౄణామ్=పితృదేవతలయొక్క, పితృత్వమ్=పితృత్వమును, వేద=తెలిసికొనుచున్నాఁడో, సః=అతఁడు, స్వానామ్=స్వకీయు లందఱకు, పితేవైవ=పితవలెనే మాన్యుఁడుగా, భవతి=అగుచున్నాఁడు. అస్య హవమ్=ఇతని యాహ్వానమును, పితరః=మరణించిన పితరు లందఱు, యన్తి=పొందుచున్నారు.

తాత్పర్యము : ఇచట శ్రుతి పితృసృష్టిని చూపించుచున్నది. ఆ ప్రజాపతి యసురులను సృష్టించి తనను తాను పితగా భావించెను. లోకమునందు ఒక పురుషుఁడు నూతన గృహమును నిర్మించుకొని యీ గృహమునకు తండ్రినైతినని తలఁచుట లేదు కాని, కుమారులు పుట్టిన యనంతరము నేను తండ్రి నైతినని తలఁచును. ఈ విధముగ నీ ప్రజాపతి గిరి నద్యాదులైన యచేతనములను సృష్టించి తాను పితయని భావించలేదు. చేతనులైన యసురులను సృష్టించి తాను పితనని తలఁచెను. ఇందువలన పితృత్వ వాసనా వాసితమైన మనస్సు సృష్టియందుఁ గూడ పితృలోక నివాసులైన పితరులను సృష్టించెను. పితృత్వాభిమానముచే సృజింపఁబడుటవలన వారికి పితృ నామ మేర్పడినది. ఈ విధముగ తెలిసికొనిన యతఁడు స్వీయు లందఱకు పితవలెనే మాన్యుఁడగును. మఱియు మరణించిన పితరు లందఱు నితని యాహ్వానమును పొందుదురు. దీనిచే నిద్రాదులం దాహూతు లగుచు పితరులు ఫలము నొసఁగుటచే ననుగ్రహించుచున్నారని యర్థము.

3. మంత్రము : **స పిత్రూన్త్సృష్ట్వా ఽమనస్యత్ । తదను మనుష్యా నసృజత । తన్మనుష్యాణాం మనుష్యత్వమ్ । య ఏవం మనుష్యాణాం మనుష్యత్వం వేద । మనస్వ్యేవ భవతి । నైనం మనుర్జహాతి, ఇతి ।**

అర్థము : సఃఆ ప్రజాపతి, పిత్రూన్=పితృదేవతలను, సృష్ట్వా=సృజించి, అమనస్యత్=అన్య సృష్టి విషయమైన మనస్సును చేసెను. తదను=వెంటనే, మనుష్యాన్=మనుష్యులను, అసృజత=సృజించెను. తత్=మనోనుసారముగ నుత్పన్ను లగుటవలన, మనుష్యాణామ్=మనుష్యులకు, మనుష్యత్వమ్=మనుష్య నామము, సంపన్నమ్=సమకూడినది. యఃఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, మనుష్యాణామ్=మనుష్యులయొక్క, మనుష్యత్వమ్=మనుష్య జన్మమును, వేద=తెలిసికొనుచున్నాఁడో, సఃఅతఁడు, మనస్వ్యేవ=మనస్వియే, భవతి=అగుచున్నాఁడు. ఏనమ్=ఇతనిని, మనుఃమనన శక్తి, న జహాతి=విడువదు.

తాత్పర్యము : ఇచట శ్రుతి మనుష్య సృష్టిని చూపించుచున్నది. ఆ ప్రజాపతి పితృ దేవతలను సృష్టించిన పిమ్మట 'ఇపుడి తరమును దేనిని సృజించుదును?' అని మనస్సును మనుష్యవిషయముగఁ జేసెను. మనుష్య సృష్టివిషయమైన యాలోచనను చేసెనని యర్థము. ఆ విధముగ తలఁచి యనంతరము మనుష్యులను సృజించెను. మనోనుసారమున పుట్టుటవలన మనుష్యులకు మనుష్య నామ మేర్పడినది. ఈ విధముగ మనుష్యుల జన్మము నెఱిఁగిన యతఁడు స్థిరచిత్తుఁ డగును. మననశక్తి యితని నొకప్పుడును విడువదు.

4. మంత్రము : **తస్మై మనుష్యాన్త్సృజానాయ । దివా దేవత్రా ఽభవత్ । తదను దేవానసృజత । తద్దేవానాం దేవత్వమ్। య ఏవం దేవానాం దేవత్వం వేద । దివా హైవాస్య దేవత్రా భవతి, ఇతి ।**

అర్థము : మనుష్యాన్=మనుష్యులను, ససృజానాయ తస్మై=సృజించిన యా ప్రజాపతికొఱకు, దివా=దినము, దేవత్రా=ద్యోతనశీలము, అభవత్=ఆయెను. తదను=ఆ దేవనము ననుసరించి,దేవాన్=దేవతలను, అసృజత=సృజించెను. తత్=ఆ దేవనము ననుసరించి పుట్టుటవలన, దేవానామ్=దేవతలకు, దేవత్వమ్=దేవనామము, సంపన్నమ్=సమకూరినది. యఃఏ పురుషుఁడు, ఏవమ్=ఈ విధముగ, దేవానామ్=దేవతలయొక్క, దేవత్వమ్=దేవ జన్మమును, వేద=తెలిసికొనుచున్నాఁడో, అస్య=ఇతనికి, దివా=సర్వదినము, సర్వత్రా=సర్వవ్యవహారములచే ప్రకాశితము, భవతిహ=నిశ్చయముగ నగుచున్నది.

తాత్పర్యము : ఇచట శ్రుతి దేవసృష్టిని తెలియఁజేయుచున్నది. మనుష్యులను సృష్టించిన యా ప్రజాపతికొఱకు దినము ప్రకాశించు శీలము కల దాయెను. సృజింపఁబడిన మనుష్యులచే లౌకిక వైదిక వ్యవహారము సమస్తము జరుగుచుండఁగా దివస మంతయు వ్యవహారములచే దీపించుచున్నది. ఆ దేవనము ననుసరించి ప్రజాపతి దేవతలను సృజించెను. దేవనానుసారమున దేవత లుత్పన్ను లగుటవలన దేవతలకు దేవ నామ మేర్పడినది. ఈ విధముగ దేవతల దేవత్వమును తెలిసికొనినవానికి దివస మంతయు సర్వ వ్యవహారములచే ప్రకాశిత మగును.

5. మంత్రము : **తాని వా ఏతాని చత్వార్యమ్భాగ్ంసి। దేవా మనుష్యాఃా పితరో కసురాఃా, ఇతి ।**

అర్థము : దేవాఃా=దేవతలు, మనుష్యాఃా=మనుష్యులు, పితరఃా=పితృదేవతలు, అసురాఃా=అసురులు, (యే సన్తి=ఎవరు కలరో, తేషామ్=వారియొక్క) తాని ఏతాని చత్వారి వై=ఆ యీ స్థానములు నాలుగే, అమ్భాంసి=జల సదృశములు.

తాత్పర్యము : ఇచట శ్రుతి పూర్వోక్తమైన సృష్టిని ముగించుచున్నది. దేవ మనుష్య పిత్రసురులయొక్క యీ నాలుగు స్థానములే జల సదృశములు. అనగా - తటాక నద్యాది జలము స్నాన పానాద్యుపయుక్తమైన విధముగనే యీ దేవ మనుష్యాది స్థానములు భోగోపయుక్తములని యర్థము.

6. మంత్రము : **తేషు సర్వేష్వమ్భో నభ ఇవ భవతి ।య ఏవం వేద(3), ఇతి।**

అజీవత్స్వానాం భవతి దేవా నసృజత సప్త చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే అష్టమో కనువాకఃా ॥౮ ॥

అర్థము : యఃా=పురుషుడు, ఏవమ్=ఈ విధముగ, దేవాది స్థానములు జలమువలె నుపభోగయుక్తము లని, వేద=తెలిసికొనుచున్నాడో, తేషు సర్వేషు అమ్భఃా=ఆ సర్వ స్థానములందలి భోగము, నభఃా ఇవ భవతి=ఆకాశమువలె సంపూర్ణ మగుచున్నది.

తాత్పర్యము : ఇచట వేదనము ప్రశంసించబడుచున్నది. ఈ విధముగ తెలిసికొనినవానికి ఆ దేవాది స్థానములం దన్నింటియందుగల భోగము ఆకాశమువలె సంపూర్ణమగును. ఇచట భోగమను నర్థము అమ్భశ్శబ్దోపలక్షితము.

అష్టమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే
నవమోఽనువాకః

1. మంత్రము : **బ్రహ్మవాదినో వదన్తి । యో వా ఇమం విద్యాత్ । యతో కయం పవతే । యదభిపవతే । యదభిసంపవతే ।**

సర్వమాయురియాత్ । న పురా కకయుషః ప్రమీయతే । పశుమాన్స్యాత్ । విన్దేత ప్రజామ్, ఇతి ।

అవతారిక: అష్టమానువాకమునందు సృష్టిసాధనములుగా హోత్రమంత్రములు ప్రశంసించబడినవి. ఇక నవమానువాకమునందు వాయురూపత్వ జ్ఞానమున హోత్రమంత్రముల ప్రశంస చేయబడుచున్నది. ఆ జ్ఞానమును విధించుటకై ప్రథమమున బ్రహ్మవాది వాక్యముచే శ్రుతి యా హోత్రరూప వాయువిజ్ఞానమునందు శ్రద్ధను కలిగించుచున్నది.

అర్థము : అయమ్=ఈ వాయువు, యతః=ఏ కారణమువలన, పవతే=వీచుచున్నదో, యత్ అభిపవతే=దేని నభిలక్షించి వీచుచున్నదో, యత్ అభి సంపవతే=ఏ యభిలక్ష్యమైన వస్తువునందు బాగుగ వీచుచున్నదో, ఇమం వై=అట్టి యీ వాయువునే, యః=ఏ పురుషుడు, విద్యాత్=తెలిసికొనునో, సః=ఆ పురుషుడు, సర్వమ్ ఆయుః=సంపూర్ణమైన ఆయువును, ఇయాత్=పొందును. ఆయుషః=విధినిర్దిష్టమైన ఆయువుకంటె, పురా=పూర్వము, న ప్రమీయేత=మరణించడు. పశుమాన్=పశువులు కలవాడు, స్యాత్=అగును. ప్రజామ్=ప్రజను (సంతానమును), విన్దేత=పొందును. ఇతి=అని, బ్రహ్మవాదులు=మంత్రజ్ఞులు, వదన్తి=చెప్పుచున్నారు.

తాత్పర్యము : హోత్రమంత్ర సామర్థ్యమే వాయ్వాకారమున పరిణమించిన దగుచు లోకమునందు సంచరించుచున్నాడనునది తదుపాసకులకు ప్రసిద్ధము. కనుకనే ''వాయోరాత్మానం కవయో నిచిక్యుః'' అను శ్రుత్యంతరము వలనఁ దెలియుచున్నది. అట్టి యీ వాయువే కారణమువలన వీచుచున్నాఁడు? దేని నభిలక్షించి వీచుచున్నాఁడు? ఆ యభిలక్ష్య వస్తువునందే కారణమువలన వీచుచున్నాఁడు? అట్టి యీ వాయువును తెలిసికొను పురుషుఁడు సంపూర్ణాయువును పొందును. కనుకనే యపమృత్యువు లేదు కనుక విధినిర్దిష్టమైన యాయువుకంటే పూర్వము మరణించఁడు. పశుమంతుఁడు, సంతానవంతుఁడు నగునని మంత్రవేత్తలు చెప్పుచున్నారు. అనఁగా - వాయువు కొంచెము ప్రయోజనము నుద్దేశించి వీచుచున్నాఁడు. కొన్నివస్తువులందు సంచరించుచున్నాఁడు. సంచరించుచు నా వస్తువులందు కొంత యుపయోగమును చేయుచున్నాఁడు. ఆ ప్రయోజనమును, తద్వస్తుగతమైన యుపయోగమును తెలిసికొని యా వాయువును ధ్యానించునట్టి పురుషుఁడాయురాదికమును పొందునని తాత్పర్యార్థము.

2. మంత్రము : **యో వా ఇమం వేద (ఁ) । యతో కయం పవతే । యదభిపవతే । యదభిసంపవతే । సర్వమాయురేతి ।**

న పురా కకయుషః ప్రమీయతే । పశుమాన్భవతి । విన్దతే ప్రజామ్, ఇతి ।

వివరణము : ప్రథమ మంత్రము బ్రహ్మవాది వాక్యము. ఈ రెండవ మంత్రము విధివాక్యము. ఈ రెండు వాక్యములకు అర్థ తాత్పర్యములు సమానములే కనుక ఈ విధివాక్యము నిచట వ్యాఖ్యానించలేదు. అనఁగా శ్రుతి బ్రహ్మవాది వాక్యమును విద్వాంసుని ప్రమాణముగాఁ గైకొని యుపన్యసించి, యిచట స్వయముగ విధించినది.

3. మంత్రము : **అద్భ్యః పవతే । అపో ఽభిపవతే అపో ఽభిసంపవతే (౨), ఇతి ।**

అర్థము : వాయుః=వాయువు, అద్భ్యః=ఉదకముల నిమిత్తమువలన, పవతే=వీచుచున్నాఁడు. జల వ్యవహార నిర్వాహము వాయు సంచారమునకు ప్రయోజనమని యర్థము. అపః అభిపవతే=ఉదకముల నభిలక్షించి సంచరించు చున్నాఁడు. వాయు సంచార విషయభూత వస్తువు జలమని యర్థము. అపః అభిసంపవతే=ఉదకములను పొంది బాగుగ వీచుచున్నాఁడు. వెళ్లఁదగిన నిమ్న ప్రదేశమం దప్పుడు ఉదకములను ప్రవహింపఁ జేయుచున్నాఁడు. ఉదకములను శోషింపఁజేయవలసిన ప్రదేశమున శోషింపఁజేయుచున్నాడు. వృష్టి యపేక్షిత మైన సమయమున నుదకములను వర్షింపఁజేయుచున్నాఁడు.

'జలవ్యవహార నిర్వాహము ప్రయోజనము', 'జలమే వాయుసంచార విషయము', 'నిమ్నదేశాది ప్రేరణము ఉపయోగము' అను నీ త్రయమును వాయువునందు ధ్యానించవలెను.

తాత్పర్యము : ఇచట శ్రుతి ధ్యానపేత్తచే ధ్యానింపఁదగినదానిని నిరూపించినది. తాత్పర్య మర్థమునందే వివరించఁబడినది.

4. మంత్రము : **అస్యాః పవతే । ఇమా మభిపవతే । ఇమా మభిసంపవతే । అగ్నేః పవతే । అగ్నిమభిపవతే । అగ్నిమభిసంపవతే । అన్తరిక్షాత్పవతే । అన్తరిక్ష మభిపవతే । అన్తరిక్ష మభిసంపవతే । ఆదిత్యాత్పవతే (౩)। ఆదిత్య మభిపవతే । ఆదిత్య మభిసంపవతే । ద్యోః పవతే । దివ మభిపవతే । దివమభిసంపవతే । దిగ్భ్యః పవతే । దిశో ఽభిపవతే, ఇతి ।**

అర్థము : అస్యాః=ఈ భూమి నిమిత్తమువలన, వాయుఃపవతే=వాయువు వీచుచున్నాఁడు. భూ వ్యవహార నిర్వాహము వాయు సంచారమునకు ప్రయోజనమని యర్థము. ఇమామ్ అభిపవతే=ఈ భూమి నభిలక్షించి, వాయువు వీచుచున్నాఁడు. వాయు సంచార విషయభూత వస్తువు భూమియని యర్థము. ఇమామ్ అభిసంపవతే=ఈ భూమిని పొంది బాగుగసంచరించుచున్నాఁడు. భూమి ప్రేరణము ఉపయోగము. అనఁగా - 'భూ వ్యవహార నిర్వాహము ప్రయోజనము, భూమియే వాయు సంచార విషయము, భూ ప్రేరణ ముపయోగము' అను నీ త్రయమును వాయువునందు ధ్యానించవలెను. ఈ విధముగనే అగ్ని, అంతరిక్షము, ఆదిత్యుఁడు, దివి, దిక్కుల విషయమునఁగూడ అర్థ తాత్పర్యములను గ్రహించవలెను. అగ్న్యాది పదములన్నియు ప్రసిద్ధార్థములు. పవతే, అభిపవతే, అభిసంపవతే ఇత్యాది పదములు పైని వివరించఁబడినవి.

తాత్పర్యము : ఇచట శ్రుతి పృథివ్యగ్న్యన్తరిక్షాదిత్యద్యుదిగ్విషయమున ధ్యేయమును తెలియఁజేసినది. శేషము స్పష్టము.

5. మంత్రము : **దిశో ऽభిసంపవతే । స యత్పురస్తాద్వాతి । ప్రాణ ఏవ భూత్వా పురస్తాద్వాతి (౪) తస్మాత్పురస్తాద్వాన్తమ్। సర్వాః ప్రజాః ప్రతినన్దన్తి । ప్రాణో హి ప్రియః ప్రజానామ్ । ప్రాణ ఇవ ప్రియః ప్రజానాం భవతి । య ఏవం వేద । స వా ఏష ప్రాణ ఏవ, ఇతి.**

అర్థము : వాయుః=వాయువు, దిశః అభిసంపవతే=దిక్కుల నభిముఖముగ పొంది బాగుగ వీచుచున్నాఁడు. సః=ఆ వాయువు, పురస్తాత్=తూర్పు దిక్కునందు, వాతి=వీచుచున్నాఁడు. ప్రాణః ఏవ భూత్వా=ప్రాణరూపుఁడే అయి, పురస్తాత్ వాతి=తూర్పు దిక్కునందు వీచుచున్నాఁడు. తస్మాత్=ఆ కారణమువలన, పురస్తాత్=తూర్పు దిక్కునందు, వాన్తం ప్రతి=సంచరించుచున్న వాయువును గూర్చి, సర్వాః ప్రజాః=ప్రజ లందఱు, నన్దన్తి=హర్షించుచున్నారు. ప్రజానామ్=ప్రజలకు, ప్రాణః=ప్రాణరూప వాయువు, ప్రియః హి=ఇష్టుఁడు కదా! యః=ఏ పురుషుఁడు, ఏవం వేద=ఈ విధముగ వాయువు యొక్క ప్రాణ రూపత్వమును తెలిసికొనుచున్నాఁడో, సః=అతఁడు, ప్రజానామ్=ప్రజలకు, ప్రాణః ఇవ=ప్రాణమువలె, ప్రియః=ఇష్టుఁడు, భవతి=అగుచున్నాఁడు. (జన్మాన్తరే=జన్మాంతరమందు,) సః వై=ఆ పేత్తయైన పురుషుఁడే, ఏషః ప్రాణః ఏవ=ఈ ప్రాణదేవతా రూపుఁడే, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇఁక ప్రాచ్యాది దిగ్భేదముచే ప్రాణాది నామములు వాయువునందు ధ్యానించఁదగినవి. అందు ప్రాణనామ ధ్యానము నీ శ్రుతి విధించుచున్నది. వాయువు సర్వదిక్కుల నభిముఖముగ పొంది సంచరించుచున్నాడు. ఆ వాయువు తూర్పు దిక్కునందు ప్రాణరూపుఁడే అయి సంచరించుచున్నాఁడు. వాయువు వచ్చుచుండఁగా (సంచరించుచుండఁగా) 'శరీరస్వేద మాఱును (తడితీయును), వర్షము కుఱియును' అని యీ విధముగ ప్రజలు సంతోషించుచున్నారు కనుక, తూర్పుదిక్కున సంచరించుచున్న వాయువును గూర్చి ప్రజలు సంతోషించుచున్నారు. ఈ విధముగ వాయువుయొక్క ప్రాణ రూపత్వమును తెలిసికొనిన పురుషుఁడు ప్రజలకు ప్రాణమువలె నిష్టుఁ డగును. ఆ ప్రాణరూప వాయువును తెలిసికొనినపురుషుఁడే జన్మాంతరమున ఈ ప్రాణదేవతా రూపుఁడే యగును.

6. మంత్రము : **అథ యద్దక్షిణతో వాతి । మాతరిశ్వైవ భూత్వా దక్షిణతో వాతి । తస్మాద్దక్షిణతో వాన్తం విద్యాత్ । సర్వా దిశ ఆవాతి (౫) । సర్వా దిశో ऽనువివాతి । సర్వా దిశో ऽను సంవాతీతి । స వా ఏష మాతరిశ్వైవ, ఇతి।**

అర్థము : అథ=ఇఁక, దక్షిణతః వాతి యత్=వాయువు దక్షిణ దిక్కునందు వీచునప్పుడు, మాతరిశ్వైవ=మాతరిశ్వుఁడే, భూత్వా=అయి, దక్షిణతః=దక్షిణమున, వాతి=సంచరించుచున్నాఁడు. తస్మాత్=మాతరిశ్వుఁడై సంచరించుచుండుటవలన, దక్షిణతః=దక్షిణదిక్కునందు వాన్తమ్=సంచరించుచున్న మాతరిశ్వ వాయువును, విద్యాత్=తెలిసికొనవలెను (ధ్యానించవలెను). సర్వాః దిశః ఆవాతి=సర్వదిక్కుల నభిముఖముగఁ బోవుచున్నాఁడు. సర్వాః దిశః అనువివాతి=సర్వదిక్కులను గూర్చి యనుకూలుఁడై విశేషముగ సంచరించు చున్నాఁడు. సర్వాః దిశః అను సంవాతీతి=సర్వ దిక్కులను పొంది బాగుగ

సంచరించుచున్నాఁడని, విద్యాత్=తెలిసికొనవలెను. సఃవై=ఆ తెలిసికొనిన యతఁడే, ఏషఃమాతరిశ్వైవ=ఈ మాతరిశ్వుఁడే, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి మాతరిశ్వ నామ ధ్యానమును విధించుచున్నది. దక్షిణ దిశయందు వాయువు మాతరిశ్వ నామకుఁడు. మాతరి=అన్తరిక్షే, శ్వయతి=వర్ధతే ఇతి మాతరిశ్వాః. అంతరిక్షమునందు వృద్ధినొందు చున్నాఁడని మాతరిశ్వ శబ్దమునకు వ్యుత్పత్త్యర్థము. మాత్యవత్ భవతీతి వా మాతరిశ్వాః. అందఱకు ఆప్యాయనకారి యని ద్వితీయ వ్యుత్పత్త్యర్థము. వాయువిటువంటి మాతరిశ్వ నామకుఁడు కనుక, దక్షిణదిక్కునందు సంచరించుచున్న యీ మాతరిశ్వ వాయువును ధ్యానించవలెను. ఈ మాతరిశ్వ నామక వాయువు సర్వదిక్కుల కభిముఖముగ సంచరించుచున్నాఁడు. సర్వ దిక్కుల కనుకూలుఁడగుచు విశేషముగ సంచరించుచున్నాఁడు. సర్వదిక్కులను పొందిబాగుగ సంచరించుచున్నాఁడని తెలిసికొనవలెను. ఎచట ఎటువంటి వాయువపేక్షితుఁడో, అచట అటువంటి వాయువే సంచరించుచున్నాఁడని యర్థము. ఈ విధముగ తెలిసికొనిన యతఁడు మాతరిశ్వుఁడే యగును.

7. మంత్రము : **అథ యత్పశ్చాద్వాతి। పవమాన ఏవ భూత్వా పశ్చాద్వాతి। పూతమస్మా ఆహరన్తి। పూతముపహరన్తి। పూతమశ్నాతి। య ఏవం వేద। స వా ఏష పవమాన ఏవ (౬), ఇతి।**

అర్థము : అథ=ఇఁక, పశ్చాత్ వాతి యత్=పశ్చిమ దిక్కునందు సంచరించుచున్నప్పుడు, పవమానఃఏవ=పవమాన నామకుఁడే (శోధకుఁడే), భూత్వా=అయి, పశ్చాత్=పశ్చిమ దిక్కునందు, వాతి=సంచరించుచున్నాఁడు. యఃఏ పురుషుఁడు. ఏవం వేద=ఇటువంటి వాయువు నీ విధముగ తెలిసికొనుచున్నాఁడో (ధ్యానించు చున్నాఁడో), అస్మై=ఈ విద్వాంసునికొఱకు, పూతమ్=దోష రహిత ధనాదికమును, ఆహరన్తి= తెచ్చుచున్నారు. పూతమ్=శుద్ధమైన యన్నమును, ఉపహరన్తి=సమీపమున సమర్పించుచున్నారు. పూతమ్ అశ్నాతి= తాను స్వయముగ నా శుద్ధమైన యన్నమునే తినుచున్నాఁడు. సఃవై=అతఁడే, ఏషఃపవమానఃఏవ=ఈ పవమాన రూపుఁడే, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి పవమాన ధ్యానమును విధించుచున్నది. పశ్చిమ దిక్కునందు వాయువు పవమాన నామకుఁడై సంచరించుచున్నాఁడు. పవమానుఁడనఁగా శోధకుఁడని యర్థము. ఇటువంటి పవమాన నామక వాయువును ధ్యానించుచున్న పురుషునికై ప్రజలు దోష రహితమైన ధనాదికమును తెచ్చియిచ్చుచున్నారు. శుద్ధమైన యన్నము నితని సమీపమున సమర్పించుచున్నారు. తాను స్వయముగఁ గూడ ఆ పూతాన్నమును తినుచున్నాఁడు. ఇది యైహిక ఫలము. ఈ విద్వాంసునకు పవమాన ప్రాప్తి కలుగును. ఇది యాముష్మిక ఫలము.

8. మంత్రము : **అథ యదుత్తరతో వాతి। సవితైవ భూత్వోత్తరతో వాతి। సవితేవ స్వానాం భవతి। య ఏవం వేద। స వా ఏష సవితైవ, ఇతి।**

అర్థము : అథ=ఇcక, ఉత్తరతః=ఉత్తర దిక్కునందు, వాతి యత్=వీచుచున్నప్పుడు, సవిత్రైవ భూత్వా=సవితయే అయి (ప్రేరకుcడే అయి), ఉత్తరతః=ఉత్తర దిక్కునందు, వాతి=సంచరించుచున్నాcడు. యః=ఏ పురుషుcడు, ఏవంవేద=ఈ విధముగ వాయువుయొక్క ప్రేరకత్వమును తెలిసికొనుచున్నాcడో (ధ్యానించుచున్నాcడో), సః=అతcడు, స్వానామ్=స్వకీయులకు, సవితేవ=సవితవలె (సూర్యునివలె), భవతి=అగుచున్నాcడు. సః వై=ఆ ధ్యానించునతcడే, ఏషః సవిత్రైవ=ఈ సవితయే, భవతి=అగుచున్నాcడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి వాయుగత సవిత్రనామ ధ్యానమును విధించుచున్నది. ఉత్తర దిశయందు వాయువు సవిత్రనామకుcడై సంచరించుచున్నాcడు. సవిత యనcగా ప్రేరకుcడని యర్థము. ఈ విధముగ వాయువుయొక్క యీ సవిత్రత్వమును ధ్యానించు నతcడు స్వకీయులకు సవితవలె ప్రేరకుc డగుచున్నాcడు. ఉత్తర లోకమునందు సవితయే యగును.

9. మంత్రము : **తే య ఏనం పురస్తాదాయన్త ముపవదన్తి । య ఏవాస్య పురస్తాత్పాప్మానః । తాగ్ంస్తే కపఘ్నన్తి । పురస్తా దితరాన్పాప్మనః సచన్తే, ఇతి ।**

అర్థము : పురస్తాత్=తూర్పు దిక్కునందు, ఆయన్తమ్=వచ్చుచున్న, ఏనమ్=వాయువును ధ్యానించునట్టి యితనిని, తే=ఆ లోకప్రసిద్ధులైన, యే=ఎవరు, ఉపవదన్తి='ఇతcడు దాంభికుcడు' - ఇత్యాది దుర్వాక్యములచే నిందించుచున్నారో, (తదానీమ్=అప్పుడు,) అస్య=ఈ వాయు ధ్యానము చేయునతనికి, పురస్తాత్=తూర్పు దిక్కునందు, యే ఏవ పాప్మానః=ఏవియో కొన్ని సంభావితములు పాపములు కలవో, తాన్=ఆ పాపముల నన్నింటిని, తే=ఆ నిందకులు, అపఘ్నన్తి=నశింపcజేయుచున్నారు. (నిన్దకాస్తు=నిందకులైనచో,) పురస్తాత్= తూర్పు దిక్కునందు, ఇతరాన్ పాప్మనః=నిందాజన్యములైన యితర పాపములను, సచన్తే=పొందుచున్నారు.

తాత్పర్యము : ఈ విధముగ వాయుధ్యానము చేయువారియొక్క ధ్యాన ప్రసంగ వశమున నిందానుగ్రహమును విధింపcదలcచి ప్రథమమున శ్రుతి తత్ఫలనమునం దొకానొక యుపపత్తిని చూపించుచున్నది. తూర్పుదిక్కునందు సంభావితములైన యీ ధ్యాతయొక్క పాపములను తొలcగించినవా రగుదురు. ఆ నిందచే నీ ధ్యాతకు పాపజయ మగును. ఆ నిందకులు మాత్రము ఈ ధ్యాతను నిందించుటచేc గలిగిన యితర పాపములను పొందుదురు.

10. మంత్రము : **అథ య ఏనం దక్షిణత ఆయన్తం ముపవదన్తి (ఽ) । య ఏవాస్య దక్షిణతః పాప్మానః । తాగ్ంస్తే కపఘ్నన్తి । దక్షిణత ఇతరాన్పాప్మనః సచన్తే । అథ య ఏనం పశ్చాదాయన్తం ముపవదన్తి । య ఏవాస్య పశ్చాత్పాప్మానః ।**

తాగ్ంస్తే కపఘ్నన్తి । పశ్చాదితరాన్పాప్మనః సచన్తే । అథ య ఏనముత్తరత ఆయన్త ముపవదన్తి । య ఏవాస్యోత్తరతః పాప్మనః తాగ్ంస్తే కపఘ్నన్తి (౮) । ఉత్తరత ఇతరాన్పాప్మనః సచన్తే, ఇతి ।

అర్థము : దక్షిణతః=దక్షిణ దిక్కునందు. తాన్+తే, తాగ్ంస్తే. పశ్చాత్=పశ్చిమ దిక్కునందు. ఉత్తరతః=ఉత్తర దిక్కునందు. ఈ మంత్రమున కర్థ తాత్పర్యములను నవమ మంత్రముయొక్క యర్థ తాత్పర్యములవలెనే గ్రహించవలెను. పూర్వదిక్కునందు చెప్పబడిన ధ్యాతయొక్క పాపక్షయమును, నిందకునకు పాపసంబంధమును దక్షిణ పశ్చిమోత్తర దిక్కులందుc గూడ క్రమముగ నీ శ్రుతి చూపించినది. ఇందుc గల పదము లన్నియు నవమ మంత్ర వ్యాఖ్యానమున వ్యాఖ్యాతములే.

11. మంత్రము : తస్మాదేవం విద్వాన్। వీవ నృత్యేత్। ప్రేవ చలేత్ । వ్యస్యేవాక్ష్యౌ భాషేత । మణ్ణయేదివ । క్రాథయేదివ । శృఙ్గాయేతేవ, ఇతి ।

అర్థము : తస్మాత్=ధ్యాతను నిందించిన నిందకుల నిందలు నిందకులకే ప్రత్యవాయమును కలిగించుటయందు హేతువు లగుటవలన, ఏవం విద్వాన్=ఈ విధముగc దెలిసికొనినవాcడై,(ఉపాసకః=ఉపాసకుcడు,) వినృత్యేదివ=విశేషముగ నృత్యము చేయుచున్నవానివలె నుండవలెను. ప్రేవ=ప్రకర్షముగహర్షించిన విధముగ, చరేత్=సంచరించవలెను. అక్ష్యౌ=చక్షువులను, వ్యస్యేవ=హర్షవికాసితములవలెc జేసి, భాషేత=సమీచీనములైన ప్రియవచనములను నిందకునితోc గూడ మాటలాడవలెను. మణ్ణయేదివ=ఉన్మత్తునివలె నుండవలెను. క్రాథయేదివ = ఒకానొకప్పుడు భార్యను కొట్టుటకై ఉద్యుక్తునివలె నుండవలెను. శృఙ్గాయేతేవ = శృంగాయితమువలె క్రీడించవలెను.

తాత్పర్యము : ఈ విధముగ నింద ననుగ్రహించుటచే సహన యోగ్యత్వమును ప్రతిపాదించి నిందితునితోc గూడ ననుష్ఠేయమును శ్రుతి విధించుచున్నది. ఇతరులు తనయందు ప్రయోగించిన నింద నిందకులకే ప్రత్యవాయోత్పత్తి హేతు వగుటవలన, ఉపాసకుc డీ విధముగ నిందను విని విశేషముగ నృత్యము చేయువానివలె నుండవలెను. లోకమునందు ప్రియకరియైన పుత్రజన్మాదివార్తను విని సంతోషించినవారై తన మనస్సునందలి హర్షమును తెలియcజేయుటకై బాహ్యములైన ముఖవికాసాదులచే నృత్యము చేయుచున్న వారివలెc గనcబడుచున్నవిధముగ నీ యుపాసకుcడు కూడ తన ముఖమును వికసింపcజేయవలెనని యర్థము.

ఆ విధముగ చక్షువులను హర్షవికాసితములుగc జేసి సమీచీనములైన ప్రియవచనములను నిందకునితోc గూడ మాటలాడవలెను. ''తుల్యనిన్దాస్తుతిర్మౌనీ సంతుష్టో యేన కేనచిత్'' ఇత్యాది మోక్షశాస్త్రముల యందుc గూడ నీ విధముగనే చెప్పబడినది. మఱియు నున్మత్తునివలె సంచరించుచు నొకానొకప్పుడు భార్యను కొట్టుటకై ప్రవర్తించినవానివలె నుండవలెను. ఇది యున్మాద నటనము. ''అవ్యక్తలిఙ్గా అవ్యక్తా. అనున్మత్తా ఉన్మత్తవదాచరన్తి'' అని జాబాలోపనిషత్తునందుc గూడ నీ విధముగc జెప్పcడినది. ఒక మహా వృషభము తన కొమ్ములచే మట్టిని పైకెత్తి తన పృష్ఠమందుంచుకొని క్రీడించును. ఆ క్రీడనము శృంగాయిత

మనcబడును. ఇతc డా శ్చంగాయితము నాడవలెను. (క్రీడించవలెను). ఆ యున్మాద నటనమునకు జనులతో సంబంధము లేకుండుట ప్రయోజనము. 'మటి- ఉన్మాదే-' అను ధాతువునుండి 'మణ్టయేత్-' అను క్రియాపదమేర్పడినది. 'క్రథ-హింసాయామ్-' అను ధాతువునుండి 'క్రాథయేత్-' అను క్రియాపద మేర్పడినది.

''తథా చరతి వై యోగీ సతాం ధర్మమదూషయన్।
జనా యథా న మన్యేరన్నచ్ఛేయుర్వైవ సంగతిమ్।।''

అను స్మృతివాక్యము పైని చెప్పిన విషయమునే స్పష్టపఱచుచున్నది.

12. మంత్రము :ఉత మోపవదేయుః। ఉత మే పాప్మాన మపహన్యురితి, ఇతి।

అర్థము : ఉత మా ఉపవదేయుః=వీరు నన్ను నిందింతురేమి? ఉత=లేదా, మే=నాయొక్క, పాప్మానమ్=పాపమును, అపహన్యుః=విశేషముగ నశింపcజేయుదురా? అనcగా - వీరు నన్ను నిందించుట లేదు. ఇcక నా పాపమునే విశేషముగ నశింపcజేయుచున్నారని యర్థము.

తాత్పర్యము : నిందను సహించుచున్నవాని యభిప్రాయము నీ శ్రుతి స్పష్టీకరించినది. తాత్పర్య మర్థమందే వివరించcబడినది.

13. మంత్రము :స యాం దిశగ్ం సనిమేష్యన్త్స్యాత్। యదా తాం దిశం వాతో వాయాత్। అథ ప్రవేయాత్। ప్ర వా ధావయేత్। సాతమేవ రదితం వ్యూఢం గన్ధ మభిప్రచ్యవతే। ఆ కస్య తం జనపదం పూర్వా కీర్తిర్గచ్ఛతి, ఇతి।

అర్థము : సః=ఆ వాయూపాసకుcడు, యాం దిశమ్=ఏ దిక్కు నుద్దేశించి, సనిమేష్యన్=భైక్ష్యమును భుజింతు ననెడు బుద్ధికలవాcడు, స్యాత్=అగునో, యదా=ఎప్పుడు, తాందిశమ్=ఆ దిక్కునుc గూర్చి, (అనుకూలః=అనుకూలుcడైన,) వాతః=వాయువు, వాయాత్=వీచునో, అథ=అప్పుడు, ప్రవేయాత్=ఆ దిక్కునందు వెళ్లుటకై బాగుగ కదలవలెను. వా=లేదా, ప్రధావయేత్=శిష్యుని ప్రకర్షముగc బంపవలెను. (తదా=అప్పుడు, సః=ఆ శిష్యుcడు,) సాతమ్=స్వయంలబ్ధమును, రదితమ్=విలేఖితమును (మర్యాదా సహితమును), వ్యూఢమ్=పాత్రమునందు వేఱు వేఱుగా నున్నదియును, గన్ధమ్=గంధోపేతమునగు భైక్ష్యము నభిలక్షించి, ప్రచ్యవతే=ప్రకర్షముగ పోవుచున్నాcడు. అస్య=ఈ యుపాసకునియొక్క (యోగియొక్క), కీర్తిః=కీర్తి, పూర్వైవ=ఇతనికంటె పూర్వమే అయి, తం జనపదమ్=ఆ గ్రామమును (లేదా-దేశమును) గూర్చి, ఆగచ్ఛతి=వచ్చుచున్నది. భైక్ష్యము=భిక్షవలన లబ్ధ మైనది.

తాత్పర్యము : ఇచట శ్రుతి వాయూపాసకునియొక్క భిక్షాటన ప్రకారమును చూపించుచున్నది. వాయూపాసకుc డే దిక్కునందు తాను భైక్ష్యమును భుజింతునని యనుకొనునో, అనcగా - ఏ దిక్కునందు తనకు భైక్ష్యము

లభించఁగలదని తలఁచునో, ఎప్పుడు ఆ దిక్కునందనుకూల వాయువు వీచునో ఆ దిక్కునందు పోవుటకై యుద్యుక్తుఁడు కావలెను. తాను స్వయముగఁ బోవుట కశక్తుఁ డగుచో, తన శిష్యునైనను శీఘ్రముగఁ బంపవలెను. అప్పు డా శిష్యుఁడు సాతాది విశేషణ విశిష్టమైన భైక్ష్యము నభిలషించి ప్రకర్షముగఁ బోవును. ఈ యోగియొక్క కీర్తి యితనికంటెఁ పూర్వమే యా గ్రామమునకు, లేదా - ఆ దేశమునకు వచ్చును. అనఁగా - ఇటువంటి మహాత్ముఁడైన యభిజ్ఞుఁడు వచ్చుచున్నాఁడని జనపద వాసులు భక్తి కలిగియుందురని యర్థము.

14. మంత్రము :**దానకామా అస్మై ప్రజా భవన్తి । య ఏవం వేద (౯), ఇతి ।**

వేద సంపవత ఆదిత్యాత్పవతే వాత్యా వాత్యేష పవమాన ఏవ దక్షిణత ఆయన్త ముపవదన్తి య

ఏవాస్యోత్తరతః పాప్మాన స్తాగ్ంస్తే కపఘ్నన్తీత్యష్టౌ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే తృతీయ ప్రపాఠకే నవమోఽనువాకః ॥౯॥

అర్థము : యఃఏపురుషుఁడు, ఏవంవేద=ఈ విధముగ భిక్షాటన వృత్తాంతమును తెలిసికొనుచున్నాఁడో, అస్మై=ఈ భిక్షాటన వృత్తాంతము నెఱిఁగినవానికై, ప్రజాఃప్రజలు, దానకామాఃదానము చేయవలెననెడి కోరిక కలవారు, భవన్తి=అగుచున్నారు.

తాత్పర్యము : ఇచట శ్రుతి భిక్షాటన వృత్తాంత జ్ఞానమును ప్రశంసించుచున్నది. ఈ విధముగ భిక్షాటన వృత్తాంతమును తెలిసికొనినవానికై ప్రజలు దానకాములగుదురు.

నవమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే
దశమోఽనువాకః

1. మంత్రము : **ప్రజాపతిః సోమగ్ం రాజాన మసృజత । తం త్రయో వేదా అన్వసృజ్యన్త । తాన్హస్తే కకురుత । అథ హ సీతా సావిత్రీ । సోమగ్ం రాజానం చకమే । శ్రద్ధాము స చకమే । సా హ పితరం ప్రజాపతి ముపససార। తగ్ంహోవాచ । నమస్తే అస్తు భగవః । ఉప త్వా కయాని (౧) । ప్ర త్వా పద్యే । సోమం వై రాజానం కామయే । శ్రద్ధాము స కామయత ఇతి । తస్యా ఉ హ స్థగరమలంకారం కల్పయిత్వా । దశహోతారం పురస్తా ద్వ్యాఖ్యాయ । చతుర్హోతారం దక్షిణతః । పఞ్చహోతారం పశ్చాత్ । షడ్హోతార ముత్తరతః సప్తహోతార ముపరిష్టాత్ । సంభారైశ్చ పత్నీభిశ్చ ముఖే కలంకృత్య (౨) । ఆ కస్యార్ధం వవ్రాజ । తాగ్ం హోదీక్ష్యోవాచ। ఉప మా వర్తస్వేతి । తగ్ం హోవాచ । భోగం తు మ ఆచక్ష్వ । ఏతన్మ ఆచక్ష్వ । యత్తే పాణావితి । తస్యా ఉ హ త్రీన్వేదాన్ప్రదదౌ । తస్మాదు హ స్త్రియో భోగమైవ హరయన్తే, ఇతి ।**

అవతారిక: నవమానువాకమునందు సర్వహోత్రమంత్ర సమష్టి దేవుడైన వాయువుయొక్క ఉపాసనము చెప్పబడినది. ఇక దశమానువాకమునందు హోత్రమంత్రములకు ఒకానొక కామ్యప్రయోగము చెప్పబడుచున్నది. ఆ కామ్య ప్రయోగమును విధించుటకై ప్రథమమున ఆఖ్యానము చెప్పబడుచున్నది.

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, రాజానం సోమమ్=రాజైన సోముని, అసృజత=సృజించెను. తమ్ అను=ఆ సోమునుసరించి, త్రయః వేదాః=మూడు వేదములు, అసృజ్యన్త=సృజింపబడినవి. (సః=ఆ సోముడు,) తాన్=ఆ వేదములను, హస్తే=హస్తమునందు, అకురుత=చేసెను (దాచెను.) అథ=అనంతరము, సీతా సావిత్రీ=సీత, సావిత్రియను పేరు గల ప్రజాపతి కుమార్తె, సోమం రాజానమ్=సోమ రాజును, చకమే హ=కోరెను (వరించెనట!) సః ఉ=ఆ సోముడైతే, శ్రద్ధామ్=శ్రద్ధ యను కన్యను, చకమే=వరించెను. సా ఉ=ఆ సీత యైతే, పితరం ప్రజాపతిమ్=తండ్రియైన ప్రజాపతిని, ఉపససార=సమీపించెను. ''తమ్=ఆ ప్రజాపతినిగూర్చి, ఉవాచ హ=పలికెనట! - 'హే భగవః!=ఓ భగవత్స్వరూపుడా!', తే=నీకొఱకు, నమః అస్తు=నమస్కార మగుగాక. త్వా ఉప=నీ సమీపమునకు, అయాని=కార్యార్థము వచ్చితిని. త్వాం ప్రపద్యే=నిన్ను సేవించుచున్నాను. సోమం రాజానం వై=రాజైన సోమునే, కామయే=వరించుచున్నాను. సః ఉ=ఆ సోముడైతే, శ్రద్ధామ్=శ్రద్ధయను కన్యను, కామయతే=వరించుచున్నాడు'' ఇతి=అని, ఉవాచ.

సః=ఆ ప్రజాపతి, తస్యాఃఉ=ఆ సీత యను కుమార్తెకే, (సోమవశీకరణార్థమ్=సోమ వశీకరణమునకై,) స్థాగరమ్ అలంకారమ్=స్థాగర మనెడి సుగంధ ద్రవ్యవిశేషసంబంధమైన యలంకారమును, కల్పయిత్వా= కల్పించి, పురస్తాత్=తూర్పు దిక్కునందు, దశహోతారమ్=దశహోత్ర మంత్రమును, వ్యాఖ్యాయ=పఠించి, దక్షిణతఃదక్షిణ దిక్కునందు, చతుర్హోతారమ్=చతుర్హోత్ర మంత్రమును, పశ్చాత్=పశ్చిమ దిక్కునందు, పఞ్చహోతారమ్=పంచహోత్ర మంత్రమును, ఉత్తరతఃఉత్తర దిక్కునందు, షడ్ధోతారమ్=షడ్ధోత్ర మంత్రమును, ఉపరిష్టాత్=ఊర్ధ్వ దిక్కునందు, సప్తహోతారమ్=సప్తహోత్ర మంత్రమును, వ్యాఖ్యాయ= పఠించి, సంభారైఃచ=''అగ్నిర్యజుర్భిః''-ఇత్యాది సంభార మంత్రములచేతను, పత్నిభిఃచ=''సేనేన్ద్రస్య'' ఇత్యాది దేవపత్నీ మంత్రములచేతను, (అభిమంత్రితేన స్థాగరపిష్టేన=అభిమంత్రించబడిన స్థాగర ద్రవ్యసంబంధియైన పిండిచే, తస్యాఃఆ కుమార్తె యొక్క,) ముఖే=ముఖమునందు, అలంకృత్య= తిలకాద్యలంకారమును చేసి, (కంచన ప్రయోగం చకార=ఒకానొక ప్రయోగమును చేసెను.)

సా= ఆ సీత, సోమస్య అర్థమ్=సోముని సమీపమును గూర్చి, ఆవ్రాజ=వచ్చెను. 'మా ఉప=నన్నుగూర్చి సమీపమున, వర్తస్వ ఇతి=ఉండుమని', సఃఆ సోముడు, తామ్=ఆ సీతను, ఉదీక్ష్య=పరవశుడై చూచి, ఉవాచ హ=పలికెనట! 'తు=కాని, త్వమ్=నీవు, మే=నాకొఱకు, భోగమ్ ఆచక్ష్వ=భోగమును గూర్చి చెప్పుము. తే పాణౌ=నీ హస్తమునందు, యత్=ఏ గోప్యమైన వస్తువు, వర్తతే=ఉంటున్నదో, ఏతత్=దీనినిగూర్చి, మే=నాకొఱకు, ఆచక్ష్వ=చెప్పుము, ఇతి=అని, సా=ఆమె, తమ్=ఆ సోమునిగూర్చి, ఉవాచ హ=చెప్పెనట! సోమఃఉ=సోముడు కూడ, తస్యై=ఆ సీతకొఱకు, త్రీన్ వేదాన్=మూడు వేదములను, ప్రదదౌ=ప్రకర్షముగ నొసగెను. తస్మాత్ ఉ=ఆ కారణమువలననే, (లోకే=లోకమునందు,) స్త్రియఃస్త్రీలు, భోగమేవ=భోగము నుద్దేశించియే, (పురుషమ్=పురుషుని,) ఆహరయన్తే హ=ఆకర్షించుచున్నారు కదా!'

తాత్పర్యము : ప్రజాపతి సోముని సృష్టించి వెంటనే మూడు వేదములను సృజించెను. ఆ సోము డా వేదములను తన హస్త ముష్టి (చేతి పిడికిలి) యందు దాచెను. అప్పుడు సృష్టయైన ప్రజాపతియొక్క సీత, సావిత్రి యను పేరు కల కుమార్తె యొకతె సోముడు తనకు భర్త కావలెనని కోరెను. ఆ సోముడు మాత్రము శ్రద్ధ యను పేరు కల ప్రజాపతియొక్క మఱియొక దుహితను కోరియుండెను. ఆ సీత ప్రజాపతి సమీపమునకు వచ్చి నమస్కరించి, 'ఓ భగవత్స్వరూపుడా! కార్యార్థమై నీదగ్గఱకు వచ్చితిని. నిన్ను సదా సేవింతునని' చెప్పెను. ఏమి కార్యము? అని ప్రజాపతి యడుగగా, నామె సోమవిషయమైన కామనను (కోరికను) చెప్పెను. అనంతరము ప్రజాపతి సీతకు సోముడు వశ్యుడగుటకై యీ ప్రయోగము నొకదానిని చేసెను.-

ప్రజాపతి స్థాగర నామకమైన యొక సుగంధ ద్రవ్య విశేషమును పిండిగా జేసి, దశహోత్రాది నైదు మంత్రములను ప్రాచ్యాదులు ఊర్ధ్వాంతములునైన యైదు దిక్కులందు వరుసగా పఠించి, ''అగ్నిర్యజుర్భిః-'' ఇత్యాది సంభార మంత్రములచేతను, ''సేనేన్ద్రస్య-'' ఇత్యాది దేవపత్నీ మంత్రములచేతను ఆ స్థాగర పిష్టము నభిమంత్రించి దానిచే స్వ దుహితయైన సీతయొక్క ముఖమునందు తిలకాద్యలంకారమును చేసెను. ఆ యలంకారముతో కూడినదై సీత సోముని సమీపమునకు మరలి వచ్చెను. ఆ సోముడు

నామెనుఁ జూచి పరవశుఁడై తన సమీపమునకు రమ్మని యామె నడిగెను. ఆ మె యతని ప్రీతిని పరీక్షించుట కై 'నేను రాఁగలను. కాని నీవు నాకు సర్వదా భోగమును చేయఁగలనని ప్రతిజ్ఞ చేయుము. నీ చేతి పిడికిలి యందు గోప్యముగానున్న వస్తువును గూర్చి వంచనము చేయక నాకు చెప్పుము' అని సోమునితో పలికె ను. అనంతర మతఁడు కూడ ప్రీత్యతిశయముచే సీతకొఱ కా మూఁడు వేదముల నొసఁగెను. (ప్రేమలాంఛితమైన యొకానొక గుటికా ద్రవ్యము నిచ్చెనని యర్థము.) కనుకనే లోకమునందు స్త్రీలు భోగము నుద్దేశించి పురుషు నాకర్షించుచుందురు కదా!

2. మంత్రము : **స యః కామయేత ప్రియః స్యామితి (౩) । యం వా కామయేత ప్రియః స్యాదితి । తస్మా ఏతగ్ం స్థాగర మలంకారం కల్పయిత్వా । దశహోతారం పురస్తా ద్వ్యాఖ్యాయ । చతుర్హోతారం దక్షిణతః । పఞ్చహోతారః పశ్చాత్ । షడ్హోతార ముత్తరతః । సప్తహోతార ముపరిష్టాత్ । సంభారైశ్చ పత్నీభిశ్చ ముఖే కలంకృత్య । ఆ కస్యార్ధం వ్రజేత్ । ప్రియో హైవ భవతి (౮), ఇతి ।**

అయాన్యలంకృత్య స్యామితి భవతి ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే తృతీయ ప్రపాఠకే దశమో కనువాకః ॥౧౦ ॥

అర్థము : యః=ఏ పురుషుఁడు, ప్రియః=ఇష్టుఁడను, స్యామితి=అగుదునని, కామయేత=కోరుకొనునో, వా=లేదా, సః=అతఁడు, ప్రియః=ఇష్టుఁడు, స్యాత్ ఇతి=అగుఁగాక యని, యః=ఏ పురుషుఁడు, కామయేత=కోరుకొనునో, తస్మై=అతనికొఱకు, ఏతం స్థాగరమ్ అలంకారమ్=ఈ పూర్వోక్త స్థాగర సంబంధియైన యలంకారమును, కల్పయిత్వా=కల్పించి, దశహోతారమ్, పురస్తాత్, వ్యాఖ్యాయ, చతుర్హోతారమ్, దక్షిణతః, పఞ్చహోతారమ్, పశ్చాత్, షడ్హోతారమ్, ఉత్తరతః, సప్తహోతారమ్, ఉపరిష్టాత్, వ్యాఖ్యాయ, సంభారైః చ, పత్నీభిః చ, ముఖే, అలంకృత్య, అస్యాకర్థమ్, ఆవ్రజేత్. సః=అతఁడు, ప్రియః ఏవ, భవతి హ. ఈ పదములన్నియు ప్రథమ మంత్ర వ్యాఖ్యానమున వ్యాఖ్యానించఁబడినవి.

తాత్పర్యము : ఈ పూర్వోక్త విధముగ ఉపాఖ్యానముచే ప్రయోగమును ప్రశంసించి ఆ ప్రయోగమును శ్రుతి యిచట విధించుచున్నది. నేనే ఆ రాజున కిష్టుఁడను కాఁగలనని కాని, యీ పురుషుఁడు రాజున కిష్టుఁ డగుఁగాక యని కాని కామన యేర్పడినపుడు తనకు, లేదా - పరునకు ముఖమునందు పూర్వోక్త ప్రకారమున స్థాగర పిష్ట తిలకాదికము నలంకరించుకొని, యా రాజుయొక్క సమీపమునకుఁ బోవు నీ తిలకధారి యా రాజున కిష్టుఁ డగును.

దశమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే
ఏకాదశోఽనువాకః

1. మంత్రము : బ్రహ్మాఽఽత్మన్వదసృజత । తదకామయత । సమాత్మనా పద్యేయేతి । ఆత్మన్నాత్మన్నిత్యామన్త్రయత ।

తస్మై దశమగ్ం హూతః ప్రత్యశృణోత్ । స దశహూతోఽభవత్ । దశహూతో హ వై నామైషః । తం వా ఏతం దశహూతగ్ం సన్తమ్ । దశహోతేత్యాచక్షతే పరోక్షేణ పరోక్షప్రియా ఇవ హి దేవాః (౧), ఇతి ।

అవతారిక: దశమానువాకమునందు హోత్రమంత్రములకు కామ్యప్రయోగము చెప్పఁబడినది. ఇఁక నీ యేకాదశానువాకమునందు దశహోత్రాది మంత్ర నామములకు ప్రవృత్తి నిమిత్తము చెప్పఁబడుచున్నది. అందు ప్రథమమున నీ శ్రుతి దశహోతృ శబ్దమునకు ప్రవృత్తి నిమిత్తమును చూపించుచున్నది.

అర్థము : బ్రహ్మ=పరబ్రహ్మము, ఆత్మన్వత్=జీవాత్మోపేతమైన దశహోతృ మంత్రాభిమాని దేవతల శరీరమును, అసృజత=ఆదిసృష్టియందు సృజించెను. ఆత్మనా=జీవాత్మతో, సంపద్యేయ ఇతి=కలసికొందునని, తత్=అప్పుడు, అకామయత=తలఁచెను (కోరుకొనెను). ఆత్మన్! ఆత్మన్! ఇతి=ఓ జీవాత్మా!, ఓ జీవాత్మా! అని, ఆమన్త్రయత=పిలిచెను. దశమమ్=పదవ పర్యాయము, హూతః=ఆహ్వానించఁబడిన జీవాత్మ, తస్మై=ఆ పరబ్రహ్మముకొఱకు, ప్రత్యశృణోత్=‘భో’అని ప్రత్యుత్తర మొసఁగెను. సః=ఆ జీవాత్మ, దశహూతః= దశహూత నామకుఁడు, అభవత్=ఆయెను. ఏషః=ఈ యాహూతుఁడైన జీవాత్మ, దశహూతః నామ వై హ=వస్తుతః దశహూతుఁడే కదా! దశహూతం సన్తం తమ్ ఏతం వై=పది మారు లాహూతుఁడైయున్న యా యీ జీవాత్మనే, పరోక్షేణ=పరోక్షమున, (వాస్తవమైన నామవిశేషము నాచ్ఛాదనము చేసి) దశహోతా ఇతి= వర్ణాంతర వ్యవహృతమైన ‘దశహోత’ అను నామముతో, ఆచక్షతే=వ్యవహరించుచున్నారు. దేవాః=పూజ్యులైన పిత్రాచార్యాదులు, పరోక్షప్రియాః ఇవ హి=పరోక్షము ప్రియమువలెఁ గలవారు కదా!

తాత్పర్యము : జగత్కారణమైన పరబ్రహ్మ మాది సృష్టియందు జీవాత్మోపేతమై దశహోతృ మంత్రాభిమాని దేవతల శరీరమును సృజించి, యనంతర మా జీవాత్మతోఁ గలసికొందునని యాలోచించి, జీవాత్మ నుద్దేశించి ఆత్మన్! అని సంబోధించి పలుమారులు పిలిచెను. ఆహుతుఁడైన యా జీవాత్మ పదవ పర్యాయము వినినవాఁడై ‘భో’ అని పరబ్రహ్మమునకు ప్రత్యుత్తర మిచ్చెను. తావన్మాత్రముచే నా జీవాత్మకు దశహోత యను నామము సంపన్నమైనది. వస్తుతః ఇతఁడు దశహూతుఁడే. ఈ వాస్తవమైన నామవిశేషము నాచ్ఛాదించి (కప్పిపుచ్చి) వర్ణాంతర వ్యవహృతమైన ‘దశహోత’ యను నామముచే వ్యవహరించుచున్నారు. పూజ్యులైన పిత్రాచార్యాదులు తమయొక్క స్వకీయ నామమును పరిత్యజించి ఓ తాతా! ఓ యాచార్యా! యని పరోక్షమున ఆహ్వానము చేయుచున్నారు కదా! కనుక దశహూత యను వాస్తవ నామమునకు బదులుగా దశహోత యని పరోక్షనామ వ్యవహారము యుక్తమే. ‘ఆత్మన్, ఆత్మన్’ అను ద్విరుక్తి బహ్వర్థ మైనది. పలుమారులు ఆహ్వానించెనని యర్థము.

2. మంత్రము : **ఆత్మన్నాత్మన్నిత్యామంత్రయత । తస్మై సప్తమగ్ం హూతః ప్రత్యశృణోత్ । స సప్తహూతో ఽభవత్ । సప్తహూతో హ వై నామైషః । తం వా ఏతగ్ం సప్తహూతగ్ం సన్తమ్ । సప్తహోతేత్యాచక్షతే పరోక్షేణ । పరోక్షప్రియా ఇవ హి దేవాః । ఆత్మన్నాత్మన్నిత్యామంత్రయత । తస్మై షష్ఠగ్ం హూతః ప్రత్యశృణోత్ । స షడ్ఢూతో ఽభవత్ (౨) షడ్ఢోతో హ వై నామైషః తం వా ఏతగ్ం షడ్ఢూతగ్ం సన్తమ్ । షడ్ఢోతేత్యాచక్షతే పరోక్షేణ । పరోక్షప్రియా ఇవ హి దేవాః । ఆత్మన్నాత్మన్నిత్యామంత్రయత । తస్మై పఞ్చమగ్ం హూతః ప్రత్యశృణోత్ । స పఞ్చహూతో ఽభవత్ । పఞ్చహూత్ హ వై నామైషః । తం వా ఏతం పఞ్చహూతగ్ం సన్తమ్ । పఞ్చహోతేత్యాచక్షతే పరోక్షేణ (౩) । పరోక్షప్రియా ఇవ హి దేవాః । ఆత్మన్నాత్మన్నిత్యామంత్రయత । తస్మై చతుర్థగ్ం హూతః ప్రత్యశృణోత్ । స చతుర్హూతోఽ భవత్ చతుర్హూతో హ వై నామైషః । తం వా ఏతం చతుర్హూతగ్ం సన్తమ్ । చతుర్హోతేత్యాచక్షతే పరోక్షేణ । పరోక్షప్రియా ఇవ హి దేవాః, ఇతి ।**

తాత్పర్యము : సప్తహోత్రాది నామ ప్రవృత్తి నిచట శ్రుతి చూపించినది. పూర్వమంత్రమున దశహోత్ర నామ ప్రవృత్తి నిమిత్తము చూపఁబడినది. సప్తహోత్ర షడ్ఢోత్ర పంచహోత్ర చతుర్హోత్ర పదము లనేక పర్యాయము లావృత్తము లైనవే. ఈ మంత్రము లన్నియు పూర్వమంత్ర వ్యాఖ్యానమున గతార్థములు. అర్థ తాత్పర్యముల సమన్వయము కూడ పూర్వమువలెనే గ్రాహ్యము.

3. మంత్రము : **తమబ్రవీత్ । త్వం వై మే నేదిష్ఠగ్ం హూతః ప్రత్యశ్రౌషీః । త్వయైనానాఖ్యాతార ఇతి । తస్మాన్న హైనాగ్ం శ్చతుర్హోతార ఇత్యాచక్షతే । తస్మాచ్ఛ్రూషుః పుత్రాణాగ్ం హృద్యతమః । నేదిష్ఠో హృద్యతమః । నేదిష్ఠో బ్రహ్మణో భవతి । య ఏవం వేద (౪), ఇతి ।**

దేవాః షడ్ఢూతో ఽభవత్పఞ్చహోతేత్యాచక్షతే పరోక్షేణాశ్రౌషీః షట్ చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే తృతీయప్రపాఠకే ఏకాదశో ఽనువాకః ॥౧౧ ॥

బ్రహ్మవాదినః కిం దక్షిణాం యో వా అవిద్వాంస్తస్య వై బ్రహ్మవాదినో యద్దశహోతారః ప్రజాపతిర్వ్యస్రం ప్రజాపతిః పురుషం ప్రజాపతి రకామయత స తపః సో ఽన్తర్వా

బ్రహ్మవాదినో యో వా ఇమం విద్యాత్ప్రజాపతిః సోమగ్ం రాజానం బ్రహ్మోకత్మన్వ

దేకాదశ ॥౧౧ ॥

బ్రహ్మవాదినస్తస్య వా అగ్నేర్యద్వా ఇదం కించ ప్రజాపతి రకామయత సోకన్తర్వాన్య ఏవాస్య దక్షిణతః

పఞ్చాశత్ ॥౫౦॥

బ్రహ్మవాదినో య ఏవం వేద ॥ హరిః ఓమ్ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే తృతీయ ప్రపాఠకః।౩॥

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, తమ్=ఆ చతుర్హోత్ర మంత్రాభిమాని దేవునిc గూర్చి, ఏవమ్=ఈ విధముగ, అబ్రవీత్=పలికెను. - ''త్వం వై=నీవే, హూతః సన్=నాచే నాహ్వానింపబడినవాcడ వగుచు, మే (వాక్యమ్)= మదీయ వాక్యమును, నేదిష్ఠమ్=అతిసమీపమున (ఉండి విన్నవిధముగ), అశ్రౌషీః=వింటివి. (విని ప్రత్యుత్తరము నొసcగితివి.) త్వయా=నీచే, ఏతాన్=ఈ దశహోత్రాదులను, ఆఖ్యాతారః ఇతి= చెప్పcగలరని'', అబ్రవీత్=ప్రజాపతి పలికెను. తస్మాత్ ను=ఆ కారణమువలననే, ఏనాన్=ఈ దశహోత్రాదులను, చతుర్హోతారః ఇతి=చతుర్హోతలని, (వైదికాః=వైదికులు,) ఆచక్షతే=చెప్పుచున్నారు. తస్మాత్=ఆ కారణమువలన, పుత్రాణామ్=పుత్రులలో, శుశ్రూషుః=పితృవాక్యము నాదరమున వినుట కిచ్ఛయించు నతcడు, హృద్యతమః=అత్యంత ప్రియుcడు, భవతి=అగుచున్నాcడు. హృద్యతమః=అత్యంత ప్రియుcడు, నేదిష్ఠః=అతిసమీపవర్తి, భవతి=అగుచున్నాcడు. యః=ఏ పురుషుcడు, ఏవమ్=ఈ విధముగ చతుర్హోత్ర బ్రహ్మసమీప వర్తిత్వమును, వేద=తెలిసికొనుచున్నాcడో, సః=అతcడు, (స్వయమపి= స్వయముగc గూడ,) బ్రహ్మణః=ప్రజాపతికి, నేదిష్ఠః భవతి=అతి సమీపవర్తి యగుచున్నాcడు.

తాత్పర్యము : ఇచట శ్రుతి చతుర్హోత్ర మంత్రాభిమానియైన పురుషుని విశేషముగ ప్రశంసించుచున్నది. ప్రజాపతి చతుర్హోత్ర మంత్రాభిమానియగు దేవునితో నీ విధముగ పలికెను.- నీ వొక్కcడవే నాచే నాహూతుcడ వగుచు నా వాక్యము నతిసమీపమున నుండి వినినవిధముగ విని ప్రత్యుత్తరము నొసcగితివి. నాల్గవ యామంత్రణము (పిలుపు)ను నీవు వినినవిధముగ నంతశీఘ్రముగ నితరులు వినలేదు. ఆ కారణమువలన ఈ దశహోత్రాదులందఱు చతుర్హోత యను నీ పేరుతో వ్యవహరింపcబడుదు రని ప్రజాపతి చతుర్హోతకు వర మిచ్చెను. కనుకనే యీ దశహోత్రాదుల నందఱిని చతుర్హోతలనియే వైదికులు చెప్పుచున్నారు. ఈ విధముగ శీఘ్రముగ వాక్యమును వినిన చతుర్హోతకు వరము లభించుటవలన లోకమునందుcగూడ పుత్రులలో పితృ వాక్యము నాదరమున వినుట కిచ్ఛ కలవాcడే తండ్రి కత్యంత ప్రియుc డగుచున్నాcడు. అట్టి హృద్యతముc డతిసమీపవర్తియు నగుచున్నాcడు. ఈ విధముగ చతుర్హోత్ర బ్రహ్మసమీప వర్తిత్వమును తెలిసికొను నతcడు బ్రహ్మ కతిసమీపవర్తి యగును.

ఏకాదశానువాకము సమాప్తము.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణమునందు ద్వితీయకాండమునందు తృతీయ ప్రపాఠకము పరిసమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకే

ప్రథమోఽనువాకః

1. మంత్రము : **జుష్టో దమూనా అతిథిర్దురోణే । ఇమం నో యజ్ఞ ముపయాహివిద్వాన్ । విశ్వా అగ్నేఽభియుజో విహత్య । శత్రూయతామాభర భోజనాని, ఇతి ।**

అవతారిక: తృతీయ ప్రపాఠకమునందు హోతృబ్రాహ్మణోషము సమాప్తము చేయబడినది. ఈ చతుర్థ ప్రపాఠకమునందు ఉపహోమముల పూర్వభాగ మభిహిత మగుచున్నది. ''ఉపహోమా అచ్ఛిద్రకాణ్డమితి లిఙ్గవినియోజ్యాని'' అని భరద్వాజ మహర్షి చెప్పియుండెను. అందు శ్రౌతకర్మయందుఁ గాని, స్మార్తకర్మయందుఁ గాని మంత్రాపేక్ష యున్నచోట అందు కుచితమైన లింగమును బాగుగ నాలోచించి యా మంత్రము బుద్ధిమంతులచే వినియోగింపఁదగినది. విశేష వినియోగాపేక్ష లేనిచోట లింగము ననుసరించి తద్దేవతా యుక్త కర్మయందు సమాఖ్యా బలమువలన ఉపహోమార్థములైన మంత్రములను వినియోగించవలెను. సమాఖ్యయు శ్రుతిలింగాదికమువలె వినియోగములందు ప్రమాణము. అందు ప్రథమానువాకమున ప్రథమ ఋక్కు ఇది.

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు, జుష్టః=దేవమనుష్యులచే సేవించబడినవాఁడవు. దమూనాః=శత్రువుల నణచువాఁడవు. దురోణే=యజమానుని గృహమునందు, అతిథిః=అతిథి సదృశుఁడవు. విద్వాన్=సర్వజ్ఞుఁడవు. త్వమ్=అటువంటి నీవు, నః=మాయొక్క, ఇమం యజ్ఞమ్=ఈ యజ్ఞమును, ఉపయాహి=పొందుము. శత్రూయతామ్=మాయందు శాత్రవమును కోరునట్టి పురుషులయొక్క విశ్వాః అభియుజః=సమస్తములైన యభియోగములను (వ్యాజ్యములను) విహత్య=నశింపఁజేసి, భోజనాని=భుజించుటకు యోగ్యములైన ద్రవ్యములను, ఆభర=మాయొద్దకు తెమ్ము.

తాత్పర్యము : ఓ యగ్నీ! నీవు దేవ మనుష్యులచే సేవించబడినవాఁడవు. శత్రువుల నణచువాఁడవు. యజమాన గృహమం దతిథి సదృశుఁడవు. సర్వజ్ఞుఁడవు. అట్టి నీ వీ మా యజ్ఞమును పొందుము. మాయందు శాత్రవమును కోరునట్టి పురుషులయొక్క యభియోగముల నన్నింటిని నశింపఁజేసి భుజించుటకు యోగ్యములైన ద్రవ్యములను మాకొఱకు తెమ్ము. ఈ ఋక్కునకు వినియోగము బౌధాయన గృహ్యసూత్రమునం దీ విధముగ నభిహిత మైనది.- 'యజ్ఞసంబంధియైన కాష్ఠమునుండి మథించి కాని, శ్రోత్రియ గృహమునుండి తెచ్చి కాని యా యగ్నిని వ్యాహృతులచే నియోగించి ప్రతిష్ఠించి యీ ఋక్కును పఠించుచు సేవించవలెను.

2. మంత్రము : **అగ్నే శర్ధ మహతే సౌభగాయ । తవ ద్యుమ్నాన్యుత్తమాని సన్తు । సం జాస్పత్యగ్ం సుయమ మాకృణుష్వ । శత్రూయతా మభితిష్ఠా మహగ్ంసి, ఇతి ।**

అర్థము : హే అగ్నే=ఓ యగ్నీ!, (త్వమ్=నీవు, నః=మాయొక్క,) మహతే సౌభగాయ=గొప్ప సౌభాగ్యముకొఱకు, శర్ధ=ఉత్సహించుము. (యత్నించుము). తవ=నీకు సంబంధించిన, ఉత్తమాని ద్యుమ్నాని=శ్రేష్ఠములైన

మణిముక్తాదులు సన్తు=మాకు ఉండుఁగాక. జాస్పత్యమ్=జాయాపతిభావమును, సుయమమ్=మిక్కిలి నియతముగ, సమాకృణుష్వ=బాగుగసంపాదించుము. శత్రూయతామ్=మాయందు శత్రువును కోరునట్టి పురుషులయొక్క, మహాంసి=తేజస్సులను, అభితిష్ఠా(ష్ఠ)=అంతట నాక్రమించుము.

తాత్పర్యము : ఓ యగ్నీ! నీవు మాయొక్క మహాసౌభాగ్యముకొఱకు యత్నించుము. ఉత్తమములైన నీ మణిముక్తాలు మాకుండుఁగాక. జాయాపతిభావమును సుష్ఠుగాను, నియతముగాను బాగుగసంపాదించుము. మాయందు శత్రుత్వమును కోరునట్టి పురుషుల తేజస్సుల నాక్రమించుము. ఈ మంత్రమునకు వైష్ణవీధిష్ణియందు స్విష్టకృదగ్నికి పురోనువాక్యారూపమున వినియోగమని ''శర్ధవత్యై సంయాజ్యే అగ్నే శర్ధ మహతే సౌభగాయ-'' అను ఆపస్తంబుల కల్పసూత్రము చెప్పినది. ఇది ద్వితీయ ఋక్కు.

3. మంత్రము : **అగ్నే యో నోఽభితో జనః । వృకో వారో జిఘాగ్ంసతి (ం) । తాగ్ంస్త్వం వృత్రహఞ్జహి। వస్వస్మభ్యా**

మాభర, ఇతి ।

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, యః జనః=ఏ శత్రు జనము, వృకః=వృక సదృశమై, వారః సన్=మాయొక్క వ్యవహారమునకు నివారక మగుచు, అభితః=అంతటను, నః=మమ్ము, జిఘాంసతి=చంపుటకిచ్ఛయించుచున్నదో, హే వృత్రహన్!=శత్రుఘాతివగు నో యగ్నీ!, తాన్=ఆ వృకసదృశులను, త్వమ్=నీవు, జహి=చంపుము. అస్మభ్యమ్=మాకొఱకు, వసు=ధనమును, ఆభర=సంపాదించుము. వృకః=తోఁడేలు.

తాత్పర్యము : ఓ యగ్నీ! ఆరణ్య శ్వానము (తోఁడేలు) ఉపద్రవకారి యగువిధముగ ఉపద్రవమునుఁ జేయునట్టి శత్రుజనము వృకసదృశమై మా వ్యవహారమును నివారింపఁజేయుచు నంతటను మమ్ము సంహరించుటకై యిచ్ఛయించుచున్నది. శత్రుఘాతివగు నో యగ్నీ! వృక సదృశులైన యా శత్రువులను చంపుము. మాకై ధనమును సంపాదించుము. ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము : **అగ్నే యో నోఽభిదాసతి । సమానో యశ్చ నిష్ట్యః । ఇధ్మస్యేవ ప్రక్షాయతః యా తస్యోచ్ఛేషి**

కించన, ఇతి ।

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, యః=ఏ ప్రబల శత్రువు, నః=మమ్ము, అభిదాసతి=హింసించుచున్నాఁడో, యశ్చ=ఏ యితర సమానబలుఁడును, నిష్ట్యః=శత్రువుగా నున్నవాఁడై, అభిదాసతి=హింసించుచున్నాఁడో, ప్రక్షాయతః (ప్రక్షిప్తస్య) ఇధ్మస్యేవ=అగ్నియం దుంచఁబడిన యిధ్మమునకువలె, తస్య=ఆ యవిధ శత్రువుయొక్క, కించన=ఏ కొంచెమునైనను, మా ఉచ్ఛేషి=మిగులకుండునట్లు చేయుము.

తాత్పర్యము : ఓ యగ్నీ! మమ్ము హింసించునట్టి ప్రబల శత్రువుయొక్కయు, శత్రుభావముతోనుండి మమ్ము హింసించునట్టి సమానబలునియొక్కయు ద్రవ్యమును కొంచెమునుఁ గూడ అగ్నియం దుంచఁబడి ప్రదాహముచే క్షీణించుచున్న యిధ్మమునకువలె మిగులకుండునట్లు చేయుము. ఇది చతుర్థ ఋక్కు. ఈ నాలుగు ఋక్కులు ఆగ్నేయ కర్మయందు వినియోజ్యములు.

5. మంత్రము : **త్వమి॑న్ద్రాభిభూ॑రసి । దే॒వో విజ్ఞా॑తవీర్యః । వృ॒త్రహా॑ పు॒రుచే॑తనః, ఇతి ।**

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, దేవః=ద్యోతమానుఁడవు, విజ్ఞాతవీర్యః=ప్రఖ్యాత శౌర్యుఁడవు, వృత్రహా=వృత్రాసుర సంహర్తవు, పురుచేతనః=మహాప్రజ్ఞుఁడవునగు, త్వమ్=నీవు, అభిభూః అసి=శత్రువులను తిరస్కరించువాఁడ వగుచున్నావు.

తాత్పర్యము : ఓ యింద్రా! దేవేత్యాది విశేషణ విశిష్టుఁడవైన నీవు శత్రువులను తిరస్కరించువాఁడ వగుచున్నావు. ఇది పంచమ ఋక్కు.

6. మంత్రము : **అప ప్రాచ॑ ఇన్ద్ర విశ్వాగ్ం అమిత్రాన్ (౨) । అపాపా॑చో అభిభూతే నుదస్వ । అపోదీ॑చో అపశూరాధ॒రాచ॑ ఉ॒రౌ । యథా॒ తవ॒ శర్మ॒న్మదే॑మ, ఇతి ।**

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, ప్రాచః=ప్రాగ్దిగ్వర్తులగు, విశ్వాన్ అమిత్రాన్=సర్వ శత్రువులను, అపనుదస్వ=నిరాకరించుము. హే అభిభూతే!=అభిభవ శక్తి యుక్తుఁడవైన యో యగ్నీ!, అపాచః=పశ్చిమ దిగ్వర్తి శత్రువులను, అపనుదస్వ=పోఁదోలుము. ఉదీచః=ఉత్తర దిగ్వర్తి శత్రువులను, అపనుదస్వ=నిరాకరించుము. హే శూర!=శూరుఁడవైన యో యగ్నీ!, అధరాచః=అధో దిగ్వర్తి శత్రువులను తదుపలక్షిత దక్షిణ దిగ్వర్తి శత్రువులను, అపనుదస్వ=నిరాకరించుము. తవ=పితృస్థానీయుఁడవైన నీయొక్క, ఉరౌ యథా=తొడయందువలె, (వయమ్=పుత్ర స్థానీయులమైనమేము,) శర్మన్=(సుఖకర్మయందు) సుఖము (ప్రాప్తే సతి=లబ్ధ మగుచుండఁగా,) మదేమ=సంతోషించెదము.

తాత్పర్యము : అభిభవ శక్తి యుక్తుఁడవు, శూరుఁడవునగు నట్టి యో యింద్రా! నీవు ప్రాచ్యాది దిక్కులందలి శత్రువులను నిరాకరించుము. పితృస్థానీయుఁడవైన నీయొక్క తొడయందువలె పుత్ర స్థానీయులమైన మేము సుఖకర్మయందు సుఖము ప్రాప్తించుచుండఁగా సంతోషించెదము. ఇది షష్ఠ ఋక్కు.

7. మంత్రము : **తమిన్ద్రం॑ వాజయామసి । మహే వృ॒త్రాయ హన్త॒వే । స వృషా॑ వృష॒భో కభు॑వత్, ఇతి ।**

అర్థము : మహే వృత్రాయ హన్తవే=మహాశత్రువుయొక్క హననముకొఱకు, తమ్=ప్రసిద్ధుఁడైన, ఇన్ద్రమ్=ఇంద్రుని, వాజయామసి=ప్రార్థించుచున్నాము. సః=ఆ యింద్రుఁడు, వృషా=కోరికలను వర్షించువాఁడగుచు, వృషభః=లౌకిక వృషభమువలె, అభువత్=అగుఁగాక.

తాత్పర్యము : గొప్పశత్రువును సంహరించుటకై మేము ప్రసిద్ధుఁడైన యింద్రుని ప్రార్థించుచున్నాము. ఆ యింద్రుఁడు కోరికలనొసఁగుచు లౌకిక వృషభమువలె నగుఁగాక. ఇది సప్తమ ఋక్కు.

8. మంత్రము : **యుజే॑ రథం॑ గవే॑షణగ్ం హరి॑భ్యామ్। ఉప॑ బ్రహ్మా॑ణి జుజుషా॒ణమ॑స్థుః । విబా॑ధిష్టా॒స్య రోద॑సీ మహి॒త్వా। ఇన్ద్రో॑ వృ॒త్రాణ్య॒ప్రతీ॑జఘ॒న్వాన్ (౩), ఇతి ।**

అర్థము : గవేషణమ్=సోమయాగాన్వేషణ పరమైన, రథమ్=ఇంద్రునియొక్క రథమును, హరిభ్యామ్=ఇంద్ర సంబంధులైన యశ్వములతో, యుజే=కూర్చుచున్నాను. బ్రహ్మాణి=పరివృఢములైన స్తోత్రములు, జుజుషాణమ్=ప్రీతియుక్తుడైన యింద్రుని, ఉపాస్థుః=పొందిన వగుటగాక. అస్య=ఈ యింద్రునియొక్క, రథః=రథము, మహిత్వా=స్వకీయ మహత్వముచే, రోదసీ=ద్యావాపృథువులను, విబాధిష్ట=విశేషముగ బాధించెను. ఇన్ద్రః=ఇంద్రుడు, వృత్రాణి=శత్రువులను, అప్రతీజఘన్వాన్=ప్రతిపక్ష యుక్తులు కానివిధముగ హతులనుచ జేసెను.

తాత్పర్యము : సోమయాగము నన్వేషించుచున్న యింద్ర రథమును ఇంద్రునియొక్క యశ్వములతో కూర్చుచున్నాను. పరి వృఢములైన నా స్తోత్రము లింద్రుని పొందుటగాక. ఇంద్ర రథము స్వకీయ మహిమచే ద్యావా పృథువులను విశేషముగ బాధించెను. ఆ యీ యింద్రుడు శత్రువులను ప్రతిపక్ష యుక్తులు కానివిధముగ హతులనుచ జేసెను. ''త్వమిన్ద్రాభిభూరసీ''త్యాదులైన నాలుగు మంత్రములు ఐంద్రకర్మయందు వినియోజ్యములు. ''యుజే రథమ్'' అను మంత్రము మాత్రము సంహితయందు 'ఐన్ద్రమ్' అని విహితమైన పశువునందలి వపయందు యాజ్యగా వినియోగింపబడినది. ఇది యష్టమ ఋక్కు.

9. మంత్రము : హవ్యవాహ మభిమాతిషాహమ్ । రక్షోహణం పృతనాసు జిష్ణుమ్ । జ్యోతిష్మన్తం దీద్యతం పురన్ధిమ్ ।

అగ్నిగ్ం స్విష్టకృత మాహువేమ, ఇతి ।

అర్థము : హవ్యవాహమ్=హవిస్సులను వహించువాడును, అభిమాతిషాహమ్=పాపము నభిభవించువాడును (తిరస్కరించువాడును), రక్షోహణమ్=రాక్షసులకు హంతయు, పృతనాసు=పరకీయ సేనలందు, జిష్ణుమ్=జయశీలుడును, జ్యోతిష్మన్తమ్=రశ్మిరూప తేజస్సుతోచ గూడినవాడును, దీద్యతమ్=స్వ శరీరమునందుచ గూడ దీపించుచున్నవాడును, పురన్ధిమ్=ఆహవనీయాది స్థానములందు (ఆయతనములందు) ఉంటున్నవాడును, స్విష్టకృతమ్=వైకల్యమును పరిహరించుటచే స్విష్టత్వమును సంపాదించినవాడునగు, అగ్నిమ్=అగ్నిని, ఆహువేమ=కర్మయం దాహ్వానించెదము.

తాత్పర్యము : 'హవ్యవాహ'మిత్యాది విశేషణ విశిష్టుడైన యగ్నిని కర్మయం దాహ్వానించెదము. ఇది నవమ ఋక్కు.

10. మంత్రము : స్విష్టమగ్నే అభి తత్పృణాహి । విశ్వా దేవ పృతనా అభిష్య । ఉరుం నః పన్థాం ప్రదిశన్విభాహి । జ్యోతిష్మ

ద్ధేహ్యజరం న ఆయుః ఇతి ।

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, స్విష్టమ్=వైకల్య రహితముగచ బ్రకిప్తమైన, తత్=ఆ హవిస్సును, అభి=అంతటను, పృణాహి=పాలించుము (లేదా=పూరించుము). హే దేవ!=ఓ యగ్నిదేవా! విశ్వాః పృతనాః=సర్వ శత్రుసేనలను, అభిష్య=అంతటను నిరాకరించుము, నః=మాకు, ఉరుమ్=విస్తీర్ణమైన, పన్థామ్ (పన్థానమ్)=మార్గమును, విభాహి=విశేషముగ దీపింపచజేయుము. జ్యోతిష్మత్=ఉజ్జ్వలమును, అజరమ్=జరారహితమునగు, ఆయుః=ఆయువును, ధేహి=సంపాదించుము.

తాత్పర్యము : ఓ యగ్నీ! వైకల్య రహితముగ (సుష్ఠుగ) ప్రజిష్టమైన హవిస్సు నంతటును పూరించుము. (లేదా -పాలించుము). స్విష్టత్వ సంపాదనమే పాలనమని యర్థము. ఓ యగ్నిదేవా! సర్వ శత్రుసేనల నంతటును నిరాకరించుము. మాకు విస్తీర్ణమైన మార్గము నుపదేశించుచు విశేషముగ దీపించుము. ఉజ్జ్వలమును, జరారహితమునైన ఆయువును మాకొఱకు సంపాదించుము. ఇది దశమ ఋక్కు.

11. మంత్రము :**త్వామగ్నే హవిష్మన్తః । దేవం మర్తాస ఈడతే (౪) । మన్యే త్వా జాతవేదసమ్ । స హవ్యా వక్ష్యానుషక్, ఇతి ।**

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వామ్=నిన్ను, దేవమ్=దేవునిగా, హవిష్మన్తః=హవిర్యుక్తులైన, మర్తాసః=మనుష్యులు, ఈడతే=స్తుతించుచున్నారు. అహం తు=నేను మాత్రము, త్వా=నిన్ను, జాతవేదసమ్=ఉత్పన్న సర్వ జగ దభిజ్ఞునిగా, మన్యే=తలచుచున్నాను. సః త్వమ్=ఆ (అటువంటి) నీవు, హవ్యా (ని)=హవిస్సులను, ఆనుషక్=అనుక్రమమున, వక్షి=దేవతలకుc జెందునట్లుగా వహించుము.

తాత్పర్యము : ఓ యగ్నీ! హవిర్యుక్తులైన మనుష్యులు నిన్ను దేవునిగా స్తుతించుచున్నారు. నేను మాత్రము నిన్ను పుట్టిన సర్వజగత్తు నెఱిగినవానినిగా తలచుచున్నాను. అటువంటి నీవు హవిస్సుల ననుక్రమమున దేవతలకుc జెందునట్లుగ వహించుము. ఇది యేకాదశ ఋక్కు. ఈ మంత్రమునకు కామ్యేష్టులందు వికల్పిత సంయాజ్యా రూపమున వినియోగమని యాపస్తంబ మహర్షులు ''అనుష్టుభౌ సంయాజ్యే త్వాం చిత్రశ్రవస్తమస్త్వామగ్నే హవిష్మన్తః'' - అను సూత్రమున నుదాహరించిరి.

12. మంత్రము :**విశ్వాని నో దుర్గహా జాతవేదః । సిన్ధుం న నావా దురితాకతిపర్షి । అగ్నే అత్రివన్మనసా గృణానః । అస్మాకం బోధ్యవితా తనూనామ్, ఇతి ।**

అర్థము : హే జాతవేదః!=పుట్టిన సర్వజగత్తు నెఱిగిన యో యగ్నీ!, నః=మాయొక్క, దుర్గహా=దుష్పరిహారములైన, విశ్వాని దురితాని=సర్వ పాపములను, నావా=నావచేత, సిన్ధుం న=నదినివలె, అతిపర్షి=అతిక్రమించి పాలించుము. హే అగ్నే!=ఓ యగ్నీ!, అత్రివత్ =అత్రిమహర్షివలె, అస్మాభిః=మాచే, మనసా=మనస్సుచే, గృణానః=స్తూయమానుఁడవై, అస్మాకం తనూనామ్=మాయొక్క శరీరములను, (కర్మణి షష్ఠీ.) అవితా=రక్షించువాcడవై, బోధి=మా భక్తిని తెలిసికొనుము.

తాత్పర్యము : ఓ జాతవేదాగ్నీ! దుష్పరిహారములైన మాయొక్క సర్వ పాపములను నావచే నది నతిక్రమించువిధముగ నతిక్రమించి పాలించుము. ఓ యగ్నీ! చతూరాత్ర నామక కర్మయందు అత్రిమహర్షిచే నీవు స్తుతించcబడినవిధముగ మా మనస్సుచే స్తుతింపcబడుచున్నవాcడ వగుచు మా శరీరములకు రక్షకుcడవై మా భక్తిని తెలిసికొనుము. ఇది ద్వాదశ ఋక్కు. ఈ మంత్ర మేదియేని యొక యాగ్నేయ కర్మయందు వినియోజ్యము.

13. మంత్రము :**పూషా గా అన్వేతు నః । పూషా రక్షత్వర్వతః । పూషా వాజగ్ం సనోతు నః, ఇతి ।**

అర్థము : పూషా =పూష నామక దేవుఁడు, నః =మాయొక్క, గాః =గోవులను, అన్వేతు =రక్షణమునకై యనుసరించి వెళ్లుఁగాక. పూషా =పూష దేవుఁడు, అర్వతః =మా గుఱ్ఱములను, రక్షతు =రక్షించుఁగాక, పూషా =పూషదేవుడు, నః =మాకొఱకు, వాజమ్ =అన్నమును, సనోతు =ఇచ్చుఁగాక.

తాత్పర్యము : పూష నామకుఁడైన దేవుఁడు మా యశ్వములను రక్షించుటకై యనుసరించి వెళ్లుఁగాక. ఆ విధముగ మా యశ్వములను రక్షించుఁగాక. మఱియు నతఁడు మాకు అన్నము నొసఁగుఁగాక. ఇది త్రయోదశ ఋక్కు. ఈ మంత్రమునకు వృషోత్సర్గమందు వినియోగము నాపస్తంబు లుదాహరించిరి. ''పక్వాజ్ఞుహోతి పూషా గా అన్వేతు న ఇతి పురోనువాక్యా మనూచ్య'' ఇతి।

14. మంత్రము :**పూషేమా ఆశా అనువేద సర్వాః (ఇ) । సో అస్మాగ్ం అభయతమేన నేషత్ । స్వస్తిదా అఘృణిః సర్వవీరః।**

అప్రయుచ్ఛన్పుర ఏతు ప్రజానన్, ఇతి ।

అర్థము : పూషా =పూషదేవుఁడు, ఇమాః ఆశాః =ఈ దిక్కులను, అనువేద =క్రమముగఁ దెలిసికొనుచున్నాఁడు. సః =ఆ పూషదేవుఁడు, అస్మాన్ =మమ్ము, అభయతమేన =భయ రహితమైన మార్గమున, నేషత్ =పొందించుఁగాక. సః అయమ్ =అట్టి యీ పూషదేవుఁడు, స్వస్తిదాః =మంగళము నొసఁగువాఁడును, అఘృణిః =సహింప సాధ్యము కాని దీప్తికలవాఁడును, సర్వవీరః =సర్వ భృత్య యుక్తుఁడునై, అప్రయుచ్ఛన్ =ప్రమాదమును చేయనివాఁడగుచు, ప్రజానన్ =మా యభిప్రాయమును ప్రకర్షముగఁ దెలిసికొనుచు, పురః =పురోభాగమున, ఏతు =పోవుఁగాక.

తాత్పర్యము : పూష దేవుఁడీ దిక్కులను క్రమముగ తెలిసికొనుచున్నాఁడు. అతఁడు మమ్ము భయము లేని మార్గమున నడిపించుఁగాక. అట్టి పూషుఁడు ' స్వస్తిదా' ఇత్యాది విశేషణ విశిష్టుఁడగుచు మాకు పురోభాగమునఁ బోవుఁగాక. ఇది చతుర్దశ ఋక్కు. ఈ మంత్రము ''పౌష్ణగ్ం శ్యామ మాలభేత''-అని విధించఁబడిన పశువుయొక్క పురోడాశమునకు యాజ్యారూపమున వినియుక్త మైనది. ఇది చతుర్దశ ఋక్కు.

15. మంత్రము :**త్వమగ్నే సప్రథా అసి । జుష్టో హోతా వరేణ్యః త్వయా యజ్ఞం వితన్వతే, ఇతి ।**

అర్థము : హే అగ్నే! =ఓ యగ్నీ!, త్వమ్ =నీవు, సప్రథాః =ఖ్యాతి యుక్తుఁడవును, జుష్టః =యజమానులకు ప్రియుఁడవును, హోతా =దేవతల నాహ్వానించువాఁడవును, వరేణ్యః =వరణీయుఁడవును, అసి =అగుచున్నావు. త్వయా =నీచే (నీ యనుగ్రహముచే), యజ్ఞమ్ =యజ్ఞమును, వితన్వతే =విస్తరింపఁజేయుచున్నారు.

తాత్పర్యము : ఓ యగ్నీ! నీవు సప్రథేత్యాది విశేషణ విశిష్టుఁడ వగుచున్నావు. నీ యనుగ్రహముచే యజ్ఞమును విస్తరింపఁజేయుచున్నారు. ఈ మంత్రమునకు వినియోగము ప్రాయశ్చిత్త విశేషమందుఁ జూడఁదగినది. ఆ విధముగ బ్రాహ్మణమందు ''యస్యానో వా రథో వాఽన్తరాఽగ్నీ'' అని యుపక్రమించి, అంతమునందు ''త్వమగ్నే సప్రథా అసీత్యాహ'' అను నీ మంత్ర ముదాహరించఁబడినది. ఇది పంచదశ ఋక్కు.

16. మంత్రము : అగ్నే రక్షాగ్ంసి సేధతి । శుక్రశోచిరమర్త్యః । శుచిః పావక ఈడ్యః, ఇతి ।

అర్థము : శుక్రశోచిః=నిర్మల దీప్తి కలవాఁడును, అమర్త్యః=మరణ రహితుఁడును, శుచిః=శుద్ధుఁడును, పావకః=ఇతరులకుఁ గూడ శోధకుఁడును, ఈడ్యః=స్తుతింపఁదగినవాఁడునగు, (అయమ్) అగ్నిః=ఈ యగ్ని, రక్షాంసి=రాక్షసులను, ప్రతిషేధతి=నిషేధించుచున్నాఁడు.

తాత్పర్యము : శుక్రశోచి రిత్యాది విశేషణ విశిష్టుఁడైన యీ యగ్ని రాక్షసులను నిషేధించుచున్నాఁడు. ఈ మంత్రమునకు వినియోగము నాపస్తంబ మహర్షి ' అగ్నే రక్షాంసి' అని యుపక్రమించి 'శుచిః పావక ఈడ్య ఇత్యరణీ అభిమన్త్ర్య' అను సూత్రమున అరణుల నభిమంత్రించుటయందని చెప్పెను. ఇది షోడశ ఋక్కు.

17. మంత్రము : అగ్నే రక్షా ణో అగ్ంహసః (ఽ) । ప్రతి ష్మ దేవ రీషతః । తపిష్ఠై రజరో దహ, ఇతి ।

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు, నః=మమ్ము, అంహసః=పాపమునుండి, రక్షా (ఽ)=రక్షించుము. హే దేవ!=ఓ యగ్నిదేవా!, త్వమ్=నీవు, అజరః=మరణ రహితుఁడ వగుచు, రీషతః=హింసకులైన శత్రువులను, తపిష్ఠైః=అతిశయముగ తపింపఁజేయు జ్వాలా విశేషములచే, ప్రతిదహస్మ (స్వ)=ప్రత్యేకముగ నన్నివిధములచే దహించుము.

తాత్పర్యము : ఓ యగ్ని దేవా! నీవు మమ్ము పాపమునుండి రక్షించుము. మరణ రహితుఁడ వగుచు హింసకులైన శత్రువుల నతిశయముగ తపింపఁజేయు జ్వాలా విశేషములచే ప్రత్యేకముగ సర్వథా దహించుము. ఇది సప్తదశ ఋక్కు.

18. మంత్రము : అగ్నే హగ్ంసి న్యత్రిణమ్ । దీద్యన్మర్త్యేష్వా । స్వే క్షయే శుచివ్రత, ఇతి ।

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు, అత్రిణమ్=పాపపురుషుని, నిహంసి=సంపూర్ణముగ పోఁగొట్టుము. హే శుచివ్రత!=శుద్ధకర్మ నిష్పాదకుఁడవైన యో యగ్నీ! స్వే క్షయే=స్వకీయ యజ్ఞగృహమునందు, మర్త్యేష్వా=సర్వమనుష్యులందుఁ గూడ, దీద్యత్=ప్రకాశించుచు, (తిష్ఠ=ఉండుము).

తాత్పర్యము : ఓ యగ్నీ! నీవు పాపపురుషుని సంపూర్ణముగ తొలఁగించుము. శుద్ధకర్మ నిష్పాదకుఁడవైన యో యగ్నీ! స్వీయ యజ్ఞగృహమందు, సర్వమనుష్యులందుఁ గూడ ప్రకాశించుచుండుము. ఇది యష్టాదశ ఋక్కు.

19. మంత్రము : ఆ వాత వాహి భేషజమ్ । వి వాత వాహి యద్రపః । త్వగ్ం హి విశ్వభేషజః । దేవానాం దూత ఈయసే, ఇతి ।

అర్థము : హే వాత!=ఓ వాయూ!, హి=ఏ కారణమువలన, త్వమ్=నీవు, విశ్వభేషజః=విశ్వమునకు చికిత్సకుఁడవును, దేవానామ్=దేవతలకు, దూతః=దూతవునై, ఈయసే=వెళ్లుచున్నావో, తత్=ఆ కారణమువలన, భేషజమ్=ఔషధముగా, ఆవాహి=మమ్ముఁగూర్చి యంతటను వీచుము (గాలినిఁ జేయుము). రపః యత్ అస్తి=ఏ పాపము కలదో, హే వాత!=ఓ వాయూ!, తత్=ఆ పాపమును, వివాహి=వేఱుచేసి పొమ్ము.

తాత్పర్యము : ఓ వాయూ! నీవు విశ్వమునకు చికిత్సకుcడవును, దేవతలకు దూతవు నగుచు వెళ్లుచున్నావు కనుక, ఓ వాయూ! ఔషధ మగునట్లుగ మమ్ముcగూర్చి వీచుము. పాపమును విశ్లేషించి పొమ్ము. ఇది ఏకోనవింశ ఋక్కు.

20. మంత్రము :**ద్వావిమౌ వాతౌ వాతః (౭) । ఆ సిన్ధోరా పరావతః । దక్షం మే అన్య ఆవాతు। పరా కన్యో వాతు యద్రపః,**

ఇతి ।

అర్థము : ఇమౌ=ఈ దృశ్యమానము లగుచున్న, ద్వౌ వాయౌ=రెండు వాయువులు, ఆ సిన్ధోః=సముద్ర (సహిత ప్రదేశమునందు,) పర్యంతము, ఆపరావతః=దూరవర్తి లోకపర్యంతమును, వాతః=సంచరించుచున్నారు. అన్యః=ఆ వాయువులలో నితర వాయువు (ఒక వాయువు), మే=నాకు, దక్షమ్=సుఖమును, ఆవాతు=సంపాదించుcగాక. అన్యః=ఇతర వాయువు, రపః యత్=పాప మేదో, తత్=ఆ పాపమును, పరావాతు=విశేషముగ నశింపcజేయుcగాక.

తాత్పర్యము : ఈ కనcబడుచున్న వాయువు లిద్దఱు సముద్ర పర్యంతము, దూరవర్తి లోక పర్యంతమును సంచరించుచున్నారు. ఆ యుభయ వాయువులలో నొక వాయువు నాకు సుఖమును సంపాదించుcగాక, మఱియొక వాయువు నాకుc గల పాపమును విశేషముగ నశింపcజేయుcగాక. ఇది వింశ ఋక్కు.

21. మంత్రము :**యదదో వాత తే గృహే। అమృతస్య నిధిర్హితః । తతో నో దేహి జీవసే । తతో నో ధేహి భేషజమ్ । తతో నో మహ ఆవహ; ఇతి ।**

అర్థము : హే వాత!=ఓ వాయూ!, తే=నీయొక్క, గృహే=గృహమునందు, యత్ అదః=ఏ యీ, అమృతస్య నిధిః=అమృతముయొక్క నిధి, హితః=స్థాపించcబడినదో, తతః=ఆ నిధినుండి, నః=మాయొక్క, జీవసే=జీవనముకొఱకు, (కియదపి అమృతమ్=ఏ కొంతయైనను అమృతమును,) దేహి=ఇమ్ము. తతః=ఆ యమృతమునుండి, నః=మాకు, భేషజమ్=ఔషధమును, ధేహి=సంపాదించుము. తతః=ఆ యౌషధమునుండి, నః=మాకు, మహః=తేజస్సును, ఆవహ=సంపాదించుము.

తాత్పర్యము : ఓ వాయూ! నీ గృహమునందు స్థాపించcబడిన యమృత నిధినుండి మా జీవనముకొఱకు ఏ కొంతయైన యమృతము నొసcగుము. ఆ యమృతమునుండి మాకు ఔషధమును సంపాదించుము. ఆ ఔషధమునుండి మాకు తేజస్సును సంపాదించుము. ఇది యేకవింశ ఋక్కు.

22. మంత్రము :**వాత ఆవాతు భేషజమ్ । శంభూర్మయోభూర్నో హృదే (౮) । ప్ర ణ ఆయూగ్ంషి తారిషత్, ఇతి ।**

అర్థము : (అయం) వాతః=ఈ వాయువు, భేషజమ్=ఔషధముగా, ఆవాతు=అంతటను సంచరించుcగాక. నః=మాయొక్క, హృదే (హృది)=మనస్సునందు, శంభూః=అనిష్ట శాంతిని భావన చేయుచు, మయోభూః=సుఖమును భావన చేయుచును, నః=మాయొక్క, ఆయూంషి=చిరకాల జీవనములను, తారిషత్=వృద్ధినొందించుcగాక.

తాత్పర్యము : ఈ వాయువు ఔషధ మగునట్లుగా నంతటను సంచరించుఁగాక. మా మనస్సునందు అనిష్టాంతిని భావన చేయుచు, సుఖమును భావన చేయుచును మా చిరకాల జీవనములను ప్రకర్షముగ వృద్ధి నొందించుఁగాక. ఇది ద్వావింశ ఋక్కు.

23. మంత్రము : **త్వమ॑గ్నే అయా॑సి । అయా॑సన్మనసా హి॒తః । అయా॑సవ్యం మూహిషే । అయా నో॑ ధేహి భేష॒జమ్, ఇతి।**

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు, అయాసి=సర్వగతుఁడ వగుచున్నావు. అయాసన్=సర్వగతుఁడవే యగుచు, మనసా=యజమానునియొక్క మనస్సుచే, హితః=ఒకానొక ప్రదేశ విశేషమునందు స్థాపించఁబడినవాఁడవు. అయాసన్=స్వభావమువలన సర్వగతుఁడవే యగుచు, హవ్యమ్ ఊహిషే=ఒకానొక దేశాంతరమందే హవిస్సును వహించుచున్నావు. అయాః=సర్వగతుఁడ వగుచు, నః=మాకు, భేషజమ్=ఔషధమును, ధేహి=సంపాదించుము.

తాత్పర్యము : ఓ యగ్నీ! నీవు సర్వగతుఁడవు. సర్వగతుఁడవే యగుచు యజమానునియొక్క మనస్సుచే నొకానొక ప్రదేశవిశేషమందు స్థాపించఁబడినవాఁడవు. స్వాభావికముగ సర్వగతుఁడవే యగుచు నొకానొక దేశాంతరమందే హవిస్సును వహించుచున్నావు. సర్వగతుఁడ వగుచు మా కౌషధమును సంపాదించుము. ఇది త్రయోవింశ ఋక్కు.

24. మంత్రము : **ఇష్టో అ॒గ్నిరా॑హుతః । స్వా॑హాకృతః పిపర్తు నః । స్వ॒గా దే॒వేభ్య॒ ఇదం నమ॑ః, ఇతి ।**

అర్థము : (అయమ్) అగ్నిః=ఈ యగ్ని, ఇష్టః=దర్శపూర్ణమాసాది యాగములచేఁ బూజింపఁబడినవాఁడు. ఆహుతః=అగ్నిహోత్రాది హోమములచే తృప్తిపఱుచఁబడినవాఁడు. స్వాహాకృతః=''అగ్నిమగ్నౌ స్వాహా'' అని ప్రణయన కాలమందు స్వాహాకారముచే ప్రతిష్ఠించఁబడినవాఁడు. (తాదృశః=అటువంటి యగ్ని,) నః=మమ్ము, పిపర్తు=పాలించుఁగాక. దేవేభ్యః=దేవతలకొఱకు, ఇదమ్=ఈ హవిస్సు, స్వగా=స్వగతము చేయఁబడినది. నమః=అటువంటి నీకొఱకు నమస్కారము.

తాత్పర్యము : ఈ యగ్ని దర్శపూర్ణమాసాది యాగములచే పూజించఁబడినవాఁడు. అగ్నిహోత్రాది హోమములచే తృప్తిపఱుచఁబడినవాఁడు. ''అగ్నిమగ్నౌ స్వాహా'' అని ఉఖ్యాని ఆహవనీయాగ్ని సమీపమునకుఁ గొనిపోవుసమయమునందు స్వాహాకారముచే ('స్వాహా' యని) ప్రతిష్ఠించఁబడినవాఁడు. దేవతలకై యీ హవిస్సు స్వగతము చేయఁబడినది. దేవతల కొసఁగుటకై యీ హవిస్సు నీచే స్వాత్మయందు స్థాపించఁబడినదని యర్థము. అటువంటి యగ్నికొఱకు నమస్కారము. ఇది చతుర్వింశతి ఋక్కు.

25. మంత్రము : **కామో॑ భూ॒తస్య॒ భవ్య॑స్య । స॒మ్రాడే॒కో వి రా॑జతి (9) । స ఇదం ప్ర॑తిప॒ప్రథే । ఋ॒తూనుత్స్రు॑జతే వ॒శీ,**

ఇతి ।

అర్థము : కామః=కామాభిమానియగు దేవుఁడు, భూతస్య భవ్యస్య చ=భూత భవిష్యత్తులకు రెండింటికిని, సమ్రాట్=సమీచీన రాజై, విరాజతి=విశేషముగ దీపించుచున్నాఁడు. సః=ఆ కామదేవుఁడు, ఇదమ్=ఈ సర్వ జగత్తును, ప్రతి=ప్రతిలక్షించి, పప్రథే=ప్రఖ్యాతినొందెను. వశీ=స్వవశుఁడై, ఋతూన్=వసంతాది ఋతువులను, ఉత్స్సృజతే=ఉత్కర్షముగ నిర్మించుచున్నాఁడు.

తాత్పర్యము : కామదేవుఁడు (కామాభిమాని దేవుఁడు) భూత భవిష్యత్తులకు రెండింటికిఁ గూడ సమీచీన రాజై స్వయముగ నొక్కఁడే విశేషముగ రాజిల్లుచున్నాఁడు. ఆ కామదేవుఁడు ఈ సర్వజగత్తునుఁబట్టి ప్రఖ్యాతి నొందెను. స్వవశుఁడగుచు వసంతాది ఋతువులను నిర్మించుచున్నాఁడు. ఇది పంచవింశతి ఋక్కు.

26. మంత్రము :కామస్తదగ్రే సమవర్తతాధి । మనసో రేతః ప్రథమం యదాసీత్ । సతో బన్ధుమసతి నిరవిన్దన్ । హృది ప్రతీష్యా కవయో మనీషా, ఇతి ।

అర్థము : (ప్రజాపతేః=ప్రజాపతికి,) కామః=కాముఁడు (కోరిక), తత్=అప్పుడు, అగ్రే=జగత్సృష్టిసమయమునందు, సమవర్తత=ప్రాదుర్భవించెను. మనసః=ప్రజాపతి మనస్సునకు, ప్రథమమ్=ప్రథమమున, యత్ రేతః=ఏ కామరూపము, ఆసీత్=ఉండెనో, తత్=దానిని, సతః=కార్యభూత జగత్తునకు, బన్ధుమ్=నిదానమై, అసతి=కారణభూత ప్రజాపతియందు (అసత్తైన పరబ్రహ్మమునందు) స్థితమ్=ఉన్నదానినిగా, నిరవిన్దన్=విద్వాంసులు నిష్కర్షచేసి తెలిసికొనిరి. కవయః=బ్రహ్మజ్ఞానులు, హృది=తమ తమ హృదయమందు, మనీషా=యోగసంస్కృత బుద్ధిచే, ప్రతీష్యా=జగత్కారణమని నిశ్చయించిరి.

తాత్పర్యము : ''తస్యాన్తర్మనసి కామః సమవర్తత, ఇదం సృజేయమ్-'' అని బ్రాహ్మణము కలదు. జగత్సృష్టిసమయమందు 'ఈ జగత్తును సృష్టింతును' అనెడి కామము ప్రజాపతి కావిర్భవించెను. ప్రజాపతియొక్క మనస్సునం దే కామరూప ముండెనో, కామరూపమైన యది కార్యభూత జగత్తునకు కారణముగా కారణభూత ప్రజాపతియం దున్నదని విద్వాంసులు తమ తమ హృదయములందు యోగసంస్కృత బుద్ధిచేత తెలిసికొనిరి. ప్రజాపతియొక్క కామమే సృష్టికారణము కనుక, అవ్యక్త మగుటవలన కారణ మసత్తని చెప్పఁబడుచున్నది. కార్యమైన జగత్తు వ్యక్త మగుటవలన అసత్తని చెప్పఁబడుచున్నది. ''కామో భూతస్య,'' ''కామస్తదగ్రే'' అను నీ మంత్రద్వయము దివ్యేష్టులందలి ద్వితీయేష్టియందు యాజ్యానువాక్యా రూపమున వినియోజనీయము. కనుకనే ''కామో భూతస్య,'' ''కామస్తదగ్రే'' అను ప్రతీకద్వయ మిచట ఆమ్నాతమైనది. ఇది షడ్వింశతి ఋక్కు.

27. మంత్రము :త్వయా మన్యో సరథమారుజన్తః । హర్షమాణాసో ధృషతా మరుత్వః । తిగ్మేషవ ఆయుధా సఙ్గృభాయన్తః। ఉపప్రయన్తి నరో అగ్నిరూపాః (౧౦), ఇతి ।

అర్థము : మరుత్వః=వేగయుక్తమైన, హే మన్యో!=ఓ క్రోధమా!, సరథమ్=రథ సహితుఁడైన శత్రువును, ఆరుజన్తః=అంతటను హింసించువారును, హర్షమాణాసః=శత్రువధచే హర్షయుక్తులును, ధృషతాః=

ధార్ష్ట్యయుక్తులును, తిగ్మేషవః=తీక్ష్ణబాణయుక్తులును, ఆయుధా(ని)=ఆయుధములను, సంశిశానాః=బాగుగ పదునుకలవిగాc జేయుచున్నవారును, అగ్నిరూపాః=అగ్నివలె నుగ్రరూపులునగు, నరః=నరులు, త్వయా=నీచే, ప్రేరితాః=ప్రేరణ చేయcబడినవారై, ఉపప్రయన్తి=యుద్ధ సమీపమును పొందు చున్నారు.

తాత్పర్యము : మరుత్వ శబ్దమునకు లక్షణచే వేగమని యర్థము. ఓ క్రోధమా! 'సరథ మారుజన్తః' ఇత్యాది విశేషణ విశిష్టులైన నరులు నీచే ప్రేరితులై యుద్ధసమీపమునకుc బోవుచున్నారు. ఇది సప్తవింశతి ఋక్కు.

28. మంత్రము : **మన్యుర్భగో మన్యురేవాఽఽస దేవః। మన్యుర్హోతా వరుణో విశ్వవేదాః । మన్యుం విశ ఈడతే దేవయన్తీః ।**

పాహి నో మన్యో తపసా శ్రమేణ, ఇతి ।

అర్థము : భగః=భగ నామక (సూర్య) దేవుcడు, మన్యుః=క్రోధ స్వరూపుcడు. దేవః=ఇంద్రాది రూపుcడైన దేవుcడు, మన్యుః ఏవ ఆస=క్రోధ స్వరూపుcడే ఆయెను. హోతా=దేవతల నాహ్వానించునట్టి యగ్ని దేవుcడు, మన్యుః=క్రోధ స్వరూపుcడు. విశ్వవేదాః=సర్వజ్ఞుడైన, వరుణః=వరుణ దేవుcడు, మన్యుః=క్రోధస్వరూపుcడు, దేవయన్తీః=దేవతలను కోరుచున్న, విశః=ప్రజలు, మన్యుమ్=(క్రోధాభిమాని దేవుని) క్రోధమును, ఈడతే=స్తుతించుచున్నారు. హే మన్యో!=ఓ క్రోధమా! (ఓ క్రోధాభిమాని దేవా!), శ్రమేణ=శ్రమహేతువైన, తపసా=తపస్సుతో, (యుక్తాన్=కూడిన,) నః=మమ్ము, పాహి=రక్షించుము.

తాత్పర్యము : ఇచట క్రోధాభిమానియగు దేవుcడు భగాది రూపమున ప్రశంసించcబడినాcడు. భగేంద్రాది దేవతలు క్రోధ స్వరూపులు. అగ్ని దేవతల నాహ్వానించుcను. వరుణుcడు సర్వజ్ఞుcడు. దేవతలను కోరుచున్న ప్రజలు క్రోధమును స్తుతించుచున్నారు. ఓ క్రోధమా! శ్రమహేతువైన తపస్సుతోc గూడియున్న మమ్ము రక్షించుము. భగాది దేవతలు క్రోధాధీన వృత్తి కలవాc రగుటవలన ఆ భగాదులకు మన్యురూపత్వము చెప్పcబడినది. పూర్వమంత్రము, ఈ మంత్రమును మన్యుదేవతాక కర్మయందు వినియోజనీయములు. అట్టి మన్యుదేవతాకమైన కర్మము నరమేధమునందు ''మన్యవే కయస్తాపమ్'' అని నరమేధమందు వినcబడుచున్నది. ఇది అష్టావింశతి ఋక్కు.

29. మంత్రము : **త్వమగ్నే వ్రతభృచ్ఛుచిః । దేవాగ్ం ఆసాదయా ఇహ। అగ్నే హవ్యాయ వోఢవే, ఇతి ।**

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు, వ్రతభృత్=అనుష్ఠీయమాన కర్మపోషకుcడవు. శుచిః=శుద్ధుcడవు. (అతః ఏవ=కనుకనే,) దేవాన్=దేవతలను, ఇహ=ఈ కర్మయందు, ఆసాదయ=తెచ్చి స్థాపించుము. హే అగ్నే!=ఓ యగ్నీ!, హవ్యాయ వోఢవే=హవిస్సులను వహించుటకై, (దేవానాం సాదనం కురు=దేవతలకు స్థాపనమును చేయుము).

తాత్పర్యము : ఓ యగ్నీ! నీవు అనుష్ఠింపcబడుచున్న కర్మను పోషించువాcడవు. మఱియు శుద్ధుcడవు. కనుకనే దేవతల నీ కర్మయందు తీసికొనివచ్చి స్థాపించుము. ఓ యగ్నీ! హవిస్సులను వహించుటకై దేవతలకు స్థాపనమును జేయుము. ఇది ఏకోనత్రింశ ఋక్కు.

30. మంత్రము :**వ్రతా ను బిభ్రద్వ్రతపా అదాభ్యః । యజ్ఞానో దేవాగ్ం అజరః సువీరః । దధద్రత్నాని సువిదానో అగ్నే ।**

గోపాయ నో జీవసే జాతవేదః (౧౧), ఇతి ।

జిఘాగ్ంస్యమిత్రా జఘన్వానీడతే సర్వా అగ్ంహసో వాతో హ్యదే రాజత్యగ్నిరూపాః సువిదానో అగ్న ఏకం చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకే ప్రథమోఽనువాకః ॥౧ ॥

అర్థము : జాతవేదః=జాతమైన సర్వజగత్తు నెఱిఁగిన, హే అగ్నే!=ఓ యగ్నీ!, వ్రతా (ని)ను=కర్మలనైతే, బిభ్రత్=ధరింపఁజేయుచు, వ్రతపాఃకర్మలను పాలించువాఁడవును, అదాభ్యఃఎవనిచేతను తిరస్కరింపఁదగనివాఁడవును, దేవాన్=దేవతలను, యజ్ఞానఃపూజించుచున్నవాఁడవును, అజరాఃజరారహితుఁడవును, సువీరఃమంచి సంతానము నొసఁగువాఁడవును, రత్నాని=మణి ముక్తాదులను, దధత్=ధరించుచు, సువిదానఃబాగుగ నెఱిఁగినవాఁడవునగు, త్వమ్=నీవు, నఃమమ్ము, జీవసే=జీవనముకొఱకు, గోపాయ=రక్షించుము.

తాత్పర్యము : జాతమైన జగత్తు నెఱిఁగిన యో యగ్నీ! నీవు మమ్ము జీవనముకొఱకు రక్షించుము. నీవు కర్మల నవశ్యము ధరింపఁజేయుచు నా కర్మలను పాలించుచున్నవాఁడవు. ఎవరిచేతను తిరస్కరింపఁదగినవాఁడవు కావు. దేవతలను పూజించుచున్నవాఁడవు. ముదిమి లేనివాఁడవు. శోభనాపత్య ప్రదుఁడవు. మణి ముక్తాది రత్నములను ధరించుచున్నవాఁడవు. అభిజ్ఞుఁడవు. ఈ యేకోనత్రింశతి, త్రింశతి ఋక్కులు రెండును అశ్రుపాత పాయశ్చిత్తేష్టియందలి ఔపవసథ్య నామకాహస్సునందు యాజ్యానువాక్యా రూపమున వినియోజనీయములని ఆపస్తంబులు ''అగ్నయే వ్రతభృదష్టాకపాలం యద్యార్తిజమృతు కుర్యాత్త్వమగ్నే వ్రతభృచ్ఛుచిః'' అను సూత్రమునఁజెప్పిరి. అపత్యము=సంతానము.

ప్రథమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకే

ద్వితీయోఽనువాకః

1. మంత్రము : **చక్షుషో హేతే మనసో హేతే । వాచో హేతే బ్రహ్మణో హేతే । యో మా కఘాయురభిదాసతి । తమగ్నే మేన్యా కమేనిం కృణు, ఇతి ।**

అర్థము : (హే అగ్నే!=ఓ యగ్నీ!, యః=ఏ శత్రువు, మామ్=నన్ను, అభిచరతి=హింసించుచున్నాడో, తస్య=ఆ శత్రువుయొక్క, చక్షుషః=చక్షువునకు, హేతిః=ఆయుధము, త్వమ్=నీవు, అసి=అగుచున్నావు.) హే చక్షుషః హేతే!=శత్రు చక్షువున కాయుధమైన యో యగ్నీ, హే మనసః హేతే!=శత్రు మనస్సున కాయుధమైన యో యగ్నీ!, హే వాచః హేతే!=శత్రు వాక్కున కాయుధమైన యో యగ్నీ!, బ్రహ్మణః హేతే!=శత్రు ప్రాణమున కాయుధమైన యో యగ్నీ!, తాదృశః యః=అటువంటి యే శత్రువు, అఘాయుః=అనిష్టమును చేయ నిచ్ఛయించుచున్నవాడై, మా=నన్ను, అభిదాసతి=హింసించుచున్నాడో, తమ్=ఆ శత్రువును, మేన్యా=నీ క్రోధముచేత, అమేని=క్రోధరహితునిగా, కృణు=చేయుము.

తాత్పర్యము : ఓ యగ్నీ! నన్ను హింసించునట్టి శత్రువుయొక్క మనో వా క్ప్రాణములకు నీవు ఆయుధ మగుచున్నావు. అట్టి యాయుధమైన యో యగ్నీ! నా కనిష్టమును చేయ నిచ్ఛయించుచు హింసించునట్టి ఆ శత్రువును నీ క్రోధముచే క్రోధరహితునిగాc జేయుము. ఇచట మేని శబ్దము క్రోధ వాచి. ఇది ద్వితీయానువాకమునందు ఉపహోమ మంత్రములలో ప్రథమ ఋక్కు.

2. మంత్రము : **యో మా చక్షుషా యో మనసా । యో వాచా బ్రహ్మణా కఘాయు రభిదాసతి। తయా కగ్నే త్వం మేన్యా। అముమమేనిం కృణు, ఇతి ।**

అర్థము : యః=ఏ శత్రువు, మా=నన్ను, చక్షుషా=తన చక్షువుచేత, యః=ఏ శత్రువు, మనసా=మనస్సుచేతను, యః=ఏ శత్రువు, వాచా=వాక్కుచేతను, బ్రహ్మణా=ప్రాణముచేతను, అఘాయుః=పాపము నిచ్ఛయించుచు, అభిదాసతి=హింసించుచున్నాడో, హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు, తయా మేన్యా=ఆ నీ క్రోధముచే, అముమ్=ఈ శత్రువును, అమేనిమ్=క్రోధరహితునిగా, కృణు=చేయుము.

తాత్పర్యము : స్పష్టము. ఇది ద్వితీయానువాకమందు ఉపహోమ మంత్రములలో ద్వితీయ ఋక్కు.

3. మంత్రము : **యత్కించాసౌ మనసా యచ్చ వాచా । యజ్జైర్జుహోతి యజుషా హవిర్భిః (ం) । తన్మృత్యుర్నిర్బుక్తా సంవిదానః । పురా దిష్టాదాహుతీరస్య హన్తు, ఇతి ।**

అర్థము : అసౌ=ఈ (నా)శత్రువు, యత్ కించ=ఓ కొంచమో పాపము, మద్విషయే=నావిషయమున, మనసా=మనస్సుచే, కరోతి=చేయుచున్నాడో, చ=మఱియు, యత్=ఏ పాపము, వాచా=వాక్కుచేత, కరోతి, యజ్ఞైః=యజ్ఞములచేతను, హవిర్భిః=హవిస్సులచేతను, యజుషా=మంత్రముచేతను, జుహోతి=(నన్ను శాసించుటకై) హోమము చేయుచున్నాడో, తత్=ఆ సర్వమును, నిర్ఋత్యా=నిర్ఋతితో, సంవిదానః=ఐకమత్యమును పొందిన, మృత్యుః=మృత్యుదేవుడు, హన్తు=నశింపజేయుగాక. దిష్టాత్ పురా=శత్రువున కనుకూల దైవముయొక్క ప్రవృత్తికంటె బూర్వము, అస్య=ఈ శత్రువుయొక్క, ఆహుతీః=ఆహుతులను, హన్తు=నశింపజేయుగాక.

తాత్పర్యము : నా శత్రువు నావిషయమున మనస్సుచేతను, వాక్కుచేతను ఏ దురితమును చేయుచున్నాడో, యజ్ఞ హవిర్యజుస్సులచే నన్ను శాసించుటకై హోమము చేయుచున్నాడో, ఆ సమస్తమును నిర్ఋతితో నైకమత్యమును పొందిన మృత్యుదేవుడు నశింపజేయుగాక. శత్రువు ననుకూలముగా దైవము ప్రవర్తించుటకు పూర్వమే యీ శత్రువుయొక్క యాహుతిని నశింపజేయుగాక. ఇది ఉపహోమ మంత్రములలో తృతీయ ఋక్కు.

4. మంత్రము : **యాతుధానా నిర్ఋతిరాదు రక్షః। తే అస్య ఘ్నన్త్వనృతేన సత్యమ్। ఇన్ద్రేషితా అజ్యమస్య మథ్నన్తు। మా తత్సమృద్ధి యదసౌ కరోతి, ఇతి।**

అర్థము : యాతుధానాః=క్రూరములైన భూతవిశేషములు, నిర్ఋతిః=నిర్ఋతి యనెడి క్రూరదేవతయు, ఆదు=అనంతరము కూడ, రక్షః=రాక్షసజాతియు, అస్య=ఈ శత్రువుయొక్క, సత్యమ్=వ్యర్థముకానివిధముగ చేయబడిన కర్మను, అనృతేన=దుష్టవ్యాపారముచే (హవిరుపఘాతముచే), ఘ్నన్తు=నశింపజేయుదురుగాక. ఇన్ద్రేషితాః=యాతుధానాదులు, అస్య=ఈ శత్రువుయొక్క, ఆజ్యమ్=హవీరూపమైన ఆజ్యమును, మథ్నన్తు=కేశకీటాద్యశుచి ద్రవ్య మిశ్రణముచే దుష్టముగా జేయుదురు గాక. అసౌ=ఈ శత్రువు, యత్=దేనిని చేయుచున్నాడో, తత్=అది, మా సమృద్ధి=సమృద్ధము కాకుండుగాక.

తాత్పర్యము : క్రూరములైన భూతవిశేషములు, నిర్ఋతియను క్రూరదేవత, పిమ్మట రాక్షస జాతియు ఈ శత్రువు వ్యర్థముకానివిధముగ జేసిన కర్మను హవిరుపఘాత రూపమైన దుష్టవ్యాపారముచే నశింపజేయుదురు గాక. ఆ యాతుధానాదు లీ శత్రువుయొక్క హవీరూపమైన ఆజ్యమును కేశ కీటాద్యశుచి ద్రవ్యమిశ్రణముచే దుష్టమునుగా జేయుదురు గాక. ఈ శత్రువు చేసినది సమృద్ధము కాకుండుగాక. ఇది ఉపహోమ మంత్రములలో చతుర్థ ఋక్కు.

5. మంత్రము : **హన్మి తే కహం కృతగ్ం హవిః। యో మే ఘోర మచీకృతః। అపాఞ్చో త ఉభౌ బాహూ। అపనహ్యామ్యస్యమ్ (ఎ), ఇతి।**

అర్థము : (హే శత్రో!=ఓ శత్రూ!, యః త్వమ్=ఏ నీవు,) మే=నాకు (నన్నుఉద్దేశించి), ఘోరమ్=అభిచార రూపమైన ఘోర కర్మను, అచీకృతః=చేసితివో, హే శత్రో!=ఓ శత్రూ!, తే=నీయొక్క, కృతమ్=సంస్కృతమైన,

హవిః=హవిస్సును, అహమ్=నేను, (ఇన్ద్రేణ ప్రేషితైః భూతైః=ఇంద్రునిచే పంపఁబడిన భూతములచే,) హన్మి=నాశము చేయుచున్నాను. తే=నీయొక్క, ఉభౌ బాహూ=రెండు బాహువులను, అపాఙ్ఔ=వెనుకకు తిరుగునవిగా, కృత్వా=చేసి, అపనహ్యామి=దృఢముగ బంధించుచున్నాను. తే=నీయొక్క, ఆస్యమ్=ముఖమును, పృష్ఠతః కృత్వా=వెనుకకు తిరుగునదిగాఁ జేసి, అపనహ్యామి=బంధించుచున్నాను.

తాత్పర్యము : ఓ శత్రూ! నీవు నన్ను ఉద్దేశించి చేసిన అభిచార రూపమైన ఘోర కర్మను (సంస్కరించఁబడిన హవిస్సును) నేను ఇంద్ర ప్రేరితములైన భూతములచే నశింపఁజేయుచున్నాను. మఱియు, నీ రెండు బాహువులను, ముఖమును వెనుకకు త్రిప్పి బంధించుచున్నాను. ఇది పంచమ ఋక్కు.

6. మంత్రము : **అపనహ్యామి తే బాహూ । అపనహ్యామ్యాస్యమ్ । అగ్నేర్దేవస్య బ్రహ్మణా । సర్వం తే కవధిషం కృతమ్, ఇతి ।**

అర్థము : హే శత్రూ!, తే, బాహూ, అపనహ్యామి. తే, ఆస్యమ్, అపనహ్యామి. (అర్థము పూర్వ మంత్రోక్తమే.) అగ్నేః దేవస్య=అగ్నిదేవుని సంబంధియైన, బ్రహ్మణా=సూక్త (మంత్ర) రూప స్తోత్రముచేత, సర్వం కృతమ్=చేయఁబడిన సర్వ కర్మను, అవధిషమ్=నశింపఁజేసితిని.

తాత్పర్యము : ఓ శత్రూ! నీ రెండు బాహువులను ముఖమును వెనుకకు త్రిప్పి బంధించుచున్నాను. నీవు చేసిన సర్వకర్మను ఆగ్నేయ సూక్త రూప స్తోత్రముచేత నశింపఁజేసితిని. ఇది షష్ఠ ఋక్కు.

7. మంత్రము : **పురా కముష్య వషట్కారాత్ । యజ్ఞం దేవేషు నస్కృధి । స్విష్టమస్మాకం భూయాత్ । మా కస్మాన్నాపన్న రాతయః, ఇతి ।**

అర్థము : (హే అగ్నే!=ఓ యగ్నీ!,) ఆముష్య=ఈ శత్రువుయొక్క, వషట్కారాత్=వషట్కారముకంటె, పురా=పూర్వము, నః=మాయొక్క, యజ్ఞమ్=యజ్ఞమును, దేవేషు=దేవతలందు, కృధి=స్థాపించుము. అస్మాకమ్=మాయొక్క, (యజ్ఞకర్మ=యజ్ఞకర్మము,) స్విష్టమ్=బాగుగఁ జేయఁబడినది, భూయాత్=అగుఁగాక. అరాతయః=శత్రువులు, అస్మాన్=మమ్ము, మా ప్రాపన్=పొందకుందురు గాక.

తాత్పర్యము : యజ్ఞకర్మమందు 'వషట్' అని యుచ్చరించుచు హోమము చేయుచుందురు. ఓ యగ్నీ! శత్రువు అభిచార హోమము చేయఁబోవుచు 'వషట్' అని యుచ్చరించుటకు పూర్వమే మా యజ్ఞమును దేవతలందు స్థాపించుము. మా యజ్ఞకర్మము స్విష్ట మగుఁగాక. శత్రువుయొక్క కర్మ స్విష్టము కాకుండుఁగాక. మఱియు శత్రువులు మమ్ముచేరకుందురు గాక. ఉపహోమ మంత్రములలో నిది సప్తమ ఋక్కు.

8. మంత్రము : **అన్తి దూరే సతో అగ్నే । భ్రాతృవ్యస్యాభిదాసతః (ఽ) । వషట్కారేణ వజ్రేణ । కృత్యాగ్ం హన్మి కృతామహమ్, ఇతి ।**

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, అన్తి వా=సమీపమునందుc గాని, దూరే వా=దూరమునందుc గాని, అభిదాసతః=హింసించుచు, సతః=ఉంటున్న, భ్రాతృవ్యస్య=నా శత్రువుయొక్క, కృతాం కృత్యామ్=ఉత్పాదితమైన సంహారక దేవతను, అహమ్=నేను, వషట్కారేణ వజ్రేణ=వషట్కార వజ్రముచేత, హన్మి=నశింపcజేయుచున్నాను.

తాత్పర్యము : ఓ యగ్నీ! సమీపమునc గాని, దూరమునc గాని హింసించుచు ఉంటున్న నా శత్రువు చేయు నభిచార హోమమునc బుట్టిన సంహారకదేవతను నేను వషట్కారవజ్రాయుధముచే నశింపc జేయుచున్నాను. ఉపహోమ మంత్రములలో నిది అష్టమ ఋక్కు.

9. మంత్రము : **యో మా నక్తం దివా సాయమ్। ప్రాతశ్చాహ్నో నిపీయతి। అప్రాతమిన్ద్ర వజ్రేణ। భ్రాతృవ్యం పాదయామసి, ఇతి।**

అర్థము : యః=ఏ శత్రువు, నక్తమ్=రాత్రియందు, దివా=పగటియందు, అహ్నః=దినమయొక్క, సాయమ్=సాయంకాలమున, ప్రాతశ్చ=ప్రాతఃకాలమునను, మా=నన్ను, నిపీయతి=బాధించుచున్నాcడో, హే ఇన్ద్ర!=ఓ ఇంద్రా!, తం భ్రాతృవ్యమ్=ఆ శత్రువును, వజ్రేణ=వజ్రాయుధముచే, ఛిత్వా=ఛేదించి, పాదయామసి=పడవేసినవాcడ వగుచున్నావు.

తాత్పర్యము : ఓ యింద్రా! అహోరాత్రములందు, సాయం ప్రాతఃకాలములందును నన్ను బాధించుచున్న శత్రువును నీ వజ్రాయుధముచే ఛేదించి పడవేసినవాcడ వగుచున్నావు. ఉపహోమ మంత్రములలో నిది నవమ మంత్రము. ఈ తొమ్మిది మంత్రములను ఈ విధముగనే 'యజేతాభిచర్యమాణః' ఇత్యాదులైన యిష్టులందు అగ్ని హోత్రార్థములుగా వినియోగించవలెను.

10. మంత్రము : **ఇన్ద్రస్య గృహోకసి తం త్వా। ప్రపద్యే సగుః సాశ్వః। సహయన్మే అస్తి తేన, ఇతి।**

అర్థము : హే ఆదిత్య మణ్డల!=ఓ సూర్యమండలమా!, త్వమ్=నీవు, ఇన్ద్రస్య=ఆదిత్యునకు, గృహః=నివాస స్థానము, అసి=అగుచున్నావు. తమ్=(అటువంటి) ఆ, త్వా=నిన్ను, అహమ్=నేను, సగుః=గో సహితుcడను, సాశ్వః=అశ్వ సహితుcడనునై, మే=నాకు, యత్ అన్యత్ అస్తి=ఇతర వస్తువేది కలదో, తేన సహ=దానితోcగూడ, ప్రపద్యే=పొందుచున్నాను (నీయందు ప్రవేశించుచున్నాను).

తాత్పర్యము : ఇచట ఇంద్ర శబ్దము 'ఇది=పరమైశ్వర్యే' అను ధాతువునుండి పుట్టుటవలన పరమైశ్వర్య యోగమువలన ఆదిత్యార్థకము. ఓ ఆదిత్య మండలమా! నీవు ఆదిత్యునకు నివాస స్థాన మగుచున్నావు. అటువంటి నిన్ను నేను గవాశ్వాది సహితుcడనై పొందుచున్నాను. నీయందు ప్రవేశించుచున్నానని యర్థము. ఈ మంత్రము ఆత్మ రక్షణమునందు వినియోగింపcదగినది. ఇది ఉపహోమ మంత్రములలో దశమ ఋక్కు.

11. మంత్రము : **ఈడే అగ్నిం విపశ్చితమ్ (౪)। గిరా యజ్ఞస్య సాధనమ్। శ్రుష్టీవానం ధితావానమ్, ఇతి।**

అర్థము : విపశ్చితమ్=అభిజ్ఞుడును, యజ్ఞస్య సాధనమ్=హోమాధారకుc డగుటచే యజ్ఞనిష్పాదకుడును, ప్రుష్టీవానమ్=అన్నవంతుడును, ధితావానమ్=ధారణవంతుడునగు, అగ్నిమ్=అగ్నిని, గిరా=వాక్కుచే, ఈడే=స్తుతించుచున్నాను.

తాత్పర్యము : యథోక్త విశేషణ విశిష్టుడైన అగ్నిని వాక్కుచే స్తుతించుచున్నాను. ''గిరా చ ప్రుష్టిః'' ఇత్యాది స్థలములందు ప్రుష్టిపదము అన్నపరముగా ప్రయుక్త మైనది. ఉపహోమ మంత్రములలో నిది యేకాదశ ఋక్కు.

12. మంత్రము : అగ్నే శకేమ తే వయమ్ । యమే దేవస్య వాజినః । అతి ద్వేషాగ్ంసి తరేమ, ఇతి ।

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, వాజినః=గుఱ్ఱములను, దేవస్య=దేవుడవైన, తే=నీకు, యమే=ఒసగుటయందు (దానము చేయుటయందు), శకేమ=శక్తుల మగుదుము. తేన=ఆ దానముచేత, ద్వేషాంసి=శత్రువులను, అతితరేమ=అతిక్రమింతుము.

తాత్పర్యము : ఓ యగ్నీ! దేవుడవైన నీకు గుఱ్ఱములను దానము చేయుటలో సమర్థుల మగుదుము. ఆ దానముచే మేము శత్రువుల నతిక్రమింతుము. ఇచట ణములంతమైన యమ శబ్దము దానవాచి. ఉపహోమ మంత్రములలో నిది ద్వాదశ ఋక్కు.

13. మంత్రము : అవతం మా సమనసా సమోకసా । సచేతసా సరేతసా । ఉభౌ మామవతం జాతవేదసా । శివౌ భవత మద్య నః, ఇతి ।

అర్థము : (హే అగ్నీ!=ఓ ఉభయాగ్నులారా!, యువామ్=మీ రుభయులు,) సమనసా=సమాన మనస్కులును, సమోకసా=సమానస్థానము కలవారును, సచేతసా=సమాన జ్ఞానము కలవారును, సరేతసా=ఏక కర్మ ప్రవర్తకులును, (భూత్వా=అయి,) మా=నన్ను, అవతమ్=రక్షించుcడు. హే జాతవేదసా!=అటువంటి జాతవేదసులారా!, ఉభౌ=మీ రుభయులు, మామ్=నన్ను, అవతమ్=రక్షించుcడు. అద్య=ఈ కర్మయందు, నః=మమ్ముc గూర్చి, శివౌ=శాంతులు, భవతమ్=కండు.

తాత్పర్యము : ఇచట సంబోధించcబడిన యగ్నులలో ఆహవనీయాగ్ని ఒక యగ్ని. ఆ యాహవనీయమునందు తీసికొనిరాcబడిన నూతన మథితాగ్ని మఱియొక యగ్ని. అటువంటి ఓ యుభయాగ్నులారా! మీరు సమాన మనస్కులును (పరస్పర ప్రీతి యుక్తులును), సమాన స్థానవంతులును (ఒక చోట నివసించుచున్నవారును, సమానజ్ఞానులును, ఏకకర్మ ప్రవర్తకులును అయి నన్ను రక్షించుcడు. ఓ జాతవేదసులారా! మీ రుభయులు ఈ కర్మయందు మావిషయమున శాంతులు కండు. ఈ మంత్రమును ఆహవనీయాగ్ని మథితాగ్నుల మేళనమందు వినియోగించవలెను. ఇది ఉపహోమ మంత్రములలో త్రయోదశ ఋక్కు.

14. మంత్రము : స్వయం కృణ్వానః సుగమప్రయావమ్ (ఋ) । తిజ్మశృఙ్గో వృషభః శోశుచానః । ప్రత్నగ్ం సధస్థమనుపశ్య మానః । ఆ తస్తు మగ్నిర్ద్విvyం తతాన, ఇతి ।

అర్థము : సుగమ్=సుఖముగవెళ్లుటకు శక్యమైన, అప్రయావమ్=ప్రమాదరహిత మార్గమును, స్వయమ్=స్వయముగ, కృణ్వానఃc=చేయుచున్నవాcడును, తిజ్మశృఙ్గఃc=తీక్ష్ణ జ్వాలలు కలవాcడును, వృషభఃc=కోరికలను వర్షించువాcడును, శోశుచానఃc=అత్యంతము దీపించుచున్నవాcడును, ప్రత్నమ్=చిరకాల సిద్ధమును, సధస్థమ్=సర్వదేవతలకు సహావస్థాన యోగ్యమునైన ఆహవనీయాయతనమును, అనుపశ్యమానఃc=నిరంతరము చూచుచున్నవాcడునగు, అయమ్ అగ్నిఃc=ఈ యగ్ని, దివ్యమ్=ద్యులోకమునం దున్నదియు, తస్తమ్=విస్తరించుచున్నదియునగు యజ్ఞమును, ఆతతాన=అంతటను విస్తరింపcజేసెను.

తాత్పర్యము : ఈ యగ్ని ద్యులోకమునందనుష్ఠించcబడుచున్న యజ్ఞము నంతటను విస్తరింపcజేసెను. ఈ యగ్ని సుఖముగc బోవుటకు శక్యమైన ప్రమాద రహిత మార్గమును స్వయముగc జేయుచున్నవాcడు. తీక్ష్ణములైన జ్వాలలు కలవాcడు. కోరికల నొసcగువాcడు. ఎక్కువగ దీపించుచున్నవాcడు. చిరకాల సిద్ధమును, సర్వదేవతలు కలసియుండుటకు యోగ్యమునైన ఆహవనీయ స్థానమును నిరంతరము చూచుచున్నవాcడు. ఉపహోమ మంత్రములలో నిది చతుర్దశ ఋక్కు.

15. మంత్రము : **త్వం నస్తన్తురుత సేతురగ్నే । త్వం పన్థా భవసి దేవయానఃc । త్వయా Kగ్నే పృష్ఠం వయమారుహేమ ।**

అథా దేవైఃc సధమాదం మదేమ, ఇతి ।

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు, నఃc=మాకు, తన్తుఃc=అవిచ్ఛిన్న యజ్ఞము, అసి=అగుచున్నావు. ఉత=మఱియు, సేతుఃc=అనుష్ఠాన మర్యాదలకు సాంకర్యము లేకుండుటకై సేతువువలె వివారకుcడవు, అసి=అగుచున్నావు. తథా=ఆ విధముగ, త్వమ్=నీవు, దేవయానఃc పన్థాఃc=దేవతలచే వెళ్లుటకు యోగ్యమైన మార్గము, అసి=అగుచున్నావు. త్వయా=నీ (యనుగ్రహము)చే, వయమ్=(యజమానులమైన)మేము, పృష్ఠమ్=స్వర్గమునందలి ఉపరిభాగమును, ఆరుహేమ=అధిష్ఠింతుము. అథా (థ)=అనంతరము, దేవైఃc=దేవతలతో, సధమాదమ్=కలసి ఒకవిధమైన సంతోషము కలుగువిధముగ, మదేమ=సంతోషింతుము.

తాత్పర్యము : ఓ యగ్నీ! నీవు మాకు అవిచ్ఛిన్న యజ్ఞ మగుచున్నావు. మఱియు అనుష్ఠాన మర్యాదలకు సాంకర్యము కలుగకుండుటకై సేతువువలె వివారకుcడ వగుచున్నావు. ఆ విధముగ నీవు దేవతలు పోవుటకు యోగ్యమైన మార్గ మగుచున్నావు. మార్గ సాధన మగుటవలన తద్రూపత్వము చెప్పcబడినది. అనంతరము అచటc గల దేవతలతోc గూడ కలసి ఒకవిధమైన సంతోషము కలుగువిధముగ సంతోషించెదము. ఈ **14, 15** మంత్రములు ప్రాయశ్చిత్తేష్టియందు యాజ్యానువాక్యా రూపమున వినియోగింపcదగినవని సూత్రకారుcడు చెప్పియుండెను. ఉపహోమ మంత్రములలో నిది పంచదశ ఋక్కు.

16. మంత్రము : **ఉదుత్తమం ముముగ్ధి నఃc । వి పాశం మధ్యమం చృత । అవాధమాని జీవసే (ఒ), ఇతి ।**

అర్థము : హే వరుణ!=ఓ వరుణదేవా!, నఃc=మాయొక్క, ఉత్తమం పాశమ్=నీదియైన ఉత్తమ పాశమును, ఉన్ముముగ్ధి=ఉత్కర్షముగ విడువుము. మధ్యమం పాశమ్=మధ్యమ పాశమును, విచృత=వేఱుచేయుము. జీవసే=మా జీవనముకొఱకు, అధమాని=అధమములైన బంధనములను, అవచృత=విశేషముగ నశింపcజేయుము.

తాత్పర్యము : ఓ వరుణదేవా! నీదియైన మాయొక్క ఉత్తమ పాశము నుత్కర్షముగ విడువుము. మధ్యమ పాశమును వేఱుచేయుము. మా జీవనముకొఱకు అధమములైన బంధనములను విశేషముగ నశింపఁజేయుము. ఈ మంత్రమును బంధనమోక్షమునందు వినియోగింపవలెను. ఉపహోమ మంత్రములలో నిది షోడశ ఋక్కు.

17. మంత్రము :వయగ్ం సోమ వ్రతే తవ । మనస్తనూసు బిభ్రతః । ప్రజావన్తో అశీమహి, ఇతి ।

అర్థము : హే సోమ!=ఓ సోమదేవా!, తవ=నీయొక్క, వ్రతే=కర్మయందు, వయమ్=మేము, (వర్తమానాఃఉంటున్నవారమై,) తనూసు=శరీరములందు, మనఃమనస్సును, బిభ్రతఃధరించుచున్నవారమును, ప్రజావన్తఃపుత్ర పౌత్రాది ప్రజలతోఁ గూడినవారమునై, అశీమహి=భోగముల ననుభవించుదుము గాక.

తాత్పర్యము : ఓ సోమదేవా! నీ కర్మయందు మేము ఉంటున్నవారమై శరీరములందు మనస్సును విచారక్షమముగ ధరించుచున్నవారమును, పుత్ర పౌత్రాది రూప ప్రజావంతులము నగుచు భోగముల ననుభవింతుము గాక. ఉపహోమ మంత్రములలో నిది సప్తదశ ఋక్కు. అగ్న్యుపస్థానమునందు ముఖమార్జనమున ఈ మంత్రమును వినియోగించవలెనని 'అశీమహీతి ముఖం విమృష్టే' అను సూత్రమున సూత్రకారుఁడు విశదీకరించెను.

18. మంత్రము :ఇన్ద్రాణీ దేవీ సుభగా సుపత్నీ । ఉదగ్ంశేన పతివిద్యే జిగాయ । త్రిగ్ంశదస్యా జఘనం యోజనాని ।

ఉపస్థ ఇన్ద్రగ్ం స్థవిరం బిభర్తి, ఇతి ।

అర్థము : ఇన్ద్రాణీ=ఇంద్రుని భార్యయగు, దేవీ=ద్యోతమానయైన శచీదేవి, సుభగా=సౌభాగ్య యుక్తయు, సుపత్నీ=శోభన పతి యుక్తయు నగుచు, పతివిద్యే సతి=పతిలాభము (స్నేహము) కలుగుచుండఁగా, అంశేన=సేనయొక్క యేకదేశముచేతనే, ఉజ్జిగాయ=శత్రువు నుత్కర్షముగ జయించెను. అస్యాఃఇటువంటి యింద్రాణియొక్క, జఘనమ్=పృష్ఠభాగవర్తియైన సైన్యము, వింశత్ యోజనాని=ఇరువది యోజనములను, వ్యాప్య అవతిష్ఠతే= వ్యాపించి యుంటున్నది. సేయమ్=అటువంటి యీ యింద్రాణి, స్థవిరమ్=స్థైర్యయుక్తుఁడైన (నిర్భయుఁడైన), ఇన్ద్రమ్=ఇంద్రుని, ఉపస్థే=సేనాముఖమునందు, బిభర్తి=నిలువఁబెట్టుచున్నది.

తాత్పర్యము : ఇంద్రపత్నియగు శచీదేవి సౌభాగ్యవతి. శోభన పతితోఁగూడియుండునది. అట్టి యింద్రాణి పతిస్నేహముండఁగా సేనలోని ఒక భాగముచేతనే శత్రువు నుత్కర్షముగ జయించెను. ఇటువంటి యింద్రాణియొక్క వెనుకభాగమునఁ గల సైన్యము ఇరువది యోజనములవఱకు వ్యాపించియున్నది. అట్టి యీ యింద్రాణి స్థైర్యవంతుఁడైన యింద్రుని (స్వపతిని) సేనాముఖమునందు ఉంచినది. ఉపహోమ మంత్రములలో నిది అష్టాదశ ఋక్కు.

19. మంత్రము :సేనా హ నామ పృథివీ ధనంజయా । విశ్వవ్యచా అదితిః సూర్యత్వక్ । ఇన్ద్రాణీ దేవీ ప్రాసహా కదానా

(ఽ) । సా నో దేవీ సుహవా శర్మ యచ్ఛతు, ఇతి ।

అర్థము : సేనా హ నామ=అత్యంతము ప్రసిద్ధమైన దేవతల సేన, పృథివీ=విస్తీర్ణమైనది. ధనంజయా=శత్రు ధనమును జయించుటకు సమర్థ మైనది. విశ్వవ్యచాః=సర్వవ్యాపిని. అదితిః=అఖండనీయము. సూర్యత్వక్=సూర్యునివలె నుజ్వల రూపము కలది. (తయా యుక్తా=ఆ సేనతోc గూడిన,) ఇన్ద్రాణీ దేవీ=శచీదేవి, ప్రసహా=ప్రకృష్టమైన బలముతో, ఆదదానా=శత్రు ధనమును తీసికొనుచున్నదై, వర్తతే=ఉంటున్నది. సా=అటువంటి, దేవీ=ఇంద్రాణి దేవి, సుహవా=సుఖముగ నాహ్వానించుటకు శక్యమై, నః=మాకొఱకు, శర్మ=సుఖమును, యచ్ఛతు=ఒసగుcగాక.

తాత్పర్యము : దేవతల సేన ప్రసిద్ధ మైనది. అట్టి సేనతోc గూడిన యింద్రాణి దేవి ప్రకృష్టమైన బలముతో శత్రు ధనమును తీసికొనుచు నుంటున్నది. దేవతల సేన విస్తీర్ణమైనది. శత్రు ధనమును జయించుటకు సమర్థమైనది. సర్వవ్యాపిని. అఖండనీయము. సూర్యునివలె నుజ్జ్వల రూపము కలది. ఆ యింద్రాణీదేవి సుఖముగ నాహ్వానించుటకు శక్యమై మాకు సుఖము నొసగుcగాక. ఈ 18, 19 ఋక్కులు రెండును 'ఇన్ద్రాణ్యై చరుం నిర్వపేత్' అను చోట వికల్పితములైన యాజ్యానువాక్యలని గ్రహించవలెను. ఉపహోమ మంత్రములలో నిది యేకోన వింశతి ఋక్కు.

20. మంత్రము :ఆ త్వా కహార్షమన్తరభూః । ధ్రువస్తిష్ఠావిచాచలిః । విశస్త్వా సర్వా వాఞ్ఛన్తు । మా త్వద్రాష్ట్ర మధిభ్రశత్, ఇతి ।

అర్థము : (శత్రుభిః అపరుద్ధః, అపరుధ్యమానః వా హే రాజన్!=శత్రువులచే నిరోధించcబడినవాcడవు, లేదా - నిరోధించc బడుచున్న ఓ రాజా!) త్వా=నిన్ను, ఆహార్షమ్=స్వకీయ రాజ్యమునందు తీసికొనివచ్చితిని. అన్తః అభూః=ఆ రాజ్యమునం దంతర్భూతుcడవు కమ్ము. (తత్ర=ఆ రాజ్యమునందు,) ధ్రువః=స్థిరుcడ వగుచు, అవిచాచలిః=చలన రహితుcడవై, తిష్ఠ=ఉండుము. సర్వాః విశః=సర్వ ప్రజలు, త్వా=నిన్ను, వాఞ్ఛన్తు=కోరుదురు గాక. ఇదం రాష్ట్రమ్=ఈ రాష్ట్రము, త్వత్ అధి=నీనుండి, మా భ్రంశత్=భ్రష్టము కాకుండుcగాక.

తాత్పర్యము : శత్రువులచే నపరుద్ధుcడవైన, లేదా-అవరోధించcబడుచున్న యో రాజా! నిన్ను నీ రాజ్యమునందు తీసికొనివచ్చితిని. ఆ రాజ్యమునం దంతర్భూతుcడ వగుము. ఆ రాజ్యమునందు స్థిరుcడ వగుచు చలన రహితుcడవై యుండుము. సర్వ ప్రజలు నిన్ను వాంఛింతురు గాక. నీనుండి రాష్ట్రము భ్రష్టము కాకుండుcగాక. ఉపహోమ మంత్రములలో నిది వింశతి ఋక్కు.

21. మంత్రము :ధ్రువా ద్యౌర్ధ్రువా పృథివీ । ధ్రువం విశ్వమిదం జగత్ । ధ్రువా హ పర్వతా ఇమే । ధ్రువో రాజా విశామయమ్, ఇతి ।

అర్థము : ద్యౌః=దివి, ధ్రువా=స్థిర మైనది. పృథివీ=భూమి, ధ్రువా. ఇదం విశ్వం జగత్=ఈ సర్వ జగత్తు, ధ్రువమ్=స్థిర మైనది. ఇమే=ఈ, పర్వతాః=పర్వతములు, ధ్రువాః హ=స్థిరములు కదా! తథా=ఆ విధముగ, అయం రాజా=ఈ రాజు, విశామ్=ప్రజలకు, ధ్రువః=స్థిరుcడు, భవతు=అగుcగాక.

తాత్పర్యము : లోకమునందు పృథివ్యాదులు స్థిరములై యున్నవిధముగ, ఈ రాజు ప్రజలకు స్థిరుcడై యుండుcగాక. ఉపహోమ మంత్రములలో నిది యేకవింశతి ఋక్కు.

22. మంత్రము :**ఇహైవైధి మా వ్యథిష్ఠాः (౮) । పర్వత ఇవావిచాచలిः । ఇన్ద్ర ఇవేహ ధ్రువస్తిష్ఠ । ఇహ రాష్ట్రము ధారయ, ఇతి ।**

అర్థము : (హే రాజన్!=ఓ రాజా!,) ఇహైవ=ఈ రాష్ట్రమునందే, ఏధి=స్థిరుఁడవు కమ్ము. మా వ్యథిష్ఠాः=వ్యథను (భయమును) పొందకుము. పర్వతः ఇవ=పర్వతమువలె, అవిచాచలిः=చలన రహితుఁడవు, భవ=అగుము. ఇన్ద్రः ఇవ=ఇంద్రుఁడువలె, ఇహ=ఈ రాష్ట్రమునందు, ధ్రువः తిష్ఠ=స్థిరుఁడవుగా నుండుము. ఇహ = ఈ రాష్ట్రమునందు, (స్థిత్వా=ఉండి,) రాష్ట్రమ్ ఉ=సర్వ రాష్ట్రమును కూడ, ధారయ=పోషించుము. 'ఏధి'. ఇది 'అస=భువి' అను ధాతువునకు లోట్టునందు మధ్యమపురుషైకవచన రూపము.

తాత్పర్యము : స్పష్టము. ఉపహోమ మంత్రములలో నిది ద్వావింశతి ఋక్కు.

23. మంత్రము :**అభితిష్ఠ పృతన్యతः । అధరే సన్తు శత్రవः । ఇన్ద్ర ఇవ వృత్రహా తిష్ఠ । అపः క్షేత్రాణి సంజయన్, ఇతి ।**

అర్థము : (హే రాజన్!=ఓ రాజా!, త్వమ్=నీవు,) పృతన్యతः=విరోధి సేనను తనకు కోరునట్టి విరోధులను, అభితిష్ఠ=నిగ్రహించి, తిష్ఠ=స్థిరుఁడవగుము. శత్రవः=శత్రువులు, అధరే=నీకంటె అధోభాగమున (నీచులుగా), సన్తు=ఉందురు గాక. అపः=సస్యోపకారకములైన జలములను, క్షేత్రాణి=క్షేత్రములను, సంజయన్=బాగుగ జయముచే సంపాదించుచు, ఇన్ద్రः ఇవ=ఇంద్రుఁడువలె, వృత్రహా=శత్రుఘాతివై, తిష్ఠ=స్థిరుఁడవై యుండుము.

తాత్పర్యము : స్పష్టము. ఉపహోమ మంత్రములలో నిది త్రయోవింశతి ఋక్కు.

24. మంత్రము :**ఇన్ద్ర ఏనమదీధరత్ । ధ్రువం ధ్రువేణ హవిషా । తస్మై దేవా అధిబ్రువన్ । అయం చ బ్రహ్మణస్పతిः (౯), ఇతి ।**

హవిర్ధ్రాస్య మభిదాసతో విపశ్చిత మప్రయావం జీవసే దదానా వ్యథిష్మా బ్రువన్నేకం చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకే ద్వితీయోఽనువాకः ॥ ౨ ॥

అర్థము : ఇన్ద్రः=ఇంద్రుఁడు, ఏనమ్=ఈ రాజును, ధ్రువమ్=స్థిరునిగా, అదీధరత్=ధరింపఁజేయుఁగాక. ధ్రువేణ=స్థిరమైన (యథాశాస్త్ర మనుష్ఠించఁబడిన), హవిషా=హవిస్సుచే, తుష్టాः=సంతసించిన, దేవాः=దేవతలు, తస్మై=ఆ యజమానునికొఱకు, అధిబ్రువన్='ఈ యజమానుఁ డధికుఁడని' చెప్పుదురు గాక. అయం బ్రహ్మణస్పతిశ్చ=ఈ దేవుఁడును, అధిబ్రవీతు=చెప్పుఁగాక.

తాత్పర్యము : ఇంద్రుఁడు పూర్వోక్తుఁడైన యీ రాజు స్థిరుఁడగునట్లు ధరింపఁజేయుఁగాక (ప్రతిష్ఠింపఁజేయుఁగాక). యజమానుఁడు శాస్త్రోక్తవిధముగ ననుష్ఠించిన హవిస్సుచే సంతుష్టులైన దేవతలు 'ఈ యజమానుఁ డధికుఁడు' అని పలుకుదురు గాక. ఈ దేవుఁడు కూడ చెప్పుఁగాక. ''ఆ త్వాఽహార్షమ్'' ఇత్యాదులైన పంచ ఋక్కులు 'ఇన్ద్రాయ సుత్రామ్ణే పురోడాశ మేకాదశ కపాలం నిర్వపే దపరుద్ధో వాఽపరుధ్యమానో వా' అను చోట ఉపహోమార్థములని గ్రహించవలెను.

ద్వితీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకే
తృతీయోఽనువాకః

1. మంత్రము : **జుష్టీ నరో బ్రహ్మణా వః పితౄణామ్ । అక్షమవ్యయం న కిలా రిషాథ । యచ్ఛక్వరీషు బృహతా రవేణ।**

ఇన్ద్రే శుష్మమదధాథా వసిష్ఠాः, ఇతి ।

అర్థము : హే వసిష్ఠాः!=వసిష్ఠుcడనైన నాయొక్క పుత్రులారా!, యత్=ఏ కారణమువలన, శక్వరీషు=శక్వరీ చ్ఛందోయుక్తములైన ఋక్కులందు, బృహతా రవేణ=గొప్పదైన సామధ్వనిచేత, ఇన్ద్రే=ఇంద్రునియందలి, శుష్మమ్=బలమును, అదధాథాः=సంపాదించిరో, తత్=ఆ కారణమువలన, హే నరః!=పురుషులైన నా కుమారులారా!, వః=మీయొక్క, బ్రహ్మణా జుష్టీ=పరివృఢమైన (గొప్పదైన) స్తోత్రముచే ప్రీతులైన, పితృణామ్=పితృదేవతలయొక్క, అక్షమ్=క్రుద్ధమైన చక్షురింద్రియమును, అవ్యయమ్=వసిష్ఠుcడనైన నేను ఆచ్ఛాదించితిని, (అతః పరమ్=ఇcకమీcద, యూయమ్=మీరు,) న రిషాథ కిలా (ల)=సర్వవిధముల హింసితులు కాకుందురు గాక.

తాత్పర్యము : సౌదాస నామకులైన యసురులచే హతపుత్రుడైన వసిష్ఠుcడు పుత్రులు లేనివాcడగుటవలన అతని పితృదేవతలు రక్తవర్ణమైన చక్షువుతోc గూడి క్రుద్ధులై యుండిరి. అప్పుడు వసిష్ఠుcడు పుత్రుల నుత్పాదింపcజేసెను. ఆపుcత్రులు విద్యాధికు లగుచు సామగానముచే నింద్రుని సంతోషపఱిచిరి. వారి పితృదేవతల క్రుద్ధమైన చక్షువు క్రోధపరిత్యాగముచే శాంత మైనది. ఈ వృత్తాంతము వసిష్ఠునిచే తన పుత్రుల కిచటc జెప్పబడినది. శేషము సుగమము. ఈ తృతీయానువాకములోని ఉపహోమ మంత్రములలో నిది ప్రథమ ఋక్కు. ఈ మంత్రము రక్షణార్థమున చూడcదగినది.

2. మంత్రము : **పావకా నః సరస్వతీ । వాజేభిర్వాజినీవతీ । యజ్ఞం వష్టు ధియా వసుः, ఇతి ।**

అర్థము : పావకా=శోధనము చేయునదియు, వాజేభిः=నానావిధములైన అన్నములచే, (యుక్తత్వేన=కూడి యుండుటచే,) వాజినీవతీ=బహ్వన్నము కలదియు, వసుः=సర్వులకు నివాసమును కలుగcజేయునదియునగు, సరస్వతీ=సరస్వతి, నः=మాయొక్క, యజ్ఞమ్=యజ్ఞమును, ధియా=స్వబుద్ధిచే, వష్టు=అభిలషించుcగాక (కామనచేయుcగాక).

తాత్పర్యము : పావకేత్యాది విశేషణ విశిష్టయైన యీ సరస్వతి స్వబుద్ధిచే మా యజ్ఞమును కామించుcగాక. శేషము అర్థమునందు వివరించcబడినది. ఉపహోమ మంత్రములలో నిది ద్వితీయ ఋక్కు.

3. మంత్రము : **సరస్వత్యభి నో నేషి వస్యः । మా పస్ఫరీः పయసా మా న ఆధక్ । జుషస్వ నः సఖ్యా వేశ్యా చ (౧) ।**

మాత్వత్క్షేత్రాణ్యరణాని గన్మ, ఇతి ।

అర్థము : హే సరస్వతి!=ఓ సరస్వతీ!, నః=మమ్ము, వస్యః అభి=శ్రేయస్సును గూర్చి, నేషి=పొందించుము. మా పస్పరీః=హింసింపకుము. పయసా=నదీరూపిణియైన నీయొక్క జలముచే, నః=మమ్ము, మా ధక్=నశింపఁ జేయకుము. సఖ్యా=సఖిగాను, వేశ్యా చ=గృహావస్థానముచేతను, నః=మమ్ముఁగూర్చి, జుషస్వ=సంతసించుము. త్వత్=నీ యనుగ్రహమువలన, అరణాని=రణరహితములైన (క్లేశకారణములైన), క్షేత్రాణి=మృత్యుస్థానములను, మా గన్మ=పొందకుందుము గాక.

తాత్పర్యము : ఓ సరస్వతీ! మాకు శ్రేయస్సును కలుగఁజేయుము. హింసింపకుము. నదీ రూపిణియైన నీయొక్క జలముచే నంతటను మమ్ము నశింపఁజేయకుము. సఖిత్వముచేతను, గృహావస్థానముచేతను, మమ్ముఁ గూర్చి తృప్తి నొందుము. క్లేశకారణములైన మృత్యుస్థానములను నీ యనుగ్రహమువలన పొందకుందుము గాక. ఈ చివరిపాదము మఱియొకచోట బ్రాహ్మణముచే వ్యాఖ్యానించఁబడినది. ఉపహోమ మంత్రములలో నిది తృతీయ ఋక్కు.

4. మంత్రము : వృఞ్జే హవిర్నమసా బర్హిరగ్నౌ। అయామి స్రుగ్ఘృతవతీ సువృక్తిః। అభ్యక్షి సద్మ సదనే పృథివ్యాః।

అశ్రాయి యజ్ఞః సూర్యే న చక్షుః, ఇతి।

అర్థము : అగ్నౌ=అగ్నియందు, హవిః=ప్రస్తర రూపమున హోమము చేయవలసియున్న, బర్హిః=బర్హిస్సును (దర్భవిశేషమును), నమసా=వినయముతో, వృఞ్జే=విడుచు (కోయు)చున్నాను. ఘృతవతీ=ఆజ్యముతో నిండినదియు, సువృక్తిః=బాగుగ విడుచునదియునగు, స్రుక్=జుహువు, అయామి=హోమముకొఱకు మాచే గ్రహించఁబడినది. పృథివ్యాః=పృథివీ సంబంధియైన, సదనే=దేవయజనమునందలి, సద్మ=ప్రాగ్వంశ (యజ్ఞశాల) రూపమైన గృహము, అభ్యక్షి=మాచే పొందఁబడినది. యజ్ఞః=యజ్ఞము, అశ్రాయి=మాచే సేవించఁబడినది. సూర్యే న=సూర్యునియందుఁగూడ, చక్షుః=మా చక్షువు, అశ్రాయి=సేవించఁబడినది. (సూర్యావలోకనము చేయఁబడినదని యర్థము).

తాత్పర్యము : అగ్నియందు ప్రస్తర రూపమున హోతవ్యమైన బర్హిస్సును వినయముతోఁ గోయుచున్నాను. జుహువు హోమముకొఱకు (హోమ సాధనముగా) మాచే గ్రహింపఁబడినది. ఈ జుహువు ఆజ్యముతోఁ గూడియున్నది. మఱియు బాగుగ (ఆజ్యమును) విడుచునది. పృథివికి సంబంధించిన దేవయజనము నందుఁగల ప్రాగ్వంశ రూపమైన గృహము మాచే పొందఁబడినది. యజ్ఞము మాచే సేవించఁబడినది. సూర్యావలోకనము కూడఁ జేయఁబడినది. 'ఆచ్ఛేత్తా తే మా రిషం దేవబర్హిః' (తై.సం.ప్ర.కా.ద్వి. అ.) ఓ దేవబర్హిస్సూ! నీవు ఛేదించఁబడినదానవైనను మంత్రసామర్థ్యమువలన నిన్ను నేను హింసించను అని చేసిన యధ్వర్యుని ప్రార్థనయందు వినయము గోచరించుచున్నది. ఉపహోమ మంత్రములలో నిది చతుర్థ ఋక్కు.

5. మంత్రము : ఇహేన్ద్రమిహ్వయే। ఇన్ద్రం క్షేత్రాయ జేతవే। అస్మాకమస్తు కేవలః, ఇతి।

అర్థము : ఇహ=ఈ కర్మయందు, ఇన్ద్రమ్=ఇంద్రుని, అర్వాఞ్చమ్=మా కభిముఖముగ, క్షేత్రాయ జేతవే=జయింపవలసినదానిని జయించుటకై, అహ్వయే=ఇతర యజమానుల నతిక్రమించి ప్రథమమున ఆహ్వానించుచున్నాను. సః=ఆ యింద్రుఁడు, అస్మాకం కేవలః=మాకే, అస్తు=ఉండుఁగాక.

తాత్పర్యము : నే నీ కర్మయందు ఇంద్రుని మా కభిముఖముగ జయింపవలసినదానిని జయించుటకై యితర యజమానుల నతిక్రమించి ప్రథమమున ఆహ్వానించుచున్నాను. ఆ యింద్రుcడు మా పక్షముననే యుండుcగాక. ఉపహోమ మంత్రములలో నిది పంచమ ఋక్కు.

6. మంత్రము : **అర్వాఞ్చమిన్ద్ర మముతో హవామహే। యో గోజిద్ధనజిదశ్వజిద్యః (ఽ)। ఇమం నో యజ్ఞం విహవే జుషస్వ। అస్య కుర్మో హరివో మేదినం త్వా, ఇతి।**

అర్థము : యః=ఏ యింద్రుcడు, గోజిత్=శత్రుసంబంధినులైన గోవులను జయముచే సంపాదించినవాcడో (తథా=ఆ విధముగ,) యః=ఏ యింద్రుcడు, ధనజిత్=శత్రు ధనములను జయముచే సంపాదించినవాcడో, యః=ఏ యింద్రుcడు, అశ్వజిత్=శత్రువుల యశ్వములను జయముచే సంపాదించినవాcడో, తమ్ ఇన్ద్రమ్=ఆ యింద్రుని, అర్వాఞ్చమ్=మా కభిముఖముగ, అముతః=స్వర్గమునుండి, హవామహే=ఆహ్వానించు చున్నాము. హే హరివః! =హరి నామకములైన గుఱ్ఱములతోc గూడియున్న ఓ యింద్రా!, విహవే సతి= వివిధమైన యాహ్వానము ఉండcగా, నః=మాయొక్క, ఇమం యజ్ఞమ్=ఈ యజ్ఞమును, జుషస్వ=సేవించుము. హే హరివః!, అస్య=ఈ యజ్ఞముచే, (తృతీయార్థే షష్ఠీ విభక్తిః.) త్వా=నిన్ను, మేదినమ్=స్నిగ్ధశరీరునిగా, కుర్మః=చేయుచున్నాము (చేయుదుము).

తాత్పర్యము : శత్రువుల గోధనాశ్వాదులను జయముచే సంపాదించిన యింద్రుని మా కభిముఖముగ స్వర్గమునుండి యాహ్వానించుచున్నాము. హరితాశ్వ యుక్తుcడవైన ఓ యింద్రా! నీకు వివిధములైన యాహ్వానములున్నను, ఈ మా యజ్ఞమును సేవించుము. ఈ యజ్ఞముచే నిన్ను స్నిగ్ధశరీరునిగాc జేయుదుము. ఉపహోమ మంత్రములలో నిది షష్ఠ ఋక్కు. ఈ పంచమ షష్ఠ ఋక్కులను ఒకానొక జయహేతువైన ఐంద్ర హవిస్సునందు యాజ్యానువాక్యలనుగాc జూడవలెను.

7. మంత్రము : **అసంసృష్టో జాయసే మాతృవోః శుచిః। మన్ద్రః కవిరుదతిష్ఠో వివస్వతః ఘృతేన త్వా వర్ధయన్నగ్న ఆహుత। ధూమస్తే కేతురభవద్దివి శ్రితః, ఇతి।**

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు, అసంసృష్టః=సమ్మార్జనము చేయcబడనివాcడవే యగుచు, మాతృ వోః=తల్లులైన అరణులనుండి, శుచిః ఏవ=శుద్ధుcడవుగానే, జాయసే=పుట్టుచున్నావు. మన్ద్రః= హర్షయుక్తుcడవును, కవిః=విద్వాంసుcడవునగు, త్వమ్=నీవు, వివస్వతః=పరిచర్య చేయుచున్న యజమానులను గూర్చి, ఉదతిష్ఠః=ఉత్థితుcడ వైతివి. ఆహుత=ఆహుతులచే నాహ్వానించcబడిన, హే అగ్నే!=ఓ యగ్నీ!, (యజమానాః=యజమానులు,) త్వా=నిన్ను, ఘృతేన=ఆజ్యముచే, అవర్ధయన్= వృద్ధి నొందించిరి. తే=నీయొక్క, ధూమః=ధూమము, దివి=ఆకాశమునందు, శ్రితః=వ్యాపించినదై, కేతుః=గుఱుతు, అభవత్=అయినది.

తాత్పర్యము : స్రుగాదులు సమ్మార్జనము చేయునట్టివి. ఓ యగ్నీ! అట్టి సమ్మార్జనము లేకయే నీవు నీ తల్లులైన యరణులనుండి శుచివిగానే పుట్టుచున్నావు. హర్షయుక్తుఁడవు, విద్వాంసుఁడవునైన నీవు పరిచర్య చేయుచున్న యజమానులను గూర్చి ఉత్థితుఁడ వైతివి. ఆహూతులచే నాహ్వానించఁబడిన ఓ యగ్నీ! యజమానులు నిన్ను ఆజ్యముచే వృద్ధి నొందించుచున్నారు. నీ ధూమ మాకాశమునందు వ్యాపించిన దగుచు గుఱుతుగా అయినది. 'ఈ ప్రదేశము అగ్ని కలది' అను జ్ఞానమునకు హేతువైనదని యర్థము. ఈ మంత్రము మథనమువలన పుట్టిన యగ్ని నభిమంత్రించుటయందు కొన్నిచోట్ల వినియోగింపఁదగినది. ఉపహోమ మంత్రములలో నిది సప్తమ ఋక్కు.

8. మంత్రము : అగ్నిరగ్రే ప్రథమో దేవతానామ్ । సంయాతానా ముత్తమో విష్ణురాసీత్ । యజమానాయ పరిగృహ్య దేవాన్ । దీక్షయేదగ్ం హవిరాగచ్ఛతం నః (౩), ఇతి ।

అర్థము : (యజమానం ప్రతి=యజమానునిఁ గూర్చి,) సంయాతానామ్=పౌర్వాపర్యముగ వచ్చుచున్న, దేవతానామ్=దేవతలకు, అగ్నిః=అగ్ని, అగ్రే=పురోభాగమున, ప్రథమః=ప్రథముఁడుగా (మార్గప్రదర్శకుఁడుగా), ఆసీత్=ఉండెను. విష్ణుః=విష్ణువు, ఉత్తమః=వెనుకనున్నవాఁడుగా, ఆసీత్=ఆయెను. (తౌ ఉభౌ=ఆ యగ్ని విష్ణువులైన మీ రుభయులు,) దేవాన్=సర్వ దేవతలను, (ముఖతః పృష్ఠతశ్చ=ముందున, వెనుకను,) పరిగృహ్య=గ్రహించి, యజమానాయ=యజమానునికొఱకు, దీక్షయా సహ=దీక్షాదేవతతోఁ గూడ, నః=మాయొక్క, ఇదం హవిః=ఈ హవిస్సు నుద్దేశించి, ఆగచ్ఛతమ్=రండు.

తాత్పర్యము : యజమానునిఁ గూర్చి వెనుక ముందు భాగములందు వచ్చుచున్న దేవతల కగ్ని పురోభాగమున మార్గ ప్రదర్శకుఁడుగా వెళ్లుచున్నాఁడు. విష్ణువు వెనుక భాగమున వెళ్లుచున్నాఁడు. అట్టి యగ్నావిష్ణువులైన మీ రుభయులు సర్వ దేవతలను ముందు భాగమునను, వెనుక భాగమునను గ్రహించి దీక్షాదేవతతోఁ గూడ మా యీ హవిస్సు నుద్దేశించి రండు. ఉపహోమ మంత్రములలో నిది అష్టమ ఋక్కు.

9. మంత్రము : అగ్నిశ్చ విష్ణో తప ఉత్తమం మహః । దీక్షాపాలేభ్యో వనతగ్ం హి శక్రా । విశ్వైర్దేవైర్యజ్ఞియైః సంవిదానౌ । దీక్షామస్మై యజమానాయ ధత్తమ్, ఇతి ।

అర్థము : హే విష్ణో!=ఓ విష్ణూ!, త్వమ్=నీవు, అగ్నిశ్చ=అగ్నియు, ఉభౌ యువామ్=మీ రుభయులును, దీక్షాపాలేభ్యః=దీక్షాపాలకులైన దేవతలనుండి, యజమానాయ=యజమానునికొఱకు, మహః=గొప్పదియు, ఉత్తమమ్=శ్రేష్ఠమునైన, తపః=తపస్సును, వనతమ్=యాచింపుఁడు. హే శక్రా! హి=ఇంద్రసమానులుగా ప్రసిద్ధులైన ఓ యగ్నా విష్ణువులారా!, (యువామ్=మీరు,) యజ్ఞియైః=యజ్ఞయోగ్యులైన, విశ్వైః దేవైః=సర్వదేవతలతోఁ గూడ, సంవిదానౌ=ఐకమత్యమును పొందినవారై, అస్మై యజమానాయ=ఈ యజమానునికొఱకు, దీక్షామ్=దీక్ష యనెడి సంస్కారమును, ధత్త=సంపాదింపఁజేయుఁడు.

తాత్పర్యము : ఓ విష్ణూ! నీవు, అగ్నియు, మీ రుభయులును దీక్ష యనెడి వ్రతమును పాలించునట్టి దేవతలనుండి మహనీయమైన ఉత్తమ తపస్సును యాచింపుcడు. శక్ర సమానులుగా ప్రసిద్ధులైన ఓ యగ్నావిష్ణులారా! మీ రుభయులు యజ్ఞయోగ్యులైన సర్వ దేవతలతోc గూడ ఐకమత్యమును పొందినవారై యీ యజమానునికొఱకు దీక్ష యనెడి సంస్కారమును సంపాదింపcజేయుcడు. ఈ యష్టమ నవమ ఋక్కుల ద్వయము దీక్షణీయేష్టియందు యాజ్యానువాక్యా రూపమున వినియోగింపcదగినది. ఉపహోమ మంత్రములలో నిది నవమ ఋక్కు.

10. మంత్రము :ప్ర తద్విష్ణుఃస్తవతే వీర్యాయ । మృగో న భీమఃకుచరో గిరిష్ఠాः । యస్యోరుషు త్రిషు విక్రమణేషు ।

అధిక్షియన్తి భువనాని విశ్వా, ఇతి ।

అర్థము : కుచరఃభూమియందు చరించుచున్నదియు, భీమఃభయంకరమునైన, మృగఃన=సింహమేవిధముగ, గిరిష్ఠాः=పర్వతస్థము, భవతి=అగుచున్నదో, తథా=ఆ విధముగ, యస్య=(ప్రథమమున వామనుcడును, పిమ్మట త్రివిక్రముcడునైన) ఏ విష్ణువుయొక్క, ఊరుషు=విస్తీర్ణములైన, త్రిషు విక్రమణేషు=మూcడు విక్రమణములందు, విశ్వా(ని) భువనాని=సర్వ లోకములు, అధిక్షియన్తి=ఆధిక్యముతో నివసించుచున్నవో, సఃఆ విష్ణువు, తత్=ఆ కర్మయందు, వీర్యాయయజమానుల సామర్థ్యముకొఱకు, ప్రస్తవతే=ప్రకర్షముగ స్తుతింపcబడు చున్నాcడు.

తాత్పర్యము : భూమియందు నివసించుచున్న భయంకరమైన సింహము ఏ విధముగ పైకెగిరి పర్వతమునందుంటున్నదో, ఆ విధముగ పూర్వము విష్ణువు వామనావతారమునందు మూc డడుగులచే ఎగిరి ముల్లోకముల నాక్రమించియుండెను. అప్పుడు సర్వ లోకము లాధిక్యముతో నున్నవి. అట్టి యా విష్ణువు ఆ కర్మయందు యజమానుల సామర్థ్యమునకై ప్రకర్షముగ స్తుతింపcబడుచున్నాcడు. ఉపహోమ మంత్రములలో నిది దశమ ఋక్కు.

11. మంత్రము :నూ మర్తో దయతే సనిష్యన్యः । విష్ణవ ఉరుగాయాయ దాశత్ (౪) । ప్ర యः స్రుచా మనసా యజాతే । ఏతావన్తం నర్యమావివాసాత్, ఇతి ।

అర్థము : యఃఏ యజమానుcడు, సనిష్యన్=హవిస్సు నొసగcగcబోవుచు, ఉరుగాయాయ=గొప్పకీర్తి కల, విష్ణవే=విష్ణువుకొఱకు, దాశత్=ఇచ్చుచున్నాcడో, చ=మఱియు, యఃఏ యజమానుcడు, స్రుచా=సత్యగామియైన, మనసా=మనస్సుచే, ప్ర యజాతే=ప్రకర్షముగ యజించుచున్నాcడో, ఏతావన్తమ్=ఈ పూర్వోక్త విక్రమత్రయ సామర్థ్యపేతుcడును, నర్యమ్=నరులకై హితుcడునగు విష్ణువును, ఆవివాసాత్=స్తుత్యాదికముచే నంతటను పరిచర్య చేయుచున్నాcడో, సఃమర్తఃఆ మనుష్యcడు, నూ=శీఘ్రముగ, దయతే=స్వాత్మను, జగత్తునుగూడ రక్షించువాc డగుచున్నాcడు.

తాత్పర్యము : హవిస్సు నొసగcగcబోవుచు మహాకీర్తిమంతుcడైన విష్ణువునకు హవిస్సు నిచ్చువాcడును, సత్యగామియగు మనస్సుతో యాగము చేయువాcడును, ఈ పూర్వోక్త విక్రమత్రయ సామర్థ్యపేతుcడగు విష్ణువును

సంపూర్ణముగ పరిచర్య చేయువాఁడునగు మర్త్యఁడు శీఘ్రముగ స్వాత్మను, జగత్తును గూడ రక్షించువాఁడగును. ఉపహోమ మంత్రములలో నిది యేకాదశ ఋక్కు.

12. మంత్రము : **విచక్రమే పృథివీమేష ఏతామ్ । క్షేత్రాయ విష్ణుర్మనుషే దశస్యన్ । ధ్రువాసో అస్య కీరయో జనాసః ।**

ఉరుక్షితిగ్ం సుజనిమా చకార, ఇతి ।

అర్థము : ఏషః విష్ణుః=ఈ విష్ణువు, మనుషేక్షేత్రాయ=మనుష్యుల నివాసమునకై, దశస్యన్=ఇచ్చుట కిచ్ఛయించుచు, ఏతాం పృథివీమ్=ఈ పృథివిని (పృథివ్యుపలక్షితమైన యీ లోకత్రయమును), విచక్రమే=విశేషముగ పాదములచే నాక్రమించెను. అస్య=ఈ విష్ణువుయొక్క, కీరయః=కీర్తిపరులైన, జనాసః=జనులు, ధ్రువాసః=స్థిరులుగా, భవన్తి=అగుచున్నారు. (సః=ఆ విష్ణువు, పునః=మఱల,) సుజనిమా=వామనరూపమైన శోభన జన్మముతో, (యుక్తః=కూడిన వాఁడై,) ఉరుక్షితిమ్=ప్రాణుల నివాసమునకై విస్తీర్ణ స్థానమును, చకార=చేసెను.

తాత్పర్యము : ఈ విష్ణువు మనుష్యుల నివాసమునకై యిచ్చుట కిచ్ఛయించుచు ఈ లోకత్రయమును విశేషముగ పాదములచే నాక్రమించెను. ఈ విష్ణువుయొక్క కీర్తిపరులైన జనులు స్థిరులై యుంటున్నారు. ఆ విష్ణువు వామన రూపమైన శోభన జన్మముతోఁ గూడినవాఁడై ప్రాణుల నివాసమునకై విస్తీర్ణ స్థానమును చేసెను. ఉపహోమ మంత్రములలో నిది ద్వాదశ ఋక్కు.

13. మంత్రము : **త్రిర్దేవః పృథివీమేష ఏతామ్ । విచక్రమే శతర్చసం మహిత్వా । ప్র విష্ণురస্তু তবসস্তবীয়ান্ । ত্বেষগ্ం হ্যস্য স্থবিরস্য নাম (ఽ), ఇతి ।**

అర్థము : ఏషః దేవః=ఈ విష్ణుదేవుఁడు, శతర్చసమ్=శతవిధ గతి యుక్తమైన, ఏతాం పృథివీమ్=ఈ పృథివిని (పృథివ్యుపలక్షితమైన యీ లోకత్రయమును), మహిత్వా=స్వమహిమచే, త్రిః విచక్రమే=మూఁడు మారులు పాదములచే నాక్రమించెను. తవసః తవీయాన్=మహత్తుకంటె మహనీయుఁడైన, విష్ణుః=విష్ణువు, ప్రాస్తు=ప్రకృష్టుఁడగుఁగాక. స్థవిరస్య=ప్రవృద్ధుఁడైన, అస్య=ఈ విష్ణువుయొక్క, నామ=త్రివిక్రమాది రూపము, త్వేషం హి=ప్రదీప్తము (ప్రసిద్ధము) కదా!

తాత్పర్యము : ఈ విష్ణుదేవుఁడు శతవిధ గతి యుక్తమైన యీ లోకత్రయమును తన మహిమచే మూఁడు మారులు పాదములచే నాక్రమించెను. మహత్తుకంటె మహనీయుఁడైన ('మహతోమహీయాన్' అని నారాయణోపనిషత్తునందుఁ జెప్పఁబడినది. ఇచట 'తవసస్తవీయాన్' అని ఆమ్నాతమైనది.) విష్ణువు ప్రకృష్టుఁడగుఁగాక. అత్యంతము ప్రవృద్ధుఁడైన యీ విష్ణువుయొక్క త్రివిక్రమాది రూపము ప్రసిద్ధము కదా! 'ప్র তদ্বিষ্ণুঃ', 'বিচক্রমে', 'ত্রির্দেবঃ' అను మూఁడును 'వైష్ణవం వామన మాలభేత' అను పశువుయొక్క సూక్తమునందామ్నాతములైన మంత్రములయొక్క ప్రతీకములు. 'নূ মর্তঃ' అను మంత్రము మాత్రము 'ప্র তদ্বিষ্ণুঃ' అను ప్రతీకముతోఁ గూడ వికల్పించఁబడినది. ఉపహోమ మంత్రములలో నిది త్రయోదశ ఋక్కు.

14. మంత్రము :**హోతారం చిత్రరథ మధ్వరస్య। యజ్ఞస్య యజ్ఞస్య కేతుగ్ం రుశన్తమ్। ప్రత్యర్ధిం దేవస్య దేవస్య మహ్నా। శ్రియా త్వగ్నిమతిథిం జనానామ్, ఇతి।**

అర్థము : హోతారమ్=దేవతల నాహ్వానించువాఁడును, చిత్రరథమ్=విచిత్రమైన రథముతోఁ గూడినవాఁడును, అధ్వరస్య =హింసా రహితమైన, యజ్ఞస్య యజ్ఞస్య=సర్వ యజ్ఞమునకు, కేతుమ్=జ్ఞాపకుఁడును, రుశన్తమ్=దీప్తిమంతుఁడును, మహ్నా=స్వ మహిమచే, దేవస్య దేవస్య=సర్వదేవునకును, ప్రత్యర్ధిమ్=ప్రత్యేకముగ హవిస్సుతోఁ గూడినవాఁడును, జనానామ్=యజమానులకు, అతిథిమ్=అతిథివలె పూజనీయుఁడును, శ్రియా =స్వకీయ సంపదతో, యుక్తమ్=కూడినవాఁడునగు, ఇమమ్ అగ్నిం తు=ఈ యగ్నినే, (యజామహే=పూజింతుము).

తాత్పర్యము : స్వకీయ సంపదతోఁ గూడిన యీ యగ్నినే మేము పూజింతుము. ఈ యగ్ని దేవతల నాహ్వానించువాఁడు. హింసా రహితమైన సర్వ యజ్ఞమునకు జ్ఞాపకుఁడు. విచిత్రమైన రథముతోఁ గూడియుండువాఁడు. తన మహిమచే సర్వ దేవునకు ప్రత్యేకముగ హవిస్సుతోఁ గూడియుండువాఁడు. మఱియు యజ్ఞకర్తల కతిథివలెపూజనీయుఁడు. ఉపహోమమంత్రములలో నిది చతుర్దశ ఋక్కు. ఈ మంత్రము అతిథేష్టియందు స్విష్టకృదగ్నికి పురోనువాక్య.

15. మంత్రము :**ఆ నో విశ్వాభిరూతిభిః సజోషాః। బ్రహ్మ జుషాణో హర్యశ్వ యాహి। వరీవృజత్స్థవిరేభిః సుశిప్ర। అస్మే దధద్వృషణగ్ం శుష్మమిన్ద్ర, ఇతి।**

అర్థము : హే సుశిప్ర!=శోభన హవిర్యుక్తుఁడవైన ఓ యింద్రా!, స్థవిరేభిః=వృద్ధులైన దేవతలతోఁ గూడ, వరీవృజత్=సమస్తమైన యశుభము నత్యంతము వర్జించుచు, హే హర్యశ్వ!=హరి నామకములైన యశ్వములతోఁ గూడియున్న ఓ యింద్రా!, బ్రహ్మ=మా స్తోత్రమును, జుషాణః=సేవించుచున్నవాఁడవు, సజోషాః=మాతో సమానమైన ప్రీతి కలవాఁడవు నగుచు, విశ్వాభిః ఊతిభిః=సమస్తములైన రక్షణ ప్రకారములతోఁ గూడ, నః=మమ్ముఁ గూర్చి, ఆ యాహి=రమ్ము. హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, వృషణమ్=కోరికలను వర్షించుటకై సమర్థమైన, శుష్మమ్=బలమును, దధత్=మాయందు సంపాదించుచు, (వర్తస్వ=ఉండుము).

తాత్పర్యము : మంచి హవిస్సుతోఁ గూడిన ఓ యింద్రా! వృద్ధులైన దేవతలతోఁ గూడ సమస్తమైన అశుభము నత్యంతము వర్జించుచు హర్యశ్వుఁడవైన ఓ యింద్రా! మా స్తోత్రమును సేవించుచు, మాతో సమానమైన ప్రీతి కలవాఁడవగుచును సర్వ రక్షణ ప్రకారములతోఁ గూడ మాయొద్దకు రమ్ము. ఓ యింద్రా! కోరికలను వర్షించుటకై (ఇచ్చుటకై) సమర్థమైన బలమును మాయందు సంపాదించుచు నుండుము. ఉపహోమ మంత్రములలో నిది పంచదశ ఋక్కు.

16. మంత్రము :**ఇన్ద్రః సువర్షా జనయన్నహాని। జిగాయోశిగ్భిః పృతనా అభిశ్రీః (౬)। ప్రారోచయన్మనవే కేతుమహ్నామ్। అవిన్దజ్జ్యోతిర్బృహతే రణాయ, ఇతి।**

అర్థము : సువర్షాఃస్వర్గప్రదుఁడును, అభిశ్రీఃఅభిమతమైన సిరి కలవాఁడునగు, అయమ్ ఇన్ద్రఃఈ యిం(ఁ)డ్రుఁడు, అహాని జనయన్అహస్సులను పుట్టించుచు, ఉశిగ్భిఃవిజయమును కోరుచున్న దేవతలతోఁ గూడ, పృతనాఃవైరిసేనలను, జిగాయజయించెను. మనవేమనుష్యునికొఱకు, అహ్నాంకేతుమ్సూర్యుని, ప్రారోచయత్ప్రకర్షముగ దీపింపఁజేసెను. (తతఃఅందువలన), బృహతే రణాయమహాంతమైన క్రీడకొఱకు, జ్యోతిఃసూర్యరశ్మిరూపమైన ప్రకాశమును, అవిన్దత్పొందెను.

తాత్పర్యము : ఇం(ఁ)డ్రుఁడు స్వర్గప్రదుఁడు. అభిమతమైన సిరి కలవాఁడు. అట్టి యీ యిం(ఁ)డ్రుఁడు అహస్సుల నుత్పాదింపఁ జేయుచు విజయమును కోరుచున్న దేవతలతోఁ గూడ వైరిసేనలను జయించెను. మనుష్యునికొఱకు అహస్సులకు జ్ఞాపకుఁడైన సూర్యుని ప్రకర్షముగ దీపింపఁజేసెను. అందువలన మహాక్రీడకై సూర్యరశ్మిరూప ప్రకాశమును పొందెను. ఇం(ఁ)డ్రుఁడహస్సుల నుత్పాదింపఁజేసెననఁగా :- స్వర్భానువను పేరు కల అసుఁరుడు తమస్సుచే సూర్యు నావరించఁగా నీ యిం(ఁ)డ్రుఁడా యసురుని సంహరించి ప్రకాశవంతములైన అహస్సుల నుత్పాదింపఁజేసెనని యర్థము. కనుకనే సూర్యుఁడు అహస్సులకుకేతువు (జ్ఞాపకుఁడు) అయెను. ఈ పంచదశ షోడశ ఋక్కులు ఒకానొక ఐం(ఁ)ద్ర కర్మమందు యాజ్యానువాక్యలు. ఉపహోమ మంత్రములలో నిది షోడశ ఋక్కు.

17. మంత్రము :అశ్వినా వవసే నిహ్వయే వామ్ । ఆ నూనం యాతగ్ం సుకృతాయ విప్రా । ప్రాతర్యుక్తేన సువృతా రథేన । ఉపాగచ్ఛత మవసా ऽగతం నః, ఇతి ।

అర్థము : హే అశ్వినౌ!=ఓ యశ్వినీ దేవతలారా!, వామ్=మిమ్ము, అవసే=మా రక్షణముకొఱకు, నిహ్వయే=మిక్కిలి (ఎక్కువగ) ఆహ్వానించుచున్నాను. హే విప్రా (ప్రౌ)!=మేధావులైన ఓ యశ్వినులారా!, సుకృతాయ=మంచి కర్మకొఱకు, నూనమ్=అవశ్యము, ఆయాతమ్=రండు. ప్రాతర్యుక్తేన=ప్రాతఃకాలమున అశ్వినులతో సంయుక్తమైన, సువృతా=శోభన వర్తనము కల, రథేన=రథముతో, ఉపాగచ్ఛతమ్=సమీపమున రండు. నఃమాయొక్క, అవసా=రక్షణముతో, ఆగతమ్=రండు.

తాత్పర్యము : ఓ యశ్వినీ దేవతలారా! అస్మద్రక్షణమునకై మిమ్ము అధికముగ నాహ్వానించుచున్నాను. మేధావులైన ఓ యశ్వినులారా! మంచి కర్మసిద్ధించుటకై అవశ్యము రండు. ప్రాతఃకాలమున అశ్వినులతో సంయుక్తమైన మంచి వర్తనము కల రథముతో సమీపమునందు రండు. మాయొక్క రక్షణముతో రండు. ఇది సమాగమనమునందు కారణము. ఉపహోమ మంత్రములలో నిది సప్తదశ ఋక్కు.

18. మంత్రము :అవిష్టం ధీష్వశ్వినా న ఆసు । ప్రజావద్రేతో అస్మయం నో అస్తు । ఆవాం తోకే తనయే తూతుజానాః । సురత్నాసో దేవవీతిం గమేమ (ఽ), ఇతి ।

అర్థము : హే అశ్వినా (నౌ)!=ఓ యశ్వినీ దేవతలారా!, ఆసు ధీషు=ఈ కర్మానుష్ఠాన బుద్ధులందు, నఃమమ్ము, అవిష్టమ్=రక్షించుఁడు. నఃమాయొక్క, రేతఃరేతస్సు (ఇంద్రియము), ప్రజావత్=అపత్య యుక్తము,

అహ్రయమ్ = లజ్జాకరము కానిదియు, అస్తు = అగుఁగాక. ఆవామ్ = మేము, తోకే = పుత్రునియందు, తనయే = పౌత్రునియందును, తూతుజానాః = శీఘ్రముగ యత్నించుచున్నవారము, సురత్నాసః = శోభన రత్నోపేతులమునై, దేవవీతిమ్ = దేవతలచేత కోరఁబడుచున్న యజ్ఞమును, గమేమ = పొందుదుము.

తాత్పర్యము : ఓ యశ్వినీదేవతలారా! ఈ కర్మానుష్ఠాన బుద్ధులందు మమ్ము రక్షించుఁడు. మా రేతస్సు అపత్య (సంతాన) యుక్తము, లజ్జాకరము కానిదియు నగుఁగాక. (నిషిక్తమైనరేతస్సు సంతానము కలుగనిచో లజ్జాకరమే యగునని భావము.) మేము పుత్ర పౌత్రుల విషయమున శీఘ్రముగ యత్నింతుము. మంచి రత్నములతోఁ గూడినవారమై దేవతలచే నిచ్ఛయింపఁబడుచున్న యజ్ఞమును పొందుదుము. ఈ సప్తదశాష్టాదశ ఋక్కులు ఆశ్వినకర్మయందు యాజ్యానువాక్యలు. ఉపహోమ మంత్రములలో నిది అష్టాదశ ఋక్కు.

19. మంత్రము : త్వగ్ం సోమ క్రతుభిః సుక్రతుర్భూఃత్వం దక్షైః సుదక్షో విశ్వవేదాఃత్వం వృషా వృషత్వేభిర్మహిత్వా ।

ద్యుమ్నేభిర్ద్యుమ్నభవో నృచక్షాఃఇతి ।

అర్థము : హే సోమ! = ఓ సోమదేవా!, త్వమ్ = నీవు, క్రతుభిః = మే మనుష్ఠించిన కర్మలచే, సుక్రతుః = మంచి కర్మలు కలవాఁడవు, భూః = (భవ) కమ్ము. త్వమ్ = నీవు, దక్షైః = మా బలములచేత, సుదక్షః = శోభన బలోపేతుఁడవు, విశ్వవేదాః = సర్వజ్ఞుఁడవును, భవ = అగుము. త్వమ్ = నీవు, వృషత్వేభిః = సేచనయుక్తులమైన మాచేత, వృషా = సేచన యుక్తుఁడవు, మహిత్వా = మహిమోపేతుఁడవును, భవ = కమ్ము. త్వమ్ = నీవు, ద్యుమ్నేభిః = మా ధనములచే, ద్యుమ్నీ = ధనవంతుఁడవు, (భూత్వా = అయి,) నృచక్షాః = మనుష్యులందు విఖ్యాతుఁడవు, అభవః = ఐతివి.

తాత్పర్యము : ఓ సోమదేవా! నీవు మే మనుష్ఠించిన కర్మలచే మంచి కర్మలు కలవాఁడ వగుము. మా బలములచే శోభన బలోపేతుఁడవు, సర్వజ్ఞుఁడవును కమ్ము. సేచన యుక్తములైన మాచే సేచన యుక్తుఁడవు, మహిమోపేతుఁడవు నగుము. మా ధనములచే ధనవంతుఁడవై మనుష్యులందు విఖ్యాతుఁడ వైతివి. మా యుత్కర్షమునే నీ యుత్కర్షమునుగా భావనచేయుమని యర్థము. ఉపహోమ మంత్రములలో నిది యేకోనవింశతి ఋక్కు.

20. మంత్రము : అషాఢం యుత్సు పృతనాసు పప్రిమ్ ।సువర్షామప్స్వాం వృజనస్య గోపామ్ ।భరేషుజాగ్ం సుక్షితిగ్ం

సుశ్రవసమ్ ।జయన్తం త్వామను మదేమ సోమ, ఇతి ।

అర్థము : హే సోమ! = ఓ సోమదేవా!, యుత్సు = యుద్ధములందు, అషాఢమ్ = ఎవనిచేతను తిరస్కరింపఁబడని వాఁడవును, పృతనాసు = స్వకీయ సేనలందు, పప్రిమ్ = పాలకుఁడవును (లేదా - పూరకుఁడవును), సువర్షామ్ = స్వర్గప్రదుఁడవును, అప్స్వామ్ = జలప్రదుఁడవును, వృజనస్య గోపామ్ = బలమునకు రక్షకుఁడవును, భరేషుజామ్ = సంగ్రామములందు రక్షణమునకై ప్రాదుర్భవించువాఁడవును, సుక్షితిమ్ = శోభన నివాసము కలవాఁడవును, సుశ్రవసమ్ = శోభన కీర్తిమంతుఁడవును, జయన్తమ్ = జయోపేతుఁడవునగు, త్వామను = నిన్ననుసరించి, వయమ్ = మేము, మదేమ = సంతుష్టుల మగుదము.

తాత్పర్యము : ఓ సోమదేవా! అషాఢ మిత్యాది విశేషణ విశిష్టుఁడవైన నిన్ననుసరించి మేము సంతోషించెదము. శేషము అర్థమునందే వివరించఁబడినది. ఈ రెండు ఋక్కులకు ''సౌమ్యం బభ్రుం జ్యోగామయావీ'' అని విహితమైన పశువుయొక్క సూక్తమందు ప్రతీక ద్వయము ''అషాఢం త్వగ్ం సోమ క్రతుభిః'' అని ఆమ్నాతమైనది. ఉపహోమ మంత్రములలో నిది వింశతి ఋక్కు.

21. మంత్రము :**భవా మిత్రో న శేవ్యో ఘృతాసుతిః । విభూతద్యుమ్న ఏవయా ఉ సప్రథాః (ఴ) । అధా తే విష్ణో విదుషాచిదర్ధ్యః । స్తోమో యజ్ఞస్య రాధ్యో హవిష్మతః, ఇతి ।**

అర్థము : హే విష్ణో!=ఓ విష్ణూ!, ఘృతాసుతిః=ఘృతదానుఁడవు, విభూతద్యుమ్నుః=అధిక ధన యుక్తుఁడవు, ఏవయాఃఁ= వెళ్లవలసిన దేశమునకు వెళ్లువాఁడవు నగు, త్వమ్=నీవు, సప్రథాః ఉ=కీర్తిసహితుఁడవైనను, మిత్రః న=మిత్రునివలె, శేవ్యః=సుఖహేతువు, భవా(వ)=అగుము. అధా(అథ)=అనంతరము, హే విష్ణో!=ఓ విష్ణూ!, విదుషాచిత్=(యజించుట కశక్తుఁడైన) కేవలము విద్వాయుక్తునిచేతఁ గూడ, తే=నీయొక్క, స్తోమః=స్తోత్రము, ఋధ్యః=సంపాదనీయము. హవిష్మతః=హవిర్యుక్తునకు (యజించుటకు శక్తుఁడైన వానికి), యజ్ఞస్య=యజ్ఞముచే, (తృతీయార్థే షష్ఠీ,) రాధ్యః=ఆరాధించఁదగినవాఁడవు.

తాత్పర్యము : ఓ విష్ణూ! మిత్రునివలె నీవు సుఖహేతువగుము. నీవు ఘృతాసుతి రిత్యాది విశేషణ విశిష్టుఁడవు. ఓ విష్ణూ! ఇఁక ద్రవ్యాభావమువలన యజించుట కశక్తుఁడు నీ స్తోత్రమును జపించినను అనుష్ఠాన సంపూర్తి యగును. హవిరాది ద్రవ్యసంపద కలవాఁడు యజ్ఞముచే ని న్నారాధించవలెను. ఈ విషయమునే స్మృతి యీ విధముగఁ జెప్పినది:-

''జప్యేనైవ సంసిధ్యేద్బ్రాహ్మణో నాత్ర సంశయః ।
కుర్యాదన్యన్న వా కుర్యాన్మైత్రో బ్రాహ్మణ ఉచ్యతే ॥''

22. మంత్రము :**యః పూర్వ్యాయ వేధసే నవీయసే । సుమజ్జానయే విష్ణవే దదాశతి । యో జాతమస్య మహతో మహి బ్రవాత్ । సేధుః శ్రవోభి ర్యుజ్యంచిదభ్యసత్, ఇతి ।**

అర్థము : యఃఁ=ఏ పురుషుఁడు, పూర్వ్యాయ=జగత్తునకు పూర్వమే ఉన్నవాఁడును, వేధసే=జగత్తునకు విధాతయు, నవీయసే=రామకృష్ణాద్యవతారములచే అత్యంత నవీనుఁడును, సుమజ్జానయే=సుష్ఠుగ సంతోషించుచున్న లక్ష్మి యనెడి జాయ కలవాఁడు నగు, విష్ణవే=విష్ణువుకొఱకు, దదాశతి=హవిస్సు నొసఁగుచున్నాఁడో, యఃఁ=ఏ పురుషుఁడు, అస్య మహతఃఁ=మహనీయుఁడైన యీ విష్ణువుయొక్క, జాతమ్=రామకృష్ణాది జన్మవిశేషమును, మహి బ్రవాత్ (బ్రవీతి)=గొప్పదిగా చెప్పుచున్నాఁడో, సేధుఃఁ=ఆ యుభయవిధ పురుషుఁడే, శ్రవోభిఃఁ=శ్రవణీయములైన హవిర్దాన మంత్రములచేతను, స్తోత్రవిశేషములచేతను, యుజ్యంచిత్=తనతోఁ గూడినవైనను, కామ క్రోధ లోభ రూప శత్రువును, అభ్యసత్=అంతటను నిరసించుఁగలఁడు.

తాత్పర్యము : పూర్వ్యేత్యాది విశేషణ విశిష్టుడైన విష్ణువునకు హవిస్సు నొసఁగు నట్టి పురుషుఁడును, విష్ణువుయొక్క రామ కృష్ణాది జన్మవిశేషమును సదా గొప్పదిగాఁ జెప్పునట్టి పురుషుఁడును శ్రవణీయములైన హవిర్దాన మంత్రములచేతను, స్తోత్రవిశేషములచేతను తమతోఁగూడినదైనను కామ క్రోధ లోభరూప శత్రువు నంతటను నిరసించఁగలరు. కనుకనే -

''త్రివిధం నరకస్యేదం ద్వారం నాశన మాత్మనః ।
కామః క్రోధస్తథా లోభస్తస్మాదేతత్త్రయం త్యజేత్ ॥''

అని స్మృతి చెప్పినది. ఉపహోమ మంత్రములలో నిది ద్వావింశతి ఋక్కు.

23. మంత్రము :**తము స్తోతారః పూర్వ్యం యథా విద ఋతస్య। గర్భగ్ం హవిషా పిపర్తన। ఆస్య జానన్తో నామచిద్వివక్తన।**

బృహత్తే విష్ణో సుమతిం భజామహే(౯), ఇతి ।

అర్థము : హే స్తోతారః!=స్తోత్రము చేయునట్టి ఓ పురుషులారా!, పూర్వ్యమ్=జగత్తునకు పూర్వమే ఉన్నటువంటి, తము= ఆ విష్ణువునే, యథా విద=యథాస్థితిగ తెలిసికొనుఁడు. (జ్ఞాత్వా చ=తెలిసికొనియు,) ఋతస్య=సత్య స్వరూప దేవునియొక్క, గర్భమ్=గర్భమువలె అంతస్థితుఁడైన (వేదప్రతిపాద్యుఁడైన) విష్ణువును, హవిషా=హవిస్సుచే, పిపర్తన=పాలించుఁడు (లేదా -పూరించుఁడు). (తత్ర అశక్తౌ=ఆ విధముగ, చేయుటయందు శక్తి లేనిదగుచుండఁగా,) యూయమ్=మీరు, అస్య=ఈ విష్ణువుయొక్క, నామచిత్=కేశవ, నారాయణేత్యాది నామములను, జానన్తః=శాస్త్రాచార్యాదులవలనఁ దెలిసికొనినవారై, ఆ వివక్తన=అంతటను వివేకముతో పలుకుఁడు (నిరంతరము జపించుఁడు). హే విష్ణో!=ఓ విష్ణూ!, తే=నీయొక్క, సుమతిమ్=అనుగ్రహబుద్ధిని, బృహత్ భజామహే=నిరంతరము సేవింతుము.

తాత్పర్యము : స్తోత్రము చేయునట్టి ఓ పురుషులారా! జగత్తునకంటె పూర్వమే యున్నట్టి యా విష్ణువునే యథాస్థితిగ తెలిసికొనుఁడు. తెలిసికొనియు సత్య స్వరూపుఁడైన దేవునియక్క గర్భమువలె లోపల నున్నట్టి (వేదప్రతిపాద్యుఁడైన) యా విష్ణువును హవిస్సుచే పూజించుఁడు. ఆ విధముగఁ జేయుటకై శక్తి లేనిచో మీరీ విష్ణువుయొక్క కేశవ నారాయణాది నామములను శాస్త్రాచార్యాదులవలన తెలిసికొని అంతటను విశేషముగపలుకుఁడు (నిరంతరము జపించుఁడు). ఓ విష్ణూ నీ యనుగ్రహ బుద్ధిని నిరంతరము సేవింతుము. ఈ మూఁడు ఋక్కులు వైష్ణవ కర్మయందు ఉపహోమార్థములు. ఉపహోమ మంత్రములలో నిది త్రయోవింశతి ఋక్కు.

24. మంత్రము :**ఇమా ధానా ఘృతస్నువః । హరీ ఇహోపవక్షతః । ఇన్ద్రగ్ం సుఖతమే రథే, ఇతి ।**

అర్థము : ఘృతస్నువః=ఆజ్యమును స్రవించుచున్న, ఇమాః ధానాః=ఈ పేఁపుడుబియ్యము, (అస్మాభిః=మాచే, ఉపక్లప్తాః= ఉపయోగించఁబడినవి). సుఖతమే=అతిశయముగసుఖము నొసఁగునట్టి, రథే=రథమునందు, (సమారూఢమ్=అధిష్ఠించియున్న,) ఇన్ద్రమ్=ఇంద్రుని, హరీ=హరినామకములైన యింద్రాశ్వములు, ఇహ= ఈ కర్మయందు, ఉపవక్షతః=సమీపమును పొందించుచున్నవి.

తాత్పర్యము : ఘృతమును స్రవించుచున్నపేపుడు బియ్యము మాచే నుపయో గించcబడినవి. అతిశయముగ సుఖప్రదమైన రథమునందు ఇంద్రునియశ్వము లింద్రుని ఈ కర్మ సమీపమునకు తెచ్చినవి. ఉపహోమమంత్రములలో నిది చతుర్వింశతి ఋక్కు.

25. మంత్రము : ఏ॒ష బ్రహ్మా ప్র তে॑ మ॒హే। విదథే॑ శగ్ంసిషగ్ం హరీ ।య ఋ॒త్వియ॑ঃ ప্র তে॑ వన్వే । వ॒నుషో॑ హర్య॒తం మ॑దమ్ । ఇన్ద్రో నామ॑ ప్రూ॒తం న యఃఽ । హరి॑భిశ్చారు॒ సేచ॑తే । శ్రు॒తో గ॒ణ ఆ త్వా॑ విశన్తు (౧౦) । హరి॑ వర్షస॒ం గిర॑ঃ, ఇతి ।

గమనిక : ఇవి రెండు ఋక్కులు. ఈ రెండు ఋక్కులకు వ్యతిషక్తరూప మీ మంత్రము. ప్రయోగకాలమందు ఆ యుభయమును వ్యతిషంజనము చేసి శంసింపవలెను. అందువలననే వ్యతిషంగము చేసి యీ మంత్ర మామ్నాత మైనది. అర్థము మాత్రము విభజించియే తెలిసికొనcదగినది. అందు ఒక ఋక్కు ద్విపదయైన అనుష్టుప్పు. రెండవ ఋక్కు చతుష్పదయైన జగతి. అందు ద్విపద యొక్క పాఠ మీ విధముగ నున్నది :- ''ఏష బ్రహ్మా యఃఽ ఋత్వియఃఽ ఇన్ద్రో నామ శ్రుతో గణే ॥'' దీనియర్థము :-

ఇన్ద్రఃఽ నామ యఃఽ=ఇంద్రుcడను పేరు కల యే దేవుcడు, గణే=దేవతా గణమందు, శ్రుతఃఽ=ప్రసిద్ధుcడై, ఋత్వియఃఽ= ఆ యా కర్మల కాలమునందు ఆ యా కర్మ ననుష్ఠించుట కావిర్భవించువాcడో, ఏషఃఽ=ఇటువంటి వాcడైన యింద్రుcడు, (సదా=ఎల్లవేళలందు,) బ్రహ్మా=ప్రజాపతియే. ఈ ద్విపదమంత్ర మీ విధముగనే అచ్ఛిద్రకాండమం దామ్నాత మైనది. జగతీ ఋక్కు-యొక్క పాఠము :-

''ప্র తే మహే విదథే శగ్ంసిషగ్ం హరీ । ప্র తే వన్వే వనుషో ఇర్యతం వదత్ । ఘృతం న యో హరిభిశ్చారు సేచతే । ఆ త్వా విశన్తు హరివర్షసం గిరఃఽ '' అర్థము :-

హే ఇన్ద్ర!=ఓ యింద్రుcడా!, మహే విదథే=గొప్ప యజ్ఞమునందు, హరీ=నీ గుఱ్ఱములను, ప్రశంసిషమ్=ప్రకర్షముగ స్తుతించితిని. హర్యతమ్=గ్రహించcదగినదియు మదమ్=హర్షహేతువునగు, సోమమ్=సోమమును, వనుషఃఽ=ప్రార్థించిన, తే=నీకు, ప్రవన్వే=ప్రకర్షముగ నిచ్చుచున్నాను. చారు ఘృతం న=సమీచీనమైన నేతినివలె, మద్దత్తం సోమమ్=నే నొసcగిన సోమమును, హరిభిఃఽ యుక్తఃఽ=హరినామకాశ్వములతోc గూడిన, యఃఽ=ఏ యింద్రుcడు, సేచతే=తనదిగాc జేసికొని యనుభవించుచున్నాcడో, హరివర్షసమ్=హరిత వర్ణ శరీరయుక్తుcడవును, తమ్=ఆ పూర్వోక్త గణయుక్తుcడవునైన, త్వా=నిన్ను, గిరఃఽ=స్తుతిరూపములైన వాక్కులు, ఆవిశన్తు=ప్రవేశించుcగాక. వ్యతిషంగము=పరస్పర సంబంధము.

ద్విపద యొక్క తాత్పర్యము : దేవతాగణమునందు ఇంద్రుcడుగా ప్రసిద్ధుcడును, ఆ యా కర్మల కాలమందు ఆ యా కర్మలను చేయుటకై యావిర్భవించువాcడునగు నీ యింద్రుcడు సర్వదా ప్రజాపతియే.

తాత్పర్యము : ఓ యింద్రా! నేను మహాయజ్ఞమునందు నీ యశ్వములను ప్రకర్షముగ స్తుతించినవాcడ నగుచున్నాను. గ్రహింపcదగినదియు, హర్షహేతువునగు సోమమును ప్రార్థించిన నీకు ప్రకర్షముగ నిచ్చుచున్నాను. సమీచీనమైన

యాజ్యమునువలె నే నొసఁగిన సోమమును హరిదశ్వ యుక్తుఁడైన యిం(ద్రుఁడు తనదిగాఁ జేసికొని యనుభవించుచున్నాఁడు. హరిత వర్ణ శరీర యుక్తుఁడవును, పూర్వోక్త గణ యుక్తుఁడవునగు నిన్ను స్తుతిరూపము లైన నా వాక్కులు ప్రవేశించుఁగాక. ఈ యుభయ ఋక్కులయొక్క వ్యతిషంగ పాఠము కేవల మదృష్టార్థమే ఉపహోమములం దామ్నాత మైనది.

26. మం(త్రము :**ఆ చర్షణిప్రా వృషభో జనానామ్ । రాజా కృష్టీనాం పురుహూత ఇన్ద్రః । స్తుతః శ్రవస్యన్నవసోపమద్రిక్ ।**

యుక్త్వా హరీ వృషణా ऽऽయాహ్యర్వాఙ్, ఇతి ।

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యిం(ద్రుఁడా!, ఆచర్షణిప్రాః=యజమాన రూప మనుష్యులను ఫలములచే పూరించు వాఁడవును, జనానామ్=దేవలోకస్థ జనులలో, వృషభః=శ్రేష్ఠుఁడవును, కృష్టీనామ్=సర్వ మనుష్యులకు, రాజా=స్వామివియు, పురుహూతః=బహు యజ్ఞములం దాహ్వానించఁబడినవాఁడవును, ఇన్ద్రః=పరమైశ్వర్య యుక్తుఁడవును, స్తుతః=యాగకాలమందు స్తోత్రములచే స్తుతింపఁబడినవాఁడవును, శ్రవస్యన్=హవీరూపమైన యన్నము నిచ్ఛయించుచున్నవాఁడవును, అవసా=అస్మదీయ రక్షణముచే, (మమ్ము రక్షించు నిమిత్తముచే), మద్రిక్=నా సమీపమును పొందువాఁడవునగు, త్వమ్=నీవు, వృషణా (ణౌ)=సేచన సమర్థములైన, హరీ=అశ్వములను, యుక్త్వా=రథమునందు పూన్చి, అర్వాఙ్=మా కభిముఖుఁడవై, ఆయాహి=రమ్ము.

తాత్పర్యము : ఓ యిం(ద్రా! 'ఆచర్షణిప్రా' ఇత్యాది విశేషణ విశిష్టుఁడవైన నీవు సేచన సమర్థములైన గుఱ్ఱములను రథమునందు పూన్చి మా కభిముఖుఁడవై రమ్ము. (విశేషణము లన్నియు అర్థమునందే వివరించఁబడినవి.) ఉపహోమ మం(త్రములలో నిది షడ్వింశతి ఋక్కు. ఈ మం(త్రము సౌ(త్రామణియందలి ఐం(ద్ర పశువపకు పురోనువాక్య.

27. మం(త్రము :**ప్ర యత్సిన్ధవః ప్రసవం యదాయన్ । ఆపః సముద్రగ్ం రథ్యేవ జగ్ముః । అతశ్చిదిన్ద్రః సదసో వరీయాన్ ।**

యదీగ్ం సోమః పృణతి దుగ్ధో అగ్ంశుః, ఇతి ।

అర్థము : యత్=ఎప్పుడు, సిన్ధవః=నదులు, ప్రసవమ్=ఇం(ద్రుని యనుజ్ఞను, ప్రాయన్=ప్రకర్షముగఁ బొందినవో, యత్=అప్పుడు, (ఈ యచ్ఛబ్దము తచ్ఛబ్దార్థకము.) రథ్యేవ=రథపంక్తివలె, ఆపః=నదీప్రవాహమునందలి యుదకములు, సముద్రమ్=సముద్రమును, జగ్ముఃపొందినవి. యత్=ఏ కారణమువలన, ఈమ్ (ఇమమ్)= ఈ యిం(ద్రుని, దుగ్ధఃఅభిషుతమైన, అంశుఃసోమాంశువు, పృణతి=పూరించుచున్నదో, అతశ్చిత్=(అతఃఏవ)=ఈ కారణమువలనే, అయమ్=ఈ యిం(ద్రుఁడు, సదసఃసమాగత దేవసమూహముకంటె, వరీయాన్=అతిశయముగ శ్రేష్ఠుఁడు.

తాత్పర్యము : నదు లిం(ద్రుని యనుజ్ఞను పొందుటవలన రథపంక్తివలె నదీ ప్రవాహములోని యుదకములు సముద్రమును పొందినవి. రాజమార్గమునందు పోవుచున్న రథముల వరుస శీఘ్రముగ గ్రామాంతరమునకు పోవువిధముగ

నదీగత జలప్రవాహము శీఘ్రముగ సముద్రమును పొందుచున్నదని యర్థము. ఈ యింద్రుని అభిషుతమైన సోమరసభాగము పూరించుచున్నది కనుక ఇంద్రుడు సమాగతమైన దేవసమూహముకంటె మిక్కిలి శ్రేష్ఠుడు. ఉపహోమ మంత్రములలో నిది సప్తవింశతి ఋక్కు.

28. మంత్రము :హ్వయామసి త్వేన్ద్ర యాహ్యర్వాఙ్ (౧౧) । అరం తే సోమస్తనువే భవాతి । శతక్రతో మాదయస్వా సుతేషు । ప్రాస్మాగ్ం అవ పృతనాసు ప్ర యుత్సు, ఇతి ।

అర్థము : హే ఇన్ద్ర!= ఓ యింద్రుడా!, త్వా=నిన్ను, హ్వయామసి=ఆహ్వానించుచున్నాము. అర్వాఙ్ =అభిముఖుడవై, యాహి=కర్మభూమినిఁ గూర్చి పొమ్ము. తే=నీయొక్క, తనువే=శరీరముకొఱకు, సోమః=మే మొసఁగు నట్టి సోమము, అరం భవతి=సంపూర్ణ మగుచున్నది. హే శతక్రతో!=నూఱు క్రతువులు చేసిన ఓ యింద్రా!, సుతేషు=అభిషుతములైన సోమములందు, మాదయస్వా (స్వ)=సంతుష్టుఁడ వగుము. పృతనాసు=పరకీయ సేనలందు, ప్రావ=మమ్ము ప్రకర్షముగ రక్షించుము. యుత్సు చ=యుద్ధములందును, ప్రావ=ప్రకర్షముగ రక్షించుము.

తాత్పర్యము : ఓ యింద్రా! నిన్ను ఆహ్వానించుచున్నాము. అభిముఖుడవై కర్మభూమినిఁ గూర్చి పొమ్ము. నీ శరీరమునకై మే మొసఁగు సోమము సంపూర్ణ మగుచున్నది. ఓ శతక్రతూ! అభిషుతమైన సోమరసమును త్రాగి సంతుష్టుఁడ వగుము. పరకీయ సేనలందు, యుద్ధములందును మమ్ము ప్రకర్షముగ రక్షించుము. ఉపహోమ మంత్రములలో నిది అష్టావింశతి ఋక్కు.

29. మంత్రము :ఇన్ద్రాయ సోమాః ప్రదివో విదానాః । ఋభుర్యేభి ర్వృషపర్వా విహాయాః । ప్రయమ్యమాణాన్ప్రతి ష్ప గృభాయ । ఇన్ద్ర పిబ వృషధూతస్య వృష్ణః, ఇతి ।

అర్థము : ప్రదివః=పురాతనములైన, సోమాః=సోమములు, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకే, విదానాః=విజ్ఞాతము లైన వి. ఋభుః=ఇంద్రుఁడు, యైః=ఏ సోమములచేత, వృషపర్వా=వృషభమువలె పీవరాంగుడును, విహాయాః=విశేషముగ కార్య్యమును విడిచి యున్నవాఁడును, అభవత్=ఆయెనో, హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, త్వమ్=నీవు, ప్రతి=ప్రత్యేకముగ, ప్రయమ్యమాణాన్=ప్రకర్షముగ మాచే నొసఁగఁబడు సోమములను, ష్ప గృభాయ=సుష్ఠుగ గ్రహించుము. హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, వృషధూతస్య=వృషభము వలె వీర్యవంతములైన (దృఢము లైన) ఱాలచే నభిషుతమైన, వృష్ణః=వీర్యవంతమైన సోమముయొక్క, రసమ్=రసమును, పిబ=త్రాగుము.

తాత్పర్యము : ('ప్రదివ' శబ్దము పురాతన నామములందు పఠిత మైనది.) పురాతనములైన సోమము లింద్రునికొఱకే నిర్ణయించఁబడినవి. ఇంద్రుఁడు సోమములచే వృషభమువలె పీవరాంగుఁడును, విశేషముగ కృశత్వమును విడిచిన వాఁడు నాయెను. ఓ యింద్రా! ప్రత్యేకముగమే మొసఁగు సోమములను సుష్ఠుగ గ్రహించుము. ఓ

యింద్రా! వృషభమువలె శక్తిమంతములైన ఱాలచే నభిషుతమైన శక్తిమంతమైన సోమముయొక్క రసమును త్రాగుము. ఉపహోమ మంత్రములలో నిది ఏకోనవింశతి ఋక్కు.

30. మంత్రము :**అహేడమాన ఉపయాహి యజ్ఞమ్ । తుభ్యం పవన్త ఇన్దవః సుతాసః । గావో న వజ్రిన్త్స్వమోకో అచ్ఛ (౧౨) । ఇన్ద్రాకగహిప్రథమో యజ్ఞియానామ్, ఇతి ।**

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రుడా!, అహేడమానః=కోపించనివాడవగుచు, యజ్ఞమ్ ఉపయాహి=మా యజ్ఞమును పొందుము (సమీపించుము). సుతాః=అభిషుతములైన, ఇన్దవః=సోమములు, తుభ్యమ్=నీకొఱకు, పవన్తే=దశాపవిత్రముచే శోధితము లగుచున్నవి. హే వజ్రిన్!=వజ్రాయుధము కల ఓ యింద్రా!, యజ్ఞియానామ్=యజ్ఞార్హులైన దేవతలలో, ప్రథమఃసన్=ప్రథముడవగుచు, గావఃన=గోవులవలె, స్వమ్ ఓకఃస్వకీయ స్థానమును, అచ్ఛ=అభిలక్షించి, ఆగహి=రమ్ము.

తాత్పర్యము : ఓ యింద్రా! కోపించనివాడవగుచు మా యజ్ఞమును సమీపించుము. అభిషుతములైన సోమ రసములు నీకొఱకు దశాపవిత్రముచే శోధించబడుచున్నవి. వజ్రివైన ఓ యింద్రా! నీవు యజ్ఞార్హులైన దేవతలలో ప్రథముడవగుచు గోవులు స్వకీయ గోశాలకు వచ్చు విధముగ స్వకీయ స్థానము నభిలక్షించి రమ్ము. ఉపహోమ మంత్రములలో నిది త్రింశతి ఋక్కు.

31. మంత్రము :**యా తే కాకుత్సుకృతా యా వరిష్ఠా । యయా శశ్వత్పిబసి మధ్వ ఊర్మిమ్ । తయా పాహి ప్ర తే అధ్వర్యుర్తస్థాత్ । సం తే వజ్రో వర్తతామిన్ద్র గవ్యుఃఇతి ।**

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రుడా!, తే=నీయొక్క, యా కాకుత్=ఏ జిహ్వా, సుకృతా=ప్రజాపతిచే సుష్ఠుగ నిర్మించబడినదో, (అతఃఏవ=కనుకనే,) యా=ఏ జిహ్వా, వరిష్ఠా=అతిశయముగ శ్రేష్ఠ మైనదో, యయా=ఏ జిహ్వాచేత, మధ్వఃమధురమైన సోమముయొక్క, ఊర్మిమ్=తరంగమును (తరంగాకారమైన రసమును), శశ్వత్=నిరంతరము, పిబసి=త్రాగుచున్నావో, తయా=ఆ జిహ్వాచే, పాహి=రక్షించుము. అయమ్ అధ్వర్యుఃఈ యధ్వర్యుడు, తే=నీయొక్క, (యాగార్థమ్=యాగముకొఱకు,) ప్రాస్థాత్=ప్రస్థితుడాయెను. హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, తే=నీయొక్క, వజ్రఃవజ్రాయుధము, గవ్యూతిఃగోవుల నిచ్ఛయించుచు, సంవర్తతామ్=బాగుగ ప్రవర్తించుటకొఱకు.

తాత్పర్యము : ఓ యింద్రా! ప్రజాపతిచే సుష్ఠుగ నిర్మించబడినదియు, కనుకనే, యతిశయముగ శ్రేష్ఠమైనదియునగు జిహ్వాచే నీవు మధురమైన సోమముయొక్క తరంగాకారమైన రసమును త్రాగుచున్నావు. అటువంటి జిహ్వాచే పాలించుము. ఈ యధ్వర్యుడు నీ యాగమునకై బయలుదేరెను. ఓ యింద్రా! నీ వజ్రాయుధము గోవుల నిచ్ఛయించుచు బాగుగ ప్రవర్తించుటకొఱకు. ''ప్ర యత్సిన్ధవః'' ఇత్యాదులైన ఇంద్ర లింగకములైన అయిదు మంత్రములు మాధ్యందినసవనమునందు శుక్రామంథిగ్రహ ప్రచారమునకు పూర్వము ప్రస్థితయాజ్యలుగా జూడదగినవి. ఉపహోమ మంత్రములలో నిది యేకత్రింశతి ఋక్కు.

32. మంత్రము :**ప్రాతర్యుజా విబోధయ । అశ్వినా వేహ గచ్ఛతమ్ । అస్య సోమస్య పీతయే, ఇతి ।**

అర్థము : హే హోతః! = ఓ హోతా!, ప్రాతర్యుజా (జౌ) = ప్రాతఃకాలమున భుజింపఁదగినవారైన అశ్వినీదేవతలను, విబోధయ = మంత్రవిశేషముచే ప్రబుద్ధులనుగాఁ జేయుము. హే అశ్వినా! (నౌ) = ఓ యశ్వినీ దేవతలారా!, ఇహ = ఈ కర్మయందు, అస్య సోమస్య = ఈ సోమముయొక్క, పీతయే = పానముకొఱకు, యువామ్ = మీరు, గచ్ఛతమ్ = వెళ్లుఁడు.

తాత్పర్యము : ఓ హోతా! ప్రాతఃకాలమున భుజింపవలసినవారైన యశ్వినీ దేవతలను మంత్రవిశేషముచే మేల్కొల్పుము. ఓ యశ్వినీ దేవతలారా! ఈ సోమమును త్రాగుటకై వెళ్లుఁడు. ఈ మంత్ర మాశ్వినగ్రహమునకు పురోనువాక్య. ఉపహోమ మంత్రములలో నిది ద్వాత్రింశతి ఋక్కు.

33. మంత్రము : **ప్రాతర్యావాణా ప్రథమా యజధ్వమ్ । పురా గృధ్రాదరరుషః పిబాథః । ప్రాతర్హి యజ్ఞమశ్వినా దధాతే ।**

ప్రశగ్ంసన్తి కవయః పూర్వభాజః, ఇతి ।

అర్థము : హే ఋత్విజః! = ఓ ఋత్విజులారా!, ప్రాతర్యావాణా = ప్రాతఃసవనమునకు పోవుచున్న యశ్వినీదేవతలను, ప్రథమా = ప్రథమముననే, యజధ్వమ్ = యజింపుఁడు (పూజింపుఁడు). హే అశ్వినా (నౌ)! = ఓ యశ్వినీదేవతలారా!, గృధ్రాత్ అరరుషః పురా = సోమయుక్తుఁడైన అరరుర్నామకుఁడైన యసురునికంటె పూర్వము, పిబాథః (పిబథః) = ఈ సోమరసమును త్రాగుఁడు. హి = ఏ కారణమువలన, ఏతౌ అశ్వినా = ఈ యశ్వినులు, ప్రాతః = ప్రాతఃకాలమందు, యజ్ఞమ్ = యజ్ఞమును, దధాతే = ధరించుచున్నారో, తస్మాత్ = ఆ కారణమువలన, పూర్వభాజః = పూర్వమే దేవతలను భజించుచున్న, కవయః = విద్వాంసులైన ఋత్విజులు, ఏతౌ = ఈ యశ్వినులను, ప్రశంసన్తి = ప్రశంసించుచున్నారు.

తాత్పర్యము : ఓ ఋత్విజులారా! ప్రాతఃసవనమునకుఁ బోవుచున్న అశ్వినీదేవతలను ప్రథమమునే యజింపుఁడు. ఓ యశ్వినులారా! సోమయుక్తుఁడైన అరరుర్నామకుఁడగు నసురునికంటె పూర్వ మీ సోమరసమును త్రాగుఁడు. ఈ యశ్వినులు ప్రాతఃకాలమందు యజ్ఞమును ధరించుచున్నారు కనుక పూర్వమే దేవతలను భజించుచున్న విద్వాంసులగు ఋత్విజులీ యశ్వినీదేవతలను ప్రశంసించుచున్నారు. ప్రాతఃసవనమందు ఆశ్వినశస్త్రములు పఠించఁబడుచున్నవని యర్థము. ఉపహోమ మంత్రములలో నిది త్రయస్త్రింశతి ఋక్కు.

34. మంత్రము : **ప్రాతర్యజధ్వమశ్వినా హినోత । న సాయమస్తి దేవయా అజుష్టమ్ । ఉతాన్యో అస్మద్యజతే విచాయః ।**

పూర్వః పూర్వో యజమానో వనీయాన్ (౧౩), ఇతి ।

చాశ్వజిద్యో గచ్ఛతం నోదాశన్నామభిశ్రీర్ధమేమ సప్రథా భజామహే విశన్తు యాహ్యర్వాఙ్చ పిబాథః

షట్ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకే తృతీయోఽనువాకః ॥౩ ॥

అర్థము : హే ఋత్విజః!=ఓ ఋత్విజులారా!, ప్రాతః=ప్రాతఃకాలమునందు, యజధ్వమ్=యజింపుఁడు. అశ్వినౌ=అశ్వినీదేవతలను, హినోత=తృప్తిపఱచుఁడు. యస్మాత్=ఏ కారణమువలన, సాయమ్=సాయంకాలమందు, (హుతమ్=హోమము చేయఁబడినది,) అజుష్టమ్=అప్రియమో, తస్మాత్=ఆ కారణమువలన, సాయమ్=సాయంకాలమందు, దేవయా=దేవతలకై, యాగః=యాగము, నాస్తి=లేదు. ఉత=మఱియు, అస్మత్=మనకంటె, అన్యః=ఒక యజమానుఁడు, విచాయః=విశేషముగ పూజాయుక్తుఁడై, యద్యపి యజతే=యాగము చేయుచున్నాఁడు కాని, పూర్వః పూర్వః యజమానః=ప్రాచీనతముఁడైన యజమానుఁడు, వనీయాన్=అత్యంతము బాగుగ భజింపఁదగినవాఁడు.

తాత్పర్యము : ఓ ఋత్విజులారా! ప్రాతఃకాలమునందు యజ్ఞము చేసి అశ్వినీ దేవతలను ప్రీతులను జేయుఁడు. సాయంకాలమునందు హోమము చేయఁబడినది ప్రియము కాదు కావున సాయంకాలమందు దేవతలకొఱకు యాగము లేదు. మఱియు మనకంటె నితరుఁడైన ఒక యజమానుఁడు విశేషముగ పూజాయుక్తుఁడై యాగము చేయుచున్నాడు. అయినను ప్రాచీనతముఁడైన యజమానుఁ డత్యంతము బాగుగ భజనీయుఁడు. కనుక నేనే ప్రథముఁడుగా యజించుచున్నానని యభిప్రాయము. ఈ రెండు ఋక్కులు ఆశ్విన కర్మయందు వికల్పితములైన యాజ్యలు. ఉపహోమ మంత్రములలో నిది చతుస్త్రింశతి ఋక్కు.

తృతీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకే
చతుర్థోఽనువాకః

1. మంత్రము : **నక్తం జాతాఽస్యోషధే । రామే కృష్ణే అసిక్ని చ । ఇదగ్ం రజని రజయ । కిలాసం పలితం చ యత్,**

ఇతి ।

అవతారిక : తృతీయానువాకమునందువలె ఈ చతుర్థానువాకమునందుc గూడ కొన్ని ఉపహోమ మంత్రము లామ్నాతము లైనవి. వానిలో నిది ప్రథమ ఋక్కు. ఈ యుపహోమ మంత్రములలో మొదటి యైదు మంత్రములచే హోమము చేయుటవలన శ్వేతకుష్ఠరోగము నివృత్త మగును.

అర్థము : హే రామే!=శరీరమును రమణీయముగాc జేయుదానవును, హే కృష్ణే!=స్వయముగ కృష్ణవర్ణము గల దానవును, చ=మఱియు, హే అసిక్ని!=శ్వైత్య వినాశనముచే ఆ ప్రదేశమున అసిత (కృష్ణ) వర్ణమును సంపాదించు దానవునగు, హే ఓషధే=ఓ యోషధీ!, త్వమ్=నీవు, నక్తమ్=రాత్రియందు, జాతా=పుట్టినదానవు, అసి=అగుచున్నావు. హే రజని!=స్వకీయవర్ణముచే రంజింపఁజేయునట్టి ఓ యోషధీ!, యత్=ఏ శరీరము, కిలాసమ్=శ్వేతరోగ గ్రస్తమో, చ=మఱియు, పలితమ్=తెల్లఁబారిన వెండ్రుకలు కలదియో, తత్ ఇదమ్=అట్టి యీ శరీరమును, రజయ=స్వకీయ వర్ణముచే రంజింపఁజేయుము.

తాత్పర్యము : నీలి నామకమైన ఓ యోషధీ! నీవు శరీరమును రమణీయముగాc జేయుదానవు, స్వయముగ కృష్ణవర్ణము కలదానవు, మఱియు శరీరము నందలిశ్వైత్యమును నశింపఁజేసి యా ప్రదేశమునందు అసిత (కృష్ణ) వర్ణమును కలుగఁజేయుదానవు నగుచున్నావు. అట్టి నీవు రాత్రియందు పుట్టితివి. కనుకనే అంధకారమువలె నీలవర్ణవుగాc గనఁబడుచున్నావు. స్వకీయ వర్ణముచే శరీరమును రంజింపఁజేయ సమర్థమైన ఓ యోషధీ! శ్వేతరోగ గ్రస్తమును, తెల్లఁబారిన వెండ్రుకలు కలదియునగు నీ శరీరమును స్వకీయ వర్ణముచే రంజింపఁజేయుము. ఇది ప్రథమ ఋక్కు.

2. మంత్రము : **కిలాసం చ పలితం చ । నిరితో నాశయా పృషత్ । ఆ నః స్వో అశ్నుతాం వర్ణః । పరా శ్వేతాని పాతయ,**

ఇతి ।

అర్థము : హే ఓషధే!=నీలి నామకమైన ఓ యోషధీ!, కిలాసం చ=శ్వేతరోగ గ్రస్తమును, పలితం చ=పలితమును, (ఇత్యేవమ్=అని యీ విధముగ,) పృషత్=చిత్రరూపమైన దీనిని, ఇతః=ఈ శరీరమునుండి, నిర్నాశయా (య)=నిశ్శేషముగ నశింపఁజేయుము. స్వాః వర్ణాః=దేహముయొక్క స్వకీయ వర్ణము, నః=మమ్ము, ఆ=అంతటను, అశ్నుతామ్=పొందుcగాక. శ్వేతాని=శ్వేతములైన రోగ రూపములను, పరాపాతయ=విశేషముగ నశింపఁజేయుము.

తాత్పర్యము : ఓ నీల్యాఖ్యౌషధీ! కిలాసము, పలితము అని యీ విధముగనున్నట్టి చిత్రరూపము నీ శరీరమునుండి నిశ్శేషముగ నశింపఁజేయుము. దేహముయొక్క స్వకీయ వర్ణము మమ్ము అంతటను పొందుగాక. శ్వేతములైన రోగ రూపములను విశేషముగ నశింపఁజేయుము. ఇది ద్వితీయ ఋక్కు.

3. మంత్రము : **అసితం తే నిలయనమ్ । ఆస్థాన మసితం తవ (౧) । అసిక్నియస్యోషధే । నిరితో నాశయా పృషత్,**

ఇతి ।

అర్థము : హే ఓషధే!=ఓ నీలినామకమైన యోషధీ!, తే=నీయొక్క, నిలయనమ్=నిశ్శేషముగ లయప్రాప్తి స్థానమైన, అంగము, అసితమ్=కృష్ణము, భవతి=అగుచున్నది. తవ=నీయొక్క, ఆస్థానమ్=వసతి రూపమైన స్థానము, అసితం=కృష్ణము, భవతి=అగుచున్నది. హే ఓషధే!=ఓ యోషధీ!, (త్వమ్=నీవు,) అసిక్నీ అసి=నీలిమను పొందించుదాన వగుచున్నావు. పృషత్=మాయొక్క బహువిధ రూపమును, ఇతః=ఈ శరీరమునుండి, నిః=నిశ్శేషముగ, నాశయా (య)=నశింపఁజేయుము.

తాత్పర్యము : ఓ నీలోషధీ! నిశ్శేషముగ లయమును పొందించుటకు స్థానమైన నీ యంగము కృష్ణ మైనది. కేవలము దేహావయవమే కాదు. నీకు వసతి రూపమైన స్థానము కూడ నల్లనిది. ఓ యోషధీ! నీలిప్రక్షేపముచే వక్రము కృష్ణమగువిధముగ నీవు నీలిమను పొందించుదాన వగుచున్నావు. శరీరమునందలి శ్విత్రరోగమునకు సంబంధించిన శ్వేతవర్ణమును పోఁగొట్టి యాస్థానమున నీలిమను పొందించునదియని యర్థము. మాయొక్క బహువిధమైన రూపము నీ శరీరమునుండి నిశ్శేషముగ నశింపఁజేయుము. ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము : **అస్థిజస్య కిలాసస్య । తనూజస్య చ యత్త్వచి । కృత్యా కృతస్య బ్రహ్మణా । లక్ష్మ శ్వేతమనీనశమ్,**

ఇతి ।

అర్థము : అస్థిజస్య=ఎముకనుండి పుట్టినదియు, తనూజస్య=శరీరము (మాంసము) నుండి పుట్టినదియునగు, కిలాసస్య=కుష్ఠరోగముయొక్కయు, త్వచి=చర్మమునందు, యత్=ఏ శ్విత్రము, అస్తి=కలదో, తస్య=దానియొక్కయు, కృత్యా=పరకీయాభిచారముచే, కృతస్య=చేయఁబడిన శ్విత్రముయొక్కయు, శ్వేతం లక్ష్మ=శ్వేతవర్ణ లాంఛనమును, బ్రహ్మణా=పరమేశ్వరునిచే, (అనుగృహీతః అహమ్=అనుగ్రహించఁబడిన నేను,) అనీనశమ్=నశింపఁజేసినవాఁడ నైతిని.

తాత్పర్యము : అస్థిజన్యము, మాంసజన్యమునైన శ్విత్రముయొక్కయు, చర్మమునందలి శ్విత్రముయొక్కయు, పరులు చేసిన ఆభిచారిక కర్మవలన నేర్పడిన శ్విత్రముయొక్కయు శ్వేతవర్ణలాంఛనమును పరమేశ్వరునిచే ననుగ్రహింపఁబడిన నేను నశింపఁజేసితిని. శ్విత్రము=శ్వేతకుష్ఠరోగము. లక్ష్మ=గుఱుతు. ఇది చతుర్థ ఋక్కు.

5. మంత్రము : **సరూపా నామ తే మాతా । సరూపో నామ తే పితా । సరూపా ఽస్యోషధే సా । సరూపమిదం కృధి (౨),**

ఇతి ।

అర్థము : హే ఓషధే!=ఓ యోషధీ!, తే=నీకు, మాతా=మాతృ స్థానీయయైన భూమి, సరూపా నామ=నీతో సమానమైన రూపము కలదే. కృష్ణభూమి యని యర్థము. తే=నీకు, పితా=పితృ స్థానీయమైన బీజ విశేషము,

సరూపః నామ = కృష్ణవర్ణత్వముచే సమాన రూపము కలదే. (ఏతాభ్యామ్ ఉత్పన్నా=ఈ భూమి బీజములు రెండింటినుండి పుట్టిన,) సా త్వమపి=ఆ నీవు కూడ, సరూపా అసి=ఆ మాతాపితలకు సమానరూప వగుచున్నావు. (తస్మాత్=ఆ కారణమువలన,) ఇదమ్=శ్వేతరూప రోగ గ్రస్తమైన యీ శరీరమును, సరూపమ్=నీతో సమానరూపమైన కృష్ణవర్ణము కలదానినిగా, కృధి=చేయుము. శ్విత్రము=తెల్లపొడల కుష్ఠరోగము.

తాత్పర్యము : ఓ నీలోష్యధీ! నీకు మాతృస్థానీయయైన భూమి నీతో సమానమైన రూపము కలది. కృష్ణభూమి యని యర్థము. నీకు పితృస్థానీయమైన బీజవిశేషము నీతో సమానమైన కృష్ణరూపము కలది. ఈ యుభయమునుండి పుట్టిన నీవు కూడ ఆ భూమి బీజములతో సమానమైన కృష్ణవర్ణము కలదానవు. అందువలన శ్వేతరూప రోగగ్రస్తమైన యీ శరీరమును నీతో సమానమైన కృష్ణవర్ణము కలదానినిగాc జేయుము. ఈ యైదు మంత్రము లకు శ్వేతరోగనివారణౌషధి నభిమంత్రించుటయందు వినియోగమని గ్రహింపcదగినది. ఇది పంచమ ఋక్కు.

6. మంత్రము : శునగ్ం హువేమ మఘువాన మిన్ద్రమ్ । అస్మిన్భరే నృతమం వాజసాతౌ । శృణ్వన్తముగ్ర మూతయే సమత్సు । ఘ్నన్తం వృత్రాణి సంజితం ధనానామ్, ఇతి ।

అర్థము : శునమ్=సుఖరూపుcడును, మఘవానమ్=ధనయుక్తుcడును, నృతమమ్=పురుషశ్రేష్ఠుcడును, శృణ్వన్తమ్=మా యాహ్వానమును వినుచున్నవాcడును, సమత్సు=యుద్ధములందు, ఊతయే=మమ్ము రక్షించుటకై, ఉగ్రమ్=కోపయుక్తుcడును, వృత్రాణి=శత్రువులను, ఘ్నన్తమ్=చంపుచున్నవాcడును, ధనానామ్=ధనములకు, సంజితమ్=బాగుగా సంపాదకుడునగు, ఇన్ద్రమ్=ఇంద్రుని, వాజసాతౌ = అన్నప్రదేశమైన, అస్మిన్ భరే=భరణీయమైన యీ సంగ్రామమందు, హువేమ=ఆహ్వానింతుము.

తాత్పర్యము : శున మిత్యాది విశేషణ విశిష్టుడైన యింద్రుని అన్నప్రదేశమైన యీ సంగ్రామమం దాహ్వానించెదము. శేష మర్థమందే వివరించcబడినది. ఇది షష్ఠ ఋక్కు.

7. మంత్రము : ధూనుథ ద్యాం పర్వతా న్దాశుషే వసు। ని వో వనా జిహతే యామనో భియా । కోపయథ పృథివీం పృశ్ని మాతరః । యుధే యదుగ్రాః పృషతీరయుగ్ధ్వమ్, ఇతి ।

అర్థము : హే పృశ్నిమాతరః!=ఓ వాయువులారా!, యూయమ్=మీరు, యత్=ఎప్పుడు, యుధే=యుద్ధమునకై, (ఆగతాః సన్తః=వచ్చినవా రగుచు,) పృషతీః=మీ యశ్వములను, అయుగ్ధ్వమ్=రథమునందు పూన్చిరో, (తదానీమేవ=అప్పుడే,) ద్యామ్=ద్యులోకమును, పర్వతాన్=పర్వతములను, ధూనుథ= కంపింపc జేయుచున్నారు. దాశుషే=హవిస్సు నొసcగునట్టి యజమానునికొఱకు, వసు=ధనమును, ధూనుథ= ఇచ్చు చున్నారు. వః=మీయొక్క, యామనః=గమనవేగమువలన, వనా (ని)=వనములు, భియా= భయముచేత,

నిజిహతే=వంగి పడుచున్నవి. తథా=ఆ విధముగ, పృథివీమ్=భూమిని, కోపయథ=క్షోభింపఁజేయుచున్నారు.

తాత్పర్యము : ఓ వాయువులారా! మీరు ఎప్పుడు యుద్ధమునకై వచ్చి మీ యశ్వములను రథములందు పూన్చుచున్నారో, అప్పుడే ద్యులోకమును, పర్వతములను కంపింపఁజేయుచున్నారు. హవిస్సు నొసఁగు యజమానునకు ధనము నిచ్చుచున్నారు. మీ గమన వేగమువలన వనము లన్నియు వంగి పడిపోవుచున్నవి. ఆ విధముగ భూమిని క్షోభింపఁజేయుచున్నారు. ఇది సప్తమ ఋక్కు.

8. మంత్రము : ప్రవేపయన్తి పర్వతాన్ । వివిఞ్చన్తి వనస్పతీన్ (౩) । ప్రో కవారత మరుతో దుర్మదా ఇవ । దేవాసః సర్వథా విశా, ఇతి ।

అర్థము : హే మరుతః!=ఓ మరుత్తులారా!, సర్వథా=అన్నివిధములచేతను, విశా సహ=ప్రజతోఁ గూడ, దేవాసః=దీప్యమానులైన, భవన్తః=మీరు, పర్వతాన్=పర్వతములను, ప్రవేపయన్తి=ప్రకర్షముగ కంపింపఁజేయుచున్నారు. వనస్పతీన్=వనస్పతులను (పూవక కాచెడి చెట్లను), వివిఞ్చన్తి=వికసింపఁజేయుచున్నారు. దుర్మదాః ఇవ=దుర్మదులవలె, ప్రో కవారత=ప్రకర్షముగ పరుగిడుఁడు. దుర్మదులు=అధిక గర్వము కలవారు.

తాత్పర్యము : ఓ మరుత్తులారా! అన్నివిధములను ప్రజతోఁ గూడ దీప్యమానులైన మీరు పర్వతములను ప్రకర్షముగ కంపింపఁ జేయుచున్నారు. వనస్పతులను వికసింపఁజేయుచున్నారు. దుర్మదులవలె ప్రకర్షముగ పరుగెత్తుఁడు. ఈ సప్తమాష్టమ ఋక్కులు ''పృశ్నియై దుగ్ధే పైయంగవం చరుం నిర్వపేత్'' అను మంత్రముచే విహితమైన కర్మయందు యాజానువాక్యలుగాఁ జూడఁదగినవి. ఇది అష్టమ ఋక్కు.

9. మంత్రము : పురుత్రా హి సదృఙ్ఙసి । విశో విశ్వా అను ప్రభు । సమత్సు త్వా హవామహే, ఇతి ।

అర్థము : (హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు) పురుత్రా=బహుస్థానములందు, సదృఙ్=సమానుఁడవు, అసి హి=అగుచున్నావు కదా!, విశ్వా(న్) విశః అను=సర్వ ప్రజల ననుసరించి, ప్రభు=ప్రకర్షముగ దాహ పాకాదికముచే ఉపకారకుఁడవు, అసి=అగుచున్నావు. సమత్సు=యుద్ధములందు, త్వా=నిన్ను, హవామహే=ఆహ్వానించుచున్నాము.

తాత్పర్యము : ఓ యగ్నీ! నీవు అన్నిస్థానములందు సమానుఁ డవగుచున్నావు. కనుకనే ''శ్మశానేష్వపి తేజస్వీ పావకో ఽస్మిన్న లిప్యతే''='అగ్ని శ్మశానములందుఁ గూడ తేజస్వంతుఁడై దీనియందు లిప్తుఁ డగుటలేదు' అని యభిజ్ఞులు చెప్పుచున్నారు. ఆ స్థానములందు ఉండియు లిప్తుఁడు కాఁడని యర్థము. విశ్వ ప్రజల ననుసరించి ప్రకర్షముగ దాహ పాకాదికముచే ఉపకారకుఁడ వగుచున్నావు. యుద్ధములందు నిన్నాహ్వానించుచున్నాము. ఇది నవమ ఋక్కు.

10. మంత్రము :సమత్స్వగ్నిమవసే । వాజయన్తో హవామహే । వాజేషు చిత్రరాధసమ్, ఇతి ।

అర్థము : వాజయన్తః=అన్నమును కోరుచున్న, వయమ్=మేము, సమత్సు=యుద్ధములందు, అవసే=మా రక్షణమునకై, వాజేషు=అన్నముల విషయమున, చిత్రరాధసమ్=ఆశ్చర్యకరముగ సాధకుఁడైన, అగ్నిమ్=అగ్నిని, హవామహే=ఆహ్వానించుచున్నాము.

తాత్పర్యము : అన్నమును కోరుచున్నమేము యుద్ధములందు మమ్ము రక్షించుటకై అన్నముల విషయమున ఆశ్చర్యకరముగ సాధకుఁడగు (సాధించునట్టి) అగ్ని నాహ్వానించుచున్నాము. ఇది దశమ ఋక్కు. ఈ నవమ దశమ ఋక్కుల ద్వయము విజయార్థమైన ఆగ్నేయ కర్మయందు చూడఁదగినది.

11. మంత్రము :సంగచ్ఛధ్వగ్ం సంవదధ్వమ్ । సం వో మనాగ్ంసి జానతామ్ (౪) । దేవా భాగం యథా పూర్వే । సం జానానా ఉపాసత, ఇతి ।

అర్థము : (సమానైః సహ విప్రియాః హే పురుషాః!=సమానులతోఁ గూడ విప్రియులైన యో పురుషులారా!, యూయమ్=మీరు,) సంగచ్ఛధ్వమ్=పరస్పరము కలసికొనుఁడు. సంవదధ్వమ్=సంవాదమును చేయుఁడు. వః=మీయొక్క, మనాంసి=మనస్సులు, యథా=ఏ విధముగ, పూర్వే దేవాః=పూర్వ దేవతలు, సంజానానాః= పరస్పరము అభిప్రాయమును తెలిసికొనినవారై, భాగమ్=తమ తమ భాగమును, ఉపాసత=అవిఘ్నముగ అనుభవించిరో, తథా=ఆ విధముగ, సం జానతామ్=పరస్పరము సమ్మతిని తెలిసికొనుఁగాక. విప్రియులు=విభిన్నాభిప్రాయములు కలవారు. పరస్పరము సహించనివారని యర్థము.

తాత్పర్యము : సమానులతోఁ గూడ విప్రియులైన యో పురుషులారా! మీరు పరస్పరము కలసికొని సంవాదమును చేయుచుండుఁడు. పూర్వదేవతలు పరస్పరము అవగాహన కలవారై తమ తమ భాగము నవిఘ్నముగ ననుభవించినవిధముగ మీ మనస్సులు ఒండొరుల సమ్మతిని తెలిసికొనును గాక. ఇది యేకాదశ ఋక్కు.

12. మంత్రము :సమానో మన్త్రః సమితిః సమానీ । సమానం మనః సహ చిత్తమేషామ్ । సమానం కేతో అభి సగ్ంరభధ్వమ్ । సంజ్ఞానేన వో హవిషా యజామః, ఇతి ।

అర్థము : (సమానైః సహ విప్రియాః హే పురుషాః!=సమానులతోఁ గూడ విప్రియులైన యో పురుషులారా!) వః=మీయొక్క, మన్త్రః=మంత్రాలోచనము (కార్యవిచారము), సమానః=ఏకరూపము, అస్తు=అగుఁగాక. సమితిః=అన్యోన్య సంగమము, సమానీ=ఏకరూపము, అస్తు. మనః=మనస్సు (ఊహాపోహాస్థమైన అంతఃకరణము), సమానమ్=ఏకవిషయము, అస్తు. ఏషామ్=వీరియొక్క, చిత్తమ్=చిత్తము (వస్తుజ్ఞానావస్థితమైన అంతఃకరణము), సహ తిష్ఠతు=కూడ నుండుఁగాక. సమానం కేతోఽభి=సహవాస స్థానము నభిలక్షించి, సంరభధ్వమ్=ప్రయత్నించుఁడు. వః=విప్రతిపన్న దేవతలగు మీయొక్క, సంజ్ఞానేన=సంప్రతిపత్తి నిమిత్తమైన, హవిషా=హవిస్సుచే, యజామః=యజించు (పూజించు) చున్నాము.

తాత్పర్యము : సమానులతోఁగూడ విప్రియులైన ఓ పురుషులారా! మీ మంత్రాలోచన మేకరూప మగుఁగాక. మీ యొండొరుల కలయిక యేకరూప మగుఁగాక. మీ మనస్సు ఏక విషయ మగుఁగాక. మీ చిత్త మొకచోట

కలసి యుండుటగాక. సహవాసస్థాన మభిలక్షించి మీరు ప్రయత్నించుటడు. విప్రతిపన్న దేవతలైన మీయొక్క సంప్రతిపత్తి నిమిత్తమైన హవిస్సుచే యజించుచున్నాము. ఇది ద్వాదశ ఋక్కు.

13. మంత్రము :**సమానో వ ఆకూతిః । సమానా హృదయాని వః । సమానమస్తు వో మనః । యథా వః సుసహాసతి(ఇ), ఇతి ।**

అర్థము : (సమానైః సహ విప్రియాః హే పురుషాః!=సమానులతోటి గూడ విప్రియులైన యో పురుషులారా!,) వః=మీయొక్క, ఆకూతిః=సంకల్పము, సమానీ=ఏకరూపము, అస్తు=అగుటగాక. వః=మీయొక్క, హృదయాని=హృదయములు (కార్యనిశ్చాయకములైన యంతఃకరణములు), సమానా(ని)=ఏకరూపములు, భవన్తు=అగుటగాక. వః=మీయొక్క, మనః=ఊహాపోహ రూప మనన సామర్థ్యము, సమానమ్=ఏకరూపము, అస్తు=అగుటగాక. (కింబహునా?=వేయేల?,)వః=మీయొక్క, (సర్వం కార్యమ్=సర్వకార్యము,) యథా=ఏ విధముగ, సుసహాసతి=సుఖముగ అతిశయ ప్రకారముగ నగునో, తథా అస్తు=ఆ విధముగ నగుటగాక.

తాత్పర్యము : విప్రియులైన ఓ పురుషులారా! మీ సంకల్పము, హృదయములు, ఊహాపోహ రూప మనన సామర్థ్యము ఏకరూపము లగుటగాక. వేయేల? మీ సర్వకార్యము సుఖముగ నతిశయముగ నుండువిధముగ నుండుటగాక. ఇది త్రయోదశ ఋక్కు.

14. మంత్రము :**సమానం నః సైవ్యైః । సంజ్ఞానమరణైః । సంజ్ఞాన మశ్వినా యువమ్ । ఇహాస్మాసు నియచ్ఛతమ్, ఇతి ।**

అర్థము : నః=మాకు, సైవ్యైః=స్వకీయులతోటి గూడ, సంజ్ఞానమ్=ఐకమత్యము, అస్తు=ఉండుటగాక. అరణైః=వ్యవహార విశేషములైన నడకలచేత, సంజ్ఞానమ్=ఐకమత్యము, అస్తు. హే అశ్వినా (నౌ)=ఓ యశ్వినీదేవతలారా!, యువమ్ (యువామ్)=మీరు, ఇహ=ఈ లోకమందు, అస్మాసు (సర్వేష్వపి)=మా యందఱియందుటగూడ, సంజ్ఞానమ్=ఐకమత్యమును, నియచ్ఛతమ్=నియతము చేయుటడు.

తాత్పర్యము : మాకు స్వకీయ పురుషులతోటి గూడ ఐకమత్య ముండుటగాక. వ్యవహార విశేషములైన నడకలచేత నైకమత్య ముండుటగాక. ఓ యశ్వినీదేవతలారా! మీ రీ లోకమందు మా యందఱియందును ఐకమత్యమును నియతము చేయుటడు. ఇది చతుర్దశ ఋక్కు.

15. మంత్రము :**సంజ్ఞానం మే బృహస్పతిః । సంజ్ఞానగ్ం సవితా కరత్ । సంజ్ఞాన మశ్వినా యువమ్ । ఇహ మహ్యం నియచ్ఛతమ్, ఇతి ।**

అర్థము : బృహస్పతిః=బృహస్పతిదేవుటడు, మే=మదీయ సంఘమునకు, సంజ్ఞానమ్=ఐకమత్యమును, కరత్ (కరోతు)=చేయుటగాక. సవితా చ=సూర్యుటడును, మే, సంజ్ఞానమ్, కరత్. హే అశ్వినా (నౌ)!=ఓ యశ్వినులారా!, యువమ్ (యువామ్)=మీరు, మహ్యమ్=నాకొఱకు, ఇహ=నా జనమునందు, సంజ్ఞానమ్=ఐకమత్యమును, నియచ్ఛతమ్=నియతము చేయుటడు.

తాత్పర్యము : బృహస్పతి సవిత్ర దేవతలు నా సంఘమునకు ఐకమత్యమును చేయుటకాక. ఓ యశ్వినులారా! మీరు నా జనమునందు ఐకమత్యమును నియతము చేయుఁడు. 'సంగచ్ఛధ్వమ్' ఇత్యాదులైన ఐదు మంత్రములు ''యః సమానైర్మిథో విప్రియః స్యాత్తమేతయా సంజ్ఞాన్యా యాజయేత్'' అను విధిచే విహితమైన కర్మయందు ద్రష్టవ్యములు.

16. మంత్రము :**ఉప చ్ఛాయామివ ఘృణేః । అగన్మ శర్మ తే వయమ్ (౬) । అగ్నే హిరణ్యసందృశః, ఇతి ।**

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, హిరణ్యసందృశః=సువర్ణమువలె బాగుగ జూడబడుచున్న, తే=నీయొక్క, శర్మ=శరణమును (గృహమును), ఉప=సమీపమునందు, ఘృణేః ఛాయామివ=ఆదిత్య రశ్మియొక్క ఛాయనువలె, వయమ్=మేము, అగన్మ=పొందితిమి.

తాత్పర్యము : ఓ యగ్నీ! సువర్ణమువలె బాగుగ జూడదగిన నీయొక్క గృహమును సమీపమునందు మేము ఆదిత్య రశ్మి చ్ఛాయనువలె పొందితిమి. ఈ మంత్రము ఆగ్నేయ కర్మయందు చూడదగినది. ఇది షోడశ ఋక్కు.

17. మంత్రము :**అదబ్ధేభిః సవితః పాయుభిష్ట్వమ్ । శివేభిరద్య పరిపాహి నో గయమ్। హిరణ్యజిహ్వాః సువితాయ నవ్యసే । రక్షా మాకిర్నో అఘశగ్ంస ఈశత, ఇతి ।**

అర్థము : హే సవితః!=ఓ సూర్యదేవా!, త్వమ్=నీవు, అదబ్ధేభిః=హింసకములు కానివియు, శివేభిః=శాంతములు నైన, పాయుభిః=పాలనోపాయములచే, అద్య=ఈ కర్మయందు, నః=మాయొక్క, గయమ్=గృహమును, పరిపాహి=అంతటను పాలించుము. హిరణ్యజిహ్వాః=సువర్ణ సదృశ జిహ్వా యుక్తుఁడ వగుచు, నవ్యసే=నూతనమైన, సువితాయ=శోభన గమనముకొఱకు (మంచి యనుష్ఠానముకొఱకు), రక్ష=విఘ్నములను పరిహరించుము. అఘశంసః=మా పాపమును నిందించుచున్న శత్రువు, నః మాకిరీశత=మమ్ము బాధించుటకు సమర్థుఁడు కాకుండుటకాక.

తాత్పర్యము : ఓ సవిత్రదేవా! నీవు హింసకములు కానివియు, శాంతములునైన పాలనోపాయములచేత ఈ కర్మయందు మా గృహము నంతటను పాలించుము. సువర్ణ సదృశ జిహ్వా కలవాఁడ వగుచు నత్యంతము నూతనమైన మంచి యనుష్ఠానమునకై విఘ్నములను పరిహరించుము. మా పాపమును నిందించుచున్న శత్రువు మమ్ము బాధించుటకు సమర్థుఁడు కాకుండుటకాక. ఈ మంత్రము సావిత్ర కర్మయందు చూడదగినది. ఇది సప్తదశ ఋక్కు.

18. మంత్రము :**మదే మదే హి నో దదుః । యూథా గవామృజుక్రతుః । సంగృభాయ పురూశతా । ఉభయా హస్త్యా వసు।**

శిశీహి రాయ ఆభర (౭), ఇతి ।

అర్థము : ఋజుక్రతుః=ఋజువైన (కుటిలము కాని) కర్మ కల, అయమ్=ఈ యింద్రుఁడు, నః=మాయొక్క, మదే మదే=అప్పుడప్పుడు హర్షము నిమిత్తము, గవాం యూథా (ని)=గోవుల సమూహములను, దదుః

(దదాతి)=ఇచ్చుచున్నాcడు. హే ఇన్ద్ర!=ఓ యిం(ద్రా!, ఉభయా హస్తా్యా (ఉభయోఃహస్తయోఃr)=ఉభయ హస్తములందు, పురూశతా(ని)=అనేక శతములను, సంగృభాయ=బాగుగ తీసికొని, వసు=ధనమును, శిశీహి=మా కొసcగుము. పునరపి=ఇంకను కూడ, రాయఃr=ధనములను, ఆభర=సంపాదించుము.

తాత్పర్యము : చక్కనైన కర్మ కల యీ యిం(ద్రుcడు మాకు అప్పుడప్పుడు హర్షము నిమిత్తము గో సమూహముల నిచ్చుచున్నాcడు. ఓ యిం(ద్రా! ఉభయ హస్తములందు బహుశతముల ధనమును తీసికొని మా కిమ్ము. ఇంకను కూడ ధనములను సంపాదించుము. ఇది అష్టాదశ ఋక్కు.

19. మంత్రము :**శిప్రిన్వాజానాం పతే । శచీవస్తవ దగ్ంసనా । ఆ తూ న ఇన్ద్ర భాజయ । గోష్వశ్వేషు శుభ్రిషు । సహస్రేషు తువీమఘ, ఇతి ।**

అర్థము : శిప్రిన్!=శోభన హనువులు కలవాcడవును, వాజానాం పతే!=అన్నములకు పాలకుcడవును, శచీవఃr!=శక్తిమంతుcడవును, తువీమఘ!=బహుళ ధనవంతుcడవునగు, హే ఇన్ద్ర!=ఓ యిం(ద్రా!, తవ=నీకు సంబంధించిన, దంసనా=దంసన శబ్దాభిధేయమగు కర్మ, (అనుష్ఠితే సతి=అనుష్ఠించcబడిన దగుచుండcగా,) శుభ్రిషు=నిర్మలములును, సహస్రేషు=సహస్రసంఖ్యాకములునగు, గోషు=గోవులందు, అశ్వేషు=అశ్వములందు, నఃr=మమ్ము, ఆ తూ భాజయ=అంతటను సదా భాగము కలవారినిగాc జేయుము. హనువు=కంటిక్రిందినుండి చెక్కిలిమీcది భాగము.

తాత్పర్యము : శిప్రిత్వాది విశేషణ విశిష్టుcడవైన ఓ యిం(ద్రా! దంసన శబ్దాభిధేయమైన కర్మ అనుష్ఠించcబడిన దగుచుండcగా నిర్మలములును, సహస్రసంఖ్యాకములునైన గోవులందు, అశ్వములందుc గూడ మమ్ము నంతటను సదా భాగస్వాములనుగాc జేయుము. ఈ మంత్ర ద్వయము ఐం(ద్రకర్మయందు (దష్టవ్యము. ఇది యేకోనవింశతి ఋక్కు.

20. మంత్రము :**యద్దేవా దేవ హేడనమ్ । దేవాసశ్చకృమా వయమ్ । ఆదిత్యాస్తస్మాన్నో యూయమ్ । ఋతస్యర్తేన ముఞ్చత, ఇతి ।**

అర్థము : దేవాసఃr=దీపించుచున్నవారగు, హే ఆదిత్యాఃr దేవాఃr!=ఓ యాదిత్య దేవతలారా!, దేవహేడ(ళ)నమ్=దేవతలకు అవజ్ఞా రూపమైన, యత్=ఏ పాపమును, వయమ్=మేము, చకృమ=చేసితిమో, యూయమ్=మీరు, ఋతస్య=యజ్ఞమయొక్క, ఋతేన=సత్యమైన (శాస్త్రీయమైన) మా యనుష్ఠానముచేత, మాr=నన్ను, తస్మాత్=ఆ పాపమునుండి, ముఞ్చత=విడిపించుcడు.

తాత్పర్యము : దీపించుచున్న ఓ యాదిత్య దేవతలారా! దేవతలకు అవజ్ఞాకరమైన యే పాపమును చేసితిమో, మేము శాస్త్రీయముగc జేసిన యజ్ఞానుష్ఠానముచేత మీరా పాపమునుండి నన్ను విముక్తునిc జేయుcడు. ఇది వింశతి ఋక్కు.

21. మంత్రము :**ఋతస్యర్తేనాऽऽదిత్యాఃr (ర) । యత్రా ముఞ్చతేహ మా । యజ్ఞైర్వో యజ్ఞవాహసః । ఆశిక్షన్తో న శేకిమ, ఇతి ।**

అర్థము : హే ఆదిత్యాః!=ఓ యాదిత్యులారా!, యజత్రాః=యష్టవ్యులైన (యాగోద్దిష్టులైన), యూయమ్=మీరు, ఇహ=ఈ లోకమందు, యజ్ఞస్య=యజ్ఞముయొక్క, ఋతేన=సత్యానుష్ఠానముచేత, మా=నన్ను, అస్మాత్=ఈ పాపమునుండి, ముఞ్చత=విముక్తునిc జేయుcడు. హే యజ్ఞవాహసః=యజ్ఞనిర్వాహకులైన యో దేవతలారా!, వః=మీకు సంబంధించినవైన, యజ్ఞైః=యజ్ఞములచేత, ఆశిషన్తః న=యజ్ఞసంబంధినియగు శిక్షను చేయుచున్న యాచార్యులవలె, శేకిమ=పాపమును నశింపcజేయుటకై శక్తుల మగుదుము.

తాత్పర్యము : ఓ యాదిత్యులారా! యష్టవ్యులైన మీరు ఈ లోకమునందు యజ్ఞమును శాస్త్రీయముగ ననుష్ఠించుటచేత నన్ను ఈ పాపమునుండి విముక్తునిc జేయుcడు. యజ్ఞనిర్వాహకులైన యో దేవతలారా! యజ్ఞసంబంధినియగు శిక్షను చేయుచున్న యాచార్యులవలె మీ యజ్ఞములచే పాపమును నశింపజేయ శక్తుల మగుదుము. ఇది యేక వింశతి ఋక్కు.

22. మంత్రము :**మేదస్వతా యజమానాः। స్రుచా ऽకజ్యేన జుహ్వతः। అకామా వో విశ్వే దేవాः । శిక్షన్తో నోపశేకిమ, ఇతి ।**

అర్థము : హే విశ్వే దేవాः!=ఓ విశ్వేదేవ దేవతలారా!, మేదస్వతా=సారవంతమైన, ఆజ్యేన=ఆజ్యముతో, (పూర్ణయా=నిండిన,) స్రుచా=స్రుక్కుతో, జుహ్వతః=హోమము చేయుచున్నవారమును, అకామాः=ఫలకామనా రహితులమునగు, యజమానాः వయమ్=యజమానులమైన మేము, వः ప్రసాదాత్=మీయొక్క యనుగ్రహమువలన, శిక్షన్తः న=యజ్ఞసంబంధినియగు శిక్షను చేయుచున్న యాచార్యులవలె, ఉపశేకిమ=పాపమును నశింపcజేయుటకై సర్వథా శక్తుల మగుదుము.

తాత్పర్యము : ఓ విశ్వేదేవ దేవతలారా! సారవంతమైన ఆజ్యముతో నిండిన స్రుక్కుతో హోమము చేయుచున్నవారమును, ఫలకామనా రహితులమునైన యజమానులమైన మేము యజ్ఞసంబంధినియగు శిక్షను జేయుచున్న యాచార్యులవలె మీ యనుగ్రహమువలన పాపమును నశింపcజేయ సమర్థుల మగుదుము. ఇది ద్వావింశతి ఋక్కు.

23. మంత్రము :**యది దివా యది నక్తమ్ । ఏన ఏనస్యో ऽకరత్ । భూతం మా తస్మాద్భవ్యం చ । ద్రుపదాదివ ముఞ్చతు,**

ఇతి ।

అర్థము : ఏనస్యాः=పూర్వము ప్రవృత్తుcడనైన, అహమ్=నేను, దివా యది=పగటియందుc గాని, నక్తం యది=రాత్రియందుc గాని, భూతమ్=పూర్వము నిష్పన్న మైనది, భవ్యం చ=చేయుటకై ఉద్యుక్త మైనదియునగు, ఏనః=పాపమును, అకరత్=చేసితిని. ద్రుపదాదివ=ద్రుపదమునుండివలె, తస్మాత్=ఆ పాపమునుండి, మా=నన్ను, ముఞ్చతు=విముక్తునిc జేయుcగాక.

తాత్పర్యము : ఏనः ఇచ్ఛతీతి ఏనస్యాः. అనcగా-పూర్వము పాపమునందు ప్రవృత్తుcడనైన నేను పగటియందో, రాత్రియందో, పూర్వము నిష్పన్నము, మఱియొకటి చేయుటకై ఉద్యుక్తమునైన పాపమును చేసితిని. ద్రుపదమునుండివలె ఆ పాపమునుండి నన్ను విముక్తునిc జేయుcగాక. పూర్వము అపరాధులకు

పాదమునందు ప్రతిమోచితమైన కాష్ఠమును బంధించెడివారు. కృపాళువైన ప్రభువు ఆ ద్రుపద మనెడి బంధనమునుండి యపరాధిని విడిపించెడివాఁడు. ఇచటఁ గూడ నా విధముగనే పాపమునుండి విడిపించుఁగాక యని యర్థము. ఇది త్రయోవింశతి ఋక్కు.

24. మంత్రము : **ద్రుపదాదివేన్ముముచానఃస్విన్నఃస్నాత్వీ మలాదివ।పూతం పవిత్రేణేవాకఽజ్యమ్ ।విశ్వే ముఞ్చన్తు మైనసః, ఇతి ।**

అర్థము : ద్రుపదాత్=పాదబంధన రూప కాష్ఠమునుండి, ముముచానఃఇవేత్=విడిపించఁబడుచున్నవానివలెను, స్విన్నఃస్వేదముచే వ్యాప్తమైన శరీరము కలవాఁడు, స్నాత్వీ=స్నానముచేసినవాఁడై, మలాత్ ఇవ=మాలిన్యమునుండి విడిపించఁబడుచున్నవానివలెను, పవిత్రేణ=దశాపవిత్రముచే, ఆజ్యమ్=నేయి, పూతమివ=పవిత్ర మైనదివలెను, విశ్వే దేవాఃసర్వదేవతలు, మా=నన్ను, ఏనసఃపాపమునుండి, ముఞ్చన్తు=విముక్తునిఁ జేయుదురు గాక.

తాత్పర్యము : సర్వదేవతలు నన్ను పాపమునుండి విముక్తునిఁ జేయుదురు గాక. ఈ విషయమున మూఁడు దృష్టాంతములు చూపఁబడినవి. **(1)** పూర్వము అపరాధి పాదమును ఒకానొక కాష్ఠముయొక్క రంధ్రమునందు దూర్చి మేకుతో బిగించి విడిచెడివారు. అది ఆ యపరాధికి శిక్ష. కొంతకాలమునకు పిమ్మట దయాళువగు ప్రభువు అతని నా బంధనమునుండి విడిపించెడివాఁడు. **(2)** చెమటచే తడిసిన శరీరము కలవాఁడు స్నానము చేసి యా మాలిన్యమునుండి విముక్తఁ డగును. **(3)** హోమము చేయుటకై పాత్రమునందున్న నేయి దర్భ పవిత్రముచే ఉత్పవనము (ఇటు నటు కదలించుట) చేత పవిత్ర మగును. ఇది చతుర్వింశతి ఋక్కు.

25. మంత్రము : **ఉద్వయం తమసస్పరి ।పశ్యన్తో జ్యోతిరుత్తరమ్ ।దేవం దేవత్రా సూర్యమ్ ।అగన్మ జ్యోతిరుత్తమమ్ (౯), ఇతి ।**

తవ కృధి వనస్పతీఞ్జనతామసతి వయం భరాకఽదిత్యాశ్చ నవ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥౪ ॥

అర్థము : తమసఃఅంధకారమునకంటె, పరి=ఊర్ధ్వమున, ఉత్తరమ్=ఉత్కృష్టమైన, జ్యోతిఃతేజస్సును, ఉత్పశ్యన్తఃఉత్కర్షముగఁ జూచుచున్న, వయమ్=మేము, దేవత్రా=దేవతలలో, దేవమ్=ద్యోతమానమును, సూర్యమ్=సూర్యరూపమునగు, ఉత్తమమ్=ఉత్తమమైన, జ్యోతిఃతేజస్సును, అగన్మ=పొందితిమి.

తాత్పర్యము : చీఁకటికి పైభాగమున ఉత్కృష్టతేజస్సు నుత్కర్షముగఁ జూచుచున్నమేము సూర్యరూపమైన ఉత్తమ తేజస్సును చూచితిమి. ఆ యుత్తమ తేజస్సు దేవతలలో ప్రకాశించుచున్నది. ఇది పంచవింశతి ఋక్కు. 'యద్దేవా దేవహేడనమ్' ఇత్యాదులైన యీఱు ఋక్కులు పాపక్షయార్థమైన కర్మయందుఁజూడఁదగినవి.

చతుర్థానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకే పఞ్చమోఽనువాకః

1. మంత్రము : **వృషా సో అగ్ంశుః పవతే హవిష్మాన్త్సోమః । ఇన్ద్రస్య భాగ ఋతయుః శతాయుః । సమా వృషాణం వృషభం కృణోతు । ప్రియం విశాగ్ం సర్వవీరగ్ం సువీరమ్, ఇతి ।**

అర్థము : వృషా=కోరికల నిచ్చునది, సః=ప్రసిద్ధమును, అంశుః=బహ్వంశువులతోc గూడినదియు, హవిష్మాన్=హవిర్నిష్పాదకమును, ఇన్ద్రస్య=ఇంద్రునకు, భాగః=భక్షణీయమును, ఋతయుః=యజ్ఞహేతువును, శతాయుః=శతసంవత్సరాత్మకమైన ఆయువు నొసఁగునదియు నగు, సోమః=లతాత్మకమైన సోమము, పవతే =శుద్ధ మగుచున్నది. సః=అది, వృషాణమ్=సేచకునిగాను, వృషభమ్=శ్రేష్ఠునిగాను, విశామ్=ప్రజలకు, ప్రియమ్=ప్రీతిహేతువునుగాను, సర్వవీరమ్=అందఱిలో వీర్యోపేతునిగాను, సువీరమ్=శోభనపుత్రులతోఁగూడినవానినిగాను, మా=యజమానుఁడనైన నన్ను, కృణోతు=చేయుఁగాక.

తాత్పర్యము : లతాత్మకమైన సోమము (సోమలత) 'వృషా' ఇత్యాది విశేషణ విశిష్టమై శుద్ధ మగుచున్నది. ఆ సోమలత నన్ను వృషాణేత్యాది విశేషణ విశిష్టునిగాc జేయుఁగాక. ఈ యనువాకమునందుc గూడ మఱికొన్ని ఉపహోమ మంత్రము లామ్నాతము లైనవి. వానిలో నిది ప్రథమ ఋక్కు.

2. మంత్రము : **కస్య వృషాం సుతే సచా । నియుత్వాన్వృషభో రణత్ । వృత్రహా సోమపీతయే, ఇతి ।**

అర్థము : కస్య వృషా =ఉదకమును వర్షింపఁజేయువాఁడును, సుతే=అభిషుతమైన సోమమునందు, సచా=కూడియుండువాఁడును, నియుత్వాన్=నియుత్సంఖ్యకములైన యశ్వములతోc గూడియుండువాఁడును, వృషభః=శ్రేష్ఠుఁడును,వృత్రహా=వైరిఘాతకుఁడునగు, (ఇన్ద్రః=ఇంద్రుఁడు,) సోమపీతయే=సోమపానముకొఱకు, రణతే=రమించుచున్నాఁడు.

తాత్పర్యము : ఇంద్రుఁడు సోమపానమునకై రమించుచున్నాఁడు. అతఁడు ఉదకమును వర్షింపఁజేయువాఁడు. అభిషుతమైన సోమమునకై యుండువాఁడు. నియుత్సంఖ్యకములైన గుఱ్ఱములను కలిగియున్నవాఁడు. శ్రేష్ఠుఁడు వైరిఘాతకుఁడు. ఇది ద్వితీయ ఋక్కు.

3. మంత్రము : **యస్తే శృఙ్గవృషో నపాత్ । ప్రణపాత్కుణ్డపాయ్యః । న్యస్మిన్ధ్రా ఆ మనః (౧), ఇతి ।**

అర్థము : శృఙ్గవృషః=శృంగమువలె శ్రేష్ఠములైన కామములను వర్షించువాఁడవును, నపాత్=మాకు అవినాశహేతువునగు ఓ యింద్రా!, యః=ఏ, కుణ్డపాయ్యః=కుండపాయ్య నామకమైన సోమయాగ విశేషము, ప్రణపాత్=ప్రకర్షముగ తృప్తిహేతువో, అస్మిన్=ఈ క్రతువునందు, తే=నీయొక్క, మనః=మనస్సును, ని=మిక్కిలి, ఆదధ్రే=అంతటను ధరించితివి.

తాత్పర్యము : శృంగ వృషేత్యాది విశేషణ విశిష్టుఁడైన ఓ యింద్రా! ప్రకర్షముగ ప్రీతిహేతువైన కుండపాయ్య నామక సోమయాగ విశేషమునందు నీ మనస్సును లగ్నము చేసితివి. ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము : **తగ్ం స॒ధ్రీచీ॑రూ॒తయో॑ వృష్ణి॒యాని ।పౌగ్ంస్యా॑ని ని॒యుతః॑ సశ్చరి॒ర్వ్ఁ ।స॒ముద్రం న సిన్ధ॑వ ఉ॒క్థశు॑ష్మాఃఇ।**

ఉ॒రువ్య॑చస॒ం గిర॒ ఆవి॑శన్తి, ఇతి ।

అర్థము : స॒ధ్రీచీ॑ఃకూడ ప్రవర్తించుచున్న, ఊ॒తయ॑ఃరక్షణ హేతువులైన కర్మవిశేషములు, పౌంస్యా॑ని=పురుష సంబంధులైన, వృష్ణి॒యా॑ని=సేచనములు, ని॒యుతః॑=నియుత్సంజ్ఞకములైన యశ్వములును, తమ్ ఇన్ద్రమ్=ఆ యింద్రుని, సశ్చ॑ఃబాగుగ బంధించుచున్నవి (కలయుచున్నవి). సిన్ధ॑వ॒ న=నదులు, స॒ముద్రం న=సముద్రమునువలె, ఉ॒క్థశు॑ష్మాఃశస్త్రములచే ప్రబలములైన, గిర॒ఃస్తుతిరూపములైన మా వాక్కులు, ఉ॒రువ్య॑చసమ్=అత్యంతము తృప్తియుక్తుఁడైన, ఇన్ద్రమ్=ఇంద్రుని, ఆవి॑శన్తి=ప్రవేశించుచున్నవి.

తాత్పర్యము : కూడ ప్రవర్తించుచున్న రక్షణహేతువులైన కర్మవిశేషములు, పురుష సంబంధులైన సేచనములు, నియుత్సంజ్ఞకములైన యశ్వములు నా యింద్రుని బాగుగ బంధించుచున్నవి. నదులు సముద్రమును పొందుచున్న విధముగ శస్త్రములచే (స్తోత్రవిశేషములచే) ప్రబలములైన స్తుతిరూపములైన మా వాక్కులత్యంతము తృప్తియుక్తుఁడైన యింద్రుని ప్రవేశించుచున్నవి. ఇది చతుర్థ ఋక్కు.

5. మంత్రము : **ఇన్ద్రా॑య గిరో అ॒నిశితసర్గాఃఅ॒పః ప్రై॒రయ॒న్త్సగరస్య॒ బుధ్నా॑త్ ।యో అక్షో॑భ్ణేవ చక్రి॒యా॑ శచీ॒భిః ।**

విష్ణ॒క్తస్త॑మ్భ పృథి॒వీము॒త ద్యామ్, ఇతి ।

అర్థము : యఃఏ యింద్రుఁడు, శచీ॒భిః=శక్తులచే, పృ॒థి॒వీమ్=భూమిని, చక్రియా=చక్రద్వయము, అక్షేణేవ=బండికంటి చేతవలె, విష్ణక్తసమ్భ=అంతటును స్తంభింపఁజేసెనో, ఉత=మఱియు, ద్యామ్ అపి=ద్యులోకమును గూడ, విష్ణక్తస్తమ్భ=అంతటును స్తంభింపఁజేసెనో, ఇన్ద్రా॑య=అటువంటి యింద్రునికొఱకు, గిరఃమాచే ప్రయోగించఁబడిన స్తుతిరూప వాక్కులు, అనిశితసర్గాఃతీక్ష్ణస్వభావము లేనట్టి, అపఃఉదకములను, సగర॑స్య=సముద్ర సమానమైనమేఘముయొక్క, బుధ్నా॑త్=మూలమునుండి, ప్రైరయన్=ప్రేరేపించినవి.

తాత్పర్యము : ఇంద్రుఁడు స్వ శక్తులచే భూమిని, దివిని బండికంటిచే చక్రద్వయమువలె నంతటును స్తంభింపఁజేసెను. అట్టి యింద్రునకై ప్రయోగింపఁబడిన స్తుతిరూపములైన మా వాక్కులు తీక్ష్ణములు కాని యుదకములను సముద్ర సమానమైన మేఘముయొక్క మూలమునుండి ప్రేరేపించినవి. మా స్తోత్రములచే స్తుతింపఁబడుచున్న యింద్రుఁడు వృష్టి నొసఁగుచున్నాఁడని యర్థము. ఉదకములు తీక్ష్ణస్వభావము లేనివని 'ఆపో వై శాన్తాఃఅను శ్రుతివలనను, అనుభవమువలనను తెలియుచున్నది. ఇది పంచమ ఋక్కు.

6. మంత్రము : **అక్షో॑దయచ్ఛ॒వసా॑ క్షా॒మం బు॑ధ్నమ్ ।వార్ణ॑వా॒త స్తదీ॑షిభిరిన్ద్రఃఅ (౨) ।ద్యు॒ధా॒న్యో॑ఘ్నా॒ దుశ॑మాన ఓ॒జసః ।**

అవా॑భినత్కుభ॒ఃపర్వ॑తానామ్, ఇతి ।

అర్థము : ఇన్ద్రః=ఇంద్రుఁడు, శవసా=స్వకీయ బలముచేత, క్షామమ్=క్షీణించిన, బుధ్నమ్=మేఘమూలమును, అర్ణవాతః తదిషీభిః వా= అక్షోదయత్=ఉదక పూరణము చేసి ప్రేరేపించెను. ఓజసా=బలమును, ఉశమానఃకోరుచున్నవాఁడై, దృఢాని=దృఢములైన మేఘమూలములను, ఔభ్నాత్=భేదించెను. పర్వతానామ్=పర్వతములయొక్క, కకుభఃశిఖరములను, అవాభినత్=(మహావృష్టిచేఁగాని, వజ్రాయుధముచేఁ గాని) భిన్నములనుగాఁ జేసెను.

తాత్పర్యము : ఈ యింద్రుఁడు తన బలముచేత క్షీణించినమేఘమూలమును ఉదకపూరణము చేసి ప్రేరేపించెను. బలమునుగోరుచున్నవాఁడై దృఢములైన మేఘమూలములను వజ్రాయుధముచే భేదించెను. పర్వతములయొక్కశిఖరములను మహావృష్టిచేఁ గాని, వజ్రాయుధముచేఁ గాని భిన్నములనుజేసెను. ఈ యాఱు మంత్రములు ఐంద్రమైన సౌమికకర్మయందు ద్రష్టవ్యములు. 'తగ్ం సధ్రీచీఃʼ అను మంత్రమునకు మాత్రము సౌత్రామణియందలి ఐంద్రపశువునందుఁ గూడ వినియోగము కలదు. ఇది షష్ఠ ఋక్కు.

7. మంత్రము : **ఆ నో అగ్నే సుకేతునా । రయిం విశ్వాయుపోషసమ్ । మార్డీకం ధేహి జీవసే, ఇతి ।**

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, సుకేతునా=శోభన జ్ఞానముతో, (యుక్తఃకూడిన, త్వమ్=నీవు,) విశ్వాయుపోషసమ్=విశ్వముయొక్క ఆయువును పోషించుటయందు సమర్థమైనదియు, మార్డీకమ్=అతిశయముగసుఖసాధనమైనదియునగు, రయిమ్=ధనమును, నఃమాయొక్క, జీవసేజీవనముకొఱకు, ఆధేహి=అంతటను సంపాదించుము.

తాత్పర్యము : ఓ యగ్నీ! శుభమైన జ్ఞానముతోఁ గూడిన నీవు విశ్వముయొక్క ఆయువును పోషించుటయందు సమర్థమును, అతిశయముగసుఖ సాధనమునైన ధనమును మా జీవనముకొఱకు సంపాదించుము. ఇది సప్తమ ఋక్కు.

8. మంత్రము : **త్వగ్ం సోమ మహే భగమ్ । త్వం యూన ఋతాయతే । దక్షం దధాసి జీవసే, ఇతి ।**

అర్థము : హే సోమ!=ఓ సోమదేవా!, త్వమ్=నీవు, మహే=గొప్పదైన యుద్ధముకొఱకు, భగమ్=సౌభాగ్యమును, దధాసి=సంపాదించుచున్నావు. తథా=ఆ విధముగ, త్వమ్=నీవు, ఋతాయతే=యజ్ఞమును కోరుచున్న, యూనే=యౌవనోపేతుఁడైన యజమానునికొఱకు, జీవసేజీవనమునకై, దక్షమ్=సమర్థమైన ధనమును, దధాసి=సంపాదించుచున్నావు.

తాత్పర్యము : ఓ సోమదేవా! నీవు మహాయుద్ధమునకై సౌభాగ్యమును సంపాదించుచున్నావు. ఆ విధముగ యజ్ఞమునుకోరుచున్న యౌవనవంతుఁడైన యజమానుని జీవనమునకై సమర్థమైన ధనమును సంపాదించుచున్నావు. ఈ సప్తమాష్టమ ఋక్కులు రెండును చాతుర్మాస్యాంతర్గత మహాపితృయజ్ఞమునందలి ఆజ్యభాగములకుపురోనువాక్యలు. ఇది యష్టమ ఋక్కు.

9. మంత్రము : **రథం యుఞ్జతే మరుతః శుభే సుగమ్ । సూరో న మిత్రావరుణా గవిష్టిషు (౩) । రజాగ్ంసి చిత్రా**

విచరన్తి తన్యవః । దివః సమ్రాజా పయసా న ఉక్షతమ్, ఇతి ।

అర్థము : మరుతః=మరుద్దేవతలు, శుభే=శుభమైన కర్మయందు, సుగమ్=శోభన గమన సాధనమైన, రథమ్=రథమును, సూరః న=సూర్యునివలె, యుఞ్జతే=గుఱ్ఱములచే పూన్చుచున్నారు. హే మిత్రావరుణా (ణౌ)!=ఓ మిత్రావరుణ దేవతలారా!, గవిష్టిషు=క్షేత్రాది సంపదలు నిమిత్తము లగుచుండఁగా, చిత్రా (ణి)=విచిత్రములైన, రజాంసి=రంజనీయములైన జలములను, వితన్వతే=విస్తరింపఁజేయుచున్నవారై, మరుతః=మరుద్దేవతలు, విచరన్తి=వివిధముగ తిరుగుచున్నారు. తద్వత్=ఆ విధముగ, యువామపి=మీరు కూడ, దివః=దివినుండి, సమ్రాజా=బాగుగ విరాజిల్లుచున్న, పయసా=జలముచే, నః=మమ్ము, సిఞ్చతమ్=తడుపుఁడు.

తాత్పర్యము : మరుద్దేవతలు శుభ కర్మయందు శోభన గమన సాధనమైన రథమును సూర్యుఁడు రథమును సప్తాశ్వములచే పూన్చువిధముగ గుఱ్ఱములచే పూన్చుచున్నారు. ఓ మిత్రావరుణ దేవతలారా! క్షేత్రాది సంపదల నిమిత్తమున విచిత్రములును, రంజనీయములునైన జలములను విస్తరింపఁజేయుచు వివిధముగ తిరుగుచున్నారు. ఆ విధముగ మీరు కూడ దివినుండి విరాజిల్లుచున్న క్షేత్రోపకారకమైన జలముచే మమ్ము తడుపుఁడు. మా క్షేత్రములందు వర్షమును వర్షింపఁ జేయుఁడని యర్థము. ఇది నవమ ఋక్కు.

10. మంత్రము : **వాచగ్ం సుమిత్రావరుణా విరావతీమ్ । పర్జన్యశ్చిత్రాం వదతి త్విషీమతీమ్ । అభ్రా వసత మరుతః సుమాయయా । ద్యాం వర్షయత మరుణా మరేపసమ్, ఇతి ।**

అర్థము : హే మిత్రావరుణౌ!=ఓ మిత్రావరుణ దేవతలారా!, అయం పర్జన్యః=ఈ పర్జన్యుఁడు, ఇరావతీమ్=అన్నసాధనమును చిత్రామ్=బహువిధమును, త్విషీమతీమ్=విద్యుత్తులతోఁ గూడినదియునగు, వాచమ్=గర్జన రూప వాక్కును, వదతి=చెప్పుచున్నది. చేయుచున్నదని యర్థము. అరుణామ్=అరుణ వర్ణము కలదియు, అరేపసమ్=వృష్టిప్రతిబంధకమైన పాపాదికము లేనిదియునగు, ద్యామ్=మేఘయుక్తమైన దివిని, వర్షయతమ్=వర్షింపుఁడు. వృష్టియుక్తమునుగా చేయుఁడని యర్థము. హే మరుతః!=ఓ మరుద్దేవతలారా!, యూయమపి=మీరు కూడ, మాయయా=మాయాశక్తిచే, అభ్రా (ణి)=వివిధములైన మేఘములను, సువసత=సుష్ఠుగ వసింపఁజేయుఁడు. సంపాదించుఁడని యర్థము.

తాత్పర్యము : ఓ మిత్రావరుణ దేవతలారా! ఈ మేఘుఁడు గర్జన రూపమైన వాక్కును (చేయుచున్నాఁడు) పలుకుచున్నాఁడు. ఆ వాక్కు అన్నసాధనము. బహువిధములు కలది. విద్యుత్తులతోఁ గూడినది. దివిని వర్షయుక్తముగాఁ జేయుఁడు. ఆ దివి విద్యుత్తులతోఁ గూడియుండుటచే అరుణ వర్ణ యుక్తము. వృష్టిప్రతిబంధకమైన పాపాదికము లేనిది. ఓ మరుద్దేవతలారా! మీరు కూడ ధూమ జ్యోతి రూపమైన మీ మాయా శక్తిచే వివిధములైన మేఘములను సంపాదించుఁడు. ఇది దశమ ఋక్కు. ఈ నవమ దశమ మంత్రద్వయమును వృష్టిహేతువైన మైత్రావరుణ కర్మయందు వినియోగించవలెను.

11. మంత్రము : **అయుక్త సప్త శున్ధ్యవః । శూరో రథస్య నప్త్యః । తాభిర్యాతి స్వయుక్తిభిః, ఇతి ।**

అర్థము : సూరః=సూర్యుఁడు, రథస్య=తన రథమునకు, నప్త్యః=పాతన హేతువులు కానివియు (రథమును నశింపఁజేయనివియు), శున్ధ్యవః=శుద్ధములును, సప్త=సప్త సంఖ్యాకములునగు, అశ్వాన్=అశ్వములను,

అయుక్త=రథమునందు పూన్చెను. సః=ఆ సూర్యుఁడు, స్వయుక్తిభిః తాభిః=తాను పూన్చిన ఆ యశ్వములతోఁ గూడ, యాతి=పోవుచున్నాఁడు.

తాత్పర్యము : సూర్యుఁడు రథమును నశింపఁజేయని శుద్ధములైన సప్తాశ్వములను తన రథమునందు పూన్చి, ఆ యశ్వములతోఁ గూడ వెళ్లుచున్నాఁడు. ఇది యేకాదశ ఋక్కు.

12. మంత్రము :**వహిష్ఠేభి ర్విహరన్యాసి తన్తుమ్ (౪) । అవవ్యయన్నసితం దేవ వస్వః । దవిధ్వతో రశ్మయః సూర్యస్య । చర్మేవాబాధుస్తమో అప్స్వన్తః, ఇతి ।**

అర్థము : హే దేవ!=ఓ సూర్యదేవా!, వహిష్ఠేభిః=అతిశయముగ వహన క్షమములైన యశ్వములతో, విహరన్=అచటుచట విహరించుచు, తన్తుమ్=రశ్మివిస్తారమును (కిరణములు-లేదా-కాంతులు ఎక్కువ దూరము వ్యాపించుటను). అసితమ్=అంధకారమును, అవవ్యయన్=విశేషముగ నశింపఁజేయుచు, యాసి=పొందుచున్నావు. వస్వః=ఆచ్ఛాదకమైన యంధకారమును, దవిధ్వతః=నశింపఁజేయ సమర్థములైన, సూర్యస్య=సూర్యుని యొక్క, రశ్మయః=కిరణములు, అప్సు అన్తః=అంతరిక్ష మధ్యమందు, తమః=అంధకారమును, చర్మేవ= దృష్టికి ఆవరకమైన పటుల రూప చర్మమువలె, అబాధుః=నశింపఁజేసినవి. (అప్శబ్దము అంతరిక్ష నామములందు పఠిత మగుటచే నిచట అప్శబ్దమునకు అంతరిక్షమని యర్థము చెప్పఁబడినది.)

తాత్పర్యము : ఓ సూర్యదేవా! అతిశయముగ వహన సమర్థములైన యశ్వములచే విహరించుటవలన నీ రశ్మిలు చాలదూరము వ్యాపించి యంధకారమును నశింపఁజేయుచున్నవి. ఆచ్ఛాదకమైన చీఁకటినత్యంతము కదలింపఁజేయుటకు సమర్థములైన సూర్యుని కిరణము లంతరిక్ష మధ్యమునందంధకారమును విశేషముగ నశింపఁజేసినవి. దృష్టికి ఆవరకమైన పటుల రూప చర్మమువలె తమస్సును నశింపఁజేసినవని యిచట తమోవినాశనమందు దృష్టాంతము చూపఁబడినది. ఇది ద్వాదశ ఋక్కు. ఈ యేకాదశ ద్వాదశ ఋక్కుల ద్వయము సౌర్యకర్మయందు ద్రష్టవ్యము.

13. మంత్రము :**పర్జన్యాయ ప్రగాయత । దివస్పుత్రాయ మీఢుషే । స నో యవస మిచ్ఛతు, ఇతి ।**

అర్థము : హే ఋత్విజః!=ఓ ఋత్విజులారా!, దివస్పుత్రాయ=స్వర్గలోకమునకు పుత్ర స్థానీయుఁడును, మీఢుషే=సేచన సమర్థుఁడునగు, పర్జన్యాయ=పర్జన్య దేవునికొఱకు, ప్రగాయత=ప్రకర్షముగ గానము చేయుఁడు. సః=ఆ పర్జన్యదేవుఁడు, నః=మాకొఱకు, యవసమ్=తృణ సస్యాదికమును, ఇచ్ఛతు=వృష్టిద్వారా సంపాదించుఁ గాక.

తాత్పర్యము : ఓ ఋత్విజులారా! దివికి పుత్రస్థానీయుఁడు, సేచన సమర్థుఁడునగు పర్జన్యదేవునికొఱకు ప్రకర్షముగ గానము చేయుఁడు. ఆ పర్జన్యుఁడు మాకు వృష్టిద్వారా తృణ సస్యాదికమును సంపాదించుఁగాక. ఇది త్రయోదశ ఋక్కు.

14. మంత్రము :**అచ్ఛా వద తవసం గీర్భిరాభిః । స్తుహి పర్జన్యం నమసా వివాస । కనిక్రదద్వృషభో జీరదానుః । రేతో దధాత్యోషధీషు గర్భమ్ (౫), ఇతి ।**

అర్థము : హే పర్జన్య దేవ!=ఓ పర్జన్య దేవా!, తవసమ్ అచ్ఛా=మాకు హితమైన బలము నభిలక్షించి, వద=గర్జన రూప శబ్దమును చేయుము. హే ఋత్విక్సమూహ=ఓ ఋత్విక్సమూహమా!, ఆభిః గీర్భిః=ఈ వైదిక స్తుతులచే, పర్జన్యమ్=పర్జన్యదేవుని, స్తుహి=స్తుతించుము. నమసా వివాస=సర్వ జనము నమస్కారముచే పరిచర్య చేసినది. కనిక్రదత్=మాటి మాటికి గర్జించుచు, వృషభః=వర్షింప సమర్థుఁడును, జీరదానుః=మా జీవనమునకు హేతువునగు, అయమ్=ఈ పర్జన్యదేవుఁడు, ఓషధీషు=ఓషధులందు, గర్భం రేతః=గర్భ కారణమైన బీజమును, దధాతు=స్థాపించుఁగాక.

తాత్పర్యము : ఓ పర్జన్యదేవా!, మాకు హితమైన బలము నభిలక్షించి గర్జన రూప శబ్దమును చేయుము. ఏ గర్జనముచే వృష్టిద్వారా మాకు బలము సమకూరునో ఆ విధముగ గర్జనమును చేయుము. ఓ ఋత్విక్సమూహమా! ఈ వైదిక స్తుతులచే పర్జన్యదేవుని స్తుతింపుము. సర్వజనులు నమస్కారముచే పరిచర్య చేయుచున్నారు. మాటిమాటికి గర్జించుచు వర్షింప సమర్థుఁడును, మా జీవనమునకు హేతువునగు ఈ పర్జన్యుఁడు ఓషధులందు గర్భకారణమైన బీజమును స్థాపించుఁగాక. ఇది చతుర్దశ ఋక్కు.

15. మంత్రము :యో గర్భమోషధీనామ్ । గవాం కృణోత్యర్వతామ్ । పర్జన్యః పురుషీణామ్, ఇతి ।

అర్థము : యః=ఏ పర్జన్యుఁడు, ఓషధీనామ్=ఓషధులకు, గవామ్=గోవులకు, అర్వతామ్=అశ్వములకు, పురుషీణామ్=పురుష స్త్రీలకును, గర్భమ్=గర్భమును, కృణోతి=చేయుచున్నాఁడో, సః పర్జన్యః=ఆ పర్జన్యుఁడు, అభీష్టం సాధయతు=అభీష్టమును సాధించుఁగాక.

తాత్పర్యము : ఓషధులకు, గోవులకు, అశ్వములకు, మనుష్య స్త్రీలకును గర్భమును జేయునట్టి పర్జన్యుఁడభీష్టమును సాధించుఁ గాక. ఇది పంచదశ ఋక్కు.

16. మంత్రము :తస్మా ఇదాస్యే హవిః । జుహోతా మధుమత్తమమ్ । ఇడాం నః సంయతం కరత్, ఇతి ।

అర్థము : తస్మై ఇత్=ఆ పర్జన్యదేవునియొక్కయే, (షష్ఠ్యర్థే చతుర్థీ.) ఆస్యే=ముఖమునందు, హే ఋత్విజః!=ఓ ఋత్విజులారా!, మధుమత్తమమ్=(మధుత్తమమ్)=అత్యంత మధురమైన, హవిః=హవిస్సును, జుహోతా (త)=హోమము చేయుఁడు. సః=ఆ పర్జన్యదేవుఁడు, నః=మాకు, ఇడామ్=అన్నమును, కరత్=చేయుఁ గాక.

తాత్పర్యము : ఓ ఋత్విజులారా! గర్భప్రదుఁడైన యా పర్జన్యదేవునియొక్క ఆస్యమునందే అత్యంత మధురమైన హవిస్సును హోమము చేయుఁడు. ఆ పర్జన్య దేవుఁడును మాకు అన్నమును చేయుఁ గాక. ఇది షోడశ ఋక్కు. ''పర్జన్యాయ'' ఇత్యాది మంత్ర చతుష్టయము పర్జన్య దేవతాక కర్మయందు చూడఁదగినది. కనుకనే సూత్రకారుఁడు చాతుర్మాస్యములందలి అన్వారంభణీయేష్టియందు పర్జన్య చరువును విధించి యచట 'పర్జన్యాయ' ఇత్యాది మంత్రద్వయమును వినియోగించెను.

17. మంత్రము :త్రిర్నో యదద్గ్నే శరదస్త్వామిత్ । శుచిం ఘృతేన శుచయః సపర్యన్ । నామాని చిద్దధిరే యజ్ఞియాని ।

అసూదయన్త తనువః సుజాతాః (౬), ఇతి ।

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, యత్=ఏ కారణమువలన, తిస్రః శరదః=మూడు సంవత్సరములును, శుచయః=శుద్ధులైన, మరుతః=మరుద్దేవతలు, శుచిం త్వామిత్=శుద్ధాత్ముడవైన నిన్నే, ఘృతేన=నేతిచే, సపర్యన్=పరిచర్య చేసిరో, తత్=ఆ కారణమువలన, యజ్ఞియాని=యజ్ఞయోగ్యములైన, నామాని చిత్=నామములను గూడ, దధిరే=ధరించిరి. తే=ఆ మరుద్దేవతలు, సుజాతాః=సుష్ఠుగసముత్పన్నములైన, తనువః=తమ శరీరములను, అసూదయన్త=అంతరిక్షమందు, ప్రేరేపించిరి.

తాత్పర్యము : ఓ యగ్నీ! శుద్ధులైన మరుద్దేవతలు పరిశుద్ధాత్ముడవైన నిన్ను మూడు సంవత్సరములు నేతితో సపర్య చేసినారు కనుక వారు యజ్ఞయోగ్యములైన నామములను గూడ ధరించినారు. ఈదృఙ్, అన్యాదృఙ్ ఇత్యాదికములైన యా నామములు వేదమునందు మఱియొకచోట ఆమ్నాతములైనవి. ఆ మరుద్దేవతలు సుష్ఠుగసముత్పన్నములైన తమ శరీరముల నంతరిక్షమునందు ప్రేరణ చేసిరి. ఈ మంత్రము ఆగ్నేయ కర్మయందు ద్రష్టవ్యము. ఇది సప్తదశ ఋక్కు.

18. మంత్రము : ఇన్ద్రశ్చ నః శునాసీరౌ । ఇమం యజ్ఞం మిమిక్షతమ్ । గర్భం ధత్తగ్ం స్వస్తయే, ఇతి ।

అర్థము : హే శునాసీరౌ!=ఓ వాయ్వాదిత్యులారా!, నః=మాయొక్క, ఇమం యజ్ఞమ్=ఈ యజ్ఞమును, మిమిక్షతమ్=ఘృతాది ద్రవ్యముచే తడుపుట కిచ్ఛయించుడు. ఇన్ద్రశ్చ=ఇంద్రుడును, (సేక్తుమ్ ఇచ్ఛతు=ఘృతాది ద్రవ్యముచే తడుపుట కిచ్ఛయించుగాక). యువామ్=మీరు, స్వస్తయే=క్షేమముకొఱకు, గర్భమ్=గర్భమును, ధత్తమ్=సంపాదించుడు.

తాత్పర్యము : శునః=వాయుః. సీరః=ఆదిత్యః. ఓ వాయ్వాదిత్యులారా! ఈ మా యజ్ఞమును మీరు, మీకు స్వామియగు నింద్రుడును ఘృతాది ద్రవ్యముచే తడుపుడు. ఆ విధముగ మీరు క్షేమమునకై గర్భమును సంపాదించుడు. ఇది యష్టాదశ ఋక్కు.

19. మంత్రము : యయోరిదం విశ్వం భువన మావివేశ । యయోరానన్దో నిహితో మహశ్చ । శునాసీరావృతుభిః సంవిదానౌ ।

ఇన్ద్రవన్తౌ హవిరిదం జుషేథామ్, ఇతి ।

అర్థము : యయోః=ఏ వాయ్వాదిత్యులయందు, ఇదం విశ్వం భువనమ్=ఈ సర్వప్రపంచము, ఆవివేశ=ప్రవేశించెనో (ఆశ్రితమనియర్థము), యయోః=ఏ వాయ్వాదిత్యులయందు, ఆనన్దః=ఆనందము, నిహితః=అవస్థితమో, మహశ్చ=తేజస్సు కూడ, ఆశ్రితమ్=ఆశ్రయించుబడినదో, తౌ=అటువంటి, హే శునాసీరౌ!=ఓ వాయ్వాదిత్యులారా!, యువామ్=మీరు, ఋతుభిః సహ=వసంతాది దేవతలతోఁ గూడ, సంవిదానౌ=ఐకమత్యమును పొందినవారు, ఇన్ద్రవన్తౌ=ఇంద్రయుక్తులునై, ఇదం హవిః=ఈ హవిస్సును, జుషేథామ్=సేవింపుడు.

తాత్పర్యము : ఈ సర్వ లోకము వాయ్వాదిత్యులం దాశ్రిత మైనది. ఆనందము వారియందు నిహిత మైనది. తేజస్సు కూడ ఆ వాయ్వాదిత్యులందాశ్రిత మైనది. అటువంటి వాయ్వాదిత్యులారా! వసంతాది దేవతలతోఁ

గూడ నైకమత్యము నొంది యింద్రసహితులై యీ హవిస్సును సేవింపుcడు. ఇది యేకోనవింశతి ఋక్కు. ఈ రెండు ఋక్కులు శునాశీరీయ కర్మయందు చూడcదగినవి.

20. మంత్రము :**ఆ ఘూ అగ్నిమింన్ధతే । స్తృణన్తి బర్హిరానుషక్ । యేషామిన్ద్రో యువా సఖా, ఇతి ।**

అర్థము : యే ఘూ=ప్రసిద్ధులైన యే యజమానులు, ఋత్విజులు, ఆ=అంతటను, అగ్నిమ్=అగ్నిని, ఇన్ధతే=ప్రజ్వలింపcజేయుచున్నారో, తథా=ఆ విధముగ, ఆనుషక్=అనుషక్తమైన (సంబంధించినదైన), బర్హిః=బర్హిస్సును, యే=ఏ యజమానులు, స్తృణన్తి=ఛేదించుచున్నారో, తథా=ఆ విధముగ, యేషామ్=ఏ యజమానులకు, యువా=నిత్యతరుణుcడైన, ఇన్ద్రః=ఇంద్రుcడు, సఖా=సఖుcడో (సఖునివలె సులభుcడో), (తే=ఆ యజమానాదులు, కర్మ అనుతిష్ఠన్తు=కర్మ ననుష్ఠింతురు గాక).

తాత్పర్యము : యజ్ఞకర్తలు, ప్రసిద్ధులైన ఋత్విజులును అగ్నిని ప్రజ్వలింపcజేయుచుందురు. యజ్ఞమునకు సంబంధించిన బర్హిస్సును ఛేదించుచుందురు. ఆ యజమానాదులకు నిత్యతరుణుcడైన యింద్రుcడు సఖునివలె సులభుcడగును. అట్టి యజమానాదులు కర్మ ననుష్ఠింతురు గాక. ఇచట కర్మ, అనుతిష్ఠన్తు అను పదము లధ్యాహారము చేయcబడినవి. ఇది వింశతి ఋక్కు. మహారాత్ర క్రతువునందు సుత్యాదినమునందు యజమానుcడు ఈ మంత్రము నుచ్చరించుచు సదోమండపము నభిస్పర్శ చేయవలెను.

21. మంత్రము :**అగ్న ఇన్ద్రశ్చ మేదినా । హథో వృత్రాణ్యప్రతి । యువగ్ం హి వృత్రహన్తమా, ఇతి ।**

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు, ఇన్ద్రశ్చ=ఇంద్రుcడును, యువమ్=మీ రుభయులు, హి=ఏ కారణమువలన, వృత్రహన్తమా (మౌ)=అతిశయముగ శత్రుఘాతకులో, తత్=ఆ కారణమువలన, మేదినా=బలవంతులై, వృత్రాణి=శత్రువులను, అప్రతి=ప్రతికూలత్వము లేనివిధముగ, హథః=సంహరించుచున్నారు.

తాత్పర్యము : ఓ యగ్నీ! నీవు, ఇంద్రుcడును మీ రుభయులు అతిశయముగ శత్రుఘాతకులు కనుక బలవంతులై ఎదురు లేనివిధముగ శత్రువులను సంహరించుచున్నారు. ఇది యేకవింశతి ఋక్కు.

22. మంత్రము :**యాభ్యాగ్ం సువరజయన్నగ్ర ఏవ । యావాతస్థతు ర్భువనస్య మధ్యే । ప్రచర్షణీ వృషణా వజ్రబాహూ।**

అగ్నీ ఇన్ద్రా వృత్రహణా హువే వామ్ (ఒ), ఇతి ।

మన ఇన్ద్రో గవిష్ఠిమ తన్తుం గర్భగ్ం సుజాతాః సఖా సప్త చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకే పఞ్చమో ఽనువాకః ॥౫॥

అర్థము : యాభ్యామ్ = ఏ యింద్రాగ్నులచేత, అగ్రే ఏవ = పూర్వమే, (అనుగృహీతాః యజమానాః = అనుగ్రహించబడిన యజమానులు,) సువః = స్వర్గమును జయించిరో (పొందిరో), యౌ = ఏ యింద్రాగ్నులు, భువనస్య = లోకముయొక్క, మధ్యే = మధ్యమందు, ఆతస్థతుః = వచ్చి యుండిరో, తౌ హే ఇన్ద్రాగ్నీ! = అటువంటి ఓ యింద్రాగ్నులారా!, ప్రచర్షణీ = ప్రకృష్టులైన మనుష్యులతో (యాగకర్తలతోc) గూడినవారును, వృషణా = కోరికలను వర్షించువారును, వజ్రబాహూ = బాహువునందు వజ్రాయుధము కలవారును, వృత్రహణా = వైరిఘాతకులునగు, వామ్ = మిమ్ము, హువే = ఈ కర్మయందు ఆహ్వానించుచున్నాను. మంత్రమునందు 'అగ్నీ, ఇన్ద్రా' అని వ్యస్తములుగానున్న రెండు పదములను 'ఇన్ద్రాగ్నీ' ద్వంద్వసమాసముగా జేసి సమన్వయము చేయుట ఒక విశేషము.

తాత్పర్యము : ఓ యింద్రాగ్నులారా! మీరుభయులు గొప్ప యాగకర్తలతోc గూడియుండువారు. కోరికలను వర్షించువారు. వజ్రబాహువులు. శత్రుహన్తలు. అటువంటి మీచే ననుగ్రహింపcబడినవారు పూర్వమే స్వర్గమును జయించిరి. మీరీ లోకమునందు వచ్చి యంతట నుండిరి. అటువంటి మిమ్ము ఈ కర్మయందు ఆహ్వానించుచున్నాను.

పంచమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకే
షష్ఠోఽనువాకః

1. మంత్రము : **ఉత నః ప్రియా ప్రియాసు । సప్తస్వసా సుజుష్టా । సరస్వతీ స్తోమ్యా ఽభూత్, ఇతి ।**

అర్థము : దేవతాసు=దేవతలందు, ప్రియా=మిక్కిలి ఇష్టమైనదియు, ఉత=మఱియు, నః=మాకు, ప్రియా=విశేషముగ నిష్ట మైనదియు, సప్తస్వసా=బ్రాహ్మీ, మాహేశ్వరీత్యాది సప్త సంఖ్యాక దేవతా భగినులు కలదియు, సుజుష్టా=బాగుగ సేవింపcబడినదియునగు, సరస్వతీ=ఈ సరస్వతీదేవి, స్తోమ్యా=స్తోత్రార్హురాలు, అభూత్=అయినది.

తాత్పర్యము : ఈ సరస్వతీదేవి స్తోత్రముల కర్హురాలైనది. ఈమె దేవతలలో అత్యంతము ఇష్టురాలు, మఱియు మాకు విశేషముగ ఇష్టురాలు. బ్రాహ్మీ, మాహేశ్వరి మొదలగు సప్తసంఖ్యాకలైన తోcబుట్టువులు కలది. బాగుగ సేవింపcబడినది. ఈ షష్ఠానువాకమునందలి యుపహోమ మంత్రములలో నిది ప్రథమ ఋక్కు.

2. మంత్రము : **ఇమా జుహ్వానా యుష్మదా నమోభిః । ప్రతి స్తోమగ్ం సరస్వతి జుషస్వ । తవ శర్మన్ప్రియతమే దధానాః।**

ఉపస్థేయామ శరణం న వృక్షమ్, ఇతి ।

అర్థము : హే సరస్వతి!=ఓ సరస్వతి దేవీ!, యుష్మత్=మిమ్ము (నిన్ను), ఇమాఃఇమే=ఈ యజమానులు, నమోభిః=నమస్కారములచే, ఆజుహ్వానాః=అంతటను ఆహ్వానము చేయుచున్నవారై, (వర్తన్తే=ఉంటున్నారు). స్తోమమ్=త్వదీయ స్తోత్రమును, ప్రతి=ప్రాతిస్వికముగ (అసాధారణముగ), జుషస్వ=సేవించుము. తవ=నీకు, ప్రియతమే=అతిప్రియమైనదియు, వృక్షం న=వృక్షమువలె, శర్మన్=ఉపకారకమునగు, శరణమ్=గృహమునందు, దధానాః=హవిస్సును వహించుచున్నవారమై, వయమ్=మేము, ఉపస్థేయామ=ఉపస్థానమును చేయుదుము.

తాత్పర్యము : ఓ సరస్వతిదేవీ! ఈ యజమానులు నిన్నాహ్వానించుచున్నారు. నీ స్తోత్రము నసాధారణముగసేవించుము. నీకు అతిప్రియమును, వృక్షమువలె నుపకారకమునగు గృహమునందు హవిస్సును వహించుచున్నవారమై మేము ఉపస్థానమును (ప్రార్థనను) చేయుదుము. ఈ ప్రథమ ద్వితీయ ఋక్కులను ''సారస్వతీం మేషీ మాలభేత'' అను సారస్వత కర్మయందు చూడవలెను. ఇది ద్వితీయ ఋక్కు.

3. మంత్రము : **త్రీణి పదా విచక్రమే । విష్ణుర్గోపా అదాభ్యః । తతో ధర్మాణి ధారయన్ (ం), ఇతి ।**

అర్థము : గోపాఃగోపా=సర్వ జగత్తునకు రక్షకుcడును, అదాభ్యఃఅదాభ్యః=ఎవ్వనిచేతను తిరస్కరింపcబడనివాcడునగు, విష్ణుఃవిష్ణుః=విష్ణువు, తతఃతతః=ఆ పదత్రయమువలన, ధర్మాణిధర్మాణి=ధరింపcజేయcదగినవగు సర్వ వస్తువులను, ధారయన్=ధరింపcజేయుచు, కృత్స్నమపి జగతిజగతి=నిఖిల జగత్తునందును, త్రీణి పదా (ని)=మూcడు అడుగులను, విచక్రమే=విశేషముగ నుంచెను.

తాత్పర్యము : విష్ణువు సర్వజగద్రక్షకుఁడు. ఎవ్వనిచేతను తిరస్కరింపఁబడనివాఁడు అట్టి విష్ణువు తన పదత్రయమువలన ధరింపఁజేయఁదగిన సర్వవస్తువులను ధరింపఁజేయుచు నిఖిల జగత్తునందు మూఁడడుగుల నుంచెను. ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము : **తదస్య ప్రియమభి పాథో అశ్యామ్ । నరో యత్ర దేవయవో మదన్తి । ఉరుక్రమస్య స హి బన్ధురిత్థా ।**

విష్ణోః పదే పరమే మధ్వ ఉత్సః, ఇతి ।

అర్థము : దేవయవః=దేవతలను కోరుచున్న, నరః=యజమానులు, యత్ర=ఏ భాగీరథీ జలమునందు, మదన్తి=సంతోషించుచున్నారో, అస్య విష్ణోః=ఈ విష్ణువునకు, ప్రియమ్=ఇష్టమైన, తత్ పాథః=ఆ గంగా జలము, అభి=అంతటను, అశ్యామ్=వ్యాపించెను. ఉరుక్రమస్య=విస్తీర్ణ పాదము కల, విష్ణోః=విష్ణువుయొక్క, పరమే పదే=తృతీయ పాదమునందు, బన్ధుః=సంబద్ధమైనదియు, మధ్వః=మధురమైనదియునగు, సః ఉత్సః=ఆ భాగీరథీ ప్రవాహము, ఇత్థా హి=ఏవంవిధము కదా!

తాత్పర్యము : దేవతలను కోరుచున్న యజమానులు భాగీరథీ జలమునందు హృష్టు లగుచున్నారు (దేవతాత్వమును కోరి ఆ భాగీరథీ జలమందు స్నానము చేయుచున్నారని యర్థము). విష్ణువునకు ప్రియమైన యా భాగీరథీ జలమంతటను వ్యాపించినది. విస్తీర్ణ పాదము కల విష్ణువుయొక్క మూఁడవ పాదమునందు సంబద్ధమైన యా మధుర గంగా ప్రవాహము ఏవంవిధము (సర్వ లోక ప్రసిద్ధము) కదా! ఇది చతుర్థ ఋక్కు.

5. మంత్రము : **క్రత్వా దా అస్థ శ్రేష్ఠః । అద్య త్వా వన్వన్త్సురేక్ణాः । మర్త ఆనాశ సువ్యక్తిమ్, ఇతి ।**

అర్థము : క్రత్వా (క్రతౌ)=కర్మయందు, దాः=హవిర్దాత, శ్రేష్ఠः=ప్రశస్తుఁడు, అస్థ (అస్తు)=అగుఁగాక, హే అగ్నే!=ఓ యగ్నీ!, అద్య=ఈ కర్మయందు, త్వా=నిన్ను, వన్వన్=యాచించుచున్న, సురేక్ణాः=శోభన ధనవంతుఁడైన, మర్తः=మనుష్యుఁడు, సువ్యక్తిమ్=సుష్ఠుగ దారిద్ర్య వర్జనమును, ఆనాశ=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : క్రతువునందు హవిస్సు నొసఁగు నతఁడు అందఱిలో ప్రశస్తుఁడగుఁగాక. ఓ యగ్నీ, ఈ కర్మయందు నిన్ను యాచించుచున్న ధనవంతుఁడైన మనుష్యుఁడు సుష్ఠుగ దారిద్ర్యమును వర్జించుచున్నాఁడు. ఈ మంత్రము ఆగ్నేయ కర్మయందు చూడఁదగినది. ఇది పంచమ ఋక్కు.

6. మంత్రము : **ఇమా బ్రహ్మ బ్రహ్మవాహ। ప్రియా త ఆ బర్హిः సీద । వీహిసూర పురోడాశమ్ (ఎ), ఇతి ।**

అర్థము : బ్రహ్మవాహ!=వేదములతో అవినాభూతుఁడవైన, హే సూర!=ఓ సూర్యదేవా!, ఇమా (ని) బ్రహ్మ=ఈ కర్మయం దుచ్చరించఁబడుచున్న వేదవాక్యములు, తే=నీకు, ప్రియా (ణి)=ఇష్టము లైనవి. (అతः=ఈ కారణమువలన, త్వమ్=నీవు) బర్హిः=యజ్ఞమును గూర్చి, ఆసీద=రమ్ము. పురోడాశమ్=పురోడాశహవిస్సును, వీహి=భక్షించుము.

తాత్పర్యము : వేదములతో అవినాభూతుఁడవైన (నిత్యసంబంధము కలిగియున్న) యో సూర్యదేవా! ఈ కర్మయం దుచ్చరింపఁబడుచున్న వేదవాక్యములు నీకు ప్రియములు. కావున నీవు యజ్ఞమునకు వచ్చి పురోడాశహవిస్సును భుజించుము. ఈ మంత్రము సౌర్య కర్మయందు చూడఁదగినది. ఇది షష్ఠ ఋక్కు.

7. మంత్రము : **ఉప॑ నః సూ॒నవో॒ గిర॑ः । శృ॒ణ్వన్త్వ॒మృత॑స్య॒ యే । సు॒మ్మడీ॑కా॒ భవన్తు నः, ఇతి ।**

అర్థము : అమృతస్య=క్షీరమునకు, సూనవః=పుత్రులైన, యే=ఏ మరుత్తులు, సన్తి=కలరో, హే మరుతః!=ఓ మరుత్తులారా!, నః=మాయొక్క, గిరః=స్తుతిరూప వాక్కులను, ఉపశృణ్వన్తు=సమీపమున వినుఁడు. తతః=అనంతరము, నః=మాకు, సుమ్మడీకాः=సుఖహేతువులు, భవన్తు=అగుఁడు.

తాత్పర్యము : ''పృశ్నియై వై పయసో మరుతో జాతాः''='గో క్షీరమునుండి మరుత్తులు పుట్టిరని' యీ శ్రుతి చెప్పుచున్నది. కావున అటువంటి క్షీరమునకు పుత్రులైన యో మరుత్తులారా! మీరు మా స్తుతిరూప వాక్కులను వినుఁడు. అనంతరము మాకు సుఖహేతువులు కండు. ఇది సప్తమ ఋక్కు. ఈ మంత్రము మరుద్దేవతాక కర్మయందుఁ జూడఁదగినది.

8. మంత్రము : **అద్యా॑ నో॑ దేవ సవితः । ప్ర॒జావ॑త్సావీः సౌ॒భగ॑మ్ । ప॒రా॒ దు॒ష్వ॒ప్న్యం॑ సువ, ఇతి ।**

అర్థము : హే సవితः! దేవ!=ఓ సవిత్రుదేవా!, అద్యా (ద్య)=ఈ కర్మయందు, నः=మాకు, ప్రజావత్=పుత్ర పౌత్రాద్యుపేతమైన, సౌభగమ్=సౌభాగ్యమును, సావీः=అనుగ్రహించుము. దుష్వప్న్యమ్=దుస్స్వప్న నిమిత్తమైన దోషమును, పరాసువ=నశింపఁజేయుము.

తాత్పర్యము : ఓ సవిత్రుదేవా! మాకు ఈ కర్మయందు పుత్ర పౌత్రాద్యుపేతమైన సౌభాగ్యము ననుగ్రహించుము. దుస్స్వప్న నిమిత్తమైన దోషమును పోఁగొట్టుము. ఇది అష్టమ ఋక్కు.

9. మంత్రము : **విశ్వా॑ని దేవ సవితः । దు॒రి॒తా॒ని ప॒రా॒ సువ । యద్భ॒ద్రం తన్న॒ ఆ॑సువ, ఇతి ।**

అర్థము : హే సవితः దేవ!=ఓ సవిత్రుదేవా!, విశ్వాని దురితాని=సర్వ పాపములను, పరాసువ=నశింపఁజేయుము. భద్రం యత్=కల్యాణ మేది (మంగళమేది), అస్తి=కలదో, తత్=ఆ మంగళమును, మే=నాకు, ఆసువ=అనుగ్రహించుము.

తాత్పర్యము : ఓ సవిత్రుదేవా! సర్వపాపములను నశింపఁజేసి మాకు కల్యాణము (మంగళము)ను అనుగ్రహించుము. ఇది నవమ ఋక్కు. ఈ యష్టమ నవమ ఋక్కులను రెండింటిని సవిత్రుదేవతాక కర్మయందు చూడవలెను.

10. మంత్రము :**శుచి॑మర్కై॒ర్బృహ॒స్పతి॑మ్ (౩), అ॒ధ్వరే॑షు నమస్యత । అ॒నా॒మ్యో॒జ ఆ॑చకే, ఇతి ।**

అర్థము : హే ఋత్విజः!=ఓ ఋత్విజులారా!, శుచిమ్=శుద్ధుఁడైన, బృహస్పతిమ్=బృహస్పతిని, అధ్వరేషు=యాగములందు, అర్కైः=అర్చనములతోఁ గూడ, నమస్యత=నమస్కరింపుఁడు. (తస్య ప్రసాదాత్=ఆ బృహస్పతియొక్క అనుగ్రహమువలన,) అనామి=ఎవ్వనికిని వశము కానట్టి, ఓజः=బలమును, ఆచకే=పొందుదును గాక.

తాత్పర్యము : ఓ ఋత్విజులారా! శుద్ధుఁడైన బృహస్పతిని యాగములందు అర్చనములతోఁ గూడ నమస్కరింపుఁడు. ఆ బృహస్పతియొక్క యనుగ్రహమువలన ఎవ్వనికిని వశము కానట్టి బలమును పొందుదును గాక. ఇది దశమ ఋక్కు. ఈ మంత్రము బృహస్పతి దేవతాక కర్మయందు చూడఁదగినది.

11. మంత్రము :యా ఽధారయన్త దేవా సుదక్షా దక్షపితారా । అసుర్యాయ ప్రమహసా, ఇతి ।

అర్థము : దేవాః=ఇంద్రాది దేవత లందఱు, సుదక్షా (క్షౌ)=సుష్ఠుగ కుశలురును, దక్షపితారా=దక్షుని కర్మకు పాలకులునగు, యౌ=ఏ మిత్రావరుణులు, స్తః=కలరో, తౌ=ఆ మిత్రావరుణులు, ప్రమహసా=ప్రకృష్టమైన తేజస్సుచే, అసుర్యాయ=అసురుల వినాశముకొఱకు, అధారయన్త=సమర్థులని మనస్సునందు నిశ్చయించిరి.

తాత్పర్యము : మిక్కిలి కుశలురును, దక్షుని కర్మను పాలించినవారునగు మిత్రావరుణులు అసురులను నశింపఁజేయుటకు సమర్థులని యింద్రాది దేవత లందఱు చిత్తమునందు నిశ్చయించిరి. ఇది యేకాదశ ఋక్కు. ఈ మంత్రము మైత్రావరుణ శస్త్రమునందు అంతర్భావనీయము.

12. మంత్రము :స ఇత్తే తి సుధిత ఓకసి స్వే । తస్మా ఇడా పిన్వతే విశ్వదానీ । తస్మై విశః స్వయమేవా ఽఽనమన్తి ।

యస్మిన్బ్రహ్మా రాజని పూర్వ ఏతి, ఇతి ।

అర్థము : యస్మిన్=ఏ, రాజని=ఇంద్రునియందు (రాజునందు), బృహస్పతిః=బృహస్పతి, పూర్వ ఏతి=పురోభాగమున వెళ్లుచున్నాఁడో, సః ఇత్=ఆ యింద్రుఁడే (రాజే), స్వే ఓకసి=స్వకీయ స్థానమునందు, సుధితః సన్=సుఖముగ ప్రాప్తుఁడగుచు, ఆసీత=నివసించుచున్నాఁడు. తస్మై=ఆ రాజుకొఱకు, ఇడా=ధేనువు, విశ్వదానీ=సర్వదా, పిన్వతే=ప్రీతిని కలిగించుచున్నది. తస్మై=ఆ రాజుకొఱకు, విశః=ప్రజలు, స్వయమేవ=స్వయముగనే, ఆనమన్తి=వశులగుచున్నారు. ఈ మంత్రమునందలి రాజన్ శబ్దముచే నింద్రుఁడు కాని మనుష్యుఁడు కాని వివక్షితుఁడు.

తాత్పర్యము : ఇంద్రునకు ముందు బృహస్పతి, రాజునకు ముందు రాజపురోహితుఁడు నడచుచుందురు. ఆ యింద్రుఁడే, లేదా ఆ రాజే తన స్థానమున సుఖముగ వచ్చి నివసించుచుండును. ఆ రాజుకొఱకు ధేనువు సర్వదా ప్రీతిని కలుగఁజేయుచున్నది. ఆ రాజుకొఱకు ప్రజలు స్వయముగనే వశులగుచున్నారు. ఇది ద్వాదశ ఋక్కు. ఈ మంత్రము బార్హస్పత్య కర్మయందు చూడఁదగినది.

13. మంత్రము :సకూతిమిన్ద్ర సచ్యతిమ్ । సచ్యతిం జఘనచ్యతిమ్ (౪) । కనాత్కాభాం న ఆభర । ప్రయప్స్యన్నివ

సక్థ్యా, ఇతి ।

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రుఁడా!, సకూతిమ్=సంకల్ప సహితయు, సచ్యతిమ్=వీర్యక్షరణముతోఁ గూడినదియునగు, కనాత్కాభామ్=బంగారమువలె భాసించుచున్న కన్యను, నః=మాకొఱకు, సక్థ్యా ప్రయప్స్యన్నివ=తొడలను గూర్చి మైథునము చేయుటకై ఉద్యుక్తుఁడగు కాముకునివలె, ఆభర=తెమ్ము.

తాత్పర్యము : ఓ యింద్రా! కనకమువలె భాసించుచున్న రూపవతియగు కన్యను మాకొఱకు అత్యంతకాముకుఁడు తొడలను గూర్చి రమించుటకై ఉద్యుక్తుఁడగువిధముగ తెమ్ము. ఆ కన్య సంకల్పవతి. (మాయం దనురాగవతి). అనురాగాతిశయముచే శీఘ్రముగ వీర్యమును స్రవించునదని యర్థము. జఘన భాగమున సచ్యతి యైనది.

మంత్రమున ''సచ్యతిమ్'' అను పదముననువదించి యీ యర్థమే 'జఘనచ్యుతిమ్' అను పదముచే వ్యాఖ్యానించఁబడినది. 'సక్థ్యౌ ప్రయప్స్యన్నివ' అనునది ఆహరణమునందు దృష్టాంతము. ప్రయప్స్యన్. ఈ పదము ప్రపూర్వక 'యభ=మైథునే' అను ధాతువునుండి ఏర్పడినది. ఇది త్రయోదశ ఋక్కు.

14. మంత్రము : **వి న॑ ఇన్ద్ర మృ॒ధో జ॑హి । కనీ॑ఖనదివ సా॒పయ॑న్ । అ॒భి నః॑ సు॒ష్టుతిం నయ, ఇతి ।**

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, నః మృధః=మా వివాహమునకు ప్రతిబంధకులైన శత్రువులను, విజహి=వివిధముగ చంపుము. కనీఖనదివ సాపయన్=పూర్వము భూమియందు నిక్షిప్తమైన ద్రవ్యమును ఎక్కువగ త్రవ్వి యతఁడు తనపుత్రునికెచ్చియా ద్రవ్యమును తనపుత్రునకు సమకూర్చువిధముగ, నీవు కూడకన్యారత్నమును మాయందు సమకూర్చుచు, నః=మాయొక్క, సుష్టుతిమ్=శోభనమైన కీర్తిని, అభి=అంతటను, నయ=పొందించుము.

తాత్పర్యము : ఓ యింద్రా! మా వివాహమునకు ప్రతిబంధకులైన శత్రువులను వివిధముగసంహరించుము. కన్యారత్నమును మాయందు సమకూర్చి శోభనమైన మా కీర్తి నంతటను పొందించుము. 'కనీఖనదివ' అను దృష్టాంతము అర్థమునందు వివరించఁబడినది. ఇది చతుర్దశ ఋక్కు. ఈ మంత్రద్వయము కన్యాలాభముకొఱకు వినియోగింపఁదగినది.

15. మంత్రము : **ప్ర॒జాప॑తిః స్త్రి॒యాం య॑శ॑ । ముష్క॒యో రద॑ధాత్స॒పమ్ । కా॒మస్య తృప్తి మా॒నన్దమ్ । తస్యా॒గ్నే భా॒జ॒యే॒హ మా॑, ఇతి ।**

అర్థము : ప్రజాపతిః=జగత్ప్రసిద్ధమైన ప్రజాపతి, స్త్రియామ్=భార్యయందు, యశః=గర్భరూపమున యశఃకారణమైనదియు, కామస్య తృప్తిమ్=కామముయొక్క తృప్తికారణమును, ఆనన్దమ్=సుఖకారణమునగు, వీర్యమ్=వీర్యమును, ముష్కయోః=అండములందు, సపమ్=సంబంధమునుగా, అదధాత్=స్థాపించెను. హే అగ్నే!=ఓ యగ్నీ!, ఇహ=ఈ వివాహకర్మయందు, మా=నన్ను, తస్య=ఆ వీర్యముయొక్క, సుఖమ్=సుఖమును, భాజయ=పొందించుము.

తాత్పర్యము : జగత్ప్రసిద్ధయగు ప్రజాపతి భార్యయందు గర్భరూపమున యశఃకారణమైన వీర్యమును అండములందు సంబంధమునుగా స్థాపించెను. ఓ యగ్నీ! ఈ వివాహ కర్మయందు నాకు ఆ వీర్యసుఖమును కలుగఁజేయుము. ఆ వీర్యము కామతృప్తికి కారణ మైనది. అనఁగా - ఆ వీర్యము స్త్రీయోనియందు పడినవెంటనే 'నాకు ఇఁక స్త్రీ వద్దు' అని కామము నివృత్త మగును. ఆ కామనివృత్తియే తృప్తి. కనుకనే ఆ వీర్యము సుఖకారణ మగుచున్నది. ఇది పంచదశ ఋక్కు.

16. మంత్రము : **మో॑దః ప్ర॒మోద॑ ఆ॒నన్ద॑ (ఽ) । ముష్క॒యో ర్నిహి॑తః స॒పః॑ సృ॒త్యేవ॒ కా॑మస్య తృప్యాణి । ద॒క్షి॒ణానాం ప్రతి॒గ్రహే, ఇతి ।**

అర్థము : మోదః=వార్తాజన్య సుఖవిశేషము. ప్రమోదః=దర్శన జన్య సుఖవిశేషము. ఆనన్దః=భోగ జన్య సుఖ విశేషము. తేషాం సర్వేషామ్=ఆ సమస్తములయొక్క, సమవాయః=సమవాయ హేతువు, ముష్కయోః=అండములందు, నిహితః=ఉంచబడినది. దక్షిణానామ్=దక్షిణలయొక్క, ప్రతిగ్రహే సతి=స్వీకరించుట కలుగుచుండగా, కామస్య తృప్త్యైవ=కామితార్థమును పొందినవిధముగ, తృప్యాణి=తృప్తుడ నగుదును.

తాత్పర్యము : మోద ప్రమోదానందము లనగా - తారతమ్యముతో నుండిన సుఖావాంతర విశేషములు. ఒక మంచి వార్తను వినగానే కలుగునట్టి సుఖ విశేషము మోద మనబడును. దర్శనమువలన కలుగునట్టి సుఖవిశేషము ప్రమోద మనబడును. భోగమువలన కలుగునట్టి సుఖవిశేషము ఆనంద మనబడును. ఆ మోద ప్రమోదానందముల సమవాయ హేతువు అండములందు నిహితమైనది. దక్షిణలను స్వీకరించగానే కామితార్థమును పొందినట్లు తృప్తుడ నగుదును. అనగా -యజ్ఞవిశేషములందు ఋత్విజులకు దక్షిణల నొసగు సమయమున కన్య కూడ దక్షిణగా నీయబడుచున్నది. కనుకనే ఆపస్తంబ ధర్మములందు ''దైవే యజ్ఞతన్త్ర ఋత్విజే ప్రతిపాదయేత్'' అని స్మరింపబడుచున్నది. దైవ వివాహము చేయ నిచ్చయించుచుండగా యజ్ఞప్రయోగ మధ్యమున ఋత్విజునకు కన్యను సమర్పించవలెనని ఆ యాపస్తంబ సూత్రమున కర్థము. ఆశ్వలాయనుడు కూడ దక్షిణాఖ్యయైన కన్యయొక్క అభిమర్శనమును 'అభిమృశేదప్రాణి కన్యాం చ' అను సూత్రముచే విధించెను. కనుక దక్షిణలను స్వీకరించు సమయమున కన్యను పొందినవానికి ఎటువంటి తృప్తి యుండునో, అటువంటి తృప్తి కలుగునని భావము. ఇది షోడశ ఋక్కు.

17. మంత్రము : మనసశ్చిత్త మాకూతిమ్ । వాచస్సత్య మశీమహి। పశూనాగ్ం రూప మన్నస్య । యశః శ్రీః శ్రయతాం మయి, ఇతి ।

అర్థము : మనసః=మనస్సంబంధియగు, చిత్తమ్=విజ్ఞానమును, ఆకూతిమ్=సంకల్పమును, వాచః= వాక్సంబంధి యగు, సత్యమ్=సత్యవదనమును, అశీమహి=పొందుదుము గాక. (తథా=ఆ విధముగ) పశూనామ్=గవాది పశువులయొక్క, రూపమ్=అనేకవిధమైన స్వరూపమును, అన్నస్య=అన్నమునకు సంబంధించిన, యశః= కీర్తిని, అశీమహి=పొందుదుము గాక. మయి=నాయందు, శ్రీః=ధనసమృద్ధి, శ్రయతామ్=సేవించుగాక.

తాత్పర్యము : మేము మనస్సంబంధియగు విజ్ఞానమును, సంకల్పమును, వాక్సంబంధియగు సత్యవదనమును పొందుదుము గాక. ఆ విధముగనే గవాది పశువులయొక్క యనేక విధ స్వరూపమును, అన్నసంబంధియగు కీర్తిని పొందుదుము గాక. నాయందు ధనసమృద్ధి సేవించుగాక. ఇది సప్తదశ ఋక్కు.

18. మంత్రము :యథా కహమస్యా అతృపగ్ం స్త్రియై పుమాన్ । యథా స్త్రీ స్తృప్యతి పుగ్ంసి ప్రియే ప్రియా । ఏవం భగస్య తృప్యాణి (౬) । యజ్ఞస్య కామ్యైః ప్రియః, ఇతి ।

అర్థము : యజ్ఞస్య కామ్యఃయజ్ఞముచే కోరఁబడుచున్నవాఁడను, యజ్ఞస్య ప్రియఃయజ్ఞమునకు ప్రియుఁడను (ఇష్టుఁడను)నగు, పుమాన్ అహమ్=పురుషుఁడనైన నేను, అస్యై స్త్రియై=వివాహముచే లభించిన యీ స్త్రీయందు, యథా=ఏ విధముగ, అతృపమ్=తృప్తుఁడనైతినో, చ=మఱియు, యథా=ఏ విధముగ, ప్రియా స్త్రీ=ప్రియురాలైన స్త్రీ, ప్రియే పుంసి=ప్రియుఁడైన పురుషునియందు, తృప్యతి=తృప్తి నొందుచున్నదో, ఏవమ్=ఈ విధముగ, అహమ్=నేను, భగస్య తృప్యాణి=సౌభాగ్యముచే తృప్తి నొందుదును గాక.

తాత్పర్యము : అనుష్ఠానమునకై యజ్ఞము నన్ను కోరుచున్నది. కనుకనే నేను యజ్ఞమునకు ప్రియుఁడను. అటువంటి నేను వివాహముచే లభించిన యీ స్త్రీయం దే ప్రకారముగ తృప్తుఁడనైతినో, మఱియు ప్రియురాలైన స్త్రీ ప్రియుఁడైన పురుషునియందు తృప్తి నొందుచున్నదో ఆ విధముగ నేను సౌభాగ్యముచే తృప్తుఁడ నగుదును. ఇది అష్టాదశ ఋక్కు.

19. మంత్రము :దదామీత్యగ్నిర్వదతి । తథేతి వాయురాహతత్ । హన్తేతి సత్యం చన్ద్రమాఃఆదిత్యఃసత్యమోమితి, ఇతి ।

అర్థము : దదామి ఇతి='ఈ కన్యను నేను ఇచ్చుచున్నాను' అని, అగ్నిఃఅగ్ని, వదతి=చెప్పుచున్నాఁడు. తత్ తథా ఇతి=అది యీ విధముగ నగుఁగాక యని, వాయుఃఅపి) ఆహ=వాయువు కూడ చెప్పుచున్నాఁడు. చన్ద్రమాఃచంద్రుఁడు, 'తత్ సత్యమ్=అది సత్యము. హన్త=నా కిది సంతోషము' ఇతి=అని, ఆహ=పలుకుచున్నాఁడు. ఆదిత్యఃఆదిత్యుఁడు, 'సత్యమ్=ఈ సత్యమును, ఓమ్=అంగీకరించుచున్నాను', ఇతి=అని, బ్రూతే=స్పష్టముగ పలుకుచున్నాఁడు.

తాత్పర్యము : నేను ఈ కన్య నిచ్చుచున్నానని యగ్ని చెప్పుచున్నాఁడు. అది యీ విధముగ నగుఁగాక యని వాయువు కూడ చెప్పుచున్నాఁడు. చంద్రుఁడైతే 'అది సత్యము. నాకు సంతోషము' అని చెప్పుచున్నాఁడు. ఆదిత్యుఁడు 'సత్యము నంగీకరించుచున్నానని' స్పష్టముగ పలుకుచున్నాఁడు. ఇది యేకోనవింశతి ఋక్కు.

20. మంత్రము :ఆపస్తత్సత్య మాభరన్ । యశో యజ్ఞస్య దక్షిణామ్ । అసౌ మే కామఃసమృధ్యతామ్, ఇతి ।

అర్థము : యజ్ఞస్య దక్షిణామ్=యజ్ఞసంబంధి దక్షిణా రూపమును, యశఃయశస్సునకు కారణమునగు, తత్=ఆ కన్యారూప వస్తువును, ఆపఃఅబ్దేవతలు, సత్యమ్=అవశ్యముగ, ఆభరన్=తెచ్చిరి. (తస్మాత్=ఆ కారణమువలన,) అసౌ=ఈ పుత్రోత్పాదన రూపమైన, మే=నాయొక్క, కామఃకోరిక, సమృధ్యతామ్=సమృద్ధ మగుఁగాక.

తాత్పర్యము : అబ్దేవతలు యజ్ఞ సంబంధి దక్షిణా రూపమైన కన్యయనెడి వస్తువును అవశ్యముగ తెచ్చిరి. ఆ కన్యావస్తువు యశఃకారణ మైనది. అందువలన పుత్రోత్పాదన రూపమైన నా యీ కామము సమృద్ధ మగుఁగాక. ఇది వింశతి ఋక్కు. పంచదశ ఋక్కు నుండి వింశతి ఋక్కువఱకుఁ గల ఈ మంత్రషట్కమునకు కన్యాప్రతిగ్రహమునందు వినియోగమని బౌధాయనుఁడు ''అథ యది దక్షిణాభిఃసహ దత్తా స్యాన్నాత్ర వరాన్ప్రహిణుయాత్తాం ప్రతిగృహ్ణీయా త్ప్రజాపతిఃస్త్రియాం యశ ఇత్యేతాభిఃషడ్భిరనుచ్ఛన్దసమ్'' అను

సూత్రమునందు చెప్పెను. ఆపస్తంబమతానుయాయులు మాత్రము వధువుయొక్క శిరస్సుపైని తండులముల నుంచు సమయమున ఈ మంత్ర షట్కమునకు వినియోగమని చెప్పిరి.

21. మంత్రము :**న హి స్పశమవిద న్నన్యమస్మాత్ । వైశ్వానరాత్పుర ఏతారమగ్నేః (౭) । అథేమమన్థ న్నమృత మమూరాః।**

వైశ్వానరం క్షేత్రజిత్యాయ దేవాః, ఇతి ।

అర్థము : అస్మాత్ వైశ్వానరాత్ అగ్నేః=వైశ్వానర నామకుఁడైన యీ యగ్నికంటె, అన్యమ్=ఇతరుఁడును, స్పశమ్=రాక్షసులకు బాధకుడును, పురః=దేవతల యెదుట, ఏతారమ్=వెళ్లునట్టి దేవుని, దేవాః=దేవతలు, న హి అవిన్దన్=సర్వథా పొందరైరి. అథ=అనంతరము, అమూరాః=మూఢులు కానట్టి దేవతలు, క్షేత్రజిత్యాయ= కర్మానుష్ఠానాంగమైన క్షేత్రజయమునకై, అమృతమ్=ఎవనిచేతను తిరస్కృతుఁడు కానట్టి, ఈం (ఇమం) వైశ్వానరమ్=ఈ వైశ్వానరాగ్నిని, అమన్థన్=అరణులందు మథించిరి.

తాత్పర్యము : రాక్షసులకు బాధకుఁడును, దేవతలకు పురోభాగమున పోవువాఁడును, ఈ వైశ్వానరాగ్నికంటె నితరుఁడు నగు దేవుని దేవతలు సర్వథా పొందరైరి. అనంతరము మూఢులు కానట్టి దేవతలు కర్మానుష్ఠానాంగమైన క్షేత్రజయమునకై యీ వైశ్వానరాగ్నిని అరుణులందు మథించిరి. ఇది యేకవింశతి ఋక్కు.

22. మంత్రము :**యేషామిమే పూర్వే అర్మాస ఆసన్ । అయూపాః సద్మ విభృతా పురూణి । వైశ్వానర త్వయా తే నుత్తాః।**

పృథివీమన్యా మభితస్థు ర్జనాసః, ఇతి ।

అర్థము : యేషామ్=ఏ జనులకు (యజమానులకు), అయూపాః=విమోహ రహితులైన, ఇమే=వైశ్వానరాగ్నిని మథించిన యీ దేవతలు, పూర్వే అర్మాసః=పూర్వభావులై వెళ్లువారుగా, ఆసన్=ఉండిరో, పురూణి సద్మ (సద్మాని)=బహుసంఖ్యాకములైన యజ్ఞగృహములు, యేషామ్=ఏ యజమానులకు, విభృతా (ని)=సంపాదితములో, తే జనాసః=ఆ జనులు (యజమానులు), హే వైశ్వానర!=ఓ వైశ్వానరాగ్ని!, త్వయా=నీచే, నుత్తాః=ప్రేరితు లగుచు, అన్యాం పృథివీమ్=ఒకానొక యజ్ఞయోగ్య భూమిని, అభితస్థుః=పొంది యుండిరి.

తాత్పర్యము : ఓ వైశ్వానరాగ్ని! యజ్ఞకర్తలైన యజమానులు నీచే ప్రేరితులై ఒకానొక యజ్ఞయోగ్యమైన భూమిని పొందియుండిరి. ఈ యజమానులకు విమోహ రహితులైన వైశ్వానరాగ్నిని మథించిన యీ దేవతలు పూర్వభావులైపోవువారుగా నుండిరి. ఈ యజమానులకు బహుసంఖ్యాకములైన యజ్ఞగృహములు విశేషముగ సంపాదించఁబడినవై యున్నవి. ఇది ద్వావింశతి ఋక్కు. ఈ మంత్ర ద్వయము వైశ్వానరదేవత్యకర్మయందు చూడఁదగినది.

23. మంత్రము :**పృథివీం మాతరం మహీమ్ । అన్తరిక్ష ముప బ్రువే । బృహతీ మూతయే దివమ్, ఇతి ।**

అర్థము : మహీమ్=గొప్పదియు, మాతరమ్=మాతృ సమానయునగు, (ఇమాం) పృథివీమ్=ఈ భూమిని, ఊతయే= రక్షణముకొఱకు, ఉపబ్రువే=ప్రార్థించుచున్నాను. అన్తరిక్షమ్ (అపి)=అంతరిక్షమును కూడ, (అవకాశదానాయ=అవకాశము నొసఁగుటకై,) ఉపబ్రువే బృహతీమ్=ప్రౌఢయైన, దివమ్(అపి)=దివిని కూడ, ఊతయే=రక్షణముకొఱకు, ఉపబ్రువే.

తాత్పర్యము : ఓ పృథివీ! మాతృ సమానవైన నీవు తల్లి పాలించువిధముగ నన్ను పాలించుమని మహతియైన భూమిని ప్రార్థించుచున్నాను. అవకాశ దానమునకై అంతరిక్షమును కూడ ప్రార్థించుచున్నాను. ప్రౌఢయైన దివినిఁ గూడ వృష్టిప్రదానముచే రక్షించుటకై ప్రార్థించుచున్నాను. ఇది త్రయోవింశతి ఋక్కు.

24. మంత్రము :**విశ్వం బిభర్తి పృథివీ (ఴ) । అన్తరిక్షం విపప్రథే । దుహే ద్యౌర్బృహతీ పయః, ఇతి ।**

అర్థము : పృథివీ=పృథివి, విశ్వమ్=సర్వ జగత్తును, బిభర్తి=ధరింపఁజేయుచున్నది. (పోషింపఁజేయుచున్నది కూడ.) అన్తరిక్షమ్=అంతరిక్షము, విపప్రథే=అవకాశ ప్రదానమునకై విస్తీర్ణమైనది. బృహతీ ద్యౌః=ప్రౌఢయైన దివి, పయః=జలమును, దుహే (దోగ్ధి)=పితుకుచున్నది.

తాత్పర్యము : ఈ భూమి సర్వ జగత్తును ధరింపఁజేయుచున్నది, పోషింపఁజేయుచున్నది కూడ. అంతరిక్షము అవకాశము నొసఁగుటకై విస్తీర్ణమైనది. ప్రౌఢయైన దివి జలమును పితుకుచున్నది (ఇచ్చుచున్నది). ఇది చతుర్వింశతి ఋక్కు. ఈ మంత్రము లోకేష్టియందు చూడఁదగినది.

25. మంత్రము :**న తా నశన్తి న దభాతి తస్కరః । నైనా అమిత్రో వ్యథిరాదధర్షతి । దేవాగ్ంశ్చ యాభిర్యజతే దదాతి చ ।**

జ్యోగిత్తాభిః సచతే గోపతిః సహ, ఇతి ।

అర్థము : యాభిః=ఏ గోవులచే, (దేవాన్ ఉద్దిశ్య=దేవతల నుద్దేశించి,) యజతే చ=యాగమును కూడఁ జేయుచున్నాఁడో, దదాతి చ=గోవులను కూడ దానము చేయుచున్నాఁడో, తాః=ఆ గోవులు, న నశన్తి=నశించుట లేదు. తస్కరః=చోరుఁడు, తాః=ఆ గోవులను, న దభాతి=హింసించుట లేదు. వ్యథిః=వ్యథా హేతువైన, అమిత్రః=శత్రువు, ఏనాః=ఈ గోవులను, న ఆదధర్షతి=ధర్షించుట లేదు (బెదిరించుట లేదు లేదా -కొట్టుటకు సమర్థఁ డగుట లేదు). తాభిః సహ=ఆ గోవులతోఁ గూడ, గోపతిః=గోస్వామి, జ్యోగిత్=చాలకాలమే, సచతే=స్వర్గమునందు సమవేతుఁ డగుచున్నాఁడు (కలసియుంటున్నాఁడు).

తాత్పర్యము : గోస్వామియగు యజమానుఁడు దేవతల నుద్దేశించి గోవులచే యాగము చేయుచున్నాఁడు. గోదానమును గూడఁ జేయుచున్నాఁడు. కాని యా గోవులు నాశమును పొందుటయే లేదు. తస్కరుఁడు కూడ ఆ గోవులను హింసించుట లేదు. వ్యథా హేతువైన శత్రువు కూడ ఆ గోవులను ధర్షించుట లేదు. (కొట్టుటకై సమర్థఁ డగుట లేదు). అటువంటి గోవులతోఁ గూడ గోస్వామి స్వర్గమునందు కలసియుంటున్నాఁడు. ఇది పంచవింశతి ఋక్కు.

26. మంత్రము :**న తా అర్వా రేణుకకాటో అశ్నుతే । న సగ్ంస్కృతత్రముపయన్తి తా అభి । ఉరుగాయ మభయం తస్య తా అను । గావో మర్త్యస్య విచరన్తి యజ్వనః (౯), ఇతి ।**

అర్థము : రేణుకకాటః=భూమియందలి ధూళికి ఉత్థాపకమైన, అర్వా=అశ్వము, తాః=ఆ గోవులను, నాశ్నుతే=వ్యాపించుట లేదు. తాః అభి=ఆ గోవుల నభిలక్షించి, సంస్కృతత్రమ్=సంస్కారముతోc గూడిన రక్షార్థమైన దండమును, నోపన్తి=స్వీకరించుట లేదు. యజ్వనః=యాగశీలుcడైన, మర్త్యస్య=మనుష్యుని యొక్క, తాః గావః=ఆ గోవులు, ఉరుగాయమ్=విస్తీర్ణ గతి యోగ్యమును, అభయమ్=భయ రహితమునైన స్థానమును, అను (ప్రాప్య)=పొంది, విచరన్తి=స్వేచ్ఛగా సంచరించుచున్నవి.

తాత్పర్యము : భూమియందలి ధూళిని లేపునట్టి యశ్వము (పూర్వమంత్రమునc జెప్పcబడిన) ఆ గోవులను వ్యాపించుట లేదు. ఆ గోవులశ్వముకంటెను శీఘ్రగమనము కలవని యర్థము. కనుకనే ఆ గోవుల విషయమున రక్షార్థము సంస్కార యుక్తమైన దండమును స్వీకరించుట లేదు. శక్త్యధిక్యముచే అశ్వముకంటెను శీఘ్రముగ పరుగిడుచున్న గోవులను కొట్టుటకై దండము నుపయోగించుట లేదని యర్థము. యాగశీలుcడైన మనుష్యునియొక్క ఆ గోవులు విస్తీర్ణ గమనమునకు యోగ్యమును, భయరహితమునైన స్థానమును పొంది స్వేచ్ఛగా సంచరించుచున్నవి. ఇది షడ్వింశతి ఋక్కు. ఈ మంత్ర ద్వయము 'బ్రహ్మణ ఋషభమ్' అని విహితమైన పశువుయొక్క ఉపహోమార్థమైన గోసూక్తమునం దంతర్భూతము. కనుకనే ఆ సూక్తమునందు 'న తా నశన్తి,' 'న తా అర్వా' అనెడి ప్రతీక ద్వయ మామ్నాత మైనది.

27. మంత్రము :**రాత్రీ వ్యఖ్యదాయతీ । పురుత్రా దేవ్యక్షభిః । విశ్వా అధిశ్రియోఽధిత, ఇతి ।**

అర్థము : పురుత్రా=బహు దినములందు, ఆయతీ=మఱుల మఱుల వచ్చుచున్న, రాత్రీ దేవీ=రాత్र్యభిమానినియైన దేవత, అక్షభిః=సర్వప్రాణుల చక్షువులచే, వ్యఖ్యత్=విఖ్యాత యైనది. సా=ఆ రాత్రి దేవత, విశ్వాః శ్రియః=సర్వ సంపదలను, అధి=అధిష్ఠించి, అధిత=ధరించినది.

తాత్పర్యము : బహుదినములందు మాటిమాటికి వచ్చుచున్న రాత్र్యభిమానినియైన దేవత సర్వప్రాణుల చక్షువులకు విఖ్యాత యైనది. వెన్నెలను చూడcగానే 'యిది రాత్రి' యని సర్వులు నిశ్చయించుచున్నారు. ఆ రాత్రిదేవత సర్వసంపదలను ధరించియున్నది. ఇది సప్తవింశతి ఋక్కు.

28. మంత్రము :**ఉప తే గా ఇవాకరమ్ । వృణీష్వ దుహితర్దివః । రాత్రీ స్తోమం న జిగ్యుషీ, ఇతి ।**

అర్థము : దివః దుహితః హే రాత్రి!=द्యులోక దేవతయొక్క పుత్రివైన యో రాత్రీ!, గాః ఇవ=గో మహిషాదులైన సర్వ పశువులను గూడ, తే=నీయొక్క, ఉప=సమీపమునందు, అకరమ్=చేసితిని. వృణీష్వ=రక్షణమునకై స్వీకరించుము. రాత్రీ=ఈ రాత్రిదేవి, స్తోమం న=మాచేc జేయcబడిన స్తోత్రమును గూడ, జిగ్యుషీ=జయించినది (స్వాధీనము చేసికొనినది).

తాత్పర్యము : ద్యులోక దేవతా పుత్రివైన యో రాత్రీ! గో మహిషాది సర్వ పశువులను కూడ రక్షణమునకై నీ సమీపమున ఉంచితిని. (పశువులు రాత్రియందు శాలలయందు రక్షించcబడుచున్నవి కదా!) ఈ రాత్రిదేవి మేము చేసిన స్తోత్రమును గూడ స్వాధీనము చేసికొనినది. ఇది అష్టావింశతి ఋక్కు. ఈ మంత్రద్వయమును అరిష్టదర్శనములైన హోమములందు వినియోగించవలెను.

29. మంత్రము :**దేవీం వాచమజనయన్త దేవాః । తాం విశ్వరూపాః । పశవో వదన్తి । సా నో మన్ద్రేషమూర్జం దుహానా ।**

ధేనుర్వాగస్మానుప సుష్టుతైతు (౧౦); ఇతి ।

అర్థము : దేవాః=సర్వదేవతలు, దేవీం వాచమ్=దేవతా రూప వాక్కును, అజనయన్త=పుట్టించిరి. తామ్=ఆ వాక్కును, విశ్వరూపాః=ద్విపాచ్చతుష్పాత్తదవాంతర భేదముచే బహువిధములైన, పశవః=పశువులు (ప్రాణులు), వదన్తి=స్వ స్వ భాషారూపమున చెప్పుచున్నారు. సా ధేనుః=ఆ వాగ్రూప ధేనువు, నః=మాకొఱకు, ఇషమ్=అన్నమును, ఊర్జమ్=క్షీరాది రసమును, దుహానా=సంపాదించుచున్నదియు, సుష్టుతా=మాచే వైదిక మంత్రములచే బాగుగస్తుతింపcబడినదియు, మన్ద్రా=సంతోషించినదియు నగుచు, అస్మాన్ ఉపైతు=మమ్ముc గూర్చి వచ్చుcగాక.

తాత్పర్యము : సర్వ దేవతలు దేవతా రూప వాక్కును పుట్టించిరి. ఆ వాక్కును ద్విపాత్తులు, చతుష్పాత్తులు ఇత్యాద్యవాంతర భేదముచే బహువిధ పశువులు (ప్రాణులు) స్వ స్వ భాషారూపమున పలుకుచున్నవి. ఆ వాగ్రూప ధేనువు మాకొఱకు అన్నమును, క్షీరాది రసమును సంపాదించుచున్నదియు, మాచేత వైదిక మంత్రములచే స్తుతింపcబడినదియు, సంతుష్టయు నగుచు మమ్ము సమీపించుcగాక. ఇది ఏకోనత్రింశతి ఋక్కు.

30. మంత్రము :**యద్వాగ్వదన్త్యవిచేతనాని । రాష్ట్రీ దేవానాం నిషసాద మన్ద్రా । చతస్ర ఊర్జం దుదుహే పయాగ్ంసి।**

క్వ స్విదస్యాః పరమం జగామ, ఇతి ।

అర్థము : యద్వాక్=ఏ వాగ్దేవత, అవిచేతనాని=అచేతన సదృశులైన మూక ప్రాణులను, వదన్తీ=అభిముఖముగ మాటలాడుటకై సమర్థులనుగాc జేయుచున్నదియు, దేవానామ్=సర్వ దేవతలకు, రాష్ట్రీ=రాష్ట్రప్రదయు, మన్ద్రా=హృష్టయు నగుచు, నిషసాద=మా కర్మయందు ఉపవిష్ట యైనది. (యస్యాః=ఏ వాగ్దేవతయొక్క, ప్రసాదాత్=అనుగ్రహమువలన,) చతస్రః=దిగ్దేవతలు నలుగురు, ఊర్జమ్=క్షీరాది రసద్రవ్యమును, పయాంసి=జలములను, దుదుహే=సంపాదించుచున్నారో, అస్యాః=ఈ వాగ్దేవతయొక్క, పరమం పదమ్=ఉత్కృష్టమైన స్థానమును, (మనుష్యః=మనుష్యcడు,) క్వ స్విత్=ఎచట, జగామ= పొందుచున్నాcడు?

తాత్పర్యము : వాగ్దేవతయొక్క పరమ పదమును మనుష్యcడెచట పొందుచున్నాcడు? ఆ వాగ్దేవతయొక్క స్థానమును పొందుటకే మనుష్యcడును సమర్థcడు కాcడని యర్థము. ఆ వాగ్దేవతయొక్క యనుగ్రహమువలననే నలుగురు దిగ్దేవతలు క్షీరాది రసద్రవ్యమును, జలములను సంపాదించుచున్నారు. ఆ వాగ్దేవత అచేతన సదృశులైన

మూగజనులను కూడ తనకభిముఖముగ మాటలాడుటకై సమర్థులనుగాc జేయుచున్నది. మఱియు సర్వ దేవతలకు రాష్ట్రప్రదయు, హృష్టయు నగుచు మా కర్మయందు ఉపవిష్ట యైనది. ఇది త్రింశతి ఋక్కు. ఈ మంత్ర ద్వయమును ''వాచే వేహతమ్'' అను శ్రుతిచే విహితమైన పశువునందు వినియోగించవలెను.

31. మంత్రము :**గౌరీ మిమాయ సలిలాని తక్షతీ । ఏకపదీ ద్విపదీ సా చతుష్పదీ । అష్టాపదీ నవపదీ బభూవుషీ ।**

సహస్రాక్షరా పరమే వ్యోమన్, ఇతి ।

అర్థము : పరమే వ్యోమన్=బ్రహ్మయందు, (ప్రతిష్ఠితా=ప్రతిష్ఠితురాలైన,) గౌరీ=గౌరవర్ణము కల వాగ్దేవి, (సృష్ట్యుపక్రమే=సృష్టిప్రారంభమునందు,) సలిలాని=సలిల సదృశములైన వర్ణ పద వాక్యములను, తక్షతీ=సృజించుచు, మిమాయ=శబ్దమును చేసెను. కథమ్?=ఎట్లనcగా :- సా=ఆ వాగ్దేవత, ప్రథమమ్=ప్రథమమున, ఏకపదీ=ప్రణవ రూపమున ఏకపదిగా, బ్రహ్మణః ముఖాత్=బ్రహ్మయొక్క ముఖమునుండి, నిర్గతా=వెడలినది. అనన్తరమ్=పిమ్మట, ద్విపదీ=వ్యాహృతిరూపమునను, సావిత్రీ రూపమునను ద్విపదిగా, నిర్గతా=వెడలినది. తతః=పిమ్మట, చతుష్పదీ=వేద చతుష్టయ రూపమున చతుష్పదియై బ్రహ్మణః ముఖాత్, నిర్గతా= బ్రహ్మముఖమునుండి వెడలినది. తతః=అనంతరము, అష్టాపదీ=పురాణములచేతను, ధర్మశాస్త్రములచేతను, అష్టాపది యైనది. తతః=పిమ్మట, నవపదీ=మీమాంసా, న్యాయ, సాంఖ్య, యోగ, పాంచరాత్ర, పాశుపత, ఆయుర్వేద, ధనుర్వేద, గాంధర్వములచే నవపది యైనది. తతః=అనంతరము, సహస్రాక్షరా=అనంతములైన వాక్య సందర్భములచే అనంతవిధగా, బభూవుషీ=సంపన్న యైనది.

తాత్పర్యము : గౌరవర్ణయైన వాగ్దేవత బ్రహ్మయందు ప్రతిష్ఠితయై సృష్టిప్రారంభమున సలిల సదృశములైన వర్ణ పద వాక్యములను సృజించుచు శబ్దమును చేసెను. ఎట్లనcగా-ప్రథమమున ప్రణవ రూపమున ఏకపదిగా బ్రహ్మముఖమునుండి వెడలినది. అనంతరము వ్యాహృతి రూపమునను, సావిత్రీ రూపమునను ద్విపదిగా బ్రహ్మముఖమునుండి వెలువడినది. పిమ్మట అర్థమునందు వివరించిన విధముగ చతుష్పదిగాను, అష్టాపదిగాను, నవపదిగాను, వెలువడి, బహువిధములుగా సంపన్న యైనది. ఇది యేకత్రింశతి ఋక్కు.

32. మంత్రము :**తస్యాగ్o సముద్రా అధి విక్షరన్తి । తేన జీవన్తి ప్రదిశశ్చతస్రః (౧౧) । తతః క్షరత్యక్షరమ్ । తద్విశ్వ**

ముపజీవతి, ఇతి ।

అర్థము : తస్యామ్=ఆ వాగ్దేవతయందు, అధి=అధిశ్రితములైన, సముద్రాః=సముద్ర సమానములైన వేదములు, విక్షరన్తి=వివిధముగ ప్రవర్తించుచున్నవి. తేన=ఆ ప్రవర్తనముచేత, చతస్రః=చతుర్విధములైన, ప్రదిశః=ప్రాచ్యాది దిక్కులం దుండునట్టి ప్రాణులు, జీవన్తి=వేదోక్తము ననుష్ఠించి ఐహికము, నాముష్మికమును పొందుచున్నారు. తతః=ఆవేదము నుండి, అక్షరమ్=ప్రణవాత్మకమైన అక్షరము, క్షరతి=ప్రవర్తించుచున్నది. తత్=ఆ ప్రణవమును, అనుష్ఠాయ=అనుష్ఠించి, విశ్వమ్=సర్వ ప్రపంచము (సర్వ జనజాతము), ఉపజీవతి=స్వాపేక్షిత ఫలమును పొందుచున్నది.

తాత్పర్యము : ఆ వాగ్దేవతయం దాశ్రితములైన సముద్ర సదృశ వేదములు వివిధముగ ప్రవర్తించుచున్నవి. ఆ ప్రవర్తనముచేత ప్రాచ్యాది చతుర్దిక్కులందలి జనులు వేదోక్తము ననుష్ఠించి ఐహికము, నాముష్మికమును పొందుచున్నారు. ఆ వేదమునుండియే ప్రణవాత్మకమైన అక్షరము ప్రవర్తించుచున్నది. ఆ ప్రణవాక్షరము ననుష్ఠించుటచే విశ్వ మానవులు స్వాపేక్షిత ఫలమును పొందుచున్నారు. ఇది ద్వావింశతి ఋక్కు. ఈ మంత్రద్వయమును ''వాచే వేహతమ్'' అను చోటనే ఉపహోమార్థము చూడవలెను.

33. మంత్రము :**ఇన్ద్రా సూరా జనయ న్విశ్వకర్మా । మరుత్వాగ్ం అస్తు గణవా న్నజాతవాన్ । అస్య స్నుషా శ్వశురస్య ప్రశిష్టిమ్ । సపత్నా వాచం మనసా ఉపాసతామ్, ఇతి ।**

అర్థము : ఇన్ద్రా (న్ద్రః)=పరమైశ్వర్య యుక్తుడైన, సూరా (రః)=సూర్యుడు, విశ్వకర్మా=వివిధ వ్యాపారములు కలవాడై, జనయన్=విశ్వమును పుట్టించుచు, మరుత్వాన్=మరుత్తులతోc గూడినవాడును, గణవాన్=వసు రుద్రాదిత్య గణములతోc గూడినవాcడునై, సజాతవాన్=స్వ సమాన జన్మములు కల సర్వులతోc గూడినవాడు నగుచు, అస్తు=యజమానునకు అనుగ్రాహకుc డగుcగాక. శ్వశురస్య=శ్వశుర స్థానీయుడైన, అస్య=ఈ యజమానునియొక్క, సపత్నాః=శత్రువులు, స్నుషా=స్నుష (కోడలు)వలె అడcగినవారై, ప్రశిష్టిమ్=ప్రశాసన రూపమైన, వాచమ్=వాక్కును, మనసా=మనస్సుతో, ఉపాసతామ్(న్తామ్)=సేవింతురు గాక.

తాత్పర్యము : పరమైశ్వర్య యుక్తుcడైన సూర్యుcడు వివిధ వ్యాపారములు కలవాcడై విశ్వమును పుట్టించుచు, మరుత్తులతోడను, వసు రుద్రాదిత్యులతోడను, తనతో సమాన జన్మము కలవారితోను కూడినవాcడై యీ యజమాను ననుగ్రహించుcగాక. శ్వశుర స్థానీయుడైన యీ యజమానునియొక్క శత్రువులు స్నుషవలె నడcగినవారై ప్రశాసన రూపమైన యీ యజమానునియొక్క వాక్కును మనఃపూర్వముగ సేవింతురు గాక. ఇది త్రయస్త్రింశతి ఋక్కు.

34. మంత్రము :**ఇన్ద్రః సూరో అతరద్రజాగ్ంసి । స్నుషా సపత్నాః శ్వశురో కయ మస్తు । అయగ్ం శత్రూఞ్జయతు జర్హృషాణః । అయం వాజం జయతు వాజసాతౌ, ఇతి ।**

అర్థము : ఇన్ద్రః=పరమైశ్వర్య యుక్తుcడైన, సూరః=సూర్యుcడు, రజాంసి=రంజకములైన, ప్రాణిజాతములను, అతరత్=దాcటెను (స్వాధీనములను చేసికొనెను). తత్ప్రసాదాత్=ఆ సూర్యుని యనుగ్రహమువలన, సపత్నాః=యజమానునియొక్క శత్రువులు, స్నుషా=స్నుషవలె, స్వాధీనాఃసన్తు=స్వాధీను లగుదురు గాక. అయం తు=ఈ యజమానుcడైతే, శ్వశురః అస్తు=శ్వశురునివలె స్వామి యగుcగాక. అయమ్=ఈ యజమానుcడు, జర్హృషాణఃసంతోషించుచు, శత్రూన్=శత్రువులను, జయతు=జయించుcగాక. పునరపి=ఇంకను, అయమ్=ఈ యజమానుcడు, వాజసాతౌ=స్వకీయుల కన్నదానము నిమిత్తమున, వాజమ్=వైరి సంబంధియైన యన్నమును, జయతు=జయించుcగాక.

తాత్పర్యము : పరమైశ్వర్య యుక్తుడైన సూర్యుడు రంజింపజేయునట్టి ప్రాణులను స్వాధీనులనుగాc జేసికొనెను. ఆ సూర్యుని యనుగ్రహమువలన, యజమానునియొక్క శత్రువులు స్నుషవలె స్వాధీను లగుదురు గాక. ఈ యజమానుడైతే శ్వశురునివలె స్వామి యగుటగాక. స్వామి యగుటవలననే యీ యజమానుడు శత్రువులను జయించుటగాక. ఇంకను ఈ యజమానుడు స్వకీయులకై అన్నదాన నిమిత్తము శత్రు సంబంధియైన యన్నమును జయించుటగాక. (మూలములో లేని పదములన్నియు నధ్యాహృతములని గ్రహించవలెను.) ఇది చతుస్త్రింశతి ఋక్కు. ఈ రెండు ఋక్కులు స్నుషా శ్వశురీయేష్టియందు యాజ్యానువాక్యలు. స్నుషా=కోడలు. శ్వశురః=మామ.

35. మంత్రము : **అగ్నిః క్షత్రభృదనిభృష్టమోజాః । సహస్రియో దీప్యతా మప్రయుచ్ఛన్ । విభ్రాజమానః సమిధాన ఉగ్రః**

ఆ కన్తరిక్ష మరుహదగన్ద్యామ్ (౧౭), ఇతి ।

ధారయన్పృథివీం బృహస్పతిం జఘనచ్యుతి మానన్దో భగస్య తృప్యాణ్యగ్నేః పృథివీ యజ్ఞన ఏతు

ప్రదిశ శ్చతస్రో వాజసాతౌ చత్వారి చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకే షష్ఠోఽనువాకః ॥౬ ॥

అర్థము : అయమగ్నిః=ఈ యగ్ని, క్షత్రభృత్=బలమును ధరించుచు, అనిభృష్టమ్=ఎవ్వనిచేతను తిరస్కృతము కానట్టి, ఓజః=బలమును (అస్మభ్యమ్=మాకొఱకు, ప్రయచ్ఛన్=ప్రకర్షముగ నొసఁగుచు,) సహస్రియః=దేవసహస్రముతో సమానుడై, అప్రయుచ్ఛన్=ప్రమాదమును చేయనివాc డగుచు. దీప్యతామ్=ప్రకాశించుటగాక, విభ్రాజమానః=విశేషముగ దీప్యమానుడును, సమిధానః=సమిధలతోc గూడినవాడును, ఉగ్రః=తీవ్రుడు నగుచు, అన్తరిక్షమ్=అంతరిక్షమును, అరుహత్=అధిరోహించుట కర్హుడగుచున్నాడు. తతః=అచటనుండి, ద్యామ్=దివినిc గూర్చి, అగన్=పోవుటగాక.

తాత్పర్యము : ఈ యగ్ని తాను బలమును ధరించుచు, ఎవ్వని చేతను తిరస్కృతము కానట్టి బలమును మా కొసఁగుచు దీపించుటగాక. విభ్రాజమానాది విశేషణ విశిష్టుడై అంతరిక్షము నధిరోహించి, యచటనుండి దివికిc బోవుటగాక. ఇది పంచత్రింశతి ఋక్కు. ఇది ఆగ్నేయ కర్మయందు చూడదగినది.

షష్ఠానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకే
సప్తమోఽనువాకః

1. మంత్రము : వృషా కస్యగ్ంశు ర్వృషభాయ గృహ్యసే। వృషా కయముగ్రో నృచక్షసే। దివ్యః కర్మణ్యో హితో బృహన్నామ।

వృషభస్య యా ककుత్, ఇతి ।

అర్థము : అంశుః=సోమలతవైన, త్వమ్=నీవు, వృషా=వీర్యవంతము, అసి=అగుచున్నావు. (సుః త్వమ్=అటువంటి నీవు,) వృషభాయ=శ్రేష్ఠుడైన యింద్రునికొఱకు, గృహ్యసే=అభిషవమునకై గ్రహింపబడుచున్నావు. వృషభస్య=శ్రేష్ఠమైన హిమవదాది పర్వతముయొక్క, యా ककుత్=ककుత్సదృశమైన శృంగము, (యత్ అస్తి=ఏది కలదో,) తద్రూపః అయమ్=తద్రూపమైన యీ ఉపాంశుసవనాఖ్యమైన, ఉగ్రః=కఠినమైన పాషాణము, వృషా=వీర్యవంతమై, నృచక్షసే=నరులకు ద్రష్టయైన యింద్రునికొఱకు, కర్మణ్యః=అభిషవ కర్మయందు నిపుణమైనది, హితః=అభిషవమునకై ఉపరమందు ఉంచబడినది, దివ్యః=ద్యోతనాత్మకము, బృహన్నామ=‘బృహత్’ అను పేరు కలదియు.

తాత్పర్యము : ఓ సోమవల్లీ! నీవు వీర్యవంత మగుచున్నావు. అటువంటి నీవు శ్రేష్ఠుడైన యింద్రునికొఱకు అభిషవమునకై గ్రహింపబడుచున్నావు. ఉపాంశుసవనాఖ్యమైన యీ కఠిన పాషాణము వీర్యవంతమై నరులకు ద్రష్టయైన యింద్రునికొఱకు అభిషవ కర్మయందు నిపుణ మైనది. అభిషవమునకై ఉపరమునందు ఉంచబడినది. ద్యోతనాత్మకము. ‘బృహత్’ అను పేరు కలది. శ్రేష్ఠమైన హిమవదాది పర్వతముయొక్క ककుత్సదృశ శృంగ రూప మైనదియు. సప్తమానువాకమునందలి ఉపహోమ మంత్రముల పూర్వభాగమున ఇది ప్రథమ ఋక్కు. ककుత్తు=ఎద్దుమూపురము. ఇది ఉపాంశుసవనాఖ్య పాషాణమునకు అభిమంత్రణ మంత్రము.

2. మంత్రము : విష్ణవాన్విష్ణో భవతు । అయం యో మామకో వృషా । అథో ఇన్ద్ర ఇవ దేవేభ్యః । విబ్రవీతు జనేభ్యః,

ఇతి ।

అర్థము : హే విష్ణో! వ్యాప్తమైన యో సోమమా!, మామకః=మదీయుడైన, యః=ఏ యజమానుడు, వృషా=యాగముద్వారా ఫలాభివర్షణ హేతువో, సుః అయమ్=ఆ యీ యజమానుడు, విష్ణవాన్=శ్రేష్ఠుడు, భవతు=అగుగాక. అథో=మఱియు, దేవేభ్యః ఇన్ద్రుః ఇవ=దేవతలకొఱకు ఇంద్రునివలె, జనేభ్యః=జనులకొఱకు, విబ్రవీతు=కార్యములను వేఱుచేసి చెప్పుగాక.

తాత్పర్యము : అంతటను వ్యాపించియుండునట్టి యో సోమమా! యాగముద్వారా ఫలములను కలుగజేయుటయందు హేతువైన యీ నా యజమానుడు శ్రేష్ఠుడగుగాక. మఱియు దేవేంద్రుడు దేవతలకు ఆ యా కార్యములను వేఱుచేసి చెప్పుచున్నవిధముగ ఈ యజమానుడు మనుష్యులకు ఆ యా కార్యములను వేఱుచేసి (విభజించి) చెప్పుగాక. ఇది ద్వితీయ ఋక్కు. ఇది కొన్నిచోట్ల యజమానాభిమంత్రణ మంత్రము.

3. మంత్రము : **ఆయుష్మన్తం వర్చస్వన్తమ్ । అథో అధిపతిం విశామ్ (౧) । అస్యాఃపృథివ్యా అధ్యక్షమ్ । ఇమమిన్ద్ర వృషభం కృణు, ఇతి ।**

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, ఇమమ్=ఈ యజమానుని, ఆయుష్మన్తమ్=దీర్ఘాయుష్మంతునిగాను, వర్చస్వన్తమ్=అధిక బల యుక్తునిగాను, విశామ్=ప్రజలకు, అధిపతిమ్=అధిపతినిగాను, అథో=మఱియు, అస్యాఃఈపృథివికి, అధ్యక్షమ్=స్వామినిగాను, వృషభమ్=శ్రేష్ఠునిగాను, కృణు=చేయుము.

తాత్పర్యము : ఓ యింద్రా! ఈ యజమానుని శ్రేష్ఠునిగాc జేయుము. ఆ శ్రేష్ఠత్వమే 'ఆయుష్మన్తమ్' ఇత్యాది విశేషణముచే వివరించcబడినది. శేషము సుగమము. ఇది తృతీయ ఋక్కు. ఈ మంత్రము ఆశీర్వాదరూప కర్మయందు చూడcదగినది (వినియోగించcదగినది).

4. మంత్రము : **యఃసుశృఙ్గఃసువృషభఃకల్యాణో ద్రోణ ఆహితఃకార్ష్వలప్రగాణేన వృషభేణ యజామహే, ఇతి ।**

అర్థము : యఃఇంద్రునకై ఏ యాలభ్యమాన పశువు, సుశృఙ్గఃశోభన శృంగములు కలదో, సువృషభఃసుష్ఠుగ సేచనము చేయ సమర్థమో, ద్రోణఃముద్గ మాషాదులను భక్షించునదియో, ఆహితఃపరిపూర్ణ కాష్ఠపాత్రమునందు భక్షణమునకై నిత్యము స్థాపించcబడినదియో, కార్ష్వలప్రగాణేనకృషీవలురచేc జేయcబడిన ప్రశంసనము కల, తేన వృషభేణఆ వృషభ పశువుతో, యజామహేఇంద్రుని పూజించుచున్నాము.

తాత్పర్యము : మేము కృషీవలురచే ప్రశంసించcబడిన వృషభముతో ఇంద్రుని పూజించుచున్నాము. ఆ వృషభము 'సుశృంగ' ఇత్యాది విశేషణ విశిష్టము, ఇంద్రునికొఱకు ఆలభ్యము నగుచున్నది. ఇది చతుర్థ ఋక్కు.

5. మంత్రము : **వృషభేణ యజమానాఃఅక్రూరేణేవ సర్పిషామృధశ్చ సర్వా ఇన్ద్రేణ పృతనాశ్చ జయామసి, ఇతి।**

అర్థము : అక్రూరేణ=స్వాదుతమమైన, సర్పిషేవ=ఆజ్యముచేతవలె, అనేన వృషభేణ=ఈ వృషభముచే, యజమానాఃవయమ్=యజమానులమైనమేము, ఇన్ద్రేణ అనుగృహీతాఃఇంద్రునిచే ననుగ్రహించcబడినవారమై, సర్వా మృధశ్చ=సర్వ శత్రువులను, పృతనాశ్చ=పరకీయ సేనలనుc గూడ, జయామసి=వశపఱచుకొనుచున్నాము.

తాత్పర్యము : స్వాదుతమమైన ఆజ్యముచే యాగము చేయcబడుచున్న విధముగ ఈ వృషభపశువుతో యజమానులమైన మేము ఇంద్రునిచే ననుగృహీతులమై శత్రువులను, పరకీయ సేనలను గూడ వశపఱచుకొనుచున్నాము. ఇది పంచమ ఋక్కు.

6. మంత్రము : **యస్యాయమృషభో హవిఃఇన్ద్రాయ పరిణీయతే ।జయాతి శత్రుమాయన్తమ్ ।అథో హన్తి పృతన్యతః, ఇతి ।**

అర్థము : యస్య=ఏ యజమానునియొక్క, అయమ్ ఋషభః=ఈ వృషభము, హవిః భూత్వా=హవిస్సుగా అయి, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, పరిణీయతే=అంతటను తీసికొనిపోcబడుచున్నదో, సః=ఆ యజమానుcడు, ఆయన్తమ్=వచ్చుచున్న, శత్రుమ్=శత్రువును, జయా(య)తి=జయించుచున్నాcడు. అథో = మఱియు, పృతన్యతః=మా విరోధిసేనను కోరుచున్న పురుషులను కూడ, హన్తి=నశింపcజేయుచున్నాcడు.

తాత్పర్యము : ఈ యజమానునియొక్క వృషభ మింద్రునికై తీసికొనిపోcబడుచున్న సమయముననే యీ యజమానుcడు వచ్చుచున్న శత్రువును జయించుచున్నాcడు. మఱియు మమ్ము విరోధించుచున్న సేనను కోరుచున్న పురుషులను గూడ నశింపcజేయుచున్నాcడు. ఇది షష్ఠ ఋక్కు.

7. మంత్రము : **నృణామహ॑ప్రణీరస॑త్ । అ॑గ్ర ఉద్భిన్దతా మస॑త్, ఇతి ।**

అర్థము : అయమ్=ఈ ఋషభయాజి, నృణామ్=మనుష్యులకు, ప్రణీరసత్=ప్రకర్షముగ నేత యగుcగాక. అహ=మఱియు, ఉద్భిన్దతామ్=విరోధుల నుద్భేదించు వారిలో, అగ్రే అసత్=ప్రథమ ప్రవృత్తుcడగుcగాక.

తాత్పర్యము : ఈ వృషభయాజి మనుష్యులకు నేత యగుcగాక. మఱియు విరోధుల నుద్భేదించువారిలో ప్రథమ ప్రవృత్తు డగుcగాక. ఉద్భేదనము=బ్రద్దలుచేయుట. ఇది సప్తమ ఋక్కు. ''యఃసుశృఙ్గః'' ఇత్యాదులైన నాలుగు ఋక్కులు ''ఐన్ద్రమృషభ మాలభేత'' అని విధించcబడిన పశువునందు ఉపహోమార్థములు.

8. మంత్రము : **ఇన్ద్ర శుష్మం తనువా మేర॑యస్వ । నీ॑చా విశ్వా॑ అభితిష్ఠభి॑మాతీ॑ः । నిశృణీహ్యా॑బాధం యో నో॑ అస్తి ।**

ఉరుం నో॑ లో॑కం కృ॑ణుహి జీరదానో (3), ఇతి ।

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, తనువా=మా శరీరములందు, (సప్తమ్యర్థే తృతీయా విభక్తిః. అస్మచ్ఛరీరేష్వితి విద్యారణ్యమ్.) శుష్మమ్=బలమును, మేరయస్వ=ప్రేరించుము. విశ్వాః అభిమాతీః=సర్వ పాపములను, నీచాః (కృత్వా)=నీచములుగాc జేసి (తగ్గించి), అభితిష్ఠ=అంతటను ఉండునట్లుగాc జేయుము. యః=ఏ ఆబాధము (దుఃఖము), నః=మాకు, అస్తి=ఇతరులచే కలుగcజేయcబడినది, అస్తి=కలదో, తమ్ ఆబాధమ్=ఆ దుఃఖమును, నిశృణీహి=మిక్కిలి శీర్ణమునుగాc జేయుము. హే జీరదానో!=జీవన హేతువైన ఓ యింద్రా!, నః=మాకు, ఉరుమ్=విస్తీర్ణమైన, లోకమ్=లోకమును, కృణుహి=చేయుము.

తాత్పర్యము : ఓ యింద్రా! మా శరీరములందు బలమును కలుగcజేయుము. సమస్త పాపములను నీచములుగాc జేసి నన్ను అంతటను ఉండునట్లు చేయుము. మాకు శత్రువులవలన సంభవించిన దుఃఖమును సంపూర్ణముగ పోcగొట్టుము. జీవన హేతువైన ఓ యింద్రా! మాకు విస్తీర్ణమైన లోకమును చేయుము. ఇది అష్టమ ఋక్కు.

9. మంత్రము : **ప్రేహ్యభిప్రేహి ప్రభ॑రా సహ॑స్వ । మా వివే॑నో విశృణుష్వా॥ జనే॑షు । ఉదీ॑డితో వృషభ తిష్ఠ శుష్మై॑ः । ఇన్ద్ర**

శత్రూ॑న్పరో అస్మా॑కం యుధ్య, ఇతి ।

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యిం(దా!, ప్రేహి=విజయమునకై పొమ్ము, అభిప్రేహి=శత్రువున కభిముఖముగ వెళ్లుము. ప్రభరా=ముఖ్యులను ప్రహరించుము. సహస్వ=ఇతరుల నభిభవించుము. మా వివేనః=ఆదరము చేయకుము. జనేషు=జనులయందు, విశృణుష్వా=మా స్తుతిని వినిపించుము. హే వృషభ!=శ్రేష్ఠుఁడవైన ఓ యిం(దా!, ఈడితః=స్తుతింపఁబడినవాఁడ వగుచు, (పునరపి=ఇంకను) శుష్మైః=బలములతో, ఉత్తిష్ఠ=లెమ్ము. హే ఇన్ద్ర!=ఓ యిం(దా!, అస్మాకమ్=మాయొక్క, శత్రూన్=శత్రువులను, పురః=ఎదుట, యుధ్య=బాగుగ ప్రహరించుము (కొట్టుము).

తాత్పర్యము : ఓ యిం(దా! విజయమునకై పొమ్ము. పోవు సమయమున శత్రువున కభిముఖముగ వెళ్లుము. వెళ్లియు శత్రువర్గములోని ముఖ్యులను ప్రహరించుము. ఇతరుల నభిభవించుము. 'ఇతఁడొక్కఁడు రక్షణీయుఁడు' అని విశేషముగ ఏ యొక శత్రువును ఆదరించకుము. పిమ్మట మా స్తుతులను జనులయందు వినిపించుము. శ్రేష్ఠుఁడవైన ఓ యిం(దా! మఱలఁ గూడ బలములతో శత్రువులను సంహరించుటకై లెమ్ము. ఓ యిం(దా! మా శత్రువుల నెదుటనే బాగుగ ప్రహరించుము. ఇది నవమ ఋక్కు. ఈ మం(త్రద్వయము ఐం(దకర్మయందు చూడఁదగినది.

10. మం(త్రము :అగ్నే జేతా త్వం జయ । శత్రూన్త్సహస ఓజసా । వి శత్రూన్విమృధో నుద, ఇతి ।

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, జేతా=జయశీలుఁడవైన, త్వమ్=నీవు, శత్రూన్ జయ=శత్రువులను జయించుము. ఓజసా=బలముచే, సహసే=అభిభవించుము. శత్రూన్=శత్రువులను, వినుద=విశేషముగ నిరాకరించుము. మృధః=ఇతర బాధకులను గూడ, వినుద.

తాత్పర్యము : స్పష్టము. ఇది దశమ ఋక్కు.

11. మం(త్రము :ఏతం తే స్తోమం తువిజాత విప్రః । రథం న ధీరః స్వపా అతక్షమ్ । యదీదగ్నే ప్రతి త్వం దేవ హర్యాః (౪) । సువర్వతీరప ఏనా జయేమ, ఇతి ।

అర్థము : తువిజాత=గొప్ప పుట్టుక కల, హే అగ్నే!=ఓ యగ్నీ!, ధీరః=బుద్ధిమంతుఁడైన, స్వపాః=శోభనకర్మ కల శిల్పి, రథం న=రథమునువలె, తే=నీకు, ఏతం స్తోమమ్=ఈ స్తోత్రమును, విప్రః=యజమానుఁడనైన నేను, అతక్షమ్=తక్షణమువలె సంపాదనమును చేసితిని. హే అగ్నే! దేవ!=ఓ యగ్నిదేవా!, త్వమ్=నీవు, యదీత్ (యదిదం) ప్రతి హర్యాః=ఈ స్తోత్రము నాదరించుచో, వయమ్=మేము, సువర్వతీః అపః=స్వర్గకామ యుతములైన కర్మలను, ఏనా (ఏతేన)=ఈ స్తోత్రముచే, జయేమ=జయింతుము.

తాత్పర్యము : గొప్ప పుట్టుక కల ఓ యగ్నీ! బుద్ధిమంతుఁడును, కర్మకుశలుఁడునగు శిల్పి రథమును చెక్కినవిధముగ, నీకు ఈ స్తోత్రమును యజమానుఁడనైన నేను తక్షణమువలె సంపాదనము చేసితిని (సంపాదించితిని). ఓ యగ్నీ! నీ వీ స్తోత్రము నాదరించుచో మేము స్వర్గకామ యుతములైన కర్మలను ఈ స్తోత్రముచే జయింతుము. ఈ మం(త్ర ద్వయము ఆగ్నేయ కర్మయందు చూడఁదగినది. ఇది ఏకాదశ ఋక్కు.

12. మంత్రము :**యో ఘృతేనాభిమానితః । ఇన్ద్ర జైత్రాయ జజ్ఞిషే । స నః సంకాసు పారయ । పృతనాసాహ్యేషు చ, ఇతి ।**

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, యః త్వమ్=ఏ నీవు, ఘృతేన=నేతిచే, అభిమానితః=అంతటను పూజింపబడినవాడవగుచు, జైత్రాయ=శత్రుజయమునకై, జజ్ఞిషే=పుట్టితివో, సః త్వమ్=ఆ నీవు, సంకాసు=పరకీయ సేనలయందు, నః=మమ్ము, పారయ (పాలయ)=పాలించుము. (తథా=ఆ విధముగా,) పృతనాసాహ్యేషు చ=సేనల నభిభవించుటలయందుఁ గూడ, (సమర్థాన్ కురు=సమర్థులనుగాఁ జేయుము).

తాత్పర్యము : ఓ యింద్రా! ఆజ్యముచే నంతటను పూజింపఁబడుచున్న నీవు శత్రుజయమునకై పుట్టుచున్నావు (పుట్టితివి). జయసమర్థుఁడవని యర్థము. అటువంటి నీవు పరకీయ సేనలందు మమ్ము పాలించుము. ఆ విధముగ సేనల నభిభవించుటలందుఁ గూడ మమ్ము సమర్థులనుగాఁ జేయుము. ఇది ద్వాదశ ఋక్కు.

13. మంత్రము :**ఇన్ద్రో జిగాయ పృథివీమ్ । అన్తరిక్షగ్ం సువర్మహత్ । వృత్రహా పురుచేతనః, ఇతి ।**

అర్థము : పురుచేతనః=బహువిధ జ్ఞానయుక్తుఁడును, వృత్రహా=శత్రుఘాతకుఁడునునగు, ఇన్ద్రః=ఇంద్రుఁడు, పృథివీమ్=భూమిని, అన్తరిక్షమ్=అంతరిక్షమును, మహత్ సువః=గొప్పదైన స్వర్గమును, జిగాయ=జయించెను (వశపఱచుకొనెను).

తాత్పర్యము : స్పష్టము. ఇది త్రయోదశ ఋక్కు.

14. మంత్రము :**ఇన్ద్రో జిగాయ సహసా సహాగ్ంసి । ఇన్ద్రో జిగాయ పృతనాని విశ్వా (ఽ) । ఇన్ద్రో జాతో వి పురో రురోజ । స నః పరస్పా వరివః కృణోతు, ఇతి ।**

అర్థము : అయమ్ ఇన్ద్రః=ఈ యింద్రుఁడు, సహసా=స్వకీయ బలముచే, సహాంసి=పరకీయ సైన్యములను, జిగాయ=జయించెను. అయమ్ ఇన్ద్రః=ఈ యింద్రుఁడు, విశ్వా (ని) పృతనాని=సర్వ సైన్యములను, జిగాయ=జయించెను. అయమ్ ఇన్ద్రః=ఈ యింద్రుఁడు జాతః=జాతమాత్రుఁడుగానే, పురః=పరకీయ పురములను విరురోజ=విశేషముగ భగ్నములను చేసెను. సః=ఆ యింద్రుఁడు, నః=మాకు, పరస్పాః=అతిశయముగ పాలయిత యగుచు, వరివః=ధనమును, కృణోతు=చేయుఁగాక.

తాత్పర్యము : ఈ యింద్రుఁడు స్వీయ బలముచే పరకీయ బలములను జయించెను. సర్వ సైన్యములను జయించెను. జాతమాత్రుఁడుగానే పరకీయ పురములను విశేషముగ భగ్నములను చేసెను. అట్టి యింద్రుఁడు మాకతిశయముగ పాలకుఁడగుచు ధనమును కలుగఁజేయుఁగాక. ఇది చతుర్దశ ఋక్కు. ఈ మంత్రద్వయము ఐంద్రకర్మయందు చూడఁదగినది.

15. మంత్రము :**అయం కృత్నురగృభీతః । విశ్వజిదుద్భిదిత్సోమః । ఋషిర్విప్రః కావ్యేన, ఇతి ।**

అర్థము : కృత్నుఃకృత్న నామకుcడును, విప్రఃబ్రాహ్మణుcడునగు, అయమ్ ఋషిఃఈ ఋషి, కావ్యేనకావ నామక సామముచే నిష్పన్నమైన స్తోత్రముచే, విశ్వజిత్విశ్వమును జయించినవాcడు, ఉద్భిదిత్ సర్వ విరోధులను భేదించువాcడును, సోమఃసోమసద్యశుcడును (ఉపకారకుcడును), అగృభీతఃఎవ్వనిచేతను తిరస్కరింపcబడనివాcడును, అభూత్ఆయెను.

తాత్పర్యము : కృత్న నామకుcడగు నొకానొక బ్రాహ్మణుcడైన ఋషి కావమనెడి సామముచే నిష్పన్నమైన స్తోత్రముచే (కావ్యముచే) విశ్వజేతయు, సర్వవిరోధులను భేదించువాcడును, సోమునివలె నుపకారకుcడును, కనుకనే యెవనిచేతన తిరస్కరింపcబడనివాcడు నయ్యెను. ఇది పంచదశ ఋక్కు. ఈ మంత్రము ఒకానొకచోట జపమునందు వినియోగింపcదగినది.

16. మంత్రము :వాయురగ్రేగా యజ్ఞప్రీఃసాకం గన్మనసా యజ్ఞమ్ । శివో నియుద్భిఃశివాభిఃఇతి ।

అర్థము : అయం వాయుఃఈ వాయువు, అగ్రేగాఃప్రథమ గామియు, యజ్ఞప్రీఃయజ్ఞముచే ప్రీయమాణుcడును, శివాభిఃశాంతములైన, నియుద్భిఃసాకమ్నియున్నామకములైన (తన వాహనములైన) ఆcడుగుఱ్ఱములతోc గూడ, శివఃస్వయముగc గూడ శాంతుcడు నగుచు, మనసా గన్ మనస్సువా త్రముచే, యజ్ఞమ్యజ్ఞమును గూర్చి, గచ్ఛతువెళ్లుcగాక.

తాత్పర్యము : ఈ వాయువు ప్రథమభావియు, యజ్ఞముచే ప్రీయమాణుcడును శాంతములైన యాcడుగుఱ్ఱములతోc గూడ స్వయముగc గూడ శాంతుcడు నగుచు సంకల్ప మాత్రముచే యజ్ఞమునకు వెళ్లుcగాక. ఇది షోడశ ఋక్కు.

17. మంత్రము :వాయో శుక్రో అయామి తే । మధ్వో అగ్రం దివిష్ఠిషు (౬) । ఆయాహి సోమపీతయే । స్వారుహో దేవనియుత్వతా, ఇతి ।

అర్థము : హే వాయో!ఓ వాయూ!, శుక్రఃనిర్మలమును, మధ్వఃమధురమునైన, (సోమరసఃయఃఅస్తిసోమరస మేది కలదో,) తమ్ అగ్రమ్శ్రేష్ఠమైన యా సోమరసమును, దివిష్ఠిషుస్వర్గమునందు నివాసేచ్ఛ కలవారిలో, తేనీకొఱకు, అయామిపొందుచున్నాను. తతఃఅందువలన, హే దేవ!ఓ వాయుదేవా!, నియుత్వతా సహత్వదీయమైన అశ్వజాతితోc గూడ, స్వారుహఃసుష్ఠుగ రథారూఢుcడవై, సోమపీతయేసోమపానముకొఱకు, ఆయాహిరమ్ము.

తాత్పర్యము : ఓ వాయుదేవా! స్వర్గమునందు నివాసమును కోరుచున్న దేవతలలో నీకొఱకు నిర్మలము, మధురము, శ్రేష్ఠమునైన సోమరసమును పొందుచున్నాను. ఓ వాయుదేవా! నియుత్సంజ్ఞకములైన నీ యశ్వములతోc గూడ రథారూఢుcడవై సోమపానమునకై రమ్ము. ఇది సప్తదశ ఋక్కు. ఈ మంత్రద్వయము వాయుదేవతాకమైన కర్మయందు చూడcదగినది. ''వాయురగ్రేగాఃఇత్యాదులు ప్రఉగశస్త్రమునందుcగూడ నంతర్భూతములు.

18. మంత్రము :**ఇమమిన్ద్ర వర్ధయ క్షత్రియాణామ్ । అయం విశాం విశ్పతిరస్తు రాజా । అస్మా ఇన్ద్ర మహివర్చాగ్ంసి ధేహి అవర్చసం కృణుహి శత్రుమస్య, ఇతి ।**

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యిం(ద్రా!, క్షత్రియాణామ్=క్షత్రియులలో, ఇమమ్=ఈ యెదుట ఉన్నట్టి రాజును, వర్ధయ=వృద్ధి నొందించుము. అయమ్=ఈ రాజు, విశామ్=ప్రజలలో, విశ్పతిః=అతిశయముగ ప్రజాపాలకుఁడు, అస్తు=అగుఁగాక. హే ఇన్ద్ర!=ఓ యిం(ద్రా!, అస్మై=ఈ రాజుకొఱకు, మహివర్చాంసి=గొప్ప బలములను, ధేహి=సంపాదించుము. అస్య=ఈతనియొక్క, శత్రుమ్=శత్రువును, అవర్చసమ్=బలహీనునిగా, కృణుహి=చేయుము.

తాత్పర్యము : ఓ యిం(ద్రా! క్షత్రియులలో ఈ యెదుటనున్న రాజును వృద్ధి నొందించుము. ప్రజలలో ఈ రాజు అతిశయముగ ప్రజాపాలకుఁ డగుఁగాక. ప్రజలలో ఉత్తమ ప్రజలకుఁ గూడ పాలకుఁ డగుఁగాక యని యర్థము. ఓ యిం(ద్రా! ఈ రాజుకొఱకు గొప్ప బలములను సంపాదించుము. ఇతని శత్రువును బలహీనునిగాఁ జేయుము. ఇది యష్టాదశ ఋక్కు.

19. మంత్రము :**ఇమమాభజ గ్రామే అశ్వేషు గోషు । నిరముం భజ యో మిత్రో అస్య । వర్ష్మన్ క్షత్రస్య ककుభి శ్రయస్వ। తతో న ఉగ్రో విభజా వసూని (౭), ఇతి ।**

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యిం(ద్రా!, ఇమమ్=ఈ రాజును, గ్రామే=సర్వ గ్రామమునందు, అశ్వేషు=అశ్వములందు గోషు=గోవులందును, ఆభజ=భాగము కలవానినిఁ (భాగవంతుని) జేయుము. అస్య=ఈ రాజునకు, యః అమిత్రః అస్తి=ఏ శత్రువు కలఁడో, అముమ్=ఈ శత్రువును, నిర్భజ=భాగరహితునిఁ జేయుము. క్షత్రస్య=క్షత్రియజాతియొక్క, వర్ష్మన్=శరీరమునందు, ककుభి=శిరస్సునందు, ఏనమ్=ఈ రాజును, శ్రయస్వ=స్థాపించుము. తతః=అనంతరము, నః=మాకు, ఉగ్రః=కుపితుఁడవైన, త్వమ్=నీవు, వసూని=పరకీయ ధనములను, విభజా (జ)=విశేషముగ సంపాదించుము.

తాత్పర్యము : ఓ యిం(ద్రా! ఈ రాజును సర్వ గ్రామములందు, అశ్వములందు, గోవులందును భాగవంతునిఁ జేయుము. ఇతని శత్రువును భాగరహితునిఁ జేయుము. క్షత్రియుల శరీరమునందు శిరస్సునందు ఈ రాజును స్థాపించుము. అనంతరము కుపితుఁడవైన నీవు మాకు పరకీయ ధనములను విశేషముగ స్థాపించుము. ఇతరుల విషయమున కుపితుఁడవై వారి ధనమును మా కొసఁగు మని యర్థము. ఇది యేకోనవింశతి ఋక్కు.

20. మంత్రము :**అస్మే ద్యావాపృథివీ భూరి వామమ్ । సందుహాథాం ఘుర్మదుఘేవ ధేనుః । అయగ్ం రాజా ప్రియ ఇన్ద్రస్య భూయాత్ । ప్రియో గవా మోషధీనా ముతాపామ్, ఇతి ।**

అర్థము : హే ద్యావాపృథివీ!=ఓ ద్యావాభూములారా!, ఘుర్మదుఘా ధేనురివ=ప్రవర్గ్యకర్మకై క్షీరము నొసఁగు ధేనువువలె, అస్మే=మాకొఱకు, యువామ్=మీరు, భూరి వామమ్=అపేక్షితమైన అధిక ఫలమును,

సందుహోథామ్=బాగుగపితుకుఁడు (ఒసఁగుఁడు). అయం రాజా=ఈ రాజు, (యువయోః ప్రసాదాత్=మీ యనుగ్రహమువలన,) ఇన్ద్రస్య=ఇంద్రునకు, ప్రియఃఇష్టుఁడు, భూయాత్=అగుఁగాక. తథా=ఆ విధముగ, గవామ్=గోవులకు, ఓషధీనామ్=ఓషధులకు, అపామ్=ఉదకములకు, ప్రియఃఇష్టుఁడు, భూయాత్= అగుఁగాక.

తాత్పర్యము : ప్రవర్గ్య మనెడి కర్మకొఱకు క్షీరము నొసఁగు ధేనువు ఘర్మదుఘ. ఘర్మ మనఁగా ప్రవర్గ్యమని యర్థము. ఓ ద్యావాభూములారా! ఘర్మదుఘయైన ధేనువువలె మీరు మాకొఱకు అభీష్టమైన భూరి ఫలమును పితుకుఁడు (ఒసఁగుఁడు). మీ యనుగ్రహమువలన ఈ రాజు ఇంద్రునకు, గవాదులకును ఇష్టుఁడగుఁగాక. ఆ గవాదు లన్నియు ఈ రాజునందు రమించుఁగాక యని యర్థము. ఇది వింశతి ఋక్కు.

21. మంత్రము :**యునజ్మి త ఉత్తరావన్త మిన్ద్రమ్ । యేన జయాసి న పరాజయాసై । స త్వాకక రేకవృషభగ్ం స్వానామ్ । అథో రాజన్నుత్తమం మానవానామ్, ఇతి ।**

అర్థము : హే రాజన్!=ఓ రాజా!, ఉత్తరావన్తమ్=ఉత్కృష్టమైన జ్ఞానైశ్వర్యాదికము కల, ఇన్ద్రమ్=ఇంద్రుని, తే=నీకొఱకు, యునజ్మి=(నీతో) కలుపుచున్నాను. యేన=ఏ యింద్రునిచేత, జయా(య)సి=సర్వదా జయించఁగలవో, న పరాజయాసై=పరాజయమును పొందవో, సఃఆ యింద్రుఁడు, త్వా=నిన్ను, స్వానామ్=జ్ఞాతులలో, ఏకవృషభమ్=ఒకే శ్రేష్ఠునిగా, అకఃచేయుఁగాక. అథో=మఱియు, హే రాజన్!=ఓ రాజా!, మానవానామ్=మానవులలో, త్వా=నిన్ను, ఉత్తమమ్=ఉత్తముని, కరోతుచేయుఁగాక.

తాత్పర్యము : ఓ రాజా! ఉత్కృష్ట జ్ఞానైశ్వర్యాదికము కల యింద్రుని నీకొఱకు నీతోఁ గూడ కలుపుచున్నాను. ఆ యింద్రుని సహాయముతో ఎల్లపుడు నీవు జయించఁగలవు. ఒకప్పుడును పరాజయమును పొందవు. ఆ యింద్రుఁడు జ్ఞాతులలో నిన్ను ఒకనినే శ్రేష్ఠునిగాఁ జేయుఁగాక. మఱియు మానవులలో నిన్ను ఉత్తమునిగాఁ జేయుఁగాక. ఇది యేకవింశతి ఋక్కు.

22. మంత్రము :**ఉత్తరస్త్వమధరే తే సపత్నాః । ఏకవృషా ఇన్ద్రసఖా జిగీవాన్ (ఴ) । విశ్వా ఆశాః పృతనాః సంజయం జయన్ । అభితిష్ఠ శత్రూయతః సహస్వ, ఇతి ।**

అర్థము : హే రాజన్!=ఓ రాజా!, త్వమ్=నీవు, ఉత్తరఃఉత్కృష్టుఁడవు, భవ=అగుము. తే=నీయొక్క, సపత్నాఃశత్రువులు, అధరే=నికృష్టులుగా, సన్తు=ఉందురు గాక. త్వమ్=నీవు, ఏకవృషా=ఒక్కఁడవే శ్రేష్ఠుఁడవైన, ఇన్ద్రసఖా=ఇంద్రసఖుఁడవై, జిగీవాన్=జయమును పొందినవాఁడవును, విశ్వాఃఆశాఃసర్వదిక్కులను, సంజయన్=బాగుగ వశపఱచుకొనుచు, విశ్వాఃపృతనాశ్చ=సర్వసేనలను,

జయన్=జయించుచును, అభితిష్ఠ=అంతట నాక్రమించి స్థిరుఁడ వగుము. శత్రూమతః=శత్రుత్వమును కోరుచున్న మనుష్యులను, సహస్వ=అభిభవించుము.

తాత్పర్యము : ఓ రాజా! నీవు ఉత్కృష్టుఁడ వగుము. నీ శత్రువులు నికృష్టులుగా నుందురు గాక. నీవు ఒక్కఁడవే శ్రేష్ఠుఁడవై ఇంద్రుని సఖ్యమును పొందియు, సర్వదా జయమును పొందియు, సర్వ దిక్కులను వశపఱచుకొనుచు, సర్వ సేనలను బాగుగ జయించుచు నంతట నాక్రమించి స్థిరుఁడ వగుము. శత్రుత్వమును కోరునట్టి మనుష్యులను తిరస్కరించుము. ఇది ద్వావింశతి ఋక్కు. ''ఇమమింద్ర వర్ధయ'' ఇత్యాది మంత్రపంచకమును రాజునందు పురోహితుడు ప్రయోగించవలయును.

23. మంత్రము :**తుభ్యం భరన్తి క్షితయో యవిష్ఠ । బలిమగ్నే అన్తిత ఓత దూరాత్ । ఆ భన్దిష్ఠస్య సుమతిం చికిద్ధి ।**

బృహత్తే అగ్నే మహి శర్మ భద్రమ్, ఇతి ।

అర్థము : హే యవిష్ఠ అగ్నే!=యువతముఁడవైన ఓ యగ్నీ!, క్షితయః=క్షితి (భూమి)యందు గల సర్వమనుష్యులు, అన్తితః=సమీప దేశమునుండి, ఉత=మఱియు, దూరాత్=దూరదేశమునుండి, బలిమ్=పూజను, ఆభరన్తి=తెచ్చి యిచ్చుచున్నారు. భన్దిష్ఠస్య=అతిశయముగ స్తుతించునట్టి, (మమ=నాయొక్క,) సుమతిమ్=శోభన మతిని, ఆచికిద్ధి=అంతట ననుగ్రహించుము. హే అగ్నే!=ఓ యగ్నీ!, తే=నీయొక్క, శర్మ=శరణము, బృహత్= గొప్పది, మహి=అధికము, భద్రమ్=కల్యాణము కూడ.

తాత్పర్యము : యువతముఁడవైన ఓ యగ్నీ! భూమియందలి మనుష్య లందఱు సమీప దేశమునుండి, దూరదేశమునుండియుఁ బలిని దెచ్చి యిచ్చుచున్నారు. అతిశయముగ స్తుతించునట్టి నాయొక్క సుమతిని అంతట ననుగ్రహించుము. ఓ యగ్నీ! నీ శరణము గొప్పది. అధికమైనది, కల్యాణకరము కూడ. ఇది త్రయోవింశతి ఋక్కు.

24. మంత్రము :**యో దేహ్యో అనమయద్వధస్నైః । యో అర్యపత్నీ రుషసశ్చకార । స నిరుధ్యా నహుషో యహ్వో**

అగ్నిః । విశశ్చక్రే బలిహృతః సహోభిః (౯), ఇతి ।

అర్థము : యః=ఏ యగ్ని, వధస్నైః=వధ బంధనములచే, దేహ్యాః=దేహధారులైన ప్రజలను, అనమయత్=వశపఱచుకొనెనో, యః=ఏ యగ్ని, ఉషసః=ఉషోదేవతలను, అర్యపత్నీః=సూర్యునకు భార్యలనుగా, చకార=చేసెనో, సః=ఆ యగ్ని, యహ్వాః నహుషః=మహాబంధకుఁడుగా భూత్వా=అయి, విశః=ప్రజలను, సహోభిః=స్వశక్తులచే, నిరుధ్యా(ధ్య)=నిరోధించి, బలిహృతః=హవిర్దాతలనుగా, చకార=చేసెను.

తాత్పర్యము : అగ్ని దేహధారులైన ప్రజలను వధబంధనములచే వశపఱచుకొనెను. మఱియు నా యగ్ని ఉషోదేవతలను సూర్యపత్నులనుగాఁ జేసెను. అట్టి యగ్ని మహాబంధకుఁడుగా అయి ప్రజలను స్వశక్తులచే నిరోధించి బలిదాతలుగా జేసెను. బలిహరణము=హవిర్దానము. ''తుభ్యం భరన్తి'', ''యో దేహ్యో అనమయత్''

అను నీ రెండు ఋక్కులు దివ్యేనీష్టులందు యాజ్యానువాక్యలు. ఆ విధముగ నచట 'తుభ్యం భరన్తి యో దేహ్యా' ప్రతీక ద్వయ మామ్నాత మైనది.

25. మంత్రము :**ప్ర సద్యో అగ్నే అత్యేష్యన్యాన్ । ఆవిర్యస్మై చారుతరో బభూథ । ఈడేకన్యో వపుష్యో విభావా । ప్రియో విశామతిథిర్మానుషీణామ్, ఇతి ।**

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, ఈడేకన్యః=అందఱిచే స్తుతింపcబడిన వాcడవును, వపుష్యః=ఉజ్జ్వల రూపుcడవును, విభావా=దీప్యమానుcడవును, మానుషీణాం విశామ్=మనుష్యులైన ప్రజలకు, అతిథిః=అతిథివియునగు, త్వమ్=నీవు, యస్మై=ఏ యజమానునికొఱకు, చారుతరః=మిక్కిలి ప్రియుcడవుగా, ఆవిర్బభూథ=ప్రత్యక్ష దృష్టుcడ వైతివో, తస్య=ఆ యజమానుని నిమిత్తము, సద్యః=అప్పుడే, అన్యాన్=ఇతర సర్వ యజమానులను, ప్రత్యేషి=ప్రకర్షముగ నతిక్రమించcగలవు.

తాత్పర్యము : ఓ యగ్నీ! 'ఈడేకన్య' ఇత్యాది విశేషణ విశిష్టుcడవగుటచే నీ యజమానునికై చారుతరుcడవుగా ప్రత్యక్ష దృష్టుcడవైన నీవు అప్పుడే యితర సర్వయజమానులను ప్రకర్షముగ నతిక్రమించcగలవు. ఇది పంచవింశతి ఋక్కు.

26. మంత్రము :**బ్రహ్మ జ్యేష్ఠా వీర్యా సంభృతాని । బ్రహ్మాగ్రే జ్యేష్ఠం దివ మాతతాన । ఋతస్య బ్రహ్మ ప్రథమోత జజ్ఞే । తేనార్షతి బ్రహ్మణా స్పర్ధితుం కః, ఇతి ।**

అర్థము : హే శ్రేష్ఠాః!=వృద్ధతములైన యో ప్రజాపతి ప్రభృతులారా!, సంభృతాని=మీయందు సంపాదితములైయున్న, వీర్యా(ణి)=జ్ఞానైశ్వర్యాదులు సర్వములు, బ్రహ్మైవ=బ్రహ్మయే. జ్యేష్ఠమ్=లోకమందు వృద్ధతమమైన, బ్రహ్మ=పరబ్రహ్మము, అగ్రే=ఆదికాలమందు, దివమ్=ద్యులోకమును, ఆతతాన=విస్తరింపజేయును. ఉత=మఱియు, ఋతస్య=సర్వకారణ కారణమైన వస్తువునకుc గూడ, బ్రహ్మ=పరబ్రహ్మము, ప్రథమ(మమ్)=ప్రథమమున, జజ్ఞే=ప్రాదుర్భవించెను. తేన బ్రహ్మణా=అటువంటి బ్రహ్మముతో, కః=ఎవcడు, స్పర్ధితుమ్=పోటికై, అర్షతి=అర్హుc డగుచున్నాcడు?

తాత్పర్యము : వృద్ధతములైన యో ప్రజాపత్యాదులారా! మీలో సంపాదితములైయున్న జ్ఞానైశ్వర్యాదు లన్నియు పరబ్రహ్మమే. కనుకనే ''యద్యద్విభూతిమత్సత్త్వం శ్రీమదూర్జితమేవ వా । తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోంశసంభవమ్'' అని శ్రీ కృష్ణభగవానుc డర్జునునకు బోధించియుండెను. మఱియు లోకమునందు వృద్ధతమమైన పరబ్రహ్మము ఆదికాలమందు ద్యులోకమును విస్తరించెను. వేయేల? సర్వకారణ కారణమైన వస్తువునకుc గూడ పరబ్రహ్మము ప్రాదుర్భవించెను. స్వప్రకాశముగ భాసించెనని యర్థము. అటువంటి బ్రహ్మముతో పోటికై యెవcడు సమర్థుc డగును? ఇది షడ్వింశతి ఋక్కు.

27. మంత్రము :**బ్రహ్మ స్రుచో ఘృతవతీః । బ్రహ్మణా స్వరవో మితాః (౧౦) । బ్రహ్మ యజ్ఞస్య తన్తవః । ఋత్విజో యో హవిష్కృతః, ఇతి ।**

అర్థము : ఘృతవతీః=ఘృత సంపూర్ణములైన, స్రుచః=స్రుక్కులు, బ్రహ్మా=బ్రహ్మమే, స్వరవః=స్వరువులు, బ్రహ్మణా=బ్రహ్మముతో, మితాః=సమానములు. యజ్ఞస్య=యజ్ఞముయొక్క, తన్తవః=విస్తారములు (విస్తృతములైన యనుష్ఠానములు), బ్రహ్మా=బ్రహ్మము. హవిష్కృతః=హవిస్సంపాదకులైన, యే ఋత్విజః సన్తి=ఋత్విజు లెవరు కలరో, తేఽపి=వారుకూడ, బ్రహ్మా=పరబ్రహ్మమే.

తాత్పర్యము : యజ్ఞాది కర్మలందు హోమము చేయుటకై ఆజ్యముతో నింపcబడిన స్రుక్కులు, స్వరువులు, యజ్ఞానుష్ఠానములు లేదా యజ్ఞాంగములు, హవిస్సంపాదకులైన ఋత్విజులు కూడ పరబ్రహ్మమే. స్వరువుః=యూపమును ఛేదించినపుడు తెగి పడిన రెండవ శకలము. ఇది సప్తవింశతి ఋక్కు. ఈ రెండు ఋక్కులు ''బ్రహ్మణ ఋషభమ్'' అను శ్రుతిచే విహితమైన పశువునందు చూడcదగినవి.

28. మంత్రము :**శృఙ్గాణీవేచ్ఛృఙ్గిణాగ్ం సందదృశిరే । చషాలవన్తః స్వరవః పృథివ్యామ్ । తే దేవాసః స్వరవస్తిష్ఠివాగ్ంసః। నమః సఖిభ్యః సన్నాన్మావగాత, ఇతి ।**

అర్థము : చషాలవన్తః=చషాలము కలవియు, స్వరవః=స్వరువులు కలవియునగు యూపములు, పృథివ్యామ్=వేది రూప భూమియందు, శృఙ్గిణామ్=కొమ్ములు కల, వృషభములయొక్క, శృఙ్గాణీవేత్=కొమ్ములవలెనే, సందదృశిరే=బాగుగ కనcబడినవి. స్వరవః=స్వరుమంతములైన, తే=ఆ యూపములు, తస్థివాంసః=స్థైర్యముతో నున్నటువంటి, దేవాసః=దేవతలే, సఖిభ్యః=యజమానునకు మిత్రములును, దేవరూపములునైన యూపములకొఱకు, నమః=నమస్కారము. హే యూపాః=ఓ యూపములారా!, సన్నాత్=మా గృహమునుండి, మా అవగాత=తొలcగిపోవలదు. చషాలము=యూపముయొక్క చివర నాలుగంగుళముల పరిమాణము గల భాగమును ఛేదించి దానిమధ్యమందు రంధ్రము నేర్పఱుచుదురు. ఆ రంధ్రముతోc గూడిన భాగమునకు చషాలమని పేరు.

తాత్పర్యము : చషాలములు, స్వరువులు కలిగియున్న యూపములు వేదియందు కొమ్ములు కలిగియున్న వృషభముల శృంగములవలెనే కనcబడుచున్నవి. స్వరువులు కలిగియున్న యా యూపములు స్థైర్యముతో ఉన్నటువంటి దేవతలే. ఇందువలన యజమానునకు మిత్రములును, దేవరూపములునైన యూపములకు నమస్కారము. ఓ యూపములారా! మా గృహమునుండి తొలcగి పోవలదు. ''యూపం యజమాన ఉపతిష్ఠతే నమః సఖిభ్యః'' యజమానుcడు యూపమును నమస్కరించుచు నీ మంత్రమును వినియోగించవలెనని సూత్రకారుcడీ సూత్రముచే ఈ మంత్రమునకు వినియోగమును చెప్పెను.

29. మంత్రము :**అభిభూరగ్నిరవసా గమద్రజాగ్ంసి। స్పృధో విహత్య పృతనా అభిశ్రీః । జుషాణో మ ఆహుతిం మా మహిష్ట । హత్వా సపత్నాన్వరివస్కరం నః, ఇతి ।**

అర్థము : అభిభూఃఅభిభవన శీలుఁడైన, అగ్నిఃఈ యగ్ని, రజాంసిరంజనాత్మకములైన లోకములను, అతరత్అతిక్రమించెను. స్పృధఃబాధకులైన, పృతనాఃశత్రు సేనలను, విహత్యసంహరించి, అభిశ్రీఃఆ సేనలనుండి పొందిన సిరి కలవాఁడును, జుషాణఃఇష్టుఁడునై, మేనాయొక్క, ఆహుతిమ్ఆహుతినిఁ గూర్చి, మా మహిష్ఠశ్రద్ధవహించుఁగాక. సపత్నాన్శత్రువులను, హత్వాసంహరించి, వరివఃశత్రువుల ధనమును, నఃమాకు, కరమ్(కరోతు)చేయుఁగాక.

తాత్పర్యము : శత్రువులను తిరస్కరించు స్వభావము కల ఈ యగ్ని రంజనాత్మకములైన లోకముల నతిక్రమించెను. బాధకులైన శత్రుసేనలను సంహరించి వారినుండి సిరిని పొందిన యీ యగ్ని ప్రియమాణుఁడై నా యాహుతినిఁ గూర్చి శ్రద్ధవహించుఁగాక. మా శత్రువులను సంహరించి యా శత్రువుల ధనమును మాకుఁ గలుగఁజేయుఁగాక. ఇది యేకోనత్రింశతి ఋక్కు.

30. మంత్రము :ఈశానం త్వా భువనానా మభిశ్రియమ్ । స్తోమ్యగ్న ఉరుకృతగ్ం సువీరమ్ । హవిర్జుషాణః సపత్నాగ్ం అభిభూరసి । జహి శత్రూగ్ంరప మృధో నుదస్వ (౧౧), ఇతి ।

విశాం జయామసి జీరదానో హర్యా విశ్వా దివిష్టిమ వసూని జిగీవాన్త్సహోభి ర్మితా న శత్వారి చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకే సప్తమోఽనువాకః ॥౭ ॥

అర్థము : హే అగ్నే!ఓ యగ్నీ!, భువనానామ్లోకములకు, ఈశానమ్ఈశ్వరుఁడవును, అభిశ్రియమ్పొందఁబడిన సిరి కలవాఁడవును, ఉరుకృతమ్ప్రభూతమైన కర్మను చేయువాఁడవును, సువీరమ్సత్సంతాన హేతువునగు, త్వానిన్ను, స్తోమిస్తుతించుచున్నాను. హే అగ్నే!ఓ యగ్నీ!, త్వమ్నీవు, హవిఃజుషాణఃహవిస్సును సేవించుచున్నవాఁడవై, సపత్నాన్శత్రువులను, అభిభూఃఅసిఅభిభవించుటకు సమర్థుఁడ వగుచున్నావు. అతఃఈ కారణమువలన, శత్రూన్శత్రువులను, జహిసంహరించుము. మృధఃబాధకులను, అపనుదస్వపోఁదోలుము.

తాత్పర్యము : స్పష్టము. ఇది త్రింశతి ఋక్కు. ఈ మంత్ర ద్వయము ఆగ్నేయ కర్మయందుఁ జూడఁదగినది.

సప్తమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకే
అష్టమోఽనువాకః

1. మంత్రము : **స ప్రత్నవన్నవీయసా । అగ్నేన ద్యుమ్నేన సంయతా । బృహత్తతన్థ భానునా, ఇతి ।**

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, సః త్వమ్=ఆ నీవు, ప్రత్నవత్ భానునా=పురాతనమైన తేజస్సుచేతవలె, నవీయసా=అత్యంతము నవతరమును, ద్యుమ్నేన=దీప్తమును, సంయతా=సంగ్రహపఱచి గ్రహింపఁబడినదియునగు, భానునా=తేజముతో, ఇదానీమ్=ఇప్పుడు, బృహత్=గొప్ప అంతరిక్షమును, తతన్థ=విస్తరింపఁజేయుము.

తాత్పర్యము : ఓ యగ్నీ!, వెనుకటి తేజస్సుచేతవలె నీవు అత్యంతము నవతరము, దీప్తము, సంగ్రహపఱచి గ్రహింపఁబడినదియునగు తేజముచే గొప్పదైన యంతరిక్షమును విస్తరింపఁజేయుము. నీయొక్క యాగానురూపమైన నవతరతేజమును ప్రసరింపఁజేయుమని యర్థము. ఈ యష్టమానువాకమునందు సమస్తమైన ఆగ్రయణము చెప్పఁబడినది. తద్వినియోగమును సూత్రకారుఁ డీ విధముగఁ జెప్పెను :- ''స ప్రత్నవదితి ద్వేధాయ్యే చతస్ర ఆజ్యభాగయోర్దశ హవిషాం ద్వే స్విష్టకృతః'' వానిలో నిది ప్రథమ ఋక్కు.

2. మంత్రము : **నవం ను స్తోమమగ్నయే । దివః శ్యేనాయ జీజనమ్ । వసోః కువిద్వనాతి నః, ఇతి ।**

అర్థము : దివః=ద్యులోకమునుండి, శ్యేనాయ=డేగవలె శీఘ్రముగ వచ్చుచున్న, అగ్నయే=అగ్నికొఱకు, నవమ్=అభినవమైన, స్తోమమ్=స్తోత్రమును, ను=శీఘ్రముగ, జీజనమ్=ఉత్పాదించితిని. వసోః=ధనముయొక్క, కువిత్=కొంత భాగమును, నః=మాకు, వనాతి=ఇచ్చుచున్నాఁడు.

తాత్పర్యము : ద్యులోకమునుండి డేగవలె శీఘ్రముగ వచ్చుచున్న యగ్నికొఱకు అభినవమైన స్తోత్రమును శీఘ్రముగ నుత్పాదించితిని. ఆ యగ్ని ధనముయొక్క కొంతభాగమును మా కొసఁగుచున్నాఁడు. ఇది ద్వితీయ ఋక్కు. ఈ రెండు ఋక్కులు ధాయ్యములు.

3. మంత్రము : **స్వారుహా యస్య శ్రియో దృశే । రయిర్వీరవతో యథా । అగ్రే యజ్ఞస్య చేతతః, ఇతి ।**

అర్థము : వీరవతః=పుత్రవంతుఁడైన పురుషునియొక్క, రయిః యథా=ధనమువలె, యజ్ఞస్య అగ్రే=యజ్ఞముయొక్క ఉపక్రమమందు, చేతతః=చీయమానుఁడైన, యస్య=ఏ యగ్నియొక్క, శ్రియః=కాంతులు, స్వారుహాః=తననుండియే ఉద్భవించినవై, దృశే=దర్శనీయము లగుచున్నవో.

తాత్పర్యము : పుత్రవంతుఁడైన పురుషునియొక్క ధనము దర్శనీయ మగువిధముగ యజ్ఞప్రారంభమున చీయమానుఁడైన యగ్నియొక్క స్వీయ కాంతులు (తననుండి పుట్టినవి. పరాధీనములు కానివని యర్థము.) దర్శనీయము లగుచున్నవి. పుత్రవంతుని ధనము దర్శనీయ మగువిధముగ ఆ యగ్ని శ్రీమంతుఁడని భావము. ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము : **అదాభ్యః పుర ఏతా (ఽ) । అగ్నిర్విశాం మానుషీణామ్ । తూర్ణీ రథః సదానవః, ఇతి ।**

అర్థము : మానుషీణాం విశామ్=దేవపరిచరులైన ప్రజలలో, అగ్నిః=అగ్ని, పురఃఏతా=అగ్రేసరుcడు. అదాభ్యఃఎవ్వనిచేతను హింసింపcబడ నశక్యcడు. తూర్ణిః=తరణ హేతువు. రథఃరథస్వామి. సదానవఃఅన్నివేళలందు అభినవుcడు.

తాత్పర్యము : దేవపరిచరులైన ప్రజలలో అగ్ని అగ్రేసరుcడు. ఎవ్వనిచేతను హింసింపcబడుటకు శక్యcడు కానివాcడు. ''సర్వం హ్యేష తరతి'' అను బ్రాహ్మణము చెప్పినవిధముగ తరణ హేతువు. రథస్వామి. కనుకనే 'రథీరధ్వరాణామ్' అని యామ్నాతమైనది. సర్వదా అభినవుcడు. ఇది చతుర్థ ఋక్కు.

5. మంత్రము : **నవగ్ం సోమాయ వాజినే । ఆజ్యం పయసో కజని । జుష్టగ్ం శుచితమం వసు, ఇతి ।**

అర్థము : వాజినే=అన్నవంతుcడైన, సోమాయ=సోమదేవునికొఱకు, నవమ్=నూతనమైన, ఆజ్యమ్=నేయి, పయసఃక్షీరమునుండి, అజని=పుట్టినది. (తత్=ఆ యాజ్యము,) జుష్టమ్=ప్రీతికరము. శుచితమమ్=అత్యంతము శుద్ధము. వసు=శ్రేష్ఠము.

తాత్పర్యము : అన్నవంతుcడైన సోమదేవునికొఱకు నూతనమైన ఆజ్యము పయస్సునుండిపుట్టినది. అది ప్రీతికరము, అత్యంత శుద్ధము, శ్రేష్ఠము కూడ. ఇది పంచమ ఋక్కు.

6. మంత్రము : **నవగ్ం సోమ జుషస్వ నఃపీయూషస్యేహ తృప్ణుహి। యస్తే భాగ ఋతా వయమ్, ఇతి ।**

అర్థము : హే సోమ!=ఓ సోమదేవా!, నవమ్=నూతనమైన, (ఇదమ్ ఆజ్యమ్=ఈ యాజ్యమును,) జుషస్వ=త్రాగుము. నఃమాయొక్క, పీయూషస్య=అమృత సమానమైన ఆజ్యముయొక్క, (భాగేన=భాగముచే,) ఇహ=ఈ కర్మయందు, తృప్ణుహి=తృప్తినొందుము. యఃఏ యాజ్య భాగము, తే=నీకు, ఋతౌ=కాలవిశేషమునందు, భాగఃదేవతలచే కల్పితమైన భాగమో, సఃఅది, అయమ్=ఈ యాజ్యరూపము.

తాత్పర్యము : ఓ సోమదేవా! ఈ యాజ్యమును త్రాగుము. అమృత సమానమైన మా యీ ఆజ్యముయొక్క భాగముచేత (భోగముచేత) తృప్తి నొందుము. కాలవిశేషమునందు దేవతలచే కల్పించబడిన ఆ యాజ్యభాగ మిదియే. ఈ నాలుగు ఆజ్యభాగ సంబంధులైన ఋక్కులు.

7. మంత్రము : **నవస్య సోమ తే వయమ్ । ఆ సుమతిం వృణీమహే(ఎ) । స నో రాస్వ సహస్రిణఃఇతి ।**

అర్థము : హే సోమ!=ఓ సోమదేవా!, నవస్య=నూతన మూర్తి యుక్తుcడవైన, తే=నీయొక్క, సుమతిమ్=అనుగ్రహ బుద్ధిని, వయమ్=మేము, ఆవృణీమహే=అంతటను వరించుచున్నాము. సఃఆ నీవు, నఃమాకొఱకు, సహస్రిణఃసహస్ర సంఖ్యాకమైన ధనముయొక్క, భోగమ్=భోగమును, రాస్వ=ఇమ్ము.

తాత్పర్యము : ఓ సోమదేవా! నూతన మూర్తి యుక్తుcడవైన నీయొక్క అనుగ్రహబుద్ధిని మే మంతటను కోరుచున్నాము. అటువంటి నీవు సహస్ర సంఖ్యాకమైన ధనముయొక్క భోగమును మా కొసcగుము. ఇది సప్తమ ఋక్కు.

8. మంత్రము : **నవగ్ం హవిర్దుషస్వ నఃఋతుభిఃసోమ భూతమమ్ ।తదఙ్గ ప్రతిహర్య నఃరాజన్త్సోమ స్వస్తయే,**

ఇతి ।

అర్థము : హే సోమ!=ఓ సోమదేవా!, ఋతుభిః=కాలములచేత, భూతమమ్=అతిశయముగ నిష్పన్నమైన, నవమ్=నూతనమైన, నః=మాయొక్క, హవిః=శ్యామాక రూప హవిస్సును, జుషస్వ=సేవించుము. హే అఙ్గ! సోమ రాజన్!=ప్రియతముఁడవైన ఓ సోమరాజా!, నః=మాయొక్క, స్వస్తయే=క్షేమముకొఱకు, తత్=ఆ హవిస్సును గూర్చి, ప్రతిహర్య=శ్రద్ధవహించుము.

తాత్పర్యము : ఓ సోమరాజా! కాలములచే నతిశయముగ నిష్పన్నమును, నూతనమునైన (సుపక్వమునైన) శ్యామాక రూపమైన మా హవిస్సును సేవించుము. ప్రియతముఁడవైన ఓ సోమదేవా! మా క్షేమముకొఱకు ఆ హవిస్సును గూర్చి శ్రద్ధవహించుము. ఇచట అఙ్గ శబ్దము ప్రియసంబోధనవాచి. ఈ సప్తమాష్టమ ఋక్కులు రెండును శ్యామాక హవిస్సునకు యాజ్యాపురోనువాక్యలు.

9. మంత్రము : **నవగ్ం స్తోమం నవగ్ం హవిః । ఇన్ద్రాగ్నిభ్యాం నివేదయ । తజ్జుషేతాగ్ం సచేతసా, ఇతి ।**

అర్థము : హే అధ్వర్యో!=ఓ అధ్వర్యూ!, నవం స్తోమమ్=నూతన స్తోత్రమును, నవం హవిః=నూతన హవిస్సును, ఇన్ద్రాగ్నిభ్యామ్=ఇంద్రాగ్నులకొఱకు, నివేదయ=నివేదించుము. తత్=ఆ హవిస్సును, సచేతసా (సౌ)=సమాన మనస్సు కలవారైన యింద్రాగ్నులు, జుషేతామ్=సేవింతురు గాక.

తాత్పర్యము : ఓ అధ్వర్యూ! నూతన స్తోత్రమును, నూతన హవిస్సును ఇంద్రాగ్నులకొఱకు నివేదించుము. ఆ హవిస్సును సమానమనస్కులైన యింద్రాగ్నులు సేవింతురు గాక. ఇది నవమ ఋక్కు.

10. మంత్రము :**శుచిం ను స్తోమం నవజాతమద్య । ఇన్ద్రాగ్నీ వృత్రహణా జుషేథామ్ (3) । ఉభా హివాగ్ం సుహవా జోహవీమి । తా వాజగ్ం సద్య ఉశతే ధేష్మా, ఇతి ।**

అర్థము : వృత్రహణౌ=శత్రుసంహర్తలైన, హే ఇన్ద్రాగ్నీ!=ఓ యింద్రాగ్నులారా!, అద్య=ఈ కర్మయందు, నవజాతమ్=అభినవముగ పుట్టినదియు, శుచిం ను=శుద్ధమే అయినదియునగు, స్తోమమ్=స్తోత్రమును, జుషేథామ్=సేవించుఁడు. హి=ఏ కారణమువలన, అహమ్=నేను, సుహవా=సుఖముగ నాహ్వానించుటకై శక్యులైన, వామ్ ఉభా (భౌ)=మీ యుభయులను, జోహవీమి=మాటి మాటికి ఆహ్వానించుచున్నానో, తా (తౌ)=అటువంటి మిమ్ము, ఉశతే=కోరుచున్న యజమానునికొఱకు, వాజమ్=అన్నమును, సద్యః=వెంటనే (ఆ క్షణమునందే), ధేష్మా=సంపాదించుఁడు.

తాత్పర్యము : శత్రు సంహర్తలైన ఓ యింద్రాగ్నులారా! ఈ కర్మయందు అభినవముగ పుట్టిన శుద్ధమేయైన స్తోత్రమును సేవించుఁడు. నేను సుఖముగ నాహ్వానించుటకు శక్యులైన మీ యుభయులను మాటి మాటికి ఆహ్వానించుచున్నాను. అటువంటి మిమ్ము కోరుచున్న యజమానునికొఱకు అన్నమును వెంటనే సంపాదించుఁడు. ఇది దశమ ఋక్కు. ఈ రెండు ఋక్కులు ఐంద్రాగ్నమైన ద్వాదశకపాల హవిస్సునకు యాజ్యానువాక్యలు.

11. మంత్రము :**అగ్నిరిన్ద్రో నవస్య నః । అస్య హవ్యస్య తృప్యతామ్ । ఇహ దేవౌ సహస్రిణౌ, ఇతి ।**

అర్థము : అగ్నిః=అగ్ని, ఇన్ద్రః=ఇంద్రుఁడును, నః=మాయొక్క, అస్య నవస్య హవ్యస్య (భాగేన)=ఈ నూతన హవిస్సుయొక్క భాగముచే, తృప్యతామ్=తృప్తులు కండు. ఇహ=ఈ కర్మయందు, తౌ=ఆ యింద్రాగ్నులు, దేవౌ=ద్యోతమానులు, సహస్రిణౌ=సహస్ర సంఖ్యాక ధన ప్రదులును, స్తామ్=అగుదురు గాక. ఇది యేకాదశ ఋక్కు.

12. మంత్రము :**యజ్ఞం న ఆ హి గచ్ఛతామ్ । వసుమన్తగ్ం సువర్విదమ్ । అస్య హవ్యస్య తృప్యతామ్ । అగ్నిరిన్ద్రో నవస్య నః, ఇతి ।**

అర్థము : అగ్నిః=అగ్ని, ఇన్ద్రః=ఇంద్రుఁడును, నః=మాయొక్క, అస్య నవస్య హవ్యస్య=ఈ నూతన హవిస్సుయొక్క (భాగేన=భాగముచే), తృప్యతామ్=తృప్తులగుదురు గాక. వసుమన్తమ్=బహుధన ప్రదమును, సువర్విదమ్=స్వర్గలాభ సాధనమునైన, నః యజ్ఞమ్=మాయొక్క యజ్ఞమును గూర్చి, ఆ హి గచ్ఛతామ్=సర్వవిధముల వత్తురు గాక.

తాత్పర్యము : అగ్ని, యింద్రుఁడును ఈ యుభయులు మా యీ నవ్య హవిర్భాగముచే తృప్తు లగుదురు గాక. అందుకై బహుధన ప్రదమును, స్వర్గలాభ సాధనమునైన మా యజ్ఞమునకు సర్వవిధముల వత్తురు గాక. ఇది ద్వాదశ ఋక్కు. ఇచట వికల్పితమైన ''హవిర్వైన్ద్రాగ్నం ద్వాదశకపాల మాగ్నేన్ద్రం వా'' అను హవిస్సునకు పూర్వ ఋక్కులు, ఆగ్నేంద్ర హవిస్సునకు ఈ రెండు ఋక్కులును యాజ్యానువాక్యలు.

13. మంత్రము :**విశ్వాన్దేవాగ్ంస్తర్పయత (ళ) । హవిషో కస్య నవస్య నః । సువర్విదో హి జజ్ఞిరే, ఇతి ।**

అర్థము : హే ఋత్విజః!=ఓ ఋత్విజులారా!, నః=మాయొక్క, నవస్య అస్య హవిషః=ఈ నూతన హవిస్సుయొక్క, (భాగేన=భాగముచేత,) విశ్వాన్ దేవాన్=విశ్వేదేవ దేవతలను, తర్పయత=తృప్తిపఱుచుఁడు. హి=ఏ కారణమువలన, తే=ఆ విశ్వేదేవ దేవతలు, సువర్విదః=స్వర్గలాభ హేతువులుగా, జజ్ఞిరే=పుట్టిరో;

తాత్పర్యము : ఓ ఋత్విజులారా! విశ్వేదేవ దేవతలు స్వర్గలాభ హేతువులుగా పుట్టిరి కావున మీరు మా యీ నూతన హవిర్భాగముచే ఆ విశ్వేదేవ దేవతలను తృప్తులను చేయుఁడు. ఇది త్రయోదశ ఋక్కు.

14. మంత్రము :**ఏదం బర్హిః సుష్టరీమా నవేన । అయం యజ్ఞో యజమానస్య భాగః । అయం బభూవ భువనస్య గర్భః । విశ్వే దేవా ఇదమద్యా కగమిష్ఠాః, ఇతి ।**

అర్థము : ఇదం బర్హిః=ఈ బర్హిస్సు, ఆ సుష్టరీమ=అంతటను సుష్ఠుగ పఱుచఁబడినదై యుండెను. నవేన=నూతన హవిస్సుతో, యుక్తః=కూడిన, యజమానస్య=యజమానునియొక్క, అయం యజ్ఞః=ఈ యజ్ఞము, భాగః=విశ్వేదేవ దేవతలచే భజనీయము. సః అయమ్=ఆ యీ యజ్ఞము, భువనస్య=భూతజాతమునకు, గర్భః=(రక్షక మగుటచే) లోపల నుండునదై, బభూవ=ఉండెను. హే విశ్వే దేవాః!=ఓ విశ్వేదేవ దేవతలారా!, అద్య=ఈ కర్మయందు, ఇదమ్=ఈ పఱుచఁబడిన బర్హిస్సును గూర్చి, ఆగమిష్ఠాః=రండు.

తాత్పర్యము : ఈ బర్హిస్సు అంతటను సుష్ఠుగ పఱుచఁబడినది. నూతన హవిస్సుతోఁ గూడిన యజమానునియొక్క యజ్ఞము విశ్వేదేవ దేవతలచే భజనీయము. అట్టి యీ యజ్ఞము భూతజాతమునకు రక్షక మగుటచే అంతరవస్థితమైనది. ఓ విశ్వేదేవ దేవతలారా! ఆస్తీర్ణమైన యీ బర్హిస్సును గూర్చి రండు. ఈ రెండు ఋక్కులు వైశ్వదేవ హవిస్సునకు యాజ్యానువాక్యలు.

15. మంత్రము :ఇమే ను ద్యావాపృథివీ సమీచీ । తన్వానే యజ్ఞం పురుపేశసం ధియా । ఆసై్మ పృణీతాం భువనాని విశ్వా । ప్రజాం పుష్టిమమృతం నవేన (ఋ), ఇతి ।

అర్థము : ఇమే ద్యావాపృథివీ ను=ఈ ద్యావాభూములే, సమీచీ=పరస్పరము కలసికొనిన వగుచు, పురుపేశసమ్=బహురూపమైన యజ్ఞమును, ధియా=స్వబుద్ధిచే, తన్వానే=విస్తరింపఁజేయుచున్నవై, అసై్మ=ఈ యజమానునికొఱకు, విశ్వా(ని) భువనాని=సర్వభూత జాతములను, ఆపృణీతామ్=అంతటను పాలించుఁగాక. నవేన (హవిషా స్వీకృతేన)=స్వీకరించఁబడిన నూతన హవిస్సుచే, ప్రజామ్=ప్రజను, పుష్టిమ్=పుష్టిని, అమృతమ్=అన్నమును, సంపాదయేతామ్=సంపాదించుఁగాక.

తాత్పర్యము : ఈ ద్యావాభూములే పరస్పరము కలసిన వగుచు బహురూపమైన యజ్ఞమును స్వబుద్ధిచే విస్తరింపఁజేయుచున్నవై యీ యజమానునికొఱకు సర్వ ప్రాణులను పాలించుఁగాక. ఆ విధముగ తాము స్వీకరించిన నూతన హవిస్సుచేత ప్రజను, పుష్టిని, అన్నమును సంపాదించుఁగాక. ఇది పంచదశ ఋక్కు.

16. మంత్రము :ఇమే ధేనూ అమృతం యే దుహాతే । పయస్వత్యుత్తరామేతు పుష్టిః । ఇమం యజ్ఞం జుషమాణే నవేన। సమీచీ ద్యావాపృథివీ ఘృతాచీ, ఇతి ।

అర్థము : యే=ఏ ద్యావాపృథువులు, అమృతమ్=వృష్ట్యన్నరూపమైన అమృతమును, దుహాతే=పితుకుచున్నవో, ఇమే=ఈ ద్యావాభూములు, ధేనూ=సర్వప్రాణులకు ధేను స్థానీయములు. పయస్వతీ=ప్రభూత వృష్ట్యుదక యుక్తమైన, పుష్టిః=ధనసమృద్ధి, ఉత్తరామ్=ఉత్తరోత్తరాతిశయావస్థను గూర్చి, ఏతు=వచ్చుఁగాక. నవేన=నూతన హవిస్సుచే, ఇమం యజ్ఞమ్=ఈ యజ్ఞమును, జుషమాణే=సేవించుచున్నవియు, సమీచీ=పరస్పరా నుకూలములునైన, ద్యావాపృథివీ=ద్యావాభూములు, ఘృతాచీ=ఉదకమును స్రవించుచున్నవి, భవతామ్=అగుఁగాక.

తాత్పర్యము : వృష్ట్యన్నరూపమైన యమృతము నొసఁగుచున్న ద్యావాభూములు సర్వప్రాణులకు ధేను స్థానీయములు. ప్రభూత వృష్ట్యుదక యుక్తమైన ధనసమృద్ధి ఉత్తరోత్తరాతిశయావస్థను పొందుఁగాక. నూతన హవిస్సుచే నీ యజ్ఞమును సేవించుచున్నవియు, పరస్పరానుకూలములునగు ద్యావాభూములు ఉదకమును స్రవించుచున్న వగుఁగాక. ఈ రెండు ఋక్కులు 'ద్యావాపృథివ్యమేకకపాలమ్' అను శ్రుతిచే విహితమైన హవిస్సునకు యాజ్యానువాక్యలు.

17. మంత్రము :యవిష్ఠో హవ్యవాహనః । చిత్రభానుర్ఘృతాసుతిః । నవజాతో విరోచసే । అగ్నే తత్తే మహిత్వనమ్, ఇతి ।

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు, యవిష్ఠః=యువతముఁడవు, హవ్యవాహనః=హవిస్సును వహించువాఁడవు, చిత్రభానుః=చిత్రమైన దీప్తికలవాఁడవు, ఘృతాసుతిః=ఘృతాశనుఁడవు, నవజాతః=నూతన జ్వాలా రూపమున ఉత్పన్నుఁడవునై, విరోచసే=విశేషముగ దీపించుచున్నావు. తత్ మహిత్వనమ్=ఆ మాహాత్మ్యము, తే (ఏవ)=నీకే, అస్తి=కలదు.

తాత్పర్యము : ఓ యగ్నీ! నీవు యవిష్ఠేత్యాది విశేషణ విశిష్టుఁడవు. ఆ సామర్థ్యము నీకే కలదు. ఇది సప్తదశ ఋక్కు.

18. మంత్రము :త్వమగ్నే దేవతాభ్యః । భాగే దేవ న మీయసే (౬) । స ఏనా విద్వాన్యక్ష్యసి । నవగ్ం స్తోమం జుషస్వ నః, ఇతి ।

అర్థము : హే అగ్నే దేవ!=ఓ యగ్నిదేవా!, త్వమ్=నీవు, దేవతాభ్యః=సర్వదేవతలకొఱకు, భాగే=హవిర్భాగ విషయమున, న మీయసే=హింసింపఁబడుట లేదు. సః త్వమ్=ఆ నీవు, ఏనాః=ఈ దేవతలను, విద్వాన్=తెలిసికొనినవాఁడవై, యక్ష్యసి=యజించఁగలవు. నః=మాయొక్క, నవం స్తోమమ్=నూతన స్తోత్రమును, జుషస్వ=సేవించుము.

తాత్పర్యము : ఓ యగ్నిదేవా! నీవు సర్వదేవతలకొఱకు హవిస్సును వహించుచున్నను నీ సోదరులు దేవతలకొఱకు హవిస్సును వహించుచున్నవారై మృతులైన విధముగ హింసింపఁబడుట లేదు. అటువంటి నీవు ఈ దేవతలను తెలిసికొనినవాఁడవై యజింపుము. మా నూతన స్తోత్రమును సేవించుము. ఇది యష్టాదశ ఋక్కు. ఈ రెండు ఋక్కులు స్విష్టకృదగ్నికి సంయాజ్యలు.

19. మంత్రము :అగ్నిః ప్రథమః ప్రాశ్నాతు । స హి వేద యథా హవిః । శివా అస్మభ్య మోషధీః । కృణోతు విశ్వచర్షణిః, ఇతి ।

అర్థము : (అయమ్) అగ్నిః=ఈ యగ్ని, (ఇమం హవిశ్శేషమ్=ఈ హవిశ్శేషమును), ప్రథమః=మొదటివాఁడై, ప్రాశ్నాతు=భుజించుఁగాక. సః=ఆ యగ్ని, హవిః=ఈ హవిస్సు, యథా=యథా తథముగ, వేద హి=తెలిసికొనుచున్నాఁడు కదా!. అస్మభ్యమ్=మాకొఱకు, విశ్వచర్షణి=విశ్వమునకు ద్రష్టయైన యగ్ని, ఓషధీః=ఓషధులను, శివాః=సుఖకరములనుగా, కరోతు=చేయుఁగాక.

తాత్పర్యము : ఈ యగ్ని యీ హవిశ్శేషమును మాకంటె ప్రథముఁడగుచు భుజించుఁగాక. అతడు ఈ హవిస్సు నిష్పన్నమైన విధమును, అది భుజింపఁదగిన విధమును తెలిసినవాఁడు. విశ్వద్రష్టయైన యగ్ని మాకొఱకు ఓషధులను సుఖకరములనుగాను చేయుఁగాక. ఇది ఏకోనవింశ ఋక్కు. ఈ మంత్రము శ్యామాక హవిస్సుయొక్క ప్రాశనమందు వినియుక్తము.

20. మంత్రము :**భద్రాన్నః శ్రేయః సమనైష్ట దేవాః । త్వయా వసేన సమశీమహి త్వా । స నో మయోభూః పితో ఆవిశస్వ।**

శం తోకాయ తనువే స్యోనః, ఇతి ।

అర్థము : హే దేవాః!=ఓ దేవతలారా!, నః=మాకు, భద్రాత్=వర్తమాన శ్రేయస్సుకంటె, శ్రేయః=అధిక శ్రేయస్సును, సమనైష్ట=బాగుగ పొందించుఁడు. హే పితో!=ఓ అన్నమా!, త్వయా వసేన=త్వద్రూపమైన రక్షకమైన పాథేయముచే, త్వా=నిన్ను, సమశీమహి=బాగుగ భుజించుచున్నాము. సః త్వమ్=అటువంటి నీవు, నః=మాకు, మయోభూః=సుఖమును భావన చేయుచు, ఆవిశస్వ=మా యుదరమును ప్రవేశించుము. తోకాయ=పుత్రునికొఱకు, తనువే=శరీరముకొఱకును, శంభవ=శాంత మగుము. స్యోనః=సుఖకరము, భవ=కమ్ము.

తాత్పర్యము : ఓ దేవతలారా! మాకు ఇప్పుడు ఉన్న శ్రేయస్సుకంటె నధిక శ్రేయమును కలుగఁజేయుము. ఓ యన్నమా! నిన్ను రక్షకమైన పాథేయముగ బాగుగ భుజించుచున్నాము. సంవత్సర పర్యంతము నీచేతనే జీవించుచున్నామని యర్థము. అటువంటి నీవు మాకు సుఖమును భావన చేయుచు మా యుదరమును ప్రవేశించుము. మా పుత్రునికొఱకు, శరీరముకొఱకును శాంతమును, సుఖకరము నగుము. ఇది వింశతి ఋక్కు. ఈ మంత్రము ప్రీహ్యగ్రయణముయొక్క శేషభక్షణమునందు వినియోజ్యము. పాథేయము=దారిబత్తెము.

21. మంత్రము :**ఏతము త్యం మధునా సంయుతం యవమ్ । సరస్వత్యా అధిమనావచర్కృషుః । ఇన్ద్ర ఆసీత్సీరపతిః శతక్రతుః । కీనాశా ఆసన్మరుతః సుదానవః (౯), ఇతి ।**

పుర ఏతా వృణీమహే జుషేధాం తర్పయతామృతం నవేన మీయసే స్యోనశ్చత్వారి చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకే అష్టమో ఽనువాకః ॥౮॥

జుష్టశ్చక్షుషే జుష్టినరో నక్తంజాతా వృషాస ఉత నో వృషాస్యగ్ంశుః స ప్రత్నవదష్టా ॥౮॥

జుష్టో మన్యుర్భగో జుష్టినరో హరివర్షసం గిరః శిప్రిన్వాజానాముత నో యద్వాగ్వదన్తి విశ్వా

ఆశా అశీతిః ॥ ౮౦ ॥

జుష్టస్సుదానవః ॥హరిః ఓమ్॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే చతుర్థప్రపాఠకః॥

అర్థము : అధిమనౌ =యుగాదిభూతుcడైన మను ప్రజాపతి, రాజని సతి=రాజు అగుచుండcగా, కృషికాః=కృషీవలురు, సరస్వత్యాః=నదియొక్క, మధునా=మధుర జలముచే, సంయుతమ్=కూడినదియు, ఏతము=ఇప్పుడు ఎదుట కనబడుచున్నదివలె యున్నదియునైన, యవమ్=యవధాన్యవిశేషమును, అచర్కృషుః=చల్లిరి. శతక్రతుః=శతసంఖ్యాకములైన అశ్వమేధములచే లబ్ధమైన ఇంద్రపదవి కల యింద్రుcడు, సీరపతిః=హలస్వామి, ఆసీత్=ఆయెను. సుదానవః=సుష్ఠుగ దాతలైన, మరుతః=మరుత్తులు, కీనాశాః=కృషికర్మకరులు, ఆసన్=ఐరి.

తాత్పర్యము : యుగాదిభూత మనుప్రజాపతి రాజుగా నున్న కాలమున కృషీవలులు నదియొక్క మధురజలముతో కూడియున్న యవధాన్య విశేషమునుక్షేత్రములందు చల్లిరి. ఆ యవధాన్య విశేష మిప్పుడు కనcబడుచున్నదివలె నున్నది. అనcగా ఇప్పుడు కనcబడుచున్న యవధాన్యముయొక్క కృషిని ఆదికాలమందే ప్రారంభించిరని యర్థము. ప్రజాపతి, తత్స్వామియు ఆ కృషీవలులు. శతాశ్వమేధ యాగములచే నింద్రపదవిని పొందిన యింద్రుcడు హలపతి (సీరపతి)గా నుండెను. సుష్ఠుగ దానము చేయునట్టి మరుత్తులు కృషికర్మను చేయువారుగా నుండిరి. ఇది యేకవింశతి ఋక్కు. ఈ మంత్రము యవాగ్రయణ శేష భక్షణమునందు వినియోజ్యము.

అష్టమానువాకము సమాప్తము.

తైత్తిరీయ బ్రాహ్మణమునందు ద్వితీయకాండమున చతుర్థప్రపాఠకము పరిసమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే పఞ్చమప్రపాఠకే

ప్రథమోఽనువాకః

1. మంత్రము : **ప్రాణో రక్షతి విశ్వమేజత్ । ఇర్యో భూత్వా బహుధా బహూని । స ఇత్సర్వం వ్యానశే, ఇతి ।**

అర్థము : ప్రాణః=ప్రాణవాయువు, బహుధా=అనేక ప్రకారములుగ, భూత్వా=అయి, బహూని=అనేక జీవజాతములను గూర్చి, ఇర్యః=ప్రేరక మగుచు, ఏజత్=కంపమానమైన, విశ్వమ్=జంగమ రూప జగత్తును, రక్షతి=రక్షించు చున్నది. సః ఇత్=ఆ ప్రాణమే, సర్వమ్=సర్వజగత్తును, వ్యానశే=వ్యాపించినది.

తాత్పర్యము : ముఖ నాసికావర్తియైన ప్రాణవాయువు ప్రాణాపానాది వృత్తిభేదముచే అనేకవిధములుగ అయి బహుసంఖ్యాకములైన జీవజాతములను ప్రేరించుచు కంపమానమైన జంగమరూప జగత్తును రక్షించుచున్నది. ఆ ప్రాణవాయువే సర్వజగత్తును వ్యాపించినది. ఈ ప్రథమానువాకములోని ఉపహోమ మంత్రములలో నిది ప్రథమ ఋక్కు.

2. మంత్రము : **యో దేవో దేవేషు విభూరన్తః । ఆవృదూదాత్తేత్యధ్వగద్వ్యషా । తమిత్ప్రాణం మనసోపశిక్షత । అగ్రం దేవానామిదమత్తు నో హవిః, ఇతి ।**

అర్థము : దేవేషు=ప్రాణ చక్షు శ్రోత్రాది దేవతలలో, యః=ఏ దేవుఁడు, దేవః=ముఖ్యదేవుఁడో, సః=ఆ శ్వాసకర్తయైన యా ప్రాణదేవుఁడు, అధ్వగత్=మార్గగామివలె, ఆవృదూదాత్=అంతర్బహిః ప్రదేశములందు మాటిమాటికి ఆవర్తమానుఁ డగుటవలన, విభుః=సర్వదేహవ్యాపి, క్షేత్రీ=శరీరస్వామి, వృషా=శ్రేష్ఠుఁడును. తమిత్=ఆ ప్రాణమునే మనసా=మనస్సుచే, ఉపశిక్షత=భక్తిపురస్సరముగ నుపచరించుఁడు. సః=ఆ ప్రాణదేవుఁడు, దేవానామ్=దేవతలలో, అగ్రమ్=ప్రథమముగ, నః=మాయొక్క, ఇదం హవిః=ఈ హవిస్సును, అత్తు=భక్షించుఁగాక.

తాత్పర్యము : 'దీవ్యన్తీతి దేవాః=ప్రకాశించుచున్నవారు ప్రాణచక్షుశ్శ్రోత్రాది దేవతలు'అని దేవశబ్దమునకు వ్యుత్పత్త్యర్థము. ప్రాణ చక్షు శ్శ్రోత్రాదులలో ముఖ్యదేవుఁడు శ్వాసకర్తయైన ప్రాణదేవుఁడు. ఆ ప్రాణదేవుఁడు లోకమునందు మార్గగామి ఆలస్య గమనము చేయని విధముగ ప్రతిక్షణము లోపలకు, వెలుపలకు ఉచ్ఛ్వాస నిశ్వాసములను చేయుచున్నాఁడు. మఱియు నా ప్రాణదేవుఁడు కృత్స్నదేహవ్యాపి, క్షేత్ర (శరీర) స్వామి, శ్రేష్ఠుఁడును. ఆ ప్రాణదేవునే మనస్సుచే నుపచరించుఁడు. ఆ ప్రాణదేవుఁడు దేవతలలో ప్రథమముగ మా యీ హవిస్సును భక్షించుఁగాక. ''చక్షుః శ్రోత్రం మనో వాక్ప్రాణాస్తా ఏతాః పఞ్చ దేవతా ఇమం విశ్లిష్టాః పురుషమ్'' అని ఐతరేయ బ్రాహ్మణము చక్షుశ్శ్రోత్రాది పంచసంఖ్యాక దేవతలీ పురుషుని విశేషముగ కలసియున్నవని చెప్పినది. ఇది ద్వితీయ ఋక్కు. ఈ మంత్రద్వయము ప్రాణ దేవతా విషయముగా చూడఁదగినది.

3. మంత్రము : **మనసశ్చిత్తేదమ్ । భూతం భవ్యం చ గుప్యతే । తద్ధి దేవేష్వగ్రియమ్ (౧), ఇతి ।**

అర్థము : మనసః=అంతఃకరణముయొక్క, చిత్తా=వృత్తివిశేషముచే, ఇదమ్=ఈ దృశ్యమానమైన, భూతమ్=అతీతము, భవ్యం చ=అనాగతమునైన సర్వము, గుప్యతే=రక్షింపcబడుచున్నది. తత్=ఆ మనస్సు, దేవేషు=దీప్యమానములైన యింద్రియములలో, అగ్రియం హి=శ్రేష్ఠము కదా!

తాత్పర్యము : అంతఃకరణముయొక్క వృత్తివిశేషముచే ఈ పరిదృశ్యమానమైన అతీతానాగత రూపమైన సర్వము రక్షించcబడుచున్నది. పూర్వము నిష్పన్నమైన పుత్ర భృత్యాదిచేతనము, ధనధాన్యాద్యచేతనము, ఇతఃపరము సంపాదనీయమైన చేతనము, అచేతనమునైన సర్వము మనస్సుచేతనే రక్షించcబడుచున్నది. తద్రక్షణోపాయములు మనస్సుచే నాలోచింపcబడుటవలన మనస్సు రక్షించుచున్నదని యర్థము. కనుక ఆ మన ఇంద్రియము దీప్యమానములైన యింద్రియములలో శ్రేష్ఠము. కనుక మనస్సు రక్షించుచున్నదనుట యుచితము. ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము : **ఆ న॑ ఏతు పురశ్చరమ్ । స॒హ॒దే॒వైరి॒మగ్ం హ॑వమ్ । మన॒ శ్రై॑యసి శ్రేయసి । కర్మ॒న్య॒జ్ఞప॑తిం దధత్,**

ఇతి ।

అర్థము : తత్ మనః=ఆ మనస్సు, శ్రేయసి శ్రేయసి కర్మన్=ఆ యా ప్రశస్తమైన కర్మయందు, యజ్ఞపతిమ్=యజమానుని, దధత్=స్థాపించుచు, దేవైః సహ=దీప్యమానములైన యింద్రియములతో కూడ, పురశ్చరమ్=అగ్రగామియై, నః=మాయొక్క, ఇమం హవమ్=ఈ యాహ్వానమును గూర్చి, ఆ ఏతు=ఆభిముఖ్యమును పొందుcగాక.

తాత్పర్యము : పూర్వోక్తమైన మనస్సు ఆ యా ప్రశస్తమైన కర్మయందు యజమానుని స్థాపించుచు దీప్యమానములైన యితరేంద్రియములతో కూడ మా యీ యాహ్వానమున కభిముఖముగ వచ్చుcగాక. ఇది చతుర్థ ఋక్కు. ఈ మంత్రద్వయము మనోదేవతావిషయముగc జూడcదగినది.

5. మంత్రము : **జు॒ష॒తాం మే॑ వా॒గిదగ్ం హ॒విః । వి॒రాడ్దే॒వీ పు॒రో॒హి॒తా । హ॒వ్య॒వాడ॑నపా॒యినీ, ఇతి ।**

అర్థము : విరాట్=విరాజమానయు, పురోహితా=ప్రథమమున ప్రవృత్త మైనదియు, హవ్యవాట్=హవిస్సును వహించునదియు, అనపాయినీ=సర్వవ్యాపారములం దనుగతయునైన, వాక్ దేవీ=వాగ్దేవి, మే=నాయొక్క, ఇదం హవిః=ఈ హవిస్సును, జుషతామ్=సేవించుcగాక.

తాత్పర్యము : వాగ్దేవి యీ పురోవర్తియైన మా హవిస్సును సేవించుcగాక. వాగ్దేవి వివిధముగ దీపించునది. ప్రథమమున ప్రవృత్త మగునది. పురశ్చరత్వము మనస్సునకే పూర్వము చెప్పcబడినది. కాని కాయవ్యాపారాపేక్షచే పూర్వ ప్రవృత్తి వాక్కునకు యుక్తము. కనుకనే వ్యవహారక్రమము మఱియొకస్థలమున నీ విధముగ ఆమ్నాతమైనది:- ''యద్ధి మనసా ధ్యాయతి తద్వాచా వదతి తత్కర్మణా కరోతి''వాగ్దేవి హవిస్సును వహించునట్టిది. వాక్కుచే మంత్రము నుచ్చరించి హవిస్సు ఈయcబడుచున్నది కావున వాక్కు హవిస్సును వహించుట యౌపచారిక మగును. సర్వ వ్యాపారములందు అనుగతమై యుండును కనుక వాక్కు అనపాయిని. వాగింద్రియము లేకుండ అతీతానాగత విషయమైన వ్యవహారము సంభవించదు. ఇది పంచమ ఋక్కు.

6. మంత్రము : **యయా రూపాణి బహుధా వదన్తి । పేశాగ్ంసి దేవాః పరమే జనిత్రే । సా నో విరాడనపస్ఫురన్తీ (౨) । వాగ్దేవీ జుషతామిదగ్ం హవిః, ఇతి ।**

అర్థము : యయా=ఏ వాగ్దేవతచే, రూపాణి=దేవ తిర్యఙ్మనుష్యాది రూపములను, నీల, పీత, శుక్ల, కృష్ణాది రూపములను, మనుష్యాః=మనుష్యులు, బహుధా='ఇది సమీచీనము, ఇది సమీచీనము కాదు' అని యిట్లనేకవిధములుగ, వదన్తి=చెప్పుచున్నారో, తథా=ఆ విధముగ, పరమే జనిత్రే=ఉత్తమ జన్మమందు, (వర్తమానాః=ఉంటున్న,) దేవాః (చ)=దేవతలును, పేశాంసి=రమణీయ రూపములను, యయా=ఏ వాగ్దేవతచే, వదన్తి=చెప్పుచున్నారో, విరాట్=అర్థప్రకాశక మగుటచే వివిధముగ ప్రకాశించుచున్నదియు, అనపస్ఫురన్తీ=అర్థాభిధానమున కుండీభావములేకుండుటవలన అపస్ఫురణము లేనిదియు నగు, సా=ఆ వాగ్దేవి, నః=మాయొక్క, ఇదం హవిః=ఈ హవిస్సును, జుషతామ్=సేవించుఁగాక.

తాత్పర్యము : మనుష్యులు దేవ తిర్యఙ్మనుష్య రూపములను గూర్చి, నీల పీత శుక్ల కృష్ణాది రూపములను గూర్చి 'ఇది సమీచీనము, ఇది సమీచీనము కాదు' అని యిట్లనేక విధములుగ వాక్కుచే చెప్పుచున్నారు. ఉత్తమ జన్మమునందు ఉంటున్న దేవతలు కూడ రమణీయ రూపములను వాక్కుచే చెప్పుచుందురు. అట్టి వాగ్దేవత మా యీ హవిస్సును సేవించుఁగాక. ఆ వాగ్దేవత అర్థప్రకాశక మగుటచే వివిధముగ ప్రకాశించునట్టిది. అర్థాభిధానమున కుండీభావము (అపస్ఫురణము) లేనిదియు. ఇది షష్ఠ ఋక్కు. ఈ మంత్రద్వయము వాగ్దేవతా విషయము.

7. మంత్రము : **చక్షుర్దేవానాం జ్యోతిరమృతే న్యక్తమ్ । అస్య విజ్ఞానాయ బహుధా నిధీయతే । తస్య సుమ్నమశీమహి । మా నో హాసీద్విచక్షణమ్, ఇతి ।**

అర్థము : దేవానామ్=దీప్యమానములైన యింద్రియములలో, చక్షుః=చక్షురింద్రియము, జ్యోతిః=విస్పష్ట భాసకము. తత్=ఆ చక్షురింద్రియము, అమృతే=మరణ రహితమైన ఆదిత్య స్వరూపమునందు, న్యక్తమ్=నిలీన మైనది. తత్=అది, అస్య=ఈ నీలపీతాది రూప జాతముయొక్క, బహుధా విజ్ఞానాయ=నానావిధ జ్ఞానసిద్ధికై, నిధీయతే=వ్యవస్థాపించఁబడుచున్నది. తస్య=ఆ చక్షురింద్రియముయొక్క, సుమ్నమ్=సుఖమును, అశీమహి=పొందుదుము గాక. విచక్షణమ్=విశేషముగ ప్రకాశకమైన యా చక్షురింద్రియము, నః=మమ్ము, మా హాసీత్=విడువకుండుఁగాక.

తాత్పర్యము : దీప్యమానములైన యింద్రియములలో చక్షురింద్రియము విస్పష్టముగ భాసింపఁజేయునది. అది మరణ రహితమైన యాదిత్య స్వరూపమునందు నిలీనమైనది. కనుకనే ''ఆదిత్యశ్చక్షుర్భూత్వా॒ క్షిణీ ప్రావిశత్'' అని శ్రుతి చెప్పినది. ఆ చక్షురింద్రియము సమస్తమైన నీల పీతాది రూప జాతముయొక్క నానా విధ జ్ఞాన సిద్ధికై ప్రజాపతిచే వ్యవస్థాపించఁబడుచున్నది. ఆ చక్షురింద్రియముచే రూప ప్రకాశనము కలుగుచుండఁగా కలుగునట్టి సుఖమును మేము పొందుదుము గాక. విశేషముగ ప్రకాశకమైన యా చక్షురింద్రియము మమ్ము పరిత్యజింపకుండుఁ గాక. ఇది సప్తమ ఋక్కు.

8. మంత్రము : **ఆయురిన్నః ప్రతీర్యతామ్। అనన్ధాశ్చక్షుషా వయమ్ । జీవా జ్యోతిరశీమహి। సువర్జ్యోతి రుతామృతమ్,**

ఇతి ।

అర్థము : నః=మాయొక్క, ఆయుః=ఆయువు, (చక్షుర్దేవతా ప్రసాదేన=చక్షుర్దేవతానుగ్రహముచే) ఇత్ ప్రతీర్యతామ్=సర్వథా వృద్ధి నొందుcగాక. చక్షుషా యుక్తాః=చక్షువుతోc గూడిన, వయం జీవాః=జీవులమైనమేము, అనన్ధాః=అంధత్వ రహితుల మగుచు, జ్యోతిః=రూపాభివ్యక్త వృత్తి లక్షణమైన తేజమును, అశీమహి=పొందుదుము గాక. ఉత=మఱియు, సువః=స్వర్గసంబంధియు, అమృతమ్=వినాశ రహితమునగు, జ్యోతిః=ఆదిత్య ప్రకాశమును, అశీమహి=పొందుదుము గాక (చక్షువుచేc జూతుము గాక).

తాత్పర్యము : చక్షుర్దేవతానుగ్రహముచేత మా ఆయువు అన్నివిధములచేతను వృద్ధి నొందుcగాక. ఈ చక్షువుతోc గూడిన జీవులమైన మేము అంధత్వ రహితుల మగుచు రూపాభివ్యక్త వృత్తి లక్షణమైన తేజమును పొందుదుము గాక. మఱియు స్వర్గస్థితము, వినాశ రహితమునైన యా దిత్య ప్రకాశమును చక్షువుచేc జూతుము గాక. ఇది అష్టమ ఋక్కు. ఈ మంత్రద్వయము చక్షుర్దేవతా విషయము.

9. మంత్రము : **శ్రోత్రేణ భద్రమురత శృణ్వన్తి సత్యమ్ । శ్రోత్రేణ వాచం। బహుధోద్యమానామ్ । శ్రోత్రేణ మోదశ్చ మహశ్చ**

శ్రూయతే । శ్రోత్రేణ సర్వా దిశ ఆశ్రుణోమి, ఇతి ।

అర్థము : (లోకే ప్రాణినః=లోకమునందు ప్రాణులు,) శ్రోత్రేణ=శ్రోత్రేంద్రియముచేత, భద్రమ్=మంగళమును, ఉత=మఱియు, సత్యమ్=సత్యవచనమును, శ్రుణ్వన్తి=వినుచున్నారు. బహుధా ఉచ్యమానామ్=ప్రాణులచే ననేక విధములుగc జెప్పcబడుచున్న, వాచమ్=వాక్కును, శ్రోత్రేణ=శ్రోత్రేంద్రియముచే, శ్రుణ్వన్తి=సర్వజనులు వినుచున్నారు. మోదశ్చ=హర్షవిషయ వృత్తాంతము, మహశ్చ=పూజావిషయ వృత్తాంతమును, శ్రోత్రేణ=శ్రోత్రేంద్రియముచే, శ్రూయతే=వినcబడుచున్నది. కించ=మఱియు, సర్వాః దిశః=సర్వదిగ్విషయ వృత్తాంతమును, శ్రోత్రేణ=శ్రోత్రేంద్రియముచే, ఆశ్రుణోమి=అంతటను వినుచున్నాను.

తాత్పర్యము : స్పష్టము. ఇది నవమ ఋక్కు.

10. మంత్రము :**యేన ప్రాచ్యా ఉత దక్షిణా । ప్రతీచ్య దిశః శ్రుణ్వన్త్యుత్తరాత్ । తదిచ్ఛ్రోత్రం బహుధోద్యమానమ్ ।**

అరాన్న నేమిః పరి సర్వం బభూవ (౩), ఇతి ।

అగ్రియ మనపస్ఫురన్తీ సత్యగ్ం సప్త చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయతైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డేపఞ్చమప్రపాఠకే ప్రథమోనువాకః ॥౧ ॥

అర్థము : యేన=ఏ శ్రోత్రేంద్రియముచేత, ప్రాచ్యా=ప్రాచీనము, దక్షిణా=దక్షిణము, ప్రతీచ్యా=పశ్చిమము, ఉత=మఱియు, ఉత్తరాత్=ఉత్తరమునైన, దిశః=దిక్కునుండి, (ఆగతం శబ్దమ్=వచ్చుచున్న శబ్దమును,) శ్రుణ్వన్తి=జనులు వినుచున్నారో, తత్ శ్రోత్రమిత్=ఆ శ్రోత్రేంద్రియమే, బహుధా ఉద్యమానం సర్వమ్=అనేక విధములుగ చెప్పఁబడుచున్న సర్వ శబ్దజాతమును, అరాన్ నేమిరివ=బండిచక్రములోని ఆకులను కడకమ్మివలె, పరిబభూవ=పరిగ్రహించి యుండెను.

తాత్పర్యము : ప్రాచ్యాది సర్వదిక్కులనుండి వచ్చుచున్న శబ్దమును జనులు శ్రోత్రేంద్రియముచే వినుచున్నారు. ఆ శ్రోత్రేంద్రియమే బహువిధములుగ చెప్పఁబడుచున్న సర్వ శబ్దజాతమును రథచక్రములోని ఆకులను బండికంటి కడకమ్మివలె నంతటను పరిగ్రహించి యుండెను. ఇది దశమ ఋక్కు. ఈ మంత్రద్వయము శ్రోత్రవిషయము. ఈ యనువాకములోని పది మంత్రములకు జాతకర్మయందు వినియోగమని బౌధాయనుడు చెప్పియుండెను.

ప్రథమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే పఞ్చమప్రపాఠకే

ద్వితీయోఽనువాకః

1. మంత్రము : **ఉదేహి వాజిన్యో అప్స్వప్స్వన్తః । ఇదగ్ం రాష్ట్ర మావిశ సూనృతావత్ । యా రోహితో విశ్వమిదం జజాన । స నో రాష్ట్రేషు సుధితా దధాతు, ఇతి ।**

అర్థము : (అశ్వమేధే ప్రయుజ్యమాన) హే వాజిన్!=అశ్వమేధ కర్మయందు ప్రయోగింపcబడుచున్నట్టి ఓ యశ్వమా!, యః=ఏ యశ్వము, అప్సు అన్తః=ఉదకముల మధ్యమందు, (వర్తతే=ఉంటున్నదో, సః త్వమ్=ఆ నీవు,) ఉదేహి=జలమధ్యమునుండి పైకి రమ్ము. సూనృతావత్=ప్రీతియుక్తమైన, ఇదం రాష్ట్రమ్=ఈ రాష్ట్రమును, ఆవిశ=ప్రవేశించుము. యః=ఏ యశ్వము, రోహితః=రోహిత వర్ణము కలదగుచు, ఇదం విశ్వమ్=ఈ విశ్వమును, జజాన=పుట్టించెనో, సః=ప్రజాపతి రూపమైన ఆ యశ్వము, నః=మమ్ము, (ఏతేషు) రాష్ట్రేషు=ఈ రాష్ట్రములందు, సుధితా (న్)=సుఖయుక్తులనుగా, దధాతు=స్థాపించుcగాక.

తాత్పర్యము : అశ్వమేధ కర్మయందు ప్రయోగింపcబడుచున్న ఓ యశ్వమా! ఉదకముల మధ్యమునందున్న నీవు జలమధ్యమునుండి పైకి వచ్చి ప్రీతియుక్తమైన యీ రాష్ట్రమును ప్రవేశించుము. అశ్వము స్వ కారణభూత ప్రజాపతి రూపముచే రజోగుణ యుక్తమగుటవలన రోహిత మగుచు నీ విశ్వమును పుట్టించెను. అట్టి యా ప్రజాపతిరూపాశ్వము మమ్ము ఈ రాష్ట్రములందు సుఖయుక్తులనుగాc జేసి స్థాపించుcగాక. 'ఇచట నుండుము. ఇచట భుజింపుము' అను వాణి సూనృతవాణి. ఇచట అశ్వము ప్రజాపతి జన్య మగుటచే ప్రజాపతి రూపమునుపచరించి ప్రశంసించcబడినది. ఇతి ప్రథమ ఋక్కు.

2. మంత్రము : **రోహగ్ం రోహగ్ం రోహిత ఆరురోహ। ప్రజాభిర్వృద్ధిం జనుషా ముపస్థమ్ । తాభిః సగ్ంరభ్ధో అవిదత్షడుర్వీఃl గాతుం ప్రపశ్యన్నిహ రాష్ట్రమాహాఃl, ఇతి ।**

అర్థము : హే రోహిత!=రోహిద్వర్ణము కల యో ప్రజాపతి స్వరూపాశ్వమా!, రోహం రోహమ్=సర్వభోగమును, ప్రజాభిః సహ=ప్రజలతోc గూడ, వృద్ధిం (ఇచ్ఛతామ్)=వృద్ధిని కోరుచున్న, జనుషామ్=ప్రజలయొక్క, ఉపస్థమ్=ప్రత్యారోహణమునువలె, ఆరురోహ=ఆరోహణము చేయుము. తాభిః=ఆ ప్రజలతోc గూడ, సంరభ్ధః=ఉత్సాహయుక్త మగుచు, షడుర్వీఃl=షడుర్వులను, అవిదత్=తెలిసికొంటివి. ఉర్వీఃl= ఉర్విని గూర్చి, గాతుమ్=పోవుటకై, ప్రపశ్యన్=బాగుగc జూచుచు, ఇహ=ఇచటకు, రాష్ట్రమ్=రాష్ట్రమును, ఆహాఃl=తెచ్చిన వాcడవైతివి.

తాత్పర్యము : రోహితవర్ణము కల ప్రజాపతి స్వరూపాశ్వమా! నీవు భూలోకానికి, స్వర్గలోకానికి సంబంధించిన సర్వభోగమును ఆరోహించుము. ప్రజలతోcగూడ వృద్ధిని కోరుచున్న ప్రజలకు సంబంధించిన

ప్రత్యారోహణమును (ప్రజారోహమును) వలె ఆ ప్రజలతోcగూడ ఉత్సాహయుక్త మగుచు షడుర్వులను తెలిసికొంటివి. నీ దృష్టివలన రాష్ట్ర ప్రజలు సన్నిహితులైనారు.

3. మంత్రము : **ఆహార్షీద్రాష్ట్రమిహ రోహితః। మృధో వ్యాస్థదభయం నో అస్తు (౧)। అస్మభ్యం ద్యావాపృథివీ శక్వరీభిః। రాష్ట్రం దుహాథామిహ రేవతీభిః, ఇతి।**

అర్థము : హే అశ్వాభిన్న ప్రజాపతే!=ఓ అశ్వాభిన్న ప్రజాపతీ!, రోహితః=రోహిత వర్ణము కల, త్వమ్=నీవు, రాష్ట్రమ్=రాష్ట్రమును, ఇహ=ఇచటకు, ఆహార్షీత్=తెచ్చినదాన వైతివి. వ్యాస్థత్ = విరోధి నిష్పాదయ్యమైన, మృధః=యుద్ధమువలన, తవ ప్రసాదాత్=నీయొక్క యనుగ్రహమువలన, నః=మాకు, అభయమ్=అభయము, అస్తు=అగుcగాక. ద్యావాపృథివీ=ద్యావాభూములు, శక్వరీభిః=శక్వరీ చ్ఛందో యుక్తములైన, రేవతీభిః=సామాభిమాని దేవతలతోc గూడ, అస్మభ్యమ్=మాకొఱకు, రాష్ట్రమ్=రాష్ట్రమును, దుహోథామ్= పూరించుcగాక.

తాత్పర్యము : ఓ యశ్వాభిన్న ప్రజాపతీ! రోహిత వర్ణము కల నీవు రాష్ట్రము నిచటకు తెచ్చినవాcడ వగుచున్నావు. విరోధులచే నేర్పడిన యుద్ధము నుండి నీ యనుగ్రహమువలన మా కభయ మగుcగాక. మఱియు నీ యనుగ్రహమువలన ద్యావాభూములు శక్వరీ చ్ఛందో యుక్తములైన సామాభిమాని దేవతలతోc గూడ మాకొఱకు రాష్ట్రమును పూరించుcగాక. ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము : **విమమర్శ రోహితో విశ్వరూపః। సమాచక్రాణః ప్రరుహో రుహశ్చ। దివం గత్వాయ మహతా మహిమ్నా। వి నో రాష్ట్రమునత్తు పయసా స్వేన, ఇతి।**

అర్థము : విశ్వరూపః=సర్వజగదాకారమున ఉంటున్నవాcడును, ప్రరుహాః రుహశ్చ సమాచక్రాణాః=బాగుగ నంతటను యజమానులకు స్వర్గభోగ, మానుష భోగరూప ఫలవిశేషములను చేయుచున్నవాcడునగు, రోహితః=ప్రజాపతి, విమమర్శ=పరామర్శమును చేసెను. సః=ఆ ప్రజాపతి, దివమ్=స్వర్గమును, గత్వాయ (ప్రాప్య)=పొంది, మహతా మహిమ్నా=అత్యాధిక్యము కల స్వకీయ మాహాత్మ్యముచే, నః=మాకొఱకు, ఇదం రాష్ట్రమ్=ఈ రాష్ట్రమును, స్వేన పయసా=స్వకీయ వృష్టిజలముచే, వ్యునత్తు=విశేషముగ తడుపుcగాక.

తాత్పర్యము : ఆ ప్రజాపతి 'ఇతనిచే ఈ కర్మ చేయcబడినది. ఈ ఫలమునకు యోగ్యుcడు' అని యీ విధముగ పరామర్శము చేసెను. ఆ ప్రజాపతి సర్వజగదాకారమున నుంటున్నవాcడు. స్వర్గభోగములను, మానుషభోగములను యజమానులకు కలుగcజేయువాcడు. ఆ ప్రజాపతి స్వర్గమునకు వెళ్లి అత్యంతాధిక్యము కల తన మహిమచే మాకొఱ కీ రాష్ట్రమును స్వకీయ వృష్టిజలముచే విశేషముగ తడుపుcగాక. ఇది చతుర్థ ఋక్కు. ప్రకర్షేణ రుహ్యన్తే=ప్రాప్యన్తే ఇతి ప్రరుహాః. స్వర్గభోగములని వ్యుత్పత్త్యర్థము. రుహాః=మానుష భోగములు.

5. మంత్రము : **యాస్తే విశస్తపసా సంబభూవుః। గాయత్రం వత్సమనుతాస్త ఆగుః। తాస్త్వా విశన్తు మహసా స్వేన। సం మాతా పుత్రో అభ్యేతు రోహితః (౨), ఇతి।**

అర్థము : హే రోహిత!=ఓ ప్రజాపతీ!, తే=నీయొక్క, తపసా=తపస్సుచే, యాః విశః=ఏ ప్రజలు, సంబభూవుః=కలిగిరో, తే=నీయొక్క, తాః=ఆ ప్రజలు, గాయత్రం వత్సమ్=గాయత్ర్యాఖ్య ధేనువుయొక్క ఆగ్రయణ నామక గ్రహ మనెడి వత్సమును, అన్వాగుః=అనుష్ఠించిరి. తాః=ఆ ప్రజలు, స్వేన మహసా=తాము అనుష్ఠించిన మహిమాఖ్య గ్రహముచేత, త్వా=నిన్ను, విశస్తు=ప్రవేశింతురు గాక. సం మాతా=సర్వ భూతములకు సమ్యక్ నిర్మాతయు, పుత్రః=పుత్రునివలె రక్షకుఁడునగు, రోహితః=అశ్వరూప ప్రజాపతి, ఏతు=మమ్ము నుద్దేశించి వచ్చుఁగాక.

తాత్పర్యము : ఓ ప్రజాపతీ! నీ తపస్సుచే సంభవించిన ప్రజలు గాయత్ర్యాఖ్య ధేనువుయొక్క ఆగ్రయణగ్రహాఖ్య వత్సమును అశ్వమేధముయొక్క మధ్యమాహస్సునందు అనుష్ఠించిరి. ఆ ప్రజలు అనుష్ఠితమైన స్వకీయ మహిమాఖ్య గ్రహముచే నిన్ను ప్రవేశింతురు గాక. ఏయేల? సర్వభూతములకు సమ్యఙ్నిర్మాతయు, పుత్రునివలె రక్షకుఁడునగు అశ్వరూప ప్రజాపతి మమ్ము ఉద్దేశించి వచ్చుఁగాక. ''స తపోఽ తప్యత । స తపస్తప్త్వా । ఇదగ్ం సర్వ మసృజత'' అను శ్రుతి, ప్రజాపతి స్వీయ తపస్సుచే ప్రజలను సృజించెనని తెలియఁజేయుచున్నది. ''ఏష వై గాయత్రియై వత్సో యదాగ్రయణః'' గాయత్రి ధేనువుగాను, ఆగ్రయణ గ్రహము ఆ గాయత్రియొక్క వత్సముగాను ఈ శ్రుతి వర్ణించినది. అశ్వమేధముయొక్క మధ్యమాహస్సునందు ఆగ్రయణగ్రహానుష్ఠానము చేయఁబడును.

6. మంత్రము : యూయమ్॑ుగ్రా మరుతః పృశ్నిమాతరః । ఇన్ద్రే॑ణ స॒యుజా॑ । ప్ర॑మృణీ॒థ శ॒త్రూన్ । ఆ వో॑ రోహి॒తో అ॒క్షణో॑దభిద్యవః । త్రి॑స॒ప్తాసో॑ మరుతః స్వాదుసంముదః, ఇతి ।

అర్థము : ఉగ్రాః=శత్రువిషయమున కోపయుక్తులును, పృశ్నిమాతరః=పృశ్ని తల్లిగాఁ గలవారును, అభిద్యవః=అంతటను ప్రకాశించువారును, త్రిసప్తాసః=మూఁడు విధములైన సప్తసంఖ్యలు కలవారును, స్వాదుసంముదః=స్వాదువైన హవిస్సుచే బాగుగ మోదించు (సంతోషించు) వారునగు, హే మరుతః!=ఓ మరుత్తులారా!, యూయమ్=మీరు, సయుజా=కూడ నుండునట్టి, ఇన్ద్రేణ=ఇంద్రునితోఁ గూడ, శత్రూన్=మా శత్రువులను, ప్రమృణీథ=నిరాకరించుఁడు. హే మరుతః!=ఓ మరుత్తులారా!, రోహితః=ప్రజాపతి రూపమైన యీ యశ్వము, వః=మిమ్ముఁ గూర్చి, అక్షణోత్=‘ఈ మరుత్తులు శత్రుక్షయకారులని’ మీ కీర్తిని సర్వదా వినుచున్నది. వర్తమానార్థమున లఙ్ ఛాందసము.

తాత్పర్యము : ఓ మరుత్తులారా! మీరు శత్రువిషయమున కోపముతో నుండెడివారు, పృశ్నిమాతలు, ద్యోతమానులు, త్రివిధ సప్తసంఖ్యలు కలవారు. స్వాదువైన హవిస్సుచే సంతోషించువారును. అట్టి మీరు మీతోఁ గూడ నున్నట్టి యింద్రునితోఁ గూడ మా శత్రువులను నిరాకరించుఁడు. ప్రజాపతి రూపమైన యీ యశ్వము ‘మీరు శత్రుక్షయకారు లనెడి’ కీర్తిని సర్వదా వినుచున్నది. పృశ్నిః మాతా యేషాంతే పృశ్నిమాతరః. పృశ్నిః=కిరణము. త్రివిధాః సప్త సంఖ్యాః యేషాం త్రిసప్తాసః. ‘సప్తగణా వై మరుతః’ అని బ్రాహ్మణ వచనము. సప్తగణములనఁగా సప్తసంఖ్యాక గణములని యర్థము. ఆ సప్తగణములలో ‘ధూనిశ్చ ధ్వాన్తశ్చ’ అను ఆరణ్యకానువాకోక్త గణము మధ్యమము. ఆ గణమునకు పూర్వము ‘ఈదృఙ్చ’ ఇత్యాదికముచే మూఁడు గణములు చెప్పఁబడినవి.

'ఋతశ్చ సత్యశ్చ' ఇత్యాదికముచే నుక్తములైన ఉత్తర భావిగణములు మూఁడు చెప్పఁబడినవి. ఒక గణత్రయమందు మూఁడు సప్తసంఖ్య లున్నవి కనుక ''త్రిసప్తాసః'' అని మరుత్తులు చెప్పఁబడుచున్నారు.

7. మంత్రము : **రోహితో ద్యావాపృథివీ జజాన । తస్మిగ్ంస్తన్తుం పరమేష్ఠీ తతాన । తస్మిఞ్ఛ్రియే అజ ఏకపాత్ । అదృగ్ంహద్ద్యావాపృథివీ బలేన, ఇతి ।**

అర్థము : రోహితః=రోహితాశ్వరూప ప్రజాపతి, (పురా=పూర్వము,) ద్యావాపృథివీ=ద్యావాభూములను, జజాన=పుట్టించెను. తస్మిన్=ఆ రోహితాశ్వమునందు, పరమేష్ఠీ=ప్రజాపతి, తన్తుమ్=అశ్వమేధ తంతు పరంపరను, తతాన=విస్తరింపఁజేసెను. అజః=పునఃపునర్జన్మరహితుఁడైన, ఏకపాత్=సూర్యుఁడు, తస్మిన్=ఆ రోహితాశ్వమునందు, శిశ్రియే=ఆశ్రయించియుండెను. సః చ=ఆ రోహితాశ్వరూప ప్రజాపతియు, బలేన=స్వకీయ బలముచే, ద్యావా పృథివీ=ద్యావాభూములను, అదృంహత్=దృఢీకరించెను.

తాత్పర్యము : రోహితాశ్వరూప ప్రజాపతి పూర్వము ద్యావాభూములను పుట్టించెను. ఆ రోహితాశ్వమునందు ప్రజాపతి యశ్వమేధ తంతుపరంపరను విస్తరింపఁజేసెను. మనుష్యునివలె సృష్టిమధ్యమందు మాటి మాటికి జన్మము లేనివాఁడగుటవలన అజుఁడనఁదగిన సూర్యుఁడు కూడ నా రోహితాశ్వమునం దాశ్రయము పొందెను. రోహితాశ్వమునకు ప్రజాపతిద్వారా జగత్సృష్టి కర్తృత్వ ముండుటవలన తదాశ్రితత్వము యుక్తమే. ఆ రోహితాశ్వరూప ప్రజాపతియు స్వకీయ బలముచే ద్యావాభూములను దృఢములనుగాఁ జేసెను. ఇది సప్తమ ఋక్కు.

8. మంత్రము : **రోహితో ద్యావాపృథివీ అదృగ్ంహత్ । తేన సువఃస్తభితం తేన నాకః (౩) । సో అన్తరిక్షే రజసో విమానః। తేన దేవాః సువరన్వవిన్దన్, ఇతి ।**

అర్థము : రోహితః=రోహితాశ్వరూప ప్రజాపతి, ద్యావాపృథివీ=ద్యావాభూములను, అదృగ్ంహత్=దృఢములనుగఁ జేసెను. తేన=ఆ యశ్వరూప ప్రజాపతిచేత, సువఃస్వర్గము, స్తభితమ్=క్రింద పడకుండువిధముగ స్తంభింపఁజేయఁబడినది. తేన=ఆ యశ్వరూప ప్రజాపతిచేత, నాకః=నాక నామక స్వర్గవిశేషము, స్తమ్భితః=స్తంభింపఁజేయఁబడినది. సః=ఆ యశ్వరూప ప్రజాపతి, అన్తరిక్షే=అంతరిక్షమునందు, రజసః=రంజకమైన జ్యోతిర్గణమునకు, విమానః=విశేషముగ నిర్మాత. తేన=ఆ యశ్వరూప ప్రజాపతిచే, దేవాః=ఇంద్రాదిదేవతలు, సువఃస్వర్గమును, అన్వవిన్దన్=పొందిరి.

తాత్పర్యము : స్పష్టము. ఈ యెనిమిది మంత్రములచే అశ్వమేధమునందలి యశ్వమును జలమధ్యమునుండి పైకి తీసికొనిరావలెను. ఇది యష్టమ ఋక్కు.

9. మంత్రము : **సుశేవం త్వా భానవో దీదివాగ్ంసమ్ । సమగ్రాసో జుహ్వో జాతవేదః । ఉక్షన్తి త్వా వాజినమాఘృతేన సగ్ంసమగ్నే యువసే భోజనాని, ఇతి ।**

అర్థము : హే జాతవేదః!=ఓ జాతవేదాగ్నీ!, ఘానవః=ఘృతపూర్ణము లగుటచే, ఘాసమానములైన, జుహ్వాః=జుహ్వాది స్రుక్కులు, సమగ్రాసః=ఘృతపూర్ణము లగుచు, సుశేవమ్=సుఖముగ సేవించుటకు యోగ్యుcడవును, దీదివాంసమ్=అత్యంతము దీప్యమానుcడవును, వాజినమ్=అన్నవంతుcడవునగు, త్వా=నిన్ను, ఘృతేన=తమయందలి ఘృతముచే, ఉక్షన్తి=తడుపుచున్నవి. హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వా=నీవు, భోజనాని=భుజించుటకు యోగ్యములైన హవిస్సులను, సంసమ్=అత్యంత సమీచీనముగ, యువసే=మిశ్రమము చేయుచున్నావు (స్వీకరించుచున్నావు). ఇచట 'త్వా' అను ద్వితీయాంత పదము రెండు మారు లామ్నాత మైనది. రెండవ 'త్వా' అనుపదము ప్రథమాంతార్థకమని విద్యారణ్యమునందు చెప్పబడినది.

తాత్పర్యము : ఓ జాతవేదాగ్నీ! ఘృతపూర్ణము లగుటవలన ఘాసమానములైన జుహ్వాది స్రుక్కులు ఘృతపూర్ణము లగుచు స్వనిష్ఠ ఘృతముచే నిన్ను తడుపుచున్నవి. నీవు సుఖముగ సేవింపcదగినవాcడవు. దీప్యమానుcడవు. అన్నవంతుడవు. ఓ యగ్నీ! నీవు భోజన యోగ్యములైన మా హవిస్సులను అత్యంత సమీచీనముగ మిశ్రమము చేయుచున్నావు (స్వీకరించుచున్నావు). ఇది నవమ ఋక్కు.

10. మంత్రము :**అగ్నే శర్ధ మహతే సౌభగాయ । తవ ద్యుమ్నాన్యుత్తమాని సన్తు । సం జాస్పత్యగ్ం**

సుయమమాకృణుష్వ । శత్రూయతా మభితిష్ఠా మహాగ్ంసి (౪), ఇతి ।

అస్త్వేతు రోహితో నాకో మహాగ్ంసి ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డేపఞ్చమప్రపాఠకే ద్వితీయోऽనువాకః ॥౨ ॥

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, మహతే=గొప్పదైన, సౌభగాయ=సౌభాగ్యముకొఱకు, శర్ధ=ఉత్సహించుము. తవ=నీకు సంబంధించిన, ఉత్తమాని=శ్రేష్ఠములైన, ద్యుమ్నాని=మణి ముక్తాది ధనములు, (అస్మాకమ్=మాకు,) సన్తు=ఉండుcగాక. జాస్పత్యమ్=జాయాపతిభావమును, సుయమమ్=సుష్ఠు నియతముగ, సమాకృణుష్వ=బాగుగ సంపాదించుము. శత్రూయతామ్=శత్రవమును కోరుచున్న పురుషులయొక్క, మహాంసి=తేజములను, అభితిష్ఠా=అంతట నాక్రమించుము.

తాత్పర్యము : ఓ యగ్నీ! గొప్ప సౌభాగ్యముకొఱకు ఉత్సాహపడుము. ఉత్తమములైన నీ మణి ముక్తాది ధనములు మాకు ఉండుcగాక! జాయాపతిభావమును సుష్ఠుగ నియతము చేయుము. శత్రుభావమును కోరునట్టి పురుషుల తేజముల నంతట నాక్రమించుము. ఈ మంత్రద్వయమును ఆగ్నేయ కర్మయందు చూడవలెను. అందు ఈ రెండవ మంత్రమునకు వివాహకర్మయందుc గూడ వినియోగమును బౌధాయనులు చెప్పియుండిరి - ''అథ తథోపవిశ్యాన్వారబ్ధాయా ముపయమనీర్జుహోత్యగ్నే శర్ధ మహతే సౌభగాయ''।

ద్వితీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే పఞ్చమప్రపాఠకే తృతీయోఽనువాకః

1. మంత్రము : **పునర్న ఇన్ద్రో మఘవా దదాతు। ధనాని శక్రో ధన్యాని సురాధాః । అర్వాచీనం కృణుతాం యాచితో మనః।**

శ్రుష్టీ నో అస్య హవిషో జుషాణః, ఇతి ।

అర్థము : మఘవా=ధనవంతుఁడును, శక్రః=శక్తియుక్తుఁడును, ధన్యః=ధనదానార్హుఁడును, సురాధాః=శోభనమైన అన్నము కలవాఁడునగు, ఇన్ద్రః=ఇంద్రుఁడు, ధనాని=నష్టములైన మా ధనములను, పునః న=మఱలఁ గూడ, నః=మాకొఱకు, దదాతు=ఇచ్చుఁగాక. (తాదృశః అయమ్ ఇన్ద్రః=అటువంటి యీ యింద్రుఁడు,) యాచితః=మాచే ప్రార్థించఁబడినవాఁడై, మనః=స్వకీయమైన మనస్సును, అర్వాచీనమ్=మా కభిముఖముగ, కృణుతామ్=చేయుఁగాక. నః=మాయొక్క, హవిషః=హవిస్సుయొక్క, (భాగమ్=భాగమును,) శ్రుష్టీ=శీఘ్రముగ, జుషాణః=సేవించుచున్నవాఁడై, సః=ఆ యింద్రుఁడు, అస్మదభీష్టమ్=మా యభీష్టమును, కరోతు=చేయుఁగాక.

తాత్పర్యము : ఇంద్రుఁడు ధనవంతుఁడు, శక్తిమంతుఁడు, ధనదానార్హుఁడు, శోభనాన్నయుక్తుఁడును. అట్టి యింద్రుఁడు నష్టములైన మా ధనములను మఱలఁ గూడ మా కొసఁగుఁగాక. అటువంటి యింద్రుఁడు మాచే ప్రార్థించఁబడినవాఁడై తన మనస్సును మా కభిముఖముగఁ జేయుఁగాక. మా హవిస్సుయొక్క భాగమును శీఘ్రముగ సేవించుచున్నవాడై మా యభీష్టమును చేయుఁగాక. తృతీయానువాకమునందు ఇది ప్రథమ ఋక్కు.

2. మంత్రము : **యాని నో జినన్ధనాని । జహర్థ శూర మన్యునా । ఇన్ద్రానువిన్ద నస్తాని । అనేన హవిషా పునః, ఇతి ।**

అర్థము : హే శూరేన్ద్ర!=శూరుఁడవైన ఓ యింద్రా!, త్వమ్=నీవు, నః=(విహితాననుష్ఠానమువలనగాని, నిషిద్ధ సేవనమువలనఁ గాని పాపులమైన) మమ్ము, జినన్=శిక్షించుటకై హింసించుచు, మన్యునా=మాయందు కోపముచే, యాని ధనాని=ఏ మా ధనములను, జహర్థ=అపహరించితివో, అనేన హవిషా=మా హవిస్సుచే, తుష్టః సన్=సంతోషించినవాఁడ వగుచు, పునః=మఱల, నః=మాకు, తాని=ఆ ధనములను, అనువిన్ద= అనుగ్రహముచే పొందుము (ఇమ్ము).

తాత్పర్యము : శూరుఁడవైన ఓ యింద్రా! విహితానుష్ఠానమువలనఁ గాని, నిషిద్ధ సేవనము వలనఁ గాని పాపులమైన మమ్ము శిక్షార్థము హింసించుచు మాయందలి కోపముచే నీ వపహరించిన మా ధనములను మే మొసఁగిన హవిస్సుచే తుష్టుఁడవై మఱల మాకు ఆ ధనముల ననుగ్రహముతో నొసఁగుము. ఇది ద్వితీయ ఋక్కు. ఈ మంత్రద్వయము నష్టధనుఁడు మఱల ధనమును పొందుటకై ఒకానొక ఐంద్రకర్మయందు చూడఁదగినది.

3. మంత్రము : **ఇన్ద్ర ఆశాభ్యః పరి । సర్వాభ్యోఽభయం కరత్ (౧) । జేతా శత్రూన్విచర్షణిః, ఇతి ।**

అర్థము : విచర్షణిః=వివేకించి ద్రష్టయు, శత్రూన్ జేతా=శత్రువులను జయించువాఁడునగు, ఇన్ద్రః=ఇంద్రుఁడు, పరిసర్వాభ్యః ఆశాభ్యః=అంతటనున్న సర్వ దిక్కులవలన, అస్మాకమ్=మాకు, అభయమ్=భయము లేకుండుటను, కరత్ (కరోతు)=చేయుఁగాక.

తాత్పర్యము : వివేకముగపరిశీలించువాఁడును, శత్రువులను జయించువాఁడునగు నింద్రుఁడు అంతటనున్నసర్వదిక్కుల వలన మాకు అభయమును చేయుఁగాక. ఈ మంత్రము పూర్వస్థలమున ఉపహోమార్థము. ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము : ఆకూత్యై త్వా కామాయ త్వా సమృధే త్వా । పురో దధే అమృతత్వాయ జీవసే, ఇతి ।

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, ఆకూత్యై=సంకల్పముకొఱకు, త్వా=నిన్ను, పురః=పురస్కరించి, దధే=సేవించుచున్నాను. కామాయ=భోగముకొఱకు, త్వా, పురః, దధే. సమృధే=సమృద్ధికొఱకు, త్వా, పురః, దధే. అమృతత్వాయ=మృత్యురాహిత్యముకొఱకు, త్వా, పురః, దధే. జీవసే=అన్నసంపత్తికొఱకు, త్వా, పురః, దధే.

తాత్పర్యము : ఓ యింద్రా! ఆకూత్యాది సిద్ధికై నిన్ను పురస్కరించి సేవించుచున్నాను. ఇది చతుర్థ ఋక్కు.

5. మంత్రము : ఆకూతిమ స్యావసే । కామమస్య సమృద్ధ్యై ఇన్ద్రస్య యుఞ్జతే ధియః, ఇతి ।

అర్థము : ఇన్ద్రస్య=ఈ యింద్రుని, ఆకూతిమ్=సంకల్పమును, అస్య=ఈ యజమానునియొక్క, ఆవసే=రక్షణముకొఱకును, కామమ్=ఇంద్రుని యిచ్ఛను, అస్య=ఈ యజమానునియొక్క, సమృద్ధ్యై=ధన సమృద్ధికొఱకు, ధియః=బుద్ధివిశేషములను, యుఞ్జతే=ఆశ్రయించుచున్నారు.

తాత్పర్యము : ఈ యజమానుని రక్షణకొఱకు, ధనసమృద్ధికొఱకు ఇంద్రుని సంకల్పమును, ఇచ్ఛను, బుద్ధివిశేషములను ఆశ్రయించుచున్నారు.

6. మంత్రము : ఆకూతిం దేవీం మనసః పురోదధే। యజ్ఞస్య మాతా సుహవా మే అస్తు । యదిచ్ఛామి మనసా సకామః।

విదేయ మేనద్ధృదయే నివిష్టమ్ (౨), ఇతి ।

అర్థము : అహమ్=నేను, ఆకూతిం దేవీమ్=సంకల్పాభిమానినియగు దేవిని, మనసః పురః=మనస్సున కెదుట, దధే=ధరించుచున్నాను. యజ్ఞస్య=యజ్ఞమునకు, మాతా=మాతృస్థానీయమైన సంకల్పాభిమానిని యగు దేవి, మే=నాకు, సుహవా=సుఖముగ నాహ్వానించుటకు శక్య, అస్తు=అగుఁగాక. సకామః=కామ సహితుఁడనైన, అహమ్=నేను, మనసా=మనస్సుచే, యత్ ఇచ్ఛామి=ఏ కార్యమును చేయుటకై యిచ్ఛయించుచున్నానో, హృదయే=నా హృదయమునందు, నివిష్టమ్=ఉంచఁబడిన, ఏనత్=ఈ కార్యమును, విదేయమ్=పొందెదను.

తాత్పర్యము : నేను సంకల్పాభిమానినియగు దేవిని మనస్సున కెదుట ధరించుచున్నాను. సంకల్పపూర్వముగనే సర్వకార్యము నా మనస్సుచే జేయఁబడుచున్నదని యర్థము. ఆ యాకూతిదేవి యజ్ఞమునకు మాతృస్థానీయ

యగుచు నాకు సుఖముగ నాహ్వానించుటకు శక్య యగుఁగాక. కామసహితుఁడనైన నేను మనస్సుచే ఏ కార్యమును చేయుట కిచ్ఛయించుచున్నానో, హృదయమునందు నివిష్టమైన యీ కార్యమును పొందెదను. ఈ మంత్ర త్రయమునకు కర్మారంభమున సంకల్పమునందు వినియోగమని 'ఆకూత్యా వేదనం కరోతి' ఇత్యాది సూత్రముచే బౌధాయనుఁడు చెప్పియుండెను.

7. మంత్రము : **సేదగ్నిరగ్నీగ్ం రత్యేత్యన్యాన్ । యత్ర వాజీ తనయో వీడుపాణిః । సహస్రపాథా అక్షరా సమేతి, ఇతి ।**

అర్థము : యత్ర=ఏ యగ్ని, యజమానేన ఉపచరితే=యజమానునిచే ఉపచరింపఁబడుచుండఁగా, తనయః=పుత్రుఁడు, వాజీ=అన్నవంతుఁడు, వీడుపాణిః=యాగదానాదులందు దృఢహస్తుఁడు, సహస్రపాథాః=సహస్ర సంఖ్యాకమైన అన్నముతోఁ గూడినవాఁడు నగుచు, అక్షరా=వినాశము లేని జీవనముతో, సమేతి=కూడియుంటున్నాఁడో, సేదగ్నిః=ఆ యుపచరితాగ్నియే, అన్యాన్=ఇతర యజమాన సంబంధులైన, అగ్నీన్=అగ్నులను, అత్యేతి=అతిక్రమించుచున్నాఁడు.

తాత్పర్యము : యజ్ఞకర్త ఏ యగ్నిని సేవించుచుండఁగా నతని తనయుఁడు అన్నవంతుఁడు, యాగ దానాదులందు దృఢహస్తుఁడు, సహస్ర సంఖ్యాకమైన యన్నముతోఁ గూడినవాడు నగుచు వినాశ రహిత జీవనమును కలిగియుంటున్నాఁడో, ఆ యుపచరితాగ్నియే యితర యజమాన సంబంధులైన యగ్నుల నతిక్రమించుచున్నాఁడు. ఇది షష్ఠ ఋక్కు. ఈ మంత్రము ప్రాయణీయేష్టియందు స్విష్టకృదగ్నికి పురోనువాక్య.

8. మంత్రము : **ఆశానాం త్వాశాపాలేభ్యః । చతుర్భ్య అమృతేభ్యః । ఇదం భూతస్యాధ్యక్షేభ్యః । విధేమ హవిషా వయమ్, ఇతి ।**

అర్థము : హే పశో!=ఓ పశూ!, త్వా=నిన్ను, ఆశానామ్=దిక్కులలో, ఆశాపాలేభ్యః=విశిష్ట దిక్కుల పాలకులైన, చతుర్భ్యః అమృతేభ్యః=ఇంద్ర యమ వరుణ సోము లనెడి నలుగురు దేవతలకొఱకు, (సమర్పయామి=సమర్పించుచున్నాను). భూతస్య=ఈ కర్మయందు ప్రాప్తమైన పశువునకు, అధ్యక్షేభ్యః=స్వాములైన దేవతలకొఱకు, వయమ్=మేము, హవిషా=హవిస్సుచేత, ఇదం విధేమ=శీఘ్రముగనే సేవింతుము.

తాత్పర్యము : ఓ యజ్ఞపశూ! దిక్కులలో ముఖ్యములైన ప్రాచ్యాది దిక్కులకు నాలుగింటికి అధిపతులైన యింద్ర యమ వరుణ సోమ దేవతలకు నిన్ను సమర్పించుచున్నాను. ఈ కర్మయందు ప్రాప్తమైన పశువున కధ్యక్షులైన దేవతలకొఱకు మేము హవిస్సుచే శీఘ్రముగనే పరిచర్య చేయుదుము. ఇది అష్టమ ఋక్కు.

9. మంత్రము : **విశ్వా ఆశా మధునా సగ్ంసృజామి । అనమీవా అప ఓషధయో భవన్తు । అయం యజమానో మృధో వ్యస్యతామ్ । అగృభీతాః పశవః సన్తు సర్వే, ఇతి ।**

అర్థము : విశ్వాః ఆశాః=సర్వ దిక్కులను, అహమ్=నేను, మధునా=మధురమైన వృష్ట్యుదకముచే, సంసృజామి=కలుపుచున్నాను. తేన=ఆ కలుపుటచేత, ఆపః=ఉదకములు, ఓషధయః=ఓషధులును, అనమీవాః=రోగరహితములు, భవన్తు=అగుఁగాక. అయం యజమానః=ఈ యజమానుఁడు, మృధః=శత్రువులను, వ్యస్యతామ్=నిరసించుఁగాక, సర్వే పశవః=సర్వ పశువులు, అగృభీతాః=వ్యాఘ్రతస్కరాదులచే గ్రహింపఁబడనివి, సన్తు=అగుఁగాక.

తాత్పర్యము : విశ్వ దిక్కులను నేను మధురమైన వృష్ట్యుదకముచే కలుపుచున్నాను. ఆ కలుపుటచే ఉదకములు, ఓషధులును రోగరహితము లగుఁగాక. ఈ యజమానుఁడును శత్రువులను నిరసించుఁగాక. సర్వపశువులు వ్యాఘ్రతస్కరాదులచే గ్రహింపఁబడకుండుఁగాక. ఈ మంత్ర ద్వయమును యజ్ఞపశువు ఆలంభ్యమాన మగుచుండఁగా యజమానుఁడు జపించవలెను. ఇది నవమ ఋక్కు.

10. మంత్రము : **అగ్నిః సోమో వరుణో మిత్ర ఇన్ద్రః । బృహస్పతిః సవితా యః సహస్రీ । పూషా నో గోభిరవసా**

సరస్వతీ । త్వష్టా రూపాణి సమనక్తు యజ్ఞః, ఇతి ।

అర్థము : అగ్నిః=అగ్ని, సోమః=సోముఁడు, వరుణః=వరుణుఁడు, మిత్రః=మిత్రదేవుఁడు, ఇన్ద్రః=ఇంద్రుఁడు, బృహస్పతిః=బృహస్పతి, యః=ఏ దేవుఁడు, సహస్రీ=సహస్ర సంఖ్యాక రశ్మి యుక్తుఁడో, సః సవితా=ఆ సవిత్రు దేవుఁడు, పూషా=పూషదేవుఁడు,సరస్వతీ=సరస్వతి, (యే దశ దేవాః సన్తి=ఏ పదిమంది దేవతలు కలరో, తేషామ్=వారిలో, ఏకైకః ఏవ=ఒక్కొక్కఁడే,) నః=మాయొక్క, అవసా=రక్షణముకొఱకు, గోభిః=గోవులతో, సమనక్తు=కలుపుఁగాక. త్వష్టా=త్వష్ట దేవుఁడు, రూపాణి= పుత్ర పౌత్రాదుల శరీరములను, సమనక్తు=కలుపుఁగాక.

తాత్పర్యము : అగ్నినుండి త్వష్టదేవివఱకుఁ గల పదిమంది దేవతలలో ఒక్కొక్కరే మా రక్షణమునకై గోవులతోఁ గూడ కలుపుఁగాక. ఆ విధముగ యజ్ఞములతోఁ గూడ కలుపుఁగాక. త్వష్టదేవుఁడు పుత్ర పౌత్రాదుల శరీరములను కూడ కలుపుఁగాక. ఇది దశమ ఋక్కు.

11. మంత్రము : **త్వష్టా రూపాణి దధతీ సరస్వతీ । పూషా భగగ్ం సవితా నో దదాతు । బృహస్పతి ర్దదదిన్ద్రః సహస్రమ్।**

మిత్రో దాతా వరుణః సోమో అగ్నిః (౩) ఇతి ।

కరన్నిష్టమస్యతాం నవ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే పఞ్చమ ప్రపాఠకే తృతీయోఽనువాకః ॥౩ ॥

అర్థము : త్వష్టా=త్వష్టదేవుఁడు, రూపాణి=పుత్ర పౌత్రాది శరీరములను, దదాతు=ఇచ్చుఁగాక, సరస్వతీ=సరస్వతీదేవి, దధతీ భూయాత్=శరీరములను ధరింపఁజేయునది యగుఁగాక. పూషా=పూషదేవుఁడు, సవితా=

సవిత్ర దేవుఁడు, బృహస్పతిశ్చ=బృహస్పతియు, ప్రత్యేకమ్=ప్రత్యేకముగ, నః=మాకొఱకు, భగమ్=సౌభాగ్యమును, దదాతు=ఇచ్చుఁగాక, ఇన్ద్రః=ఇంద్రుఁడు, సహస్రమ్=సహస్ర సంఖ్యాకమైన గోధనాదికమును, దదత్ (దదాతు). మిత్రః=మిత్రదేవుఁడు, వరుణః=వరుణదేవుఁడు, సోమః=సోమదేవుఁడు, అగ్నిః=అగ్నిదేవుఁడు, ఏకైకః=ఒక్కొక్కఁడే, దాతా భవతు=గోధనాది సహస్రమునకు దాత యగుఁగాక.

తాత్పర్యము : ఈ త్వష్టృదేవుఁడు పుత్ర పౌత్రాది శరీరముల నొసఁగుఁగాక. సరస్వతి ఆ శరీరములను ధరింపఁజేయునది యగుఁగాక. పూష సవిత్ర బృహస్పతులలో ఒక్కొక్కరు ప్రత్యేకముగ మాకు సౌభాగ్యము నొసఁగుగాక. ఇంద్రుఁడు సహస్ర సంఖ్యాకమైన గోధనాదికము నొసఁగుఁగాక. మిత్ర వరుణ సోమాగ్నులలో ఒక్కొక్కరు సహస్ర సంఖ్యాక గోధనాదికమునకు దాత యగుఁగాక. ఇది యేకాదశ ఋక్కు. ఈ మంత్రములు రెండు మిత్రవిందేష్టియందు యజ్యానువాక్యలు.

తృతీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే పఞ్చమప్రపాఠకే
చతుర్థో ఽనువాకః

1. మంత్రము : **ఆ నో భర భగమిన్ద్র দ্যুমন্তম్ । নি তে দেষ্ণস্য ধীমহি প্রেকে । ঊর্ব ইব পপ্রথে কামো অস্మে । তমা**

পৃণা বসুপতে বসূনাম্, ఇతి ।

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, ద్యుమన్తమ్=దీపించుచున్న, భగమ్=ధనాది సౌభాగ్యమును, నః=మాకొఱకు, ఆభర=సంపాదించుము. తే=నీయొక్క, దేష్ణస్య=దానముయొక్క, ప్రేకే సతి=అతిశయము ఉండగా, నిధీమహి=అతిరిక్త ధనమును యాగమునకై నీకొఱకు ఉంచుదుము. ఊర్వఇవ=బడబాగ్నివలె, అస్మే కామః=మా కామము(కోరిక), పప్రథే=అధిక మాయెను. వసూనాం వసుపతే!=బహుధనస్వామీ!, తమ్=ఆ కామమును, ఆపృణా=అంతటను పూరించుము.

తాత్పర్యము : ఓ యింద్రా! ప్రకాశించుచున్న ధనాది సౌభాగ్యమును మాకొఱకు సంపాదించుము. నీ దాన మతిశయ మగుచుండగా నతిరిక్త ధనమును యాగార్థము నీకొఱకు ఉంచుదుము. మా కామము బడబాగ్నివలె నధిక మైనది. బహుధనపతీ! ఆ కామము నంతటను పూరించుము. ఇది చతుర్థానువాకమునందు ప్రథమ ఋక్కు.

2. మంత్రము : **ఇమం కామం మన్దయా గోభిరశ్వైः । চন্দ্রবতা রাধসা পপ্রথশ্চ । সুবর্যবো মতিভিস্তুভ্যং বিప্রাः ।**

ఇన్ద্রায় বাহঃ কুশিকাসো অক্রন্, ఇతి ।

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, కామమ్=మా కామమును, గోభిః=గోవులచేత, అశ్వైః=అశ్వములచేతను, మన్దయా(య)=హర్షహేతువునుగాc జేయుము. చన్ద్రవతా=బంగారముతోcగూడిన రాధసా చ=రత్నాది ధనముచేతను, పప్రథ=ప్రఖ్యాతము చేయుము. సువర్యవః=స్వర్గమును కోరుచున్న వారును, విప్రాः=మేధావులునగు, కుశికాసः=విశ్వామిత్రుని పుత్రులు, మతిభిः=స్తోత్రములచే, తుభ్యమ్ ఇన్ద্రాయ=ఇంద్రుcడైన నీకొఱకు, వాహः=వాహనమును, అక్రన్=చేసిరి.

తాత్పర్యము : ఓ యింద్రా! మా యీ కామమును(కోరికను) గవాశ్వములచే హర్షహేతువునుగాc జేయుము. బంగారముతోc గూడియున్న రత్నాది ధనముచేc గూడ ప్రఖ్యాతము చేయుము. అనcగా గవాశ్వముల నిచ్చి సంతోషపఱచుము. హిరణ్య యుక్తమైన రత్నాదుల నిచ్చి మాకోరికను ప్రసిద్ధము చేయు మనియు నర్థము. మేధావులైన విశ్వామిత్రుని కుమారులు స్వర్గమును కోరుచున్నవారై స్తోత్రములచే నింద్రుcడైన నీకొఱకు వాహనముగాc జేసిరి. వారిస్తుతియే యింద్రాగమన హేతు వగుటవలన వాహనమని యర్థము. ఇది ద్వితీయ ఋక్కు. ఈ మంత్రద్వయము ఐంద్రకర్మయందు ద్రష్టవ్యము.

3. మంత్రము : **ఇన্দ্রস্য নু বীর্যাణি প্রবোచম্ । যানি চকার প্রথমানি বజ্রী (ం) । অহন্নহিমন্বপ স্ততর্দ ।**

প্র বক্ষণা অভিনত্পর্বতানাম্, ఇతి ।

అర్థము : వజ్రీ=వజ్రహస్తుఁడైన యింద్రుఁడు, ప్రథమాని=ముఖ్యములైన, యాని వీర్యాణి=ఏ శౌర్యములను, చకార=చేసెనో, ఇన్ద్రస్య=ఇంద్రసంబంధములైన, తాని=ఆ శౌర్యములను, ను=శీఘ్రముగ, ప్రవోచమ్ (ప్రవక్ష్యామీతి విద్యారణ్యమ్.) ప్రకర్షముగ చెప్పఁగలను. అహిమ్=వృత్రనామకుఁడైన యసురుని, అహన్=సంహరించెను. అను=తదనంతరము, అపః=మేఘస్థితములైన ఉదకములను, తతర్ద=మేఘభేదముచే భూమియందు వ్యాపింపఁజేసెను. అథ=అటుపిమ్మట, పర్వతానామ్=పర్వతములయొక్క, వక్షణాః=ఱొక్కలను, అభినత్=భేదించెను.

తాత్పర్యము : వజ్రాయుధమును ధరించిన యింద్రుఁడు చేసిన ముఖ్య శౌర్యములను చెప్పఁగలను. ప్రథమమున ఇంద్రుఁడు వృత్రాసురుని సంహరించెను. తదనంతరము మేఘస్థితములైన జలములను మేఘమును భేదించి పృథివియందు వ్యాపింపఁజేసెను. అటుపిమ్మట పర్వతముల ఱొక్కలను ఛేదించెను. ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము : **అహన్నహిం పర్వతే శిశ్రియాణమ్ । త్వష్టా కస్మై వజ్రగ్ం స్వర్యం తతక్ష । వాశ్రా ఇవ ధేనవః స్యన్దమానాః । అఞ్జః సముద్ర మవజగ్మురాపః, ఇతి ।**

అర్థము : పర్వతే=పర్వత సమానమైనమేఘమునందు, శిశ్రియాణమ్=ఆశ్రయించియున్న, అహిమ్=అహి నామకుఁడైన యసురుని, ఇన్ద్రః=ఇంద్రుఁడు, అహన్=సంహరించెను. త్వష్టా=త్వష్టృదేవుఁడు, అస్మై=ఈ యింద్రునికొఱకు, స్వర్యమ్=స్వర్గమునకు హితమైన, వజ్రమ్=వజ్రాయుధమును, తతక్ష=తీక్ష్ణవంతము (పదను కలదానినిగా) చేసెను. (తతః=జల నిరోధక శత్రువు సంహరించఁబడిన యనంతరము,) వాశ్రాః ధేనవః ఇవ=వత్సమును పిలుచుటకై శబ్దము చేయుచున్న (అఱచుచున్న) ధేనువులవలె, స్యన్దమానాః=స్రవించుచున్న, ఆపః=ఉదకములు, అఞ్జః=సమంజసముగ, సముద్రమ్=సముద్ర సమాన భూప్రదేశమును, అవజగ్ముః=పొందినవి.

తాత్పర్యము : ఇంద్రుఁడు పర్వత సమానమైన మేఘమునం దాశ్రయించియున్న జల నిరోధకుఁడైన అహి నామకాసురుని సంహరించెను. త్వష్టృదేవుఁ డీ యింద్రునికొఱకు స్వర్గ హితమైన వజ్రాయుధమును తీక్ష్ణము చేసెను. జలనిరోధకుఁడైన యసురుని సంహరించిన యనంతరము స్రవించుచున్న జలములు వత్సమును పిలుచుటకై యఱచుచు క్షీరమును స్రవించుచున్న ధేనువులవలె సముద్ర సమాన భూప్రదేశమును పొందినవి. ఇది చతుర్థ ఋక్కు.

5. మంత్రము : **వృషాయమాణో వృణీత సోమమ్ । త్రికద్రుకేష్వపిబత్సుతస్య । ఆసాయకం మఘవాఽఽదత్త వజ్రమ్ । అహన్నేనం ప్రథమజా మహీనామ్ (౨), ఇతి ।**

అర్థము : వృషాయమాణః=వృషభమువలె బలవంతుఁడైన యింద్రుఁడు, సోమమ్=సోమరసమును, అవృణీత=వరించెను. తతః=అనంతరము, త్రికద్రుకేషు=జ్యోతిర్గౌరాయు రిత్యాది త్రికద్రుక నామకములైన యజ్ఞములందు, సుతస్య=అభిషుతమైన సోమముయొక్క, రసమ్=రసమును, అపిబత్=త్రాగెను. తథా=ఆ విధముగ,

మఘవా = ఇంద్రుఁడు, సాయకమ్ =బాణమువలె తీక్ష్ణమైన వజ్రాయుధమును, ఆదత్త =స్వీకరించెను. ఆదాయ చ =తీసికొనియు, అహీనామ్ =శత్రువులలో, ప్రథమజామ్ (జమ్) =ప్రథమమున పుట్టిన, ఏనమ్ =ఈ వృత్రుని, అహన్ =సంహరించెను.

తాత్పర్యము : లేఁతపచ్చికను తినఁగోరుచున్న వృషభమువలె బలవంతుఁడైన యింద్రుఁడు దేవతలు త్రాగుటకై సోమరసమును కోరెను. అనంతర మతఁడు జ్యోతిర్గోరాయు రిత్యాదులైన త్రికద్రుక నామకములైన యజ్ఞములందు అభిషుతమైన సోమరసమును త్రాగెను. అనంతరమా యింద్రుఁడు బాణమువలె తీక్ష్ణమైన వజ్రాయుధమును తీసికొనెను. తీసికొనియు శత్రువులలో ప్రథమమున జనించిన వృత్రాసురుని సంహరించెను. ఇది పంచమ ఋక్కు.

6. మంత్రము : **యదిన్ద్రాహన్ప్రథమజా మహీనామ్ । ఆన్మాయినా మమినాః ప్రోత మాయాః । ఆత్సూర్యం జనయన్ద్యా ముషాసమ్ । తాదీక్నా శత్రూన్న కిలా కవివిత్సే, ఇతి ।**

అర్థము : హే ఇన్ద్ర! =ఓ యింద్రా!, యత్ =ఎప్పుడు, త్వమ్ =నీవు, అహీనామ్ =శత్రువులలో, ప్రథమజామ్ =ప్రథమమున పుట్టిన వృత్రుని, అహన్ =వధించితివో, ఆత్ =అనంతరము, మాయినామ్ =మాయా యుక్తులైన యసురులయొక్క, మాయాః =మాయలను, ఉత =లేదా, సర్వాః అపి మాయాః =సర్వ మాయలను కూడ, ప్రామినాః =ప్రకర్షముగ నశింపఁజేసితివో, ఆత్ =అనంతరము, సూర్యమ్ =సూర్యుని, జనయన్ =పుట్టించుచు, తథా =ఆ విధముగ, ఉషాసం ద్యాం జనయన్ =ఉషఃకాలమును దీప్తముగాఁ జేయుచు, వర్తసే =ఉంటున్నవో, తాదీక్నా శత్రూన్ =అటువంటి శత్రువులను, కదాచిదపి =ఒకప్పుడును, నా ఉ వివిత్సే కిల =అన్నివిధములను పొందలేదు కదా?

తాత్పర్యము : ఓ యింద్రా! శత్రువులలో ప్రథమమున పుట్టిన వృత్రాసురుని వధించితివి. అనంతరము మాయావులైన యసురులయొక్క మాయలను, లేదా - సర్వమాయలను నశింపఁజేసితివి. అనంతరము సూర్యుని పుట్టించుచు నుషఃకాలమును దీప్తిమంతముగఁజేయుచు నుంటివి. అటువంటి శత్రువులను ఒకప్పుడును నీవు పొందలేదు కదా! ఇది షష్ఠ ఋక్కు.

7. మంత్రము : **అహన్వ్రత్రం వృత్రతరం వ్యంసమ్ । ఇన్ద్రో వజ్రేణ మహతా వధేన । స్కన్ధాంసీవ కులిశేనా వివృక్ణా । అహిః శయత ఉపపృక్పృథివ్యామ్ ।**

అర్థము : అయమ్ ఇన్ద్రః =ఈ ఇంద్రుఁడు, మహతా =ప్రౌఢమైన, వధేన =వధసాధనమైన, వజ్రేణ =వజ్రాయుధముచే, వృత్రతరమ్ =అతిశయముగ లోకత్రయము నావరించువాఁడును, వ్యంసమ్ =ఛేదనముచే అంసరహితుఁడునగు, వృత్రమ్ =వృత్రుని, అహన్ =వధించెను. (తతః =అనంతరము,) అయమ్ అహిః =ఈ వృత్రాసురుఁడు, పృథివ్యామ్ =భూమియందు, ఉపపృక్ =సంయుక్తుఁడై, కులిశేనా (న) =గొడ్డలిచే, వివృక్ణా (ని) =విశేషముగ ఛేదించఁబడిన వృక్షముయొక్క స్కంధములవలె, శయత =పడియుండెను.

తాత్పర్యము : ఈ యింద్రుcడు ప్రౌఢమును, వధసాధనమునగు వజ్రాయుధముచే వృత్రాసురుని వధించెను. ఆ వృత్రుcడు అతిశయముగ లోకత్రయము నావరించువాcడు. ఈ విషయము 'స ఇమాంల్లోకా నవృణోత్' అను బ్రాహ్మణమువలన స్పష్టమగుచున్నది. ఛేదించుటచే నతc డంసరహితుcడు (మూcపు లేనివాcడు). ఆ విధముగ నింద్రునిచే కొట్టcబడినవాc డగుచు గొడ్డలిచే ఛేదించcబడిన వృక్షస్కంధములవలె భూమియందు పడి అంటుకొనియుండెను. ఇది సప్తమ ఋక్కు.

8. మంత్రము : **అయోధ్యేవ దుర్మద ఆ హి జుహ్వే । మహావీరం తు విబాధ మృజీషమ్ (౩) । నాతారీరస్య సమృతిం వధానామ్ । సగ్ంరుజానాः పిపిష ఇన్ద్రశత్రుः, ఇతి ।**

అర్థము : దుర్మదः=మదాంధుcడైన వృత్రుcడు, మహావీరమ్=శూరులలో నత్యంత శూరుcడును, విబాధమ్=బాధారహితుcడును, ఋజీషమ్=సోమసంబంధియునగు నింద్రుని, అయోధ్యేవ=యుద్ధము చేయుట కశక్తుడువలె ,ఆజుహ్వే హి=యుద్ధమునకై యాహ్వానించెను కదా!, ఇన్ద్రశత్రుः=అటువంటి యింద్రునకే శత్రువైన వృత్రాసురుcడు, అస్య=ఈ యింద్రునియొక్క, వధానామ్=వధలయొక్క సమృతిమ్=సంగమమును, నాతారీः=పొందలేదు. ఇంద్రుని సంహరించుటకై శక్తుcడు కాలేదని యర్థము. రుజానాः=భంగమును పొందిన స్వకీయ సేనలనే, సంపిపిషే= చూర్ణముగాc జేసెను.

తాత్పర్యము : మదాంధుcడైన వృత్రాసురుcడు యుద్ధము చేయుటకు శక్తి లేనివాcడు వ్యర్థముగ యుద్ధమునకై గర్జనము చేయువిధముగ యుద్ధమునకై యింద్రు నాహ్వానించెనcట!ఇంద్రుcడు శూరులలోనే శూరుcడు. బాధారహితుcడు. సోమసంబంధి. అనcగా-సోమమును గూడ భక్షించువాcడు కనుక సోమరూపుcడని యర్థము. అటువంటి యింద్రుcనకు శత్రువైన వృత్రుcడు ఈ యింద్రుని సంహరించుటకు శక్తుcడు కాకపోయెను. అంతియ కాక ఆ వృత్రుcడు హతుcడై క్రిందపడినప్పుడు తత్సమీపవర్తులైన తనసేనలోని శూరులనే చూర్ణముగాc జేసెను. ఇది అష్టమ ఋక్కు. ''ఇన్ద్రస్య తు వీర్యాణి'' అను ఋక్కునుండి ఆఱు ఋక్కులు నిష్కేవల్యశస్త్రమందంతర్భావనీయములు.

9. మంత్రము : **విశ్వో విహాయా అరతిः । వసుర్ధే హస్తే దక్షిణే । తరణిర్న శిశ్రథత్ । అవస్యయా న శిశ్రథత్ । విశ్వస్మా ఇదిషుధ్యసే । దేవత్రా హవ్యమూహిషే । విశ్వస్మా ఇత్సుకృతే వారమృణ్వతి । అగ్నిర్ద్వారా వ్యృణ్వతి (౪), ఇతి ।**

అర్థము : అయమ్ అగ్నిः=ఈ యగ్ని, విశ్వः=విశ్వాత్మకుcడు. విహాయాः=విశిష్టగతి యుక్తుcడు. అరతిः=ఉపరతి రహితుcడు. వసుः=నివాస హేతువు. తాదృశः అయమగ్నిः=అటువంటి యీ యగ్ని, దక్షిణే హస్తే=బ్రాహ్మణునియొక్క దక్షిణ హస్తమునందు, దధే=ధరించcబడినవాc డాయెను. తరణిः= దుఃఖములనుండి తరింపcజేయువాcడు. న శిశ్రథత్=శిథిలుcడు కాcడు. అవస్యయా=హవిర్లక్షణమైన అన్నమునందలి యిచ్ఛచే,

న శిథిలఁడు కాఁడు. హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు, విశ్వాసై్మ ఇత్=సర్వజగత్తుకొఱకే, ఇషుధ్యసే=ఈశ్వరుఁడ వగుచున్నావు. దేవత్రా=సర్వదేవతలందు, హవ్యమ్ ఊహిషే=మా హవిస్సును వహించుచున్నావు. విశ్వాసై్మ సుకృతే ఇత్=సమస్త పుణ్యకృత్తుకొఱకుఁ గూడ, వారమ్=స్వర్గద్వారమును, ఋణ్వతి=తొలఁగించుచుండఁగా, అగ్నిః=అగ్ని, ద్వారా=స్వర్గద్వారమును, వ్యృణ్వతి=తెఱచుచున్నాఁడు.

తాత్పర్యము : ఈ యగ్ని విశ్వేత్యాది విశేషణ విశిష్టఁడు. సమస్త పుణ్యవంతునికొఱకు మూసియుంచఁబడిన స్వర్గద్వారమును తెఱచుచున్నాఁడు. హవిస్సును వహించుటకై మాటిమాటికి వచ్చుటయందు ఉపరతి (నిలుపదల) లేనివాఁడు. బ్రాహ్మణుని దక్షిణ హస్తమునం దుండువాఁడు. కనుకనే ''బ్రాహ్మణస్య దక్షిణే హస్తే హోతవ్యమ్''- 'బ్రాహ్మణుని దక్షిణ హస్తమునందు హోమము చేయవలయునని' శ్రుతి చెప్పినది. హవిర్లక్షణమైన అన్నమునందలి యిచ్ఛచే మాటిమాటికి అభివృద్ధి కలవాఁడే యగును కాని, శిథిలఁడు కాఁడు. ఓ యగ్నీ! సర్వదేవతలయందు మా హవిస్సును వహించుచున్నావు. సర్వజగత్తును రక్షించుటకై సమర్థఁడ వగుచున్నావు. ఇషుధ్యసే. 'ఇషుధ- ఐశ్వర్యే' అను ధాతువునుండి 'ఇషుధ్యసే' అను క్రియాపద మేర్పడినది. ఇది నవమ ఋక్కు.

10. మంత్రము :**ఉదుజ్జిహానో అభికామ మీరయన్। ప్రపృఞ్చన్విశ్వా భువనాని పూర్వథా। ఆ కేతునా సుషమిద్ధో యజిష్ఠః। కామం నో అగ్నే అభిహర్య దిగ్భ్యః, ఇతి।**

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, సుషమిద్ధః=అత్యంతము దీపించిన వాఁడవును, యజిష్ఠః=అతిశయముగ యజించు (యాగముచేయు) వాఁడవునగు, త్వమ్=నీవు, ఉదుజ్జిహానః=అత్యంతము ఊర్ధ్వభాగమునకుఁ బోవుచు, అభికామమ్=అభిమతమైన యిష్టమును, ఈరయన్=ప్రేరణచేయుచు, విశ్వా(ని) భువనాని=సమస్త లోకములను, పూర్వథా=యథాపూర్వము, కేతునా=స్వకీయ ధూమముచే, ప్రపృఞ్చన్=ప్రకర్షముగ కలుపుచు, దిగ్భ్యః=దిక్కులనుండి, నః=మాయొక్క, కామమభి=ఇష్టమైన యర్థమును, అభిహర్య=సంపాదించుము.

తాత్పర్యము : ఓ యగ్నీ! అధికముగ దీపించినవాఁడవును, అతిశయముగ యజించువాఁడవునగు నీవు అత్యంతము ఊర్ధ్వభాగమునకుఁ బోవుచు నభిమతమును ప్రేరణ చేయుచు, సమస్త లోకములను స్వకీయ ధూమముతో గలుపుచును, దిక్కులనుండి మా యభిమతమును సంపాదించుము. ఇది దశమ ఋక్కు.

11. మంత్రము :**జుషాణో హవ్యమమృతేషు దూధ్యః। ఆ నో రయిం బహులాం గోమతీమిషమ్। నిధేహి యక్షదమృతేషు భూషన్, ఇతి।**

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, (త్వమ్=నీవు,) హవ్యమ్=అస్మదీయ హవిస్సును, జుషాణః=సేవించుచు, అమృతేషు=దేవతలవిషయమున, దూధ్యః=యాగరహితుఁడైన పురుషునినుండి, ఆ(నీయ)=తెచ్చి, నః=మాకు, రయిమ్=ధనమును, బహులామ్=గొప్పదైన, గోమతీమ్=గోవులతోఁ గూడిన, ఇషమ్=అన్నమును,

నిధేహి=ఎక్కువగ సంపాదించుము. అస్మదీయః యజమానస్తు=మా యజమానుcడైతే, అమ్యతేషు=దేవతలందు, భూషన్=స్వాత్మ నలంకరించుకొనుచు, యక్షత్=యాగము చేయcగలcడు.

తాత్పర్యము : ఓ యగ్నీ! మా హవిస్సును సేవించుచు దేవతలందు భక్తిరహితుcడై యాగము చేయని పురుషునినుండి ధనమును, గోవులతోc గూడిన యన్నమును తెచ్చిఅధికముగ మా కొసcగుము. మా యజమానుcడైతే దేవతలలో స్వాత్మ నలంకరించుకొనుచు (తనకు దేవత్వమును కోరుచు) నీ వొసcగిన ధనాదికముచే యాగము చేయcగలcడు. ఇది యేకాదశ ఋక్కు. ఈ మంత్ర త్రయము నాగ్నేయ కర్మయందు చూడవలెను.

12. మంత్రము :**అశ్వినా యజ్ఞమాగతమ్ । దాశుషః పురుదగ్ంససా । పూషా రక్షతు నో రయిమ్ (ఋ), ఇతి ।**

అర్థము : హే అశ్వినా(నౌ)!=ఓ యశ్వినీదేవతలారా!, యువామ్=మీరు, పురుదంససా=భూరికర్మలు కలవారగుచు, దాశుషః=హవిస్సు నొసcగు యజమానునియొక్క, యజ్ఞమ్=యజ్ఞమును గూర్చి, ఆగతమ్=రండు. పూషా=పూషదేవుcడు, నః=మాకొఱకు, రయిమ్=ధనమును, రక్షతు=రక్షించుcగాక.

తాత్పర్యము : ఓ యశ్వినీ దేవతలారా! మీరు భూరికర్మలు కలవారగుచు హవిస్సు నొసcగు యజమానుని యజ్ఞమునకు రండు. పూషదేవుcడు మాకొరకు ధనమును రక్షించుcగాక. ఇది ద్వాదశ ఋక్కు.

13. మంత్రము :**ఇమం యజ్ఞమశ్వినా వర్ధయన్తా । ఇమౌ రయిం యజమానాయ ధత్తమ్ । ఇమౌ పశూన్రక్షతాం విశ్వతో నః । పూషా నః పాతు సదమప్రయుచ్ఛన్, ఇతి ।**

అర్థము : హే అశ్వినా!=ఓ యశ్వినీ దేవతలారా!, ఇమం యజ్ఞమ్=ఈ మా యజ్ఞమును, వర్ధయన్తా(న్తౌ)=వృద్ధి నొందించుచున్నవారై, ఇమౌ యువామ్=ఈ మీరు, యజమానాయ=యజమానునికొఱకు, రయిమ్=ధనమును, ధత్తమ్=సంపాదించుcడు. ఇమౌ=ఈ మీరు, నః=మాయొక్క పశూన్=పశువులను, విశ్వతః=అంతటనుండి (సమస్త భయమునుండి), రక్షతామ్=పాలింతురు గాక. పూషా=పూషదేవుcడు, అప్రయుచ్ఛన్=ప్రమాదమును చేయనివాcడగుచు, నః=మాయొక్క, సదమ్=సదస్థానమును, పాతు=రక్షించుcగాక.

తాత్పర్యము : ఓ యశ్వినీదేవతలారా! ఈ మా యజ్ఞమును వృద్ధి నొందించుచున్నవారై మీరు యజమానునికొఱకు ధనమును సంపాదించుcడు. ఈ మీరు మా పశువులను సమస్త భయమునుండి పాలించుcడు. ఈ పూషదేవుcడు ప్రమాదమును కలుగcజేయనివాcడై మా సదస్థానమును రక్షించుcగాక. ఈ రెండు ఋక్కులు ''అశ్విభ్యాం పూష్ణో పురోడాశం ద్వాదశకపాలం నిర్వపతి'' అను శ్రుతి విధించిన హవిస్సునకు యాజ్యానువాక్యలు.

14. మంత్రము :**ప్ర తే మహే సరస్వతి । సుభగే వాజినీవతి । సత్యవాచే భరే మతిమ్, ఇతి ।**

అర్థము : హే సుభగే!=ఓ సౌభాగ్యవతీ!, హే వాజినీవతి!=ఓ యశ్వవతీ!, హే మహే!=ఓ మహనీయురాలా!, హే సరస్వతి!=ఓ సరస్వతీ!, సత్యవాచే=అనృతవాక్య రహితవైన, తే=నీకొఱకు, మతిమ్=మదీయ స్తుతిని, ప్రభరే=సంపాదించుచున్నాను.

తాత్పర్యము : ఓ సరస్వతీ! నీవు సౌభాగ్యవతివి, అశ్వయుక్తవు, మహనీయురాలవును. అనృతవాక్య రహితమైన అటువంటి నీకొఱకు నేను స్తుతిని చేయుచున్నాను. ఇది చతుర్దశ ఋక్కు.

15. మంత్రము :ఇదం తే హవ్యం ఘృతవత్సరస్వతి । సత్యవాచే ప్రభరేమా హవీగ్ంషి । ఇమాని తే దురితా సౌభగాని ।

తేభిర్వయగ్ం సుభగాసః స్యామ (౬), ఇతి ।

వజ్రిహీనామృజీషం వ్యృణ్వతి రక్షతు నో రయిగ్ం సౌభగాన్యేకం చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే పఞ్చమప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥ ౪ ॥

అర్థము : హే సరస్వతి!=ఓ సరస్వతీ!, తే=నీకొఱకు, ఘృతవత్=ఘృతయుక్తమైన ఇదం హవ్యమ్=ఈ హవిస్సు, (అస్మాభిః=మాచే, సంపాదితమ్=సంపాదించఁబడినది.) సత్యవాచే=అనృతవాక్య రహితయైన, తస్యై=ఆ సరస్వతికొఱకు, ఇమాని హవీంషి=ఈ హవిస్సులను, ప్రభరేమా=ప్రకర్షముగ సమర్పించుచున్నాము. హే సరస్వతి!=ఓ సరస్వతీ!, ఇమాని దురితాని=మేము చేసిన యీ పాపములు, త్వత్ప్రసాదాత్=నీ యనుగ్రహమువలన, సౌభగాని=సుకృతములుగా, సంపన్నాని=సంపన్నము లైనవి. తేభిః(తైః)=ఆ సుకృతములచే, వయమ్=మేము, సుభగాసః=సౌభాగ్యయుక్తులము, స్యామ=అగుదుము గాక.

తాత్పర్యము : ఓ సరస్వతీ దేవీ! నీకొఱకు ఘృతయుక్తములైన యీ హవిస్సులు మాచే సంపాదించఁబడినవి. సత్యవచనయైన యీ సరస్వతికొఱకు మేము సంపాదించిన హవిస్సులను ప్రకర్షముగ సమర్పించుచున్నాము. ఓ సరస్వతీ దేవీ! మేము చేసిన యీ పాపములు నీ యనుగ్రహమువలన సుకృతములుగా సంపన్నము లైనవి. ఆ సుకృతములచే మేము సౌభాగ్య యుక్తుల మగుదుము గాక. ఇది పంచదశ ఋక్కు. ఈ రెండు ఋక్కులు ''సరస్వతే సత్యవాచే చరుమ్'' అను శ్రుతి విధించిన హవిస్సునకు యాజ్యానువాక్యలు.

చతుర్థానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే పఞ్చమప్రపాఠకే

పంచమోఽనువాకః

1. మంత్రము : **యజ్ఞో రాయో యజ్ఞ ఈశే వసూనామ్ । యజ్ఞః సస్యానాముత సుక్షితీనామ్ । యజ్ఞ ఇష్టః పూర్వచితిం దధాతు । యజ్ఞో బ్రహ్మణ్వాగ్ం అపేతు దేవాన్, ఇతి ।**

అర్థము : యజ్ఞః=యజ్ఞస్వామియైన దేవుఁడు, రాయః=మణిముక్తాది ధనమునకు, ఈశే=స్వామి యగుచున్నాఁడు. యజ్ఞస్వామి, వసూనామ్=నివాస హేతువులైన గృహములకు, ఈశే=స్వామి యగుచున్నాఁడు. యజ్ఞః, సస్యానామ్=వ్రీహ్యాద్యోషధులకు, ఈశే. ఉత=మఱియు, సుక్షితీనామ్=శోభనభూములకు, ఈశే. ఇష్టః యజ్ఞః=అనుష్ఠించఁబడిన యజ్ఞము, పూర్వచితిమ్=స్వర్గమును, దధాతు=సంపాదించుఁగాక. బ్రహ్మణ్వాన్=మంత్రయుక్తమైన, యజ్ఞః=యజ్ఞము, దేవాన్=దేవతలను, అపేతు=పొందుఁగాక.

తాత్పర్యము : యజ్ఞస్వామి మణిముక్తాది ధనమునకు, నివాస హేతువులైన గృహములకు, వ్రీహ్యాద్యోషధులకు, శోభన భూములకును స్వామి యగుచున్నాఁడు. పంచమానువాకమునందు ఇది ప్రథమ ఋక్కు.

2. మంత్రము : **అయం యజ్ఞో వర్ధతాం గోభిరశ్వైః । ఇయం వేదిః స్వపత్యా సువీరా । ఇదం బర్హిరతి బర్హీగ్ంష్యన్యా । ఇమం యజ్ఞం విశ్వే అవన్తు దేవాః, ఇతి ।**

అర్థము : అయం యజ్ఞః=ఈ యజ్ఞము, గోభిః అశ్వైఃగోవులతోను అశ్వములతోను, వర్ధతామ్=వృద్ధి నొందించుఁగాక. ఇయం వేదిః=ఈ యజ్ఞ సంబంధినియగు వేది, స్వపత్యా=శోభన పుత్రప్రదయు, సువీరా=శోభన భృత్యప్రదయు, అస్తు=అగుఁగాక. ఇదం బర్హిః=ఈవేదియం దాస్తీర్ణమైన బర్హిస్సు, అన్యాన్ బర్హీన్=ఇతర యజమానసంబంధులైన బర్హిస్సులను, అతిక్రామతు=అతిక్రమించుఁగాక. ఇమం యజ్ఞమ్=ఈ యజ్ఞమును, విశ్వే దేవాఃవిశ్వేదేవ దేవతలు, అవన్తు=రక్షింతురు గాక.

తాత్పర్యము : మే మనుష్ఠించుచున్న యీ యజ్ఞము గోవులతోను, అశ్వములతోను కూడ వృద్ధి నొందుఁగాక. యజ్ఞసంబంధినియైన యీ వేది శోభన పుత్ర ప్రదయు, శోభన భృత్య ప్రదయు నగుఁగాక. వేదియందు పఱచఁబడిన యీ బర్హిస్సు ఇతర యజమాన సంబంధులైన బర్హిస్సుల నతిక్రమించుఁగాక. ఇది ద్వితీయ ఋక్కు. ఈ రెండు ఋక్కులు దివిశ్యేనీనామకములైన యిష్టులందు 'యజ్ఞాయ చరుమ్' అను శ్రుతి విధించిన హవిస్సునకు యాజ్యానువాక్యలు.

3. మంత్రము : **భగ ఏవ భగవాగ్ం అస్తు దేవాః । తేన వయం భగవన్తః స్యామ (ం)। తం త్వా భగ సర్వ ఇజ్జోహవీమి। స నో భగపుర ఏతా భవేహ, ఇతి ।**

అర్థము : హే దేవాః!=ఓ దేవతలారా!, భగః ఏవ=భగ నామక దేవుఁడే, భగవాన్=సౌభాగ్యవంతుఁడు, అస్తు=అగుఁగాక. తేన=ఆ దేవునిచే, వయమ్=మేము, భగవన్తః=సౌభాగ్యవంతులము, స్యామ=అగుదుము గాక. హే భగ!=ఓ భగదేవా!, తం త్వా=అటువంటి నిన్ను, సర్వ ఇత్=సర్వమే, జోహవీమి=ఆహ్వానించుచున్నాను. హే భగ!=ఓ భగదేవా!, ఇహ=ఈ కర్మయందు, నః=మాయొక్క, పురఃఎదుట, ఏతా=వెళ్లువాఁడ వగుము.

తాత్పర్యము : ఓ దేవతలారా! భగ నామక దేవుఁడే సౌభాగ్యవంతుఁడగుఁగాక. ఆ దేవునిచేత మే మందఱము సౌభాగ్యవంతుల మగుదుము గాక. ఓ భగదేవా! అటువంటి నిన్ను సర్వమునందే యాహ్వానించుచున్నాను. ఓ భగదేవా! నీవు ఈ కర్మయందు మాయెదుట పోవువాఁడ వగుము. ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము : భగ ప్రణేతర్భగ సత్యరాధః। భగేమాం ధియముదవ దదన్నః। భగ ప్రణో జనయ గోభిరశ్వైః। భగ ప్ర నృభిర్నృవన్తః స్యామ, ఇతి।

అర్థము : హే ప్రణేతః!=ప్రకర్షముగఁ గొనిపోవుటకు సమర్థుఁడవైన, హే భగ!=ఓ భగదేవా!, హే సత్యరాధః!=సత్యధనుఁడవైన, హే భగ!=ఓ భగదేవా!, నః=మాకొఱకు, (ధనం దేహి=ధనము నొసఁగుము). హే భగ!, నః=మాకొఱకు, ఇమాం ధియమ్=కర్మానుష్ఠాన బుద్ధిని, దదన్=ఇచ్చుచు, ఉదవ=ఉత్కర్షముగ రక్షించుము. హే భగ!=ఓ భగదేవా!, నః=మమ్ము, గోభిఃగోవులతోను, అశ్వైఃఅశ్వములతోను, ప్రజనయ= కూడినవారినిగాఁ జేయుము. (ప్రజనయ='తద్యుక్తాన్ కుర్విత్యర్థః' ఇతి విద్యారణ్యమ్.) హే భగ!, (త్వత్ప్రసాదాత్=నీ యనుగ్రహమువలన,) వయమ్=మేము, నృభిఃపుత్ర పౌత్రాది పురుషులచే, నృవన్తః= పురుషవంతులము, స్యామ=అగుదుము గాక.

తాత్పర్యము : ప్రకర్షముగనేతృత్వమును వహించుటకు నేర్పరివైన యో భగదేవా! మమ్ము ఈ కర్మయందు తీసికొనిపొమ్ము. సత్యవచనుఁడవైన యో భగదేవా! మాకు ధనము నొసఁగుము. మాకు కర్మానుష్ఠానబుద్ధి నొసఁగుచు రక్షించుము. మమ్ము గవాశ్వ యుక్తులనుగాఁ జేయుము. నీ యనుగ్రహమువలన మేము పుత్ర పౌత్రాది పురుషులతో పురుషవంతుల మగుదుము గాక. ఇది చతుర్థ ఋక్కు. ఈ మంత్రద్వయము 'భగాయ చరుం వావాతాయై గృహే' అను శ్రుతి విధించిన కర్మయందు ద్రష్టవ్యము.

5. మంత్రము : శశ్వతీః సమా ఉపయన్తి లోకాః। శశ్వతీః సమా ఉపయన్త్యాపః। ఇష్టం పూర్తగ్ం శశ్వతీనాగ్ం సమానాగ్ం శాశ్వతేన। హవిష్మన్తో వన్దమానా లోకం పరమారురోహ (౨), ఇతి।

అర్థము : లోకాఃజనులు (సర్వ ప్రాణులు), శశ్వతీఃనిరంతరము ఉంటున్న, సమాఃసంవత్సరములను, ఉపయన్తిపొందుచున్నారు. ఆపఃఉదకములు, శశ్వతీఃసమాఃఉపయన్తినిరంతరము ప్రవహించుచున్నవి. శాశ్వతీనాం సమానామ్=నిరంతరము ఉండునట్టి సంవత్సరముల సంబంధియైన, ఇష్టమ్=శ్రౌతకర్మ, పూర్తమ్=స్మార్తకర్మయు, ప్రవర్తతామ్=ప్రవర్తించుఁగాక. తేన శాశ్వతేన హవిషా=నిరంతరము అనుష్ఠితమైన

హవిస్సుచే, ఇష్ట్వా=దేవుని యజించి, అనన్తమ్=వినాశ రహితమును, పరమ్=ఉత్కృష్టమునైన, లోకమ్=లోకమును, ఆరురోహ=పురుషుc డారోహించుచున్నాcడు.

తాత్పర్యము : సర్వప్రాణులు నిరంతరము ఉంటున్న సంవత్సరములను పొందుచున్నారు. ఒక సంవత్సర మతీతమైనను మఱల మఱియొక సంవత్సరమును పొందుచున్నారు. ఆ విధముగనే ఉదకములు నిరంతరము ప్రవహించుచున్నవి. ఈ దృష్టాంతములవలెనే నిరంతరము ఉండునట్టి సంవత్సరముల సంబంధులైన శ్రౌత స్మార్త కర్మలు ప్రవర్తించుcగాక. కర్మానుష్ఠాన మవిచ్ఛిన్నముగ నుండుc గాక యని యర్థము. ఆ నిరంతరానుష్ఠిత హవిస్సుచే దేవుని యజించి వినాశ రహితమైన యుత్కృష్ట లోకమును పురుషుc డారోహించుచున్నాcడు. కృష్యాది ఫలమువలె శ్రౌత స్మార్త కర్మఫలము శీఘ్రముగ నశించదు. చిరకాల మనుభవించcదగినది. ఈ ఋక్కునందు దేవతాభివ్యక్తి లేదు కనుక 'అనిరుక్తః ప్రజాపతిః' అని చెప్పిన విధముగ ప్రాజాపత్య కర్మయం దీ ఋక్కు చూడcదగినది. ఇది పంచమ ఋక్కు.

6. మంత్రము : ఇయమేవ సా యా ప్రథమా వ్యౌచ్ఛత్ । సా రూపాణి కురుతే పఞ్చ దేవీ, ఇతి ।

అర్థము : యా=ఏ ఉషోదేవి, ప్రథమా=సృష్ట్యుపక్రమమున మొదటిదిగా, వ్యౌచ్ఛత్=ఉదయించెనో, ఇయమేవ సా=ఆ యీ దేవియే, (సూర్యోదయాత్ పూర్వకాలరూపా ఉషా ప్రాదుర్భవతి=సూర్యోదయకాలమున కంటె పూర్వకాల రూపయైన ఉషస్సుగా ప్రాదుర్భవించుచున్నది.) సా దేవీ=ఆ దేవి, (ఏకైవ సతీ=ఒక్కర్తెయే యగుచు, పఞ్చ రూపాణి=ఐదు ఋతువులను, కురుతే=చేయుచున్నది.

తాత్పర్యము : సృష్ట్యుపక్రమమునందు ఉదయించిన ఉషోదేవత యిప్పుడు సూర్యోదయకాలమునకంటె పూర్వము ఉషోరూపముగ ప్రాదుర్భవించుచున్నది. ఆ యుషోదేవి యొక్కర్తెయే యగుచు ఐదు ఋతువులను (లేదా ఐదు రూపములను) చేయుచున్నది. ఇది షష్ఠ ఋక్కు.

7. మంత్రము : ద్వే స్వసారౌ వయతస్తన్త్రం మేతత్ । సనాతనం వితతగ్ం షణ్మయూఖమ్ । అవాన్యాగ్ం స్తన్త్రాన్నిరతో ధత్తో అన్యాన్ । నావపృజ్యాతే న గమాతే అన్తమ్, ఇతి ।

అర్థము : ద్వే స్వసారౌ=అహో రాత్ర దేవతా రూపులైన యిద్దఱు భగినులు, ఏతత్ తన్త్రమ్=ఈ సంవత్సరాత్మక తంత్రమును (తంతు నిష్పన్న వస్త్రమును), వయతః=నేయుచున్నారు. తత్=ఆ సంవత్సరాత్మక వస్త్రము, సనాతనమ్= అనాదికాల సిద్ధము. వితతమ్=విస్తీర్ణమైనది. షణ్మయూఖమ్=శంకుస్థానీయములైన యాఱు ఋతువులు కలది. తే=ఆ యహోరాత్ర దేవతలు, అన్యాన్ తంతూన్=అహోరూపములైన కొన్ని తంతువులను, అవకిరతః= అస్తమయకాలములందు అధోగతములుగచేయుచున్నారు. అన్యాన్=మఱికొన్ని రాత్రిరూప తంతువులను, ధత్తః=అస్తమయకాలముల కూర్ధ్వమున ధరింపc జేయుచున్నవి. నావపృజ్యాతే=ఒకప్పుడును విరమించుట లేదు. అన్తం న గమాతే=సంవత్సరాత్మక వస్త్ర నిర్మాణమునకు సమాప్తిను పొందుటలేదు. నిరంతరము సంవత్సర పరంపరను నిష్పన్నము చేయుచున్నారని యర్థము.

తాత్పర్యము : కువిందుఁడు (సాలెవాఁడు) దారములతో వస్త్రమును నేయువిధముగ నహోరాత్ర దేవతా రూపులైన యిరువురు సోదరీమణులు సంవత్సర మనెడి వస్త్రమును నేయుచున్నారు. సాలెవాఁడు కొన్ని దారముల నడ్డముగ క్రిందుగను, కొన్ని దారములను నిలువుగ నూర్ధ్వముననుచేర్చి వస్త్రమును నేయును. ఆ విధముగ నీ యహోరాత్ర దేవతలు కొన్ని యహర్విశేషము లనెడి దారముల నస్తమయ కాలమునకు క్రిందుగ నడ్డముగను, కొన్ని రాత్రివిశేషము లనెడి దారముల నస్తమయ కాలమున కూర్ధ్వముగను చేర్చి సంవత్సరాత్మక వస్త్రమును నేయుచున్నారు. ఈ వస్త్ర నిర్మాణమునకు అంతము లేదు. నిరంతరము సంవత్సర పరంపరను నిష్పన్నము చేయుచున్నారని యర్థము. ఈ మంత్రద్వయము క్రమముగ ఉషోదేవతాక కర్మ విశేషమునందు, అహోరాత్ర దేవతాక కర్మవిశేషమునందును చూడఁదగినది. ఇది సప్తమ ఋక్కు.

8. మంత్రము : **ఆ వో యం తూదవాహసో అద్య । వృష్టిం యే విశ్వే మరుతో జునన్తి । అయం యో అగ్నిర్మరుతః సమిద్ధః । ఏతం జుషధ్వం కవయో యువానః (౩), ఇతి ।**

అర్థము : హే మరుతః!=ఓ మరుత్తులారా!, యే విశ్వే మేఘాః=ఏ సర్వమేఘములు, వృష్టిమ్=వర్షమును, జునన్తి=త్వరితముగ ప్రేరణచేయుచున్నవో, వః=యుష్మత్సంబంధులైన, ఉదవాహాసః=ఉదకవాహులైన మేఘములు, అద్య=ఈ కర్మయందు, ఆయన్తు=వచ్చుఁగాక. కవయః=సర్వజ్ఞులును, యువానః=నిత్యతరుణులునగు, మరుతః=మరుత్తులగు మీరు, యః అగ్నిః=ఏ యగ్ని, సమిద్ధః=బాగుగ జ్వలింపఁజేయఁబడినవాఁడో, తమ్=ఆ యగ్నిని, జుషధ్వమ్=సేవించుఁడు.

తాత్పర్యము : ఓ మరుత్తులారా! వర్షమును శీఘ్రముగ ప్రేరణ చేయుచున్నవియు, ఉదకమును వహించుచున్నవియునగు యుష్మత్సంబంధులైన సర్వమేఘము లీ కర్మయందు వచ్చుఁగాక. మీరు సర్వజ్ఞులు. నిత్యతరుణులు. ఓ మరుత్తులారా! అట్టి మీరు ఈ కర్మయందు సమిద్ధుఁడైన యగ్నిని వృష్టికై సేవించుఁడు. ''అగ్నిర్వా ఇతో వృష్టిముదీరయతి మరుతః సృష్టాం నయన్తి'' అని బ్రాహ్మణము. ఇది యష్టమ ఋక్కు.

9. మంత్రము : **ధారావరా మరుతో ధృష్ణువోజసః । మృగా న భీమాస్తవిషేభి రూర్మిభిః అగ్నయో న శుశుచానా ఋజీషిణః । భ్రుమిం ధమన్త ఉప గా అవృణ్వత, ఇతి ।**

అర్థము : ధారావరాః=వృష్టిధారచే భూమిని వ్యాపించినవియు, ధృష్ణువోజసః=ధర్షణ క్షమమైన బలము కలవియు, మృగాః న=సింహ వ్యాఘ్రాది మృగములవలె, తవిషేభిః=బలవంతములైన, ఊర్మిభిః=గమనములచే, భీమాః=భయంకరములును, అగ్నయః న=అగ్నులవలె, శుశుచానాః=దీపించుచున్నవియు, ఋజీషిణః=ఋజీషోపలక్షిత సోమపాన యుక్తములును, భ్రుమిమ్=మేఘమును, ధమన్తః=కదలించుచున్నవియునగు, మరుతః=మరుత్తులు (వాయువులు), గాః=వృష్టులను, ఉపావృణ్వత=సంపాదించినవి.

తాత్పర్యము : ధారావరేత్యాది విశేషణ విశిష్టములైన యీ మరుత్తులు వృష్టులను సంపాదించినవి. ఇది నవమ ఋక్కు. ఈ మంత్రద్వయము మారుత కర్మయందు ద్రష్టవ్యము.

10, 11. మంత్రములు : **విచక్రమే త్రిర్దేవః, ఇతి ।**

వివరణము : 'విచక్రమే' అనునది ఒక మంత్రమునకు ప్రతీకము. 'త్రిర్దేవః' అనునది ఇంకొక మంత్రమునకు ప్రతీకము. ఈ రెండు ప్రతీకములు కల మంత్రములు రెండును ''జుష్టీ నరః'' అను చోట వ్యాఖ్యానించఁబడినవి.

12. మంత్రము :**ఆవేధసం నీలపృష్ఠం బృహన్తమ్।బృహస్పతిగ్ం సదనే సాధయధ్వమ్।సాదద్యోనిం దమ ఆదీదివాగ్ంసమ్।**

హిరణ్యవర్ణ మరుషగ్ం సపేమ, ఇతి ।

అర్థము : (హే ఋత్విగ్యజమానాఃఓ ఋత్విగ్యజమానులారా!,) ఆవేధసమ్=అంతటను స్రష్టయు, నీలపృష్ఠమ్=పృష్ఠభాగమున నీలవర్ణుఁడును, బృహన్తమ్=గుణములచే మహనీయుఁడును, సాదద్యోనిమ్=స్వర్గస్థానమందు యజమానుల నుంచువాఁడును, దమే=గృహమునందు, ఆదీదివాంసమ్=అంతటను దీపించుచున్నవాఁడును, హిరణ్యవర్ణమ్=స్వర్ణసమానకాంతి కలవాఁడును, అరుషమ్=క్రోధరహితుఁడు నగు, బృహస్పతిమ్=బృహస్పతిదేవుని, సాధయధ్వమ్=సాధించుఁడు. తాదృశం బృహస్పతిమ్=అటువంటి బృహస్పతిని, సపేమ=పొందుదుము.

తాత్పర్యము : ఓ ఋత్విగ్యజమానులారా! ఆవేధసేత్యాది విశేషణ విశిష్టుఁడైన బృహస్పతిని సంపాదించుఁడు. అటువంటి బృహస్పతిని పొందుదుము. ఇది ద్వాదశ ఋక్కు.

13. మంత్రము :**స హి శుచిఃశతపత్రఃస శున్ధ్యుఃఴ ।హిరణ్యవాశీరిషిరఃసువర్వాఃబృహస్పతిఃస స్వావేశ ఋష్వాఃబృహస్పతిఃస స్వావేశ ఋష్వాఃబృహస్పతిఃస స్వావేశ ఋష

తాత్పర్యము : ఓ పూషదేవా! నీ కర్మయందు ఒకప్పుడును నశింపము గాక. ఎల్లవేళలందు నీకు సంబంధించిన కర్మ ననుష్ఠించుచుందుము గాక యని యర్థము. ఈ కర్మయందు నిన్ను స్తుతించువార మగుచున్నాము. ఇది చతుర్దశ ఋక్కు.

15. మంత్రము : యాస్తే పూషన్నావో అన్తఃసముద్రే । హిరణ్యయీరన్తరిక్షే చరన్తి । యాభిర్యాసి దూత్యాగ్ం సూర్యస్య ।

కామేన కృతః శ్రవ ఇచ్ఛమానః (ఋ), ఇతి ।

అర్థము : హే పూషన్!=ఓ పూషదేవా!, సముద్రే=సముద్రమువలె విస్తీర్ణమైన అన్తరిక్షే=అంతరిక్షమునందు, అన్తఃమధ్యభాగమున, హిరణ్యయీఃసువర్ణవర్ణములైనవియు, తే=నీకు సంబంధించిన, నావఃనావవంటివియునగు దీప్తులు, యాఃఏవి, చరన్తి=చరించుచున్నవో, యాభిఃఏ రశ్ములచే, త్వమ్=నీవు, సూర్యస్య=సూర్యునకు, దూత్యామ్=దూతత్వమును, యాసి=పొందుచున్నావో, (సఃత్వమ్=ఆ నీవు, తాభిఃయుక్తఃసన్=ఆ దీప్తులతోc గూడినవాcడవగుచు,) శ్రవఃఇచ్ఛమానఃకీర్తిని కోరుచు, కామేనకృతఃస్వేచ్ఛగానే దూతకర్మయందు ప్రేరితుcడవు, (ఆసీఃఅయితివి).

తాత్పర్యము : ఓ పూషదేవా! సముద్రమువలె విస్తీర్ణమైన యంతరిక్షమునందు మధ్యభాగమున సువర్ణవర్ణములైన నావవంటి నీ దీప్తులు సంచరించుచున్నవి. నీవు నీ రశ్ములచే సూర్యునకు దూతవుగా నైతివి. అటువంటి నీవు దీప్తులతోc గూడినవాcడవగుచు, కీర్తిని కోరుచు స్వేచ్ఛగానే దూతకర్మయందు ప్రేరితుcడవైతివి. సూర్యుcడు స్వర్భాను సంజ్ఞకుcడైన యసురుcడు కల్పించిన తమస్సుచే నావరింపcబడియుండcగా దుఃఖితురాలైయున్న సూర్యపత్ని (సూర్య) యొద్దకు రశ్మియుక్తుcడైనపూషుని, సూర్యుcడు దూతగా పంపెనని శాఖాంతరమందు కలదు. ''తం దేవాసో అదదుఃసూర్యాయై'' అను సూక్తము కూడ నీ విషయమునే తెలియcజేయుచున్నది. ఇది పంచదశ ఋక్కు. ఈ మంత్రద్వయము పూషదేవతాకమైన కర్మయందు ద్రష్టవ్యము.

16. మంత్రము : అరణ్యాన్యరణ్యాన్యసౌ । యా ప్రేవ నశ్యసి । కథా గ్రామం న పృచ్ఛసి । న త్వా భీరివ విన్దతీ ౩, ఇతి ।

అర్థము : హే అరణ్యాని!=ఓ మహారణ్యాభిమాని దేవతా!, యాత్వమ్=ఏ నీవు, ప్రణశ్యసీవ=ఎక్కువగ నశించినదానవువలె, ప్రతీయసేతెలియcబడుచున్నావో, అసౌ త్వమ్=అటువంటి యీ నీవు, కథా=ఎట్లు (ఎందువలన), గ్రామమ్=గ్రామమును గూర్చి, న పృచ్ఛసి=అడుగుచుండుటలేదు? త్వా=నిన్ను, భీఃభీతి, న విన్దతీ ౩ ఇవ=పొందుచున్నవిధముగలేవే! ఆదరార్థమున 'అరణ్యాని' అను పదము ద్విరుక్తమైనది.

తాత్పర్యము : అరణ్యానీ శబ్దముచే మహారణ్యము చెప్పcబడుచున్నది. ఓ అరణ్యాభిమానిదేవతా! (లేదా - మహారణ్యమా!,) జనరహిత మగుటచే నీవు నష్టమైనదానవువలె తెలియcబడుచున్నావు. అటువంటి నీవు గ్రామమును గూర్చి యడుగుట లేదేమి? లోకమునందు అరణ్యమున పోవుచున్న ప్రతిమనుజుcడు నివాసమునకై 'గ్రామమెచట?' అని యడుగుచుండును కదా! ఆ విధముగ నడుగుట లేదేమి? యని యర్థము. ఆ విధముగ గ్రామమునకు వెలుపల ఉన్న పురుషునకు రాత్రియందు భీతి కలుగుచుండును. నీకు ఆ భీతి కలుగుచున్నట్లు లేదే! ఆశ్చర్యముగ నున్నది. అని ఆశ్చర్యార్థమున ౩ అను ప్లుతి ఉపాత్తమైనది. ఇది షోడశ ఋక్కు. ఇచట ఈ విధముగ అరణ్యదేవత స్తుతింపcబడినది.

17. మంత్రము :**వృషారవాయ వదతే । యదుపావతి చిచ్చికః । ఆఘాటీభిరివ ధావయన్ । అరణ్యాని ర్మహీయతే,**

ఇతి ।

అర్థము : వదతే వృషారవాయ=నిరంతరము 'చిత్' ఇత్యాది శబ్దమును పలుకుచున్న వృషారవ మనెడి పక్షికొఱకు, చిచ్చికః= చిచ్చిక నామకమైన పక్షి, ఆఘాటీభిః=కాండవీణాదులచే, ధావయన్నివ=శోధించుచున్నదివలె, యత్=ఎప్పుడు, ఉపావతి=సమీపమునకు వచ్చి తనయభివదనమును ప్రత్యుత్తరము నిచ్చుటచే పాలించుచున్నదో, తదా=అప్పుడు, అరణ్యానిః=మహారణ్యము, మహీయతే=శోభించుచున్నది.

తాత్పర్యము : వృష్టికాలమున శబ్దము (ధ్వని) చేయుచున్న పక్షివిశేషము వృషారవ మనcబడును. ఆ వృషారవ పక్షి నిర్జనారణ్యమునందు ఉపరిభాగమున వచ్చి నిరంతరము 'చిత్' ఇత్యాది శబ్దము (ధ్వని) చేయుచుండును. ఆ విధముగ ధ్వనిచేయుచున్న వృషారవ పక్షికి ప్రత్యుత్తరము నిచ్చునట్టి చిచ్చిక మనెడి పక్షి సమీపమునకు వచ్చి 'చిత్ చిత్' అను శబ్దము చేయుచు ప్రత్యుత్తర మిచ్చునది వలె నుండును. అనcగా ఒకానొకపక్షి చిచ్చి శబ్దమును చేయుచుండcగా అన్యములైన తజ్జాతీయ పక్షులు అప్పుడే చిచ్చి శబ్దమును చేయుచుండును. అప్పుడా యరణ్యము పూజింపcబడుచుండును (శోభిల్లుచుండును). ఈ యర్థమున నిచట నొక దృష్టాంత మీ విధముగc జూపcబడినది :-

'ఆఘాటీభిః ధావయన్నివ' - గానకాలమందు గాయకుcడు స్వరవిశేషములను వీణాదులచే శోధన చేయుచుండcగా అటువంటి నైపుణ్యము కల గాయకులచే సేవింపcబడుచున్న రాజు పూజింపcబడుచున్న విధముగ ఉక్తి ప్రత్యుక్తి రూప చిచ్చి శబ్దముల ననేకములను చేయుచున్న సూక్ష్మపక్షి విశేషములతోc గూడియున్న యరణ్యము శోభిల్లుచున్నదని భావము. ఇది సప్తదశ ఋక్కు.

18. మంత్రము :**ఉత గావ ఇవా కదన్ । ఉతో వేశ్మేవ దృశ్యతే (౬) । ఉతో అరణ్యానిః సాయమ్ । శకటీరివ సర్జతి, ఇతి।**

అర్థము : ఉత=మఱియు, (గవయాద్యాః మృగవిశేషాః=గవయాది మృగవిశేషములు, అత్ర=ఈ యరణ్యమునందు,) గావః ఇవ=గోవులవలె, ఆదన్=తృణములను తినుచు, వర్తన్తే=ఉంటున్నవి. ఉతో=మఱియు, (అత్ర=ఈ యరణ్యమందు, లతాగుల్మాదికమ్=లతాగుల్మాదికము,) వేశ్మేవ=గృహమువలె, దృశ్యతే=కనcబడుచున్నది. ఉతో=మఱియు, ఇయమ్ అరణ్యానిః=ఈ మహారణ్యము, సాయమ్=సాయంకాలమునందు, శకటీః=శకటములను, సర్జతీవ=విడుచుచున్నదివలె, ప్రతిభాతి=ప్రతిభాసించుచున్నది.

తాత్పర్యము : గ్రామములలోని గృహములందు గోవులు నివసించుచున్న విధముగ మహారణ్యమునందు గవయ నామకములైన మృగవిశేషములు తృణములను తినుచు నుంటున్నవి. మఱియు నీ మహారణ్యమునందలి లతా గుల్మాదికము గృహమువలెc గన్పడుచున్నది. మఱియు కర్షకులు సాయంకాలమునందు ధాన్యవిశేషములచే శకటములను పూరించి స్వగృహములకు వచ్చుచున్నవిధముగ ఈ మహారణ్యమందు పగలు వృక్షాగ్రములందుc గనcబడుచున్న ఫలములు రాత్రులందు కనcబడుటలేదు కనుక, సర్వఫలములను కోసి శకటములందు నిండింపcజేసి గృహములకు తీసికొనిరాcబడుచున్నవివలె ముగ్ధులైన బాలురకు ప్రతిభాస కలుగుచున్నది. ఈ ప్రతిభాస యిచట అరణ్యవర్ణనకై చెప్పcబడినది. ఇది అష్టాదశ ఋక్కు.

19. మంత్రము :గామజ్గైష ఆహ్వయతి దార్వజ్గైష ఉపావధీత్ । వసన్నరణ్యాన్యాగ్ం సాయమ్ । అక్రుక్షదితి మన్యతే, ఇతి ।

అర్థము : ఏషః=ఈ గోపాలుఁడు, అరణ్యాయామ్=మహారణ్యమునందు, గామ్=గోవును, అజ్గ=సంకేత శబ్దముచే, ఆహ్వయతి=పిలుచుచున్నాఁడు. ఏషః=ఈ తక్షకుఁడు (కొయ్యపనివాఁడు), అత్ర=ఈ మహారణ్యమునందు, దారు=తన కపేక్షితమైన కాష్ఠమును, ఉపావధీత్=ఛేదించుచున్నాఁడు. అజ్గ!=ఆశ్చర్యము. అరణ్యాయామ్=మహారణ్యమునందు, సాయమ్=సాయంకాలమున, పాన్థః=బాటసారి, వసన్=మహావృక్షముయొక్క అధోభాగమున వసించుచు, అక్రుక్షదితి మన్యతే=ఆ యరణ్యము ఆక్రోశించుచున్నదివలె తలఁచుచున్నాఁడు. (ఇదమ్=ఇది, అన్యదాశ్చర్యమ్=మఱియొక ఆశ్చర్యము.)

తాత్పర్యము : మఱియు మహారణ్యమునందు గోపాలుఁడు పగలు గోవులను సంచరింపఁజేయుచు (త్రిప్పుచు) ప్రియ సంబోధనవాచియైన అంగ శబ్దముచే గోవు నాహ్వానించుచున్నాఁడు. ఏ యాహ్వానార్థమైన శబ్దమునందు గోవులను సంకేతము నియమితమై యుండునో, ఆ శబ్దమున కీ యంగ శబ్దము ఉపలక్షకము. గోపాలుని శబ్దమును విని అచటుచట తిరుగుచున్న గోవులు గోపాలుని సమీపమునకు వచ్చుచున్నవి. ఇది యొక యాశ్చర్యము. విచిత్రమైన ప్రాసాదమును నిర్మించునట్టితక్షకుఁడు తా నపేక్షించిన కాష్ఠము నీ మహారణ్యమునందు ఛేదించుచున్నాఁడు. ఎవనికెటువంటి కాష్ఠ మపేక్షితమో అతని కటువంటి కాష్ఠ మీ యరణ్యమునం దున్నది. కనుక ఇది మరియొక యాశ్చర్యము. ఆ యాశ్చర్యమునకు ద్యోతక మీ యంగశబ్దము. మఱియు దీర్ఘయాత్రలందు మార్గమునందు నడచుచు సాయంకాలమున మహావృక్షముయొక్క క్రిందిభాగమున వసించియున్న పురుషుఁడనేకములైన పక్షుల శబ్దములను విని యీ మహారణ్య మాక్రోశించుచున్నదని తలఁచుచున్నాఁడు. ఇది యింకొక యాశ్చర్యము. ఇది ఏకోనవింశతి ఋక్కు.

20. మంత్రము :న వా అరణ్యానిర్హన్తి । అన్యశ్చేన్నాభిగచ్ఛతి । స్వాదోః ఫలస్య జగ్ధ్వా । యత్ర కామం నిపద్యతే, ఇతి ।

అర్థము : అన్యః నాభిగచ్ఛతి చేత్=ఇతరమైన వ్యాఘ్రాదిక మభిముఖముగ రానిచో, అరణ్యానిః=ఈ మహారణ్యము, న హన్తి వై=చంపుటయే లేదు. యత్ర=ఏ యరణ్యమునందు, స్వాదోఃఫలస్య జగ్ధ్వా=మధురఫలమును భుజించి, కామమ్=స్వేచ్ఛగా, నిపద్యతే=నివసించుటకు శక్య మగుచున్నదో;

తాత్పర్యము : అరణ్యమునందు తపస్సు నాచరించుటకై నివసించుచున్నవారినిఁ గూర్చి యితరమైన వ్యాఘ్రాదిక మభిముఖముగ రానిచో నప్పుడీ యరణ్యము వారిని చంపదు. అనఁగా అరణ్య ప్రయుక్తమైన బాధ యేమాత్రము లేదు. వ్యాఘ్రాదులవలనఁ గలిగెడి బాధను మాత్రము ఉపాయముచే తొలఁగించుకొనవచ్చునని యర్థము. మఱియు నా మహారణ్యమునందు తియ్యని పండును తినిస్వేచ్ఛగా నివసించుటకు సాధ్యమగును. అచట అన్న సంపాదనమునకై ప్రయాసము లేదు. మఱియు నివాసస్థాన సంకోచము కూడ లేదు. ఈ యరణ్యము యటువంటిదని గుణస్తుతి చేయఁబడినది. ఇది వింశతి ఋక్కు.

21. మంత్రము :**ఆఞ్జనగన్ధిగ్ం సురభిమ్ । బహ్వన్నా మకృషీవలామ్ । ప్రాహం మృగాణాం మాతరమ్ । అరణ్యానీ మశగ్ంసిషమ్ (౭), ఇతి ।**

స్యామ రురోహ యువానః శున్ధ్యా రిచ్ఛమానో దృశ్యతే నిపద్యతే చత్వారి చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే పఞ్చమ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః ॥౫ ॥

అర్థము : ఆఞ్జనగన్ధిమ్=అంజన సంబంధియగు గంధము కలదియు, సురభిమ్=పరిమళము కలదియు, బహ్వన్నామ్=బహువిధమైన యన్నము కలదియు, అకృషీవలామ్=కృషీవలురు లేనిదియు, మృగాణామ్=మృగములకు, మాతరమ్=మాతృ సదృశమునగు, అరణ్యానీమ్=ఈ మహారణ్యమును, అహమ్=నేను, ప్రాశంసిషమ్=ప్రకర్షముగ స్తుతించితిని.

తాత్పర్యము : నే నీ మహారణ్యమును ప్రకర్షముగc గొనియాడితిని. ఈ యరణ్యము అంజనములందు కర్పూరాది సుగంధి ద్రవ్యముల నుంచుటచేc గలుగునట్టి గంధము కలది. విచిత్రములైన పుష్పములచేత, ఫలములచేతను అనుకూలమైన గంధము ఉత్పాదింపఁజేయcబడుచున్నది. కనుకనే యీ యరణ్యాని సురభి. చంపకాది జన్యమైన వాసన సువాసనగా నుండును కదా! అచట భక్షించుటకై ఫలవిశేషము లనేకము లుండుటవలన ఈ యరణ్యం బహ్వన్నము కలది. అటువంటి ఫలవిశేషములతోcగూడియున్న వృక్షములు స్వయముగనే ఉత్పన్నము లగుటచే కృషియొక్క యపేక్ష లేనందువలన ఈ యరణ్యము అకృషీవలము. మృగములకు పాలక మగుటవలన మాతృసదృశము. ఇది యేకవింశతి ఋక్కు. ఈ విధముగc జెప్పcబడిన 'అరణ్యాన్యరణ్యానసౌ' ఇత్యాదిక మంత్రషట్కము అరణ్యవాసులైన తపస్వులు స్వ రక్షణార్థము దేవతను ప్రార్థించుటకై జపింపవలసినది.

పంచమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే పఞ్చమప్రపాఠకే

షష్ఠో ఽనువాకః

1. మంత్రము : **వార్త్రహత్యాయ శవసే । పృతనాసాహ్యాయ చ । ఇన్ద్ర త్వా ఽవర్తయామసి, ఇతి ।**

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, వార్త్రహత్యాయ=శత్రువధకొఱకు, శవసే=అస్మదీయ బలముకొఱకు, పృతనాసాహ్యాయ చ=వైరిసేనను పరిభవించుటకొఱకును, త్వా=నిన్ను, ఆవర్తయామసి=మాటిమాటికి సేవించుచున్నాము.

తాత్పర్యము : ఓ యింద్రా! శత్రువధకొఱకు, మాకు బలము కలుగుటకొఱకు, వైరిసేన నభిభవించుటకొఱకును నిన్ను మాటిమాటికి సేవించుచున్నాము. షష్ఠానువాకమునందలి ఉపహోమమంత్రములలో నిది ప్రథమ ఋక్కు.

2. మంత్రము : **సుబ్రహ్మాణం వీరవన్తం బృహన్తమ్। ఉరుం గభీరం పృథుబుధ్నమిన్ద్ర। శ్రుతర్షిముగ్ర మభిమాతిషాహమ్।**

అస్మభ్యం చిత్రం వృషణగ్ం రయిం దాః, ఇతి ।

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, అస్మభ్యమ్=మాకొఱకు, చిత్రమ్=మణిముక్తాది రూపమున బహువిధమును, వృషణమ్=కోరికల నభివర్షించునదియునగు, రయిమ్=ధనమును, ధాః (దేహి)=ఇమ్ము. (వయం తు=మేమైతే,) సుబ్రహ్మాణమ్=శోభన బ్రాహ్మణోపేతుఁడవును, (ఋత్విజులచే స్తుత్యుఁడవని యర్థము.) వీరవన్తమ్=వీరులైన పుత్ర భృత్యులతోఁ గూడినవాఁడవును, బృహన్తమ్=ఐశ్వర్యముచే గొప్పవాఁడవును, ఉరుమ్=గంభీరుఁడవును, గభీరమ్=అతిప్రబుద్ధుఁడవును, పృథుబుధ్నమ్=విస్తీర్ణమూలము కలవాఁడవును (ప్రజాపతిచే సృజించఁబడినవాఁడవని యర్థము. 'ప్రజాపతిరిన్ద్ర మసృజత' అను శ్రుతి యీ విషయమునే చెప్పుచున్నది.) శ్రుతర్షిమ్=ఇంద్రసూక్తాది మంత్రములయందు శ్రూయమాణుఁడవును, ఉగ్రమ్=వైరుల యందు క్రోధము కలవాఁడవును, అభిమాతిషాహమ్=పాపమును నశింపఁజేయువాఁడవునగు, త్వా=నిన్ను, (భజామః =సేవించుచున్నాము).

తాత్పర్యము : ఓ యింద్రా! నీవు మాకు చిత్రమును, కామాభివర్షణ క్షమమునగు ధనము నొసఁగుము. మేము మాత్రము సుబ్రహ్మణ మిత్యాది విశేషణ విశిష్టుఁడవైన నిన్ను సేవించుచున్నాము. ఈ మంత్రద్వయము ఐంద్రకర్మయందు చూడవలసినది. ఇది ద్వితీయ ఋక్కు.

3. మంత్రము : **క్షేత్రియై త్వా నిర్ఋత్యై త్వా । ద్రుహో ముఞ్చామి వరుణస్య పాశాత్ । అనాగసం బ్రహ్మణే త్వా కరోమి**

(ఽ) । శివే తే ద్యావాపృథివీ ఉభే ఇమే, ఇతి ।

అర్థము : (హే కుమార!=ఓ కుమారా!) క్షేత్రియై=క్షేత్రీ నామక రాక్షసజాతియొక్క, ద్రుహః=ద్రోహమునుండి, త్వా=నిన్ను, ముఞ్చామి=విడిపించుచున్నాను. నిర్ఋత్యై=నిర్ఋతి యనెడి రక్షోజాతియొక్క, ద్రుహః=

ద్రోహమునుండి, త్వా=నిన్ను, ముఞ్చామి=విడిపించుచున్నాను. వరుణస్య పాశాత్=వరుణ పాశమునుండి (రోగవిశేషమునుండి), త్వా, ముఞ్చామి. బ్రహ్మణే=గొప్పదైన జాతకర్మాది సంస్కారముకొఱకు, త్వా=నిన్ను, అనాగసమ్=దోష రహితునిగా, కరోమి=చేయుచున్నాను. తే=నీకొఱకు, ఇమే ద్యావాపృథివీ ఉభే=ఈ ద్యావాపృథువులు రెండును, శివే=శాంతములు, భవేతామ్=అగుటగాక.

తాత్పర్యము : ఈ మంత్ర సముదాయము జాతకర్మవిషయ మగుటవలన కుమారుఁ డిచట సంబోధించఁబడుచున్నాఁడు. బాలోపద్రవకారిణియైన యొకానొక రాక్షసజాతిక్షేత్రి యనఁబడుచున్నది. ఆ విధముగ మఱియొక రాక్షసజాతి నిర్ఋతి. వరుణపాశ మనఁగా రోగవిశేషము. ఓ కుమారా! క్షేత్రీ నామకమైన రాక్షసజాతియొక్క ద్రోహమునుండియు, నిర్ఋతి యను రాక్షసజాతియొక్క ద్రోహమునుండియు, రోగవిశేషమునుండియు నిన్ను విడిపించుచున్నాను. మహనీయమైన జాతకర్మాది సంస్కారముకొఱకు నిన్ను దోష రహితునిగాఁ జేయుచున్నాను. ఈ ద్యావాభూములు రెండును నీకొఱకు శాంతము లగుటగాక. ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము : **శం తే అగ్నిః సహాద్భిరస్తు । శం ద్యావాపృథివీ సహౌషధీభిః । శమన్తరిక్షగ్ం సహ వాతేన తే । శం తే చతస్రః ప్రదిశో భవన్తు, ఇతి ।**

అర్థము : (హే కుమార!=ఓ కుమారా!,) తే=నీకొఱకు, అయమ్ అగ్నిః=ఈ యగ్ని, అద్భిః సహ=ఉదకముతోఁ గూడ, శమ్=సుఖహేతువు, అస్తు=అగుటగాక. ఇమే ద్యావాపృథివీ=ఈ ద్యావాభూములు, ఓషధీభిః సహ=ఓషధులతోఁ గూడ, శమ్=సుఖహేతువులు, స్తామ్=అగుటగాక. తే=నీకొఱకు, అన్తరిక్షమ్=అంతరిక్షము, వాతేన సహ=వాయువుతోఁ గూడ, శమ్=సుఖహేతువు, అస్తు. చతస్రః ప్రదిశః=ప్రకృష్టములైన ప్రాచ్యాది దిక్కులు నాలుగు, తే, శమ్, భవన్తు.

తాత్పర్యము : ఓ కుమారా! నీకొఱకు ఈ యగ్న్యాదులు ఉదకాదులతోఁ గూడ సుఖహేతువు లగును గాక. ఇది చతుర్థ ఋక్కు.

5. మంత్రము : **యా దైవీశ్చతస్రః ప్రదిశః । వాతపత్నీరభి సూర్యో విచష్టే । తాసాం త్వా జరస ఆదధామి । ప్ర యక్ష్మ ఏతు నిర్ఋతిం పరాచైః, ఇతి ।**

అర్థము : వాతపత్నీః=వాయువును పాలించునవియు, దైవీః=దేవతా రూపములునగు, యాః చతస్రః ప్రదిశః=ఏ ప్రాచ్యాది ప్రకృష్ట దిక్కులను నాలుగింటిని ; అభి=అభిలక్షించి, సూర్యః=సూర్యుఁడు, విచష్టే=విశేషముగ ఖ్యాపింపఁ జేయుచున్నాఁడో, తాసామ్=ఆ దిక్కులయొక్క, జరసే=జరకొఱకు, త్వా=నిన్ను, ఆదధామి= స్థాపించుచున్నాను. యక్ష్మః=యక్ష్మ మనెడి వ్యాధి, పరాచైః=పరాఙ్ముఖమై, నిర్ఋతిమ్=నిర్ఋతి యను రక్షో జాతిని, ఏతు=పొందుటగాక.

తాత్పర్యము : ఓ కుమారా! వాయుదేవుని పాలించునట్టి దేవతా రూపములైన ప్రకృష్ట ప్రాచ్యాది దిక్కులను నాల్గింటిని సూర్యుఁడు ఖ్యాపింపఁజేయుచున్నాఁడు. ఆ దిక్కులయొక్క జీర్ణత్వముకొఱకు నిన్ను స్థాపించుచున్నాను.

ఆ దిక్కులు నాలుగు ఎప్పటివఱకు జీర్ణములు కావో అప్పటివఱకు నిన్ను జీవింపఁ జేయుచున్నానని యర్థము. దిక్కులు ఉన్నంతవఱకు నీవు జీవించియుందువని భావము. యక్ష్మ మనెడి వ్యాధి విశేషము నీనుండి పరాఙ్ముఖమై నిర్ఋతి యను రాక్షస జాతిని పొందుఁగాక. ఖ్యాపనము=తెలియఁజేయుట. ఇది పంచమ ఋక్కు.

6. మంత్రము : అమోచి యక్ష్మాద్దురితాదవర్త్యై (ఎ)। ద్రుహః పాశాం నిర్ఋత్యై చోదమోచి। అహ్న అవర్తిమవిదత్సోనమ్। అప్యభూద్భద్రే సుకృతస్య లోకే, ఇతి।

అర్థము : అయం కుమారః=ఈ కుమారుఁడు, యక్ష్మాత్=వ్యాధినుండియు, దురితాత్=దురితాది హేతువైన పాపమునుండియు అవర్త్యై=దారిద్ర్యమునుండియు, అమోచి=ముక్తుఁ డాయెను. తథా=ఆ విధముగ, నిర్ఋత్యై=నిర్ఋతి రాక్షసజాతియొక్క, ద్రుహః చ=ద్రోహరూప పాశమునుండియు, ఉదమోచి=ఉత్కర్షముగ ముక్తుఁ డాయెను. అవర్తిమ్=దారిద్ర్యమును, అహ్న(సీఃన)=పరిత్యజించెను. సోనమ్=సుఖమును, అవిదత్=పొందెను. భద్రే=కల్యాణరూపమును, సుకృతస్య లోకే అపి=పుణ్యకర్మకు ఫలభూతమునగు స్థానమునందుఁ గూడ, అభూత్=ఉండెను.

తాత్పర్యము : ఈ కుమారుఁడు యక్ష్మాదులనుండి విముక్తుఁ డాయెను. నిర్ఋతి రాక్షసజాతియొక్క ద్రోహరూప పాపమునుండియు నుత్కర్షముగ విడువఁబడెను. దారిద్ర్యమును పరిత్యజించెను. సుఖమును పొందెను. కల్యాణరూపమును, పుణ్యకర్మకు ఫలభూతమునగు స్థానమునందుఁ గూడ నుండెను. ఇది షష్ఠ ఋక్కు.

7. మంత్రము : సూర్యమృతం తమసో గ్రాహ్యా యత్। దేవా అముఞ్చన్నసృజన్వ్యంనసః। ఏవమహమిమం క్షేత్రియాజ్జామిశగ్ం సాత్। ద్రుహో ముఞ్చామి వరుణస్య పాశాత్, ఇతి।

అర్థము : యత్=ఏ విధముగ, దేవాఃన=దేవతలు, ఋతమ్=అంధకారప్రాప్తుఁడైన, సూర్యమ్=సూర్యుని, గ్రాహ్యా(త్)=ఆవరకమైన, తమసఃన=తమస్సునుండి, అముఞ్చన్=విముక్తునిఁ జేసిరో, తథా=ఆ విధముగ, ఏనసఃన=తద్ధేతువైన పాపమునుండి, వ్యసృజన్=విముక్తులైరి. ఏవమ్=ఈ విధముగ, అహమ్=జనకుఁడనైన నేను, ఇమమ్=ఈ కుమారుని, క్షేత్రియాత్=గర్భస్థానమునఁ బుట్టినదియు, జామిశంసాత్=ఆలస్య ప్రఖ్యాపకమును, ద్రుహఃన=బాధకమునైన, వరుణస్య పాశాత్=వరుణునియొక్క పాశమునుండి, ముఞ్చామి=విడిపించుచున్నాను.

తాత్పర్యము : తమస్సుచే నావృతుఁడైన సూర్యునకు ప్రతీకారమును దేవతలు చేసిరను వృత్తాంత మిచట చెప్పఁబడినది. :- దేవతలంధకార ప్రాప్తుఁడైన సూర్యుని ఆవరకమైన తమస్సునుండి విడిపించినపుడు తద్ధేతువైన పాపమునుండి విముక్తులైరి. ఈ విధముగ తండ్రినైన నేను ఈ కుమారుని క్షేత్రియాది విశేషణ విశిష్టమైన వరుణ పాశమునుండి విడిపించుచున్నాను. ''క్షేత్రియై త్వా నిర్ఋత్యై'' ఇత్యాది మంత్రముల కైదింటికి జాతకర్మయందు

వినియోగమును 'అథైతం స్నాపయతి క్షేత్రియై త్వా నిర్ఋత్యై త్వా' అను సూత్రముచే బౌధాయనుడు చెప్పెను. ఇది సప్తమ ఋక్కు.

8. మంత్రము : **బృహస్పతే యువమిన్ద్రశ్చ వస్వ: । దివ్యస్యేశాథే ఉత పార్థివస్య । ధత్తగ్ం రయిగ్ం స్తువతే కీరయేచిత్ (౩) । యూయం పాత స్వస్తిభిః సదా నః, ఇతి ।**

అర్థము : హే బృహస్పతే!=ఓ బృహస్పతీ!, త్వమ్=నీవు, ఇన్ద్రశ్చ=ఇంద్రుడును ఏతౌ యువమ్=ఈ మీ రుభయులు, దివ్యస్య=ద్యులోకసంబంధియగు, వస్వ:=ధనమునకు, ఈశాథే=స్వాము లగుచున్నారు. ఉత=మఱియు, పార్థివస్య=పృథివిసంబంధియైన, వస్వ:=ధనమునకు, ఈశాథే=స్వాము లగుచున్నారు. స్తువతే=స్తోత్రము చేయుచున్న, కీరయేచిత్=బృహస్పతిసవ యాగము చేయుచున్న కర్తకొఱకు, రయిమ్=ధనమును, ధత్తమ్=సంపాదించుడు. (హే ఇన్ద్రాబృహస్పతీ!=ఓ యింద్ర బృహస్పతులారా!, సపరివారా:=పరివార సహితులైన,) యూయమ్=మీరు, న:=మమ్ము, స్వస్తిభిః=క్షేమములచే, సదా=ఎల్లవేళలందు, పాత=రక్షించుడు.

తాత్పర్యము : ఓ బృహస్పతీ! నీవు, ఇంద్రుడును, ఈ మీ రిరువురు దివ్య వసువునకు, పార్థివ వసువునకును స్వాము లగుచున్నారు. స్తోత్రముచేయుచున్న బృహస్పతిసవ యాగకర్తకై ధనమును సంపాదించుడు. ఓ యింద్రా బృహస్పతులారా! పరివారసహితులైన మీరు మమ్ముక్షేమములచే సర్వదా పాలించుడు. దివి భవం దివ్యమ్. తస్య దివ్యస్య. దివియందు పుట్టినదని వ్యుత్పత్త్యర్థము. పృథివ్యాం భవం పార్థివమ్. తస్య పార్థివస్య. పృథివి యందు పుట్టినదని వ్యుత్పత్త్యర్థము. ఇది అష్టమ ఋక్కు. ఈ మంత్రమునకు బృహస్పతిసవమునందు యజమానాభిషేకమునందు ఆపస్తంబమహర్షి ''ఆజ్యేన మాధ్యందినే సవనే.....బృహస్పతే యువమ్'' అను సూత్రముచే వినియోగమును చెప్పియుండిరి.

9. మంత్రము : **దేవాయుధ మిన్ద్ర మాజోహువానాః। విశ్వావృధమభి యే రక్షమాణాః। యేన హతా దీర్ఘమధ్వాన మాయన్। అనన్తమర్థ మనివర్త్యమానాః, ఇతి ।**

అర్థము : యేన=ఏ యింద్రునిచే, హతాః=సంహరింపబడిన వ్యక్తాదులు, దీర్ఘమ్ అధ్వానమ్=దీర్ఘ మార్గమును (మరణమును), ఆయన్=పొందిరో, దేవాయుధమ్=దేవతలకొఱకు యుద్ధము చేయువాడును, విశ్వావృధమ్=విశ్వమును వృద్ధినొందించువాడునగు, తమ్ ఇన్ద్రమ్ అభి=ఆ యింద్రు నభిలక్షించి, యే=ఏ యజమానులు, రక్షమాణాః=ప్రతీక్షించుచున్నవారును, ఆజోహువానాః=అంతట నాహ్వానమును చేయుచున్నవారై, వర్తన్తే=ఉంటున్నారో, తే=ఆ యజమానులు, అనివర్త్యమానాః=మనుష్యలోకమును గూర్చి పునరావృత్తి రహితు లగుచు, అనన్తమ్=వినాశ రహితమైన, అర్థమ్=అందఱిచే ప్రార్థనీయమైన లోకమును, ఆయన్=పొందిరి.

తాత్పర్యము : ఇంద్రునిచే వృత్రాదులు హతులై మరణమును పొందిరి. ఆ యింద్రుcడు దేవతల నిమిత్తము యుద్ధము చేయువాcడు. విశ్వమును వృద్ధిచేయువాcడు. అట్టి యింద్రుని నిరీక్షించుచున్నవారై యజమాను లాహ్వానించుచున్నారు. ఇంద్రుని సేవించునట్టి యా యజమానులు ఇతఃపరము మనుష్య లోకమును గూర్చి పునరావృత్తి రహితులై సర్వప్రార్థనీయమైన వినాశ రహిత లోకమును పొందిరి. ఇది నవమ ఋక్కు. ఈ మంత్రము ఐంద్రకర్మయందు ద్రష్టవ్యము.

10. మంత్రము :**యత్తే సుజాతే హిమవత్సు భేషజమ్। మయోభూः శంతమా యద్ధ్రుదో కసిం। తతో నో దేహి సీబలే, ఇతి।**

అర్థము : హిమవత్సు=హిమవత్పర్వత విశేషములందు, సుజాతే!=సుష్ఠుగ పుట్టిన, హే ఓషధే!=ఓ యోషధీ!, తే=నీ యొక్క, యత్ భేషజమ్=రోగవినాశకరమైన ఔషధ మేది, అస్తి=కలదో, యత్=దేనివలన, త్వమ్=నీవు, హృదः=హృదయమునకు సంబంధించిన సరోవపద్రవ శమన హేతువవు, మయోభూः=సుఖకారిణివియు, అసి=అగుచున్నావో, హే సీబలే!=ఓ సీబల నామకమైన యోషధీ!, తతः=అటువంటి నీ దగ్గఱనుండి, తత్=ఆ యౌషధమును, నः=మాకొఱకు, దేహి=ఇమ్ము.

తాత్పర్యము : సీబలా శబ్దము వల్లీరూపమైన యొకానొక ఓషధిని చెప్పునట్టిది. ఆ యోషధి హిమవత్సానువులందు ఉత్పన్న మగుచున్నది. హిమవత్పర్వత విశేషములందు సుష్ఠుగ పుట్టిన ఓ యోషధీ! నీకు రోగవినాశకరమైన ఔషధము కలదు. ఆ యౌషధమువలన నీవు హృదయమునకు సంబంధించిన సరోవపద్రవములకు శమన హేతువవును, సుఖకారిణివియు నగుచున్నావు. ఓ సీబల నామకమైన యోషధీ! అట్టి నీ దగ్గఱనుండి ఆ యౌషధమును మా కొసcగుము. ఇది దశమ ఋక్కు.

11. మంత్రము :**అదో గిరిభ్యో అధి యత్ప్రధావసి। సగ్ంశోభమానా కన్యేవ శుభ్రే (౪)। తాం త్వా ముద్గలా హవిషా వర్ధయన్తి। సా నः సీబలే రయిమాభాజయేహ, ఇతి।**

అర్థము : హే ఓషధే!=ఓ యోషధీ!, యత్=ఎప్పుడు, త్వమ్=నీవు, గిరిభ్యः=పర్వతముల సమీపమునుండి, అదः=ప్రత్యక్షమగు విధముగ, సంశోభమానా=సర్వాభరణములచే బాగుగ శోభిల్లుచున్న, కన్యేవ=కన్యవలె, అధిప్రధావసి=అధికముగ వల్లీరూపమున నంతటను ప్రసరించుచున్నావు. హే శుభ్రే!=నిర్మలమైన ఓ యోషధిదేవతా!, తాం త్వా=నిర్మలమైన యటువంటి నిన్ను, ముద్గలాः=ముద్గల గోత్రోత్పన్నులైన మహర్షులు, హవిషా=హవిస్సుచే, వర్ధయన్తి=వృద్ధి నొందించుచున్నారు. హే సీబలే!=ఓ సీబలాఖ్యైన ఓషధిదేవతా!, సా త్వమ్=ఆ నీవు, ఇహ=ఈ కర్మయందు, నः=మాకొఱకు, రయిమ్=ధనమును, ఆభాజయ= సంపాదించుము.

తాత్పర్యము : ఓ యోషధీ! సర్వాభరణ శోభితయైన కన్య స్వయంవరమునకై వచ్చిన వరులయెదుట సంచరించుచున్న విధముగ నీవు పర్వతముల సమీపమునుండి ప్రత్యక్ష మగువిధముగ అధికముగ వల్లీరూపవై ప్రసరించుచున్నావు. ఓ నిర్మలమైన యోషధిదేవతా! అట్టి శుభ్రవైన నిన్ను ముద్గలగోత్రీయులైన మహర్షులు హవిస్సుచే వృద్ధినొందించు చున్నారు. సీబలాఖ్యైన ఓ యోషధిదేవతా! అటువంటి నీవు ఈ కర్మయందు మాకొఱకు

ధనమును సంపాదించుము. ఇది యేకాదశ ఋక్కు. ఈ రెండు ఋక్కులు ఓషధిదేవతాకమైన శాఖాంతరగత కర్మయందు యాజ్యానువాక్యలు.

12. మంత్రము :**పూర్వం దేవా అపరేణానుపశ్యఞ్జన్మభిః । జన్మాన్యవరైః పరాణి । వేదాని దేవా అయమస్మీతి మామ్ । అహగ్ం హిత్వా శరీరం జరసః పరస్తాత్, ఇతి ।**

అర్థము : హే దేవాః!=ఓ దేవతలారా!, అహమ్=నేను, అపరేణ=అధమమైన యీ జన్మముచేత, పూర్వమ్=పూర్వ జన్మమును, అనుపశ్యన్=అనుసరించి చూచుచు, ఇదానీం వర్తే=ఇప్పుడు ఉంటున్నాను. తథైవ=ఆ విధముగనే, అవరైః=నికృష్టములైన మనుష్య జన్మములచే, పరాణి జన్మాని=ఉత్కృష్ట జన్మములను, వేదాని=పొందుదును. హే దేవాః!=ఓ దేవతలారా!, జరసః పరస్తాత్=ముసలితనమున కనంతరము, శరీరం హిత్వా=ఈ శరీరమును విడిచి, (లోకాన్తరే=లోకాంతరమునందు,) అయమ్ అస్మీతి=ఇటువంటి దేవుడనుగా ఉంటున్నానని, మామ్=నన్ను, వేదాని=తెలిసికొనుటకు సమర్థుడ నగుదును.

తాత్పర్యము : ఓ దేవతలారా! నే నీ యధమ జన్మముచే పూర్వజన్మము ననుసరించి చూచుచు నుంటున్నాను. ఆ విధముగనే నికృష్టములైన మనుష్యజన్మములచే ఉత్కృష్టములైన దేవజన్మములను పొందుదును. ఇప్పటి జన్మమందు ప్రయత్నము లేకయే స్వతఃప్రవృత్తమైన వేదశాస్త్రాది వాసనను చూచి పూర్వము కూడ నిటువంటి జన్మము సంపన్న మైనదని నిశ్చయించబడుచున్నది. కనుకనే 'ప్రపేదిరే ప్రాక్తనజన్మవిద్యాః' అని కాళిదాసాదులు చెప్పినారు. పూర్వజన్మమం దనుష్ఠితమైన కర్మ ఈ జన్మమందు ఫలించుచున్నది. ఈ విధముగనే యీ జన్మమం దనుష్ఠిత కర్మము ఉత్తర జన్మమునందు ఫలించగలదని తెలిసికొనుచున్నాను. కనుక అనువిత్తా వ్యఖ్య దేవతయొక్క యనుగ్రహమువలన ఓ దేవతలారా! నేను జరానంతరము ఈ శరీరమును విడిచి లోకాంతరమందు ఇటువంటి దేవుడనుగా నున్నానని తెలిసికొనుటకు సమర్థుడ నగుదును. ఇతి ద్వాదశ ఋక్కు.

13. మంత్రము :**ప్రాణాపానౌ చక్షుః శ్రోత్రమ్ । వాచం మనసి సంభృతామ్ । హిత్వా శరీరం జరసః పరస్తాత్ । ఆ భూతిం భూతిం వయమశ్నవామహై, ఇతి ।**

అర్థము : ప్రాణాపానౌ=ఉచ్ఛ్వాస నిశ్వాసరూప వాయువులను, చక్షుః శ్రోత్రమ్=చక్షుశ్శ్రోత్రాదికమైన జ్ఞానేంద్రియమును, మనసి=మనస్సునందు, సంభృతామ్=సంబద్ధమైన, వాచమ్=వాగుపలక్షితమైన కర్మేంద్రియ జాతమును, గృహీత్వా=తీసికొని, వయమ్=మేము, జరసః పరస్తాత్=జరకంటె ననంతరము, శరీరం హిత్వా=శరీరమును విడిచి, భూతిం భూతిమ్=ఆ యా లోకములందుఁ గల యైశ్వర్యమును, ఆ=అంతటను, అశ్నవామహై=పొందుదుము.

తాత్పర్యము : మేము ప్రాణాపానాదికమును సర్వమును తీసికొని ముసలితనము ముగిసిన పిమ్మట ఈ శరీరమును పరిత్యజించి ఆ యా లోకములందుఁ గల ఐశ్వర్యము నంతటను పొందుదుము. ఈ ఋక్కులు రెండు దివశ్యేనీష్టులందు 'అనువిత్యై చరుమ్'అను చోట యాజ్యానువాక్యలు. ఇది త్రయోదశ ఋక్కు.

14. మంత్రము :**ఇమా ఏవ తా ఉషసో యాः ప్రథమా వ్యౌచ్ఛన్ । తా దేవ్యः కుర్వతే పఞ్చ రూపా । శశ్వతీర్నావపృజ్యన్తి।**

న గమన్త్యన్తమ్ (౫), ఇతి ।

కరోమ్యవర్యై చిచ్ఛభేఽ శ్నవామహై చత్వారి చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే పఞ్చమ ప్రపాఠకే షష్ఠోఽ నువాకः ॥౬॥

అర్థము : యాः ఉషసः=ఏ యుషస్సులు, ప్రథమాः=ప్రథమభావులై (సృష్ట్యాదియందు ఉంటున్నవై), వ్యౌచ్ఛన్=ప్రభాతమును చేసినవో, తాः=ఆ యుషస్సులు, ఇమాः ఏవ=ఇవియే (ఇప్పుడు ప్రతిదినము ఉంటున్నవే). తాः దేవ్యः=ఆ యుషోదేవతలు, పఞ్చ రూపా(ణి)=వసంతాది రూపముల నైదింటిని, కుర్వతే=చేయుచున్నారు. శశ్వతీः=నిరంతరము ఉంటున్న యా ఉషస్సులు, న అవపృజ్యన్తి=సమాప్తము లగుట లేదు. అన్తమ్=అంతమును, న గమన్తి=పొందుట లేదు.

తాత్పర్యము : సృష్ట్యాదియందు ఉంటున్న యుషస్సులు ప్రభాతమును చేసినవి. అవి యిప్పుడు ప్రతిదినము ఉంటున్న యుషస్సులే. ఆ యుషోదేవతలు వసంత గ్రీష్మాది చిహ్నములు కల పంచసంఖ్యాక రూపములను చేయుచున్నారు. (హేమంత శిశిర ఋతువుల నొక్కటిగా శ్రుతి పలుచోట్ల పేర్కొన్నది.) ఆ యుషస్సు లొకప్పుడును సమాప్తము లగుట లేదు. 'న గమన్త్యన్తమ్' అను వాక్య మీ యర్థమునే స్పష్టీకరించినది. ఇది చతుర్దశ ఋక్కు. ఈ మంత్రము ఉషోదేవతాక కర్మయందు ద్రష్టవ్యము.

షష్ఠానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే పఞ్చమప్రపాఠకే

సప్తమోఽనువాకః

1. మంత్రము : **వసూనాం త్వాఽధీతేన । రుద్రాణామూర్మ్యా । ఆదిత్యానాం తేజసా । విశ్వేషాం దేవానాం క్రతునా ।**

మరుతామేమ్నా జుహోమి స్వాహా, ఇతి ।

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, వసూనామ్=అష్టవసువులయొక్క, అధీతేన (సహితమ్)=మంత్రజాతముతోc గూడినవాc డవును, రుద్రాణామ్=ఏకాదశ రుద్రులయొక్క, ఊర్మ్యా సహితమ్=ఉత్కర్షముతోc గూడినవాcడవును, ఆదిత్యానామ్=ద్వాదశాదిత్యులయొక్క, తేజసా సహితమ్=తేజస్సుతోc గూడినవాcడవును, విశ్వేషాం దేవానామ్=విశ్వేదేవ దేవతలయొక్క, క్రతునా సహితమ్=సంకల్పముతోc (లేదా-కర్మానుష్ఠానముతోc) గూడినవాcడవును, మరుతామ్=మరుత్తులయొక్క, ఏమ్నా సహితమ్=గతివిశేషముతోc గూడినవాcడవునగు, త్వా=నిన్ను ఉద్దేశించి, జుహోమి=హోమము చేయుచున్నాను. స్వాహా=ఈ హవిస్సు బాగుగ హుత మగుcగాక.

తాత్పర్యము : ఓ యగ్నీ! అష్టవసువు లధ్యయనము చేసిన మంత్రజాతముతోను, ఏకాదశ రుద్రుల సంబంధియైన యుత్కర్షముతోను, ద్వాదశాదిత్యుల సంబంధియైన తేజముతోను, విశ్వేదేవదేవాదుల సంకల్పాదులతోను కూడియున్న నిన్ను ఉద్దేశించి హోమము చేయుచున్నాను. ఈ హవిస్సు బాగుగ హుత మగుcగాక. ఇది సప్తమానువాకమునందలి ఉపహోమ మంత్రములలో ప్రథమ ఋక్కు. ఈ మంత్రమునకు సావిత్ర చయనమునందు వినియోగము.

2. మంత్రము : **అభిభూతిరహ మాగమమ్ । ఇన్ద్రసఖా స్వాయుధః । ఆస్వాఽకాశాసు దుష్టహాః, ఇతి ।**

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, అహమ్=నేను, ఆగమమ్=నీ సమీపమునందు వచ్చితిని. ఇన్ద్రసఖా=ఇంద్రునకు ఇష్టుcడవును, స్వాయుధః=శోభనములైన ఆయుధములతోc గూడినవాcడవును, ఆశాసు=దిక్కులందు, దుష్టహాః=ఎవనిచేతను తిరస్కరింపcబడ నశక్యుcడవునగు, త్వమపి=నీవు కూడ, ఆస్స్వ=ఉపవసించుము.

తాత్పర్యము : ఓ యగ్నీ! నేను నీ సమీపమునకు వచ్చితిని. ఇంద్రసఖేత్యాది విశేషణ విశిష్టుcడవైన నీవు కూడ కూర్చుండుము. ఇది ద్వితీయ ఋక్కు. ఈ మంత్రము ఒకానొక ఆగ్రయణకర్మయందు ఉపహోమార్థము వినియోక్తవ్యము.

3. మంత్రము : **ఇదం వర్చో అగ్నినా దత్తమాగాత్ । యశో భగ్గ్ం సహ ఓజో బలం చ (౧) । దీర్ఘాయుత్వాయ**

శతశారదాయ । ప్రతిగృహ్ణామి మహతే వీర్యాయ, ఇతి ।

అర్థము : అగ్నినా=అగ్నిచే, దత్తమ్=ఈయcబడిన, వర్చః=శరీర కాంతిని, యశః=కీర్తి, భగ్గః=రశ్మిరూప తేజస్సు, సహః=అభిభవ సామర్థ్యము, ఓజః=బలహేతువైన అష్టమధాతువు, బలమ్=శరీరశక్తి, (ఏతత్=ఈ గుణజాతము,) శతశారదాయ=శతసంఖ్యాక సంవత్సరోపేతమైన, దీర్ఘాయుత్వాయ=దీర్ఘకాలవర్తియైన

ఆయుష్యముకొఱకు, మహతే వీర్యాయ చ=అధిక సామర్థ్యముకొఱకును, ఆగాత్=యజమానునిc గూర్చి వచ్చినది.

తాత్పర్యము : అగ్నిచే నొసఁగఁబడిన శరీరకాంతి మొదలగు గుణజాతము శతసంవత్సరోపేతము, దీర్ఘకాలవర్తియునగు నాయుష్యముకొఱకు, అధిక సామర్థ్యముకొఱకును యజమానునకు సంప్రాప్త మైనది. ఇది తృతీయ ఋక్కు. ఈ మంత్రమునకు హారియోజనమునకు ఊర్ధ్వభావియగు యజ్ఞపుచ్ఛమునందు వినియోగము ద్రష్టవ్యము.

4. మంత్రము : **ఆయురసి విశ్వాయురసి । సర్వాయురసి సర్వమాయురసి । సర్వం మ ఆయుర్భూయాత్ ।**

సర్వమాయుర్గేషమ్, ఇతి ।

అర్థము : హే ప్రవర్తకాఖ్య కర్ణాభరణ!=ఓ ప్రవర్తక మనెడి కర్ణాభరణమా!, త్వమ్=నీవు, ఆయుః అసి=ఆయువుయొక్క స్వరూప మగుచున్నావు. విశ్వాయుః అసి=జగత్తుయొక్క ఆయుస్స్వరూప మగుచున్నావు. సర్వాయుః అసి= విశేషముగ సర్వపురుషులయొక్క ఆయుస్స్వరూప మగుచున్నావు. సర్వమ్ ఆయుః అసి=శతసంవత్సర పరిమితమైన ఆయువుయొక్క స్వరూప మగుచున్నావు. (త్వత్ప్రసాదాత్=నీ యనుగ్రహమువలన) మే=నాకు, సర్వమ్ ఆయుః=సంపూర్ణమైన ఆయువు, భూయాత్=కలుగుcగాక. (అతః=ఈ కారణమువలన,) సర్వమ్ ఆయుః=సంపూర్ణమైన ఆయువును, గేషమ్=పొందుదును గాక.

తాత్పర్యము : యజమానుఁడు ఆయుష్కామేష్టియందు కుడిచెవియందు కర్ణాభరణమును ధరించుచు నీ మంత్రమును పఠించవలెను. ఆ కర్ణాభరణ మిచట సంబోధించcబడినది. తాత్పర్యము స్పష్టము. ఈపూర్వోక్త మంత్రములు మూఁడు ఋగాత్మకములు. చతుర్థ మంత్రమునుండి యజురాత్మకములు. ఇది చతుర్థ మంత్రము.

5. మంత్రము : **భూర్భువః సువః, ఇతి ।**

అర్థము : భూః=భూ లోకము, భువః=అంతరిక్ష లోకము, సువః=ద్యు లోకము, (అనుగృహ్ణాన్తు= అనుగ్రహించుc గాక).

తాత్పర్యము : స్పష్టము. ఇది పంచమ యజుస్సు.

6. మంత్రము : **అగ్నిర్ధర్మేణాన్నాదః । మృత్యుర్ధర్మేణాన్నపతిః । బ్రహ్మ క్షత్రగ్ం స్వాహా (౨), ఇతి ।**

అర్థము : అగ్నిః=అగ్ని, ధర్మేణ=స్వకీయ ధర్మముచేత, అన్నాదః=అన్నభక్షకుఁడు, భవతి=అగుచున్నాఁడు. మృత్యుః= మృత్యుదేవుఁడు, ధర్మేణ=స్వకీయ ధర్మముచేత, అన్నపతిః=అన్నపాలకుcడు, భవతి. బ్రహ్మ=బ్రాహ్మణజాతి. క్షత్రమ్=క్షత్రియజాతి. స్వాహా=ఈ యగ్ని మృత్యు బ్రహ్మ క్షత్రత్వముల నుద్దేశించి యీ హవిస్సు హుత మగుcగాక.

తాత్పర్యము : జాఠరాగ్ని అన్నభక్షకుఁడు. అన్నభక్షకత్వము ఆ జాఠరాగ్నిధర్మము. మృత్యువు ప్రాణిని చంపనంతవఱకు ప్రాణి యన్నమును భుజించుచున్నాఁడు. ఇదియే మృత్యువునకుc గల అన్నపాలకత్వము. ఈ యగ్నిని,

మృత్యుదేవుని, బ్రాహ్మణ జాతిని, క్షత్రియ జాతిని ఉద్దేశించి హోమము చేయఁబడిన హవిస్సు బాగుగ హుత మగుఁగాక. ఇది షష్ఠ యజుస్సు.

7. మంత్రము : ప్రజాపతిః ప్రణేతా । బృహస్పతిః పుర ఏతా । యమః పన్థాః । చన్ద్రమాః పునరసుః స్వాహా, ఇతి ।

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, ప్రణేతా=ప్రేరకుఁడు. బృహస్పతిః=బృహస్పతి, పురః ఏతా=పురోభాగమున పోవువాఁడు. యమః=యముఁడు, పన్థాః=మార్గ పాలకుఁడు. చన్ద్రమాః=చంద్రుఁడు, పునరసుః=మాటిమాటికి పుట్టుచున్న ప్రాణరూపుఁడు. స్వాహా=ఈ ప్రజాపత్యాదుల నుద్దేశించి హోమము చేయఁబడిన హవిస్సు బాగుగ హుతమగుఁగాక.

తాత్పర్యము : ప్రణేతృత్వాది గుణ విశిష్టులైన ప్రజాపత్యాదుల నుద్దేశించి హోమము చేయఁబడిన హవిస్సు బాగుగ హుత మగుఁగాక. ఇది సప్తమ యజుస్సు. 'భూర్భువఃసువ' రిత్యాది మంత్రమునకు వినియోగము సూత్రాంతరము లందు అన్వేషణీయము.

8. మంత్రము : అగ్నిరన్నాదో ఽన్నపతిః । అన్నాద్య మస్మిన్యజ్ఞే యజమానాయ దదాతు స్వాహా, ఇతి ।

అర్థము : అగ్నిః=అగ్ని, అన్నాదః=జాఠరాగ్ని రూపమున అన్నభక్షకుఁడు. అన్నపతిః=బాహ్యాగ్ని రూపమున అన్నమునకు పాచకుఁడగుటవలన అన్నపాలకుఁడు. సః=అయమ్=ఆ యీ యగ్ని, అస్మిన్ యజ్ఞే=ఈ యజ్ఞమునందు, యజమానాయ=యజమానునికొఱకు, అన్నాద్యమ్=భక్షణ యోగ్యమైన యన్నమును, దదాతు=ఇచ్చుఁగాక. స్వాహా=ఆ యగ్నికొఱకు ఈ హవిస్సు హుత మగుఁగాక.

తాత్పర్యము : అగ్ని జాఠరాగ్ని రూపమున అన్నభక్షకుఁడు. ఆ యగ్ని బాహ్యాగ్ని రూపమున అన్నము పక్వ మగునట్లు చేయువాఁడు (పాచకుఁడు) కనుక అన్నపాలకుఁడు. అటువంటి యీ యగ్ని యజమానునకై భక్షణ యోగ్యమైన యన్నము నొసఁగుఁగాక. అట్టి యగ్నికొఱకు హవిస్సు హుత మగుఁగాక. ఇది యష్టమ యజుస్సు.

9. మంత్రము : సోమో రాజా రాజపతిః । రాజ్యమస్మిన్యజ్ఞే యజమానాయ దదాతు స్వాహా, ఇతి ।

అర్థము : సోమః=సోముఁడు, రాజా=బ్రాహ్మణులకు రాజు. రాజపతిః=రాజులకు పాలకుఁడగుటవలన రాజపతి. సః=ఆ సోముఁడు, అస్మిన్ యజ్ఞే, యజమానాయ, రాజ్యమ్=రాజ్యమును, దదాతు. స్వాహా=ఆ సోమునకై హోమము చేయఁబడిన యీ హవిస్సు హుత మగుఁగాక.

తాత్పర్యము : స్పష్టము. ఇది నవమ యజుస్సు.

10. మంత్రము :వరుణః సమ్రాట్సమ్రాట్పతిః । సామ్రాజ్య మస్మిన్యజ్ఞే యజమానాయ దదాతు స్వాహా (ఽ), ఇతి ।

అర్థము : వరుణః=వరుణుఁడు, సమ్రాట్=సమీచీన రాజు, భూత్వా=అయి, సమ్రాట్పతిః=ఇతరములైన సామ్రాజ్యములకు పాలకుఁడు, భవతి=అగుచున్నాఁడు. సః=ఆ వరుణుఁడు, అస్మిన్ యజ్ఞే, యజమానాయ, సామ్రాజ్యమ్, దదాతు. స్వాహా.(అర్థము పూర్వవత్తు.)

తాత్పర్యము : వరుణదేవుఁడు సమీచీన రాజు అయి, ఇతరములైన సర్వ సామ్రాజ్యములకు పాలకుఁ డగుచున్నాఁడు. శేషము పూర్వవత్తు. ఇది దశమ యజుస్సు.

11. మంత్రము :మిత్ర ꣳ క్షత్రం క్షత్రపతిꣳ । క్షత్రమస్మిన్యజ్ఞే యజమానాయ దదాతు స్వాꣳహా, ఇతి ।

అర్థము : మిత్రꣳ=మిత్రదేవుఁడు, క్షత్రమ్=స్వయముగ క్షత్రియజాతియై, క్షత్రపతిꣳ=ఇతరులైన సర్వక్షత్రియులకు పాలకుఁడు, భవతి=అగుచున్నాఁడు. సꣳ=ఆ మిత్రదేవుఁడు, అస్మిన్ యజ్ఞే, యజమానాయ, క్షత్రమ్=క్షత్రియ ధర్మమును, దదాతు స్వాహా. (అర్థము పూర్వవత్తు.)

తాత్పర్యము : మిత్రదేవుఁడు స్వయముగ క్షత్రియ జాతియై, యితరులైన సర్వక్షత్రియులకు పాలకుఁ డగుచున్నాఁడు. ఆ మిత్రదేవుఁడీ యజ్ఞమునందు యజమానునకై క్షత్రియ ధర్మము నొసఁగుఁగాక. ఆ మిత్రదేవునకై హోమము చేయఁబడిన హవిస్సు హుత మగుఁగాక. ఇది యేకాదశ యజుస్సు.

12. మంత్రము :ఇన్ద్రో బలం బలపతిꣳ । బలమస్మిన్యజ్ఞే యజమానాయ దదాతు స్వాꣳహా, ఇతి ।

అర్థము : ఇన్ద్రꣳ=ఇంద్రుఁడు, బలం (స్వయం ప్రాప్య)=స్వయముగ బలమును పొంది, బలపతిꣳ=ఇతరుల బలమునకు పాలకుఁడు, భవతి=అగుచున్నాఁడు. సꣳ=ఆ యింద్రుఁడు, అస్మిన్ యజ్ఞే, యజమానాయ, బలమ్, దదాతు. స్వాహా. అర్థము పూర్వవత్తు.

తాత్పర్యము : ఈ యింద్రుఁడు స్వయముగ బలమును పొంది, ఇతరుల బలమునకు పాలకుఁ డగుచున్నాఁడు. శేషము స్పష్టము. ఇది ద్వాదశ యజుస్సు.

13. మంత్రము :బృహస్పతిర్బ్రహ్మ బ్రహ్మపతిꣳ । బ్రహ్మస్మిన్యజ్ఞే యజమానాయ దదాతు స్వాꣳహా, ఇతి ।

అర్థము : బృహస్పతిꣳ=బృహస్పతి, బ్రహ్మ=దేవతలలో బ్రాహ్మణజాతి యుక్తుఁడై, బ్రహ్మపతిꣳ=ఇతర బ్రాహ్మణ జాతికి పాలకుఁడు, భవతి=అగుచున్నాఁడు. సꣳ=ఆ బృహస్పతి, అస్మిన్ యజ్ఞే, యజమానాయ, బ్రహ్మ=బ్రాహ్మణధర్మమును, దదాతు. స్వాహా. అర్థము పూర్వవత్తు.

తాత్పర్యము : బృహస్పతి స్వయముగదేవతలలో బ్రాహ్మణజాతి యుక్తుఁడై యితర బ్రాహ్మణజాతికి పాలకుఁ డగుచున్నాఁడు. ఆ బృహస్పతి యీ యజ్ఞమునందు యజమానునకై బ్రాహ్మణ ధర్మము నొసఁగుఁగాక. శేషము పూర్వవత్తు. ఇది త్రయోదశ యజుస్సు.

14. మంత్రము :సవితా రాష్ట్రగ్ం రాష్ట్రపతిꣳ । రాష్ట్రమస్మిన్యజ్ఞే యజమానాయ దదాతు స్వాꣳహా, ఇతి ।

అర్థము : సవితా=సవితృదేవుఁడు, రాష్ట్రం (స్వయం ప్రాప్య)=రాష్ట్రమును స్వయముగ పొంది, రాష్ట్రపతిꣳ=ఇతరుల రాష్ట్రమునకు పాలకుఁడు, భవతి=అగుచున్నాఁడు. సꣳ=ఆ సవితృదేవుఁడు, అస్మిన్ యజ్ఞే, యజమానాయ, రాష్ట్రమ్, దదాతు. స్వాహా. అర్థము పూర్వవత్తు.

తాత్పర్యము : సవితృదేవుఁడు స్వయముగ రాష్ట్రమును పొంది, అన్యదీయ రాష్ట్రమునకు పాలకుఁ డగుచున్నాఁడు. శేషము పూర్వవత్తు. ఇది చతుర్దశ యజుస్సు.

15. మంత్రము : **పూషా విశాం విట్పతిః । విశమస్మిన్యజ్ఞే యజమానాయ దదాతు స్వాహా, ఇతి ।**

అర్థము : పూషా =పూషదేవుఁడు, విశామ్ =దేవతలకు, (స్వయం స్వామీ భూత్వా =స్వయముగ స్వామియై,) విట్పతిః =మనుష్యులకుఁ గూడ పాలకుఁడు, భవతి =అగుచున్నాఁడు. సః =ఆ పూషదేవుఁడు, అస్మిన్ యజ్ఞే, యజమానాయ, విశమ్ =మనుష్య ధర్మమును, దదాతు. స్వాహా. అర్థము పూర్వవత్తు.

తాత్పర్యము : పూషదేవుఁడు స్వయముగ దేవతలకు స్వామియై మనుష్యులకుఁ గూడ పాలకుఁడగుచున్నాఁడు. శేషము పూర్వవత్తు. ఇది పంచదశ యజుస్సు.

16. మంత్రము : **సరస్వతీ పుష్టిః పుష్టిపత్న్యై । పుష్టిమస్మిన్యజ్ఞే యజమానాయ దదాతు స్వాహా, ఇతి ।**

అర్థము : సరస్వతీ =సరస్వతీ దేవి, పుష్టిః =స్వయముగ పుష్టియుక్తురాలగుచు, పుష్టిపత్న్యై =ఇతరుల పుష్టికి పాలయిత్రి, భవతి =అగుచున్నది. సా =ఆ సరస్వతీ దేవి, అస్మిన్ యజ్ఞే, యజమానాయ, పుష్టిమ్, దదాతు. స్వాహా. అర్థము పూర్వవత్తు.

తాత్పర్యము : సరస్వతీ దేవి స్వయముగ పుష్టియుక్తురా లగుచు ఇతరుల పుష్టిని పాలించుచు దగుచున్నది. శేషము పూర్వవత్తు. ఇది షోడశ యజుస్సు.

17. మంత్రము : **త్వష్టా పశూనాం మిథునానాగ్ం రూపకృద్రూపపతిః । రూపేణాస్మిన్యజ్ఞే యజమానాయ పశూన్దదాతు స్వాహా, ఇతి ।**

చ స్వాహా సామ్రాజ్య మస్మిన్యజ్ఞే యజమానాయ దదాతు స్వాహా విశ మస్మిన్యజ్ఞే యజమానాయ దదాతు స్వాహా చత్వారి చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే పఞ్చమ ప్రపాఠకే సప్తమోఽనువాకః ॥౭ ॥

అర్థము : మిథునానామ్ =స్త్రీపురుష రూపములైన, పశూనామ్ =పశువులయొక్క, రూపకృత్ =రూపకర్తయైన, త్వష్టా = త్వష్టదేవుఁడు, రూపపతిః =సర్వరూపములకు పాలకుఁడు, భవతి =అగుచున్నాఁడు. (అతః =ఈ కారణము వలన), సః =ఆ త్వష్ట, అస్మిన్ యజ్ఞే, యజమానాయ, రూపేణ యుక్తాన్ =సమీచీన రూపములతోఁ గూడిన, పశూన్ =పశువులను, దదాతు స్వాహా. అర్థము పూర్వవత్తు.

తాత్పర్యము : త్వష్టదేవుఁడు స్త్రీపురుషరూపములైన పశువుల రూపమును చేయువాఁడు. అతఁడు సర్వరూపములకు పాలకుఁడు. కావున ఆ త్వష్ట యీ యజ్ఞమునందు యజమానునకు సమీచీన రూపములతోఁ గూడిన పశువుల నొసఁగుఁగాక. అట్టి త్వష్టదేవునకు హోమము చేయఁబడిన యీ హవిస్సు హుత మగుఁగాక. 'అగ్నిరన్నాదః' ఇత్యాది మంత్రములు పది మిత్రవిందాఖ్యేష్టియందు ఉపహోమార్థములు.

సప్తమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే పఞ్చమప్రపాఠకే అష్టమోఽనువాకః

1. మంత్రము : స ఈం పాహి య ఋజీషీ తరుత్రః। యః శిప్రవాన్వృషభో యో మతీనామ్। యో గోత్రభిద్వజ్రభృద్యో హరిష్మాః । స ఇన్ద్ర చిత్రాగ్ం అభితృన్ధి వాజాన్, ఇతి ।

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రుcడా! యః (త్వమ్)=ఏ నీవు, ఋజీషీ=రసము తీసిన సోమవల్లీభాగము కలవాcడవో, తరుత్రః=దుఃఖములనుండి తరింపజేయువాcడవునో, సః త్వమ్=ఆ నీవు, ఈమ్=ఈ సవనమును, పాహి=పాలించుము. యః త్వమ్= ఏ నీవు, శిప్రవాన్=శోభన హను యుక్తుడవో, యః త్వం=ఏ నీవు, మతీనామ్=మా బుద్ధులను వర్షించువాcడవో, (సన్మార్గబుద్ధి ప్రదుcడవని యర్థము.) యః త్వమ్=ఏ నీవు, గోత్రభిత్=పర్వతములను భేదించినవాcడవో, వజ్రభృత్=వజ్రాయుధమును ధరించినవాcడవునో, యః త్వమ్=ఏ నీవు, హరిష్మాః=హరి నామకములైన యశ్వములం దున్నవాcడవో, హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, సః త్వమ్=ఆ నీవు, చిత్రాన్ వాజాన్=విచిత్రములైన శత్రువుల యన్నములను, అభితృన్ధి=అంతటను నశింపcజేయుము.

తాత్పర్యము : ఓ యింద్రా! ఋజీషీత్యాది విశేషణ విశిష్టుcడవైన నీవు ఈ సవనమును పాలించుము. ఓ యింద్రా! శిప్రవానిత్యాది విశేషణ విశిష్టుcడవైన నీవు శత్రువులయొక్క విచిత్రములైన యన్నములను నశింపcజేయుము. ఇంద్రుcడు ఋజీషి యని 'తస్మాత్తృతీయ సవన ఋజీష మభిషుణ్వన్తి' అను బ్రాహ్మణము తెలియcజేయుచున్నది. అష్టమానువాకమునందలి ఉపహోమమంత్రములలో నిది ప్రథమ ఋక్కు. ఈ మంత్రము మాధ్యందిన సవనమునందు ప్రస్థిత యాజ్యలలో అంతర్భావనీయము.

2. మంత్రము : ఆ తే శుష్మో వృషభ ఏత పశ్చాత్ । ఓత్తరాదధరాగా పురస్తాత్ । ఆ విశ్వతో అభి సమేత్వర్వాఙ్ । ఇన్ద్ర ద్యుమ్నగ్ం సువర్వద్ధేహ్యస్మే, ఇతి ।

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, హే వృషభ!=ఓ శ్రేష్ఠుcడా!, తే=నీయొక్క, శుష్మః=బలము, పశ్చాత్=మాకు పశ్చిమ భాగమున, ఆ ఏతు=వచ్చుcగాక. ఉత్తరాత్=ఉత్తర భాగమునందుc గూడ, ఆ ఏతు=వచ్చుcగాక. అధరా(గా)త్=అధర భాగమునందుc గూడ, ఆ ఏతు. పురస్తాత్=పూర్వభాగమునందుc గూడ, ఆ ఏతు. విశ్వతః=సర్వప్రదేశములందు, అభి=మమ్ము అభిలక్షించి, అర్వాఙ్=సమీపవర్తియై, ఆ సమేతు=బాగుగ వచ్చుcగాక. హే ఇన్ద్ర!=ఓ యింద్రా! సువర్వత్=స్వర్గయుక్తమైన, ద్యుమ్నమ్=ధనమును, అస్మే(అస్మాసు)=మాయందు, ధేహి=సంపాదించుము.

తాత్పర్యము : శ్రేష్ఠుcడవైన యింద్రా! నీ బలము మాకు పశ్చిమోత్తరాది భాగములందు వచ్చుcగాక. స్వర్గయుక్తమైన ధనమును మాకై సంపాదించుము. ఇది ద్వితీయ ఋక్కు.

3. మంత్రము : **ప్రోష్వస్మై పురో రథమ్ । ఇన్ద్రాయ శూష మర్చత (౧) । అభీ కేచిదు లోకకృత్ । సఙ్గే సమత్సు వృత్రహా ।**

అస్మాకం బోధి చోదితా । నభన్తామన్యకేషామ్ । జ్యాకా అధి ధన్వసు, ఇతి ।

అర్థము : అస్మై ఇన్ద్రాయ = ఈ యింద్రునికొఱకు, పురః రథమ్ = ఇంద్రుని రథముయొక్క పురోభాగమున, శూషమ్ = బలమును, ప్రోష్వర్చత = ప్రకర్షముగ సుష్ఠుగ పూజించుఁడు. అయమ్ = ఈ యింద్రుఁడు, వృత్రహా = వైరిఘాతియై, సమత్సు = సంగ్రామములందు, సఙ్గే సతి = వైరిభటులతో సంయోగము (కలయిక - లేదా - ఎదుర్కొనుట) కలుగుచుండఁగా, కేచిదు = చంపుటకు శత్రువు తలంచినను, లోకకృత్ = స్థితిని చేయువాఁడే. (పారిపోడని యర్థము. ఇది బలమునకు పూజ. తథా పూజితః ఇన్ద్రః = ఆ విధముగ పూజింపఁబడిన యింద్రుఁడు,) అస్మాకమ్ = మాకు, చోదితా = ఇతరవ్యావృత్తికై ప్రేరకుఁడగుచు, బోధి = సావధానుఁడగుఁగాక. అన్యకేషామ్ = కుత్సితులైన వైరులయొక్క, ధన్వసు = ధనువులందు, అధి = అధిశ్రయించి యుంటున్న, జ్యాకాః = కుత్సితములైన వింటినారులు, నభన్తామ్ = హింసింపఁబడుఁగాక (త్రెంపఁబడుఁగాక).

తాత్పర్యము : ఇంద్రునికొఱకు ఇంద్రుని యెదుట రథముయొక్క పురోభాగమున బలమును ప్రకర్షముగను, సుష్ఠుగను పూజింపుఁడు. బలమునకు పూజ యెట్లనఁగా - ఈ యింద్రుఁడు వైరిఘాతియై యుద్ధములందు వైరిభటులెదుర్కొనఁగా చంపుటకై శత్రువు తలఁచినను స్థిరముగ నుండును కాని, పారిపోఁడు. బలపూజ యీ విధముగ నుండును. ఆ విధముగ పూజింపఁబడిన యింద్రుఁడు మాకు ఇతరవ్యావృత్తికై ప్రేరకుఁ డగుచు సావధానుఁ డగుఁగాక. కుత్సితులైన వైరుల ధనువుల నాశ్రయించి యుండునట్టి వింటినారులు త్రెంపఁబడుఁగాక. ఇది తృతీయ ఋక్కు. ఈ మంత్రద్వయము ఒకానొక ఐంద్రకర్మయందు వినియోజ్యము.

4. మంత్రము : **ఇన్ద్రం వయగ్ం శునాసీరమ్ । అస్మిన్యజ్ఞే హవామహే । ఆ వాజైరుప నో గమత్, ఇతి ।**

అర్థము : శునాసీరమ్ = వాయ్వాదిత్యులతోఁ గూడియున్న, ఇన్ద్రమ్ = ఇంద్రుని, వయమ్ = మేము, అస్మిన్ యజ్ఞే = ఈ యజ్ఞమునందు, హవామహే = ఆహ్వానించుచున్నాము. సః = ఆ యింద్రుఁడు, వాజైః = అన్నములతోఁ గూడ, నః = మమ్మఁగూర్చి, ఉపాగమత్ = సమీపమునకు వచ్చుఁగాక. (శునః = వాయుః. సీరః = ఆదిత్యః. తాభ్యాం యుక్తం శునాసీరమ్ ఇన్ద్రమ్ ఇతి విద్యారణ్యమ్.)

తాత్పర్యము : వాయ్వాదిత్యులతోఁ గూడిన యింద్రునిమేము ఈ యజ్ఞమునం దాహ్వానించుచున్నాము. ఆ యింద్రుఁడును అన్నములతోఁ గూడ మా సమీపమునకు వచ్చుఁగాక. ఇది చతుర్థ ఋక్కు.

5. మంత్రము : **ఇన్ద్రాయ శునాసీరాయ । స్రుచా జుహుత నో హవిః (౨) । జుషతాం ప్రతి మేధిరః, ఇతి ।**

అర్థము : శునాసీరాయ = వాయ్వాదిత్య యుక్తుఁడైన, ఇన్ద్రాయ = ఇంద్రునికొఱకు, స్రుచా = జుహువుతో, నః = మాయొక్క, హవిః = హవిస్సును, జుహుత = ఋత్విజులు హోమము చేయుడురుగాక. మేధిరః = మేధావంతుఁడైన యింద్రుఁడు, ప్రతిజుషతామ్ = ప్రాతిస్వికముగ (ప్రత్యేకముగ తనకై హోమము చేయఁబడిన) ఆ హవిస్సును సేవించుఁగాక.

తాత్పర్యము : వాయ్వాదిత్య యుక్తుcడైన యింద్రునికొఱకు మా హవిస్సును ఋత్విజులు జుహువుతో హోమము చేయుదురు గాక. మేధావంతుcడైన యింద్రుcడు ప్రాతిస్వికముగ ఆ హవిస్సును సేవించుcగాక. ఇది పంచమ ఋక్కు.

6. మంత్రము : ప్ర హవ్యాని ఘృతవన్త్యైన్ధ। హర్యశ్వాయ భరతా సజోషాः। ఇన్ద్రర్తుభిర్బ్రహ్మణా వావృధానः। శునాసీరీ హవిరిదం జుషస్వ, ఇతి ।

అర్థము : హే ఋత్విజः!=ఓ ఋత్విజులారా!, హర్యశ్వాయ=హరిత నామకములైన అశ్వములతోc గూడిన, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, ఘృతవన్తి=నేతితోc గూడిన, హవ్యాని=హవిస్సులను, ప్రభరత=ప్రకర్షముగ సంపాదించుcడు. హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, త్వమ్=నీవు, ఋతుభిः=వసంతాది ఋతుదేవతలతో, సజోషాः=సమానప్రీతి కలవాcడ వగుచు, బ్రహ్మణా=మంత్రముచే, వావృధానः=వృద్ధినొందుచున్న వాcడవు, శునాసీరీ=వాయ్వాదిత్యులతోc గూడినవాcడవునై, ఇదం హవిः=ఈ హవిస్సును, జుషస్వ=సేవించుము.

తాత్పర్యము : ఓ ఋత్విజులారా! హర్యశ్వుcడైన యింద్రునికొఱకు నేతితోc గూడిన హవిస్సులను ప్రకర్షముగ సంపాదించుcడు. ఓ యింద్రా! నీవు వసంతాది ఋతుదేవతలతో సమానప్రీతి కలవాcడ వగుచు మంత్రముచే వృద్ధి నొందుచున్నవాcడవును, వాయ్వాదిత్య సహితుcడవునై యీ హవిస్సును సేవించుము. ఇది షష్ఠ ఋక్కు. ''ఇన్ద్రాయ శునాసీరాయ పురోడాశో ద్వాదశ కపాలः'' అను శ్రుతిచే విహితమైన కర్మయందు ఈ మంత్రద్వయము వినియోక్తవ్యము. ఈ రెండు మంత్రములు ఈ పైని చెప్పcబడిన కర్మయందు యాజ్యానువాక్యలని, ''ఇన్ద్రం వయగ్ం శునాసీరమ్'' అను మంత్రమును వికల్పిత పురోనువాక్య యని గ్రహించవలెను.

7. మంత్రము : వయः సుపర్ణా ఉపసేదురిన్ద్రమ్ । ప్రియమేధా ఋషయో నాధమానాः । అప ధ్వాన్తమూర్ణుహి పూర్ధి చక్షుः । ముముగ్ధ్యస్మాన్నిధయేవ బద్ధాన్, ఇతి ।

అర్థము : వయः=పక్షివయూ ర్తిధారులును, (అతः ఏవ=కనుకనే,) సుపర్ణాः=శోభన పక్షోపేతులును, ప్రియమేధాः=అధీత గ్రంథ ధారణ శక్తి రూపమైన మేధయందు ప్రీతి కలవారును, నాధమానాः=కొంచెము కార్యమును యాచించుచున్నవారునగు, (కేచిత్) ఋషయः=కొందఱు ఋషులు, 'హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, ధ్వాన్తమ్=అజ్ఞాన లక్షణమైన యంధకారమును, అపోర్ణుహి=తొలcగించుము. చక్షుः=జ్ఞానలక్షణమైన దృష్టిని, పూర్ధి=పూరించుము. నిధయేవ=శృంఖలమువంటి యజ్ఞానముచే, బద్ధాన్=బద్ధులమైన మమ్ము ముముగ్ధి=ఆ యజ్ఞాన బంధమునుండి విడిపించుము', ఇతి=అని, ఇన్ద్రమ్=ఇంద్రుని, ఉపసేదుः=కార్యార్థము ఉపాసించిరి.

తాత్పర్యము : 'ఓ యింద్రా! అజ్ఞాన లక్షణమైన యంధకారమును తొలcగించుము. జ్ఞానలక్షణమైన దృష్టిని పూరించుము. శృంఖలమువంటి యజ్ఞానముచే బద్ధులమైన మమ్ము ఆ యజ్ఞాన బంధమునుండి విడిపించుము' అని కొందఱు

ఋషు లింద్రు నుపాసించిరి. ఆ ఋషులు పఙ్క్తి ఆకారమును ధరించి శోభనములైన ఱెక్కలు కలిగి యుండువారు. ధారణశక్తి రూపమైన మేధయందు ప్రీతి కలవారు. పైవిధముగ యాచించి యుపాసించినవారు. ఇది సప్తమ ఋక్కు. ఈ మంత్రమును, సోమక్రయానంతరము యాగకర్త తన మూఁపుపైనున్న వజ్రమును తొలఁగించునపుడు వినియోగించవలెనని యాపస్తంబులు 'అత్ర యజమానోఽ పోర్ణుతే వయఃసుపర్ణాఃʼ అను సూత్రముచేఁ దెలియఁజేసినారు.

8. మంత్రము : బృహదిన్ద్రాయ గాయత (౩) । మరుతో వృత్రహన్తమమ్ । యేన జ్యోతిరజనయ నృతావృధః । దేవం దేవాయ జాగృధి, ఇతి ।

అర్థము : హే మరుతఃఓ మరుత్తులారా!, ఋతావృధఃయజ్ఞవర్ధకులైన ఋత్విజులు, దేవాయఇంద్రదేవునికొఱకు, దేవమ్దీప్యమానమును, జాగృధిఅప్రమత్తత్వమునకు (జాగరణమునకు) సాధనమునైన, జ్యోతిఃజ్ఞానరూప ప్రకాశమును, యేనఏ బృహత్సామముచే, అజనయన్ఉత్పాదింపఁజేసిరో, వృత్ర హన్తమమ్అతిశయముగ వైరివధకారియైన, తత్ బృహత్ఆ బృహత్సామమును, ఇన్ద్రాయఇంద్రునికొఱకు, గాయతగానము చేయుఁడు.

తాత్పర్యము : ఓ మరుత్తులారా! అతిశయముగ వైరివధకారియైన బృహత్సామము నింద్రునికై గానము చేయుఁడు. దేవ మిత్యాది విశేషణ విశిష్టమైన యా బృహత్సామమును యజ్ఞవర్ధకులైన ఋత్విజులు పుట్టించిరి. ఋత్విజులు పృష్ఠ స్తోత్రమునందు బృహత్సామమును గానము చేయుచున్నారు కదా! ఇది యష్టమ ఋక్కు. ఈ మంత్రమునకు ఒకానొకచోట సోమవికృతియందు వినియోగము చూడఁదగినది.

9. మంత్రము : కా మిహైకాఃక ఇమే పతజ్గాఃమన్థాలాఃకులిపరి మా పతన్తి । అనావృతైనాన్ప్రధమన్తు దేవాఃసౌపర్ణం చక్షుస్తనువా విదేయ, ఇతి ।

అర్థము : మిహైకాఃదృష్ట్యావరకములైన రోగవిశేషములు, కాఃకిమి?, పతజ్గాఃనేత్రరశ్మి జన్యములైన కేశోండ్రకములు, కేకిమి? (తదుభయోపద్రవము నాకు లేదని యర్థము.) మాన్థాలాఃకేశోండ్రక విశేషములు, కులిగుంపుగా, మానన్ను, పరిపతన్తిఆవరించుచున్నవి. దేవాఃదేవతలు, అనావృతాకేశోండ్రాది కృత నేత్రావరణము తొలఁగుటచే, ఏనాన్ఈ కేశోండ్రకాదికములైన రోగదోషములను, ప్రధమన్తుప్రకర్షముగ ముఖోత్థిత వాయు మాత్రముచే నశింపఁజేయుదురు గాక. అహమ్నేను, తనువా సహితఃశరీరముతోఁ గూడినవాఁడనై, సౌపర్ణం చక్షుఃపక్షి సంబంధి చక్షువును, విదేయపొందెదను.

తాత్పర్యము : నీహార వాచకమైన మిహికా శబ్దము ఉపలక్షణచే దృష్టి కావరకమైన రోగవిశేషమును చెప్పుచున్నది. మిహికలే మిహైకలు. శలభవాచియైన పతంగ శబ్దము ఉపలక్షణచే నేత్రరశ్మిజన్యములును ఆకాశమున భాసమానములునగు కేశోండ్రకములను చెప్పుచున్నది. ఈ కేశోండ్రకములు ఔష్ణ్యరోగము ఉన్నసమయమున అనేకములు భాసించుచుండును. ఆ యుభయము కిం శబ్దములచే ఆక్షేపించఁబడుచున్నది. అనఁగా తదుభయ

సంబంధియైన యుపద్రవము నాకు లేదని యర్థము. దధిని మథించునపుడు పడునట్టి తక్రబిందువులవలె వచ్చునట్టి కేశోండ్రక విశేషములు మాంథాలము లనcబడును. అవి గుంపుగా నన్ను ఆవరించుచున్నవి. దేవతలు కేశోండ్రాది కృత నేత్రావరణమును తొలcగించి యా కేశోండ్రకాదికములైన రోగదోషములను ముఖోత్థిత వాయుమాత్రముచేతనే నశింపcజేయుదురు గాక. అప్పుడు నేను శరీర సహితుcడనై పక్షిచకువువంటి చకువును పొందెదను. పక్షి దూరస్థ వస్తువును చూచువిధముగ దూరదర్శన క్షమమైన చకుష్పాటవమును పొందెదను. ఇది నవమ ఋక్కు. ఈ మంత్రము నేత్రరోగ పరిహారమునకై ప్రయోక్తవ్యము.

10. మంత్రము :**ఏవా కవన్దస్వ వరుణం బృహన్తమ్ । నమస్యాధీర మమృతస్య గోపామ్ । స నః శర్మ త్రివరూథం వియగ్ంసత్ (ళ) । యూయం పాత స్వస్తిభిః సదా నః, ఇతి ।**

అర్థము : హే యజమాన!=ఓ యజమానుcడా!, బృహన్తమ్=గుణాధికుcడైన, వరుణమేవ=వరుణునే, ఆవన్దస్వ=స్తుతించుము. ధీరమ్=బుద్ధిమంతుcడైన, అమృతస్య=క్రతుఫలమునకు, గోపామ్=రక్షకుని, నమస్యా=నమస్కరించుము. సః=ఆ వరుణుcడు, నః=మాకొఱకు, త్రివరూథమ్=భూమికా త్రయోపేతమైన, శర్మ=గృహమును, వియంసత్=విశేషముగ నొసcగుcగాక. హే వరుణ!=ఓ వరుణదేవా!, (సపరివారాః) యూయమ్=పరివార సహితులైన మీరు, స్వస్తిభిః=క్షేమములచే, నః=మమ్ము, సదా=ఎల్లవేళలందు పాత=రక్షించుcడు.

తాత్పర్యము : ఓ యజమానుcడా! గుణాధికుcడైన వరుణునే స్తుతించుము. బుద్ధిమంతుcడైన క్రతుఫలదాతను నమస్కరించుము. ఆ వరుణుcడు మాకు భూమికా త్రయోపేతమైన గృహమును విశేషముగ నొసcగుcగాక. ఓ వరుణదేవా! పరివార సహితులైన మీరు క్షేమములచే మమ్ము సర్వదా రక్షించుcడు. ఇది దశమ ఋక్కు. ఈ మంత్రమునకు వినియోగము బ్రహ్మ యను ఋత్విజునియొక్క ఉత్సంగమందలి సోమాసాదనమందని ఆపస్తంబ మహర్షి చెప్పియుండెను.

11. మంత్రము :**నాకే సుపర్ణముప యత్పతన్తమ్ । హృదా వేనన్తో అభ్యచక్షత త్వా । హిరణ్యపక్షం వరుణస్య దూతమ్ । యమస్య యోనౌ శకునం భురణ్యుమ్, ఇతి ।**

అర్థము : (హే ప్రవర్గ్యస్వామిన్!=ఓ ప్రవర్గ్యస్వామీ!, ఋత్విజః=ఋత్విక్కులు,) నాకే=స్వర్గమునందు, ఉపపతన్తమ్=సమీపమునకు వచ్చుచున్నవాcడవును, సుపర్ణమ్=శోభన పక్షోపేతుcడవును (హిరణ్యపక్షుcడవును), వరుణస్య దూతమ్=వరుణునకు దూతవును (వరుణునిచే పంపcబడినవాcడవును), యమస్య=యమునియొక్క, యోనౌ=స్థాన విశేషమున, భురణ్యుమ్=భరణశీలుcడవును, (రోగసంపాదకుcడవని యర్థము.) శకునమ్=పక్షీ వ్యకారుcడవునగు, త్వా=నిన్ను, హృదా=తమ మనస్సుచే, వేనన్తః=కోరుచున్నవారై, యత్=ఎప్పుడు, అభ్యచక్షత=అంతటను ప్రఖ్యాపింపcజేసిరో, తత్=అప్పుడు, (తుష్టః భవ=సంతుష్టుcడ వగుము).

తాత్పర్యము : ఓ ప్రవర్గ్యస్వామీ! ఋత్విజులు 'నాకే ఉపపతన్తమ్' ఇత్యాది విశేషణ విశిష్టుఁడవైన నిన్ను తమ మనస్సుచే కోరుచున్నవారై ప్రఖ్యాపింపజేసినప్పుడు సంతుష్టుఁడవు కమ్ము. ప్రవర్గ్యము=యాగవిశేషము. ఈ మంత్రము ప్రవర్గ్యముయొక్క అభిషవమునందు అంతర్భావనీయము. ఇది యేకాదశ ఋక్కు.

12. మంత్రము :**శం నో దేవీరభిష్టయే । ఆపో భవన్తు పీతయే । శం యోర భిస్రవన్తు నః, ఇతి ।**

అర్థము : దేవీః=ద్యోతమానములైన, ఆపః=ఉదకములు, నః=మాయొక్క, అభిష్టయే=అపేక్షితమైన, పీతయే=పానము, (త్రాగుట)కొఱకు, శమ్=శాంతములు, భవన్తు=అగుఁగాక. నః=మమ్మ్ఁ గూర్చి, శమ్=సుఖహేతువులు, యోః=దుఃఖవియోగజములు నగుచు, అభిస్రవన్తు=అంతటను ప్రవహించుఁగాక.

తాత్పర్యము : ప్రకాశించుచున్న యుదకములు మా కపేక్షితమైన పానముకొఱకు శాంతము లగుఁగాక. మా సుఖమునకు హేతువులును, మా దుఃఖమును పోఁగొట్టునవియు నగుచు నంతటను ప్రవహించుఁగాక. ఇది ద్వాదశ ఋక్కు.

13. మంత్రము :**ఈశానా వార్యాణామ్ । క్షయన్తీశ్చర్షణీనామ్ (ం) । అపో యాచామి భేషజమ్, ఇతి ।**

అర్థము : అహమ్=నేను, వార్యాణామ్=వరణీయములైన కోరికలకు, ఈశానాః=సమర్థములును, చర్షణీనామ్=మనుష్యులకు, క్షయన్తీః=నివాసహేతు భూతములునగు, అపః=అబ్దేవతలను గూర్చి, భేషజమ్=పాప వినాశ కారణమైన ఔషధమును, యాచామి=యాచించుచున్నాను.

తాత్పర్యము : నేను పాప వినాశకారణమైన ఔషధము నొసఁగుఁడని అబ్దేవతలను యాచించుచున్నాను. ఉదకములు కోరికల నొసఁగుటకై సమర్థములు. మనుష్యుల నివాసములకు హేతువులు. ఇది త్రయోదశ ఋక్కు.

14. మంత్రము :**అప్సు మే సోమో అబ్రవీత్ । అన్తర్విశ్వాని భేషజా । అగ్నిం చ విశ్వశంభువమ్ । ఆపశ్చ విశ్వభేషజీః,**

ఇతి ।

అర్థము : అప్సు అన్తః=ఉదకముల మధ్యమందు, విశ్వాని భేషజా(ని)=సర్వౌషధములు, (సన్తీతి=ఉంటున్నవని,) మే=నాకొఱకు, సోమః=సోమదేవుఁడు, అబ్రవీత్=చెప్పెను. చ=మఱియు, విశ్వశంభువమ్=సర్వజగత్తునకు సుఖమును కలుగఁజేయువానినిగా, అగ్నిమ్=అగ్నిని, మే, అబ్రవీత్. చ=మఱియు, విశ్వభేషజీః=సర్వానిష్టమునకు ఔషధ రూపములనుగా, ఆపః=ఉదకములు, సన్తీతి=ఉన్నవని, మే, అబ్రవీత్.

తాత్పర్యము : ఉదకముల లోపల మధ్యమందు సర్వవిధములైన ఔషధము లున్నవని సోమదేవుఁడు నాకు చెప్పెను. ఆ విధముగ అగ్ని సర్వజగత్తునకు సుఖమును భావనచేయువాఁడని (కలుగఁజేయువాఁడనియు), ఆ విధముగ ఉదకములు సర్వానిష్టమునకు ఔషధ రూపము లనియు సోమదేవుఁడు నాకు చెప్పెను. ఇది చతుర్దశ ఋక్కు. ఈ మంత్ర త్రయము అబ్దేవతాక కర్మయందు ద్రష్టవ్యము.

15. మంత్రము :**యదప్సు తే సరస్వతీ । గోష్వశ్వేషు యన్మధు । తేన మే వాజినీవతి । ముఖమద్ధి సరస్వతి, ఇతి ।**

అర్థము : హే సరస్వతి!=(నదీరూపవైన) యో సరస్వతీ!, తే=నీయొక్క, అప్సు=ఉదకములందు, యత్ మధు=ఏ మాధుర్యము, విద్యతే=ఉంటున్నదో, గోషు=గోవులందు, యత్ మధు=ఏ మధురక్షీరము, విద్యతే=ఉంటున్నదో, అశ్వేషు=గుఱ్ఱములందు, యత్=సమీచీనమైన యే వహన సామర్థ్యము, వర్తతే=ఉంటున్నదో, హే వాజినీవతి! సరస్వతి!=అన్నసమృద్ధి యుక్తవైన యో సరస్వతీ!, తేన=ఆ సర్వస్వముచేత, మే=నాయొక్క, ముఖమ్=ముఖమును, అధీ=అలంకృతము జేయుము.

తాత్పర్యము : నదీరూపవైన యో సరస్వతీ! నీ యుదకములందలి మాధుర్యముచేతను, గోవులందుఁ గల మధుర క్షీరముచేతను, అశ్వములందుఁ గల సమీచీనమైన వహన సామర్థ్యముచేతను నా ముఖము నలంకరింపఁజేయుము. సరస్వతి అన్నసమృద్ధిమతి. ఇది పంచదశ ఋక్కు.

16. మంత్రము :**యా సరస్వతీ వైశమ్భల్యా (౬) । తస్యాం మే రాస్వ । తస్యాస్తే భక్షీయ । తస్యాస్తే భూయిష్ఠభాజో భూయాస్మ, ఇతి ।**

అర్థము : వైశమ్భల్యా=ప్రజల పోషణమును చేయుటకై సమర్థురాలైన, యా సరస్వతీ=ఏ నదీరూప సరస్వతి, అస్తి=కలదో, హే సరస్వతి!=ఓ సరస్వతి దేవతా!, తస్యామ్=ఆ నదీరూప సరస్వతియందు, మే=నాకొఱకు, రాస్వ=భోగము నొసఁగుము. తస్యాః తే=అటువంటి నదీరూపవైన నీయొక్క, భక్షీయ=రసము ననుభవింతును (అనుభవించుచున్నాను). తస్యాఃతే=అటువంటి నీయొక్క, భూయిష్ఠభాజఃఅతి ప్రభూత రసమును సేవించువారము, భూయాస్మ=అగుదుము గాక.

తాత్పర్యము : ఓ సరస్వతి దేవతా! ప్రజల పోషణము చేయుటకు సమర్థురాలైన నదీరూప సరస్వతియందలి భోగమును నా కొసఁగుము. ఆ సరస్వతివైన నీయొక్క రసము ననుభవించుచున్నాఁను. అటువంటి నీయొక్క అతిప్రభూతమైన రసమును సేవించువార మగుదుము గాక. ఇది షోడశ ఋక్కు. ఈ మంత్రద్వయమునకు దార్శిక యజమానునియందు వినియోగమని ఆపస్తంబులు చెప్పిరి.

17. మంత్రము :**అహం త్వదస్మి మదసి త్వమేతత్ । మమాసి యోనిస్తవ యోనిరస్మి । మమైవ సన్వహ హవ్యాన్యగ్నే । పుత్రః పిత్రే లోకకృజ్జాతవేదః, ఇతి ।**

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, అహమ్=నేను, త్వదస్మి=నీ సమీపమువలన యజమానుఁడ నగుచున్నాను. త్వమ్=నీవు, మత్=నా (సకాశము) వలన, ఏతత్=ఈ యాహవనీయరూపమును, (ప్రాప్తః) అసి=పొందినవాఁడ వగుచున్నావు. (అతఃఈ కారణమువలన,) త్వమ్=నీవు, మమ=నాకు, యోనిః=కారణము, అసి=అగుచున్నావు. అహం చ=నేను కూడ, తవ=నీకు, యోనిః=కారణము, అస్మి=అగుచున్నాను. హే అగ్నే!=ఓ యగ్నీ!, మమైవసన్=నీవు మదీయుఁడవే యగుచు, హవ్యాని=హవిస్సులను, వహ=వహించుము. హే జాతవేదః!=సర్వజగదభిజ్ఞుఁడవైన ఓ యగ్నీ!, (లోకే=లోకమునందు,) పుత్రఃపుత్రుఁడు పిత్రే=తండ్రి కొఱకు, లోకకృత్=స్థానమును చేయువాఁడు (స్థాన సంపాదకుఁడు), (యథా భవతి=ఏవిధముగ

నగుచున్నాఁడో, అతః=ఈ కారణమువలన, యథా=ఏ విధముగ, మయా=నాచే, తవ=నీకు, స్థానం సంపాదితమ్=స్థానము సంపాదించఁబడినదో, తథా=ఆ విధముగ, త్వయాపి=నీచేఁగూడ, మమ=నాకు, పుణ్యలోకః=పుణ్యలోకము, సంపాదనీయః=సంపాదించఁదగినది).

తాత్పర్యము : ఓ యగ్నీ! నేను నీ సాన్నిధ్యమువలన యజమానుఁడ నగుచున్నాను. నీవు కూడ నా సాన్నిధ్యమువలన ఈ యాహవనీయ రూపమును పొందితివి. ఇందువలన నీవు నాకు కారణ మగుచున్నావు. నేను కూడ నీకు కారణ మగుచున్నాను. ఓ యగ్నీ! నీవు మదీయుఁడవే అయి హవిస్సులను వహించుము. సర్వజగదభిజ్ఞుఁడవైన ఓ యగ్నీ! లోకమునందు పుత్రుఁడు తండ్రికై స్థానసంపాదకుఁ డగుచున్నవిధముగ, నేను నీకు స్థానమును సంపాదించితిని. ఆ విధముగ నీవు కూడ నాకై పుణ్యలోకమును సంపాదించుము. ఇది సప్తదశ ఋక్కు.. ఈ మంత్రమునకు ఫలచమసమందు వినియోగము.

18. మంత్రము :**ఇహైవ సంస్తత్ర త్వాకగ్నే। ప్రాణేన వాచా మనసా బిభర్మి। తిరో మా సన్తమాయుర్మా ప్రహాసీత్ (౭)।**

జ్యోతిషా త్వా వైశ్వానరేణోపతిష్ఠే, ఇతి।

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, అహమ్=నేను, ఇహైవ=ఈ దూరదేశమునందే, స్థితః సన్=ఉన్నవాఁడ నగుచు, తత్ర=ఆ యాహవనీయ స్థానమునందు, సన్తమ్=ఉంటున్న, త్వా=నిన్ను, (మదీయేన) ప్రాణేన=నా ప్రాణముచేతను, వాచా=వాక్కుచేతను, మనసా=మనస్సుచేతను, బిభర్మి=ధరింపఁజేయుచున్నాను. తిరః=వ్యవహితుఁడను, (భూత్వా=అయి,) సన్తమ్=ఉంటున్న, మా=నన్ను, ఆయుః=ఆయువు, మా ప్రహాసీత్=పరిత్యజింప కుండుఁగాక. వైశ్వానరేణ జ్యోతిషా=సర్వపురుషహితమైన తేజస్సుతో, (యుక్తమ్=కూడిన,) త్వా=నిన్ను, ఉపతిష్ఠే=సేవించుచున్నాను.

తాత్పర్యము : ఓయగ్నీ! నేను ఈ దూరదేశమందే ఉంటున్నవాఁడ నగుచు ఆ యాహవనీయ స్థానమునం దుంటున్న నిన్ను నా ప్రాణముచేతను, వాఙ్మనస్సులచేతను ధరింపఁజేయుచున్నాను. వ్యవహితుఁడనుగా నుంటున్న నన్ను ఆయువు పరిత్యజింపకుండుఁగాక. సర్వపురుషహిత తేజోయుక్తుఁడవైన నిన్ను సేవించుచున్నాను. ఇది అష్టాదశ ఋక్కు. ఈ మంత్రము ఒకానొకచోట అగ్న్యుపస్థానమునందు వినియోక్తవ్యము.

19. మంత్రము :**అయం తే యోనిర్ఋత్వియః। యతో జాతో అరోచథాః। తం జానన్నగ్న ఆరోహ। అథా నో వర్ధయా రయిమ్, ఇతి।**

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, అయమ్=అరణి రూపమైన యీ కాష్ఠవిశేషము, తే=నీకు, ఋత్వియః యోనిః=ఋతుకాల సంబంధియైన ఉత్పత్తి స్థానము. యతః=ఏ యోనినుండి, జాతః త్వమ్=పుట్టిన నీవు, అరోచథాః=దీప్తుఁడ వగుచున్నావో; హే అగ్నే!=ఓ యగ్నీ!, జానన్=స్వకీయముగఁ దెలిసికొనినవాఁడవై, తమ్=ఆ యరణి రూపమైన యోనిని, ఆరోహ=అధిష్ఠించుము. అథా=అనంతరము, నః=మాయొక్క, రయిమ్=ధనమును, వర్ధయా=వృద్ధి నొందించుము.

తాత్పర్యము : ఓ యగ్నీ! ఈ యరణి రూపమైన కాష్ఠవిశేషము నీకు ఋతుకాల సంబంధియైన ఉత్పత్తిస్థానము. నీ వీ యరణినుండి దీపించుచున్నావు. కనుక ఓ యగ్నీ! ఈ యరణిని నీదిగా గుర్తించి దీని నధిరోహించుము. అనంతరము మా ధనమును సమృద్ధము చేయుము. ఈ మంత్రమును పఠించుచు నగ్నిని అరణులం దారోహింపcజేయవలెనని ''అయంతే యోనిర్ఋత్వియ ఇత్యరణ్యోః సమారోహయతి'' అను బ్రాహ్మణమునం దామ్నాత మైనది. ఇది ఏకోనవింశతి ఋక్కు.

20. మంత్రము :యా॑ తే॑ అగ్నే॑ యజ్ఞి॑యా॒ తనూ॑స్తయే॑హ్యారో॑హ॒ కృ॒ త్మానమ్॑। అచ్ఛా॑ వసూ॑ని కృణ్వన్నస్మే॑ నర్యా॑ పురూ॑ణి।

యజ్ఞో॑ భూ॑త్వా॑ యజ్ఞమాసీ॑ద స్వాం॑ యోనిమ్॑ । జా॑తవేదో॑ భువ॑ ఆజా॑యమా॑నః సక్ష॑య ఏహి॑, ఇతి ।

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, తే=నీకు, యజ్ఞియా తనూఃయజ్ఞయోగ్యమైన యే శరీరము, అస్తి=కలదో, తయా సహ=ఆ శరీరముతోc గూడ, ఏహి=రమ్ము. త్వమ్=నీవు, అస్మే=మాకు, నర్యా(ణి)=నరునకు యోగ్యములైన, వసూని=ధనములను, పురూణి=అనేకములను, అచ్ఛా=అభిముఖములనుగా, కృణ్వన్=చేయుచు, (మదీయఃఆత్మా సన్=నా యాత్మ వగుచును,) ఆత్మానమ్=నా శరీరమును, ఆరోహ=అధిరోహించుము. త్వమ్=నీవు, యజ్ఞఃభూత్వా=యజ్ఞస్వరూపుcడవై, యజ్ఞమ్=యజ్ఞనిర్వాహకమైన, (మద్దేహమ్=నా శరీరమును,) స్వాం యోనిమ్=స్వకీయ స్థానమునుగా, ఆసీద=పొందుము. ('ప్రాప్నుహి' అని విద్యారణ్యము.) హే జాతవేదఃసర్వజగదభిజ్ఞుcడవైన ఓ యగ్నీ!, భువఃభూమియొక్క సాన్నిధ్యమునుండి, ఆజాయమానఃఅభిముఖముగపుట్టుచున్నవాcడవై, సక్షయఃనివాసస్థానసహితుcడవగుచు, ఏహి=రమ్ము.

తాత్పర్యము : ఓ యగ్నీ! నీవు యజ్ఞయోగ్యమైన నీ శరీరముతోc గూడ రమ్ము. వచ్చియు మాకు ధనముల నేకముల నభిముఖములనుగాc జేయుచును, నా యాత్మ వగుచును నా శరీరము నారోహించుము. నీవు యజ్ఞస్వరూపుcడవై యజ్ఞనిర్వాహకమైన నా దేహమును స్వకీయ స్థానమునుగాc పొందుము. పుట్టుచునే సర్వజ్ఞుcడవైన ఓయగ్నీ! భూమియొక్క సమీపమునుండి యభిముఖముగ పుట్టుచున్నవాcడవు నివాసస్థాన సహితుcడవునై రమ్ము. ఇది వింశతి ఋక్కు. ఈ మంత్రమును పఠించుచు యజమానుc డగ్నికి తన శరీరమునందు సమారోహము చేయవలెనని ''యా తే అగ్నే యజ్ఞియా తనూస్తయేహ్యారో హే త్మన్సమారోహయతే'' అను బ్రాహ్మణమునందు చెప్పcబడినది.

21. మంత్రము :ఉపా॑వరో॑హ జాతవేదఃపునస్త్వ॑మ్ (ఴ) । దే॑వే॑భ్యో హ॒వ్యం వ॑హ నఃప్రజా॑నన్ । ఆ॑యుఃప్రజా॑గ్ం రయి॒

మస్మా॑సు ధేహి। అజ॑స్రో దీదిహినో దురో॑ణే, ఇతి ।

అర్థము : హే జాతవేదఃపుట్టుచునే సర్వజ్ఞుcడవైన ఓ యగ్నీ!, పునఃమఱల, త్వమ్=నీవు, ఉపావరోహఅరణుల సమీపమునుండి భూమియం దవతరించుము. (అవతీర్య చఅవతరించియు,) ప్రజానన్='ఈ దేవునకు ఈ హవిస్సు' అని ప్రకర్షముగc దెలిసికొనినవాcడవై, నఃమాయొక్క, హవ్యమ్=హవిస్సును,

దేవేభ్యః=దేవతలకొఱకు, వహ=వహించుము (పొందించుము). ఆయుః=ఆయువును, ప్రజామ్=సంతానమును, రయిమ్=ధనమును, అస్మాసు=మాయందు, ధేహి=సంపాదించుము. అజస్రః=నిరంతరము ఉంటున్నవాఁడవై, త్వమ్=నీవు, దురోణే=మా గృహమునందు, దీదిహి=దీపించుము.

తాత్పర్యము : ఓ జాతవేదాగ్నీ! ముఱలఁ గూడ నీవు అరణులనుండి భూమియం దవతరించుము (దిగుము). అవతరించియు, 'ఈ హవిస్సు ఈ దేవునకు' అని ప్రకర్షముగఁ దెలిసినవాఁడవై మా హవిస్సును దేవతలకు పొందించుము. ఆయురాదికమును మాయందు సంపాదించుము. నీవు నిరంతరము ఉంటున్నవాఁడవై మా గృహమందు ప్రకాశించుము. ఇది యేకవింశతి ఋక్కు. యజమానుఁ డీ మంత్రమును పఠించుచు నరణులనుండి నివర్తమానుఁడైన యగ్ని నభిమంత్రించవలెనని ''ఉపావరోహ జాతవేద ఇతి నివర్తమాన మభిమన్త్రయతి'' అను బ్రాహ్మణమునందు చెప్పఁబడినది.

22. మంత్రము :**తమిన్ద్రం జోహవీమి మఘువానముగ్రమ్। సత్రాదధానమప్రతిష్కుతగ్ం శవాగ్ంసి। మగ్ంహిష్ఠో గీర్భిరా చ యజ్ఞియో ఽవవర్తత్। రాయే నో విశ్వా సుపథా కృణోతు వజ్రీ, ఇతి।**

అర్థము : మఘువానమ్=ధనవంతుఁడును, ఉగ్రమ్=శత్రువిషయమున ఉగ్రుఁడును, శవాంసి=సర్వబలములను, సత్రాదధానమ్=కూడ ధరింపఁజేయుచున్నవాఁడును, అప్రతిష్కృతమ్=ప్రతిపక్ష రహితుఁడునగు, తమ్ ఇన్ద్రమ్=ప్రసిద్ధుఁడైన యింద్రుని, జోహవీమి=ఆహ్వానించుచున్నాను. (ఈదృశః ఇన్ద్రః=ఇటువంటి యింద్రుఁడు,) మంహిష్ఠః=పూజ్యుఁడు, యజ్ఞియః=యజ్ఞయోగ్యుఁడు నగుచు, గీర్భిః=మా స్తుతులచే, ఆవవర్తత్=మాటిమాటికి ఆవర్తమానుఁడు, వజ్రీ=వజ్రయుక్తుఁడునై, విశ్వా సుపథా=సమస్తములైన మంచిమార్గములను, నః=మాయొక్క, రాయే=ధనలాభముకొఱకు, కృణోతు=చేయుఁగాక.

తాత్పర్యము : 'మఘువాన' మిత్యాది విశేషణ విశిష్టుడును, ప్రసిద్ధుఁడునైన యింద్రుని మేమాహ్వానించుచున్నాము. ఇటువంటి యింద్రుఁడు పూజ్యుఁడు, యజ్ఞయోగ్యుఁడు నగుచును, మా స్తుతులచే మాటిమాటికి ఆవర్తమానుఁడు, వజ్రయుక్తుఁడునై సమస్తములైన మంచి మార్గములను మాయొక్క ధనలాభముకొఱకు చేయుఁగాక. ఇది ద్వావింశతి ఋక్కు. ఈ మంత్రము ఐంద్రకర్మయందు ద్రష్టవ్యము.

23. మంత్రము :**త్రికద్రుకేషు మహిషో యవాశిరం తువిశుష్మస్తృపత్। సోమమపిబద్విష్ణునా సుతం యథావశత్। స ఈం మమాద మహికర్మ కర్తవే మహామురుమ్ (౯)। సైనగ్ం సశ్చద్దేవం దేవ సత్యమిన్ద్రగ్ం సత్య ఇన్ద్రః, ఇతి।**

అర్థము : మహిషః=గుణైశ్వర్యాదులచే మహనీయుఁడును, తువిశుష్మః=ప్రభూత బలము కలవాఁడును, తృపత్=తృప్తిని పొందినవాఁడునగు, ఇన్ద్రః=ఇంద్రుఁడు, త్రికద్రుకేషు=జ్యోతిరాదులైన మూఁడు సోమయాగములందు, విష్ణునా సహితః=విష్ణు సహితుఁడై, యవాశిరమ్=యవసక్తు మిశ్రితమును, సుతమ్=అభిషుతమునగు, సోమమ్=సోమరసమును, అపిబత్=త్రాగెను. సః=ఆ యింద్రుఁడు, సోమమ్=సోమమును, యథావశత్=

యథావిధిగ కోరెను (బాగుగ కోరెను). సః సోమఃచ=ఆ సోమము కూడ, మహి కర్మ కర్తవే=మహాకర్మను చేయుటకై, ఈమ్=ఈ యింద్రుని, మమాద=సంతోషింపఁజేసెను. దేవః=దీప్యమానుఁడును, సత్యఃసత్య స్వరూపుఁడునగు, సః=ఆ యింద్రుఁడు, మహామ్=స్వాదు వగుటచే గొప్పదియు, ఉరుమ్=ప్రభూతమును, దేవమ్=దీపించుచున్నదియు, సత్యమ్=సత్యమైనదియు (అవశ్య ఫలప్రదమును), ఇన్దుమ్=ఆహ్లాదహేతువు నగు, ఏనమ్=ఈ సోమమును, సశ్చత్=త్రాగెను.

తాత్పర్యము : జ్యోతిరాది సోమయాగములను గూర్చి తైత్తిరీయ సంహితలోని సప్తమ కాండమునందు (ఏడవ సంపుటము) వివరించఁబడినది. 'జ్యోతిర్గౌరాయుః' అని ప్రతిపాదించఁబడిన మూఁడు సోమయాగములందు ఇంద్రుఁడు విష్ణువుతోఁ గూడినవాఁడై యవసక్తు మిశ్రితమైన సోమరసమును త్రాగెను. ఇంద్రుఁడు గుణైశ్వర్యాదులచే మహనీయుఁడు. ప్రభూత బలము కలవాఁడు. తృప్తినొందినవాఁడు. అతఁడు బాగుగ సోమమును కోరినవాఁడు. విష్ణుసహితుఁడే కాక కేవల మా యింద్రుడు కూడ సోమరసమును త్రాగెను. అతఁడు అవితథ స్వరూపుఁడు. మఱియు నబాధ్యుఁడు. ఆ సోమరసము స్వాదుత్వముచే గొప్పది. అవశ్య ఫలప్రద మైనది. ఆహ్లాద హేతువు కూడ. సోమము కూడ మహాకర్మను చేయుటకై యీ యింద్రుని సంతోషపఱచెను. ఇది త్రయోవింశతి ఋక్కు.

24. మంత్రము :**విదద్యతీ సరమా రుగ్ణమద్రేః। మహిపాథః పూర్వ్యగ్ం సధ్ర్యక్కృ। అగ్రం నయత్సుపద్యక్షరాణామ్।**

అచ్ఛారవం ప్రథమా జానతీ గాత్, ఇతి।

అర్థము : సరమా=సరమా నామకమైన ఒకానొక శ్వమూర్తిధారిణియైన దేవత, అద్రేః యతీ=మేరు సమీపమునుండి భూమికి వచ్చుచున్నదై, రుగ్ణమ్=క్షుధాగ్రస్తమైన (ఆఁకొనియున్న) జనమును, విదత్=పొందెను. పూర్వ్యమ్= పూర్వముత్పన్నమైనదియు (అన్నమునకుఁ గారణము), సధ్ర్యక్=సర్వక్షేత్రములందు సంచరించునదియునగు, మహి పాథఃగొప్ప జలమును, కఃఎవఁడు, అకరోత్?=చేసెను? సుపదీ=సుష్ఠుగఁ బోవునదియగు, సా=ఆ శుని, అగ్రం నయత్=ఆ జలమును పురోభాగమునఁ తీసికొనిపోవుచు, తత్ర= అచట, అక్షరాణామ్= హింసకయోగ్యములైన గోవులయొక్క, రవమ్=శబ్దమును, జానతీ=తెలిసికొను చున్నదై, అచ్ఛా= తదభిముఖముగ, ప్రథమా=ముఖ్యయగుచు, గాత్=వెళ్లెను.

తాత్పర్యము : సరమ యనెడి ఒకానొక శ్వమూర్తి ధారిణియైన దేవత భూమియందు అన్నమును సంపాదించుటకై యింద్రప్రేషితయై మేరు సమీపమునుండి భూమికి వచ్చుచు అన్నము లేకుండుటచే క్షుధాగ్రస్తమైయున్న జనమును పొందెను. అన్నకారణమును, సర్వక్షేత్రములందు సంచరించునట్టిదియునగు మహాజలమును ఎవఁడు చేసెను? అని భావించి యా సరమ ఆ జలమును పురోభాగమునఁ గొనిపోవుచు నచట హింసాయోగ్యములు కాని గోవులయొక్క శబ్దమును తెలిసికొని, తదభిముఖముగ ముఖ్య యగుచు వెళ్లెను. జలోత్పాదనముచే అన్నమును సంపాదించి గో రసమును సంపాదించుటకై వెళ్లినదని యర్థము. ఇది చతుర్వింశతి ఋక్కు.

25. మంత్రము :**విదద్గవ్యగ్ం సరమా దృఢమూర్వమ్। యేనా నుకం మానుషీ భోజతే విట్। ఆ యే విశ్వా స్వపత్యాని**

చక్రుః। కృణ్వానాసో అమృతత్వాయ గాతుమ్, ఇతి।

అర్థము : సరమా=సరమ యనెడి శ్వమూర్తి ధారిణియైన దేవత, దృఢమ్=అపాయము లేనిదియు, ఊర్వమ్=అతిప్రభూతమునగు, గవ్యమ్=గోయూథమును, విదత్=పొందెను. మానుషీ విట్=విశ్వమనుష్య రూపయైన ప్రజ, యేనా=ఏ గోయూథముచే, భోజతే=క్షీరాదికమును భుజించుచున్నదో, నుకమ్=సర్వథా, అమృతత్వాయ=స్వర్గరూప కర్మఫలముకొఱకు, గాతుమ్=మార్గమును, కృణ్వానాసః=చేయుచున్న, యే=ఏ యజమానులు, విశ్వా (ని) స్వపత్యాని=సర్వకర్మలను, ఆచక్రుః=అంతటను చేసిరో, (తథావిధ యజమాన రూపా ప్రజా యేన గవ్యేన భుజ్జే్, తం గోయూథ మలభేతి పూర్వత్రాన్వయః=అటువంటి యజమానరూప ప్రజ యే గోయూథముచే క్షీరాదికమును భుజించుచున్నదో, ఆ గోయూథమును పొందెనని వెనుక కన్వయము).

తాత్పర్యము : స్వర్గఫలమునకై కర్మలు చేయునట్టి యజమానులు గోయూథమునకు సంబంధించిన క్షీరాదికమును భుజించుచుందురు. సరమ యనెడి శ్వమూర్తి ధారిణియైన దేవత యా గోయూథమును పొందినది. ఆ గోయూథము అపాయ రహితము, అతిప్రభూతము నైనది. ఇది పంచవింశతి ఋక్కు.

26. మంత్రము :త్వం నృభిర్నృపతే దేవహూతౌ (౧౦)। భూరీణి వృత్రా హర్యశ్వ హగ్ంసి । త్వం నిదస్యుం చముర్ఇమ్। ధునిం చాస్వాపయో దభీతయే సుహన్తు, ఇతి ।

అర్థము : హే హర్యశ్వ!=హరినామకములైన యశ్వములు కల ఓ యింద్రా!, హే నృపతే!=మనుష్యులకు పాలకుడవైన ఓ యింద్రా!, నృభిః=యజమాన ఋత్విగ్రూపులైన మనుష్యులచే, దేవహూతౌ=దేవతల నిమిత్త మాహ్వానము, కృతే సతి=చేయబడిన దగుచుండగా, త్వమ్=నీవు, భూరీణి=అనేకములైన వృత్రా(వృత్రాణి)=శత్రుజాతములను, హంసి=చంపుచున్నావు. చ=మఱియు, త్వమ్=నీవు, నిదస్యుమ్=నిదస్యు నామకుడును, చముర్ఇమ్=చమురి నామకుడును, ధునిమ్=ధుని నామకుడునగు రక్షోవిశేషములను, సుహన్తు=సుష్ఠుగహనన సాధనమైన వజ్రాయుధముచే, దభీతయే=దంభనముకొఱకు (హింసకొఱకు), అస్వాపయః=మూర్ఛితులనుగా, అకరోః=చేసితివి.

తాత్పర్యము : హర్యశ్వుడవు, నృపతివినైన ఓ యింద్రా! ఋత్విగ్యజమానులు నిన్ను దేవతల నిమిత్త మాహ్వానించగా నీవు శత్రుసమూహముల ననేకములను సంహరించుచున్నావు. మఱియు నిదస్యు చముర ధునీత్యాది రక్షోవిశేషములను బాగుగ హనన సాధనమైన వజ్రాయుధముచేత హింసకై మూర్ఛితులనుగాc జేసితివి. ఇది షడ్వింశతి ఋక్కు.

27. మంత్రము :ఏవా పాహి ప్రత్నథా మన్దతు త్వా । శ్రుధి బ్రహ్మ వావృధస్వోత గీర్భిః । ఆవిః సూర్యం కృణుహిపీపి హీషః । జహి శత్రూగ్ంరభి గా ఇన్ద్ర తృన్ధి, ఇతి ।

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, ప్రత్నథా=పురాతనుడైన (పూర్వకల్పమునం దున్నట్టి) యింద్రుడు, యథా=ఏ విధముగ, సోమమ్=సోమరసమును, పిబతి=త్రాగుచున్నాడో, ఏవా=ఈ విధముగనే, త్వమపి=నీవు

కూడ, పాహి = త్రాగుము. సః = ఆ సోమము, త్వా = నిన్ను, మన్దతు = సంతోషపఱుచుcగాక. బ్రహ్మా = మాచే ప్రయోగింపcబడుచున్న మంత్రమును, శ్రుధి = వినుము. ఉత = మఱియు, గీర్భిః = మా స్తుతులచే, వావృధస్వ = వృద్ధినొందుము. సూర్యమ్ = సూర్యుని, ఆవిష్కృణుహి = ఆచ్ఛాదకుcడైన స్వర్భానుని నామకాసురుని నశింపc జేయుటచే ప్రకటీకరించుము. ఇషః = అన్నములను, పీపిహి = పాలించుము. శత్రూన్ = శత్రువులను, జహి = చంపుము. గాః = గోవులను, అభి = అభిలక్షించి, తృన్ధి = విరోధులైన వ్యాఘ్ర తస్కరాదులను నశింపcజేయుము.

తాత్పర్యము : ఓ యింద్రా! పూర్వకల్పమునందలి యింద్రుcడు సోమరసమును త్రాగినవిధముగ నీవు కూడ సోమమును త్రాగుము. ఆ సోమము నిన్ను సంతోషపఱుచుcగాక. మేము ప్రయోగించుచున్న మంత్రమును వినుము. మఱియు మేము చేయు స్తుతులచే నతిశయముగ వృద్ధినొందుము. సూర్యుని ఆచ్ఛాదించునట్టి స్వర్భాను నామకుcడైన రాక్షసుని నశింపcజేసి సూర్యుని ప్రకటీకరించుము. అన్నములను పాలించుము. శత్రువులను చంపుము. గోవుల నుద్దేశించి విరోధులైన వ్యాఘ్ర తస్కరాదులను విశేషముగ నశింపcజేయుము. ఇది సప్తవింశతి ఋక్కు. ''తమిన్ద్రం జోహవీమి'' ఇత్యాది మంత్రషట్కమును ఐంద్రకర్మయందు చూడవలెను. 'త్రికద్రుకేషు' అను మంత్రము మాత్రము షోడశిశస్త్రమునం దంతర్భావనీయము.

28. మంత్రము :**అగ్నే బాధస్వ వి మృధో నుదస్వ । అపామీవా అప రక్షాగ్ంసి సేధ । అస్మాత్సముద్రాద్బృహతో దివో నః**

(౧౧) । అపాం భూమాన ముప నః సృజేహ, ఇతి ।

అర్థము : హే అగ్నే! = ఓ యగ్నీ!, మృధః = శత్రువులను, విబాధస్వ = విశేషముగ బాధించుము. అమీవా = రోగములను, అపనుదస్వ = పోcగొట్టుము. రక్షాంసి = రాక్షసులను, అపసేధ = తొలcగించుము. అస్మాత్ సముద్రాత్ = ఈ కనcబడుచున్న సముద్రమువలె, బృహతః = అతిప్రౌఢమైన, దివః = ద్యులోకమునుండి, నః = మాకొఱకు, అపాం భూమానమ్ = వృష్టిజలమునొక్క బాహుళ్యమును, సృజ = ఉత్పాదింపcజేయుము. కించ = మఱియు, నః = మమ్ము, ఇహ = ఈ కర్మయందు, సృజ = కలుపుము.

తాత్పర్యము : ఓ యగ్నీ! శత్రువులను విశేషముగ బాధించుము. రోగములను పోcగొట్టుము. రాక్షసులను తొలcగించుము. ఈ కనcబడుచున్న సముద్రమువలె నతిప్రౌఢమైన ద్యులోకమునుండి మాకొఱకు అధికముగ వృష్టిజలము నుత్పాదింపcజేయుము. మఱియు మమ్ము ఈ కర్మయందు కలుపుము. ఇది అష్టావింశతి ఋక్కు.

29. మంత్రము :**యజ్ఞ ప్రతిష్ఠ సుమతౌ సుశేవా అ త్వా । వసూని పురుధా విశన్తు । దీర్ఘమాయు ర్యజమానాయ**

కృణ్వన్ । అథామృతేన జరితారమగ్ధి, ఇతి ।

అర్థము : హే యజ్ఞ! = యాగనిష్పాదకుcడవైన ఓ యగ్నీ!, యజమానాయ = యజమానునికై, దీర్ఘమ్ ఆయుః = దీర్ఘాయువును, కృణ్వన్ = చేయుచు, సుమతౌ = భక్తియుక్తమైన మా బుద్ధియందు, ప్రతిష్ఠ = ప్రతిష్ఠితుcడవు కమ్ము. త్వా = అటువంటి నిన్ను, పురుధా = బహువిధములైన, వసూని = ధనములు, ఆవిశన్తు = అంతటను

ప్రవేశించుcగాక. అథ=అనంతరము, జరితారమ్=ముదిమిని పొందcబోవునట్టి, యజమానుని,అమృతేన=నాశరహితమైన స్వర్గలోకముతో, అగ్ధి =కలుపుము.

తాత్పర్యము : యాగనిష్పాదకుcడవైన ఓ యగ్నీ! యజమానునికొఱకు దీర్ఘాయువును చేయుచు భక్తియుక్తమైన మా బుద్ధియందు ప్రతిష్ఠించుము. అటువంటి నిన్ను బహువిధములైన ధనము లంతటను ప్రవేశించుcగాక. అనంతరము జరను పొందcబోవు యజమానుని నాశరహితమైన స్వర్గలోకముతో కలుపుము. ఇది ఏకోనత్రింశతి ఋక్కు. ఈ రెండు మంత్రములకు వినియోగము ఉత్తర వేదియందు అగ్నిప్రతిష్ఠాపనము నందని ఆపస్తంబ మహర్షి చెప్పియుండెను.

30. మంత్రము :**ఇన్ద్రః శునావద్వితనోతి సీరమ్ । సంవత్సరస్య ప్రతిమాణ మేతత్ । అర్కస్య జ్యోతిస్తదాస జ్యేష్ఠమ్ ।**

సంవత్సరగ్ం శునవత్సీర మేతత్, ఇతి ।

అర్థము : (అయమ్) ఇన్ద్రః=ఈ యింద్రుcడు, శునావత్=వాయు సహితుcడైన, సీరమ్=ఆదిత్యుని, వితనోతి=విస్తరింపcజేయుచున్నాcడు. ఏతత్=ఈ యాదిత్యునియొక్క విస్తార రూపము, సంవత్సరస్య=సంవత్సరమునకు, ప్రతిమాణమ్=ప్రతినిధిరూపము. తదిత్=అప్పుడే, అర్కస్య= ఆదిత్యునియొక్క, జ్యోతిః=జ్యోతిస్సు, జ్యేష్ఠమ్ ఆస=అతిప్రశస్తము, ప్రవృద్ధము నాయెను. ఏతత్=ఈ జ్యోతిస్సు, సంవత్సరమ్=సంవత్సర నిష్పాదక మగుటవలన సంవత్సర రూపము. శునవత్=వాయు సంయుక్తము. సీరమ్=ఆదిత్యమండల రూపము.

తాత్పర్యము : ఈ యింద్రుcడు వాయుసహితుcడైన యాదిత్యుని విస్తరింపcజేయుచున్నాcడు. ఆదిత్య గమనావృత్తిచే సంవత్సర మేర్పడుచున్నది కనుక ఈ యాదిత్యుని విస్తారరూపము సంవత్సరమునకు ప్రతినిధి రూపము. అప్పుడే యాదిత్యునియొక్క జ్యోతిస్సు అతిప్రశస్తము, ప్రవృద్ధముగ నుండెను. ఈ జ్యోతిస్సు సంవత్సర నిష్పాదక మగుటవలన సంవత్సరరూపము, వాయు సంయుక్తము, ఆదిత్యమండల రూపమునని యీ విధముగ జ్యోతిస్సునకు జ్యేష్ఠత్వము సిద్ధ మైనది. ఇది త్రింశతి ఋక్కు.

31. మంత్రము :**ఇన్ద్రస్య రాధః ప్రయతం పురు త్మనా । తదర్కరూపమ్ విమిమానమేతి । ద్వాదశారే ప్రతితిష్ఠతీద్వృషా,**

ఇతి ।

అర్థము : ఇన్ద్రస్య=ఇంద్రునియొక్క, రాధః=సర్వకర్మ సాధకమైన సామర్థ్యము, పురు=ప్రభూతమై, త్మనా=తనచేతనే, ప్రయతమ్=సంపాదించcబడినది. తత్=ఆ సామర్థ్యము, అర్కరూపమ్=సూర్యస్వరూపమై, విమిమానమ్=సర్వప్రాణులచే విశేషముగ ప్రతీయమాన మగుచు, ఏతి=సంచరించుచున్నది. సః అయం వృషా=ఆ యీ యాదిత్యరూపుcడు, కామాభివర్షకుcడునైన యింద్రుcడు, ద్వాదశారే=ద్వాదశ మాస రూపములైన అరలతోcగూడిన సంవత్సర చక్రమునందు, ప్రతితిష్ఠతీత్=ప్రతిష్ఠితుడే అయి ఉంటున్నాడు.

తాత్పర్యము : ఇంద్రునియొక్క సర్వకర్మ సాధకమైన సామర్థ్యము ప్రభూతమై తనచేతనే సంపాదింపఁబడినది. ఆ సామర్థ్యము ఆదిత్య రూపమై సర్వప్రాణులచే విశేషముగ ప్రతీయమాన మగుచు సంచరించుచున్నది. ఆ యాదిత్య రూపుఁడును, కోరికల నొసఁగువాఁడునగు నింద్రుఁడు ద్వాదశ మాసరూపములైన అరలతోఁ గూడియున్న సంవత్సర చక్రమునందు నిశ్చయముగ ప్రతిష్ఠితుడై యుంటున్నాడు. ఇది యేక త్రింశతి ఋక్కు.

32. మంత్రము :**అశ్వాయన్తో గవ్యన్తో వాజయన్తః । హవామహై త్వోపగన్త వా ఉ । ఆభూషన్తస్త్వా సుమతౌ నవాయామ్।**

వయమిన్ద్ర త్వా శునగ్ం హువేమ (౧౨), ఇతి ।

అర్చత హవిర్గాయత యగ్ంసచ్చర్షణీనాం వైశమ్భ్యాహాసీత్త్వమురు దేవహూతో నస్త్మనా షట్ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే పఞ్చమ ప్రపాఠకే అష్టమోఽనువాకః ॥౮॥

ప్రాణ ఉదేహి పునరా నో భర యజ్ఞో రాయో వార్త్రహత్యాయ వసూనాగ్ం స ఈం పాహ్యష్టౌ ॥ ౮॥

ప్రాణో రక్షత్యగృభీతా ధారావరా మరుతో దీర్ఘాయుత్వాయ జ్యోతిషా త్వా పఞ్చచత్వారిగ్ం శత్ ॥ ౪౫॥

ప్రాణ శ్మునగ్ం హువేమ ॥ హరిః ఓమ్ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే పఞ్చమ ప్రపాఠకః ॥౫ ॥

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, వయమ్=మేము, అశ్వాయన్తః=మాకు అశ్వమును కోరుచున్నవారమును, గవ్యన్తః=మాకు గోయూథమును కోరుచున్నవారమును, వాజయన్తః=మాకు అన్నమును కోరుచున్న వారమునై, త్వామ్=నిన్ను, ఉపగన్త వా ఉ=పొందుటకే, హవామహే=ఆహ్వానించుచున్నాము. నవాయామ్=నూతనమైన, సమతౌ=శోభనమును, భక్తియుక్తమునైన మా బుద్ధియందు, త్వా=నిన్ను, ఆభూషన్తః=అంతటను ప్రశంసించుచున్న, వయమ్=మేము, హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, త్వా=నిన్ను, శునమ్=త్వద్రూపుఁడైన వాయువును, తదుపలక్షితుఁడైన యాదిత్యుని, హువేమ=ఆహ్వానింతుము (ఆహ్వానించుచున్నాము).

తాత్పర్యము : ఓ యింద్రా! మేము మాకు అశ్వాదులను కోరుచున్నవారమై నిన్ను పొందుటకే యాహ్వానించుచున్నాము. నూతనమును, శోభనమును, భక్తియుక్తమునగు మా బుద్ధియందు నిన్ను ప్రశంసించుచున్నవారమై మేము నిన్ను, త్వద్రూపుఁడైన వాయువును, తదుపలక్షితుఁడైన యాదిత్యుని ఆహ్వానించుచున్నాము. ఇది ద్వాత్రింశతి ఋక్కు. ఈ మంత్రత్రయము శునాసీర గుణకమైన ఇంద్రదేవతాక కర్మయందు ద్రష్టవ్యము.

అష్టమానువాకము సమాప్తము.

తైత్తిరీయ బ్రాహ్మణమునందు ద్వితీయకాండమునందు *పంచమ ప్రపాఠకము పరిసమాప్తము.*

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే

ప్రథమోఽనువాకః

1. మంత్రము : **స్వాదీ్వం త్వా స్వాదునా । తీవ్రాం తీవ్రేణ । అమృతామమృతేన । మధుమతీం మధుమతా । సృజామి సగ్ంసోమేన। సోమో కస్యశ్విభ్యాం పచ్యస్వ । సరస్వత్యై పచ్యస్వ । ఇన్ద్రాయ సుత్రామ్ణే పచ్యస్వ, ఇతి ।**

అవతారిక : పంచమ ప్రపాఠకమునందు ఉపహోమ మంత్రముల శేషము చెప్పఁబడినది. ఈ షష్ఠ ప్రపాఠకమునందు కైకిలి సౌత్రామణి యాగము చెప్పఁబడుచున్నది. అందు ప్రథమానువాకమునందు గ్రహము లభిహితము లగుచున్నవి. సురను కలుపు సమయమున తోక్మములతోడను, మాసరముతోడను, నగ్రహువుతోడను సురను కలుపవలెనని ''సురాయాః సంధానకాలే తోక్మైర్మాసరేణ నగ్రహునా చ సురాం సంసృజ్య'' అను కల్పసూత్రము చెప్పినది. అంకురించిన వ్రీహులు తోక్మములు. కొంచెము వేయించిన యవలయొక్క చూర్ణము సూక్ష్మము, స్థూలమునని రెండు విధములుగా నున్నది. అందు సూక్ష్మచూర్ణమును దధితోఁగాని, తక్రముతోఁ (మజ్జిగతోఁ) గాని మిశ్రితము చేసి, దర్భలచే నాచ్ఛాదింపఁబడినది మాసరము. స్థూల చూర్ణమును మీఁగడతో మిశ్రితము చేసి దర్భలచే నాచ్ఛాదింపఁబడినది నగ్రహువు. ఆ తోక్మ, మాసర, నగ్రహువులతో సురను కలుపునపుడు ఈ ''స్వాదీ్వం త్వా స్వాదునా'' అను మంత్రమును పఠించవలెను.

అర్థము : (హే సురే!=ఓ సురా!,) స్వాదీ్వమ్=ఇంపైన, త్వా=నిన్ను, స్వాదునా=ఇంపైన, సోమేన=సోమముతో, (తోక్మ మాసర నగ్రహ శబ్దాభిధేయమైన ద్రవ్యత్రయముతో), సంసృజామి=బాగుగ మిశ్రమము చేయుచున్నాను. తీవ్రామ్=ఉగ్రగంధయుక్తమైన, త్వా=నిన్ను, తీవ్రేణ సోమేన=(వమనాద్యుపయుక్తమైన ఓషధి యగుటవలన) తీవ్రమైన సోమముతో (పూర్వోక్త ద్రవ్యత్రయముతో),సంసృజామి. అమృతామ్=అమృతమువలె ఆప్యాయన కారియైన, త్వా=నిన్ను, అమృతేన=అమృతమువలె ఆప్యాయనకారియైన, సోమేన, సంసృజామి. మధుమతీమ్=తియ్యనైన, త్వా=నిన్ను, మధుమతా=అమృతత్వమును పొందించునట్టి, సోమేన, సంసృజామి. త్వమ్=నీవు, సోమః అసి=ఇటువంటి సోమ రూపముగా భావించఁబడిన తోక్మాదులతోఁ గూడియుండుటవలన సోమ మగుచున్నావు. అశ్విభ్యామ్=అశ్వినీ దేవతలకొఱకు, పచ్యస్వ=పక్వ మగుము. సరస్వత్యై=సరస్వతీ దేవతకొఱకు, పచ్యస్వ. సుత్రామ్ణే=బాగుగ రక్షించునట్టి, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, పచ్యస్వ.

తాత్పర్యము : ఓ సురా! స్వాదువైన నిన్ను స్వాదు తీవ్రాది రూపమైన సోమ శబ్దోపలక్షిత తోక్మ మాసర నగ్రహ శబ్దాభిధేయ ద్రవ్యత్రయముతో మిశ్రమము చేయుచున్నాను. ఇటువంటి సోమరూపమున భావన చేయఁబడిన తోక్మాదులతోఁ గూడియుండుటవలన నీవు సోమ మగుచున్నావు. కావున నీవు అశ్వినాద్యి దేవతా త్రయముకొఱకు పక్వ మగుము. (మంత్రవినియోగము అవతారికాంతమునఁజెప్పఁబడినది.)

2. మంత్రము : **పరీతో షిఞ్చతా సుతమ్ । సోమో య ఉత్తమగ్ం హవిః (౧) । దధన్వా యో నర్యో అప్స్వన్తరా । సుషావ సోమమద్రిభిః, ఇతి ।**

అర్థము : యఃసోమఃఅస్తి=లతాత్మకమైన సోమమేదికలదో, తదేవ=అదియే, ఇదమ్ ఉత్తమంహవిఃఅదియే యీ ఉత్తమమైన హవిస్సు. తత్=అది, అత్ర=ఇచట, సుతమ్=అభిషుతమై, ఇతఃఈ క్షీరమునుండి, పరి=అంతటను, షిఞ్చతా=తడుపఁబడిన దాయెను. యఃఏ సోమము, నర్యఃనరులకు (యజమానులకు) హితమగుచు, అప్స్వన్తరా=ద్రవద్రవ్యముల మధ్యమమున అంతటను, దధన్వా=స్వాదుత్వమును ధరింపఁజేయుచున్నదో, తం సోమమ్=ఆ సోమమును, యజమానఃయజమానుఁడు, అద్రిభిఃఉపాంశుసవనాదులైన పాషాణములచే (ఱాలచే), సుషావ=అభిషవము చేసెను.

తాత్పర్యము : లతాత్మకమైన సోమము ఉత్తమ హవిస్సు. ఆ సోమ మిచట అభిషుతమై యీ క్షీరమునుండి అంతటను సిక్త మాయెను. యజమానులకు హిత మగుచు ద్రవద్రవ్యములలో నంతటను స్వాదుత్వమును సంపాదించుచున్న యా సోమమును యజమానుఁడు ఉపాంశు సవనాది పాషాణములచే నభిషవము చేసెను. (నలుఁగఁగొట్టెను). శ్యామాక ధాన్యమును (తృణధాన్యవిశేషమును) పిండిగాఁ జేసి, అందలి తృతీయాంశమును పూర్వోక్త సురపైని చల్లి క్షీరముతో పరిషేచనము చేయుచు ఈ మంత్రమును పఠించవలెను.

3. మంత్రము : **పునాతు తే పరిస్రుతమ్ । సోమగ్ం సూర్యస్య దుహితా। వారేణ శశ్వతా తనా । వాయుఃపూతఃపవిత్రేణ।**

ప్రాఙ్సోమో అతిద్రుతః । ఇన్ద్రస్య యుజ్యఃసఖా, ఇతి ।

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రుఁడా!, తే=నీకొఱకు, సూర్యస్య=సూర్యసంబంధినియైన, దుహితా=దుహితృ స్థానీయమైన దీప్తి, పరిస్రుతమ్=అంతటను ద్రవముగానైన, సోమమ్=సోమముగా భావన చేయఁబడిన పయో ద్రవ్యమును, శశ్వతా=దృఢమైనదియు, తనా=విస్తీర్ణమైనదియునగు, వారేణ=వాల జన్యమైన పవిత్రేణ=పవిత్రముచేత, పునాతు=శోధించుఁగాక. పూతఃపవిత్రము చేయఁబడినదియు, ఇన్ద్రస్య యుజ్యఃసఖా=ఇంద్రునకు యోగ్యమిత్రమునగు, సోమఃపయోరూప సోమము, వాయుఃవాయువువలె, అతిద్రుతఃఅత్యంత శీఘ్రుగామియై, ప్రాఙ్=ఊర్ధ్వమున, నిర్గతఃవెడలినదై, అభవత్=ఆయెను.

తాత్పర్యము : ఓ యింద్రా! నీకొఱకు దుహితృ స్థానీయమైన సూర్యుని దీప్తి ద్రవీభూతమును, సోమముగ భావన చేయఁబడినదియునగు పయస్సును దృఢమును, విస్తీర్ణమునైన వాలజన్య పవిత్రముచే శోధించుఁగాక. ఇంద్రునకు యోగ్య మిత్రమును, పూతమునగు పయోరూప సోమము వాయువువలె శీఘ్రుగామియై ఊర్ధ్వభాగమునకు వెడలినది. అటువంటి సోమము శుద్ధమగుఁగాక యని యర్థము. పూర్వము సోమయాగము చేసి, వాంతిని చేసికొనిన యజ్వ కిప్పుడు సౌత్రామణియందు పయస్సును శోధించు సమయమున ఈ మంత్రమును పఠించవలెను.

4. మంత్రము : **వాయుఃపూతఃపవిత్రేణ । ప్రత్యఙ్సోమో అతిద్రుతఃఽ । ఇన్ద్రస్య యుజ్యఃసఖా, ఇతి ।**

అర్థము : హే ఇన్ద్ర!, తే, సూర్యస్య, దుహితా (దీప్తిఃపరిస్రుతమ్, సోమమ్, శశ్వతా, తనా, వారేణ, పవిత్రేణ, పునాతు. పూతఃఇన్ద్రస్య, యుజ్యఃసఖా, సోమఃవాయుఃఅతిద్రుతఃప్రత్యఙ్=అధోభాగమున, నిర్గతఃనిర్గత మైనది. పూర్వ మంత్రమునందలి ''పునాతు తే పరిస్రుతమ్'' ఇత్యాది పూర్వభాగ మిచట అనుషంగము చేయఁబడినది. అర్థము పూర్వమువలె గ్రాహ్యము.

తాత్పర్యము : తాత్పర్యము పూర్వవత్తు.

5. మంత్రము : **బ్రహ్మ క్షత్రం పవతే తేజ ఇన్ద్రియమ్ । సురయా సోమః సుత ఆసుతో మదాయ । శుక్రేణ దేవ దేవతాఃపిపృగ్ధి । రసేనాన్నం యజమానాయ ధేహి, ఇతి ।**

అర్థము : బ్రహ్మ=బ్రాహ్మణ జాతి, క్షత్రమ్=క్షత్రియ జాతి, తేజః=తేజఃకారణమును, ఇన్ద్రియమ్=ఇంద్రియ వృద్ధి కారణమునగు, ఇదమ్=ఈ ద్రవ్యమును, పునీతః=శుద్ధి చేయుచున్నవి. సురయా సహ=ఈ సురతోc గూడ, సోమః=సోమము, సుతః=ఉత్పాదిత మైనది. మదాయ=దేవతల సంతోషముకొఱకు, ఆసుతః=అంతట నభిషుత మైనది. హే దేవ!=ఓ సోమదేవా!, శుక్రేణ రసేన=నిర్మలమైన నీ రసముచే, దేవతాః=దేవతలను, పిపృగ్ధి=సంయుక్తులుగాc జేయుము. యజమానాయ=యజమానునికొఱకు, అన్నమ్=అన్నమును, ధేహి=సంపాదించుము.

తాత్పర్యము : బ్రాహ్మణులు, క్షత్రియులు తేజఃకారణమును, ఇంద్రియ వృద్ధి కారణమునగు ఈ సురా ద్రవ్యమును శుద్ధిచేయుచున్నారు. ఈ సురతోc గూడ సోమ ముత్పాదిత మైనది. దేవతల సంతోషముకొఱకు సురతోc గూడ సోమ మంతట నభిషుతమైనది. ఓ సోమదేవా! నిర్మలమైన నీ రసముతో దేవతలను సంయుక్తులునుగాc జేయుము. యజమానునకు అన్నమును సంపాదించుము. ఈ మంత్రమును ప్రతిప్రస్థాత పఠించవలెను.

6. మంత్రము : **కువిదఙ్గ యవమన్తో యవం చిత్ । యథా దాన్త్యనుపూర్వం వియూయ । ఇహేహైషాం కృణుత భోజనాని । యే బర్హిషో నమోవృక్తిం న జగ్ముః, ఇతి ।**

అర్థము : హే అఙ్గ!=ప్రియులైన ఓ అశ్వి సరస్వతి సుత్రామేంద్రులారా!, యే=ఏ యజ్వలు (యాగకర్తలు), బర్హిషః=యజ్ఞముయొక్క, నమోవృక్తిమ్=నమస్కార వినాశనమును, న జగ్ముః=పొందలేదో, యవమన్తః=గోధూమాది ధాన్యవంతులైన కృషికులు, కువిత్ యవమ్=బహుళ యవధాన్యమును, చిత్=గోధూమ ప్రియంగ్వాది ధాన్యములను కూడ, అనుపూర్వమ్=తత్తత్పరిపాకానుక్రమమున, వియూయ=విశేషముగ వేఱుచేసి, యథా=ఏవిధముగ, దాన్తి=కోయుచున్నారో, (తథా=ఆ విధముగ, యూయమపి=మీరు కూడ,) ఇహ ఇహ=ఈ యీ గ్రహణ పాత్రములందలి, ఏషామ్=ఈ యజ్వలయొక్క, భోజనాని=హవిర్విషయ భోజనములను, కృణుత=చేయుcడు. (కృషికుcడు=సేద్యకాcడు.)

తాత్పర్యము : ప్రియులైన యో అశ్వి సరస్వతి సుత్రామేంద్రులారా! కృషికులు బహుళములైన యవ, గోధూమాది ధాన్యములలో 'ఇది పండినది, ఇది పండలేదు' అని వేఱుచేసి పండిన ధాన్యమును కోయుచున్నవిధముగ యజ్వలలో యజ్ఞమును నమస్కరించని నాస్తికులను వేఱుచేసి, నమస్కరించునట్టి యాస్తికులకు సంబంధించిన హవిస్సులను భోజనములనుగా స్వీకరించుcడు. అత్యంత శ్రద్ధాళువులై యజ్ఞము ననుష్ఠించునట్టి యజ్వలయొక్క హవిస్సులను భుజించుcడని యర్థము. హవిర్గ్రహణ పాత్రము లనేకములు కనుక ''ఇహ, ఇహ'' అని 'ఇహ' అను పదము ద్విరుక్త మైనది.అధ్వర్యుcడు పయోరూప హవిస్సుతో నిండియున్న పాత్రములను చేతిలోనికి తీసికొనుటకు ముందుగా ఈ పురోనువాక్యను (మంత్రమును) పఠించవలెను.

7. మంత్రము : **ఉపయామగృహీతో కస్యశ్విభ్యాం త్వా జుష్టం గృహ్ణామి (౩) । సరస్వత్యా ఇన్ద్రాయ సుత్రామ్ణే, ఇతి ।**

అర్థము : (1)(హే పయోరూప ద్రవ్య విశేష!=పయోరూపమైన యో ద్రవ్య విశేషమా!, త్వమ్=నీవు,) ఉపయామ గృహీతః=పృథివీ కార్యమైన దారుపాత్రముచే గ్రహించబడినదానవు, అసి=అగుచున్నావు. అశ్విభ్యామ్=అశ్వినీ దేవతలకొఱకు, జుష్టమ్=ప్రియమైన, త్వా=నిన్ను, ఇహ=ఈ పాత్రమందు, గృహ్ణామి=గ్రహించుచున్నాను. (2)హే పయోరూప ద్రవ్య విశేష!, త్వమ్, ఉపయామ గృహీతః, అసి. సరస్వత్యై=సరస్వతి దేవతకొఱకు, జుష్టమ్, త్వా, ఇహ, గృహ్ణామి. (3)హే పయోరూప ద్రవ్య విశేష!, త్వమ్, ఉపయామగృహీతః, అసి. సుత్రామ్ణే=బాగుగ రక్షించువాడైన, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, జుష్టమ్, త్వా, ఇహ, గృహ్ణామి.

తాత్పర్యము : ఓ పయోరూప హవిర్ద్రవ్యమా! నీవు పృథివీ కార్యమైన దారుపాత్రమందు గ్రహించబడినదానవగుచున్నావు. అశ్వినీ దేవతలకు ప్రీతికరమైన నిన్ను ఈ పాత్రమునందు గ్రహించుచున్నాను. ఈ విధముగనే సరస్వతీంద్రమంత్రముల తాత్పర్యమును గ్రహించవలెను. ''ఉపయామగృహీతోఽసి. జుష్టం త్వా గృహ్ణామి'' అను వాక్యభాగములు సరస్వతీ మంత్రమునందును, సుత్రామ మంత్రమునందు ననుషంజనము చేయబడినవి. ఇవి గ్రహణ మంత్రములు.

8. మంత్రము : **ఏష తే యోనిస్తేజసే త్వా । వీర్యాయ త్వా బలాయ త్వా, ఇతి ।**

అర్థము : హే ఆశ్వినగ్రహ!=ఓ యశ్వినీ దేవతల గ్రహమా!, ఏషః=ఈ ఖరప్రదేశము, తే=నీకు, యోనిః=స్థానము. తేజసే=తేజస్సుకొఱకు, త్వా=నిన్ను, (అత్ర=ఈ స్థానమునందు,) సాదయామి=ఉంచుచున్నాను. (హే సారస్వత గ్రహ!=ఓ సరస్వతీ దేవతా గ్రహమా!,) ఏషః=ఈ ఖరప్రదేశము, తే=నీకు, యోనిః=స్థానము. వీర్యాయ=వీర్యవృద్ధికై, త్వా=నిన్ను, అత్ర=ఈ స్థానమునందు, సాదయామి=ఉంచుచున్నాను. హే సుత్రామ గ్రహ!=ఓ సుత్రామ గ్రహమా!, ఏషః=ఈ ఖరప్రదేశము, తే=నీకు, యోనిః=స్థానము. బలయా=బల వృద్ధికై, త్వా=నిన్ను, అత్ర=ఈ స్థానమునందు, సాదయామి=ఉంచుచున్నాను.

తాత్పర్యము : ఓ ఆశ్విన సారస్వత సుత్రామ గ్రహములారా! ఈ ఖరప్రదేశము మీకు స్థానము. తేజస్సిద్ధికొఱకు, వీర్య వృద్ధి కొఱకు, బలవృద్ధికొఱకును క్రమముగా మిమ్ము ఈ స్థానమునం దుంచుచున్నాను. ఇవి సాదన మంత్రములు. సాదనము=ఉంచుట. ఖరప్రదేశము=సోమసంబంధమైన పాత్రలనుంచే చతుష్కోణ చత్వరము (చదుకము).

9. మంత్రము : **తేజోఽసి తేజో మయి ధేహి। వీర్యమసి వీర్యం మయి ధేహి। బలమసి బలం మయి ధేహి, ఇతి ।**

అర్థము : (హే ఆశ్విన గ్రహ!=ఓ యాశ్విన గ్రహమా!, త్వమ్=నీవు,) తేజః=తేజస్స్వరూపము, అసి=అగుచున్నావు. మయి=నాయందు, తేజః=తేజస్సును, ధేహి=స్థాపించుము. హే సారస్వత గ్రహ!=ఓ సారస్వత గ్రహమా!, త్వమ్=నీవు, వీర్యమ్=వీర్య రూపము, అసి=అగుచున్నావు. మయి, వీర్యమ్, ధేహి. హే సుత్రామ గ్రహ!, త్వమ్, బలమ్=బలస్వరూపము, అసి. మయి, బలమ్, ధేహి.

తాత్పర్యము : ఓ యాశ్విన సారస్వత సౌత్రామ గ్రహములారా! మీరు వరుసగ తేజో వీర్య బల రూపము లగుచున్నారు. నాయందు తేజో వీర్య బలములను స్థాపించుఁడు. సురను నింపిన ఆశ్విన సారస్వత సౌత్రామ గ్రహములను గ్రహించుచు ప్రతిప్రస్థాత యీ మంత్రమును పఠించవలెను.

10. మంత్రము : నానా హి వాం దేవహితగ్ం సదః కృతమ్ । మా సగ్ంసృక్షాథాం పరమే వ్యోమన్ । సురా త్వమసి శుష్మిణీ సోమ ఏషః । మా మా హిగ్ంసీః స్వాం యోనిమావిశన్ (౪), ఇతి ।

అర్థము : హే సురే!=ఓ సురా!, హే సోమ!=ఓ సోమ రసమా!, వామ్=మీయొక్క, నానా=వేఱు వేఱుగా ఉన్నట్టి, సదః=స్థానము, దేవహితమ్=దేవతలకొఱకు హితముగా, కృతమ్=సంపాదించఁబడినది. (తత్=ఆ కారణము వలన, తౌయువామ్=అటువంటి మీరు) పరమే వ్యోమన్=ఉత్కృష్టమైన నా రక్షణము నిమిత్తమగుచుండఁగా, మా సంసృక్షాథామ్=పరస్పరము కలసియుండకుఁడు. (హే గృహ్యమాణ ద్రవ్యవిశేష!=గ్రహింపఁబడుచున్న యో ద్రవ్యవిశేషమా!), త్వమ్=నీవు శుష్మిణీ సురా=బలము కలిగిన సురవు అగుచున్నావు. ఏషః తు=ఈ సోమమైతే, శాన్తాత్మా=శాంతమైన మనస్సుకలది. హే సోమ!=ఓ సోమమా!, స్వాం యోనిమ్=నా యుదర రూపమైన స్వ స్థానమును, ఆవిశన్=ప్రవేశించుచు, మా=నన్ను, మా హింసీః=హింసించవలదు.

తాత్పర్యము : ఓ సురా సోమములారా! పృథగ్భూతమైన మీ యుభయుల స్థానము దేవతలకొఱకు హితముగఁ జేయఁబడినది (సంపాదించఁబడినది.) అందువలన అటువంటి మీరు ఉత్కృష్టమైన నా రక్షణము నిమిత్త మగుచుండఁగా కలసి యుండకుఁడు. గ్రహించఁబడుచున్న యో ద్రవ్య విశేషమా! నీవు బలవతియైన సుర వగుచున్నావు. ఈ సోమ మైనచో శాంతాత్మ. ఓ సోమమా! నా యుదర రూపమైన నీయొక్క స్థానమును ప్రవేశించుచు నన్ను హింసింపకుము. ఇది పురోరుక్.

11. మంత్రము : ఉపయామగృహీతో ఽస్యాశ్వినం తేజః । సారస్వతం వీర్యమ్ । ఐన్ద్రం బలమ్, ఇతి ।

అర్థము : (హే ద్రవ్యవిశేష!=ఓ ద్రవ్యవిశేషమా!, త్వదీయ రక్షణే నిమిత్తభూతే సతి=నీ రక్షణము నిమిత్త మగుచుండఁగా, పరస్పర సంస్పృష్టౌ మా భూతమ్=పరస్పరము కలయకుండుఁడు. ఇది పాఠాంతరము.) [1] హే గృహ్యమాణ ద్రవ్య!=గ్రహించఁబడుచున్న యో ద్రవ్యమా!, త్వమ్=నీవు, ఉపయామగృహీతః అసి=పృథివీ కార్యమైన దారుపాత్రముచే గ్రహించఁబడిన దాన వగుచున్నావు. తత్ ఇదం తవ స్వరూపమ్=నీయొక్క ఆ యీ స్వరూపము, ఆశ్వినం తేజః=అశ్వినీ దేవతల సంబంధియైన తేజస్సు. అతః=ఈ కారణమువలన, అశ్విభ్యామ్=అశ్వినీ దేవతలకొఱకు, జుష్టమ్=ఇష్టమైన, త్వా=నిన్ను, ఇహ=ఈ పాత్రమందు, గృహ్ణామి=గ్రహించుచున్నాను.

[2] హే గృహ్యమాణ ద్రవ్య!, త్వమ్, ఉపయామగృహీతః, అసి. తత్ ఇదం తవ స్వరూపమ్, సారస్వతం తేజః=సరస్వతి సంబంధియైన తేజస్సు. అతః సరస్వత్యై, జుష్టమ్, త్వా, ఇహ, గృహ్ణామి.

(3) హేగృహ్యమాణ ద్రవ్య!, త్వమ్, ఉపయామగృహీతః, అసి. తత్ ఇదం తవ స్వరూపమ్, ఐన్ద్రం తేజః=ఇంద్ర సంబంధియైనతేజస్సు. అతః ఇన్ద్రాయ, జుష్టమ్, త్వా, ఇహ, గృహ్ణామి. (ఇచట మంత్రములో లేని పదములు అధ్యాహారము చేయఁబడినవి.)

తాత్పర్యము : గ్రహించఁబడుచున్న యో ద్రవ్యమా! నీవు పృథివీ కార్యమైన దారుపాత్రముచే గ్రహించఁబడుచున్నావు. ఆ యీ నీ స్వరూపము అశ్వినీ దేవతల సంబంధియైన తేజస్సు, కనుక అశ్వినీదేవతల కిష్టమైన నిన్ను ఈ పాత్రమందు గ్రహించుచున్నాను. ఈ విధముగ సారస్వత మంత్ర, ఐంద్ర మంత్ర తాత్పర్యములను గ్రహించవలెను. ఇవి గ్రహణ మంత్రములు.

12. మంత్రము :ఏష తే యోనిర్మోదాయ త్వా । ఆనన్దాయ త్వా మహసే త్వా, ఇతి ।

అర్థము : (1)హే ఆశ్వినగ్రహ!=ఓ యశ్వినీ దేవతా గ్రహమా!, ఏషః=ఈ ఖరప్రదేశము, తే=నీకు, యోనిః=స్థానము. అస్మిన్ స్థానే=ఈ స్థానమునందు, మోదాయ=సంతోషముకొఱకు, త్వా=నిన్ను, సాదయామి=ఉంచుచున్నాను. (2)హే సారస్వత గ్రహ!=ఓ సరస్వతీ దేవతా గ్రహమా!, ఏషః, తే, యోనిః, అస్మిన్, ఆనన్దాయ=ఆనందముకొఱకు, త్వా, సాదయామి. (3)హే ఐన్ద్రగ్రహ!=ఓ ఇంద్ర దేవతా గ్రహమా!, ఏషః, తే, యోనిః, అస్మిన్, మహసే=మహత్వముకొఱకు, త్వా, సాదయామి. గ్రహము=పాత్రము. ఇవి సాదన మంత్రములు, తాత్పర్యము స్పష్టము.

13. మంత్రము :ఓజో ఽస్యోజో మయి ధేహి। మన్యురసి మన్యుం మయి ధేహి। మహో ఽసి మహో మయి ధేహి। సహో ఽసి సహో మయి ధేహి, ఇతి ।

అర్థము : హే ద్రవ్యవిశేష!=ఓ ద్రవ్యవిశేషమా!, త్వమ్=నీవు, ఓజః=బలరూపము, అసి=అగుచున్నావు, మయి=నాయందు, ఓజః=బలమును, ధేహి=స్థాపించుము. త్వమ్=నీవు, మన్యుః=దీప్తివి, అసి=అగుచున్నావు. మయి=నాయందు, మన్యుమ్=దీప్తిని, ధేహి=స్థాపించుము. త్వమ్, మహః=పూజారూపము అసి, మయి, మహః=అభిపూజను, ధేహి. త్వమ్, సహః=అభిభవితృత్వ రూపము, అసి. మయి, సహః=అభిభవిత్రత్వమును. (ఇతరులను తిరస్కరించునట్టి సామర్థ్యమును), ధేహి.

తాత్పర్యము : ఓ ద్రవ్యవిశేషమా! నీవు ఓజ ఆదిరూప మగుచున్నావు. నాయందు ఓజ ఆదికమును స్థాపించుము. ఈ మంత్రమును పఠించుచు నధ్వర్యుఁడు, యజమానుఁడును సురాది ద్రవ్య విశేషమును ప్రార్థించవలెను.

14. మంత్రము :యా వ్యాఘ్రం విషూచికా। ఉభౌ వృకం చ రక్షతి। శ్యేనం పతత్రిణగ్ం సిగ్ంహమ్ సేమం పాత్వగ్ంహసః, ఇతి ।

అర్థము : యా విషూచికా=ఏ విషూచి వ్యాధి, వ్యాఘ్రమ్=పెద్దపులిని, వృకం చ=తోఁడేలిని, ఉభౌ=ఉభయమును, రక్షతి=రక్షించుచున్నదో, తథా=ఆ విధముగ, సా=ఆ విషూచి, శ్యేనం పతత్రిణమ్=డేగ యను పక్షిని,

సింహమ్=సింహమును, రక్షతి=రక్షించుచున్నది. సా=ఆ విషూచి వ్యాధి, ఇమమ్=ఈ యజమానుని, అంహసః=పాప ఫలమైన వ్యాధినుండి, పాతు=రక్షించుటకొరకు. విషూచికా=తినిన అన్నమును జీర్ణము కాకుండునట్లు చేయు వ్యాధి.

తాత్పర్యము : భుక్తాన్నజరణ విరోధి వ్యాధి విశేషము విషూచిక. ఆ విషూచిక యను వ్యాధివిశేషము వ్యాఘ్ర వృకములను, శ్యేనమును, సింహమును రక్షించుచుండును. అనఁగా ఆ వ్యాఘ్రాదులు తిన్న యాహారము వెంటనే జీర్ణ మగునని యర్థము. అట్టి విషూచికా వ్యాధి యీ యజమానుని పాప ఫలమైన వ్యాధినుండి రక్షించుటకొరకు. ఈ ఋక్కును ప్రతిప్రస్థాత పఠించవలెను.

15. మంత్రము : **సంపృచస్థ సం మాం భద్రేణ పృఙ్క్త। విపృచస్థ వి మా పాప్మనా పృఙ్క్త(౫), ఇతి ।**

హవిః ప్రత్యఞ్ సోమో అతిద్రుతో గృహ్ణామ్యవిశన్విషూచికా పఞ్చ చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే ప్రథమోఽనువాకః ॥ ౧ ॥

అర్థము : (హే ఇన్ద్ర పాత్రస్థ ద్రవ్యవిశేషాః!=ఇంద్రపాత్రమునందుఁగల యో ద్రవ్య విశేషములారా!, యూయమ్=మీరు,) సంపృచస్థ=స్వభావముచే ద్రవస్వరూప మగుటవలన సంపర్కశీలు లగుచున్నారు. అతః=ఈ కారణమువలన, మా=నన్ను, భద్రేణ=శ్రేయస్సుతో, సంపృఙ్క్త=కలుపుడు. (ఇహ తు=ఇచటనైనచో, పృథక్పాత్రే=వేఱు వేఱు పాత్రమునందు, ధృతత్వాత్=స్థాపింపఁబడుటవలన,) విపృచస్థ=వియుక్తరూపు లగుచున్నారు. అతః=ఈ కారణమువలన, మా=నన్ను, పాప్మనా=పాపముతో, విపృఙ్క్త=వేఱుగాఁ జేయుఁడు.

తాత్పర్యము : ఇంద్రపాత్రమునందుఁ గల యో ద్రవ్యవిశేషములారా! మీరు సహజముగ ద్రవరూపు లగుటవలన సంపర్కశీలు లగుచున్నారు. ఇందువలన నన్ను శ్రేయస్సుతో సంపర్కము కలవానినిగాఁ జేయుఁడు. ఇచటనైనచో, మీరు వేఱు వేఱు పాత్రములందు స్థాపించఁబడుటవలన వియుక్తరూపు లగుచున్నారు. కావున నన్ను పాపముతో వియుక్తునిగాఁ జేయుఁడు. ఇవి రెండు యజుస్సులు.

ప్రథమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే
ద్వితీయోఽనువాకః

1. మంత్రము : **సోమో రాజా ఽమృతగ్ం సుతః । ఋజీషేణాజహాన్మృత్యుమ్ । ఋతేన సత్యమిన్ద్రియమ్ । విపానగ్ం శుక్రమన్ధసః । ఇన్ద్రస్యేన్ద్రియమ్ । ఇదం పయోఽమృతం మధు, ఇతి ।**

అవతారిక: ప్రథమానువాకమునందు గ్రహములు చెప్పcబడినవి. ఈ ద్వితీయానువాకమునందు గ్రహోపస్థానము చెప్పcబడుచున్నది.

అర్థము : (అయం) సుతః సోమః రాజా=అభిషుతమైన యీ సోమరాజము, అమృతమ్=అమృత సమానమై, ఋజీషేణ=ఋజీషముతో, అపమృత్యుమ్=అపమృత్యువును, అజహాత్=పరిత్యజించెను. (అతః=ఈ కారణమువలన, అయమ్=ఈ సోమము,) ఋతేన=యజ్ఞనిష్పాదనముచేత, ఇన్ద్రియమ్=ఇంద్రియవృద్ధి హేతువు. సత్యమ్=యథార్థము. అన్ధసః=అన్నరసముకంటెను, విపానమ్=విశేషముగ పానయోగ్యమైన సోమరస రూపము, అమృతమ్=అమృతమువంటిది. అతః=ఈ కారణమువలన, శుక్రమ్=సోమరసము శుద్ధమైనది. ఇన్ద్రస్య=ఇంద్రునకు, ఇన్ద్రియమ్=ఇంద్రియ వృద్ధి కారణమైనది. (కించ=మఱియు,) ఇదమ్=ఈ సోమరస ద్రవ్యము, మధు=మధురమైన, పయః=క్షీరరూపము. అతః=ఈ కారణమువలన, అమృతమ్=అమృత రూపము. ఋజీషము=రసమును తీయcగా మిగిలిన సోమలతయొక్క కాcడ.

తాత్పర్యము : అభిషుతమైన యీ సోమరాజము అమృత సమానమై ఋజీషముతో నపమృత్యువును పరిత్యజించెను. అమృతమును త్రాగినయతని కపమృత్యువు తొలcగువిధముగ సోమరసమును త్రాగినయతనికిc గూడ అపమృత్యువు తొలcగును. సోమలతనుండి రసమును తీయcగా మిగిలిన కాcడ (ఋజీషము) అపమృత్యు ప్రాపక మగును. అపమృత్యు ప్రాపకమైన యట్టి ఋజీషమును పరిత్యజించుటచే అపమృత్యు వుండదని యర్థము. అట్టి యీ సోమరసము యజ్ఞమును నిష్పన్నము చేయుటచే ఇంద్రియవృద్ధి హేతు వైనది. ఈ విషయము సత్యము. శపథమును చేయుచున్నానని యర్థము. అన్నరసముకంటెను పానయోగ్య మైన యీ సోమరసము అమృతము. కనుకనే శుద్ధ మైనది. ఇంద్రునకుc గూడ ఇంద్రియ వృద్ధిని చేయునట్టిది. మఱియు నీ సోమరస ద్రవ్యము మధురమైన క్షీర రూపము. కనుకనే అమృత రూపము. గ్రహోపస్థాన ఋక్కులలో నిది ప్రథమ ఋక్కు.

2. మంత్రము : **సోమమద్భ్యో వ్యపిబత్ । ఛన్దసా హగ్ంసః శుచిషత్ । ఋతేన సత్యమిన్ద్రియమ్ । అద్భ్యః క్షీరం వ్యపిబత్ (౧) । కుజ్జాజ్గిరసో ధియా । ఋతేన సత్యమిన్ద్రియమ్ । అన్నాత్పరిస్రుతో రసమ్ । బ్రహ్మణా వ్యపిబత్క్షత్రమ్ । ఋతేన సత్యమిన్ద్రియమ్, ఇతి ।**

అర్థము : శుచిషత్=శుద్ధప్రదేశమునందు (స్వర్గమునందు) ఉన్నట్టి హంసః=సర్వప్రాణి హృదయ వర్తియైన జీవాత్మరూపుడైన యింద్రుడు, ఛన్దసా=స్వేచ్ఛగా, (తమ్ ఇమం) సోమమ్=ఆ యీ సోమమును, అద్భ్యః=ఉదకములనుండి, వ్యపిబత్=విభజించి త్రాగెను. ఋతేన=యజ్ఞముద్వారా, ఇన్ద్రియమ్=ఆ సోమము ఇంద్రియవృద్ధి హేతువు. సత్యమ్=ఇది సత్యము. కుఙ్=క్రౌంచపక్షి, ఆఙ్గిరసః=సర్వాంగ సంబంధి సారయుక్తమై (పుష్టశరీరమై), ధియా=స్వబుద్ధిచే, అద్భ్యః=ఉదకములనుండి, క్షీరమ్=క్షీరమును, వ్యపిబత్=వేఱుచేసి త్రాగెను. ఋతేన, ఇన్ద్రియమ్ సత్యమ్. (అర్థము పూర్వవత్తు.) క్షత్రమ్=క్షత్రియజాతి, బ్రహ్మణా=ప్రౌఢమైన ఆజ్యాదికముయొక్క సంబంధముచే, పరిస్రుతః=అంతటను స్రవించుచున్న, అన్నాత్=అన్నమునుండి, సంపన్నం రసమ్=ఏర్పడిన రసమును, వ్యపిబత్=వేఱుచేసి త్రాగెను (త్రాగుచున్నది). ఋతేన, ఇన్ద్రియమ్. సత్యమ్.

తాత్పర్యము : శుద్ధప్రదేశమందు (స్వర్గమునందు) సర్వప్రాణి హృత్స్థితుడైన జీవాత్మరూపుడగు నింద్రుడు పూర్వోక్తమైన యీ సోమమును ఉదకసమీపమునుండి వేఱుచేసి త్రాగెను. ఈ సోమము యజ్ఞముద్వారా ఇంద్రియవృద్ధి హేతువు. ఇది సత్యము. ఈ విషయమున ఒక దృష్టాంతము:- లోకమునందు క్రౌంచపక్షి సర్వాంగపుష్టమై స్వబుద్ధిచే క్షీరము నుదకములనుండి వేఱుచేసి త్రాగును. క్షీరపాత్రమును క్రౌంచపక్షిముఖమునందుంచగా ముఖమునందలి ఆమ్లరస సంపర్కమువలన క్షీరాంశము, జలాంశము అను రెండంశములు విడివడును. క్రౌంచపక్షి యా జలాంశమును పరిత్యజించి క్షీరభాగమునే త్రాగుచున్నది. ఆ విధముగ నింద్రుడు కూడ సోమరసమును జలభాగమునుండివేఱుచేసి త్రాగుచున్నాడు. కనుక యజ్ఞముద్వారా ఇంద్రియవృద్ధిహేతువు రసమనెడి విషయము సత్యము. మఱియొక దృష్టాంతము:-

లోకమునందు క్షత్రియజాతి ప్రౌఢమైన క్షీరాజ్యాది సంపర్కమువలన స్రవించుచున్న అన్నమునుండి సంపన్నమైన రసమును త్రాగుచున్నది. అనఁగా రాజాదులు భోజనసమయమునందు, ప్రభూతమైన క్షీరమునందు వ్రీహ్యాద్యన్నము నుంచి రసోపేతమైన ఆ యన్నమును, క్షీరాదికమును త్రాగుచున్నారు. ఈ విధముగ నీ యింద్రుడు కూడ సారభూత రసమును త్రాగుచున్నాడు. కనుక యజ్ఞముద్వారా ఇంద్రియ వృద్ధి హేతువు రసమను విషయము సత్యము. ఇది ద్వితీయ ఋక్కు.

3. మంత్రము : రేతో మూత్రం విజహాతి । యోనిం ప్రవిశదిన్ద్రియమ్ । గర్భో జరాయుణా ऽऽవృతః । ఉల్బం జహాతి జన్మనా । ఋతేన సత్యమిన్ద్రియమ్ (౨) । వేదేన రూపే వ్యకరోత్ । సతాసతీ ప్రజాపతిః । ఋతేన సత్యమిన్ద్రియమ్, ఇతి ।

అర్థము : యోనిమ్=స్త్రీయోనిని, ఇన్ద్రియమ్=పురుషేంద్రియము, ప్రవిశత్=ప్రవేశించినదై, రేతః=రేతస్సును, మూత్రమ్=మూత్రమును, విజహాతి=వేఱుచేసి విడుచుచున్నది. గర్భః=రేతఃపరిణామము, జరాయుణా=

మావిచే, ఆవృతః=ఆవరించcబడినదై, (గర్భమై) జన్మనా=తనజన్మముచే, ఉల్బమ్=ఆవరణ రూపమైన మావిని, జహాతి=విడుచుచున్నది. (ఏవమ్=ఈ విధముగ, ఇన్ద్రోఽపి=ఇంద్రుcడు కూడ, అసారం పరిత్యజ్య= అసారమును త్యజించి, ఏకస్మిన్నపి పాత్రే=ఒక పాత్రమునందుc గూడ, సారమేవ=సారమునే, స్వీకరోతి= స్వీకరించుచున్నాcడు.) ఋతేన, ఇన్ద్రియమ్. సత్యమ్. ప్రజాపతిః=ప్రజాపతి, వేదేన=ఏకరూపమైన వేదముచేత, (పర్యాలోచ్య=అంతట నాలోచించి,) సతాసతీ=పృథివ్యాది సద్రూపమును, శఫవిషాణాద్యసద్రూపమును, వ్యకరోత్=విభజించి చేసెను. (తథా=ఆ విధముగ, అయమిన్ద్రఃఈ యింద్రుcడు, సారాసార విభాగమ్=సారాసార విభాగమును, కృతవాన్=చేసినవాcడు.) ఋతేన, ఇన్ద్రియమ్. సత్యమ్.

తాత్పర్యము : ఇంద్రుcడు అసారమును పరిత్యజించి యొక పాత్రమునందుc గూడ సారమునే గ్రహించుచున్నాcడు. ఈ విషయమున నిచట రెండు దృష్టాంతములు చూపcబడినవి. లోకమునందు పురుషుని యింద్రియము స్త్రీయోనియందు ప్రవేశించినదై రేతస్సును, మూత్రమును విభజించి విడుచుచున్నది. అనcగా మూత్రమును బహిఃప్రదేశమునందు, రేతస్సును గర్భాశయమునందును విడుచుచున్నది. ఆ రేతఃపరిణామము మావిచే నావరింపcబడినదై గర్భముగా అయి, తన జన్మముచే తదావరణ రూపమైన మావిని విడుచుచున్నది. ఇది యొక దృష్టాంతము. **2.** ప్రజాపతి ఒక రూపమైన వేదముచే పరిశీలించి పృథివ్యాది సద్రూపమును, శఫవిషాణాద్యసద్రూపమును విభజించి చేసెను. ఇది రెండవ దృష్టాంతము. ఆ విధముగ నింద్రుcడు సారాసార విభాగమును చేసెను. ఋతేనేత్యాదికమును పూర్వము వలెనే గ్రహించవలెను. ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము : **సోమేన సోమా వ్యపిబత్ । సుతాసుతౌ ప్రజాపతిః । ఋతేన సత్యమిన్ద్రియమ్ । దృష్ట్వా రూపే వ్యాకరోత్।**

సత్యానృతే ప్రజాపతిః । అశ్రద్ధా మనృతే ఽదధాత్ । శ్రద్ధాగ్ం సత్యే ప్రజాపతిః ఋతేన సత్యమిన్ద్రియమ్,

ఇతి ।

అర్థము : ప్రజాపతిః=ప్రజా పాలకుcడైన యింద్రుcడు, సోమేన (యుక్తః)=ఒక సోమద్రవ్యముతోc గూడినవాcడై, సుతాసుతౌ=అభిషుతమును, అనభిషుతమునగు, సోమౌ=లతాత్మక రసాత్మక సోమములను, వ్యపిబత్=విభజించి రసాత్మక సోమమును త్రాగెను. తతఃఇందువలన, ఋతేన=యజ్ఞముద్వారా, ఇన్ద్రియమ్=సోమము ఇంద్రియవృద్ధి హేతువు. సత్యమ్=ఈ విషయము సత్యము. ప్రజాపతిః=ప్రజాపతి (సృష్టికర్త), సత్యానృతే=సత్యవదనము, అన్యతవదనము అనెడి, రూపే=రెండు రూపములను, దృష్ట్వా=చూచి, వ్యాకరత్=విశేషముగసృష్టించెను. (తతఃఅనంతరము,) అనృతే=అన్యతమునందు, అశ్రద్ధామ్=ప్రజలయొక్క అవిశ్వాసమును, సత్యే=సత్యమునందు, శ్రద్ధామ్=విశ్వాసమును, అదధాత్=స్థాపించెను. ఋతేన=యజ్ఞము ద్వారా, సోమఃసోమము, ఇన్ద్రియమ్=ఇంద్రియ వృద్ధి హేతువు. సత్యమ్=ఈ విషయము యథార్థము.

తాత్పర్యము : ప్రజాపాలకుcడైన యింద్రుcడు ఏకరూపమైన సోమముతోc గూడినవాcడై రసాత్మకమైన యీ సోమ మభిషుతము, లతాత్మకమైన యీ సోమ మనభిషుతమునని విభజించి రసాత్మక సోమమునే త్రాగెను. ఈ విషయమున ఈ దృష్టాంతము చూపcబడినది - సృష్టికర్తయైన ప్రజాపతి యేవిధముగ సత్యవదనము, అన్యతవదనము

అని యీ విధముగ వచనమునకు రెండు రూపములను విశేషముగ సృష్టించెను. అనంతర మన్నతమునందు ప్రజల యవిశ్వాసమును, సత్యవచనమునందు విశ్వాసమును స్థాపించెను. ఈ విధముగ నింద్రుడు కూడ అభిషుత సోమమునే త్రాగెను. యజ్ఞముద్వారా సోమము ఇంద్రియవృద్ధి హేతువు. ఈ విషయము యథార్థము. ఇది చతుర్థ ఋక్కు.

5. మంత్రము : **దృష్ట్వా పరిస్రుతో రసమ్ । శుక్రేణ శుక్రం వ్యపిబత్ । పయః సోమం ప్రజాపతిః । ఋతేన సత్యమింద్రియమ్ । విపానగ్ం శుక్రమన్ధసః । ఇన్ద్రస్యేన్ద్రియమ్ । ఇదం పయో ఽమృతం మధు (౩), ఇతి ।**

అద్భ్యః క్షీరం వ్యపిబజ్జన్మనైతేన సత్యమింద్రియగ్ం శ్రద్ధాగ్ం సత్యే ప్రజాపతిరష్టౌ చ ।

సోమో రాజా విపానగ్ం సోమమద్భ్యో ఽన్నాద్రేతో మూత్రం వేదేన సతాసతీ సోమేన సుతాసుతౌ

దృష్ట్వా పరిస్రుతో రసం విపానం దశ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే ద్వితీయో ఽనువాకః ॥

అర్థము : ప్రజాపతిః=ప్రజాపాలకుడైన యింద్రుడు, పరిస్రుతః=ఆలవాలమున కంతట నాశ్రయించుచున్న ద్రవ్యముయొక్క, రసమ్=రసమును, దృష్ట్వా=చూచి, శుక్రేణ=శుద్ధమైన ద్రవ్యాంతరముతో, సహితమ్=కూడిన శుద్ధ ద్రవ్యాంతరమైన, పయః=క్షీరమును, సోమం చ=సోమమును, వ్యపిబత్=విశేషముగ త్రాగెను. ఋతేన=యజ్ఞనిష్పాదనము చేత, ఇన్ద్రియమ్=ఇంద్రియవృద్ధి హేతువు సోమము. సత్యమ్=ఇది యథార్థము (శపథము చేయుచున్నాను). ఇన్ద్రస్య=ఇంద్రునకుc గూడ, ఇన్ద్రియమ్=ఇంద్రియవృద్ధి కారణ మీ సోమము. (కించ=మఱియు, ఇదమ్=ఈ ద్రవ్యము, మధు పయః=మధురమైన క్షీరరూపము. (అతః ఏవ=కనుకనే,) అమృతమ్=అమృత రూపము. ఆలవాలము=పాదు.

తాత్పర్యము : ప్రజాపాలకుడైన యింద్రుడు ఆలవాలమున కంతట నాశ్రయించుచున్న ద్రవ్యముయొక్క రసమును చూచి, శుద్ధ ద్రవ్యాంతరముతోc గూడిన శుద్ధ ద్రవ్యాంతరమైన క్షీరమును, సోమమును గూడ త్రాగెను. సోమము యజ్ఞ నిష్పాదక మగుటచే ఇంద్రియ వృద్ధి హేతు వనుట సత్యము. ఇది యింద్రునకుc గూడ ఇంద్రియ వృద్ధి కారణము. మఱియు ఈ ద్రవ్యము మధుర క్షీర రూపము. కనుకనే యమృత రూపము. ఈ యనువాకమందలి యైదు మంత్రములచే నుపస్థానము చేయవలెను.

ద్వితీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే

తృతీయోఽనువాకః

1. మంత్రము : **సురావన్తం బర్హిషదగ్ం సువీరమ్ । యజ్ఞగ్ం హిన్వన్తి మహిషా నమోభిః । దధానాః సోమం దివి దేవతాసు। మదేమేన్ద్రం యజమానాః స్వర్కాఃఇతి ।**

అవతారిక : ద్వితీయానువాకమునందు గ్రహోపస్థానమభిహితమైనది. ఈ తృతీయానువాకమునందు గ్రహహోమము చెప్పబడుచున్నది.

అర్థము : మహిషాః=మహనీయులైన (పూజనీయులైన), యజమానాః=యజమానులు, నమోభిః=నమస్కారోపేతములైన యీ మంత్రములచే, సురావన్తమ్=సురాద్రవ్యోపేతమును, బర్హిషదమ్=దర్భయందు హవిస్సుతో గూడినదియు, సువీరమ్=మంచి సంతానము నొసగునదియునగు, యజ్ఞమ్=సౌత్రామణి నామకమైన యీ యజ్ఞమును, హిన్వన్తి=సంతోషపఱచుచున్నారు (బాగుగ ననుష్ఠించుచున్నారు). దివి=ద్యులోకమునందు, దేవతాసు=దేవతలయందు, సోమమ్=సోమమును, దధానాః=సంపాదించుచున్న యజమానులమైనమేము, స్వర్కాఃశోభనమైన అర్చనముతో గూడినవారమై, ఇన్ద్రమ్=ఇంద్రుని, మదేమ=హృష్టునిగాఁ జేయుదుము.

తాత్పర్యము : మహనీయులైన యజమానులు నమస్కారోపేతములైన యీ మంత్రములచే ఈ సౌత్రామణి నామక యజ్ఞమును బాగుగ ననుష్ఠించుచున్నారు. ఈ సౌత్రామణి యజ్ఞము సురాద్రవ్యము కలది. ఈ యజ్ఞమున దర్భయందు హవిస్సు నుంచుదురు. ఇది సత్సంతానము నొసగునది. ద్యులోకమందలి దేవతలయందు సోమమును సంపాదించుచున్న యజమానులమైనమేము మంచి యర్చనముతో గూడినవారమై యింద్రుని సంతుష్టునిఁ జేయుదుము. ఈ మంత్రమును పఠించుచు పయోగ్రహములను హోమము చేయవలెను. పయోగ్రహము=క్షీరముతో నిండిన పాత్రము.

2. మంత్రము : **యస్తే రసః సంభృత ఓషధీషు । సోమస్య శుష్మః సురయా సుతస్య । తేన జిన్వ యజమానం మదేన। సరస్వతీ మశ్వినా విన్ద్రమగ్నిమ్, ఇతి ।**

అర్థము : హే సురే!=ఓ సురాద్రవ్యమా!, తే=నీయొక్క, రసః=రసము, ఓషధీషు=వ్రీహ్యాద్యోషధులందు, సంభృతః=సంపాదించఁబడినది. సుతస్య=అభిషుతమైన, సోమస్య=సోమముయొక్క, శుష్మఃబలప్రదమైన, రసఃరసము, సురయా=సురతో, సంయోజితఃబాగుగ కలుపఁబడినది. తేన మదేన=తదీయ హర్షముచే, యజమానమ్=యజమానుని, సరస్వతీమ్=సరస్వతీదేవిని, అశ్వినౌ=అశ్వినీదేవతలను, ఇన్ద్రమ్=ఇంద్రుని, అగ్నిమ్=అగ్నిదేవుని, జిన్వ=సంతోషపఱచుము.

తాత్పర్యము : ఓ సురా ద్రవ్యమా! నీ రసము వ్రీహ్యాద్యోషధులందు సంపాదించcబడినది. అభిషుతమైన సోమముయొక్క బలప్రదమైన రసము సురతో కలుపcబడినది. తదీయ హర్షముచే యజమానుని, సరస్వత్యాది దేవతలను సంతోషపఱచుము. ఈ మంత్రమును పఠించుచు (సురతో నిండియున్న) సురా గ్రహములను హోమము చేయవలెను.

3. మంత్రము : **యమశ్వినా నముచే రాసురాదధీ ।సరస్వత్యసనో దిన్ద్రియాయ (ం) ।ఇమం తగ్ం శుక్రం మధుమన్త మిన్దుమ్ ।సోమగ్ం రాజానమిహ భక్షయామి, ఇతి ।**

అర్థము : అశ్వినౌ = అశ్వినీ దేవతలు, యమ్ = ఏ రసమును, నముచేః = నముచి నామక రాక్షసునినుండి, అధి (ఆహృతవన్తౌ)=తెచ్చిరో, సరస్వతీ=సరస్వతీ దేవి, ఇన్ద్రియాయ=ఇంద్రియ వృద్ధికొఱకు, యమ్=ఏ రసమును, అసనోత్=ఇచ్చెనో, శుక్రమ్=శుద్ధమును, మధుమన్తమ్=మాధుర్యోపేతమును, ఇన్దుమ్=ఆహ్లాదకమునగు (లేదా -పరమైశ్వర్య ప్రదమునగు), తమ్ ఇమం సోమం రాజానమ్=ఆ యీ సోమరాజమును, ఇహ=ఈ కర్మయందు, భక్షయామి=భక్షించుచున్నాను.

తాత్పర్యము : అశ్వినీ దేవతలు నముచి నామకుcడైన యసురునినుండి తెచ్చినదియు, సరస్వతీ దేవి ఇంద్రియ వృద్ధికై యొసcగినదియునగు ఆ యీ సోమరాజమును ఈ కర్మయందు భక్షించుచున్నాను. ఆ సోమము శుద్ధము, మాధుర్యోపేతము, ఆహ్లాదకమునైనది. లేదా - పరమైశ్వర్య ప్రదము నైనది. ఈ మంత్రమును పఠించుచు అధ్వర్యుcడు సోమమును భక్షించవలెను.

4. మంత్రము : **యదత్ర రిప్తగ్ం రసినః సుతస్య ।యదిన్ద్రో అపిబచ్ఛచీభిః అహం తదస్య మనసా శివేన ।సోమగ్ం రాజానమిహ భక్షయామి, ఇతి ।**

అర్థము : రసినః=రసయుక్తమును, సుతస్య=అభిషుతమునైన సోమాత్మక పయస్సుయొక్క, రిప్తం (లిప్తం) యత్=పాత్రమునందు అవశిష్టమైయున్నదేది కలదో, ఇన్ద్రః=ఇంద్రుcడు, శచీభిః సహ=స్వీయ శక్తులతోc గూడ, యత్=ఏ సోమాత్మకపయస్సును, అపిబత్=త్రాగెనో, అస్య=ఈ సోమాత్మకపయస్సుయొక్క, తత్=ఆ యవశిష్టమైన, సోమం రాజానమ్=సోమరాజముగా భావించcబడుచున్న రసరూపమును, ఇహ=ఈ కర్మయందు, శివేన మనసా=శాంతమైన మనస్సుతో, భక్షయామి=భక్షించుచున్నాను.

తాత్పర్యము : సోమరాజముగా భావన చేయcబడుచున్న సోమాత్మక పయస్సుయొక్క యవశిష్టమైన రసరూపమును నేనీ కర్మయందు శాంతమైన మనస్సుతో భక్షించుచున్నాను (త్రాగుచున్నాను). పాత్రమందు అభిషుతమైయున్న సోమాత్మకపయస్సుయొక్క ఈ యవశిష్ట భాగము ఇంద్రుcడు స్వకీయ శక్తులతోc గూడ త్రాగగా మిగిలినట్టిది. ఈ మంత్రమును పఠించుచు ఆగ్నీధ్ర ప్రతిప్రస్థాతలు పాత్రమందు లిప్తమైయున్న సారస్వత సోమరసమును త్రాగవలెను.

5. మంత్రము : **పితృభ్యః స్వధావిభ్యః స్వధా నమః పితామహేభ్యః స్వధావిభ్యః స్వధా నమః । ప్రపితామహేభ్యః స్వధావిభ్యః స్వధా నమః । అక్షన్పితరః (ఽ) । అమీమదన్త పితరః । అతీతృపన్త పితరః । అమీమృజన్త పితరః । శున్ధధ్వమ్, ఇతి ।**

అర్థము : స్వధావిభ్యః=తృప్తిహేతువైన స్వధాకారము గల, పితృభ్యః=పితరులకొఱకు, స్వధా=ఈ పయశ్శేషము సమర్పితము. నమః అస్తు=ఆ పితరులకొఱకు నమస్కార మగుcగాక. స్వధావిభ్యః, పితామహేభ్యః= పితామహులకొఱకు, స్వధా. నమః. స్వధావిభ్యః, ప్రపితామహేభ్యః= ప్రపితామహులకొఱకు, స్వధా. నమః. పితరః=ఈ పితృ పితామహ ప్రపితామహ దేవతలు, అక్షన్=భుజించిరి. (భుక్త్వా చ=భుజించియు,) పితరః=ఈ పితృదేవతలు, అమీమదన్త=మమ్ము సంతుష్టులను జేసిరి. పితరః=ఈ పితృ దేవతలు అతీతృపన్త=మమ్ము తృప్తియుక్తులను జేసిరి. పితరః=ఈ పితృదేవతలు, అమీమృజన్త=మమ్ము శుద్ధులను జేసిరి. హే పితరః!=ఓ పితృదేవతలారా!, (యూయమపి=మీరు కూడ) శున్ధధ్వమ్=శుద్ధులు కండు.

తాత్పర్యము : పితృదేవతలు స్వధాకారముచే తృప్తినొందుదురు. అట్టి పితృపితామహ ప్రపితామహరూప పితృదేవతలకు ఈ పయశ్శేషము సమర్పితము. వారికి నమస్కారము. పితృదేవతలు భుజించిరి. భుజించియు నట్టి పితృ పితామహ ప్రపితామహ రూప పితృదేవతలు మమ్ము సంతుష్టులను, సంతృప్తులను, శుద్ధులను చేసిరి. ఓ పితృదేవతలారా! మీరు కూడ శుద్ధులు కండు. ఆహవనీయాగ్నికి దక్షిణ భాగమున పయశ్శేషమును పితృ పితామహ ప్రపితామహ రూప పితృదేవతలకు ఈ మంత్రమును పఠించుచు సమర్పించవలెను.

6. మంత్రము : **పునన్తు మా పితరః సోమ్యాసః । పునన్తు మా పితామహాః । పునన్తు ప్రపితామహాః । పవిత్రేణ శతాయుషా, ఇతి ।**

అర్థము : సోమ్యాసః=అనుగ్రహించుటచే సౌమ్యులైన, పితరః=పితృ దేవతలు, మా=నన్ను, పవిత్రేణ=శుద్ధమైన, శతాయుషా=శతసంఖ్యాకమైన ఆయువుచే, పునన్తు=శుద్ధునిc జేయుదురు గాక (శోధింతురుగాక). సోమ్యాసః, పితామహాః=పితామహ రూప పితృదేవతలు, మా, పవిత్రేణ, శతాయుషా, పునన్తు. సోమ్యాసః, ప్రపితామహాః=ప్రపితామహ పితృదేవతలు, మా, పవిత్రేణ, శతాయుషా, పునన్తు.

తాత్పర్యము : అనుగ్రహించుటచే సౌమ్యులైన పితృ పితామహ ప్రపితామహ రూప పితృదేవతలు నన్ను పవిత్రమైన శతసంఖ్యాకమైన ఆయువుచే శుద్ధునిc జేయుదురు గాక. ఈ మంత్రమును పఠించుచు యజమానుcడు పితృ దేవతలను ప్రార్థించవలెను. (ఉపస్థానము చేయవలెను). ఉపస్థాన సాధనములైన పది ఋక్కులలో నిది ప్రథమ ఋక్కు.

7. మంత్రము : **పునన్తు మా పితామహాః । పునన్తు ప్రపితామహాః (౩) । పవిత్రేణ శతాయుషా । విశ్వమాయుర్వ్యశ్నవై,**

ఇతి ।

అర్థము : పితామహాః, మా, పవిత్రేణ, శతాయుషా, పునన్తు. పితామహాః, మా, పవిత్రేణ, శతాయుషా, పునన్తు. (ఈ వాక్యములు 6వ మంత్రవ్యాఖ్యానమున వ్యాఖ్యానించcబడినవి. పునఃకథన మాదరార్థము.) (ఏతేషాం ప్రసాదేన=ఈ పితామహ ప్రపితామహ రూప పిత్రుదేవతలయొక్క యనుగ్రహముచే, అహమ్=నేను,) విశ్వమ్ ఆయుఃసమస్తమైన (సంపూర్ణమైన) ఆయువును, అశ్నవై=పొందుదునుగాక.

తాత్పర్యము : స్పష్టము. ఇది ద్వితీయ ఋక్కు.

8. మంత్రము : **అగ్న ఆయూగ్ంషి పవసే కగ్నే పవస్వ । పవమానఃసువర్జనఃపునన్తు మా దేవజనాః । జాతవేదఃపవిత్రవద్యత్తే పవిత్ర మర్చిషి । ఉభాభ్యాం దేవ సవిత ర్వైశ్వదేవీ పునతీ, ఇతి ।**

వివరణము : **(1)**''అగ్న ఆయూగ్ంషి పవసే,'' **(2)**''అగ్నే పవస్వ'' అను రెండు ఋక్కులు''త్వమగ్నే రుద్ర'' అను అనువాకమునందు వ్యాఖ్యానించcబడినవి. **(3)**''పవమానఃసువర్జనఃఁ', **(4)**''పునన్తు మా దేవజనాఃఁ', **(5)**''జాతవేదఃపవిత్రవత్'', **(6)**''యత్తే పవిత్రమర్చిషి'', **(7)**''ఉభాభ్యాం దేవ సవితఃఁ', **(8)**''వైశ్వదేవీపునతీ'' అను ఆఱు ఋక్కులు ''పవమానఃసువర్జనఃఁ' అను అనువాకమునందు వ్యాఖ్యానించcబడినవి. ఇచట ఆ యెనిమిది ఋక్కుల ప్రతీకములు మాత్రము చూపcబడినవి.

9. మంత్రము : **యే సమానాఃసమనసఃపితరో యమరాజ్యే । తేషాం లోకఃస్వధా నమఃయజ్ఞో దేవేషు కల్పతామ్**

(౪), ఇతి ।

అర్థము : యమరాజ్యే=యమలోకమునందు, వర్తమానాఃఉంటున్నటువంటి, పితరఃపిత్రుదేవతలు, సమానాఃసమాన స్వభావము కలవారును, సమనసఃకలసిన మనస్సు కలవారును, యే=ఎవరు, సన్తి=కలరో, తేషామ్=ఆ పిత్రుదేవతలయొక్క, లోకఃలోకము, (మమ=నాకు, అస్తు=ఉండుcగాక. తేభ్యఃఆ పిత్రుదేవతలకొఱకు,) స్వధా=హవిశ్శేష మీయcబడినది. నమఃవారికొఱకు, నమశ్చ=నమస్కారము కూడ, (కృతఃచేయcబడినది). (అయం మదీయఃయజ్ఞఃయజ్ఞము, దేవేషు=దేవతలయందు, కల్పతామ్=తృప్తి నొసcగునది యగుcగాక.

తాత్పర్యము : యమలోకమునందుcగల పిత్రుదేవతలలో సమాన స్వభావము కలవారును, కలసిన మనస్సు కలవారునగు పిత్రుదేవతలయొక్క లోకము నాకు ఉండుcగాక. వారికి హవిశ్శేష మీయcబడినది. నమస్కారము కూడcజేయcబడినది. ఈ నాయజ్ఞము దేవతలలో తృప్తిప్రదమగుcగాక. అధ్వర్యుc డీ ఋక్కును పఠించుచు నాహుతులను హోమము చేయవలెను.

10. మంత్రము :**యే స॑జా॒తాः స॑మనసः । జీవా॒ జీవే॑షు మా॒మకాः । తేషా॒గ్ం శ్రీర్మ॑యి కల్పతామ్ । అ॒స్మిం॒ల్లో॒కే శ॒తగ్ం స॑మా॒ः, ఇతి ।**

అర్థము : జీవేషు=వర్తమాన జీవులందు, మామకాః=మదీయులైన, యే జీవాః=ఏ జీవులు, సజాతాః=భ్రాత్రాది రూపమున సహోత్పన్నులును, సమనసః=కలసిన మనస్సు కలవారును (నాయందు ప్రేమ కలవారును), (సన్తి=కలరో), తేషామ్=ఆ యందఱియొక్క, శ్రీః=ధనాది సంపద, మయి=నాయందు, కల్పతామ్=ఉండుఁగాక. అస్మిన్ లోకే=ఈ లోకమునందు, మమ=నాకు, సమాః=సమానులు, శతమ్=శత సంఖ్యాకులు, సన్తు=ఉందురు గాక.

తాత్పర్యము : వర్తమాన జీవులలో నాకు సంబంధించిన యే జీవులు భ్రాత్రాది రూపమున సహోత్పన్నులు, కలసిన మనస్సు కలవారును కలరో, ఆ యందఱియొక్క ధనాది రూపమైన సంపద నాయం దుండుఁగాక (మదధీన మగుఁగాక). ఈ లోకమునందు నాకు సమానులు శతసంఖ్యాకు లుందురు గాక. ప్రతిప్రస్థాత యీ ఋక్కును పఠించుచు నాహుతులను హోమము చేయవలెను.

11. మంత్రము :**ద్వే స్రు॑తీ అ॑శృణవం పిత్రు॑ణామ్ । అ॒హం దే॒వా॑నా॒మురు॑ మ॒ర్త్యా॑నామ్ । యా॒భ్యా॒మిదం విశ్వ॑మేజ॒త్స॒మే॑తి। య॒ద॑న్త॒రా పి॒త॑రం మా॒త॑రం చ, ఇతి ।**

అర్థము : ఏజత్=కంపించుచున్నదై పరలోక గతి యుక్తమైన, ఇదం విశ్వమ్=ఈ ప్రాణిజాతము, యాభ్యామ్=ఏ మార్గములచే, సమేతి=ఆ యా లోకమును బాగుగ పొందుచున్నదో, యత్=ఏ మార్గద్వయము, పితరం మాతరం చ అన్తరా=ద్యావా పృథువుల మధ్యమందు, వర్తతే=ఉంటున్నదో, మర్త్యానామ్=మరణ శీలురైన శ్రౌతమార్గవర్తులైన కర్మానుష్ఠాయులకు, ఉపాసకులకును, తాదృశ్యౌ ద్వే స్రుతీ=అటువంటి దక్షిణోత్తర మార్గములు రెండు, స్తః ఇతి=కలవని, అహమ్=నేను, అశృణవమ్=వేదముఖమున వింటిని. (తత్ర=ఆ మార్గములలో, ఏకః=ఒక మార్గము,) పిత్రుణాం సంబన్ధీ=పితృదేవతలకు సంబంధించినది. ఉత=మఱియు, ఏకః=ఒక మార్గము, దేవానాం సంబన్ధీ=దేవతలకు సంబంధించినది.

తాత్పర్యము : మరణశీలురైన శ్రౌతమార్గ వర్తులైన కర్మానుష్ఠాయులకు, ఉపాసకులకును దక్షిణ మార్గము, ఉత్తర మార్గమునని రెండు మార్గములున్నవని నేను వేదమువలన వినియుంటిని. అందు ఒక మార్గము పితృలోక ప్రాప్తికి హేతు వగుటవలన పితృదేవతలకు సంబంధించినది. మఱియొక మార్గము బ్రహ్మలోక ప్రాప్తి హేతు వగుటవలన దేవతలకు సంబంధించినది. ఈ రెండు మార్గములు ఛాందోగ్య బృహదారణ్యకములందు స్పష్టముగ నామ్నాతములైనవి. ''తే ధూమ మభిసంభవన్తి । ధూమా॒ద్రాత్రిమ్'' అని దక్షిణ మార్గము చెప్పఁబడినది. ''తే॑ ఽర్చిష మభిసంభవన్తి । అర్చిషో॑ ఽహ॒ः'' అని ఉత్తర మార్గ మభిహిత మైనది. కంపమానమును, పరలోక గతి యుక్తమునైన యీ ప్రాణిజాతము ఆ మార్గములచే నా యా లోకమును పొందుచున్నది. ఆ మార్గములు రెండును ద్యావా భూముల మధ్యభాగమున ఉన్నవి.

''ద్వే స్రుతీ'' ఇత్యాది మంత్రము పూర్వకాండమందు ''యువం సురామ్'' అను ననువాకమునందు రాజసూయాంతర్గత సౌత్రామణి యాగము కొఱకు ఆమ్నాతమైనది. ఇచట మాత్రము కౌకిల్యర్థ మామ్నాత మైనది.

12. మంత్రము :**ఇదగ్ం హవిః ప్రజననం మే అస్తు । దశవీరగ్ం సర్వగణగ్ం స్వస్తయే । ఆత్మసని ప్రజాసని । పశుసన్య భయసని । లోకసని । అగ్నిః ప్రజాం బహులాం మే కరోతు । అన్నం పయో రేతో అస్మాసు ధత్త। రాయస్పోష మిష మూర్జ మస్మాసు దీధరత్స్వాహా (౫), ఇతి ।**

ఇన్ద్రియాయ పితరః శతాయుషా పునన్తు మా పితామహాః పునన్తు ప్రపితామహాః కల్పతాగ్ం స్వస్తయే పఞ్చ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే తృతీయోఽనువాకః ॥౩ ॥

అర్థము : ప్రజననమ్=ప్రజోత్పాదకమును, దశవీరమ్=దశసంఖ్యాకులైన కర్మశూరులగు పుత్రులతోఁ గూడినదియు, సర్వగణమ్=బంధు మిత్రాది బహుగణ యుక్తమును, ఆత్మసని=ఈ శరీరమందు చిరకాలముండునట్టి జీవాత్మ నొసఁగునదియు, ప్రజాసని=ప్రజల నొసఁగునదియు, పశుసని=పశువుల నొసఁగునదియు, అభయసని=భీతి రాహిత్యము నొసఁగునదియు, లోకసని=పరలోకముల నొసఁగునదియునగు, ఇదం హవిః=ఈ భక్షింపఁబడుచున్న హవిస్సు, మే=నాయొక్క, స్వస్తయే=క్షేమముకొఱకు, భవతు=అగుఁగాక. అగ్నిః=ఈ యగ్ని, మే=నాయొక్క, ప్రజామ్=ప్రజను, బహులామ్=బహుళముగా, కరోతు=చేయుఁగాక. హే దేవాః!=ఓ దేవతలారా!, అస్మాసు=మాయందు, అన్నమ్=అన్నమును, పయః=క్షీరమును, రేతః=రేతస్సును (ఇంద్రియమును), ధత్త=సంపాదించుఁడు. (తథా=ఆ విధముగ,) అస్మాసు=మాయందు, రాయస్పోషమ్=ధనపుష్టిని, ఇషమూర్జమ్=అన్నరసమును, దీధరత్=ధరింపఁజేయుఁడు. స్వాహా=ఈ హవిస్సు మా యుదరమునందు హుత మగుఁగాక.

తాత్పర్యము : ప్రజననేత్యాది విశేషణ విశిష్టమైన యీ భక్ష్యమాణ హవిస్సు నా క్షేమముకొఱ కగుఁగాక. ఓ దేవతలారా! ఈ యగ్ని నా ప్రజను బహుళముగాఁ జేయుఁగాక. అన్న పయో రేతస్సులను మాయందు సంపాదించుఁడు. ధనపుష్టిని, అన్నరసములను మాయందు ధరింపఁజేయుఁడు. ఈ హవిస్సు మాయుదరమందు హుత మగుఁగాక.

తృతీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే

చతుర్థో ఽనువాకః

1. మంత్రము : **సీసేన తన్త్రం మనసా మనీషిణః । ఊర్ణాసూత్రేణ కవయో వయన్తి । అశ్వినా యజ్ఞగ్ం సవితా సరస్వతీ।**

ఇన్ద్రస్య రూపం వరుణో భిషజ్యన్, ఇతి ।

అవతారిక : తృతీయానువాకమునందు గ్రహహోమ మభిహిత మైనది. ఈ చతుర్థానువాకమునందు ఉపహోమములు చెప్పఁబడుచున్నవి.

అర్థము : మనీషిణః=ఊహాపోహ కుశలురును, కవయః=విద్వాంసులునగు ఋత్విజులు, మనసా=తమ మనస్సుచే, (సర్వం ప్రయోగం విచార్య=సమస్త ప్రయోగము నాలోచించి,) సీసేన=సీస ద్రవ్యముచే (సత్తుచే) కొనఁబడిన వ్రీహ్యంకురాదికముచే, తన్త్రమ్=సౌత్రామణి యజ్ఞ విస్తారమును, ఊర్ణాసూత్రేణేవ=ఉన్నిదారముచేతవలె, వయన్తి=నిష్పన్నము చేయుచున్నారు. అశ్వినా=అశ్వినీ దేవతలు, సవితా=సవిత (సూర్యుఁడు), సరస్వతీ=సరస్వతి, వరుణః=వరుణుఁడు, ఇన్ద్రస్య రూపమ్=ఇంద్రునకు స్వరూపమైన, యజ్ఞమ్=యజ్ఞ నామకమైన దీర్ఘతంతు రూపమును, భిషజ్యన్=చికిత్స చేయుచున్నారు.

తాత్పర్యము : గొఱ్ఱెల కాపరులు గొఱ్ఱెబొచ్చుతో (ఉన్నిదారముతో) కంబళిని నేయువిధముగ ఊహాపోహ కుశలురును, విద్వాంసులునగు ఋత్విజులు తమ మనస్సుచే ప్రయోగమును సర్వము నాలోచించి సీసద్రవ్యము (సత్తు) నిచ్చి తీసికొనఁబడిన వ్రీహ్యంకురాదికముచే సౌత్రామణి యజ్ఞ విస్తారమును నిష్పన్నము చేయుచున్నారు. అనఁగా ఋత్విజులు సీస క్రీత ద్రవ్యాదికముచే యజ్ఞనామకమైన దీర్ఘతంతు రూపమును నేయుచున్నారని యర్థము. అశ్వినాద్యి దేవతలు ఇంద్రునకు స్వరూపభూతమైన యీ యజ్ఞమును ఓషధి సదృశములైన పశ్వంగములచే చికిత్స చేయుచున్నారు. ఒక్కొక్క శఫమును, ఒక్కొక్క ఉపశఫమును పక్వమైన మాంసరసముతో పూరించి ఒక్కొక్క యాహుతిని హోమము చేయవలెను. ఈ మంత్రములచే యజమానునిచే ప్రాయణీయ మనెడి యజ్ఞావయవము నిష్పాద్యము కాఁబోవుచు నింద్రదేహము నిరూపింపఁబడుచున్నది. మిగిలిన ప్రయోగ విశేషములను ''మనోతాకాలే పృథక్పాత్రేషు పశూనాం యూషాణి'' ఇత్యాది కల్పసూత్రమునుండి తెలిసికొనవలెను. ఇది ప్రథమ ఋక్కు.

2. మంత్రము : **తదస్య రూప మమృతగ్ం శచీభిః । తిస్రో దధుర్దేవతాః సగ్ంరరాణాః । లోమాని శష్పైర్బహుధా న తోక్మభిః । త్వగస్య మాగ్ంస మభవన్న లాజాః, ఇతి ।**

అర్థము : సంరరాణాః=పరస్పరము రమించుచున్న, తిస్రః దేవతాః=ఇద్దఱు అశ్వినీ దేవతలు, ఒక సరస్వతి దేవత అను ముగ్గురు దేవతలు, శచీభిః=స్వకీయ శక్తులచే, అస్య=ఈ యింద్రునియొక్క, తత్ రూపమ్=ఆ యజ్ఞ నామకమైన రూపమును, అమృతమ్=వినాశ రహిత మగునట్లు, దధుః=సంపాదించిరి. తోక్మభిః=

వ్రీహ్యంకురములచేతను, శష్పైః=బాలతృణములచేతను, బహుధా=అనేకవిధములుగా, లోమానిన=లోమములవలె, నిష్పాదితవన్తః=నిష్పన్నము చేసిరి. లాజాః=అంకుర ప్రరోహాధారభూత బీజవిశేషములు, అస్య=యజ్ఞరూపుడైన యీ యింద్రునియొక్క, త్వక్ న=చర్మమువలెను, మాంసంన=మాంసమువలెను, అభవన్=అయినవి.

తాత్పర్యము : పరస్పరము రమించుచున్న అశ్వినీ దేవత లిద్దఱు, సరస్వతి దేవత యను ముగ్గురు దేవతలు తమ శక్తులచే నీ యింద్రునియొక్క యజ్ఞనామక రూపమును వినాశము లేనిరీతిగ సంపాదించిరి. వ్రీహ్యంకురములను, బాల తృణములను అనేక విధములైన లోమములనుగాc జేసిరి. అంకురము లావిర్భవించుట కాధారములైన బీజవిశేషములు యజ్ఞరూపుడైన యీ యింద్రునియొక్క చర్మమువలెను, మాంసమువలెను అయినవి. ఇది ద్వితీయ ఋక్కు.

3. మంత్రము : **తదశ్వినా భిషజా రుద్రవర్తనీ । సరస్వతీ వయతి పేశో అన్తరః (౧) । అస్థి మజ్జానం మాసరైః ।**

కారోతరేణ దధతో గవాం త్వచి, ఇతి ।

అర్థము : రుద్రవర్తనీ=క్రూరదేవుడైన రుద్రునియొక్క వర్తనము కలిగియున్న, అశ్వినా=అశ్వినీ దేవతలు, తత్=ఆ యజ్ఞమునందు వైద్యులు (చికిత్సకులు). సరస్వతీ=సరస్వతీ దేవి, అన్తరః=శరీర మధ్యమునందు, పేశః=రూపమును, వయతి = నిష్పన్నము చేయుచున్నది. గవాం త్వచి=గోవుల త్వక్కునందుc గల, కారోతరేణ=సురాశ్రపణమునకై భాండాధారమైన పదార్థ విశేషముచేతను, మాసరైః=మాసరములచేతను, మజ్జానమ్=మజ్జను, అస్థి=ఎముకను, దధతః (దధాతి)=సంపాదించుచున్నది. కారోతరము=అవట స్థానీయ ప్రదేశమునందు వెదురుబొక్కలతో నిర్మితము, అంతటను చర్మముతో కూడుకొనినదియు, సురను కాచుటకై యుపయోగించబడు భాండమున కాధారమైన పదార్థ విశేషము. మాసరములు=యవధాన్య నిష్పన్నములు, దర్భలచే పరివేష్టితములు, దధిమిశ్రితములునైన సూక్ష్మసక్తువులు.

తాత్పర్యము : క్రూరుడైన రుద్రదేవుడు హింసించుటకు సమర్థుడైన విధముగ అశ్వినీ దేవతలు వ్యాధిని నశింపజేయుటకు సమర్థులు. అట్టి యశ్వినీ దేవత లా యజ్ఞమునందు వైద్యులుగా నుండిరి. సరస్వతీ దేవి యింద్రుని యజ్ఞనామక శరీర మధ్యమునందు కారోతరముచేతను, మాసరములచేతను మజ్జను, అస్థిని సంపాదించుచు రూపమును నిష్పన్నము చేయుచున్నది. మజ్జ=ఎముకలందలి నేయి. ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము : **సరస్వతీ మనసా పేశలం వసు । నాసత్యాభ్యాం వయతి దర్శతం వపుః । రసం పరిస్రుతా న రోహితమ్।**

నగ్రహుర్ధీరస్తసరం న వేమ, ఇతి ।

అర్థము : సరస్వతీ=సరస్వతి, నాసత్యాభ్యాం సహితా=అశ్వినీ దేవతలతో కూడినదై, పేశలం వసు=దేవతాత్మకు నివాస యోగ్యమును, దర్శతమ్=దర్శనీయమునగు (దృష్టిప్రియమునగు), వపుః=శరీరమును, మనసా=మనస్సుచే (సంకల్పముచే), వయతి=నిష్పన్నము చేయుచున్నది. పరిస్రుతేవ=ధారగా

స్రవించుచున్న సురా ద్రవ్యముచేతవలె, రసమ్=శరీరమునందలి జలమును, రోహితమ్=రక్తమునుగా, వయతి=నిష్పన్నము చేయుచున్నది. ధీరః=బుద్ధిమంతుcడైన సాలెవాcడు, వేమ=దండముచే (తృతీయార్థే ప్రథమా.) తసరమివ=నూతనవజ్రమునువలె, సరస్వతీ వయతి=సరస్వతి నిష్పన్నము చేయుచున్నది. నగ్రహుఃస్థూలమైన యవచూర్ణము, (అవయవాంతర స్థానీయఃఅవయవాంతర స్థానీయము).

తాత్పర్యము : ఈ సరస్వతి అశ్వినీ దేవతలతో కూడినదై దేవతాత్మ నివసించుటకు యోగ్యమును, దర్శనీయమునగు శరీరమును మనస్సుచే నిష్పన్నము చేసినది. ధారగా స్రవించుచున్న సురచే శరీరమునందలి జలమును రక్తమునుగాc జేసెను. అట్టి సుర రక్త స్థానీయ మైనదని యర్థము. స్థూలమైన యవచూర్ణము అవయవాంతర స్థానీయ మైనది. బుద్ధిమంతుcడైన సాలెవాcడు వజ్ర నిర్మాణకాలమునం దుపయోగించునట్టి ప్రహారదండముచే నూతన వజ్రమును నిర్మించువిధముగ ఈ సరస్వతి అశ్వినీ సహితయై దేవతాత్మకు నివాస యోగ్యమైన శరీరమును మనస్సుచే నిర్మించెనని యర్థము. ఇది చతుర్థ ఋక్కు.

5. మంత్రము : **పయసా శుక్రమమృతం జనిత్రమ్। సురయా మూత్రాజ్జనయన్తి రేతః। అపామతిం దుర్మతిం బాధమానాః। ఊబధ్యం వాతగ్ం సబువం తదారాత్ (౨), ఇతి।**

అర్థము : అమతిమ్=కర్తవ్య విషయ జ్ఞానాభావమును, దుర్మతిమ్=విపరీత జ్ఞానమును, అపబాధమానాఃపోcగొట్టునటువంటి (తాఃపూర్వము చెప్పcబడిన అశ్విన్యాది దేవతలు,) పయసా=పయస్సుచేతను, సురయా=సురచేతను, శుక్రమ్=దీప్తిమంతమును (శ్వేతవర్ణమును), అమృతమ్=వినాశ రహితమును, (అతఃఏవ=కనుకనే,) జనిత్రమ్=సంతానోత్పాదకమునగు, రేతఃరేతస్సును, మూత్రాత్=మూత్రద్వార సమీపమునుండి (నిర్గమన యోగ్యముగా), జనయన్తి=పుట్టించుచున్నారు. (కించ=మఱియు,) తాఃఆ దేవతలు, తత్=ఆ సంపాదించ దగిన శరీరమునందు, ఆరాత్=సమీపమైన ఉదర మధ్యమందు, ఊబధ్యమ్=అర్ధ భాగము జీర్ణమైన యన్నమును, పరిపక్వము కాని పురీషమును, జనయన్తి=పుట్టించుచున్నారు. సబువమ్=శ్వాసకాలీన శబ్దముతోc గూడిన, వాతమ్=ప్రాణవాయువును, జనయన్తి=పుట్టించుచున్నారు.

తాత్పర్యము : అమతిని దుర్మతిని పోcగొట్టునట్టి ఆ యశ్విన్యాది దేవతలు పయస్సురా ద్రవ్య ద్వయముచే శుక్రాది విశేషణ విశిష్టమైన రేతస్సును మూత్రద్వార సమీపమునుండి నిర్గమన యోగ్యముగా పుట్టించుచున్నారు. ఇంకను సంపాదితవ్యమైన శరీరమునందు సమీపమున (ఉదర మధ్యమున) అర్ధభాగము జీర్ణమైన అన్నమును, అపరిపక్వమైన పురీషమును పుట్టించుచున్నారు.శ్వాసకాలీన శబ్దముతో కూడిన ప్రాణవాయువును కూడ పుట్టించుచున్నారు. ఇది పంచమ ఋక్కు.

6. మంత్రము : **ఇన్ద్రః సుత్రామా హృదయేన సత్యమ్। పురోడాశేన సవితా జజాన। యకృత్క్లోమానం వరుణో భిషజ్యన్। మత్స్యే వాయవ్యైర్న మినాతి పిత్తమ్, ఇతి।**

అర్థము : సుత్రామా =బాగుగ రక్షించునట్టి, ఇన్ద్రః =ఇంద్రుcడు, హృదయేన =పశువుయొక్క హృదయముచేత, సత్యమ్ =యథార్థ జ్ఞానశక్తిని, జజాన =పుట్టించెను. సవితా =సూర్యుcడు, పురోడాశేన =పురోడాశముచే, యకృత్ =యకృత్తును (కడుపులో నీరుతిత్తిక్రింద ఉండు మాంసఖండ విశేషమును), జజాన =పుట్టించెను. వరుణః =వరుణుcడు, క్లోమానమ్ =హృదయ పార్శ్వవర్తియైన మాంసఖండ విశేషమును, భిషజ్యన్ =చికిత్స చేయుచు, వాయవైశ్యః =వాయు దేవతాక గ్రహపాత్రములచే, మతస్నే =యకృత్క్లోమముల సమీపమునcగల మాంసములవలె, పిత్తమ్ =పిత్త మనెడి ధాతువిశేషమును, మినాతి =సంపాదించుచున్నాcడు.

తాత్పర్యము : ఇంద్రుని యజ్ఞనామక శరీరమునందు బాగుగ రక్షించునట్టి యింద్రుcడు పశువుయొక్క హృదయముచే యథార్థ జ్ఞాన శక్తిని పుట్టించెను. సూర్యుcడు పురోడాశముచే యకృత్తును పుట్టించెను. వరుణుcడు హృదయ సమీప వర్తియైన మాంసఖండ విశేషమును చికిత్స చేయుచు వాయవ్య గ్రహపాత్రములచే యకృత్క్లోమముల సమీపమునcగల మాంసములవలె పిత్త మనెడి ధాతు విశేషమును సంపాదించుచుండెను. ఇది షష్ఠ ఋక్కు.

7. మంత్రము : **ఆన్త్రాణి స్థాలీ మధు పిన్వమానా । గుదా పాత్రాణి సుదుఘా న ధేనుః । శ్యేనస్య పత్రం న ప్లీహా శచీభిః।**

ఆసన్దీ నాభిరుదరం న మాతా, ఇతి ।

అర్థము : సుదుఘా =మంచి క్షీరమును పితుకునట్టి (ఇచ్చునట్టి), ధేనుః న =ధేనువువలె, మధు =మధురమైన క్షీరాది రసమును, పిన్వమానా =సంతోషింపcజేయునట్టి (ధరించునట్టి), స్థాలీ =స్థాలి (పాత్రవిశేషము), ఆంత్రాణి = కడుపులోని ప్రేగుల స్థానీయము. పాత్రాణి =పిష్టాది ద్రవ్యములతో నుండునట్టి యితర పాత్రములు, గుదా =గుదస్థానీయములు. శ్యేనస్య =డేగయొక్క, పత్రం న =ఱెక్కలవలె, ప్లీహా =మాంస విశేషము, శచీభిః సహ =స్వ వ్యవహార శక్తులతోc గూడ, సంపాదితః =సంపాదించcబడినది. ఆసన్దీ =ఎత్తయిన పీcట, నాభిః =నాభి స్థానీయము. మాతా =భూమ్యాత్మకమైన వేది, ఉదరం న =ఉదరమువంటిది. ఆసన్దీ =అభిషేక సమయమున యాగమునందుపయోగించు పేము పీట.

తాత్పర్యము : ఇంద్రుని యజ్ఞనామక శరీరమునందు మధురమైన క్షీరము నొసcగునట్టి ధేనువువలె మధురమైన క్షీరాదిరసమును వహించి యుండునట్టి స్థాలి కడుపులోని ప్రేగు స్థానీయము. పిష్టాది ద్రవ్యములను వహించునట్టి యితర పాత్రములు గుద స్థానీయములు. ఇచట స్థాలికి, ఇతర పాత్రములకును సుదుఘయైన ధేనువు దృష్టాంతము. బాగుగ క్షీరమును ధరించియుండు ధేనువువలె ఇంద్రుని యజ్ఞనామక శరీరమునందు స్థాల్యాదిక ముంటున్నదని యర్థము. ప్లీహాము డేగవలె స్వ వ్యవహార శక్తులతోc గూడ పాత్రములచే సంపాదితమై యున్నది. అభిషేకమునకై యుపయోగించcబడునట్టి ఎత్తయిన పేము పీcట నాభిస్థానీయముగను, భూమ్యాత్మకమైన వేది ఉదర స్థానీయముగను నున్నవి. ప్లీహాము =హృదయమున ఎడమ ప్రక్కనుండెడు మాంసగోళము.

8. మంత్రము : **కుమ్భో వనిష్ఠుర్జనితా శచీభిః । యస్మిన్నగ్రే యోన్యాం గర్భో అన్తః (౩) । ప్లాశిర్వ్యక్తః శతధార ఉత్సః।**

దుహేన కుమ్భీగ్ం స్వధాం పితృభ్యః, ఇతి ।

అర్థము : యస్మిన్=ఏ వనిష్ఠువునందు, అగ్రే=పురోభాగమున, యోన్యామ్=యోనియందు, అన్తఃలోపల, గర్భఃగర్భము, వర్తతే=ఉంటున్నదో, శచీభిఃస్వ శక్తులచే, జనితా=ఉత్పాదింపcజేయునట్టి, కుమ్భఃద్రవద్రవ్య స్థాపనార్థమైన కుంభము (కుండ), వనిష్ఠుఃఉలూక పక్షి సదృశమైన యా మాంస విశేష స్థానీయము. వ్యక్తఃసురను పోయుటకై శతచ్ఛిద్ర యుక్త కుంభముగా స్పష్ట మైనదియు, శతధారఃబహుచ్ఛిద్రములు కలిగియుండుటచే శతధారలు కలదియు, ఉత్సఃసురను స్రవించుచుండుటవలన ఊట కలదియు నగు కుంభము, ప్లాశిఃనాసికాచ్ఛిద్ర స్థానీయము. కుమ్భీమ్=ద్రవద్రవ్యమును కలిగియున్న కుండను, పితృభ్యఃపితృదేవతలకొఱకు, (అధ్వర్యుఃఅధ్వర్యుcడు,) స్వధాం దుహే న=అమృతమును పితుకుచున్నవానివలె నుండెను. ఉలూకము=గుడ్లగూబ.

తాత్పర్యము : వనిష్ఠుఃఉలూక పక్షి సదృశ మాంసవిశేషము. శరీరమునందలి యా మాంసమునందు పురోభాగమునc గల యోనియొక్క మధ్యమున గర్భ ముండును. యజ్ఞమునందు ద్రవద్రవ్యము నుంచుటకై కుండ నుపయోగించుదురు. ఆ కుండ ఇంద్రుని యజ్ఞనామక శరీరమునందు వనిష్ఠు స్థానీయము. యజ్ఞమునందు సురను పోయుటకై యొక కుండ యుండును. అది శతచ్ఛిద్ర యుక్తమగుటవలన శతధారలు కలిగియుండును. కనుకనే ఊటవలె నుండును. ఆ కుండ ఇంద్రుని యజ్ఞనామక శరీరమునందు నాసికా స్థానీయము. ద్రవద్రవ్యము కలిగియుండెడి మఱియొక కుండనుండి యధ్వర్యుcడు పితృదేవతలకై స్వధను (అమృతమును) పితుకుచున్నవిధముగ నుండెను. ఇది అష్టమ ఋక్కు.

9. మంత్రము : **ముఖగ్ం సదస్య శిర ఇత్సదేన । జిహ్వా పవిత్రమశ్వినా సగ్ంసరస్వతీ । చప్పం న పాయుర్భిషగస్య వాలఃవస్తిర్న శేపో హరసా తరస్వీ, ఇతి ।**

అర్థము : సదేన=దేవయజనస్థానముచేత, అస్య=ఈ నిరూపించcబడిన శరీరమునకు, సమ్ముఖమ్=సమీచీనమైన ముఖము, శిరఃఇత్=శిరస్సు కూడ, సంపన్నే=సంపన్నము లైనవి. పవిత్రమ్=ద్రవ్య శోధనార్థమైన వక్త్రము, జిహ్వా=ఆ శరీరమునకు జిహ్వాస్థానీయము. అశ్వినా=అశ్వినీదేవతలు, సరస్వతీ=సరస్వతియు, (తిస్రఃఈ ముగ్గురు,) ఏతత్సర్వమ్=ఈ సమస్తమును, సంపాదితవత్యఃసంపాదించినవారు. చప్పమ్=పిష్టపాత్రము, పాయుర్న= అపాన స్థానమువలె, వర్తతే=ఉంటున్నది. వాలఃద్రవ్య శోధనార్థమైన వాలము (వెంట్రుకవంటిది), అస్య=ఈ శరీరమునకు, భిషక్=చికిత్సక స్థానీయము. (దానిచే వ్యాధి స్థానీయమైన ద్రవ్యదోషము తొలcగించcబడుచున్నది.) శేపఃశేఫము (మగగుఱి), వస్తిర్న=మూత్రస్థానమువలె, వర్తతే=ఉంటున్నది. హరసా=వహ్ని జ్వాలా రూప తేజముచే, తరస్వీ=నిరూప్యమాణ దేహము వేగము కలదివలె నూహించcబడుచున్నది.

తాత్పర్యము : ఇంద్రుని యజ్ఞనామక దేహమునకు దేవయజనస్థానముచే సమీచీనమైన ముఖము, శిరస్సు సంపన్నము లైనవి. అశ్వినీ దేవతలు, సరస్వతి-ఈ ముగ్గురు ఈ సమస్తమును సంపాదించిరి. ద్రవ్యశోధనమునకై యుపయోగించcబడు వక్త్రము జిహ్వాస్థానీయముగాను, పిష్టపాత్రము అపాన స్థానమువలెను, పశువుయొక్క మగగుఱి మూత్రస్థానమువలెను, ద్రవ్యశోధనార్థమైన వాలము చికిత్సక స్థానీయముగాను కనcబడుచున్నవి.

ఈ నిరూప్యమాణ దేహము వహ్ని జ్వాలా రూప తేజముచేత వేగవంతమువలె నూహించఁబడుచున్నది. ఇది నవమ ఋక్కు.

10. మంత్రము :**అశ్విభ్యాం చక్షురమృతం గ్రహాభ్యామ్। ఛాగేన తేజో హవిషా శృతేన। పక్ష్మాణి గోధూమైః క్వలైరుతాని।**

పేశో న శుక్లమసితం వసాతే (౪), ఇతి।

అర్థము : అశ్విభ్యాం గ్రహాభ్యామ్=అశ్వినీ దేవతల సంబంధులైన, గ్రహాభ్యామ్=గ్రహములచే (పాత్రములచే), అమృతమ్=వినాశరహితమైన, చక్షుః=చక్షువు, (సంపాదితమ్=సంపాదించఁబడినది). శృతేన=పక్వమైన, హవిషా=హవిస్స్వరూప మైన, ఛాగేన=మేఁకపోతుచే, తేజః=చక్షుర్గతమైన తేజము, సంపాదితమ్=సంపాదించఁబడినది. గోధూమైః=గోధూమములచేతను, క్వలైః=బదరీఫల విశేషములచేతను, రుతాని=పరస్పరము సంబద్ధములైన, పక్ష్మాణి=రోమములు, సంపాద్యన్తే=సంపాదించఁబడుచున్నవి. పేశః న=పశువునందలి రూపమువలె, శుక్లమ్=చక్షువునందలి శుక్లమండలమును, అసితమ్=కృష్ణమండలమును, వసాతే=అశ్వినీ దేవతలు ఔప్పలచే నాచ్ఛాదించుచున్నారు.

తాత్పర్యము : యజ్ఞమునందు సోమరసాదులతో నిండియున్న రెండు గ్రహములు (పాత్రములు) ఈ నిరూప్యమాణ శరీరమునకు చక్షువులుగాను, పక్వమైన హవిస్స్వరూప చ్ఛాగము చక్షుర్గత తేజముగాను, పిండిగాఁ జేయుటచే యుంచఁబడిన గోధూమలు, బదరీఫల విశేషములును పరస్పరము సంబద్ధములైన రోమములుగాను, పశువునందుఁ గనఁబడుచున్న రూపమువలె చక్షువునందలి శుక్ల కృష్ణ మండలముల నశ్వినీ దేవతలు ఔప్పలచేఁ గప్పుచున్నారు. ఇది దశమ ఋక్కు.

11. మంత్రము :**అవిర్న మేషో నసి వీర్యాయ। ప్రాణస్య పన్థా అమృతో గ్రహాభ్యామ్। సరస్వత్యుపవాకైర్వ్యానమ్।**

నస్యాని బర్హి ర్బదరైర్జజాన, ఇతి।

అర్థము : అవిర్న=పర్వతమువంటి, మేషః=సరస్వతీ దేవతాకమైన పొట్టేలు, నసి=నాసికయందలి, వీర్యాయ=శ్వాసప్రవృత్తి సామర్థ్యముకొఱకు, ప్రవర్తతే=ప్రవర్తించుచున్నది. (ఇయమ్=ఈ నాసిక,) ప్రాణస్య=ప్రాణవాయువునకు, అమృతః=వినాశరహితము. పన్థాః=గమనాగమన హేతువు. గ్రహాభ్యామ్=పయస్సురలచే, నిష్పాదితః= నిష్పన్నము చేయఁబడినది. సరస్వతీ=సరస్వతి దేవి, ఉపవాకైః=హరిత యవ సక్తువులచే, వ్యానమ్= వ్యానవాయువును, జనయతి=పుట్టించుచున్నది. నస్యాని=నాసికా గతములైన, బర్హిః (బర్హీంషి)= లోమములను, బదరైః=బదరఫలములచే జజాన=పుట్టించెను.

తాత్పర్యము : ఇంద్రుని యజ్ఞనామక దేహమునందు పర్వతమువలెన్న పొట్టేలు నాసికయందలి శ్వాసప్రవృత్తి సామర్థ్యముకొఱ కగుచున్నది. ఈ నాసిక ప్రాణ వాయువున కొకప్పుడును వినాశము లేని గమనాగమన హేతువు. ఈ పథము పయస్సురలచే నిష్పన్న మైనది. ఆ విధముగ ఈ సరస్వతి దేవి హరిత యవ సక్తువులచే వ్యానవాయువును పుట్టించుచున్నది. మఱియు బదరఫలముచే నాసికయందలి రోమములను చేసెను. హరిత

యవ సక్తువు= ఆకుపచ్చని యవల పిండి. ఆ పిండిని వ్యానవాయువుగాను, పిండికై సంపాదించబడిన బదరఫలములు (రేగుపండ్లు) నాసికయందలి రోమములుగాను సరస్వతి చేసెనని యర్థము. ఇది యేకాదశ ఋక్కు.

12. మంత్రము :ఇన్ద్రస్య రూపమృషభో బలాయ । కర్ణాభ్యాగ్ం శ్రోత్రమమృతం గ్రహాభ్యామ్ । యవా న బర్హిర్భ్రువి కేసరాణి । కర్క్న్ధు జజ్ఞే మధు సారఘుం ముఖాత్, ఇతి ।

అర్థము : ఇన్ద్రస్య=ఇంద్రునియొక్క, రూపమ్=రూప సదృశమైన, ఋషభః=ఎద్దు, బలాయ=పూర్వోక్తమైన శరీరముయొక్క బలముకొఱకు, సంపద్యతే=సంపన్న మగుచున్నది. కర్ణాభ్యామ్=యజ్ఞపశు కర్ణములచేతను, గ్రహాభ్యామ్=పయస్సురా రూప గ్రహములచేతను, అమృతమ్=బాధిర్య రహితమైన (చెవుడు లేని), శ్రోత్రమ్=శ్రోత్రేంద్రియము, సంపద్యతే=సంపన్న మగుచున్నది. యవాః న=యవలవంటి, బర్హిః=బర్హిస్సులు, భ్రువి=కనుబొమయందు, కేసరాణి=పెద్దవియైన లోమములుగా, సంపన్నాని=సంపన్నములైనవి. కర్క్న్ధు=స్థూల బదరఫల పిష్టము, సారఘుం మధు=తేనెటీగచే సంపాదించబడిన తేనెవలె, ముఖాత్ జజ్ఞే=యజ్ఞ ప్రారంభమునందు పుట్టెను.

తాత్పర్యము : ఇంద్రదేవతాక మగుటచే నింద్రస్వరూప సదృశమైన యెద్దు యజ్ఞనామకమైన యింద్ర దేహమునందు బలముగ సంపన్నమైనది. యజ్ఞపశు కర్ణములచేతను, పయస్సురా రూప గ్రహములచేతను శ్రోత్రేంద్రియ మేర్పడినది. యవలవలె పెద్దవియైన బర్హిస్సులు యజ్ఞతనువు యొక్క కనుబొమలందలి లోమములుగా నుండెను. తేనెటీగలచే సంపాదించబడిన తేనెవలె స్థూల బదరఫల పిష్టము యజ్ఞప్రారంభమునందు పుట్టెను. ఇది ద్వాదశ ఋక్కు.

13. మంత్రము :ఆత్మన్నుపస్థే న వృకస్య లోమ । ముఖే శ్మశ్రూణి న వ్యాఘ్రలోమమ్ (ఽ) । కేశా న శీర్షన్యశసే శ్రియై శిఖా । సిగ్ంహస్య లోమ త్విషిరిన్ద్రియాణి, ఇతి ।

అర్థము : వృకస్య=తోడేలుయొక్క, లోమ=రోమము, ఆత్మన్=ఇంద్ర యజ్ఞ నామక శరీరమునందు, ఉపస్థే న=గుహ్యప్రదేశమునందు వలె, వర్తతే=ఉంటున్నది. వ్యాఘ్రలోమమ్=వ్యాఘ్రముయొక్క లోమము, ముఖే=ముఖమునందలి, శ్మశ్రూణి న=మీసములవలె, వర్తతే=ఉంటున్నది. సింహస్య లోమ=సింహముయొక్క లోమము, శీర్షన్=శిరస్సునందలి, కేశాః న=కేశములవలె, యశసే=కీర్తికొఱకు, శ్రియై=శోభకొఱకును, సంపద్యతే=సంపన్న మగుచున్నది. త్విషిః=లోమమునందలి దీప్తి, ఇన్ద్రియాణి=శరీరముయొక్క యింద్రియ స్థానీయము.

తాత్పర్యము : ''ప్రకృతిభూతాయాం సౌత్రామణ్యాం త్రయాణి లోమాని'' అను వాక్యముచే వృక వ్యాఘ్ర సింహముల లోమములు విహితములైనవి. చోదక ప్రాప్తములైన యా లోమము లీ సౌత్రామణి యాగమునందు గ్రహత్రయమునందు ఉంచబడుచున్నవి. ఆ గ్రహములలో నుంచబడిన వృక లోమము యజ్ఞనామక

శరీరముగా సంపాదించబడిన శరీరమునందు గుహ్య ప్రదేశమునందువలె నుంటున్నది. వ్యాఘ్ర లోమము ముఖమునందలి మీసమువలె నుంటున్నది. సింహలోమము శిరమునందలి కేశములవలె యశస్సుకొఱకు, శోభకొఱకును సంపన్న మగుచున్నది. కేశ నిష్పన్నమైన శిఖవలన కీర్తి, శోభయు నేర్పడుచున్నవి. అనుష్ఠాన కాలమందు శిఖా సహితముగ నుండుటచే యశస్సు లభించును. లోకమునందు వ్యవహారమున రమణీయ మగుటచే శోభ యేర్పడును. లోమ గతదీప్తి పూర్వోక్త శరీరముయొక్క యింద్రియ స్థానీయము. ఇది త్రయోదశ ఋక్కు.

14. మంత్రము :**అ॑జ్గ్నా॒త్మ॒న్భి॑ష॒జా త॒దశ్వి॑నా । ఆ॒త్మా॒న॒మ॒జ్గై॑: స॒మ॒ధా॒త్స॒ర॒స్వ॒తీ । ఇ॒న్ద్ర॑స్య రూ॒పగ్ం శ॒త॒మా॒న॒మా॑యుః।**

చ॒న్ద్రేణ॑ జ్యో॒తి॒ర॒మృ॒తం ద॑ధా॒నా, ఇతి ।

అర్థము : తత్=ఆ యాగావసరమునందు, భిషజా (భిషజౌ)=చికిత్సకులైన, అశ్వినా (అశ్వినౌ)=అశ్వినీ దేవతలు, ఆత్మన్ (ఆత్మని)=సంపాద్యమాన శరీరమునందు, అఙ్గాని=హస్త పాదాద్యంగములను, సంపాదితవన్తౌ=సంపాదించిరి. ఇన్ద్రస్య=ఇంద్రునియొక్క, రూపమ్=రూపమును, దధానా=సంపాదించుచున్నదియు, శతమానమ్=శత సంవత్సర ప్రమాణము కల, ఆయుః=ఆయువును, దధానా=సంపాదించుచున్నదియు, చన్ద్రేణ=ఆహ్లాదక రూపముచే, అమృతమ్=నశ్వరము కాని, జ్యోతిః=తేజస్సును, దధానా=సంపాదించుచున్నదియునైన, సరస్వతీ=సరస్వతి దేవి, అఙ్గైః=అశ్వినీ దేవతలు సంపాదించిన ఆ యంగములచే, ఆత్మానమ్=సంపూర్ణ దేహమును, సమధాత్=బాగుగ జేసెను.

తాత్పర్యము : పూర్వోక్తమైన దేహమునకు చికిత్సకులైన అశ్వినీ దేవతలు హస్త పాదాద్యంగములను సంపాదించిరి. సరస్వతి ఆ యంగములచే సంపూర్ణ దేహమును బాగుగజేసెను. సరస్వతి ఇప్పుడు ఉన్నటువంటి యింద్రునియొక్క రూపమును సంపాదించునట్టిది. ఆవిధముగ శతసంవత్సర ప్రమాణమైన ఆయువును సంపాదించునట్టిది. మఱియు నాహ్లాదక రూపముచే నశించని తేజస్సును సంపాదించునట్టిది. ఇది చతుర్దశ ఋక్కు.

15. మంత్రము :**స॒ర॒స్వ॒తీ యో॒న్యాం గ॒ర్భ॒మ॒న్త॒ఃఽ । అ॒శ్వి॒భ్యాం ప॒త్నీ సు॒కృ॒తం బి॒భ॑ర్తి । అ॒పాగ్ం ర॒సేన॑ వ॒రు॒ణో॑ న సా॒మ్నా।**

ఇ॒న్ద్రగ్ం॑ శ్రి॒యై జ॑నయ॒న్న॒ప్సు రాజా॑, ఇతి ।

అర్థము : అశ్విభ్యామ్=అశ్వినీ దేవతలచే, సుకృతమ్=బాగుగ సంపాదించబడిన, గర్భమ్=శరీర రూప గర్భమును, పత్నీ=పాలించునట్టి, సరస్వతీ=సరస్వతి దేవి, యోన్యామ్=గర్భాశయమునందు, అన్తః=మధ్యమున, పోషయతి=పోషించుచున్నది. అపామ్=ఉదకములయొక్క, రసేన=సారమైన, సామ్నా=పరస్పర సామ్యమైన పయస్సురా గ్రహముచే, అప్సు=ఉదకములందు, వరుణః రాజా న=వరుణ రాజువలె, ఇన్ద్రమ్=ఇంద్ర సమాన శరీరమును, శ్రియై=శ్రీకొఱకు, అయమ్=ఈ యనుష్ఠింపబడుచున్న యాగము, జనయన్=పుట్టించుచు, వర్తతే=ఉంటున్నది.

తాత్పర్యము : అశ్వినీ దేవతలు సంపాదించిన శరీర రూప గర్భమును పోషించుచున్న సరస్వతి గర్భాశయముయొక్క లోపల పోషించుచున్నది. ఉదకములందు వరుణ రాజు అబ్దేవతయందు పుత్రుని పుట్టించుచున్నవిధముగ అనుష్ఠింపఁబడుచున్న యీ యాగము ఉదకముల సారమైన పరస్పర సామ్యమైన పయస్సురా గ్రహముచే నింద్రసమాన శరీరమును శ్రీకొఱకు పుట్టించుచు వర్తించుచున్నది. ఇది పంచదశ ఋక్కు.

16. మంత్రము :తేజ॑ः పశూ॒నాగ్ం హ॒విరి॒న్ద్రి॒యావ॑త్ । ప॒రిస్రు॒తా ప॒యసా సార॒ఘం మధు॑ । అశ్వి॑భ్యాం దు॒గ్ధం భి॒ష॒జా

సర॑స్వత్యా సు॒తాసు॒తాభ్యామ్ । అ॒మృ॒తः సోమ॒ ఇన్దు॑ः (౬), ఇతి ।

అన్త॑ర ఆ॒ద॒న్త॒ర్వసా॑తే వ్యా॒ఘ్రలో॑మగ్ం రా॒జా చ॒త్వారి॑ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే చతుర్థో ఽనువాకः ॥౪ ॥

అర్థము : ఇన్ద్రియావత్=ఇంద్రియాభివృద్ధికరమును, సారఘం మధు=తేనెటీఁగలచే సంపాదించఁబడిన తేనెవంటిదియునగు, పశూనాంతేజः=పశువుల యొక్క సారమైన, హవిः=హవిస్సు, భిషజా (భిషగ్భ్యామ్)= చికిత్సకులైన, అశ్విభ్యామ్=అశ్వినీ దేవతలచే, పరిస్రుతా=సురచేతను, పయసా=క్షీరముచేతను, దుగ్ధమ్=సంపాదించఁబడినది. (తథా=ఆ విధముగ,) సరస్వత్యా=సరస్వతి దేవిచేత, అమృతः=మరణ రహితమును, సోమः=సౌమ్యమును (దృష్టిప్రియమును), ఇన్దుः=ఆహ్లాదకరమునగు, (నింద్రసదృశः=ఇంద్ర సదృశ దేహము, యజమానస్య=యజమానునకు,) సుతాసుతాభ్యామ్=అభిషవ సదృశ వ్యాపారముచే సంపాదించఁబడిన సురచేతను, అట్టి ప్రయాసము లేని క్షీరముచేతను, సంపాదితः=సంపాదించఁబడినది.

తాత్పర్యము : చికిత్సకులైన యశ్వినీ దేవతలు పశువులయొక్క సారమైన హవిస్సును సంపాదించిరి. ఆ విధముగనే సరస్వతి తత్ఫలభూతమును, ఇంద్ర సదృశమునగు దేహమును యజమానునకు సంపాదించినది. హవిస్సు సురా క్షీరము లనెడి సాధనములచే సంపాదితము. తేనెటీఁగలచే సంపాదించఁబడిన తేనెవంటిది. దేహము స్వర్గలోకమునం దుత్పన్న మగుటవలన మరణ రహిత మైనది. దృష్టికి ప్రియ మైనది. మఱియు నాహ్లాదకర మైనది. సుర అభిషవము వంటి వ్యాపారముచే నిష్పన్న మైనది. పయస్సు అట్టి ప్రయాసము లేకుండ నేర్పడినది. యజమానునకు భావిదేహ సూచకములైన యీ పదునాఱు మంత్రములచేతను ఉపహోమమును చేయవలెను.

చతుర్థానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే పఞ్చమోఽనువాకః

1. మంత్రము : **మిత్రో᳓కసి వరు᳓ణోఽసి । స᳓మహం విశ్వై᳓ర్దే᳓వైః, ఇతి ।**

అవతారిక : చతుర్థానువాకమునందు ఉపహోమము లభిహితము లైనవి. ఈ పంచమానువాకమునం దభిషేకము విధించబడుచున్నది.

అర్థము : హే ఆసన్దీ వీశేష!=ఓ ఆసందీ విశేషమా!, త్వమ్=నీవు మిత్రః అసి=ఇష్టమును కలుగజేయుదాన వగుటవలన మిత్ర స్వరూప వగుచున్నావు. వరుణః అసి=అనిష్టమును పోఁగొట్టుదాన వగుటవలన వరుణ స్వరూప మగుచున్నావు. అహమ్=నేను, విశ్వైఃదేవైఃసర్వ దేవతలతో, సంగతఃకలసినవాఁడను, భూయాసమ్=అగుదును. మిత్రఃసూర్యుఁడు. వరుణఃవరుణదేవుఁడు. ఈ మంత్రము చదువుచు ఆసందిని యజమానుఁడు కూర్చుండునట్టి స్థానమున నుంచవలెను.

తాత్పర్యము : అభిషేకసమయమున కూర్చుండుటకై పేముతో నిర్మితమైన పీటవంటి వస్తువును యాగమునం దుపయోగింతురు. ఆ పీటకు ఆసంది యని పేరు. ఆ యాసంది యిచట మిత్ర వరుణుల స్వరూపముగ వర్ణించబడినది. శేషము స్పష్టము.

2. మంత్రము : **క్షత్రస్య᳓ నా᳓భిరసి । క్షత్రస్య᳓ యో᳓నిరసి, ఇతి ।**

అర్థము : (హే చర్మపట!=ఓ చర్మపటమా!, త్వమ్=నీవు,) క్షత్రస్యబలమునకు, నాభిఃమధ్యస్థానము, అసి=అగుచున్నావు. క్షత్రస్యబలమునకు, యోనిఃకారణము, అసి=అగుచున్నావు.

తాత్పర్యము : తాత్పర్యము స్పష్టము. ఈ మంత్రమును చదువుచు ఆసందిపైని చర్మపటమును పఱచవలెను. చర్మపటము=ఒకానొక చర్మవిశేషము.

3. మంత్రము : **స్యో᳓నా మా సీ᳓ద । సు᳓షదా మా సీ᳓ద । మా త్వా హిగ్ంసీత్ । మా మా᳓ హిగ్ంసీత్, ఇతి ।**

అర్థము : (హే ఆసన్ది!=ఓ ఆసందీ!, త్వమ్=నీవు,) స్యోనా=సుఖకరివై, మా సీద=నన్నుఁగూర్చి యుండుము. సుషదా=కూర్చుండుటకు యోగ్యమగుచు, మా సీద=నన్నుఁబొందుము. (మదీయఃదేహఃనా దేహము,) త్వా=నిన్ను, మా హింసీత్=హింసింపకుండుఁగాక. (త్వదీయ స్వరూపమపి=నీ స్వరూపము కూడ,) మా=నన్ను, మా హింసీత్=హింసింపకుండుఁగాక.

తాత్పర్యము : ఓ యాసందీ! నీవు సుఖకరివై నన్నుఁగూర్చి యుండుము. ఉపవేశన యోగ్యమగుచు నన్నుఁ బొందుము. నా దేహము నిన్ను హింసింపదు. నీ స్వరూపము నన్ను హింసింపకుండుఁగాక. యజమానుఁడు ''స్యోనా మా సీద। సుషదా మా సీద'' అను నంతవరకుఁగల మంత్రభాగమును పఠించుచు నాసందినిఁ జేరవలెను. ''మా త్వా'' ఇత్యాది మంత్రశేషమును పఠించుచు నాసందిపైని కూర్చుండవలెను.

4. మంత్రము : **నిషసాద ధృతవ్రతో వరుణః । పస్త్యాస్వా (౧) । సామ్రాజ్యాయ సుక్రతుః, ఇతి ।**

అర్థము : (అయమ్=ఈ యజమానుడు,) ధృతవ్రతః=స్వీకరించబడిన నియమము కలవాడును, వరుణః=ఫల ప్రతిబంధక పాప నివారకుడునై, సామ్రాజ్యాయ=సామ్రాజ్యముకొఱకు, సుక్రతుః=మంచి సంకల్పము కలవాడై, పస్త్యాసు=గృహ సమానములైన ఆసందీ స్థానములందు, ఆనిషసాద=అంతటను కూర్చుండెను.

తాత్పర్యము : ఈ యజమానుడు నియమవంతుడై ఫల ప్రతిబంధకములైన పాపములను నివారించువాడగుచు సామ్రాజ్యమును చేయుటకై దృఢసంకల్పుడై గృహ సమానములైన యాసందీ స్థానములందు కూర్చుండెను. అధ్వర్యుడీ మంత్రమును చదువుచు ఆసందియం దాసీనుడైన యజమానుని అనుమంత్రించవలెను.

5. మంత్రము : **దేవస్య త్వా సవితుః ప్రసవే । అశ్వినోర్బాహుభ్యామ్ । పూష్ణో హస్తాభ్యామ్ । అశ్వినోర్భైషజ్యేన । తేజసే బ్రహ్మవర్చసాయాభిషిఞ్చామి, ఇతి ।**

అర్థము : సవితుః=ప్రేరకుడైన, దేవస్య=దేవునియొక్క, ప్రసవే సతి=ప్రేరణ ముండగా, అశ్వినోః=అశ్వినీ దేవతలయొక్క, బాహుభ్యామ్=బాహువులచేతను, పూష్ణః=పూషదేవునియొక్క, హస్తాభ్యామ్=హస్తముల చేతను, అశ్వినోః=అశ్వినీ దేవతలయొక్క, భైషజ్యేన=ఔషధ రూప సంపాతము (చక్కని పాటు) చేత, తేజసే= కాంతికొఱకు, బ్రహ్మవర్చసాయ=సదాచారాధ్యయన సంపత్తికొఱకును, త్వామ్=యజమానుడవైన నిన్ను, అభిషిఞ్చామి=అభిషేకించుచున్నాను.

తాత్పర్యము : ఓ యజమానుడా! సవిత్ర దేవుని ప్రేరణమువలన అశ్వినీ దేవతల బాహువులవంటి బాహువులతోను, పూష దేవుని హస్తములవంటి హస్తములతోను నిన్ను అశ్వినుల ఔషధరూప సంపాతముచే అభిషేకించుచున్నాను. ఈ యభిషేకమువలన నీకు కాంతి, బ్రహ్మవర్చసము కలుగును. అధ్వర్యుడు ప్రత్యఙ్ముఖుడై ప్రాఙ్ముఖుడుగా నాసీనుడై యున్న యజమానుని ఈ మంత్రమును చదువుచు నభిషేకించవలెను.

6. మంత్రము : **దేవస్య త్వా సవితుః ప్రసవే । అశ్వినోర్బాహుభ్యామ్ । పూష్ణో హస్తాభ్యామ్ । సరస్వత్యై భైషజ్యేన (౨) । వీర్యాయాన్నాద్యాయాభిషిఞ్చామి, ఇతి ।**

అర్థము : పూర్వమువలెనే యీ మంత్రమున కర్థ తాత్పర్యములను గ్రహించవలెను. సరస్వత్యై భైషజ్యేన=సరస్వతీ దేవియొక్క ఔషధ రూప సంపాతము చేత, వీర్యాయ=ప్రభావము లేక పరాక్రమముకొఱకు. అన్నాద్యాయ=శ్రేష్ఠమైన అన్నముకొఱకు. వినియోగము కూడ పూర్వమువలెనే గ్రాహ్యము.

7. మంత్రము : **దేవస్య త్వా సవితుః ప్రసవే । అశ్వినోర్బాహుభ్యామ్ । పూష్ణో హస్తాభ్యామ్ । ఇన్ద్రస్యేన్ద్రియేణ । శ్రియై యశసే బలాయాభిషిఞ్చామి, ఇతి ।**

అర్థము : ఈ మంత్రమునకుc గూడ అర్థ తాత్పర్యములు, మంత్రవినియోగము పూర్వమువలె గ్రాహ్యములు. ఇన్ద్రస్య=ఇంద్రునియొక్క, ఇన్ద్రియేణ=ఇంద్రియ రూప సంపాతముచేత, శ్రీ యశో బలములు ప్రసిద్ధములు.

8. మంత్రము : **కోఽసి కతమోఽసి కస్మై త్వా కాయ త్వా, ఇతి ।**

అర్థము : హే యజమాన!=ఓ యజమానుcడా! త్వమ్=నీవు, కఃప్రజాపతివి, అసి=అగుచున్నావు. (అతఃఏవ=కనుకనే,) కతమఃతెలియcబడని విశేషము కలవాcడవు, అసి=అగుచున్నావు. (అతఃఈ కారణమువలన,) కస్మై=విజ్ఞేయముకాని స్వరూపము సిద్ధించుటకై, త్వా=నిన్ను, స్పృశామి=స్పృశించుచున్నాను. కాయ=ప్రజాపతి రూప సిద్ధికై, త్వా=నిన్ను, స్పృశామి=స్పృశించుచున్నాను.

తాత్పర్యము : ఓ యజమానుcడా! నీవు ప్రజాపతి స్వరూపుcడ వగుచున్నావు. కనుకనే నీయందుcగల విశేషమెవ్వనిచేతను నిర్ధారింప సాధ్యము కానిది. ఇందువలన నీలోని అవిజ్ఞేయ స్వరూపము సిద్ధించుటకై నిన్ను తాcకుచున్నాను. ప్రజాపతి రూప సిద్ధికొఱకు నిన్ను స్పృశించుచున్నాను. అధ్వర్యుcడీ మంత్రమును పఠించుచు యజమానుని పాణి ద్వయమును స్పృశించవలెను.

9. మంత్రము : **సుశ్లోకా సుమఙ్గలా సత్యరాజా ౩ న, ఇతి ।**

అర్థము : సుశ్లోకాఃమంచి కీర్తి కలవారును, సుమఙ్గలాఃమంచి మంగళాచరణము కలవారును, సత్యరాజానఃసత్యమైన స్వామివ్యాపారముచే విరాజిల్లువారునునగు సంగ్రహీతృ భాగదుఘ క్షత్తలు , ఏతైఃఈ సుశ్లోకే త్యాది మంత్రవాక్యములచే, ఆహ్వేతవ్యాఃఆహ్వానింపcబడినవారు, స్యుఃఅగుదురు (ఆహ్వానింపc బడవలెను).

తాత్పర్యము : ఈ సౌత్రామణి యాగమునందు సంగ్రహీత్రాదుల నాహ్వానించవలెను. ఆ సంగ్రహీత్రాదులు మంచి కీర్తి కలవారు. సుష్ఠుగా నుండునట్టి మంగళాచరణము కలవారు. మఱియు సత్యమైన స్వామివ్యాపారముచే రాజిల్లువారు. సుశ్లోకేత్యాది పదములందు ఆహ్వానార్థమున సానునాసిక ప్లుతి ప్రయుక్త మైనది. రథము పైనుండి అశ్వము పగ్గమును పట్టుకొనువాcడు సంగ్రహీత యనcబడును. లేదా - సంపాదించcబడిన రాజధనమును భాండాగారమునందు జాగ్రత్తపఱుచువాcడు సంగ్రహీత యనcబడును. గ్రామములందు ప్రజలు రాజున కిచ్చెడి రాజభాగమైన ధనమును (కప్పమును లేదా - పన్నును) స్వీకరించువాcడు భాగదుఘుc డనcబడును. సారథి - లేదా - ద్వారపాలకుcడు క్షత్త యనcబడును. ఈ మంత్రమును పఠించుచు నధ్వర్యుcడు రాజసూయమునందువలెనే యీ సౌత్రామణి యాగమునందుc గూడ సంగ్రహీత్రాదుల నాహ్వానించవలెను.

10. మంత్రము :**శిరో మే శ్రీః (౩) । యశో ముఖమ్ । త్విషిఃకేశాశ్చ శ్మశ్రూణి । రాజా మే ప్రాణో కమృతమ్ । సమ్రాట్ చక్షుఃవిరాట్శ్రోత్రమ్ । జిహ్వా మే భద్రమ్ । వాఙ్మహఃమనో మన్యుఃస్వరాడ్ఝామఃమోదాఃప్రమోదా**

అఙ్గులీరఙ్గాని (౪) । చిత్తం మే సహః । బాహూ మే బలమిన్ద్రియమ్ । హస్తౌ మే కర్మ వీర్యమ్ । ఆత్మా క్షత్రమురో మమ । పృష్టీర్మే రాష్ట్రముదర మగ్ంసౌ । గ్రీవాశ్చ శ్రోణ్యౌ । ఊరూ అరత్నీ జానునీ । విశో మే కఙ్గాని సర్వతః । నాభిర్మే చిత్తం విజ్ఞానమ్ । పాయుర్మే కపచితిర్భసత్ (౫) । ఆనన్దనన్దావణ్డౌ మే । భగః సౌభాగ్యం పసః, ఇతి ।

అర్థము : మే=నాయొక్క, శిరః=శిరస్సు, శ్రీః=శ్రీ హేతువు, అస్తు=అగుcగాక. ముఖమ్=నా ముఖము, యశః=యశో హేతువు, అస్తు. కేశాః=కేశములు, శ్మశ్రూణి=మీసములును, త్విషిః=కాంతి హేతువులు, సన్తు=అగుcగాక. మే=నాయొక్క, ప్రాణః=ప్రాణము, రాజా=సర్వేంద్రియములకు రాజగుచు, అమృతమ్=అమృత హేతువు, అస్తు. చక్షుః=చక్షురింద్రియము, సమ్రాట్=దూర సూక్ష్మాది దర్శనమందు బాగుగ ప్రకాశించుచున్నదై, అస్తు=అగుcగాక, శ్రోత్రమ్=శ్రోత్రేంద్రియము, విరాట్=దూరశబ్ద మందధ్వని శ్రవణముచే వివిధముగc ప్రకాశించుచున్నదై, అస్తు=అగుcగాక. మే=నాయొక్క, జిహ్వా=రసనేంద్రియము, భద్రమ్=వివిధ రసజ్ఞానముచే కల్యాణ భోగ హేతువు, అస్తు. వాక్=వాగింద్రియము, మహః=సభారంజనముచే పూజా హేతువు, అస్తు. మనః=నా మనస్సు, మన్యుః=ధర్మకార్య మనన హేతువు, అస్తు. భామః=నా క్రోధము, స్వరాట్=శత్రు నిరాకరణముచే స్వయముగనే రాజిల్లునట్టిది, అస్తు. అఙ్గులయః=నా ప్రేళ్లు, మోదాః=హర్ష హేతువులు, సన్తు. అఙ్గాని=పైని చెప్పcబడని యవయవములు, ప్రమోదాః=ప్రకృష్టహర్షహేతువులు, సన్తు.

మే=నాయొక్క, చిత్తమ్=నా చిత్తము, సహః=స్తుతి నిందాది సహన హేతువు, అస్తు. (మనశ్చిత్తములకు వృత్తిభేదముచే భేదము కలదు.)మే=నాయొక్క, బాహూ=బాహువులు (మణిబంధమునకు మూల భాగములు), బలమ్ ఇన్ద్రియమ్=ప్రబల శక్తి హేతువులు, స్తామ్=అగుcగాక. హస్తౌ=హస్తములు (మణిబంధముయొక్క అగ్రభాగములు), వీర్యం కర్మ=వీర్యవద్వ్యాపార హేతువులు, స్తామ్. మమ=నాయొక్క, ఆత్మా=మధ్యశరీరము, ఉరః=ఱొమ్ము, క్షత్రమ్=బలహేతువులు, స్తామ్. మే=నాయొక్క, పృష్టీః=పాయువునకు (గుదమునకు) పైనిc గల అస్థులు, ఉదరమ్=కడుపు, అంసౌ=మూcపులు (భుజముల కొనలు), గ్రీవాః=కంఠావయవములు, శ్రోణ్యౌ=పిఱుcదులు, ఊరూ=తొడలు, అరత్నీ=ముంజేతులు, జానునీ=మోcకాళ్లు, రాష్ట్రమ్=రాష్ట్రహేతువులు, సన్తు=అగుcగాక.

విశః=మనుష్యులు, మే=నాయొక్క, అఙ్గాని (ఇవ)=అంగములవలె, సర్వతః=అంతటను, (విధేయాఃసన్తు=విధేయు లగుదురు గాక). మే=నాయొక్క, నాభిః=బొడ్డు, చిత్తమ్=చైతన్య హేతువు, అస్తు. పాయుః=గుదము, విజ్ఞానమ్=విసర్జన జ్ఞాన కుశలము, అస్తు. మే=నాయొక్క, భసత్=ఉపస్థేంద్రియము (యోని), అపచితిః=నియతముగ బహుమాన హేతువు, అస్తు. మే=నాయొక్క, అణ్డౌ=వృషణములు, ఆనన్దనన్దౌ=ఆనంద నందములకు హేతువులు, స్తామ్. (ఆనందము=పురుషుని సుఖము. నందము=స్త్రీయొక్క సుఖము.) పసః=ప్రజననము (సంతానోత్పాదనము), భగః=ఐశ్వర్య హేతువు, సౌభాగ్యమ్=దేహ శోభా హేతువును, అస్తు.

తాత్పర్యము : నాయొక్క శిరో ముఖాదులు శ్రీ కీర్త్యాది హేతువు లగుటగాక. అభిషిక్తుడైన యజమానుడి మంత్రమును పఠించుచు సర్వాంగములను చక్కటగా తుడుచుకొనవలెను.

11. మంత్రము :**జఙ్ఘాభ్యాం పద్భ్యాం ధర్మోఽస్మి । విశి రాజా ప్రతిష్ఠితః, ఇతి ।**

అర్థము : (అహమ్=యజమానుడనైన నేను,) జఙ్ఘాభ్యామ్=పిక్కలచేత, పద్భ్యామ్=పిక్కలచేతను, ధర్మః=శరీర ధారణము చేసినవాడను, అస్మి=అగుచున్నాను. విశి=ప్రజయందు, ప్రతిష్ఠితః=స్థైర్యముతో ఉన్నవాడనై, రాజా=రాజుగా, అస్మి=అగుచున్నాను.

తాత్పర్యము : జానువున కధోభాగములు జంఘలు. అనగా పిక్కలు. యజమానుడనైన నేను జంఘలచేతను, పాదములచేతను శరీర ధారణము చేసితిని. ప్రజయందు స్థైర్యముతో నున్నవాడనై రాజు నగుచున్నాను. యజమానుడి మంత్రమును పఠించుచు తా నధిష్ఠించియున్న యాసనమునుండి (ఆసందినుండి) దిగి నిలుచుండవలెను.

12. మంత్రము :**ప్రతిక్షత్రే ప్రతితిష్ఠామి రాష్ట్రే । ప్రత్యశ్వేషు ప్రతితిష్ఠామి గోషు । ప్రత్యఙ్గేషు ప్రతితిష్ఠామ్యాత్మన్ ।**

ప్రతిప్రాణేషు ప్రతితిష్ఠామి పుష్టే। ప్రతిద్యావాపృథివ్యోః। ప్రతితిష్ఠామి యజ్ఞే, ఇతి ।

అర్థము : అహమ్=నేను, ప్రతిక్షత్రే=బలమునందు - లేదా - క్షత్రియునియందు ప్రతిగా (మాఱుగా), ప్రతితిష్ఠామి=స్థైర్యముతో నుంటున్నాను. రాష్ట్రే=దేశమునందు, ప్రతి, ప్రతితిష్ఠామి. అశ్వేషు=అశ్వములందు, ప్రతి, ప్రతితిష్ఠామి. గోషు=గోవులందు, ప్రతితిష్ఠామి. అఙ్గేషు=అంగములందు, ప్రతి, ప్రతితిష్ఠామి. ఆత్మన్=శరీరమునందు, ప్రతి, ప్రతితిష్ఠామి. ప్రాణేషు=ప్రాణములందు, ప్రతి, ప్రతితిష్ఠామి. పుష్టే=శరీర పుష్టియందు, ప్రతి, ప్రతితిష్ఠామి. ద్యావాపృథివ్యోః=ద్యావా భూములందు, ప్రతి ప్రతితిష్ఠామి. యజ్ఞే=యజ్ఞమునందు, ప్రతి, ప్రతితిష్ఠామి.

తాత్పర్యము : నేను బలదేశాదులందు, లేదా-క్షత్రియ, దేశాదులందు ప్రతిగా స్థైర్యముతో నుంటున్నాను. యజమానుడి మంత్రమును జపించవలెను.

13. మంత్రము :**త్రయా దేవా ఏకాదశ । త్రయస్త్రిగ్ంశాః సురాధసః। బృహస్పతి పురోహితాః। దేవస్య సవితుః సవే । దేవా**

దేవైరవన్తు మా । ప్రథమా ద్వితీయైః । ద్వితీయా స్తృతీయైః । తృతీయాః సత్యేన । సత్యం యజ్ఞేన ।

యజ్ఞో యజుర్భిః (౭) । యజూగ్ంషి సామభిః । సామాన్యఙ్గిభిః । ఋచో యాజ్యాభిః । యాజ్యా

వషట్కారైః । వషట్కారా ఆహుతిభిః । ఆహుతయో మే కామాన్త్సమర్ధయన్తు, ఇతి ।

అర్థము : ఏకాదశ దేవాః=ఏకాదశ సంఖ్యాకులైన దేవతలు, త్రయాః=మూఁడు విధము లైనవారు. త్రయస్త్రింశాః=ఆ ముప్పది ముగ్గురు దేవతలు, సురాధసః=శోభనమైన కర్మకు సాధకులు. బృహస్పతి పురోహితాః=బృహస్పతి ముఖ్యఁడుగాఁ గల, దేవాః=ఆ ముఖ్య దేవతలు, సవితుః దేవస్య=ప్రేరకుఁడైన దేవునియొక్క, సవే సతి=ప్రేరణ కలుగుచుండఁగా, దేవైః (సహితాః)=ఇతర దేవతలతోఁ గూడినవారై, మా=నన్ను, అవన్తు=రక్షింతురు గాక. ప్రథమాః=ప్రథమ గణస్థులు, ద్వితీయైః=ద్వితీయ గణస్థులతో, సహితాః=కూడినవారై, తిష్ఠన్తి= ఉంటున్నారు. ద్వితీయాః=ద్వితీయ గణస్థులు, తృతీయైః=తృతీయ గణస్థులతో, సహితాః=కూడినవారై, తిష్ఠన్తి=ఉంటున్నారు. తృతీయాః=తృతీయ గణస్థులు, సత్యేన=సత్యముతో, సహితాః=కూడినవారై, తిష్ఠన్తి=ఉంటున్నారు.

సత్యమ్=సత్యము, యజ్ఞేన=యజ్ఞముతో, సహితమ్=కూడినదై, తిష్ఠతి=ఉంటున్నది. యజ్ఞః=యజ్ఞము, యజుర్భిః=యజుస్సులతో, సహితః=కూడినదై, తిష్ఠతి. యజూంషి=యజుస్సులు, సామభిః=సామములతో, సహితాని=కూడినవై, తిష్ఠన్తి. సామాని=సామములు, ఋగ్భిః=ఋక్కులతో, సహితాని=కూడినవై, తిష్ఠన్తి. ఋచః=ఋక్కులు, యాజ్యాభిః=యాజ్యలతో, సహితాః, తిష్ఠన్తి. యాజ్యాః=యాజ్యలు, వషట్కారైః=వషట్ అను శబ్దములతో, సహితాః, తిష్ఠన్తి. వషట్కారాః=వషట్ అను శబ్దములు, ఆహుతీభిః=ఆహుతులతో, సహితాః, తిష్ఠన్తి. ఆహుతయః=హోమము చేయఁబడుచున్న యాహుతులు, మే=నాయొక్క, కామాన్=కోఱికలను, సమర్ధయన్తు=సమృద్ధములనుగాఁ జేయుఁగాక.

తాత్పర్యము : ఏకాదశ సంఖ్యాకులైన ముఖ్య దేవతలు మూఁడు లోకములందుండుటవలన ముప్పది ముగ్గురు దేవత లైరి. కనుకనే ''యే దేవాదివ్యేకాదశ స్థ'' ఇత్యాది శ్రుతి ద్యులోకమునందు, అంతరిక్షమందు, పృథివి యందును ప్రత్యేకముగ పదునొకండుగురు చొప్పున దేవత లున్నారని చెప్పినది. ఆ దేవతలలో బృహస్పతి ముఖ్యఁడు. ఆ ముప్పది ముగ్గురు దేవతలు మంచి కర్మలను సాధించువారు. సవిత్ర దేవుని ప్రేరణముచే ఆ ముఖ్య దేవత లితర దేవతలతోఁ గూడ రక్షింతురు గాక. ఆ ముప్పది ముగ్గురు దేవతలు మూఁడు గణములుగా నున్నారు. వారిలో మొదటి గణములోనివారు రెండవ గణములోని వారితోను, రెండవ గణములోనివారు మూఁడవ గణములోని వారితోను కలసి యుంటున్నారు. తృతీయగణములోనివారు సత్యముతోఁ గలసి యున్నారు. (సత్యవంతులని యర్థము.) ఈ విధముగ నాహుతి పర్యంతములైన యజ్ఞాదులు ఉత్తరోత్తర వస్తువులతోఁ గలసి యుంటున్నవి. ఆ యాహుతులు నా కోరికలను సమృద్ధములనుగాఁ జేయుఁగాక. యజమాను డీ మంత్రమును పఠించుచు నాహుతులను హోమము చేయవలెను. ఆహుతి మంత్రములలో నిది మొదటిది.

14. మంత్రము :**భూఃస్వాహా, ఇతి ।**

అర్థము : యా భూఃఅస్తి=ఏ భూమి కలదో, తస్యై=ఆ భూమికొఱకు, స్వాహా=ఈ యాహుతి హుత మగుఁగాక.

తాత్పర్యము : ఈ హోమము చేయఁబడుచున్న యాహుతి భూదేవికొఱకు హుత మగుఁగాక. ఇది రెండవ మంత్రము.

15. మంత్రము :**లోమాని ప్రయతిర్మమ । త్వఙ్మ ఆనతి రాగతిః । మాగ్ంసం మ ఉపనతిః । వస్వస్థి । మజ్జా మ ఆనతిః (౮), ఇతి ।**

పస్త్యాస్వా సరస్వత్యై భైషజ్యేన శ్రీరఙ్గాని భసద్యజ్ఞే యజ్ఞో యజుర్భి రుపనతి ర్ద్వే చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠ ప్రపాఠకే పఞ్చమో ఽనువాకః ॥౫ ॥

అర్థము : మమ=నాయొక్క, లోమాని=రోమములు, ప్రయతిః=శుద్ధికరములు, సన్తు=అగుcగాక. మే=నాయొక్క, త్వక్=చర్మము, ఆనతిః=ఇతరములకు ప్రహ్వీభావహేతువు, ఆగతిః=ఇతరపదార్థములకు ఆగమనహేతువును, అస్తు=అగుcగాక. మే=నాయొక్క, మాంసమ్=మాంసము, ఉపనతిః=అభిప్రేత సంపత్తి హేతువు, అస్తు. అస్థి చ=ఎముకయు, వసు=ధనహేతువు, అస్తు. మే=నాయొక్క, మజ్జా=మజ్జ (ఎముకలయందలి నేయి), ఆనతిః=ఇతరములకు వశీకరణ హేతువు, అస్తు=అగుcగాక. అభిప్రేతము=తలపcబడినది.

తాత్పర్యము : తాత్పర్యము స్పష్టము. యజమానుc డీ మంత్రమును పఠించుచు తన యంగములను స్పృశించవలెను.

పంచమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే

షష్ఠో ఽనువాకః

1. మంత్రము : **యద్దేవా దేవహేడనమ్ । దేవాస శ్చకృమా వయమ్ । అగ్నిర్మా తస్మాదేనసః । విశ్వాన్ముఞ్చత్వగ్ంహసః, ఇతి ।**

అవతారిక : పంచమానువాకమం దభిషేకము చెప్పఁబడినది. ఈ షష్ఠానువాకమందు అవభృథము చెప్పఁబడుచున్నది.

అర్థము : దేవాసః=ద్యోతనాత్మకులైన, హే దేవాఃǃ=ఓ దేవతలారాǃ, దేవహేడనమ్=దేవతల విషయమున అనాదర రూపమైన, యత్=ఏ పాపమును, వయమ్=భృత్య, పుత్ర సహితులమైనమేము, చకృమా (మ)=చేసితిమో, అంహసః=అభిభవన స్వభావమైన, తస్మాత్ విశ్వాత్(విశ్వస్మాత్) ఏనసః=ఆ సమస్త పాపమునుండి, అగ్నిః=అగ్నిదేవుఁడు, మా=నన్ను, ముఞ్చతు=విముక్తునిఁ జేయుఁగాక. ద్యోతనము=ప్రకాశించుట.

తాత్పర్యము : ద్యోతనాత్మకులైన యో దేవతలారాǃ మేము పుత్ర భృత్య సహితముగ దేవతల విషయమున చేసిన అనాదర రూపమైన సమస్త పాపమునుండి నన్ను అగ్నిదేవుఁడు విముక్తునిఁ జేయుఁగాక. ఆ యనాదర రూప పాపము అభిభవనస్వభావమైనది. ఈ మంత్రముతోఁ గూడ అయిదు మంత్రముల నుచ్చరించుచు అయి దాహుతులను హోమము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

2. మంత్రము : **యది దివా యది నక్తమ్ । ఏనాగ్ంసి చకృమా వయమ్ । వాయుర్మా తస్మాదేనసః విశ్వాన్ముఞ్చత్వగ్ం హసః, ఇతి ।**

అర్థము : వయమ్=మేము, దివా యది=పగటియందు కాని, నక్తం యది =రాత్రియందు కాని, యాని ఏనాంసి=ఏ పాపములను, చకృమా (మ)=చేసితిమో, అంహసః=అభిభవన స్వభావమైన, తస్మాత్ విశ్వాత్ (విశ్వస్మాత్) ఏనసః=ఆ సమస్త పాపమునుండి, వాయుః=వాయుదేవుఁడు, మా=నన్ను, ముఞ్చతు=విముక్తునిఁ జేయుఁగాక.

తాత్పర్యము : పుత్ర భృత్యులతోఁ గూడ మేము పగటియందుఁగాని, రాత్రియందుఁ గాని యే పాపములను చేసితిమో ఆ సమస్త పాపమునుండి నన్ను వాయు దేవుఁడు విముక్తునిఁ జేయుఁగాక. పంచాహుతి ఋక్కులలో నిది ద్వితీయ ఋక్కు. కాలవిశేషమందుఁ చేసిన పాపమునుండి వాయువు మోచకుఁ డగుఁగాక యని యర్థము.

3. మంత్రము : **యది జాగ్రద్యది స్వపన్ని । ఏనాగ్ంసి చకృమా వయమ్ (ం) సూర్యో మా తస్మాదేనసః । విశ్వాన్ముఞ్చత్వగ్ం హసః, ఇతి ।**

అర్థము : జాగ్రత్ యది=జాగ్రదవస్థ యనెడి ఒక యవస్థయందుc గాని (మేలుకొనియుండు సమయమునcగాని), స్వప్నే యది=స్వప్నమునందుcగాని (కలలో లేదా నిదురయందు), వయమ్, ఏనాంసి, చకృమా (మ), తస్మాత్ విశ్వస్మాత్ ఏనసః, మా, సూర్యః=సూర్య దేవుcడు, ముఞ్చతు.

తాత్పర్యము : అర్థ తాత్పర్యములను పూర్వమువలె గ్రహించవలెను. అవస్థా విశేషమందు కృతమైన పాపమునుండి సూర్యుcడు మోచకుc డగుcగాక యని భావము. ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము : **యద్గ్రామే యదరణ్యే। యత్సభాయాం యదింద్రియే। యచ్ఛూద్రే యదర్యే। ఏనశ్చకృమా వయమ్।**

యదేకస్యాధి ధర్మణి। తస్యావయజనమసి, ఇతి।

అర్థము : గ్రామే=గ్రామమునందు, యత్ ఏనః=ఏ పాపమును, అరణ్యే=అరణ్యమునందు, యత్ ఏనః= ఏ పాపమును, సభాయామ్=సభయందు, యత్=ఏ పాపమును, ఇన్ద్రియే=చక్షురాదికమైన యింద్రియ విశేషమునందు, యత్=ఏ పాపమును, శూద్రే=శూద్రుని విషయమున, యత్=ఏ పాపమును, అర్యే=స్వామివిషయమున (లేదా -వైశ్యుని విషయమున), యత్=ఏ పాపమును, వయమ్=మేము, చకృమా (మ)=చేసితిమో, ఏకస్య= ఇతర పురుషునియొక్క, ధర్మణి=అగ్నిహోత్రాది ధర్మకార్యమునందు, అధి=అధికమైన, యత్=ఏ పాపమును, చకృమా=చేసితిమో, తస్య=ఆ సర్వ పాపమునకు, (హే ఆహుతి రూప!=ఓ యాహుతి రూపమా!, త్వమ్=నీవు,) అవయజనమ్=వినాశకము, అసి=అగుచున్నావు.

తాత్పర్యము : తాత్పర్యము స్పష్టము. ఇది చతుర్థ ఋక్కు.

5. మంత్రము : **యదాపో యదఘ్న్యా వరుణేతి శపామహే। తతో వరుణ నో ముఞ్చ (౨), ఇతి।**

అర్థము : హే వరుణ!=ఓ వరుణ దేవా!, ఆపః (యాఃసన్తి)=ఉదకము లేవి కలవో, అఘ్న్యాయాః (యాఃసన్తి)=గోవు లేవి కలవో, మఱియు ఈ అబ్గోవులచే నుపలక్షితమైన భూమ్యాదికమేది కలదో, తేషు సర్వేషు విషయేషు=ఆ సర్వ విషయములందు, ఇతి=ఈ ప్రకారముగ, శపామహే=సత్యముగc గాని, అనృతముగc గాని, శపథమును చేయుచున్నాము. హే వరుణ!=ఓ వరుణ దేవా!, యత్=ఏ పాపము, అస్తి=కలదో, తతః=ఆ శపథ కృత పాపము నుండి, నః=మమ్ము, ముఞ్చ=విడువుము (ముక్తులను చేయుము).

తాత్పర్యము : ఓ వరుణ దేవా! ఉదకములు, గోవులు, ఏతద్ద్వయముచే నుపలక్షితమైన భూమ్యాదికమును ఏవి కలవో, ఆ సర్వ విషయములందు ఈ ప్రకారముగ సత్యముగc గాని, అనృతముగc గాని శపథమును చేయుచున్నాము. ఏ పాపము కలదో, ఓ వరుణ దేవా! ఆ శపథ కృత పాపమునుండి మమ్ము విముక్తులను చేయుము. ఇది పంచమ ఋక్కు.

6. మంత్రము : **అవభృథ నిచఙ్కుణ నిచేరురసి నిచఙ్కుణ। అవ దేవైర్దేవకృతమేనో కయాట్। అవ మర్త్యైర్మర్త్యకృతమ్।**

ఊరోరా నో దేవ రిషస్పాహి, ఇతి।

అర్థము : హే అవభృథ!=కర్మాభిమానివైన యో వరుణ దేవా!, హే నిచఙ్కుణ!=రాక్షస భర్త్సనమునకై మిక్కిలి ధ్వని చేయువాఁడా!, (త్వమ్=నీవు), నిచేరుఃఅసి=నిగూఢముగ చరించు స్వభావము కలవాఁడవగుచున్నావు. దేవకృతమ్=మాచే దేవతల విషయమునఁ జేయఁబడిన, ఏనఃపాపమును, దేవైఃసహా=దేవతలతోఁ గూడ, అవయాట్=వినాశము చేయుము. (దేవతలును, నీవును నశింపఁజేయవలెనని యర్థము.) మర్త్యకృతమ్=మర్త్యుల (ఋత్విజుల) విషయమున మాచేఁ జేయఁబడిన, ఏనఃపాపమును, మర్త్యైఃసహా=ఋత్విజులతోఁ గూడ, అవయాట్=వినాశము చేయుము. హే దేవ!=ఓ దేవా!, ఉరోఃఅధికమైన, రిషఃదేవ మర్త్య కృతమైన హింసనమునుండి, నఃమమ్ము, ఆ పాహి=అంతటను రక్షించుము. భర్త్సనము=బెదిరింపు.

తాత్పర్యము : కర్మాభిమానివి, రాక్షస భర్త్సనమునకై మిక్కిలి ధ్వని చేయువాఁడవునగు ఓ వరుణ దేవా! నీవు నిగూఢముగ సంచరించు స్వభావము కలవాఁడవు. దేవతల విషయమునను, మర్త్యులైన ఋత్విజుల విషయమునను మేము చేసిన పాపమును దేవతలతోను, ఋత్విజులతోను కలసి నీవు విశేషముగ నశింపఁజేయుము. ఓ వరుణ దేవా! అధికమైన దేవ మర్త్య కృత హింసనమునుండి మమ్ముఅంతటను రక్షించుము. ఈ మంత్రమును పఠించుచు యజమానుఁడవభృథము నభిమంత్రించవలెను.

7. మంత్రము : సుమిత్రా న ఆప ఓషధయఃసన్తు। దుర్మిత్రాస్తస్మై భూయాసుఃయోఽస్మాన్ద్వేష్టి। యం చ వయం ద్విష్మఃఇతి।

అర్థము : ఆపఃఅబ్దేవతలు, ఓషధయఃఓషధి దేవతలును, నఃమమ్ముఁగూర్చి, సుమిత్రాఃఅత్యంత మనుకూలురు, భూయాసుఃఅగుదురు గాక. యఃఏ పురుషుఁడు, అస్మాన్మమ్ము, ద్వేష్టిద్వేషించుచున్నాఁడో, చమఱియు, యమ్ఏ పురుషుని, వయమ్మేము, ద్విష్మఃద్వేషించుచున్నామో, తస్మైఆ యుభయవిధ పురుషునికొఱకు, దుర్మిత్రాఃప్రతికూలురు, భూయాసుఃఅగుదురు గాక.

తాత్పర్యము : అబ్దేవతలు, ఓషధి దేవతలును మాకనుకూలు రగుదురు గాక. ఉదాసీనులమైనను మమ్ము ద్వేషించువానికిని, ఉదాసీనుఁడైనను మేము ద్వేషించువానికిని ఆ యబ్దేవతలు, ఓషధి దేవతలును ప్రతికూలు రగుదురు గాక. యజమానుఁడు రెండు మంత్రములచే అబ్దేవతలను ఓషధి దేవతలను పిలువవలెను. ఆ రెండు మంత్రములలో నిది మొదటిది.

8. మంత్రము : ద్రుపదాదివేన్ముముచానఃస్విన్నఃస్నాత్వీ మలాదివ (3)। పూతం పవిత్రేణేవాఽజ్యమ్। ఆపఃశున్ధన్తు మైనసఃఇతి।

అర్థము : ద్రుపదాత్=ద్రుపదమునుండి (బండకొయ్యనుండి), ముముచానఃఇవేత్=విడిపించఁబడినవానివలెనే, స్విన్నఃస్వేదముతోఁ గూడిన పురుషుఁడు, స్నాత్వీస్నానము చేసినవాఁడై, మలాత్=మలమునుండి, ముముచానఃఇవ=ముక్తుఁడైన విధమునను, ఆజ్యమ్=నేయి, పవిత్రేణ=ఉత్పవన పవిత్రముచేత, పూతమివ=పవిత్రమైన విధమునను, ఆపఃఉదకములు, మా=నన్ను, ఏనసఃపాపమునుండి, శున్ధన్తు=శుద్ధునిగాఁ జేయుఁగాక. స్వేదము=చెమట.

తాత్పర్యము : పూర్వము రాజులు చౌర్యము చేసిన తస్కరుని పాదమును కొయ్యయొక్క రంధ్రమునందు దూర్చి మేకును బిగింపఁజేసెడివారు. ఆ కాలమున దొంగలకి శిక్షను విధించెడివారు. తరువాత క్రమముగ ఆ బంధనమునుండి విముక్తుఁడై దొంగ మఱల ఆ దొంగతనమును విడిచి శుద్ధుఁడుగా వ్యవహరింపఁబడుచుండెడివాఁడు. అట్టి రంధ్ర సహిత కాష్ఠము ద్రుపత్తని చెప్పఁబడుచున్నది. దానికి బండకొయ్య అని వ్యవహార ముండెడిది. ఆ విధముగ ఉదకములు పాపమునుండి విడిపించి శుద్ధునిఁ జేయుఁగాక యని యర్థము. ఇది యొక ఉపమానము. చెమట కలిగిన పురుషుఁడు స్నానము చేసి యా మాలిన్యమునుండి విముక్తుడై శుద్ధుఁ డగును. ఆ విధముగ నుదకములు నన్ను పాపమునుండి విడిపించి శుద్ధునిఁ జేయుఁగాక అని యర్థము. ఇది రెండవ యుపమానము. అగ్నిహోత్రాది కర్మలందు హోమము చేయుటకై పాత్రమందుంచిన యాజ్యమును దర్భ పవిత్రముచే నిటు కదలింతురు. ఆ పవిత్రముచే కదలించుట ఉత్పవన మనఁబడును. ఆ పవిత్రము ఉత్పవన పవిత్ర మనఁబడుచున్నది. ఆ ఉత్పవన పవిత్రముచే ఆజ్యము శుద్ధమైన విధముగ నుదకములు నన్ను పాపమునుండి విడిపించి శుద్ధునిఁ జేయుఁగాక యని యర్థము. ఇది మూఁడవ ఉపమానము. ఇది మాలోపమాలంకారము. ఇది రెండవ మంత్రము.

9. మంత్రము : **ఉద్వయం తమసస్పరి । పశ్యన్తో జ్యోతిరుత్తరమ్ । దేవం దేవత్రా సూర్యమ్ । అగన్మ జ్యోతిరుత్తమమ్, ఇతి ।**

అర్థము : తమసస్పరి=అంధకారమున కుపరిభాగమునందు, (వర్తమానమ్=ఉంటున్న,) ఉత్తరం జ్యోతిః=ఉత్కృష్టమైన ప్రకాశమును, ఉత్ పశ్యన్తః=ఉత్కర్షముగఁ జూచుచున్న, వయమ్=మేము, దేవత్ర=దేవతలలో, దేవమ్=ద్యోతమానమును, సూర్యమ్=సూర్య స్వరూపమునగు, ఉత్తమం జ్యోతిః=ఉత్తమ జ్యోతిస్సును, అగన్మ=పొందితిమి.

తాత్పర్యము : తమస్సున (చీఁకటి) కుపరిభాగమునందు ఉత్కృష్ట ప్రకాశము నుత్కర్షముగఁ జూచుచున్న మేము ఉత్తమ జ్యోతిస్సును పొందితిమి. ఆ యుత్తమ జ్యోతిస్సు దేవతలలో ప్రకాశించుచున్నది. సూర్యస్వరూపమునైనది. ఈ మంత్రమును పఠించుచు యజమానుఁడా దిత్యుని ప్రార్థించవలెను.

10. మంత్రము : **ప్రతీయుతో వరుణస్య పాశః । ప్రత్యస్తో వరుణస్య పాశః, ఇతి ।**

అర్థము : వరుణస్య పాశః=వరుణునియొక్క పాశము, ప్రతియుతః=మాచే విడువఁబడినది. వరుణస్య పాశః=వరుణుని యొక్క పాశము, ప్రత్యస్తః=వినాశితమైనది.

తాత్పర్యము : జలమధ్యమునఁ గల వరుణ పాశము వెలుపలకు వెళ్ళుచు మాచే విడువఁబడినది. ఆ వరుణ పాశము వినాశితమైనది. మంత్రమును పఠించుచు యజమానుఁడు ఉదకాంతమును పరిత్యజించవలెను.

11. మంత్రము : **ఏధో కస్యేధిషీమహి । సమిదసి । (౪) । తేజో కసి తేజో మయి ధేహి, ఇతి ।**

అర్థము : హే సమిత్!=ఓ సమిధా!, (త్వమ్=నీవు,) ఏధః అసి=వృద్ధి హేతు వగుచున్నావు. (అతః=ఈ కారణమువలన, త్వామ్=నిన్ను, ఆధాయ=అగ్నియం దుంచి, వయమ్=మేము,) ఏధిషీమహి=వృద్ధిని పొందుదుము. హే ద్వితీయ సమిత్!=ఓ రెండవ సమిధా!, త్వమ్=నీవు, సమిత్ అసి=సమింధన సాధన మగుచున్నావు. హే తృతీయ సమిత్ !=ఓ మూcడవ సమిధా!, త్వమ్, తేజః, అసి=తేజో హేతు వగుచున్నావు. అతః=ఈ కారణమువలన, మయి=నాయందు, తేజః=తేజస్సును, ధేహి=సంపాదించుము.

తాత్పర్యము : ఓ ప్రథమ సమిధా! నీవు వృద్ధి హేతు వగుచున్నావు. కనుక నిన్ను అగ్నియందు ఆధానము చేసి (ఉంచి). మేము వృద్ధిని పొందుదుము. ఓ ద్వితీయ సమిధా! నీవు అగ్నిని బాగుగ జ్వలింపజేయుటయందు సాధన మగుచున్నావు. ఓ తృతీయ సమిధా! నీవు తేజో హేతు వగుచున్నావు. కనుక నాయందు తేజస్సును సంపాదించుము. ఇందు మూcడు మంత్రములు కలవు. యజమానుc డీ మూcడు మంత్రములను పఠించుచు వరుసగా నాహవనీయా గ్నియందు మూcడు సమిధల నాధానము చేయవలెను (ఉంచవలెను).

12. మంత్రము : అపో అన్వచారిషమ్ । రసేన సమసృక్ష్మహి । పయస్వాగ్ం అగ్న ఆగమమ్ । తం మా సగ్ంసృజ వర్చసా । ప్రజయా చ ధనేన చ, ఇతి ।

అర్థము : అహమ్=నేను, (ఏతాః) అపః అను=ఈ యుదకముల ననుసరించి, అచారిషమ్=కర్మ ననుష్ఠించితిని. రసేన=జలగత సారముతో, సమసృక్ష్మహి=సంసృష్టులమైతిమి. హే అగ్నే!=ఓ యగ్నీ!, పయస్వాన్=జలసారముతోc గూడిన నేను, ఆగమమ్=నీ సమీపమునందు వచ్చితిని. తం మా=అటువంటి నన్ను, వర్చసా=బలముతోను, ప్రజయా చ=ప్రజతోను (సంతానముతోను), ధనేన చ=ధనముతోడను, సంసృజ=బాగుగ కలుపుము.

తాత్పర్యము : నే నీ యుదకముల ననుసరించి కర్మ ననుష్ఠించితిని. జల గత సారముతో కలసితిమి. ఓ యగ్నీ! జలసారముతోc గూడియున్న నేను నీ సమీపమునకు వచ్చితిని. అటువంటి నన్ను బల ప్రజా ధనములతోc గలుపుము. ఋత్విజులతోc గూడ యజమానుc డీ మంత్రమును పఠించుచు అగ్నిని ప్రార్థించవలెను.

13. మంత్రము : సమావవర్తి పృథివీ । సముషాः । సము సూర్యः । సము విశ్వమిదం జగత్ । వైశ్వానర జ్యోతిర్భూయాసమ్। విభుం కామం వ్యశ్నవై, ఇతి ।

అర్థము : పృథివీ=భూమి, సమావవర్తి=బాగుగ ఆవృత్త మైనది (నాతోc గూడ వచ్చినది.) ఉషాः ఉ=ఉషఃకాలము కూడ, సమావవర్తి. సూర్యः ఉ=సూర్యుcడు కూడ, సమావవర్తి. విశ్వమ్ ఇదమ్ జగత్ ఉ=ఈ సర్వ జగత్తు కూడ, సమావవర్తి. హే వైశ్వానర!=ఓ వైశ్వానరాగ్నీ!, అహమ్=నేను, జ్యోతిః భూయాసమ్=జ్యోతిస్స్వరూప మగుదును గాక. త్వత్ప్రసాదాత్=నీ యనుగ్రహమువలన, విభుమ్=వ్యాప్తమైన, కామమ్=ఫలమును, వ్యశ్నవై=పొందుదును గాక.

తాత్పర్యము : ఈ పృథివ్యాది లావృత్తము లైనవి (నాతోఁ గూడ వచ్చినవి). ఓ వైశ్వానరాగ్ని! నేను జ్యోతిస్స్వరూప మగుదును గాక. నీ యనుగ్రహమువలన వ్యాప్తమైన (సమస్తమైన) ఫలమును పొందుదును గాక. ఈ మంత్రముచే యజమానుఁడు వైశ్వానరాగ్నిని ప్రార్థించవలెను.

14. మంత్రము :**భూఃస్వాహా** ॥ ౫॥

స్వప్న ఏనాగ్ంసి చక్రుమా వయం ముఞ్చ మలాదివ సమిదసి జగత్రీణి చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే షష్ఠోఽనువాకః ॥౬ ॥

అర్థము : భూఃభూమి, స్వాహానీయందు స్వాహుత మైనది.

తాత్పర్యము : ఈ భూమి నీయందు స్వాహుత మైనది. ఈ మంత్రమును పఠించుచు నధ్వర్యుఁ డాహుఁతిని హోమము చేయవలయును.

షష్ఠానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే
సప్తమోఽనువాకః

1. మంత్రము : **హోతా యక్షత్సమిధేన్ద్రం మిడస్పదే । నాభా పృథివ్యా అధి । దివో వర్ష్మన్థ్సమిధ్యతే । ఓజిష్ఠశ్చర్షణీసహాన్।**

వేత్వాజ్యస్య హోతర్యజ, ఇతి ।

అవతారిక: ఇంతవఱకు ఆఱు అనువాకములచే ఈ సౌత్రామణీయందలి ఆధ్వర్యవము చెప్పఁబడినది. ఇఁక ఈ ప్రపాఠకమునం దవశిష్టములైన పదునాలు గనువాకములచే హౌత్రము చెప్పఁబడుచున్నది. అందలి యీ సప్తమానువాకమునందు హోత నుద్దేశించి మైత్రావరుణుఁడు పఠించవలసిన పదునొకండు ప్రయాజప్రైషలు చెప్పఁబడుచున్నవి. అందు 'సమిద్భ్యః ప్రేష్యః' అని యధ్వర్యునిచే ప్రేషితుఁడైన మైత్రావరుణుఁడు ప్రైష మంత్రమును పఠించుచున్నాఁడు.

అర్థము : హోతా=హోత, సమిధేన్ద్రమ్ సమిన్నామకాగ్నితోఁ గూడిన యింద్రుని, పృథివ్యాఃపృథివికి, నాభా=నాభిస్థానీయమైన ఉత్తరవేదియొక్క, అధి=ఉపరిభాగమునందలి, ఇడస్పదే=ఇడా నామక గోవుయొక్క పదస్థానమైన యాహవనీయమందు, యక్షత్=యజించుఁగాక (పూజించుఁగాక). హూయమానఃఅయమ్ అగ్నిఃహూయమానుఁడైన యీ సమిన్నామకాగ్ని, దివఃవర్ష్మన్=ద్యులోకమునకు శరీరస్థానీయమైన ప్రదేశమునందు (ఆహవనీయమందు), సమిధ్యతే=బాగుగ దీపించుచున్నాఁడు. చర్షణీసహాన్=మనుష్యుల నభిభవించునట్టి దేవతల నుద్దేశించి (దేవతలలో), ఓజిష్ఠఃఅత్యంత ప్రబలుఁడైన యా సమిన్నామకాగ్ని, ఆజ్యస్య వేతు=ఆజ్యమును భక్షించుఁగాక (త్రాగుఁగాక). హే హోతఃఓ హోతా!, యజఅందుకై యాజ్యను పఠించుము.

తాత్పర్యము : అధ్వర్యుఁడు, హోత, మైత్రావరుణుఁడు మొదలగువారు ఋత్విజులని పూర్వము చెప్పఁబడినది. యజ్ఞమునం దుపయోగించునట్టి సోమలతను గోవునిచ్చి యజ్ఞకర్త కొనును. అట్టి గోవును సోమక్రయణి యని యందురు. ఆ గోవే ఇడ యని కూడ యజ్ఞప్రక్రియయందు వ్యవహరింతురు. ఆ యిడయొక్క పాదధూళి యేకొంచెమో యాహవనీయమందు ప్రక్షిప్త మగును. కనుక ఆ యాహవనీయము ఇడస్పద మనఁబడుచున్నది. 'సమిత్' అనునది యొకానొక యగ్నియొక్క నామధేయము. ప్రథమాహుతిచే ఆ యగ్ని హోమము చేయఁబడును. ఆ యిడా పదమైన ఆయాహవనీయము భూమికి నాభిస్థానీయమైన ఉత్తరవేదియం దుపరిభాగమున నుండును. హోత సమిన్నామకాగ్నితోఁ గూడియున్న యింద్రుని అట్టి యిడస్పదమైన యాహవనీయమందు యజించుఁగాక. సమిన్నామకాగ్నిద్వారా ఇంద్రుని హోత పూజించుఁగాక యని యర్థము. మనుష్యుల నభిభవించునట్టి దేవతలలో నత్యంత ప్రబలుఁడైన యటువంటి యగ్ని ఆజ్యమును త్రాగుఁగాక. ఓ హోతా! అందుకై నీవు యాజ్యను పఠించుము. ఇది మైత్రావరుణుఁడు పఠించునట్టి ప్రథమ ప్రైష మంత్రము.

2. మంత్రము : **హోతా యక్షత్తనూనపాతమ్ । ఊతిభి ర్జేతార మపరాజితమ్ । ఇన్ద్రం దేవగ్ం సువర్విదమ్ । పథిభి ర్మధుమత్తమైః । నరాశగ్ంసేన తేజసా (౧) । వేత్వాజ్యస్య హోతర్యజ, ఇతి ।**

అర్థము : హోతా=దేవసంబంధియైన హోత, తనూనపాతమ్=తనూనపాత్ అను పేరు కల యగ్నిని, యక్షత్=పూజించుటగాక. తదగ్నిః=ఆ తనూనపాదగ్ని, ఊతిభిః (యుక్తమ్)=మా రక్షణములతోఁ గూడినవాఁడును, జేతారమ్=యుద్ధమునందు జయశీలుఁడును, అపరాజితమ్=ఎవ్వనిచేతను పరాజితుఁడు కానివాఁడును, దేవమ్=ద్యోతమానుఁడును, సువర్విదమ్=స్వర్గమును పొందినవాఁడును, మధుమత్తమైః=అన్న పానాది పాథేయ సంపదచే నత్యంత మధురములైన, పథిభిః=మార్గములతో, యుక్తమ్=కూడినవాఁడును, నరాశంసేన=మనుష్యులచేఁ గొనియాడఁదగిన, తేజసా=తేజస్సుతో, యుక్తమ్=కూడినవాఁడునునగు, ఇన్ద్రమ్=ఇంద్రుని, యక్షత్=పూజించుటగాక, (తదర్థమ్=ఆ యింద్రుని పూజించుటకై, తనూనపాత్ అగ్నిః=తనూనపాదగ్ని,) ఆజ్యస్య వేతు=ఆజ్యమును త్రాగుటగాక. హే హోతః!=ఓ మానుష హోతా!, యజ=యాజ్యను పఠించుము.

తాత్పర్యము : ఇఁక నంతటను ప్రథమాంతమైన హోతృ శబ్దము దేవతా సంబంధి హోతృ వాచకము. సంబుద్ధ్యంతమైన హోతృ శబ్దము మనుష్య సంబంధి హోతృ వాచకము. పూర్వ మంత్రమున సమిచ్ఛబ్దము ప్రయాజ దేవతా రూపమైన యగ్నివిశేషమును చెప్పిన విధముగ నీ మంత్రమునందలి 'తనూనపాత్' అను శబ్దము ద్వితీయ ప్రయాజ రూపమైన యగ్నివిశేషమును చెప్పుచున్నది. దేవతా సంబంధియైన హోత తనూనపాత్ అను నగ్నిని పూజించుటగాక. ఆ తనూనపాదగ్ని 'ఊతిభిర్జేతారమ్' ఇత్యాది విశేషణ విశిష్టుడైన యింద్రుని పూజించుటగాక. ఆ యింద్రుని పూజించుటకై తనూనపాదగ్ని ఆజ్యమును త్రాగుటగాక. ఓ (మానుష) హోతా! అందుకై యాజ్యను పఠించుము. మానుష హోత యనఁగా ఋత్విజులలో నొకఁడు. ఇది ద్వితీయ ప్రైష మంత్రము.

3. మంత్రము : **హోతా యక్షదిడాభి రిన్ద్రమీడితమ్ । ఆజుహ్వాన మమర్త్యమ్ । దేవో దేవైః సవీర్యః । వజ్రహస్తః పురన్దరః। వేత్వాజ్యస్య హోతర్యజ, ఇతి ।**

అర్థము : హోతా=దేవసంబంధియైన హోత, ఇడాభిః=ప్రయాజ దేవతారూపుఁడైన తృతీయాగ్నిచే, ఈడితమ్=మంత్రములచే స్తుతింపఁబడినవాఁడును, ఆజుహ్వానమ్=సర్వయజ్ఞములందు హోమమును పొందువాఁడును, లేదా - ఆహ్వానమును పొందువాఁడును, అమర్త్యమ్=మరణ రహితుఁడునగు, ఇన్ద్రమ్=ఇంద్రుని, యక్షత్=పూజించుటగాక. సఃదేవః=ఆ యింద్రదేవుఁడు, దేవైఃసహ=దేవతలతోఁ గూడ, సవీర్యః=బహు సామర్థ్య యుక్తుఁడును, వజ్రహస్తః=శత్రువుల నభిభవించుటకై వజ్రాయుధము హస్తమునందు కలవాఁడును, పురన్దరః=శత్రుపురములను నశింపఁజేయువాఁడును, భవతి=అగుచున్నాఁడు. (తథావిధస్య ఇన్ద్రస్య ప్రీతయే=అటువంటి యింద్రునియొక్క ప్రీతికై, సః=ఆ పూర్వోక్త తృతీయాగ్ని,) ఆజ్యస్య వేతు=ఆజ్యమును త్రాగుటగాక. హే హోతః!=ఓ మానుష హోతా!, యజ=యాజ్యానువాక్యను పఠించుము.

తాత్పర్యము : ఇచట ఇడా శబ్దముచే ప్రయాజ దేవతా రూపుఁడైన తృతీయాగ్ని చెప్పఁబడుచున్నాఁడు. పూజార్థమున బహువచనము ప్రయుక్తమైనది. దేవహోత ఈడితేత్యాది విశేషణ విశిష్టుఁడైన యింద్రుని ఆ తృతీయాగ్నిచేత పూజించుఁగాక. మఱియు నా యింద్రుఁడు 'సవీర్యః' ఇత్యాది విశేషణ విశిష్టుఁడు. అట్టి యింద్రుని ప్రీతికై యీ పూర్వోక్త ప్రయాజ దేవతా రూప తృతీయాగ్ని ఆజ్యమును త్రాగుఁగాక. ఓ మానుష హోతా! అందుకై యీ జ్యానువాక్యను పఠించుము. ఇది తృతీయ మంత్రము.

4. మంత్రము : హోతా యక్షద్బర్హిషీన్ద్రం నిషద్వరమ్ । వృషభం నర్యాపసమ్ । వసుభీ రుద్రైరాదిత్యైః । సయుగ్మిర్బర్హిరాసదత్ (౨) । వేత్వాజ్యస్య హోతర్యజ, ఇతి ।

అర్థము : హోతా=దైవ్యహోత, బర్హిషి=చతుర్థ ప్రయాజ దేవతా రూపాగ్ని, పూజితే సతి=పూజింపఁబడినవాఁడగుచుండఁగా, (తద్ద్వారా=ఆ యగ్నిమూలమున,) నిషద్వరమ్=అత్యంతము యజ్ఞములం దుండునట్టి దేవతలలో శ్రేష్ఠుఁడును, వృషభమ్=కోరికలను వర్షించువాఁడును, నర్యాపసమ్=నరులకు హితమైన కర్మ కలవాఁడును నగు, ఇన్ద్రమ్=ఇంద్రుని, యక్షత్=పూజించుఁగాక. సః=ఆ యింద్రుఁడు, వసుభిః=అష్ట వసువులతోను, రుద్రైః=ఏకాదశ రుద్రులతోను, ఆదిత్యైః=ద్వాదశాదిత్యులతోను, సయుగ్మిః=తనతోఁగూడ ఉంటున్నవారితోఁ గూడినవాఁడై, బర్హిః=యజ్ఞమును, ఆసదత్=పొందుఁగాక, తథావిధస్య ఇన్ద్రస్య ప్రీతయే, సః చతుర్థాగ్నిః, అజ్యస్య వేతు. హే హోతః!, తదర్థమ్, యజ. అర్థము పూర్వోక్తము.

తాత్పర్యము : దైవ్యహోత చతుర్థ ప్రయాజ దేవతా రూపాగ్ని పూజింపఁబడఁగా నా యగ్ని యింద్రుని పూజించుఁగాక. అనఁగా దైవ్యహోత చతుర్థ ప్రయాజ దేవతా రూపాగ్నిమూలమున ఇంద్రుని పూజించుఁగాక. ఇంద్రుడు నిషద్వరేత్యాది విశేషణ విశిష్టుఁడు. మఱియు నతఁడు తనవారితోఁగూడి వసు రుద్రాదిత్యులతో కలసి యజ్ఞమును పొందుఁగాక. శేషము పూర్వవత్తు. ఇది చతుర్థ మంత్రము.

5. మంత్రము : హోతా యక్షదోజో న వీర్యమ్ । సహో ద్వార ఇన్ద్రమవర్ధయన్ । సుప్రాయణా విశ్రయన్తా మృతా వృధః । ద్వార ఇన్దాయ మీఢుషే । వియన్త్వాజ్యస్య హోతర్యజ, ఇతి ।

అర్థము : హోతా=దైవ్య హోత, ద్వారః=ద్వార్ శబ్దాభిధేయులైన పంచమ ప్రయాజ దేవతా రూపులైన యగ్నులను, (అగ్నిని అని యర్థము. పూజాయాం బహువచనమ్.) యక్షత్=పూజించుఁగాక. తాః=ఆ యగ్నులు (అగ్ని) ఓజః న=అష్టమ ధాతురూపమైన తేజమువలెను, వీర్యం న =చక్షురాదీంద్రియ సామర్థ్యమువలెను, సహః న=శరీర బలమువలెను, ఇన్ద్రమ్=ఇంద్రుని, అవర్ధయన్= వృద్ధినొందిం(తురు)చుఁగాక. (లోడర్థమున భూతకాలిక లఙ్ ప్రయోగము ఛాందసము.) తాః ద్వారః=ఆ ద్వారదేవతలు (అగ్ని), మీఢుషే=వృష్ట్యాదికముచే సేచకుఁడైన, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, ఆజ్యస్య=నేతిని, వియన్తు=త్రాగుదురు గాక. హోతః, యజ. (అర్థము పూర్వవత్తు.)

తాత్పర్యము : ఇచట ద్వార శబ్దము పంచమ ప్రయాజ దేవతా రూపుడైన యగ్నిని చెప్పుచున్నది. ద్వారః అని పూజార్థమున బహువచనాంతముగ ప్రయుక్తమైనది. దైవ్య హోత యా ప్రయాజ దేవతా రూపాగ్నిని పూజించుటకై. అష్టమ ధాతువిశేషమైన తేజము, చక్షురాదీంద్రియ సామర్థ్యము, శరీర బలము వృద్ధినొందించు విధముగ ఆ పంచమ ప్రయాజ దేవతా రూపాగ్ని యింద్రుని వృద్ధి నొందించుటకై. శేషము పూర్వవత్తు. ఇది పంచమ మంత్రము. (ద్వాఃఁ, ద్వారౌ, ద్వారఃఁ.)

6. మంత్రము : హోతా॑ యక్షదుపే ఇన్ద్రస్య ధే॒నూ । సుదుఘే॑ మా॒తరౌ॒ మహీ। సవా॒తరౌ॑ న తేజసీ। వత్సమిన్ద్ర మవర్ధతామ్

(౩) । వీ॒తామా॑జ్యస్య హోతర్యజ, ఇతి ।

అర్థము : హోతా=దైవ్య హోత, ఇన్ద్రస్య=ఇంద్రునకు, ధేనూ=ధేనువువలె ప్రీతిని కలుగఁజేయునవియు, సుదుఘే=సుఖముగ ఫలములను పితుకుటకై (పొందుటకై) శక్యములును, మాతరౌ=మాతృ సదృశములును, మహీ=గొప్పవియు లేదా - పూజ్యములును, సవాతరౌ న=వత్సముల వంటివియునగు, ఉపే=షష్ఠ ప్రయాజ దేవతాగ్ని మూర్తులను, యక్షత్=పూజించుటకై. తేజసీ=తేజస్వంతములైన యా యగ్ని మూర్తులు, వత్సమ్=వత్స స్థానీయుడైన, ఇన్ద్రమ్=ఇంద్రుని, అవర్ధతామ్=వృద్ధి నొందించుటకై. తే=ఆ యగ్నిమూర్తులు, ఆజ్యస్య వీతామ్=ఆజ్యమును త్రాగుటకై. హోతఃఁ మానుష హోతా!, యజ=యాజ్యానువాక్యను పఠించుము.

తాత్పర్యము : దైవ్య హోత షష్ఠ ప్రయాజ దేవతాగ్నిమూర్తి ద్వయమును పూజించుటకై. ఆ యగ్ని మూర్తిద్వయము ఇంద్రునకు ధేనువువలె ప్రీతిని కలుగఁజేయునది. సుఖముగ కోరికలను పితుకునది (ఇచ్చునట్టిది). కనుకనే మాతృసదృశము. పూజ్యము. సమానమైన వత్సములు కలదివలె నుండునది. తేజస్వంతమైన యా యగ్ని మూర్తి ద్వయము వత్స స్థానీయుడైన యింద్రుని వృద్ధి నొందించుటకై. శేషము పూర్వవత్తు. ఇది షష్ఠ మంత్రము.

7. మంత్రము : హోతా॑ యక్షద్దైవ్యా హోతా॑రా । భిషజా సఖా॑యా। హవిషేన్ద్రం భిషజ్యతః । కవీ దేవౌ ప్రచేతసా । ఇన్ద్రా॑య

ధత్త ఇన్ద్రియమ్ । వీ॒తా మా॑జ్యస్య హోతర్యజ॥, ఇతి ।

అర్థము : హోతా=దైవ్య హోత, భిషజౌ=అనిష్ట వ్యాధి చికిత్సకములును, సఖాయౌ=పరస్పరము స్నేహము కలవియునగు, దైవ్యా హోతారా (దైవ్యౌ హోతారౌ)=సప్తమ ప్రయాజ దేవతా రూపాగ్నియొక్క దేహములను, యక్షత్=పూజించుటకై. హవిషా=హవిస్సుచే, ఇన్ద్రమ్=ఇంద్రుని, భిషజ్యతఃఁ=అనిష్టపరిహార రూప చికిత్సను చేయువారును, కవీ=విద్వాంసులును, దేవౌ=ద్యోతమానులును, ప్రచేతసౌ=ప్రకృష్ట జ్ఞానులునగు, తౌ=ఆ సప్తమ ప్రయాజ దేవతా రూపాగ్నులు, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, ఇన్ద్రియమ్=శక్తిని, ధత్త=పోషింతురు గాక. తౌ=ఆ యగ్నులు, ఆజ్యస్య వీతామ్=ఆజ్యమును త్రాగుదురు గాక. హే హోతఃఁ!=ఓ మానుష హోతా!, యజ=యాజ్యను పఠించుము.

తాత్పర్యము : దైవ్య హోత సప్తమ ప్రయాజ దేవతా రూపాగ్నియొక్క దేహములను పూజించుటకాక. ఆ యగ్ని దేహములు భిషజా విత్యాది విశేషణ విశిష్టములు. ఆ యగ్ని కవిత్యాది విశేషణ విశిష్టుడు. అటువంటి యా యగ్ని యింద్రుని శక్తిని పోషించుటకాక. శేషము పూర్వవత్తు. ఇది సప్తమ మంత్రము.

8. మంత్రము : **హోతా యక్షత్త్రిస్రో దేవీః । త్రయస్త్రిధాతవో కపసః । ఇడా సరస్వతీ భారతీ (మ) । మహీన్ద్రపత్నీర్బృవిష్మతీః। వియన్త్వాజ్యస్య హోతర్యజ, ఇతి ।**

అర్థము : హోతా=దైవ్య హోత, దేవీః=ప్రకాశ స్వరూపిణులును, అపసః=కర్మనిమిత్తము, త్రిధాతవః=మూడు శరీరములను ధరించినవారును, (అతః ఏవ=కనుకనే,) త్రయః=త్రిలోక స్వరూపిణులును, ఇడా, సరస్వతీ, భారతీ=ఇడ, సరస్వతి, భారతి యను నామధేయవతులునైన, త్రిస్రః=అష్టమ ప్రయాజ దేవతా రూపాగ్నియొక్క మూడు మూర్తులను, యక్షత్=పూజించుటకాక. (తాశ్చ=వారును,) మహీ (మహ్యాః)=పూజ్యులు, ఇన్ద్రపత్నీః=ఇంద్రుని పాలించువారు, హవిష్మతీః=మేమొసగిన హవిస్సుతో గూడికొనినవారును. (తాదృశ్యాః=అటువంటి అగ్నియొక్క త్రిమూర్తులు,) ఆజ్యస్య వియన్తు=ఆజ్యమును త్రాగుదురు గాక. హే హోతః!=ఓ మానుష హోతా!, తదర్థమ్=అందుకొఱకు, యజ=యాజ్యను పఠించుము.

తాత్పర్యము : దైవ్య హోత అష్టమ ప్రయాజ దేవతా రూపుడైన అగ్నియొక్క ఇడ, సరస్వతి, భారతీత్యాది నామధేయములు కల త్రిమూర్తులను పూజించుటకాక. ఆ త్రిమూర్తులు 'త్రిధాతవః' ఇత్యాది విశేషణ విశిష్టులు. శేషము పూర్వవత్తు. ఇది అష్టమ మంత్రము.

9. మంత్రము : **హోతా యక్షత్త్వష్టార మిన్ద్రం దేవమ్ । భిషజగ్ం సుయజం ఘృతశ్రియమ్ । పురురూపగ్ం సురేతసం మఘోనమ్ । ఇన్ద్రాయ త్వష్టా దధదిన్ద్రియాణి । వేత్వాజ్యస్య హోతర్యజ, ఇతి ।**

అర్థము : హోతా=దైవ్య హోత, త్వష్టారమ్=నవమ ప్రయాజ దేవతా రూపాగ్నిని, యక్షత్=పూజించుటకాక. తద్ద్వారేణ =ఆ నవమ ప్రయాజ దేవతా రూపాగ్నిద్వారా, దేవమ్=ద్యోతనాత్మకుడును, భిషజమ్=అనిష్ట వ్యాధి నివారకుడును, సుయజమ్=సుఖముగ పూజించుటకు యోగ్యుడును, ఘృతశ్రియమ్=ఘృతమును సేవించువాడును, పురురూపమ్=ఆ యా యజమానుల గృహములకు వచ్చుటకై బహురూపములను ధరించువాడును, సురేతసమ్=మంచి సంతానముతో గూడినవాడును, మఘోనమ్=అన్నవంతుడునగు, ఇన్ద్రమ్=ఇంద్రుని, యక్షత్=పూజించుట కాక. ఇన్ద్రాయ=ఇటువంటి యింద్రునికొఱకు, త్వష్టా=ఆ నవమ ప్రయాజ దేవతా రూపాగ్ని, ఇన్ద్రియాణి=క్రియా సామర్థ్యములను, దధత్=పోషించుటకాక. సః=ఆ యగ్ని, తదర్థమ్=ఆ యింద్రునికై, ఆజ్యస్య వేతు=ఆజ్యమును త్రాగుటకాక. హే హోతః!=ఓ మానుష హోతా!, యజ=యాజ్యను పఠించుము.

తాత్పర్యము : ఇచట త్వష్టృ శబ్దము నవమ ప్రయాజ దేవతా రూపాగ్నిని చెప్పుచున్నది. దైవ్య హోత ఆ నవమ ప్రయాజ దేవతా రూపాగ్నిని, ఆ యగ్నిద్వారా ఇంద్రుని పూజించుటకాక. ఇంద్రుడు 'దేవమ్ భిషజమ్' ఇత్యాది విశేషణ విశిష్టుడు. శేషము పూర్వవత్తు. ఇది నవమ మంత్రము.

10. మంత్రము :**హోతా యక్షద్వనస్పతిమ్ । శమితారగ్ం శతక్రతుమ్ । ధియో జోష్టార మిన్ద్రియమ్ (౫) । మధ్వా**

సమఞ్జత్పథిభిః సుగేభిః । స్వదాతి హవ్యం మధునా ఘృతేన । వేత్వాజ్యస్య హోతర్యజ, ఇతి ।

అర్థము : హోతా=దైవ్య హోత, వనస్పతిమ్=దశమ ప్రయాజ దేవతా రూపాగ్నిని, యక్షత్=పూజించుటకొరకు. తద్వారేణ=ఆ యగ్నిద్వారా, శమితారమ్=సర్వానిష్టశమన హేతువును, శతక్రతుమ్=శత సంఖ్యాకములైన యశ్వమేధములు కలవాడును, ధియః జోష్టారమ్=బుద్ధిని సేవించువాడును, (ఉపాసకులకు బుద్ధిచే ధ్యానింపదగినవాడని యర్థము.) ఇన్ద్రియమ్=సామర్థ్యోపేతుడునగు, ఇన్ద్రమ్=ఇంద్రుని, యక్షత్=పూజించుటకొరకు. (తాదృశ ఇన్ద్రః=అటువంటి యింద్రుడు,) సుగేభిః=సుఖముగవెళ్లుటకు శక్యములైన, పథిభిః=మార్గములచే, (ఆగత్య=వచ్చి,) మధ్వా=మధుర ద్రవ్యముతో, సమఞ్జన్=హవిస్సులను కలుపుచు, వర్తతే=ఉంటున్నాడు. (తదర్థమ్=అటువంటి యింద్రుని ప్రీతికై, సః=ఆ దశమ ప్రయాజ దేవతా రూపాగ్ని,) ఆజ్యస్య వేతు=ఆజ్యమును త్రాగుటకొరకు. హే హోతః!=ఓ మానుష హోతా!, యజ=అందుకై, యాజ్యను పఠించుము.

తాత్పర్యము : ఇచట వనస్పతి శబ్దము దశమ ప్రయాజ దేవతా రూపాగ్ని వాచకము. దైవ్యహోత ఆ దశమ ప్రయాజ దేవతా రూపాగ్నిని, ఆ యగ్నిద్వారా యింద్రునిc బూజించుc గాక. ఇంద్రుడు శమిత్రాది విశేషణ విశిష్టుడు. అటువంటి యింద్రుడు సుఖముగవెళ్లుటకు శక్యములైన మార్గములచే వచ్చి మధుర ద్రవ్యముతో హవిస్సులను కలుపుచు నుంటున్నాడు. అటువంటి యింద్రుని ప్రీతికై ఆ వనస్పత్యగ్ని ఆజ్యమును త్రాగుc గాక. ఓ మానుష హోతా! అందుకై యాజ్యానువాక్యను పఠించుము. ఇది దశమ మంత్రము.

11. మంత్రము :**హోతా యక్షదిన్ద్రగ్ం స్వాహా ऽऽజ్యస్య । స్వాహా మేదసః । స్వాహా స్తోకానామ్ । స్వాహా స్వాహాకృతీనామ్।**

స్వాహా హవ్యసూక్తీనామ్ । స్వాహా దేవాగ్ం ఆజ్యపాన్ । స్వాహేన్ద్రగ్ం హోత్రాజ్జుషాణాः । ఇన్ద్ర ఆజ్యస్య

వియన్తు । హోతర్యజ (౬), ఇతి ।

తేజసా సదదవర్ధతాం భారతీన్ద్రియం జుషాణా ద్వే చ ।

సమిధేన్ద్రం తనూనపాత మిడాభి ర్బర్హిష్యజ ఉపే దైవ్యా తిస్రస్త్వష్టారం వనస్పతిమిన్ద్రమ్ ॥ ౨ ॥

సమిధేన్ద్ర చతుర్వేత్వేకో వియన్తు ద్విర్వీతామేకో వియన్తు ద్విర్వీత్వేకో వియన్తు ద్విర్వేత్వేకో వియన్తు

హోతర్యజ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే సప్తమో ऽనువాకः ॥౭ ॥

అర్థము : హోతా=దైవ్యహోత. ఇన్ద్రమ్=సర్వ ప్రయాజములం దనుగతుఁడై యున్న యిం(దుని, యక్షత్=పూజించుఁగాక. (తత్=ఆ యిం(దుని ప్రీతికై,) ఆజ్యస్య=ఆజ్యముయొక్క, స్వాహా=స్వాహుతి యగుఁగాక. మేదసః= ద్రవ్యముయొక్క, స్వాహా=స్వాహుతి యగుఁగాక. స్తోకానామ్=బిందువులయొక్క, స్వాహా=స్వాహుతి యగుఁగాక. స్వాహాకృతీనామ్=స్వాహాకారముచే ('స్వాహా' అని యుచ్చరించి) ఈయఁబడుచున్న సర్వాహుతి ద్రవ్యములయొక్క, స్వాహా=స్వాహుతి యగుఁగాక. హవ్యసూక్తీనామ్=హవిస్తావక మం(త్రాభిమాని దేవతల నిమిత్తము, స్వాహా=స్వాహుతి యగుఁగాక. ఆజ్యపాన్=ఆజ్యమును (త్రాగుచున్న, దేవాన్=దేవతల నుద్దేశించి, స్వాహా=స్వాహుతి యగుఁగాక. హోత్రాత్=హోమ నిమిత్తము వలన, ఇన్ద్రమ్=ఇం(దుని, జుషాణాః=సేవించుచున్న, (యే దేవాః సన్తి=ఏ దేవతలు కలరో, తేషామ్=వారినిమిత్తము,) స్వాహా=స్వాహుతి యగుఁగాక. అయమ్ ఇన్ద్రః=ఈ యిం(దుఁడు, అన్యే చ సర్వే దేవాః=ఇతరులైన సర్వ దేవతలును, వియన్తు=ఆజ్యమును (త్రాగుదురు గాక. హే హోతః!=ఓ మానుష హోతా!, (తదర్థమ్= అందుకై,) యజ=యాజ్యను పఠించుము.

తాత్పర్యము : దైవ్య హోత యీ పూర్వోక్తములైన సర్వప్రయాజములం దనుగతుఁడైయున్న యిం(దుని పూజించుఁగాక. ఆ యిం(దుని ప్రీతికై ఆజ్యాదుల యాహుతులు బాగుగ హుతము లగుఁగాక. ఈ యిం(దుఁడు, ఇతరులైన సర్వ దేవతలును ఆజ్యమును (త్రాగుదురు గాక. ఓ మానుష హోతా! అందుకై యాజ్యను పఠించుము. ఇది యేకాదశ మం(త్రము.

సప్తమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే

అష్టమోఽనువాకః

1. మంత్రము : సమిద్ధ ఇన్ద్ర ఉషసామనీకే । పురోరుచా పూర్వకృద్ధ్వావృధానః । త్రిభిర్దేవై స్త్రిగ్ంశతా వజ్రబాహుః ।

జఘాన వృత్రం వి దురో వవార, ఇతి ।

అవతారిక: సప్తమానువాకమునందు ప్రయాజ దేవతలయొక్క మైత్రావరుణ ప్రైషమంత్రములు పదునొకండు చెప్పబడినవి. ఈ యష్టమానువాకమునం దా ప్రయాజ దేవతలకే పదునొకండు పురోరుక్కులు చెప్పబడుచున్నవి.

అర్థము : సమిత్ హ=సమిన్నామకుడైన ప్రథమ ప్రయాజ దేవుడైన అగ్నియే, ఇన్ద్రః=ఇంద్ర స్వరూపుడై, ఉషసామ్=ప్రాతఃకాలములయొక్క, అనీకే=ముఖమునందు, పురోరుచా=ఆహవనీయముచే, పూర్వకృత్=అగ్నిహోత్రాది పూర్వ కర్మలను చేయుచు, వర్ధతే=ఉంటున్నాడు. సః=ఆ యింద్రుడు, త్రిభిః=త్రి సంఖ్యాకులును, త్రింశతా=త్రింశత్సంఖ్యాకులునైన, దేవైః సహితః=దేవతలతో కూడినవాడై, వజ్రబాహుః=వజ్రాయుధము బాహువునందు కలవాడు నగుచు, వృత్రమ్=శత్రువును, జఘాన=సంహరించెను. దురః=స్వర్గద్వారములను, వివవార=తెఱచెను.

తాత్పర్యము : 'సమిత్' అను పేరు కల ప్రథమ ప్రయాజ దేవుడైన యగ్నియే యింద్ర స్వరూపుడై ప్రాతఃకాలారంభమున ఆహవనీయముచేత అగ్నిహోత్రాది పూర్వకర్మలను చేయుచు నుంటున్నాడు. ఆ యింద్రుడు ముప్పది ముగ్గురు దేవతలతోఁ గూడినవాడై బాహువునందు వజ్రాయుధమును ధరించి శత్రువును సంహరించెను. మఱియు స్వర్గ ద్వారములను తెఱచెను. పదునొకండు ప్రయాజ ఋక్కులలో నిది ప్రథమ ఋక్కు.

2. మంత్రము : నరాశగ్ంసః ప్రతి శూరో మిమానః । తనూనపాత్పతి యజ్ఞస్య ధామ । గోభిర్వపాన్మధునా సమఞ్జన్ ।

హిరణ్యైశ్చన్ద్రీ యజతి ప్రచేతాః, ఇతి ।

అర్థము : నరాశంసః=ఋత్విజులచే (నరులచే) నంతటను ప్రశంసనీయుడును, శూరః=యుద్ధములందు శూరుడును, మిమానః=శత్రువుల బలపరిమితిని నిర్ణయించువాడును, యజ్ఞస్య=యజ్ఞముయొక్క, ధామ=ఫలభూత స్థానమును, ప్రతిమిమానః=నిర్దేశించువాడును, గోభిః=తన రశ్ములచే, వపావాన్=శరీరపుష్టికలవాడును నగు, తనూనపాత్='తనూనపాత్' అను పేరుకల ద్వితీయ ప్రయాజ దేవుడు (అగ్ని), మధునా=మధురమైన ఘృతముచే, సమఞ్జన్=పురోడాశాది హవిస్సులను మిశ్రమము చేయుచు, హిరణ్యైశ్=తాను భక్తుల కొసఁగిన బంగారములచే, చన్ద్రీ=ఆహ్లాదకారియు, ప్రచేతాః=ప్రకృష్ట జ్ఞానయుక్తుడునై, యజతి=దేవతలను పూజించుచున్నాడు.

తాత్పర్యము : 'తనూనపాత్' అను పేరు కల ద్వితీయ ప్రయాజ దేవుడగు నగ్ని తాను భక్తుల కొసఁగిన బంగారములచే నాహ్లాదమును కలుగఁజేయువాడును, ప్రకృష్ట జ్ఞాన యుక్తుడునై దేవతలను పూజించుచున్నాడు. ఈ

యగ్ని ఋత్విజులచే నంతటను ప్రశంసనీయుఁడు. యుద్ధములందు శూరుఁడు. శత్రువుల బలపరిమితిని నిర్ణయించువాఁడు. యజ్ఞమునకు ఫలమైన స్థానమును నిర్దేశించువాఁడు. ఇంకను తన రశ్ములచే శరీరపుష్టి కలవాఁడు. ఇది ద్వితీయ ఋక్కు.

3. మంత్రము : **ఈడితో దేవైర్హరివాగ్ం అభిష్టిః। అజుహ్వానో హవిషా శర్ధమానః (ఁ)। పురందరో మఘువాన్వ్రజబాహుః ।**

ఆయాతు యజ్ఞముప నో జుషాణః, ఇతి ।

అర్థము : దేవైః=దేవతలచే, ఈడితః=స్తుతింపఁబడిన తృతీయ ప్రయాజ దేవుఁడు, హరివాన్=హరి నామకములైన యశ్వములతోఁ గూడినవాఁడును, అభిష్టిః=అంతటను చేయఁబడుచున్న యాగము కలవాఁడును, అజుహ్వానః= సంగ్రామమునందు ప్రతిభటుల నాహ్వానించువాఁడును, హవిషా=మాచే హోమము చేయఁబడిన హవిస్సుచే, శర్ధమానః=అధిక ఫలమును పొందువాఁడును, పురందరః=శత్రు పురములను ఖద్దలుచేయు వాఁడును, మఘువాన్=ధనవంతుఁడును, వ్రజబాహుః=వజ్రాయుధము బాహువునందు కలవాఁడును నై, జుషాణః=ప్రీతుఁడగుచు, నః=మాయొక్క, యజ్ఞముప=యజ్ఞ సమీపమునందే, ఆయాతు=వచ్చుఁగాక.

తాత్పర్యము : తృతీయ ప్రయాజ దేవుఁ డింద్రాభిన్నుఁ డగుటవలన దేవతలచే స్తుతింపఁబడినవాఁడు. 'హరివాన్' ఇత్యాది విశేషణ విశిష్టుఁడైన యట్టి యగ్ని సంప్రీతుఁ డగుచు మా యజ్ఞముయొక్క సమీపమునందే వచ్చుఁగాక. ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము : **జుషాణో బర్హిర్హరివాన్న ఇన్ద్రః ।ప్రాచీనగ్ం సీదత్ప్రదిశా పృథివ్యాః ।ఉరువ్యచాః ప్రథమానగ్ం స్యోనమ్।**

ఆదిత్యైర్యక్తం వసుభిః సజోషాః, ఇతి ।

అర్థము : ఇన్ద్రః=ఇంద్ర స్వరూపుఁడైన, బర్హిః=బర్హిర్నామకుఁడైన చతుర్థ ప్రయాజ దేవుఁడు, హరివాన్=హరి నామకములైన యశ్వములతోఁ గూడినవాఁడును, జుషాణః=ప్రీతియుక్తుఁడు నగుచు, పృథివ్యాః=పృథివి సంబంధియైన, ప్రదిశా=ప్రకృష్టమైన పూర్వ (తూర్పు) దిక్కుతోఁ గూడిన, ప్రాచీనమ్=ఆహవనీయ స్థానమును, సీదత్=పొందుఁగాక. ఆదిత్యైర్యః=ఆదిత్యులతోను, వసుభిః=వసువులతోను, సజోషాః=సమాన ప్రీతి కలవాఁడగు, సః=ఆ బర్హిర్నామక చతుర్థ ప్రయాజ దేవుఁడు, ఉరువ్యచాః=అత్యంతము వ్యాప్తుఁ డగుచు, ప్రథమానమ్=విస్తృతమును, స్యోనమ్=సుఖకరమును, అక్తమ్=స్వాదువునైన, హవిః=హవిస్సును, ప్రాహ్యోతు=పొందుఁగాక.

తాత్పర్యము : ఇంద్ర స్వరూపుఁడైన బర్హిర్నామక చతుర్థ ప్రయాజ దేవుఁడు, అశ్వయుక్తుఁడు, ప్రీతియుక్తుఁడు నగుచు భూసంబంధియైన ప్రకృష్టమైన ప్రాగ్దిక్కునందలి ఆహవనీయస్థానమును పొందుఁగాక. ద్వాదశాదిత్యులతోను, అష్టవసువులతోను సమానప్రీతి కల యా ప్రయాజ దేవుఁ డత్యంత వ్యాప్తి కలవాఁ డగుచు విస్తృతమును, సుఖకరమును, స్వాదువునగు హవిస్సును పొందుఁగాక. ఇది చతుర్థ ఋక్కు.

5. మంత్రము : **ఇన్ద్రం దురః కవయో ధావమానాః । వృషాణం యన్తు జనయః సుపత్నీః । ద్వారో దేవీరభితో విశ్రయన్తామ్। సువీరా వీరం ప్రథమానా మహోభిః (౨), ఇతి ।**

అర్థము : దురః=మహావకాశము కలవారును (ఛిద్ర భూయిష్ఠులును), కవయ్యుః=కవాటవతులును, ధావమానాః=ప్రవేశ నిర్గమన రూప గతిమతులును (శుద్ధమతులును), జనయుః=యజ్ఞములను పుట్టించువారును, సుపత్నీః=బాగుగ పాలించువారును నగు, ద్వారుః దేవ్యుః=ద్వార్ శబ్దాభిధేయులైన పంచమ ప్రయాజ దేవునియొక్క స్త్రీమూర్తులైన దేవతలు, వృషాణమ్=కామములను వర్షించునట్టి (కోరికల నొసఁగునట్టి), ఇన్ద్రమ్=ఇంద్రుని, యన్తు=పొందుదురు గాక. (అపి చ=మఱియు,) సువీరాుః=శోభన వీరపురుషాధిష్ఠితులును, మహోభిః=కీర్తులచే, ప్రథమానాుః=లోకములందు ప్రఖ్యాతులును నగు, తాుః=ఆ దేవతలు, వీరమ్=యుద్ధములందు శూరుఁడైన, ఇన్ద్రమ్=ఇంద్రుని, విశ్రయన్తామ్=విశేషముగ సేవింతురు గాక.

తాత్పర్యము : పంచమ ప్రయాజ దేవునియొక్క స్త్రీమూర్తులైన దేవతలు కోరికల నొసఁగునట్టి యింద్రుని పొంది విశేషముగ సేవింతురు గాక. ఆ దేవతలు ద్వార్ శబ్దాభిధేయులు. మఱియు 'దురుః' ఇత్యాది విశేషణ విశిష్టులు. ఇది పంచమ ఋక్కు.

6. మంత్రము : **ఉషాసా నక్తా బృహతీ బృహన్తమ్ । పయస్వతీ సుదుఘే శూరమిన్ద్రమ్ । పేశస్వతీ తన్తునా సంవ్యయన్తీ। దేవానాం దేవం యజతుః సురుక్మే, ఇతి ।**

అర్థము : బృహతీ=గొప్పవారును, పయస్వతీ=క్షీరవతులును, సుదుఘే=సుఖముగ దోహనము చేయుటకు శక్యులును, పేశస్వతీ=రూపవతులును, తన్తునా సంవ్యయన్తీ=వస్త్రముచేతనే అలంకరించుకొనువారును, సురుక్మే= శోభనములైన ఆభరణములు కలవారును నగు, ఉషాసా నక్తా=ఉషశ్శబ్ద నక్త శబ్దములచే, అభిధేయులైన షష్ఠ ప్రయాజ దేవునియొక్క యిద్దఱు స్త్రీమూర్తి దేవతలు, బృహన్తమ్=గొప్పవాఁడును, శూరమ్= యుద్ధములందు శూరుఁడును, దేవానాం దేవమ్=దేవతలకుఁ గూడ స్వామియునగు, ఇన్ద్రమ్=ఇంద్రుని, యజతుుః= పూజించుచున్నారు.

తాత్పర్యము : ఉషశ్శబ్ద నక్త శబ్దాభిధేయులైన స్త్రీమూర్తి దేవత లిద్దఱు షష్ఠ ప్రయాజ దేవ సంబంధినులు. ఆ స్త్రీదేవత లుభయులు బృహతీత్యాది విశేషణ విశిష్టులు. ఆ యుభయులు 'బృహన్త' మిత్యాది విశేషణ విశిష్టుఁడైన యింద్రుని పూజించుచున్నారు. ఇది షష్ఠ ఋక్కు.

7. మంత్రము : **దైవ్యా మిమానా మనసా పురుత్రా హోతారావిన్ద్రం ప్రథమా సువాచా । మూర్ధన్యజ్ఞస్య మధునా దధానా। ప్రాచీనం ఉపోతిర్విషా వృధాతుః, ఇతి ।**

అర్థము : పురుత్రా =బహు స్థానములందు, మనసా మిమానా (మిమానౌ) =తమ చిత్తముచే ఉత్పాదింపఁజేయువారును (శ్రద్ధతో ధ్యానించువారును), ప్రథమా =ముఖ్యులను, సువాచా (చౌ) =శోభన వాక్కులు కలవారును (కల్యాణస్తుతి యుక్తులను), యజ్ఞస్య =యజ్ఞమునకు, మూర్ధన్ =మూర్ధ స్థానీయమైన ఆహవనీయమునందు, ప్రాచీనం జ్యోతిః =ఉత్తమ జ్వాలను, దధానా =ఉత్పాదింపఁజేయువారునునగు, దైవ్యా (వ్యౌ) హోతారౌ =సప్తమ ప్రయాజ దేవుని సంబంధులైన యిద్దఱు పురుష దేవతలు, మధునా =మధురమైన, హవిషా =హవిస్సుచే, ఇన్ద్రమ్ =ఇంద్రుని, వృధాతః =వృద్ధి నొందించుచున్నారు.

తాత్పర్యము : సప్తమ ప్రయాజ దేవుని సంబంధులైన యిద్దఱు పురుష దేవతలు మధురమైన హవిస్సుచే నింద్రుని వృద్ధి నొందించుచున్నారు. ఆ యిద్దఱు పురుష దేవతలు తమ చిత్తముచే నింద్రుని శ్రద్ధగా ధ్యానించువారు . ముఖ్యులు. శోభన వాక్కులు కలవారు. మంగళకరముగ స్తుతి చేయువారు. యజ్ఞమునకు మూర్ధ స్థానీయమైన ఆహవనీయమునందు ఉత్తమ జ్వాలను పుట్టించుచుండువారు. ఇది సప్తమ ఋక్కు.

8. మంత్రము : తిస్రో దేవీర్హవిషా వర్ధమానాः । ఇన్ద్రం జుషాణా వృషణం న పత్నీः (౩) । అచ్ఛిన్నం తన్తుం పయసా సరస్వతీ । ఇడా దేవీ భారతీ విశ్వతూర్తిः (౨), ఇతి ।

అర్థము : సరస్వతి ఇడా భారతీ =సరస్వతి, ఇడ, భారతియను, తిస్రః =అష్టమ ప్రయాజ దేవునియొక్క ముగ్గురు స్త్రీ దేవతలు, అచ్ఛిన్నం తన్తుమ్ =అవిచ్ఛిన్నమైన పుత్ర పౌత్రాది సంఘమును విస్తరింపఁజేయుచున్న, ఇన్ద్రమ్ =ఇంద్రుని, పయసా =క్షీరసదృశమైన, హవిషా =హవిస్సుచే, వర్ధమానాः =వృద్ధినొందుచున్నవారగుచు, వృషణం న పత్నీः =పత్నులు సేచనము చేయుచున్న పురుషునివలె, జుషాణాः =సేవించుచున్నవారై, వర్తన్తే =ఉంటున్నారు. సేచనము =చల్లుట, తడుపుట. భారతీ =భారతి యను స్త్రీ దేవత, దేవీ =ప్రకాశించునట్టిది. విశ్వతూర్తిः =స్వేచ్ఛగా బహు శరీరములను గ్రహించినది.

తాత్పర్యము : సరస్వతి, ఇడ, భారతి యను ముగ్గురు స్త్రీదేవత లష్టమ ప్రయాజ దేవునకు సంబంధించినవారు, హవిస్సుచే వృద్ధి నొందువారును. అందు భారతి ప్రకాశించునట్టిది. మఱియు స్వేచ్ఛగా బహు శరీరములను గ్రహించునది. ఆ ముగ్గురు స్త్రీదేవతలు సేచకుఁడైన పురుషుని పత్నులు సేవించువిధముగ అవిచ్ఛిన్నమైన పుత్ర పౌత్రాది సంఘమును విస్తరింపఁజేయునట్టి యింద్రుని సేవించుచున్నారు. ఇది అష్టమ ఋక్కు.

9. మంత్రము : త్వష్టా దధదిన్ద్రాయ శుష్మమ్ । అపాకో Kచిష్టుర్యశసే పురూణి । వృషా యజన్వృషణం భూరిరేతాः । మూర్ధన్యజ్ఞస్య సమనక్తు దేవాన్, ఇతి ।

అర్థము : అపాకः =బాలుఁడు కానివాఁడును, యశసే =యశస్సుకొఱకు, పురూణి =అనేక కార్యములను, అచిష్టుः =సంపాదించిన వాఁడును, వృషా =స్వయముగ సేచన సమర్థుఁడును, భూరిరేతాः =బహు సంతాన బీజమైన రేతస్సు కలవాఁడునునగు, త్వష్టా =త్వష్ట నామకుఁడైన నవమ ప్రయాజ దేవుఁడు, ఇన్ద్రాయ =ఇంద్రునికొఱకు, శుష్మమ్ =బలమును, దధత్ =సంపాదించుఁగాక. వృషణమ్ =సేచన సమర్థుఁడైన యింద్రుని,

యజన్ (తు)=పూజించుcగాక. యజ్ఞస్య=యజ్ఞమునకు మూర్ధ స్థానీయమైన ఆహవనీయమునందు, దేవాన్=దేవతలను గూర్చి (దేవతలకు), సమనక్తు=బాగుగ హవిస్సును పొందించుcగాక.

తాత్పర్యము : అపాకేత్యాది విశేషణ విశిష్టుడైన త్వష్ట్ర నామక నవమ ప్రయాజ దేవుc డింద్రునకై బలమును సంపాదించుcగాక. సేచన సమర్థుడైన యా నవమ ప్రయాజ దేవుc డింద్రుని పూజించుcగాక. మఱియు నతడు యజ్ఞమునకు మూర్ధస్థానీయమైన ఆహవనీయమునందు దేవతలకు హవిస్సును పొందించుcగాక (హోమము చేయుcగాక). ఇది నవమ ఋక్కు.

10. మంత్రము :**వనస్పతి రవసృష్టో న పాశైః । త్మన్యా సమఞ్జన్పర్యమితా న దేవః । ఇన్ద్రస్య హవ్యైర్జఠరం పృణానః ।**

స్వదాతి హవ్యం మధునా ఘృతేన, ఇతి ।

అర్థము : వనస్పతిః=వనస్పతి నామకుడైన దశమ ప్రయాజ దేవుడు, శమితా నదేవః=విశసనమందు స్వతంత్రుడైన విశసనకర్తవలె, త్మన్యా సమఞ్జన్=స్వయముగనే బాగుగ వెళ్లుచును (స్వతంత్రుడగుచును), హవ్యైః=హవిస్సులచే, ఇన్ద్రస్య=ఇంద్రునియొక్క, జఠరమ్=ఉదరమును, పృణానః=పూరించుచును, పాశైః అవసృష్టః న=పాశములచే విడువcబడిన పురుషునివలె, మధునా=మధురమైన, ఘృతేన=ఆజ్యముచే, హవ్యమ్=హవిస్సును, స్వదాతి=స్వాదువుగాc జేయుచున్నాడు.

తాత్పర్యము : కారాగృహమునందు బంధింపcబడిన పురుషుడు పాశములచే విముక్తుడై స్వ గృహమునందు స్వేచ్ఛగా వ్యాపారము చేసికొనువిధముగ స్వతంత్రముగనే బాగుగc బోవుచును (స్వతంత్రుc డగుచును), హవిస్సులచే నింద్రుని యుదరమును పూరించుచును, మధురమైన ఘృతముచే హవిస్సును స్వాదువుగాc జేయుచున్నాడు. ఈ విషయమున 'పాశైః అవసృష్టః న' అనునది దృష్టాంతము. స్వాతంత్ర్యమునందు 'శమితా నదేవః' అనునది దృష్టాంతము. ఇది దశమ ఋక్కు.

11. మంత్రము :**స్తోకానామిన్ద్రం ప్రతి శూర ఇన్ద్రః । వృషాయమాణో వృషభస్తురాషాట్ । ఘృతప్రుషా మధునా**

హవ్యమున్దన్ । మూర్ధన్యజ్ఞస్య జుషతాగ్ం స్వాహా (౪), ఇతి ।

శర్ధమానో మహోభిః పత్నీర్ఘృతేన చత్వారి చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే అష్టమోऽనువాకః ॥౮ ॥

అర్థము : స్తోకానామ్ ఇన్ద్రం ప్రతి=హవిర్లేశముల యొక్క అల్పాంశమును గూర్చి, శూరః=శూరుడును, వృషాయమాణః =వృషభమువలె నాచరించువాడును, వృషభః=కోరికలను వర్షించువాడును, తురాషాట్=శీఘ్రముగ శత్రువుల నభిభవించువాడునగు, ఇన్ద్రః=ఇంద్ర నామకుడైన సర్వ ప్రయాజ సాధారణ దేవుడు, ఘృతప్రుషా = నేతితోcగూడిన, మధునా=మధుర రసముచే, హవ్యమ్=పురోడాశాది రూప హవిస్సును,

ఉన్దన్ = ద్రవముగాc జేయుచు, యజ్ఞస్య =యజ్ఞమునకు, మూర్ధన్ =మూర్ధస్థానీయమైన ఆహవనీయమునందు, స్వాహా =హుతమైన హవిస్సును భుజించుcగాక లేదా త్రాగుcగాక.

తాత్పర్యము : ఈ మంత్రమునందలి యింద్ర శబ్దము సర్వ ప్రయాజ సాధారణ దేవతా వాచి. అట్టి యింద్రుcడు ఘృతముతోc గూడిన మధుర రసముచే పురోడాశాది రూపమైన హవిస్సును ద్రవముగాc జేయుచు యజ్ఞమునకు మూర్ధస్థానీయమైన ఆహవనీయమందు హుతమైన హవిస్సును త్రాగుcగాక. ఈ యింద్రుcడు హవిర్లేశములలో నతి స్వల్పాంశమును గూడ నాదరించుటలో శూరుcడు. అత్యల్ప హవిర్లేశమైనను తిరస్కరించువాcడు కాcడని యర్థము. వృషభము గోవులయందు బహుపత్సముల నుత్పాదింపcజేయువిధముగ నీ యింద్రుcడు బహు ప్రజోత్పాదకుcడు. మఱియు కోరికల నొసcగువాcడు. ఇది యేకాదశ ఋక్కు. పురోరుక్కు లనెడి పేరు గల యీ పదునొకండు ఋక్కులు ప్రయాజలకు యాజ్యలని, ఆప్రియవు లనియు వ్యవహరించcబడుచున్నవి. హవిష్ప్రక్షేపమునకంటె పూర్వము పఠించcబడుటవలన పురోరుక్కు లైనవి. ఈ (డ) జ్యన్తే ప్రయాజాః ఆభిరితి యాజ్యాః. ఈ ఋక్కులచే ప్రయాజ దేవతలు స్తుతింపcబడుచున్నారు, పూజింపcబడుచున్నారని యాజ్య శబ్దమునకు వ్యుత్పత్త్యర్థము. ఆ =సర్వతః ప్రీణయన్తీతి ఆప్రియాః. ఈ ఋక్కులు దేవతల నంతటను తృప్తిపఱచుచున్నవని ఆప్రియ శబ్దమునకు వ్యుత్పత్త్యర్థము.

అష్టమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే
నవమోఽనువాకః

1. మంత్రము : **ఆ చర్షణి ప్రా వివేష యన్మా, ఇతి ।**

అవతారిక: అష్టమానువాకమునందు ప్రయాజ యాజ్యలు (ప్రైష మంత్రములు) అభిహితము లైనవి. ఇక ఈ నవమానువాకమునందు ఇంద్ర దేవతాక పశువుయొక్క వపా పురోడాశ హవిస్సులకు రెండేసి యాజ్యా పురోనువాక్యలు క్రమముగ జెప్పబడుచున్నవి.

వివరణము: ''ఆచర్షణి ప్రా వృషభో జనానామ్'' అనునది పురోనువాక్య. అది ''జుష్టీ నరః'' అనుచోట వ్యాఖ్యానించబడినది. ''వివేష యన్మా ధిషణా'' అనునది యాజ్య. అది ''ఇన్ద్రం వో విశ్వతస్పరి'' అనుచోట వ్యాఖ్యానించబడినది. ఇచట వపా మంత్రములకు రెండింటికి ప్రతీకములు చూపబడినవి.

2. మంత్రము : **తగ్ం సధ్రీచీఃఇతి ।**

వివరణము: ''తగ్ం సధ్రీచీరూతయో వృష్ణియాని'' అను పురోనువాక్య ''వృషాసో అంశుః'' అనుచోట వ్యాఖ్యానించబడినది. ఇచట పురోడాశమందు పురోనువాక్యయొక్క ప్రతీకము చూపబడినది.

3. మంత్రము : **సత్యమిత్తన్న త్వావాగ్ం అన్యో అస్తి । ఇన్ద్ర దేవో న మర్త్యో జ్యాయాన్। అహన్నహిం పరిశయానమర్ణః ।**

అవాసృజో ఽపో అచ్చా సముద్రమ్, ఇతి ।

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రుడా!, అన్యః దేవః=నీకంటె నితరుడైన దేవుడు కాని, మర్త్యః=మానవుడు కాని, త్వావాన్=నీతో సమానుడు, నాస్తి=లేడు. జ్యాయాన్=నీకంటె నధికుడును, న=లేడు. తత్=ఆ మాట, సత్యమిత్=సత్యమే. అర్ణః (ర్ణమ్)=ఉదకము నుద్దేశించి, (త్వమ్=నీవు,) పరిశయానమ్=అంతటను వ్యాపించియున్న, అహిమ్=మేఘమును, అహన్=కొట్టితివి. (తతః=అందువలన,) సముద్రమ్ అచ్చా=సముద్రాభిముఖముగ, అపః=జలములను, అవాసృజః=అవాఙ్ముఖముగ సృష్టించినవాడవైతివి.

తాత్పర్యము : ఓ యింద్రుడా! నీకంటె నితరదేవుడు కాని, మర్త్యుడు కాని నీకు సమానుడు లేడు. నీకంటె నధికుడును లేడు. ఈ మాట సత్యమే. ఉదకము నుద్దేశించి నీవు అంతటను వ్యాపించియున్న మేఘమును భేదించి జలమును వర్షింపజేయుచున్నావు. అందువలన సముద్రాభిముఖముగ జలముల నవాఙ్ముఖముగ సృష్టించిన వాడవైతివి. పూర్వోక్త హవిస్సునందే యిది యాజ్య.

4. మంత్రము : **ప్రససాహిషే పురుహూతగ్ం శత్రూన్ । జ్యేష్ఠస్తే శుష్మ ఇహ రాతిరస్తు । ఇన్ద్రా ఽభర దక్షిణేనా**

వసూని । పతిః సిన్ధూనామసి రేవతీనామ్, ఇతి ।

అర్థము : హే పురుహూత! = బహు యజ్ఞములం దాహ్వానింపఁబడుచున్న యో యింద్రుఁడా!, శత్రూన్ = శత్రువులను, ప్రససాహిషే = ప్రకర్షముగ నభిభవించినవాఁడ వగుచున్నావు. తే = నీయొక్క, శుష్మః = బలము, జ్యేష్ఠః = అత్యంత ప్రవృద్ధము. ఇహ = ఈ కర్మయందు, రాతిః = నీ ధనము, అస్తు = ఉండుఁగాక. హే ఇన్ద్ర! = ఓ యింద్రా!, దక్షిణేన = కుడిచేతితో, వసూని = ధనములను, ఆభర = తెమ్ము. (త్వం తు = నీవైతే,) రేవతీనామ్ = ధన యుక్తములైన సంపదలకు, సిన్ధూనామ్ = రత్నాధారములైన సముద్రములకు, పతిః = పాలకుఁడవు, అసి = అగుచున్నావు.

తాత్పర్యము : బహు యజ్ఞములం దాహ్వానింపఁబడుచున్న యో యింద్రా! నీవు శత్రువులను ప్రకర్షముగ నభిభవించుచున్నావు (తిరస్కరించుచున్నావు). నీ బల మత్యంత ప్రవృద్ధ మైనది. ఈ కర్మయందు నీ ధన ముండుఁగాక. ఓ యింద్రా! కుడిచేతితో ధనములను తెమ్ము. నీవు మాత్రము ధనయుక్తములైన సంపదలకు, రత్నాధారములైన సముద్రములకును పాలకుఁడవు. పూర్వోక్త హవిస్సునకే యిది పురోనువాక్య.

5. మంత్రము : స శేవృధమధిధా ద్యుమ్నమస్మే । మహిక్షత్రం జనాషాడిన్ద్ర తవ్యమ్ । రక్షా చ నో మఘోనః పాహి సూరీన్ । రాయే చ నః స్వపత్యా ఇషే ధాః (౧), ఇతి ।

రేవతీనాం చత్వారి చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే నవమో ఽనువాకః ॥ ౯ ॥

అర్థము : హే ఇన్ద్ర! = ఓ యింద్రా!, సః (త్వమ్) = ఆ నీవు, శేవృధమ్ = సుఖవర్ధకమైన, ద్యుమ్నమ్ = ధనమును, అస్మే = మాయందు, అధిధాః = అధికముగ సంపాదించుము. జనాషాట్ = విరోధి జనుల నభిభవించునట్టి, తవ్యం క్షత్రమ్ = నీదియైన బలమును, మహి = వహించుచు, నః = మమ్ము, మఘోనః = ధనవంతులనుగా, కృత్వా = చేసి, రక్షా (క్ష) = రక్షించుము. చ = మఱియు, సూరీన్ = విద్వాంసులనుగా, కృత్వా = చేసి, పాహి = రక్షించుము. నః = మమ్ము, రాయే = ధనముకొఱకు, స్వపత్యై = శోభన సంతానముకొఱకు, ఇషే చ = అన్నము కొఱకును, ధాః = ధరింపఁజేయుము (మాకు ధనముల నొసఁగుము).

తాత్పర్యము : ఓ యింద్రా! సుఖవర్ధకమైన ధనమును మాయం దధికముగ సంపాదించుము. విరోధి జనుల నభిభవించునట్టి నీ బలమును వహించుచు మమ్ము ధనవంతులను గాను, విద్వాంసులను గాను చేసి రక్షించుము. మమ్ము ధనముకొఱకు, శోభన సంతానముకొఱకు, అన్నముకొఱకును స్థాపించుము (మాకు ధనాదుల నొసఁగుము). ఇది పూర్వోక్త హవిస్సునందే యాజ్యానువాక్య.

నవమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే

దశమోఽనువాకః

1. మంత్రము : దేవం బర్హిరిన్ద్రగ్ం సుదేవం దేవైః । వీరవత్తీర్ణం వేద్యా మవర్ధయత్ । వస్తోర్వృతం ప్రాక్తోర్భృతమ్ ।

రాయా బర్హిష్మతోకత్యగాత్ । వసువనే వసుధేయస్య వేతు యజ, ఇతి ।

అవతారిక: నవమానువాకమునందు వపాది హవిస్సులకు యాజ్యానువాక్యలు చెప్పఁబడినవి. ఈ దశమానువాకము నందు అనూయాజలకు పదునొకండు మైత్రావరుణ ప్రైష మంత్రము లభిహితము లగుచున్నవి.

అర్థము : సుదేవమ్=యోగ్యులైన దేవతలు కలిగినదియు, దేవైః=దేవసదృశులైన ఋత్విజులచే, వేద్యామ్=వేదియందు, స్తీర్ణమ్=పఱుచఁబడినదియు, వీరవత్=వీరుఁడైన (కర్మశూరుఁడైన) యజమానుఁడు కలిగినదియు, వస్తోఃవృతమ్=అహస్సునందు సంపాదింపఁబడినదియు, అక్తోఃప్రభృతమ్=రాత్రియందు ప్రకర్షముగ ఉన్నత దేశమునందు స్థాపించఁబడినదియు నగు, బర్హిః=దర్భాభిమాని ప్రథమానూయాజ దేవతా స్వరూపము, ఇన్ద్రం దేవమ్=ఇంద్ర దేవుని, అవర్ధయత్=వృద్ధి నొందించెను. (తాదృశః=అటువంటి బర్హిర్దేవుఁడు,) రాయా=ధనముచేత, బర్హిష్మతః=బర్హిస్సు కలిగియున్న యితర యాగములను, అత్యగాత్=అతిక్రమించి వెళ్లెను. (ఇతర యాగములకంటె నధికము నొసఁగెనని యర్థము.) వసుధేయస్య=ధనమే సంపాదనీయముగాఁ గల కుబేరునియొక్క, వసువనే=ధనదాన నిమిత్తము, (అతని ధనమును మా కొసఁగుటకై యని యర్థము.) వేతు=బర్హిర్దేవుఁ డాజ్యమును త్రాగుఁగాక. హే హోతః!=ఓ హోతా!, తదర్థమ్=అందుకొఱకు,) యజ=యాజ్యను పఠించుము.

తాత్పర్యము : సుదేవేత్యాది విశేషణ విశిష్టఁడైన దర్భాభిమాని ప్రథమానూయాజ దేవుఁ డింద్రుని వృద్ధి నొందించెను. ఆ బర్హిర్దేవుఁ డితర యాగములకంటె నధికముగ ధనము నొసఁగెను. ధనమే సంపాదనీయముగాఁ గల కుబేరుఁడు తన ధనమును మా కొసఁగుటకై బర్హిర్దేవుఁ డాజ్యమును త్రాగుఁ గాక. ఓ హోతా! అందుకొఱకు యాజ్యను పఠించుము. ఇది ప్రథమ ప్రైష మంత్రము.

2. మంత్రము : దేవీర్ద్వార ఇన్ద్రగ్ంసంఘాతే । విడ్వీర్యామన్నవర్ధయన్ । ఆ వత్సేన తరుణేన కుమారేణ చ మీవితా

అపార్వాణమ్ । రేణుకకాటం నుదన్తామ్ । వసువనే వసుధేయస్య వియన్తు యజ్ఞ (ం), ఇతి ।

అర్థము : ద్వారః దేవీ (వ్యః)=ద్వారాభిమానులైన ద్వితీయానూయాజదేవతలు, సంఘాతే=కవాట ద్వయ మేళనమునందు, విడ్వీః=దృఢశక్తి లగుచు, ఆ వత్సేన=అత్యంత బాలునితో సహితుఁడును, ఆ తరుణేన=తరుణునితో సహితుఁడును, ఆ కుమారేణ చ=కుమారునితో సహితుఁడునైన, ఇన్ద్రమ్=ఇంద్రుని, యామన్=నియమరూప యాగమునందు, అవర్ధయన్=వృద్ధి నొందించిరి. (కించ=మఱియు, ఏతాఃఈ ద్వారదేవతలు,) మీవితాఃస్థాల్యమును పొందినవారగుచు, అర్వాణమ్=దుర్దాంతమైన యశ్వము వంటిదైన,

రేణుకకాటమ్=స్వేచ్ఛగా సంచరించునట్టి రాక్షసాదికమును, అపనుదన్తామ్=తొలగింతురుగాక. వసుధేయస్య వసువనే=కుబేరునియొక్క ధనదాన నిమిత్తము, వియన్తు=ఆ ద్వార్దేవత లాజ్యమును త్రాగుదురు గాక. తదర్థమ్=అందుకొఱకు, హే హోతః!=ఓ హోతా!, యజ=యాజ్యమును పఠించుము.

తాత్పర్యము : ద్వితీయానూయాజ దేవతలు స్త్రీమూర్తులు. ఆ ద్వార్దేవతలు ద్వారాభిమాను లగుటవలన కవాటద్వయ మేళనమునందు (తలుపులను మూయుటయందు) దృఢశక్తులు. వారు వత్స తరుణ కుమార రూప సర్వాపత్యములతోడను కూడిన యింద్రుని నియమ రూప యాగమునందు వృద్ధి నొందింతురు గాక. వత్సఃఅత్యంత బాలుడు. తరుణఃయువకుడు. కుమారఃవత్స తరుణుల మధ్యమున నుండువాడు. ఆకారము కృత్స్నవాచి. మఱియు నీ ద్వార్దేవతలు బలాధిక్యముచే స్థాల్యమును (లావును) పొందినవారగుచు రమణశీలమైన లింగము కల రాక్షసాదికమును తొలగింతురు గాక. దుర్దాంతమైన యశ్వము విషయ వ్యసనముచే ఎచ్చోటనైన ఆడు గుఱ్ఱము నెక్కుచుండును. అటువంటి స్వైరచారియైన రాక్షసాదికము నని యర్థము. ఇచట 'అర్వన్' శబ్దము దృష్టాంతార్థము. ఆ దేవతలు కుబేరునియొక్క ధనదాన నిమిత్త మాజ్యమును త్రాగుదురు గాక. అందుకై యో హోతా! యాజ్యను పఠించుము. ఇది ద్వితీయ మంత్రము.

3. మంత్రము : **దేవీ ఉషాసా నక్తా । ఇన్ద్రం యజ్ఞే ప్రయతహ్వేతామ్ । దైవీర్విశః ప్రాయాసిష్టామ్ । సుప్రీతే సుధితే అభూతామ్ । వసువనే వసుధేయస్య వీతాం యజ, ఇతి ।**

అర్థము : ఉషాసా నక్తా=ఉషాసా నక్త శబ్దవాచ్యులు, అహోరాత్రాభిమానులునైన, దేవీ=తృతీయానూయాజ దేవతలు, ప్రయతి=ప్రకర్షముగ నుంటున్న, యజ్ఞే=యజ్ఞమునందు, ఇన్ద్రమ్=ఇంద్రునిc గూర్చి (ఇంద్రునకు), అహ్వేతామ్=ఆహ్వానము చేసిరి. దైవీఃవిశఃదేవసంబంధులైన ప్రజలను, ప్రాయాసిష్టామ్=ప్రకర్షముగ పొందించిరి. స్వయం చ=స్వయముగc గూడ, సుప్రీతే=అత్యంత సంతుష్టులు, సుధితే=సుఖప్రాప్తి యుక్తులును, అభూతామ్=అయిరి. వసుధేయస్య, వసువనే, వీతామ్. హే హోత! తదర్థమ్, యజ. (ఈ పదముల కర్థము 1, 2 మంత్రముల వ్యాఖ్యానమున వ్రాయcబడినది. 'వీతామ్' ఇది ద్వివచనాంతము.)

తాత్పర్యము : ఉషాసా నక్తశబ్ద వాచ్యులైన తృతీయానూయాజదేవత లిద్దఱు ప్రకర్షముగ జరుగుచున్న యజ్ఞమునం దింద్రు నాహ్వానించిరి. వారు దేవ సంబంధులైన ప్రజలను ప్రకర్షముగ పొందించిరి. వారు స్వయముగ నత్యంత సంతుష్టులు, సుఖప్రాప్తియుక్తులునైరి. కుబేరునియొక్క ధనదాన నిమిత్త మా దేవత లాజ్యమును త్రాగుదురు గాక.అందుకై యో హోతా! యాజ్యను పఠించుము. ఇది తృతీయ మంత్రము.

4. మంత్రము : **దేవీ జోష్ట్రీ వసుధితీ । దేవమిన్ద్రం మవర్ధతామ్ । అయావ్యన్యా కఘూ ద్వేషాగ్ంసి । ఆ కన్యా కవాక్షీ ద్వసువార్యాణి । యజమానాయ శిక్షితే (ఎ) । వసువనే వసుధేయస్య వీతాం యజ, ఇతి ।**

అర్థము : వసుధితీ=సుఖప్రాప్తి యుక్తులైన, జోష్ట్రీ దేవీ=జోష్ట్రీ శబ్దవాచ్య స్త్రీ మూర్తులైన చతుర్థానూయాజ దేవత లిద్దఱు, ఇన్ద్రం దేవమ్=ఇంద్ర దేవుని, అవర్ధతామ్=వృద్ధి నొందించిరి. అన్యా=ఆ యుభయులలో నొక దేవత, ద్వేషాంసి=ద్వేషింపఁదగిన, అఘా (ని)=పాపములను, అయావి=మానుండి వేఱుచేసినది. అన్యా=మఱియొక దేవత, వార్యాణి=వరణీయములైన, వసు (వసూని)=ధనములను, యజమానాయ=యజమానునికొఱకు, అవాక్షీత్=అంతటను పొందించినది. తే=ఆ దేవతలు, శిక్షితే=కుశలురు. వసుధేయస్య, వసువనే వీతామ్. తదర్థమ్, హే హోతః!, యజ. అర్థము పూర్వవత్తు.

తాత్పర్యము : జోష్ట్రీ శబ్ద వాచ్యులైన స్త్రీ మూర్తు లిద్దరు చతుర్థానూయాజ దేవతలు. వా రుభయు లింద్రుని వృద్ధి నొందించిరి. ఆ యనూయాజ దేవతలలో నొకర్తె ద్వేషింపఁదగిన పాపములను మానుండి వేఱుచేసినది. మఱియొకదేవత కోరఁదగిన ధనములను యజమానున కొసఁగినది. వారు నేర్పరులు. శేషము పూర్వవత్తు.

5. మంత్రము : దేవీ ఊర్జాహుతీ దుఘే సుదుఘే । పయసేన్ద్రం మవర్ధతామ్ । ఇషమూర్జ మన్యా కవాక్షీత్ । సగ్ధిగ్ం సపీతి మన్యా । నవేన పూర్వం దయమానే ।పురాణేన నవమ్ । అధాతా మూర్జ మూర్జాహుతీ వసు వార్యాణి । యజమానాయ శిక్షితే । వసువనే వసుధేయస్య వీతాం యజ (౩), ఇతి ।

అర్థము : దుఘే=అపేక్షిత ఫలము నొసఁగువారును, సుదుఘే=బాగుగ ఫలము నొసఁగుటకై శక్యులునగు, ఊర్జాహుతీ= ఊర్జాహుతి శబ్దవాచ్య స్త్రీ మూర్తులైన, దేవీ=పంచమానూయాజ దేవత లిద్దఱు, పయసా=క్షీరవికారమైన హవిస్సుచే, ఇన్ద్రమ్=ఇంద్రుని, అవర్ధతామ్=వృద్ధి నొందించిరి. అన్యా=వారిలో నొక దేవత, ఇషమ్= అన్నమును, ఊర్జమ్=రసమును, అవాక్షీత్=పొందించినది. అన్యా=మఱియొక దేవత, సగ్ధిమ్= సహభోజనమును, సపీతిమ్=సహపానమును, అవాక్షీత్=తమ యుభయులకు పొందించినది. (తే చ=ఆ యుభయులును,) నవేన=నూతనమైన (ఇప్పుడు చేయఁబడుచున్న) హవిస్సుతోఁ గూడ, పూర్వమ్=పూర్వ మనుష్ఠించఁబడిన హవిస్సును, నవం=నూతన హవిస్సును, పురాణేన=పూర్వ హవిస్సుతోఁ గూడ, దయమానే=రక్షించుచున్నవారై, ఊర్జాహుతీ=ఊర్జాహుతి శబ్ద వాచ్యులైన యా యుభయులు, ఊర్జమ్=క్షీరాది రసమును, అధాతామ్=సంపాదించిరి. 'వసు వార్యాణి' ఇత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము : ఊర్జాహుతి శబ్ద వాచ్యులైన స్త్రీ మూర్తులిద్దఱు పంచమానూయాజ దేవతలు. వా రుభయులు క్షీర వికారమైన హవిస్సుచే నింద్రుని వృద్ధి నొందించిరి. ఆ యుభయ దేవతలలో నొకర్తె అన్నమును, రసమును పొందించినది. మఱియొకర్తె సహభోజనమును, సహపానమును తమ యుభయులకు కల్పించినది. ఆ యుభయులును ఇప్పుడు చేయఁబడుచున్న హవిస్సుతోఁ గూడ పూర్వ మనుష్ఠించఁబడిన హవిస్సును, పూర్వ మనుష్ఠించఁబడిన హవిస్సుతోఁ గూడ ఇప్పు డనుష్ఠించఁబడుచున్న హవిస్సును పాలించుచున్నవారై (హవిర్ద్వయముచే సంతుష్టులైయని యర్థము) ఆ ఊర్జాహుతి దేవతలు క్షీరాది రసమును సంపాదించిరి. శేషము పూర్వవత్తు. ఇది పంచమ మంత్రము.

6. మంత్రము : **దేవా దైవ్యా హోతారా । దేవమిన్ద్ర మవర్ధతామ్ । హతాఘశగ్ంసా వాభర్వాం వసు వార్యాణి ।**

యజమానాయ శిక్షితౌ । వసువనే వసుధేయస్య వీతాం యజ, ఇతి ।

అర్థము : దైవ్యా (వ్యౌ) హోతారా (రౌ)=దైవ్య హోతృ శబ్దవాచ్యములైన షష్ఠానూయాజ దేవుని దేహములు రెండు. హతాఘశంసౌ=అస్మద్విషయ ద్రోహమును కొనియాడునట్టి శత్రువును సంహరించినవారగు, తౌ దేవౌ=ఆ యుభయ దేవతలు, ఇన్ద్రమ్=ఇంద్రుని, అవర్ధతామ్=వృద్ధి నొందించిరి. తాదృశౌ=అటువంటి దేవతలు, శిక్షితౌ=నేర్పరులై, వార్యాణి వసు (వసూని)=కోరఁదగిన ధనములను, యజమానాయ=యజమానుని కొఱకు, ఆభర్వామ్=తెచ్చిరి. శేషము పూర్వవత్తు.

తాత్పర్యము : దైవ్యా హోతృ శబ్ద వాచ్యములైన షష్ఠానూయాజ దేహములు రెండు, మాకు సంబంధించిన ద్రోహమును శంసించునట్టి (కొనియాడునట్టి) మా శత్రువును సంహరించిన ఆ దేహములు గల దేవత లుభయు లింద్రుని వృద్ధి నొందించిరి. అటువంటి దేవత లిద్దఱు వరణీయములైన ధనములను యజమానునకై తెచ్చిరి. శేషము పూర్వవత్తు. ఇది షష్ఠ మంత్రము.

7. మంత్రము : **దేవీన్తిస్రస్తిస్రో దేవీః । పతిమిన్ద్ర మవర్ధయన్ । అస్పృక్షద్భారతీ దివమ్ । రుద్రైర్యజ్ఞగ్ం సరస్వతీ ।**

ఇడా వసుమతీ గృహాన్ (ళ) । వసువనే వసుధేయస్య వియన్తు యజ, ఇతి ।

అర్థము : తిస్రః దేవీః తిస్రః దేవీః=ఇడ, సరస్వతి, భారతి యనెడి సప్తమానూయాజ దేవతలు ముగ్గురు, పతిమ్=పాలకుఁడైన, ఇన్ద్రమ్=ఇంద్రుని, అవర్ధయన్=వృద్ధి నొందించిరి. (తాసామ్=వారిలో,) భారతీ=భారతీ దేవి, దివమ్=స్వర్గమును, అస్పృక్షత్=స్పృశించెను. స్వర్గమునందుంటున్నదని యర్థము. సరస్వతీ=సరస్వతీదేవి, రుద్రైః=దేవతలతో, (సహితా=కూడినదై) యజ్ఞమ్=యజ్ఞమును, అస్పృక్షత్=స్పృశించెను. పాలించెనని యర్థము. ఇడా=ఇడా దేవి, వసుమతీ=ధనముకలదై, గృహాన్=గృహములను, స్పృశత్=స్పృశించెను. (పాలించెను). తాః=ఆ ముగ్గురు దేవతలు, వసుధేయస్య=కుబేరునియొక్క, వసువనే=ధనదాన నిమిత్తము, వియన్తు=ఆజ్యమును త్రాగుఁగాక. తదర్థమ్, హే హోతః!, యజ=అందుకై ఓ హోతా! యాజ్యను పఠించుము.

తాత్పర్యము : స్పష్టము. ఇది సప్తమ మంత్రము. ఈ ముగ్గురు దేవతలకు పరస్పర వియోగ మొకప్పుడును లేదని తెలియఁజేయుటకై ''తిస్రో దేవీః'' అని మఱలఁ జెప్పఁబడినది.

8. మంత్రము : **దేవ ఇన్ద్రో నరాశగ్ంసః । త్రివరూథ స్త్రిబన్ధురః । దేవమిన్ద్ర మవధయత్ । శతేన శితిపృష్ఠానా మాహితః ।**

సహస్రేణ ప్రవర్తతే । మిత్రావరుణోదస్య హోత్రమర్షతః । బృహస్పతిః స్తోత్రమ్ । అశ్వినా కధ్వర్యవమ్ ।

వసువనే వసుధేయస్య వేతు యజ (ఴ), ఇతి ।

అర్థము : త్రివరూథః=మూఁడు విధములైన సేనలు కలవాఁడును, త్రిబన్ధురః=మూఁడు విధములైన ఉన్నతములైన అవనత భావములతోఁగూడినవాఁడును, ఇన్ద్రః=పరమైశ్వర్య యుక్తుఁడునగు, నరాశంసః=నరాశంస నామకుఁడైన అష్టమానూయాజ దేవుఁడు, ఇన్ద్రం దేవమ్=ఇంద్ర దేవుని, అవర్ధయత్=వృద్ధి నొందించెను. సః=ఆ నరాశంస దేవుఁడు, శితిపృష్ఠానామ్=శ్వేత పృష్ఠభాగములు కల గోవులయొక్క, శతేన=శతముతోను, సహస్రేణ = సహస్రముతోను, ఆహితః=అంతటను వ్యాప్తుఁడై, ప్రవర్తతే =ఉంటున్నాఁడు. మిత్రావరుణౌత్=మిత్రావరుణులే, అస్య=ఈ నరాశంసునియొక్క, హోత్రమ్=హోతృత్వమును గూర్చి, అర్షతః=అర్హులగుచున్నారు. బృహస్పతిః=బృహస్పతి, స్తోత్రమ్=స్తోతృత్వమును (ఉద్గాతృత్వమును) గూర్చి, అర్షతి=అర్హుఁడగు చున్నాఁడు. అశ్వినౌ=అశ్వినీ దేవతలు, ఆధ్వర్యవమ్=అధ్వర్యుత్వమును గూర్చి, అర్షతి=అర్హులగు చున్నారు. వసుధేయస్య, వసువనే, నరాశంసః, వేతు.తదర్థమ్, హే హోతః!, యజ. ఈ వాక్యముల కర్థము పూర్వవత్తు.

తాత్పర్యము : అష్టమానూయాజ దేవుఁడు నరాశంస నామకుఁడు. అతఁడు పరమైశ్వర్య యుక్తుఁడు. త్రివిధ సేనా యుక్తుఁడు. (సమీపవర్తినియగు నొకానొక సేన అత్యున్నత యనఁబడును. అంతకంటె బహిర్భూతయైన యొకానొక సేన ఆనత యనఁబడును. అది మధ్యమము. అంతకంటెను బహిర్భూతయైన యొకానొక సేన అత్యంత మానత యనఁబడును. అది యధమము. ఇట్టి మూఁడు విధములైన సేన కలవాఁడని యర్థము.) మఱియు నతఁడు త్రివిధములైన ఉన్నతావనత భావములు కలవాఁడు. అటువంటి నరాశంస దేవుఁడు ప్రసిద్ధుఁడైన యింద్ర దేవుని వృద్ధి నొందించెను. అతని యజ్ఞమునందు హోతృత్వమును వహించుటకై మిత్రావరుణులే యర్హులు. ఉద్గాతృత్వమును వహించుటకై బృహస్పతి యర్హుడు. ఆధ్వర్యవమును వహించుటకై అశ్వినీ దేవత లర్హులు. శేషము పూర్వవత్తు.

9. మంత్రము : దేవ ఇన్ద్రో వనస్పతిః । హిరణ్యపర్ణో మధుశాఖః సుపిప్పలః। దేవమిన్ద్ర మవర్ధయత్ । దివ మగ్రేణా ऽऽప్రాత్। ఆ ऽన్తరిక్షం పృథివీ మదృగ్ంహీత్ । వసువనే వసుధేయస్య వేతు యజ, ఇతి ।

అర్థము : హిరణ్యపర్ణః=సువర్ణమయములైన ఆకులు కలవాఁడును, మధుశాఖః=కోమలములైన కొమ్మలు కలవాఁడును, సుపిప్పలః=శోభనమైన ఫలముతోఁ గూడినవాఁడును, ఇన్ద్రః=పరమైశ్వర్య యుక్తుఁడునగు, వనస్పతిః దేవః=వనస్పతి శబ్ద వాచ్యుఁడైన నవమానూయాజ దేవుఁడు, ఇన్ద్రం దేవమ్=ఇంద్ర దేవుని, అవర్ధయత్=వృద్ధి నొందించెను. దివమ్=ద్యులోకమును, అగ్రేణ=స్వకీయమైన వృక్షాగ్రముచేత, ఆప్రాత్=పూరించెను. అన్తరిక్షమ్=అంతరిక్షమును, (మధ్యమేన=మధ్యభాగముచే,) ఆప్రాత్=పూరించెను. పృథివీమ్=భూమిని, (మూలైః=ప్రేళ్లచేత,) అదృంహీత్=దృఢీకరించెను. వసుధేయస్య, వసువనే, వనస్పతిః, వేతు. తదర్థమ్, హే హోతః!, యజ. అర్థము పూర్వవత్తు.

తాత్పర్యము : నవమానూయాజ దేవుఁడు వనస్పతి శబ్ద వాచ్యుఁడు. పరమైశ్వర్య యోగమువలన ఇంద్ర శబ్దవాచ్యుఁడు కూడ. అతఁడు వృక్షాభిమాని యగుటచే తదాకారముగ నుండుటవలన సువర్ణమయ పత్రములు కలవాఁడు, కోమల శాఖా యుక్తుఁడును, శోభన ఫల యుక్తుఁడు నగుచున్నాఁడు. అట్టి నవమానూయాజ దేవుఁడై న వనస్పతి వృక్షాగ్రముచే ద్యులోకమును, మధ్యభాగముచే నంతరిక్షమును పూరించెను. ప్రేళ్లచే భూమిని దృఢముగాఁ జేసెను. శేషము పూర్వవత్తు. ఇది నవమ మంత్రము.

10. మంత్రము :దేవం బర్హిర్వారితీనామ్ । దేవమిన్ద్ర మవర్ధయత్ । స్వాసస్థ మిన్ద్రేణా ऽకసన్నమ్ । అన్యా బర్హీగ్ంష్యభ్యభూత్ । వసువనే వసుధేయస్య వేతు యజ, ఇతి ।

అర్థము : వారితీనామ్=జలములయొక్క ప్రాప్తులకు, దేవమ్=ద్యోతకుఁడును, ఇన్ద్రేణ=ఇంద్రునితో, స్వాసస్థమ్=శోభనమైన ఆసనమునం దుండుటకు యోగ్యుఁడునగు, బర్హిః=బర్హిర్నామకుఁడైన దశమానూయాజ దేవుఁడు, ఇన్ద్రం దేవమ్=ఇంద్ర దేవుని, అవర్ధయత్=వృద్ధి నొందించెను. ఆసన్నమ్=ఇంద్రునకు సమీపవర్తియై, అన్యా(ని)బర్హీంషి=లౌకికములైన (మంత్రరహితములైన) ఇతరాసనములను, అభ్యభూత్=తిరస్కరించెను. శేషము పూర్వవత్తు.

తాత్పర్యము : దశమానూయాజ దేవుఁడు దర్భాభిమాని, బర్హిశ్శబ్ద వాచ్యుఁడును. అతఁడు ఉదక ప్రాప్తికి ద్యోతఁకుఁడు. అనఁగా దర్భలు మొలవగానే భూమియందు జల మున్నదని యూహింప శక్య మగుచున్నది. మఱియు నతఁడు ఇంద్రునితో శోభనమైన యాసనమం దుండుటకు యోగ్యుఁడు. ఇట్టి బర్హిర్దేవుఁ డింద్ర దేవుని వృద్ధి నొందించెను. ఇంద్రుఁనకు సమీపవర్తియై యా దశమానూయాజ దేవుఁడు మంత్ర రహితములైన యితరాసనములను తిరస్కరించెను. శేషము పూర్వవత్తు. ఇది దశమ మంత్రము.

11. మంత్రము :దేవో అగ్నిః స్విష్టకృత్ । దేవమిన్ద్ర మవర్ధయత్ । స్విష్టం కుర్వన్త్స్విష్టకృత్ । స్విష్టమద్య కరోతు నః । వసువనే వసుధేయస్య వేతు యజ (౬), ఇతి ।

వియన్తు యన్న శిక్షితే శిక్షితే వసువనే వసుధేయస్య వీతాం యజ గృహాన్వేతు యజా భూత్ షట్ చ।

దేవం బర్హిర్దేవీర్ద్వారో దేవీం ఉషాసా నక్తా దేవీ జోష్ట్రీ ఊర్జాహుతీ దేవా దైవ్యా హోతారా శిక్షితౌ దేవీస్తిస్రస్తిస్రో

దేవీః పతిం దేవ ఇన్ద్రో నరాశగ్ంసో దేవ ఇన్ద్రో వనస్పతిర్దేవం బర్హిర్వారితీనాం దేవో అగ్నిః స్విష్టికృద్దేవమ్।

వేతు వియన్తు చతుర్వీతామేకో వియన్తు చతుర్వేతు । అవర్ధయ దవర్ధయ

న్నిరవర్ధతామేకో ऽవర్ధయన్యతు రవర్ధయత్ । వస్తోరా వత్సేన దైవీరయావీషగ్ం హతాస్ప్రుక్షచ్ఛతేన

దివమిన్ద్రగ్ం స్వాసస్థగ్ం స్విష్టమ్ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే దశమో ऽనువాకః ॥౧౦ ॥

అర్థము : స్విష్టకృత్ అగ్నిః దేవః=స్విష్టకన్నామకుఁడైన యేకాదశానూయాజాగ్ని దేవుఁడు, ఇన్ద్రం దేవమ్=ఇంద్ర దేవుని, అవర్ధయత్=వృద్ధి నొందించెను. స్విష్టం కుర్వన్=పూర్వము యజింపఁబడినదానిని బాగుగఁ జేయుచు, (వర్తతే ఇతి=ఉంటున్నాఁడు కనుక), స్విష్టకృత్=స్విష్టకృత్ అను పేరు, సంపన్నమ్=ఏర్పడినది. తాదృశః దేవః=అటువంటి స్విష్టకృదగ్ని దేవుఁడు, నః=మాకొఱకు, అద్య=ఈ యజ్ఞమునందు, స్విష్టం కరోతు=బాగుగ యజింపఁబడిన దానినిగా, కరోతు=చేయుఁగాక. వసుధేయస్య=కుబేరునియొక్క, వసువనే=ధనదాన నిమిత్తము, అయం దేవః=ఈ స్విష్టకృదగ్ని దేవుఁడు, వేతు=ఆజ్యమును త్రాగుఁగాక. హే హోతః!=ఓ హోతా!, తదర్థమ్=అందుకొఱకు, యజ=యాజ్యను పఠించుము.

తాత్పర్యము : స్విష్టకృత్ అను పేరు గల యేకాదశానూయాజాగ్నిదేవుఁ డింద్ర దేవుని వృద్ధి నొందించుఁగాక. పూర్వము యజింపఁబడిన దానిని బాగుగఁజేయుచు నుండుటవలన ఈ యగ్నికి 'స్విష్టకృత్' అను పేరు సంపన్నమైనది. అటువంటి స్విష్టకృదగ్ని మాకొఱ కీ యజ్ఞమునందు స్విష్టమును జేయుఁగాక. కుబేరునియొక్క ధనదాన నిమిత్త మీ స్విష్టకృదగ్ని దేవుఁ డాజ్యమును త్రాగుఁగాక. ఓ హోతా! అందుకొఱకు యాజ్యను పఠించుము.

దశమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే
ఏకాదశోఽనువాకః

1. మంత్రము : **హోతా యక్షత్సమిధాకగ్నిమిడస్పదే । అశ్వినేన్ద్రగ్ం సరస్వతీమ్ । అజో ధూమ్రో న గోధూమైః**

కలైరేషజమ్ । మధుశష్పైర్న తేజ ఇన్ద్రియమ్ । పయః సోమః పరిస్రుతా ఘృతం మధు । వియన్త్వాజ్యస్య

హోతర్యజ, ఇతి ।

అవతారిక: ''నిర్వపనకాల ఐన్ద్రం పశుమాలభతే'' 'హవిర్నిర్వాపకాలమందు పశువు నాలంభనము చేయవలయు' నని సూత్రకారుడు చెప్పినవిధముగ హవిర్నిర్వాపకాలమందు అనూయాజార్థములైన మైత్రావరుణ ప్రైషమంత్రములు దశమానువాకమం దభిహితము లైనవి. ఇక నీ యేకాదశానువాకమునందు చోదకప్రాప్త పశుత్రయమందు ప్రయాజార్థములైన మైత్రావరుణ ప్రైషమంత్రములు చెప్పబడుచున్నవి. ఈ వైకలికి ప్రకృతియైన సౌత్రామణియందు పశుత్రయము విహిత మైనది. ''ఆశ్వినం ధూమ్రమాలభతే సారస్వతం మేషమైన్ద్ర మృషభమ్''అశ్వినీ దేవతాకమైన ధూమ్ర పశువును, సరస్వతీ దేవతాకమైన మేషమును, ఇంద్ర దేవతాకమైన ఋషభమును ఆలంభనము చేయవలెనని యీ విధి కర్థము. ఈ పశుత్రయ మిచట చోదక ప్రాప్తము. ఆ పశుత్రయ సంబంధములైన ప్రయాజ ప్రైషమంత్రములందు ఇది ప్రథమ మంత్రము.

అర్థము : దైవ్యః హోతా=దేవతల సంబంధియైన హోత, ఇడస్పదే=ఆహవనీయమునందు, సమిధా=సమిన్నామకాగ్ని మూర్తిరూపముచే, అగ్నిమ్=వర్తమానాగ్నిని, యక్షత్=పూజించుటకాక. తద్ద్వారేణ=ఆ వర్తమానాగ్నిపూజద్వారా, అశ్వినా=ఇద్దఱశ్వినీ దేవతలను, ఇన్ద్రమ్=ఇంద్రుని, సరస్వతీమ్=సరస్వతిని, యక్షత్=పూజించుటకాక. ధూమ్రః అజః=ధూమ్ర వర్ణము గల మగమేక, గోధూమైః=గోధుమలతోడను, కలైః న=బదర ఫలములతో కూడను, (అత్ర=ఈ కర్మయందు,) భేషజమ్=అనిష్ట నివారకము. మధుశష్పైః=వ్రీహ్యంకురములతో గూడిన యీ మధురమైన ద్రవ్యము, తేజః=తేజోరూపము, ఇన్ద్రియమ్=ఇంద్రియ రూపమును, పరిస్రుతా=ధారగా స్రవించుచున్న సురతోఁ గూడ, పయః=క్షీరము, సోమః=సోమ సదృశమైన, మధు ఘృతమ్=మధురమైన ఘృతము. (అతః=ఈ కారణమువలన, తదీయం కర్మ నిష్పాదయితుమ్=ఆ పశుసంబంధి కర్మను నిష్పన్నము చేయుటకై, తే=ఆ సమిదగ్ని అశ్వీంద్ర సరస్వతీ నామకులైన దేవతలు,) ఆజ్యస్య వియన్తు=ఆజ్యమును త్రాగుదురు గాక. హే హోతః!=ఓ మానుష హోతా!, తదర్థమ్=అందుకై, యజ=యాజ్యను పఠించుము.

తాత్పర్యము : సర్వ ప్రయాజ సాధారణ దేవుడు అగ్ని. ఆ యగ్నికి విశేష మూర్తులు సమిదాదులు. దైవ్య హోత ఆహవనీయమందు సమిన్మూర్తి రూపముతో వర్తమానాగ్నిని పూజించుటకాక. ఆ యగ్నిపూజ ద్వారా అశ్వినీ దేవతలను, ఇంద్రుని, సరస్వతిని పూజించుటకాక. ధూమ్ర లలామమైన మగమేక సక్తువుకొఱకైన గోధుమలతోను, బదర ఫలములతోడను కూడ ఈ కర్మయందనిష్ట నివారక మగును. వ్రీహ్యంకురములతోఁ

గూడిన యీ మధుర ద్రవ్యము తేజఃకారణ మగుటచే తేజోరూపము, ఇంద్రియ కారణ మగుటచే ఇంద్రియ రూపము నగును. ధారగా స్రవించుచున్న సురతోc గూడ క్షీరము (ఆ యుభయము) సోమ సదృశమైన మధుర ఘృతమువంటిది. ఆ పశుకర్మ నిష్పన్న మగుటచై యీ సమిదగ్ని యీ యశ్వినీంద్ర సరస్వతీ దేవతలును ఈ యాజ్యమును త్రాగుదురు గాక. అందుచై ఓ మానుష హోతా! యీ జ్యను పఠించుము.

2. మంత్రము : **హోతా యక్షత్తనూనపా త్సరస్వతీ । అవిర్మేషో న భేషజమ్ ।పథా మధుమతా కꣳ భరన్ । అశ్వినేన్ద్రాయ వీర్యమ్ (౧) । బదరైరుపవాకాభి ర్భేషజం తోక్మభిః । పయః సోమః పరిస్రుతా ఘృతం మధు । వియత్వాజ్యస్య హోతర్యజ, ఇతి ।**

అర్థము : తనూనపాత్=తనూనపాన్నామకుడైన ద్వితీయ ప్రయాజ దేవుడును యా సరస్వతీ అస్తి=ఏ సరస్వతి, యౌ చ=సరస్వత్యుపలక్షితులైన యే యశ్వినీ దేవతలును, యశ్చ=సరస్వత్యుపలక్షితుcడైన యే యింద్రుcడును, సన్తి=కలరో, తాన్ సర్వాన్=ఆ దేవతల నందఱిని, హోతా=దైవ్య హోత, యక్షత్=పూజించుc గాక. అవిః మేషః=అవిజాతీయమైన పొట్టేలు (గొఱ్ఱె పొట్టేలు) మధుమతా పథా న=మధురమైన మార్గముతోcగూడ, భేషజమ్=అనిష్ట నివారకము. అశ్వినా= అశ్విన్యుపలక్షితులైన సర్వ దేవతలు, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, బదరైః=బదర ఫలములచేతను, ఉపవాకాభిః=హరిత యవలచేతను, తోక్మభిః=అంకురిత వ్రీహులచేతను, నిష్పన్నమ్=నిష్పన్న మైనదియు, భేషజమ్=అనిష్ట నివారకమునగు, వీర్యమ్=వీర్యమును, ఆభరన్=సంపాదించిరి. ''పయః సోమః'' ఇత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము : తనూనపాన్నామకుcడైన ద్వితీయ ప్రయాజ దేవుని, సరస్వతిని, సరస్వత్యుపలక్షితులైన అశ్వినీంద్ర దేవతలను దైవ్యహోత పూజించుcగాక. అవిజాతీయమైన మేషము మధురమైన (కర్మానుష్ఠాన రూపమైన) మార్గముతోc గూడ అనిష్ట నివారకము. అశ్విన్యుపలక్షితులైన సర్వదేవతలు బదర ఫలాదులచే నిష్పన్న మైనదియు, అనిష్ట నివారకమునగు వీర్యము నింద్రునికొఱకు సంపాదించిరి. శేషము పూర్వవత్తు.

3. మంత్రము : **హోతా యక్షన్నరాశగ్ంసం న నగ్రహుమ్। పతిగ్ం సురాయై భేషజమ్ । మేషః సరస్వతీ భిషక్ । రథో న చన్ద్ర్యశ్వినోర్వపా ఇన్ద్రస్య వీర్యమ్ । బదరై రుపవాకాభి ర్భేషజం తోక్మభిః । పయః సోమః పరిస్రుతా ఘృతం మధు వియన్త్వాజ్యస్య హోతర్యజ (౨), ఇతి ।**

అర్థము : హోతా=దైవ్య హోత, నరాశంసం న=ఇతర దేవతా సహితుడైన నరాశంస నామక తృతీయ ప్రయాజ దేవుని, సురాయై=సురయొక్క, పతిమ్=పాలకమైన, నగ్రహుమ్=స్థూల యవనిష్పన్నమైన సక్తువును (పిండిని) భేషజమ్=అనిష్ట నివారకముగా, కర్తుమ్=చేయుటకై, యక్షత్=పూజించుcగాక. మేషః='సారస్వతం మేషః' అని విహితమైన పొట్టేలు, సరస్వతీ=ఆ మేష పశువునకు దేవతయైన సరస్వతియు అను నుభయము,

భిషక్=చికిత్సక సదృశము. సర్వారిష్ట నివారకమని యర్థము. వపా=పశువునందలి వప, అశ్వినోః=అశ్వినీ దేవతలయొక్క, రథః న=రథమువలె, చన్త్రీ=ఆహ్లాదకారి, ఇన్ద్రస్య వీర్యమ్=ఇంద్రునకు వీర్య (సామర్థ్య) హేతువును. 'బదరై రుపవాకాభిః' ఇత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము : ఈ మంత్రమునందు సాహిత్యవాచియైన ప్రథమ నకారముచే దేవతాంతర యోగమవగమ్యమాన మగుచున్నది. సురాపాలకమైన స్థూల యవ నిష్పన్న సక్తువు ననిష్ట నివారకముగాc జేయుటకై దైవ్యహోత ఇతర దేవతా సహితుడైన నరాశంస నామక తృతీయ ప్రయాజ దేవుని పూజించుటగాక. మేషము, తద్దేవతయు ననునుభయము చికిత్సక సదృశము. సర్వారిష్ట నివారకమని యర్థము. పశువుయొక్క వప అశ్విని దేవతల రథమువలె నాహ్లాదకారియు, నింద్ర సామర్థ్య హేతువు నగును. శేషము పూర్వవత్తు. ఇది తృతీయ మంత్రము.

4. మంత్రము : **హోతా యక్షదిడేడిత ఆజుహ్వానః సరస్వతీమ్। ఇన్ద్రం బలేన వర్ధయన్। ఋషభేణ గవేన్ద్రియమ్। అశ్వినేన్ద్రాయ వీర్యమ్। యవైః కర్కన్ధుభిః। మధులాజైర్న మాసరమ్। పయః సోమః పరిస్రుతా ఘృతం మధు వ్యన్త్వాజ్యస్య హోతర్యజ, ఇతి।**

అర్థము : హోతా=దైవ్య హోత, ఇడా='ఇట్' అను పేరు గల చతుర్థ ప్రయాజ దేవునితోc గూడ, సరస్వతీమ్=సరస్వతీ దేవతను, తదుపలక్షితులైన అశ్వినీంద్ర దేవతలను, యక్షత్=పూజించుటగాక. ఇన్ద్రః=ఇంద్రుడు, ఈడితః=మంత్రములచే స్తుతింపcబడినవాడు. సః=ఆ ప్రయాజ దేవుడు, సరస్వతీమ్=సరస్వతీ దేవతను, ఆజుహ్వానః=ఈ కర్మయం దాహ్వానించుచున్నవాడగుచు, వర్తతే=ఉంటున్నాడు. ఇన్ద్రమ్=ఇంద్రుని, బలేన=బలముచే, వర్ధయన్=వృద్ధినొందించుచు, వర్తతే=ఉంటున్నాడు. గవా ఋషభేణ='ఐన్దమృషభమ్' అను శ్రుతిచే విహితమైన గోజాతీయ వృషభముచే, ఇన్ద్రియమ్=సామర్థ్యమును, వర్ధయన్, వర్తతే, అశ్వినేన్ద్రాయ=అశ్వి సహితుడైన యింద్రునికొఱకు, వీర్యమ్=వీర్యమును, వర్ధయన్, వర్తతే. యవైః=సక్త్వర్థములైన (పిండికొఱకైన) యవలతోను, కర్కన్ధుభిః=స్థూల బదరఫల విశేషములతోను, లాజైః న=లాజసదృశ వ్రీహిబీజ విశేషములతోను సహితమైన, మధు=మధురమైన, మాసరమ్=మాసర ద్రవ్యమును, వర్ధయన్, వర్తతే. 'పయః సోమః' ఇత్యాదికము పూర్వవత్తు. లాజాః=పేలాలు, మాసరమ్=మజ్జిగతోc గలసిన సూక్ష్మ యవచూర్ణము.

తాత్పర్యము : స్పష్టము. ఇది చతుర్థ మంత్రము.

5. మంత్రము : **హోతా యక్షద్బర్హిః సుష్టరీమోర్ణ్రమదాః। భిషఙ్నాసత్యా (3)। భిషజా కశ్వినా కశ్వా శిశుమతీ। భిషగ్ధేనుః సరస్వతీ। భిషగ్దుహ ఇన్ద్రాయ భేషజమ్। పయః సోమః పరిస్రుతా ఘృతం మధు। వ్యన్త్వాజ్యస్య హోతర్యజ, ఇతి।**

అర్థము : హోతా =దైవ్యహోత, సుష్టరీమా =శోభనమైన ఆస్తరణము కలిగినట్టియు, ఊర్ణమ్రదాఃకంబళమువలె మృదువైనట్టియు, బర్హిః=దర్భాభిమానియు, బర్హిశ్శబ్దవాచ్యుఁడునునగు పంచమ ప్రయాజ దేవుని, యక్షత్=పూజించుఁగాక. నాసత్యా (త్యౌ)=అశ్వినీ దేవతలు, (ఇహ=ఈ కర్మయందు,) భిషక్(జౌ)= చికిత్సకులు (విఘ్నరూపమైన యనిష్టమును నివారించువారు). అశ్వా=అశ్వవంతులైన, అశ్వినా=అశ్వినీ దేవతలు, భిషజా=అంతటను చికిత్సకులు. శిశుమతీ=నిశిత బుద్ధిమతియైన, సరస్వతీ=సరస్వతి, ధేనుఃప్రీణయిత్రి యగుచు, భిషక్=చికిత్సకునివంటిది. భిషక్=అశ్వినీ రూపుఁడును, సరస్వతీరూపుఁడునైన, భిషక్కు, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, భేషజమ్=ఔషధ సదృశమైన యీ కర్మను, దుహే=పితుకుచున్నాఁడు (నిష్పన్నము చేయుచున్నాఁడు). ''పయఃసోమః'' ఇత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము : దైవ్యహోత దర్భాభిమానియు, బర్హిశ్శబ్ద వాచ్యుఁడునగు పంచమ ప్రయాజ దేవుని పూజించుఁగాక. దర్భాభిమానియైన బర్హిర్దేవుఁడు శోభనమైన ఆస్తరణము కలవాఁడు. కంబళమువలె మృదువైనవాఁడు. అశ్వినీ దేవత లీ కర్మయందు చికిత్సకులు. అనఁగా - విఘ్నరూపమైన అనిష్టమును నివారించువారు. అశ్వవంతులు లేదా వ్యాపించియుండువారు. సరస్వతీ దేవత నిశిత బుద్ధిమతి. చికిత్సకునివంటిది. అశ్వినీ రూపుఁడు, సరస్వతీ రూపుఁడునైన భిషక్కు ఇంద్రునికొఱకు ఔషధ సదృశమైన యీ కర్మను నిష్పన్నము చేయుచున్నాఁడు. శేషము పూర్వవత్తు. 'బర్హిః, సుష్టరీమా, ఊర్ణమ్రదాఃఈ పదములు ద్వితీయార్థమున ప్రథమాంతములుగా ప్రయుక్తములైనవి. ఇది పంచమ మంత్రము.

6. మంత్రము : **హోతా యక్షద్దురో దిశః । కవట్యో న వ్యచస్వతీః । అశ్విభ్యాం న దురో దిశః । ఇన్ద్రో న రోదసీ దుహే।**

దుహే కామాన్త్సరస్వతీ (౪) । అశ్వినేన్ద్రాయ భేషజమ్ ।శుక్రం న జ్యోతిరిన్ద్రియమ్ ।పయఃసోమఃపరిస్రుతా ఘృతం మధు ।వియన్త్సాజ్యస్య హోతర్యజ, ఇతి ।

అర్థము : హోతా =దైవ్య హోత, దిశఃదిక్స్వరూపిణులు, కవట్యఃన=కవాటయుక్తులవంటివారును, వ్యచస్వతీఃవ్యాప్తిమతులునైన, దురఃదురః శబ్దాభిధేయులు, ద్వారాభిమానులునైన షష్ఠ ప్రయాజ దేవతలను, యక్షత్=పూజించుఁగాక. దిశఃదురఃదిగాత్మకులైన దురాఖ్య దేవతలు, అశ్విభ్యాం న=అశ్వినీదేవతలతోఁ గూడ, వర్తన్తే=ఉంటున్నారు. ఇన్ద్రఃన=ఇంద్రుఁడైతే, రోదసీ=ద్యావాభూములను, దుహే=పితుకుచున్నాఁడు (అచటఁ గల సారమును సంపాదించుచున్నాఁడు). సరస్వతీ=సరస్వతీ దేవత, కామాన్=కోరికలను, దుహే=పితుకుచున్నది (సంపాదించుచున్నది). అశ్వినా ఇన్ద్రాయ=అశ్వినీ దేవతలతోఁ గూడిన యింద్రునికొఱకు, భేషజమ్=ఔషధ సదృశమైన యీ కర్మ, శుక్రం న=శుద్ధమువలె జ్యోతిఃప్రకాశకమైన, ఇన్ద్రియమ్=ఇంద్రియమును, సంపాదయతి=సంపాదించుచున్నది. ''పయఃసోమః'' ఇత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము : స్పష్టము. ఇది షష్ఠ మంత్రము.

7. మంత్రము : **హోతా యక్షత్సుపేశసోషే నక్తం దివా । అశ్వినా సంజానానే । సమఞ్జాతే సరస్వత్యా । త్విషిమిన్ద్రే న భేషజమ్ । శ్యేనో న రజసా హృదా । పయః సోమః పరిస్రుతా ఘృతం మధు (౫) । వియన్త్వాజ్యస్య హోతర్యజ, ఇతి ।**

అర్థము : హోతా = దైవ్య హోత, సుపేశసా (సుపేశసౌ) = శోభన రూప యుక్తులును, నక్తందివా = అహోరాత్రాభిమాని రూపులును, అశ్వినా సంజానానే = అశ్వినీ దేవతలతో కలసి సర్వమును తెలిసికొనుచున్నవారును, సరస్వత్యా సమఞ్జాతే = సరస్వతితో కూడ బాగుగ వెళ్లుచున్నవారు నగు, ఉషే = ఉషా శబ్దవాచ్యులైన సప్తమ ప్రయాజ దేవునియొక్క యిద్దఱు మూర్తులను, యక్షత్ = పూజించుఁగాక. (తాదృశ్యౌ దేవ్యౌ = అటువంటి దేవతలు,) ఇన్ద్రే = ఇంద్రునియందు, భేషజం న = ఔషధమువంటి, త్విషిమ్ = దీప్తిని, (కృతవత్యౌ = చేసిరి). శ్యేనః న = డేగవలె, రజసా = రంజకమైన, హృదా = హృదయముతో, (సంయుక్తే = కూడినవారు). 'పయః సోమః' ఇత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము : సప్తమ ప్రయాజ దేవునియొక్క మూర్తి ద్వయము ఉషా శబ్ద వాచ్యము. ఆ మూర్తు లిద్దఱు శోభన రూపవతులు. అహోరాత్రాభిమానినులు. అశ్వినీ దేవతలతో కలసి సర్వమును తెలిసికొనువారు. సరస్వతీ దేవతతోఁ గూడ బాగుగ వెళ్లువారు. అటువంటి యా దేవత లింద్రునియందు ఔషధమువంటి దీప్తినిఁ జేసిరి. డేగ తీవ్రవేగముచే మనుష్యుల హృదయములను రంజింపఁజేయువిధముగ ఈ మూర్తు లిద్దఱు కూడ స్వకార్య నిష్పాదనముచే అందఱి హృదయములను రంజింపఁజేయువారు. శేషము పూర్వవత్తు. ఇది సప్తమ మంత్రము.

8. మంత్రము : **హోతా యక్షద్దైవ్యా హోతారా భిషజా ऽశ్వినా । ఇన్ద్రం న జాగృవీ దివా నక్తం చ భేషజైః । శూషగ్ం సరస్వతీ భిషక్ । సీసేన దుహ ఇన్ద్రియమ్ । పయః సోమః పరిస్రుతా ఘృతం మధు । వియన్త్వాజ్యస్య హోతర్యజ, ఇతి ।**

అర్థము : హోతా = దైవ్య హోత, దివా నక్తం చ = అహస్సునందు, రాత్రియందును, భేషజైః = ఔషధములతో, జాగృవీ = జాగరూకులైయున్నట్టి, దైవ్యా హోతారా (దైవ్యౌ హోతారౌ) = దైవ్యాహోత్ర శబ్దాభిధేయములైన అష్టమ ప్రయాజ దేవునియొక్క రెండు దేహములను ధరించిన యిద్దఱు మూర్తులను, యక్షత్ = పూజించుఁగాక. (తథా = ఆ విధముగ,) భిషజా అశ్వినా = భిషగ్రూపులైన యశ్వినీ దేవతలను, యక్షత్ = పూజించుఁగాక. ఇన్ద్రం = ఇంద్రునిఁ గూడ, యక్షత్ = పూజించుఁగాక. (ఇచట నకారము సముచ్చయార్థకము.) సరస్వతీ = సరస్వతీ దేవి, భిషక్ = భిషక్సమానయగుచు, సీసేన = సీసము (సత్తు)తో కొనఁబడిన లేఁతకసవుచే, లేదా - నల్లగుమికిచే, శూషమ్ = బలమును, ఇన్ద్రియమ్ = చక్షురాది పాటవమును, దుహే = సంపాదించుచున్నది. 'పయః సోమః' ఇత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము : దైవ్య హోత అహోరాత్రములందు ఔషధములతో జాగరూకులై యుండునట్టి దైవ్యా హోత్ర శబ్దముచేc జెప్పcబడిన అష్టమ ప్రయాజ దేవునియొక్క రెండు దేహములను ధరించిన ఇద్దఱు మూర్తులను పూజించుcగాక. ఆ విధముగ భిషక్కులైన యశ్వినీదేవతలను, ఇంద్రునిc గూడ పూజించుcగాక. సరస్వతి భిషక్సమానయగుచు సీసక్రీతమైన లేcతకసవుచే లేదా - నల్లగఱికచే బలమును, ఇంద్రియ పాటవమును సంపాదించుచున్నది. శేషము పూర్వవత్తు. ఇది యష్టమ మంత్రము.

9. మంత్రము : **హోతా యక్షత్తిస్రో దేవీర్న భేషజమ్ । త్రయస్త్రిధాతవో కపసః । రూపమిన్ద్రే హిరణ్యయమ్ (౯) । అశ్వినేడా న భారతీ । వాచా సరస్వతీ । మహ ఇన్ద్రాయ దధురిన్ద్రియమ్ । పయః సోమః పరిస్రుతా ఘృతం మధు । వియన్త్వాజ్యస్య హోతర్యజ, ఇతి ।**

అర్థము : హోతా=దైవ్య హోత, తిస్రః దేవీః=నవమ ప్రయాజ దేవతలను ముగ్గురిని, యక్షత్=పూజించుcగాక. (తాశ్చ దేవ్యః త్రయః=లోకత్రయ స్వరూపిణులైన యా ముగ్గురు దేవతలును, త్రిధాతవః=మూడు శరీరములను (తత్తల్లోక ప్రాప్తిరూప వివిధ ఫలములను) ధరించినవా రగుచు, అపసః=ఈ కర్మవలన, ఇన్ద్రే=ఇంద్రునియందు, భేషజం న=ఔషధమువలె, హిరణ్యయం రూపమ్=హిరణ్య రూపమును, దధుః=సంపాదించిరి. అశ్వినా=అశ్వినీ దేవతలు, ఇడా=ఇడా దేవి, భారతీ=భారతి, వాచా సరస్వతీ న=వాగ్రూపిణియైన సరస్వతియు, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, మహః ఇన్ద్రియమ్=అత్యధిక బలమును, దధుః=సంపాదించిరి. శేషము పూర్వవత్తు.

తాత్పర్యము : ఇడ, భారతి, సరస్వతి అను ముగ్గురును నవమ ప్రయాజ దేవతలు. దైవ్య హోత యా మువ్వురిని పూజించుcగాక. లోకత్రయ రూపిణులైన యా ముగ్గురు దేవతలును మూcడు శరీరములను (అనcగా - తత్తల్లోక ప్రాప్తిరూప వివిధ ఫలములను) ధరించినవా రగుచు ఈ కర్మవలన నింద్రునియందు ఔషధమువలె హిరణ్య రూపమును సంపాదించిరి. ఔషధము సర్వోపద్రవ శమన హేతువగు విధముగ నింద్రునియందు సంపాద్యమాన హిరణ్య రూపము కూడ సర్వోపద్రవ శమన హేతువని యర్థము. అశ్వినీ దేవతలు, ఇడా భారతీ వాగ్రూప సరస్వతులును కలసి యింద్రునికొఱ కత్యధిక బలమును సంపాదించిరి. ఇది నవమ మంత్రము శేషము పూర్వవత్తు.

10. మంత్రము :**హోతా యక్షత్త్వష్టార మిన్ద్రమశ్వినా । భిషజం న సరస్వతీమ్ । ఓజో న జూతిరిన్ద్రియమ్ । వృకో న రభసో భిషక్ । యశః సురయా భేషజమ్ (౯) । శ్రియా న మాసరమ్ । పయః సోమః పరిస్రుతా ఘృతం మధు । వియన్త్వాజ్యస్య హోతర్యజ, ఇతి ।**

అర్థము : హోతా =దైవ్య హోత, త్వష్టారమ్ =త్వష్ట నామక దశమ ప్రయాజ దేవుని, భేషజం న=ఔషధమువంటి, ఇన్ద్రమ్ =ఇంద్రుని, భిషజం న=ఔషధమువంటి, అశ్వినా =అశ్వినీ దేవతలను, భిషజం న=ఔషధమువంటి, సరస్వతీమ్ =సరస్వతిని, యక్షత్ =పూజించుటకై. (ఏతద్దేవ ప్రసాదాత్ =ఈ దశమ ప్రయాజ దేవుని యనుగ్రహమువలన,) ఓజః =కర్మానుష్ఠానమందు ఉత్సాహము, జూతిః =వేగము (ఆలస్య రాహిత్యము), ఇన్ద్రియం న=ఇంద్రియ పాటవమును కూడ, (సంపద్యతే =సంపన్నమగుచున్నది). వృకః =ఈ కర్మయందుఁ గల వృక లోమము, రభసః భిషక్ న=తీవ్ర చికిత్సకునివలె, (హితకారీ =హితమును జేయునట్టిది). మాసరమ్ =ఈ కర్మయందలి యవసక్తు రూప ద్రవ్యము, శియా న=సంపదతో సమమైనది. శేషము పూర్వవత్తు.

తాత్పర్యము : దైవ్య హోత దశమ ప్రయాజ దేవుఁడైన త్వష్టను, ఔషధమువలె అనిష్ట నివారకులైన యింద్రాశ్వినీ సరస్వతులను పూజించుటకై. ఈ త్వష్ట దేవుని యనుగ్రహమువలన కర్మానుష్ఠానమందు ఉత్సాహము, వేగము (ఆలస్య రాహిత్యము), ఇంద్రియ పాటవము సంపన్నము లగుచున్నవి. ఈ కర్మయందలి వృకలోమము తీవ్రచికిత్సకునివలె హితకారి. ఈ కర్మయందలి యవల పిండి సంపదతో సమానమైనది. శేషము పూర్వవత్తు. ఇచట వృక శబ్దము వృక లోమోపలక్షకము. నకారము సముచ్చయార్థకము. ఇది దశమ మంత్రము.

11. మంత్రము : హోతా॑ యక్ష॒ద్వన॒స్పతి॑మ్ । శమి॑తార॒గ్ం శత॑క్రతుమ్ । భీమం న మన్యు॒గ్ం రాజా॑నం॒ వ్యాఘ్రం॑ నమ॒సా కశ్వినా॒ భామ॑మ్ । సర॑స్వతీ భిష॒క్ । ఇన్ద్రా॑య దు॒హ ఇన్द्रि॑యమ్ । పయ॑ः సో॒మः परि॑स्रुता घृ॒तం మధు॑ । వియన్త్వ॑జ్యస్య॒ హోత॑र्यజ (ఴ), ఇతి ।

అర్థము : హోతా =దైవ్య హోత, శమితారమ్ =సర్వోపద్రవ శమన హేతువును, శతక్రతుమ్ =శత సంఖ్యాక క్రతు నిష్పాదకుఁడునగు, వనస్పతిమ్ =వనస్పతి నామకుఁడైన యేకాదశ ప్రయాజ దేవుని, యక్షత్ =పూజించుటకై. భీమమ్ =భయంకరమును, మన్యుమ్ =క్రోధవంతమునగు, రాజానమ్ =మృగరాజైన సింహమును, భామమ్ =భయంకరమైన, వ్యాఘ్రం న=పెద్దపులినిఁ గూడ, నమసా =నమస్కారముతో, యక్షత్ =పూజించుటకై. అశ్వినా (భ్యాం) సహితా =అశ్వినీ దేవతలతోఁ గూడిన, సరస్వతీ =సరస్వతీ దేవత, ఇన్ద్రాయ =ఇంద్రునికొఱకు, భిషక్ =ఔషధమువంటి, ఇన్द्रियమ్ =ఇంద్రియ పాటవమును, దుహే =పితుకుచున్నది (సంపాదించుచున్నది). ''పయః సోమః'' ఇత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము : దైవ్య హోత సర్వోపద్రవ శమన హేతువును, శత సంఖ్యాక క్రతు నిష్పాదకుఁడునగు వనస్పతి నామకుఁడైన యేకాదశ ప్రయాజ దేవుని పూజించుటకై. భయంకరమును, క్రోధవంతమునగు మృగరాజైన సింహమును, క్రోధవంతమైన వ్యాఘ్రమును గూడ నమస్కారముతో పూజించుటకై. సింహ వ్యాఘ్రముల లోమము లీ కర్మయం దుపయోగించఁబడుటవలన ఇచట ఆ సింహ వ్యాఘ్రములను పూజించవలెనని చెప్పఁబడినది. అశ్వినీ దేవతలతోఁ గూడిన సరస్వతి యింద్రునికొఱకు ఔషధమువంటి యింద్రియ పాటవమును సంపాదించుచున్నది. శేషము పూర్వవత్తు. ఇది యేకాదశ మంత్రము.

12. మంత్రము :**హోతా యక్షదగ్నిగ్ం స్వాహా కꣳజ్యస్య స్తోకానామ్ । స్వాహా మేదసాం పృథక్। స్వాహా ఛాగమశ్విభ్యామ్। స్వాహా మేషగ్ం సరస్వత్యై । స్వాహర్షభ మిన్ద్రాయ సిగ్ంహాయ సహసేన్ద్రియమ్ । స్వాహా కగ్నిం న భేషజమ్। స్వాహా సోమ మిన్ద్రియమ్ । స్వాహేన్ద్రగ్ం సుత్రామాణగ్ం సవితారం వరుణం భిషజాం పతిమ్ । స్వాహా వనస్పతిం ప్రియం పాథో న భేషజమ్ । స్వాహా దేవాగ్ం ఆజ్యపాన్ (౯) । స్వాహా కగ్నిగ్ం హోత్రాజ్జుషాణో అగ్నిర్భేషజమ్ । పయః సోమః పరిస్రుతా ఘృతం మధు । వియన్త్వాజ్యస్య హోతర్యజ, ఇతి ।**

అర్థము : హోతా=దైవ్య హోత, స్వాహా అగ్నిమ్=స్వాహా నామక ద్వాదశ ప్రయాజ దేవుఁడైన యగ్నిని, యక్షత్=పూజించుఁగాక. ఆజ్యస్య స్తోకానామ్=ఆజ్యముయొక్క బిందువులను, స్వాహా=బాగుగ హోమము చేయుఁగాక. మేదసామ్=మేదస్సులను (మెదడులను, లేదా - క్రొవ్వులను), పృథక్=వేఱుగా విభజించి, స్వాహా=సుష్ఠుగ హోమము చేయుఁగాక. అశ్విభ్యామ్=అశ్వినీ దేవతలకొఱకు, ఛాగమ్=మేఁకపోతును, స్వాహా=సుష్ఠుగ హోమము చేయుఁగాక. సరస్వత్యై =సరస్వతికొఱకు, మేషమ్=పొట్టేలును, స్వాహా. ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, స్వాహా. సింహాయ=లోమ హేతువైన సింహముకొఱకు, సహసా=బలముతోఁ గూడ, ఇన్ద్రియమ్=ఇంద్రియ పాటవము నుద్దేశించి, స్వాహా=హోమము చేయుఁగాక.

భేషజం న=ఔషధమువలె, (వర్తమానమ్=ఉంటున్న) అగ్నిమ్=ప్రథమాజ్యభాగ దేవుఁడగు నగ్నిని, స్వాహా=హోమముచే తృప్తిపఱుచుఁగాక. ఇన్ద్రియమ్=ఇంద్రియాభివృద్ధి హేతువైన, సోమమ్=ద్వితీయాజ్యభాగదేవుఁడైన సోముని, స్వాహా=హోమముచే తృప్తిపఱుచుఁగాక. సుత్రామాణమ్=సుష్ఠుగ రక్షకుఁడైన, ఇన్ద్రమ్=ఇంద్రుని, భిషజాంపతిమ్=(అనిష్ట నివారకుఁడగుటచే) భిషక్కులకు పాలకుఁడైన, వరుణమ్=వరుణుని, సవితారమ్=సవిత్రుదేవుని, స్వాహా=హోమముచే తృప్తిపఱుచుఁగాక. ప్రియం పాథః=ప్రియమైన యుదకము, భేషజం న=ఆఁకలికి ఔషధమగువిధముగ ననిష్ట నివారకుఁడైన, వనస్పతిమ్=యూపదేవుని, స్వాహా=హోమముచే తృప్తిపఱుచుఁగాక. (''ఐన్ద్రమేకాదశకపాల'' మిత్యాది శ్రుతిచే నింద్ర సవిత్రు వరుణులకు పురోడాశములు విహితము లైనవి.) ఆజ్యపాన్ దేవాన్=ప్రయాజ దేవతలను, స్వాహా=హోమముచే తృప్తిపఱుచుఁగాక. అగ్నిమ్=స్విష్టకృదగ్నిని, స్వాహా=హోమముచే తృప్తిపఱుచుఁగాక. హోత్రాత్=హోమమువలన, జుషాణః=ప్రీతుఁడైన, అగ్నిః=స్విష్టకృదగ్ని, భేషజమ్=క్రతు వైకల్య నివారణముచే ఔషధ స్వరూపుఁడు. శేషము పూర్వవత్తు.

తాత్పర్యము : ఈ యజుస్సునందలి ప్రథమ స్వాహా శబ్దముచే ద్వాదశప్రయాజాభిమానియైన దేవుఁ డభిహితుఁ డగుచున్నాఁడు. ప్రయాజహోమములు పదునొకండే యనుష్ఠేయములు కాని, ద్వితీయ ప్రయాజమునందు తనూనపా న్నరాశంస మంత్రములు అధికారి భేదముచే వికల్పితము లగుటవలన పండ్రెండు మంత్రము లభిహితము లైనవి. ఇందువలన ద్వాదశ మంత్ర ప్రతిపాద్య దేవుఁడు స్వాహా శబ్దముచే వివక్షితుఁ డయ్యెను.

అట్టి యగ్నిని దైవ్యహోత పూజించుఁగాక యని యర్థము. మిగిలిన మంత్రముల తాత్పర్య మర్థమునందే వివరించఁబడినది. ఇది ద్వాదశ మంత్రము.

13. మంత్రము :**హోతా యక్షదశ్వినా సరస్వతీమిన్ద్రగ్ం సుత్రామాణమ్। ఇమే సోమాఃసురామాణః। ఛాగైర్న మేషైర్ఋషభైఃసుతాఃశష్పైర్న తోక్మభిఃలాజైర్మహస్వన్తఃమదా మాసరేణ పరిష్కృతాఃశుక్రాఃపయస్వన్తోక్షమృతాఃప్రస్థితా వో మధుశ్చుతఃతానశ్వినా సరస్వతీన్ద్రఃసుత్రామా వృత్రహా జుషన్తాగ్ం సౌమ్యం మధ్వపిబన్తు మదన్తు వియన్తు సోమమ్। హోతర్యజ (౧౦), ఇతి।**

వీర్యం వియన్త్వాజ్యస్య హోతర్యజ। నాసత్యా సరస్వతీ మధ్వ హిరణ్యయం భేషజం వియన్త్వాజ్యస్య హోతర్యజాఽఉ జ్యాపా నమృతాఃపఞ్చ చ॥

సమిధాఽగ్నిగ్ం షట్। తనూనపాత్సప్త। నరాశగ్ంసమృషిఃఇడేడితో యవైరష్టా। బర్హిఃసప్తదురోనవ। సుపేశసోషే నక్తమృషిఃదైవ్యా హోతారా రసఃత్రిరస్త్వష్టారమష్టావష్టా। వనస్పతిమృషిఃఅగ్నిం త్రయోదశ। అశ్వినా ద్వాదశ త్రయోదశ। సమిధాఽగ్నిం బదరై ర్బదరై ర్యవై రశ్వినా త్విషిమశ్వినా నభేషజగ్ం రూపమశ్వినా భీమం భామమ్।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే ఏకాదశోఽనువాకఃసమాప్తఃసమాప్తోఽయం ద్వితీయకాణ్డఃసమాప్తా చేయం తైత్తిరీయసంహితా॥౧౧॥

అర్థము : హోతా=దైవ్యహోత, అశ్వినా (నౌ)=అశ్వినీ దేవతలను, సరస్వతీమ్=సరస్వతిని, సుత్రామాణమ్=సుష్ఠుగ రక్షకుఁడైన, ఇన్ద్రమ్=ఇంద్రుని, యక్షత్=పూజించుఁగాక. సోమాఃసోమ సదృశములు, సురామాణఃసుష్ఠుగ రమణీయములునగు, ఇమే=ఈ యాశ్విన సారస్వతైంద్ర గ్రహములు, మేషైఃసారస్వత మేషావయవముల చేతను, ఋషభైఃఐంద్రవృషభావయవములచేతను, ఛాగైర్న=ఆశ్విన చ్ఛాగావయవములచేతను గూడ, సుతాఃఉత్పాదింపఁబడినవి. శష్పైఃవ్రీహ్యంకుర జన్యములైన బాలతృణముల (లేఁతకసవు) చేతను, తోక్మభిఃఅంకురావస్థను పొందిన వ్రీహులచేతను, లాజైఃన=బీజావస్థను పొందిన వ్రీహులచేతను గూడ, (ఏతే యాగాఃఈ యాగములు,) మహస్వన్తఃతేజస్వంతములుగా, (భాసన్తే=భాసించుచున్నవి.)

హే అశ్వి సరస్వతీ సుత్రామైంద్ర రూపాః దేవాః!=ఓ అశ్వినీ ద్వాది దేవతలారా!, మదా=మద హేతువైన, మాసరేణ=యవసక్తు ద్రవ్యముచేత (యవలపిండిచేత), పరిష్కృతాః=అలంకరించబడినవియు, శుక్రాః=నిర్మలములును, పయస్వన్తః=క్షీరముతో గూడినవియు, అమృతాః=స్వాదుత్వముచే అమృత సమానములును, వః=మీకొఱకు, మధుశ్చుతః=మాధుర్య రసమును స్రవింపజేయుచున్నవియునగు, గ్రహాః=గ్రహములు (పాత్రములు), ప్రస్థితాః=సంపాదించబడినవి. తాన్=ఆ గ్రహములను, అశ్వినా=అశ్వినీదేవతలు, సరస్వతీ=సరస్వతియు, సుత్రామా=సుష్ఠుగ రక్షకుడును, వృత్రహా=వృత్రాసుర హంతయునగు, ఇన్ద్రః=ఇంద్రుడునైన, ఏతే=ఈ దేవతలు, జుషన్తామ్=సేవింతురు గాక. (తత్రస్థమ్=ఆ గ్రహములందుగల,) సౌమ్యమ్=రమణీయమైన, మధు=మధుర రసమును, పిబన్తు =త్రాగుదురు గాక. (తతః=ఆ త్రాగుటవలన,) మదన్తు=హృష్టు లగుదురు గాక. (తతః=ఆ సంతోషమువలన,) సోమమ్=సోమమునుగా, వియన్తు=స్వీకరింతురు గాక. తదర్థమ్=అందుకొఱకు, హే హోతః=ఓ మానుష హోతా!, యజ=యాజ్యను పఠించుము.

తాత్పర్యము : తాత్పర్యము అర్థమునందే వివరించబడినది. ఇది ప్రధాన దేవార్థమైన త్రయోదశ ప్రైష మంత్రము.

ఏకాదశానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే
ద్వాదశోఽనువాకః

1. మంత్రము : సమిద్ధో అగ్నిరశ్వినా । తప్తో ఘర్మో విరాట్సుతః । దుహే ధేనుః సరస్వతీ । సోమగ్ం శుక్ర మిన్ద్రియమ్, ఇతి ।

అవతారిక: ఏకాదశానువాకమునందు ప్రయాజ ప్రైష లభిహితము లైనవి. ఈ ద్వాదశానువాకమునందు ఆప్రీ నామకములైన ప్రయాజ యాజ్యలు చెప్పఁబడుచున్నవి.

అర్థము : హే అశ్వినౌ!=ఓ యశ్వినీ దేవతలారా!, సమిద్ధః=బాగుగ ప్రజ్వలించిన సమిన్నామకుఁడైన ప్రథమ ప్రయాజ దేవుఁడైన యగ్ని, తప్తః ఘర్మః=సంతప్త ప్రవర్గ్య సదృశుఁడు. విరాట్=విశేషముగ రాజిల్లుచున్నవాఁడుగా, సుతః=ఉత్పన్నుఁడు, (తథా=ఆవిధముగ,) ధేనుః=ప్రీతిని కలుగఁజేయుచున్న, సరస్వతీ=సరస్వతి, శుక్రమ్=శుద్ధమును, ఇన్ద్రియమ్=ఇంద్రియ వృద్ధి హేతువును, సోమమ్=సోమ సదృశమునైన హవిస్సును, ఇహ=ఈ కర్మయందు, దుహే=సంపాదించుచున్నది.

తాత్పర్యము : ఉత్తరార్ధమున దేవతా వాచక పదములు కల మంత్రములు యాజ్యలు. ప్రయాజల కన్నిటికి అగ్నివిశేషములే దేవతలు. ఆ దేవతలలో ప్రథమ ప్రయాజ దేవుఁడు 'సమిత్' అను అగ్ని. కొన్ని హోమ విశేషములకు ప్రయాజలని పేరు. ఓ యశ్వినీ దేవతలారా! బాగుగ జ్వలించుచున్న ప్రథమ ప్రయాజ దేవుఁడైన సమిన్నామకాగ్ని సంతప్తప్రవర్గ్య సదృశుఁడై విశేషముగ రాజిల్లుచు నుత్పన్నుఁ డాయెను. ఆ విధముగ సంతోషపఱుచుచున్న సరస్వతి శుద్ధమును, ఇంద్రియ వృద్ధి హేతువును, సోమ సదృశమునగు హవిస్సు నీ కర్మయందు సంపాదించుచున్నది. ఇది ప్రథమ యాజ్య.

2. మంత్రము : తనూపా భిషజా సుతే । అశ్వినోభా సరస్వతీ । రజాగ్ం సీన్ద్రియమ్ । ఇన్ద్రాయ పథిభిర్వహాన్, ఇతి ।

అర్థము : తనూపా (త్)=తనూనపాత్ అను పేరు గల ద్వితీయ ప్రయాజ దేవుఁడైన యగ్ని, భిషజా (జౌ)=చికిత్సకులైన, ఉభా అశ్వినా (ఉభౌ అశ్వినౌ)=అశ్వినీ దేవత లుభయులు, సరస్వతీ=సరస్వతియు, సుతే=ప్రవృత్తమైన కర్మయందు, మధ్వా=మధుర రసముతో, (యుక్తాని=కూడినట్టి,) రజాంసి=రంజకములైన హవిస్సులను, ఇన్ద్రియమ్=వివిధమైన ఇంద్రియ జన్య సామర్థ్యమును, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, పథిభిః=అనుష్ఠాన రూప మార్గములచేత, వహాన్=సంపాదింతురు గాక.

తాత్పర్యము : ద్వితీయ ప్రయాజ దేవుఁడు తనూనపాన్నామకుఁడైన యగ్ని. ఆ యగ్నియు, నశ్వినీ దేవత లుభయులును, సరస్వతియు మధువుతోఁ గూడిన రంజకములైన హవిస్సులను, వివిధమైన యింద్రియ జన్య సామర్థ్యమును ఇంద్రునికొఱకు అనుష్ఠాన రూప మార్గములచే సంపాదింతురు గాక. ఇది ద్వితీయ యాజ్య.

3. మంత్రము : **ఇన్ద్రాయేన్దుగ్ం సరస్వతీ । నరాశగ్ంసేన నగ్రహూः (౧) । అధాతా మశ్వినా మధు । భేషజం భిషజా సుతే, ఇతి ।**

అర్థము : నరాశంసేన=నరాశంస నామక తృతీయ ప్రయాజదేవుడైన యగ్నితో, (సహితా=కూడిన,) సరస్వతీ=సరస్వతీ దేవి, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, ఇన్దుమ్=ఐశ్వర్యకరమైన హవిస్సారమును, నగ్రహూः=నగ్రహూ శబ్ద వాచ్యమైన స్థూల యవ పిష్ట సక్తు రూప ద్రవ్యమును, (సంపాదయతి=సంపాదించుచున్నది.) భిషజా అశ్వినా=చికిత్సకులైన యశ్వినీ దేవతలు, సుతే=ప్రవృత్తమైన యీ కర్మయందు, మధు=మధురమైన, భేషజమ్=ఔషధ రూప హవిస్సును, అధాతామ్=సంపాదించిరి.

తాత్పర్యము : మంత్రపాఠ క్రమముచే నరాశంసుడు తృతీయ ప్రయాజ దేవుడైన యగ్ని. ఆ నరాశంసాగ్ని, సరస్వతియు నింద్రునికొఱకు ఐశ్వర్యకరమైన హవిస్సారమును, స్థూల యవ పిష్ట సక్తు రూప ద్రవ్యమును సంపాదించుచున్నారు. చికిత్సకులైన యశ్వినీ దేవత లుభయులు ప్రారబ్ధమైన యీ కర్మయందు మధురమైన ఔషధరూప హవిస్సును సంపాదించిరి. ఇది తృతీయ ప్రయాజ యాజ్య.

4. మంత్రము : **ఆజుహ్వానా సరస్వతీ । ఇన్ద్రాయేన్ద్రియాణి వీర్యమ్ । ఇడాభి రశ్వినావిషమ్ । సమూర్జగ్ం సగ్ం రయిం దధుः, ఇతి ।**

అర్థము : ఇడాభిः=ఇడా నామకులైన చతుర్థ ప్రయాజ దేవతలతో, సహితా=కూడిన, సరస్వతీ=సరస్వతీ దేవి, ఆజుహ్వానా=స్వయముగ కర్మయం దాహ్వానించబడినదై, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, ఇన్ద్రియాణి=ఇంద్రియ పాటవములను, వీర్యం చ=సామర్థ్యమును, (సంపాదయితుమ్=సంపాదించుటకై, యోగ్యమ్=యోగ్యమైన,) హవిः=హవిస్సును, (దధాతు=సంపాదించుగాక). అశ్వినా=అశ్వినీ దేవతలు, (తాభిः సహ=ఆ యిడా దేవతలతోఁ గూడ,) ఇషమ్=అన్నమును, సందధుः=సంపాదించిరి. ఊర్జమ్=క్షీరాది రసమును, సందధుः. రయిమ్=ధనమును, సందధుः.

తాత్పర్యము : ఇడా నామకులైన చతుర్థ ప్రయాజ దేవతలతోఁ గూడినదై సరస్వతీ దేవి స్వయముగ కర్మయం దాహ్వానింపఁబడినదై యింద్రునికొఱకు ఇంద్రియములను, సామర్థ్యమును సంపాదించుటకై యోగ్యమైన హవిస్సును సంపాదించుగాక. అశ్వినీ దేవత లా యిడా దేవతలతోఁ గూడ అన్నమును, క్షీరాది రసమును, ధనమును సంపాదింతురు గాక. ఇది చతుర్థ ప్రయాజ యాజ్య.

5. మంత్రము : **అశ్వినా నముచేः సుతమ్ । సోమగ్ం శుక్రం పరిస్రుతా । సరస్వతీ తమాభరత్ । బర్హిషేన్ద్రాయ పాతవే, (౨), ఇతి ।**

అర్థము : హే అశ్వినా!=ఓ యశ్వినీ దేవతలారా!, బర్హిషా=బర్హిశ్శబ్దాభిధేయుఁడైన పంచమ ప్రయాజ దేవునితో, సహితా=కూడిన, సరస్వతీ=సరస్వతి, పరిస్రుతా=అంతటను ధారగా, సుతమ్=అభిషుతమును, శుక్రమ్=నిర్మలమును, సోమమ్=సోమముగ భాషితమైన రసమును, నముచేఃనముచి సమీపమునుండి, ఇన్ద్రాయ=ఇంద్రునకై, పాతవే=త్రాగుటకై, ఆభరత్=తెచ్చినది.

తాత్పర్యము : ఓ యశ్వినీ దేవతలారా! సరస్వతీ దేవి బర్హిశ్శబ్దాభిధేయుఁడైన పంచమ ప్రయాజ దేవునితోc గూడినదై సోమముగాc జెప్పcబడిన రసమును ఇంద్రుcడు త్రాగుటకై నముచి యను నసురుని సమీపమునుండి తెచ్చినది. ఆ రసము ధారగా నభిషవము చేయcబడినది. మఱియు నిర్మలమైనది. ఇది పంచమ మంత్రము.

6. మంత్రము : కవట్యో న వ్యచస్వతీఃఅశ్విభ్యాం న దురో దిశఃఇన్ద్రో న రోదసీ దుఘే కామాన్త్సరస్వతీ, ఇతి।

అర్థము : దురఃదుర్ శబ్దాభిధేయులును, ద్వారాభిమానినులు నగు షష్ఠ ప్రయాజ దేవతలు, కవట్యఃకవాటవతులవలె, వ్యచస్వతీఃఅవకాశవతులై, అశ్విభ్యాం సహఅశ్వినీ దేవతలతోc గూడ, వర్తన్తే=ఉంటున్నారు. ఇన్ద్రఃన=ఇంద్రుcడు కూడ, రోదసీద్యావాభూములను, దుఘే=ఫలములను పితుకుచున్నాcడు. సరస్వతీసరస్వతి, కామాన్=కోరికలను, దుహే (దోగ్ధి)=పితుకుచున్నది.

తాత్పర్యము: ద్వారాభిమానిదేవతలు 'దుర్' శబ్ద వాచ్యులు. వారు షష్ఠ ప్రయాజ దేవతలు. అట్టి షష్ఠ ప్రయాజ దేవత లశ్వినీ దేవతలతోc గూడ నుంటున్నారు. ఇంద్రుcడు సరస్వతి కూడ ద్యావాభూములనుండి కోరికలను (కోరిన ఫలములను) సంపాదించుకొనుచున్నారు. ఇది షష్ఠ ప్రయాజ మంత్రము.

7. మంత్రము : ఉషాసా నక్తమశ్వినా। దివేన్ద్రగ్ం సాయమిన్ద్రియైఃసంజానానే సుపేశసా। సమఞ్జాతే సరస్వత్యా, ఇతి।

అర్థము : హే అశ్వినౌ!=ఓ యశ్వినీ దేవతలారా!, ఉషాసా నక్తమ్=ఉషాసా నక్త శబ్దవాచ్యులును, అహోరాత్రాభిమానినులునగు సప్తమ ప్రయాజ దేవతలు, ఇన్ద్రమ్=ఇంద్రుని, దివా=పగటియందు, ఇన్ద్రియైఃఇంద్రియములతో, సాయమ్=సాయంకాలమునందు, సుపేశసా=శోభనమైన రూపముతోను, సంజానానేసంయోజనము (చేరిక) చేయుచున్నారు. (తథా=ఆ విధముగ,) సరస్వత్యా=సరస్వతీ దేవతతో, సమఞ్జాతే=సంయోజనము చేయుచున్నారు.

తాత్పర్యము : ఓ యశ్వినీ దేవతలారా! ఉషాసా నక్త శబ్ద వాచ్యులును, అహోరాత్రాభిమానినులునగు సప్తమ ప్రయాజ దేవత లింద్రుని పగలు ఇంద్రియములతోను, సాయంసమయమున శోభనమైన రూపముతోను కూర్చుచున్నారు. ఆ విధముగ సరస్వతీ దేవతతో కూర్చుచున్నారు. ఇది సప్తమ ప్రయాజ మంత్రము.

8. మంత్రము : పాతం నో అశ్వినా దివా। పాహి నక్తగ్ం సరస్వతి (3)। దైవ్యా హోతారా భిషజా। పాతమిన్ద్రగ్ం సచా సుతే, ఇతి।

అర్థము : హే అశ్వినా!=ఓ యశ్వినీ దేవతలారా!, దివా=పగటియందు, నః=మమ్ము, పాతమ్=రక్షింపుcడు. హే సరస్వతి!=ఓ సరస్వతీదేవీ!, నక్తమ్=రాత్రియందు, నః=మమ్ము, పాహి=రక్షించుము. హే దైవ్యా హోతారా!=దైవ్య హోతృ శబ్ద వాచ్యులైన ఓ అష్టమ ప్రయాజ దేవతలారా!, (యువామ్=మీరు,) భిషజా (జౌ)=చికిత్సకులుగా, సచా=పరస్పరము కలసినవారై, ఇన్ద్రమ్=ఇంద్రుని, సుతే=ప్రవృత్తమైన కర్మయందు, పాతమ్=రక్షింపుcడు.

తాత్పర్యము : తాత్పర్యము స్పష్టము. ఇది యష్టమ ప్రయాజ మంత్రము.

9. మంత్రము : తిస్రస్త్రేధా సరస్వతీ । అశ్వినా భారతీడా । తీవ్రం పరిస్రుతా సోమమ్ । ఇన్ద్రాయ సుషవు ర్మదమ్, ఇతి ।

అర్థము : హే అశ్వినా (నౌ)!=ఓ యశ్వినీ దేవతలారా!, సరస్వతీ భారతీ ఇడా=సరస్వతి, భారతి, ఇడ యనెడి, తిస్రః=ముగ్గురు నవమ ప్రయాజ దేవతలు, త్రేధా=లోకత్రయ రూపమున మూcడు విధములుగ, వర్తమానాః=ఉంటున్నవారై, పరిస్రుతా=అంతటను స్రవించుచున్న సురతో, సహితమ్=కూడినదియు, తీవ్రమ్=తీవ్రమైన వాసనతోc గూడినదియు, సోమమ్=సోమ సదృశమును, మదమ్=మదకరమునైన హవిస్సును, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, సుషవుః=సంపాదించిరి.

తాత్పర్యము : సరస్వతి, భారతి, ఇడ అను ముగ్గురు నవమ ప్రయాజ దేవతలు. ఓ యశ్వినీ దేవతలారా! ఆ ముగ్గురు ప్రయాజదేవతలు లోకత్రయ రూపమున నుంటున్నవారై యింద్రునికొఱకు తీవ్రమైన వాసన కల హవిస్సును సంపాదించిరి. ఆ హవిస్సు స్రవించుచున్న సురతోc గూడినది. సోమ సదృశము, మదకరము నైనది. ఇది నవమ ప్రయాజ మంత్రము.

10. మంత్రము :అశ్వినా భేషజం మధు । భేషజం నః సరస్వతీ । ఇన్ద్రే త్వష్టా యశః శ్రియమ్ । రూపగ్ం రూపమధుః సుతే, ఇతి ।

అర్థము : అశ్వినా=అశ్వినీ దేవతలు, సరస్వతీ=సరస్వతి, త్వష్టా=దశమ ప్రయాజ దేవుcడైన త్వష్టయు, భేషజమ్=అందఱికి ఔషధ రూపమును, మధు=మధురమును, నః=మాకు, భేషజమ్=విశేషముగ ఔషధ రూపమును, యశః=యశప్రదమును, శ్రియమ్=శ్రీప్రదమును, రూపం రూపమ్=బహురూపకరమునగు, (ఇదం హవిః=ఈ హవిస్సును), సుతే=ప్రవృత్తమైన కర్మయందు, అధుః=స్థాపించిరి.

తాత్పర్యము : అశ్వినీ సరస్వతులు, దశమ ప్రయాజ దేవుcడగు త్వష్టయు (వీ రందఱు కలసి) భేషజ మిత్యాది విశేషణ విశిష్టమైన యీ హవిస్సును ప్రారంభించcబడిన కర్మయందు స్థాపించిరి. ఇది దశమ ప్రయాజ మంత్రము.

11. మంత్రము :ఋతుథేన్ద్రో వనస్పతిః శశమానః పరిస్రుతా । కీలాలమశ్విభ్యాం మధు । దుహే ధేనుః సరస్వతీ, ఇతి।

అర్థము : వనస్పతిః=వనస్పతి నామకుఁడైన యేకాదశ ప్రయాజ దేవుఁడు, ఋతుథా=ఆ యా ఋతువునందు, ఇన్ద్రః=ఇంద్రాభిన్నుఁడగుచు, పరిస్రుతా=అంతటను స్రవించుచున్న సురతోc గూడ, శమానః=ఎల్లకాలము ఉంటున్నవాఁడు. అశ్విభ్యామ్=అశ్వినీ దేవతలతో, యుక్తా=కూడియున్న, సరస్వతీ=సరస్వతి, ధేనుః=సంతోషపఱచుచున్న దగుచు, కీలాలమ్=ఉదక సదృశమును, మధు=మధురమునైన, హవిః=హవిస్సును, దుహే=పితుకుచున్నది (సంపాదించుచున్నది).

తాత్పర్యము : ఏకాదశ ప్రయాజ దేవుఁడైన వనస్పతి ఆ యా ఋతువునందు ఇంద్రాభిన్నుఁడుగా నంతటను స్రవించుచున్న సురతోc గూడ ఎల్లకాలము ఉంటున్నాఁడు. అశ్వినీ దేవతలతోc గూడియున్న సరస్వతి సంతోషపరచుచున్న దగుచు నుదక సదృశమైన మధుర హవిస్సును సంపాదించుచున్నది.

12. మంత్రము :గోభిర్న సోమమశ్వినా । మాసరేణ పరిష్కృతా । సమధాతాగ్ం సరస్వత్యా । స్వాహేన్ద్రే సుతం మధు

(౪), ఇతి ।

నగ్నహుః పాతవే సరస్వత్యధుః సుతే కష్టా చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే ద్వాదశోఽనువాకః ॥౧౨ ॥

అర్థము : హే అశ్వినౌ!=ఓ యశ్వినీ దేవతలారా!, గోభిః న=గవాదులతోc గూడినదియు, మాసరేణ పరిష్కృతా (తమ్)=యవలపిండితో నలంకరించcబడినదియు, సోమమ్=సోమ సదృశమును, మధు=మధురమునునగు, (ఇదం హవిః=ఈ హవిస్సును), సరస్వత్యా=సరస్వతితోను, స్వాహా=స్వాహా శబ్ద వాచ్యుఁడైన చరమ ప్రయాజ దేవునితోను, (సహితౌ=కూడియున్న, యువామ్=మీరు), ఇన్ద్రే=ఇంద్రునియందు, సమధాతామ్=బాగుగ స్థాపించిరి.

తాత్పర్యము : ఓ యశ్వినీ దేవతలారా! గవాది ఋషభ చ్ఛాగ మేషములతోc గూడ కూడియున్నదియు, యవలపిండితో నలంకరించcబడినదియు, సోమ సదృశమునైన యీ మధుర హవిస్సును స్వాహా శబ్ద వాచ్యుఁడైన ద్వాదశ ప్రయాజ దేవునితోc గూడినవారై మీరు ఇంద్రునియందు బాగుగ స్థాపించిరి. ఈ విధముగ వికల్పితమైన ద్వితీయ ప్రయాజహోమముతోc గూడిన ప్రయాజహోమములయొక్క యాజ్యలైన ద్వాదశ మంత్రము లభిహితము లైనవి.

ద్వాదశానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే
త్రయోదశోఽనువాకః

1. మంత్రము : **అశ్వినా హవిరిన్ద్రియమ్ । నముచేర్ధియా సరస్వతీ । ఆ శుక్ర మాసురాద్వసు । మఘు మిన్ద్రాయ**

జభ్రిరే, ఇతి ।

అవతారిక: ద్వాదశానువాకమునందు ఆప్రీనామక ప్రయాజ యాజ్య లభిహితములైనవి. ఈ త్రయోదశానువాకమునందు వపా హోమములయొక్క యాజ్యానువాక్యలు చెప్పబడుచున్నవి. త్రి పశుకమునందు వపా పురోడాశ హవిర్యాగములయొక్కపురోనువాక్యలే యాజ్యలు. అందు మూడు వపా హోమములకు మూడు ఋక్కులు. ఆ ఋక్కులలో ఒక్కొక్క ఋక్కు ఒకానొక వపయందు పురోనువాక్య, ఒకానొక వపయందు యాజ్యయునని యీ విధముగ ఋక్కు రెండు రూపములుగ నున్నది. అందు ప్రథమ వపయందు పురోనువాక్యయు, తృతీయ వపయందు యాజ్యయునైన ఋక్కు ఇది.

అర్థము : అశ్వినా=అశ్వినీ దేవతలు, సరస్వతీ=సరస్వతియు, (మిలిత్వా=కలసి,) ధియా=స్వ బుద్ధిచే, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, నముచేః అసురాత్=నముచినామక రాక్షసునినుండి, ఇన్ద్రియమ్=ఇంద్రియ వర్ధకమును, శుక్రమ్=నిర్మలమును, వసు=నివాస కారణమును, మఘమ్=మహనీయమునగు హవిః=హవిస్సును, ఆజభ్రిరే=తెచ్చిరి.

తాత్పర్యము : అశ్వినీదేవతలు, సరస్వతియు కలసి స్వబుద్ధిచే నింద్రునికొఱకు నముచి రాక్షసునినుండి హవిస్సును తెచ్చిరి. ఆ హవిస్సు ఇంద్రియాది విశేషణ విశిష్టమైనది.

2. మంత్రము : **యమశ్వినా సరస్వతీ । హవిషేన్ద్ర మవర్ధయన్ । స బిభేద బలం మఘమ్ । నముచావసురే సచా,**

ఇతి।

అర్థము : అశ్వినా=అశ్వినీ దేవతలు, సరస్వతీ=సరస్వతియు, (ఏతే త్రయః=ఈ మువ్వురు,) హవిషా=హవిస్సుచే, యమ్ ఇన్ద్రమ్=ఏ యింద్రుని, హవిషా=హవిస్సుచే, అవర్ధయన్=వృద్ధి నొందించిరో, సః=ఆ యింద్రుడు, నముచౌ ఆసురే=అసుర జాతీయుడైన నముచియందు, సచా=సంబద్ధమైన (సంబద్ధుడైన), మఘమ్=మహనీయమైన (మహనీయుడైన), బలమ్=బలమును (బల నామకుడైన యసురుని), బిభేద=భేదించెను.

తాత్పర్యము : అశ్వినీ దేవతలు, సరస్వతి అను నీ మువ్వురు హవిస్సుచే నింద్రుని వృద్ధి నొందించిరి. వృద్ధి నొందిన యా యింద్రుడు నముచి రాక్షసునియందు సంబద్ధమైయున్న బలమును లేదా -సంబద్ధుడైయున్న బల నామకుడైన యసురుని భేదించెను. ఇది ప్రథమ వపయందు యాజ్యయు, ద్వితీయ వపయందు పురోనువాక్యయునైన ఋక్కు.

3. మంత్రము : **తమిన్ద్రం పశవ: సచా । అశ్వినోభా సరస్వతీ (ఌ) । దధానా అభ్యనూషత । హవిషా యజ్ఞ మిన్ద్రియమ్,**

ఇతి ।

అర్థము : పశవ: =ఛాగ మేష ఋషభము లనెడి పశువులు, ఉభా (భౌ) అశ్వినా (నౌ)=అశ్వినీ దేవత లుభయులు, సరస్వతీ=సరస్వతియు, సచా =పరస్పరము సంబద్ధులై, ఇన్ద్రియమ్=ఇంద్రియ వృద్ధి హేతువైన, యజ్ఞమ్=యజ్ఞమును, హవిషా =హవిస్సుచే, దధానా:=ధరించుచున్నవారై, తమ్ ఇన్ద్రమ్=ఆ యింద్రుని, అభ్యనూషత =అభిముఖముగ ననుసరించి యుండిరి. ఛాగము=మేకపోతు. మేషము=పొట్టేలు. ఋషభము=ఎద్దు.

తాత్పర్యము : ఛాగ మేష వృషభములు, అశ్వినీ దేవత లుభయులు, సరస్వతియు ననెడి వీ రందఱు పరస్పరము కూడుకొనినవారై యింద్రియ వృద్ధి హేతువైన యజ్ఞమును హవిస్సుచే ధరించుచు నా యింద్రున కభిముఖముగ ననుసరించి యుండిరి. ఇది ద్వితీయ వపయందు యాజ్యయు, తృతీయ వపయందు పురోనువాక్యయునైన ఋక్కు.

4. మంత్రము : **య ఇన్ద్రే ఇన్ద్రియం దధు: । సవితా వరుణో భగ: । స సుత్రామా హవిష్పతి: । యజమానాయ సశ్చత,**

ఇతి ।

అర్థము : యే (యస్మిన్) ఇన్ద్రే=ఏ యింద్రునియందు, సవితా =సవిత్ర దేవుడు, వరుణ:=వరుణ దేవుఁడు, భగ:=భగ నామకదేవుఁడును, ఇన్ద్రియమ్=ఇంద్రియ సామర్థ్యమును, దధు:=స్థాపించిరో, (సంపాదించిరో), స:=ఆ యింద్రుఁడు, సుత్రామా =సుష్ఠుగ రక్షకుఁడును, హవిష్పతి:=హవిస్సులకు పాలకుఁడును, యజమానాయ=యజమానునికొఱకు, సశ్చత=సంబద్ధుఁడు నాయెను.

తాత్పర్యము : ఇంద్ర సవిత్ర వరుణులు పురోడాశదేవతలు. భగ నామకుఁడైన యొకానొక దేవుఁడు తత్సహచారి. సవిత్ర వరుణ భగ దేవత లింద్రునియందు ఇంద్రియ సామర్థ్యమును సంపాదించిరి. ఆ యింద్రుఁడు సుష్ఠుగ రక్షకుఁడుగాను, హవిస్సులకు పాలకుఁడుగాను, యజమానునిమిత్తము సంబంధము కలవాఁడుగాను నుండెను. ఇఁక మూఁడు పురోడాశములందు పూర్వమువలె మూఁడు ఋక్కులామ్నాతములైనవి. వానిలో ప్రథమ పురోడాశమునకు పురోనువాక్యగాను, తృతీయ పురోడాశమునకు యాజ్యగాను ఈ ఋక్కు ఆమ్నాత మైనది.

5. మంత్రము : **సవితా వరుణో దధత్ । యజమానాయ దాశుషే । ఆదత్త నముచేర్వస: । సుత్రామా బలమిన్ద్రియమ్**

(ఎ), ఇతి ।

అర్థము : సవితా =సవిత్ర దేవుఁడు, దాశుషే=హవిస్సు నొసఁగునట్టి, యజమానాయ=యజమానునికొఱకు, దధత్=అపేక్షితమును సంపాదించుఁగాక. తథా=ఆ విధముగ, వరుణః=వరుణ దేవుఁడు, దధత్. సుత్రామా=సుష్ఠుగ రక్షకుఁడైన యింద్రుఁడు, బలమ్=బలమును, ఇన్ద్రియమ్=ఇంద్రియ సామర్థ్యమును, వసు=బలేంద్రియములకు కారణమైన హవిస్స్వరూప ధనమును, నముచేః=నముచి సమీపమునుండి, ఆదత్త=తెచ్చెను.

తాత్పర్యము : సవిత్ర వరుణ దేవతలు హవిస్సు నొసఁగునట్టి యజమానునికొఱకు అపేక్షితమును సంపాదింతురు గాక. సుత్రామయైన యింద్రుఁడు బలమును, ఇంద్రియమును, తదుభయ కారణమైన హవిస్స్వరూప ధనమును నముచి సమీపమునుండి తెచ్చెను. ఇది ప్రథమ పురోడాశమునకు యాజ్యయు, ద్వితీయ పురోడాశమునకు పురోనువాక్యయునైన ఋక్కు.

6. మంత్రము : వరుణः క్షత్రమిన్ద్రియమ్ । భగేన సవితా శ్రియమ్ । సుత్రామా యశసా బలమ్ । దధానా యజ్ఞమాసత,

ఇతి ।

అర్థము : వరుణః=వరుణుఁడు, క్షత్రమ్=బలమును, ఇన్ద్రియమ్=ఇంద్రియ సామర్థ్యమును, దధాతి=సంపాదించుచున్నాఁడు. భగేన సహ=భగదేవునితోఁ గూడ, సవితా=సవిత్రదేవుఁడు, శ్రియమ్=సంపదను, దధాతి. సుత్రామా=ఇంద్రుఁడు, యశసా సహ=కీర్తితోఁ గూడ, బలమ్=బలమును, దధాతి.(తే ఏతే త్రయఃఅటువంటి ఈ ముగ్గురు దేవతలు,) దధానాః=త్రివిధమును సంపాదించుచున్నవారై (ఇచ్చుచున్నవారై),యజ్ఞమ్=యజ్ఞమును, ఆసత=పొందిరి.

తాత్పర్యము : స్పష్టము. ఇది ద్వితీయ పురోడాశమునకు యాజ్యయు, తృతీయ పురోడాశమునకు పురోనువాక్యయునైన ఋక్కు.

7. మంత్రము : అశ్వినా గోభిరిన్ద్రియమ్ । అశ్వేభిర్వీర్యం బలమ్ । హవిషేన్ద్రగ్ం సరస్వతీ । యజమాన మవర్ధయన్,

ఇతి ।

అర్థము : అశ్వినా=అశ్వినీ దేవత లిద్దఱు, సరస్వతీ=సరస్వతియు, (ఏతే త్రయఃదేవాఃఈ ముగ్గురు దేవతలు) గోభిః=గోవులచే, ఇన్ద్రియమ్=ఇంద్రియ సామర్థ్యమును, అశ్వేభిః (అశ్వైఃవ్యత్యయము)=అశ్వములచే, వీర్యమ్=తేజమును, బలమ్=బలమును, (సంపాద్య=సంపాదించి,) హవిషా=ఇచటఁ ఉన్నటువంటి హవిస్సుచే, ఇన్ద్రమ్=ఇంద్రుని, యజమానమ్=యజమానుని, అవర్ధయన్=వృద్ధి నొందించిరి.

తాత్పర్యము : అశ్వినీ దేవత లుభయులు, సరస్వతియునగు నీ ముగ్గురు దేవతలు గోవులచే నింద్రియ సామర్థ్యమును, అశ్వములచే తేజమును, బలమును సంపాదించి ఇచటఁ గల హవిస్సుచే నింద్రుని, యజమానుని వృద్ధి నొందించిరి. అనంతరము హవిస్సునకు మూఁడు ఋక్కు లామ్నాతము లైనవి. అందు ఇది ప్రథమ హవిస్సునకు పురోనువాక్యయు, తృతీయ హవిస్సునకు యాజ్యయునైన ఋక్కు.

8. మంత్రము : తా నాసత్యా సుపేశసా । హిరణ్యవర్తనీ నరా । సరస్వతీ హవిష్మతీ । ఇన్ద్ర కర్మసు నోऽవత, ఇతి ।

అర్థము : తా (తౌ) నాసత్యా (త్యౌ)=ఆ యశ్వినీ దేవతలు, సుపేశసా (సౌ)=మంచి రూపము కలవారు. హిరణ్యవర్తనీ=స్వర్ణాభరణములతోఁ గూడ నున్నవారు. నరా (రౌ)=జగద్వ్యవహారమునకు నేతలు. సరస్వతీ చ=సరస్వతియు, హవిష్మతీ=హవిస్సు కలది. హే ఇన్ద్ర!=ఓ యింద్రుఁడా!, త్వం చ=నీవును, ఏతే చ=ఈ సరస్వతియు నశ్వినీ దేవతలును, కర్మసు=అనుష్ఠించఁబడుచున్న యీ కర్మలందు, నః=మమ్ము, అవత=రక్షింపుఁడు.

తాత్పర్యము : స్పష్టము. ఇది ప్రథమ హవిస్సునకు యాజ్యయు, ద్వితీయ హవిస్సునకు పురోనువాక్యయునైన ఋక్కు.

9. మంత్రము : తా భిషజా సుకర్మణా । సా సుదుఘా సరస్వతీ । స వృత్రహా శతక్రతుః । ఇన్ద్రాయ దధురిన్ద్రియమ్ (౬), ఇతి ।

ఉభా సరస్వతీ బలమిన్ద్రియం నరా షట్ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే త్రయోదశోऽనువాకః ॥౧౩ ॥

అర్థము : తా భిషజా (తౌ భిషజౌ)=ఆ చికిత్సకులైన యశ్వినీ దేవతలు, సుకర్మణా (సుకర్మాణౌ)=శోభన కర్మ యుక్తులు. సా సరస్వతీ=ఆ సరస్వతి, సుదుఘా=సుష్ఠుగా దోహనముతోఁ గూడినది (ఫలము నొసఁగునది). సః వృత్రహా=ఆ యింద్రుఁడు, శతక్రతుః=శత సంఖ్యాక క్రతు యుక్తుఁడు. (తే సర్వేఽపి=వా రందఱును,) ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, ఇన్ద్రియమ్=ఇంద్రియ సామర్థ్యమును, దధుః=సంపాదించిరి.

తాత్పర్యము : చికిత్సకులైన యా యశ్వినీ దేవతలు మంచి కర్మ కలవారు. ఆ సరస్వతియు బాగుగ ఫలముల నొసఁగునది. వృత్రహంతయైన యా యింద్రుఁడు శత సంఖ్యాక క్రతువుల నాచరించినవాఁడు. వా రందఱు ఇంద్రునికై యింద్రియ సామర్థ్యమును సంపాదించిరి. ఇంద్రుఁడు కూడ స్వయముగ ప్రవర్తించుచున్నాఁడని భావము. ఇది ద్వితీయ హవిస్సునకు యాజ్యయు, తృతీయ హవిస్సునకు పురోనువాక్యయునైన ఋక్కు.

త్రయోదశానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే
చతుర్దశో ఽనువాకః

1. మంత్రము : **దేవం బర్హిః సరస్వతీ । సుదేవమిన్ద్రే అశ్వినా । తేజో న చక్షురక్ష్యోః । బర్హిషా దధురిన్ద్రియమ్ । వసువనే వసుధేయస్య వియన్తు యజ, ఇతి ।**

అవతారిక: త్రయోదశానువాకమునందు వపా పురోడాశ హవిస్సులకు యాజ్యా పురోనువాక్య లభిహితము లైనవి. ఇcక నీ చతుర్దశానువాకమునందు అనూయాజ హోమములకు మైత్రావరుణ ప్రైష మంత్రములు చెప్పcబడుచున్నవి.

అర్థము : దేవమ్=ద్యోతమానమును, సుదేవమ్=మంచి దేవతలు కలదియునైన, బర్హిః=బర్హిశ్శబ్ద వాచ్యమైన ప్రథమానూయాజ దేవతా స్వరూపము, సరస్వతీ=సరస్వతియు, అశ్వినా=అశ్వినీ దేవతలును, అక్ష్యోః=అక్షి గోళకములందు, తేజః చక్షుః న=తేజోరూప చక్షురింద్రియమునువలె, బర్హిషా= బర్హిర్దేవతద్వారా, ఇన్ద్రే=ఇంద్రునియందు, ఇన్ద్రియమ్=ఇంద్రియ సామర్థ్యమును, దధుః=స్థాపించిరి. వసుధేయస్య=ద్రవ్యాధారకుcడైన దేవునియొక్క, వసువనే=ధనదాన నిమిత్తము, వియన్తు=బర్హిరాది దేవత లాజ్యమును త్రాగుదురు గాక. తదర్థమ్=అందుకొఱకు, హే హోతః!=ఓ హోతా!, యజ=యాజ్యను పఠించుము.

తాత్పర్యము : ప్రకాశించుచున్నవాcడును, మంచి దేవతలు కలవాడునునగు బహిర్నామక దేవుcడును, సరస్వతియు, అశ్వినీ దేవతలును అక్షిగోళకములందు తేజోరూపమైన చక్షురింద్రియమును స్థాపించుచున్న విధముగ బర్హిర్దేవతద్వారా ఇంద్రునియందు ఇంద్రియ సామర్థ్యమును స్థాపించిరి. ద్రవ్యాధారకుcడైన దేవుcడు ధనమును దానము చేయునిమిత్తము బర్హిరాది దేవత లాజ్యమును త్రాగుదురు గాక. అందుకై ఓ హోతా! యాజ్యను పఠించుము. ఇది ప్రథమ ప్రైష మంత్రము.

2. మంత్రము : **దేవీర్ద్వారో అశ్వినా । భిషజేన్ద్రే సరస్వతీ । ప్రాణం న వీర్యం నసి । ద్వారో దధురిన్ద్రియమ్ । వసువనే వసుధేయస్య వియన్తు యజ, (౧), ఇతి ।**

అర్థము : ద్వారః=ద్వార్ శబ్దవాచ్యలైన ద్వితీయానుయాజ దేవతలు, దేవీః=ప్రకాశించుచున్నవారై, భిషజా (జౌ)=చికిత్సకులైన, అశ్వినా (నౌ)=అశ్వినీ దేవతలు, సరస్వతీ=సరస్వతియు, నసి=నాసికయందు, వీర్యం ప్రాణం న=వీర్య హేతువైన ప్రాణమునువలె, ఇన్ద్రే=ఇంద్రునియందు, ఇన్ద్రియమ్=ఇంద్రియ సామర్థ్యమును, దధుః=స్థాపించిరి. 'వసువనే' ఇత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము : ద్వార్ శబ్దాభిధేయలైన ద్వితాయానూయాజ దేవతలు ప్రకాశించుచు చికిత్సకులైన యశ్వినీ దేవతలతోను, సరస్వతీ దేవతతోను కూడినవారై వీర్య హేతువైన ప్రాణవాయువును నాసికయందు స్థాపించువిధముగ నింద్రునియందు ఇంద్రియ సామర్థ్యమును స్థాపించిరి. ఇది ద్వితీయ మంత్రము.

3. మంత్రము : **దేవీ ఉషాసా వశ్వినా । భిషజేన్ద్రే సరస్వతీ బలం న వాచ మాస్యే । ఉషాభ్యాం దధురిన్ద్రియమ్ ।**

వసువనే వసుధేయస్య వియన్తు యజ, ఇతి ।

అర్థము : దేవీ=ద్యోతనా స్వరూపిణులైన, ఉషాసా=ఉషశ్శబ్ద వాచ్యులైన తృతీయానూయాజ దేవతలు, భిషజా అశ్వినా=చికిత్సకులైన యశ్వినీ దేవతలు, సరస్వతీ=సరస్వతియు, ఆస్యే=ముఖమునందు, వాచమ్=వాగింద్రియ సామర్థ్యమును, బలం న=బలమునువలె, (సర్వే దేవాః=సర్వ దేవతలు,) ఉషాభ్యామ్=ఉషా దేవతద్వారా, ఇన్ద్రే=ఇంద్రునియందు, ఇన్ద్రియమ్=ఇంద్రియ సామర్థ్యమును, దధుః=స్థాపించిరి. 'వసువనే' ఇత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము : ద్యోతన స్వరూపిణులైన ఉషశ్శబ్ద వాచ్యులైన తృతీయానూయాజ దేవతలు, చికిత్సకులైన యశ్వినీ దేవతలును, సరస్వతీ దేవతయు బలమునువలె ముఖమునందు వాగింద్రియ సామర్థ్యమును స్థాపించిన విధముగ సర్వ దేవతలు ఉషా దేవతల ద్వారా యింద్రునియందు ఇంద్రియ సామర్థ్యమును స్థాపించిరి. శేషము పూర్వవత్తు. ఇది తృతీయ మంత్రము.

4. మంత్రము : **దేవీ జోష్ట్రీ అశ్వినా । సుత్రామేన్ద్రే సరస్వతీ । శ్రోత్రం న కర్ణయోర్యశః । జోష్ట్రీభ్యాం దధురిన్ద్రియమ్।**

వసువనే వసుధేయస్య వియన్తు యజ (ఎ), ఇతి ।

అర్థము : దేవీ=ద్యోతన స్వరూపిణులైన, జోష్ట్రీ=జోష్ట్రీ శబ్దవాచ్యులైన, చతుర్థానూయాజ దేవతలు, అశ్వినా=అశ్వినీ దేవతలు, సుత్రామేన్ద్రే=సుత్రామాఖ్యుడైన యింద్రుడు, (ప్రథమార్థమున సప్తమీవిభక్తి.) సరస్వతీ=సరస్వతియు, కర్ణయోః=కర్ణగోళకములందు, యశః=యశఃకారణమైన, శ్రోత్రం న=శ్రోత్రేంద్రియమును వలె, (సర్వే దేవాః=సర్వ దేవతలు,) జోష్ట్రీభ్యామ్=జోష్ట్రీ దేవతల ద్వారా, ఇన్ద్రే=ఇంద్రునియందు, ఇన్ద్రియమ్=ఇంద్రియ సామర్థ్యమును, దధుః=స్థాపించిరి. 'వసువనే' ఇత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము : ద్యోతన స్వరూపిణులైన జోష్ట్రీ శబ్ద వాచ్యులైన చతుర్థానూయాజ దేవతలు, సుత్రామాఖ్యుడైన యింద్రుడు, అశ్వినీదేవతలు, సరస్వతియు ననెడి ఈ దేవతలు కర్ణగోళకములందు యశఃకారణమైన శ్రోత్రేంద్రియమును స్థాపించినవిధముగ సర్వ దేవతలు ఇంద్రునియందు ఇంద్రియ సామర్థ్యమును జోష్ట్రీ దేవతల ద్వారా స్థాపించిరి. శేషము పూర్వవత్తు. ఇది చతుర్థ మంత్రము.

5. మంత్రము : **దేవీ ఊర్జాహుతీ దుఘే సుదుఘే । పయసేన్ద్రగ్ం సరస్వత్యశ్వినా భిషజా కవత । శుక్రం న జ్యోతిః**

స్తనయోరాహుతీ ధత్త ఇన్ద్రియమ్ । వసువనే వసుధేయస్య వియన్తు యజ, ఇతి ।

అర్థము : దేవీ=ద్యోతన స్వరూపిణులు, దుఘే=అభీష్ట ఫలమును పితుకువారును (అభీష్ట ఫలము నొసగువారును) సుదుఘే=సుష్ఠుగ ఫలము నొసగుటకు శక్యులునగు, ఊర్జాహుతీ=ఊర్జాహుతి శబ్ద వాచ్యులైన

పంచమానూయాజ దేవతలు, సరస్వతీ=సరస్వతీ దేవతయు, భిషజా అశ్వినా=చికిత్సకులైన యశ్వినీ దేవతలు నైన, (యూయమ్=మీరు,) పయసా=హవిస్సుచే, ఇన్ద్రమ్=ఇంద్రుని, అవత=రక్షించుఁడు. ఆహుతీ=ఆహుతి దేవతలు, స్తనయోఃస్తనములందు, శుక్రమ్=శుద్ధమైన, జ్యోతిఃన=జ్యోతిస్సునువలె, ఇన్ద్రియమ్=ఇంద్రియ సామర్థ్యమును, ధత్తఃస్థాపించుచున్నారు. 'వసువనే' ఇత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము : ఊర్జాహుతి శబ్ద వాచ్యులైన పంచమానూయాజ దేవతలు ద్యోతన స్వరూపిణులు. అభీష్ట ఫలము నొసంగువారు. సుష్ఠగ ఫలము నొసఁగుటకై సమర్థులు. అట్టి యాహుతి దేవతలు, సరస్వతియు, చికిత్సకులైన యశ్వినీ దేవతలునైన మీరు హవిస్సుచే నింద్రుని రక్షించుఁడు. ఆహుతి దేవతలు స్తనములందు శుద్ధమైన జ్యోతీ రూప క్షీరమును స్థాపించుచున్న విధముగ నింద్రునియందు ఇంద్రియ సామర్థ్యమును స్థాపించుచున్నారు. శేషము పూర్వవత్తు. ఇది పంచమ మంత్రము.

6. మంత్రము : దేవా దేవానాం భిషజా । హోతారా విన్ద్ర మశ్వినా । వషట్కారైః సరస్వతీ । త్విషిం న హృదయే మతిమ్।

హోత్రభ్యాం దధురిన్ద్రియమ్ । వసువనే వసుధేయస్య వియన్తు యజ (3), ఇతి ।

అర్థము : దేవా (వౌ)=ద్యోతనాత్మకులైన, హోతారౌ=హోత్ర శబ్ద వాచ్యులైన షష్ఠానూయాజ దేవతలు, దేవానాం భిషజా=దేవతలకు చికిత్సకులైన, అశ్వినా=అశ్వినీ దేవతలు, వషట్కారైఃవషట్కార దేవతలతో, (సహితా=కూడిన,) సరస్వతీ=సరస్వతియు, ఏతే యూయమ్=ఈ మీరు, ఇన్ద్రమ్=ఇంద్రుని, అవత=రక్షించుఁడు. (పునరపి=ఇంకను, తే సర్వే=ఆ దేవత లందఱు,) హృదయే=హృదయ కమలమునందు, మతిమ్=బుద్ధిరూపమైన, త్విషిం న=దీప్తినివలె, హోత్రభ్యామ్=హోత్ర దేవతల ద్వారా, ఇన్ద్రియమ్=ఇంద్రియ సామర్థ్యమును, దధుఃస్థాపించిరి. 'వసువనే' ఇత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము : ద్యోతనాత్మకులైన హోత్ర శబ్ద వాచ్య షష్ఠానూయాజ దేవతలు, దేవతలకు చికిత్సకులైన యశ్వినీ దేవతలు, వషట్కార దేవతలతోఁ గూడిన సరస్వతియునగు మీరు ఇంద్రుని రక్షించుఁడు. ఇంకను ఆ దేవత లందఱు హృదయ కమలమునందు బుద్ధిరూపమైన దీప్తిని స్థాపించుచున్న విధముగ హోత్ర దేవత ల ద్వారా యింద్రునియందు ఇంద్రియ సామర్థ్యమును స్థాపించిరి. శేషము పూర్వవత్తు. ఇది షష్ఠ మంత్రము.

7. మంత్రము : దేవీస్తిస్రస్తిస్రో దేవీః । సరస్వత్యశ్వినా భారతీడా శూషం న మధ్యే నాభ్యామ్ । ఇన్ద్రాయ దధురిన్ద్రియమ్।

వసువనే వసుధేయస్య వియన్తు యజ, ఇతి ।

అర్థము : దేవీఃద్యోతన స్వరూపిణులైన, సరస్వతీ భారతీ ఇడా, తిస్రఃతిస్రఃదేవీఃఒకప్పుడును పరస్పరము విడిపోనట్టి సరస్వతి, భారతి, ఇడ యనెడి సప్తమానూయాజ దేవతలు, సరస్వత్యశ్వినా=సరస్వత్యశ్వినీ దేవతలును, మధ్యే=శరీర మధ్యమందలి, నాభ్యామ్=నాభియందు, శూషం న=బలమునువలె, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, ఇన్ద్రియమ్=ఇంద్రియ సామర్థ్యమును, దధుఃస్థాపించిరి (సంపాదించిరి). 'వసువనే' ఇత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము : ముగ్గురు దేవతలు పరస్పర మొకప్పుడును విడిపోనివారని తెలియఁజేయుటకై మంత్రమునందు ''త్రిస్రఃదేవీః'' అనిపునరుక్తమైనది. లేదా -ఒక్కొక్క దేవతకు మూర్తిత్రయ వివక్షచే పునరుక్తియని గ్రహించవచ్చును. సరస్వతి, భారతి, ఇడ యను ముగ్గురు దేవతలు, సరస్వతి, అశ్వినీదేవతలును శరీర మధ్యభాగమునందలి నాభియందు బలమును స్థాపించిన విధముగ నింద్రునియందు ఇంద్రియ సామర్థ్యమును స్థాపించిరి. శేషము పూర్వవత్తు. ఇది సప్తమ మంత్రము.

8. మంత్రము : దేవ ఇన్ద్రో నరాశగ్ంసః । త్రివరూథః సరస్వత్యా కశ్విభ్యా మీయతే రథః । రేతో న రూప మమృతం జనిత్రమ్ । ఇన్ద్రాయ త్వష్టా దధదిన్ద్రియాణి । వసువనే వసుధేయస్య వియన్తు యజ (౪), ఇతి ।

అర్థము : దేవః=ద్యోతనాత్మకుఁడును, ఇన్ద్రః=పరమైశ్వర్య యుక్తుఁడును, త్రివరూథః=సేనాత్రయ యుక్తుఁడును, రథః=రథయుక్తుఁడునగు, నరాశంసః=నరాశంసాఖ్యుఁడైన అష్టమానూయాజ దేవుఁడు, సరస్వత్యా=సరస్వతితోడను, అశ్విభ్యామ్=అశ్వినీ దేవతలతోడను, ఈయతే=వ్యాప్తుఁ డగుచున్నాఁడు. రూపమ్=రూప సంపాదకమును, అమృతమ్= సుఖకారణమును, జనిత్రమ్=ప్రజోత్పాదకమునగు, రేతః న =రేతస్సునువలె, త్వష్టా=నరాశంసాఖ్య దేవుఁడు, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, ఇంద్రియాణి=ఇంద్రియ సామర్థ్యములను, దధత్=సంపాదించుఁగాక. వ్యాప్తి=వ్యాపారము. ''వసువనే'' ఇత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము : 'దేవః' ఇత్యాది విశేషణ విశిష్టుఁడైన నరాశంస నామకుఁడగు అష్టమానూయాజ దేవుఁడు సరస్వత్యశ్వినీ దేవతలతోఁ గూడ వ్యవహరించఁబడుచున్నాఁడు. రూప మిత్యాది విశేషణ విశిష్టమైన రేతస్సును స్వస్థానమున స్థాపించుచున్నవిధముగ నరాశంసాఖ్యుఁడైన యష్టమానూయాజ దేవుఁ డింద్రునికొఱకు ఇంద్రియ సామర్థ్యములను సంపాదించుఁగాక. శేషము పూర్వవత్తు. ఇది అష్టమ మంత్రము.

9. మంత్రము : దేవ ఇన్ద్రో వనస్పతిః । హిరణ్యపర్ణో అశ్విభ్యామ్ । సరస్వత్యాః సుపిప్పలః । ఇన్ద్రాయ పచ్యతే మధు। ఓజో న జూతిమృషభో న భామమ్ । వనస్పతిర్నో దధదిన్ద్రియాణి । వసువనే వసుధేయస్య వియన్తు యజ, ఇతి ।

అర్థము : వనస్పతిః=వనస్పతి శబ్ద వాచ్యుఁడైన నవమానూయాజ దేవుఁడు, దేవః=ద్యోతనాత్మకుఁడు. ఇన్ద్రః=ఇంద్రునితోఁ గూడినవాఁడు. హిరణ్యపర్ణః=సువర్ణపత్రములు కలవాఁడు. అశ్విభ్యామ్=అశ్వినీదేవతలతో, యుక్తః=కూడినవాఁడు. సరస్వత్యాఃసంబన్ధీ=సరస్వతీదేవతకు సంబంధించినవాఁడు. సుపిప్పలః=మంచి ఫలములతోఁ గూడినవాఁడు. (అస్మిన్ యజ్ఞే=ఈ యజ్ఞమునందు,) మధు=మధురమైన, హవిః=హవిస్సు, పచ్యతే =పచనము చేయఁబడుచున్నది. ఓజః న జూతిమ్=శరీర మధ్యమున బలశక్తివేగము నుత్పాదించుచున్నవిధముగను, ఋషభః న భామమ్=(లోకమున ఒకానొక) వృషభము గర్వించినదై

క్రోధమును కలుగc జేయువిధముగను, వనస్పతిః=వనస్పతి నామకుcడైన నవమానూయాజ దేవుcడు, నః=మాకొఱకు, ఇన్ద్రియాణి=ఇంద్రియ సామర్థ్యములను, దధత్=సంపాదించుcగాక. 'వసువనే' ఇత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము : 'దేవః' ఇత్యాది విశేషణ విశిష్టcడైన వనస్పతి శబ్ద వాచ్యుcడగు నవమానూయాజ దేవుcడు అశ్వినీదేవతలతోc గూడినవాcడు. సరస్వతీ దేవతకు సంబంధించినవాcడు. మఱియు శోభనఫలోపేతుcడు. ఈ యజ్ఞమునందు మధుర హవిస్సు పచనము చేయcబడుచున్నది. శరీర మధ్యమున బలశక్తి వేగము నుత్పాదించుచున్న విధముగను, లోకమునం దొకానొక వృషభము గర్వించినదై క్రోధమును కలుగcజేయుచున్నవిధముగను, ఈ వనస్పతి దేవుcడు మా కొఱకు ఇంద్రియ సామర్థ్యములను సంపాదించుగాక. శేషము పూర్వవత్తు. ఇది నవమ మంత్రము.

10. మంత్రము :**దేవం బర్హిర్వారితీనామ్ । అధ్వరే స్తీర్ణమశ్విభ్యామ్ । ఊర్ణమ్రదాः సరస్వత్యాः (౫) । స్యోనమిన్ద్ర తే సదः । ఈశాయై మన్యుగ్o రాజానం బర్హిషా దధురిన్ద్రియమ్ । వసువనే వసుధేయస్య వియన్తు యజ, ఇతి ।**

అర్థము : బర్హిః=బర్హిర్నామకమైన దశమానూయాజ దేవ స్వరూపము, దేవమ్=ద్యోతనాత్మకము. వారితీనామ్=జలప్రాప్తులకు, సంబంధి=సంబంధించినది. అశ్విభ్యామ్=అశ్వినీదేవతలచే, అధ్వరే=యాగమునందు, స్తీర్ణమ్=పఱచcబడినది. ఊర్ణమ్రదాः=కంబళమువలె మృదువైనది. సరస్వత్యాः=సరస్వతీ దేవతకు, సంబంధి=సంబంధించినది. హే ఇన్ద్ర!=ఓ యింద్రుcడా!, (తాదృశం బర్హిః=అటువంటి బర్హిర్నామక దేవస్వరూపము,) తే=నీకు, స్యోనమ్=సుఖకరమైనది. సదः=ఉపనివేశన స్థానము. ఈశాయై=జగదీశ్వర రూపమైన యింద్రదేవతకొఱకు, మన్యుమ్=వైరివిషయమైన క్రోధమును, రాజానమ్=శరీర దీప్తిని, ఇన్ద్రియమ్=చక్షురాదికమైన యింద్రియ పాటవమును, బర్హిషా=బర్హిర్దేవతద్వారా, (సరస్వత్యాదయः=సరస్వత్యాది దేవతలు,) దధుः=సంపాదించిరి. 'వసువనే' ఇత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము : బర్హిర్నామకమైన దశమానూయాజ దేవతాస్వరూపము ద్యోతనాత్మకము. భూమి జలముచే తడిసినప్పుడు బర్హిస్సు పుట్టును కనుక ఉదక ప్రాప్తులకు సంబంధించినది. అశ్వినీ దేవతలచే యాగమునందు పఱచcబడినది. కంబళమువలె మృదువైనది. సరస్వతీ దేవతకు సంబంధించినది. ఓ యింద్రా! అటువంటి బర్హిర్నామకదేవస్వరూపము నీకు సుఖకరమైనది. ఉపనివేశన స్థానమైనది. (కూర్చుండుటకు స్థానమైనది). సరస్వత్యాది దేవతలు జగదీశ్వర రూపమైన యింద్ర దేవతకొఱకు వైరివిషయ క్రోధమును, శరీర దీప్తిని, చక్షురాది పాటవమును బర్హిర్దేవత ద్వారా సంపాదించిరి. శేషము పూర్వవత్తు. ఇది దశమ మంత్రము.

11. మంత్రము :**దేవో అగ్నిः స్విష్టకృత్ । దేవాన్యక్షద్యథాయథమ్ । హోతారా విన్ద్రమశ్వినా । వాచా వాచగ్o సరస్వతీమ్। అగ్నిగ్o సోమగ్o స్విష్టకృత్ । స్విష్ట ఇన్द్రः సుత్రామా సవితా వరుణో భిషక్ । ఇష్టో దేవో వనస్పతిः ।**

స్విష్టా దేవా ఆజ్యపాః । ఇష్టో అగ్నిరగ్నినా । హోతా హోత్రే స్విష్టకృత్ । యశో న దధదిన్ద్రియమ్ । ఊర్జమపచితిగ్ం స్వధామ్ । వసువనే వసుధేయస్య వియన్తు యజ (౬), ఇతి ।

ద్వారో దధురిన్ద్రియం వసువనే వసుధేయస్య వియన్తు యజ జోష్ట్రీభ్యాం దధురిన్ద్రియం వసువనే వసుధేయస్య వియన్తు యజ హోతృభ్యాం దధురిన్ద్రియం వసువనే వసుధేయస్య వియన్తు యజేన్ద్రియాణి వసువనే వసుధేయస్య వియన్తు యజ సరస్వత్యా వనస్పతిః షట్ చ ।

దైవం బర్హిర్దేవీర్ద్వారో దేవీ ఉషాసావశ్వినా దేవీ జోష్ట్రీ దేవీ ఊర్జాహుతీ దేవా దేవానాం భిషజా వషట్కారైః దేవీస్తిస్రస్తిస్రో దేవీః సరస్వతీ దేవ ఇన్ద్రో నరాశగ్ంసో దేవ ఇన్ద్రో వనస్పతిర్దేవం బర్హిర్వారితీనాం దేవో అగ్నిః స్విష్టకృత్।

సమిధాకమ్ । సౌత్రామణ్యాగ్ం సుతాసుతీ । అజ్జన్త్యయం యజమానః ।

దేవం బర్హిః సరస్వత్యశ్వినా సర్వే వియన్తు । ద్వారస్తిస్రః సర్వే వియన్తు । అజ ఇన్ద్రమోజోకమ్నిం పరః సరస్వతీమ్। అన్యత్ర సరస్వతీ। భిషక్భ్యాం దుహ ఇన్ద్రియమ్ । అన్యత్ర దధురిన్ద్రియమ్ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥౧౪ ॥

అర్థము : దేవః=ద్యోతనాత్మకుఁడైన, స్విష్టకృత్ అగ్నిః=ఏకాదశానూయాజ దేవుఁడైన స్విష్టకృన్నామకాగ్ని, యథాయథమ్=ఆ యా దేవతలకు యోగ్యమగువిధముగ, దేవాన్=దేవతలను, యక్షత్=పూజించెను. ఏ యే దేవతను పూజించెననఁగా :- అయమ్ స్విష్టకృత్=ఈ స్విష్టకృదగ్ని, స్వయం దేహం ధృత్వా=స్వయముగ దేహమును ధరించి, హోతారౌ=దైవ్య మానుష హోతృరూపులైన దేవతలను, ఇన్ద్రమ్=ఇంద్రుని, అశ్వినా=అశ్వినీ దేవతలను, వాచం సరస్వతీమ్=వాగ్రూపయైన సరస్వతిని, వాచా=మంత్రముచే, యక్షత్=పూజించెను. తథా=ఆ విధముగ, అయం స్విష్టకృత్=ఈ స్విష్టకృదగ్ని, అగ్నిం సోమమ్=ఆజ్యభాగ దేవతలైన యగ్నిని, సోమును, యక్షత్.

(అనేన=ఈ స్విష్టికృదగ్నిచే,) సుత్రామా ఇన్ద్రః=సుష్ఠుగ రక్షకుఁడైన ఇంద్రుఁడు, స్విష్టః=సుష్ఠుగ పూజింపఁబడెను. సవితా=సూర్యుఁడు, స్విష్టః. భిషక్=భిషగ్రూపుఁడైన, వరుణః=వరుణుఁడు, స్విష్టః. వనస్పతిః దేవః=యూపదేవుఁడు, ఇష్టః=పూజింపఁబడెను. ఆజ్యపాః దేవాః=ప్రయాజానూయాజ దేవతలు,

స్విష్టాఃసుష్ఠుగపూజింపఁబడిరి. హోతా అగ్నిఃదైవ్య హోతయైన యగ్ని, అగ్నినా=ఈ స్విష్టకృదగ్నిచే, ఇష్టః. స్విష్టకృత్=ఈ స్విష్టకృదగ్ని, హోత్రే=హోమకర్తయైన యజమానునికొఱకు, యశః న=యశస్సునువలె, ఇన్ద్రియమ్=ఇంద్రియ సామర్థ్యమును, ఊర్జమ్=క్షీరాది రసమును, అపచితిమ్=పూజను, స్వధామ్=అన్నమును, దధత్=సంపాదించుచున్నాఁడు.

వసుధేయస్య=ద్రవ్యాధారక దేవునియొక్క, వసువనే=ధనదాన నిమిత్తము, స్విష్టకృదాది దేవాఃస్విష్టకృదాదిదేవతలు, వియన్తు=ఆజ్యమును త్రాగుదురు గాక. తదర్థమ్=అందుకై, హే హోతఃఓ మానుష హోతా!, యజ=యాజ్యను పఠించుము.

తాత్పర్యము : ద్యోతనాత్మకుఁడైన స్విష్టకృదగ్ని ఏకాదశానూయాజ దేవుఁడు. ఆ స్విష్టకృదగ్ని ఆ యా దేవతలకు యోగ్యమగు విధముగ దైవ్య మానుష హోతృ రూపులైన దేవతలను ఇంద్రాది దేవతలను పూజించెను. ఈ స్విష్టకృదగ్ని హోమకర్తయైన యజమానునకై కీర్తినివలె ఇంద్రియ సామర్థమును, క్షీరాదికము నిచ్చుచున్నాఁడు. ద్రవ్యాధారకుఁడైన కుబేరునియొక్క ధన దాన నిమిత్తము స్విష్టకృ దగ్న్యాది దేవత లాజ్యమును త్రాగుదురు గాక. అందుకై ఓ మానుష హోతా ! యాజ్యను పఠించుము.

చతుర్దశానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే
పఞ్చదశోఽనువాకః

1. మంత్రము : అగ్నిమద్య హోతార మవృణీత । అయగ్ం సుతాసుతీ యజమానః । పచన్నక్తీః । పచన్పురోడాశాన్ । గృహ్ణన్గ్రహాన్ । బధ్నన్నశ్విభ్యాం ఛాగగ్ం సరస్వత్యా ఇన్ద్రాయ । బధ్నన్సరస్వత్యై మేష మిన్ద్రాయాశ్విభ్యామ్। బధ్నన్నిన్ద్రాయర్షభ మశ్విభ్యాగ్ం సరస్వత్యై । సూపస్థా అద్య దేవో వనస్పతి రభవత్ । అశ్విభ్యాం ఛాగేన సరస్వత్యా ఇన్ద్రాయ (౧) । సరస్వత్యై మేషేణేన్ద్రాయాశ్విభ్యామ్ । ఇన్ద్రాయర్షభేణాశ్విభ్యాగ్ం సరస్వత్యై। అక్షగ్ంస్తాన్మేదసస్తః ప్రతి పచతా కగ్రభీషుః । అవీవృధన్త గ్రహైః । అపాతా మశ్వినా సరస్వతీన్ద్రః సుత్రామా వృత్రహా । సోమాన్స్వరాణ్ణః । ఉపో ఉక్థామదాః శ్రౌ ద్విమదా అదన్ । అవీవృధన్తా కజ్గూహైః । త్వామద్యర్ష ఆర్షేయర్షీణాం నపాద్వృణీత । అయగ్ం సుతాసుతీ యజమానః । బహుభ్య ఆసంగతేభ్యః । ఏష మేదేవేషు వసువార్యా యక్ష్యత ఇతి । తా యా దేవా దేవదానాన్యదుః । తాన్యస్మా ఆ చ శాస్స్వ । ఆ చ గురస్వ । ఇషితశ్చ హోతరసి భద్రవాచ్యాయ ప్రేషితో మానుషః । సూక్తవాకాయ సూక్తా బ్రూహి(౨), ఇతి ।
ఇన్ద్రాయ యజమానః సప్త చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే పఞ్చదశోకనువాకః ॥౧౫ ॥

అవతారిక : చతుర్దశానువాకమునందు ప్రధాన పశుకర్మ త్రయమునకు సంబంధించిన అనూయాజ ప్రైష మంత్రము లభిహితము లైనవి. ఈ పంచదశానువాకమునందు సూక్తవాక ప్రైష మంత్రము చెప్పఁబడుచున్నది.

అర్థము : సుతాసుతీ=అభిషుతమైన సోమ సురాదికమును, అభిషవ రహితమైన పయఃపురోడాశాదికమును కలవాఁడగు, అయం యజమానఃఈ యజమానుఁడు, పక్తీఃపచనము చేయఁదగిన ద్రవ్యములను పచన్పక్వములుగాc జేయుచు, పురోడాశాన్ఇంద్ర సవిత్రు దేవతాకములైన పురోడాశములను, పచన్పక్వములుగాc జేయుచు, గ్రహాన్ఆశ్వినాది గ్రహములను, గృహ్ణన్పాత్రములందు గ్రహించుచు, ఛాగమ్పొట్టేలును, సరస్వత్యై సరస్వతితోడను, ఇన్ద్రాయఇంద్రునితోడను, కూడియున్న, అశ్విభ్యామ్అశ్వినీ దేవతలకొఱకు, బధ్నన్యూపమునందు బంధించుచు, (సరస్వతీంద్ర యుక్తులైన

యశ్వినీదేవతలకొఱకు యూపమునందు ఛాగమును బంధించుచు అని యర్థము.) మేషమ్=మేకపోతును, ఇన్ద్రాయ అశ్విభ్యామ్=ఇంద్రాశ్వినీ దేవతలతోc గూడిన, సరస్వత్యై=సరస్వతీ దేవతకొఱకు, బధ్నన్=యూపమునందు బంధించుచు, ఋషభమ్=వృషభమును, అశ్విభ్యాం సరస్వత్యై=అశ్వి సరస్వతీ యుక్తుcడైన, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, బన్ధన్=బంధించుచు, అద్య=ఈ కర్మయందు, అగ్నిం హోతారమ్=అగ్నిరూప దైవహోతను, అవృణీత=హోమనిష్పాదక పురుషునిగా వరించెను.

అద్య=ఈ దినమునందు, వనస్పతిః దేవః=యూపాత్మకుcడైన వనస్పతి దేవుcడు, సూపస్థాః (సుష్ఠు ఉపస్థాః)=సుష్ఠుగ స్థిరావస్థానయుక్తుcడు, అభవత్=ఆయెను. సరస్వత్యా ఇన్ద్రాయ అశ్విభ్యామ్=సరస్వతీంద్రయుక్తులును, ముఖ్యులైన యశ్వినీ దేవతలకొఱకు, ఛాగేన=ఛాగ (పొట్టేలు) పశువుతో, యజమానః=యజమానుcడు, పరిచరతి=పరిచర్య చేయవలెను. మేషేణ=(మేcకపోతు) మేషపశువుతో, ఇన్ద్రాయ అశ్విభ్యాం సరస్వత్యై=ఇంద్రాశ్వి యుక్తయైన ముఖ్య సరస్వతికొఱకు, పరిచరతి=పరిచర్య చేయవలెను. ఋషభేణ=వృషభ (ఎద్దు) పశువుతో, అశ్విభ్యాం సరస్వత్యై ఇన్ద్రాయ=అశ్వి సరస్వతీ యుక్తుcడైన ముఖ్యcడగు నింద్రునికొఱకు, పరిచరతి=పరిచర్య చేయవలెను. (తే=ఆ యింద్రాదిదేవతలు,) తాన్=ఆ పశువులను, అక్షన్=భక్షించినవారై, మేదస్తః=మేదస్సును (మెదడును), పచతా=పక్వములైన పవిస్సులను, ప్రత్యగ్రభీషుః=ప్రతిగ్రహించిరి. గ్రహైఃr=అనుష్ఠించcబడిన గ్రహములచే, అవీవృధన్త=వృద్ధినొందిరి.

అశ్వినా (నౌ)=అశ్వినీ దేవతలు, సరస్వతీ=సరస్వతి, సుత్రామా=సుష్ఠుగ రక్షించువాcడును, వృత్రహా=వృత్రాసురహంతకుcడునగు, ఇన్ద్రః=ఇంద్రుcడును, సురామ్ణః=సురాసదృశములైన, సోమాన్=సోమరసములను, అపాతామ్=త్రాగిరి. ఉపో=సమీపమునందు, ఉక్థామదాః=హర్షహేతువులైన మంత్రములను, శ్రౌత్=వినిరి. వివదాః=విశేషముగ హర్షయుక్తులై, అదన్=భక్షించిరి. అఙ్గ్యైఃr=అంగవిశేషములచే, అవీవృధన్త =బాగుగ వృద్ధి నొందిరి. అద్య=ఈ కర్మయందు, ఆర్షేయ!=ఋషికులోత్పన్నుc డవును, ఋషీణాం నపాత్!=గోత్రప్రవర్తకునకు క్రమమున చతుర్థcడవునగు, హే ఋషే!=అతీంద్రియార్థ దర్శివియైన యెా హోతా!, సుతాసుతీ=అభిషుతానభిషుత ద్రవ్య ద్వయవంతుcడైన, అయం యజమానః=ఈ యజమానుcడు, ఆసంగతేభ్యః=ఈ కర్మయందు సంబంధము కలిగియున్న, బహుభ్యః=బహు దేవతలకొఱకు, 'ఏషః=ఈ హోత (హోతవైన నీవు), మే=నాకు (యజమానునకు), వసువారి=పురోడాశరూప వసువును, పయఃసురా రూప వారిని, దేవేషు=దేవతలందు, ఆ యక్ష్యతే ఇతి=అంతటను యాగము చేయcగలc డను నభిప్రాయముతో', త్వామ్=నిన్ను, అవృణీత=వరించెను.

తా (ని)=ఆ, యా (ని) దేవదానాని=దేవతలకొఱ కీయcబడిన యే హవిస్సులను, దేవాః=దేవతలు, అదుః=భక్షించిరో, తాని=ఆ సమస్త హవిఃఫలములను, అస్మై=ఈ యజమానునికొఱకు, ఆశాస్వ చ=సిద్ధించుcగాక యని ఆశీస్సును కూడ జేయుము, ఆగురస్వ చ=తత్సిద్ధి కై ఉద్యమమును

గూడc జేయుము. హే హోతః!=ఓ హోతా!, యథా=ఏ విధముగ, ఇషితః=అభిలషితుడవు, ప్రేషితః చ=ప్రేషితుడవును, అసి= అగుచున్నావో, తథా=ఆ విధముగ, భద్రవాచ్యాయ =కల్యాణ వచనమునకై, ప్రేషితః=పంపcబడినవాcడవును, మానుషః=మానుష హోతవునగు, త్వమ్=నీవు, సూక్తవాకాయ=సూక్తవాక దేవునికొఱకు, సూక్తా(ని)= 'ఇదం ద్యావాపృథివీ' ఇత్యాద్యనువాకోక్తములైన శోభన వచనములను, బ్రూహి=చెప్పుము.

తాత్పర్యము : ఈ కర్మయం దీ యజమానుcడు అగ్నిరూపదైవహోతను హోమ నిష్పాదకపురుషునిగా వరించెను.ఇతcడు అభిషుతమైన సోమ సురా దికమును, అభిషవ రహితమైన పయఃప్రభృతిని కలిగియున్నవాcడు. పక్తవ్యములైన ద్రవ్యములను, ఐంద్ర సావిత్రాది పురోడాశములను పక్వము చేయుచు, ఆశ్వినాది గ్రహములను పాత్రములలోనికి తీసికొనుచు, ఛాగ పశువును సరస్వతీంద్ర యుక్తులైన ముఖ్యాశ్వినీ దేవతలకొఱకును, మేషపశువును ఇంద్రాశ్వి సహితయైన ముఖ్య సరస్వతికొఱకును, వృషభ పశువును అశ్వి సరస్వతీ యుక్తcడైన ముఖ్యcడగు నింద్రునికొఱకును యూపమునందు ఖండించుచు ఆ యా ఛాగాది పశువులచే అశ్వినాద్యాది దేవతలకు పరిచర్య చేయుచున్నాcడు.

ఇంద్రాది దేవత లా పశువులను భక్షించుచు, పక్వములైన హవిస్సులను తీసికొనుచును, అనుష్ఠితములైన గ్రహములచే వృద్ధి నొందుచున్నారు. మఱియు సురా సదృశములైన సోమరసములను త్రాగుచు విశేషముగ హర్షయుక్తులై యా హవిస్సులను భక్షించుచున్నారు. ఆ భక్షణముచే అంగవిశేషములను వృద్ధి నొందించుకొనుచున్నారు. ఓ హోతా! నీ వతీంద్రియార్థ దర్శివి. ఋషికులోత్పన్నుcడవు. గోత్రప్రవర్తకుcడైన ఋషికి నప్తవు (నాల్గవ తరమువాcడవు). అట్టి నిన్ను అభిషుతమును, అనభిషుతమునగు ద్రవ్య ద్రవ్యము కలవాcడైన యీ యజమానుcడు ఈ కర్మయందు సంబంధము కలిగియున్న బహుదేవతలకొఱకు వరించెను.

''ఈ హోత (నీవు) పురోడాశ రూప వసువును (ధనమును), పయఃసురా రూపమైన వారిని దేవతలయం దంతటను యాగము చేయcగలcడను నభిప్రాయముతో యజమానుcడు నిన్ను వరించెను. కనుక ఋత్విజులు దేవతలకొఱ కొసcగిన హవిస్సు లేవి కలవో, ఆ సమస్త హవిఃఫలము లీ యజమానునకు సిద్ధించుcగాక యని యాశీస్సును చేయుము. తత్సిద్ధికై యుద్యమించుము. ఓ హోతా! అభిలషితుcడవు, కల్యాణ వచనమునకై మానుష హోతగా ప్రేరితుcడవునైన నీవు సూక్తవాక దేవునికొఱకు ''ఇదం ద్యావాపృథివీ'' ఇత్యాద్యనువాకోక్తములైన శోభన వచనములను చెప్పుము. సూక్తస్య వచనమ్=వాక్ యస్య దేవస్య, సోcయం దేవః సూక్తవాక్ 'సూక్తము యొక్క వచనము కల దేవుcడు సూక్తవాకుcడ'ని సూక్తవాక సమాసమున కర్థము. అట్టి సూక్తవాక దేవునకు హోత చెప్పునట్టి ప్రైష మంత్రము సూక్తవాక ప్రైష మంత్రము.

పంచదశానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే షోడశోఽనువాకః

1. మంత్రము : **ఉశన్తస్త్వా హవామహ ఆ నో అగ్నే సుకేతునా । త్వగ్ం సోమ మహే భగం త్వగ్ం సోమ ప్రచికితో మనీషా। త్వయా హి నః । పితరః సోమ పూర్వే త్వగ్ం సోమ పితృభిః సంవిదానః । బర్హిషదః పితర ఆ కహం పితౄన్ । ఉపహూతాః పితరో కగ్నిష్వాత్తాః పితరః, ఇతి ।**

అవతారిక : పంచదశానువాకమునందు సూక్తవాక ప్రైషమంత్ర మభిహితము. ఈ షోడశానువాకమునందు పిత్యయజ్ఞ విషయములైన మంత్రములు చెప్పcబడుచున్నవి. ఆ పిత్యయజ్ఞము రాజసూయ ప్రకరణమునందలి చాతుర్మాస్యములందు 'సోమాయ పిత్యమతే' అను అనువాకమునందు వ్యాఖ్యానించcబడినది. తదర్థములైన పది మంత్రములయొక్క ప్రతీకములను శ్రుతి యిచట జూపుచున్నది.

వివరణము : ''ఉశన్తస్త్వా మహే'' అనునది ''ఉశన్తస్త్వా మహ ఉశన్త స్త్వమధీమహి'' అను సామధేనీ మంత్రమునకు ప్రతీకము. ఈ మంత్రము సంహితయందు (కా.2. ప్ర.6. అ.12. -) వ్యాఖ్యానించcబడినది. ''ఆ నో అగ్నే సుకేతునా'', ''త్వగ్ం సోమ మహే'' అను రెండును ఆజ్యభాగ హవిస్సులకు పురోనువాక్యలు. ఈ పురోనువాక్యలు రెండును 'వృషాయో అంశుః పవతే' అను అనువాకమునందు వ్యాఖ్యానించcబడినవి. 'త్వం సోమ ప్రచికేతో మనీషా', 'త్వయా హి నః పితరః సోమ పూర్వే', అను నీ రెండును 'సోయాయ పిత్యమతే పురోడాశం షట్కపాలం నిర్వపతి' అను కర్మయందు పురోనువాక్యలు. ఆ కర్మయందే 'త్వగ్ం సోమ పితృభిః సంవిదానః' అనునది యాజ్య. 'బర్హిషదః పితర ఊత్యర్వాక్' 'ఆఽ హం పితౄన్సువిదత్రాన్' అను నీ రెండును 'పిత్యభ్యో బర్హిషధ్భ్యో ధానాః' అను కర్మయందు పురోనువాక్యలు. ఆ కర్మయందే 'ఉపహూతాః పితరః' అనునది యాజ్య.'అగ్నిష్వాత్తాః పితరః సోమ్యాసః' అనునది 'పిత్యభ్యోఽగ్నిష్వాత్తేభ్యోఽ భివాన్యాయై దుగ్ధే మన్థమ్' అను కర్మయందు పురోనువాక్య. 'త్వగ్ం సోమ ప్రచికేతో మనీషా' ఇత్యాది మంత్రము లేడును సంహితయందలి ద్వితీయకాండమునందుcగల ''ఉశన్తస్త్వా హవామహే'' అను అనువాకమునందు (కా.2.ప్ర.6.అ.12.) వ్యాఖ్యానించcబడినవి.

2. మంత్రము : **అగ్నిష్వాత్తాన్ఋతుమతో హవామహే। నరాశగ్ంసే సోమపీథం య ఆశుః । తే నో అర్వన్తః సుహవా భవన్తు । శం నో భవన్తు ద్విపదే శం చతుష్పదే, ఇతి ।**

అర్థము : అగ్నిష్వాత్తాన్=అగ్నిష్వాత్త నామకులును, ఋతుమతః=ఋతు రూప యజ్ఞకాలముతోc గూడిన పిత్య దేవతలను, హవామహే=ఆహ్వానించుచున్నాము. నరాశంసే=నరులచే శంసనీయమైన (కొనియాడcదగిన) యజ్ఞమునందు, సోమపీథమ్=సోమపానమును, యే=ఏ పితరులు, ఆశుః=పొందిరో, తే=ఆ పిత్యదేవతలు,

నః=మాకు, సుహవాఃసుఖముగ నాహ్వానించుటకు శక్యులును, అర్వన్తఃశీఘ్రగమనము కలవారును, భవన్తు=అగుదురు గాక. నః=మాయొక్క ద్విపదే= మనుష్యునికొఱకు, శం భవన్తు=సుఖకరు లగుదురు గాక. చతుష్పదే చ=పశువుకొఱకును, శం భవన్తు=సుఖకరు లగుదురు గాక.

తాత్పర్యము : 'యజ్ఞము చేయని గృహమేధులగు పితృదేవతలు అగ్నిష్వాత్తు లనఁబడుదు' రని చాతుర్మాస్యగత పితృయజ్ఞ బ్రాహ్మణమునందు స్పష్టముగ నభిహిత మైనది. అనఁగా-మనుష్య జన్మమందు అగ్నిష్టోమాది యాగమును చేయక స్మార్తకర్మనిష్ఠ లగుచు మరణించి పితృత్వమును పొందినవారు అగ్నిష్వాత్తులని యర్థము. ఋతుకాల యుక్తులైన అట్టి యగ్నిష్వాత్తుల నాహ్వానించుచున్నాము. నరులచే శంసనీయమైన యజ్ఞమునందు సోమాది రూపమున సోమపానము చేసిన పితృదేవతలు మేము ఆహ్వానించుటకు శక్యులును, శీఘ్రగతిమంతులు నగుదురు గాక. వారు మా మనుష్యునకు, పశువునకు గూడ సుఖకరు లగుదురు గాక. ఇది ద్వితీయ పురోనువాక్య.

3. మంత్రము : యే కగ్నిష్వాత్తా యేఽ నగ్నిష్వాత్తాఃఁ (౧)। అగ్ంహోముచఃపితరఃసోమ్యాసఃపరేఽవరేఽమృతాసో భవన్త। అధిబ్రువన్తు తే అవన్త్వస్మాన్, ఇతి।

అర్థము : యే=ఏ పితరులు, అగ్నిష్వాత్తాఃపూర్వోక్త లక్షణము కలిగిన యగ్నిష్వాత్తులో, యే=ఏ పితరులు, అనగ్నిష్వాత్తాఃయాగమును చేసి పితృలోకమును పొందినవారో, తే=వా రందఱు, అంహోముచఃపాపమునుండి విడిపించువారును, సోమ్యాసఃసోమయాగార్హులును, పరే=యాగము చేసినవారును, అవరే=యాగ రహితులును, (ద్విధాఅపి=రెండు విధములుగా నున్నవారైనను,) అమృతాసఃమరణ రహితులునైన, తే భవన్తఃపితరఃఆ పితరులైన మీరు, అధిబ్రువన్తుదేవతల సమీపమునందు ఈ యజమానునధికునిగాఁ జెప్పుఁడు. అస్మాన్=యజమానులమైన మమ్ము, అవన్తురక్షించుఁడు.

తాత్పర్యము : అగ్నిష్వాత్తుల లక్షణము పూర్వమంత్ర వ్యాఖ్యానమున వివరించఁబడినది. మనుష్య జన్మమందు యాగము చేసి పితృలోకమును పొందినవారు అనగ్నిష్వాత్తులు. అగ్నిష్వాత్తులు, అనగ్నిష్వాత్తులునైన పితృదేవతలగు మీరందఱు ఈ యజమానుని దేవతల సమీపమున నధికునిగాఁ జెప్పుఁడు. మీరు యజమానులమైన మమ్ము రక్షించుఁడు. అట్టి పితృదేవతలైన మీరు పాపమునుండి విడిపించువారు. సోమయాగార్హులు. మీలో కొందరు యాగసహితులు, కొందరు యాగరహితులునైనను మనుష్యునివలె శీఘ్రమరణ రహితులు. ఇది వికల్పితమైన మఱియొక ద్వితీయ పురోనువాక్య.

4. మంత్రము : వాన్యాయై దుగ్ధే జుషమాణాఃకరమ్భమ్। ఉదీరాణా అవరే పరే చ। అగ్నిష్వాత్తా ఋతుభిఃసంవిదానాఃఇన్ద్రవన్తో హవిరిదం జుషన్తామ్, ఇతి।

అర్థము : వాన్యాయై=దూడ చనిపోయిన ధేనువుయొక్క, దుగ్ధే=క్షీరమునందు, (ప్రక్షిప్తమ్=ఉంచcబడిన,) కరమ్భమ్=యవపిష్ట రూపమైన కరంభమును (పెరుగుతోc గలిపిన పేలపిండిని), జుషమాణాఃసేవించుచున్నవారును, పరే=(వారిలో) ఉత్కృష్టులును, అవరే చ=నికృష్టులునగు, (తే సర్వే=వా రందఱును,) ఉదీరాణాఃఈ కర్మయందు ఉత్కర్షముతో వచ్చినవారును, ఋతుభిఃయజ్ఞకాలాభిమాని దేవతలతోc గూడ, సంవిదానాఃఐకమత్యము నొందినవారును, ఇన్ద్రవన్తఃపరమైశ్వర్య యుక్తుcడైన పితృరాజుతో (యమునితో) కూడినవారునగు, అగ్నిష్వాత్తాఃఅగ్నిష్వాత్త నామక పితృదేవతలు, ఇదం హవిఃఈ నా హవిస్సును, జుషన్తామ్=సేవింతురు గాక.

తాత్పర్యము : అగ్నిష్వాత్తులైన పితృదేవత లీ నా హవిస్సును సేవింతురు గాక. ఆ యగ్నిష్వాత్తులు మృతవత్సయగు ధేనువు యొక్క క్షీరమునందు ప్రక్షిప్తమైన యవపిష్టమును సేవించుచున్నవారు. వారిలో ఉత్కృష్టులు, నికృష్టులునైన యందఱు నీ కర్మయందు ఉత్కర్షముతో వచ్చినవారై యజ్ఞకాలాభిమాని దేవతలతోc గూడ నైకమత్యము నొంది పరమైశ్వర్య యుక్తుcడైన పితృరాజు (యముని)తోc గూడియున్నవారు. పూర్వోక్త కర్మమందే యిది యాజ్య.

5. మంత్రము : **యదగ్నే కవ్యవాహన త్వమగ్న ఈడితో జాతవేదః । మాతలీకవ్యైర్యమో అఙ్గిరోభిఃఇతి ।**

వివరణము : ''యదగ్నే కవ్యవాహన'', ''త్వమగ్న ఈడితో జాతవేదః'', ''మాతలీకవ్యైర్యమో అఙ్గిరోభిఃఈ ప్రతీకములు కల మూcడు పితృయజ్ఞ హవిర్హోత్ర మంత్రములు సంహితయందలి 'ఉశన్తస్త్వా హవామహే' అను ననువాక మందు వ్యాఖ్యానించcబడినవి.

6. మంత్రము : **యే తాతృపుర్దేవత్రా జేహమానాః । హోత్రావృధఃస్తోమతష్టాసో అర్కైఃఆకగ్నే యాహి సువిదత్రేభిర్వాజ్ । సత్యైఃకవ్యైఃపితృభిర్ఘర్మసద్భిఃఇతి ।**

అర్థము : యేఏ పితృదేవతలు, దేవత్రాదేవతలలో, జేహమానాఃప్రఖ్యాతి నొందుచున్నవారై, హోత్రావృధఃహోమకర్తలను వృద్ధి నొందించుచున్నవారును, స్తోమతష్టాసఃస్తోత్రరూప మంత్రములచే సంస్కరింపcబడినవారు నగుచు, అర్కైఃఅర్చనీయములైన హవిస్సులచే, తాతృపుఃతృప్తి నొందిరో, హే అగ్నే!ఓ యగ్నీ! సువిదత్రేభిఃబాగుగ నభిజ్ఞులును, సత్యైఃసత్యవాదులును, కవ్యైఃకవ్య మనెడి పితృదేవతల యన్నముతోc గూడినవారును, ఘర్మసద్భిఃదీప్యమానమైన యీ కర్మయందు నివసించుచున్న వారుననగు, తైఃపితృభిఃఆ పితృదేవతలతోc గూడ, అర్వాఙ్మా కభిముఖముగ, ఆయాహిరమ్ము.

తాత్పర్యము : ఓ యగ్నీ! నీవు పితృదేవతలతోc గూడ మా కభిముఖముగ రమ్ము. పితృదేవతలు ప్రఖ్యాతినొందుచున్నవారు. హోమకర్తలను వృద్ధినొందించుచున్నవారు. స్తోత్రరూప మంత్రములచే సంస్కృతులు. అర్చనీయములైన హవిస్సులచే తృప్తి నొందినవారు. బాగుగc దెలిసినవారు. సత్యవాదులు. కవ్య మనెడి పితృదేవతల యన్నముతోc గూడియున్నవారు. దీప్యమానమైన యీ కర్మమందు నివసించుచున్నవారు. పూర్వోక్త కర్మమందే యిది స్విష్టకృదగ్నికి పురోనువాక్య.

7. మంత్రము : హవ్యవాహమజరం పురుప్రియమ్। అగ్నిం ఘృతేన హవిషా సపర్యన్। ఉపాసదం కవ్యవాహం పితౄణామ్। స నః ప్రజాం వీరవతీగ్ం సమ్మృణ్వాతు (౨), ఇతి।

అనగ్నిష్వాత్తా జేహమానా సప్త చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయతైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే షోడశోఽనువాకః ॥౧౬ ॥

అర్థము : అహమ్=నేను, హవ్యవాహమ్=దేవతలకై హవిస్సును వహించు వాఁడును, అజరమ్=జరా రహితుఁడును, పురుప్రియమ్=బహు యజమానుల కిష్టుఁడును, కవ్యవాహమ్=పిత్రుదేవతలకై కవ్య మనెడి హవిస్సును వహించువాఁడునగు, అగ్నిమ్=స్విష్టకృదగ్నిని, ఘృతేన హవిషా=ఆజ్యరూపమైన హవిస్సుచే, సపర్యన్=పూజించుచు, ఉపాసదమ్=పొందితిని. సః=ఆ యగ్ని (అటువంటి యగ్ని), నః=మాకు, వీరవతీమ్=వీరులైన భృత్యులు కలిగియున్న, ప్రజామ్=పుత్ర పౌత్రాది రూప ప్రజను, సమ్మృణ్వాతు=బాగుగ పొందించుఁగాక.

తాత్పర్యము : నేను హవ్యవాహ మిత్యాది విశేషణ విశిష్టుఁడైన స్విష్టకృదగ్నిని ఆజ్య హవిస్సుచే పూజించుచు పొందితిని. అటువంటి స్విష్టకృదగ్ని మాకు వీరులైన భృత్యులు కల పుత్ర పౌత్రాది రూప ప్రజను కలుగఁజేయుఁగాక. ఇది పూర్వోక్త స్విష్టకృదగ్నికి యాజ్య.

షోడశానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే సప్తదశోఽనువాకః

1. మంత్రము : **హోతా యక్షదిడస్పదే । సమిధానం మహద్యశః । సుషమిద్ధం వరేణ్యమ్ । అగ్నిమిన్ద్రం వయోధసమ్।**

గాయత్రీం ఛన్ద ఇన్ద్రియమ్ । త్ర్యవిం గాం వయో దధత్ । వేత్వాజ్యస్య హోతర్యజ, ఇతి ।

అవతారిక : షోడశానువాకమునందు పిత్యయజ్ఞ యాజ్యానువాక్య లభిహితము లైనవి. ఈ సప్తదశానువాకమునందు ప్రయాజార్థ మైత్రావరుణ ప్రైష మంత్రములు చెప్పఁబడుచున్నవి.

అర్థము : హోతా=దైవ్య హోత, ఇడస్పదే=సోమక్రయణీ పద పాంశు యుక్తమైన యాహవనీయమునందు, మహత్ యశః=గొప్ప కీర్తికి కారణ భూతుఁడును, సుషమిద్ధమ్=సుఖముగ, బాగుగను ప్రజ్వలించినవాఁడును, వరేణ్యమ్=సర్వులచే వరణీయుఁడునగు, సమిధానమ్=సమిత్ అను పేరు గల ప్రథమ ప్రయాజ దేవుని, యక్షత్=పూజించుఁగాక. (తద్దేవద్వారా=ఆ ప్రథమ ప్రయాజదేవునిద్వారా,) అగ్నిమ్=అగ్నిరూపుఁడును, వయోధసమ్=ఆయుష్యమును ధరింపఁజేయునట్టి, ఇన్ద్రమ్=పశుస్వామియైన దేవుని, యక్షత్ (యజతు)=పూజించుఁగాక. తథా=ఆ విధముగ, గాయత్రీం ఛన్దః=చతుర్వింశత్యక్షరుఁడైన ఛందోదేవుని, యక్షత్. (తతః=పిమ్మట, యజమానాయ=యజమానునికొఱకు,) ఇన్ద్రియమ్=చక్షురాది పాటవమును, త్ర్యవిం=మూఁడు మాస షట్కముల (పదునెనిమిది మాసముల) వయస్సు కల, గామ్=గోవును, వయః=ఆయుష్యమును, దధత్=సంపాదించుఁగాక. (అయమ్=ఈ ప్రయాజ దేవుఁడు,) ఆజ్యస్య వేతు=హోమము చేయఁబడుచున్న ఆజ్యమును త్రాగుఁగాక. హే హోతః!=ఓ మానుష హోతా!, యజ=యాజ్యను పఠించుము.

తాత్పర్యము : దైవ్య హోత 'మహత్ యశః' ఇత్యాది విశేషణ విశిష్టుఁడైన అగ్ని రూప సమిన్నామక ప్రథమ ప్రయాజ దేవుని ఆ ప్రయాజదేవునిద్వారా అగ్నిరూపుఁడును, ఆయువును ధరింపజేయువాఁడును పశుస్వామియున గు దేవునిపూజించుఁగాక. ఆ విధముగచతుర్వింశత్యక్షరుఁడైన ఛందోదేవునిపూజించుఁగాక. అనంతరము యజమానునికొఱకు చక్షురాది పాటవమును, పదునెనిమిది మాసముల వయస్సు కల గోవును, ఆయుష్యమును సంపాదించుఁగాక. ఈ ప్రయాజ దేవుఁడు హూయమానమైన ఆజ్యమును త్రాగుఁగాక. ఓ మానుష హోతా! నీవు యాజ్యను పఠించుము. ఇది ప్రథమ మంత్రము.

2. మంత్రము : **హోతా యక్షచ్ఛుచివ్రతమ్ । తనూనపాత ముద్భిదమ్ । యం గర్భ మదితిర్ధే (ఀ) ।శుచి మిన్ద్రం**

వయోధసమ్ । ఉష్ణిహం ఛన్ద ఇన్ద్రియమ్ । దిత్యవాహం గాం వయో దధత్ । వేత్వాజ్యస్య హోతర్యజ,

ఇతి ।

అర్థము : శుచివ్రతమ్=శుద్ధమును ఏతత్కర్మ రూపమునైన వ్రతము కలవాఁడును, ఉద్భిదమ్= ఫలమునుత్పాదింపఁ జేయువాఁడునగు, యమ్=తనూనపాన్నామకుఁడైన యే యగ్నిని, అదితిః=ఈ భూమి, గర్భమ్=గర్భముగా, దధే=ధరించెనో, హోతా=దైవ్యహోత, తం తనూనపాతమ్=ద్వితీయ ప్రయాజ దేవుఁడైన యా తనూనపాత్ అను నగ్నిని, యక్షత్ (యజతు)=పూజించుఁగాక. (తద్ద్వారేణ=ఆ తనూనపాన్నామకాగ్ని ద్వారా,) శుచిమ్=శుద్ధాత్ముఁడును, వయోధసమ్=ఆయుష్యమును ధరింపఁజేయువాఁడును, ఇన్ద్రమ్=పశు స్వామియైన దేవుని, ఉష్ణిహమ్=ఉష్ణిక్ఛందో దేవుని, యక్షత్=పూజించుఁ గాక, (తతః=అనంతరము,) ఇన్ద్రియమ్=యజమానునికొఱకు చక్షురాది పాటవమును, దిత్యవాహం గామ్=రెండు సంవత్సరముల గోవును, వయః=ఆయుష్యమును, దధత్=సంపాదించుఁగాక. వేత్వాజ్య స్యేత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము : దైవ్యహోత అదితి (భూమి) గర్భమైన ద్వితీయ ప్రయాజ దేవుఁడగు తనూనపాదగ్నిని పూజించుఁగాక. ఆ ద్వితీయ ప్రయాజ దేవుఁడు ఏతత్కర్మ రూప వ్రతము కలవాఁడు. యజ్ఞఫలమును నుత్పాదింపఁజేయువాఁడు. మఱియు దైవ్యహోత యా తనూనపాదగ్నిద్వారా శుద్ధాత్ముఁడు, ఆయుష్యమును ధరింపఁజేయువాఁడునగు పశుదేవుని, ఉష్ణిక్ఛందోదేవునిఁ గూడ పూజించుఁగాక. అనంతర మా హోత యజమానునికై యింద్రియ పాటవమును, ద్వివర్షయగు గోవును, ఆయుష్యమును సంపాదించుఁగాక. వేత్వాజ్యస్యేత్యాదికమునకు పూర్వవత్తు. ఇది ద్వితీయ మంత్రము.

3. మంత్రము : హోతా యక్షదీడేన్ద్రియమ్। ఈడితం వృత్రహన్తమమ్। ఇడాభి రీడ్యగ్ం సహః। సోమమిన్ద్రం వయోధసమ్।

అనుష్టుభం ఛన్ద ఇన్ద్రియమ్। త్రివత్సం గాం వయో దధత్ (౩)। వేత్వాజ్యస్య హోతర్యజ, ఇతి।

అర్థము : హోతా= దైవ్యహోత, ఈడితమ్ = సర్వ ఋత్విజులచే స్తుతింపఁబడినవాఁడును, వృత్ర హన్తమమ్= అతిశయముగ శత్రువులను సంహరించువాఁడును, ఇడాభిః=స్తుతిపరములైన ఋక్కులచే, ఈడ్యమ్= స్తుతింపఁబడినవాఁడును, సహః=బలహేతువునగు, ఈడేన్యమ్=ఈడేన్య నామకుఁడైన తృతీయ ప్రయాజ దేవుని, యక్షత్ (యజతు)=పూజించుఁగాక. (తద్ద్వారేణ=ఆ తృతీయ ప్రయాజ దేవునిద్వారా), సోమమ్=సోమపానార్హుఁడును, వయోధసమ్=ఆయుష్యమును ధరింపఁజేయువాఁడునగు, ఇన్ద్రమ్=పశు దేవుని, అనుష్టుభం ఛన్దః చ=అనుష్టుప్ఛందో దేవునిఁ గూడ, యక్షత్=పూజించుఁగాక. (తతః=అనంతరము, యజమానాయ=యజమానునికొఱకు,) ఇన్ద్రియమ్=ఇంద్రియ పాటవమును, త్రివత్సం గామ్=మూఁడు సంవత్సరముల వయస్సు గల గోవును, వయః=ఆయుష్యమును, దధత్=సంపాదించుఁగాక. వేత్వాజ్య స్యేత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము : దైవ్య హోత ఈడిత మిత్యాది విశేషణ విశిష్టుఁడైన ఈడేన్య నామక తృతీయ ప్రయాజ దేవుని పూజించుఁగాక. తద్ద్వారా సోమ మిత్యాది విశేషణ విశిష్టుఁడైన పశుదేవుని, అనుష్టుప్ఛందో దేవునిఁ గూడ పూజించుఁగాక. అనంతరము యజమానునికొఱకు ఇంద్రియ పాటవాదులను సంపాదించుఁగాక. వేత్వాజ్యస్యేత్యాదికము పూర్వవత్తు. ఇది తృతీయ మంత్రము.

4. మంత్రము : **హోతా యక్షత్సుబర్హిషదమ్। పూషణ్వన్త మమర్త్యమ్। సీదన్తం బర్హిషి ప్రియే। అమృతేన్ద్రం వయోధసమ్। బృహతీం ఛన్ద ఇన్ద్రియమ్। పఞ్చావిం గాం వయో దధత్। వేత్వాజ్యస్య హోతర్యజ, ఇతి।**

అర్థము : హోతా=దైవ్యహోత, పూషణ్వన్తమ్=పోషణ సామర్థ్యము కలవాఁడును, అమర్త్యమ్=మరణ రహితుఁడును, ప్రియే బర్హిషి=ప్రియమైన యజ్ఞమునందు, సీదన్తమ్=ఉపవిష్టుఁడునగు, సుబర్హిషదమ్=యోగ్యుఁడైన బర్హిర్నామక చతుర్థ ప్రయాజదేవుని, యక్షత్=పూజించుఁగాక. తద్ద్వారా=ఆ చతుర్థ ప్రయాజ దేవునిద్వారా, వయోధసమ్=ఆయుష్యమును ధరింపఁజేయునట్టి, అమృతేన్ద్రమ్=మరణ రహిత పశుస్వామిని, బృహతీం ఛన్దః=బృహతీ ఛందో దేవతను గూడ, యక్షత్=పూజించుఁగాక. (సః=ఆ ప్రయాజ దేవుఁడు, యజమానాయ =యజమానునికొఱకు,) ఇన్ద్రియమ్=ఇంద్రియ పాటవమును, పఞ్చావిం గామ్=సార్ధసంవత్సర ద్వయోపేతమైన గోవును, వయః=ఆయుష్యమును, దధత్=సంపాదించుఁగాక. వేత్వాజ్యస్యేత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము : దైవ్యహోత పూషణ్వన్త మిత్యాది విశేషణ విశిష్టుఁడైన బర్హిర్నామక చతుర్థ ప్రయాజ దేవుని, ప్రయాజ దేవునిద్వారా పశుదేవుని, బృహతీ ఛందో దేవునిఁ గూడ పూజించుఁగాక. శేషము పూర్వవత్తు. అవి శబ్దము అర్ధసంవత్సర వాచకము. ఇది చతుర్థ మంత్రము.

5. మంత్రము : **హోతా యక్షద్వ్యచస్వతీః। సుప్రాయణా ఋతావృధః (౩)। ద్వారో దేవీర్హిరణ్యయీః। బ్రహ్మణ ఇన్ద్రం వయోధసమ్। పఙ్క్తిం ఛన్ద ఇహేన్ద్రియమ్। తుర్యవాహం గాం వయో దధత్। వియత్వాజ్యస్య హోతర్యజ, ఇతి।**

అర్థము : హోతా=దైవ్యహోత, వ్యచస్వతీః=వ్యాప్తిమతులును (అవకాశవతులును), సుప్రాయణాః=సుష్ఠుగ గమనాగమనములు కలవారును, ఋతావృధః=సత్యమును వృద్ధి నొందించువారును, హిరణ్యయీః=సువర్ణాభరణ యుక్తులును, బ్రహ్మణః=పరివృఢలునగు, ద్వారఃదేవీః=ద్వార్నామక పంచమ ప్రయాజ దేవతలను, యక్షత్=పూజించుఁగాక. తద్ద్వారేణ=ఆ పంచమ ప్రయాజ దేవతల ద్వారా, వయోధసమ్ ఇన్ద్రమ్=ఆయుష్యమును ధరింపఁజేయునట్టి పశుదేవుని, పఙ్క్తిం ఛన్దః=పంక్తిచ్ఛందో దేవతను, యక్షత్=పూజించుఁగాక. శేషము పూర్వవత్తు. తుర్యవాహం గామ్=సార్ధసంవత్సర త్రయోపేతమైన గోవును.

తాత్పర్యము : దైవ్యహోత వ్యచస్వతీ రిత్యాది విశేషణ విశిష్టులైన ద్వార్నామక పంచమ ప్రయాజ దేవతలను, తద్వారా పశుదేవుని, పంక్తిచ్ఛందోదేవునిఁ గూడ పూజించుఁగాక. శేషము పూర్వవత్తు. ఇది పంచమ మంత్రము.

6. మంత్రము : **హోతా యక్షత్సుపేశసే । సుశిల్పే బృహతీ ఉభే । నక్తోషాసా న దర్శతే । విశ్వమిన్వం వయోధసమ్ ।**

త్రిష్టుభం ఛన్ద ఇన్ద్రియమ్ (౪) । షష్ఠవాహం గాం వయో దధత్ । వేత్వాజ్యస్య హోతర్యజ, ఇతి ।

అర్థము : హోతా=దైవ్యహోత, సుపేశసే=శోభన రూపవతులును, సుశిల్పే=శోభన శిల్ప (కళా)విద్యలు కలవారును, బృహతీ=గొప్పవారును, న దర్శతే=దర్శనీయులునగు, ఉభే నక్తోషాసా=నక్తోషాసా శబ్దవాచ్యులైన షష్ఠ ప్రయాజ దేవతల నిద్దఱిని, యక్షత్=పూజించుcగాక. తద్ద్వారా=ఆ ప్రయాజ దేవతల ద్వారా, వయోధసమ్=ఆయుష్యమును ధరింపcజేయునట్టియు, విశ్వమ్=విశ్వస్వామియునగు, ఇన్ద్రమ్=పశుదేవుని, త్రిష్టుభం ఛన్దః చ=త్రిష్టుప్ఛందో దేవునిc గూడ, యక్షత్=పూజించుcగాక. తే=ఆ ప్రయాజ దేవత లిద్దఱు, యజమానాయ=యజమానునికొఱకు, ఇన్ద్రియమ్=ఇంద్రియ పాటవమును, షష్ఠవాహం గామ్=సంవత్సర చతుష్టయోపేతమైన గోవును, వయః=ఆయుష్యమును, దధత్=సంపాదించుcగాక. వేత్వాజ్యస్యేత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము : దైవ్యహోత నక్తోషాసా శబ్దవాచ్యులైన షష్ఠ ప్రయాజ దేవత లిద్దఱిని పూజించుcగాక. వారు సుపేశసే ఇత్యాది విశేషణవతులు. ఆ దేవతల ద్వారా పశుదేవుని, త్రిష్టుప్ఛందో దేవునిc గూడ పూజించుcగాక. శేషము పూర్వవత్తు. ఇది షష్ఠ మంత్రము.

7. మంత్రము : **హోతా యక్షత్ప్రచేతసా । దేవానా ముత్తమం యశః । హోతారా దేవ్యా కవీ । సయుజేన్వం వయోధసమ్ ।**

జగతీం ఛన్ద ఇహేన్ద్రియమ్ । అనడ్వాహం గాం వయో దధత్ । వేత్వాజ్యస్య హోతర్యజ, ఇతి ।

అర్థము : హోతా=దైవ్య హోత, ప్రచేతసా (సౌ)=ప్రకృష్ట జ్ఞానవంతులును, దేవానామ్=సర్వదేవతలకు, ఉత్తమం యశః=ఉత్తమ కీర్తిని, (సంపాదయన్తౌ=సంపాదించుచున్నవారును, కవీ=విద్వాంసులును, సయుజా=కూడనే యుంటున్నవారునగు, దైవ్యా (వ్యౌ) హోతా=(రౌ)=దైవ్యహోత్ర నామక సప్తమ ప్రయాజ దేవతలను, యక్షత్=పూజించుcగాక. తద్ద్వారా=ఆ ప్రయాజ దేవతల ద్వారా, వయోధసమ్ ఇన్ద్రమ్=ఆయుష్యమును ధరింపcజేయునట్టి పశుదేవుని, జగతీం ఛన్దః చ=జగతీచ్ఛందో దేవునిcగూడ, యక్షత్. ఇమౌ=ఈ సప్తమ ప్రయాజ దేవతలు, యజమానాయ=యజమానునికొఱకు, ఇహ=ఈ కర్మయందు, ఇన్ద్రియమ్=ఇంద్రియ పాటవమును, అనడ్వాహమ్=శకట వహన క్షమమైన, గామ్=వృషభమును, వయః=ఆయుష్యమును, దధత్=సంపాదించుcగాక. వేత్వాజ్యస్యేత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము : దైవ్యహోత ప్రచేతసా విత్యాది విశేషణ విశిష్టులైన దైవ్యహోత లనెడి సప్తమ ప్రయాజ దేవతల నుభయులను పూజించుcగాక. శేషము పూర్వవత్తు. ఇది సప్తమ మంత్రము.

8. మంత్రము : **హోతా యక్షత్తిస్రో దేవీర్హిరణ్యయీః । భారతీ ర్బృహతీ ర్మహీః । పతిమిన్వం వయోధసమ్ ।**

విరాజం ఛన్ద ఇహేన్ద్రియమ్ । ధేనుం గాం న వయో దధత్ । వేత్వాజ్యస్య హోతర్యజ, ఇతి ।

అర్థము : హోతా =దైవ్యహోత, పేశస్వతీః =రూపవతులును, హిరణ్యయీాః =సువర్ణాభరణోపేతలును, బృహతీః = బ్రౌఢలును, మహీాః =పూజ్యురాండ్రునగు, భారతీః తిస్రః =భారతి, ఇడ, సరస్వత్యాఖ్యలైన ముగ్గురు అష్టమ ప్రయాజ దేవతలను, యక్షత్ =పూజించుcగాక. తద్ద్వారా =ఆ ప్రయాజ దేవతల ద్వారా, పతిమ్ =పాలకుcడును, వయోధసమ్ =ఆయుష్యమును ధరింపcజేయువాcడునగు, ఇన్ద్రమ్ =పశుదేవుని, విరాజం ఛన్దః చ =విరాట్ఛందో దేవునిc గూడ, యక్షత్ =పూజించుcగాక. తాాః =ఆ ప్రయాజదేవతలు, యజమానాయ =యజమానునికొఱకు, ఇహ =ఈ కర్మయందు, వయః =ఆయుష్యమును, ఇన్ద్రియమ్ = ఇంద్రియ పాటవమును, ధేనుం గాం న =నవప్రసూతియైన గోవును కూడ, దధత్ =సంపాదింతురు గాక. శేషము పూర్వవత్తు.

తాత్పర్యము : దైవ్య హోత భారతి, ఇడ, సరస్వతి అను ముగ్గురు అష్టమ ప్రయాజ దేవతలను, వారిద్వారా పశుదేవుని, విరాట్ఛందో దేవతను పూజించుcగాక. 'భారతీః' అని బహువచనముచేత ఇడా సరస్వతు లుభయ దేవతలు గ్రహించcబడుచున్నారు. మంత్రమునందలి 'న' అనునది అపిశబ్దార్థము. శేషము పూర్వవత్తు. ఇది యష్టమ మంత్రము.

9. మంత్రము : హోతా యక్షత్సురేతసమ్ । త్వష్టారం పుష్టివర్ధనమ్ । రూపాణి బిభ్రతం పృథక్ । పుష్టిమిన్ద్రం వయోధసమ్ (౯) । ద్విపదం ఛన్ద ఇహేన్ద్రియమ్ । ఉక్షాణం గాం న వయో దధత్ । వేత్వాజ్యస్య హోతర్యజ, ఇతి ।

అర్థము : హోతా =దైవ్య హోతా, సురేతసమ్ =శోభనరేతస్కుcడును (బహు ప్రజా ప్రదుcడును), పుష్టివర్ధనమ్ =శరీర పుష్టిని వృద్ధిచేయువాcడును, పృథక్ రూపాణి బిభ్రతమ్ = ప్రతిశరీరమును విలక్షణ రూపములను ధరింపcజేయు చున్నవాcడునగు, త్వష్టారమ్ =త్వష్ట నామకుcడైన నవమ ప్రయాజ దేవుని, యక్షత్ =పూజించుcగాక, తద్ద్వారా, పుష్టిమ్ =పుష్టిప్రదుcడును, వయోధసమ్ =ఆయుష్యమును ధరింపcజేయువాcడునగు, ఇన్ద్రమ్ =పశుదేవుని, ద్విపదం ఛన్దః చ =ద్విపద చ్ఛందో దేవునిc గూడ, యక్షత్. సః, యజమానాయ, వయః =ఆయుష్యమును, ఉక్షాణం గాం న =సేచన క్షమమైన వృషభమునుc గూడ, దధత్. శేషము పూర్వవత్తు.

తాత్పర్యము : దైవ్యహోత పుష్టివర్ధన మిత్యాది విశేషణ విశిష్టుడైన త్వష్టనామక నవమ ప్రయాజ దేవుని, తద్వారా పశుదేవుని, ద్విపద చ్ఛందో దేవునిc గూడ పూజించుcగాక. ఆ ప్రయాజ దేవుc డీ యజమానునకై ఆయుష్యమును, రేతస్సేచన సమర్థమైన వృషభమునుc గూడ సంపాదించుc గాక. శేషము పూర్వవత్తు, ఉక్షతి =రేతస్సించతీతి ఉక్షా. 'ఉక్ష=సేచనే', ఆవులందు రేతస్సును విడుచునదని వ్యుత్పత్త్యర్థము. ఇది నవమ మంత్రము.

10. మంత్రము :హోతా యక్షచ్ఛతక్రతుమ్ । హిరణ్యపర్ణ ముక్థినమ్ । రశనాం బిభ్రతం వశిమ్ । భగమిన్ద్రం వయోధసమ్। కకుభం ఛన్ద ఇహేన్ద్రియమ్ । వశాం వేహతం గాం న వయో దధత్ । వేత్వాజ్యస్య హోతర్యజ, ఇతి ।

అర్థము : హోతా=దైవ్య హోత, శతక్రతుమ్=శతసంఖ్యాక క్రతు హేతువును, ఉక్థినమ్=శస్త్రోపేతుఁడును, (మంత్రముచే ప్రశంసించఁబడుచున్నవాఁడని యర్థము.) వశిం రశనామ్=స్వవశమైన యూపావస్థితమైన రశనను (త్రాటిని), బిభ్రతమ్=భరించుచున్నవాఁడునగు, హిరణ్యపర్ణమ్=సువర్ణపర్ణ యుక్తుఁడైన వనస్పతి నామక దశమ ప్రయాజ దేవుని, యక్షత్=పూజించుఁగాక. తద్ద్వారా, భగమ్=భాగ్యోపేతుఁడును, వయోధసమ్=ఆయుష్యమును ధరించువాఁడునగు, ఇన్ద్రమ్=పశుదేవుని, ककुభం छన్దः च=ककుప్ఛందో దేవునిఁగూడ, యక్షత్. సः, యజమానాయ, ఇహ, ఇన్ద్రియమ్, వయః, వశాం వేహతం గాం న=వంధ్యయు, గర్భఘాతినికాని గోవును కూడ, దధత్=సంపాదించుఁగాక. వేత్వాజ్యస్యేత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము : దైవ్య హోత శతక్రతు మిత్యాది విశేషణ విశిష్టుఁడైన వనస్పతి నామక దశమ ప్రయాజ దేవుని, తద్ద్వారా భగమిత్యాది విశేషణ విశిష్టుడైన పశుదేవుని, ककुప్ఛందో దేవునిఁ గూడ పూజించుఁగాక. ఆ ప్రయాజ దేవుఁడు యజమానునకు ఆయుష్యమును, వంధ్యయు, గర్భఘాతినికాని గోవును గూడ సంపాదించుఁగాక. శేషము పూర్వవత్తు. ఇది దశమ మంత్రము.

11. మంత్రము : **హోతా యక్షత్స్వాహాకృతీः । అగ్నిం గృహపతిం పృథక్ । వరుణం భేషజం కవిమ్ । క్షత్రమిన్ద్రం వయోధసమ్। అతిచ్ఛన్దసం छన్द इన్द్రియమ్। బృహదృషభం గాం వయో దధత్ । వేత్వాజ్యస్య హోతర్యజ (౭), ఇతి ।**

దధే దధదృతావృధ ఇన్द్రియం పేశస్వతీ ర్వయోధసం వేత్వాజ్యస్య హోతర్యజ సప్త చ ॥

ఇడస్పదే కగ్నిం గాయత్రీం త్ర్యవిమ్ । శుచివ్రతగ్ం శుచిముష్ణిహం దిత్యవాహమ్ । ఈడే కన్యగ్ం సోమమనుష్టుభం త్రివత్సం సుబర్హిషద మమృతేన్द్రం బృహతీం పఙ్క్తివిమ్ ।వ్యచస్వతీः సుప్రాయణా ద్వారో బ్రహ్మాణः పఙ్క్తి మిహ తుర్యవాహమ్ । సువేశసం విశ్వమిన్द్రం త్రిష్టుభం పష్ఠవాహమ్ । ప్రచేతసా సయుజేన్द్రం జగతీ మిహానడ్వాహమ్ । పేశస్వతీస్తిస్రో భారతీः పతిం విరాజమిహ ధేనుం న । సురేతసం త్వష్టారం పుష్టిం ద్విపద మిహోక్షాణం న। శతక్రతుం భగమిన్द్రం ककుభమిహ వశాం వేహతం గాం న । స్వాహాకృతీः క్షత్రమతిచ్ఛన్దసం బృహదృషభం గామ్ । ఇన్द్రియ మృషివసునవదశేహేన్द్రియ మష్ట నవ దశ గాం న వయో దధదిడస్పదే సర్వవేతు ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే సప్తదశో ఽనువాకः ॥౧౭ ॥

అర్థము : హోతా =దైవ్య హోత, పృథక్ =ప్రత్యేకముగ, గృహపతిమ్ =గృహమునకు పాలకుcడును, వరుణమ్ = పాపమును వారించువాcడును, భేషజమ్ =చికిత్సకుcడును, కవిమ్ =విద్వాంసుcడునగు, స్వాహాకృతీఃఅగ్నిమ్ =స్వాహాకృతి నామకుcడైన యేకాదశ ప్రయాజదేవాగ్నిని, యక్షత్. తద్ద్వారా, క్షత్రమ్ = బలవంతుcడును, వయోధసమ్ =ఆయుష్యమును ధరింపcజేయువాcడునగు, ఇన్ద్రమ్ =పశుదేవుని, అతిచ్ఛన్దసం ఛన్దః చ=అతిచ్ఛందో దేవునిcగూడ, యక్షత్, సః, యజమానాయ, ఇన్ద్రియమ్, బృహదృషభం గామ్ =ప్రౌఢమైన ఋషభ గోవును, దధత్ =సంపాదించుcగాక. వేజ్యస్యేత్యాదికము పూర్వవత్తు.

తాత్పర్యము : దైవ్యహోత గృహపతి మిత్యాది విశేషణ విశిష్టుడైన స్వాహాకృతి నామకుcడైన యేకాదశ ప్రయాజాగ్నిదేవుని పూజించుcగాక. తద్వారా క్షత్ర మిత్యాది విశేషణ విశిష్టుడైన పశుదేవుని పూజించుcగాక. ఆ ప్రయాజ దేవుcడు యజమానునకు ఆయుష్యాదికమును సంపాదించుc గాక. శేషము పూర్వవత్తు. ఇది ఏకాదశ మంత్రము.

సప్తదశానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే

అష్టాదశోఽనువాకః

1. మంత్రము : **సమిద్ధో అగ్నిః సమిధా। సుషమిద్ధో వరేణ్యః । గాయత్రీ ఛన్ద ఇన్ద్రియమ్ । త్ర్యవిర్గౌర్వయో దధుః,ఇతి।**

అవతారిక: ఐంద్రపశువునందు పదునొకండు ప్రయాజ ప్రైష మంత్రములు సప్తదశానువాకమునం దభిహితము లైనవి. ఈ యష్టాదశానువాకమునందు ఆభినామకములైన ప్రయాజ యాజ్యలు పదునెనిమిది చెప్పఁబడుచున్నది. అందు ఇది ప్రథమ ఋక్కు.

అర్థము : సమిత్ అగ్నిః=సమిన్నామకుఁడును, సమిధా=సమిద్యాగముచేత, సుషమిద్ధః=సుష్ఠుగ ప్రజ్వలితుఁడును, వరేణ్యః=వరణీయుఁడునగు, అగ్నిః=ప్రథమ ప్రయాజాగ్ని దేవుఁడు, గాయత్రీ ఛన్దః=గాయత్రీ చ్ఛందో దేవుఁడును, త్ర్యవిః గౌః=సార్ధసంవత్సరము వయస్సు గల గోదేవతయు, ఇన్ద్రియమ్=చక్షురాది పాటవమును, వయః=ఆయుష్యమును, దధుః=సంపాదించిరి.

తాత్పర్యము : సమిన్నామకుఁడైన ప్రథమ ప్రయాజదేవాగ్ని, గాయత్రీచ్ఛందోదేవుఁడును, సార్ధసంవత్సరము వయస్సు గల గో దేవుఁడును చక్షురాది పాటవమును, ఆయుష్యమును సంపాదించిరి.

2. మంత్రము : **తనూనపాచ్ఛుచివ్రతః । తనూనపాచ్చ సరస్వతీ । ఉష్ణిక్ఛన్ద ఇన్ద్రియమ్ । దిత్యవాడ్గౌర్వయో దధుః,**

ఇతి ।

అర్థము : శుచివ్రతః=శుద్ధమైన వ్రతకర్మతోఁ గూడినవాఁడును, తనూనపాత్=శరీరప్రాప్తి హేతువునగు, తనూనపాత్=తనూనపాదగ్ని నామకుఁడైన ద్వితీయ ప్రయాజదేవుఁడు, సరస్వతీ చ=సరస్వతియు, ఉష్ణిక్ఛన్దః చ=ఉష్ణిక్ఛందో దేవుఁడును, దిత్యవాట్ గౌః=సంవత్సర ద్వయోపేతయగు గోదేవతయు, ఇన్ద్రియమ్=చక్షురాది పాటవమును, వయః=ఆయుష్యమును, దధుః=సంపాదించిరి.

తాత్పర్యము : శుద్ధమైన వ్రతకర్మతోఁ గూడినవాఁడును, శరీరప్రాప్తి హేతువునగు తనూనపాదగ్ని నామకుఁడైన ద్వితీయ ప్రయాజదేవుఁడు, సరస్వతీ దేవియు, ఉష్ణిక్ఛందో దేవుఁడును, సంవత్సర ద్వయోపేతయైన గో దేవతయు చక్షురాది పాటవమును, ఆయుష్యమును సంపాదించిరి. ఇది ద్వితీయ ఋక్కు.

3. మంత్రము : **ఇడాభిరగ్నిరీడ్యః ।సోమో దేవో అమర్త్యః (ం) । అనుష్టుప్ఛన్ద ఇన్ద్రియమ్ । త్రివత్సో గౌర్వయో దధుః**

ఇతి ।

అర్థము : ఇడాభిః=మంత్రోక్తములైన స్తుతులచే, ఈడ్యః=స్తుత్యుఁడైన ఈడ్య నామక తృతీయ ప్రయాజదేవుఁడైన యగ్ని, అమర్త్యః=మరణ రహితుఁడైన, సోమః దేవః=సోమ దేవుఁడును, అనుష్టుప్ఛన్దః=అనుష్టుప్ఛందో దేవుఁడును, త్రివత్సః గౌః=సంవత్సర త్రయోపేతమైన గోవు కూడ, ఇన్ద్రియమ్, వయః, దధుః. (ఈ పదముల యర్థము పూర్వోక్తమే.)

తాత్పర్యము : తనూనపాదగ్ని తృతీయ ప్రయాజ దేవుఁడు. ఆ తనూనపాదగ్ని శరీర ప్రాప్తి హేతువు. ఆ తనూనపాదగ్నియు, మరణ రహితుఁడైన సోమ దేవుఁడును, అనుష్టుప్ఛందో దేవుఁడును, సంవత్సర త్రయోపేతమైన గో దేవతయు చక్షురాది పాటవమును, ఆయుష్యమును సంపాదించిరి. ఇది తృతీయ ఋక్కు.

4. మంత్రము : **సుబర్హిరగ్నిः పూషణ్వాన్ స్తీర్ణబర్హి రమర్త్యः । బృహతీ ఛన్ద ఇన్ద్రియమ్ । పఙ్క్తావిర్గౌర్వయో దధుः, ఇతి ।**

అర్థము : సుబర్హిः అగ్నిः=సుష్ఠుగ బర్హిస్సు కలిగిన చతుర్థ ప్రయాజ దేవుఁడైన యగ్ని, పూషదేవునితోఁ గూడినవాఁడు స్తీర్ణబర్హిः=వేదియందు పఱచఁబడిన బర్హిస్సు కలవాఁడు. అమర్త్యः=మరణరహితుఁడు. ఈదృశः=ఇటువంటి యగ్నియు, బృహతీ ఛన్దः=బృహతీ చ్ఛందో దేవుఁడును, పఙ్క్తావిः గౌः=సార్ధ సంవత్సర ద్వయోపేతమైన గోవును, ఏతే దేవాः=ఈ దేవతలు, ఇన్ద్రియమ్=చక్షురాది పాటవమును, వయః=ఆయుష్యమును, దధుः=సంపాదించిరి.

తాత్పర్యము : బర్హిరగ్ని నామకుఁడైన చతుర్థ ప్రయాజ దేవాదులు చక్షురాది పాటవాదికమును సంపాదించిరి. పూషణ్వాన్=పోషణ సామర్థ్య యుక్తుఁ డనియు నర్థము చెప్పవచ్చును. శేషము అర్థమునందే వివరించఁబడినది. ఇది చతుర్థ ఋక్కు.

5. మంత్రము : **దురో దేవీర్దిశో మహీः । బ్రహ్మా దేవో బృహస్పతిः । పఙ్క్తిశ్ఛన్ద ఇన్ద్రియమ్ । తుర్యవాడ్గౌర్వయో దధుः (ఽ), ఇతి ।**

అర్థము : దురः=దుర్నామక పంచమ ప్రయాజ దేవతలు, దేవీः=దీపించుచున్నవారు, దిశः=దిగ్రూపిణులు. మహీः=మహత్వము కలవారు. తాः=ఆ పంచమ ప్రయాజ దేవతలు, బ్రహ్మా=బ్రాహ్మణస్వామియైన, బృహస్పతిः దేవః=బృహస్పతి దేవుఁడు, పఙ్క్తిశ్ఛన్దः=పంక్తిచ్ఛందో దేవుఁడు, తుర్యవాట్ గౌः=సార్ధసంవత్సర త్రయోపేతమైన గోవు అను ఈ దేవతలు, ఇన్ద్రియమ్=చక్షురాది పాటవమును, వయః=ఆయుష్యమును, దధుः=సంపాదించిరి.

తాత్పర్యము : దుర్నామకపంచమ ప్రయాజదేవతలు, బ్రాహ్మణ స్వామియైన బృహస్పతి దేవుఁడు, పంక్తిచ్ఛందో దేవుఁడు, సార్ధ సంవత్సర త్రయోపేత గో దేవతయు చక్షురాది పాటవమును, ఆయుష్యమును సంపాదించిరి. ఇది పంచమ ఋక్కు.

6. మంత్రము : **ఉషే యహ్వీ సుపేశసా । విశ్వే దేవా అమర్త్యాः । త్రిష్టుప్ఛన్ద ఇన్ద్రియమ్ । షష్ఠవాడ్గౌర్వయో దధుः, ఇతి।**

అర్థము : యహ్వీ=ప్రయత్నశీలురు, సుపేశసా=శోభించుచున్న రూపము కలవారునగు, ఉషే=ఉషో నామక షష్ఠప్రయాజ దేవత లిద్దఱు, అమర్త్యాः=మరణధర్మ రహితులగు, విశ్వే దేవాः=విశ్వేదేవ దేవతలు, త్రిష్టుప్ఛన్దः=త్రిష్టుప్ఛందో దేవుఁడును, షష్ఠవాట్ గౌः=సంవత్సర చతుష్టయ వయస్సు గల గోవు, (ఈ దేవతలు). ఇన్ద్రియమ్, వయః, దధుः. (వీనియర్థము పూర్వోక్తమే.)

తాత్పర్యము : ఉషోనామక షష్ఠ ప్రయాజ దేవతలు, విశ్వేదేవాది దేవతలును ఇంద్రియ పాటవాదికమును సంపాదించిరి. ఇది షష్ఠ ఋక్కు.

7. మంత్రము : **దైవ్యా హోతారా భిషజా । ఇన్ద్రేణ సయుజా యుజా । జగతీ ఛన్ద ఇహేన్ద్రియమ్ । అనడ్వాన్గౌర్వయో దధుః, ఇతి ।**

అర్థము : భిషజా=చికిత్సకులును, ఇన్ద్రేణ సయుజా=ఇంద్రునితో కూడ నుండువారును, యుజా=పరస్పరము కలసియుండువారునగు, దైవ్యాహోతారా=సప్తమ ప్రయాజ దేవతలైన దైవ్యహోత లిరువురు, జగతీ ఛన్దః=జగతీ చ్ఛందో దేవుఁడును, అనడ్వాన్ గౌః=శకట వహన క్షమమైన వృషభమును (వృషభదేవతయు), ఇహ=ఈ కర్మయందు, ఇన్ద్రియమ్, వయః, దధుః. (వీనియర్థము పూర్వోక్తమే.)

తాత్పర్యము : సప్తమ ప్రయాజ దేవతలైన దైవ్యహోత లిరువురు, జగతీ చ్ఛందో దేవుఁడును, శకట వహన క్షమమైన వృషభ దేవతయు ఈ కర్మయందు ఇంద్రియ పాటవమును, ఆయుష్యమును సంపాదించిరి. శేషము అర్థమునందు వివరించఁబడినది. ఇది సప్తమ ఋక్కు.

8. మంత్రము : **తిస్ర ఇడా సరస్వతీ । భారతీ మరుతో విశః (౩) । విరాట్ ఛన్ద ఇహేన్ద్రియమ్ । ధేనుర్గౌర్న వయో దధుః, ఇతి ।**

అర్థము : ఇడా సరస్వతీ భారతీ=ఇడ, సరస్వతి, భారతి యనెడి, తిస్రః=ముగ్గురు అష్టమ ప్రయాజ దేవతలు, విశః మరుతః=దేవతల ప్రజలైన మరుత్తులును, విరాట్ ఛన్దః=విరాట్ఛందో దేవతయు, ధేనుః గౌః న=నవప్రసూతికయైన గో దేవత కూడ, ఇహ, ఇన్ద్రియమ్, వయః, దధుః.

తాత్పర్యము : అష్టమ ప్రయాజ దేవతలైన ఇడా సరస్వతీ భారతీ దేవతలు మువ్వురును, దేవతల ప్రజలైన మరుత్తులు, విరాట్ఛందో దేవతయు ఈకర్మయందు ఇంద్రియ పాటవమును, ఆయుష్యమును సంపాదించిరి. ఇది అష్టమ ఋక్కు.

9. మంత్రము : **త్వష్టా తురీపో అద్భుతః । ఇన్ద్రాగ్నీ పుష్టివర్ధనా । ద్విపాచ్ఛన్ద ఇహేన్ద్రియమ్ । ఉక్షా గౌర్న వయో దధుః, ఇతి ।**

అర్థము : తురీపః=శీఘ్రప్రాప్తి కలవాఁడును, అద్భుతః=అద్భుత విగ్రహుఁడునగు, యః త్వష్టా=నవమ ప్రయాజ దేవుఁడైన యే త్వష్ట, అస్తి=కలఁడో, పుష్టివర్ధనా (నౌ)=పుష్టిని వృద్ధి చేయునట్టి, యే ఇన్ద్రాగ్నీ=ఏ యింద్రాగ్ని దేవతలు, స్తః=కలరో, ద్విపాత్ ఛన్దః యత్ అస్తి=పాదద్వయ యుక్తమైన ఛందస్సు ఏది కలదో, ఉక్షా గౌః న=రేతస్సేచన సమర్థమైన వృషభము కూడ, యః విద్యతే=ఏది ఉంటున్నదో, తే దేవాః=ఆ దేవత లందఱు, ఇహ, ఇన్ద్రియమ్, వయః, దధుః.

తాత్పర్యము : త్వష్ట నామక నవమ ప్రయాజ దేవుఁడును, ఇంద్రాగ్న్యాది దేవతలును కర్మయందు చక్షురాది పాటవమును, ఆయుష్యమును సంపాదించిరి. తురీపే త్యాది పదముల యర్థము అర్థమునందే వివరించఁబడినది. ఇది నవమ ఋక్కు.

10. మంత్రము :**శమితా నో వనస్పతిః । సవితా ప్రసువన్భగమ్ । కకుచ్ఛన్ద ఇహేన్ద్రియమ్ । వశా వేహద్ధోర్న వయో దధుః, ఇతి ।**

అర్థము : యః వనస్పతిః=వనస్పతి యను ఏ దశమ ప్రయాజ దేవుఁడు, నః=మాకు, శమితా=సర్వోపద్రవ శమన హేతువో, యశ్చ సవితా=ఏ సవిత్రు దేవుఁడును, భగమ్=సౌభాగ్యమును, ప్రసువన్=ప్రేరణ చేయుచు, వర్తతే=ఉంటున్నాఁడో, కకుచ్ఛన్దః యత్ అస్తి=ఏ కకుచ్ఛందస్సు కలదో, గౌః న=గోవు కూడ, వేహత్=గర్భఘాతినియగుచు, వశా=వంధ్యయై, యా=ఏది, విద్యతే=ఉంటున్నదో, ఏతే దేవాః=ఈ దేవతలు, ఇహ,ఇన్ద్రియమ్, వయః, దధుః.

తాత్పర్యము : వనస్పతి యను దశమ ప్రయాజ దేవుఁడు, సూర్యుఁడు, కకుచ్ఛందో దేవుఁడు, వంధ్య గో దేవతయు ఈ కర్మయందు ఇంద్రియ పాటవమును, ఆయుష్యమును సంపాదించిరి. ఇది దశమ ఋక్కు.

11. మంత్రము :**స్వాహా యజ్ఞం వరుణః । సుక్షత్రో భేషజం కరత్ । అతిచ్ఛన్దాశ్ఛన్ద ఇన్ద్రియం బృహదృషభో గౌర్వయో దధుః (౪), ఇతి ।**

అమర్త్య స్తుర్యవాడ్ధోర్వయో దధుర్విశో వశా వేహద్ధోర్న వయో దధుశ్చత్వారి చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే అష్టాదశోఽనువాకః ॥౧౮॥

అర్థము : స్వాహా=స్వాహాకార నామకుఁడైన యేకాదశ ప్రయాజ దేవుఁడు, యజ్ఞమ్=యజ్ఞమును, (నిష్పాదయతి=నిష్పన్నము చేయుచున్నాఁడు. సః చ=అతఁడును,) వరుణః=అనిష్ట వారకుఁడును, సుక్షత్రుః=శోభన బలోపేతుఁడునై, భేషజమ్=ఔషధమును, కరత్=చేయుచున్నాఁడు. తాదృశః యో దేవః అస్తి= అటువంటి యే దేవుఁడు కలఁడో, అతిచ్ఛన్దాః ఛన్దః యత్=అతిచ్ఛంద ఛందస్సు ఏది కలదో, యః బృహత్ ఋషభః గౌః న=ప్రౌఢమైన యే ఋషభము కూడ, అస్తి=కలదో, తే దేవాః=ఆ దేవతలు, ఇన్ద్రియమ్, వయః, దధుః.

తాత్పర్యము : స్వాహాకార నామకుఁడైన ఏకాదశ ప్రయాజ దేవుఁడు యజ్ఞమును నిష్పన్నము చేయుచుండును. అతఁడు అనిష్ట నివారకుఁడు, శోభన బలోపేతుఁడునై ఔషధమును చేయుచుండును. ఆ స్వాహాకార దేవుఁడు, అతిచ్ఛందో దేవుఁడు, ప్రౌఢమైన ఋషభ దేవతయుఁ గూడ ఇంద్రియ పాటవమును, ఆయుష్యమును సంపాదించిరి. ఇది యేకాదశ ఋక్కు.

అష్టాదశానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే
ఏకోనవింశోఽనువాకః

1. మంత్రము : **వసన్తేనర్తునా దేవాః । వసవస్త్రివృతా స్తుతమ్ । రథంతరేణ తేజసా । హవిరిన్ద్రే వయో దధుః, ఇతి ।**

అవతారిక: అష్టాదశానువాకమునందు ఐంద్రపశువునకు ప్రయాజ యాజ్య లభిహితము లైనవి. ఈ యేకోనవింశానువాకమునందు వపా పురోడాశ హవిస్సులకు యాజ్యానువాక్యలు చెప్పబడుచున్నవి. అందు ఇది వపకు పురోనువాక్య.

అర్థము : వసన్తేన ఋతునా (సహితాః)=వసంత ఋతు దేవునితోc గూడిన, వసవః=వసుదేవతలు, త్రివృతా=త్రివృత్స్తోమముచే, స్తుతమ్=స్తుతింపcబడినదియు, (తథా=ఆ విధముగ,) తేజసా=తేజస్వంతమైన, రథంతరేణ=రథంతర సామముచే, స్తుతమ్=స్తుతింపcబడినదియునగు, ఇన్ద్రే (సమర్ప్యమాణమ్) ఐంద్రునియందు సమర్పింపcబడుచున్న, (ఇదం) హవిః=ఈ హవిస్సును, వయశ్చ=ఆయుష్యమును గూడ, దధుః=సంపాదించిరి.

తాత్పర్యము : వసంత ఋతు దేవునితోc గలసి వసుదేవతలు ఐంద్రునియందు సమర్పించcబడుచున్న యీ హవిస్సును, ఆయుష్యమును గూడ సంపాదించిరి. ఈ హవిస్సు త్రివృత్స్తోమముచేతను, తేజస్వంతమైన రథంతర సామముచేతను స్తుతింపcబడినది.

2. మంత్రము : **గ్రీష్మేణ దేవా ఋతునా । రుద్రాః పఞ్చదశే స్తుతమ్ । బృహతా యశసా బలమ్ । హవిరిన్ద్రే వయో దధుః, ఇతి ।**

అర్థము : గ్రీష్మేణ ఋతునా (సహితాః)=గ్రీష్మ ఋతు దేవునితోc గూడిన, రుద్రాః దేవాః=రుద్ర దేవతలు, పఞ్చదశే స్తుతమ్=పంచదశ స్తోమమునందు స్తుతింపcబడినదియు, యశసా=యశస్వియైన, బృహతా=బృహత్సామముచే, స్తుతమ్=స్తుతింపcబడినదియు, ఇన్ద్రే=ఐంద్రునియందు, సమర్ప్యమాణమ్=సమర్పించcబడుచున్నదియునగు, (ఇదం) హవిః=ఈ హవిస్సును, వయశ్చ=ఆయుష్యమును గూడ, దధుః=సంపాదించిరి.

తాత్పర్యము : గ్రీష్మర్తు దేవునితోc గలసి రుద్ర దేవత లిన్ద్రునియందు సమర్పించcబడుచున్న యీ హవిస్సును, ఆయుష్యమును గూడ సంపాదించిరి. ఈ హవిస్సు పంచదశస్తోమమందు స్తుతించcబడినది. యశస్వియైన బృహత్సామముచే స్తుతించcబడినది కూడ. ఇది వపకు యాజ్య.

3. మంత్రము : **వర్షాభిర్ఋతునాఽఽదిత్యాః । స్తోమే సప్తదశే స్తుతమ్ (౧) । వైరూపేణ విశౌజసా । హవిరిన్ద్రే వయో దధుః, ఇతి ।**

అర్థము : వర్షాభిః ఋతునా (సహితాః)=వర్షర్తు దేవునితోc గూడిన, ఆదిత్యాఃఆదిత్య దేవతలు, సప్తదశే స్తోమే=సప్తదశ స్తోమమునందు, స్తుతమ్=స్తుతింపcబడినదియు, విశా=వైశ్యానుగ్రాహక మైనదియు, ఓజసా= ఓజస్వంతమైనదియునగు, వైరూపేణ=వైరూప సామముచే, స్తుతమ్=స్తుతించcబడినదియు, ఇన్ద్రే=ఇంద్రునియందు, సమర్ప్యమాణమ్=సమర్పించcబడుచున్నదియునగు, ఇదం హవిఃఈ హవిస్సును, వయశ్చ=ఆయుష్యమును గూడ, దధుఃసంపాదించిరి.

తాత్పర్యము : వర్షర్తు దేవునితోc గలసి యాదిత్య దేవత లింద్రునియందు సమర్పించcబడుచున్న యీ హవిస్సును, ఆయుష్యమును సంపాదించిరి. ఈ హవిస్సు సప్తదశ స్తోమమందు స్తుతించcబడినది. మఱియు వైశ్యానుగ్రాహకము, తేజస్వంతమునైన వైరూప సామముచే స్తుతించcబడినది. ఇది పురోడాశమునకు పురోనువాక్య.

4. మంత్రము : **శారదేనర్తునా దేవాః । ఏకవిగ్ంశ ఋభవః స్తుతమ్ । వైరాజేన శ్రియా శ్రియమ్ । హవిరిన్ద్రే వయో దధుః, ఇతి ।**

అర్థము : శారదేన ఋతునా (సహితాః)=శరదృతు దేవునితోc గూడిన, ఋభవఃదేవాఃఋభు నామక దేవతలు, ఏకవింశే=ఏకవింశ స్తోమమునందు, స్తుతమ్=స్తుతింపcబడినదియు, శ్రియా=శ్రీప్రదమైన, వైరాజేన చ=వైరాజ సామముచేతను, స్తుతమ్=స్తుతించcబడినదియు, ఇన్ద్రే=ఇంద్రునియందు, సమర్ప్యమాణమ్=సమర్పించc బడుచున్నదియునగు, ఇదం హవిఃఈ హవిస్సును, వయశ్చ=ఆయుష్యమును గూడ, దధుఃసంపాదించిరి.

తాత్పర్యము : శరదృతు దేవునితోc గలసి ఋభు నామకదేవత లీహవిస్సును, ఆయుష్యమును సంపాదించిరి. ఈహవిస్సు ఏకవింశ స్తోమమునందు స్తుతింపcబడినది. శ్రీప్రదమైన వైరాజ సామముచే స్తుతింపcబడినది కూడ. ఈ హవిస్సు శ్రీప్రదము. ఇది పురోడాశమునకు యాజ్య.

5. మంత్రము : **హేమన్తేనర్తునా దేవాః । మరుత స్త్రిణవే స్తుతమ్ । బలేన శక్వరీః సహః । హవిరిన్ద్రే వయో దధుః, ఇతి ।**

అర్థము : హేమన్తేన ఋతునా (సహితాః)=హేమంత ఋతుదేవునితోc గూడిన, మరుతఃదేవాఃమరున్నామకదేవతలు, త్రిణవే=త్రిణవ స్తోమమందు, స్తుతమ్=స్తుతింపcబడినదియు, బలేన శక్వరీః (శక్వర్యా) చ=బలప్రదమైన శక్వర సామముచేతను, స్తుతమ్=స్తుతింపబడినదియు, సహఃబలప్రదమైనదియు, ఇన్ద్రే=ఇంద్రునియందు, సమర్ప్యమాణమ్=సమర్పించcబడుచున్నదియునగు, ఇదం హవిఃఈ హవిస్సును, వయశ్చ= ఆయుష్యమును గూడ, దధుఃసంపాదించిరి.

తాత్పర్యము : హేమంతర్తు దేవునితోc గలసి మరుద్దేవతలు బలకరమైన యీ హవిస్సును, ఆయుష్యమును గూడ సంపాదించిరి. ఈహవిస్సు త్రిణవ స్తోమమందు స్తుతింపcబడినది. మఱియు బలప్రదమైన శక్వర సామముచే స్తుతింపcబడినది. అట్టి యీ హవిస్సు ఇంద్రునియందు సమర్పింపబడుచున్నది. ఇది హవిస్సునకు పురోనువాక్య.

6. మంత్రము : **శైశిరేణర్తునా దేవాః । త్రయస్త్రిగ్ంశేకమృతగ్ం స్తుతమ్ । సత్యేన రేవతీః క్షత్రమ్ । హవిరిన్ద్రే వయో దధుః (౨), ఇతి ।**

స్తోమే సప్తదశే స్తుతగ్ం సహో హవిరిన్ద్రే వయో దధుశ్చత్వారి చ । వసన్తేన గ్రీష్మేణ వర్షాభిః శారదేన హేమన్తేన శైశిరేణ షట్ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే ఏకోనవింశోఽనువాకః ॥౧౯ ॥

అర్థము : శైశిరేణ ఋతునా సహితాః=శిశిరర్తు దేవునితో సహితులైన, దేవాః=దేవతలు, త్రయస్త్రింశే=త్రయస్త్రింశ స్తోమమునందు, స్తుతమ్=స్తుతించcబడినదియు, సత్యేన=సత్యవాక్య హేతువుచే, రేవతీః=రేవత్యాఖ్య సామముచే, స్తుతమ్=స్తుతించcబడినదియు, అమృతమ్=నశించనిదియు, క్షత్రమ్=బలప్రదమును, ఇన్ద్రే=ఇంద్రునియందు, సమర్ప్యమాణమ్=సమర్పించcబడుచున్నదియునగు, ఇదం హవిః=ఈ హవిస్సును, వయః=ఆయుష్యమును, దధుః=సంపాదించిరి. (రేవతీః తృతీయార్థే ద్వితీయా.)

తాత్పర్యము : శిశిర ఋతు దేవునితోc గలసి దేవతలు ఇంద్రునియందు సమర్పించcబడుచున్న యీ హవిస్సును, ఆయుష్యమును సంపాదించిరి. ఈ హవిస్సు త్రయస్త్రింశ స్తోమమందు స్తుతించcబడినది. మఱియు రేవత్యాఖ్య సామముచే స్తుతించcబడినది. అవినశ్వరము, బలప్రదము కూడ. ఇది యేకాదశ ఋక్కు.

ఏకోనవింశానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే

వింశో ఽనువాకః

1. మంత్రము : దేవం బర్హిరిన్ద్రం వయోధసమ్ । దేవం దేవమవర్ధయత్ । గాయత్రియా ఛన్దసేన్ద్రియమ్ । తేజ ఇన్ద్రే వయో దధత్ । వసువనే వసుధేయస్య వేతు యజ, ఇతి ।

అవతారిక: ఏకోనవింశానువాకమునందు వపా పురోడాశ హవిస్సులకు యాజ్యా పురోనువాక్యలు చెప్పఁబడినవి. ఇఁక ఈ వింశానువాకమునందు అనూయాజలకు మైత్రావరుణ ప్రైష మంత్రము లభిహితము లగుచున్నవి.

అర్థము : దేవమ్=ద్యోతన శీలమైన, యత్ బర్హిః దేవమ్=ఏ బర్హిర్నామక దేవస్వరూపము, వయోధసమ్=వయోధారకుఁడైన, ఇన్ద్రం దేవమ్=ఇంద్రదేవుని, అవర్ధయత్=వృద్ధి నొందించెనో, యత్=ఏ బర్హిర్దేవ స్వరూపము, గాయత్రియా ఛన్దసా=గాయత్రిచ్ఛందస్సుతో, (సహితమ్=కూడినదై,) ఇన్ద్రే=ఇంద్రునియందు, ఇన్ద్రియమ్=చక్షురాది పాటవమును, తేజః=శరీరకాంతిని, వయః=ఆయుష్యమును, దధత్=సంపాదించెనో, అయమ్=ఈ బర్హిర్నామక ప్రథమానూయాజ దేవుఁడు, వసుధేయస్య=ధనధారకుఁడైన దేవునియొక్క, వసువనే=ధనదాన నిమిత్తము, వేతు=ఆజ్యమును త్రాగుఁగాక. తదర్థమ్=అందుకై, హే హోతః!=ఓ హోతా!, యజ=యాజ్యను పఠించుము.

తాత్పర్యము : ప్రకాశించు స్వభావము కల బర్హిర్నామక ప్రథమానూయాజ దేవుఁడు వయోధారకుఁడైన యింద్రుని వృద్ధి నొందించెను. మఱియు నా ప్రథమానూయాజ దేవుఁ డింద్రునియందు చక్షురాది పాటవమును, శరీర కాంతిని, ఆయుష్యమును సంపాదించెను. అటువంటి బర్హిర్నామక ప్రథమానూయాజ దేవుఁడు కుబేరునియొక్క ధనదాన నిమిత్త మాజ్యమును త్రాగుఁగాక. అందుకై ఓ హోతా యాజ్యను పఠించుము. ఇది ప్రథమ మంత్రము.

2. మంత్రము : దేవీర్ద్వారో దేవమిన్ద్రం వయోధసమ్ దేవీర్దేవమవర్ధయన్ ఉష్ణిహా ఛన్దసేన్ద్రియమ్ । ప్రాణమిన్ద్రే వయో దధత్ । వసువనే వసుధేయస్య వియన్తు యజ (౧), ఇతి ।

అర్థము : దేవీః=ద్యోతన శీలురైన, ద్వారః దేవీః=ద్వార్నామక ద్వితీయానూయాజ దేవతలు, దేవమ్=ద్యోతమానుఁడును, వయోధసమ్=వయోధారకుఁడునగు, ఇన్ద్రం దేవమ్=ఇంద్రదేవుని, అవర్ధయన్=వృద్ధి నొందించిరి. తాః=ఆ దేవతలు, ఉష్ణిహా ఛన్దసా సహితాః=ఉష్ణిక్ఛందస్సుతోఁ గూడినవారై, ఇన్ద్రే=ఇంద్రునియందు, ఇన్ద్రియమ్=ఇంద్రియ పాటవమును, ప్రాణమ్=స్థైర్యమును, వయః=ఆయుష్యమును, దధత్=సంపాదించిరి. తాః=ఆ ద్వార్నామక దేవతలు, వసుధేయస్య=కుబేరునియొక్క, వసువనే=ధనదాన నిమిత్తము, వియన్తు=ఆజ్యమును త్రాగుదురు గాక. తదర్థమ్, హే హోతః! యజ. (అర్థము చెప్పఁబడినది.)

తాత్పర్యము : ద్యోతన శీలురైన ద్వార్నామక ద్వితీయానూయాజ దేవతలు ద్యోతన శీలుఁడును, వయోధారకుఁడునగు నింద్రదేవుని వృద్ధి నొందించిరి. మఱియు నా ద్వార్దేవతలు ఉష్ణిక్ఛందస్సుతోఁ గూడినవారై యింద్రునియందు

ఇంద్రియ పాటవమును, స్థైర్యమును, ఆయుష్యమును సంపాదించిరి. శేషము పూర్వవత్తు. ఇది ద్వితీయ ప్రైష మంత్రము.

3. మంత్రము : **దేవీ దేవం వయోధసమ్ । ఉషే ఇన్ద్ర మవర్ధయతామ్ । అనుష్టుభా ఛన్దసేన్ద్రియమ్ । వాచమిన్ద్రే వయో దధత్ । వసువనే వసుధేయస్య వీతాం యజ, ఇతి ।**

అర్థము : ఉషే దేవీ=ఉషాఖ్య తృతీయానూయాజ దేవతలు, వయోధసమ్, ఇన్ద్రం దేవమ్, అవర్ధయతామ్=వృద్ధి నొందించిరి. తే=ఆ యుషోదేవతలు, అనుష్టుభా ఛన్దసా=అనుష్టుప్ఛందస్సుతో, సహితే=కూడినవారై, ఇన్ద్రే, ఇన్ద్రియమ్, వాచమ్=వాక్కును, వయః, దధత్, తే, ఉషోదేవతే, వసుధేయస్య, వసువనే, వీతామ్=ఆజ్యమును త్రాగుదురు గాక. తదర్థమ్,హే హోతః!, యజ.(అర్థము పూర్వోక్తము.)

తాత్పర్యము : ఉషోనామక తృతీయానూయాజ దేవత లింద్రుని వృద్ధి నొందించిరి. మఱియు వారు అనుష్టుప్ఛందస్సుతోc గూడినవారై యింద్రునియందు ఇంద్రియ పాటవాదులను సంపాదించిరి. శేషము పూర్వవత్తు. ఇది తృతీయ ప్రైష మంత్రము.

4. మంత్రము : **దేవీ జోష్ట్రీ దేవమిన్ద్రం వయోధసమ్ । దేవీ దేవ మవర్ధతామ్ । బృహత్యా ఛన్దసేన్ద్రియమ్ । శ్రోత్రమిన్ద్రే వయో దధత్ । వసువనే వసుధేయస్య వీతాం యజ (౨), ఇతి ।**

అర్థము : దేవీ=ద్యోతన శీలురైన, జోష్ట్రీ దేవీ=జోష్ట్రీ నామక చతుర్థానూయాజ దేవతలు, దేవమ్, వయోధసమ్, ఇన్ద్రం దేవమ్, అవర్ధయతామ్. తే జోష్ట్రీ=ఆ జోష్ట్రీ దేవతలు, బృహత్యా ఛన్దసా సహితే=బృహతీ చ్ఛందస్సుతోc గూడిన వారై, ఇన్ద్రే, ఇన్ద్రియమ్, శ్రోత్రమ్, వయః, దధత్.తే జోష్ట్రీ, వసుధేయస్య, వసువనే, వీతామ్. తదర్థమ్, హే హోతః!, యజ. అర్థము పూర్వవత్తు.

తాత్పర్యము : జోష్ట్రీ నామక చతుర్థానూయాజ దేవత లింద్రుని వృద్ధి నొందించి బృహతీ చ్ఛందస్సుతోc గూడినవారై ఆ యింద్రునియందు ఇంద్రియ పాటవాదికమును సంపాదించిరి. శేషము సుగమము. ఇది చతుర్థ మంత్రము.

5. మంత్రము : **దేవీ ఊర్జాహుతీ దేవమిన్ద్రం వయోధసమ్ ।దేవీ దేవ మవర్ధతామ్ ।పఙ్క్త్యా ఛన్దసేన్ద్రియమ్ ।శుక్రమిన్ద్రే వయో దధత్ వసువనే వసుధేయస్య వీతాం యజ, ఇతి**

అర్థము : దేవీ=ద్యోతమానులైన, ఊర్జాహుతీ దేవీ=ఊర్జాహుత నామక పంచమానూయాజ దేవతలు, దేవమ్, వయోధసమ్, ఇన్ద్రమ్, అవర్ధతామ్. తే=ఆ యూర్జాహుతి దేవతలు, పఙ్క్త్యా ఛన్దసా సహితే=పంక్తి చ్ఛందస్సుతోc గూడినవారై, ఇన్ద్రే, ఇన్ద్రియమ్, శుక్రమ్=శరీరకాంతిని, వయః, దధత్.తే=ఆ యూర్జాహుతి దేవతలు, వసుధేయస్య, వసువనే, వీతామ్=ఆజ్యమును త్రాగుదురు గాక. తదర్థమ్, హే హోతః!, యజ. అర్థము పూర్వవత్తు.

తాత్పర్యము : ఊర్జాహుతి నామక పంచమానూయాజ దేవత లింద్రుని వృద్ధి నొందించి, పంక్తిచ్ఛందస్సుతోc గూడినవారై యా యింద్రునియందు ఇంద్రియ పాటవాదికమును సంపాదించిరి. శేషము పూర్వవత్తు సుగమము కూడ. ఇది పంచమ ప్రైషమంత్రము.

6. మంత్రము : **దేవా దైవ్యా హోతారా దేవమింద్రం వయోధసమ్ । దేవా దేవ మవర్ధతామ్ । త్రిష్టుభా ఛన్దసేన్ద్రియమ్ । త్విషిమిన్ద్రే వయో దధత్ । వసువనే వసుధేయస్య వీతాం యజ (౩), ఇతి ।**

అర్థము : దేవా(వౌ)=ద్యోతమానులైన, దైవ్యా (వ్యౌ) హోతారా (రౌ) దేవా (వౌ)=దైవ్య హోత్ర నామక షష్ఠానూయాజ దేవతలు, దేవమ్, వయోధసమ్, ఇన్ద్రం దేవమ్, అవర్ధతామ్. తౌ=ఆ దైవ్యహోత్ర దేవతలు, త్రిష్టుభా ఛన్దసా సహితౌ=త్రిష్టుప్ఛందస్సుతోc గూడినవారై, ఇన్ద్రే, ఇన్ద్రియమ్, త్విషిమ్=వెలుcగును (ప్రకాశమును), దధత్. తౌ, వసుధేయస్య, వసువనే, వీతామ్. హే హోతః!, యజ. ఇచట అనుక్తార్థ శబ్దములకు అర్థము పూర్వవత్తు.

తాత్పర్యము : దైవ్య హోత్ర నామక షష్ఠానూయాజ దేవత లింద్రుని వృద్ధి నొందించి ఆ యింద్రునియందు ఇంద్రియ పాటవాదికమును వృద్ధి నొందించిరి. శేషము పూర్వవత్తు. ఇది షష్ఠ ప్రైషమంత్రము.

7. మంత్రము : **దేవీ స్తిస్ర స్తిస్రో దేవీ ర్వయోధసమ్ । పతిమిన్ద్ర మవర్ధయన్ । జగత్యా ఛన్దసేన్ద్రియమ్ । బలమిన్ద్రే వయో దధత్ । వసువనే వసుధేయస్య వియన్తు యజ, ఇతి ।**

అర్థము : దేవీః=ప్రకాశించుచున్నవారును, తిస్రః=త్రిసంఖ్యాకులునగు, తిస్రః దేవీః=మూcడేసి మూర్తులు కలవారునగు సప్తమానూయాజ దేవతలు, వయోధసమ్, పతిమ్=పాలకుcడునగు, ఇన్ద్రమ్, అవర్ధయన్, తాః=ఆ త్రిమూర్త్యాత్మక దేవతలు, జగత్యా ఛన్దసా సహితాః=జగతీ చ్ఛందస్సుతోc గూడినవారై, ఇన్ద్రే, ఇన్ద్రియమ్, బలమ్, వయః, దధత్. తాః, వసుధేయస్య, వసువనే, వియన్తు. తదర్థమ్, హే హోతః!, యజ. ఇచట అనుక్తార్థ శబ్దముల కర్థము పూర్వవత్తు.

తాత్పర్యము : ద్యోతమానులును, త్రిసంఖ్యాకులునగు మూడేసి మూర్తులు కలవారునగు (ఒక్కొక్క దేవత మూర్తి త్రయాత్మిక.) సప్తమానూయాజ దేవత లింద్రుని వృద్ధి నొందించి యా యింద్రునియందు ఇంద్రియ పాటవాదికమును సంపాదించిరి. శేషము పూర్వవత్తు. ఇది సప్తమ ప్రైష మంత్రము.

8. మంత్రము : **దేవో నరాశగ్ంసో దేవమిన్ద్రం వయోధసమ్ । దేవో దేవ మవర్ధయత్ । విరాజా ఛన్దసేన్ద్రియమ్ । రేత ఇన్ద్రే వయో దధత్ । వసువనే వసుధేయస్య వేతు యజ (౪), ఇతి ।**

అర్థము : దేవః=ద్యోతమానుcడును, నరాశంసః దేవః=నరాశంస నామకుcడునగు సప్తమానూయాజ దేవుcడు, దేవమ్=ద్యోతమానుcడును, వయోధసమ్, ఇన్ద్రమ్, అవర్ధయత్. సః=ఆ నరాశంస దేవుcడు, విరాజా ఛన్దసా

సహితః=విరాట్ఛందస్సుతోc గూడినవాడై, ఇన్ద్రే, ఇన్ద్రియమ్, రేతః=రేతస్సును (వీర్యమును), వయః, దధత్. సః, వసుధేయస్య, వసువనే, వేతు. తదర్థమ్, హే హోతః!, యజ. ఇచట అనుక్తార్థ శబ్దముల కర్థము పూర్వవత్తు.

తాత్పర్యము : నరాశంసుcడనెడి అష్టమానూయాజ దేవుcడు ఇంద్రుని వృద్ధి నొందించి, ఆ యింద్రునియందు ఇంద్రియ పాటవాదికమును సంపాదించెను. శేషము పూర్వవత్తు. ఇది అష్టమ ప్రైష మంత్రము.

9,10. మంత్రములు : దేవం బర్హిర్వారితీనాం దేవమిన్ద్రం వయోధసమ్। దేవో దేవ మవర్ధయత్। కకుభా ఛన్దసేన్ద్రియమ్।

యశ ఇన్ద్రే వయో దధత్। వసువనే వసుధేయస్య వేతు యజ, ఇతి।

అర్థము : దేవమ్=ద్యోతమానమును, వారితీనామ్=జలప్రాప్తుల సంబంధియునగు, బర్హిః దేవః=బర్హిర్నామక నవమానూయాజ దేవస్వరూపము, దేవమ్, వయోధసమ్, ఇన్ద్రం దేవమ్, అవర్ధయత్. తత్=ఆ స్వరూపము, కకుభా ఛన్దసా సహితమ్=కకుప్ఛందస్సుతోc గూడినదై, ఇన్ద్రే, ఇన్ద్రియమ్, యశః=కీర్తిని, వయః, దధత్. తత్=ఆ బర్హిర్నామక దేవ స్వరూపము, వసుధేయస్య వసువనే, వేతు. తదర్థమ్, హే హోతః!, యజ. ఇచట అనుక్తార్థ శబ్దముల కర్థము పూర్వవత్తు.

తాత్పర్యము : బర్హిర్నామకుడైన నవమానూయాజ దేవుc డింద్రుని వృద్ధి నొందించి, ఆ యింద్రునియందు ఇంద్రియ పాటవాదికమును సంపాదించెను. శేషము పూర్వవత్తు. ఇది నవమ ప్రైష మంత్రము.

11. మంత్రము : దేవో అగ్నిః స్విష్టకృద్దేవమిన్ద్రం వయోధసమ్। దేవో దేవ మవర్ధయత్। అతిచ్ఛన్దసా ఛన్దసేన్ద్రియమ్।

క్షత్రమిన్ద్రే వయో దధత్। వసువనే వసుధేయస్య వేతు యజ (ఞ), ఇతి।

వియన్తు యజ వీతాం యజ వీతాం యజ వేతు యజ వేతు యజ పఞ్చ చ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకే వింశోఽనువాకః॥౨౦॥

దేవం బర్హిర్గాయత్రియా తేజః దేవీర్ద్వార ఉష్ణిహా ప్రాణమ్। దేవీ దేవముషే అనుష్టుభా వాచం। దేవీ

జోష్ట్రీ బృహత్యా శ్రోత్రమ్ దేవీ ఊర్జాహుతీ పఙ్క్త్యా శుక్రమ్। దేవా దైవ్యా హోతారా త్రిష్టుభా త్విషిమ్।

దేవీస్తిస్ర స్తిస్రో దేవీః పతిం జగత్యా బలమ్। దేవో నరాశగ్ంసో విరాజా రేతః। దేవో వనస్పతి ర్ద్విపదా

భగమ్। దైవం బర్హి ర్వారితీనాం కకుభా యశః। దేవో అగ్నిః స్విష్టకృదతిచ్ఛన్దసా క్షత్రమ్। వేతు

వియన్తు చతుర్వీతామేకో వియన్తు చతుర్వేతు । అవర్ధయ దవర్ధగ్ం శ్చతురవర్ధతామేకో కవర్ధయశ్చతు

రవర్ధయత్ ॥

స్వాద్వీం త్వా సోమః సురావన్తగ్ం సీసేన మిత్రో కసి యద్దేవా హోతా యక్షత్సవిత్రేన్ద్రగ్ం సమిద్ధ

ఇన్ద్ర ఆచర్షణి ప్రా దేవం బర్హిరిన్ద్రగ్ం సుదేవగ్ం హోతా యక్షత్సమిధా కగ్నిగ్ం సమిద్ధో అగ్నిరశ్వినా కశ్వినా

హవిరిన్ద్రియం దేవం బర్హిః సరస్వత్యగ్నిమద్యోశన్తో హోతా యక్షదిడస్పదే సమిద్ధో అగ్నిః సమిధా

వసన్తేన దేవం బర్హిరిన్ద్రం వయోధసం విగ్ంశతిః ॥ ౨౦॥

స్వాద్వీం త్వేమం మిత్రో కస్యవభృథ పురందరో హోతా యక్షదిడస్పదే సమిద్ధో అగ్నిరశ్వినా దేవీ

ఊర్జాహుతీ వేత్వాజ్యస్య వైరూపేణ విశౌజసా షణ్ణవతిః ॥ ౯౬॥

స్వాద్వీం త్వా కమీమదన్త పితరః సామ్రాజ్యాయ పూతం పవిత్రేణేవా కకజ్య ముషాసానక్తా

బదరై రధాతా మశ్వినా హవిరిన్ద్రియం దేవ ఇన్ద్రో వనస్పతిః షష్ఠవాహం గాం దేవీం

దేవం వయోధసం చతుర్నవతిః ॥ ౯౪॥

అచ్ఛిన్నం తన్తుగ్ం హోతా యక్షత్సుపేశసో వరుణః క్షత్రమిన్ద్రియగ్ం హోతా యక్షదిడస్పదే

వైరూపేణ విశౌజసా షడశీతిః ॥ ౮౬॥

స్వాద్వీన్త్వా వేతు యజ॥ హరిః ఓమ్ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే షష్ఠప్రపాఠకః ॥౬ ॥

అర్థము : దేవః=ద్యోతన శీలుఁడగు, స్విష్టకృత్ అగ్నిః దేవః=స్విష్టకృన్నామకుఁడైన, యేకాదశానూయాజాగ్ని దేవుఁడు, దేవమ్=ద్యోతన శీలుఁడును, వయోధసమ్=ఆయుష్య ధారకుఁడునగు, ఇన్ద్రం దేవమ్=ఇంద్రదేవుని, అవర్ధయత్=వృద్ధి నొందించెను. సః=ఆ స్విష్టకృదగ్ని, అతిచ్ఛన్దసా ఛన్దసా=అతిచ్ఛందో నామక చ్ఛందస్సుతో, సహితః=కూడినవాఁడై, ఇన్ద్రే=ఇంద్రునియందు, ఇన్ద్రియమ్=చక్షురాది పాటవమును, క్షత్రమ్=బలమును, వయః=ఆయుష్యమును, దధత్=సంపాదించెను. వసుధేయస్య=కుబేరునియొక్క, వసువనే=ధనదాన నిమిత్తము, సః=ఆ స్విష్టకృదగ్ని దేవుఁడు, వేతు=ఆజ్యమును త్రాగుఁగాక. తదర్థమ్=అందుకై, హే హోతః!=ఓ హోతా!, యజ=యాజ్యను పఠించుము.

తాత్పర్యము : ద్యోతన శీలుఁడైన స్విష్టకృదగ్ని యనెడి ఏకాదశానూయాజ దేవుఁ డింద్రుని వృద్ధి నొందించెను. ఇంద్రుఁడు ఆ స్విష్టకృదగ్నియతిచ్ఛందశ్ఛందో యుక్తుఁడై యింద్రునియందు ఇంద్రియ పాటవాదికమును సంపాదించెను. అట్టి యేకాదశానూయాజ దేవుఁడు కుబేరునియొక్క ధనదాన నిమిత్తము ఆజ్యమును త్రాగుఁగాక. అందుకై ఓ హోతా! నీవు యాజ్యను పఠించుము.

వింశానువాకము సమాప్తము.

కృష్ణయజుర్వేదీయతైత్తిరీయ బ్రాహ్మణమునందు ద్వితీయకాండమున షష్ఠ ప్రపాఠకము సమాప్తము.

అథ కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమప్రపాఠకే ప్రథమోఽనువాకః

1. మంత్రము : **త్రివృత్స్తోమో భవతి । బ్రహ్మవర్చసం వై త్రివృత్ । బ్రహ్మవర్చసమేవావరున్ధే, ఇతి ।**

అవతారిక: షష్ఠ ప్రపాఠకమునందు సౌత్రామణి చెప్పబడినది. సవనామకములైన యేకాహ విశేషము లీ సప్తమ ప్రపాఠకమునందు చెప్పబడుచున్నవి. సూయతే=ఈశ్వరత్వేన అభిషిచ్యతే ఏష్వితి సవాఃఏకాహ విశేషాఃఈ యేకాహములందు ఈశ్వరునిగా నభిషేకించబడుచుండును కనుక సవములనెడి నామ మీ యేకాహముల కేర్పడినది.

అర్థము : త్రివృత్స్తోమఃత్రివృత్ అను స్తోమము, భవతి=బృహస్పతి సవమునందు చేయదగినది కావలెను. త్రివృత్=త్రివృత్ స్తోమము, బ్రహ్మవర్చసం వై=బ్రహ్మవర్చస స్వరూపమే. తదా=అప్పుడు, సఃఆ యజమానుడు, బ్రహ్మవర్చసమేవబ్రహ్మవర్చసమునే, అవరున్ధే=పొందును.

తాత్పర్యము : ప్రకృతి యాగమునందు బహిష్పవమాన స్తోత్రమునందు త్రివృత్స్తోమము, ఆజ్యస్తోమల నాల్గింటియందు, మాధ్యందిన పవమాన స్తోత్రమునందును పంచదశస్తోమము, నాలుగు పృష్ఠ స్తోత్రములందు, ఆర్భవ పవమాన స్తోత్రమునందును సప్తదశస్తోమము, యజ్ఞాయజ్ఞీయ స్తోత్రమునందు సప్తదశస్తోమ కర్తవ్యములుగా చోదక ప్రాప్తములుగా కాగా, వానిని బాధించి సర్వస్తోత్రములందు త్రివృత్స్తోమము కర్తవ్యమని యిచట చెప్పబడినది. బ్రహ్మవర్చస హేతువగుటవలన దీనినాచరించిన యజమానునకు బ్రహ్మవర్చసప్రాప్తి కలుగును. ఇచట త్రివృత్స్తోమము విధించబడినది.

2. మంత్రము : **అగ్నిష్టోమఃసోమో భవతి । బ్రహ్మవర్చసం వా అగ్నిష్టోమఃబ్రహ్మవర్చసమేవావరున్ధే, ఇతి ।**

అర్థము : సోమఃఅగ్నిష్టోమఃసోమయాగ సంస్థా విశేషమైన యగ్నిష్టోమము, భవతి=అనుష్ఠేయము కావలెను. అగ్నిష్టోమఃఅగ్నిష్టోమము, బ్రహ్మవర్చసం వై=బ్రహ్మవర్చస స్వరూపమే. (తత్=ఆ కారణమువలన, సఃసోమయాగసంస్థా విశేషమైన యగ్నిష్టోమము ననుష్ఠించిన యా యజమానుడు,) బ్రహ్మవర్చసమేవబ్రహ్మవర్చసమునే, అవరున్ధే=పొందును.

తాత్పర్యము : సోమయాగసంస్థావిశేషమైన యగ్నిష్టోమము ననుష్ఠించవలెను. అగ్నిష్టోమము బ్రహ్మవర్చస హేతువగుటచే బ్రహ్మవర్చస రూపమే యగుచున్నది. కనుక అగ్నిష్టోమము ననుష్ఠించిన యజమానుడు బ్రహ్మవర్చసమునే పొందును. ఇచట సోమయాగసంస్థా విశేషము విధించబడినది.

3. మంత్రము : **రథంతరగ్ం సామ భవతి । బ్రహ్మవర్చసం వై రథంతరమ్ । బ్రహ్మవర్చసమేవావరున్ధే, ఇతి ।**

అర్థము : రథంతరం సామ భవతి=పృష్ఠస్తోత్రమునందు రథంతర సామము ననుష్ఠించవలెను (గానము చేయవలెను). రథంతరమ్=రథంతర సామము, బ్రహ్మవర్చసం వై=బ్రహ్మవర్చస స్వరూపమే. (తదా=అప్పుడు,) సఃఆ యజమానుడు,) బ్రహ్మవర్చసమేవబ్రహ్మవర్చసమునే, అవరున్ధే=పొందును.

తాత్పర్యము : బృహస్పతి సవమునందు పఠించవలసిన పృష్ఠస్తోత్రమునందు రథంతర సామమును గానము చేయవలెను. రథంతర సామము బ్రహ్మవర్చస హేతు వగుటవలన బ్రహ్మవర్చస రూపమే యగును. అప్పు డా యజమానుడు బ్రహ్మవర్చసమునే పొందును. పృష్ఠస్తోత్రమునందు వికల్పితమైన బృహత్సామము యొక్క వ్యావృత్తికై యిచట రథంతర సామము విధించబడినది.

4. మంత్రము : పరిస్రజీ హోతా భవతి (1) అరుణో మిర్మిరస్త్రిశుక్రిః । ఏతద్వై బ్రహ్మవర్చసస్య రూపమ్ । రూపేణైవ బ్రహ్మవర్చస మవరున్ధే, ఇతి ।

అర్థము : హోతా=హోత, పరిస్రజీ=ఖలతుడును, అరుణః=సంధ్యావర్ణుడును, మిర్మిరః=మాటిమాటికి అతివేగముగ చక్షుర్మీలనము చేయువాడును, త్రిశుక్రిః=మూడు వేదములందు, లేదా-మాతృవంశ పితృ వంశ నిజాచారము లందుc గాని శుద్ధుcడునై, భవతి=ఉండవలెను. ఏతత్ వై=ఈ ఖలత్వాదికము, త్రిశుక్రత్వమే, బ్రహ్మవర్చసస్య= బ్రహ్మవర్చసముయొక్క, రూపమ్=స్వరూపము. (అతః=ఈ కారణమువలన, సః=ఆ యజమానుcడు,) రూపేణైవ=తదనుకూలమైన రూపముచేతనే, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చసమును, అవరున్ధే=పొందును.

తాత్పర్యము : ఈ బృహస్పతి సవమునందలి హోతపరిస్రజీత్వాది విశేషణ విశిష్టుడై యుండవలెను. ద్విజవేషము యొక్క లక్షణమైన ఖలత్వాదికము, త్రిశుక్రత్వము అను నీ యుభయమే బ్రహ్మవర్చసముయొక్క స్వరూపము. అందువలన యజమానుcడు తదనుకూల రూపముచేతనే బ్రహ్మవర్చసమును పొందును. పరిస్రజీ=ఖలతుcడు అనగా- శిరమునందు స్రగాకారమున చుట్టు కేశములు ఉండి, మధ్యభాగమున కేశములు లేనివాడని యర్థము. ఇచట హోతయందు ఒకానొక విశేషము విధించబడినది.

5. మంత్రము : బృహస్పతి రకామయత దేవానాం పురోధాం గచ్ఛేయమితి । స ఏతం బృహస్పతిసవ మపశ్యత్ । తమాహరత్ । తేనాయజత । తతో వై స దేవానాం పురోధా మగచ్ఛత్ । యః పురోధాకామః స్యాత్ । స బృహస్పతిసవేన యజేత (2) పురోధామేవ గచ్ఛతి, ఇతి ।

అర్థము : బృహస్పతిః=బృహస్పతి, దేవానాం పురోధామ్=దేవగురుత్వ లక్షణమైన ముఖ్యత్వమును, లేదా-పౌరోహిత్యమును, గచ్ఛేయమితి=పొందెదనని, అకామయత=కోరెను (తలcచెను). సః=ఆ బృహస్పతి, ఏతం బృహస్పతిసవమ్=బృహస్పతిసవ మనెడి యాగమును, అపశ్యత్=దేవగురుత్వప్రాప్తి సాధనముగ చూచెను (తెలిసికొనెను). తమ్=ఆ బృహస్పతిసవ సామగ్రిని, ఆహరత్=సంపాదించెను. తేన అయజత=ఆ బృహస్పతిసవ యాగమునను ష్ఠించెను. తతఃవై=ఆ యాగానుష్ఠానమువలననే, సః=ఆ బృహస్పతి, దేవానామ్=దేవతలకు, పురోధామ్=గురుత్వమును, లేదా- పౌరోహిత్యమును, అగచ్ఛత్= పొందెను. యః=ఏ పురుషుcడు, పురోధాకామః=గురుత్వమును లేదా-పౌరోహిత్యమును కోరువాడు, స్యాత్=అగునో, సః=అతcడు, బృహస్పతిసవేన యజేత=బృహస్పతిసవ యాగము ననుష్ఠించవలెను. సః=అతcడు, పురోధామ్=గురుత్వమును లేదా-పౌరోహిత్యమును, గచ్ఛతి=పొందును.

తాత్పర్యము : బృహస్పతి దేవతలకు గురుత్వలక్షణమైన ముఖ్యత్వమును, లేదా -పౌరోహిత్యమును పొందవలెనని తలచి బృహస్పతిసవ యాగమును తత్సాధనమునుగా కనుగొనెను. అప్పుడతడు ఆ బ్రహస్పతిసవ యాగ సంచారమును సంపాదించి యా బ్రహస్పతిసవ యాగమును చేసి దేవగురువాయెను. లేదా - దేవతలకు పురోహితుడాయెను. కనుక పురోధాకాముడు బృహస్పతిసవ యాగము ననుష్ఠించవలెను. తదనుష్ఠానమువలన నతడు పురోధాత్వమును పొందును. శ్రుతి బృహస్పతిసవముయొక్క యుత్పత్తిని చెప్పి యిచట తత్ప్రయోగమును విధించినది.

6. మంత్రము : **తస్య ప్రాతఃసవనే సన్నేషు నారాశగ్ంసేషు । ఏకాదశ దక్షిణా నీయన్తే । ఏకాదశ మాధ్యందినే సవనే సన్నేషు నారాశగ్ంసేషు । ఏకాదశ తృతీయ సవనే సన్నేషు నారాశగ్ంసేషు । త్రయస్త్రింశత్సంపద్యన్తే । త్రయస్త్రింశద్వై దేవతాః । దేవతా ఏవావరున్ధే, ఇతి ।**

అర్థము : తస్య=ఆ బృహస్పతిసవముయొక్క, ప్రాతఃసవనే=ప్రాతఃసవనమునందు, నారాశంసేషు సన్నేషు=భక్షితావ్యాయత చమస పాత్రములుండగా, ఏకాదశ= పదునొకండు గోవులు, దక్షిణాః=దక్షిణలుగా, నీయన్తే=పొందించబడవలెను (ఈయవలెను). మాధ్యందినే సవనే=మాధ్యందిన సవనమునందు, నారాశంసేషు సన్నేషు, ఏకాదశ, దక్షిణాః, నీయన్తే. తృతీయ సవనే=తృతీయ సవనమునందు, నారాశంసేషు సన్నేషు, ఏకాదశ, దక్షిణాః, నీయన్తే. త్రయస్త్రింశత్=మొత్తము ముప్పదిమూడు, సంపద్యన్తే=సంపన్నము లగుచున్నవి. దేవతాః=దేవతలు, త్రయస్త్రింశత్=ముప్పదిముగ్గురు. సః=ఆ యజమానుడు, దేవతాః ఏవ=దేవతలనే, అవరున్ధే=పొందును.

తాత్పర్యము : బృహస్పతిసవ యాగముయొక్క ప్రాతఃసవనమునందు భక్షితావ్యాయిత చమస పాత్రములు దక్షిణ హవిర్ధానముయొక్క అధోభాగమున నుండగా పదునొకండు గోవులను దక్షిణలుగానీయవలెను. ఈ విధముగనే మాధ్యందిన సవనమునందు పదునొకండు గోవులను, తృతీయ సవనమునందు పదునొకండు గోవులను దక్షిణలుగా నీయవలెను. అప్పుడు మూడు సవనములందును దక్షణలుగా నిచ్చిన గోవుల సంఖ్య ముప్పదిమూడగును. ''యే దేవా దివ్యేకాదశ స్థ '' అను మంత్రమునందు ముప్పదిముగ్గురు దేవత లామ్నాతు లైనారు. దక్షిణలుగా నీయబడిన ముప్పదిమూడు గోవులు త్రయస్త్రింశత్సంఖ్యచే దేవతా సామ్యమువలన దేవతా ప్రీతి హేతువు లగుచున్నవి. కనుక ఈ విధముగ జేసిన బృహస్పతిసవ కర్త త్రయస్త్రింశ ద్దేవతలను నిశ్చయముగ బొందును. ఇచట దక్షిణయందు విశేషము విధించబడినది.

7. మంత్రము : **అశ్వ శ్చతుస్త్రిగ్ంశః । ప్రాజాపత్యో వా అశ్వః (3) । ప్రజాపతి శ్చతుస్త్రిగ్ంశో దేవతానామ్ । యావతీరేవ దేవతాః । తా ఏవావరున్ధే, ఇతి ।**

అర్థము : అశ్వః=అశ్వము, చతుస్త్రింశః=ముప్పదినాల్గవదిగా, దాతవ్యః=దక్షిణగా నీయదగినది. అశ్వః=అశ్వము, ప్రాజాపత్యః వై =ప్రజాపతి సంబంధియే. ప్రజాపతిః=ప్రజాపతి, దేవతానామ్=దేవతలలో,

చతుస్త్రింశః=ముప్పదినాల్గవవాఁడు. దేవతాః యావతీః వై=ఎందఱో, (అయమ్=ఈ బృహస్పతిసవ కర్త,) తాః ఏవ=ఆ సర్వ దేవతలనే, అవరున్ధే=పొందును.

తాత్పర్యము : పూర్వోక్త గవాపేక్షచే ముప్పదినాల్గవదిగా నశ్వమును దక్షిణగా నీయవలెను. అశ్వము ప్రజాపతి జన్య మగుటవలన ప్రాజాపత్యమే యగుచున్నది. ప్రజాపతియు పూర్వోక్త త్రయస్త్రింశ ద్దేవతాపేక్షచే ముప్పది నాల్గవవాఁడు. కనుక ఎంతమంది దేవతలు కలరో, ఈ బృహస్పతిసవ కర్త అంతమంది దేవతలనే పొందును. కనుక అశ్వదానముచేత సర్వదేవతా ప్రాప్తి కలుగుచున్నది. ఇచట దక్షిణయందు మఱియొక విశేషము విధించఁబడినది.

8. మంత్రము : కృష్ణాజినే ఽభిషిఞ్చతి । బ్రహ్మణో వా ఏతద్రూపమ్ । యత్కృష్ణాజినమ్ । బ్రహ్మవర్చసేనైవైనగ్ం సమర్ధయతి,

ఇతి ।

అర్థము : కృష్ణాజినే=కృష్ణాజినమునందు, అభిషిఞ్చతి=యజమానుని అభిషేకించవలెను. కృష్ణాజినం యత్=కృష్ణాజిన మేదికలదో, ఏతత్=ఇది, బ్రహ్మణః రూపం వై=బ్రహ్మయొక్కరూపమే. (అతః=ఈ కారణమువలన, అయమ్=యజమాను నభిషేకించిన యీ యధ్వర్యుఁడు,) ఏనమ్=ఈ యజమానుని, బ్రహ్మవర్చసేనైవ=బ్రహ్మవర్చసముచేతనే, సమర్ధయతి=సమృద్ధునిఁ జేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : అధ్వర్యుఁడు కృష్ణాజినమును పఱచి దానియందు ఉపవిష్టుఁడైన యజమాను నభిషేకించవలెను. ఋక్సామములు కృష్ణమృగరూపత్వ సాధారణ మగుటవలన కృష్ణాజినము బ్రహ్మరూపమే యగును. కనుక కృష్ణాజినమునందు యజమాను నభిషేకించిన యధ్వర్యుఁడు యజమానుని బ్రహ్మవర్చసముచేతనే సమృద్ధునిఁ జేసినవాఁ డగును. ఈ కర్మ సవ మగుటవలన ఇచట అభిషేకము విధించఁబడినది.

9. మంత్రము : ఆజ్యేనాభిషిఞ్చతి । తేజో వా ఆజ్యమ్ । తేజ ఏవాస్మిన్దధాతి (4), ఇతి ।

హోతా భవతి యజేత వా అశ్వో దధాతి ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయ కాణ్డే సప్తమ ప్రపాఠకే ప్రథమో ఽనువాకః ॥౧॥

అర్థము : ఆజ్యేన=నేతితో, అభిషిఞ్చతి= బృహస్పతిసవ కర్త నభిషేకించవలెను. ఆజ్యమ్=నేయి, తేజః వై=తేజోరూపమే. (అతః=ఈ కారణమువలన, అయమ్=అభిషేకించిన యీ యధ్వర్యుఁడు,) అస్మిన్=ఈ యజమానుని యందు, తేజః ఏవ=తేజమునే, దధాతి=స్థాపించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : పూర్వమంత్ర విహితమైన యభిషేకము నాజ్యముతోఁ జేయవలెను. స్నిగ్ధ మగుటచే నేయి తేజోరూపమే యగుచున్నది. కనుకనేతితో నభిషేకము చేసిన యధ్వర్యుఁడు యజమానునియందు తేజస్సునే స్థాపించినవాఁ డగును. ఇచట అభిషేక ద్రవ్యము విహితమైనది.

ప్రథమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమప్రపాఠకే

ద్వితీయోఽనువాకః

1. మంత్రము : **యదాగ్నేయో భవతి । అగ్నిముఖా హ్యృద్ధిః, ఇతి ।**

అవతారిక : ప్రథమానువాకమునందు బృహస్పతిసవ మభిహితమైనది. ఈ ద్వితీయానువాకమునందు వైశ్యసవ మభిహిత మగుచున్నది. ''అథ సవానాం బృహస్పతిసవః । వైశ్యః పుష్టికామః ఆగ్నేయా దీని సప్త హవీంషి నిర్వపతి। పృశ్నిః పష్నోహీ మారుత్యాలభ్యతే। తస్యాఃపురస్తా త్స్విష్టకృతో యజమానాయతన ఋషభచర్మ ప్రాచీనగ్రీవ ముత్తరలోమ మాస్తీర్య తస్మిన్నాసీనం యజమానం దధ్నాఽభిషిఞ్చతి '' సవములలో బృహస్పతిసవము వ్యాఖ్యాతమైనది. పుష్టిని కోరునట్టి వైశ్యుఁడు ఆగ్నేయాదులైన సప్తహవిస్సులను నిర్వాపము చేయవలెను. ఈ వైశ్యసవ యాగమునందు శ్వేతవర్ణము కలదియు, నాలుగు సంవత్సరముల వయస్సు కలదియునగు మరుద్దేవతాకమైన ఆఁడు మేక నాలంభనము చేయవలెను. ఋషభచర్మమును పఱచి యందు ఆసీనుఁడైన యజమానుని దధితో నభిషేకించవలెనని సూత్రకారుఁ డీ సూత్రముచే వైశ్యసవమును స్పష్టీకరించెను.

అర్థము : ఆగ్నేయః భవతి యత్=వైశ్యసవమునందు అగ్నిదేవతాకమును, అష్టాకపాల సంస్కృతమునగు పురోడాశమును నిర్వాపము చేయవలెను. ఋద్ధిః=సమృద్ధి, అగ్నిముఖా హి=ప్రారంభమున అగ్ని కలది కదా!

తాత్పర్యము : వైశ్యసవమునందు గల సప్తహవిస్సులలో నాదియందు అగ్నిదేవతాకమును అష్టాకపాల సంస్కృతమునగు పురోడాశమును నిర్వాపము చేయవలెను. కర్మ ఆదియందు ఆగ్నేయ పురోడాశముచేత సమృద్ధ మగును. ఇచట ప్రథమ హవిస్సు విహితమైనది.

2. మంత్రము : **అథ యత్పౌష్ణః । పుష్టిర్వై పూషా । పుష్టిర్వైశ్యస్య । పుష్టిమేవావరున్ధే, ఇతి ।**

అర్థము : అథ=ఆగ్నేయ హవిర్నిర్వాపానంతరము, పౌష్ణః భవతి యత్=పూష దేవతాకమైన చరుహవిస్సు నిర్వాపము చేయవలెను. పూషా=పూష దేవుఁడు, పుష్టిః వై=పుష్టి హేతువే. వైశ్యస్య=వైశ్యునకు, పుష్టిః=పుష్టి, భవతి=అగుచున్నది. (అతః=ఈ కారణమువలన, అయమ్=ఈ వైశ్యసవ కర్త,) పుష్టిమేవ=పుష్టినే, అవరున్ధే=పొందును.

తాత్పర్యము : ఆగ్నేయ పురోడాశ నిర్వాపానంతరము పుష్టికాముఁడైన వైశ్యుఁడు పూషదేవతాకమైన చరు హవిస్సును నిర్వాపము చేయవలెను. పూషదేవుఁడు పుష్టిహేతువే. వైశ్యుఁడు పుష్టికాముఁడు కనుక పూషదేవతాక చరు నిర్వాపము చేసిన యా పుష్టికాముఁడైన వైశ్యుఁడు పుష్టినే పొందును. ఇచట ద్వితీయ హవిస్సు విధింపబడినది.

3. మంత్రము : **ప్రసవాయ సావిత్రః, ఇతి ।**

అర్థము : ప్రసవాయ=ప్రేరణముకొఱకు, సావిత్రః=సవిత్రు దేవతాకమైన యష్టాదశ కపాల సంస్కృత పురోడాశము, కార్యః = నిర్వాపము చేయదగినది (చేయవలెను).

తాత్పర్యము : సవితయొక్క ప్రేరణమునకై సవిత్ర దేవతాకమైన యష్టాదశ కపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. అది సవిత్ర ప్రేరణమునకై సంపన్నమగును. ఇచట తృతీయ హవిస్సు విహితమైనది.

4. మంత్రము : **అథ యత్త్వాష్ట్రః । త్వష్టా హి రూపాణీ వికరోతీ, ఇతి ।**

అర్థము : అథ=సవిత్ర దేవతాక పురోడాశ నిర్వాపానంతరము, త్వాష్ట్రః భవతి యత్=త్వష్ట్ర దేవతాకమైన యష్టాకపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. త్వష్టా=త్వష్టదేవుcడు, రూపాణి వికరోతి హి=వివిధ రూపములను చేయుచున్నాcడు కదా!

తాత్పర్యము : సావిత్ర పురోడాశ నిర్వాపానంతరము త్వష్టదేవతాకమైన యష్టాదశ కపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. అందువలన త్వష్ట నిషిక్తమైన రేతస్సునందు వివిధములైన రూపములను చేయుచున్నాcడు. ఇచట చతుర్థ హవిస్సు విహితమైనది.

5. మంత్రము : **నిర్వరుణత్వాయ వారుణః (1) । అథో య ఏవ కశ్చ సన్త్సాయతే స హి వారుణః, ఇతి ।**

అర్థము : నిర్వరుణత్వాయ=వరుణ పాశ రాహిత్యమునకై, వారుణః కార్యః=వరుణ దేవతాకమైన యష్టాదశ కపాల సంస్కృత పురోడాశము నిర్వాపము చేయcదగినది (చేయవలెను). అథో=మఱియు, యః కశ్చ ఏవ=ఏ యొక అల్పపురుషుcడో, సన్త్సాయతే=అభిషేకించcబడుచున్నాcడో, సః=అతcడు, వారుణః హి=వరుణునిచే ననుగృహీతుcడు కదా!

తాత్పర్యము : వరుణ పాశము తనుమైని ప్రయోగింపకుండుటకై వరుణ దేవతాకమైన యష్టాదశ కపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. మఱియు పూర్వము ఏ యల్ప పురుషుcడో అభిషేకించcబడుచున్నాcడో, అతcడు వరుణునిచే ననుగృహీతుcడని చెప్పcబడుచున్నాcడు. అందువలన వరుణయాగము అభిషేకయోగ్యము. ఇచట పంచమ హవిస్సు విధించcబడినది.

6. మంత్రము : **అథ యద్వైశ్వదేవః । వైశ్వదేవో హి వైశ్యః, ఇతి ।**

అర్థము : అథ=వారుణ పురోడాశ నిర్వాపానంతరము, వైశ్వదేవః భవతి యత్=విశ్వేదేవ దేవతాకమైన యేకాదశ కపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. వైశ్యః=వైశ్యుcడు, వైశ్వదేవః హి=విశ్వేదేవ దేవతల సంబంధి కదా!

తాత్పర్యము : వారుణ పురోడాశ నిర్వాపానంతరము విశ్వేదేవ దేవతాకమైన యేకాదశ కపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. ''తం విశ్వే దేవా దేవతా అన్వసృజ్యన్త '' అను శ్రుతి యా వైశ్య ననుసరించి విశ్వేదేవదేవతలు సృజింపcబడిరని చెప్పుచున్నది. '' జగతీ ఛన్దో వై రూపం సామ వైశ్యో మనుష్యాణామ్'' అను శ్రుతి జగతీఛందస్సు, వైరూప సామము, మనుష్యులలో వైశ్యుcడు ప్రజాపతియొక్క మధ్యభాగమునుండి పుట్టిరని చెప్పుటచే వైశ్యుcడు విశ్వేదేవ దేవతల సంబంధియని స్పష్ట మగుచున్నది. కనుక ఈ వైశ్యసవమునందు విశ్వేదేవ దేవతాక పురోడాశ నిర్వాపము యోగ్యము. ఇచట షష్ఠ హవిస్సు విధించcబడినది.

7. మంత్రము : **అథ యన్మారుతః । మారుతో హి వైశ్యః, ఇతి ।**

అర్థము : అథ=విశ్వేదేవ దేవతాక పురోడాశ నిర్వాపానంతరము, మారుతః భవతి యత్=మరుద్దేవతాకమైన యేకాదశ కపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. వైశ్యః=వైశ్యుడు, మారుతః హి=మరుత్తుల సంబంధి కదా!

తాత్పర్యము : ఈ వైశ్యసవమునందు విశ్వేదేవ దేవతాక పురోడాశ నిర్వాపానంతరము మరుద్దేవతాకమైన యేకాదశ కపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. ''మారుతో వై దేవానాం విశః'' అను శ్రుతి దేవతలలో మరుత్తులు వైశ్యులని చెప్పుటచే మరుత్తులు దేవవైశ్యులుగా వైశ్యయాగమునందు యోగ్యులగుటవలన మరుద్దేవతాక పురోడాశ నిర్వాపము యోగ్యము. ఇచట సప్తమ హవిస్సు విహితమైనది.

8. మంత్రము : **సప్తైతాని హవీగ్ంషి భవన్తి । సప్త గణా వై మరుతః, ఇతి ।**

అర్థము : ఏతాని హవీంషి=పూర్వోక్తములైన యీ హవిస్సులు, సప్త=సప్తసంఖ్యాకములు, భవన్తి=అగుచున్నవి. మరుతః=మరుత్తులు, సప్తగణాః వై=సప్తసంఖ్యాక గణములవారే.

తాత్పర్యము : 'యదాగ్నేయో భవతి' ఇత్యాది మంత్రములచే జెప్పబడిన హవిస్సులు సప్తసంఖ్యాకములు. ''ఈ దృజ్ చాన్యాదృజ్ చ'' ఇత్యాదులైన మరుద్గణములు శ్రుత్యంతరమున సప్తసంఖ్యాకములుగాఁ జెప్పబడినవి.

9. మంత్రము : **ప్రశ్నిః పష్ఠౌహీ మారుత్యాలభ్యతే । విడ్వై మరుతః, ఇతి ।**

అర్థము : పృశ్నిః=శ్వేతవర్ణము కలదియు, పష్ఠౌహీ=నాలుగు వత్సరముల వయస్సు కలదియునగు నఙ(మేఁక), మారుతీ=మరుద్దేవతాకగా, ఆలభ్యతే=ఆలంభనము చేయఁబడవలెను. మరుతః=మరుత్తులు, విడ్వై=వైశ్యులే.

తాత్పర్యము : మరుత్తులు వైశ్యులే కనుక, పృశ్నియు, పష్ఠౌహీయునగు మేఁకను మరుద్దేవతాకమునుగా నాలంభనము చేయవలెను. ఇచట వైశ్యసవమునందు పశువు విధించఁబడినది.

10. మంత్రము : **విశ ఏవైతన్మధ్యతోఽభిషిచ్యతే । తస్మాద్వా ఏష విశః ప్రియః । విశో హి మధ్యతోఽభిషిచ్యతే, ఇతి ।**

అర్థము : ఏతన్మధ్యతః=ఈ పశువుయొక్క మధ్యమందు, (స్విష్టకృతః పురస్తాత్=స్విష్టకృదగ్నికి, పురస్తాత్=పురోభాగమున,) అభిషిచ్యతే=యజమానుఁడభిషేకించఁబడవలెను. ఏవం సతి=ఇట్లు కాఁగా, విశః మధ్యే ఏవ=ప్రజయొక్క మధ్యమందే, ఏతత్=ఈ యభిషేచనము, కృతం భవతి=చేయఁబడినదగుచున్నది. హి=ఏ కారణమువలన, విశః=ప్రజయొక్క, మధ్యతః=మధ్యమందు, అభిషిచ్యతే=అభిషేకించఁబడుచున్నాఁడో, తస్మాత్ వై=ఆ కారణమువలననే, ఏషః=ఈ వైశ్యుఁడు, విశః=ప్రజకు, ప్రియః భవతి=ఇష్టుఁడగుచున్నాఁడు.

తాత్పర్యము : వైశ్యసవకర్తను పూర్వోక్తమైన పశువునకు, స్విష్టకృదగ్నికి మధ్యభాగమున నభిషేకించవలెను. ఇట్లు చేయుటవలన ప్రజామధ్యమునందే యీ యభిషేచనము చేయఁబడినదగుచున్నది. ప్రజామధ్యమున నభిషేకించఁబడుటవలననే యీ వైశ్యుఁడు ప్రజలకిష్టుఁడగుచున్నాఁడు. ఇచట అభిషేచన కాలవిధి ఉన్నేయమైనది.

11. మంత్రము : **వృషభచర్మే ఽధ్యభిషిఞ్చతి । స హి ప్రజనయితా, ఇతి ।**

అర్థము : ఋషభచర్మే అధి=వృషభ చర్మముపైని, అభిషిఞ్చతి=యజమాను నభిషేకించవలెను. సః=ఆ వృషభము, ప్రజనయితా హి=సంతానోత్పాదకము కదా!

తాత్పర్యము : వృషభము ప్రజోత్పాదక మగుటవలన తదీయ చర్మముపైని ఆసీనుఁడైన యజమాను నభిషేకించవలెను. ఇచట అభిషేకమునకై ఆసనము విహితమైనది.

12. మంత్రము : **దధ్నా ఽభిషిఞ్చతి । ఊర్గ్వా అన్నాద్యం దధి । ఊర్జైవైన మన్నాద్యేన సమర్ధయతి (2), ఇతి ।**

వారుణో విడ్వై మరుతో ఽష్టా చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయ కాణ్డే సప్తమ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః ॥౨॥

అర్థము : దధ్నా=పెరుఁగుతో, అభిషిఞ్చతి=యజమాను నభిషేకించవలెను. ఊర్క్=రసరూపమైన, దధి=పెరుఁగు, అన్నాద్యం వై=శ్రేష్ఠమైన యన్నమే, భవతి=అగుచున్నది. (తేన=ఆ దధ్యభిషేకముచేత, అధ్వర్యుః=అభిషేకించునట్టి యధ్వర్యుఁడు,) ఏనమ్=ఈ యజమానుని, ఊర్జా అన్నాద్యేనైవ=రసరూపమైన శ్రేష్ఠాన్నముచేతనే, సమర్ధయతి=సమృద్ధునిగాఁ జేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : అధ్వరుఁడు వైశ్యసవ కర్తను పెరుఁగుతో నభిషేకించవలెను. రసరూపమైన దధి శ్రేష్ఠమైన యన్నమే యగును. ఈ యభిషేకముచే నధ్వరుఁడు యజమానుని రసరూప శ్రేష్ఠాన్నముచేతనే సమృద్ధునిగాఁ జేసినవాఁ డగును. ఇచట అభిషేక ద్రవ్యము విహితమైనది.

ద్వితీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమప్రపాఠకే
తృతీయో ఽనువాకః

1. మంత్రము : **యదాగ్నేయో భవతి । ఆగ్నేయో వై బ్రాహ్మణః, ఇతి ।**

అవతారిక : ద్వితీయానువాకమునందు వైశ్యసవ మభిహితమైనది. ఈ తృతీయానువాకమునందు బ్రాహ్మణసవము చెప్పఁబడుచున్నది. ఆ బ్రాహ్మణసవము సూత్రకారునిచే నీ విధముగ స్పష్టీకరించఁబడినది. -''బ్రాహ్మణో బ్రహ్మవర్చసకామ ఆగ్నేయా దీన్యష్టా హవీంషి నిర్వపతి పురస్తాత్స్విష్టకృతో హిరణ్యేన ఘృత ముత్పాయ తేన కృష్ణాజిన ఆసీన మభిషిఞ్చతి'' = 'బ్రహ్మవర్చసమును కోరునట్టి బ్రాహ్మణుఁడు ఆగ్నేయాదులైన హవిస్సుల నెనిమిదింటిని నిర్వాపము చేయవలెను. స్విష్టకృదగ్నికి పురో భాగమున హిరణ్యముచే ఘృతము నుత్పవనము చేసి యా ఘృతముతో కృష్ణాజినమునం దాసీనుఁడైన బ్రాహ్మణసవ కర్త నభిషేకించవలెను.'

అర్థము : ఆగ్నేయః భవతి యత్=అగ్నిదేవతాకమైన యష్టాదశ కపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. బ్రాహ్మణః=బ్రాహ్మణుఁడు, ఆగ్నేయః వై=అగ్నిసంబంధియే.

తాత్పర్యము : బ్రాహ్మణసవ యాగమునందు నిర్వాపము చేయవలసిన యెనిమిది హవిస్సులలో ప్రథమమున అగ్నిదేవతాకమైన అష్టాదశకపాలసంస్కృతపురోడాశమును నిర్వాపముచేయవలెను. బ్రాహ్మణుఁడు అగ్నితోఁ గూడ ప్రజాపతిముఖమునుండి పుట్టుటవలన, తత్సామ్యముచే బ్రాహ్మణుఁడగ్నిసంబంధి యగుచున్నాఁడు. కనుక బ్రాహ్మణసవమునందు ప్రథమమున నాగ్నేయ హవిర్నిర్వాపము యుక్తమైనది. ఇచట ప్రథమ హవిస్సు విధించఁబడినది.

2. మంత్రము : **అథ యత్సౌమ్యః । సౌమ్యో హి బ్రాహ్మణః, ఇతి ।**

అర్థము : అథ=ఆగ్నేయ హవిర్నిర్వాపానంతరము, సౌమ్యః భవతి యత్=సోమదేవతాకమైన యేకాదశ కపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. బ్రాహ్మణః=బ్రాహ్మణుఁడు, సౌమ్యః హి=సోమదేవ సంబంధి కదా!

తాత్పర్యము : ఆగ్నేయ హవిర్నిర్వాపానంతరము సోమదేవతాకమైన యేకాదశకపాల సంస్కృతపురోడాశమును నిర్వాపము చేయవలెను. '' సోమో ఽస్మాకం బ్రాహ్మణానాం రాజా'' 'బ్రాహ్మణులమైన మనకు సోముఁడు (చంద్రుఁడు) రాజు' అని శ్రుతి చెప్పుటవలన బ్రాహ్మణునకు సౌమ్యత్వమేర్పడినది. కనుక ద్వితీయముగా సోమదేవతాక హవిర్నిర్వాపము యోగ్యమైనది. ఇచట ద్వితీయ హవిస్సు విహితమైనది.

3. మంత్రము : **ప్రసవాయైవ సావిత్రః, ఇతి ।**

వివరణము : ఈ మంత్రము ద్వితీయానువాకమునందు వ్యాఖ్యాతము.

4. మంత్రము : **అథ యద్బార్హస్పత్యః । ఏతద్వై బ్రాహ్మణస్య వాక్పతీయమ్, ఇతి ।**

అర్థము : అథ=సవిత్ర దేవతాక హవిర్నిర్వాపానంతరము, బార్హస్పత్యః భవతి యత్=బృహస్పతి దేవతాకమైన యష్టాకపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. ఏతదేవ=ఈ బృహస్పతి సంబంధిత్వమే, బ్రాహ్మణస్య=బ్రాహ్మణునియొక్క, వాక్పతీయమ్=వాక్పతిత్వ నామము.

తాత్పర్యము : సవిత్ర దేవతాక హవిర్నిర్వాపానంతరము బృహస్పతి దేవతాకమైన యష్టాదశ కపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. ఈ బృహస్పతి సంబంధిత్వమే బ్రాహ్మణుని యొక్క వాక్పతిత్వ నామము. ఇచట చతుర్థ హవిస్సు విధించబడినది.

5. మంత్రము : అథ యదగ్నీషోమీయః । ఆగ్నేయో వై బ్రాహ్మణః । తౌ యదా సంగచ్ఛేతే (1) । అథ వీర్యావత్తరో భవతి, ఇతి ।

అర్థము : అథ=బృహస్పతి దేవతాక పురోడాశ నిర్వాపానంతరము, అగ్నీషోమీయః భవతి యత్=అగ్నియు, సోముడును దేవతలుగా గల యేకాదశ కపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. బ్రాహ్మణః=బ్రాహ్మణుడు, ఆగ్నేయః వై=అగ్నిసంబంధియే. తౌ=ఆ యగ్ని సోములు, యదా=ఎప్పుడు, సంగచ్ఛేతే=కలసికొందురో, అథ=అప్పుడు, వీర్యావత్తరః=వీర్యాతిశయము, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : బృహస్పతి దేవతాక పురోడాశ నిర్వాపానంతరము అగ్నియు సోముడును దేవతలుగా గల ఏకాదశకపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. బ్రాహ్మణుడగ్నిసంబంధియని పూర్వము చెప్పబడినది. దానిచే పూర్వోక్తమైన బ్రాహ్మణునకుగల సౌమ్యత్వము కూడ నుపలక్షించబడుచున్నది. ఆ యగ్నీ సోములుభయులు పురోడాశ హవి స్స్వీకారసమయమున భాగస్వాములుగా కలసినప్పుడు ద్విగుణబ్రాహ్మణ్యముచేత వీర్యాతిశయము కలుగును. ఇచట పంచమ హవిస్సు విధించబడినది.

6. మంత్రము : అథ యత్సారస్వతః । ఏతద్ధి ప్రత్యక్షం బ్రాహ్మణస్య వాక్పతీయమ్, ఇతి ।

అర్థము : అథ=అగ్నీషోమీయ పురోడాశ నిర్వాపానంతరము, సారస్వతః భవతి యత్=సరస్వతీ దేవతాకమైన యష్టాదశ కపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. బ్రాహ్మణస్య=బ్రాహ్మణునకు, (సరస్వతీ సంబన్ధిత్వం యత్ అస్తి=సరస్వతీ సంబంధిత్వ మేది కలదో,) ఏతత్=ఈ సరస్వతీ సంబంధిత్వము, ప్రత్యక్షం హి=ప్రత్యక్షమేయైన, వాక్పతిత్వమ్=వాక్పతిత్వము.

తాత్పర్యము : అగ్నీషోమీయ పురోడాశ నిర్వాపానంతరము సరస్వతీ దేవతాకమైన యష్టాదశ కపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. బ్రాహ్మణునకుగల సరస్వతీ సంబంధిత్వము, ప్రత్యక్షమేయైన వాక్పతిత్వము . బృహస్పతి సంబంధముతోడి వాక్పతిత్వము పూర్వము చెప్పబడినది. అది శాస్త్రసిద్ధము. జిహ్వాకు సరస్వతీసంబంధమునందైనచో ఆ వాక్పతిత్వ మనుభవించబడుచున్నది. కనుక అది ప్రత్యక్షమైనది. ఇచట షష్ఠ హవిస్సు విధించబడినది.

7. మంత్రము : నిర్వరుణత్వాయైవ వారుణః । అథో య ఏవ కశ్చ సన్స్త్రాయతే । స హి వారుణః, ఇతి ।

వివరణము : ఈ మంత్రము ద్వితీయానువాకమందు పంచమ హవిర్విధాయకముగ వ్యాఖ్యానించఁబడినది.

8. మంత్రము : **అథ యద్ద్యావాపృథివ్యఃఇన్ద్రో వృత్రాయ వజ్రముదయచ్ఛత్ । తం ద్యావా పృథివీ నాన్వమన్యేతామ్। తమేతేనైవ భాగధేయేనాన్వమన్యేతామ్ (2) । వజ్రస్య వా ఏషోఽనుమానాయ । అనుమతవజ్రఃసూయాతా ఇతి, ఇతి ।**

అర్థము : అథ=వరుణ దేవతాక పురోడాశ నిర్వాపానంతరము, ద్యావాపృథివ్యఃభవతి యత్=ద్యావాపృథువులు దేవతలుగాఁ గలదియు, నేక కపాల సంస్కృతమునైన పురోడాశమును నిర్వాపము చేయవలెను. ఇన్ద్రఃఇంద్రుఁడు, వృత్రాయ=వృత్రుని (సంహరించుట) కొఱకు, వజ్రమ్=వజ్రాయుధమును, ఉదయచ్ఛత్=పైకి ఎత్తెను. తమ్=ఉద్యతుఁడైన యా యింద్రుని, ద్యావాపృథివీ=ద్యావాపృథివీ దేవతలు నాన్వమన్యేతామ్= అనుమతించలేదు. తే=ఆ ద్యావాపృథువులు, ఏతేన భాగధేయేనైవ=ఈ యేక కపాల సంస్కృతపురోడాశరూప భాగముచేతనే, తుష్టే=సంతుష్టులై, తమ్=వృత్రవధార్థముద్యతమైన వజ్రాయుధమును, అన్వమన్యేతామ్=అనుమతించిరి. ఏషఃఈ పురోడాశము, వజ్రస్య=వజ్రాయుధమునకు, అనుమానాయ వై=అనుమతికొఱకే, భవతి=అగుచున్నది. అనుమతవజ్రఃఅనుమతించఁబడిన వజ్రాయుధము కల పురుషుఁడు, సూయాతా ఇతి=అభిషేకమును గూర్చి యర్హుఁడగునని, అభిజ్ఞాఃఅభిజ్ఞులు, ఆహుఃచెప్పిరి.

తాత్పర్యము : వరుణ దేవతాక పురోడాశ నిర్వాపానంతరము ద్యావాపృథివీ దేవతాకమైన యేక కపాల సంస్కృత పురోడాశమును నిర్వాపము చేయవలెను. పూర్వమొకానొకప్పుడు వృత్రవధకై యింద్రుఁడు వజ్రాయుధము నెత్తఁగా నా యింద్రుని ద్యావాపృథువులనుమతించలేదు. అనుమతించనందుకు కారణము దర్శపూర్ణమాస బ్రాహ్మణమునందు స్పష్టముగఁ జెప్పఁబడినది.''తే అబ్రూతాం ద్యావాపృథివీ మా ప్రహా(హ)రాऽऽవయోర్వై శ్రితఃఇతి''- 'వృత్రుఁడు మమ్ము ఆశ్రయించియుండెను. అతనిని కొట్టవలదు'. అని యా ద్యావాపృథివీ దేవతలు పలికిరి. ఏక కపాల సంస్కృతపురోడాశ భాగముచే సంతుష్టులైన యా ద్యావాపృథివీ దేవతలు వృత్రవధకై యుద్యతమైన వజ్రాయుధము నంగీకరించిరి. కనుక ఇచటఁ గూడ ఏక కపాల సంస్కృతపురోడాశము వజ్రాయుధము ననుమతించుటకై సంపన్న మగును. అనుమతించఁబడిన వజ్రాయుధము కల పురుషుఁడు శత్రుక్షయము చేయుటయందు సమర్థుఁడగుటవలన అభిషేకమున కర్హుఁడని యభిజ్ఞులు చెప్పిరి. ఇచట అష్టమ హవిస్సు విహితమైనది.

9. మంత్రము : **అష్టావేతానీ హవీగ్ంషి భవన్తి । అష్టాక్షరా గాయత్రీ । గాయత్రీ బ్రహ్మవర్చసమ్ । గాయత్రియ్యైవ బ్రహ్మవర్చస మవరున్ధే, ఇతి ।**

అర్థము : ఏతాని హవీంషి=ఈ పూర్వోక్తములైన హవిస్సులు, అష్టౌ=అష్టసంఖ్యాకములు, భవన్తి=అగుచున్నవి. గాయత్రీ=గాయత్రి (మంత్రము), అష్టాక్షరా=(ఒక్కొక పాదమునందు) ఎనిమిదేసి యక్షరములు కలది. గాయత్రీ=గాయత్రి, బ్రహ్మవర్చసమ్=(బ్రహ్మవర్చస హేతువగుటచే) బ్రహ్మవర్చస స్వరూపిణి.

గాయత్రియైవ=గాయత్రిచేతనే, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చసమును, అవరున్ధే= (అష్టహవిర్నిర్వాపకర్త యైన యజమానుఁడు) పొందుచున్నాఁడు.

తాత్పర్యము : పూర్వోక్తములైన హవిస్సులెనిమిది. గాయత్రి (మంత్రము) ఒక్కొక పాదమునందు ఎనిమిదేసి యక్షరములు కలది. గాయత్రి బ్రహ్మవర్చస హేతువగుటచే బ్రహ్మవర్చస రూపిణి. కనుక ఈ యజమానుఁడు గాయత్రిచేతనే బ్రహ్మవర్చసమును పొందును. అధికత్వ శంకా నివారణమునకై యిచట శ్రుతి హవిస్సంఖ్యను చూపినది.

10. మంత్రము :హిరణ్యేన ఘృతముత్పునాతి । తేజస ఏవ రుచే, ఇతి ।

అర్థము : హిరణ్యేన=స్వర్ణముచేత, ఘృతమ్=ఆజ్యమును, ఉత్పునాతి=ఉత్పవనము చేయవలెను. ఏతత్=ఈ యుత్పవనము, తేజసే ఏవ=తేజస్సుకొఱకే, రుచే=అత్యంత దీప్తికై, భవతి=అగును.

తాత్పర్యము : హిరణ్యముచేత ఆజ్యమును ఉత్పవనము చేయవలెను. స్వతస్సిద్ధముగఁగూడ నిర్మలద్రవ్య మగుటవలన ఘృతము తేజస్సుకొరకే మఱల హిరణ్యోత్పవనముచే నత్యంత దీప్తికొఱకగును. ఉత్పవనము - ఆజ్యమును పాత్రమునందుంచి ఆ యాజ్యమును హిరణ్యముచే నిటు నటు కదలించుట. ఇచట అభిషేక ద్రవ్యమునకు ఉత్పవనము విధించఁబడినది.

11. మంత్రము :కృష్ణాజినే ఽభిషిఞ్చతి । బ్రహ్మణో వా ఏతద్రూక్సామయో రూపమ్ । యత్కృష్ణాజినమ్ । బ్రహ్మన్నేవైన మృక్సామయో రధ్యభిషిఞ్చతి, ఇతి ।

అర్థము : కృష్ణాజినే=కృష్ణాజినమునందు, (సమాసీనమ్=బాగుగ నాసీనుఁడైన,)ఏనమ్=ఈ యజమానుని, అభిషిఞ్చేత్=అభిషేకించవలెను. కృష్ణాజినం యత్=కృష్ణాజిన మేది కలదో, ఏతత్=ఇది, బ్రహ్మణః వై=వేదమునకే సంబంధించిన, ఋక్సామయోః=ఋక్సామములయొక్క, రూపమ్=స్వరూపము. (అనేన=ఈ కృష్ణాజినమునందు అభిషేకముచేత,) ఏనమ్=ఈ బ్రాహ్మణసవకర్తను, బ్రహ్మన్నేవ=వేదమునందే, ఋక్సామయోః అధి=ఋక్సామముల యుపరిభాగమున, అభిషిఞ్చతి=అభిషేకించినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : కృష్ణాజినమునం దాసీనుఁడైన యజమానుని అధ్వర్యుఁ డభిషేకించవలెను. ఈ కృష్ణాజినము వేదమునకే సంబంధించిన ఋక్సామముల స్వరూపము. కనుక ఈ కృష్ణాజినమునందు అభిషేకించుటచేత వేదమునందే ఋక్సామముల యుపరిభాగమున నభిషేకించినవాఁ డగును. ఇచట అభిషేక కాలీనమైన యాధారము విధించఁబడినది.

12. మంత్రము :ఘృతేనాభిషిఞ్చతి । తథా వీర్యవత్తరో భవతి (3), ఇతి ।

సంగచ్ఛేతే భాగధేయే నాన్వమన్యేతాగ్ం రూపం చత్వారి చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయ కాణ్డే సప్తమప్రపాఠకే తృతీయో ఽనువాకః ॥ 3 ॥

అర్థము : ఘృతేన=ఆజ్యముచే, అభిషిఞ్చతి=అధ్వర్యుడు యజమానుని అభిషేకించవలెను. తథా=అట్లు కాగా, వీర్యావత్తరః=వీర్యాతిశయము, భవతి=అగును.

తాత్పర్యము : అధ్వర్యుడు బ్రాహ్మణసవ కర్తను ఘృతముచే అభిషేకించవలెను. ''ఘృతం ఖలు వై దేవా వజ్రం కృత్వా'' అను శ్రుతి దేవతలు ఘృతమును వజ్రమునుగా జేసిరని చెప్పుటచే వజ్రరూపమైన ఘృతముచే అభిషేకించుటవలన యజమానునకు వీర్యాతిశయము కలుగును. ఇచట అభిషేక ద్రవ్యము విధించబడినది.

తృతీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమప్రపాఠకే
చతుర్థోఽనువాకః

1. మంత్రము : **న వై సోమేన సోమస్య సవో కస్తి । హతో హ్యేషః । అభిషుతో హ్యేషః । న హి హతః సూయతే । సౌమీగ్ం సూతవశా మాలభతే । సోమో వై రేతోధాః । రేత ఏవ తద్దధాతి, ఇతి ।**

అవతారిక : తృతీయానువాకమునందు బ్రాహ్మణసవ మభిహితమైనది. ఈ చతుర్థానువాకమునందు సోమసవ మభిహిత మగుచున్నది. ఆ సోమసవము సోమయాగ రూపత్వమును నిషేధించి శ్రుతి ఇచట పశురూపత్వమును విధించుచున్నది.

అర్థము : సోమేన=సోమయాగముచే, సోమస్య=సోమదేవునకు, సవః=అభిషేకము, నాస్తి వై=నిశ్చయముగ లేదు. ఏషః=ఈ సోమము, హి=ఏ కారణమువలన, అభిషుతః=అభిషవము చేయcబడినదో, (తతః=ఆ కారణమువలన,) ఏషః=ఈ సోమము, హతః హి=హత మైనది కదా! హతః=హంతcడైన పురుషcడు, న సూయతే హి=అభిషేకించcబడుటలేదు కదా! తస్మాత్=ఆ కారణమువలన, సౌమీమ్=సోమదేవతాకమైన, సూతవశామ్=ఒకమాఱు ప్రసవించి యనంతరము వంధ్యయైన పశువును, ఆలభతే=ఆలంభనము చేయవలెను. సోమఃవై=సోమదేవుcడే,రేతోధాఃరేతస్సును ధరింపcజేయువాcడు. తత్=ఆ కారణము వలన, తయా=ఆ సోమదేవతచే, రేతః ఏవ=రేతస్సునే,దధాతి=ధరింపcజేయువాc డగును. ఇచట సోమదేవుc డనcగా సోమయాగమునందు వినియోగించcబడు సోమము నధిష్ఠించియుండు దేవుc డని యర్థము. ఆ సోమమే వేదమున సోమరాజుగా ననేక స్థలములందు వర్ణించcబడినది.

తాత్పర్యము : సోమయాగములందు సోమము హననము చేయcబడినది కావున సోమయాగముచే సోమమునకు, తదధిష్ఠిత దేవునకు నభిషేకము లేదు. ''యస్మాదేవ సోమోఽభిషుత స్తస్మాదస్తి హననమ్'' - సోమ మభిషవము చేయcబడినది కనుక దానికి హననము జరిగినదని యీ శ్రుతి చెప్పుచున్నది. '' ఘ్నన్తి వా ఏతత్సోమం యదభిషుణ్వన్తి'' సోమము నభిషవము చేయుచున్నారు కనుక దానిని వధించుచున్నారని యీ శ్రుతి చెప్పినది. అనcగా నభిషవము హనన రూపముగా వర్ణించcబడినదని యర్థము. హంతcడైన పురుషc డభిషేకించcబడుట యెచ్చటను కనుపించుట లేదు కదా ! అందువలన సోమమున కభిషేక సిద్ధికై సోమయాగమును పరిత్యజించి సోమసవమందు సోమదేవతాకమైన సూతవశ నాలంభనము చేయవలెను. సోమము రేతోధారక మగుటవలన ఆ సోమదేవతచే రేతస్సునే ధరింపcజేసినవాc డగును. ఇచట సోమసవమునకు సోమయాగరూపత్వమును నిషేధించి పశురూపత్వము విధించcబడినది.

2. మంత్రము : **సౌమ్యర్చా కభిషిఞ్చతి । రేతోధా హ్యేషా । రేతః సోమః । రేత ఏవాస్మిన్దధాతి, ఇతి ।**

అర్థము : సౌమ్యర్చా=''అషాఢం యుత్సు పృతనాసు'' ఇత్యాదికమైన సౌమిఋక్కుచే (ఋక్కును పఠించుచు), అభిషిఞ్చతి=అధ్వర్యుcడు యజమాను నభిషేకించవలెను. ఏషా=ఈ సౌమి ఋక్కు, రేతోధా హి =రేతోధారణ హేతువు కదా! (అతః ఈ కారణము వలన), సోమఃసోమము, రేతఃరేతస్స్వరూపము. (సౌమ్యా అభిషేకే

సతి= సోమిఱుక్కుచే నభిషేకమగుచుండగా, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు) అస్మిన్= ఈ యజమానుని యందు, రేతఃఏవ= రేతస్సునే, దధాతి=స్థాపించినవాడగుచున్నాడు.

తాత్పర్యము : 'అషాఢమ్' ఇత్యాదికమైన వక్ష్యమాణ ఋక్కును పఠించుచు నధ్వర్యుఁడు యజమాను నభిషేకించవలెను. ఈ సోమిఱుక్కు రేతోధారణ హేతు వగుటవలన సోమము రేతస్స్వరూపము. కనుక ఈ సోమిఱుక్కుచే నభిషేకము జరుగఁగా నధ్వర్యుఁ డీ యజమానునియందు రేతస్సును ధరింపజేసినవాఁ డగును. ఇచట అభిషేక మంత్రము విధించబడినది.

3. మంత్రము : యత్కించ రాజసూయమృతే సోమమ్ । తత్సర్వం భవతి, ఇతి ।

అర్థము : రాజసూయం సోమం ఋతే=రాజసూయమునకు సంబంధించిన హేమపవిత్రాభిషేచనీయ దశపేయ కేశవపనీయ వ్యుష్టి ద్విరాత్ర క్షత్రధృతి సంజ్ఞకములైన సప్తసంఖ్యాక సోమయాగములను విడిచి, యత్కించ అస్తి=అనుమత్యాదికము, సౌత్రామణ్యంతమునైన ప్రయోగజాతమేది కలదో, తత్సర్వమ్=అది యంతయు, అస్మిన్ సోమసవే=ఈ సోమసవమునందు, భవతి=అనుష్ఠేయము కావలెను.

తాత్పర్యము : రాజసూయమునందలి హేమపవిత్రాభిషేచనీయాదులైన సప్తసోమయాగములను విడిచి, అనుమత్యాదికము సౌత్రామణ్యంతమునైన సమస్త ప్రయోగజాతము నీ సోమసవమునం దనుష్ఠించవలెను. ఈ సోమసవమునందు కర్తవ్యాంతర మిచట విధించఁబడినది.

4. మంత్రము : అషాఢం యుత్సు పృతనాసు పప్రిమ్ । సువర్వామప్స్వం వృజనస్య గోపామ్ । భరేషుజాగ్ం సుక్షితిగ్ం సుశ్రవసమ్ । జయన్తం త్వామను మదేమ సోమ, (1), ఇతి ।

రేతః సోమః సప్త చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥౪॥

అర్థము : హే సోమ!=ఓ సోమమా!, యుత్సు=యుద్ధములందు, అషాఢమ్=సహింప శక్యమును, పృతనాసు=సేనలయందు, పప్రిమ్=పూరకమును, సువర్వామ్=స్వర్గమువెొక్క అరిష్ట(వినాశ)మును నశింపఁజేయునట్టియు, అప్స్వమ్=ఎవనిచేతను భుజింపఁబడనట్టియు, వృజనస్య=పాపవర్జనమునకు, గోపామ్=రక్షకమును, భరేషుజామ్=భరింపఁదగిన యగ్నిష్టోమములందు నివసించునట్టియు, సుక్షితిమ్=శోభనమైన భూమి (నివాసస్థానము) కలిగినట్టియు, సుశ్రవసమ్=చక్కని కీర్తి కలిగినట్టియు, జయన్తం=అంతటను జయించు శీలము కలిగినట్టియు, త్వామ్ అను=నిన్ననుసరించి, వయమ్=మేము, మదేమ=సంతోషింతుము.

తాత్పర్యము : ఓ సోమమా ! అషాఢమిత్యాది విశేషణ విశిష్టమైన నిన్ననుసరించి మేము సంతోషింతుము. అభిషేకమునకై యీ సోమిఱుక్కును పఠించవలెను. సువఃసువర్గస్య అత్యరిష్టం వినాశయతీతి సువర్వాఃతం సువర్వామ్. భరేషు-భరణీయేషు అగ్నిష్టోమాదిషు జాయతే ఇతి భరేషుజాఃతం భరేషుజామ్. శోభనా క్షితిఃభూమిఃనివాసస్థానం) యస్యాసౌ సుక్షితిఃతం సుక్షితిమ్. సుష్ఠు శ్రవఃకీర్తిఃయస్యాసౌ సుశ్రవాఃతం సుశ్రవసమ్.

చతుర్థానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమప్రపాఠకే

పఞ్చమో ఽనువాకః

1. మంత్రము : **యో వై సోమేన సూయతే । స దేవసవః । యః పశునా సూయతే । స దేవసవః । య ఇష్ట్యా సూయతే। స మనుష్యసవః । ఏతం వై పృథయే దేవాః ప్రాయచ్ఛన్ । తతో వై సో ఽప్యారణ్యానాం పశూనా మసూయత। యావతీః కియతీశ్చ ప్రజా వాచం వదన్తి । తాసాగ్ం । సర్వాసాగ్ం సూయతే (1) । య ఏతేన యజతే। య ఉ చైనమేవం వేద, ఇతి ।**

అవతారిక : చతుర్థానువాకమునందు సోమసవ మభిహితమైనది. పఞ్చమానువాకమునందు పృథిసవము చెప్పఁబడుచున్నది.

అర్థము : యఃవై=ఏ క్రతువైతే, సోమేన=సోమముచే, సూయతే=నిష్పన్నము చేయఁబడుచున్నదో, సఃఆ క్రతువు, దేవసవః=దేవతలకు యోగ్యమైన సవము. యఃఏ క్రతువు, పశునా=పశువుచే, సూయతే=నిష్పన్నము చేయఁబడుచున్నదో, సఃఅపి=అది కూడ, దేవసవః=దేవతలకు కూడ యోగ్యమైన సవము. యఃఏ క్రతువు, ఇష్ట్యా=స్వయముగ ఇష్టిచే, సూయతే=నిష్పన్నము చేయఁబడుచున్నదో, సఃఅది, మనుష్య సవఃమనుష్యులకు యోగ్యమైన సవము. ఏతం వై=ఈ మనుష్యసవమునే, దేవాఃదేవతలు, పృథయే=పృథి నామకుఁడైన యొకానొక రాజుకొఱకు, పాయచ్ఛన్=ఇచ్చిరి. తతఃవై=ఆ మనుష్యసవమువలననే, సఃఆపృథి రాజు, ఆరణ్యానాంపశూనామపి=ఆరణ్య పశువులకుఁ గూడ, అసూయత=అధిపతి ఆయెను.

యఃఏ పురుషుఁడు, ఏతేన యజతే=ఈ పృథిసవము (మనుష్యసవము) ననుష్ఠించుచున్నాఁడో, చ=మఱియు, యఃఉ=ఏ పురుషుఁడైతే, ఏనమ్=ఈ పృథిసవమును, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, వేద=తెలిసికొను చున్నాఁడో, యావతీఃకియతీశ్చ ప్రజాఃఎందఱో ప్రజలు, వాచం వదన్తి=వాక్కును పలుకుచున్నారు. తాసాంసర్వాసామ్=ఆ సర్వవాక్కులకు, సఃఆ యుభయవిధపురుషుఁడు, సూయతే=అధిపతి యగుచున్నాఁడు.

తాత్పర్యము : సోమముచే నిష్పన్నము చేయఁబడునట్టి క్రతువు దేవతలకు యోగ్యమైన సవము. పూర్వోక్తమైన బృహస్పతిసవ మట్టిదే. పశువుచే నిష్పన్నము చేయబడునట్టి క్రతువు కూడ దేవతలకు యోగ్యమైన సవమే. పూర్వోక్తమైన వైశ్యసవాదిక మట్టిదే. కనుక ఆ యుభయము అట్లుండుగాక. ఇఁక స్వయముగ నిష్టిచే నిష్పన్నము చేయఁబడునట్టి క్రతువు మనుష్య యోగ్యమైన సవము. అది యందఱికి సులభ మైనది.అందువలన ఈ మనుష్యసవమునే దేవతలు వేనపుత్రుఁడైన పృథి నామకుఁడగు రాజున కొసఁగిరి. అందువలననే యది మనుష్యసవ మైనది. ఆ పృథి నామకరాజు ఆరణ్య పశువులకుఁ గూడ నధిపతి ఆయెను. గ్రామ్యముల కధిపతియని వేఱుగఁ చెప్పనవసరము లేదు. ఈ సవము పృథిచే ననుష్ఠింపఁబడుటవలన పృథిసవ మైనది. ఈ పృథిసవము ననుష్ఠించిన పురుషుఁడును, ఈ విధమును తెలిసికొనిన పురుషుఁడును లోకమునందుఁ గల సర్వప్రజలు మాటలాడునట్టి సర్వవాక్కుల కధిపతు లగుదురు. ఇచట పృథిసవము విధించఁబడినది.

2. మంత్రము : **నారాశగ్ంస్యర్చా కభిషిఞ్చతి । మనుష్యా వై నరాశగ్ంసః నిహ్నుత్య వావై తత్ । అథాభిషిఞ్చతి, ఇతి ।**

అర్థము : నారాశంస్యర్చా=నరాశంస సంబంధినియగు ''యే మే పఞ్చాశతమ్'' అను ఋక్కుచేత, అభిషిఞ్చతి= పృథిసవకర్త నధ్వర్యుcడభిషేకించవలెను. ఏతత్ నిహ్నుత్య వావ=నరాశంస సంబంధియైన, యభిషేచనముచే నిగరణము చేసియే, అథ=అనంతరము, అభిషిఞ్చతి=అభిషేకము చేయవలెను.

తాత్పర్యము : నరైఃశంసనీయఃస్వయమపి మనుష్యరూపో దేవవిశేషో నరాశంసః = నరులచే స్తుతింపcబడిన స్వయముగc గూడ మనుష్య రూపమైన దేవవిశేషము నరాశంస శబ్దమున కర్థము. తత్సంబంధినియైన ''యే మే పఞ్చాశతమ్'' అను ఋక్కు నాశంసిని యగును. ఆ ఋక్కును పఠించుచు నధ్వర్యుcడు పృథిసవన కర్త నభిషేకించవలెను. అందు పూర్వోక్త విధముగ మనుష్య మూర్తులేయైన దేవతలు నరాశంస శబ్దముచేc జెప్పబడుచున్నారు. తత్సంబంధియైన యభిషేచనముచే నిగరణము చేసియే మీరు మనుష్య లగుటవలన భవజ్జాతీయులమైన మమ్ము అనుగ్రహించుట కర్హులగుచున్నారను విధముగ ప్రలోభింపcజేసియే యనంతర మభిషేకించవలెను. ఈ పృథి సవమునం దభిషేచన మంత్రము నీ శ్రుతి విధించినది.

3. మంత్రము : **యత్కించ రాజసూయ మనుత్తరవేదీకమ్ । తత్సర్వం భవతి, ఇతి ।**

అర్థము : రాజసూయం యత్కించ అనుత్తరవేదీకమ్=రాజసూయమునందు ఉత్తరవేదియుక్తములైన సత్యసోమ యాగములు, ద్విపశువైన పశుబంధము, చాతుర్మాస్యములు అను వీనిని పరిత్యజించి, తత్సర్వమ్= అనుమత్యాదికము, సౌత్రామణ్యంతమునైన యా సమస్త ప్రయోగజాతము, భవతి=పృథి సవమునందు అనుష్ఠేయము కావలెను.

తాత్పర్యము : రాజసూయయాగమునందుc గల ఉత్తరవేదియుక్తములైన సత్యసోమయాగములను, ద్విపశువైన పశుబంధమును, చాతుర్మాస్యములను పరిత్యజించి యితరమైన అనుమత్యాదికము, సౌత్రామణ్యంతమునైన సమస్త ప్రయోగజాతమును పృథిసవమునం దనుష్ఠించవలెను. ఈ పృథిసవమునందు కర్తవ్య విశేషము విధించcబడినది.

4. మంత్రము : **యే మే పఞ్చాశతం దదుః । అశ్వానాగ్ం సధస్తుతిః । ద్యుమదగ్నే మహిశ్రవః । బృహత్కృధి మఘోనామ్ ।**

నృవదమృత నృణామ్ (2), ఇతి ।

సూయతే సధస్తుతిస్త్రీణి చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమ ప్రపాఠకే పఞ్చమో ఽనువాకః ॥౫॥

అర్థము : యే=ఏ మనుష్యులు, మే=నాకొఱకు, అశ్వానాం పఞ్చాశతమ్=ఏcబది యశ్వములను, దదుః=ఇచ్చుటకై సమర్థులో, మఘోనామ్=ధనవంతులైన, (తేషాం) నృణామ్=(ఆ) మనుష్యుల (యజమానుల) యొక్క, (యజ్ఞే= యజ్ఞమునందు,) హే అగ్నే!=ఓ యగ్ని! సధస్తుతిః=స్తుతితోc గూడినదియు, ద్యుమత్=దీప్తి

యుక్తమును, మహి=గొప్పదియు, నృవత్=పుత్ర భృత్యాది యుక్తమునైన, శ్రవః=కీర్తిని, బృహత్=గొప్పదిగా, కృధి=చేయుము. 'అమృత' అను సంబుధ్యంత మగ్నివిశేషణము.

తాత్పర్యము : అమృతుఁడవైన యో యగ్నీ! నాకు ఏఁబది యశ్వముల నిచ్చుటకు సమర్థులును, ధనవంతులునైన యజమానులయొక్క యజ్ఞమునందు కీర్తి నధికము చేయుము. కీర్తి సధస్తుతీత్యాది విశేషణ విశిష్టము. అభిషేకమున పఠించవలసిన నారాశంసి ఋక్కు.

పంచమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమప్రపాఠకే

షష్ఠోఽనువాకః

1. మంత్రము : **ఏష గోసవః । షట్త్రిగ్ంశ ఉక్థ్యో బృహత్సామా । పవమానే కణ్వరథంతరం భవతి, ఇతి ।**

అవతారిక : పంచమానువాకమునందు పృథిసవ మభిహిత మైనది. ఈ షష్ఠానువాకమునందు గోసవము చెప్పబడుచున్నది.

అర్థము : ఏషః=ఈ వక్ష్యమాణమైన, గోసవః=గోసవ నామకమైన క్రతువు, అనుష్ఠేయః=అనుష్ఠించబడదగినది. సః=ఆ గోసవ క్రతువు, షట్త్రింశః=సర్వస్తోత్రములందు షట్త్రింశస్తోమ యుక్తము, ఉక్థ్యః=ఉక్థ్యసంస్థా రూపము, బృహత్సామా=పృష్ఠస్తోత్రమునందు బృహత్సామ యుక్తమును, భవతి=అగుచున్నది. తస్య=ఆ గోసవమునకు, పవమానే=పవమాన స్తోత్రమునందు, కణ్వరథంతరమ్=కణ్వరథంతర మనెడి సామము, భవతి=గానము చేయదగిన దగుచున్నది.

తాత్పర్యము : ఈ వక్ష్యమాణ గోసవ నామక క్రతువు ననుష్ఠించవలెను. ఆ గోసవము సర్వస్తోత్రములందు షట్త్రింశస్తోమ యుక్తము, ఉక్థ్యసంస్థా రూపము, పృష్ఠస్తోత్రమునందు బృహత్సామ యుక్తము నగుచున్నది. ఆ గోసవమునకు పవమాన స్తోత్రమునందు కణ్వరథంతర నామకమైన సామము గానము చేయదగినది. ఇచట గోసవము విధించబడినది.

2. మంత్రము : **యో వై వాజపేయః । స సామ్రాట్త్సవః । యో రాజసూయః । స వరుణసవః ప్రజాపతిః స్వారాజ్యం పరమేష్ఠీ । స్వారాజ్యం గౌరేవ ఇతి ।**

అర్థము : యః వాజపేయః వై=ఏ వాజపేయ యాగమైతే, అస్తి=కలదో, సః=ఆ వాజపేయము, సామ్రాట్త్సవః=సామ్రాజ్యహేతువు మాత్రమే అయిన సవము. యః రాజసూయః అస్తి=ఏ రాజసూయ యాగము కలదో, సః=ఆ రాజసూయము, వరుణసవః=వరుణైశ్వర్యప్రాప్తిహేతువే అయిన సవము. పరమేష్ఠీ=పరమ పదమునందు ఉన్నటువంటి, ప్రజాపతిః=ప్రజాపతి, స్వారాజ్యమ్=పరాధీనత్వమును పొందనివాడు. అనగా సర్వఫలములకంటె నధిక ఫలభూతుడు. స్వారాజ్యమ్ =స్వారాజ్యమనగా, గౌరేవ=స్వారాజ్యప్రాప్తి హేతు వగుటవలన గోసవమే.

తాత్పర్యము : వాజపేయ యాగము కేవలము సామ్రాజ్యహేతువేయైన సవము. రాజసూయయాగము వరుణైశ్వర్య ప్రాప్తి హేతువు మాత్రమే అయిన సవము. పరాధీనత్వమును పొందని వాడును, పరమ పదమునందు ఉన్నవాడునగు ప్రజాపతి సర్వఫలములకంటె నధిక ఫలభూతుడు. స్వారాజ్యము సర్వులచే

కోరcబడుచున్నది కదా! ఆ స్వారాజ్యము స్వారాజ్య ప్రాప్తి హేతువగుటవలన గోసవమే యగును. ఇచట శ్రుతి యీ గోసవమును వాజపేయ రాజసూయములకంటె నుత్కృష్టమునుగా ప్రశంసించినది.

3. మంత్రము : గౌరివ భవతి (1)। య ఏతేన యజతే। య ఉ చైన మేవం వేద, ఇతి।

అర్థము : యః=ఏ పురుషుcడు, ఏతేన యజతే=ఈ గోసవము ననుష్ఠించునో, చ=మఱియు, యః ఉ=ఏ పురుషుఁడైతే, ఏనమ్=ఈ గోసవమును, ఏవం వేద=పూర్వోక్త విధముగc దెలిసికొనెనో, సః=అతcడు, గౌరివ భవతి=అరణ్యమందలి గోవువలె, బ్రహ్మలోకమునందుc గూడ స్వతంత్రుc డగును.

తాత్పర్యము : ఈ గోసవము ననుష్ఠించిన పురుషుcడును, ఈ గోసవమును పూర్వోక్త విధముగc దెలిసికొనినవాcడును అడివియందు గోవు స్వచ్ఛందచారియగువిధముగ బ్రహ్మలోకమునందుc గూడ స్వతంత్రులగుదురు. ఇచట శ్రుతి అనుష్ఠానమును, వేదనమును ప్రశంసించినది.

4. మంత్రము : ఉభే బృహద్రథంతరే భవతః। తద్ధి స్వారాజ్యమ్, ఇతి।

అర్థము : ఉభే బృహద్రథంతరే=బృహద్రథంతర సామము లుభయములు, భవతః=అనుష్ఠింపcబడిన వగుచున్నవి. తద్ధి=ఆ బృహత్సామానుష్ఠానమే, స్వారాజ్యమ్=స్వారాజ్యప్రాప్తి హేతువు.

తాత్పర్యము : ప్రథమ మందు చెప్పcబడిన బృహత్సామమును సామద్వయ రూపమున శ్రుతి యిచట ప్రశంసించుచున్నది. ఈ గోసవమునందు బృహత్సామానుష్ఠానముచే బృహద్రథంతర సామములను రెండింటి ననుష్ఠించినట్లగుచున్నది. ఆ బృహత్సామానుష్ఠానమే స్వారాజ్యప్రాప్తి హేతువు.

5. మంత్రము : అయుతం దక్షిణాః। తద్ధి స్వారాజ్యమ్, ఇతి।

అర్థము : అయుతమ్=పదివేల గోవులను, దక్షిణాః=దక్షిణలుగా నీయవలెను. తద్ధి=ఆ అయుత గోదక్షిణయే, స్వారాజ్యమ్=స్వర్గరాజ్య ప్రాప్తి హేతువు.

తాత్పర్యము : ఈ గోసవమునందు పదివేల గోవులను దక్షిణలుగా నీయవలెను. ఆ అయుత గో దక్షిణయే స్వారాజ్యప్రాప్తి హేతువు. ఇచట దక్షిణయందు విశేషమును శ్రుతి విధించినది.

6. మంత్రము : ప్రతిధుషా కభిషిఞ్చతి। తద్ధి స్వారాజ్యమ్, ఇతి।

అర్థము : ప్రతిధుషా=అప్పుడే పితికిన పాలతో, అభిషిఞ్చతి=గోసవకర్త నభిషేకించవలెను. తద్ధి=ఆ యభిషేచనమే, స్వారాజ్యమ్=స్వారాజ్యప్రాప్తి హేతువు.

తాత్పర్యము : అప్పుడే పితికిన క్షీరముతో నధ్వర్యుcడు గోసవకర్త నభిషేకించవలెను. ఆ యభిషేకము అయుత గో ప్రాప్తివలె స్వారాజ్య (స్వర్గరాజ్య) హేతువు. ఇచట అభిషేకద్రవ్యము విధించcబడినది.

7. మంత్రము : అనుద్ధతే వేద్యే దక్షిణత ఆహవనీయస్య బృహతస్తోత్రం ప్రత్యభిషిఞ్చతి। ఇయం వావ రథంతరమ్(2)।

అసౌ బృహత్ । అనయోరేవైన మనన్తర్హిత మభిషిఞ్చతి, ఇతి ।

అర్థము : వేద్యై=వేదిమధ్యమందు, ఆహవనీయస్య=ఆహవనీయమునకు, దక్షిణతః=దక్షిణ భాగమునందు, అనుద్ధతే=ఉద్ధతముకాని ప్రదేశమునందు, బృహతస్తోత్రమ్=బృహత్సామముచేc జేయcబడుచున్న స్తోత్రమును గూర్చి, అభిషిఞ్చతి=గోసవ కర్త నభిషేకించవలెను. ఇయం వావ=ఈ భూమియే, రథంతరమ్=రథంతర సామము. అసౌ=దివి, బృహత్=బృహత్సామము. అనయోః=ఈ యుభయ లోకముల మధ్యమందు, అనన్తర్హితమేవ=వ్యవధాన రహితునిగానే, ఏనమ్=ఈ యజమానుని, అభిషిఞ్చతి=అభిషేకము చేసినవాc డగుచున్నాcడు.

తాత్పర్యము : వేదియొక్క మధ్యమందు, ఆహవనీయమునకు దక్షిణ భాగమందు, ఉద్ధతముకాని ప్రదేశ మభిషేకమునకు యోగ్యమైనది. ఆ ప్రదేశమునందు బృహత్సామముచే స్తోత్రము చేయcబడుచున్న సమయమున ఈ యజమాను నధ్వర్యుc డభిషేకించవలెను. పవమాన స్తోత్రమునందు ప్రవృత్తమైన కణ్వరథంతర సామము భూమిస్వరూపము. పృష్ఠస్తోత్రమందలి బృహత్సామము ద్యులోకస్వరూపము. కనుక ఈ విధముగ నభిషేకము చేయుటవలన ఆ యుభయలోకముల మధ్యమందు వ్యవధాన రహితునిగానే యీ యజమాను నభిషేకించినట్లగును. ఇచట శ్రుతి అభిషేకమునకు దేశకాలములను విధించినది.

8. మంత్రము : పశుస్తోమో వా ఏషః । తేన గోసవః షట్త్రిగ్ంశః సర్వ్వః, ఇతి ।

అర్థము : ఏషః=ఈ క్రతువు, పశుస్తోమః వై=పశుహేతువైన స్తోమముతోc గూడినది. తేన=ఆ కారణముచే, గోసవః ఇతి ఉచ్యతే=గోసవమని చెప్పcబడుచున్నది. సర్వ్వః=సర్వస్తోమము, షట్త్రింశః=షట్త్రింశస్తోమ యుక్తము.

తాత్పర్యము : ఈ క్రతువు పశుహేతువైన స్తోమముతోc గూడిన దగుటచే నీ క్రతువు గోసవమని చెప్పcబడుచున్నది. ఈ పశుహేతు స్తోమ యుక్తత్వమే 'షట్త్రింశః సర్వ్వః' అను వాక్యముచే విశదీకరించcబడినది. 'షట్త్రింశదక్షరా బృహతీ బార్హతాః పశవః' = బృహతీ చ్ఛందస్సు ముప్పదియాఱు అక్షరములు కలది. పశువులు బృహతీ సాధ్యములు కనుక బార్హతములని యీ శ్రుతి చెప్పినది. కనుక పశుప్రాప్తికి బృహత్సోమము హేతువైనది. ఆ బృహత్సామముతోc గూడియున్నది గోసవమని 'ఏష గోసవః' అను ప్రథమ మంత్రమునc జెప్పబడినది. కావున ఈ గోసవమునందు సర్వ స్తోమము షట్త్రింశయుక్తముగానే చేయcబడుచున్నది. త్రివృదాదికము మాత్రము కాదు. ఇచట శ్రుతి 'షట్త్రింశ ఉక్థ్యో బృహత్సామా' అని పూర్వము చెప్పcబడినదానియందలి స్తోమమును ప్రశంసించుచున్నది.

9. మంత్రము : రేవజ్జాతః సహసా వృద్ధః క్షత్రాణాం క్షత్రభృత్తమో వయోధాః । మహాన్మహిత్వే తస్తభానః ।క్షత్రే రాష్ట్రే వ జాగృహి । ప్రజాపతేస్త్వా పరమేష్ఠినః స్వారాజ్యేనాభిషిఞ్చామి, ఇతి ।

అర్థము : (హే యజమాన!=ఓ యజమానుcడా!, త్వమ్=నీవు,) రేవజ్జాతః=ధనవంతమైన జీవనము కలుగునట్లుగా ప్రవృత్తుcడవు. సహసా=బలముచే, వృద్ధః=అధికుcడవు. క్షత్రాణామ్=బలవంతులలో, క్షత్రభృత్తమః= అతిశయముగ బలవంతుcడవు. వయోధాః=దీర్ఘాయుష్యమును ధరించినవాcడవు. మహాన్=విద్యాచారాది

గుణములచే నధికుఁడవు. మహిత్వే=పూజ్యత్వమునందు, తస్థానః=స్థిరముగ నుంటున్నవాఁడవు. క్షత్రే=బలకార్యమునందు, రాష్ట్రే చ=జనపదమునందును, జాగృహి=అప్రమత్తుఁడవై వర్ధిల్లుము. పరమేష్ఠినః=ఉత్తమ పదమునందు ఉన్నటువంటి, ప్రజాపతేః=ప్రజాపతికి సంబంధించిన, స్వారాజ్యేన=పరాధీన రహిత రాజ్యము నిమిత్తముగ, త్వామ్=నిన్ను, అభిషిఞ్చామి=అభిషేకించుచున్నాను.

తాత్పర్యము : ఓ యజమానుఁడా ! నీవు 'రేవజ్జాతః' ఇత్యాది విశేషణ విశిష్టుడవు. అటువంటి నీవు బలకార్యమునందు, జనపదమునందును జాగరూకుఁడవై వర్ధిల్లుము. అట్టి నిన్ను పరాధీనత్వ లక్షణమైన రాజ్యము నిమిత్తముగ నభిషేకించుచున్నాను. ఇచట అభిషేకార్థమైన మంత్రము చెప్పఁబడినది.

10. మంత్రము :**ఇత్యాహ । స్వారాజ్యమేవైనం గమయతి (3), ఇతి ।**

ఇవ భవతి రథంతరమాహైకం చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమ ప్రపాఠకే షష్ఠోఽనువాకః ॥౬ ॥

అర్థము : ఇతి=అని చెప్పబడిన 'రేవజ్జాతః'అను నీ మంత్రమును, ఆహ=అభిషేక కాలమందు పఠించవలెను. తేన=ఆ పాఠముచే, ఏనమ్=ఈ యజమానుని, స్వారాజ్యమేవ=స్వర్గరాజ్యమునే, గమయతి=పొందించును.

తాత్పర్యము : స్పష్టము.

షష్ఠానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమప్రపాఠకే

సప్తమో ఽనువాకః

1. మంత్రము : **సిగ్ంహే వ్యాఘ్ర ఉత యా పృదాకౌ । త్విషిరగ్నౌ బ్రాహ్మణే సూర్యే యా । ఇన్ద్రం యా దేవీ సుభగా జజాన । సా న ఆగన్వర్చసా సంవిదానా, ఇతి ।**

అవతారిక : షష్ఠానువాకమునందు గోసవ మభిహితమైనది. ఈ సప్తమానువాకమునందు ఓదనసవము చెప్పబడుచున్నది. అన్నాద్యకాముడు రోహిణీ నక్షత్రమందు ఓదనసవ క్రతువు ననుష్ఠించవలెనని ''ఓదనసవేనాన్నాద్యకామో రోహిణ్యాం యజేత'' ఇత్యాది కల్పసూత్రము చెప్పినది. ఆ యోదనసవ క్రతువునందు ''సింహే వ్యాఘ్ర ఉత'' ఇత్యాదులైన నాలుగు ఋక్కులను పఠించుచు అన్నమునుండి నాలుగు ఆహుతులను హోమము చేయవలెననియు నా కల్పసూత్రమున చెప్పబడినది. ఆఋక్కులలో నిది ప్రథమ ఋక్కు.

అర్థము : సింహే=సింహమునందు, వ్యాఘ్రే=పెద్దపులియందు, ఉత=మఱియు, పృదాకౌ=మనుష్య నిగరణ సమర్థమైన అజగరమునందును, యా త్విషిః=అప్రధృష్యత్వ లక్షణమైన తేజస్సు కలదో, అగ్నౌ=అగ్నియందు, బ్రాహ్మణే=బ్రాహ్మణునియందు, సూర్యే=సూర్యునియందును, యా త్విషిః=అప్రధృష్యత్వ లక్షణమైన తేజస్సు కలదో, యా దేవీ=తత్తేజోభిమానినియగు ఏ దేవి, సుభగా=సౌభాగ్య యుక్తయగుచు, ఇన్ద్రమ్=పరమైశ్వర్య యుక్తుడైన, పురుషుని, జజాన =పుట్టించెనో, సా=ఆ దేవి, వర్చసా=బలముతో, సంవిదానా=ఐకమత్యమును పొందిన దగుచు, నః=మమ్మలగూర్చి, ఆగన్ (ఆగచ్ఛతు)=వచ్చుగాక.

తాత్పర్యము : సింహాదులందు, అగ్న్యాదులందును అప్రధృష్యత్వ లక్షణమైన తేజస్సు కలదు. తత్తేజోభిమానినియైన యే దేవి సౌభాగ్య యుక్తయై పరమైశ్వర్య యుక్తుడైన పురుషుని పుట్టించెనో, ఆ దేవి బలవతియై మాయొద్దకు వచ్చుగాక. అప్రధృష్యము=సహింపశక్యము కానిది. నిగరణము=మ్రింగుట. ఇది ప్రథమాహుతి ఋక్కు.

2. మంత్రము : **యా రాజన్యే దున్దుభావాయతాయామ్ । అశ్వస్య క్రన్ద్యే పురుషస్య మాయౌ । ఇన్ద్రం యా దేవీ సుభగా జజాన । సా న ఆగన్వర్చసా సంవిదానా, ఇతి ।**

అర్థము : రాజన్యే=క్షత్రియునియందు, ఆయతాయామ్=కొట్టబడుచున్న (వాయింపబడుచున్న), దున్దుభౌ=దుందుభి యను వాద్యవిశేషమునందు, అశ్వస్య=గుఱ్ఱముయొక్క, క్రన్ద్యే=క్రందనమునందు (సకిలింతయందు), పురుషస్య=పురుషునియొక్క, మాయౌ=సింహనాదాది శబ్దమునందును, యా

త్విషిః=గాంభీర్య లక్షణమైన యే తేజస్సు కలదో, యా దేవీ=తదభిమానినియైన యే దేవి, సుభగా, ఇన్ద్రమ్, జజాన. సా, వర్చసా, సంవిదానా, నః, ఆగచ్ఛన్. (ఈ పదముల కర్థము 1వ మంత్ర వ్యాఖ్యానమున వ్రాయఁబడినది.)

తాత్పర్యము : క్షత్రియాదులందుఁ గల గాంభీర్య లక్షణమైన తేజస్సు ఉండును. తదభిమానినియైన యే దేవి పరమైశ్వర్య యుక్తుఁడైన పురుషుని పుట్టించెనో, ఆ దేవి బలవతి యగుచు మాయొద్దకు వచ్చుఁగాక. ఇది ద్వితీయాహుతి ఋక్కు.

3. మంత్రము : **యా హస్తిని ద్వీపిని యా హిరణ్యే । త్విషి రశ్వేషు పురుషేషు గోషు (1) । ఇన్ద్రం యా దేవీ సుభగా జజాన । సా న ఆగన్వర్చసా సంవిదానా, ఇతి ।**

అర్థము : హస్తిని=నగరమునందు పుట్టి, యచటనే యుంటున్న యేనుగునందు, ద్వీపిని=అరణ్యమునందు పుట్టి, యచటనే ఉంటున్న యేనుగునందు. హిరణ్యే=బంగారమునందు, ఈ హస్త్యాదులందు మహోత్సవ లక్షణమైన తేజస్సు ఉండును. అర్థము, సమన్వయము పూర్వవత్తు. ద్వీపి యనఁగా మృగాంతర మనియుఁ జెప్పవచ్చును.

తాత్పర్యము : పూర్వవత్తు. ఇది తృతీయాహుతి ఋక్కు.

4. మంత్రము : **రథే అక్షేషు వృషభస్య వాజే । వాతే పర్జన్యే వరుణస్య శుష్మే । ఇన్ద్రం యా దేవీ సుభగా జజాన । సా న ఆగన్వర్చసా సంవిదానా, ఇతి ।**

అర్థము : రథే=రథమునందు, అక్షేషు=పాచికలందు, వృషభస్య=వృషభముయొక్క, వాజే=వేగమునందు, వాతే=గాలియందు, పర్జన్యే=మేఘమునందు, వరుణస్య=వరుణునియొక్క, శుష్మే=బలమునందును, యా త్విషిః=స్వ స్వ కార్యక్షమ లక్షణమైన యే తేజస్సు కలదో, తదభిమానినియైన, యా దేవీ=ఏ దేవి, సుభగా, ఇన్ద్రమ్, జజాన. సా, వర్చసా, సంవిదానా, నః, ఆగన్. (ఈ పదముల కర్థము పూర్వము చెప్పఁబడినది.)

తాత్పర్యము : రథాదులందు, వాతాదులందునుఁ గల స్వ స్వ కార్యక్షమ లక్షణ తేజస్సు నభిమానించియుండునట్టి సౌభాగ్యవతి యగుచు పరమైశ్వర్యోపేతుఁడైన పురుషుని పుట్టించినది. ఆ దేవి బలవతి యగుచు మాయొద్దకు వచ్చుఁగాక. ఇది చతుర్థాహుతి ఋక్కు.

5. మంత్రము : **రాడసి విరాడసి । సమ్రాడసి స్వరాడసి, ఇతి ।**

అర్థము : (హే ఆజ్యమన్థ=ఓ యాజ్యమంథమా!, త్వమ్=నీవు,) రాట్=రాజిల్లుచున్నదానవు, అసి=అగుచున్నావు. విరాట్=వివిధముగ రాజిల్లుచున్నదానవు, అసి. సమ్రాట్=బాగుగ రాజిల్లుచున్నదానవు, అసి. స్వరాట్=స్వతంత్రముగా రాజిల్లుచున్నదానవు, అసి=అగుచున్నావు.

తాత్పర్యము : ఓ యాజ్యమంథమా! నీవు రాడిత్యాది విశేషణ విశిష్టమగుచున్నావు. ఈ బ్రాహ్మణ భాగమునందు నాలుగు మంత్రములు కలవు. ప్రతిమంత్రము నుచ్చరించుచు మంథములను కల్పించవలెను. అందు బ్రాహ్మణుడు ఆజ్యమంథమును, క్షత్రియుడు పయోమంథమును, వైశ్యుడు దధిమంథమును, శూద్రుడు ఉదమంథమును కల్పించవలెను.

6. మంత్రము : ఇన్ద్రాయ త్వా తేజస్వతే తేజస్వన్తగ్ం శ్రీణామి । ఇన్ద్రాయ త్వౌజస్వత ఓజస్వన్తగ్ం శ్రీణామి (2)।

ఇన్ద్రాయ త్వా పయస్వతే పయస్వన్తగ్ం శ్రీణామి ।ఇన్ద్రాయ త్వా ऽऽయుష్మత ఆయుష్మన్తగ్ం శ్రీణామి, ఇతి ।

అర్థము : హే ఆజ్యమన్థ!=ఓ ఆజ్యమంథమా!, తేజస్వతే =తేజస్వంతుడైన, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, తేజస్వన్తమ్=తేజస్సుకల, త్వా=నిన్ను, సక్తుభిః సహా=సక్తువులతోc (పిండితోc)గూడ, శ్రీణామి=పాకము చేయుచున్నాను. హే పయోవమన్థ!=ఓ పయోవమంథమా!, ఓజస్వతే =బలము కలిగిన, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, ఓజస్వన్తమ్=బలము కలిగిన, త్వా=నిన్ను, సక్తుభిః సహా, శ్రీణామి. హే దధిమన్థ!, పయస్వతే=పయస్వంతుడైన, ఇన్ద్రాయ, పయస్వన్తమ్, త్వా, సక్తుభిః సహా, శ్రీణామి. హే ఉదమన్థ! ఆయుష్మతే=ఆయుష్మంతుడైన, ఇన్ద్రాయ, ఆయుష్మన్తమ్, త్వా, సక్తుభిః సహా, శ్రీణామి.

తాత్పర్యము : ''ఇన్ద్రాయ త్వా తేజస్వతే తేజస్వన్తం శ్రీణామి, ఇతి బ్రాహ్మణాः సక్తుభిరాజ్యం శ్రీత్వా'' ఇత్యాది కల్పసూత్రము 'ఇన్ద్రాయేత్యాది మంత్రమును పఠించుచు బ్రాహ్మణుడు పిండితోc గూడ ఆజ్యమును పాకము చేసి, తదుపరి మంత్రమును పఠించుచు ఆ పాకము నభిమంత్రించి, తదనంతర మంత్రమును పఠించుచు దానిని యజమానున కీయవలెననియు, 'తేజస్వదస్తు మే ముఖమ్' అను మంత్రమును పఠించుచు యజమానుc డా పాకమును తీసికొని భక్షించవలెననియు' మంత్రముల వినియోగ ప్రకారమును చెప్పినది. ఆ విధముగనే క్షత్రియుడు ''ఇన్ద్రాయ త్వౌజస్వతే'' అను మంత్రమును పఠించుచు సక్తువుతో నాజ్యమును పాకము చేయవలెను. మిగిలిన రెండు మంత్రభాగములు వరుసగా వైశ్య, శూద్ర పరములు.

ఆజ్యము తేజోరూపము కనుక తేజస్వత్తని చెప్పుcబడినది. ఓజస్సు బలహేతు వగుటవలన పయోమంథము ఓజస్వంతముగ వర్ణించబడినది. 'ఐన్ద్రం పయః' అని దర్శేష్టియం దామ్నాత మగుటవలన ఇంద్రుడు పయస్వంతుడని చెప్పబడినది. దధిమంథము పయోవికార మగుటవలన పయస్వంతముగ వర్ణించcబడినది. చిరజీవి యగుటవలన నింద్రున కాయుష్మత్వము చెప్పcబడినది. ఉదమంథ మాయుష్య హేతు వగుటవలన ఆయుష్మంతముగ వర్ణించcబడినది. శేషము స్పష్టము.

7. మంత్రము : తేజోऽసి । తత్తే ప్రయచ్ఛామి । తేజస్వదస్తు మే ముఖమ్ । తేజస్వచ్ఛిరో అస్తు మే । తేజస్వాన్విశ్వతः ప్రత్యఙ్ । తేజసా సంపిపృగ్ధి మా, ఇతి ।

అర్థము : [1](హే ఆజ్యమన్థ!=ఓ ఆజ్యమంథమా!, త్వమ్=నీవు,) తేజః అసి=తేజోరూప మగుచున్నావు. హే యజమాన!=ఓ యజమానుcడా!, తత్=ఆ మంథద్రవ్యమును, తే=నీకొఱకు, ప్రయచ్ఛామి=ఇచ్చుచున్నాను. (ఇది అధ్వర్యుని వాక్యము.) [2]మే=(యజమానుcడనైన) నాయొక్క, ముఖమ్=ముఖము, తేజస్వత్=తేజస్సు కలది, అస్తు=అగుcగాక. మే=నాయొక్క శిరః=శిరస్సు, తేజస్వత్, అస్తు. (ఈ రెండు వాక్యములను యజమానుcడు పలుకవలెను.) [3]హే మన్థ!=ఓ మంథద్రవ్యమా!, త్వమ్=నీవు, తేజస్వాన్=తేజస్వంతము, భూత్వా=అయి, విశ్వతః=సమస్తమునుండి, ప్రత్యఞ్=ప్రత్యాసన్న మగుచు, మా=నన్ను, తేజసా=తేజస్సుతో, సంపిప్యగ్ధి=బాగుగ కలుపుము. (ఇదియు యజమానుని వాక్యమే.)

తాత్పర్యము : ఓ ఆజ్యమంథమా! నీవు తేజోరూప మగుచున్నావు. ఓ యజమానుcడా! ఆ మంథద్రవ్యమును నీ కొసcగుచున్నాను - ఈ వాక్యము లధ్వర్యునివి. నా ముఖము, శిరమును తేజస్వత్తు లగుcగాక. ఈ వాక్యములను పలుకుచు యజమానుcడు ఆజ్యమంథమును గ్రహించి భక్షించవలెను. ఓ ఆజ్యమంథమా! నీవు తేజస్వంతము అయి సమస్తమునుండి ప్రత్యాసన్న మగుచు నన్ను తేజస్సుతో కలుపుము (తేజస్వంతునిc జేయుము). భక్షించిన పిమ్మట యజమానుc డీ వాక్యములను పలుకవలెను.

8. మంత్రము : ఓజో'కసి । తత్తే ప్రయచ్ఛామి (3) । ఓజస్వదస్తు మే ముఖమ్ । ఓజస్వచ్ఛిరో అస్తు మే । ఓజస్వాన్విశ్వతఃప్రత్యఞ్ । ఓజసా సంపిప్యగ్ధి మా, ఇతి ।

అర్థము : హే పయోమన్థ!, త్వమ్, ఓజః, అసి. హే యజమాన! తత్=ఆ పయోమంథ ద్రవ్యమును, తే, ప్రయచ్ఛామి. ఈ వాక్యములలో నధ్వర్యుcడు ప్రథమ వాక్యమును పయోమంథము నభిమంత్రించుచు పలుకవలెను. ద్వితీయ వాక్యమును పయోమంథమును యజమానున కొసcగుచు యజమానునితో పలుకవలెను. మే=(యజమానుcడనైన) నాయొక్క, ముఖమ్, ఓజస్వత్, అస్తు. మే, శిరః, ఓజస్వత్, అస్తు. యజమానుcడు పయోమంథమును గ్రహించి భక్షించుచు ఈ వాక్యములను పలుకవలెను. హే మన్థ!, త్వమ్, తేజస్వాన్, భూత్వా, విశ్వతః, ప్రత్యఞ్, మా,ఓజసా, సంపిప్యగ్ధి. యజమానుcడీ వాక్యములను పయోమంథమును భక్షించిన పిమ్మట పలుకవలెను. ఇక్కడ యజమానుcడు క్షత్రియుcడు. ఓజః=బలము. అర్థ తాత్పర్యములు 7వ మంత్రమునకువలెనే గ్రహింపcదగినవి. ఇచట అభిమంత్రణ ప్రదాన మంత్రములు మూcడు ఆమ్నాతములైనవి.

9. మంత్రము : పయో'కసి । తత్తే ప్రయచ్ఛామి । పయస్వదస్తు మే ముఖమ్ । పయస్వచ్ఛిరో అస్తు మే । పయస్వాన్విశ్వతఃప్రత్యఞ్ । పయసా సంపిప్యగ్ధి మా (4), ఇతి ।

అర్థము : హే దధిమన్థ!, త్వమ్, పయః అసి=పయస్సు వగుచున్నావు. ఈ వాక్యమునుచ్చరించుచు నధ్వర్యుcడు దధిమంథము నభిమంత్రించవలెను. హే యజమాన!, తత్=ఆ దధిమంథమును, తే, ప్రయచ్ఛామి. ఈ వాక్యము నుచ్చరించుచు నధ్వర్యుcడు యజమానునకు దధిమంథము నీయవలెను. మే, ముఖమ్,

పయస్వత్=(పయోవికారమైన దధిని భుజించుటవలన) పయోవికార దధిస్వరూపము, అస్తు. మే, శిరః, పయస్వత్=(శిరశ్శబ్దముచే సమస్త దేహము ఉపలక్షింపబడుచున్నది. ఆ శిరస్సు పయోజన్యశక్తిమత్తగుటవలన) పయోవికార దధిస్వరూపము, అస్తు. ఈ వాక్యములను పలుకుచు యజమానుడు దధిమంథమును గ్రహించి భక్షించవలెను. హే దధిమన్థ! త్వమ్, పయస్వాన్, భూత్వా, విశ్వతః, ప్రత్యఙ్, మా, పయసా, సంపిప్యధ్ధి= పయోజన్య శక్తితో కలుపుము. మిగిలిన యర్థ తాత్పర్యములు 7వ మంత్రమునకువలెనే గ్రహింపదగినవి. ఇచట యజమానుడు వైశ్యుడు. ఇచట దధిమంథమునకు అభిమంత్రణ, ప్రదాన, భక్షణ మంత్రములు మూడు ఆమ్నాతము లైనవి.

10. మంత్రము :**ఆయురసి । తత్తే ప్రయచ్ఛామి । ఆయుష్మదస్తు మే ముఖమ్ । ఆయుష్మచ్ఛిరో అస్తు మే ।**

ఆయుష్మాన్విశ్వతః ప్రత్యఙ్ । ఆయుషా సంపిప్యధ్ధి మా, ఇతి ।

అర్థము : హే ఉదమన్థ!, త్వమ్, ఆయుః అసి=(ఆయుర్హేతు వగుటవలన) ఆయుస్స్వరూపమగుచున్నావు. హే యజమాన!, తత్=ఆ ఉదమంథ ద్రవ్యమును, తే, ప్రయచ్ఛామి. (పూర్వమువలెనే అధ్వర్యుడు ఈ రెండు వాక్యములలో మొదటి వాక్యమును పఠించుచు ఉదమంథమును నభిమంత్రించి, రెండవ వాక్యమును పఠించుచు నుదమంథమును యజమానునకీయవలెను.) మే=(యజమానుడనైన) నాయొక్క, ముఖమ్, ఆయుష్మద్=(ఆయుర్హేతువైన యుదమంథమును భక్షించుటచే) ఆయువు కలది, అస్తు. మే, శిరః, ఆయుష్మత్, అస్తు. ఈ రెండు వాక్యములను చదువుచు యజమానుడు ఉదమంథమును స్వీకరించి భక్షించవలెను.) హే ఉదమన్థ!, త్వమ్, ఆయుష్మాన్, భూత్వా, విశ్వతః, ప్రత్యఙ్, మా, ఆయుషా, సంపిప్యధ్ధి. ఉదమంథమును భక్షించిన యనంతరము యజమానుడీ మంత్రభాగములోని వాక్యమును పలుకవలెను. మిగిలిన ప్రతిపదార్థ తాత్పర్యములను 7వ మంత్రమునకువలెనే గ్రహించవలెను. ఇచట యజమానుడు శూద్రుడు.

11. మంత్రము :**ఇమమగ్న ఆయుషే వర్చసే కృధి । ప్రియగ్ం రేతో వరుణ సోమ రాజన్ । మాతేవాస్మా అదితే శర్మ**

యచ్ఛ । విశ్వే దేవా జరదష్టిర్యథా సత్ (5), ఇతి ।

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, ఇమమ్=ఈ యజమానుని, ఆయుషే=ఆయువుకొఱకు, వర్చసే=బలముకొఱకును, కృధి=సమర్థునిగాచ జేయుము. హే వరుణ!=ఓ వరుణదేవా!, ప్రియమ్=అభీష్టునిగా, కృధి=చేయుము. హే సోమ రాజన్!=ఓ సోమరాజా! రేతః కృధి=ప్రజోత్పాదన సామర్థ్యమును చేయుము. హే అదితే!=ఓ యదితిదేవీ!, అస్మై=ఈ యజమానునికొఱకు, మాతేవ=తల్లివలె, శర్మ=సుఖమును, యచ్ఛ=ఒసగుము. హే విశ్వేదేవాః!=ఓ విశ్వేదేవ దేవతలారా!, అయం యజమానః=ఈ యజమానుడు, జరదష్టిః యథా సత్=ముసలితనము లేనివాడగునట్లుగా, కుర్వన్తు=చేయుడు. చిరంజీవినిగాచ జేయుడని యర్థము.

తాత్పర్యము : ఓ యగ్నీ! ఈ యజమానుని దీర్ఘాయువుకొఱకు, బలముకొరకును సమర్థునిగాచ జేయుము. ఓ వరుణదేవా! ఈ యజమానుని అభీష్టునిగాచ జేయుము. ఓ సోమరాజా! ఈ యజమానునకు ప్రజోత్పాదన సామర్థ్యమును

కలుగcజేయుము. ఓ అదితిదేవీ! ఈ యజమానునకు తల్లివలె సుఖము నొసcగుము. ఓ విశ్వేదేవ దేవతలారా! ఈ యజమానుని జరాప్రాప్తి కలుగనివానిcగాc జేయుcడు. చిరంజీవినిగాc జేయుcడని యర్థము. యజమానుcడు ఓదనశేషమును ప్రాశనము చేయవలెను. అప్పు డధ్వర్యుc డీ యజమాను నీ మంత్రముచే నభిమంత్రించవలెను.

12. మంత్రము :**ఆయురసి విశ్వాయురసి । సర్వాయురసి సర్వమాయురసి, ఇతి ।**

అర్థము : హే హిరణ్య! = ఓ స్వర్ణమా!, త్వమ్ = నీవు, ఆయుః అసి = ఆయుర్హేతు వగుచున్నావు. విశ్వాయుః అసి = సర్వ మానవులయొక్క ఆయువునకు హేతువగుచున్నావు. సర్వాయుః అసి = సర్వ దేవతలకుc గూడ ఆయుర్హేతు వగుచున్నావు. సర్వమ్ ఆయుః అసి = సర్వాయువగుచున్నావు.

తాత్పర్యము : యజమానునికొఱకు బంగారమును కట్టుచు నధ్వర్యుcడా హిరణ్యమును గూర్చి యీ విధముగ ననుచుcన్నాడు. - ఓ హిరణ్యమా! నీవు ఆయుర్హేతు వగుచున్నావు. కేవలము నాకే కాదు. సర్వమానవులకు ఆయుర్హేతు వగుచున్నావు. సర్వదేవతలకుc గూడ నాయుర్హేతు వగుచున్నావు. అందువలన నీవే సర్వాయు వగుచున్నావు.

13. మంత్రము :**యతో వాతో మనోజవాः । యతः క్షరన్తి సిన్ధవः తాసాం త్వా సర్వాసాగ్ం రుచా । అభిషిఞ్చామి వర్చసా,**

ఇతి ।

అర్థము : యతః = ఏ దీప్తివలన, వాతః = వాయువు, ప్రవర్తతే = ప్రవర్తించుచున్నదో, యతః = ఏ దీప్తివలన, సిన్ధవః = నదులు, మనోజవాः = మనోవేగము కలవై, క్షరన్తి = ప్రవహించుచున్నవో, తాసాం సర్వాసామ్ = ఆ సమస్తములైన యుదకములయొక్క, రుచా = దీప్తిచే, త్వా = యజమానుcడవైన నిన్ను, వర్చసా = బలము నిమిత్తము, అభిషిఞ్చామి = అభిషేకించుచున్నాను.

తాత్పర్యము : ఉదకముల దీప్తివలన వాయువు వీచుచున్నది. ఆ దీప్తివలన నదులు మనోజవముతో ప్రవహించుచున్నవి. ఓ యజమానుcడా! అట్టి సరోవ్వదకముల దీప్తిచే నిన్ను బలమునిమిత్తము అభిషేకించుచున్నాను. అధ్వర్యుc డీ మంత్రమును పఠించుచు నుదకములతో సంసృష్టములైన (నిండిన) ఉదక గ్రహములచే (పాత్రములచే) యజమాను నభిషేకించవలెను.

14. మంత్రము :**సముద్ర ఇవాసి గహ్మనా । సోమ ఇవాస్యదాభ్యः । అగ్నిరివ విశ్వతः ప్రత్యఙ్। సూర్య ఇవ జ్యోతిషా**

విభూः, (6), ఇతి ।

అర్థము : (హే యజమాన! = ఓ యజమానుcడా!, త్వమ్ = నీవు,) గహ్మనా = గాంభీర్యముచే, సముద్రः ఇవ = సముద్ర సముcడవు, అసి = అగుచున్నావు. సోమः ఇవ = సోమునివలె, అదాభ్యः = అప్రధృష్యుcడవు,

అసి=అగుచున్నావు. అగ్నిః ఇవ=అగ్నివలె, విశ్వతః=సమస్తమునుండి, ప్రత్యఙ్=ప్రత్యాసన్నుcడవు. సూర్యః ఇవ=సూర్యునివలె, జ్యోతిషా=తేజస్సుచే, విభూఃవ్యాప్తుcడవు.

తాత్పర్యము : ఓ యజమానుcడా! నీవు గాంభీర్యమున సముద్రునితో సమానుcడవు. సోమునివలె అప్రధృష్యుcడవు. అగ్నివలె సమస్తమునుండి ప్రత్యాసన్నుcడవు. అగ్ని హృదయమధ్యవర్తి కనుక మిక్కిలి సమీపస్థుcడు. యజమానుcడు కూడ అందరికి సమీపస్తుcడని యర్థము. సూర్యునివలె తేజస్సుచే నంతటను వ్యాపించినవాcడవు. ఈ మంత్రమును పఠించుచు నధ్వర్యుcడు యజమాను నభిమంత్రించవలెను.

15. మంత్రము :**అపాం యో ద్రవణే రసః। తమహమస్మా అముష్యాయణాయ। తేజసే బ్రహ్మవర్చసాయ గృహ్ణామి। అపాం య ఊర్మౌ రసః। తమహమస్మా అముష్యాయణాయ। ఓజసే వీర్యాయ గృహ్ణామి। అపాం యో మధ్యతో రసః। తమహమస్మా అముష్యాయణాయ। పుష్ట్యై ప్రజననాయ గృహ్ణామి। అపాం యో యజ్ఞియో రసః। తమహమస్మా అముష్యాయణాయ। ఆయుషే దీర్ఘాయుత్వాయ గృహ్ణామి (7), ఇతి।**

గోష్పదస్యన్తగ్ం శ్రీణామ్యోజోఽసి తత్తే ప్రయచ్ఛామి పయసా సంపిప్పగ్ధి మా సద్విభూర్యజ్ఞియో రసో ద్వే చ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమప్రపాఠకే సప్తమోఽనువాకః॥౭॥

అర్థము : అపామ్=ఉదకములయొక్క, ద్రవణే=ద్రవీభావమునందు, యఃరసఃఏ సారము, అస్తి=కలదో, తమ్=ఆ రసమును, అహమ్=నేను (అధ్వర్యుcడు), ఆముష్యాయణాయ=ఇతని పుత్రునికొఱకు, అస్మై=ఈ యజమానునికొఱకును, తేజసే=తేజస్సుకొఱకు, బ్రహ్మవర్చసాయ=బ్రహ్మవర్చసముకొఱకును, గృహ్ణామి=గ్రహించుచున్నాను. అపామ్, ఊర్మౌ=తరంగమునందు (అలయందు) యఃరసఃఅస్తి, తమ్, అహమ్, ఆముష్యాయణాయ, అస్మై, ఓజసే=బలముకొఱకు, వీర్యాయ=పరాక్రమముకొఱకును, గృహ్ణామి. అపామ్, మధ్యతఃమధ్యభాగమునందు, యఃరసఃఅస్తి, తమ్, అహమ్, ఆముష్యాయణాయ, అస్మై, పుష్ట్యై=పుష్టి కొఱకు, ప్రజననాయ=సంతానోత్పత్తికొఱకును, గృహ్ణామి. అపామ్=ఉదకములలో, యజ్ఞియఃయజ్ఞ సంబంధియగు, యఃరసఃఏ సారము, అస్తి. తమ్, అహమ్, ఆముష్యాయణాయ, అస్మై, ఆయుషే=ఆయువుకొఱకు, దీర్ఘాయుత్వాయ=దీర్ఘాయువుకొఱకును, గృహ్ణామి.

తాత్పర్యము : ఇతని పుత్రునికొఱకు, ఈ యజమానునికొఱకును తేజో బ్రహ్మవర్చసములు సిద్ధించుటకై ఉదకముల సంబంధియైన ద్రవీభావమునందుc గల సారమును నేను గ్రహించుచున్నాను. ఆ విధముగనే యితని పుత్రునికొఱకు, ఈ యజమానునికొఱకు బలము, పరాక్రమము సిద్ధించుటకై ఉదకముల తరంగములందలి సారమును గ్రహించుచున్నాను. ఆ యుభయులకు పుష్టి, సంతానోత్పాదన శక్తియు సిద్ధించుటకై ఉదకముల మధ్యమునcగల సారమును గ్రహించుచున్నాను. ఇంకను ఆ యుభయులకు ఆయువు, దీర్ఘాయువును

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమప్రపాఠకే
అష్టమోఽనువాకః

1. మంత్రము : **అభిప్రేహి వీరయస్వ । ఉగ్రశ్చేత్తా సపత్నహో, ఇతి ।**

అవతారిక : సప్తమానువాకమునందు ఓదనసవము యొక్క హోమాది మంత్రము లభిహితములైనవి. ఈ యష్టమానువాకమునందు రథారోహణ మంత్రములు చెప్పబడుచున్నవి.

అర్థము : హే యజమాన!=ఓ యజమానుడా!, త్వమ్=నీవు, అభిప్రేహి=రథము నభిలక్షించి ప్రకర్షముగ వెళ్లుము. వీరయస్వ=విక్రమించుము. ఉగ్రః=ఉగ్రశాసనుడవు, చేత్తా=జయోపాయమును తెలిసినవాడవును, సపత్నహా=వైరిఘాతివియు, భవ=కమ్ము.

తాత్పర్యము : ఓ యజమానుడా! నీవు రథముదగ్గఱకు ప్రకర్షముగ వెళ్ళుము. విక్రమమును చేయుము. తీవ్రశాసనుడవు, జయోపాయాభిజ్ఞుడవు, వైరిఘాతివియు నగుము.

2. మంత్రము : **ఆతిష్ఠ మిత్రవర్ధనః । తుభ్యం దేవా అధిబ్రువన్, ఇతి ।**

అర్థము : హే యజమాన!=ఓ యజమానుడా!, త్వమ్=నీవు, మిత్రవర్ధనః సన్=మిత్రాభివృద్ధి హేతు వగుచు, ఆతిష్ఠ=రథము నారోహించుము. దేవాః=దేవతలు, తుభ్యమ్=నీకొఱకు, అధిబ్రువన్=ఈ యజమానుడధికుడని చెప్పుదురు గాక.

తాత్పర్యము : ఓ యజమానుడా! నీవు మిత్రుల యభివృద్ధికి హేతు వగుచు రథము నెక్కుము. దేవతలు నిన్ను గుఱించి 'ఈ యజమానుడధికుడని' చెప్పుదురు గాక. అధ్వర్యుడు రథము నెక్కుచున్న యజమానుని ఈ మంత్రమును పఠించుచు నభిమంత్రించవలెను.

3. మంత్రము : **అజ్యోన్యజ్యావభిత ఆతిష్ఠ వృత్రహన్రథమ్, ఇతి ।**

వివరణము : ''అజ్యోన్యజ్యావభితో రథం యా'' అను ఋక్కు సంహితయొక్క ప్రథమకాండమునందు ''దేవ సవితః ప్రసువ'' అను ననువాకమునందు వ్యాఖ్యానించబడినది. ''ఆతిష్ఠ వృత్రహ'' అను ఋక్కు గృహకాండమునందు వ్యాఖ్యానించబడినది. ఈ ఋక్కునుండి యైదు ఋక్కులలో మొదటివైన యా ప్రతీకములు కల ఋక్కులను పఠించుచు రథచక్రమును స్పృశించవలెను. మిగిలిన నాలుగు ఋక్కులను పఠించుచు రథారూఢుడైన యజమాను నభిమంత్రించవలెను.

4. మంత్రము : **ఆతిష్ఠన్తం పరి విశ్వే అభూషన్ । శ్రియం వసానశ్చరతి స్వరోచాః । మహత్తదస్యాసురస్య నామ । ఆ విశ్వరూపో అమృతాని తస్థౌ, ఇతి ।**

అర్థము : ఆతిష్ఠన్తమ్=రథము నారోహించుచున్న యజమానుని, విశ్వే దేవాః=సర్వదేవతలు, పర్యభూషన్=అంతట నలంకరించిరి. అయమ్=ఈ రథము, త్వయా అధిష్ఠితః=నీచే నధిష్ఠించబడినదై, శ్రియం వసానః=సంపద నాచ్ఛాదించుచు (నీయందు సర్వసంపదను చేయుచు), స్వరోచాః=స్వాధీన దీప్తి యగుచును, చరతి=ప్రవర్తించుచున్నది. అసురస్య=శత్రువులను నిరసించునట్టి లేదా-మిత్రులకు ప్రాణప్రదమైన, అస్య=ఈ రథముయొక్క, తత్ నామ=ఆ పేరు, మహత్=అధిక మైనది. (నీ రథము వచ్చుచున్నదని విని శత్రువులు పాఱిపోవుచున్నారని యర్థము.) ఏవంవిధః రథః=ఇటువంటి రథము, విశ్వరూపః=(బహుదేశసంచారముచే) బహువిధరూప మగుచు, అమృతాని=అమరణ సాధనములైన ఫలములను, ఆతస్థౌ=సంపాదించుచున్నది.

తాత్పర్యము : రథము నెక్కుచున్న యజమానుని సర్వదేవతలంతట నలంకరించిరి. ఈ రథము నీచే నధిష్ఠితమై నీయందు సర్వసంపదను చేయుచు,స్వాధీన దీప్తి కలదగుచును ప్రవర్తించుచున్నది. శత్రువులను నిరసించునట్టిది, లేదా - మిత్రులకు ప్రాణప్రదమైన యీ రథముయొక్క పేరు అధికమైనది. అనగా - నీ రథము వచ్చుచున్నదని విని శత్రువులు పారిపోవుచున్నారు. ఇటువంటి రథము బహుదేశ సంచారముచే అమరణ సాధనములైన ఫలములను సంపాదించుచున్నది. ఇది ద్వితీయ ఋక్కు.

5. మంత్రము : **అను త్వేన్ద్రో మదత్వను బృహస్పతిః (1) । అను సోమో అన్వగ్నిరవీత్ । అను త్వా విశ్వే దేవా అవన్తు। అను సప్త రాజానో య ఉతాభిషిక్తాঃ, ఇతి ।**

అర్థము : హే యజమాన!=ఓ యజమానుడా!, త్వా=రథారూఢుడవైన నిన్ను, ఇన్ద్రః=ఇంద్రుడు, అనుమదతు=ఆమోదించుగాక (అంగీకరించుగాక). బృహస్పతిః=బృహస్పతి, అనుమదతు. సోమః=సోమదేవుడు, అనుమదతు. అగ్నిః (అపి)=అగ్నికూడ, త్వా=నిన్ను, అన్వావీత్=అనుక్రమముగ రక్షించుగాక. విశ్వే దేవాః=విశ్వేదేవ దేవతలు, త్వా=నిన్ను, అన్వవన్తు=అనుక్రమముగ రక్షింతురుగాక. ఉత=మఱియు, సప్త రాజానః=నీవు ఉన్నట్టి దిక్కుకంటె వ్యతిరిక్తములైన ఏడు దిక్కులందు ఉంటున్న, రాజులు, అభిషిక్తాః=పట్టాభిషిక్తులై, యే సన్తి=ఎవరు కలరో, తే సర్వేపి=వా రందఱు, త్వా=నిన్ను, అనుమోదన్తు=ఆమోదింతురు గాక.

తాత్పర్యము : ఓ యజమానుడా! రథము నారోహించుచున్న నిన్ను ఇంద్ర బృహస్పతి సోము లామోదింతురు గాక. అగ్నియు నిన్ను అనుక్రమముగ రక్షించుగాక. విశ్వేదేవ దేవతలు నిన్ను అనుక్రమముగ రక్షింతురు గాక. నీ దిక్కుకు భిన్నములైన సప్తదిక్కులందు అభిషిక్తులైన రాజులు నిన్ను అనుమోదింతురు గాక. ఇది తృతీయ ఋక్కు.

6. మంత్రము : **అను త్వా మిత్రావరుణావిహవతమ్ । అనుద్యావాపృథివీ విశ్వశంభూ । సూర్యో అహేభిరను త్వా కవతు। చన్ద్రమా నక్షత్రైరను త్వా కవతు, ఇతి ।**

అర్థము : హే యజమాన!, ఇహ=ఈ కర్మయందు, త్వా=నిన్ను, మిత్రావరుణౌ=మిత్రావరుణ దేవతలు, అన్వవతామ్=అనుక్రమముగ రక్షింతురు గాక. విశ్వశంభూ=సర్వ సుఖమును కలుగcజేయునట్టి, ద్యావాపృథివీ=ద్యావాభూములు, త్వా=నిన్ను, అన్వవతామ్. సూర్యః=సూర్యcడు, అహోభిః సహ=అహస్సులతోc గూడ, త్వా, అన్వవతు. చన్ద్రమాః=చంద్రుcడు, నక్షత్రైః సహ=నక్షత్రములతోc గూడ, త్వా, అన్వవతు.

తాత్పర్యము : ఓ యజమానుcడా! మిత్రావరుణ దేవతలు రథారోహణము చేయుచున్న నిన్ను అనుక్రమమున రక్షింతురు గాక. సర్వసుఖమును కలుcగజేయునట్టి ద్యావాపృథువులు నిన్ను అనుక్రమమున రక్షింతురు గాక. సూర్యcడు అహస్సులతోను, చంద్రుcడు నక్షత్రములతోను కూడ ననుక్రమమున రక్షింతురు గాక. ఇది చతుర్థ ఋక్కు.

7. మంత్రము : ద్యౌశ్చ త్వా పృథివీ చ ప్రచేతసా । శుక్రో బృహద్ధక్షిణా త్వా పిపర్తు । అను స్వధా చికితాగ్ం సోమో అగ్నిః । ఆ ऽయం పృణక్తు రజసీ ఉపస్థమ్ (2), ఇతి ।

బృహస్పతిః సోమో అగ్నిరేకం చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమ ప్రపాఠకే అష్టమో ऽనువాకః ॥౮ ॥

అర్థము : హే యజమాన!, ద్యౌశ్చ పృథివీ చ=ద్యావాపృథువులు రెండును, ప్రచేతసా (సే)=ప్రకృష్ట జ్ఞానయుక్తములై, త్వా, రక్షతామ్=రక్షించుcగాక. శుక్రః=సోమయాగమునందలి శుక్రగ్రహము, త్వా, పిపర్తు=పాలించుcగాక, బృహత్=బృహత్సామము, త్వా, పిపర్తు. దక్షిణా=దక్షిణ, త్వా, పిపర్తు. స్వధా=స్వధా శబ్దోపలక్షితమైన యన్నము, త్వా అను చికితామ్ (చికిత్సతామ్)=అనుక్రమమున నీకు చికిత్స చేయుcగాక (నీకు అనిష్టమును నివారింపcజేయుcగాక). సోమః అగ్నిః=సోమాగ్నులు, త్వా, అనుచికితామ్, అయమ్=ఈ రథము, రజసీ ఉపస్థమ్=రంజనాత్మకములైన ద్యావాపృథువులను, తత్సమీపమున స్థితమైన యంతరిక్షమును కూడ, ఆ పృణక్తు=అంతటను తనతో కలయునట్లు చేయుcగాక (స్వయముగ లోకత్రయమును వ్యాపించుcగాక).

తాత్పర్యము : స్పష్టము. ఇది పంచమ ఋక్కు.

అష్టమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమప్రపాఠకే

నవమో ఽనువాకః

1. మంత్రము : **ప్రజాపతిః ప్రజా అసృజత । తా అస్మాత్సృష్టాః పరాచీరాయన్ । స ఏతం ప్రజాపతి రోదన మపశ్యత్ । సో కన్నం భూతో కతిష్ఠత్ । తా అన్యత్రాన్నాద్యమవిత్వా । ప్రజాపతిం ప్రజా ఉపావర్తన్త । అన్నమేవైనం భూతం పశ్యన్తీః ప్రజా ఉపావర్తన్తే । య ఏతేన యజతే । య ఉ చైనమేవం వేద, ఇతి ।**

అవతారిక : అష్టమానువాకమునందు ఓదనసవ గతములైన రథారోహణ మంత్రము లభిహితములైనవి. ఆ ఓదనసవము ఈ నవమానువాకమునందు చెప్పఁబడుచున్నది.

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, ప్రజాః=ప్రజలను, అసృజత=సృజించెను. అస్మాత్=ఈ ప్రజాపతిచే, సృష్టాః=సృజించఁబడిన, తాః=ఆ ప్రజలు, పరాచీః ఆయన్=పునరావృత్తి రహితులై, యెచ్చటికో పోయిరి. సః ప్రజాపతిః=ఆ ప్రజాపతి, ఏనమ్ ఓదనమ్=అన్నహేతువైన యీ ఓదనసవమును, అపశ్యత్=కనుఁగొనెను. సః=ఆ ప్రజాపతి, అన్నంభూతః=ఓదనసవానుష్ఠానముచేత అన్నమును పొందినవాఁడై, అతిష్ఠత్=ఉండెను. తాః ప్రజాః=ఆ ప్రజలు, అన్యత్ర=ఇతర ప్రదేశమునందు, అన్నాద్యమ్=శ్రేష్ఠమైన యన్నమును, అవిత్వా=పొందక, ప్రజాపతిమ్ ఉపావర్తత=ప్రజాపతిని సమీపించిరి. యః=ఏ పురుషుఁడు, ఏతేన యజతే=ఈ ఓదనసవము ననుష్ఠించునో, చ=మఱియు, యః ఉ=ఏ పురుషుఁడైతే, ఏనమ్=ఈ యోదనసవమును, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, వేద=తెలిసికొనుచున్నాఁడో, తమ్ ఏనమ్=ఆ యీ ఉభయవిధ పురుషుని, అన్నం భూతమ్=అన్నప్రాప్తి యుక్తునిగా, పశ్యన్తీః=చూచుచున్నవారై, ప్రజాః=ప్రజలు, ఉపావర్తన్తే=సమీపించుచున్నారు.

తాత్పర్యము : పూర్వము ప్రజాపతి ప్రజలను సృష్టించెను. ఈ ప్రజాపతిచే సృష్టించఁబడిన ప్రజలు అన్నార్థులై ఆ యన్నము నన్వేషించుటకై యెచటకో వెళ్ళిరి. అప్పుడు ప్రజాపతి అన్నహేతువైన ఓదనసవమును కనుఁగొని, తదనుష్ఠానముచే నన్నమును పొందియుండెను. ఆ ప్రజలు ఇతర స్థలములందు అన్నము లభించక తిరిగి ప్రజాపతియొద్దకు వచ్చిరి. ఈ ఓదనసవక్రతువు నే పురుషుఁడు చేయునో (చేయవలెనని విధి.), ఏ పురుషుఁడీ విధముగఁ దెలిసికొనునో, తదనుష్ఠానముచేతను, తద్ఫలముచేతను అన్నమును పొందిన ఆ యుభయవిధ పురుషుని యొద్దకు ప్రజలు వత్తురు. ఇచ్చట ఓదనసవము విధించబడినది.

2. మంత్రము : **సర్వాణ్యన్నాని భవన్తి (1) । సర్వే పురుషాః । సర్వాణ్యేవాన్నాన్యవరున్ధే । సర్వాన్పురుషాన్, ఇతి ।**

అర్థము : సర్వాణి అన్నాని భవన్తి=ఓదనసవమునందు వ్రీహి ప్రియంగు యవాదులచే నిష్పన్నములైన సర్వవిధాన్నములు హోమము చేయవలసినవై యుండవలెను. సర్వే పురుషాః=బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులైన పురుషులందఱు, కర్తారః=ఓదనసవ కర్తలు. సః=ఆ యోదనసవకర్త, సర్వాణి అన్నాని=సర్వవిధములైన అన్నవులను, అవరున్ధే ఏవ=నిశ్చయముగ పొందును. సర్వాన్ పురుషాన్=సర్వపురుషులను, అవరున్ధే=పొందును.

తాత్పర్యము : ఈ యోదనసవ క్రతువునందు వ్రీహ్యాది ధాన్యములచే నిష్పన్నములైన సర్వవిధాన్నములను హోమము చేయవలెను. బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులైన సర్వపురుషులు ఈ యోదనసవమునకు కర్తలు. ఆ యోదనసవానుష్ఠానముచే యజమానునకు సర్వవిధాన్న సర్వపురుష సమృద్ధి ప్రాప్తించును. సప్తమానువాకమునందలి 'సింహో వ్యాఘ్రో' ఇత్యాది మంత్రములచే హోతవ్యముగాc జెప్పcబడినయన్న మిచట విధించcబడినది.

3. మంత్రము : రాడసి విరాడసీత్యాహ। స్వారాజ్యమేవైనం గమయతి, ఇతి ।

అర్థము : 'రాడసి విరాడసి' ఇతి ఆహ='రాడసి' ఇత్యాదులైన నాలుగు మంత్రములను పఠించవలెను. ఏతత్=పఠనము, ఏనమ్=ఈ యజమానుని, స్వారాజ్యమేవ=స్వర్గరాజ్యమునే, గమయతి=పొందించును.

తాత్పర్యము : ''రాడసి, విరాడసి, సమ్రాడసి, స్వరాడసి, '' అను నాలుగు మంత్రములలో నొక్కొక మంత్రమును నుచ్చరించుచు ఆజ్యమంథాదులలో నొక్కొక మంథమును కల్పించవలెనని సప్తమానువాకమునందు చెప్పcబడినది. ఇట్లు చేసిన యజమానుని ఈ మంత్రపఠనము స్వర్గరాజ్యమును పొందించును.

4. మంత్రము : యద్ధిరణ్యం దదాతి । తేజస్తేనావరున్ధే । యత్తిసృధన్వమ్ । వీర్యం తేన ।యదష్టామ్ । పుష్టిం తేన ।

యత్కమణ్డలుమ్ । ఆయుష్టేన, ఇతి ।

అర్థము : హిరణ్యం దదాతి యత్=(బ్రాహ్మణునికొఱకు) బంగారమును దక్షిణగా ఈయవలెను. తేన=ఆ హిరణ్య దానముచే, తేజః అవరున్ధే=దాతయైన ఓదనసవ కర్త తేజమును పొందును. తిసృధన్వం దదాతి యత్=(రాజన్యునికొఱకు) మూcడు బాణములతోc గూడిన ధనువు నీయవలెను. తేన=ఆ దానముచే, వీర్యమ్=పరాక్రమమును, అవరున్ధే=పొందును. అష్టాం దదాతి యత్=(వైశ్యునికొఱకు) ఫాలము (నాcగలికఱ్ఱయొక్క అగ్రముననుండునట్టి సన్నని లోహపు కడ్డీ) నీయవలెను. తేన=దానిచే, పుష్టిమ్=పుష్టిని, అవరున్ధే కమణ్డలుం దదాతి యత్=(శూద్రునికొఱకు) మాషకమండలము నీయవలెను. తేన=దానిచే, ఆయుః=ఆయువును, అవరున్ధే.

తాత్పర్యము : ''హిరణ్యం బ్రాహ్మణాయ దదాతి, తిసృధన్వం రాజన్యాయ, అష్టాం వైశ్యాయ, మాషకమణ్డలుం శూద్రాయ'' అని సూత్రకారుcడు చెప్పినదానిని సర్వమును ఈ శ్రుతి విధించినది. తాత్పర్యము స్పష్టము.

5. మంత్రము : యద్ధిరణ్యమాబధ్నాతి । జ్యోతిర్వై హిరణ్యమ్ । జ్యోతిరేవాస్మిన్దధాతి । అథో తేజో వై హిరణ్యమ్ ।

తేజ ఏవాత్మన్ధత్తే, ఇతి ।

అర్థము : హిరణ్యమ్=హిరణ్యాభరణమును, ఆబధ్నాతి యత్=అధ్వర్యుcడు ఓదనసవకర్తయైన యజమానునకు కట్టవలెను. హిరణ్యమ్=సువర్ణము, జ్యోతిః వై=దీప్తిరూపమే. (తేన=ఆ స్వర్ణాభరణ ధారణముచే, అసౌ=ఈ

అధ్వర్యుcడు,) జ్యోతిరేవ=దీప్తినే, దధాతి=స్థాపించినవాcడగుచున్నాcడు. అథో=మఱియు, హిరణ్యమ్=స్వర్ణము, తేజః వై=తేజోరూపమే. (తేన=ఆ దీప్తిధారణముచే, అసౌ=ఈ యజమానుcడు,) ఆత్మన్=తనయందు, తేజః ఏవ=తేజమునే (శోభనే), ధత్తే=ధరించును.

తాత్పర్యము : అధ్వర్యుcడు ఓదనసవకర్తకు హిరణ్యాభరణమును కట్టవలెను. హిరణ్యము దీప్తిరూపమే కనుక దానిచే యజమానుcడు దీప్తినే పొందును. మఱియు హిరణ్యము తేజోరూపమే కనుక ఆ దీప్తి ధారణముచే తేజమునే (శోభనే) ధరించును. హిరణ్యగతమైన దీప్తి జ్యోతిస్సు. ఆ జ్యోతిస్సును ధరించుటచే ముఖమునకు శోభము (తేజస్సు) కలుగును. ఇచట హిరణ్యాభరణ బంధనము విధించcబడినది.

6. మంత్రము : యదోదనం ప్రాశ్నాతి। ఏతదేవ సర్వమవరుధ్య (3)। తదస్మిన్నేకధాకధాత్, ఇతి।

అర్థము : ఓదనమ్=హోమద్రవ్యశేషమైన యన్నమును, ప్రాశ్నాతి యత్=యజమానుcడు భక్షించవలెను. (తదా=అప్పుడు,) ఏతత్ సర్వమేవ = సమస్తమైన అన్నజాతమునే, అవరుధ్య=సంపూర్ణముగ సంపాదించి, తత్=ఆ సంపాదితమైన యన్నమును, (అధ్వర్యుఃఅధ్వర్యుcడు,) అస్మిన్=ఈ యజమానునియందు, ఏకధా=ఏకముగcజేసి, అధాత్=స్థాపించినవాcడగును.

తాత్పర్యము : యజమానుcడు హోమద్రవ్యశేషమైన యన్నమును ప్రాశనము చేయవలెను (భక్షించవలెను). అప్పుడు సమస్తమైన అన్నజాతమును సంపూర్ణముగ సంపాదించి యా సంపాదితమైన యన్నము నధ్వర్యుc డీ యజమానునియందు ఒకటిగా జేసి స్థాపించినవాc డగును. ఇచట హోమద్రవ్యశేష ప్రాశనము విధించcబడినది.

7. మంత్రము : రోహిణ్యాం కార్యః। యద్బ్రాహ్మణ ఏవ రోహిణీ। తస్మాదేవ। అథో వర్ష్మైవైనగ్ం సమానానాం కరోతి, ఇతి।

అర్థము : యత్=ఏ కారణమువలన, రోహిణీ=రోహిణీ నక్షత్రము, బ్రాహ్మణఃఏవ=బ్రాహ్మణ స్వరూపమే యైనదో (బ్రాహ్మణునివలె ప్రశస్తమైనదో), తస్మాదేవ=ఆ కారణమువలననే, రోహిణ్యామ్=రోహిణీ నక్షత్రమునందు, కార్యఃఓదనసవము చేయcదగినది (చేయవలెను). అథో=మఱియు, ఏనమ్=రోహిణీ నక్షత్రమునందు ఓదనసవ యాగమును చేయుచున్న యా యజమానుని, (అసౌ=ఈ యాగమును చేయించుచున్న యధ్వర్యుcడు,) సమానానామ్=సమానులైన యందఱిలో, వర్ష్మైవ=శ్రేష్ఠునిగానే (శిరస్థానీయునిగానే), కరోతి=చేయుచున్నాcడు.

తాత్పర్యము : ''సప్త సప్త క్రమాజ్జ్ఞేయా విప్రాద్యాఃకృత్తికాదయఃఃః

8. మంత్రము : **ఉద్యతా సూర్యేణ కార్యః । ఉద్యన్తం వా ఏతగ్ం సర్వాః ప్రజాః ప్రతినన్దన్తి, ఇతి ।**

అర్థము : ఉద్యతా సూర్యేణ సహ=ఉదయించుచున్న సూర్యునితోc గూడ, కార్యః=ఈ యోదనసవము చేయcదగినది (చేయవలెను). ఉద్యన్తమ్ ఏతం వై=ఈ యుదయించుచున్న సూర్యున్నే, సర్వాః=సర్వప్రజలు, ప్రతినన్దన్తి=అభినందించుచున్నారు.

తాత్పర్యము : సూర్యc డుదయించుచుండగా ఈ యోదనసవ యాగము ననుష్ఠించవలెను. సూర్యోదయము సర్వపురుషానంద హేతువగుటవలన ఆ సూర్యోదయమునందనుష్ఠానము ప్రశస్తము. ఇచట శ్రుతి రోహిణీ నక్షత్ర కాలమునందుc గూడ సూర్యోదయ కాలమును విధించినది.

9. మంత్రము : **దిదృక్షేణ్యో దర్శనీయో భవతి । య ఏవం వేద, ఇతి ।**

అర్థము : యః=ఏ పురుషుcడు, ఏవమ్ = ఈ పూర్వోక్త విధముగ, వేద = తెలిసికొనునో, సః = అతcడు, దిదృక్షేణ్యః=దర్శనేచ్ఛా విషయుcడైన (ఉపాస్యుcడు), దర్శనీయః=సురూపుcడు, భవతి=అగుచున్నాcడు.

తాత్పర్యము : ఈ విధముగc దెలిసికొనిన పురుషుcడు ఉపాస్యుcడు, సురూపుcడు నగును. ఇచట వేదనము ప్రశంసించబడినది.

10. మంత్రము :**బ్రహ్మవాదినో వదన్తి (4) । అవేత్యే కవభృథాꣳ ఇతి । యద్దర్భపుఞ్జీలైః పవయతి । తత్స్వదేవావైతి। తన్నావైతి, ఇతి ।**

అర్థము : అవభృథః=అవభృథము, అవేత్యꣳ =చేయcదగినదా?, న అవేత్యꣳ=చేయcదగనిదా? ఇతి=అని, బ్రహ్మవాదినః=మంత్రజ్ఞులు, వదన్తి=విచారణ చేయుచున్నారు. దర్భపుఞ్జీలైః=దర్భపుంజీలములచే, పవయతి=యజమానుని శోధన చేయవలెను. తైః శోధనే సతి=ఆ దర్భపుంజీలములచే శోధన కలుcగగా, తదేవ=ఆ యవభృథ కర్మయే, అవైతి స్విత్=అనుష్ఠితమే యగుచున్నది. తత్ న అవైతి=అనుష్ఠితము కానిది కూడ.

తాత్పర్యము : ఈ యోదనసవ యాగమందు అవభృథ మనెడి కర్మను చేయవలెనా?, చేయనక్కరలేదా? అని మంత్రజ్ఞులు విచారణ చేయుచున్నారు. మంత్రమునందలి ప్లుతి విచారార్థకము. 'అవభృథ కర్మనాచరించినచో క్రియాబాహుళ్య మేర్పడును. అనుష్ఠించనిచో శుద్ధ్యభావము సంభవించును' అని వారి యభిప్రాయము. ఈ దోషద్వయ పరిహారమునకై యీ విధముగ సమాధానమును చెప్పబడినది. - దర్భపుంజీలముచే యజమానుని శోధన చేయవలెను. ఈ విధముగc జేయుటవలన కర్మ బాహుళ్యము ఉండదు. అవభృథము చేసినట్లగును.అవభృథానుష్ఠానము చేయనట్లు కూడ నగును. దర్భపుంజీలములు-కొన్ని కాcడలతోc గూడిన దర్భల శాఖావిశేషములు.

11. మంత్రము : **త్రిభిః పవయతి । త్రయ ఇమే లోకాః । ఏభిరేవైనం లోకైః పవయతి । అథో అపాం వా ఏతత్తేజో వర్చః। యద్దర్భాః । యద్దర్భపుఞ్జీలైః పవయతి । అపామేవైనం తేజసా వర్చసా ఽభిషిఞ్చతి (5), ఇతి । భవన్త్యస్తామవరుధ్య వదన్తి దర్భా యద్దర్భపుఞ్జీలైః పవయత్యేకం చ ॥**

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమ ప్రపాఠకే నవమో ఽనువాకః ॥౯॥

అర్థము : త్రిభిః=మూఁడు దర్భపుఞ్జీలములచే, పవయతి= యజమానుని శోధన చేయవలెను. ఇమే లోకాః=ఈ లోకములు, త్రయః=త్రిసంఖ్యాకములు. ఏభిః లోకైరేవ=ఈ ముల్లోకములచేతనే, ఏనమ్=ఈ యజమానుని, పవయతి=శోధనచేసినవాఁ డగుచున్నాఁడు. అథో=మఱియు, దర్భాః యత్=దర్భ లనునవి యేవి కలవో, ఏతత్=ఇది, అపామ్=ఉదకములయొక్క, తేజః వర్చః వై=సారము, బలము కూడ. దర్భపుఞ్జీలైః=దర్భపుంజీలములచే, పవయతి యత్=శోధన చేయుచో, అపామ్=ఉదకములయొక్క, తేజసా=సారముచేతను, వర్చసైవ=వర్చస్సుచేతనే, ఏనమ్=ఈ యజమానుని, పవయతి=శోధనచేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : ఓదనసవకర్త నధ్వర్యుఁడు మూఁడు దర్భపుంజీలముచే శోధనచేయవలెను. ఈపృథివ్యాది లోకములు మూఁడు. కనుక త్రిత్వ సంఖ్యా సామ్యముచే నీ ముల్లోకములచేతనే శోధన చేసినవాఁ డగును. మఱియు దర్భలు ఉదకములయొక్క సారమే. దర్భపుంజీలములచే శోధనచేయుటచేత దర్భలు ఉదకముల సారమగుటవలన, బలహేతువు లగుటవలనను ఈ యజమానుఁడు శోధితుఁడై యభిషిక్తుఁ డగుచున్నాఁడు. ఇచట దర్భపుంజీలముల సంఖ్య విధించఁబడినది.

నవమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమప్రపాఠకే

దశమో ఽనువాకః

1. మంత్రము : **ప్రజాపతి రకామయత బహోర్భూయాన్స్యమితి । స ఏతం పఞ్చశారదీయ మపశ్యత్ । తమాహరత్।**

తేనాయజత । తతో వై స బహోర్భూయా నభవత్ । యః కామయేత బహోర్భూయాన్స్యమితి ।

స పఞ్చశారదీయేన యజేత । బహోరేవ భూయాన్భవతి, ఇతి ।

అవతారిక : నవమానువాకమునందు ఓదనసవ మభిహితమైనది. ఈ దశమానువాకమునందు పంచశారదీయ విధి చెప్పఁబడుచున్నది. పఞ్చసు శరత్సు సంవత్సరేషు అనుష్ఠేయః పఞ్చశారదీయః. అయిదు సంవత్సరములందు అనుష్ఠేయమైన యాగమని వ్యుత్పత్త్యర్థము.

అర్థము : బహోఃధన ప్రజాదులచే సమృద్ధఁడైన అన్యపురుషునికంటె, భూయాన్=అత్యంత సమృద్ధఁడను, స్యామ్=అగుదును. ఇతి=అని, ప్రజాపతిః=ప్రజాపతి, అకామయత=తలఁచెను. సః=ఆ ప్రజాపతి, ఏతం పఞ్చశారదీయమ్=ఈ పంచశారదీయ యాగమును, అపశ్యత్=తత్సాధనమునుగా కనుఁగొనెను. తమ్ ఆహరత్=ఆ పంచశారదీయ క్రతు సామగ్రిని, ఆహరత్=సంపాదించెను. తేన=ఆ సామగ్రిచే, అయజత=యాగము ననుష్ఠించెను. తతఃవై=ఆ పంచశారదీయ యాగానుష్ఠానమువలననే, సః=ఆ ప్రజాపతి, బహోఃధన ప్రజాదులచే సమృద్ధఁడైన అన్యపురుషునికంటె, భూయాన్=అత్యంత సమృద్ధఁడు, అభవత్=ఆయెను. బహోఃభూయాన్, స్యామితి=ధన ప్రజాది సమృద్ధఁడైన యితరపురుషునికంటె నత్యంత సమృద్ధఁడను కావలెనని, యఃఏపురుషుఁడు, కామయేత=కోరునో, సఃఆపురుషుఁడు, పఞ్చశారదీయేన యజేత=పంచశారదీయ యాగము ననుష్ఠించవలెను. సఃఆ పంచశారదీయ కర్త, బహోరేవ=ధన ప్రజాది సమృద్ధఁడైన యితరపురుషునికంటెను, భూయాన్=అత్యంత సమృద్ధఁడు, భవతి=అగును.

తాత్పర్యము : అర్థమునందే తాత్పర్యము వివరించఁబడినది. ఇచట పంచశారదీయ క్రతువు విధించఁబడినది.

2. మంత్రము : **మరుత్వ్తీమో వా ఏషః । మరుతో హి దేవానాం భూయిష్ఠాః (1), ఇతి ।**

అర్థము : ఏషఃఈ పంచశారదీయ యాగము, మరుత్వ్తీమఃవై=మరుత్సంజ్ఞ కల దేవగణములకు సంబంధించిన స్తోమయుక్త యజ్ఞమే, మరుతఃమరుత్తులు, (ఏతదనుష్ఠానేన=ఈ పంచశారదీయ యాగానుష్ఠానముచే,) దేవానామ్=దేవతలలో, భూయిష్ఠాఃహి=సంపన్నులు కదా!

తాత్పర్యము : మరుత్తులు పంచశారదీయానుష్ఠానము చేసి దేవతలలో సంపన్నులైరి కనుక ఈ పంచశారదీయ క్రతువు మరుత్తుల సంబంధియైన స్తోమయుక్త యాగమే. ఇచట పంచశారదీయ యాగము ప్రశంసించఁబడినది.

3. మంత్రము : **బహుర్భవతి । య ఏతేన యజతే । య ఉ చైనమేవం వేద, ఇతి ।**

అర్థము : యః=ఏ పురుషుcడు, ఏతేన యజతే=ఈ పంచశారదీయ యాగము ననుష్ఠించునో, చ=మఱియు, యః ఉ=ఏ పురుషుcడైతే, ఏనమ్=ఈ పంచశారదీయమును, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, వేద=తెలిసికొనునో, సః=ఆ యుభయవిధపురుషుcడు, బహుః భవతి=ధన ప్రజాదులచే సమృద్ధుcడగును.

తాత్పర్యము : స్పష్టము. ఇచట శ్రుతి యాగమును, వేదనమును కూడ ప్రశంసించినది.

4. మంత్రము : **పఞ్చశారదీయో భవతి । పఞ్చ వా ఋతవః సంవత్సరః । ఋతుష్వేవ సంవత్సరే ప్రతితిష్ఠతి ।**

అథో పఞ్చాక్షరా పఙ్క్తిః । పాఙ్క్తో యజ్ఞః । యజ్ఞమేవావరున్ధే, ఇతి ।

అర్థము : పఞ్చశారదీయః భవతి=పంచశారదీయ యాగము అనుష్ఠేయ మగుచున్నది. పఞ్చ ఋతవః వై=అయిదు ఋతువులే, సంవత్సరః=సంవత్సరము. తేన=ఆ పంచశారదీయానుష్ఠానముచే, అసౌ=ఈ యాగకర్త, ఋతుషు సంవత్సరే ఏవ=ఋతువులద్వారా సంవత్సరమునందే, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుc డగుచున్నాcడు. అథో=మఱియు, పఙ్క్తిః=పంక్తిచ్ఛందస్సు, పఞ్చాక్షరా=అయిదక్షరములు కలది. యజ్ఞః=యజ్ఞము, పాఙ్క్తః=పంచ ద్రవ్య సాధ్యమైనది. (అతః=ఈ కారణమువలన, అసౌ=ఈ యజమానుcడు,) యజ్ఞమేవ=యజ్ఞమునే (యజ్ఞఫలమునే), అవరున్ధే=పొందుచున్నాcడు.

తాత్పర్యము : పంచశారదీయ యాగము అయిదు సంవత్సరములందు అనుష్ఠేయ మగుచున్నది. అయిదు ఋతువులే సంవత్సరము. (హేమంత శిశిర ఋతువుల నొక్కటిగాcజేర్చి అయిదు ఋతువులొకసంవత్సరమని వేదమునందు పలుచోట్ల చెప్పcబడినది.) సంవత్సరమునకు, పంచశారదీయములోని శరత్తులకు (సంవత్సరములకుc) గల పంచత్వ సంఖ్యా సామ్యమువలన పంచశారదీయ యాగము ననుష్ఠించిన యజమానుcడు ఋతువులద్వారా సంవత్సరమునందే ప్రతిష్ఠితుc డగును. పంక్తి ఛందస్సు ఒక్కొక్క పాదమునందు అయిదేసి యక్షరములు కలది. యజ్ఞము ధానాది పంచద్రవ్యములచే సాధ్యము కనుక పాంక్తమైనది. ఈ పంచత్వ సంఖ్యా సామ్యముచే యజ్ఞకర్తపంక్తిచ్ఛందోద్వారా యజ్ఞమును (యజ్ఞఫలమును) పొందును. ఇచట శ్రుతి పంచశారదీయములోని సంవత్సరసంఖ్యను ప్రశంసించినది.

5. మంత్రము : **సప్తదశగ్ం స్తోమా నాతియన్తి । సప్తదశః ప్రజాపతిః । ప్రజాపతేరాప్త్యై (2), ఇతి ।**

భూయిష్ఠా యన్తి ద్వే చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమ ప్రపాఠకే దశమోఽనువాకః ॥౧౦॥

అర్థము : స్తోమాఃత్రివృదాది స్తోమములు, సప్తదశమ్=సప్తదశస్తోమమును, నాతియన్తి=అతిక్రమించరాదు. ప్రజాపతిఃప్రజాపతి, సప్తదశఃఆశ్రావయ ఇత్యాద్యక్షరాత్మకుc డగుటచేత, సప్తదశఃసప్తదశ స్వరూపుcడు. ఏతత్=ఈ యనతిక్రమణము, ప్రజాపతేఃప్రజాపతియొక్క, ఆప్త్యై=ప్రాప్తికై, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : త్రివృదాది స్తోమములు సప్తదశస్తోమము నతిక్రమించరాదు. ''ఉత్తమే రాలభ్య దీక్షన్తే త్రివృదగ్నిష్టోమః పఞ్చదశ ఉక్థ్యఃసప్తదశ ఉక్థ్యఃపఞ్చదశోఽగ్నిఃసప్తదశోఽతిరాత్రఃఅను సూత్రముచే సూత్రకారుc డీ యనతిక్రామమును స్పష్టీకరించెను. అనcగా-పంచశారదీయ యాగము ననుష్ఠించవలసిన యైదు సంవత్సరములలోనైదవసంవత్సరమునందుపశ్వాలంభనానంతరముపంచరాత్ర దీక్షను పొంది యాగకర్త క్రమముగ త్రివృదగ్నిష్టోమాదులైన పంచాహముల ననుష్ఠించవలెను. ఆ పంచాహములలో ఏకవింశతి త్రిణవాదులైన స్తోమములు లేవు. ఇదియే సప్తదశస్తోమానతిక్రమము. 'ఆశ్రావయ' ఇత్యాదులైన యైదు మంత్రములలో పదునేడు అక్షరములు కలవు. ప్రజాపతి యా సప్తదశాక్షరాత్మకుcడు. కనుక సప్తదశస్తోమానతిక్రమము ప్రజాపతియొక్క ప్రాప్తికగును.

దశమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమప్రపాఠకే
ఏకాదశోఽనువాకః

1. మంత్రము : **అగస్త్యో మరుద్భ్య ఉక్షణ: ప్రోక్షత్। తాన్ద్ర ఆదత్త। త ఏనం వజ్రముద్యత్యాభ్యాయన్త। తానగస్త్యశ్చేన్ద్రశ్చ కయాశుభీయేనాశమయతామ్। తాఞ్ఛాన్తానుపాహ్వయత। యత్కయాశుభీయం భవతి శాన్త్యై, ఇతి।**

అవతారిక : దశమానువాకమునందు పంచశారదీయ విధి చెప్పబడినది. ఈ యేకాదశానువాకమునందు తదీయ పశువిధి చెప్పబడుచున్నది. అందు ప్రథమమున సామవిశేషము విధించబడుచున్నది.

అర్థము : అగస్త్యః=అగస్త్య మహర్షి, మరుద్భ్యః=మరుత్తులకొఱకు, ఉక్షణః=వృషభములను, ప్రోక్షత్=ప్రోక్షించెను. తాన్=మరుత్తులచే ప్రోక్షితములైన యా పశువులను, ఇన్ద్రః=ఇంద్రుడు, ఆదత్త=అపహరించెను. (తదా=అప్పుడు,) తే=ఆ మరుత్తులు, వజ్రమ్=వజ్రమును, ఉద్యత్య=హస్తములతో ఎత్తి, అభ్యాయన్త=ఇంద్రు నభిలక్షించి, చంపుటకై వచ్చిరి. (తదానీమ్=అప్పుడు,) అగస్త్యశ్చ ఇన్ద్రశ్చ= అగస్త్యేంద్రులు, కయాశుభీయేన=కయాశుభీయ నామక సామముచే, తాన్=ఆ మరుత్తులను, అశమయతామ్=శాంతిపఁజేసిరి. శాన్తాన్ తాన్=శాంతులైన యా మరుత్తులను, ఉపాహ్వయత=తమ సమీపమునకు ఆహ్వానించిరి. (అతః=ఈ కారణమువలన, శాన్త్యై=శాంతికై, అస్మిన్=ఈ పంచశారదీయమునందు, కయాశుభీయమ్=కయాశుభీయ సామమును, భవతి యత్=గానము చేయవలసినది కావలెను.

తాత్పర్యము : అగస్త్య మహర్షి మరుత్తుల నుద్దేశించి వృషభములను ప్రోక్షించెను. ఆ పశువుల నింద్రుడపహరించెను. అప్పు డా మరుత్తులు హస్తములతో వజ్రాయుధము నెత్తి యింద్రునిఁ జంపబోయిరి. అప్పు డగస్త్యేంద్రులిద్దఱు కయాశుభీయ నామకమైన సామమును గానము చేసి యా మరుత్తులను శాంతులనుఁ జేసి వారిని తమ సమీపమున కాహ్వానించిరి. కావున శాంతికై యీ పంచశారదీయమునందు కయాశుభీయ సామమును గానము చేయవలెను. శ్రుతి యిచట సామవిశేషమును విధించినది.

తస్మాదేత ఐన్ద్రా మారుతా ఉక్షాణ: సవనీయా భవన్తి। త్రయ: ప్రథమే ఽహన్నాలభ్యన్తే। ఏవం। ద్వితీయే। ఏవం తృతీయే (1) ఏవం చతుర్థే। పఞ్చోత్తమే ఽహన్నాలభ్యన్తే। వర్ష్ఠమివ హ్యేతదహ:, ఇతి।

అర్థము : తస్మాత్=ఇంద్రునకు, మరుత్తులకును పశువిషయమున ఐకమత్యము సంపన్న మగుటవలన, ఏతే=ఈ, ఐన్ద్రాః=ఇంద్రదేవతాకములును, మారుతాః=మరుద్దేవతాకములునైన, ఉక్షాణః=వృషభములు,

సవనీయాఃయజ్ఞసంబంధులు, భవన్తికావలెను. ప్రథమే అహన్పంచశారదీయముయొక్క ప్రథమమైన అహస్సునందు, త్రయఃమూఁడు పశువులు, ఆలభ్యన్తేఆలంభనము చేయఁబడినవి కావలెను. ఏవమ్ఈ విధముగ, ద్వితీయేరెండవ అహస్సునందు, ఏవమ్, తృతీయేమూఁడవ అహస్సునందు, ఏవమ్, చతుర్థేనాల్గవ అహస్సునందు, ఉత్తమే అహన్చివరిదైన యైదవ అహస్సునందు, పఞ్చఅయిదు పశువులు, ఆలభ్యన్తేఆలంభనము చేయఁబడినవి కావలెను. ఏతత్ అహఃఈ యైదవ యహస్సు, వర్షిష్ఠమివ హిసమాప్తిదినమగుటవలన నతిశయముగ ప్రవృద్ధము వంటిది కదా!

తాత్పర్యము : ఇంద్ర మరుత్తులకు పశువిషయమున నైకమత్యము కుదురుటవలన పంచశారదీయ సవనము (యజ్ఞము) నందు ఇంద్రదేవతాకములు, మరుద్దేవతాకములునైన వృషభముల నాలంభనము చేయవలెను. ఇంద్ర మరుద్దేవతలకై యాలంభనము చేయవలెనని యర్థము. ఆ యైదు అహస్సులలో మొదటి యహస్సునందు మూఁడు పశువులను, ద్వితీయ తృతీయ చతుర్థములైన యహస్సులందుఁ గూడ మూఁడేసి పశువులను ఆలంభనము చేయవలెను. అయిదవ యహస్సు సమాప్తిదినము కనుక అది అతిశయముగ ప్రవృద్ధ మైనదివలెనుండుటచే ఆ యైదవ యహస్సునందు ఐదు పశువుల నాలంభనము చేయవలెను. ఆ యైదవ యహస్సునందు ఉదీచ్యాది దిగ్విశేషములు, అతిరాత్ర మగుటచే స్తోత్రవిశేషములు నుండును. కనుక ఆ యైదవ యహస్సునందు పశుబాహుళ్యము యుక్తము. శ్రుతి యిచట పశువులను విధించినది.

3. మంత్రము : **వర్షిష్ఠఃసమానానాంభవతి । యఏతేనయజతే । యఉచైనమేవంవేద, ఇతి ।**

అర్థము : యఃఏ పురుషుఁడు, ఏతేన యజతేఈ పంచశారదీయము ననుష్ఠించునో, చమఱియు, యఃఉఏ పురుషుఁడైతే, ఏనమ్ఈ యాగమును, ఏవమ్ఈ పూర్వోక్త విధముగ, వేదతెలిసికొనునో, సఃఆ యుభయవిధ పురుషుఁడు, సమానానామ్సమానులలో, వర్షిష్ఠఃభవతిగుణములచే నతిశయముగ ప్రవృద్ధుఁడగును.

తాత్పర్యము : ఈ పంచశారదీయ యాగము ననుష్ఠించిన పురుషుఁడును, దీనిని ఈ పూర్వోక్త విధముగ తెలిసికొనిన పురుషుఁడును సమానులలో గుణములలో నతిశయముగ ప్రవృద్ధుఁడగును. ఇచట శ్రుతి యజనవేదనములను ప్రశంసించినది.

4. మంత్రము : **స్వారాజ్యంవాఏషయజ్ఞఃఏతేనవాఏకయావాకాన్దమఃస్వారాజ్యమగచ్ఛత్, ఇతి ।**

అర్థము : ఏషఃఈ పంచశారదీయ రూపమైన, యజ్ఞఃయజ్ఞము, స్వారాజ్యంవైస్వారాజ్య రూపమే. ఏతేనవైఈ పంచశారదీయ యాగముచేతనే, ఏకయావాఒక వాహనముచేఁ బోవునట్టి, కాన్దమఃకాందమ నామకుఁడైన ఋషి, స్వారాజ్యమ్స్వర్గరాజ్యమును, అగచ్ఛత్పొందెను.

తాత్పర్యము : ఈ పంచశారదీయ యజ్ఞము స్వారాజ్య ప్రాప్తి హేతువగుటవలన స్వారాజ్యరూపమే. ఒక్క రథముచేతనే ప్రయాణము చేయునట్టి కాందమ నామకుఁడైన ఋషి పూర్వ మీ పంచశారదీయ యాగానుష్ఠానముచేతనే స్వర్గరాజ్యమును పొందెను. ఇచట శ్రుతి పంచశారదీయమును ప్రశంసించినది.

5. మంత్రము : **స్వారాజ్యం గచ్ఛతి । య ఏతేన యజతే (2) । య ఉ చైనమేవం వేద, ఇతి ।**

అర్థము : యః, ఏతేన యజతే, చ,యః ఉ, ఏనమ్, వేద. (ఈ పదముల కర్థము పూర్వోక్తమే.) సః=ఆ యుభయవిధ పురుషుఁడు, స్వారాజ్యమ్=స్వర్గరాజ్యమును, గచ్ఛతి=పొందును.

తాత్పర్యము : ఈ యాగము ననుష్ఠించిన యతఁడు, ఈ యాగము నీ విధముగఁ దెలిసికొనిన యతఁడును స్వర్గరాజ్యమును పొందుదురు. ఇచట శ్రుతి యాగమును, యాగవేదనమును ప్రశంసించినది.

6. మంత్రము : **మారుతో వా ఏష స్తోమః । ఏతేన వై మరుతో దేవానాం భూయిష్ఠా అభవన్ । భూయిష్ఠః సమానానాం భవతి । య ఏతేన యజతే । య ఉ చైనమేవం వేద, ఇతి ।**

అర్థము : ఏతేన వై=ఈ పంచశారదీయ యాగముచేతనే, మరుతః=మరుత్తులు, దేవానామ్=దేవతలలో, భూయిష్ఠాః=అతిశయముగ నధికులు, అభవన్=అయిరి. అతః వై=ఈ కారణమువలననే, ఏషః స్తోమః=త్రివృత్పంచదశ సప్తదశ స్తోమయుక్తమైన యీ యాగము, మారుతః=మరుద్దేవతాకము. యః, ఏతేన యజతే, చ, యః ఉ, ఏనమ్, వేద. (అర్థము పూర్వోక్తమే.)సః=ఆ యుభయవిధ పురుషుఁడు, సమానానామ్=సమానులలో, భూయిష్ఠః=అత్యంత బహుళుఁడు, భవతి=అగుచున్నాఁడు.

తాత్పర్యము : మరుత్తు లీపంచశారదీయ యాగానుష్ఠానముచేతనే దేవతలలో నతిశయముగ నధికు లైరి. ఈ కారణమువలననే త్రివృత్పంచదశ సప్తదశ స్తోమ యుక్తమైన యీ పంచశారదీయ యాగము మరుద్దేవతాకము. శేషము సులభము. ఇచట శ్రుతి పశు దేవతారూప మరుత్సంబంధముచే క్రతువును ప్రశంసించినది.

7. మంత్రము : **పఞ్చశారదీయో వా ఏష యజ్ఞః । ఆపఞ్చమా త్పురుషాదన్నమత్తి । య ఏతేన యజతే । య ఉ చైనమేవం వేద, ఇతి ।**

అర్థము : ఏషః యజ్ఞః=ఈ యజ్ఞము, పఞ్చశారదీయః వై=అయిదు సంవత్సరములందే అనుష్ఠేయము. యః, ఏతేన యజతే, చ,యః ఉ, ఏనమ్, ఏవమ్, వేద. సః, (అర్థము పూర్వ ముక్తము.)ఆపఞ్చమాత్ పురుషాత్=పుత్ర పౌత్రాదులద్వారా తననుండి అయిదవ పురుషుని పర్యంతము, అన్నమ్ అత్తి=అన్నమును తినును.

తాత్పర్యము : ఈ యజ్ఞము అయిదు దినములలో అనుష్ఠించఁదగిన యజ్ఞము. కనుక ఈ యాగము ననుష్ఠించిన పురుషుఁడును, ఈ యాగము నీవిధముగఁ దెలిసికొనిన పురుషుఁడును తమనుండి పుత్ర పౌత్రాదులద్వారా యైదవ పురుషునివఱకుఁ గల సర్వులకు అన్నసమృద్ధి కలుగును. ఇచట శ్రుతి అయిదు సంవత్సరములందలి యనుష్ఠానమును ప్రశంసించినది.

8. మంత్రము : **సప్తదశగ్ం స్తోమా నాతియన్తి । సప్తదశః ప్రజాపతిః । ప్రజాపతేరేవ నైతి (3), ఇతి ।**

తృతీయే గచ్ఛతి య ఏతేన యజతే కత్తి య ఏతేన యజతే య ఉ చైనమేవం వేద త్రీణి చ ॥

అగస్త్యః స్వారాజ్యం మారుతః పఞ్చశారదీయో వా ఏష యజ్ఞః సప్తదశః ప్రజాపతేరేవ నైతి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమ ప్రపాఠకే ఏకాదశోఽనువాకః ॥౧౧ ॥

అర్థము : ఈ మంత్రము దశమానువాకాంతమున వ్యాఖ్యానించఁబడినది. ప్రజాపతేః నైతి = ప్రజాపతి సమీపమునుండి యతిక్రమించఁడు. ఈ యర్థము మాత్రము భిన్నమైనది.

ఏకాదశానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమప్రపాఠకే

ద్వాదశోఽనువాకః

1. మంత్రము : **అస్యాజరాసో దమా మరిత్రాః । అర్చద్ధూమాసో అగ్నయః పావకాః । శ్విచీచయః శ్వాత్రాసో భురణ్యవః।**

వనర్షదో వాయవో న సోమాః, ఇతి ।

అవతారిక: ఏకాదశానువాకమునందు పంచశారదీయమునందలి పశువులభిహితములైనవి. ఈ ద్వాదశానువాకమునందు అగ్నిష్టుత్ అను క్రతువునందలి గ్రహములకు గ్రహకాలమునందలి పురోరుక్కులు చెప్పబడుచున్నవి.

అర్థము : అస్య=ఈ యజమానునియొక్క దమాః=యజ్ఞగ్రహములు, అజరాసః=వినాశ రహితములు, మరిత్రాః=సంజ్ఞపనము చేయబడుచున్న పశువులు కలవియు (మాటిమాటికి ఆలభ్యమాన పశువులు కలవియు),అర్చద్ధూమాసః=పూజింపదగిన ధూమములు కలవియు, అగ్నయః=అగ్నులు కలవియు, పావకాః=శోధకములు, శ్విచీచయః=వృద్ధిని పొందుచున్నవియు, (ప్రతిదినమనుష్ఠానవృద్ధి యుక్తములని యర్థము.)శ్వాత్రాసః=శ్వేతములు, (నిర్మలములని యర్థము.)భురణ్యవః=భరణ కుశలములు, (ఫలసంపాదకములని యర్థము.) వనర్షదః=వనీయ ఫలప్రాప్తి హేతువులు, వాయవః న=వాయు సదృశములు, (నిరంతర యజ్ఞప్రవృత్తి యుక్తము లని యర్థము.) సోమాః=సోమయాగ యుక్తములునై, సన్తు=ఉండుగాక. వనీయము=కోరదగినది.

తాత్పర్యము : ఈ యగ్నిష్టుద్యజ్ఞకర్తయొక్క యజ్ఞగ్రహములు అజరాస ఇత్యాది విశేషణ విశిష్టములై యుండుగాక. ఇది ఐంద్రవాయవగ్రహముయొక్క ప్రథమ పురోరుక్కు.

2. మంత్రము : **యజా నో మిత్రావరుణా । యజా దేవాగ్ం ఋతం బృహత్ । అగ్నే యక్షి స్వం దమమ్, ఇతి ।**

అర్థము : హే గ్రహ!=ఓ గ్రహమా!, నః=మాకొఱకు, మిత్రావరుణా (ణౌ)=మిత్రావరుణ దేవతలను, యజా (జ)=పూజించుము. దేవాన్ యజ=తద్ద్వారా సర్వదేవతలను పూజించుము. ఋతమ్=యజ్ఞరూపమైన యీ కర్మ, బృహత్=ప్రౌఢమై, వర్తతే=ఉంటున్నది. హే అగ్నే!=ఓ యగ్నీ! స్వం దమమ్=స్వకీయ గ్రహమును, యక్షి=పూజించుము (కర్మనిష్పాదనముచే నలంకరించుము).

తాత్పర్యము : ఓ యజ్ఞగ్రహమా! మాకొఱకు మిత్రావరుణ దేవతలను పూజించుము. తద్ద్వారా సర్వదేవతలను పూజించుము. యజ్ఞరూపమైన యీ కర్మ ప్రౌఢమైనది. ఈ కారణమువలన ఓ యగ్నీ! స్వకీయ గ్రహమును పూజించుము. అనగా కర్మనిష్పాదనముచే నలంకరించుమని యర్థము. ఇది మైత్రావరుణ గ్రహముయొక్క పురోరుక్కు.

3. మంత్రము : **అశ్వినా పిబతగ్ం సుతమ్ । దీద్యగ్నీ శుచివ్రతా । ఋతునా యజ్ఞవాహసా (1), ఇతి ।**

అర్థము : హే అశ్వినా!=ఓ యశ్వినీదేవతలారా! యువామ్=మీరు, సుతమ్=అభిషుతమైన సోమమును, పిబతమ్=త్రాగుడు. యువామ్=మీరు, దీద్యగ్నీ=దీపించుచున్న యగ్నితోగూడినవారు. శుచివ్రతా=

శుద్ధకర్మయుక్తులు. తథా=ఆ విధముగ, యజ్ఞవాహసా=యజ్ఞనిర్వాహకులు. ఋతునా=యజ్ఞోచిత కాలవిశేషముతో, (యుక్తౌ=కూడినవారు).

తాత్పర్యము : ఓ యశ్వినీ దేవతలారా! దీద్యగ్నిత్వాది విశేషణ విశిష్టులైన మీరు అభిషుతమైన సోమమును త్రాగుఁడు. ఇది ఆశ్వినగ్రహముయొక్క పురోరుక్కు.

4. మంత్రము : द्वे विरूपे चरतः स्वर्थे। अन्या कन्या वत्समुपधापयेते। हरिरन्यस्या भवति स्वधावान्। शुक्रो अन्यस्यां ददृशे सुवर्चाः, इति।

అర్థము : ద్వే=అహస్సు, రాత్రియు ననెడి ఇద్దఱు, విరూపే=శుక్ల కృష్ణ భేదముచే విషమరూపులై, స్వర్థే=స్వప్రయోజనమునందు, చరతః=సంచరించుచున్నారు. అన్యా అన్యా=వారిలో ఒక్కొక్కరు వేఱువేఱుగానే, వత్సమ్=వత్ససదృశుఁడైన స్వసోచిత దేవుని, ఉపధాపయేతే=స్తనపానముచేతనువలె సంతోషపెట్టుచున్నారు. అస్యామ్=వారిలో నితర రాత్రిరూపయైన తల్లియందు, హరిః=వత్స స్థానీయుఁడైన హరణశీలుఁడైన యగ్ని, స్వధావాన్=అన్నవంతుఁడు, భవతి=అగుచున్నాఁడు. అన్యస్యామ్=వారిలో నితరయైన యహస్సంజ్ఞికయగు తల్లియందు, శుక్రః=శుభ్రుఁడును, సువర్చాః=శోభన దీప్తి కల వత్స స్థానీయుఁడైన యాదిత్యుఁడు, స్వధావాన్=అన్నవంతుఁడై, దదృశే=కనఁబడుచున్నాఁడు. ఇటువంటి సూర్యాగ్నిరూపమైనది ఈ శుక్రగ్రహమని యర్థము.

తాత్పర్యము : శుక్రగ్రహము సూర్యాగ్ని రూపమైనది. ఆ సూర్యాగ్నులలోసూర్యునకు అహస్సు తల్లి. అగ్నికిరాత్రి తల్లి. ఆ తల్లులిద్దఱు విషమరూపులు. అనఁగా రాత్రి కృష్ణ వర్ణము కలది. అహస్సు శుక్ల వర్ణము కలది. ఆ రేవగలు స్వ ప్రయోజనమునందు సంచరించుచుందురు. వారిలో ఒక్కొక్కరు వేఱువేఱుగానే వత్సస్థానీయుఁడైన స్వసోచిత దేవుని స్తనపానముచేత సంతోషపెట్టుచున్నవిధముగ సంతోషపెట్టుచున్నారు. వారిలో రాత్రిరూపయైన తల్లియందు వత్సస్థానీయుఁడైన హరణశీలుఁడగు నగ్ని యన్నవంతుఁడై యున్నాఁడు. అహస్సంజ్ఞికయైన తల్లియందు శుభ్రుఁడు, శోభనదీప్తుఁడునగు వత్సస్థానీయుఁడగు నాదిత్యుఁడు అన్నవంతుఁడై కనఁబడుచున్నాఁడు. అందువలన అగ్నిహోత్రబ్రాహ్మణమునందు ''తస్మాదగ్నయే సాయం హూయతే సూర్యాయ ప్రాతః'' అని యామ్నాతమైనది. ఇచట సూర్యాగ్నులు బాలురుగాను, రేవగలు తల్లులుగాను, వర్ణన చేయఁబడినది. ఇటువంటి సూర్యాగ్నిరూపమే శుక్రగ్రహమని యర్థము. ఇది శుక్రగ్రహముయొక్క పురోరుక్కు.

5. మంత్రము : पूर्वापरं चरतो माययैतौ। शिशू क्रीडन्तौ परियातो अध्वरम्। विश्वान्यन्यो भुवना कभिचष्टे। ऋतूननो विदधज्जायते पुनः, इति।

అర్థము : ఏతౌ=ఈ సూర్యచంద్రుల రూపులైన శిశూ=మాతృస్థానీయయైన దివియొక్క బాలకులు, మాయయా=పరమేశ్వర సంబంధినియైన మాయచేత, పూర్వాపరమ్=పూర్వభాగమును, అపరభాగమును

చరతః=సంచరించుచున్నారు. తౌ=ఆ శిశువులైన సూర్యచంద్రులు, క్రీడన్తౌ=స్వకీయ లీలచే క్రీడించుచున్నవారై, అధ్వరమ్=మా యధ్వరమును, పరియాతః=పొందుచున్నారు. అన్యః=వారిలో నన్యుడైన (ఒకడైన)సూర్యుడు, విశ్వా(ని) భువనా(ని)=సర్వలోకములను, అభిచష్టే=అంతటను ప్రకాశింపజేయుచున్నాడు. అన్యః=ఇతరుడైన చంద్రుడు, ఋతూన్=వసంతాదులైన ఋతువులను, విదధత్=నిష్పాదింపజేయుచు, పునః జాయతే=ఆ యా శుక్ల ప్రతిపత్తునందు మాటిమాటికి పుట్టుచున్నాడు. ఇటువంటి చంద్రరూపము మంథిగ్రహము.

తాత్పర్యము : పూర్వము చెప్పబడిన యీ సూర్యచంద్రులు మాతృస్థానీయయైన దివికి శిశువులై పరమేశ్వరసంబంధినియైన మాయచే పూర్వభాగము, నపరభాగము నంతటను సంచరించుచున్నారు. ఉదయముకొఱకు పూర్వభాగము, అస్తమయముకొఱకు పశ్చిమభాగమునని యర్థము. ఇటువంటి సంచారమునందు పారమేశ్వరియైన మాయయే సాధనము. పరమేశ్వర సంబంధినియైన యా శక్తి (మాయ) సూర్యచంద్రులను నిర్మించి స్వ స్వ వ్యాపారమునందు స్థాపించినది. ఆ శిశువులు స్వకీయ లీలచే క్రీడించుచున్నవారై మా యధ్వరమును పొందుచున్నారు. వారిలో నొక్కడైన సూర్యుడు సర్వలోకములను ప్రకాశింపజేయుచున్నాడు. మఱియొకడైన చంద్రుడు వసంతాది ఋతువులను కలుగజేయుచు నా యా శుక్లప్రతిపత్తునందు మాటిమాటికి పుట్టుచున్నాడు. ఈ మంథిగ్రహ మిటువంటి చంద్రరూపమే. ఈ విధముగనే శ్రుతియందు ''అసౌ వా ఆదిత్యః శుక్రశ్చన్ద్రమా మన్థీ''. 'ఈ సూర్యుడే శుక్రగ్రహము, చంద్రుడు మంథిగ్రహము' అని యామ్నాతమైనది. ఇది మంథిగ్రహముయొక్క పురోరుక్కు.

6. మంత్రము : త్రీణి శతా త్రిషహస్రాణ్యగ్నిమ్ । త్రిగ్ంశచ్చ దేవా నవ చాసపర్యన్ (2) । ఔక్షన్ఘృతై రాస్తృణన్బర్హిరగ్నౌ

ఆదిద్ధోతారం న్యషాదయన్త, ఇతి ।

అర్థము : త్రీణి శతా(ని)=మూడు వందలు, త్రీషహస్రాణి=మూడు సహస్రములు, త్రింశత్ నవ చ=ముప్పది తొమ్మిదులునైన, దేవాః=దేవతలు, అగ్నిమ్=అగ్నిని, అసపర్యన్=పూజించిరి. ఘృతైః=ఆజ్యములచే, ఔక్షన్=ఉపరిభాగమున తడిపిరి. (హోమము చేసిరని యర్థము). అగ్నౌ=ఈ యగ్నికొఱకు, బర్హిః ఆస్తృణన్=వేదియందు బర్హిస్సు నంతటను పఱచిరి. ఆదిత్=తదనంతరమే, హోతారమ్=హోతనుగా, న్యషాదయన్త=కూర్చుండజేసిరి.

తాత్పర్యము : మూడు వందలు, మూడు సహస్రములు, ముప్పది తొమ్మిదులునైన దేవతలగ్నిని పూజించిరి. ఏ విధముగ నా దేవతలు పూజించిరి? అనగా-ఆ దేవత లాజ్యములచే నగ్నిని ఉపరిభాగమున తడిపిరి. ఆజ్యముచే హోమము చేసిరని యర్థము. ఈ యగ్నికొఱకు వేదియందతటను బర్హిస్సును (దర్భలను) పఱచిరి. తదనంతరమే యీ యగ్నిని హోతనుగా నంగీకరించి కూర్చుండజేసిరి. హవిర్భుక్కులైన ముఖ్య దేవతలు ముప్పదిముగ్గురే కాని యిచటఁ జెప్పబడిన దేవతలు లీలావిగ్రహులైన దేవతలతోఁ గూడఁ జేర్చి చెప్పబడినారు. ఈ యర్థము వాజసనేయ సాకల్యబ్రాహ్మణమునందు ''మహిమాన ఏవైషాం యే తే త్రయస్త్రింశత్త్వవ దేవాః'' అని చెప్పబడినది. ఇది ఆగ్రయణగ్రహముయొక్క పురోరుక్కు.

7. మంత్రము : **అగ్నినా ऽగ్నిః సమిధ్యతే । కవిర్గృహపతిర్యువా । హవ్యవాడ్జుహ్వాస్యః, ఇతి ।**

అర్థము : కవిః=హవన ప్రకారమును తెలిసినవాఁడును, గృహపతిః=యజ్ఞగృహస్వామియు, యువా=నిత్య తరుణుఁడును, హవ్యవాట్=దేవతలకై హవిస్సును వహించువాఁడును, జుహ్వాస్యః=జుహువే ముఖముగాఁ గలవాఁడునగు, అగ్నిః=ఆహుత్యాధారుఁడైన అగ్ని, అగ్నినా=ఇంద్రసహిత గ్రహదేవతారూపాగ్నిచే, సమిధ్యతే=బాగుగ దీపించుచున్నాఁడు.

తాత్పర్యము : కవిరిత్యాది విశేషణ విశిష్టుఁడైన ఆహుత్యాధారాగ్ని ఇంద్రసహిత గ్రహరూపాగ్నిచే బాగుగ దీపించుచున్నాఁడు. జుహ్వాస్యుఁ డనగా- జుహువునందలి హవిస్సును భక్షించువాఁడు కనుక అగ్నికి జుహువు ముఖముగాఁ వర్ణించఁబడినది. ఇది ఐంద్రాగ్నగ్రహముయొక్క పురోరుక్కు.

8. మంత్రము : **అగ్నిర్దేవానాం జఠరమ్ । పూతదక్షః కవిక్రతుః । దేవో దేవేభి రాగమత్, ఇతి ।**

అర్థము : దేవానామ్=దేవతలకు, జఠరమ్=జఠర (ఉదర)స్థానీయుఁడును, పూతదక్షః=శుద్ధుఁడు, కర్మనిష్పాదన కుశలుఁడును, కవిక్రతుః=విద్వాంసులైన దేవతల యాగము కలవాఁడునగు, అగ్నిః దేవః=అగ్నిదేవుఁడు, దేవేభిః(దేవైః)=ఇతరదేవతలతోఁ గూడ, ఆగమత్=ఈ కర్మయందు వచ్చుఁగాక.

తాత్పర్యము : అగ్నిదేవుఁడు ఇతరదేవతలతోఁ గూడ నీ కర్మయందు వచ్చుఁగాక. ఈ యగ్నియే దేవతలకు ఉదర స్థానీయుఁడు. శుద్ధుఁడు, కర్మనిష్పాదన కుశలుఁడును. విద్వాంసులైన దేవతల సంబంధియైన యాగము కలవాఁడు. ఇది వైశ్వదేవగ్రహమునకు పురోరుక్కు.

9. మంత్రము : **అగ్నిశ్రియో మరుతో విశ్వకృష్టయః ।ఆత్వేషముగ్రమవ ఈమహే వయమ్ (3) ।తే స్వామినో రుద్రియా వర్షనిర్ణిజః ।సింహా న హేషక్రతవః సుదానవః, ఇతి ।**

అర్థము : మరుతః=మరుత్తులు, అగ్నిశ్రియః=అగ్నిని సేవించువారు, విశ్వకృష్టయః=సర్వమనుష్యులు కలవారు. త్వేషమ్=దీప్తిమంతము, ఉగ్రమ్=విరోధులకు భయంకరమునగు, తాదృశానామ్=అటువంటి మరుత్తులయొక్క అవః=రక్షణమును, ఆ=అంతటను, వయమ్=మేము, ఈమహే=పొందుచున్నాము. తే=ఆ మరుత్తులు (వాయువిశేషములు), స్వామినః=వృష్టిసమయమునందు స్వాన (గర్జన)యుక్తులు. రుద్రియాః=వైద్యుతాగ్ని యుక్తులు. వర్షనిర్ణిజః=భూమిని శోధించువారు. సింహాః న=సింహములవలె, హేషక్రతవః=శబ్దకారులు. ఉత్సాహముచే సింహనాదము చేయువారని యర్థము. సుదానవః=శోభన ఫలమునకు దాతలు.

తాత్పర్యము : మరుత్తులు హవిస్సును స్వీకరించుటకై యగ్ని నాశ్రయించుదురు కనక అగ్నిశ్రియులు. సర్వమనుష్యులచే పూజింపబడుచున్నారు కనుక విశ్వకృష్టులు. అటువంటి మరుత్తుల రక్షణమును అంతటను మేము పొందుచున్నాము. ఆ రక్షణము దీప్తిమంతము. అనఁగా దీప్తిచే విరోధియైన తమస్సు నశించుచున్నదో, ఈ విధముగనే తదీయ రక్షణ జన్యమైన తేజస్సుచే మా విరోధులు నశింతురని యర్థము. విరోధులకు

భయంకరమైనది. ఆ మరుత్తులు వృష్టిసమయమునందు స్వానము (గర్జనము/కలిగియుండును. రుద్రుఁ=వైద్యుతాగ్ని. 'రుద్రో వా ఏష యదగ్నిఁ' అను శ్రుతి యగ్ని రూపుఁడని చెప్పినది. కనుక మరుత్తులు వైద్యుతాగ్నియుక్తములు. భూమిని శోధించువారు. సింహములవలె నుత్సాహముచే సింహనాదము చేయువారు. శోభన ఫల దాతలు. మరుత్వతీయ గ్రహముల సంబంధములైన మూఁడు పురోరుక్కులలో నిది ప్రథమము.

10. మంత్రము :**యదుత్తమే మరుతో మధ్యమే వా । యద్వావమే సుభగాసో దివిష్టాఃతతో నో రుద్రా ఉత వా కన్వస్య।**

అగ్నే విత్తాద్ధవిషో యద్యజామఃఇతి ।

అర్థము : హే మరుతఃఓ మరుత్తులారా!, యూయమ్=మీరు, యత్ ఉత్తమే స్థితాఏ యుత్తమ స్థానమునందు ఉన్నవారో, యది వా మధ్యమే స్థితాఃలేక మధ్యమ స్థానమునందు ఉన్నవారో, యద్వా అవమే స్థితాఃలేదా అత్యంత నికృష్ట స్థానమునందు ఉన్నవారో, అథవా=లేదా, సుభగాసఃసౌభాగ్య యుక్తులై, దివిష్ఠాఃద్యులోకమునందు ఉన్నవారో, హే రుద్రాఃదుఃఖమును తొలఁగించునట్టి యో మరుత్తులారా!, తతఃఆ ద్యుస్థానము నుండి, ఉత వా=లేదా, అన్యస్మాత్=ఇతర స్థానమునుండి, నఃమమ్ము, అనుగచ్ఛత=అనుసరించుఁడు. హే అగ్నేఓ యగ్నీ!, యత్=ఏ హవిస్సును, యజామఃయజించుచున్నామో, అస్య హవిషఃఈ హవిస్సుయొక్క సారమ్=సారమును, విత్తాత్=తెలిసికొనుము.

తాత్పర్యము : ఓ మరుత్తులారా! మీరు ఉత్తమ మధ్యమావమ స్థానములలో ఏ స్థానమునందున్నారో, లేదా, సౌభాగ్యయుక్తులై ద్యులోకమునందున్నారో, దుఃఖమును పోగొట్టునట్టి యో మరుత్తులారా! ఆ స్థానమునుండి మమ్ము అనుసరించుఁడు. ఓ యగ్నీ! మేము యజించుచున్న హవిస్సు యొక్క సారమును తెలిసికొనుము. ఇది ద్వితీయ పురోరుక్కు.

11. మంత్రము :**ఈడే అగ్నిగ్ం స్వవసం నమోభిఃఇహప్రసప్తో విచయత్కృతం నఃరథైరివ ప్రభరే వాజయద్భిఃప్రదక్షిణిన్మరుతాగ్ం స్తోమమృధ్యామ్, (4), ఇతి ।**

అర్థము : స్వవసమ్=సుష్ఠుగ రక్షకుఁడగు, అగ్నిమ్=అగ్నిని, నమోభిఃనమస్కారములచే, ఈడే=స్తుతించుచున్నాను. సఃఆ యగ్ని, ఇహ=ఈ కర్మయందు, ప్రసప్తఃప్రకర్షముగ వచ్చినవాఁ డగుచు, నఃకృతమ్=మాయొక్క (మేము చేసిన)కర్మను, విచయత్=విశేషముగ కూర్చుగాక. వాజయద్భిఃఅన్నమును కోరుచున్న ఋత్విజులతో, (సహితఃఅహమ్=కూడియుండిన నేను,)రథైరివ=రథములచేతవలె, ప్రభరే=ప్రకర్షముగ హవిస్సులను భరించుచున్నాను. ప్రదక్షిణిత్=భక్తితో ప్రదక్షిణము చేయుచు, అహమ్=నేను, మరుతామ్=మరుత్తులయొక్క, స్తోమమ్=స్తోత్రయుక్త యజ్ఞమును, ఋధ్యామ్=సమృద్ధము చేయుదును.

తాత్పర్యము : సుష్ఠుగ రక్షకుఁడైన యగ్నిని నమస్కారములచే మేము స్తుతించుచున్నాను. ఆ యగ్ని యీ కర్మయందు ప్రకర్షముగవచ్చి మేము చేసిన కర్మను విశేషముగ సమకూర్చుఁగాక. అన్నమును కోరుచున్న ఋత్విజులతోఁ గూడిన నేను రథములచే యుద్ధసాధనములను గొనిపోవువిధముగ హవిస్సులను ప్రకర్షముగ

భరించుచున్నాను. భక్తితో ప్రదక్షిణము చేయుచు నేను మరుత్తులయొక్క స్తోత్రయుక్తమైన యజ్ఞమును సమృద్ధము చేయుదును. ఇది తృతీయ పురోరుక్కు.

12. మంత్రము : **శ్రుధి శ్రుత్కర్ణ వహ్నిభిః । దేవైరగ్నే సయావభిః । ఆసీదన్తు బర్హిషి మిత్రో వరుణో అర్యమా ।**

ప్రాతర్యావాణో అధ్వరమ్, ఇతి ।

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, శ్రుత్కర్ణ! (శుణ్వత్కర్ణ!)=విజ్ఞాపన చేయcబడిన విషయమును వినువాcడా!, వహ్నిభిః=హవిస్సులను వహించువారును, సయావభిః=గమనశీల యుక్తులునగు, దేవైః సహ=దేవతలతోc గూడ, త్వమ్=నీవు, శ్రుధి=మేము విజ్ఞాపన చేసిన విషయమును వినుము. అధ్వరమ్=యజ్ఞమును, ప్రాతర్యావాణః=ప్రాతఃకాలమున వెళ్లువారగు, మిత్రః వరుణః అర్యమా=మిత్ర వరుణార్యమ దేవతలు, బర్హిషి=మా యజ్ఞమునందు, ఆసీదన్తు=వచ్చియుందురుగాక.

తాత్పర్యము : విన్నవింపదగిన విషయమును వినునట్టి ఓ యగ్నీ! హవిస్సులను వహించువారును, గమనశీల యుక్తులునగు దేవతలతోc గూడ నీవు మేము విన్నవించినదానిని వినుము. యజ్ఞమును గూర్చి ప్రాతఃకాలమున వెళ్ళునట్టి మిత్ర వరుణార్యమ దేవతలు మా యజ్ఞమునందు వచ్చి యుందురు గాక. ఇది మాహేంద్రగ్రహముయొక్క పురోరుక్కు.

13. మంత్రము : **విశ్వేషా మదితి ర్యజ్ఞియానామ్ । విశ్వేషా మతిథి ర్మానుషాణామ్ । అగ్నిర్దేవానామవ ఆవృణానః ।**

సుమృడీకో భవతు విశ్వవేదాః, ఇతి ।

అర్థము : యజ్ఞియానామ్=యజ్ఞయోగ్యులైన, విశ్వేషామ్=సర్వఋత్విజులకు, అదితిః=అఖండయితయు, విశ్వేషాం మానుషాణామ్=సర్వమానవులకు, అతిథిః=పూజనీయుcడును, దేవానామ్=సర్వదేవతలలో, అవః=మా రక్షణమును, ఆవృణానః=అంతటను కోరుచున్నవాcడు, విశ్వవేదాః=సర్వమును తెలిసినవాcడునగు, అగ్నిః=ఈ యగ్ని, సుమృడీకః=సుఖహేతువు, భవతు=అగుcగాక.

తాత్పర్యము : ఈ చెప్పcబడిన విశేషణములతోc గూడిన యీ యగ్ని సుఖహేతు వగుcగాక. అగ్నివిశేషణము లన్నియు అర్థమందు వివరించcబడినవి. ఆదిత్యగ్రహమునకుc గల మూcడు పురోరుక్కులలో నిది ప్రథమము.

14. మంత్రము : **త్వే అగ్నే సుమతిం భిక్షమాణాః (5) । దివి శ్రవో దధిరే యజ్ఞియాసః । నక్తా చ చక్రురుషసా విరూపే।**

కృష్ణం చ వర్ణమరుణం చ సంధుః, ఇతి ।

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, యజ్ఞియాసః=యజ్ఞార్హులైన ఋత్విగ్యజమానులు, త్వే=నీయందు, సుమతిమ్=శోభన బుద్ధిని, భిక్షమాణాః=యాచించుచున్నవారై, దివి=ద్యులోకమునందు, శ్రవః=కీర్తిని,

దధిరే=సంపాదించిరి. ఉషసా=ఉషఃకాలముతోc గూడ, నక్తా=రాత్రిని, చ=మఱియు అహస్సును, విరూపే=విలక్షణ యుక్తములనుగా, చక్రుః=చేసిరి. కృష్ణం వర్ణం చ=రాత్రికి కృష్ణరూపమును, అరుణం వర్ణం చ=ఉషస్సునకు రక్తవర్ణమును, (చకార ద్వయముచేత)అహస్సునకు శుక్లరూపమును, సంధుఃసంపాదించిరి.

తాత్పర్యము : ఓ యగ్నీ! యజ్ఞార్హులైన ఋత్విగ్యజమానులు నీయందు శోభనబుద్ధిని, త్వత్సేవాపరులై యాచించినవారై, ద్యులోకమునందు కీర్తిని సంపాదించిరి. నిన్ను సేవించి దేవతలందు కీర్తిని సంపాదించిరని యర్థము. ఉషఃకాలముతోc గూడ రాత్రిని, అహస్సును గూడ విలక్షణ రూపము కలవిగాc జేసిరి. విరూపత్వ మెట్లనcగా - రాత్రికి కృష్ణరూపమును, ఉషస్సునకు రక్తరూపమును, అహస్సునకు శుక్లరూపమును సంపాదించిరి. మంత్రమున అహన్ పదము, శుక్లపదము లేకున్నను చకార ద్వయముచే ఈ యర్థము చెప్పcబడినది. యజ్ఞానుష్ఠానము ద్వారా యజమానులు కాని, యజ్ఞముచే సంతుష్టులైన దేవతలు కాని అటువంటి రూపమును చేసిరని యర్థము. ఇది ద్వితీయ పురోరుక్కు.

15. మంత్రము :త్వామగ్న ఆదిత్యాస ఆస్యమ్। త్వాం జిహ్వాగ్ం శుచయశ్చక్రిరే కవే। త్వాగ్ం రాతిషాచో అధ్వరేషు సశ్చిరే।త్వే దేవా హవిరదన్త్యాహుతమ్, ఇతి।

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, ఆదిత్యాసఃఆదిత్యులు, త్వామ్=నిన్ను, ఆస్యమ్=ముఖమునుగా, చక్రిరే=చేసికొనిరి. హే కవే! అగ్నే!=విద్వాంసుcడవైన ఓ యగ్నీ!, శుచయఃఅన్యేఽపి దేవాఃశుద్ధులైన యితర దేవతలు కూడ, త్వామ్=నిన్ను, జిహ్వామ్=నాలుకనుగా, చక్రిరే=చేసికొనిరి. రాతిషాచఃఫలప్రాప్తికాములైన, (యజమానాఃయజమానులు,)త్వామ్=నిన్ను, అధ్వరేషుయాగములందు, సశ్చిరేఫలదానమునకై పొందిరి. దేవాఃసర్వదేవతలు, త్వేనీయందు, ఆహుతమ్=అంతటను హుతమైన, హవిఃహవిస్సును, అదన్తితినుచున్నారు.

తాత్పర్యము : ఓ యగ్నీ! ఆదిత్యులు నీయందు హుతమైన హవిస్సును భక్షించుటవలన నిన్ను ముఖమునుగాc జేసికొనిరి. విద్వాంసుcడవైన ఓ యగ్నీ! శుద్ధులైన యితర దేవతలు కూడ నిన్ను జిహ్వానుగాc జేసికొనిరి. ఫలప్రాప్తికాములైన యజమానులు యాగములందు ఫలదానమునకై నిన్ను పొందిరి. దే వత లందఱు నీయందు హుతమైన యీ హవిస్సును తినుచున్నారు. ఇది తృతీయ పురోరుక్కు.

16. మంత్రము :ని త్వా యజ్ఞస్య సాధనమ్। అగ్నే హోతార మృత్విజమ్। వనుష్యద్దేవ ధీమహి ప్రచేతసమ్। జీరం దూతమమర్త్యమ్ (6), ఇతి।

యజ్ఞవాహసా సపర్యన్వయమృధ్యాం భిక్షమాణాః ప్రచేతసమేకం చ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమప్రపాఠకే ద్వాదశోఽనువాకః॥౧౨॥

అర్థము : హే అగ్నే! దేవ! = ఓ యగ్నిదేవా! యజ్ఞస్య = యజ్ఞమునకు, సాధనమ్ = హోమముద్వారా నిష్పాదకుఁడవును, హోతారమ్ = దేవతల నాహ్వానించువాఁడవును, (అతః ఏవ = కనుకనే,) ఋత్విజమ్ = ఋత్విక్స్వమానుఁడవును, ప్రచేతసమ్ = ప్రకృష్ట జ్ఞాన యుక్తుఁడవును, జీరమ్ = జీవన ప్రదుఁడవుఁడును, దూతమ్ = హితముకొఱకు ఉంటున్నవాఁడవును, అమర్త్యమ్ = మరణ రహితుఁడవునగు, త్వా = నిన్ను, వనుష్యత్ = పరిచారము చేయువిధముగ, నిధీమహి = అధికముగ ధ్యానింతుము.

తాత్పర్యము : ఓ యగ్నిదేవా! యజ్ఞసాధన మిత్యాది విశేషణ విశిష్టుఁడవైన నిన్ను పరిచర్యచేయు విధముగ ధ్యానింతుము. ఇది సావిత్రగ్రహముయొక్క పురోరుక్కు.

ద్వాదశానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమప్రపాఠకే
త్రయోదశోఽనువాకః

1. మంత్రము : **తిష్ఠా హరీ రథ ఆ యుజ్యమానా యాహి। వాయుర్న నియుతో నో అచ్ఛ । పిబాస్యన్ధో అభిసృష్టో అస్మే।**

ఇన్ద్ర స్వాహా రరిమా తే మదాయ, ఇతి ।

అవతారిక : ద్వాదశానువాకమునందు అగ్నిష్టుద్యాగమునందు గ్రహములకు పురోరుక్కు లభిహితము లైనవి. ఇక ఈ త్రయోదశానువాకమునందు ఇంద్రస్తుద్యాగమునందు గ్రహములకు పురోరుక్కు లభిహితము లగుచున్నవి. ''ఇన్ద్రస్తుత ఇన్ద్రస్యోమేనోక్థే్యనేన్ద్రియకామః'' ఇత్యాది కల్పసూత్రమునందు ఈ విషయము స్పష్టీకరించcబడినది. ఇది ఐంద్రవాయవగ్రహముయొక్క ప్రథమ పురోరుక్కు.

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రుcడా!, రథే=రథమునందు, నియుజ్యమానా=సంబంధితములైన, హరీ=హరి నామకములైన యశ్వములను, తిష్ఠా=అధిష్ఠించుము. నియుతః వాయుః న=నియుత్సంజ్ఞకములైన యశ్వముల నభిలక్షించి వాయువువలె, నః అచ్ఛ=మమ్ము అభిలక్షించి, ఆయాహి=రమ్ము. (ఆగత్య చ = వచ్చియు,)అస్మే=మాచేత, అభిసృష్టః=ప్రేరితుcడవైన, త్వమ్=నీవు, అన్ధః=అన్నరూప సోమమును, పిబాసి=త్రాగినవాcడ వగుము. హే ఇన్ద్ర!=ఓ యింద్రుcడా!, తే=నీయొక్క, మదాయ=హర్షమునకై, స్వాహా=స్వాహాకృతమైన హవిస్సును, రరిమా=భక్షించుము.

తాత్పర్యము : ఓ యింద్రా! నీవు రథమునందు సంబంధితములైన హరినామకాశ్వముల నధిష్ఠించుము. నియుత్సంజ్ఞకములైన యశ్వముల నభిలక్షించి వాయువు వెళ్ళుచున్నవిధముగ మమ్ము అభిలక్షించి రమ్ము. వచ్చియు మాచేత ప్రేరితుcడవైన నీవు అన్నరూప సోమమును త్రాగుము. ఓ యింద్రా! నీ సంతోషమునకై స్వాహాకృతమైన హవిస్సును భక్షించుము. ఇది ఐంద్రవాయవగ్రహముయొక్క ప్రథమ పురోరుక్కు.

2. మంత్రము : **కస్య వృషా సుతే సచా । నియుత్వాన్వృషభో రణత్ । వృత్రహా సోమపీతయే, ఇతి ।**

అర్థము : కస్య=ప్రజాపతి సంబంధియైన, వృషా=ఇంద్రుcడు, సుతే=అభిషుతమైన సోమమునందు, సచా=సంబద్ధcడు. నియుత్వాన్=నియుత్సంజ్ఞకములైన యశ్వములతోc గూడిన వాయువు, వృషభః=వృషభమువలె, రణత్=ధ్వనిచేసెను. వృత్రహా=ఇంద్రుcడు కూడ, సోమపీతయే=సోమపానమునకై, రణత్=గర్జించెను.

తాత్పర్యము : ప్రజాపతికిసంబంధించిన యింద్రుcడు అభిషుతమైన సోమమునందు సంబద్ధc డాయెను. నియుత్సంజ్ఞకములైన యశ్వములతోc గూడిన వాయువు, మదించిన వృషభము గర్జించిన విధముగ ధ్వనిచేసెను. ఆ విధముగ నింద్రుcడు కూడ సోమ పానమునకై గర్జించెను. ఇదియూ ఐంద్రవాయవగ్రహమునకే ద్వితీయ పురోరుక్కు.

3. మంత్రము : **ఇన్ద్ర వయం మహాధనే । ఇన్ద్రమర్భే హవామహే। యుజం వృత్రేషు వజ్రిణమ్ (1), ఇతి ।**

అర్థము : వయమ్=యజమానులమైన మేము, మహాధనే=బహుధన సాధ్యమైన ప్రౌఢకర్మయందు, యుజమ్=కర్మద్వయమునందుc గూడ యోగ్యుcడును, వృత్రేషు=శత్రువుల విషయమున, వజ్రిణమ్=వజ్రహస్తుcడునగు, ఇన్ద్రమ్=ఇంద్రుని, హవామహే=ఆహ్వానించుచున్నాము. అర్భే=స్వల్పకర్మయందుc గూడ, హవామహే=ఆహ్వానించుచున్నాము.

తాత్పర్యము : యజమానులమైన మేము బహుధన సాధ్యమైన కర్మయందు, స్వల్పకర్మయందుc గూడ నింద్రునాహ్వానించుచున్నాము. ఇంద్రుcడు కర్మద్వయమందును యోగ్యుcడు. శత్రువులు వచ్చినప్పుడు వజ్రహస్తుcడగును. ఇది మైత్రావరుణగ్రహమునకు పురోరుక్కు.

4. మంత్రము : **ద్వితాయో వృత్రహన్తమః । విద ఇన్ద్రః శతక్రతుః । ఉప నో హరిభిః సుతమ్, ఇతి ।**

అర్థము : ద్వితాయుః=రెండు లోకముల సమూహమునకు సంబంధించిన, వృత్రహన్తమః=అతిశయముగ పైరిఘాతియు, శతక్రతుః=శతసంఖ్యాకములైన యశ్వమేధములతోcగూడినవాcడునగు, ఇన్ద్రః=ఇంద్రుcడు, హరిభిః= అశ్వములతోc గూడ, నః ఉప=మా సమీపమున, సుతమ్=అభిషుతమైన సోమమును, విదే=పొందెను.

తాత్పర్యము : లోకద్వయ సమూహమునందును వైరులను సంహరించువాcడును, శతాశ్వమేధకర్తయునగు నింద్రుcడు అశ్వములతోcగూడ మా సమీపమునకు వచ్చి యభిషుతమైన సోమమును పొందెను. ఇది ఆశ్వినగ్రహమునకు పురోరుక్కు.

5. మంత్రము : **స సూర ఆ జనయజ్జ్యోతిరిన్ద్రమ్ । అయా ధియా తరణిరద్రిబర్హాः । ఋతేన శుష్మినవమానో అర్చైः ।**

వ్యుస్రిధో అస్రో అద్రిర్భిభేద, ఇతి ।

అర్థము : సుः=ఆ శుక్రగ్రహ రూపుcడైన, సూరుः=ఆదిత్యుడుc, జ్యోతిుः=ప్రకాశమును,జనయన్=పుట్టించుచు, ఇన్ద్రమ్=ఇంద్రునిc గూర్చి, ఆగచ్ఛతు=వచ్చుcగాక. అయా ధియా=ఈ (మదనుగ్రహ) బుద్ధితో, తరణిుः=త్వరపడుచున్నవాcడును, అద్రిబర్హాుः=పర్వతములవంటి శత్రువులను పరిభవించువాcడును, భవతి=అగుచున్నాcడు. ఋతేన=అనుష్ఠించcబడిన యజ్ఞముచేత, శుష్మిన్=బలవంతులమైన మమ్ము, అర్చైుः=అర్చనీయములైన ఫలములచే, అవమానుः=పాలించుచున్నవాcడై, వర్తతే=ఉంటున్నాcడు. అస్రుः=నిరసన కుశలుcడును, అద్రిుः=పర్వత సమానుcడునగు నింద్రుcడు, ఉస్రిధుः=ఉత్కర్షముగ వచ్చుచున్న శత్రువులను, విబిభేద=విశేషముగ భేదించెను.

తాత్పర్యము : ఆ శుక్రగ్రహ రూపుడైcన యాదిత్యcడు ప్రకాశమును కలిగించుచు నింద్రుని గూర్చి వచ్చుcగాక. ఆ యాదిత్యcడు మమ్ము అనుగ్రహించు బుద్ధితో త్వరపడుచు పర్వతములవంటి శత్రువుల నభిభవించువాc డగుచున్నాcడు. అనుష్ఠించcబడిన యజ్ఞముచే బలవంతులమైన మమ్ము పర్వత సమానుcడైన యింద్రుcడు ఉత్కర్షముగ వచ్చుచున్న శత్రువులను విశేషముగ భేదించెను. ఇది శుక్రగ్రహ పురోరుక్కు.

6. మంత్రము : **ఉత త్యదాశ్వశ్వీయమ్ । యదీన్ద్ర నాహుషీష్వా । అగ్నే విక్షు ప్రతీదయత్ (2), ఇతి ।**

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రుడా!, నాహుషీషు=నహుష రాజ సంబంధులైన, విక్షు=ప్రజలయందు, యత్=ఏ ధనము, ప్రతీదయత్=ప్రత్యేకముగనే ప్రాప్తమై యుండెనో, ఆశ్వశ్వీయమ్ ఉత=అటువంటి ఆశుగామియైన యశ్వసమూహ యుక్తమైన ధనమును గూడ, హే అగ్నే!=ఓ యగ్నీ!, ఆత్యత్=నీవే స్వభక్తులకొఱకు తీసికొనివచ్చుచున్నావు.

తాత్పర్యము : ఓ యింద్రుడా! నహుషుని ప్రజలయందు ప్రత్యేకముగనే ప్రాప్తమై యున్నటువంటిదియు, ఆశుగామియైన యశ్వసమూహముతోc గూడిన దియునగు ధనమును ఓ యగ్నీ! నీవే స్వభక్తులకొఱకు తీసికొనివచ్చుచున్నావు. ఇది మంథిగ్రహ పురోరుక్కు.

7. మంత్రము : **భరేష్విన్ద్రగ్ం సుహవగ్ం హవామహే । అగ్ంహోముచగ్ం సుకృతం దైవ్యం జనమ్ । అగ్నిం మిత్రం వరుణగ్ం సాతయే భగమ్ । ద్యావాపృథివీ మరుతః స్వస్తయే, ఇతి ।**

అర్థము : అంహోముచమ్=పాపమునండి విడిపించువాcడును, సుకృతమ్=పుణ్యాత్ముcడును, దైవ్యం జనమ్=దేవ జనుcడును, సుహవమ్=సుఖముగ నాహ్వానింప శక్యుcడునగు, ఇన్ద్రమ్=ఇంద్రుని, భరేషు=భరింపcదగిన కర్మలందు, హవామహే=ఆహ్వానించుచున్నాము. (తథా=ఆ విధముగ,)అగ్నిమ్=అగ్నిని, మిత్రమ్=మిత్రదేవుని, వరుణమ్=వరుణుని, భగమ్=ఆదిత్యుని, సాతయే=ధనలాభమునకై, హవామహే=ఆహ్వానించుచున్నాము. ద్యావాపృథివీ=ద్యావాపృథివీ దేవతలను, మరుతః=మరుద్దేవతలను, స్వస్తయే=క్షేమముకొఱకు, హవామహే=ఆహ్వానించుచున్నాము.

తాత్పర్యము : ఇంద్రుcడు సుఖముగ నాహ్వానింప శక్యుcడు. పాపములనుండి విడిపించువాడు. పుణ్యస్వరూపుcడు. దేవజనుcడు. అట్టి యింద్రుని భరింపcదగిన కర్మలం దాహ్వానించుచున్నాము. ఆ విధముగ నగ్నిని, మిత్రావరుణులను, ఆదిత్యుని ధనలాభమునకై యాహ్వానించుచున్నాము. ఆ విధముగనే ద్యావాపృథివీ దేవతలను, మరుత్తులను క్షేమమునకై యాహ్వానించుచున్నాము. ఇది ఆగ్రయణగ్రహ పురోరుక్కు.

8. మంత్రము : **మహిక్షేత్రం పురుశ్చన్ద్రం వివిద్వాన్ । అదిత్సఖిభ్యశ్చ రథగ్ం సమైరత్ । ఇన్ద్రో నృభిరజనద్దీద్యానః సాకమ్ । సూర్యముషసం గాతుమగ్నిమ్, ఇతి ।**

అర్థము : అయమ్ ఇన్ద్రః=ఈ యింద్రుఁడు, విద్వాన్=వివిధ ద్రవ్యజాతమును తెలిసినవాఁడై, అదిత్=అనంతరమే, సఖిభ్యః=సఖిసదృశులైన యజమానులకొఱకు, మహి=ప్రౌఢక్షేత్రమును, పురుశ్చన్ద్రం చ=బహుళమును, ఆహ్లాదకారియునగు ధనమును, రథం చ=చరణశీలమైన గోమహిషాదికమును, సమైరత్=బాగుగ ప్రేరణచేసెను (ఇచ్చెను). సః అయమ్=ఆ యీ యింద్రుఁడు, దీద్యానః=దీపించుచున్నవాఁడై, నృభిః సాకమ్=మనుష్యులైన ఋత్విక్కులతోఁ గూడ, సూర్యమ్=సూర్యుని, ఉషసమ్=ఉషోదేవతను, గాతుమ్=గమనశీలుఁడైన వాయువును, అగ్నిమ్=అగ్నిని, అజనత్ (అజనయత్)=పుట్టించెను.

తాత్పర్యము : ఈ యింద్రుఁడు వివిధ ద్రవ్యజాతమును తెలిసికొనిన యనంతరమే సఖిసదృశులైన యజమానులకు ప్రౌఢక్షేత్రమును, బహుళమును, ఆహ్లాదకరమునైన ధనమును, చరణశీలమైన గోమహిషాదికమును బాగుగ నొసఁగెను. అట్టి యీ యింద్రుఁడు దీపించుచున్నవాఁడై ఋత్విజులతోఁ గూడ సూర్యుని, ఉషోదేవతను, గమనశీలుఁడైన వాయువును పుట్టించెను. ఇది ఐంద్రాగ్నగ్రహ పురోరుక్కు.

9. మంత్రము : ఉరుం నో లోకమనునేషి విద్వాన్ । సువర్వజ్జ్యోతి రభయగ్ం స్వస్తి (3) । ఋష్వా త ఇన్ద్ర స్థవిరస్య బాహూ । ఉపస్థేయామ శరణా బృహన్తా, ఇతి ।

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రుఁడా!, త్వమ్=నీవు, విద్వాన్=సర్వమును తెలిసినవాఁడవై, నః=మాకొఱకు, ఉరుమ్=విస్తీర్ణమైన, లోకమ్=లోకమును, అనునేషి=అనుక్రమముగ సంపాదించుచున్నావు. తథా=ఆ విధముగ, సువర్వత్=స్వర్గయుక్తమును, (స్వర్గసాధనమును), అభయమ్=భయరహితమును, స్వస్తి=క్షేమకరమునగు, జ్యోతిః=అగ్నిస్వరూపమును, ఋష్వ=పొందుము. స్థవిరస్య=చిరకాలీనుఁడవగుటచే వృద్ధసదృశుఁడవైన, తే=నీయొక్క, శరణా=రక్షించునవియు, బృహన్తా=గుణాధికములునగు, బాహూ=బాహువులను, ఉపస్థేయామ=ఉపస్థానము చేయుదుము (సేవింతుము).

తాత్పర్యము : ఓ యింద్రుఁడా! నీవు సర్వమును తెలిసినవాఁడవై మాకు విస్తీర్ణమైన లోకమును అనుక్రమముగ సంపాదించుచున్నావు. నీవు అగ్నిస్వరూపమైన జ్యోతిస్సును పొందుము. ఆ జ్యోతిస్సు స్వర్గయుక్తము. అనఁగా స్వర్గసాధనమని యర్థము. భయరహితమైనది. క్షేమకరమైనది. నీవు చిరకాలీనుఁడవు కనుక వృద్ధ సదృశుడవు. అట్టి నీయొక్క బాహువుల ననుగ్రహబుద్ధితో మా శిరములపై నుంచువిధముగ మేము నిన్ను సేవింతుము. నీ బాహువులు రక్షించునట్టివి. గుణములచే నధికములు. ఇది వైశ్వదేవగ్రహ పురోరుక్కు.

10. మంత్రము :ఆ నో విశ్వాభి రూతిభిః సజోషాః । బ్రహ్మ జుషాణో హర్యశ్వ యాహి। వరీవృజత్స్థవిరేభిః సుశిప్ర । అస్మే దధద్వృషణగ్ం శుష్మమిన్ద్ర, ఇతి ।

అర్థము : హర్యశ్వ!=హరినామకములైన అశ్వములు కలవాఁడవును, సుశిప్ర!=శోభనములైన హనువులు కలవాఁడవునగు, హే ఇంద్ర!=ఓ యింద్రుఁడా!, త్వమ్=నీవు, బ్రహ్మ=పరివృఢమైన యీ కర్మను,

జుషాణః=సేవించుచున్నవాఁడవు, సజోషాః=సమానప్రీతి కలవాఁడవు నగుచు, విశ్వాభిః ఊతిభిః=సమస్త రక్షణములతో, సహితః=కూడినవాఁడవై, నః=మమ్ముఁగూర్చి, స్థవిరేభిః=ప్రవృద్ధములైన ఉపాయములతో, వరీవృజత్=వర్ధింపఁదగిన శత్రువుల నత్యంతము వర్ధించుచు, వృషణం శుష్మమ్=కామవర్షణ హేతువైన బలమును, దధత్=మాయందు సంపాదించుచును, ఆయాహి=రమ్ము.

తాత్పర్యము : హర్యశ్వుఁడవు. సుశిప్రుఁడవునైన ఓ యింద్రుడా! నీవు గొప్పదైన యీ కర్మను సేవించుచు, సమానప్రీతి కలవాఁడ వగుచును సమస్త రక్షణములతోఁ గూడి మాయొద్దకు రమ్ము. మహత్తరములైన యుపాయములతో వర్ధింపదగిన శత్రువులనత్యంతము వర్ధించుచు, కోరికల నొసఁగుటలో హేతువైన బలమును మాయందు సంపాదించుచును రమ్ము. హనువు=కంటిక్రిందినుండి చెక్కిలిమీఁదిభాగము. ఆదిత్యగ్రహపురోరుక్కులు మూఁడు కలవు. వానిలో నిది ప్రథమము.

11. మంత్రము :ఇన్ద్రాయ గావ ఆశిరమ్ । దుదుహ్రే వజ్రిణే మధు । యత్సీముపహ్వరే కవిదత్, ఇతి ।

అర్థము : యత్సీమ్=ఏ క్షీరమునే, ఉపహ్వరే=ఈ ప్రవృత్తమైన యధ్వరమునందు, (వర్తమానః=ఉంటున్న, ఇన్ద్రః=ఇంద్రుఁడు,)అవిదత్=పొందెనో, ఆశిరమ్=కొంచెము మథించఁబడినదియు, దధిహేతు భూతమునైన, తత్మధు=ఆ మధుర క్షీరమును, గావః=గోవులు, వజ్రిణే=వజ్రాయుధ యుక్తుఁడైన, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, దుదుహ్రే=పితికినవి.

తాత్పర్యము : ఇప్పుడు ప్రవృత్తమైన యజ్ఞమునందు ఉంటున్న యింద్రుఁడు పొందిన మధురక్షీరమును వజ్ర యుక్తుఁడైన యింద్రునికై గోవులు పితికినవి (ఇచ్చినవి). ఆ క్షీరము కొంచెము మథించఁబడినది. దధిహేతుభూతము. ఇది ద్వితీయ పురోరుక్కు.

12. మంత్రము :తాస్తే వజ్రిన్నేనవో జోజయుర్నః । గభస్తయో నియుతో విశ్వవారాః । అహరహర్భూయ ఇజ్జోగువానాః ।

పూర్ణా ఇన్ద్ర క్రుమతో భోజనస్య, ఇతి ।

అర్థము : హే వజ్రిన్!=వజ్రయుక్తుఁడవైన, హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, గభస్తయః=దీప్తి కలవియు, (పుష్టమైన శరీరము కలవని యర్థము.) నియుతః=నియమముగ క్షీరాదికమును మిశ్రణము చేయునవియు, విశ్వవారాః=స్వీయ క్షీరముచే క్షుధాది రూపమైన సర్వోపద్రవమును వారించునవియు, అహరహః=ప్రతిదినమందు, భూయః ఇత్=అధికముగనే, జోగువానాః=శబ్దము చేయునవియు, క్రుమతః=శబ్దవంతమైన, భోజనస్య పూర్ణాః=భోజనమును పూరించునవియునగు, తాః=పూర్వోక్తములైన ధేనువులు, తే=నీకొఱకు, నః=మమ్ము, జోజయుః=శీఘ్రముగనే పొందినవి.

తాత్పర్యము : వజ్రాయుధ యుక్తుఁడవైన ఓ యింద్రా! పూర్వోక్తములైన యా ధేనువులు నీకొఱకు మమ్ము శీఘ్రముగనే పొందినవి. ఆ గోవులు శరీరపుష్టి కలవి. నియమముగ క్షీరాదికమును మిశ్రీకరించునవి.స్వకీయ క్షీరముచే క్షుధాది రూపమైన సమస్తమైన యుపద్రవమును వారించునవి. ప్రతిదినము అధికముగనే శబ్దము చేయునవి.

అనఁగా - క్షీరముతో నిండిన స్తనములు కలవగుటచే దోహనము నిమిత్తము వత్సమును పిలుచుటకై హుంభారవమును చేయునవి యని యర్థము. శబ్దము కల భోజనమును పూరించునవి. అనఁగా-క్షీర మధికముగా నున్నపుడు పుడిసిలి (చులుతము)తో మాటిమాటికి త్రాగుసమయమున శబ్ద మధికముగా కలుగునని యర్థము. ఇది తృతీయ పురోరుక్కు.

13. మంత్రము :**ఇమాం తే ధియం ప్రభరే మహో మహీమ్ । అస్య స్తోత్రే ధిషణా యత ఆనజే । తముత్సవే చ ప్రసవే చ సాసహిమ్ । ఇన్ద్రం దేవాసః శవసా మదన్ననుఁ (4), ఇతి ।**

వ్రజిణమయత్స్వస్తి జోజయుర్నః సప్త చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమ ప్రపాఠకే త్రయోదశోఽనువాకః ॥౧౩॥

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, మహః=మహనీయుఁడవైన, తే=నీయొక్క, మహీమ్=గొప్పదైన, ఇమాం ధియమ్=ఈ యనుగ్రహ రూప బుద్ధిని, ప్రభరే=ప్రకర్షముగ ధరించుచున్నాను. యతః=ఏ కారణమువలన, యత్ స్తోత్రమ్=ఏ స్తోత్రము, ఆనజే=నీ గుణములను వ్యక్తము చేయుచున్నదో, తతః=ఆ కారణమువలన, అస్య తే=ఇటువంటి నీయొక్క, తస్మిన్ స్తోత్రే=ఆ స్తోత్రమునందు, ధిషణా=నా బుద్ధి, (ప్రవర్తతామ్=ప్రవర్తించుఁగాక). ఉత్సవే చ=ఈ కర్మానుష్ఠానరూపమైన యుత్సవమునందును, ప్రసవే చ=తత్ఫలోత్పాదనమునందును, సాసహిమ్=అత్యంత సహిష్ణువును (సర్వదా ఉద్యుక్తుఁడును), శవసాయుక్తమ్=బలముతోఁ గూడినవాఁడునగు, తమ్ ఇన్ద్రమ్=ఆ యింద్రుని, దేవాసః=సర్వదేవతలు, అనుమదన్=అనుమోదింతురు గాక.

తాత్పర్యము : ఓ యింద్రా! మహనీయుఁడవైన నీయొక్క గొప్పదైన యనుగ్రహబుద్ధిని ప్రకర్షముగ ధరించుచున్నాను. ఇటువంటి నీయొక్క గుణముల నభివ్యక్తము చేసిన నీ స్తోత్రమునందు నా బుద్ధి ప్రవర్తించుగాక. కర్మానుష్ఠానరూపమైన యీ యుత్సవమునందును, తత్ఫలోత్పాదనమునందును అత్యంత సహిష్ణువును (సర్వదా/ఉద్యుక్తుఁడును), బలయుక్తుఁడునగు ఆ యింద్రుని సర్వదేవత లనుమోదింతురు గాక. ఇది సావిత్రగ్రహ పురోరుక్కు.

త్రయోదశానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమప్రపాఠకే
చతుర్దశోఽనువాకః

1. మంత్రము : **ప్రజాపతిః పశూనసృజత । తే ఽస్మాత్సృష్టాః పరాఞ్చ ఆయన్ । తాన॑గ్నిష్టోమేన నా ఽకప్నోత్ । తాన॑ుక్థ్యేన నా ఽకప్నోత్ । తాన్షోడశినా నా ఽకప్నోత్ । తాన్రాత్రియా నా ఽకప్నోత్ । తాన్త్సంధినా నా ఽకప్నోత్ । సో ఽగ్నిమబ్రవీత్। ఇమాన్మ ఈప్సేతి । తానగ్నిస్త్రివృతా స్తోమేన నా ఽకప్నోత్ (1) । స ఇన్ద్రమబ్రవీత్। ఇమాన్మ ఈప్సతేతి । తానిన్ద్రః పఞ్చదశేన స్తోమేన నా ఽకప్నోత్ । స విశ్వాన్దేవానబ్రవీత్ । ఇమాన్మ ఈప్సతేతి । తాన్విశ్వే దేవాః సప్తదశేన స్తోమేన నా ఽకప్నువన్ । స విష్ణుమబ్రవీత్ । ఇమాన్మ ఈప్సేతి । తాన్విష్ణురేకవిగ్ంశేన స్తోమేనా ఽకప్నోత్ । వారవన్తీయేనావారయత । ఇదం విష్ణుర్విచక్రమ ఇతి వ్యక్రమత, ఇతి ।**

అవతారిక : త్రయోదశానువాకమునందు ఇంద్రస్తున్నామకమైన క్రతువునందలి గ్రహములకు పురోరుక్కులు చెప్పఁబడినవి. ఈ చతుర్దశానువాకమునందు అప్తోర్యామ విధి చెప్పఁబడుచున్నది. ఆ యప్తోర్యామమును విధించుటకై యిచట ఆఖ్యానమును శ్రుతి చెప్పుచున్నది.

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, పశూన్=పశువులను, అసృజత=సృజించెను. తే=ఆ పశువులు, సృష్టాః=సృజింపఁబడినవై, అస్మాత్=ఈ ప్రజాపతినుండి, పరాఞ్చః ఆయన్=పునరావృత్తి రహితములై వెడలిపోయెను. తాన్=ఆ పశువులను, అగ్నిష్టోమేన=అగ్నిష్టోమ యాగానుష్ఠానముచేత, న ఆప్నోత్=పొందలేకపోయెను. తాన్=ఆ పశువులను, ఉక్థ్యేన=ఉక్థ్య నామక యాగానుష్ఠానముచేత, నాఽఽప్నోత్=పొందలేకపోయెను. తాన్, షోడశినా=షోడశి నామక క్రత్వనుష్ఠానముచేత, నాఽఽప్నోత్, తాన్, రాత్రియా=అతిరాత్ర క్రతుగతములైన రాత్రిపర్యాయములైన స్తోత్రములచే, న ఆప్నోత్. తాన్, సంధినా=అతిరాత్రావసానమునందు 'త్రివృద్రాథం తరః సంధిః' అని చెప్పఁబడి స్తోత్రముచేత, న ఆప్నోత్.

(హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు,) మే=నాకొఱకు, ఇమాన్=ఈ పారిపోయిన పశువులను, ఈప్సా ఇతి=పొందుటకై యిచ్ఛయింపుమని, సః=ఆ ప్రజాపతి, అగ్నిమ్=అగ్నినిఁగూర్చి, అబ్రవీత్=పలికెను. అగ్నిః=అగ్ని, తాన్=ఆ పశువులను, త్రివృతా స్తోమేన=త్రివృత్స్తోమానుష్ఠానముచేత, న ఆప్నోత్= పొందలేకపోయెను. హే ఇన్ద్ర!, త్వమ్, మే, ఇమాన్, ఈప్సత ఇతి, సః, ఇన్ద్రం ప్రతి, అబ్రవీత్. ఇన్ద్రః, తాన్, పఞ్చదశేన స్తోమేన=పంచదశస్తోమానుష్ఠానముచేత, న ఆప్నోత్, హే విశ్వేదేవాః!=ఓ విశ్వేదేవ

దేవతలారా!, యూయమ్=మీరు, మే, ఇమాన్, ఈప్సత ఇతి, సః, విశ్వాన్ దేవాన్=విశ్వేదేవ దేవతలను గూర్చి, అబ్రవీత్. విశ్వే దేవాః, తాన్, సప్తదశేన స్తోమేన=సప్తదశ స్తోమానుష్ఠానముచే, న ఆప్నువన్=పొందలేకపోయిరి.

హే విష్ణో!=ఓ విష్ణూ!, త్వమ్, మే, ఇమాన్, ఈప్సా ఇతి, సః, విష్ణుమ్, అబ్రవీత్. విష్ణుః=విష్ణువు, తాన్=ఆ పశువులను, ఏకవింశేన స్తోమేన=ఏకవింశ స్తోమానుష్ఠానముచేత, ఆప్నోత్=పొందెను. వారవన్తీయేన=వారవంతీయ సామముచేత, అవారయత=ఆ పశువులయొక్క పునర్గమనమును నివారించెను. అతః=ఈ కారణమువలన, అయం విష్ణుః=ఈ విష్ణువు, ''ఇదం విష్ణుర్విచక్రమే''ఇతి=''ఇదం విష్ణుర్విచక్రమే''అను మంత్రముచేత, వ్యక్రమత=విక్రమించెను.

తాత్పర్యము : ప్రజాపతి పశువులను సృష్టించcగా నవి ప్రజాపతిని విడిచి పారిపోయెను. అప్పుడా ప్రజాపతి యగ్నిష్టోమాదికము ననుష్ఠించి యా పశువులను పొందుటకై శక్తుcడు కాకపోయెను. ఈ యుపాయములచే పశువులను పొందుట కశక్తుడైన ప్రజాపతి 'ఓ యగ్నీ! నాకొఱకు పశువులను పొందుట కిచ్ఛయించుము (ప్రయత్నించుము)' అని యగ్ని నడిగెను. ఆ యగ్ని యా ప్రజాపతికొఱకు త్రివృత్తోమము ననుష్ఠించి, యా యనుష్ఠానముచే పశువులను పొందుటకై శక్తుcడు కాలేకపోయెను. ఈ విధముగనే ప్రజాపతి యింద్రుని, విశ్వేదేవ దేవతలను గూడ నడుగcగా, వారిలో నింద్రుcడు పంచదశ స్తోమమును, విశ్వేదేవ దేవతలు సప్తదశ స్తోమమును ననుష్ఠించిరి కాని, ఆ యనుష్ఠానములచే వారు పశువులను పొందలేకపోయిరి. అనంతర మా ప్రజాపతి యావిధముగనే విష్ణువు నడిగెను. అప్పుడు విష్ణువు ఏకవింశ స్తోమము ననుష్ఠించి, యా యనుష్ఠానముచేత పశువులను పొందెను. మఱియు నా పశువులు తిరిగి పోకుండుటకై వారవంతీయ సామమును గానము చేసి యా పశువుల పునర్గమనమును వారించెను. ఇందువలన ఈ విష్ణువు ''ఇదం విష్ణుర్విచక్రమే'' అను మంత్రముచేc జెప్పబడిన విక్రమమును చేసెను. అనcగా నా పశుప్రాప్తిరూప విక్రమమునే ''ఇదం విష్ణుర్విచక్రమే'' అను మంత్రము చెప్పినదని యర్థము.

2. మంత్రము : యస్మాత్పశవః ప్ర ప్రేవ భ్రగ్ంశేరన్ । స ఏతేన యజేత, ఇతి ।

అర్థము : ప్ర=ప్రథమముననే, పశవః=పశువులు, యస్మాత్=ఏ పురుషునినుండి, ప్ర భ్రంశేరన్నివ=ప్రకర్షముగ భ్రష్టము లైనవివలె నుండెనో, సః=ఆ పురుషుcడు, ఏతేన యజేత=ఈ అప్తోర్యామస్తోమముతో యాగము చేయవలెను.

తాత్పర్యము : మంత్రమునందలి యొక ప్ర శబ్దము ప్రాథమ్యవాచి. ఇంకొక ప్ర శబ్దము ప్రకర్షవాచి. ప్రథమముననే యే పురుషునినుండి పశువులు భ్రష్టము లైనవివలె నుండెనో, ఆ పురుషుcడు ఈ అప్తోర్యామ స్తోమముతో యాగము చేయవలెను. ఇచట శ్రుతి అప్తోర్యామక్రతువును విధించినది. అప్తోర్యామ స్తోమ స్వరూపము సూత్రకారుcడు ''అప్తోర్యామశ్చే త్సంధిచమసా నున్నయం శ్చతుర్భ్యశ్చమసగణేభ్యో రాజాన మతిరేచయతి'' అను సూత్రముచే వివరించెను. ఇచట అప్తోర్యామక్రతువు విధించcబడినది.

3. మంత్రము : యదాప్నోత్ । తదప్తోర్యామస్యాప్తోర్యామత్వమ్, ఇతి ।

అర్థము : యత్=ఏ కారణమువలన, ఆప్నోత్=ఈ క్రతువుచే పశువులను పొందెనో, తత్=ఆ కారణమువలన, అప్తోర్యామస్య=అప్తోర్యామ క్రతువునకు, అప్తోర్యామత్వమ్=అప్తోర్యామ మనెడిపేరు, నిష్పన్నమ్=నిష్పన్నమైనది.

తాత్పర్యము : ఈక్రతువుచే పశువులను పొందుటవలన ఈ క్రతువునకు అప్తోర్యామ మనెడిపేరు ఏర్పడినది. ఆప్తి యనఁగా ప్రాప్తి. యామ మనఁగా యజ్ఞము. ఆప్త ర్యర్థము యామమనెడి నర్థము సిద్ధించుటచే అప్తోర్యామ మను నామము సార్థకమైనది. ఇచట నిర్వచనము చూపఁబడినది.

4. మంత్రము : **ఏతేన వై దేవా జైత్వాని జిత్వా । యం కామ మకామయన్త తమాప్నువన్ । యం కామం కామయతే । తమేతేనాకకప్నోతి (2), ఇతి ।**

స్తోమేన నాకకప్నో దవారయత నవ చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః ॥౧౪॥

అర్థము : (పురా=పూర్వము,) దేవాః=దేవతలు, ఏతేన వై=ఈ అప్తోర్యామ క్రతువుచేతనే, జైత్వాని=జయింపఁదగిన యుద్ధములను, జిత్వా=జయించి, యం కామమ్=ఏ కామమును (ఫలమును), అకామయన్త=కోరిరో, తమ్=ఆ ఫలమును, ఆప్నువన్=పొందిరి. యఃఏ పురుషుఁడు, యం కామమ్=ఏ ఫలమును, కామయతే=కోరుచున్నాడో, సఃఆ పురుషుఁడు, ఏతేన=ఈ అప్తోర్యామ క్రతువుచే, తమ్=ఆ ఫలమును, ఆప్నోతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము : పూర్వము దేవత లీ అప్తోర్యామక్రతువు ననుష్ఠించి తదనుష్ఠానముచే జయింపవలసిన యుద్ధములను జయించి తాము కోరుకొనిన ఫలమును పొందిరి. ఈ విధముగ నితరపురుషుఁడు కూడ నభీష్టఫలమునకై యప్తోర్యామ క్రతువు ననుష్ఠించి స్వాభీప్సిత ఫలమును పొందవచ్చును. ఇచట శ్రుతి ఒక క్రతువునకు సర్వకామప్రాప్తి సాధనత్వమును చూపినది.

చతుర్థానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమప్రపాఠకే
పఞ్చదశోఽనువాకః

1. మంత్రము : **వ్యాఘ్రో కయమగ్నౌ చరతి ప్రవిష్టః । ఋషీణాం పుత్రో అభిశస్తిపా అయమ్ । నమస్కారేణ నమసా తే జుహోమి । మా దేవానాం మిథుయా కర్మ భాగమ్, ఇతి ।**

అవతారిక : చతుర్దశానువాకమునందు అహ్నోర్యామక్రతువు విధించబడినది. ఇక పంచదశ, షోడశ, సప్తదశానువాకములందు యజ్ఞసంయుక్తము, అలౌకికమునగు రాజాభిషేకమభిహితమగుచున్నది. అందు ప్రథమమున ఈ పంచదశానువాకమునందు హోమమంత్రములు చెప్పబడుచున్నవి. ''వ్యాఘ్రో కయమగ్నావితి సప్తాకహుతీర్హుత్వా'' అని కల్పసూత్రము. ఈ వ్యాఘ్రో కయమగ్నౌ'' అను మంత్రమునుండి ఏడు మంత్రములచే నేడు ఆహుతులను హోమము చేయవలెనని యా సూత్రమున కర్థము. ఆ యాహుతి ఋక్కులలోనిది ప్రథమ ఋక్కు.

అర్థము : అయమ్=అభిషేకార్హుడైన యీ రాజు, అగ్నౌ=ఈ యాహుత్యాధారమైన యగ్నియందు, ప్రవిష్టః=ప్రవేశించినవాడై, వ్యాఘ్రః=వ్యాఘ్రమువలె నప్రధృష్యుడై, చరతి=సంచరించుచున్నాడు. అయమ్=ఇతడు, ఋషీణామ్=ఋత్విజులయొక్క, పుత్రః=పుత్రుడుగాను, అభిశస్తిపాః=పాపములనుండి రక్షించువాడుగాను, భవతు=అగుగాక. హే అగ్నే!=ఓ యగ్నీ!, తే=నీయొక్క, నమస్కారేణ=నమస్కారముతో, (యుక్తః అహమ్=కూడినవాడనై,) నమసా=ఉపనతమైన హవిస్సుచే, జుహోమి=హోమము చేయుచున్నాను. దేవానామ్=దేవతలయొక్క, భాగమ్=భాగమును, మిథుయా కర్మ=మిథ్యాకర్మనుగా, మా కార్ష్మ=చేయము. (కింతు=మఱేమనగా, సత్యమేవ=సత్యముగానే, కుర్మః=చేయుచున్నాను.)

తాత్పర్యము : ఈ యభిషేకార్హుడైన రాజు ఈ యాహుత్యాధారమైన యగ్నియందు ప్రవేశించినవాడై వ్యాఘ్రమువలె నప్రధృష్యుడై, లోకమునందు సంచరించుచున్నాడు. ఇతడు అభిషేక సంస్కారముచేత ఋత్విజులచే పుట్టింపబడుటవలన ఋషుల పుత్రుడు, పాపములనుండి రక్షించువాడు నగుగాక. ఓ యగ్నీ! నీ నమస్కారముతోడ గూడిన నేను సంభవించిన హవిస్సుచే హోమము చేయుచున్నాను. దేవతల భాగమును నేను మిథ్యగా జేయను. సత్యముగానే చేయుదును. ఇది హోమఋక్కులలో ప్రథమ ఋక్కు.

2. మంత్రము : **సావీర్హి దేవ ప్రసవాయ పిత్రే । వర్ష్మాణమస్మై వరిమాణమస్మై । అథాస్మభ్యగ్ం సవితః సర్వతాతా । దివే దివ ఆసువా భూరిపశ్వః, ఇతి ।**

అర్థము : హే దేవ!=ఓ దేవా!, ప్రసవాయ=ప్రజలకు ప్రేరకుడును, పిత్రే=పాలకుడునగు, అస్మై=ఈ రాజుకొఱకు, వర్ష్మాణమ్=చక్కని రూపమును, సావీర్హి=తప్పక ప్రేరణ చేయుము. (కించ=మఱియు,) అస్మై=ఈ రాజు కొఱకు, వరిమాణమ్=ఉరుత్వమును (రాజ్యవిస్తారమును), సావీః=ప్రేరణ చేయుము (అనుగ్రహించుము).

అథ=అనంతరము, హే సవితః=ఓ సవిత్రదేవా!, సర్వతాతా=సర్వదేవతలు విస్తరింపcబడుచున్న యజ్ఞము లందు, అస్మభ్యమ్=మాకొఱకు, భూరిపశ్వః=బహుళ పశువులను, ఆసువ=అంతటను ప్రేరణ చేయుము.

తాత్పర్యము : ఓ దేవా! ప్రజలకు ప్రేరకుcడును, పాలకుcడునగు ఈ రాజుకొఱకు చక్కని రూపమును (దేహమును) ప్రేరణ చేయుము. ఈ రాజుయొక్క దేహము సర్వప్రజలను పాలించునదిగా నీ వనుగ్రహించుమని యర్థము మఱియు నీ రాజునకు రాజ్యవిస్తారము ననుగ్రహించుము. అనంతరము ప్రేరకుcడవైన యో దేవా! సర్వదేవతలు విస్తరించcబడుచున్న యజ్ఞములందు (సర్వదేవతలు విస్తృతముగాc గల యజ్ఞములందు) బహుళ పశువులను ప్రేరణ చేయుము. ఇది యాహుతి ఋక్కులలో ద్వితీయ ఋక్కు.

3. మంత్రము : **భూతో భూతేషు చరతి ప్రవిష్టః । స భూతానా మధిపతి ర్బభూవ (1) । తస్య మృత్యో శ్చరతి రాజసూయమ్ । స రాజా రాజ్య మనుమన్యతా మిదమ్, ఇతి ।**

అర్థము : భూతేషు=ప్రాణులయందు, ప్రవిష్టః=ప్రవిష్టుడైన, అయమ్=ఈ రాజు, భూతః=స్వయముగ నుద్భూతుడై, చరతి=సంచరించుచున్నాcడు (సర్వనియామకుcడుగా ప్రవర్తించుచున్నాcడు). అతః ఏవ=కనుకనే, భూతానామ్=ప్రాణుల కందఱికి, అధిపతిః=స్వామిగా, బభూవ=ఆయెను. తస్య=ఆ రాజునకు, మృత్యో=మృత్యువు దుష్టశిక్షారూప మరణ నిమిత్త మగుచుండcగా, రాజసూయమ్=రాజసూయము, చరతి=ప్రవర్తించుచున్నది. సః రాజా=ఆ రాజు, ఇదం రాజ్యమ్=దుష్టశిక్షా శిష్టపరిపాలనా రూపమైన యీ రాజకృత్యమును, అనుమన్యతామ్=అంగీకరించుcగాక.

తాత్పర్యము : ప్రాణి సముదాయమునందు ప్రవేశించిన యీ రాజు స్వయముగ సర్వనియామకుcడుగా ప్రవర్తించుచున్నాcడు. కనుకనే ప్రాణుల కందఱికి స్వామి యాయెను. ఆ రాజునకు మృత్యువు దుష్టశిక్షారూప మరణ నిమిత్త మగుచుండcగా రాజసూయము ప్రవర్తించుచున్నది. రాజా సూయతే-అభిషిచ్యతే అస్మిన్ కర్మణీతి రాజసూయమ్ అను వ్యుత్పత్తిచే రాజసూయాఖ్యమైన యీ యభిషేక రూప కర్మయు దుష్టశిక్షై ప్రవర్తించుచున్నదని యర్థము. ఆ యభిషిక్తుడైన రాజు దుష్టశిక్షా శిష్టపరిపాలనా రూపమైన యీ రాజ కృత్యము నంగీకరించుcగాక. హోమఋక్కులలో నిది తృతీయము.

4. మంత్రము : **యేభిః శిల్పైః పప్రథానా మదృగ్ంహత్ । యేభిర్ద్యా మభ్యపిగ్ంశ త్ప్రజాపతిః । యేభిర్వాచం విశ్వరూపాగ్ం సమవ్యయత్ ।తేనేమమగ్న ఇహవర్చసా సమఙ్ధి, ఇతి ।**

అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, యైః శిల్పైఃఏ కౌశలములచే, పప్రథానామ్=విస్తార యుక్తమైన ఈ పృథివిని, అదృంహత్ =దృఢముగc జేసెనో, తథా=ఆ విధముగ, యేభిఃఏ కౌశలములచే, ద్యామ్=దివిని, అభ్యపింశత్= అంతటను చంద్ర తారకాదులచే సురూపనుగాc జేసెనో, తథా=ఆ విధముగ, యేభిఃఏ కర్మకౌశలములచే, వాచమ్=ఈ యుచ్చరించcబడుచున్న వాక్కును, విశ్వరూపామ్=నానా పదార్థ వాచక మగుటచే ననేక రూపములు కలదానినిగా, సమవ్యయత్=బాగుగ సంపాదించెనో, తేన=అటువంటి కౌశల

జాతముచేత, వర్చసా =తద్యోగముచే బలముచేతను, హే అగ్నే! =ఓ యగ్నీ!, ఇమమ్ =ఈ రాజును, ఇహ =ఈ లోకమందు, సమజ్ధి =సమర్థనిc జేయుము. అటువంటి సామర్థ్యముతో కలుపుమని యర్థము. కౌశలము =నేర్పరితనము. జాతము =సముదాయము.

తాత్పర్యము : ప్రజాపతి వివిధములైన కౌశలములచే విస్తృతమైన యీ భూమిని దృఢముcగా జేసెను. ఆ విధముగనే అట్టి కౌశలములచే దివిని చంద్ర తారకాదులచే సురూపనుcగాc జేసెను. ఆ విధముగనే అట్టి కర్మకౌశలములచే ఈ యుచ్చరింపబడుచున్న వాక్కును నానా పదార్థ వాచకమగుటచే ననేక రూపములు కలదిగా సంపాదించెను. ఓ యగ్నీ! అటువంటి కౌశల జాతముచేతను, తద్యోగముచేతను, బలముచేతను ఈ రాజు నీ లోకమందు సమర్థనిగాc జేయుము. అటువంటి సామర్థ్యము కలవానినిగాc జేయుమని యర్థము. ఇది హోమముక్కులలో చతుర్థము.

5. మంత్రము : **యేభిరాదిత్య స్తపతి ప్రకేతుభిః। యేభిః సూర్యో దదృశే చిత్రభానుః। యేభిర్వాచం పుష్కలేభి రవ్యయత్।**

తేనేమమగ్న ఇహవర్చసా సమజ్ధి (2), ఇతి।

అర్థము : యేభిః ప్రకేతుభిః =ప్రకృష్టములైన యే తేజోవిశేషములచేత, ఆదిత్యః =ఆదిత్యుcడు, తపతి =తాపమును చేయుచున్నాcడో, యేభిః =ఏ తేజోవిశేషములచేత, సూర్యః =సూర్యుcడు, చిత్రభానుః =విచిత్ర రశ్మియుక్తుcడుగా, దదృశే =ప్రాణులచే చూడcబడుచున్నాcడో, యేభిః పుష్కలైః =సంపూర్ణములైన యే తేజోవిశేషములచే, వాచమ్ =శబ్దాత్మికయైన వాక్కును, అవ్యయత్ =వివిధముగ పరివృతముగ సర్వ జంతువు చేసెనో, తేన =అటువంటి తేజోవిశేషముచేత, వర్చసా =తద్యోగముచే బలముచేతను, హే అగ్నే! =ఓ యగ్నీ!, ఇమమ్ =ఈ రాజును, ఇహ =ఈ కర్మయందు, సమజ్ధి =సమర్థనిcగా జేయుము.

తాత్పర్యము : ఆదిత్యుcడు తన తేజోవిశేషములచే నంతటను తాపమును చేయుచున్నాcడు. సూర్యుcడు తన తేజోవిశేషములచే హృదయమందు విచిత్ర రశ్మియుక్తుcడుగాc జూడcబడుచున్నాడు. సంపూర్ణములైన తేజోవిశేషములచే శబ్దాత్మికయైన వాక్కును వివిధముగ పరివృతమైనదిగా సర్వజంతువు చేసెను. ఓ యగ్నీ! అట్టి తేజోవిశేషములచేతను, తద్యోగముచే బలముచేతను ఈ రాజును సమర్థనిగాc జేయుము. హోమ ముక్కులలోనిది పంచమము.

6. మంత్రము : **ఆ కయం భాతు శవసా పఞ్చ కృష్టీః। ఇన్ద్ర ఇవ జ్యేష్ో భవతు ప్రజావాన్। అస్మా అస్తు పుష్కలం**

చిత్రభాను। ఆ కయం। పృణక్తు రజసీ ఉపస్థమ్, ఇతి।

అర్థము : అయమ్ =ఈ రాజు, శవసా =బలముచేత, పఞ్చ కృష్టీః =పంచసంఖ్యాకులైన నిషాదపంచములైన బ్రాహ్మణాది వర్ణములను, ఆభాతు =అంతటను దీపింపcజేయుcగాక. కించ =మఱియు, అయమ్ =ఈ రాజు, ఇన్ద్రః ఇవ =స్వయముగ నింద్రునివలె, జ్యేష్ఠః =ప్రశస్తతముcడు, ప్రజావాన్ =స్వాధీన ప్రజాయుక్తుcడును, భవతు =అగుcగాక. అస్మై =ఈ రాజుకొఱకు, (విద్యమానం సర్వవస్తు జాతమ్ =ఉంటున్న సమస్త వస్తు సముదాయము,) పుష్కలమ్ =సంపూర్ణముగాను, చిత్రభాను =విచిత్రముగ భాసించుచున్నదియు,

అస్తు=అగుఁగాక. కించ=మఱియు, అయమ్=ఈ రాజు, రజసీ=రంజనాత్మకములైన ద్యావాపృథువులను, ఉపస్థమ్=తత్సమీపస్థమైన యంతరిక్షమును, ఆపృణక్తు=తేజస్సుచే నంతటను పొందుఁగాక. పాలించుఁగాక యని యర్థము.

తాత్పర్యము : ఈ రాజు బలముచేత పంచ సంఖ్యాకులైన నిషాదపంచములగు బ్రాహ్మణాది వర్ణవిశేషములను బాగుగ దీపింపఁజేయుఁగాక. మఱియు నీ రాజు స్వయముగ నింద్రునివలె ప్రశస్తతముఁడు, స్వాధీన ప్రజా యుక్తుఁడు నగుఁగాక. ఈ రాజుకొఱకు ఉంటున్న సర్వవస్తు జాతము సంపూర్ణము. విచిత్రముగ భాసించుచున్నదియు (స్వకార్యక్షమము) నగుఁగాక. మఱియు నితఁడు రంజనాత్మకములైన ద్యావాపృథువులను, తత్సమీపస్థమైన యంతరిక్షమును తేజస్సుచే నంతటను పాలించుఁగాక. ఇది హోమ ఋక్కులలో షష్ఠ ఋక్కు.

7. మంత్రము : **యత్తే శిల్పం కశ్యప రోచనావత్। ఇన్ద్రియావ త్పుష్కలం చిత్రభాను। యస్మిన్థ్సూర్యా అర్పితా సప్త సాకమ్। తస్మిన్రాజానమధివిశ్రయేమమ్, ఇతి।**

అర్థము : హే కశ్యప!=కశ్యప నామకుఁడవైన యో ప్రజాపతీ!, తే=నీయొక్క, యత్ శిల్పమ్=ఏ కర్మకౌశలము, రోచనావత్=దీప్తిమంతము, ఇన్ద్రియావత్=వీర్యోపేతము, పుష్కలమ్=సంపూర్ణము, చిత్రభాను=విచిత్రముగ భాసమానమునో, కించ=మఱియు, యస్మిన్=ఏ నీ శిల్పమందు, సప్త సూర్యాః=సప్తసంఖ్యాకులైన సూర్యులు, సాకమ్ అర్పితాః=సహావస్థాపితులో, తస్మిన్=ఆ శిల్పమునందు, ఇమం రాజానమ్=ఈ రాజును, అధివిశ్రయ=అధికముగ నాశ్రితునిఁ జేయుము.

తాత్పర్యము : కశ్యప నామకుఁడవైన ఓ ప్రజాపతీ! నీ కర్మకౌశలమునందీ రాజు నాశ్రితునిఁ జేయుము. నీ కౌశలము రోచనావదిత్యాది విశేషణ విశిష్టము. ఆ కౌశలమునందు సప్త సంఖ్యాకులైన సూర్యులందఱు అవస్థాపితులై యున్నారు. ''ఆరోగో భ్రాజః పటరః పతఙ్గః స్వర్ణరో జ్యోతిషీమాన్విభాసః'' అని ఆరణ్యకాండమునందలి సప్తమానువాకమునందు ఆరోగః, భ్రాజః, పటరః ఇత్యాదికముచే సప్తసూర్యుల నామధేయములు వివరించఁబడినవి. ఇది హోమ ఋక్కులలో సప్తమము.

8. మంత్రము : **ద్యౌరసి పృథివ్యసి, ఇతి।**

అర్థము : (హే శార్దూలచర్మ!=ఓ శార్దూల చర్మమా! త్వమ్=నీవు,) ద్యౌః అసి=ద్యులోక రూప మగుచున్నావు. పృథివీ అసి=భూలోక రూప మగుచున్నావు.

తాత్పర్యము : ఓ శార్దూల చర్మమా! నీవు ద్యులోక రూపము, భూలోక రూపము నగుచున్నావు. యజమానుని స్థానమందు శార్దూలచర్మమును ప్రాచీనగ్రీవముగను, ఉత్తరలోమముగను పఱచవలెను. ఆ శార్దూలచర్మ మిచట సంబోధించఁబడినది.

9. మంత్రము : **వ్యాఘ్రో వైయాఘ్రోఽధి (3)। విశ్రయస్వ దిశో మహీ। విశస్త్రయ సర్వా వాఞ్ఛన్తు। మా త్వద్రాష్ట్ర మధిభ్రశత్, ఇతి।**

అర్థము : హే రాజన్!=ఓ రాజా!, త్వమ్=నీవు, వ్యాఘ్రః=వ్యాఘ్రమువలె, నప్రధృష్యఁడవై, వైయాఘ్రే అధి=వ్యాఘ్రసంబంధియైన చర్మముపైని, స్థితః=ఉన్నవాఁడవై, మహీః దిశః=ప్రాచ్యాది మహాదిక్కులను, విశ్రయస్వ=విశేషముగ నాశ్రయించినవాఁడవు కమ్ము. సర్వాః విశః=ప్రజలందఱు, త్వా=నిన్ను, వాఞ్ఛన్తు=కోరుదురు గాక. రాష్ట్రమ్=రాష్ట్రము, త్వత్=నీనుండి, మా అధి భ్రంశత్=భ్రష్టము కాకుండుఁగాక.

తాత్పర్యము : ఓ రాజా! నీవు పులివలె నప్రధృష్యఁడవై వ్యాఘ్రచర్మమునం దున్నవాఁడవై ప్రాచ్యాది మహాదిక్కుల నాశ్రితుఁడవుకమ్ము. సర్వప్రజలు నిన్ను వాంఛింతురు గాక. ఈ రాష్ట్రము నీనుండి భ్రష్టము కాకుండుఁగాక. వ్యాఘ్రాసనముపైని యజ్ఞకర్తయైన రాజు కూర్చుండవలెను. వ్యాఘ్రాసనముపైని ఆసీనుఁడైన యజమాను నధ్వర్యుఁ డీ మంత్రమును పఠించుచు నభిమంత్రించవలెను.

10. మంత్రము : **యా దివ్యా ఆపః పయసా సంబభూవుః । యా అన్తరిక్ష ఉత పార్థివీర్యాః । తాసాం త్వా సర్వాసాగ్ం రుచా । అభిషిఞ్చామి వర్చసా । అభి త్వా వర్చసా సిచం దివ్యేన । పయసా సహ। యథా ఽఽసాం రాష్ట్రవర్ధనః (4)। తథా త్వా సవితా కరత్ । ఇన్ద్రం విశ్వా అవీవృధన్ । సముద్రవ్యచసం గిరః। రథీతమగ్ం రథీనామ్ । వాజానాగ్ం సత్పతిం పతిమ్ । వసవస్త్వా పురస్తాదభిషిఞ్చన్తు గాయత్రేణ ఛన్దసా ।రుద్రాస్త్వా దక్షిణతో ఽభిషిఞ్చన్తు త్రైష్టుభేన ఛన్దసా ।ఆదిత్యాస్త్వా పశ్చాదభిషిఞ్చన్తు జాగతేన ఛన్దసా ।విశ్వే త్వా దేవా ఉత్తరతో ఽభిషిఞ్చన్త్వానుష్టుభేన ఛన్దసా ।బృహస్పతి స్త్వోపరిష్టా దభిషిఞ్చతు పాఙ్క్తేన ఛన్దసా (5), ఇతి ।**

అర్థము : దివ్యాః=దివియందు పుట్టిన, యాఃఆపః=ఏ యుదకములు, పయసా=క్షీరముతోఁ గూడ, సంబభూవుః=కలసియున్నవో, యాఃఅన్తరిక్షే=అంతరిక్షమునందును సంబభూవుః, ఉత=మఱియు, యాఃపార్థివీః=పృథివియం దుత్పన్నములైనవో, తాసాం సర్వాసామ్=ఆ సమస్తములైన యుదకములయొక్క, రుచా=దీప్తిచేత, వర్చసా=బలముచేతను, హే రాజన్=ఓ రాజా!, త్వా=నిన్ను, అభిషిఞ్చామి=అభిషేకము చేయుచున్నాను. దివ్యేన పయసా=దివ్యోదకముచేత, వర్చసా=బలముచేతను, త్వా=నిన్ను, అభితః=అంతటను, సిచమ్=సిక్తునిఁగా, (తడిసినవానినిగా), కరోమి=చేయుచున్నాను. (లోకే=లోకమునందు,) యథా=ఏ విధముగ, సవితా=సూర్యుఁడు, (స్వయమ్=స్వయముగ,) రాష్ట్రవర్ధనఃరాష్ట్రవర్ధనుఁడు, ఆస=ఆయెనో, తథా=ఆ విధముగ, త్వా అపి=నిన్నుఁగూడ, కరత్=రాష్ట్రవర్ధనునిగాఁ జేయుఁగాక.

విశ్వాఃగిరఃస్తుతిరూపములైన సర్వవాక్కులు, ఇన్ద్రమ్=పరమైశ్వర్య యుక్తుఁడవును, సముద్రవ్యచసమ్=సముద్రమువలె వ్యాపించినవాఁడవును, రథీనామ్=రథయుక్తులలో, రథీతమమ్=

అతిశయముగ రథస్వామివియు, వాజానామ్=అన్నములకు, పతిమ్=పాలకుcడవును, సత్పతిమ్=సన్మార్గవర్తులకు పాలకుcడవునగు, త్వా=నిన్ను, అవీవృధన్=వృద్ధి నొందించినవి. హే రాజన్!=ఓ రాజా!, త్వా=నిన్ను, పురస్తాత్=తూర్పుదిక్కునందు, గాయత్రేణ ఛన్దసా=గాయత్ర చ్ఛందోభిమాని దేవునితోc గూడ, వసవః=అష్టవసుదేవతలు, అభిషిఞ్చన్తు=అభిషేకము చేయుదురు గాక. త్వా, దక్షిణతః=దక్షిణ దిక్కునందు, త్రైష్టుభేన ఛన్దసా=త్రిష్టుప్ఛందోభిమాని దేవతతోc గూడ, రుద్రాః=ఏకాదశ రుద్రదేవతలు, అభిషిఞ్చన్తు.

హే రాజన్, త్వా పశ్చాత్=పశ్చిమ దిక్కునందు, జాగతేన ఛన్దసా=జగతీచ్ఛందోభిమాని దేవతతోc గూడ, ఆదిత్యాః=ద్వాదశాదిత్య దేవతలు, అభిషిఞ్చన్తు. త్వా, ఉత్తరతః=ఉత్తర దిక్కునందు, విశ్వేదేవాః=విశ్వేదేవ దేవతలు, ఆనుష్టుభేన ఛన్దసా=అనుష్టుప్ఛందోభిమాని దేవునితోc గూడ. అభిషిఞ్చన్తు, త్వా, ఉపరిష్టాత్=ఊర్ధ్వ దిక్కునందు, బృహస్పతిః=బృహస్పతి, పాఙ్క్తేన ఛన్దసా=పంక్తిచ్ఛందోభిమాని దేవునితోc గూడ, అభిషిఞ్చతు=అభిషేకించుcగాక.

తాత్పర్యము : ద్యులోకమునందు ఉదకములు పయస్సుతోc గూడ నున్నవి. అంతరిక్షమునందు, పృథివియందును ఉదకములున్నవి. ఓ రాజా! ఆ సమస్తములైన యుదకములచేత, బలముచేత నిన్నభిషేకించుచున్నాను. దివ్యమైన ఉదకముచేత, బలముచేతను నిన్ను అంతటను సిక్తునిగా (తడిసినవానినిగాc) జేయుచున్నాను. లోకమునందు సూర్యుcడు స్వయముగ రాష్ట్రవర్ధనుcడైయున్న విధముగ నిన్నుc గూడ రాష్ట్రవర్ధనునిగాc జేయుగాక. సమస్తములైన స్తుతిరూపములైన వాక్కులు పరమైశ్వర్య యుక్తుcడవును, సముద్రునివలె వ్యాపించినవాcడవును రథము కలవారిలో నతిశయముగ రథస్వామివియునగు నిన్ను వృద్ధినొందించినవి. ఓ రాజా! నిన్ను ప్రాచ్యాదులైన నాలుగు దిక్కులందు, ఊర్ధ్వదిక్కునందు వరుసగా వసురుద్రాదిత్య బృహస్పతి దేవతలు గాయత్రాది ఛందోభిమాని దేవులతోc గూడ నభిషేకింతురు గాక. అధ్వర్యుc డీ మంత్రమును పఠించుచు వ్రీహ్యంకురముల నుంచిన యుదకములతోc గాని, దూర్వాంకురముల నుంచిన యుదకములతోc గాని యజమానుcడైన రాజు నభిషేకించవలెను.

11. మంత్రము :అరుణం త్వా వృకముగ్రం ఖజంకరమ్ । రోచమానం మరుతామగ్రే అర్చిషః । సూర్యవన్తం మఘవానం విషాసహిమ్ । ఇన్ద్రముక్థేషు నామహూతమగ్ం హువేమ, ఇతి ।

అర్థము : హే రాజన్!=ఓ రాజా!, అరుణమ్=ఉదయకాలీన సూర్య సదృశుcడవును, వృకమ్=తోcడేలువలె (ఆరణ్య మృగమువలె) శత్రువులకు భయహేతువును, అతః ఏవ=కనుకనే, ఉగ్రమ్=భయంకరుcడవును, ఖజంకరమ్=శత్రువులకు భర్త్సనమును (బెదరింపును.)చేయువాcడవును, (శత్రువులను బెదరించువాcడవని యర్థము.) మరుతామ్=దేవతలయొక్క, అర్చిషః అగ్రే=ప్రకాశముయొక్క యెదుట, రోచమానమ్=ప్రకాశించుచున్నవాcడవును, (దేవతల ప్రకాశముకంటె నధిక ప్రకాశము కలవాcడని యర్థము.) సూర్యవన్తమ్=ఉపమానమునకైసూర్యుcడు కలవాcడవును, మఘవానమ్=అన్నము కలవాcడవును, విషాసహిమ్=విషమును వలె శత్రువుల నభిభవించువాcడవు, నామహూతమమ్=యుద్ధములందు శత్రువుల నతిశయముగ నా యా పేర్లతో పిలుచువాcడవునగు, త్వా=నిన్ను, ఉక్థేషు=స్తోత్రములందు, ఇన్ద్రమ్=ఇంద్రునిగా, హువేమ=ఆహ్వానింతుము.

తాత్పర్యము : ఓ రాజా! అరుణ మిత్యాది విశేషణ విశిష్టుడవైన నిన్ను స్తోత్రములందు ఇంద్రునిగా నాహ్వానింతుము. ('అరుణమ్' ఇత్యాది విశేషణము లర్థమందు వివరించబడినవి.) అధ్వర్యుc డీ మంత్రమును పఠించుచు యజమానుడైన రాజు నభిమంత్రించవలెను.

12. మంత్రము : **ప్ర బాహవా సిసృతం జీవసే నః । ఆ నో గవ్యూతిముక్షతం ఘృతేన । ఆ నో జనే శ్రవయతం యువానా। శ్రుతం మే మిత్రావరుణా హవేమా, ఇతి ।**

అర్థము : హే బాహవా!=ఓ యుభయ బాహువులారా!, నః=మాయొక్క, జీవసే=జీవనముకొఱకు, ప్రసృతమ్=వ్యాపించుడు. నః=మాయొక్క, గవ్యూతిమ్=గో సమూహమును, ఘృతేన=నేతితో, ఉక్షతమ్=తడుపుడు. యువానా=పరస్పరము కలసినవారైన మీరు, నః=మమ్ము, జనే=జనసమూహమునందు, ఆశ్రవయతమ్=అంతటను ప్రఖ్యాపనము చేయుడు. హే మిత్రావరుణా!=మిత్రావరుణ రూపములైన యో బాహువులారా!, మే=నాయొక్క, ఇమా హవా=ఈ యాహ్వానమును, శ్రుతమ్=వినుడు.

తాత్పర్యము : ఓ బాహువులారా! మీరుభయులు మా జీవనముకై వ్యాప్తినొందుడు. బాహువులను చోచవలెనని యర్థము. మా గో సమూహమును నేతితో తడుపుడు. తరుణములై పరస్పరము కలసినవారైన మీరు మమ్ము జనసమూహమునందంతటను ప్రఖ్యాతులను చేయుడు. మిత్రావరుణ రూపములైన యో బాహువులారా! నా యీ యాహ్వానమును వినుడు. ఈ మంత్రమును పఠించుచు నధ్వర్యుడు యజమానుని బాహువులను చాచవలెను.

13. మంత్రము : **ఇన్ద్రస్య తే వీర్యకృతః । బాహూ ఉపావహరామి (6), ఇతి ।**

బభూవావ్యయత్తేనేమమగ్న ఇహ వర్చసా సమజ్ధి వైయాఘ్రేకధి రాష్ట్రవర్ధనః పాజ్యేన ఛన్దసోపావహరామి ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమప్రపాఠకే పఞ్చదశోనువాకః ॥౧౫॥

అర్థము : హే రాజన్!=ఓ రాజా!, వీర్యకృతః=పరాక్రమకారియు, ఇన్ద్రస్య=పరమైశ్వర్య యుక్తుడవునగు, తే=నీయొక్క, బాహూ=బాహువులను, ఉపావహరామి=సంకుచితములనుగా జేయుచున్నాను (ముడుచుచున్నాను).

తాత్పర్యము : ఓ రాజా! నీవు పరాక్రమించువాడవు. పరమైశ్వర్య యుక్తుడవు. అట్టి నీ బాహువులను మఱల ముడుచుచున్నాను. అధ్వర్యుc డీ మంత్రమును పఠించుచు చోచిన యజమానుని బాహువులను ముడువవలెను.

పంచదశానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమప్రపాఠకే
షోడశోఽనువాకః

1. మంత్రము : **అభి ప్రేహి వీరయస్వ । ఉగ్రశ్చేత్తా సపత్నహా, ఇతి ।**

అవతారిక: పంచదశానువాకమునందు రాజాభిషేకము చెప్పcబడినది. ఈ షోడశానువాకమునందు తదంగముగ రథారోహణము చెప్పcబడుచున్నది.

వివరణము : ఈ మంత్రము అష్టమానువాకారంభమున వ్యాఖ్యాతము. ఆహవనీయాగ్నికెదుట రథము సిద్ధముగ నుండవలెను. అధ్వర్యుc డీ మంత్రమును పఠించుచుcడగా యజమానుcడైన రాజు రథమున కభిముఖముగ వెళ్ళవలెను.

2. మంత్రము : **అతిష్ఠ వృత్రహన్తమః । తుభ్యం దేవా అధిబ్రువన్, ఇతి ।**

వివరణము: ఈ మంత్రము కూడ నష్టమానువాకమునందే వ్యాఖ్యానించcబడినది. రథము నెక్కుచున్న రాజును అధ్వర్యుc డీ మంత్రమును పఠించుచు నభిమంత్రించవలెను.

3. మంత్రము : **అజ్యోన్యజ్యోవభితో రథం యౌ । ధ్వాన్తం వాతాగ్ర మనుసంచరన్తౌ । దూరే హేతిరిన్ద్రియావా న్పతత్రీ ।**

తే నోకగ్నయః పప్రయః పారయన్తు, ఇతి ।

అర్థము : అజ్యోన్యజ్యోవభితో=రథముయొక్క. దక్షిణ భాగమునందలి చక్రములు, న్యజ్యోన్యజ్యోవభితో=రథముయొక్క ఉత్తరభాగమునందలి చక్రములు, రథమ్ అభి=రథమున కంతటను (ఉభయ పార్శ్వములందు)ధ్వాన్తమ్=ధ్వనియుక్తమైన, వాతాగ్రమ్=వాయువుయొక్క పూర్వభాగమును, అనుసంచరన్తౌ=అనుసరించి సంచరించుచున్నవై, (గచ్ఛతఃగచ్ఛతఃవెళ్లుచున్నవి). దూరేహేతిఃదూరేహేతిఃఇన్ద్రియావాన్, పతత్రీదూరేహేతిఃదూరేహేతి రిత్యాది నామకములైన మూcడు అగ్నులు, పప్రయఃపప్రయఃగమనమును పూరించుచున్నవై, నఃనఃమమ్ము, పారయన్తుపారయన్తుగమన సమాప్తిని పొందించుcగాక.

తాత్పర్యము : రథము నాలుగు చక్రములు కలిగియుండును. కావున రథము యొక్క దక్షిణ భాగమునందలి రెండు చక్రములు, ఉత్తరభాగమునందలి రెండు చక్రములును రథము యొక్క యుభయ పార్శ్వములందు వాయువుయొక్క పూర్వభాగము ననుసరించి సంచరించుచున్నవై వెళ్ళుచున్నవి. వాయువుకంటెను శీఘ్రవేగముతో వెళ్ళుచున్నవని యర్థము. దూరేహేతి, ఇంద్రియావత్తు, పతత్రి యను పేరులు కల మూcడగ్నులు రథగమనమును పూరించుచున్నవై గమన సమాప్తిని పొందించుcగాక. ఈ మంత్రమును పఠించుచు నధ్వర్యుcడు రథచక్రముల నంతటను తాcకవలెను.

4. మంత్రము : **నమస్త ఋషే గద । అవ్యథాయై త్వా స్వధాయై త్వా (1) । మా న ఇన్ద్రాభిత స్త్వదృష్వారిష్టాసః ఏవా**

బ్రహ్మన్తవేదస్తు, ఇతి ।

అర్థము : హే ఋషే!=అతీంద్రియ ద్రష్టవైన యో పురోహితా!, తే=నీకొఱకు, నమః=నమస్కారము, అస్తు=అగుఁగాక. గద(కథయ)=మాకు హితమును చెప్పుము. అవ్యథాయై=శత్రుకృతమైన వధ లేకుండుటకై, త్వా=నిన్ను, (భజామః=సేవించుచున్నాము). స్వధాయై=అన్నముకొఱకు, త్వా=నిన్ను, భజామః=సేవించుచున్నాము. హే ఋష్వ!=పురోహితాత్ముఁడవైన యో ఋషీ!, ఇన్ద్ర!=ఓ పరమైశ్వర్య సంపన్నుఁడా!, నః=మాకు, త్వత్=నీ యనుగ్రహమువలన, అరిష్టాసః=మేము నివారించుటకు శక్యముకాని ప్రత్యవాయములు, అభితః=అంతటను, మా భూవన్=కలుగకుండుఁగాక. హే బ్రహ్మన్!=ఓ బ్రహ్మా!, తవైవ=నీ యనుగ్రహమువలననే, ఇత్=ఈ విధముగనే, అస్తు=అగుఁగాక.

తాత్పర్యము : అతీంద్రియ ద్రష్టవైన యో పురోహితా! నీకు నమస్కారము. మాకు హితమును చెప్పుము. శత్రుకృత హింస లేకుండుట కొఱకు, అన్నముకొఱకును నిన్ను సేవించుచున్నాము. పురోహితాత్ముఁడవైన యో ఋషీ! ఓ పరమైశ్వర్య సంపన్నుఁడా!, మాకు నీ యనుగ్రహమువలన మేము బాధించుటకు శక్యములు కాని ప్రత్యవాయము లంతటను కలుగకుండుఁగాక. ఓ బ్రహ్మా! నీ యనుగ్రహమువలనే యిది యీ విధముగనే యగుఁగాక. ఈ మంత్రమును పఠించుచు నధ్వర్యుఁడు పురోహితు నభిమంత్రించవలెను.

5. మంత్రము : **తిష్ఠా రథే అధి యద్వ్రజహస్తః, ఇతి ।**

అర్థము : హే సారథే!=ఓ సారథీ!, త్వమ్=నీవు, యత్ వ్రజహస్తః=ఏ కారణమువలన వ్రజహస్తుఁడవో,తత్=ఆ కారణమువలన, రథే=రథమునందు, అధితిష్ఠా(ష్ఠ)=అధిరోహించి యుండుము.

తాత్పర్యము : ఓ సారథీ! నీవు వ్రజహస్తుఁడవగుటవలన రథము నధిరోహించి యచట నుండుము. ఈ మంత్రముచే సారథి నభిమంత్రించవలెను.

6. మంత్రము : **ఆ రశ్మీన్దేవ యువసే స్వశ్వాః, ఇతి ।**

అర్థము : హే దేవ!=రథప్రవర్తకుఁడవైన యో దేవా!, స్వశ్వాః=శోభనములైన యశ్వములు కల, త్వమ్=నీవు, రశ్మీన్=పగ్గములను, ఆయువసే=తీసికొని మిశ్రము చేయుము.

తాత్పర్యము : రథప్రవర్తకుఁడవైన యో దేవా! మంచి గుఱ్ఱములు కల నీవు పగ్గములను తీసికొని కలుపుము (మిశ్రము చేయుము). ఈ మంత్రమును పఠించుచు గుఱ్ఱముల పగ్గములను తీసికొనవలెను.

7. మంత్రము : **ఆతిష్ఠ వృత్రహన్నాతిష్ఠన్తం పరి । అను త్వేన్ద్రో మదత్వను త్వా మిత్రావరుణౌ, ఇతి ।**

వివరణము : ఈ మంత్రము అష్టమానువాకమునందు వ్యాఖ్యానించఁబడినది. ఇందు నాలుగు మంత్రముల ప్రతీకములు కలవు. ఈ ప్రతీకములు గల మంత్రములచే రథారూఢుఁడైన రాజు నభిమంత్రించవలెను.

8. మంత్రము : **ద్యౌశ్చ త్వా పృథివీ చ ప్రచేతసా । శుక్రో బృహద్దక్షిణా త్వా పిపర్తు । అను స్వధా చికితాగ్ం సోమో అగ్నిః। అనుత్వా కవతు సవితా సవేన (2), ఇతి ।**

అర్థము : ఈ మంత్రమునందలి మొదటి పాదత్రయము అష్టమానువాకాంత్యమున వ్యాఖ్యానించబడినది. హే రాజన్!=ఓ రాజా!, సవితా=సవిత్రు దేవుడు, సవేన=ప్రేరణముచేత, త్వా=నిన్ను, అస్వవతు=అనుకూలుడగుచు రక్షించుగాక.

తాత్పర్యము : తాత్పర్యము స్పష్టము. ఇది యైదవ యభిమంత్రణ మంత్రము. ఈ మంత్రమును కూడ పఠించుచు రథారూఢుడైన రాజు నభిమంత్రించవలెను.

9. మంత్రము : **ఇన్ద్రం విశ్వా అవీవృధన్ । సముద్రవ్యచసం గిరః । రథీతమగ్ం రథీనామ్ । వాజానాగ్ం సత్పతిం పతిమ్, ఇతి ।**

వివరణము : ఇది యాఱవ యభిమంత్రణ మంత్రము. ఈ మంత్రము పంచదశానువాకమునందు వ్యాఖ్యానించబడినది.

10. మంత్రము : **పరి మా సేన్యా ఘోషాః । జ్యానాం వృఞ్జన్తు గృధ్నవః । మేథిష్యాః పిన్వమానా ఇహ । మాం గోపతిమభిసంవిశన్తు, ఇతి ।**

అర్థము : సేన్యాః=పరకీయ సేనయందు పుట్టిన, జ్యానామ్=వింటినారులయొక్క, ఘోషాః=నాదములు, మా=నన్ను, పరివృఞ్జన్తు=అంతటను వర్జించుగాక. గృధ్నవః=పరరాష్ట్రమును గ్రహించుటయందిచ్ఛ కలవియు, మేథిష్యాః=శత్రుమును కలసికొనుటయందు ఉచితములును, ఇహ=ఈ కర్మయందు(యుద్ధవిశేషమునగాని), అప్రతికూలముగ నన్ను సంతోషపఱుచుచున్నవియునగు, తాదృశాః=అటువంటి జ్యాఘోషలు, గోపతిమ్=భూపతినైన, మామ్=నన్ను, అభిసంవిశన్తు=అంతటను ప్రవేశించుగాక.

తాత్పర్యము : పరకీయ సేనయందు పుట్టిన వింటినారుల ధ్వనులు నావిషయమున ప్రవర్తింపకుండుగాక. ఆ వింటినారి ధ్వనులు పరరాష్ట్ర గ్రహణేచ్ఛ కలవి. చెవిని సోకుటకు తగినవి. ఈ కర్మయందు అప్రతికూల మగునట్లుగ తృప్తిపరచునవి. అట్టి జ్యాహోషలు భూపతినైన నన్ను అంతటను ప్రవేశించుగాక. శత్రుసంబంధులైన ఘోషలన్నియు అప్రతికూల మగుటచే స్వకీయ ఘోష లగుగాక యని యర్థము. అధ్వర్యుడీ మంత్రమును యజమానునిచేత పఠింపజేయవలెను.

11. మంత్రము : **తన్మే కనుమతి రనుమన్యతామ్ । తన్మాతా పృథివీ తత్పితా ద్యౌః (3) । తద్గ్రావాణః సోమసుతో మయోభువః । తదశ్వినా శ్రుణుతగ్ం సౌభగా యువమ్, ఇతి ।**

అర్థము : అనుమతిః=అనుమతి యను మే=నాయొక్క, తత్=ఆ కర్మను, అనుమన్యతామ్=అంగీకరించుగాక. పృథివీ మాతా=పృథివి యను తల్లి, తత్, అనుమన్యతామ్. ద్యౌః పితా=ద్యులోక రూపుడైన తండ్రి, తత్, అనుమన్యతామ్. సోమసుతః=సోమము నభిషవము చేయునవియు, మయోభువః=సుఖమును కలుగజేయునవియునగు, గ్రావాణః=పాషాణములు(ఱాలు), తత్, అనుమన్యన్తామ్. హే

అశ్వినా (నౌ)!=ఓ యశ్వినులారా!, సౌభగా (గౌ)=భాగ్యవంతులైన, యువమ్ (వామ్)=మీరు, తత్=దానిని, శ్రుణుతమ్= వినుఁడు.

తాత్పర్యము : అనుమతి దేవియు, పృథివి యను తల్లియు, ద్యులోక రూపుఁడైన తండ్రియు నా కర్మ నంగీకరింతురు గాక. సోమము నభిషవము చేయునవియు, సుఖమును కలుగఁజేయునవియు నగు పాషాణములు కూడ ఆ కర్మ నంగీకరించుఁగాక. ఓ యశ్వినులారా! భాగ్యవంతులైన మీరు దానిని వినుఁడు. ఈ మంత్రమును కూడ యజమానునిచే నధ్వర్యుఁడు పఠింపజేయవలెను.

12. మంత్రము :**అర్వతే హేడ ఉదుత్తమమ్, ఇతి ।**

వివరణము: ''అర్వతే హేడ'', ''ఉదుత్తమమ్'' అను నీ రెండు మంత్రములు సంహితయందలి ''వైశ్వానరే చ '' అను ననువాకమునందు వ్యాఖ్యానించఁబడినవి.ఈ మంత్రములతోఁ గలసి మూఁడు మంత్రములచే యజమాను నభిమంత్రించవలెను. ఆ మూఁడు మంత్రములలో రెండు మంత్రముల ప్రతీకము లిచట చూపఁబడినవి.

13. మంత్రము :**ఏనా వ్యాఘ్రం పరిషస్వజానాः సింహగ్ం హిన్వతి మహతే సౌభగాయ ।సముద్రం న సుహువం తస్థివాగ్ంసమ్ ।మర్మృజ్యన్తే ద్వీపినమప్స్వన్తः, ఇతి ।**

అర్థము : వ్యాఘ్రమ్=వ్యాఘ్రమువలె నప్రధృష్యుఁడును, సింహమ్=సింహసమాన శక్తి యుక్తుఁడునైన, ఏనా (ఏనమ్)=ఈ రాజును,పరిషస్వజానాः=ఆలింగనము చేసికొనుచున్న బ్రాహ్మణులు, బంధువులును, మహతే సౌభగాయ=గొప్ప సౌభాగ్యముకొఱకు, హిన్వన్తి=సంతోషపఱచుచున్నారు. ఆశీర్వాదములను చేయుచున్నారని యర్థము. సముద్రం న=సముద్రమునువలె, సుహువమ్=సుఖముగ నాహ్వానింపఁ శక్యుఁడును, తస్థివాంసమ్=ఆ స్థానమునందు ఉన్నవాఁడునగు, ఏనమ్=ఈ రాజును, అప్స్వన్తः= జలమధ్యమందు, ద్వీపినమ్=గజమునువలె, మర్మృజ్యన్తే=అభిషేక లేపములను శోధించుచున్నారు (తుడుచుచున్నారు).

తాత్పర్యము : యజమానుఁడైన యీ రాజు వ్యాఘ్రమువలె నప్రధృష్యుఁడు బెదిరింప నలవి కానివాఁడని యర్థము. సింహ సమాన శక్తి కలవాఁడు. అట్టి యీ రాజు నాలింగనము చేసికొనుచున్న బ్రాహ్మణులు, బంధువులును సంతోషపఱచుచున్నారు.ఆశీర్వదించుచున్నారని యర్థము.మఱియు నీ రాజు సముద్రమునువలె నాహ్వానింప శక్యుఁడు. ఆ స్థానమునం దున్నవాఁడు. అట్టి యితనిని శరీరముమీఁదఁగల అభిషేక లేపములను తుడుచుచు జలమధ్యమునఁ గల గజమును ప్రక్షాళనము చేయువిధముగ శుద్ధునిఁ జేయుచున్నారు. అభిమంత్రణ మంత్రములలో నిది తృతీయము.

14. మంత్రము :**ఉదసావేతు సూర్యः । ఉదిదం మామకం వచः । ఉదిహి దేవ సూర్య (4) । సహవగ్ంనా మమ । అహం వాచో వివాచనమ్ । మయి వాగస్తు ధర్ణసిः । యన్తు నదయో వర్షన్తు పర్జన్యాः । సుపిప్పలా ఓషధయో భవన్తు, ఇతి ।**

అర్థము : అసౌ=ఈ రాజు, సూర్యః=సూర్యసముఁడై, ఉదేతు=అభ్యుదయమును పొందుఁగాక. మామకమ్ ఇదం వచః=నా యీ యాశీర్వాద రూపమైన వాక్కు, ఉదేతు=అభివృద్ధిని పొందుఁగాక. హే సూర్య దేవ!=దీప్యమానుఁడవైన యో రాజా!, మమ=బ్రాహ్మణుఁడనైన నాయొక్క, సహ వగ్నునా=వచనముతోఁ(ఆశీర్వాదముతోఁ)గూడ, త్వమ్=నీవు, ఉదిహి=అభ్యుదయమును పొందుము. అహమ్=పురోహితుఁడనైన నేను, వాచః=ధర్మ్యధర్మ్యాత్మకమైన వాక్కుయొక్క, వివాచనమ్=విశేషముగ నభివదన సామర్థ్యమును, ప్రాప్నుయామ్=పొందుదును గాక. మయి=నాయందలి, సా వాక్=ఆ యాశీర్వాద రూప వాక్కు, ధర్ణసిః=ధరణశీలము(సుప్రతిష్ఠితము), అస్తు=అగుఁగాక. నదయః=నదులు, యన్తు=పూర్ణములై ప్రవహించుఁగాక. పర్జన్యాః=మేఘములు, వర్షన్తు=తమ తమ కాలమునందు వర్షించుఁగాక. ఓషధయః=వీహ్యాదులైన యోషధులు, సుపిప్పలాః=శోభన ఫలోపేతములు, భవన్తు=అగుఁగాక.

తాత్పర్యము : ఈ రాజు సూర్యసముఁడై అభ్యుదయము నొందుఁగాక. నా యీ యాశీర్వాద రూపమైన వాక్కు అభివృద్ధి నొందుఁగాక. దీప్యమానుఁడవైన యో రాజా! బ్రాహ్మణుఁడనైన నాయొక్క యాశీర్వాద రూప వాక్కుతోఁ గూడ నీవు అభ్యుదయమును పొందుము. పురోహితుఁడనైన నేను ధర్మ్యధర్మ్యాత్మికమైన వాక్కుయొక్క విశేషముగ నభివదన సామర్థ్యమును పొందుదును గాక. నాయందున్నటువంటి యాశీర్వాదరూప వాక్కు సుప్రతిష్ఠిత మగుఁగాక. నదులన్నియు పూర్ణములై ప్రవహించుఁగాక. మేఘములు తమ తమ కాలమునందు వర్షించుఁగాక. వ్రీహ్యాదులైన యోషధులు శోభన ఫలోపేతము లగుఁగాక. అధ్వర్యుఁడు యజమానునిచేత నీ మంత్రమును పఠించుచు పైనున్న యాదిత్యునిఁ జూపించవలెను.

15. మంత్రము :అన్నవతా మోదనవతా మామిక్షవతామ్ । ఏషాగ్ం రాజా భూయాసమ్, ఇతి ।

స్వధాయై త్వా సవేన ద్యౌః సూర్య సప్త చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమప్రపాఠకే షోడశోఽనువాకః ॥౧౬॥

అర్థము : అన్నవతామ్=తినఁదగిన ప్రశస్త భక్ష్య భోజ్యములు కలవియు, ఓదనవతామ్=ప్రభూతమైన వ్రీహి యవాజ్వాద్యాద్యోదనము కలిగియున్నవియు, ఆమిక్షవతామ్=దధి క్షీరాది రసద్రవ్యములతోఁ గూడియున్నవియునగు, ఏషామ్=ఈ గ్రామములకు, అహమ్=నేను, రాజా=స్వామిని, భూయాసమ్=అగుదును గాక.

తాత్పర్యము : యజమానుఁడనైన నే నీ గ్రామములకు స్వామి నగుదును గాక. ఈ గ్రామములు తినుటకు యోగ్యములైన భక్ష్యభోజ్యములు కలవి. ప్రభూతమైన వ్రీహి యవాజ్వాదికమైన ఓదనముతోఁ గూడియున్నవి. మఱియు ఆమిక్షా శబ్దముచే నుపలక్షితములైన దధి క్షీరాది రసద్రవ్యములతోఁ గూడియున్నవి. యజమానుఁడైన రాజు ఈ మంత్రమును పఠించుచు జనపదములను చూడవలెను.

షోడశానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమప్రపాఠకే
సప్తదశోఽనువాకః

1. మంత్రము : **యే కేశినః ప్రథమాः సత్రమాసత । యేభిరాభృతం యదిదం విరోచతే । తేభ్యో జుహోమి బహుధా ఘృతేన । రాయస్పోషేణేమం వర్చసా సగ్ంసృజాథ, ఇతి ।**

అవతారిక : షోడశానువాకమునందు రాజాభిషేకాంగమైన రథారోహణ మభిహితమైనది. ఈ సప్తదశానువాకమునందు రాజాభిషేకాంగమైన వపనము చెప్పఁబడుచున్నది. ''యే కేశినో నర్తే బ్రహ్మణ ఇతి ద్వే ఆహుతీ హుత్వా'' అను కల్పసూత్రము 'యే కేశినః' ఇత్యాదులైన రెండు ఋక్కులచే రెండు ఆహుతులను హోమము చేయవలెనని చెప్పినది. అందు ప్రథమాహుతి ఋక్కు.

అర్థము : ప్రథమాः=ఇతర దేవతలకంటె పూర్వము ప్రవృత్తులైన, యే కేశినః=కేశవంతులైన యే అగ్ని వాయు సూర్యులు, సత్రమ్ ఆసత=సత్ర యాగము ననుష్ఠించిరో, యత్ ఇదమ్=ఏ యీ జగత్తు, విరోచతే=విశేషముగ ప్రకాశించుచున్నదో, తత్ ఇదమ్=ఆ యీ సర్వజగత్తు, యేభిః=ఏ యగ్ని వాయు సూర్యులచే, ఆభృతమ్=సంపాదించఁబడినదో, తేభ్యః=ఆ దేవతలకొఱకు, ఘృతేన=ఆజ్యముచే, బహుధా=బహుప్రకారముగ, జుహోమి=హోమము చేయుచున్నాను. (హే దేవాः!=కేశవంతులైన యో దేవతలారా!), ఇమమ్=ఈ రాజును, రాయస్పోషేణ =ధనపుష్టితోడను, వర్చసా=బలముతోడను, సంసృజాథ=కలుపుఁడు.

తాత్పర్యము : దేవతలలో కేశవంతులైన యగ్ని వాయు సూర్యులితర దేవతలకంటె పూర్వము ప్రవృత్తులై సత్రయాగము ననుష్ఠించిరి. ఈ ప్రకాశించుచున్న సర్వజగత్తు కేశవంతులైన యా యగ్ని వాయు సూర్యులచే సంపాదించఁబడినది. అట్టికేశులైన ఓ యగ్ని వాయు సూర్యులారా! మీ రీ రాజును ధనపుష్టికలవానినిగాను, బలము కలవానినిగాను చేయుఁడు. ఇది ప్రథమాహుతి ఋక్కు.

2. మంత్రము : **నర్తే బ్రహ్మణస్తపసో విమోకః । ద్వినామ్నీ దీక్షా వశినీ హ్యుగ్రా । ప్ర కేశాः సువతే కాణ్డినో భవన్తి । తేషాం బ్రహ్మైదీశే వపనస్య నాన్యः, ఇతి ।**

అర్థము : బ్రహ్మణः ఋతే=మహాంతమైన యీ వపనము లేకుండ, తపసः=అభిషేకవ్రత రూప తపస్సునకు, విమోకः=సమాప్తి, నాస్తి=లేదు. దీక్షా హి=వ్రతరూపమునైన యీ యభిషేక దీక్ష, కేశినీ=కేశిని యని, ఉగ్రా=ఉగ్ర యని, ద్వినామ్నీ=నామద్వయముతోఁ గూడినది. అస్యాः=ఈ రాజుయొక్క కేశాः=కేశములు, ప్రసువతే=ప్రకర్షముగ నత్యంతములై వృద్ధిపొందుచున్నవి. అతః ఏవ=కనుకనే, కాణ్డినः భవన్తి=బహుసమూహ యుక్తములగుచున్నవి. తేషామ్=వర్ధమానములు, బహుసమూహ యుక్తములునైన యా కేశములయొక్క, వపనస్య=వపనమునకు, బ్రహ్మైత్ (బ్రహ్మ। ఇత్)=ప్రజాపతియే, ఈశే=సమర్థఁడగుచున్నాఁడు. అన్యः=ఇతరుఁడు, న=సమర్థుఁడు కాఁడు.

తాత్పర్యము : పరివృఢమైన యీ వపనము లేకుండ నభిషేక నామక వ్రతరూప తపస్సునకు సమాప్తి లేదు. ప్రారంభించcబడిన వ్రతము సమాప్తి చేయcదగినది కదా! ఈ యభిషేకాఖ్య వ్రతమునకు వపనముతోనే సమాప్తి. వ్రతరూపమునైన యీ యభిషేక దీక్షకేశిని యని, ఉగ్ర యని రెండు నామములు కలిగియున్నది. ఆ రెండింటిలో కేశిని నామక దీక్షచే సర్వప్రజలు వశ్యు లగుదురు. ఉగ్ర నామక దీక్షచే శత్రువులు తిరస్కృతులగుదురు. దీక్షకు ద్వివిధ వ్రతత్వము సోమప్రకరణమందు ''ఏతద్వై సృజఘనం నామ వ్రతమితి ప్రథమమ్ , ఏతద్వై కురుపవి నామ వ్రతమితి ద్వితీయమ్'' అని యామ్నాత మైనది. ఇందువలన ఈ వ్రతము యొక్క సమాప్తికై వపనమును చేయవలెను. ఈ రాజుయొక్క కేశములు ప్రకర్షముగ నత్యంతములై (మిక్కిలి పొడవైనవై) వృద్ధి నొందుచున్నవి. కనుకనే బహుసమూహ యుక్తములై యున్నవి. వర్ధమానములును, బహుసమూహ యుక్తములునైన యా కేశములయొక్క వపనమునకు ప్రజాపతియే సమర్థcడు. ఇతరుcడు సమర్థcడు కాcడు. అందువలన ప్రజాపతి రూపుcడైన యీ పురోహితుcడు వపనమును చేయవలెనని యర్థము. ఇది ద్వితీయాహుతి ముక్కు. వపనము=కేశఖండనము.

3. మంత్రము : **ఆరోహ ప్రోష్ఠం విషహస్వ శత్రూన్ । అవాస్రాగ్దీక్షా వశినీ హ్యుగ్రా (1) । దేహి దక్షిణాం**

ప్రతిరస్వా ऽకయుః। అథా ముచ్యస్వ వరుణస్య పాశాత్, ఇతి ।

అర్థము : హే రాజన్!=ఓ రాజా!, ప్రోష్ఠమ్=ఆసందీరూపమైన మంచకమును (పీఠమును), ఆరోహ=అధిష్ఠించుము. శత్రూన్=శత్రువులను, విషహస్వ=విశేషముగ పరిభవించుము. వశినీ ఉగ్రా దీక్షా=వశిని, ఉగ్ర యను నామద్వయము కల దీక్ష, అవాస్రాక్ హి=సమాప్తము కదా! (తస్మాత్=ఆ కారణమువలన, పురోహితాయ=పురోహితునికొఱకు,) దక్షిణామ్=దక్షిణను, దేహి=ఒసcగుము. అయుః=దీర్ఘాయువును, ప్రతిరస్వ=పొందుము. అథా (థ)=అనంతరము, వరుణస్య=వరుణునియొక్క, పాశాత్=రథనిర్బంధరూప పాశమునుండి, ముచ్యస్వ=విముక్తcడవు కమ్ము.

తాత్పర్యము : ఓ రాజా! ఆసందీరూపమైన పీఠము నెక్కుము. శత్రువులను విశేషముగ పరిభవించుము. కేశిని, ఉగ్ర యనెడి ద్వినామ్ని దీక్ష సమాప్తమైనది కావున పురోహితునికై దక్షిణ నొసcగుము. నీవు దీర్ఘాయువు నొందుము. అనంతరము రథనిర్బంధరూపమైన వరుణ పాశమునుండి విముక్తcడవు కమ్ము. యజమానుని స్థానమునందు మేడికఱ్ఱతోc జేసిన పీఠును (ఆసందిని) ఉంచి దానియందు రాజు ఆసీనుcడు కావలెను. ఆసీనుcడగుచున్న రాజును అధ్వర్యుc డీ మంత్రముచే నభిమంత్రించవలెను.

4. మంత్రము : **యేనావపత్సవితా క్షురేణ । సోమస్య రాజ్ఞో వరుణస్య విద్వాన్ । తేన బ్రహ్మణో వపతేదమస్యోర్జేమమ్ ।**

రయ్యా వర్చసా సగ్ంసృజాథ, ఇతి ।

అర్థము : (పురా=పూర్వము,) విద్వాన్=విద్వాంసుcడైన, సవితా=సూర్యుcడు, రాజ్ఞః=రాజాభిషేకమును పొందుచున్న, సోమస్య=సోమ దేవునియొక్కయు, వరుణస్య=వరుణ దేవునియొక్కయు,

(కేశాన్=కేశములను,) యేన క్షురేణ=ఏ కత్తిచే, అవపత్=వపనము చేసెనో, హే బ్రహ్మణః!=ప్రజాపతి రూపులైన పురోహితులారా!, తేన=ఆ కత్తిచే, అస్య=ఈ రాజుయొక్క, ఇదమ్=ఈ కేశజాతమును, వపత=వపనము చేయుఁడు. ఇమమ్=ఈ రాజును, రయ్యా=ధనముతోను, వర్చసా=బలముతోను, సంసృజాథ=కలుపుఁడు.

తాత్పర్యము : పూర్వము విద్వాంసుఁడైన సూర్యుఁడు రాజాభిషేకమును పొందుచున్న సోమ వరుణులయొక్క కత్తిచే వపనము చేసెను. ప్రజాపతిరూపులైన యో (బ్రాహ్మణులారా!) పురోహితులారా! ఈ రాజుయొక్క కేశజాతమును వపనము చేయుఁడు. ఈ రాజును ధనవంతుని బలవంతుని చేయుఁడు. పూర్వోక్తమైన ఆసందియం దాసీనుఁడైన రాజుయొక్క కేశముల నధ్వర్యుఁ డీ మంత్రమును పఠించుచు పురోహితునిచే వపనము చేయించవలెను.

5. మంత్రము : **మా తే కేశానను గాద్వర్చ ఏతత్। తతు ధాతా కరోథా తే। తుభ్యమిన్ద్రో బృహస్పతిః। సవితా వర్చ ఆదధాత్, ఇతి।**

అర్థము : హే రాజన్!=ఓ రాజా!, తే=నీయొక్క, వర్చః=బలము, కేశాన్ అను=కేశముల ననుసరించి, మా గాత్=పోకుండుఁగాక. తే ఏవ=నీకే, ఏతత్=ఈ వర్చస్సు, యథా భవతి=ఏ విధముగనుంటున్నదో, తథా=ఆ విధముగ, ధాతా=ధాత, కరోతు=చేయుఁగాక. తుభ్యమ్=నీకొఱకు, ఇన్ద్రః=ఇంద్రుఁడు, బృహస్పతిః=బృహస్పతి, సవితా=సూర్యుఁడు, (నూతనమపి) వర్చః=నూతనమైన (అధికమైన) వర్చస్సును కూడ, ఆదధుః=సంపాదింతురు గాక. ('ఇన్ద్రః ఆదధాత్' అని యీ విధముగ నింద్రాది పదములు క్రియతో నన్వయించునపుడు ఆదధాత్ అనియే యుండును. ఇంద్ర బృహస్పతి సవిత్ర పదములు సమష్టిగ నన్వయించునపుడు ఆదధుః అని సమన్వయించవలెను. ఇచట ప్రార్థనార్థమున ఉండవలసిన ఆదధాతు అను లోడంతమునకు బదులుగ ఆదధాత్ భూతార్థక లఙ్ ప్రయుక్తమైనది.)

తాత్పర్యము : ఓ రాజా! నీ బలము కేశములతోఁ గూడ పోకుండుఁగాక. ఈ వర్చస్సు నీకే యుండునట్లు ధాత చేయుఁగాక. నీకొఱకు ఇంద్ర బృహస్పతి సవిత్ర దేవతలు అధికమైన బలమును కూడ సంపాదింతురు గాక.

6. మంత్రము : **తేభ్యో నిధానం బహుధా వైచ్ఛన్। అన్తరా ద్యావాపృథివీ అపః సువః। దర్భస్తమ్బే వీర్యకృతే నిధాయ। పౌగ్ంస్యేనమం వర్చసా సగ్ంసృజాథ, ఇతి।**

అర్థము : తేభ్యః=ఆ వపనము చేయఁబడిన కేశములకొఱకు, నిధానమ్=స్థాపన ప్రదేశమును, ద్యావాపృథివీ అన్తరా=ద్యావాభూముల మధ్యభాగమును, అపః=ఉదకములను, సువః=స్వర్గమును, బహుధా=అనేక స్థానములనుగా, వైచ్ఛన్=బ్రాహ్మణులు విశేషముగ నిచ్ఛయించిరి. వీర్యకృతే=సామర్థ్యముచే సంపాదించఁబడిన, దర్భస్తమ్బే=దర్భస్తంబమందు, నిధాయ=ఆ కేశముల నుంచి, ఇమమ్=ఈ రాజును,

పౌంస్యేన=పౌరుషముతోను, వర్చసా=బలముతోను, హే బ్రాహ్మణాః!=ఓ బ్రాహ్మణులారా!, సంస్యజాథ=కలుపుఁడు.

తాత్పర్యము : వపనము చేయఁబడిన యా కేశములకై స్థాపన ప్రదేశమును బ్రాహ్మణులు బహుప్రకారముగ విశేషముగ నిర్ణయించిరి. ఆ స్థానమేది యనఁగా-ద్యావాభూముల మధ్యభాగము నొకస్థానమునుగా నిచ్చయించిరి. జలము ద్వితీయ స్థానమునుగాను, స్వర్గమును తృతీయ స్థానమునుగాను ఇచ్చయించిరి. సామర్థ్యముచే సంపాదించఁబడిన దర్భస్తంబమం దాకేశములనుంచి యో బ్రాహ్మణులారా! ఈ రాజును పౌరుషవంతునిగాను, బలవంతునిగాను చేయుఁడు.

7. మంత్రము : **బలం తే బాహ్వోఃసవితా దధాతు। సోమస్త్వా కనక్తు పయసా ఘృతేన। స్త్రీషు రూపమశ్వినై తన్నిధత్తమ్।**

పౌగ్ంస్యేనేమం వర్చసా సగ్ంసృజాథ, ఇతి ।

అర్థము : హే రాజన్!=ఓ రాజా!, తే=నీయొక్క, బాహువోఃబాహువులందు, బలమ్=బలమును, సవితా=సూర్యుఁడు, దధాతు=సంపాదించుఁగాక. సోమఃసోముఁడు, త్వా=నిన్ను, పయసా=క్షీరముచేతను, ఘృతేన=ఆజ్యముచేతను, అనక్తు=చేరినవానిగాఁ జేయుఁగాక. హే అశ్వినా (నౌ)!=ఓ యశ్వినులారా!, యువామ్=మీరు, ఏతత్ రూపమ్=ఈ రమణీయమైన రూపమును, స్త్రీషు=ఈ రాజుయొక్క స్త్రీలయందు, నిధత్తమ్=స్థాపించుఁడు. హే బ్రాహ్మణాః!, ఇమమ్, పౌంస్యేన, వర్చసా, సంస్యజాథ. అర్థము పూర్వవత్తు.

తాత్పర్యము : ఓ రాజా! నీ బాహువులందు బలమును సూర్యుఁడు సంపాదించుఁగాక. సోముఁడు నిన్ను క్షీరాజ్యములచే చేరినవానినిగాఁ జేయుఁగాక. ఓ యశ్వినులారా! మీ రీ రాజుయొక్క స్త్రీలయందు ఈ రమణీయమైన రూపమును స్థాపించుఁడు. ఓ బ్రాహ్మణులారా! మీ రీ రాజును పౌరుషవంతునిగాను, ధనవంతునిగాను చేయుఁడు. అధ్వర్యుఁడీ మంత్రమును పఠించుచు రాజును ఆజ్యమిశ్రమైన క్షీరముతోఁ గూడినవానినిగాఁ జేయవలెను.

8. మంత్రము : **యత్ష్మన్తం కఙ్కతస్తే లిలేఖ। యద్వా క్షురఃపరివవర్జ వపగ్ంస్తే। స్త్రీషు రూపమశ్వినైతన్నిధత్తమ్ ।**

పౌగ్ంస్యేనేమగ్ం సగ్ంసృజాథో వీర్యేణ (2), ఇతి ।

అవాస్రాగ్దీక్షా వశినీ హ్యగ్రా దధాద్వవర్జ వపగ్ంస్తే ద్వే చ ॥

యే కేశినో నర్తే మా తే బలం యత్ష్మన్తం పఞ్చ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమప్రపాఠకే సప్తదశోఽనువాకః ॥ ౧౭॥

అర్థము : హే రాజన్!=ఓ రాజా!, తే=నీకు, (వపనాత్ పురా=వపనమునకంటె పూర్వము,) కఙ్కతఃదువ్వెన, యత్ష్మన్తమ్=ఏ పాపటను, లిలేఖ=లిఖించెనో (చేసెనో), వా=లేదా, క్షురఃకత్తి, తే=నీకు,

వపన్=వపనము చేయుచు, యత్ = ఏ కేశజాతమును, పరివవర్జ=వపనము చేయక విడిచెనో, ఏతత్ రూపమ్=సీమంత లేఖనాత్మకము, వపన వర్జన నిమిత్తమునైన యీ దర్శనీయ రూపమును, హే అశ్వినా(నౌ)!=ఓ యశ్వినులారా!, స్త్రీషు=ఈ రాజుయొక్క స్త్రీలయందు, నిధత్తమ్=అలంకారమునకై యుంచుcడు. హే బ్రాహ్మణాः!=ఓ బ్రాహ్మణులారా!, ఇమమ్=ఈ రాజును, పౌంస్యేన=పురుష సంబంధియగు, వీర్యేణ= పరాక్రమముతో, సంసృజాథ=కలుపుcడు.

తాత్పర్యము : ఓ రాజా! నీకు వపనమునకు పూర్వము దువ్వెన చేసిన పాపటు, లేదా-కత్తి వపనము చేయుచు విడిచిన కేశజాతము,ఏవి కలవో, ఓ యశ్వినులారా! సీమంతలేఖనాత్మకమైన దర్శనీయ రూపమును, వపన వర్జన నిమిత్తమైన రూపమును రాజుయొక్క స్త్రీలయందు అలంకారమునకై యుంచుcడు. ఓ బ్రాహ్మణులారా! మీ రీ రాజును పురుషసంబంధి పరాక్రమము కలవానినిగాc జేయుcడు. అధ్వర్యుc డీ మంత్రమును పఠించుచు రాజు శిరస్సును ఆజ్యమిశ్రమైన పయస్సుతోc గూడినదానినిగాc జేయవలెను.

సప్తదశానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమప్రపాఠకే
అష్టాదశో ఽనువాకః

1. మంత్రము : **ఇన్ద్రం వై స్వా విశో మరుతో నాపాచాయన్ । సో కనపచాయ్యమాన ఏతం విఘన మపశ్యత్ । తమా హరత్ । తేనాయజత । తేనైవా కకస్తాం తగ్ం సగ్ంస్తమ్భం వ్యహన్ । యద్వ్యహన్ । తద్విఘనస్య విఘనత్వమ్, ఇతి ।**

అవతారిక : సప్తదశానువాకమునందు రాజాభిషేకాంగ వపనార్థ మంత్రములు చెప్పఁబడినవి. ఆ ప్రకరణముతో రాజాభిషేకము సమాప్త మైనది. ఈ యష్టాదశానువాకమునందు విఘనాఖ్యమైన యేకాహవిశేష మొకటి చెప్పఁబడుచున్నది. అందు ప్రథమమున విఘన నిర్వచన మీ మంత్రమునందు చూపఁబడుచున్నది.

అర్థము : ఇన్ద్రమ్=ఇంద్రుని, మరుతః=మరుత్సంజ్ఞకులైన, స్వాః విశః=తన ప్రజలు, నాపాచాయన్=కరప్రదానముచే పూజింపరైరి. సః=ఆ యింద్రుఁడు, అనపచాయ్యమానః=పూజింపఁబడనివాఁడై, ఏతం విఘనమ్=ఈ విఘన నామకమైన ఏకాహ క్రతువిశేషమును, అపశ్యత్=చూచెను. తమ్ ఆహరత్=ఆ యేకాహ క్రతువిశేష సామగ్రిని సంపాదించెను. తేన అయజత=ఆ విఘన క్రతువిశేషము ననుష్ఠించెను. తేనైవ=ఆ విఘన క్రత్వనుష్ఠానముచేతనే, ఆసామ్=ఈ ప్రజలయొక్క, తం సంస్తమ్భమ్=కప్పమును చెల్లింపకుండుట యను స్తంభనరూపమైన ప్రాతికూల్యాచరణమును, వ్యహన్=విహతము చేసెను. వ్యహన్ యత్ తత్=విహతము చేయుటవలన, విఘనస్య=విఘన క్రతువునకు, విఘనత్వమ్=విహన్తి అనేన కర్మణా అనువ్యుత్పత్తిచే విఘన మనెడి నామము సిద్ధించినది.

తాత్పర్యము : పూర్వ మొకానొకప్పుడు రాజ్యమేలుచున్న యింద్రునకు తన రాష్ట్రమునందలి మరుత్సంజ్ఞకులైన ప్రజలు కప్పము చెల్లించుటను మానిరి. ఆ విధముగ కప్పము నిచ్చుటచే పూజింపఁబడనివాఁడై యింద్రుడు తత్పరిహారమునకై విఘనాఖ్యమైన యేకాహ క్రతువు విశేషమును తెలిసికొని తత్సామగ్రిని సంపాదించి యా విఘన క్రతువు ననుష్ఠించెను. తదనుష్ఠానముచే నతఁ డా ప్రజల కరప్రదాన స్తంభన రూప ప్రాతికూల్యాచరణమును విహతము చేసెను. విహన్తి అనేన=ఈ కర్మచే విహతము చేసెననెడి వ్యుత్పత్తిచే విఘన కర్మకు విఘన మనెడి నామము సంపన్న మైనది. కరప్రదాన స్తంభనము=కప్పము నిచ్చుటను స్తంభింపజేయుట. ఇచట విఘన శబ్దమునకు నిర్వచనము చూపఁబడినది.

2. మంత్రము : **వి పాప్మానం భ్రాతృవ్యగ్ం హతే । య ఏతేన యజతే । య ఉ చైనమేవం వేద (1), ఇతి ।**

అర్థము : యః=ఏ పురుషుఁడు, ఏతేన యజతే=ఈ విఘన యాగము ననుష్ఠించునో, చ=మఱియు, యః ఉ=ఏ పురుషుఁడైతే, ఏనమ్=ఈ యాగమును, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, వేద=తెలిసికొనెనో, సః=ఆ యుభయవిధ పురుషుఁడు, పాప్మానం భ్రాతృవ్యమ్=పాప మనెడి శత్రువును, విహతే=విశేషముగ హతము చేయును.

తాత్పర్యము : ఈ విఘన క్రతువు ననుష్ఠించిన యతఁడును, ఈ విఘన క్రతువు నీ విధముగ తెలిసికొనినవాఁడును పాప మనెడి శత్రువును సంహరించును. ఇచట విఘనాఖ్యమైన యేకాహ క్రతువు విధించఁబడినది.

3. మంత్రము : **యగ్ం రాజానం విశో నాపచాయేయుః । యో వా బ్రాహ్మణస్తమసా పాప్మనా ప్రావృతః స్యాత్ । స ఏతేన యజేత । విఘనేనైవై నద్విహత్య । విశామాధిపత్యం గచ్ఛతి, ఇతి ।**

అర్థము : యం రాజానమ్=ఏ రాజును, విశః=ప్రజలు, నాపచాయేయుః=పూజింపరో (కప్పమును చెల్లించరో), వా=లేదా, యః బ్రాహ్మణః=ఏ బ్రాహ్మణుఁడు, తమసా పాప్మనా=తమోరూపమైన పాపముచే, ప్రావృతః స్యాత్=ప్రకర్షముగ నావరింపఁబడినవాఁ డగునో, సః=అతఁడు, ఏతేన యజేత=ఈ విఘన క్రతువు ననుష్ఠించవలెను. సః=ఆ విఘనకర్త, విఘనేనైవ=విఘన యాగానుష్ఠానముచేతనే, ఏనత్=ఈ తమోరూప పాపమును, విహత్య=విహతము చేసి, విశామ్ ఆధిపత్యమ్=ప్రజల కాధిపత్యమును, గచ్ఛతి=పొందును.

తాత్పర్యము : ప్రజలు తమ రాజును కప్పము చెల్లించి పూజించనిచో, లేదా, బ్రాహ్మణుఁడు తమోరూప పాపముచే ప్రకర్షముగ నావృతుఁడైనను, ఆ పూజింపఁబడని రాజు, తమోవంతుఁడైన యా బ్రాహ్మణుఁడును ఈ విఘన యాగము ననుష్ఠించవలెను. ఆ యాగానుష్ఠానముచేతనే బ్రాహ్మణుఁడు పాపరహితుఁ డగును. రాజు ప్రజల కాధిపత్యము వహించును. ఇచట యాగానుష్ఠానమునందు అధికారి చూపఁబడెను.

4. మంత్రము : **తస్య ద్వే ద్వాదశే స్తోత్రే భవతః । ద్వే చతుర్వింశే । ఔద్భిద్యమేవ తత్ । ఏతద్వై క్షత్రస్యౌద్భిద్యమ్ ।**

యదస్మై స్వా విశో బలిగ్ం హరన్తి (2), ఇతి ।

అర్థము : తస్య=ఆ విఘన క్రతువునకు, ద్వే ద్వాదశే స్తోత్రే=ద్వాదశాఖ్య స్తోమ యుక్తములైన రెండు స్తోత్రములు, భవతః=అనుష్ఠేయములు కావలెను. తథా=ఆ విధముగ, ద్వే చతుర్వింశే=చతుర్వింశస్తోమ యుక్తములైన రెండు స్తోత్రములు, భవతః=అనుష్ఠేయములు కావలెను. తత్=ఆ స్తోత్ర చతుష్టయము, ఔద్భిద్యమేవ=ఉద్భేదన సాధనమే. అస్మై=ఈ రాజుకొఱకు, స్వాః విశః=స్వకీయ ప్రజలు, బలిమ్=కప్పమును, హరన్తి యత్=ఇచ్చుచున్నారనుట యేది కలదో, ఏతత్ వై=ఈ కప్పము నిచ్చుటయే, క్షత్రస్య=క్షత్రియునకు, ఔద్భిద్యమ్=ఉద్భేదన సాధనము.

తాత్పర్యము : విఘన యాగమునకు ద్వాదశస్తోమ యుక్తములైన రెండు స్తోత్రములను, చతుర్వింశస్తోమ యుక్తములైన రెండు స్తోత్రములను అనుష్ఠించవలెను. ఈ స్తోత్ర చతుష్టయము ఉద్భేదన సాధనమే యగును. ఉద్భేదన మనఁగా-రాజునకు తన ప్రజలు కప్పమును చెల్లించుటయే. కప్పమును చెల్లింపకుండుట యనునది ప్రాతికూల్య మగును. అట్టి ప్రాతికూల్యమునకు ఉద్భేదనము కప్పమును చెల్లించుట యగును. ఆ యుద్భేదనము స్తోత్ర చతుష్టయముచే సిద్ధించును. ఇచట స్తోత్రవిశేషము విధించఁబడినది.

5. మంత్రము : **హరన్త్యస్మై విశో బలిమ్ । ఐనమప్రతిఖ్యాతం గచ్ఛతి । య ఏవం వేద, ఇతి ।**

అర్థము : యః=ఏ పురుషుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, వేద=తెలిసికొనెనో, అస్మై=ఈ వేత్తకొఱకు, విశః=ప్రజలు, బలిమ్=కప్పమును, హరన్తి=తెచ్చియిచ్చుచుందురు (పూజను చేయుదురు). ఏనమ్=ఈ వేత్తను, అప్రతిఖ్యాతమ్=ఎవ్వనిచేతను తిరస్కరింపఁబడనివానినిగా, కీర్తిః=కీర్తి, గచ్ఛతి=పొందుచున్నది.

తాత్పర్యము : ఈ పూర్వోక్త విధముగఁ దెలిసికొనిన రాజును తన ప్రజలు పూజింతురు. మఱియు నెవ్వనిచేతను నిరాకరింపబడనివానినిగా నితనిని కీర్తి పొందును. ఇచట వేదనము ప్రశంసించఁబడినది.

6. మంత్రము : ప్రబాహుగ్వా అగ్రే క్షత్రాణ్యాతేపుః । తేషామిన్ద్రః క్షత్రాణ్యాదత్త । న వా ఇమాని క్షత్రాణ్యభూవన్నితి । తన్నక్షత్రాణాం నక్షత్రత్వమ్ । ఆ శ్రేయస్తో భ్రాతృవ్యస్య తేజ ఇన్ద్రియం దత్తే । య ఏతేన యజతే । య ఉ చైనమేవం వేద (3), ఇతి ।

అర్థము : అగ్రే=పూర్వము, క్షత్రాణి=క్షత్రియ వంశమునందు పుట్టిన పురుషులు, ప్రబాహుగ్వై=బాహుళ్యముగానే, ఆతేపుః=అంతటను తపస్సు చేసిరి. తేషామ్=తపస్సు చేసిన వారియొక్క, క్షత్రాణి=బలములను, ఇన్ద్రః=ఇంద్రుఁడు, ఆదత్త=తీసికొనెను. తతః=అందువలన, ఇమాని క్షత్రాణి=ఈ ఈ బలములు, నాభూవన్వై ఇతి=లేనే లేవని, (సర్వే జనాః ఉక్తవన్తః=సర్వజనులు చెప్పిరి.) తత్=ఆ కారణమువలన, (ఇంద్రవిరోధులకు బలము లేనందువలన), క్షత్రాణామ్=బలరాహిత్య వాచకములైన క్షత్రపదములకు నక్షత్రత్వమ్=బలము లేనిదను నర్థముగల నక్షత్ర మనెడి పేరు, (సంపన్నమ్ అభూత్=సంపన్న మైనది.) యః=ఏ పురుషుఁడు, ఏతేన యజతే= ఈ విధున యాగము ననుష్ఠించునో, చ=మఱియు, యః ఉ=ఏ పురుషుఁడైతే, ఏనమ్=ఈ విధున క్రతువును, ఏవమ్=ఈపూర్వోక్త విధముగ, వేద=తెలిసికొనునో, సః=ఆ యుభయవిధ పురుషుఁడు, శ్రేయసః=అధికుఁడైన, భ్రాతృవ్యస్య=శత్రువుయొక్క, తేజః=ఆజ్ఞాశక్తిని, ఇన్ద్రియమ్=శరీరబలమును, ఆదత్తే=గ్రహించును.

తాత్పర్యము : పూర్వము మొకప్పుడు క్షత్రియ వంశమునందు పుట్టిన పురుష లంతటను తపస్సు చేసిరి. తపస్సు చేసినవారియొక్క బలముల నింద్రుడు తీసికొనెను. అందువలన ఈ బలములు లేనేలేవని సర్వజనులు చెప్పిరి. ఇంద్ర విరోధులకు బలము లేనందువలన బలరాహిత్య వాచియైన నక్షత్ర పదమునకు న క్షత్రమ్=బలము లేదను వ్యుత్పత్తిచే నక్షత్ర మను పేరు సంపన్నమైనది. కనుక ఇంద్రునివలె విధున క్రతువు ననుష్ఠించిన పురుషుఁడును, ఈ విధునక్రతువు నీ పూర్వోక్త విధముగ తెలిసికొనిన పురుషుఁడును అధికుఁడైన శత్రువుయొక్క ఆజ్ఞాశక్తిని, శరీర బలమును తీసికొనును. ఇచట శ్రుతి విధునయాగమును, తద్వేదనమును మఱల ప్రశంసించినది.

7. మంత్రము : తద్యథా హ వై సచక్రిణౌ కష్ణకాపుపావహితౌ స్యాతామ్ । ఏవమేతౌ యుగ్మన్తౌ స్తోమౌ । అయుక్షు స్తోమేషు క్రియేతే । పాప్మనోఽపహత్యై, ఇతి ।

అర్థము : సచక్రిణౌ=రథస్వాములు, కక్షకౌ=కపివలె గమన సమర్థులునైన, (ద్వౌ పురుషౌ=ఇద్దఱు పురుషులు) యథా=ఏ విధముగ, (లోకే=లోకమునందు,) ఉపావహితౌ=గమనమునకై సావధానులు, స్యాతామ్=అగుదురో, ఏవమ్=ఈ విధముగ, ఏతౌ యుగ్మన్తౌ స్తోమౌ=సమసంఖ్యా యుక్తములైన యీ ద్వాదశ చతుర్వింశ స్తోమములు, (క్రతోఃపారగమనే సమర్థౌ=క్రతువును సమాప్తిని పొందించుటయందు సమర్థములు.) తౌ ఉభౌ=ఆ యుభయస్తోమములు, అయుక్ షు స్తోమేషు క్రియేతే=విషమసంఖ్యా యుక్తములైన స్తోమములందు చేయఁబడవలసినవి కావలెను. ఏతత్=ఈ విధానము, పాప్మనఃపాపముయొక్క, అపహత్యై=వినాశముకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : లోకమునందు కపివలె గమన సమర్థులైన యిద్దఱు రథస్వాములు గమనమునకై సావధాను లగువిధముగ సమసంఖ్యా యుక్తములైన ద్వాదశచతుర్వింశ స్తోమములు క్రతువును సమాప్తి నొందించుటయందు సమర్థము లగును. ఆ యుభయ స్తోమములను విషమసంఖ్యా యుక్తములైన స్తోమములందు చేయవలెను. త్రివృత్పంచదశ సప్తదశైకవింశ నామకములైన చోదక ప్రాప్తములైన స్తోమములు విషమసంఖ్యా యుక్తములు. వానిస్థానమునందు ఈ ద్వాదశ చతుర్వింశ స్తోమములు రెండు ప్రయోక్తవ్యములు. వానిలో త్రివృత్పంచదశ స్తోమముల స్థానమునందు ద్వాదశస్తోమము, సప్తదశైకవింశ స్తోమముల స్థానమునందు చతుర్వింశ స్తోమము ప్రయోక్తవ్యములని వివేకము. ఇది పాపవినాశనమునకై యగును. పూర్వోక్త ద్వాదశచతుర్వింశ స్తోమముల కీ శ్రుతి స్థానవిశేషమును విధించినది.

8. మంత్రము : అప పాప్మానం భ్రాతృవ్యగ్ం హతే । య ఏతేన యజతే । య ఉ చైనమేవం వేద, ఇతి ।

అర్థము : యఃఏపురుషుఁడు, ఏతేన యజతే=ఈ విధున క్రతువు ననుష్ఠించునో, చ=మఱియు, యఃఏపురుషుఁడు, ఏనమ్=ఈ యాగమును, ఏవమ్=ఈ పూర్వోక్త విధముగ, వేద=తెలిసికొనెనో, సఃఆ యుభయవిధ పురుషుఁడు, పాప్మానం భ్రాతృవ్యమ్=పాపరూప శత్రువును, అపహతే=నశింపఁజేయును.

తాత్పర్యము : ఈ మంత్రము 2వ మంత్రవ్యాఖ్యానమున గతార్థమైనది. ఇచట శ్రుతి యాగానుష్ఠానమును, వేదనమును ప్రశంసించినది.

9. మంత్రము : తద్యథా హ వై సూతగ్రామణ్యఃఏవం ఛన్దాగ్ంసి । తేష్వసావాదిత్యో బృహతీ రభ్యూఢః (4) । సతో బృహతీషు స్తువతే సతో బృహన్ । ప్రజయా పశుభి రసానీత్యేవ, ఇతి ।

అర్థము : సూతగ్రామణ్యఃయథా హ వై=రథసారథులు, గ్రామనిర్వాహకులును లోకమునం దేవిధముగ ప్రవర్తింతురో, ఏవమ్=ఈ విధముగ, ఛన్దాంసి=గాయత్ర్యాది చ్ఛందస్సులు, (ప్రవర్తన్తే=ప్రవర్తించు చున్నవి). తేషు=ఆ గాయత్ర్యాది చ్ఛందస్సులలో, అసౌ ఆదిత్యఃఈ యాదిత్యుఁడు, బృహతీఃఅభ్యూఢఃబృహతీ చ్ఛందోయుక్తములైన ఋక్కుల నంగీకరించెను. తత్=ఆ కారణమువలన, సతో బృహతీషు=సతోబృహతీ నామక చ్ఛందోయుక్తములైన ఋక్కులందు, స్తువతే=స్తోత్రమును చేయవలెను. ప్రజయా=సంతానముతోను, పశుభిఃపశువులతోను, (సహితఃఅహమ్=కూడిన నేను,)

సతః=సన్మార్గవర్తియైన పురుషునికంటె, బృహన్=అధికుఁడనై, అసాని ఇత్యేవ=ఉందుననియే, స్తోతారః=స్తోత్రము చేయువారు, ప్రవర్తన్తే=ప్రవర్తించు చున్నారు.

తాత్పర్యము : రథస్వామి రథసారథులలో నే సారథి నంగీకరించునో, ఆ సారథియే రథమును నడుపును. రాజు గ్రామ నాయకులలో నెవని నంగీకరించునో ఆ గ్రామణియే గ్రామమును నడిపించుచుండును (పాలించుచుండును). ఆ విధముగనే గాయత్ర్యాది ఛందస్సులు కూడ ప్రవర్తించుచుండును. ఇచట ఆదిత్యుఁడు రథస్వామి రాజులవంటివాఁడు. గాయత్ర్యాది ఛందస్సు సూత గ్రామణులవంటివి. ఈ యాదిత్యుఁడు ఛందస్సులలో సతోబృహతీ నామక ఛ్ఛందోయుక్తములైన ఋక్కులనంగీకరించెను. కనుక స్తుతికర్తలు సతోబృహతీ నామక ఛందోయుక్త ఋక్కులందు స్తోత్రము చేయవలెను. ఆ స్తోత్రములకు ప్రత్యేకముగ నీ యభిప్రాయము కలదు. - ప్రజా పశువులతోఁ గూడియున్న నేను సన్మార్గవర్తియైన పురుషునికంటె నధికుఁడ నగుదు ననియే స్తుతికర్తలు ప్రవర్తింతురు. పూర్వోక్త స్తోమయుక్తములైన స్తోత్రభూతములైన ఋగ్విశేషముల నీ శ్రుతి విధించినది.

10. మంత్రము :వ్యతిషక్తాభిః స్తువతే । వ్యతిషక్తం వై క్షత్రం విశా । విశైవైనం క్షత్రేణ వ్యతిషజతి, ఇతి ।

అర్థము : వ్యతిషక్తాభిః=మిశ్రములైన ఋక్కులచే, స్తువతే=స్తోత్రము చేయవలెను. క్షత్రమ్=క్షత్రియ జాతి, విశా=వైశ్యజాతితో, వ్యతిషక్తం వై=మిశ్రమే యైనది. (ఏవం సతి=ఇట్లు అగుచుండఁగా, వ్యతిషక్త స్తోత్రేణ=మిశ్రిత ఋక్స్తోత్రముచే, అధ్వర్యుఃఅధ్వర్యుఁడు,) ఏనమ్=ఈ యజమానుని, విశా=వైశ్య జాతితోను, క్షత్రేణ=క్షత్రియ జాతితోను, వ్యతిషజతి=మిశ్రము చేసినవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : సతీబృహతీ యుక్తములైన ఋక్కులను ఛందోంతర యుక్తములైన ఋక్కులతో మిశ్రము చేయలెను. అనఁగా-ఒక ఋక్కు సతోబృహతి. మఱియొక ఋక్కు అన్యఛందో యుక్తము. మఱుల సతీబృహతి. మఱుల ఛందోంతరము అని యీ విధముగ వ్యతిషంగము చేయఁదగినది. అట్టి ఋక్కులందు స్తోత్రములు చేయవలెను. క్షత్రియ జాతి వైశ్య జాతితో మిశ్రమై యుంటున్నది. ప్రజలనుండి కప్పమును గైకొని రాజు రాజ్యమునేలుచున్నాఁడు. ఇట్లు కాఁగా వ్యతిషక్త స్తోత్రముచే నధ్వర్యుఁడీ యజమానుని వైశ్య జాతితోను, క్షత్రియ జాతితోను మిశ్రము చేసినవాఁ డగుచున్నాఁడు.

11. మంత్రము :వ్యతిషక్తాభిః స్తువతే । వ్యతిషక్తో వై గ్రామణీః సజాతైః । సజాతైరేవైనం వ్యతిషజతి, ఇతి ।

అర్థము : వ్యతిషక్తాభిః=మిశ్రములైన ఋక్కులచే, స్తువతే=స్తోత్రము చేయవలెను. గ్రామణీఃగ్రామ నాయకుఁడు, సజాతైఃసహోత్పన్నులైన భ్రాత్రాదులతోఁ గూడ, వ్యతిషక్తఃవై=మిశ్రీభూతుఁడైయే, వర్తతే=ఉంటున్నాఁడు. అధ్వర్యుఃఅధ్వర్యుఁడు, వ్యతిషక్త స్తోత్రేణైవ=మిశ్రీభూత స్తోత్రము చేతనే, ఏనమ్=ఈ యజమానుని, సజాతైఃసహోత్పన్నులైన భ్రాత్రాదులతోఁ గూడ, వ్యతిషజతి=కలుపుచున్నవాఁ డగుచున్నాఁడు.

తాత్పర్యము : మిశ్రీభూత ఋక్కులచేత స్తోత్రము చేయవలెను. గ్రామనిర్వాహకుఁడైన పురుషుఁడు గ్రామనివాసులైన సహోత్పన్న భ్రాత్రాదులతో కలసియే ఉంటున్నాఁడు. కనుక అధ్వర్యుఁడు వ్యతిషక్త స్తోత్రముచేతనే యీ

యజమానుని సజాతీయులైన భ్రాతృాదులతో కలుపుచున్నవాc డగును. ఇచట శ్రుతి వ్యతిషంగమును ప్రకారాంతరముగ ప్రశంసించినది.

12. మంత్రము :**వ్యతిషక్తాభిః స్తువతే । వ్యతిషక్తో వై పురుషః పాప్మభిః । వ్యతిషక్తాభిరేవాస్య పాప్మనో నుదతే (5), ఇతి ।**

వేద హరన్త్యేనమేవం వేదాభ్యూఢః పాప్మభిరేకం చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమ ప్రపాఠకే అష్టాదశోకనువాకః ॥౧౮ ॥

త్రివృద్యదాగ్నేయో కగ్నిముఖా హ్యుద్ధిర్యదాగ్నేయ ఆగ్నేయో న వై సోమేన యో వై సోమేనైవ గోసవః సిగ్ంహే కభిప్రేహి మిత్రవర్ధనః ప్రజాపతిస్తా ఓదనం ప్రజాపతి రకామయత బహోర్భూయా నగస్త్యో కస్యాజరాసస్తిష్మా హరీ ప్రజాపతిః పశూన్వ్యఖ్రో కభిప్రేహి వృత్రహన్తమో యే కేశిన ఇన్ద్రం వా అష్టాదశ ॥౧౮॥

త్రివృద్యో వై సోమేనా కకయురసి విశ్వాయుర్బహుర్భవతి తిష్మా హరీరథ ఆ కకయం భాతు తేభ్యో నిధానగ్ం షట్షష్టిః ॥ ౬౬॥

త్రివృత్పాప్మనో నుదతే ॥ హరిః ఓమ్ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే సప్తమ ప్రపాఠకః ॥౭॥

అర్థము : వ్యతిషక్తాభిః, స్తువతే (అర్థము పూర్వోక్తమే), పురుషః=పురుషుcడు, పాప్మభిః=ప్రమాద కృతములైన పాపములతో, వ్యతిషక్తః వై=సంసృష్టుcడే అయి, వర్తతే=ఉంటున్నాcడు, తతః=అందువలన, (అధ్వర్యుః=అధ్వర్యుcడు,) వ్యతిషక్తాభిః ఏవ=వ్యతిషక్త స్తోత్రములచేతనే, అస్య=ఈ పురుషునియొక్క, పాప్మనః=పాపములను, నుదతే=పోcగొట్టుచున్నాcడు.

తాత్పర్యము : మిశ్రీభూత ఋక్కులచే స్తోత్రములు చేయవలెను. పురుషుcడు ప్రమాద కృతములైన పాపములతో సంసృష్టుcడే అయి యుంటున్నాcడు.కావున అధ్వర్యుcడు వ్యతిషక్త స్తోత్రస్తోత్రములచేతనే యీ పురుషుని యొక్క పాపములను పోcగొట్టినవాc డగును. ముఱల నిచట శ్రుతి ప్రకారాంతరముగ వ్యతిషంగమును ప్రశంసించినది.

అష్టాదశానువాకము సమాప్తము.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణమునందు ద్వితీయకాండమునందు *సప్తమ ప్రపాఠకము పరిసమాప్తము.*

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే అష్టమప్రపాఠకే

ప్రథమోఽనువాకః

1. మంత్రము : **పీవోన్నాగ్ం రయివృధ॑ः సుమే॒ధాः । శ్వేతः సిషక్తి నియుతా॑మభిశ్రీः । తే వా॒యవే॒ సమ॑నసో॒ వితస్థుः ।**

విశ్వేన్నర॑ः స్వప॒త్యా॑ని చక్రుः, ఇతి ।

అవతారిక: సప్తమ ప్రపాఠకమునందు సవము లన్నియు నభిహితము లైనవి. ఈ యష్టమ ప్రపాఠకమునందు కామ్యపశువులకు సంబంధించిన యాజ్యా పురోనువాక్యలు చెప్పఁబడుచున్నవి. 'వాయవ్యగ్ం శ్వేత మాలభేత' (తై.సం.కా.2. ప్ర.1.అ.1.) అని యీ విధముగ కామ్య పశువులు పూర్వము చెప్పఁబడినవి. ఒక్కొక్క పశువునందు ఒక్కొక్క సూక్తము క్రమముగ నుండును. ఒక్కొక్క సూక్తమునందు ఆఱు ఋక్కులున్నవి. అందులో వపయందు రెండు ఋక్కులు, పురోడాశమునందు రెండు ఋక్కులు, హవిస్సునందు రెండు ఋక్కులునని క్రమముండును.

అర్థము : నియుతామ్=వాయువుయొక్క వాహనములైన నియుత్సంజ్ఞకములగు వడవలకు(ఆఁడుగుఱ్ఱములకు) అభిశ్రీః=అంతటను ఆశ్రయణీయమైన, శ్వేతః=తెల్లని భాగము(మేఁకపోతు), పీవోన్నాన్=గొప్ప అన్నము కలవారును, రయీవృధః=ధనముచే వృద్ధి నొందుచున్నవారును, సుమేధాః(సుమేధసః)=శోభనమైన మేధతో(యజ్ఞప్రయోగ ధారణశక్తితో)కూడినవారునగు, యజమానులను, సిషక్తి=కలయుచున్నది.
తే=ఆ యజమానులు, వాయవే=వాయుదేవతకొఱకు, సమనసః=ఆ వాయుదేవునితో సమానమనస్సు కలవారై(ఆ వాయువునందు ప్రీతియుక్తులై), వితస్థుః=విశేషముగ నుండిరి. తతః=అందువలన, నరః=ఆ యజమానులు, విశ్వేత్=సమస్తములైన వాయుదేవతాక కర్మలనే, స్వపత్యాని=శోభనాపత్య ప్రదములనుగా, చక్రుః=చేసిరి.

తాత్పర్యము : ''వాయవ్యగ్ంశ్వేతమాలభేత భూతికామః'' అను స్థలమున వపకు ఇది పురోనువాక్య. వాయుదేవతాకమైన శ్వేతపశువు (తెల్లనిమేఁకపోతు) యజమానులను కలయుఁగాక. ఆ యజమానులు గొప్పఅన్నము కలవారు. ధనముచే వృద్ధి నొందుచున్నవారు. శోభనమైన యజ్ఞప్రయోగ ధారణశక్తి కలవారు. శ్వేతచ్ఛాగము వాయువుయొక్క నియుత్సంజ్ఞకములైన వడవలకు (ఆఁడుగుఱ్ఱములకు) ఆశ్రయణీయము. అనఁగా ఈ శ్వేతపశువు వాయుదేవతాకము కనుక వాయువుద్వారా యా వడవ లీ పశువు నాశ్రయించున వని యర్థము. యాగమునందు ఆ యజమానులను శ్వేతపశువు కలయుచున్నది. ఆ యజమానులు వాయువునందు ప్రీతియుక్తులై విశేషముగ నుండిరి. అందువలన సమస్తములైన వాయుదేవతాక కర్మలను శోభనాపత్య ప్రదములనుగాఁ జేసిరి.

2. మంత్రము : **రా॒యే కమ్ను యం జ॒జ్ఞతూ రోద॑సీ ఉ॒భే । రా॒యే దే॒వీ ధి॒షణా॑ ధాతి దే॒వమ్ । అధా॑ వా॒యుం నియు॑తः**

సశ్చ॑త స్వాः । ఉ॒త శ్వేతం వసు॑ధితిం నిరే॒కే, ఇతి ।

అర్థము : రోదసీ=ద్యావాపృథువులు, ఉభే=ఉభయములు, రాయేఽను=ధనముకొఱకే, యమ్=ఏ వాయువును, జజ్ఞతుఃపుట్టించినవో, ధిషణా=యజమానుల బుద్ధి, దేవీ=ప్రకాశించుచున్న దగుచు, యం వాయుం దేవమ్=ఏ వాయుదేవుని, ధాతి=నిరంతరము ధ్యానించుచున్నదో, అథా=ఆరంభించcబడిన యాగమునందు, తం వాయుమ్=ఆ వాయువును, స్వాఃస్వకీయ వడవలు, సశ్చత=సేవించుచున్నవి. ఉత=మఱియు, నిరేకే=రిక్తత్వ రహితమైన(సర్వసాధన సంపూర్ణమైన)కర్మయందు, వసుధితిమ్=హవిర్లక్షణమైన వసువునకు ధారకమైన, శ్వేతమ్=శ్వేతపశువును గూడ, నియుతఃసశ్చత=నియుత్తులు సేవించుచున్నవని యర్థము. నియుత్తులు=వాయువునకు వాహనములైన వడవలకు(ఆcడుగుఱ్ఱములకు) నియుత్తులని పేరు.

తాత్పర్యము : ఈ మంత్రము పూర్వోక్తమైన వపకు యాజ్య. ద్యావాపృథివీ దేవతలు ధనము నిమిత్తము వాయుదేవుని పుట్టించిరి. యజ్ఞకర్తల బుద్ధి ప్రకాశించుచున్నదై నిరంతరము వాయుదేవుని ధ్యానించుచుండును. ఆరంభించcబడిన యాగమునందు నియుత్సంజ్ఞకములైన వాయుదేవుని వడవలు వాయువును సేవించుచుండును. మఱియు రిక్తత్వ రహితములైన (సర్వసాధన సంపూర్ణమైన) కర్మయందు హవిర్లక్షణమైన వసువును (ధనమును) ధరించునట్టిశ్వేతపశువును కూడ వాయువుయొక్క నియుత్తులు (ఆcడు గుఱ్ఱములు) సేవించుచున్నవని యన్వయము.

3. మంత్రము : **ఆ వాయో ప్రయాభిః, ఇతి ।**

విరణము: ''ఆ వాయో భూషా'' ఇత్యాది మంత్రమునకు 'ఆ వాయో' అనునది ప్రతీకము. ఈ మంత్రము ఐంద్రవాయవ ప్రస్తావమునందు వ్యాఖ్యానించcబడినది. ''ప్రయాభిర్యాసి దాశ్వాగ్ంసమ్'' ఇత్యాది మంత్రమునకు ''ప్రయాభిః'' అనునది ప్రతీకము. ఈ మంత్రము ''హిరణ్యగర్భ ఆపో హ'' అను అనువాకమునందు వ్యాఖ్యానించcబడినది. ఇవి పురోడాశముయొక్క యాజ్యావాక్యలకు ప్రతీకములు.

4. మంత్రము : **ప్র వాయుమచ్ఛా బృహతీ మనీషా (1) । బృహద్రయిం విశ్వవారాగ్ం రథప్రామ్ । ద్యుతద్యామా నియుతఃపత్యమానఃకవిఃకవిమియక్షసి ప్రయజ్యో, ఇతి ।**

అర్థము : బృహతీ=గొప్పదైన, మనీషా=యజమానునిబుద్ధి, బృహద్రయిమ్=గొప్ప ధనము కలవాcడును, విశ్వవారామ్=సర్వానిష్టములకు నివారకుcడును, రథప్రామ్=తన రథమును ధనములచే పూరించుచున్నవాcడునగు, వాయుమ్=వాయువు నభిలషించి, ప్ర (యాతి.)=ప్రకర్షముగc బోవుచున్నది. హే ప్రయజ్యో!=ప్రకర్షముగ యాగము చేయుటకై ఉద్యుక్తుcడవైన ఓ యజమానుcడా!, ద్యుతద్యామా=ద్యోతమానమైన నియమ రూపమైన యాగము కలవాcడవును, నియుతఃవాయువునకు సంబంధించిన నియుత్సంజ్ఞకములైన వడవలను, పత్యమానఃవాయువును తెచ్చుటకై సేవించుచున్నవాcడవును, కవిఃదేవతాతత్త్వాభిజ్ఞుcడవునగు, త్వమ్=నీవు, కవిమ్=సర్వజ్ఞుcడైన వాయువును, ఇయక్షసి=పూజించుము.

తాత్పర్యము : గొప్పదైన యజమానుని బుద్ధి వాయువున కభిముఖముగc బోవుచున్నది. వాయువు గొప్ప ధనము కలవాcడు. సర్వానిష్టములను నివారించువాcడు. అపేక్షితములైన ధనములచే తన రథమును పూరించువాcడు.

ప్రకర్షముగ యాగము చేయుటకై ఉద్యుక్తుఁడవైన ఓ యజమానుఁడా! ద్యుతద్యోమేత్యాది విశేషణ విశిష్టుఁడవైన నీవు సర్వజ్ఞుఁడైన వాయువును పూజింపుము. ఈ మంత్రము హవిస్సునకు పురోనువాక్య.

5. మంత్రము : **ఆ నో నియుద్భిఃశతినీభి రధ్వరమ్।సహస్రిణీభిరుప యాహి యజ్ఞమ్ ।వాయో అస్మిన్హవిషి మాదయస్వ।**

యూయం పాత స్వస్తిభిఃసదా నఃఇతి ।

అర్థము : హే వాయో!=ఓ వాయూ!, శతినీభిఃశతసంఖ్యాకములును, సహస్రిణీభిఃసహస్ర సంఖ్యాకములునైన, నియుద్భిఃనియుత్సంజ్ఞకములైన వడవలతోఁ గూడ, నఃమాయొక్క, అధ్వరమ్=హింసా రహితమైన, యజ్ఞమ్=యజ్ఞమును గూర్చి, ఉపయాహి=రమ్ము. (ఆగత్య చ=వచ్చియు,)అస్మిన్హవిషి=ఈ హవిస్సు, (స్వీకృతే సతి=స్వీకరింపఁబడిన దగుచుండఁగా,)మాదయస్వ=నీవు హృష్టుఁడ వగుచు మమ్ముఁగూడ సంతోషపఱుచుము. యూయమ్=నీవును, నీ భృత్యులును, స్వస్తిభిఃవినాశము లేనట్టి ఫలములచే, నఃమమ్ము, సదా=ఎల్లవేళలందు, పాత=రక్షించుఁడు.

తాత్పర్యము : ఓ వాయూ! శత సంఖ్యాకములును, సహస్ర సంఖ్యాకములునైన నియుత్సంజ్ఞకములైన వడవలతోఁ గూడ హింసా రహితమైన మా యజ్ఞమునకు రండు. వచ్చియు ఈ హవిస్సును తీసికొని నీవు సంతుష్టుఁడవై మమ్ముఁ గూడ సంతోషపఱుచుము. నీవు, నీ భృత్యులు, అందఱును వినాశ రహితములైన ఫలములచే మమ్ము సర్వదా రక్షించుఁడు. ఇది యాజ్య. **3** వ మంత్రమున యాజ్యా పురోనువాక్యలకు రెండింటికి ప్రతీకము లీయఁబడినవి కనుక ఈ ఋక్కుతోఁ గూడ షడ్గాత్మక సూక్తము సమాప్త మైనది. ఈ షడ్గాత్మక సూక్తము వాయవ్య పశువునందు ప్రవృత్త మైనదని యీ విషయమును సూత్రకారుఁడు ''కామ్యేః పశుభి రమావాస్యాయాం పౌర్ణమాస్యాం వా'' ఇత్యాది సూత్రమునందు వివరించెను. ఈ వివరణే అవతారికయందు సంగ్రహముగ తెలియఁజేయఁబడినది.

6. మంత్రము : **ప్రజాపతే న త్వదేతాన్యన్యఃవిశ్వా జాతాని పరితా బభూవ।యత్కామాస్తే జుహుమస్తన్నో అస్తు (2)।**

వయగ్ం స్యామ పతయో రయీణామ్, ఇతి ।

అర్థము : హే ప్రజాపతే!=ఓ ప్రజాపతీ!, త్వత్ అన్యఃనీకంటె నితరుఁడు, జాతాని ఏతాని విశ్వా(ని) యాని సన్తి=ఉత్పన్నములైన యీ విశ్వము లేవి కలవో, తా(ని)=ఆ లోకములను, పరిబభూవ(పరితో వ్యాప్తుమ్)=అంతటను వ్యాపించుటకై, న=సమర్థుఁడు కాఁడు. వయమ్=మేము, యత్కామాఃఏ ఫలకామము కలవారమై, తే=నీకొఱకు, జుహుమఃహోమము చేయుచున్నామో, తత్=ఆ ఫలము, నఃమాకు, అస్తు=సిద్ధించుఁగాక. వయమ్=మేము, త్వత్ప్రసాదాత్=నీ యనుగ్రహమువలన, రయీణామ్=ధనములకు, పతయఃఅధిపతులము, స్యామ=అగుదుము గాక.

తాత్పర్యము : ఓ ప్రజాపతీ! పుట్టిన యీ లోకములను వ్యాపించుటకై నీకంటె నితరుఁ డొక్కఁడును సమర్థుఁడు కాఁడు. మేము ఏ ఫలము నపేక్షించి నీకై హోమము చేయుచున్నామో, ఆ ఫలము మాకు సిద్ధించుఁగాక. ''యఃప్రజాకామఃపశుకామఃస్యాత్స ఏతం ప్రాజాపత్యమజం తూపర మాలభేత'' (తై. సం. కా. **2**. ప్ర. **1**.

అ. 1.) అని విహితమైన పశువుయొక్క సూక్తమునందు వపకు ఇది పురోనువాక్య. తూపరమ్=కొమ్ములు లేని పశువు.

7. మంత్రము : రయీణాం పతిం యజతం బృహన్తమ్। అస్మిన్భరే నృతమం వాజసాతౌ। ప్రజాపతిం ప్రథమజా మృతస్య। యజామ దేవమధి నో బ్రవీతు, ఇతి।

అర్థము : వాజసాతౌ=అన్నముయొక్క దానము కల, అస్మిన్ భరే=ఈ యజ్ఞమునందు, రయీణామ్=ధనములకు, పతిమ్=స్వామియు, యజతమ్=పూజనీయుఁడును, బృహన్తమ్=గొప్పవాఁడును, నృతమమ్=పురుషులలో నుత్తముఁడును, ఋతస్య ప్రథమజామ్=ప్రథమముననే యజ్ఞమును పుట్టించినవాఁడునునగు, ప్రజాపతిం దేవమ్=ప్రజాపతిదేవుని, వయమ్=మేము, యజామ=పూజింతుము. (అస్మాభిః ఇష్టః సః అయమ్=మాచే యజింపఁబడిన ఆ యీ ప్రజాపతి,) దేవమ్ అధి=దేవతల మధ్యమున, నః=మమ్ము, అధి బ్రవీతు=అధికులనుగాఁ జెప్పుఁగాక.

తాత్పర్యము : భ్రియతే-సంపాద్యతే హవిరత్రేతి భరః- దీనియందు హవిస్సు సంపాదించఁబడుచున్నది కనుక భర శబ్దమునకు యజ్ఞమని వ్యుత్పత్త్యర్థము. ఈ యజ్ఞము అన్నదానము కలది. అట్టి యీ యజ్ఞమునందు మేము ప్రజాపతిని యజించుచున్నాము. ప్రజాపతి దేవతాక యజ్ఞము ననుష్ఠించుచున్నామని యర్థము. ప్రజాపతి ధనస్వామి. యజనీయుఁడు. మహనీయుఁడు. పురుషులలో నుత్తముఁడు. ''ప్రజాపతిర్యజ్ఞా నసృజత'' అని శ్రుత్యంతరము చెప్పుటవలన నీ ప్రజాపతి ప్రథమముననే యజ్ఞములను సృజించినవాఁడు. మాచే యజింపఁబడిన ఆ యీ ప్రజాపతి దేవతలలో మమ్ము అధికులనుగాఁ జెప్పుఁగాక. పూర్వోక్త వపకే యిది యాజ్య.

8. మంత్రము : ప్రజాపతే త్వం నిధిపాః పురాణః। దేవానాం పితా జనితా ప్రజానామ్। పతిర్విశ్వస్య జగతః పరస్యాః హవిర్నో దేవ విహవే జుషస్వ, ఇతి।

అర్థము : హే ప్రజాపతే!=ఓ ప్రజాపతీ!, త్వమ్=నీవు, నిధిపాః=శంఖ పద్మాది నిధులకు పాలకుఁడవు. పురాణః=జగత్సృష్టవు కనుక అనాదివి. దేవానామ్=దేవతలకు, పితా=పాలకుఁడవు. ప్రజానామ్=మనుష్యాదులకు, జనితా=ఉత్పాదయితవు. విశ్వస్య జగతః=సర్వ జగత్తునకు, పతిః=స్వామివి. పరస్యాః=అతిశయముగ పాలింపఁజేయువాఁడవు. హే దేవ!=ఓ ప్రజాపతి దేవా! విహవే=ఈ యజ్ఞమునందు, నః=మాయొక్క, హవిః=హవిస్సును, జుషస్వ=భక్షించుము.

తాత్పర్యము : ఓ ప్రజాపతీ! నీవు 'నిధిపాః' ఇత్యాది విశేషణ విశిష్టుఁడవు. అటువంటి నీ వీ యజ్ఞమునందు మా హవిస్సును భక్షించుము. విశేషేణ హూయన్తే దేవాః అత్రేతి విహవః. ఈ యజ్ఞమునందు దేవతలు విశేషముగ నాహ్వానింపఁబడుదురు కనుక విహవ శబ్దమునకు యజ్ఞమని వ్యుత్పత్త్యర్థము. పూర్వోక్త పశుసూక్తమునందు పురోడాశమున కిది పురోనువాక్య.

9. మంత్రము : **తవేమే లోకాః ప్రదిశో దిశశ్చ (3) । పరావతో నివత ఉద్వతశ్చ । ప్రజాపతే విశ్వసృజ్జీవధన్య ఇదం నో దేవ । ప్రతిహర్య హవ్యమ్, ఇతి।**

అర్థము : హే ప్రజాపతే!=ఓ ప్రజాపతీ!, ఇమే లోకాః=ఈ భూరాది లోకములు, ప్రదిశః=ప్రధానములైన ప్రాచ్యాది దిక్కులు, దిశశ్చ=ఆగ్నేయా ద్యవాంతర దిక్కులును, పరావతః=దూరదేశస్థములైన ద్వీపాంతరాదులు, నివతః=అధస్థ్సితములైన (న్యగ్భూతములైన) పాతాలాదులు, ఉద్వతశ్చ=ఊర్ధ్వవర్తులైన స్వర్గాదులును, ఏతత్ సర్వమ్=ఈ సమస్తము, తవ=నీకు, అధీనమ్=అధీన మైనది. (ఆయత్త మైనది). హే దేవ!=ఓ ప్రజాపతిదేవా!, త్వమ్=నీవు, విశ్వసృట్=విశ్వసృష్టవు, జీవధన్యః=ప్రాణులలో నీశ్వరుఁడవునై, నః=మాయొక్క, హవ్యమ్=ఈ హవిస్సును, ప్రతిహర్య=ప్రతిగ్రహించుము.

తాత్పర్యము : ఓ ప్రజాపతీ! ఈ లోకాదు లన్నియు నీ యధీనములు. విశ్వసృష్టవు, ప్రాణులలో నీశ్వరుఁడవునైన యోదేవా! మా యీ హవిస్సును ప్రతిగ్రహించుము. పూర్వోక్త పశు సూక్తమునందు పురోడాశమున కిది యాజ్య.

10. మంత్రము :**ప్రజాపతిం ప్రథమం యజ్ఞియానామ్ । దేవానామగ్రే యజతం యజధ్వమ్ । స నో దదాతు ద్రవిణగ్ం సువీర్యమ్ । రాయస్పోషం విష్యతు నాభిమస్మే, ఇతి ।**

అర్థము : (హే ఋత్విజః!=ఓ ఋత్విజులారా!, యూయమ్=మీరు,) యజ్ఞియానామ్=యజ్ఞయోగ్యులైన, దేవానామ్=దేవతలలో, ప్రథమమ్=ముఖ్యుఁడైన, ప్రజాపతిమ్=ప్రజాపతిని, యజతమ్=యజనీయునిగా, అగ్రే=ప్రథమమున, యజధ్వమ్=పూజింపుఁడు. సః=ఆ ప్రజాపతి, నః=మాకొఱకు, ద్రవిణమ్=ధనమును, రాయస్పోషమ్=ధనపుష్టిని, సువీర్యమ్=శోభన సామర్థ్యమును, దదాతు=ఇచ్చుఁగాక. నాభిమ్=దారిద్ర్యాది బంధనమును, అస్మే=మానుండి, విష్యతు=శిథిలము చేయుఁగాక.

తాత్పర్యము : ఓ ఋత్విజులారా! మీరు దేవతలలో ముఖ్యుఁడైన ప్రజాపతిని పూజనీయునిగా ప్రథమమున పూజింపుఁడు. ఆ ప్రజాపతి మాకు ధనమును, ధనపుష్టిని, శోభన సామర్థ్యమును ఇచ్చుఁగాక. దారిద్ర్యాది బంధనమును మానుండి శిథిలము చేయుఁగాక. పూర్వోక్త పశుసూక్తమునందు పురోడాశమున కిది పురోనువాక్య.

11. మంత్రము :**యో రాయ ఈశే శతదాయ ఉక్థ్యః । యః పశూనాగ్ం రక్షితా విష్ఠితానామ్ । ప్రజాపతిః ప్రథమజా ఋతస్య (4) । సహస్రధామా జుషతాగ్ం హవిర్నః, ఇతి ।**

అర్థము : యః=ఏ ప్రజాపతి, శతదాయః=శతసంఖ్యాక ధనప్రదుఁడును, ఉక్థ్యః=స్తుతింపఁదగినవాఁడు నగుచు, రాయః=ధనమునకు, ఈశే=ఈశ్వరుఁ డగుచున్నాఁడో, యః=ఏ ప్రజాపతి, విష్ఠితానామ్=వివిధముగ నవస్థితములైయున్న, పశూనామ్=గో మహిషాది పశువులకు, రక్షితా=రక్షకుఁడుగా నుంటున్నాఁడో, సః ప్రజాపతిః=ఆ ప్రజాపతి, ఋతస్య=యజ్ఞమునకు, ప్రథమజాః=ప్రథమమున నుత్పాదకుఁడును, సహస్రధామా=సహస్ర సంఖ్యాక స్థాన యుక్తుఁడు నగుచు, నః=మాయొక్క, హవిః=ఈ హవిస్సును, జుషతామ్=భక్షించుఁగాక.

తాత్పర్యము : ప్రజాపతి ధనమున కీశుఁడుగాను, వివిధ స్థితి కల గోమహిషాది పశువులకు రక్షకుఁడుగాను ఉంటున్నాఁడు. అతఁడు శతసంఖ్యాకముగ ధనము నొసఁగువాఁడు. స్తుతింపఁదగినవాఁడు కూడ. (ఆ ప్రజాపతి ప్రథమమున యజ్ఞము నుత్పన్నము చేసెను. సహస్ర సంఖ్యాక స్థాన యుక్తుఁడు కూడ. అట్టి ప్రజాపతి మా యీ హవిస్సును భుజించుఁగాక. పూర్వోక్త పశు సూక్తమునందు హవిస్సున కిది యాజ్య.)

12. మంత్రము :**సోమాపూషణేమా దేవౌ, ఇతి ।**

వివరణము: ''సోమాపూషణా జననా'' అను పురోనువాక్యకు 'సోమాపూషణా' అనునది ప్రతీకము. ''ఇమా దేవౌ జాయమానౌ ఋషన్తః'' అను యాజ్యకు 'ఇమా దేవౌ' అనునది ప్రతీకము. ఈ యుభయము ''అగ్నావిష్ణూ మహితద్వాం మహిత్వమ్'' అనుచోట వ్యాఖ్యానించఁబడినది.

13. మంత్రము :**సోమాపూషణా రజసో విమానమ్ । సప్తచక్రగ్ం రథమవిశ్వమిన్వమ్ । విషూవృతం మనసా యుజ్యమానమ్ । తం జిన్వథో వృషణా పఞ్చరశ్మిమ్, ఇతి ।**

అర్థము : వృషణౌ =కోరికలను వర్షించునట్టి, హే సోమాపూషణౌ!=ఓ చంద్రసూర్యులారా!, రజసః= రంజనాత్మక మైన గమనమునకు, విమానమ్=నిర్మాతయు, సప్తచక్రమ్=ఏడు చక్రములు కలదియు, అవిశ్వమిన్వమ్= సర్వప్రాణులచే పరిచ్ఛేదింప శక్యము కానిదియు, విషూవృతమ్=నానాదేశములందు ఉంటున్నదియు, మనసా యుజ్యమానమ్=ఇచ్ఛామాత్రముచే నశ్వములచే బాగుగ పూన్పఁబడుచున్నదియు, పఞ్చరశ్మిమ్= అయిదు ఋతువులనెడి రశ్ములు కలదియునగు, తం రథమ్=ఆ రథమును, జిన్వథః=సంతోషపఱుచుఁడు (ఆరోహణముచే నలంకరించుఁడు).

తాత్పర్యము : కోరికల నొసఁగునట్టి యో చంద్రాదిత్యులారా! 'రజసో విమానమ్' ఇత్యాది విశేషణ విశిష్టమైన యా రథము నారోహించుటచే నలంకరించుఁడు. ''సప్తచక్రం సప్త వహన్త్యశ్వాః'' అని శ్రుత్యంతరము కూడ చెప్పుటవలన సూర్యరథము ఏడు చక్రములు కలదని యర్థము. ఈ రథపరిమితి నెవ్వఁడును నిర్ణయించలేఁడు కనుక ఇది అవిశ్వమిన్వము. అప్రతిహతి కలది కనుక ఇది విషూవృతము. హేమంత శిశిరము లొక్కటిగా వివక్షచేయఁబడుటచే ఋతువులు పంచసంఖ్యాకములు. ఆదిత్య రథ గమనముచే ఋతువు లేర్పడుచుండుట వలన ఋతువులకు రశ్మిత్వోపచారము చేయఁబడినది. పూర్వోక్తమునందే పురోడాశమున కిది పురోనువాక్య.

14. మంత్రము :**దివ్యన్యః సదనం చక్ర ఉచ్చా । పృథివ్యామన్యో అధ్యన్తరిక్షే । తావస్మభ్యం పురువారం పురుక్షుమ్ । రాయస్పోషం విధ్యతాం నాభిమస్మే, (5) ఇతి ।**

అర్థము : అన్యః=సోమాదిత్యులలో నితరుఁడైన (ఒకఁడైన) సూర్యుఁడు, దివి=ద్యులోకమునందు, ఉచ్చా=ఉన్నత దేశమునందు, సదనమ్=స్థానమును, చక్రే=చేసికొనెను. అన్యః=ఆ యుభయులలో నితరుఁడైన చంద్రుఁడు, పృథివ్యామ్=భూమియందు, అన్తరిక్షే=అంతరిక్షమునందు, అధి=ఉపరిభాగమున, సదనమ్=స్థానమును, చక్రే=చేసికొనెను. తౌ=ఆ చంద్రాదిత్యులు, పురువారమ్=అనేకులచే కోరఁదగినదియు, పురుక్షుమ్=

అనేకులచే శబ్దింపఁజేయఁబడినదియు (ప్రశంసింపఁబడినదియు)నగు, రాయస్పోషమ్=ధనసమృద్ధిని, అస్మభ్యమ్=మాకొఱకు, దత్తమ్=ఇత్తురు గాక. నాభిమ్=దారిద్ర్యబంధనమును, అస్మే=మానుండి, విధ్యతామ్=శిథిలము చేయుదురు గాక.

తాత్పర్యము : ఆ సోమాదిత్యులలో నొకఁడైన సూర్యుఁడు ద్యులోకమునందు ఉన్నత ప్రదేశమునందు నివాసమును చేసికొనెను. మఱియొకఁడైన చంద్రుఁడు భూమియందు లతాత్మక సోముఁడుగాను, అంతరిక్షమునందు ఉపరిభాగమున చంద్రుఁడుగాను నివాసమును చేసికొనెను. ఆ యుభయులు మాకు ధనసమృద్ధి నొసఁగి, మానుండి దారిద్ర్య బంధనమును తొలఁగింతురు గాక. ఆ ధనసమృద్ధి యనేకులచే వరింపఁదగినది, యనేకులచే ప్రశంసింపఁదగినది నగును. ఇది పురోడాశమునకు యాజ్య.

15. మంత్రము :ధియం పూషా జిన్వతు విశ్వమిన్వః । రయిగ్ం సోమో రయిపతి ర్దధాతు । అవతు దేవ్యదితిరనర్వా ।

బృహద్వదేమ విదథే సువీరాः, ఇతి ।

అర్థము : విశ్వమిన్వः=విశ్వపరిమితిని నిశ్చయించువాఁడగు, పూషా=సూర్యుఁడు, ధియమ్=మా బుద్ధిని, జిన్వతు=సంతోషపెట్టుఁగాక. రయిపతిः=ధనస్వామియగు, సోమः=చంద్రుఁడు, రయిమ్=ధనమును, దధాతు=మాయందు సంపాదించుఁగాక. అనర్వా=శత్రురహితయగు, అదితిः=భూదేవి, అవతు=మమ్ము రక్షించుఁగాక. సువీరాः=శోభన పుత్రాద్యుపేతులమైన మేము, బృహత్ వదేమ=యజ్ఞమునందు ప్రౌఢమైన స్తోత్రమును చెప్పుదుము.

తాత్పర్యము : 'విశ్వము ఇంతమాత్రము కలది' యని నిశ్చయించువాఁడగు మా బుద్ధిని సంతోషపఱచుఁగాక. ధనస్వామియైన సోముఁడు మాయందు ధనము నుంచుఁగాక. భూమి యందఱికి బంధువే కనుక, శత్రురహిత యగుచున్నది. అట్టి భూదేవి మమ్ము రక్షించుఁగాక. శోభన పుత్రాద్యుపేతులమైన మేము యజ్ఞమునందు ప్రౌఢమైన స్తోత్రమును చేయుదుము. ఇది హవిస్సునకు పురోనువాక్య.

16. మంత్రము :విశ్వాన్యన్యో భువనా జజాన విశ్వమన్యో అభిచక్షాణ ఏతి సోమాపూషణా వవతం ధియం మే యువభ్యాం

విశ్వాः పృతనా జయేమ, ఇతి ।

అర్థము : అన్యः=సోమాదిత్యులలో నితరుఁడైన (ఒకఁడైన) సోముఁడు, విశ్వా(ని) భువనా(ని)=సర్వ లోకములను, జజాన=ఓషధిద్వారా పుట్టించెను. అన్యः=ఆ యుభయులలో నితరుఁడైన సూర్యుఁడు, విశ్వమ్=విశ్వమును, అభిచక్షాణः=అంతటను ప్రకాశింపఁజేయుచున్నవాఁడై, ఏతి=సంచరించుచున్నాఁడు. హే సోమాపూషణౌ!=ఓ సోమాదిత్యులారా!, మే=నాయొక్క, ధియమ్=సత్కర్మవిషయమైన బుద్ధిని, అవతమ్=రక్షించుడు. యువభ్యామ్=మీ యనుగ్రహమువలన, వయమ్=మేము, విశ్వాः పృతనాः=పరకీయ సేనల నన్నిటిని, జయేమ=జయింతుము గాక.

తాత్పర్యము : సోమాదిత్యులలో నొకఁడైన సోముఁడు సర్వలోకముల నోషధులద్వారా పుట్టించెను. ఆ యుభయులలో మఱియొకఁడైన సూర్యుఁడు విశ్వము నంతటను ప్రకాశింపఁజేయుచున్నవాఁడై సంచరించుచుండెను. ఓ

సోమ పూష దేవతలారా! సత్కర్మవిషయమైన మా బుద్ధిని రక్షించుఁడు. మీ యనుగ్రహమువలన మేము పరకీయ సేనల నన్నిటిని జయింతుము గాక. ఇది హవిస్సునకు యాజ్య.

17. మంత్రము :ఉదుత్తమం వరుణాస్తభ్నాద్యామ్। యత్కించేదం కితవాసఃఅవ తే హేడస్తత్త్వా యామి, ఇతి।

వివరణము: ''యో వరుణగృహీతః స్యాత్స ఏతం వారుణం కృష్ణమేకశితిపాద మాలభేత'' అను శ్రుతిచే విధించఁబడిన పశువుయొక్క వపా పురోడాశ హవిస్సులందు ప్రత్యేకముగ యాజ్యా పురోనువాక్యల ప్రతీకముల నీ శ్రుతి చూపించుచున్నది. 'ఉదుత్తమమ్' అను మంత్రభాగము 'ఉదుత్తమం వరుణపాశమ్' అను శ్రుతిచే విహితమైన వపకు పురోనువాక్య. అది 'వైశ్వానరః' అను చోట వ్యాఖ్యానించఁబడినది. 'అస్తభ్నాద్యామ్' అను మంత్రభాగము 'అస్తభ్నాద్యామృషభః' అను శ్రుతి విధించిన వపకు యాజ్య. అది 'ఉదాయుషా స్వాయుషా' అను చోట వ్యాఖ్యానించఁబడినది 'యత్కించేదమ్' అను మంత్రభాగము 'యత్కించేదం వరుణ' అను శ్రుతి విధించిన పురోడాశమునకు పురోనువాక్య. 'కితవాసః' అను మంత్రభాగము 'కితవాసో యద్రిపుః' అను శ్రుతి విధించిన పురోడాశమునకు యాజ్య. ఆ యుభయము 'త్వమగ్నే బృహత్' అను చోట వ్యాఖ్యానించఁబడినది. 'అవతే హేడః' అను మంత్ర భాగము 'అవతే హేడో వరుణ' అను శ్రుతి విధించిన హవిస్సునకు పురోనువాక్య. అది 'వైశ్వానరో నః' అను చోట వ్యాఖ్యానించబడినది. 'తత్త్వా యామి' అను మంత్రభాగము 'తత్త్వా యామి బ్రహ్మణా' అను శ్రుతి విధించిన హవిస్సునకు యాజ్య. అది 'ఇన్ద్రం వో విశ్వతస్పరీన్ద్రమ్' అను చోట వ్యాఖ్యానించఁబడినది.

18. మంత్రము :ఆదిత్యానామవసా న దక్షిణా। ధారయన్త ఆదిత్యాస్తిస్రో భూమీర్ధారయన్। యజ్ఞో దేవానాగ్ం శుచిరపఃఅదభ్ధో విశ్వపా ఉరుశంసః (6), ఇతి।

మనీషా కస్తు చర్తస్యాస్మే కితవాస శ్చత్వారి చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే అష్టమ ప్రపాఠకే ప్రథమో ఽనువాకః॥౮॥

వివరణము: 'ఆదిత్యానామవసా' అను మంత్రభాగము 'ఆదిత్యానామవసా నూతనేన' అను శ్రుతి విధించిన వపకు పురోనువాక్య. 'న దక్షిణా' మంత్రభాగము 'న దక్షిణా విచికితే' అను శ్రుతి విధించిన వపకు యాజ్య. ధారయన్త ఆదిత్యాసః అను మంత్రభాగము 'ధారయన్త ఆదిత్యాసో జగత్యా' అను శ్రుతి విధించిన పురోడాశమునకు పురోనువాక్య. 'తిస్రో భూమీర్ధారయన్' అను మంత్రభాగము 'తిస్రో భూమీర్ధారయం స్త్రీగ్ం రుతద్యూన్' అను శ్రుతి విధించిన పురోడాశమునకు యాజ్య. 'యజ్ఞో దేవానామ్' అను మంత్రభాగము 'యజ్ఞో దేవానాం పత్యేతి' అను శ్రుతి విధించిన హవిస్సునకు పురోనువాక్య. 'శుచిరపఃఅదభ్ధో' అను మంత్రభాగము 'శుచిరపః సూయవసా అదభ్ధః' అను శ్రుతి విధించిన హవిస్సునకు యాజ్య. ఈ యాఱు మంత్రములు గల సూక్త మంతయు 'ఇన్ద్రం వో విశ్వతస్పరీన్ద్రం నరః' అను చోట వ్యాఖ్యానించఁబడినది. ఈ సూక్తమును ''యో బ్రహ్మవర్చసకామః స్యాత్తస్మా ఏతాం దశర్భా మాలభేత'' అను శ్రుతి విధించిన పశువునందు అన్వయింపఁజేయవలెను. పూర్వము చెప్పఁబడిన పశువునందు సూక్తము మున్ముందు ఉండఁగలదు.

ప్రథమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే అష్టమప్రపాఠకే

ద్వితీయోఽనువాకః

1. మంత్రము : **తే శుక్రాసః శుచయో రశ్మివన్తః । సీదన్నాదిత్యా అధి బర్హిషి ప్రియే । కామేన దేవాః సరథం దివో నః ।**

ఆయాన్తు యజ్ఞముప నో జుషాణాः, ఇతి ।

అవతారిక: ప్రథమానువాకమునందు వాయవ్యాది పశు సూక్తము లభిహితము లైనవి. ఈ ద్వితీయానువాకమునందు వశాది పశు సూక్తములు చెప్పఁబడుచున్నవి. అందు ''స ఏతామవిం వశా మాదిత్యేభ్యः కామాయాऽऽలభేత'' అను శ్రుతిచే విధించిన పశువుయొక్క సూక్తమందు వపకు పురోనువాక్య యీ మంత్రము.

అర్థము : శుక్రాసः=కాంతియుక్తులును, శుచయः=శుద్ధిహేతువులును, రశ్మివన్తः=అనేక రశ్మిలు కలవారునగు, తే ఆదిత్యాः=ప్రసిద్ధులైన యాదిత్యులు, ప్రియే బర్హిషి=ప్రియమైన మా యాగమునందు, అధిసీదన్=అధిష్ఠించియుందురు గాక. కామేన=అభిలషితార్థ ప్రదుఁడైన దేవునితో, సహితాः=కూడినవారైన, దేవాः=ఆదిత్యదేవతలు, సరథమ్=రథసహితముగ, దివः=దివినుండి, నः=మమ్ముఁగూర్చి, ఆయాన్తు=వత్తురు గాక. తతः=అనంతరము, నः=మాయొక్క, యజ్ఞమ్ ఉప=యజ్ఞమును పొంది, జుషాణాः=ప్రీతిపూర్వకముగ సేవించుచున్నవారై, తిష్ఠన్తు=ఉందురు గాక.

తాత్పర్యము : 'శుక్రాసः' ఇత్యాది విశేషణ విశిష్టులైన యాదిత్యులు ప్రియమైన మా యజ్ఞమునం దధిష్ఠించి యుందురు గాక. అభిలషితార్థ ప్రదుఁడైనదేవునితోఁ గూడినవారై యాదిత్యదేవతలు రథసహితముగ దివినుండి మాయొద్దకు వత్తురు గాక. అనంతరం మా యజ్ఞమును పొంది ప్రీతిపూర్వకముగ సేవించుచున్నవారై యుందురు గాక. అవతారికయందు చెప్పఁబడిన పశువుయొక్క సూక్తమునందు వపకు ఇది పురోనువాక్య.

2. మంత్రము : **తే సూనవో అదితేः పీవసామిషమ్ । ఘృతం పిన్వత్ప్రతిహర్యన్నుతేజాः । ప్ర యజ్ఞియా యజమానాయ యేమురే । ఆదిత్యాः కామం పితుమన్తమస్మే, ఇతి ।**

అర్థము : తే=ప్రసిద్ధులైన, అదితేः సూనవः=అదితి దేవతయొక్క పుత్రులు, ఋతేజాः=యజ్ఞమునిమిత్తము ఉత్పన్నులగుచు, పీవసామ్=అతిస్థూలములైన హవిస్సులలో, ఇషమ్=కోరఁబడుచున్నట్టి యస్మదీయ పురోడాశ రూపమైన యన్నమును, పిత్వత్=ప్రీతిసాధనమైన, ఘృతమ్=ఆజ్యమును, ప్రతిహర్యన్=ప్రత్యేకముగ కోరుదురు గాక. యజ్ఞియాः ఆదిత్యాः=యజ్ఞయోగ్యులైన యాదిత్యులు, అస్మై యజమానాయ=యజమానుఁడనైన నాకొఱకు, పితుమన్తమ్=అన్నవంతమైన, కామమ్=అభిలషితార్థమును, ప్రయేమురే=ఇచ్చిరి.

తాత్పర్యము : ప్రసిద్ధులైన యదితిసూనులు యజ్ఞము నిమిత్తము పుట్టినవా రగుచు నతిస్థూలములైన హవిస్సులలో ఇష్యమాణమైన యస్మదీయ పురోడాశ రూపమైన యన్నమును, ప్రీతిసాధనమైన ఘృతమును ప్రత్యేకముగ

నభిలషింతురు గాక. యజ్ఞయోగ్యులైన యాదిత్యులు యజమానుఁడనైన నా కొఱకు అన్నవంత మైన యభిలషితార్థము నొసఁగిరి. పూర్వోక్తమైన వప కిది యాజ్య.

3. మంత్రము : ఆ నః పుత్రా అదితేర్యాన్తు యజ్ఞమ్ । ఆదిత్యాసః పథిభిర్దేవయానైః (1) । అస్మే కామం దాశుషే సన్నమన్తః । పురోడాశం ఘృతవన్తం జుషన్తామ్, ఇతి ।

అర్థము : అదితేః=అదితికి, పుత్రాః=పుత్రులైన, ఆదిత్యాసః=ఆదిత్య నామక దేవతలు, దేవయానైః పథిభిః=దేవతలకు యోగ్యములైన మార్గములచే, నః యజ్ఞమ్=మాయొక్క యజ్ఞమును గూర్చి, ఆయాన్తు=వత్తురు గాక. (ఆగత్య చ=వచ్చియు,) దాశుషే=హవిస్సునొసఁగిన, అస్మే=యజమానుఁడనైన నాకొఱకు, కామమ్=అభిలషితార్థమును, సన్నమన్తః=పొందించుచున్నవారై, ఘృతవన్తమ్=బహుళ ఘృత యుక్తమైన, పురోడాశమ్=పురోడాశమును, జుషన్తామ్=భుజింతురు గాక.

తాత్పర్యము : అదితిపుత్రులైన యాదిత్య నామక దేవతలు దేవతలకు యోగ్యములైన మార్గములచే మా యజ్ఞమును గూర్చి వత్తురు గాక.వచ్చియు హవిస్సు నొసఁగిన నాకొఱకు (యజమానునికొఱకు) అభిలషితమైన ఫలమును పొందించుచున్నవా రగుచు నధికముగ ఘృతము కలిగియున్న పురోడాశమును భుజింతురు గాక. పూర్వోక్త పశుసూక్తమునందు పురోడాశమున కిది పురోనువాక్య.

4. మంత్రము : స్కభాయత నిర్ఋతిగ్ం సేధతామతిమ్ । ప్ర రశ్మిభి ర్యతమానా అమృధ్రాః । ఆదిత్యాః కామ ప్రయతాం వషట్కృతిమ్ । జుషధ్వం నో హవ్యదాతిం యజత్రాః, ఇతి ।

అర్థము : రశ్మిభిః=స్వీయ రశ్ములతో, యతమానాః=అంధకార నివారణమునకై ప్రయత్నించుచున్నవారును, అమృధ్రాః= అనిష్ట నివారణమునందు తీక్ష్ణులునగు, హే ఆదిత్యాః!=ఓ యాదిత్యులారా!, హే కామ!=ఓ కామదేవతా!, సర్వే యూయమ్=మీ రందఱు, నిర్ఋతిమ్=రాక్షస జాతిని, స్కభాయత=స్తబ్ధముగఁ జేయుఁడు. అమతిమ్=బుద్ధిమాంద్యమును, సేధత=ప్రతిషేధించుఁడు (నివారించుఁడు). ప్రయతామ్=పరిశుద్ధమును, హవ్యదాతిమ్= హవిర్దాన కారణభూతమునగు, నః=మాయొక్క (మాచే ప్రయుక్తమైన), వషట్కృతిమ్=వషట్కారమును, యజత్రాః=యజ్ఞయోగ్యులైన, యూయమ్=మీరు, జుషధ్వమ్=సేవించుఁడు.

తాత్పర్యము : అంధకార నివారణమునకై స్వీయరశ్ములచే ప్రయత్నము చేయుచున్నవారును, అనిష్టమును పోఁగొట్టుటయందు తీక్ష్ణులునగు ఓయాదిత్యులారా! ఓ కామదేవతా! దేవతలను బాధించునట్టి రాక్షస జాతినిస్తబ్ధముచేయుఁడు. మా బుద్ధిమాంద్యమును నివారించుఁడు.మేము ప్రయోగించిన వషట్కారమును యజ్ఞయోగ్యులైన మీరు సేవించుఁడు. ఈ వషట్కారము పరిశుద్ధము, హవిర్దాన కారణభూతము నైనది. ఇది పూర్వోక్త పురోడాశమునకు యాజ్య.

5. మంత్రము : **ఆదిత్యాన్కామ మవసే హువేమ । యే భూతాని జనయన్తో విచిఖ్యుఃI సీదన్తు పుత్రా అదితే రుపస్థమ్ ।**

స్తీర్ణం బర్హిర్వివిరద్యాయ దేవాఃI (2), ఇతి ।

అర్థము : ఆదిత్యాన్=ఆదిత్యులను, కామమ్=కామదేవుని, అవసే=మా రక్షణమునకై, హువేమ=ఈ కర్మయందు ఆహ్వానించుచున్నాము. యే=ఏ యాదిత్య దేవతలు, భూతాని=ప్రాణి సముదాయములను, జనయన్తః=పుట్టించుచున్నవారై, విచిఖ్యుఃI=విఖ్యాతిని పొందిరో, తే దేవాఃI=ఆ దేవతలగు, అదితేఃI పుత్రాఃI=అదితియొక్క పుత్రులు, హవిరద్యాయ=హవిర్భక్షణమునకై, ఉపస్థమ్=సమీపమున నుండుటకు యోగ్యమును, స్తీర్ణమ్=వేదియందు పఱచఁబడినదియునగు, బర్హిఃI=బర్హిస్సును, సీదన్తు=పొందుదురు గాక.

తాత్పర్యము : ఆదిత్యులను, కామదేవుని మమ్ము రక్షించుటకై యీ కర్మయం దాహ్వానించుచున్నాము. ప్రాణి సమూహములను పుట్టించుచు విఖ్యాతి గడించిన దేవతలగు నదితిపుత్రులు హవిర్భక్షణమునకై సమీపమున నుండుటకు యోగ్యమును, వేదియందు పఱచఁబడినదియునగు బర్హిస్సును పొందుదురు గాక. ఇది పూర్వోక్త పశు సూక్తమునందు హవిస్సునకు పురోనువాక్య.

6. మంత్రము : **స్తీర్ణం బర్హిఃI సీదతా యజ్ఞే అస్మిన్ । ధ్రాజాఃI సేధన్తో అమతిం దురేవామ్ । అస్మభ్యం పుత్రా అదితేఃI**

ప్రయగ్ంసత । ఆదిత్యాఃI కామ హవిషో జుషాణాఃI, ఇతి ।

అర్థము : ధ్రాజాఃI=గతిమంతులును, అమతిమ్=అస్మదీయ బుద్ధిమాంద్యమును, దురేవామ్=దుర్గతిని, సేధన్తఃI=ప్రతిషేధించుచున్న, హే ఆదిత్యాఃI!=ఓ యాదిత్యులారా!, హే కామ!=ఓ కామదేవా!, అస్మిన్ యజ్ఞే=ఈ యజ్ఞమునందు, స్తీర్ణమ్=వేదియందు పఱచఁబడిన, బర్హిఃI=బర్హిస్సును, సీదత=పొందుఁడు. అదితేఃI పుత్రాఃI=అదితియొక్క పుత్రులైన, యూయమ్=మీరు, హవిషఃI జుషాణాఃI=మా హవిస్సును సేవించుచున్నవారై, అస్మభ్యమ్=మాకొఱకు, ప్రయంసతామ్=అభీష్టము నొసఁగుఁడు.

తాత్పర్యము : ఓ యాదిత్యులారా! ఓ కామదేవా! ఈ యజ్ఞమునందు వేదియందు పఱచఁబడిన బర్హిస్సును పొందుఁడు. మీరు గతిమంతులు. మా బుద్ధిమాంద్యమును, మా దుర్గతిని నివారించువారు. అదితిపుత్రులైన మీరు మా హవిస్సును సేవించుచున్నవారై మాయభీష్టము నొసఁగుఁడు. ఇది పూర్వోక్త హవిస్సునకు యాజ్య.

7. మంత్రము : **అగ్నే నయ సుపథా రాయే అస్మాన్ । విశ్వాని దేవ వయునాని విద్వాన్ । యుయోధ్యస్మజ్జుహురాణమేనఃI।**

భూయిష్ఠాం తే నమ ఉక్తిం విధేమ, ఇతి ।

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నిదేవా!, త్వమ్=నీవు, విశ్వాని వయునాని=సర్వమార్గములను, విద్వాన్=తెలిసికొనినవాఁడవగుచు, వర్తసే=ఉంటున్నావు. అతఃI=ఈ కారణమువలన, అస్మాన్=మమ్ము, రాయే=ధనప్రాప్తికై, సుపథా=శోభనమైన కర్మానుష్ఠానమార్గముతో, నయ=పొందించుము. జుహురాణమ్=కుటిలమైన,

ఏనఃపాపమును, అస్మత్=మానుండి, యుయోధి=వేఱుచేయుము. తే=నీకొఱకు, భూయిష్ఠామ్=అతిబహుళమైన, నమఉక్తిమ్=నమస్కార యుక్తమైన వాక్కును, విధేమ=చేయుదుము.

తాత్పర్యము : ఓయగ్నిదేవా! నీవు సర్వమార్గములను తెలిసికొనుచున్నవాఁడవై యుంటున్నావు. కావున మమ్ము ధనప్రాప్తికై శోభనమైన కర్మానుష్ఠాన మార్గమున నడిపించుము. కుటిలమైన పాపమును మానుండి వేఱుచేయుము. మేము నీకు అతిబహుళమైన నమస్కార యుక్తమైన వాక్కును చేయుదుము. (నమస్కారపూర్వకముగ స్తుతించెదము). ''యో బ్రహ్మవర్చసకామః స్యాత్తస్మా ఏతా మహ్లా ఆలభేత. ఆగ్నేయీం కృష్ణగ్రీవీగ్ం సగ్ంహితా మైన్ద్రీగ్ం శ్వేతాం బార్హస్పత్యామ్'' అను శ్రుతిచే విధించఁబడిన ఆగ్నేయి పశువుయొక్క సూక్తమునందు వప కిది పురోనువాక్య.

8. మంత్రము : ప్ర వ॑ः శు॒క్రాయ॒ భా॒నవే॑ భరధ్వమ్ । హ॒వ్యం మ॒తిం చా॒గ్నయే॑ సు॒పూ॑తమ్ (3) । యో దైవ్యా॑ని మా॒నుషా॒ జ॒నూగ్ంషి॑ । అ॒న్తర్వి॒శ్వాని॒ వి॒ద్మనా॒ జిగా॑తి, ఇతి ।

అర్థము : హే ఋత్విజఃఓ ఋత్విజులారా!, యఃఏ యగ్ని, దైవ్యానిదేవ విషయములు, మానుషా(ణి)=మనుష్య విషయములునైన, జనూంషిజన్మములను, విద్మనావేదనముచేత (తెలిసికొనుటచేత), జిగాతిపొందుచున్నాఁడో, పునరపిఇంకను గూడ, అన్తఃదేవతలలోపలను, మనుష్యుల లోపలను గల, విశ్వానియక్ష గంధర్వాదులు, బ్రాహ్మణ క్షత్రాదులునైన యవాంతర జన్మముల నన్నింటిని, విద్మనావేదనముచే, జిగాతిపొందుచున్నాఁడో, శుక్రాయనిర్మలుఁడును, భానవేరశ్మియుక్తుఁడునగు, తస్మైఅగ్నయేఆ యగ్నికొఱకు, సుపూతమ్సుష్ఠుగ శుద్ధమైన, ఇదం హవ్యమ్ఈ హవిస్సును, మతిం చఅగ్నిధ్యానమునకై బుద్ధినిఁగూడ, వఃమీయొక్క, (అభీష్టసిద్ధ్యై అభీష్టసిద్ధికై,) ప్రభరధ్వమ్ప్రకర్షముగ సంపాదించుఁడు.

తాత్పర్యము : ఓ ఋత్విజులారా! అగ్ని దేవ విషయములు, మనుష్య విషయములునైన జన్మములను తెలిసికొనినవాఁడగుచు మనుష్యులను పుట్టించుచున్నాడు. ఇంకను గూడ దేవతలలోని యక్ష గంధర్వాదులైన యవాంతర జన్మ ములను, మనుష్యులలోని బ్రాహ్మణ క్షత్రాద్యవాంతర జన్మములను తెలిసికొనుచు పుట్టించుచున్నాఁడు. అట్టి యగ్నికొఱకు మీ యభీష్టము సిద్ధించుటకై సుష్ఠుగ శుద్ధమైన యీ హవిస్సును, అగ్నిధ్యానమునకై బుద్ధిని ప్రకర్షముగ సంపాదించుఁడు. ఆ యగ్ని నిర్మలుఁడు, రశ్మియుక్తుఁడును. ఇది పూర్వోక్త వపకు యాజ్య.

9. మంత్రము : అచ్ఛా॑ గిరో॒ మ॒తయో॑ దే॒వయ॑న్తీः । అ॒గ్నిం యన్తి॒ ద్రవి॑ణం భి॒క్షమా॑ణాः । సు॒సం॒దృశ॑గ్ం సు॒ప్ర॒తీక॒గ్ం స్వ॑ఞ్చమ్ । హ॒వ్యవా॑హ మ॒రతిం మా॑నుషా॒ణామ్, ఇతి ।

అర్థము : గిరిఃస్తుతిరూపములైన మా వాక్కులు, మతయఃధ్యానరూపములైన మా బుద్ధులును, దేవయన్తీఃదేవతల నిచ్ఛయించుచున్నవియు, ద్రవిణమ్ధనమును, భిక్షమాణాఃయాచించుచున్నవియు నగుచు, సుసందృశమ్అత్యంతము సుఖముగ చూచుటకు శక్యుఁడును, సుప్రతీకమ్శోభనావయవోపేతుఁడును,

స్వఞ్చమ్= శోభన గతి కలవాఁడును, మానుషాణామ్=యజమానులకు, హవ్యవాహమ్=హవిస్సును వహించు వాఁడును, అరతిమ్=విరామము లేనివాఁడునగు, అగ్నిమ్=అగ్నిని, అచ్ఛా=అభిముఖునిగాఁ జేసికొని, యన్తి= ప్రవర్తించుచున్నవి.

తాత్పర్యము : స్తుతిరూపములైన మా వాక్కులు, ధ్యానరూపములైన మా బుద్ధులును, దేవతల నిచ్ఛయించుచున్నవియు, ధనమును యాచించుచున్నవియు నగుచు నగ్ని నభిముఖునిగాఁ జేసికొని ప్రవర్తించుచున్నవి. అగ్ని అత్యంతము సుఖముగఁ జూచుటకు శక్యుఁడు. శోభనములైన యవయవములు కలవాఁడు. శోభనగతి కలవాఁడు. యజమాను లొసఁగునట్టి హవిస్సును దేవతలకొఱకు నిరంతరము వహించువాఁడు. ఆగ్నేయి పశు సూక్తమునందు పురోడాశమున కిది పురోనువాక్య.

10. మంత్రము :**అగ్నే త్వమస్మద్యొధ్యమీవాः । అనగ్నిత్రా అభ్యమన్త కృష్టీः । పునరస్మభ్యగ్ం సువితాయ దేవ ।**

క్షాం విశ్వేభి రజరేభిర్యజత్ర (4), ఇతి ।

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు, యాः=ఏ రోగజాతులు, అనగ్నిత్రాः=ఉదరాగ్నిత్రాణ రహితములై (మందాగ్ని హేతువులై), కృష్టీः=మనుష్యులను, అభ్యమన్త=అంతటను బాధించినవియో, తాదృశీः=అటువంటి, అమీవాः=రోగజాతులను, అస్మత్=మానుండి, యుయోధి=తొలఁగించుము. హే యజత్ర! దేవ!=ఓ పూజింపఁదగిన దేవా!, సువితాయ=శోభన గమనమునకై, అజరేభిः=జరా నివర్తకములైన, విశ్వేభిः=సర్వౌషధములచేత, క్షామ్=క్షయవ్యాధిని, పునः=మఱల, అస్మభ్యమ్=మానుండి, యుయోధి=తొలఁగించుము.

తాత్పర్యము : ఓ యగ్నీ! నీవు రోగజాతులను మానుండి తొలఁగించుము. ఆ రోగజాతులు మందాగ్ని హేతువులై మనుష్యులను బాధించునట్టివి. యజనీయుఁడవైన యో దేవా! రోగనివర్తకములైన సర్వౌషధములచేత క్షయవ్యాధిని మేము రోగము లేకుండ జీవించుటకై మఱల మానుండి తొలఁగించుము. ఇది పూర్వోక్త పురోడాశమునకు యాజ్య.

11. మంత్రము :**అగ్నే త్వం పారయా నవ్యో అస్మాన్ । స్వస్తిభి రతిదుర్గాణి విశ్వా । పూశ్చ పృథ్వీ బహులా న ఉర్వీ ।**

భవా తోకాయ తనయాయ శం యోः, ఇతి ।

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, నవ్యः=ఎల్లపేళలందు నూతనుఁడవగు, (జరామరణ రహితుఁడవని యర్థము.) త్వమ్=నీవు, విశ్వా(ని) దుర్గాణి=సమస్తములైన యుపద్రవములను, అతి=అతిక్రమించి, స్వస్తిభిः యుక్తः=శ్రేయోవిశేషములైన ఫలములతోఁ గూడినవాఁడ వగుచు, అస్మాన్=మమ్ము, పారయా(య)=కర్మయొక్క సమాప్తిని పొందించుము. నः=మాయొక్క, పూశ్చ=నివాసార్థము పురము, పృథ్వీ=విస్తృతము, భవతు=అగుఁగాక. ఉర్వీ=సస్యనిష్పత్యర్థమైన భూమియు, బహులా=అధికము, భవతు=అగుఁగాక. త్వమ్=నీవు, తోకాయ=పుత్రునికొఱకు, తనయాయ=తత్పుత్రునికొఱకును, శమ్=సుఖహేతువవు, యోः=దుఃఖవియోగ హేతువవును, భవతు=అగుదువు గాక.

తాత్పర్యము : ఓ యగ్నీ! జరామరణ రహితుcడ వగుటచే నిత్యనూతునుcడవైన నీవు సర్వోపద్రవముల నతిక్రమించి శ్రేయోవిశేషములైన ఫలములతోc గూడినవాcడ వగుచు మమ్ము ఈ కర్మసమాప్తిని పొందించుము. మాకు నివాసార్థమైన పురము విస్తృత మగుcగాక. సస్యనిష్పత్తి యర్థమైన భూమియు అధిక మగుcగాక. నీవు పుత్రునికొఱకు, తత్పుత్రుని కొఱకును సుఖ హేతువవు, దుఃఖవియోగ హేతువవు నగుదువు గాక. ఇది పూర్వోక్తమైన ఆగ్నేయి పశు సూక్తమునందు హవిస్సునకు పురోనువాక్య.

12. మంత్రము :**ప్ర కారవో మనన వచ్యమానాः । దేవద్రీచీం నయథ దేవయన్తः । దక్షిణావాడ్వాజినీ ప్రాచ్యేతి ।**

హవిర్భరన్త్యగ్నయే ఘృతాచీ, ఇతి ।

అర్థము : హే కారవः!=కర్మకర్తలైన యో ఋత్విజులారా!, యూయమ్=మీరు, వచ్యమానాः=మంత్రపాఠరూపమైన వచనమును పొందుచున్నవారును, దేవయన్తः=దేవతల నిచ్ఛయించుచున్నవారు నగుచు, మనన(మ్)=మననీయమైన యీ యాగక్రియను, దేవద్రీచీమ్=దేవతలను గూర్చి పోవుదానినిగా, నయథ=పొందించుcడు. సా=ఆ యాగక్రియ, దక్షిణావాట్=దక్షిణను వహించునట్టిది, వాజినీ=అన్నము కలది, ప్రాచీ=ప్రకృష్ట ఫలమును పొందునట్టిది, ఘృతాచీ=ఘృతమును పొందునట్టిది, అగ్నయే=అగ్నికొఱకు, హవిः=హవిస్సును, భరన్తీ=భరించునట్టిదియు నగుచు, ప్రవర్తతే=ప్రవర్తించుచున్నది. వచ్యమానాः=మన్త్రపాఠరూపం వచనం ప్రాప్నువన్తः. దక్షిణాం వహతీతి దక్షిణావాట్. వాజः=అన్నమ్ అస్యాఅస్తీతి వాజినీ. ప్రకృష్టం ఫలమ్ అఞ్చతి=గచ్ఛతీతి ప్రాచీ. ఘృతమ్ అఞ్చతి=ప్రాప్నోతీతి ఘృతాచీ.

తాత్పర్యము : కర్మకర్తలైన యో ఋత్విజులారా! మీరు మంత్రపాఠమును పఠించుచున్నవారును, దేవతల నిచ్ఛయించుచున్నవారు నగుచు మననీయమైన యీ యజ్ఞక్రియను దేవతలకు చెందునట్లుగాc జేయుcడు. ఆ యజ్ఞక్రియ దక్షిణను వహించునట్టిది, అన్నము కలది, ప్రకృష్ట ఫలమును పొందునట్టిది, ఘృతమును పొందునట్టిది, అగ్నికై హవిస్సును భరించునట్టిదియునై ప్రవర్తించుచున్నది, ఇది పూర్వోక్త హవిస్సునకు యాజ్య.

13. మంత్రము :**ఇన్ద్రం నరో యుజే రథమ్, ఇతి ।**

వివరణము: 'సగ్ంహితమైన్ద్రీమ్' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమందు పపకు యాజ్యా పురోనువాక్యల ప్రతీకము లిచటc జూపcబడినవి. 'ఇన్ద్రం నరో నేమధితా' అనునది పురోనువాక్య. అది ''ఇన్ద్రం వో విశ్వతస్పరి'' అనుచోట వ్యాఖ్యానించcబడినది. 'యుజే రథం గవేషణమ్' అనునది యాజ్య. అది ''జుష్టో దమూనాः'' అనుచోట వ్యాఖ్యానించcబడినది.

14. మంత్రము :**జగృభ్మా తే దక్షిణమిన్ద్ర హస్తమ్ (5) । వసూయవో వసుపతే వసూనామ్ । విద్మా హి త్వా గోపతిగ్ం**

శూర గోనామ్ । అస్మభ్యం చిత్రం వృషణం రయిం దాः, ఇతి ।

అర్థము : వసూనాం వసుపతే! హే ఇన్ద్ర!=ధనములలో శ్రేష్ఠములైన మణిముక్తాదులకు స్వామివైన ఓ యింద్రా!, వసూయవः=ధనేచ్ఛావంతులమైన, వయమ్=మేము, తే=నీయొక్క, దక్షిణం, హస్తమ్=కుడిచేతిని,

జగృభ్ణాః=పట్టుకొనినవారమై, (ప్రార్థయామహే=ప్రార్థించుచున్నాము). హే శూర!=శత్రువుల నభిభవించునట్టి ఓ యింద్రా!, త్వా=నిన్ను, గోనామ్=గోవులలో, గోపతిమ్=ప్రశస్త గోస్వామినిగా, హి=ఏ కారణమువలన, వయమ్=మేము, విద్మా=తెలిసికొంటిమో, తస్మాత్=ఆ కారణమువలన, అస్మభ్యమ్=మాకొఱకు, చిత్రమ్=నానావిధమును, వృషణమ్=కోరికల నొసఁగుటకై సమర్థమునగు, రయిమ్=ధనమును, దాఃఇమ్మ్ము.

తాత్పర్యము : ధనములలో నత్యంత శ్రేష్ఠములైన మణిముక్తాదులకు స్వామివైన ఓ యింద్రా! ధనేచ్ఛ కలవారమైన మేము నీ దక్షిణ హస్తమును పట్టుకొని ప్రార్థించుచున్నాము. శత్రువులను పరిభవించునట్టి ఓ యింద్రా! నిన్ను గోవులలో ప్రశస్త గోస్వామినిగా తెలిసికొనియున్నాము కనుక, మాకు నానావిధమును, కామాభివర్షణ క్షమమునైన ధనము నొసఁగుము. పూర్వోక్త పశు సూక్తమందు పురోడాశమున కిది పురోనువాక్య.

15. మంత్రము :తవేదం విశ్వమభితః పశవ్యమ్ । యత్పశ్యసి చక్షసా సూర్యస్య । గవామసి గోపతిరేక ఇన్ద్ర । భక్షీమహి తే ప్రయతస్య వస్వః, ఇతి ।

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, సూర్యస్య=సూర్యునియొక్క, చక్షసా=ప్రకాశముచేత, యత్ విశ్వమ్=ఏ ప్రపంచమును, పశ్యసి=చూచుచున్నావో, పశవ్యమ్=పశుయుక్తమైన, తత్ ఇదమ్=ఆ యీ విశ్వము, అభితః=అంతటను, తవ=నీకు, (అధీనమ్=స్వాధీనము). త్వమ్=నీవు, ఏకః=ఒక్కఁడవే, గవామ్=గోవులలో, గోపతిః=ప్రశస్త గోస్వామివి, అసి=అగుచున్నావు. ప్రయతస్య=ప్రయత్నించుచున్న, తే=నీయొక్క, వస్వః=ధనములను, భక్షీమహి=అనుభవింతుము గాక.

తాత్పర్యము : ఓ యింద్రా! సూర్యప్రకాశముచే నీవు చూచుచున్న యీ విశ్వ మంతటను పశుయుక్తమై నీ యధీనమైనది. నీ వొక్కఁడవే గోవులలో ప్రశస్త గోవుల కధిపతి వగుచున్నావు. ప్రయత్నించుచున్న నీ ధనముల ననుభవింతుము గాక. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు పురోడాశమునకు యాజ్య.

16. మంత్రము :సమిన్ద్ర ణో మనసా నేషి గోభిః । సగ్ం సూరిభిర్మఘవన్త్సగ్ం స్వస్త్యా । సం బ్రహ్మణా దేవకృతం యదస్తి (6) । సం దేవానాగ్ం సుమత్యా యజ్ఞియానామ్, ఇతి ।

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, త్వమ్=నీవు, మనసా=స్మరణమాత్రముచే, నః=మమ్ము, గోభిః=గోవులతో, సంనేషి=కలుపుము. గోవులు కలవారినిగాఁ జేయుమని యర్థము. హే మఘవన్!=ఓ యింద్రా!, సూరిభిః=విద్వాంసులైన పుత్రులతో, సంనేషి=కలుపుము. స్వస్త్యా=క్షేమముతో, సంనేషి. దేవకృతమ్=దేవతల కొఱకు నిష్పన్నమైన, యత్=ఏ మంత్రజాతము, అస్తి=కలదో, తేన బ్రహ్మణా=ఆ మంత్రజాతముతో, సంనేషి. యజ్ఞియానామ్=యజ్ఞార్హులైన, దేవానామ్=దేవతలయొక్క సుమత్యా=అనుగ్రహబుద్ధితో, సంనేషి.

తాత్పర్యము : ఓ యింద్రా! స్మరణమాత్రముచే మమ్ము గవాదులతో కలుపుము. గవాదులు కలవారినిగాc జేయుమని తాత్పర్యార్థము. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు హవిస్సునకు పురోనువాక్య.

17. మంత్రము :**ఆరాచ్ఛత్రు మపబాధస్వ దూరమ్ । ఉగ్రో యః శమ్వ్యః పురుహూత తేన । అస్మే ధేహి యవమద్గోమదిన్ద్ర।**

కృధీ ధియం జరిత్రే వాజరత్నామ్, ఇతి ।

అర్థము : హే పురుహూత!=బహు యజమానులచే నాహ్వానించcబడునట్టి ఓ యింద్రా!, ఉగ్రః=క్రూరుఁడైన, యః శమ్వ్యః=శమ్వ నామకుఁడైనయే యసురుఁడు, అస్తి=కలఁడో, తేన=వానితోcగూడ, ఆరాత్=సమీపమునందు, వర్తమానమ్=ఉంటున్న, శత్రుమ్=శత్రువును, దూరమ్=దూరస్థునిగా, అపబాధస్వ=తొలcగించుము. హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, యవమత్=అధికములైన యవధాన్యముతో కూడినదియు, గోమత్=బహు గోవులతో కూడినదియునగు ధనమును, అస్మే=మాయందు, ధేహి=స్థాపించుము. జరిత్రే=జరణ శీలుcడనైన, మయి=నాయందు, వాజరత్నామ్=అన్నముతోను, రత్నములతోను సంపూర్ణమైన, ధియమ్=అనుగ్రహబుద్ధిని, కృధి=చేయుము.

తాత్పర్యము : బహు యజమానులచే నాహ్వానింపcబడునట్టి ఓ యింద్రా! క్రూరుఁడైన శమ్వ నామకాసురునితోc గూడ సమీపమున నున్నట్టి శత్రువును దూరమునందుండువానినిగా తొలcగించుము. ఓ యింద్రా! అధికములైన యవలతోను, బహు గోవులతోను కూడియున్న ధనమును మాయందు స్థాపించుము. జరణ శీలుcడనైన నాయందు అన్నముతోను, రత్నములతోను సంపూర్ణమైన యనుగ్రహబుద్ధిని చేయుము. ఇది పూర్వోక్త హవిస్సునకు యాజ్య.

18. మంత్రము :**ఆవేధసగ్ం స హి శుచిఃI, ఇతి ।**

వివరణము: ఇcక 'శ్వేతాం బార్హస్పత్యామ్' అను శ్రుతిచే విధించcబడిన పశువుయొక్క సూక్తమందు వపకు యాజ్యా పురోనువాక్యలయొక్క ప్రతీకము లిచట చూపcబడినవి. 'ఆవేధసం నీలపృష్ఠమ్' అనునది పురోనువాక్య. 'స హి శుచిః శతపత్రః' అనునది యాజ్య. ఈ యుభయము 'యజ్ఞో రాయే' అను చోట వ్యాఖ్యానించc బడినది.

19. మంత్రము :**బృహస్పతిః ప్రథమం జాయమానః । మహోజ్యోతిషః పరమే వ్యోమన్ । సప్తాస్యస్తువిజాతో రవేణ ।**

వి సప్తరశ్మిరధమత్తమాగ్ంసి (7), ఇతి ।

అర్థము : రవేణ=వేద శాస్త్ర రూపశబ్దముచే, సప్తాస్యః=ప్రస్తుతమైన ముఖము కలవాcడు, (లేదా - సప్తసంఖ్యాకములైన జ్వాలారూప ముఖములు కలవాడు, రవేణ=మంత్రముచే, హోమకాలే=హోమకాలమందు, హవిః స్వీకర్తుమ్=హవిస్సును స్వీకరించుటకై, వహ్నిరూపః భవతీత్యర్థః=వహ్నిరూపుc డగుచున్నాcడనియర్థము). తువిజాతః=అందఱిలో బలయుక్తుcడుగా పుట్టినవాcడునగు, బృహస్పతిః=బృహస్పతి, ప్రథమమ్=ఇతర

దేవతలకంటె పూర్వము, జాయమానః సన్=పుట్టుచున్నవాఁ డగుచు, పరమే వ్యోమన్=ఉత్కృష్టమైన స్వర్గరూపమైన యాకాశమునందు, జ్యోతిషః=ఇతరుల ప్రకాశముకంటె, మహః=అత్యంత మహనీయుఁడుగా, భాసతే=ప్రకాశించుచున్నాఁడు. తాదృశః బృహస్పతిః=అటువంటి బృహస్పతి, సప్తరశ్మిః=అగ్నిరూపమున సప్తజిహ్వాత్మక రశ్మియుక్తుఁ డగుచు, తవాంసి=తమస్సులను, వ్యధమత్=విశేషముగ నశింపఁజేసెను.

తాత్పర్యము : దేవగురువైన బృహస్పతి యితర దేవతలకంటె పూర్వము పుట్టి ఉత్కృష్టమును, స్వర్గరూపమునగు నాకాశమునం దితరుల ప్రకాశముకంటె నత్యంత మహనీయుఁడుగా ప్రకాశించుచున్నాఁడు. అతఁడు వేద శాస్త్రములచే ప్రస్తుతమైన ముఖము కలవాఁడు. లేదా - సప్తసంఖ్యాకములైన జ్వాలారూపములైన ఆస్యములు కలవాఁడై మంత్రముచే హోమకాలమందు హవిస్సును స్వీకరించుటకై వహ్నిరూపుఁడగుచున్నాఁడు. అటువంటి బృహస్పతి అగ్నిరూపమున సప్తజిహ్వాత్మక రశ్మియుక్తుఁడై తమస్సులను విశేషముగ నశింపఁజేసెను. మఱియు నతఁ డందఱిలో బలయుక్తుఁడుగా నుత్పన్నుఁ డయ్యెను. పూర్వోక్త పశు సూక్తమునందు పురోడాశమున కిది పురోనువాక్య.

20. మంత్రము :బృహస్పతిः సమజయద్వసూని । మహో వ్రజాన్గోమతో దేవ ఏషः । అపः సిషాసన్త్సువరప్రతీతः ।

బృహస్పతిర్వన్త్యమిత్రమర్కైः, ఇతి ।

అర్థము : బృహస్పతిः=బృహస్పతి, వసూని=ధనములను, సమజయత్=బాగుగ జయించెను. తథా=ఆ విధముగ, ఏషः దేవः=ఈ బృహస్పతిదేవుఁడు, గోమతः=బహుగోవులతోఁ గూడిన, మహः=ప్రౌఢములైన, వ్రజాన్=గోగృహములను, సమజయత్=బాగుగ జయించెను (పొందెను). తాదృశः=అటువంటి బృహస్పతి, అపः=వృష్టిరూప జలమును, సిషాసన్=ఇచ్చుట కిచ్ఛయించినవాఁ డగుచు, సువः=స్వర్గమును, అప్రతీతः=ప్రత్యావృత్తి రాహిత్యముతో పొందినవాఁడు. సः=ఆ బృహస్పతి, అర్కైः=మా యర్చనములచేత, అమిత్రమ్=శత్రువును, హన్తి=సంహరించుచున్నాఁడు.

తాత్పర్యము : ఈ బృహస్పతి ధనములను, బహుగోమంతములును, ప్రౌఢములైన గోగృహములను బాగుగ జయించెను (పొందెను). అటువంటి బృహస్పతి వర్షజలము నొసఁగుట కిచ్ఛయించుచు స్వర్గమును ప్రత్యావృత్తి రాహిత్యముతో పొందెను. సర్వదా అచట నుండెనని యర్థము. ఆ బృహస్పతి మా యర్చనములచే శత్రువును సంహరించుచున్నాఁడు. పూర్వోక్త పురోడాశమున కిది యాజ్య.

21. మంత్రము :బృహస్పతే పర్యేవా పిత్రే, ఇతి ।

వివరణము: పూర్వోక్త పశువుయొక్క సూక్తమునందు హవిస్సునకు యాజ్యా పురోనువాక్యలకు ప్రతీకము లిచటఁ జూపఁబడినవి. 'బృహస్పతే పరిదీయా రథేన' అనునది పురోనువాక్య. 'ఏషా పిత్రే విశ్వదేవాయ' అనునది యాజ్య. ఇందు 'బృహస్పతే పరి దీయా' అను పురోనువాక్య 'ఆశుः శిశానः' అనుచోట వ్యాఖ్యానించఁబడినది. 'ఏషా పిత్రే విశ్వదేవాయ' అను యాజ్య 'అగ్నావిష్ణూ మహి తద్వామ్' అనుచోట వ్యాఖ్యానించఁబడినది.

22. మంత్రము :**ఆ నో దివః పావీరవీ । ఇమా జుహ్వానా యస్తే స్తనః । సరస్వత్యభి నో నేషి, ఇతి ।**

వివరణము: 'సారస్వతం మేషమ్' అను శ్రుతిచే విధించబడిన పశువుయొక్క సూక్తమునందు అయిదు ఋక్కుల ప్రతీకము లిచటc జూపబడినవి. 'ఆ నో దివో బృహతః' అనునది యీ సారస్వత మేష పశువుయొక్క సూక్తమునందు వపకు పురోనువాక్య. అది 'అగ్నావిష్ణూ తద్వామ్' అనుచోట వ్యాఖ్యానించబడినది. 'పావీరవీ కన్యా' అనునది ఆ వపకు యాజ్య. ఈ యాజ్య ఆగ్నేయం యజ్ఞమధ్వరమ్, అను చోట వ్యాఖ్యానించబడినది. 'ఇమా జుహ్వానా యుష్మదా నమోభిః' అనునది పైసూక్తమునందు పురోడాశమునకు పురోనువాక్య. అది 'ఉత నః ప్రియా' అను చోట వ్యాఖ్యానించబడినది. 'యస్తే స్తనః శశయః' అనునది ఆ పురోడాశమునకు యాజ్య. అది ఆరణ్యకాండమునందు ప్రవర్గ్యమంత్రములందు వ్యాఖ్యానించబడినది. 'సరస్వత్యభి నో నేషి వస్యః' అనునది పైసూక్తమునందు హవిస్సునకు పురోనువాక్య. అది 'జుష్టీ నరః' అను చోట వ్యాఖ్యాతము.

23. మంత్రము :**ఇయగ్ం శుష్మేభిర్విసఖా ఇవారుజత్ । సానుగిరీణాం తవిషేభి రూర్మిభిః । పారావదభ్నీ మవసే**

సువృక్తిభిః । సరస్వతీ మావివాసేమ ధీతిభిః (8), ఇతి ।

దేవయానైర్దేవాః సుపూతం యజత్ర హస్తమస్తి తమాగ్ం స్యూర్మిభిర్వే చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ఽష్టమ ప్రపాఠకే ద్వితీయో ఽనువాకః ॥ ౨ ॥

అర్థము : ఇయమ్ =ఈ సరస్వతీనది, శుష్మేభిః =ప్రబలములును, తవిషేభిః =అతిస్థూలములునైన, ఊర్మిభిః =స్వకీయ తరంగములచే, గిరీణామ్ =తనయొడ్డునందలి పర్వతములయొక్క, సాను =మూలప్రదేశమును, విసఖా ఇవ =తామరతూళ్లనువలె, అరుజత్ =భగ్నము చేసెను. వయమ్ =మేము, అవసే =రక్షణముకొఱకు, పారావదభ్నీమ్ =పూర్వపర తీరములను నశింపజేయునట్టి, తాం సరస్వతీమ్ =ఆ సరస్వతిని, సువృక్తిభిః = అన్యచింతా రహితములైన, ధీతిభిః =ధ్యానక్రియలచేత, ఆవివాసేమ =అంతట నాచ్ఛాదింతుము.

తాత్పర్యము : ఈ సరస్వతీనది తన యలలచేత తనయొడ్డునందలి పర్వతములయొక్క మూలములను తామరతూళ్లనువలె భగ్నము చేసినది. జలమునందలి తామరతూళ్లను కోయుటకు ప్రవృత్తుడైన పురుషుడు ఆయాసము లేకుండనే ఉన్మూలించువిధముగ నీ నది పర్వతసానువుల నున్మూలింపజేయుచున్నదని యర్థము. అలలు ప్రబలములు, అతిస్థూలములు కూడ. మేము ప్రవాహ వేగముచే పూర్వ పర తీరములను నశింపజేయునట్టి సరస్వతీనది నన్య చింతా రహితములైన ధ్యాన క్రియలచే నాచ్ఛాదింతుము. సరస్వతీనదిని ఇతర చింతలు మాని సర్వదా ధ్యానింతుమని యర్థము. పూర్వోక్త హవిస్సున కిది యాజ్య.

ద్వితీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే అష్టమప్రపాఠకే

తృతీయో ఽనువాకః

1. మంత్రము : **సోమో ధేనుగ్ం సోమో అర్వన్తమాశుమ్ ।సోమో వీరం కర్మణ్యం దదాతు ।సాదన్యం విదథ్యగ్ం సభేయమ్।**

పితుఃశ్రవణం యో దదాశదస్మై, ఇతి ।

అవతారిక: ద్వితీయానువాకమునందు వశాది పశువుల సూక్తము లభిహితము లైనవి. ఈ తృతీయానువాకమునందు సౌమ్యాది పశువుల సూక్తములు చెప్పఁబడుచున్నవి. అందు ''ఆగ్నేయం కృష్ణగ్రీవ మాలభేత సౌమ్యం చరుం జ్యోగామయావీ'' అను శ్రుతిచే విధించఁబడిన పశువుయొక్క సూక్తమునందు వపకు పురోనువాక్య చెప్పఁబడినది.

అర్థము : యఃఁ=ఏ యజమానుఁడు, సోమాయ=సోమదేవునికొఱకు, దదాశత్=చరు పురోడాశాదికము నొసఁగెనో, అస్మై=ఈ యజమానునికొఱకు, సోమఃఁ=సోమదేవుఁడు, ధేనుమ్=ధేనువును, దదాతు=ఇచ్చుఁగాక. సోమఃఁ=సోమదేవుఁడు, ఆశుమ్=శీఘ్రగామియైన, అర్వన్తమ్=అశ్వమును, దదాతు. సోమఃఁ, అస్మై, కర్మణ్యమ్=శ్రౌతస్మార్త యోగ్యుఁడును, సాదన్యమ్= గృహనిర్వాహకుఁడును, విదథ్యమ్=యజ్ఞమునందు కుశలుఁడును, సభేయమ్=సభయందు సాధువును, పితుఃశ్రవణమ్=తనతండ్రికి కీర్తిని సంపాదించువాఁడునగు, వీరమ్=వీరుఁడైన పుత్రుని, దదాతు=ఇచ్చుఁగాక.

తాత్పర్యము : సోమదేవునకు చరు పురోడాశాదికము నొసఁగుచున్న యీ యజమానునకు ఆ సోమదేవుఁడు ధేనువును, శీఘ్రగామియైన యశ్వమును, కర్మణ్యేత్యాది విశేషణ విశిష్టుఁడగు వీరపుత్రుని ఇచ్చుఁగాక. సదనే=గృహే, సాధుఃసాదన్యఃఁ=గృహనిర్వాహకఃఁ. ధయత్యేనాం వత్సఃఁ ఇతి ధేనుఃఁ. 'ధేట్-పానే' అను ధాతువునుండి ధేనుశబ్ద ముత్పన్న మైనది. 'లేఁగటియావు' అని యర్థము. విదథే-యజ్ఞే కుశలం విదథ్యమ్. సభాయాం సాధుఃసభేయమ్.

2. మంత్రము : **అషాఢం యుత్సు త్వగ్ం సోమ క్రతుభిఃఁ, ఇతి ।**

వివరణము: పైని చెప్పఁబడిన. పశుసూక్తమునందు వపకు యాజ్య పురోడాశమునకు పురోనువాక్యయు నిచటఁ జూపఁబడినవి. అనఁగా ఆ యాజ్యా పురోనువాక్యలకు ప్రతీకము లివి. 'అషాఢం యుత్సు పృతనాసు' అనునది వపకు యాజ్య. 'త్వగ్ం సోమ క్రతుభిఃఁ' అనునది పురోడాశమునకు పురోనువాక్య. ఈ యుభయము 'జుష్టీ నరఃఁ' అను చోటు వ్యాఖ్యాతము.

3. మంత్రము : **అగ్నే తే ధామాని హవిషా యజన్తి ।ఇతి ।**

వివరణము: పైని చెప్పఁబడిన పురోడాశమున కిది యాజ్య. ఇది 'అగ్నేరాతిథ్యమసి' అను చోటు వ్యాఖ్యానించఁబడినది.

4. మంత్రము : **త్వమిమా ఓషధీః సోమ విశ్వాః । త్వమపో అజనయః । త్వం గాస్త్వ మాతన్థోర్వన్తరిక్షమ్ । త్వం జ్యోతిషా తమో వవర్థ (1), ఇతి ।**

అర్థము : హే సోమ!=ఓ సోమదేవా!, త్వమ్=నీవు, విశ్వాః=సమస్తములైన, ఇమాః ఓషధీః=ఈ యోషధులను, అజనయః=పుట్టించితివి. తథా=ఆ విధముగ, త్వమ్=నీవు, అపః=జలములను, అజనయః=పుట్టించితివి. త్వమ్, గాః=గవాది పశువులను, అజనయః. త్వమ్, ఉరు=విస్తీర్ణమైన, అన్తరిక్షమ్=అంతరిక్షమును, ఆతతన్థ=విస్తరింపcజేసితివి. తథా=ఆ విధముగ, త్వమ్, జ్యోతిషా=తేజస్సుచేత, తమః=అంధకారమును, వవర్థ=నివారింపcజేసితివి.

తాత్పర్యము : ఓ సోమ! నీవు సమస్తములైన యీ యోషధులను, జలములను, గవాది పశువులను పుట్టించితివి. విస్తీర్ణమైన యంతరిక్షమును విస్తరింపcజేసినావు. తేజస్సుచే నంధకారమును నశింపcజేసినావు. పూర్వోక్త పశుసూక్తమునందు హవిస్సున కిది పురోనువాక్య.

5. మంత్రము : **యా తే ధామాని దివి యా పృథివ్యామ్ । యా పర్వతేష్వోషధీష్వప్సు । తేభిర్నో విశ్వైః సుమనా అహేడన్। రాజన్త్సోమ ప్రతి హవ్యా గృభాయ, ఇతి ।**

అర్థము : హే సోమ రాజన్!=ఓ సోమరాజా!, తే=నీకు, దివి=ద్యులోకమునందు, యా(ని)ధామాని=ఏ స్థానములు, సన్తి=కలవో, పృథివ్యామ్=భూలోకమునందు, యా(ని) ధామాని, సన్తి, పర్వతేషు=పర్వతములందు, ఓషధీషు=ఓషధులందు, అప్సు=ఉదకములందును,యా(ని) ధామాని, సన్తి;సుమనాః=మంచి మనస్సు కలవాcడవై, త్వమ్=నీవు,తేభిః(తైః) విశ్వైః యుక్తః=ఆ సమస్త స్థానములతోc గూడినవాcడవై, నః=మమ్ముcగూర్చి, అహేడన్=క్రోధమును చేయనివాcడ వగుచు, హవ్యా(ని)=హవిస్సులను, ప్రతి గృభాయ= ప్రతిగ్రహించుము.

తాత్పర్యము : ఓ సోమరాజా! దివియందు, భువియందు పర్వతములందు, ఓషధులందు, ఉదకములందును నీకుcగల సర్వస్థానములతోc గూడినవాcడవై, మాతోc గూడ సౌమనస్య యుక్తుcడవై, మావిషయమున కోపింపక హవిస్సులను ప్రతిగ్రహించుము. పూర్వోక్త హవిస్సున కిది యాజ్య.

6. మంత్రము : **విష్ణోర్ను కం తదస్య ప్రియమ్ । ప్ర తద్విష్ణుః, ఇతి ।**

వివరణము: ''వైష్ణవం వామనమాలభేత స్పర్ధమానః'' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమునందు వపకు యాజ్యా పురోనువాక్యల ప్రతీకములను, పురోడాశమునకు పురోనువాక్యా ప్రతీకమును శ్రుతి యిచట జూపినది. ''విష్ణోర్ను కం వీర్యాణి'' అనునది వపకు పురోనువాక్యా ప్రతీకము, అది 'యుఞ్జతే మనః' అను చోట వ్యాఖ్యాతము. 'తదస్య ప్రియమభి పాథో అశ్యాము' అనునది వపకు యాజ్యా ప్రతీకము. అది 'ఉత నః ప్రియా' అను చోట వ్యాఖ్యాతము. 'ప్ర తద్విష్ణుస్తవతే' అనునది పురోడాశమునకు పురోనువాక్యా ప్రతీకము. అది 'జుష్టీనరః' అను చోట వ్యాఖ్యాతము.

7. మంత్రము : **పరో మాత్రయా తనువా వృధాన । న తే మహిత్వమన్వశ్నువన్తి । ఉభే తే విద్మ రజసీ పృథివ్యా విష్ణో దేవ త్వమ్ । పరమస్య విత్సే (2), ఇతి ।**

అర్థము : హే విష్ణో దేవ!=ఓ విష్ణుదేవా!, మాత్రయా=సర్వజగత్తును కొలుచుటకు ప్రవృత్తమైన, తనువా=త్రివిక్రమావతార రూప మూర్తిచే, హే వృధాన!=ఓ వృద్ధి నొందుచున్నవాఁడా!, పరః=ఉత్కృష్టఁడవు, అసి=అగుచున్నావు. తే=నీయొక్క, మహిత్వమ్=మహిమను, న అన్వశ్నువన్తి=అనుసరించుటకై యెవ్వరును సమర్థ లగుటలేదు. తే=లోకములను కొలుచుటకై ప్రవృత్తుఁడవైన నీకు, పృథివ్యాఃపృథివి మొదలు, ఉభే రజసీ=రెండు రంజనస్థానములు పృథివ్యంతరిక్షములని, వయం విద్మ=మేము తెలిసికొనుచున్నాము. త్వం పునఃనీవైతే, పరమస్య=ఉత్కృష్టమైన తృతీయ పదముయొక్క స్థానమును, విత్సే=తెలిసికొనుచున్నావు.

తాత్పర్యము : ఓ విష్ణుదేవా! సర్వజగత్తును కొలుచుటకై ప్రవృత్తమైన త్రివిక్రమావతార రూప మూర్తిచే వృద్ధి నొందుచు నుత్కృష్టఁడ వగుచున్నావు. నీ మహిమ ననుసరించుటకై యెవ్వరును సమర్థులు కారు. లోకముల పరిమితి తెలియుటకై ప్రవృత్తుఁడవైన నీకు పృథివి మొదలు రెండు రంజన స్థానములు పృథివ్యంతరిక్షములని మేము తెలిసికొనుచున్నాము. నీవైతే ఉత్కృష్టమైన తృతీయ పదముయొక్క స్థానమును తెలిసికొనుచున్నావు. ఇది పూర్వోక్త పురోడాశమునకు యాజ్య.

8. మంత్రము : **విచక్రమే త్రిర్దేవః, ఇతి ।**

వివరణము: పూర్వోక్త పశుసూక్తమునందు హవిస్సునకు యాజ్యా పురోనువాక్యల ప్రతీకము లిచటఁ జూపఁబడినవి. ''విచక్రమే పృథివీమేషః'' అనునది పురోనువాక్య. ''త్రిర్దేవః పృథివీమేషః'' అనునది యాజ్య. ఈ యుభయము ''జుష్టీ నరః'' అను చోట వ్యాఖ్యానించఁబడినది.

9. మంత్రము : **ఆ తే మహో యో జాత ఏవ । అభి గోత్రాణి, ఇతి ।**

వివరణము: ''ఇన్ద్రాయ మన్యుమతే మనస్వతే లలామం ప్రాశృఙ్గమాలభేత'' అనుశ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమునందు ప్రతీకత్రయ మిచటఁ జూపఁబడినది. 'ఆ తే మహ ఇన్ద్ర' అనునది వపకు పురోనువాక్య. 'యో జాత ఏవ ప్రథమో మనస్వాన్' అనునది వపకు యాజ్య. ఈ యుభయము 'అన్వహమాసాఃʼ అను చోట వ్యాఖ్యానించఁబడినది. 'అభి గోత్రాణి సహసా గాహమానఃʼ అనునది పురోడాశమునకు పురోనువాక్య. అది 'ఆశుఃశిశానఃʼ అనుచోట వ్యాఖ్యానించఁబడినది.

10. మంత్రము :**అభిఃస్పృధో మిథతీ రరిషణ్యన్ । అమిత్రస్య వ్యథయా మన్యుమిన్ద్ర । అభిర్విశ్వా అభియుజో విహ్వాచీఃఁ। ఆర్యాయ విశో కవతారీర్దాసీఃఁ, ఇతి ।**

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రుఁడా!, అమిత్రస్య=మా వైరియొక్క, మన్యుమ్=క్రోధమును, మిథతీః=నిన్నుఁగూర్చి అభయమును యాచించుచున్న, స్పృధః=శత్రువులవిషయమున స్పర్ధ వహించుచున్న మా సేనలను, ఆభిః=అస్మదీయ స్తుతులచే, అరిషణ్యన్=హింసింపఁబడనివిగాఁ జేయుచు, వ్యథయా (య)=శిథిలము చేయుము. కించ=మఱియు, అభియుజ్యః=మా వధ నభిలషించి ప్రయోగించఁబడుచున్నవియగు, విశ్వాః=సమస్త పరకీయ సేనలను, విషూచీః=నానాగతులైనవారును, దాసీః=ఉపక్షయమును పొందిన వారునగు, విశః=సర్వప్రజల నభిలషించి, ఆభిః=అస్మదీయ స్తుతులచే తుష్టస్సన్=సంతుష్టుఁడ వగుచు, అవతారీః=విశేషముగ నశింపఁజేయుము.

తాత్పర్యము : ఓ యింద్రా! మేము చేసిన స్తుతిచే సంతుష్టుఁడవైన నిన్ను యాచించిన సేనలకు హింసను చేయని విధముగ అస్మదీయ స్తుతిచే సంతుష్టుఁడ వగుచు పరకీయ సేనలను విశేషముగ నశింపఁజేయుము. పూర్వోక్త పురోడాశమున కిది యాజ్య.

11. మంత్రము :అయగ్ం శృణ్వే అధ జయన్నుత ఘ్నన్ । అయముత ప్రకృణుతే యుధా గాఃయదా సత్యం కృణుతే మన్యుమిన్ద్రః (3) । విశ్వం దృఢం భయత ఏజదస్మాత్, ఇతి ।

అర్థము : అయమ్ ఇన్ద్రః=ఈ యింద్రుఁడు, అధ=ఒకానొకప్పుడు, జయన్=జయించుచు, వర్తతే=ఉంటున్నాఁడు. ఉత=లేదా, ఘ్నన్=సంహరించుచు, వర్తతే=ఉంటున్నాఁడు. ఇతి=అని, అహమ్=నేను, శృణ్వే=వినుచున్నాను. ఉత=మఱియు, అయమ్=ఈ యింద్రుఁడు, యుధా=యుద్ధముచే, గాఃపరకీయ గోవులను, ప్రకృణుతే=ప్రకర్షముతో స్వాధీనములను చేసికొనుచున్నాఁడు. కించ=మఱియు, అయమ్=ఈయింద్రుఁడు, యదా=ఎప్పుడు, మన్యుమ్=తన క్రోధమును, సత్యమ్=సత్యముగ, కృణుతే=చేయుచున్నాఁడో, తదానీమ్=అప్పుడు, దృఢమ్=ఒకానొకప్పుడే యవస్థితమైన స్థావరము, ఏజత్=జంగమమునైన, విశ్వమ్=సర్వజగత్తు, అస్మాత్=ఈ యింద్రునినుండి, భయతే=భయపడుచున్నది.

తాత్పర్యము : ఇంద్రుఁడు పరిహాసమునకై కోపించినపుడు గాక, హృదయ పూర్వకముగ కోపించినపుడు స్థావర జంగమాత్మకమైన సర్వజగత్తు భయపడునని తాత్పర్యార్థము. ఇది పూర్వోక్త పశువుయొక్క సూక్తమునందు హవిస్సునకు పురోనువాక్య.

12. మంత్రము :అను స్వధామక్షరన్నాపో అస్య । అవర్ధత మధ్య ఆ నావ్యానామ్ । సధ్రీచీనేన మనసా తమిన్ద్র ఓజిష్ఠేన। హన్మనా కహన్నభిద్యాన్, ఇతి ।

అర్థము : అస్య=ఈ యింద్రునియొక్క, స్వధామ్ అను=హవిర్లక్షణమైన స్వధ ననుసరించి, ఆపః=వృష్టిలక్షణములైన ఉదకములు, అక్షరన్=స్రవించుచున్నవి. (వర్తమానార్థమున భూతకాలిక ప్రయోగము. వర్తమానార్థమున 'క్షరన్తి' అని యుండును.)నావ్యానామ్=నావచే దాఁటఁదగిన నదులయొక్క, మధ్యే=మధ్యమందు, ఆవర్ధత=జల మంతటను వృద్ధి నొందెను. అయమ్=ఈ యింద్రుఁడు, ఓజిష్ఠేన=అత్యంత బలయుక్తమైన,

సధ్రీచీనేన=దానితో కూడి ఉంటున్న, మనసా యుక్తేన=మనస్సుతోc గూడినవాcడై, తమ్=ప్రసిద్ధమైన మేఘమును, అభిదూన్=ప్రతిదినము, హన్మనా=హనన సాధనమైన స్వాయుధముచే, అహన్ (హన్తి)=కొట్టుచున్నాcడు.

తాత్పర్యము : ఇంద్రుcడు స్వేచ్ఛగా మేఘమును ఛేదించినపుడు వర్షము కురిసి నదులు నిండుటకు తగిన జలము వృద్ధి నొందుచున్నదని తాత్పర్యార్థము. ఇది పూర్వోక్త హవిస్సునకు యాజ్య.

13. మంత్రము :మరుత్వన్తం వృషభం వావృధానమ్। అకవారిం దివ్యగ్ం శాసమిన్ద్రమ్। విశ్వాసాహ మవసే నూతనాయ।

ఉగ్రగ్ం సహోదామిహతగ్ం హువేమ, ఇతి।

అర్థము : మరుత్వన్తమ్=మరుత్తులతోc గూడినవాcడును, వృషభమ్=కోరికలను వర్షించువాcడును, వావృధానమ్=అతిశయముగ వృద్ధినొందుచున్నవాcడును, అకవారిమ్=అనల్పులైన శత్రువులు కలవాcడును, దివ్యమ్=దివియందు ఉన్నవాcడును, శాసమ్= శాసించువాcడును, విశ్వాసాహమ్=విశ్వమునభిభవించువాcడును, ఉగ్రమ్=పరిభవనీయుcడు కానివాcడును, సహోదామ్=బలప్రదుcడునగు, తమ్ ఇన్ద్రమ్=ఆ యింద్రుని, ఇహ=ఈ కర్మయందు, నూతనాయ అవసే=నూతన రక్షణమునకై, హువేమ=ఆహ్వానించుచున్నాము. ('ఆహ్వయామః' అని విద్యారణ్యము.)

తాత్పర్యము : ''ఇన్ద్రాయ మరుత్వతే పృశ్నిసక్థమాలభేత'' అను శ్రుతిచే విధించcబడిన పశువుయొక్క సూక్తమునందు వపకు ఇది పురోనువాక్య. 'మరుత్వన్త' మిత్యాది విశేషణ విశిష్టుడైన యింద్రుని పూర్వమితరులు చేయని రక్షణమునకై మేము ఈ కర్మయందు ఆహ్వానించుచున్నాము.

14. మంత్రము :జనిష్మా ఉగ్రః సహసే తురాయ (4)। మన్ద్ర ఓజిష్ఠో బహులాభిమానః। అవర్ధన్నిన్ద్రం మరుతశ్చిదత్ర।

మాతా యద్వీరం దధనద్ధనిష్మా, ఇతి।

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, మన్ద్రః=హర్షయుక్తుcడవును, ఓజిష్ఠః=బలవత్తరుcడవును, బహులాభిమానః=అధికాహంకారము కలవాcడవునగు, త్వమ్=నీవు, ఉగ్రః=ఇతరులచే పరిభవింపరానివాcడవై, సహసే=వైరిబలముయొక్క, (షష్ఠ్యర్థే చతుర్థీ.) తురాయ=హింసకై, జనిష్మాః=ఉత్పన్నుcడ వైతివి. కించ=మఱియు, ధనిష్మా=అతిశయముగ ధనవతియైన, మాతా=తల్లియైన యదితి, యద్వీరమ్=శూరుడైన యే యింద్రుని, దధనత్=ధరించెనో, మరుతశ్చిత్=మరుత్తులు కూడ, అత్ర=వృత్రవధాధికమైన యీ బలకర్మయందు, అవర్ధన్=వృద్ధి నొందించిరి.

తాత్పర్యము : ఓ యింద్రా! 'మన్ద్ర' ఇత్యాది విశేషణ విశిష్టుcడవైన ఓ యింద్రా! నీవు పరులచే పరాభవింప శక్యుcడవు కానివాcడవై వైరిబలమును హింసించుటకై పుట్టితివి. మఱియు అతిశయముగ ధనవతియైన యదితిమాత

ధరించిన శూరుఁడైన యింద్రుని మరుత్తులుకూడ వృత్రవధాధికమైన బలకర్మయందు వృద్ధి నొందించిరి. ఇది పూర్వోక్త వపకు యాజ్య.

15. మంత్రము :క్వ స్యా వో మరుతః స్వధా కసీత్। యన్మామేకగ్ం సమధత్తాహిహత్యే । అహగ్ం హ్యుగ్ర స్తవిషస్తువిష్మాన్। విశ్వస్య శత్రోరనమం వధస్నైః, ఇతి ।

అర్థము : హే మరుతః!=ఓ మరుత్తులారా!, యత్=ఏ కారణమువలన, అహిహత్యే=అహి నామకుఁడైన యసురుని వధయందు, మామ్ ఏకమేవ=నన్ను ఒక్కనినే, యూయమ్=మీరు, సమధత్త=సంధానము చేసిరో, తదానీమ్=అప్పుడు, వః=మీయొక్క, స్వధా స్యా= అన్ననిమిత్తమైన యా శక్తి, క్వ ఆసీత్=ఎక్కడ ఉండెను? అథవా=లేదా, కిమే యుష్మాభిః?=మీతో నాకేమి పని? అహం హి ఉగ్రః=నేనే యతితీవ్రుఁడను, తవిషః=గొప్పవాఁడను, తువిష్మాన్=బలవంతుఁడ నగుచు, విశ్వస్య శత్రోఃసర్వశత్రువుయొక్క, వధస్నైఃవధబంధనములచే, అనమమ్=వశీకరణమునందు శక్తుఁడ నగుచున్నాను.

తాత్పర్యము : ఈ మంత్రార్థము ఇంద్రునకు, మరుత్తులకును సంవాదరూపము. ఓ మరుత్తులారా! అహినామక శత్రువును వధించుటయందు మీరు నన్ను ఒక్కనినే నియోగించితిరి కదా! అప్పుడు అన్ననిమిత్తమైన మీ శక్తి యేమైనది? లేదా- మీతో నా కేమి పని? నేనే యతితీవ్రుఁడను, గొప్పవాఁడను, బలవంతుఁడను నగుచు శత్రువును వధబంధనములచే వశీకరించుకొనుటయందు శక్తుఁడను. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు పురోడాశమునకు పురోనువాక్య.

16. మంత్రము :వృత్రస్య త్వా శ్వసథాదీషమాణాః । విశ్వే దేవా అజహుర్యే సఖాయః । మరుద్భిరిన్ద్ర సఖ్యం తే అస్తు (5) అథేమా విశ్వాః పృతనా జయాసి, ఇతి ।

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, విశ్వే దేవాః=సర్వదేవతలు, వృత్రస్య=వృత్రునియొక్క, శ్వసథాత్=ఉచ్ఛ్వాసమువలన, ఈషమాణాఃపలాయితు లగుచు, త్వా=నిన్ను, అజహుఃపరిత్యజించిరి. యే సఖాయఃఏ సఖులైన మరుత్తులు, న పలాయన్తే=పలాయితులు కాలేదో, తైః మరుద్భిఃఆ మరుత్తులతోఁ గూడ, తే=నీకు, సఖ్యమ్=స్నేహము, అస్తు=ఉండుఁగాక. అథ=అనంతరము, ఇమాఃవిశ్వాఃపృతనాఃఈ సర్వ సేనలను, జయాసి (జేష్యసి)=జయించఁగలవు.

తాత్పర్యము : పూర్వము వృత్రవధ నిమిత్త మింద్రుఁడు సర్వదేవతల సాహాయ్య మపేక్షించినవాఁడై వారితోఁ గూడ యుద్ధమునకై సన్నద్ధుఁ డాయెను. అప్పుడు సర్వదేవతలు వృత్రుని శ్వాసమాత్రముచేతనే నిరాకృతులై పారిపోయిరి. మరుత్తులు మాత్రము పలాయితులు కాక, యింద్రునితో సఖ్యము చేసిరి. బహ్వృచబ్రాహ్మణమునందలి యీ వృత్తాంత మీ మంత్రమునందు సూచించఁబడినది. హోత యింద్రుని సంబోధించి యీ యర్థము నిచట చెప్పుచున్నాఁడు.

ఓ యింద్రా! సర్వదేవతలు వృత్రుని శ్వాసముచేత నిరాకృతులై పలాయితు లగుచు నింద్రుని పరిత్యజించిరి. సఖులైన మరుత్తులు మాత్రము పారిపోవక నిలిచిరి. ఆ మరుత్తులతో నీకు సఖ్యముండుటగాక. అనంతరము ఈ సర్వసేనలను నీవు జయించుటగలవు. పూర్వోక్తపురోడాశమున కిది యాజ్య.

17. మంత్రము :వధీం వృత్రం మరుత ఇన్ద్రియేణ। స్వేన భామేన తవిషో బభూవాన్ । అహమేతా మనవే విశ్వశ్చన్ద్రాః ।

సుగా అపశ్చకర వజ్రబాహుః, ఇతి ।

అర్థము : హే మరుతః!=ఓ మరుత్తులారా!, ఇన్ద్రః అహమ్=ఇంద్రుడనైన నేను, స్వేన ఇన్ద్రియేణ=స్వకీయ హస్తముచే, స్వేన భామేన=స్వకీయ కోపముతో, వృత్రమ్=వృత్రుని, వధీమ్ (అవధిషమ్)=వధించితిని. అతః=ఈ కారణమువలన, తవిషః=మహనీయుడను, బభూవాన్=అయితిని. అహమిన్ద్రః=ఇంద్రుడనైన నేను, వజ్రబాహుః సన్=వజ్రాయుధము హస్తమునందుఁ గలవాఁడ నగుచు, విశ్వశ్చన్ద్రాః=సర్వజగత్తున కాహ్లాదకరములును, సుగాః=సుఖముగ పొందుటకై శక్యములునగు, ఏతాః అపః=ఈ కనఁబడుచున్న వృష్టి లక్షణములైన యుదకములను, మనవే=మనుష్యునికొఱకు, చకర=చేసితిని.

తాత్పర్యము : ఓ మరుత్తులారా! ఇంద్రుడనైననేను స్వీయ హస్తముచే స్వీయ కోపముతో వృత్రుని వధించితిని. ఇందువలన ఇంద్రుడు మహనీయుఁడని లోకమునందు కీర్తి యేర్పడినది. మఱియు ఇంద్రుడనైన నేను వజ్రబాహువు నగుచు సర్వజగత్తున కాహ్లాదకరములు, సుఖముగ పొందుటకై శక్యములునగు వర్షోదకములను మనుష్యునికొఱకు చేసితిని. సర్వలోకమునకు అనిష్టమును నివారించుటకై వృత్రుని వధించి, ఇష్టప్రాప్తికై వృష్టి నుత్పాదింపఁజేసితిని. పూర్వోక్తపశు సూక్తమునందు హవిస్సున కిది పురోనువాక్య.

18. మంత్రము :స యో వృషా వృష్ణియేభిః సమోకాः । మహో దివః పృథివ్యాశ్చ సమ్రాట్ । సతీనసత్వా హవ్యో భరేషు।

మరుత్వాన్నో భవత్విన్ద్ర ఊతీ, ఇతి ।

అర్థము : యః=ఏ యింద్రుఁడు, వృషా=కోరికలను వర్షించువాఁడును, వృష్ణియేభిః=బలములతో, సమోకాః=కూడినవాఁడును, మహః=గొప్పదియగు, దివః=దివికిని, పృథివ్యాశ్చ=పృథివికిని, సమ్రాట్=స్వామియగుచు బాగుగ ప్రకాశించుచున్నవాఁడును, సతీనసత్వా=వృష్ట్యుత్పక జలప్రదుఁడును, భరేషు=యాగములందు, హవ్యః=ఆహ్వానార్హుఁడునో, సః ఇన్ద్రః=ఆ యింద్రుఁడు, నః=మమ్ముఁగూర్చి, మరుత్వాన్=మరుత్తులతోఁ గూడినవాఁడై, ఊతీ=రక్షణ హేతువు, భవతు=అగుఁగాక.

తాత్పర్యము : వృషత్వాది గుణ విశిష్టుఁడైన యింద్రుఁడు మరుత్తులతోఁ గూడినవాఁడై మాకు రక్షణ హేతు వగుఁగాక. ఇది పూర్వోక్త హవిస్సునకు యాజ్య.

19. మంత్రము :ఇన్ద్రో వృత్ర మతర ద్వృత్రతూర్యే (6) । అనాధృష్యో మఘవా శూర ఇన్ద్రः । అన్వేనం విశో అమదన్త

పూర్వీः । అయగ్ం రాజా జగతశ్చర్షణీనామ్, ఇతి ।

అర్థము : అయమ్ ఇన్ద్రః=ఈ యింద్రుఁడు, వృత్రతూర్యే=వృత్రవధ నిమిత్తమైన యుద్ధమునందు, వృత్రమ్=వృత్రుని, అతరత్=నశింపఁజేసెను. సః ఇన్ద్రః=ఆ యింద్రుఁడు, అనాధృష్యః=ఎవ్వనిచేతను తిరస్కరింప శక్యుఁడు కానివాఁడు, మఘవా=ధనవంతుఁడు. శూరః=విక్రమయుక్తుఁడు. పూర్వీః=పూర్వకాలీనులైన, విశః=ప్రజలు, ఏనమ్ అను=ఈ యింద్రుననుసరించి, అమదన్త=సంతోషించిరి. అయమ్=ఈ యింద్రుఁడు, చర్షణీనామ్=మనుష్యులకు, జగతశ్చ=సర్వజగత్తునకును, రాజా భూత్వా=రాజై వర్తతే=ఉంటున్నాఁడు.

తాత్పర్యము : ఈ యింద్రుఁడు వృత్రవధ నిమిత్తమైన యుద్ధమునందు వృత్రుని నశింపఁజేసెను. అట్టి యింద్రుఁడు అనాధృష్యత్వాది గుణ విశిష్టుఁడు. వృత్రవధచే నింద్రుఁడు హర్షించఁగా, ప్రజలు కూడ హర్షించిరి. ఇతఁడు మనుష్యులకు, సర్వజగత్తునకును రాజై యుంటున్నాఁడు. ''ఇన్ద్రాయ వృత్రతురే లలామం ప్రాశృఙ్గమాల భేత'' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమునందు వపకు ఇది పురోనువాక్య.

20. మంత్రము :స ఏవ వీరః స ఉ వీర్యావాన్ । స ఏకరాజో జగతః పరస్పాః । యదా వృత్రమతరచ్ఛూర ఇన్ద్రః ।

అథాభవద్దమితా కభిక్రతూనామ్, ఇతి ।

అర్థము : సః ఏవ=ఆ యింద్రుఁడే, వీరః=యుద్ధములందు, శూరుఁడు. సః ఉ=అతఁడే, వీర్యావాన్=ఉత్సాహయుక్తుఁడు. సః ఏకరాజః=అతఁడొక్కఁడే సర్వజగత్తునకు రాజు. పరస్పాః=అతిశయముగ పాలించువాఁడు. సః శూరః ఇన్ద్రః=శూరుఁడైన యా యింద్రుఁడు, యదా=ఎప్పుడు, వృత్రమ్=వృత్రుని, అతరత్=విశేషముగ నశింపఁజేసెనో, అథ=అనంతరము, అభిక్రతూనామ్=అభిముఖముగ ప్రాప్తములైన విరోధాచరణ లక్షణములైన కర్మలకు, దమితా=దమన హేతువు, అభవత్=ఆయెను.

తాత్పర్యము : పూర్వోక్తుఁడైన యా యింద్రుఁడే యుద్ధములందు శూరుఁడు. అతఁడే ఉత్సాహయుక్తుఁడు. అతఁడొక్కఁడే సర్వ జగత్తునకు రాజు. అతిశయముగ పాలకుఁడు. ఆ యీ శూరుఁడైన యింద్రుఁడు వృత్రుని విశేషముగ నశింపఁజేసిన యనంతరము ఎదురైన విరోధాచరణ లక్షణములైన కర్మలకు దమన హేతు వాయెను. ఇది పూర్వోక్త వపకు యాజ్య.

21. మంత్రము :ఇన్ద్రో యజ్ఞం వర్ధయన్విశ్వవేదాః । పురోడాశస్య జుషతాగ్ం హవిర్వాః । వృత్రం తీర్త్వా దానవం వజ్రబాహుః,

(7) । దిశో కదృగ్ంహద్దృగ్ంహితా దృగ్ంహణేన, ఇతి ।

అర్థము : విశ్వవేదాః=సర్వజ్ఞుఁడైన, ఇన్ద్రః=ఇంద్రుఁడు, యజ్ఞమ్=మా యజ్ఞమును, వర్ధయన్=వృద్ధి నొందించుచు, నః=మాయొక్క, పురోడాశస్య=పురోడాశముయొక్క, (సారాంశమ్=సారాంశమైన,)హవిః=హవిస్సును, జుషతామ్=భుజించుఁగాక. వజ్రబాహుః=వజ్రాయుధము బాహువునందుఁగల యీ యింద్రుఁడు, వృత్రం దానవమ్=వృత్రనామకుఁడైన దానవుని, తీర్త్వా=చంపి, దృంహణేన=దృఢీకరణ సాధనముచే, దృంహితా సన్=దృఢీకరించుటకు ఉద్యతుఁ డగుచు, దిశః=దిక్కులను, అదృంహత్=దృఢములుగాఁ జేసెను.

తాత్పర్యము : సర్వజ్ఞుఁడైన యింద్రుఁడు మా యజ్ఞమును వృద్ధి నొందించుచు అస్మదీయ పురోడాశ సారాంశమైన హవిస్సును భుజించుఁగాక. వజ్రబాహువైన యీ యింద్రుఁడు వృత్ర నామకుఁడైన దానవుని వధించి దృఢీకరణ సాధనముచే దృఢీకరించుట కుద్యతుడై వృత్ర కృతమైన యుపద్రవముచే ప్రచలితులైన సర్వదిక్కులందలి ప్రజలకు స్థైర్యమును కలుగఁజేసెను. పూర్వోక్త పశుసూక్తమునందు పురోడాశమున కిది పురోనువాక్య.

22. మంత్రము :**ఇమం యజ్ఞం వర్ధయన్విశ్వవేదాः । పురోడాశం ప్రతిగృభ్ణాత్విన్ద్రः । యదా వృత్రమతరచ్ఛూర ఇన్ద్రः ।**

అథైకరాజో అభవజ్జనానామ్, ఇతి ।

అర్థము : విశ్వవేదాः, ఇన్ద్రः, ఇమం యజ్ఞమ్, వర్ధయన్, పురోడాశమ్, ప్రతిగృభ్ణాతు (ప్రతిగృహ్ణాతు) =స్వీకరించుఁగాక. శూరः ఇన్ద్రः, యదా, వృత్రమ్, అతరత్, అథ, జనానామ్, ఏకరాజः, అభవత్. అర్థము స్పష్టము. అన్నిపదములకు అర్థము పూర్వము వ్రాయఁబడినది.

తాత్పర్యము : సర్వజ్ఞుఁడైన యింద్రుఁడు మా యజ్ఞమును వృద్ధినొందించుచు నస్మదీయ పురోడాశమును ప్రతిగ్రహించుఁగాక. శూరుఁడైన యింద్రుఁడు వృత్రుని వధించిన యనంతరము జనులకు తా నొక్కఁడే రాజుగా నుండెను. పూర్వోక్త పురోడాశమున కిది యాజ్య.

23. మంత్రము :**ఇన్ద్రో దేవాఞ్ఛమ్బరహత్యే అవత్ । ఇన్ద్రో దేవానా మభవత్పురోగాः । ఇన్ద్రో యజ్ఞే హవిషా వావృధానः ।**

వృత్రతూర్ణే అభయగ్ం శర్మ యగ్ంసత్, ఇతి ।

అర్థము : శమ్బరహత్యే నిష్పన్నే సతి=శంబరాసురుని వధ నిష్పన్న మగుచుండఁగా, ఇన్ద్రः=ఇంద్రుఁడు, దేవాన్=దేవతలను, అవత్=రక్షించెను. సः ఇన్ద్రः=ఆ యింద్రుఁడు, దేవానామ్=దేవతలలో, పురోగాः= ముఖ్యుఁడు, అభవత్=ఆయెను. ఇన్ద్రः=ఇంద్రుఁడు, యజ్ఞే=ఈ యజ్ఞమునందు, హవిషా =హవిస్సుచేత, వావృధానः= అతిశయముగ వృద్ధి నొందుచున్నవాఁడై, వర్తతే=ఉంటున్నాఁడు. వృత్రతూः=వృత్రఘాతియైన, సः=ఆ యింద్రుఁడు నः=మాకొఱకు, అభయమ్=భయరహితమైన, శర్మ=సుఖమును, యంసత్= ఒసఁగుఁగాక.

తాత్పర్యము : ఇంద్రుఁడు శంబరాసురుని వధించి దేవతలను రక్షించెను. ఆ యింద్రుడు దేవతలలో ముఖ్యుడాయెను. అతడీ యజ్ఞమునందు హవిస్సుచే వృద్ధి నొందుచున్నాఁడు. వృత్రఘాతియైన యా యింద్రుఁడు మాకు భయ రహితమైన సుఖము నొసఁగుఁగాక. పూర్వోక్త పశు సూక్తమునందు హవిస్సున కిది పురోనువాక్య.

24. మంత్రము :**యः సప్త సిన్ధూగ్ంరదధాः పృథివ్యామ్ । యः సప్త లోకా నకృణోద్దిశశ్చ । ఇన్ద్రో హవిష్మాన్త్సగణో**

మరుద్భిः । వృత్రతూర్ణే యజ్ఞమిహోపయాసత్ (8), ఇతి ।

వవర్ధ విత్స ఇన్ద్రస్తు రాయాస్తు వృత్రతూర్యే వజ్రబాహుః పృథివ్యాం త్రీణి చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే ఽష్టమప్రపాఠకే తృతీయో ఽనువాకః ॥3॥

అర్థము : యః=ఏ యింద్రుడు, పృథివ్యామ్=భూమియందు, సప్తసిన్ధూన్=ఏడు సముద్రములను, అదధాత్=స్థాపించెనో, యః=ఏ యింద్రుడు, సప్త లోకాన్=భూరాదులైన యేడు లోకములను, అకృణోత్=చేసెనో, మరుద్భిః=దేవతలతో, సగణః=గణసహితుడైన, ఇన్ద్రః=ఇంద్రుడు, హవిష్మాన్=హవిర్యుక్తుడు, అభూత్= ఆయెను. వృత్రతూః=వృత్రఘాతియైన, సః=ఆ యింద్రుడు, ఇహ=ఈ లోకమునందు, నః=మాయొక్క, యజ్ఞమ్=యజ్ఞమునుగూర్చి, ఉపయాసత్=వచ్చుటకాక.

తాత్పర్యము : ఇంద్రుడు భూమియందు సప్తసంఖ్యాకములైన సముద్రములను స్థాపించెను. అతడు భూరాదులైన యేడు లోకములను చేసెను. అతడు దేవతలతో గణసహితుడై హవిర్యుక్తుడాయెను. అట్టి యా యింద్రుడు ఈ లోకమునందు మా యజ్ఞముదగ్గఱకు వచ్చుటకాక. పూర్వోక్త హవిస్సున కిది యాజ్య.

తృతీయానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే అష్టమప్రపాఠకే
చతుర్థోఽనువాకః

1. మంత్రము : ఇన్ద్రస్తరస్వా నభిమాతిహోగ్రః । హిరణ్యవాశీ రిషిరః సువర్షాః । తస్య వయగ్ం సుమతౌ యజ్ఞియస్య ।

అపి భద్రే సౌమనసే స్యామ, ఇతి ।

అవతారిక: తృతీయానువాకమునందు సౌమ్యాది పశు సూక్తము లభిహితము లైనవి. ఈ చతుర్థానువాకమునందు అభిమాతిహేంద్రాది పశు సూక్తములు చెప్పఁబడుచున్నవి. అందు ప్రథమమున ''ఇన్ద్రాయాభిమాతిఘ్నే లలామం ప్రాశుఙ్గ మాలభేత'' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమునందు వపకు పురోనువాక్య యిచట ఆమ్నాత మైనది.

అర్థము : ఇన్ద్రః=ఇంద్రుఁడు, తరస్వాన్=వేగము కలవాఁడు. అభిమాతిహా=శత్రుఘాతి. ఉగ్రః=శత్రువుల విషయమున క్రూరుఁడు. హిరణ్యవాసీః=హిరణ్యము వాక్కునందుఁ గలవాఁడు. ఇషిరః=కోరఁదగినవాఁడు. సవర్షాః=స్వర్గప్రదుఁడు. తస్య=అటువంటి, యజ్ఞియస్య=యజ్ఞార్హుఁడైన యింద్రునియొక్క, సుమతౌ=అనుగ్రహబుద్ధియందు, భద్రే=మంగళకరమైన, సౌమనసేపి=చిత్తసమాధిరూప సుఖమునందును, స్యామ=ఉందుము.

తాత్పర్యము : ఇంద్రుఁడు తరస్వత్యాది గుణ విశిష్టుఁడు. యజ్ఞయోగ్యుఁడైన యటువంటి యింద్రునియొక్క యనుగ్రహ బుద్ధియందు, మంగళకరమైన చిత్తసమాధిరూప సుఖమునందును ఉందుము. 'అస్మై శతమస్మై సహస్రమ్' అని యీ విధముగ సర్వదా ధనదానమును చెప్పునట్టి వాక్కు గలవాఁడు కనుక 'హిరణ్యవాసీః' అని యింద్రుఁడు వర్ణించఁబడినాఁడు.

2. మంత్రము : హిరణ్యవర్ణో అభయం కృణోతు । అభిమాతిహేన్ద్రః పృతనాసు జిష్ణుః । స నః శర్మ త్రివరూథం

వియగ్ంసత్ । యూయం పాత స్వస్తిభిః సదా నః, ఇతి ।

అర్థము : హిరణ్యవర్ణః=సర్వాభరణ భూషితుఁడగుటచే హిరణ్య సదృశ వర్ణోపేతుఁడును, అభిమాతిహా=శత్రుఘాతియు, పృతనాసు=పరకీయ సేనలందు, జిష్ణుః=జయశీలుఁడునగు, అయమ్ ఇన్ద్రః=ఈ యింద్రుఁడు, అస్మాకమ్=మాకు, అభయమ్=అభయమును, కృణోతు=చేయుఁగాక. సః=అటువంటి యింద్రుఁడు, నః=మాకొఱకు, త్రివరూథమ్=త్రిభూమికమైన, శర్మ=గృహమును, వియంసత్=విశేషముగ నొసఁగుఁగాక. హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, యూయమ్=(నీవు, నీ సేవకులును,) మీరు, నః=మమ్ము, స్వస్తిభిః=క్షేమములచే, సదా=ఎల్లవేళలందు, పాత=రక్షించుఁడు.

తాత్పర్యము : హిరణ్యవర్ణత్వాద్యాది గుణ విశిష్టుఁడైన యీ యింద్రుఁడు మా కభయమును చేయుఁగాక. అటువంటి యింద్రుఁడు త్రిభూమికమైన గృహమును మా కొసఁగుఁగాక. ఓ యింద్రా! నీవును, నీ సేవకులును మమ్ము క్షేమములచే సర్వదా పాలింతురు గాక. ఇది పూర్వోక్త వపకు యాజ్య.

3. మంత్రము : **ఇన్ద్రగ్ం స్తుహి వ్రజిణం స్తోమపృష్ఠమ్ । పురోడాశస్య జుషతాగ్ం హవిర్వ్ః (1) । హత్వా కభిమాతీఃపృతనాః సహస్వాన్ । అథాభయం కృణుహి విశ్వతో నః, ఇతి ।**

అర్థము : హే వాగిన్ద్రియ!=ఓ వాగింద్రియమా!, వజ్రిణమ్=వజ్రయుక్తుఁడును, స్తోమపృష్ఠమ్=స్తోమములచే సాధ్యములైన పృష్ఠస్తోత్రములు కల, ఇమమ్ ఇన్ద్రమ్=ఈ యింద్రుని, స్తుహి=స్తుతించుము. సః=ఆ యింద్రుఁడు, నః=మాయొక్క, పురోడాశస్య= పురోడాశముయొక్క, సారభూతమ్=సారమైన, హవిః=హవిస్సును, జుషతామ్=భుజించుఁగాక. సహస్వాన్=బలవంతుఁడైన యింద్రుఁడు, అభిమాతీఃపృతనాః=శత్రుసేనలను, హత్వా=సంహరించి, అథ=అనంతరము, నః=మాకు, విశ్వతః=సమస్తమునుండి, అభయమ్=అభయమును, కృణుహి=చేయుము.

తాత్పర్యము : ఓ వాగింద్రియమా! వజ్రయుక్తుఁడును, స్తోమపృష్ఠుఁడునగు నింద్రుని స్తుతించుము. ఆ యింద్రుఁడస్మదీయ పురోడాశ సారమైన హవిస్సును భుజించుఁగాక. బలవంతుఁడైన యింద్రుఁడు వైరిసేనల నన్నిటిని వధించి యనంతరము మాకు సమస్తమునుండి యభయమును చేయుము. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు పురోడాశమునకు పురోనువాక్య.

4. మంత్రము : **స్తుహి శూర వ్రజిణ మప్రతీతమ్ । అభిమాతిహనం పురుహూత మిన్ద్రమ్ । య ఏకఇచ్ఛతపతిర్జనేషు। తస్మా ఇన్ద్రాయ హవిరాజుహోత, ఇతి ।**

అర్థము : అప్రతీతమ్=అప్రతికూలముగ ప్రాప్తుఁడైనవాఁడును,శూరమ్=శూరుఁడును, అభిమాతిహనమ్=శత్రుఘాతియు, పురుహూతమ్=బహుయజ్ఞములం దాహ్వానించఁబడినవాఁడునగు, ఇన్ద్రమ్=ఇంద్రుని, హే వాగిన్ద్రియ!=ఓ వాగింద్రియమా! స్తుహి=స్తుతించుము. యః=ఏ యింద్రుఁడు, ఏకః ఇత్=ఒక్కఁడే, జనేషు=జనులలో, శతపతిః=శతసంఖ్యాకులైన దేవతలకు స్వామియో, తస్మై ఇన్ద్రాయ=ఆ యింద్రుని కొఱకు, హే ఋత్విజః!=ఓ ఋత్విజులారా!, హవిః=హవిస్సును, ఆజుహోత=అంతటను హుతము చేయుఁడు.

తాత్పర్యము : ఓ వాగింద్రియమా! అప్రతీతాది శబ్దములచే విశేషితుఁడైన యింద్రుని స్తుతించుము. ఇంద్రుఁ డొక్కఁడే సర్వజనులలో శతసంఖ్యాక దేవతలకు స్వామి. ఓ ఋత్విజులారా! ఆ యింద్రునికొఱకు హవిస్సు నంతటను హుతము చేయుఁడు. ఇది పూర్వోక్త పురోడాశమునకు యాజ్య.

5. మంత్రము : **ఇన్ద్రో దేవానా మధిపాః పురోహితః । దిశాంపతి రభవ ద్వాజినీవాన్ । అభిమాతిహా తవిష స్తువిష్మాన్ । అస్మభ్యం చిత్రం వృషణగ్ం రయిం దాత్ (2), ఇతి ।**

అర్థము : అయమ్ ఇన్ద్రః=ఈ యింద్రుడు, దేవానామ్=సర్వదేవతలకు, అధిపాః సన్=స్వామియగుచు, పురోహితః=పురోభాగముననే హితకారియు, దిశామ్=ప్రాచ్యాది దిక్కులకు, పతిః=పాలకుడును, వాజినీవాన్=అన్నసమూహ యుక్తుడును, అభవత్=ఆయెను. అభిమాతిహా=శత్రుఘాతియు, తవిషః=గొప్పవాడును, తువిష్మాన్=బలవంతుడునగు, సః=ఆ యింద్రుడు, అస్మభ్యమ్=మాకొఱకు, చిత్రమ్=మణిముక్తాది రూపమున నానావిధమును, వృషణమ్=కోరికలను వర్షించుటకు క్షమమైనదియునగు, రయిమ్=ధనమును, దాత్=ఇచ్చుగాక.

తాత్పర్యము : ఇంద్రుడు సర్వదేవతలకు స్వామి. పురోభాగముననే హితమును చేయువాడు. ప్రాచ్యాది దిక్పాలకుడు. అన్నసమూహవంతుడు (అన్నసమృద్ధి కలవాడు). శత్రుఘాతి. మహనీయుడు. బలవంతుడు. అటువంటి యింద్రుడు మాకు మణిముక్తాది రూపమున నానావిధమును, కోరికలను వర్షింప సమర్థమునైన ధనము నొసగుగాక. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు పురోడాశమునకు పురోనువాక్య.

6. మంత్రము : య ఇమే ద్యావాపృథివీ మహిత్వా । బలేనాదృగ్ంహదభిమాతిహేన్ద్రః । స నో హవిః ప్రతిగృభ్ణాతు రాతయే ॥ । దేవానాం దేవో నిధిపా నో అవ్యాత్, ఇతి ।

అర్థము : అభిమాతిహా=శత్రుఘాతియగు, యః=ఏ యింద్రుడు, మహిత్వా బలేన=గొప్ప బలముచే, ఇమే ద్యావాపృథివీ=ఈ ద్యావాభూములను, అదృంహత్=దృఢీకరించెనో, సః=ఆ యింద్రుడు, నః=మాకొఱకు, రాతయే=ధనమును దానము చేయుటకై, హవిః=హవిస్సును, ప్రతిగృభ్ణాతు=ప్రతిగ్రహించుగాక. దేవానాం దేవః=దేవతలకుఁ గూడ పూజ్యుడును, నిధిపాః=శంఖ పద్మాది నిధులకు పాలకుడునగు నింద్రుడు, నః=మమ్ము, అవ్యాత్=రక్షించుగాక.

తాత్పర్యము : శత్రుఘాతియైన యింద్రుడు మహాబలముచే ఈ ద్యావాపృథువులను దృఢీకరించెను. అట్టి యింద్రుడు మాకు ధనము నొసగుటకై హవిస్సును స్వీకరించుగాక. దేవతలకుఁ గూడ పూజ్యుడును, శంఖ పద్మాది నిధులకు పాలకుడునగు నింద్రుడు మమ్ము రక్షించుగాక. ఇది పూర్వోక్త హవిస్సునకు యాజ్య.

7. మంత్రము : అనవస్తే రథం వృష్ణే యత్తే । ఇన్ద్రస్య ను వీర్యాణ్యహన్నహిమ్, ఇతి ।

వివరణము : ''ఇన్ద్రాయ వజ్రిణే లలామం ప్రోక్షఙ్గమ్'' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమునందు వపా పురోడాశ విషయములైన యాజ్యానువాక్యల ప్రతీకము లిచటఁ జూపఁబడినవి. 'అనవస్తే రథమశ్వాయ' అనునది వపకు పురోనువాక్య. 'వృష్ణే యత్తే వృషణో అర్కమ్' అనునది యాజ్య. ఈ యుభయము 'ఇన్ద్రం వో విశ్వతస్పరి' అను చోట వ్యాఖ్యానింపఁబడినది. 'ఇన్ద్రస్య ను వీర్యాణి ప్రవోచమే' అనునది పురోడాశమునకు పురోనువాక్య. 'అహన్నహిమన్వపః' అనునది పురోడాశమునకు యాజ్య. ఈ యుభయము 'ఆ నో భర భగమిన్ద్ర' అను చోట వ్యాఖ్యానించఁబడినది.

8. మంత్రము : ఇన్ద్రో యాతో కవసితస్య రాజా । శమస్య చ శృఙ్గిణో వజ్రబాహుః । సేదు రాజా క్షేతి చర్షణీనామ్ । అరాన్నేమిః పరితో బభూవ (3), ఇతి ।

అర్థము : అయమ్ ఇన్ద్రః=ఈ యింద్రుఁడు, యాతః=వెళ్లుచున్న (కదలుచున్న) జంగమమునకు, అవసితస్య=ఒకచోట నున్నట్టి స్థావరమునకును, రాజా=స్వామి. కించ=మఱియు, వజ్రబాహుః=వజ్రబాహువైన, సేదు=ఆ యింద్రుఁడే, శమస్య=శాంతి యుక్తమైన మహర్షి వర్గమునకు, శృఙ్గిణః=శృంగోపేతమైన గవాదికమునకును, చర్షణీనాం చ=మనుష్యులకును, రాజా భూత్వా=రాజై, నివసతి=నివసించుచున్నాఁడు. అరాన్ నేమిః న=బండికంటియాకులను బండికంటి కడకమ్మివలె, ఇన్ద్రః=ఇంద్రుఁడు, పరితః బభూవ=అంతటా స్థావర జంగమములను పొందియుండెను.

తాత్పర్యము : ఈ యింద్రుఁడు స్థావర జంగమాత్మక జగత్తునకు స్వామి. మఱియు వజ్రబాహువైన యా యింద్రుఁడే శాంతియుక్తమైన మహర్షి వర్గమునకు, శృంగములు కలిగియుండు గవాదికమునకును, మనుష్యులకుఁ గూడ రాజై నివసించుచుండెను. రథచక్రమున కంతటను ఉండునట్టి నేమి యచట నున్నట్టి బండికంటియాకుల నన్నిటిని వ్యాపించియుండువిధముగ నీ యింద్రుఁ డా స్థావర జంగమాదుల నంతటను పొందియుండెను. ఇది పూర్వోక్త పశు సూక్తమునందు హవిస్సునకు పురోనువాక్య.

9. మంత్రము : **అభి సిధ్మో అజిగాదస్య శత్రూన్ । వి తిగ్మేన వృషభేణా పురోభేత్ । సం వజ్రేణాసృజ దవృత్రమిన్ద్రః ।**

ప్র স্বাং মতি মতিরচ্ছাসদানঃ, ఇతి ।

అర్థము : అస్య=ఈ యింద్రునియొక్క, సిధ్మః=కార్యసాధకమైన వజ్రము, శత్రూన్=సర్వశత్రువులను, అభి=అంతటను, అజిగాత్=పొందెను (వధించెను). తిగ్మేన=తీక్ష్ణమును, వృషభేణ=శ్రేష్ఠమునగు, వజ్రేణ=వజ్రాయుధముచే, పురః=శత్రుపురములను, వ్యభేత్=విశేషముగ భేదించెను. అయమ్ ఇన్ద్రః=ఈ యింద్రుఁడు, వజ్రేణ=వజ్రాయుధముచే, వృత్రమ్=వృత్రుని, సమస్యజత్=సంసర్గమాత్రముచే వధించెను. శాసదానః=మాటిమాటికి శత్రువులను విశేషముగ నశింపఁజేయుచు, స్వాం మతిమ్=స్వకీయ బుద్ధిని, ప్రాతిరత్=ప్రకర్షముగ వృద్ధి నొందించెను.

తాత్పర్యము : ఈ యింద్రునియొక్క కార్యసాధకమైన వజ్రాయుధము శత్రువుల నంతటను సంహరించెను. తీక్ష్ణమును, శ్రేష్ఠమునగు వజ్రాయుధముచే శత్రుపురములను విశేషముగ భేదించెను. ఈ యింద్రుఁడు వజ్రాయుధముచే వృత్రుని సంసర్గమాత్రముచే సంహరించెను. మాటిమాటికి వైరులను విశేషముగ నశింపఁజేయుచు తన బుద్ధిని ప్రకర్షముగ వృద్ధి నొందించెను. ఇది పూర్వోక్త హవిస్సునకు యాజ్య.

10. మంత్రము :**విష్ణుం దేవం వరుణమూతయే భగమ్ । మేదసా దేవా వపయా యజధ్వమ్ । తా నో యజ్ఞమాగతం విశ్వధేనా । ప్రజావదస్మే ద్రవిణేహ ధత్తమ్, ఇతి ।**

అర్థము : హే దేవాః!=దీప్యమానులైన యో ఋత్విజులారా!, భగమ్=సేవింపఁదగిన, విష్ణుం దేవమ్=విష్ణుదేవుని, వరుణం దేవం చ=వరుణదేవుని, ఊతయే=అస్మద్రక్షణముకొఱకు, మేదసా=మేదోయుక్త వపచే, యజధ్వమ్=పూజింపుఁడు. విశ్వధేనా=ప్రకర్షముగ సంతుష్ట లగుచున్న, తా (తౌ యువామ్)=అటువంటి

మీరు (విష్ణువరుణులు), నః=మాయొక్క, యజ్ఞమ్=యజ్ఞమును గూర్చి, ఆగతమ్=రండు. ఇహ=ఈ కర్మయందు, ప్రజావత్=పుత్ర పౌత్రాది ప్రజాయుక్తమైన, ద్రవిణా(ణమ్)=ధనమును, అస్మే=ఈ యజమానునందు, ధత్తమ్=స్థాపించుఁడు.

తాత్పర్యము : దీప్యమానులైన యో ఋత్విజులారా! సేవింపఁదగిన విష్ణు వరుణ దేవులను మోదోయుక్తమైన వపచే పూజింపుఁడు. ఆ ఋత్విజుల పూజచే సంతుష్టులైన యో విష్ణువరుణ దేవతలారా! మీరు మా యజ్ఞమునకు వచ్చి పుత్ర పౌత్రాది ప్రజాయుక్తమైన ధనము నీ యజమానునియందు స్థాపించుఁడు. ఇచట మేదశ్శబ్దముచే వపయందలి లేపరూపమైన మాంససారము చెప్పఁబడుచున్నది. ''యో భ్రాతృవ్యవాన్యాత్స స్పర్ధమానో వైష్ణవవారుణీం వశామాలభేత'' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమునందు వపకు ఇది పురోనువాక్య.

11. మంత్రము :**మేదసా దేవా వపయా యజధ్వమ్। విష్ణుం చ దేవం వరుణం చ రాతిమ్ (4)। తా నో అమీవా అపబాధమానౌ। ఇమం యజ్ఞం జుషమాణా ఉపేతమ్, ఇతి।**

అర్థము : హే దేవాః!=ఓ ఋత్విజులారా!, రాతిమ్=ఫలదాతయైన, విష్ణుం చ=విష్ణువును, వరుణం దేవం చ=వరుణ దేవుని, మేదసా వపయా=మేదోయుక్త వపచే, యజధ్వమ్=పూజింపుఁడు. హే విష్ణో!=ఓ విష్ణూ!, హే వరుణ!=ఓ వరుణా!, తా(తౌ) యువామ్=ఆ మీరు, నః=మాయొక్క, అమీవాః=రోగములను, అపబాధమానౌ=పోఁగొట్టుచున్నవారై, ఇమం యజ్ఞమ్=ఈ యజ్ఞమును, జుషమాణౌ=సేవించుచున్నవారై, ఉపేతమ్=సమీపమునకు రండు.

తాత్పర్యము : ఓ ఋత్విజులారా! మీరు ఫలదాతలైన విష్ణు వరుణ దేవులను మేదోయుక్తమైన వపచే పూజింపుఁడు. ఓ విష్ణు వరుణ దేవతలారా! అటువంటి మీరు మా రోగములను పోఁగొట్టుచు, ఈ యజ్ఞమును సేవించుచు దగ్గఱకు రండు. ఇది పూర్వోక్త వపకు యాజ్య.

12. మంత్రము :**విష్ణువరుణా యువమధ్వరాయ నః। విశే జనాయ మహి శర్మ యచ్ఛతమ్। దీర్ఘప్రయజ్యూ హవిషా వృధానా। జ్యోతిషాఽరాతీ ర్దహతం తమాగ్ంసి, ఇతి।**

అర్థము : హే విష్ణువరుణౌ!=ఓ విష్ణు వరుణ దేవతలారా!, యువామ్=మీరు, నః=మాయొక్క, అధ్వరాయ=యజ్ఞము కొఱకు, విశే=కప్పము నిచ్చునట్టి ప్రజకొఱకు, జనాయ=పుత్ర పౌత్రాది రూప మనుష్యునికొఱకు, మహి శర్మ=గొప్ప సుఖమును, యచ్ఛతమ్=ఒసఁగుఁడు. దీర్ఘప్రయజ్యూ=చిరకాలము ప్రకర్షముగ యష్టవ్యులును, హవిషా=హవిస్సుచే, వృధానా=అతిశయముగ వర్ధమానులునై, జ్యోతిషా=స్వతేజస్సుచే, అరాతీః=శత్రువులను, తమాంసి=అంధకారములను, దహతమ్=దహింపుఁడు.

తాత్పర్యము : ఓ విష్ణు వరుణ దేవతలారా! మీరు మాయజ్ఞమునకు కానుకల నిచ్చునట్టి ప్రజకు, పుత్ర పౌత్రాది రూప మనుష్యునకును గొప్ప సుఖము నొసఁగుఁడు. చిరకాలము యష్టవ్యులును, హవిస్సుచే నతిశయముగ

వృద్ధినొందుచున్నవారునై స్వతేజస్సుచే శత్రువులను, అంధకారములను దహింపుఁడు. ఇది పూర్వోక్త పశుసూక్తము నందు పురోడాశమునకు పురోనువాక్య.

13. మంత్రము :**యయోరోజసా స్కభితా రజాగ్ంసి । వీర్యేభి ర్వీరతమా శవిష్ఠా । యా పత్యేతే అప్రతీతా సహోభిః ।**

విష్ణూ అగన్వరుణా పూర్వహూతౌ (5), ఇతి ।

అర్థము : యయోఃఏ విష్ణువరుణులయొక్క, ఓజసా=బలముచేత, రజాంసి=రంజనాత్మకములైన పృథివ్యాది స్థానములు, స్కభితా=దృఢీకృతములో, వీర్యేభిఃఆ యా యుద్ధములందలి పరాక్రమములచే, వీరతమా=అత్యంతము శూరులును, శవిష్ఠా=బలవంతులునో, యా=ఏ విష్ణువరుణులు, సహోభిఃబలములచే, అప్రతీతా సన్తౌ=ప్రతికూల రహితులగుచు, పత్యేతే=ఐశ్వర్యమును పొందుచున్నారో, తౌ విష్ణూవరుణా=ఆ విష్ణువరుణులైన, పూర్వహూతౌ=ప్రథమమున ఆహూతులైన, యువామ్=మీరు, అగన్=రండు. స్కభితా-స్కభితాని. వీరతమా-వీరతమౌ. శవిష్ఠా-శవిష్ఠౌ. యా-యౌ. విష్ణూ వరుణా-విష్ణూవరుణౌ.

తాత్పర్యము : విష్ణువరుణ దేవతల బలముచే రంజనాత్మకములైన పృథివ్యాది స్థానములు దృఢముగాఁ జేయఁబడినవి. ఆ విష్ణువరుణు లా యా యుద్ధములందు ప్రదర్శించిన పరాక్రమములచే శూరులును, అత్యంత బలవంతులును, తమ బలములచే ప్రతికూల రహితులు నగుచు నైశ్వర్యమును పొందిరి. ప్రథమమున నాహూతులైన యటువంటి యో విష్ణు వరుణ దేవతలారా! మీరు విచ్చేయుఁడు. ఇది పూర్వోక్త పురోడాశమునకు యాజ్య.

14. మంత్రము :**విష్ణూవరుణా వభిశస్తిపా వామ్ । దేవా యజన్త హవిషా ఘృతేన । అపామీవాగ్ం సేధతగ్ం రక్షసశ్చ ।**

అథా ధత్తం యజమానాయ శం యోః, ఇతి ।

అర్థము : హే విష్ణూవరుణౌ!=ఓ విష్ణువరుణ దేవతలారా!, అభిశస్తిపా (పౌ)=పాపమునుండి రక్షించువారైన, వామ్=మిమ్ము, దేవాఃఋత్విజులు, ఘృతేన=ఘృతయుక్తమైన, హవిషా=పశ్వంగ లక్షణమైన హవిస్సుచే, యజన్త (యజన్తు)=పూజింతురు గాక. అమీవామ్=రోగమును, రక్షసశ్చ=రాక్షసులను గూడ, అపసేధతమ్=నిరాకరించుఁడు. అథా (థ)=అనంతరము, యజమానాయ=యజమానునికొఱకు, శమ్=ఇష్టప్రాప్తి నిమిత్తమైన సుఖమును, యోఃఅనిష్ట వియోగమును, ధత్తమ్=సంపాదించుఁడు.

తాత్పర్యము : ఓ విష్ణువరుణ దేవతలారా! పాపమునుండి రక్షించునట్టి మిమ్ము ఋత్విజులు ఘృతయుక్తమును, పశ్వంగ లక్షణమునగు హవిస్సుచే పూజింతురు గాక. మీరు రోగమును, రాక్షసులను గూడ పోఁదోలుఁడు. అనంతరము యజమానునకు ఇష్టప్రాప్తి నిమిత్తమైన సుఖమును, అనిష్ట వియోగమును సంపాదించుఁడు. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు హవిస్సునకు పురోనువాక్య.

15. మంత్రము :**అగ్ంహోముచా వృషభా సుప్రతూర్తీ । దేవానాం దేవతమా శవిష్ఠా । విష్ణూవరుణా ప్రతిహర్యతం నః ।**

ఇదం నరా ప్రయత మూతయే, హవిః, ఇతి ।

అర్థము : హేవిష్ణువరుణౌ!=ఓ విష్ణువరుణ దేవతలారా!, అంహోముచా(చౌ)=పాపమునుండి విడిపించువారును, వృషభా(భౌ)=శ్రేష్ఠులును, సుప్రతూర్తీ=సుష్ఠుగ వైరులను హింసించువారును, దేవానామ్=దేవతలలో, దేవతమా(మౌ)=అతిశయముగ దీప్తిమంతులును, శవిష్ఠా(ష్ఠౌ)=అతిశయముగ శక్తిమంతులును, నరా(రౌ)=పురుష శ్రేష్ఠులనగు, యువామ్=మీరు, నః=మాయొక్క, ఊతయే=రక్షణముకొఱకు, ప్రయతమ్=ప్రకర్షముగ సమర్పించఁబడిన, ఇదమ్=ఈ హవిస్సును, ప్రతిహర్యతమ్=అభిలషించుఁడు.

తాత్పర్యము : ఓ విష్ణువరుణ దేవతలారా! అంహోముక్త్వాది గుణ విశిష్టులైన మీరు మా రక్షణమునకై సుష్ఠుగ సమర్పించఁబడిన యీ హవిస్సు నభిలషించుఁడు. ఇది పూర్వోక్త హవిస్సునకు యాజ్య.

16. మంత్రము :**మహీ ను ద్యావాపృథివీ ఇహ జ్యేష్ఠే । రుచా భవతాగ్ం శుచయద్భిరర్కైః (6) । యత్సీం వరిష్ఠే బృహతీ విమిన్వన్ । నృవద్భ్యో ఽక్తూ పప్రథానేభిరేవైః, ఇతి ।**

అర్థము : మహీ=గొప్పవారును, రుచా=స్వకీయతేజస్సుచేత, జ్యేష్ఠే=అత్యంత ప్రశస్తులునగు, ద్యావాపృథివీ దేవతలు, శుచయద్భిః=మా పాపములను శోధించునట్టి, అర్కైః=మా పూజలచే, (తుష్టే=సంతోషించినవారగుచు,) ఇహ=ఈ కర్మయందు, భవతామ్=ఉందురు గాక. యత్=ఏ ద్యావాపృథివీ దేవతలు, సీమ్=ఫలముయొక్క హద్దును, విమిన్వన్=నిశ్చయించిరో, తే=ఆ ద్యావాపృథివీ దేవతలని పూర్వము నందన్వయము. తే=ఆ ద్యావాపృథివీదేవతలు, వరిష్ఠే=గుణములచే నత్యంత శ్రేష్ఠులు. బృహతీ=స్వరూపముచే విస్తృతులునై, పప్రథానైః=అతిప్రసిద్ధములైన, ఏవైః=ఆగమనములచే, నృవద్భ్యః=ఋత్విక్పురుష యుక్తులైన యజమానులకొఱకు, అక్తూ=ప్రత్యక్షముగ నుండిరి. మాటిమాటికి వచ్చి భక్తజనులకు కనఁబడుచుందురని యర్థము.

తాత్పర్యము : మహత్వాది గుణవిశిష్టులైన ద్యావాపృథివీ దేవతలు మా పాపమును శోధించునట్టి మా పూజలచే సంతుష్టులై యీ కర్మయందు ఉందురు గాక. వరిష్ఠత్వాది గుణవిశిష్టులైన యా ద్యావాపృథివీ దేవతలు ఋత్విజులతోఁ గూడియుండునట్టి యజమానులకు మాటిమాటికి ప్రత్యక్షు లగుచుందురు. ''ద్యావాపృథివ్యాం ధేనుమా లభేత జ్యోగపరుద్ధః'' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమునందు పపకిది పురోనువాక్య.

17. మంత్రము :**ప్ర పూర్వజే పితరా నవ్యసీభిః । గీర్భిః కృణుధ్వగ్ం సదనే ఋతస్య । ఆ నో ద్యావాపృథివీ దైవ్యేన । జనేన యాతం మహి వాం వరూథమ్, ఇతి ।**

అర్థము : పూర్వజే=సృష్ట్యాదియందు ఉత్పన్నులును, పితరా=మాతాపితృ స్థానీయులునగు, హే ద్యావాపృథివీ!=ద్యావాపృథివీ దేవతలారా!, యువామ్=మీరు, నవ్యసీభిః=అత్యంత నూతనములైన, గీర్భిః=స్తుతివాక్కులచే, (తుష్టే=సంతుష్టు లగుచు,) ఋతస్య=యజ్ఞమునకు సంబంధించిన, ప్రసదనే=నివాసార్థమైన రెండు ప్రకృష్ట స్థానములను, కృణుధ్వమ్=చేయుదురు గాక. హే ద్యావాపృథివీ!=ఓ ద్యావాపృథివీ దేవతలారా!

దైవ్యేన జనేన సహ=దివియందలి జనముతోc గూడ, వామ్=మీకు సంబంధించిన, మహి=ప్రౌఢమైన, వరూథమ్= యాగగృహమును గూర్చి, ఆయాతమ్=రండు.

తాత్పర్యము : పూర్వజత్వాది గుణవిశిష్టులైన యో ద్యావాపృథివీ దేవతలారా! మీరు యాగమునకు నివాసార్థము రెండు ప్రకృష్ట స్థానములను చేయుcడు. దేవలోకమునందు ఉండునట్టి జనముతోc గూడ మీకు సంబంధించిన ప్రౌఢమైన యాగగృహమునకు రండు. ఇది పూర్వోక్త వపకు యాజ్య.

18. మంత్రము :స ఇత్స్వపా భువనేష్వాస । య ఇమే ద్యావాపృథివీ జజాన । ఉర్వీ గభీరే రజసీ సుమేకే । అవగ్ంశే ధీరః శచ్యా సమైరత్ (7), ఇతి ।

అర్థము : యః=ఏ ప్రజాపతి, ఉర్వీ=స్వరూపముచే విస్తీర్ణములును, గభీరే=గుణములచే గంభీరములును, రజసీ=రంజనాత్మకములును, సుమేకే=మంచి నిర్మాణము కలవియు, అవంశే=కశ్యప భరద్వాజాది గోత్రరూప వంశ రహితములునగు, ఇమే ద్యావాపృథివీ=ఈ ద్యావాపృథువులను, జజాన=పుట్టించెనో, సః ఇత్=ఆ ప్రజాపతియే, భువనేషు=లోకముల మధ్యమునందు, స్వామ=శోభన వ్యాపారుcడై యుండెను. తాదృశ్యౌ=అటువంటి ద్యావాభూములను, ధీరః=ధీమంతుcడైన ప్రజాపతి, శచ్యా=స్వకీయ శక్తిచే, సమైరన్=కలిపెను.

తాత్పర్యము : ఉర్వీత్వేత్యాది గుణవిశిష్టములైన ద్యావాభూముల నుత్పాదింపcజేసిన యా ప్రజాపతియే భువనముల మధ్యమున శోభనవ్యాపారుcడై యుండెను. ద్యావాభూములు సర్వమహర్షులకంటెను పూర్వ ముత్పన్నము లగుటవలన కశ్యప భరద్వాజాది గోత్రరూప వంశ రహితములని యర్థము. అటువంటి ద్యావాపృథువులను ధీమంతుcడైన ప్రజాపతి స్వకీయ శక్తిచే కలిపెను. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు పురోడాశమునకు పురోనువాక్య.

19. మంత్రము :భూరిం ద్వే అచరన్తీ చరన్తమ్ । పద్వన్తం గర్భమపదీ దధాతే । నిత్యం న సూనుం పిత్రోరుపస్థే । తం పీపృతగ్ం రోదసీ సత్యవాచమ్, ఇతి ।

అర్థము : అచరన్తీ=ఎచ్చటను సంచరించనివియు, (అతః ఏవ=కనుకనే,)అపదీ=పాదరహితములునైన, ద్వే=రెండు ద్యావాపృథివులు, భూరిమ్=దేవ తిర్యగాది రూపమున బహువిధమును, చరన్తమ్=జంగమ మగుటచే సంచారయుక్తమును, (అతః ఏవ=కనుకనే,)పద్వన్తమ్=పాదయుక్తమును, పిత్రోః=మాతాపితరుల, ఉపస్థే=యుత్సంగమందు, నిత్యం న సూనుమ్=పుత్రునివలె సర్వదా ఉంటున్నదియునగు, గర్భమ్=సర్వప్రాణి రూపమును, దధాతే=ధరింపcజేయుచున్నవి. హే రోదసీ!=ఓ ద్యావాభూములారా! సత్యవాచమ్= అవితథ వాగ్యుతమైన దేవాదిరూప గర్భమును, పిపృతమ్=పాలించుcడు.

తాత్పర్యము : ఓ ద్యావాభూములారా! సర్వప్రాణిరూప గర్భమును ధరింపcజేయుచున్నారు. మీరు ఎచ్చటను సంచరించువారు కారు. గమనము లేనందున పాదముల కుపయోగ ముండదు కనుక పాదములు లేనివారు.

మీరు ధరింపఁజేయు గర్భము దేవ తిర్యగాది రూపమున బహువిధము. జంగమ మగుటచే సంచారము కలది. కనుకనే పాదములు కలది. తల్లిదండ్రులయొక్క ఒడియందు పుత్రునివలె నుంటున్నది. ఓ ద్యావాభూములారా! అసత్యము కాని వాక్కు కలిగియున్న దేవాదిరూప గర్భమును పాలించుఁడు. ఇది పూర్వోక్త పురోడాశమునకు యాజ్య.

20. మంత్రము :ఇదం ద్యావాపృథివీ సత్యమస్తు । పితర్మాతర్యదిహోపబ్రువే వామ్ । భూతం దేవానా మవమే అవోభిః ।

విద్యామేషం వృజనం జీరదానుమ్, ఇతి ।

అర్థము : హే పితః!=ఓ ద్యులోకమా!, హే మాతః=ఓ పృథివీ!, వామ్=మిమ్ము నభిలక్షించి, ఇహ=ఈ కర్మయందు, 'అవోభిః సహ=అస్మదీయ రక్షణములతోఁ గూడ, దేవానామ్=సర్వదేవతలకు, యువామ్=మీరు, అవమే=రక్షకులు, భూతమ్=కండు.' ఇతి=అని, యత్=ఏ వాక్కును, ఉపబ్రువే=పలుకుచున్నామో, హే ద్యావాపృథివ్యౌ!=ఓ ద్యావాపృథువులారా!, ఇదమ్=ఈ నా వచనము, సత్యమ్ అస్తు=సత్యమగుఁగాక. (వయమపి=మేము కూడ, భవత్ప్రసాదాత్=మీ యనుగ్రహమువలన,)వృజనమ్=పాపవర్జితమును, జీరదానుమ్=జీవనము నొసఁగునదియునగు, ఇషమ్=అన్నమును, విద్యామ=పొందెదము.

తాత్పర్యము : ఓ ద్యావాపృథివీ దేవతలారా! మిమ్ము నభిలక్షించి యీ కర్మయందు 'అస్మదీయ రక్షణములతోఁ గూడ సర్వదేవతలకు మీరు రక్షకులు కండు' అని మేము పలికిన యీ వచనము సత్య మగుఁగాక. మేము కూడ మీ యనుగ్రహమువలన పాపవర్జితము, జీవనము నొసఁగునదియునగు అన్నమును పొందెదము. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు హవిస్సునకు పురోనువాక్య.

21. మంత్రము :ఊర్వీ పృథ్వీ బహులే దూరే అన్తే । ఉపబ్రువే నమసా యజ్ఞే అస్మిన్ । దధాతే యే సుభగే సుప్రతూర్తీ ।

ద్యావా రక్షతం పృథివీ నో అభ్వాత్, ఇతి ।

అర్థము : ఊర్వీ=గుణములచే నధికులును, పృథ్వీ=స్వరూపముచే విస్తీర్ణులును, బహులే=భోగములచే గొప్పవారును, దూరే అన్తే=అంతట నుండుటవలన అందఱికి దూరవర్తులు, సమీపవర్తులునగు, ద్యావాపృథివీ=ద్యావాపృథివీ దేవతల నభిలక్షించి, అస్మిన్ యజ్ఞే=ఈ యజ్ఞమునందు, 'యే=ఏ ద్యావాపృథువులు, సుభగే=సౌభాగ్యయుక్తులు, సుప్రతూర్తీ=సుష్ఠగ శత్రుహింసకులునై, దధాతే=జగద్గర్భమును ధరింపఁజేయుచున్నారో, తే=ఆ ద్యావాభూములైన, యువామ్=మీరు, నః=మమ్ము, అభ్వాత్=వినాశమునుండి, రక్షతమ్=పాలించుఁడు' ఇతి=అని, నమసా=నమస్కారముతో, ఉపబ్రువే=కొంచెము విజ్ఞాపనమును పలుకుచున్నాను.

తాత్పర్యము : ఊర్వీత్వాది గుణ విశేష విశిష్టులైన ద్యావాపృథివీ దేవతల నభిలక్షించి ఓ ద్యావాపృథివీ దేవతలారా! మమ్ము వినాశమునుండి రక్షించుఁడని నమస్కార పూర్వకముగ కొంచెము విజ్ఞాపనము చేయుచున్నాను. ఇది యజమానుని విజ్ఞాపనము. ఇది పూర్వోక్త హవిస్సునకు యాజ్య.

22. మంత్రము : **యా జాతా ఓషధయో కతివిశ్వాఃపరిష్టాఃయా ఓషధయఃసోమరాజ్ఞీరశ్వావతీగ్ంసోమవతీమ్ ।**

ఓషధీరితి మాతరోకన్యా వోఅన్యామవతు, ఇతి ।

హవిర్నిదాదబభూవరాతింపూర్వహూతావరైరైరదస్మిన్పఞ్చ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయతైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయ కాణ్డే లోష్టమప్రపాఠకే చతుర్థోకనువాకః ॥౪॥

వివరణము: ''ఓషధీభ్యోవేహతమాలభత ప్రజాకామః'' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమునందు క్రమముగ నిచట వపా పురోడాశ హవిస్సులకు సంబంధించి యాజ్యా పురోనువాక్యలకు ఆఱు ప్రతీకములు చూపఁబడినవి. 'ఆ జాతా ఓషధయఃʼ అనునది వపకు పురోనువాక్య. 'అతివిశ్వాఃపరిష్టాస్తేన ఇవʼ అనునది వపకు యాజ్య. 'యా ఓషధయఃసోమ రాజ్ఞీఃʼ అనునది పురోడాశమునకు పురోనువాక్య. 'అశ్వావతీగ్ం సోమవతీమ్ʼ అనునది పురోడాశమునకు యాజ్య. 'ఓషధీరితి మాతరఃʼ అనునది హవిస్సునకు పురోనువాక్య. 'అన్యా వో అన్యామవతుʼ అనునది హవిస్సునకు యాజ్య. ఈ సర్వము ''యా జాతా ఓషధయో దేవేభ్యత్రియుగం పురా'' అను ననువాకమునందు వ్యాఖ్యానించఁబడినది.

చతుర్థానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే అష్టమప్రపాఠకే

పఞ్చమో ఽనువాకః

1. మంత్రము : **శుచిం ను స్తోమగ్ం శ్రథద్వ్రతమ్ । ఉభా వా మిన్ద్రాగ్నీ ప్రచర్షణిభ్యః । ఆవృత్రహణా గీర్భిర్విప్రః,**

ఇతి ।

అవతారిక: చతుర్థానువాకమునందు అభిమాతిహేంద్రపశ్వాదుల సూక్తము లభిహితము లైనవి. ఈ పంచమానువాకము నందు ఐంద్రాగ్నిపశ్వాదుల సూక్తములు చెప్పcబడుచున్నవి. అందు ''ఐన్ద్రాగ్నం పునరుత్సృష్ట మాలభేత'' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమునందు ఆఱు ఋక్కులయొక్క ప్రతీకము లిచటc జూపcబడినవి.

వివరణము: 'స్తుతిం ను స్తోమం నవజాతమ్' అనునది వపకు పురోనువాక్య. అది 'ఉభా వా మిన్ద్రాగ్నీ' అను చోట వ్యాఖ్యానించcబడినది. 'శ్రథద్వ్రతముత సనోతి' అనునది (వపకు యాజ్య. అది 'ఇన్ద్రాగ్నీ రోచనా దివః' అను చోట వ్యాఖ్యానించcబడినది. 'ఉభా వా మిన్ద్రాగ్నీ' అనునది) పురోడాశమునకు పురోనువాక్య. 'ప్రచర్షణిభ్యః' అనునది యాజ్య. 'ఆవృత్రహణా వృత్రహాభిః' అనునది హవిస్సునకు పురోనువాక్య. 'గీర్భిర్విప్రః ప్రమతిమ్' అనునది యాజ్య. ఈ యుభయము పాశుక హౌత్రమునందు వ్యాఖ్యానించcబడును.

2. మంత్రము : **బ్రహ్మణస్పతే త్వమస్య యన్తా । సూక్తస్య బోధి తనయం చ జిన్వ । విశ్వం తద్భద్రం యదవన్తి దేవాః ।**

బృహద్వదేమ విదథే సువీరాः, ఇతి ।

అర్థము : హే బ్రహ్మణస్పతే!=మంత్రజాతమునకు పాలకుcడవైన యో దేవా!, త్వమ్=నీవు, అస్య సూక్తస్య=మాచే పఠించcబడుచున్న యీ సూక్తమునకు, యన్తా=నియామకుcడవు. అతః=ఈ కారణమువలన, బోధి=ఈ సూక్త తాత్పర్యమును తెలిసికొనుము. తతః=అనంతరము, తనయం చ=త్వత్పుత్ర సమానుcడనైన, మామ్=నన్ను, జిన్వ=సంతోషపఱచుము. దేవాः=మీవంటి దేవతలు, విశ్వమ్=జగత్తును, అవన్తి యత్=రక్షించుచున్నారనుట యేది కలదో, తత్=అది, భద్రమ్=కల్యాణము. అతః=ఈ కారణమువలన, సువీరాः=శోభనాపత్య యుక్తులమైన, వయమ్=మేము, విదథే=యజ్ఞమునందు, బృహత్=ప్రౌఢమైన, స్తోత్రమును, వదేమ=పలుకుదుము.

తాత్పర్యము : మంత్రజాతమునకు పాలకుcడవైన యో దేవా! నీవు మేము పఠించుచున్న యీ సూక్తముయొక్క తాత్పర్యమును తెలిసికొనుము. అనంతరము నీ కుమారునితో సమానుcడనైన నన్ను సంతోషపఱచుము. మీవంటి దేవతలు విశ్వమును రక్షించుచున్నారనుట శ్రేయస్కరము. ఇందువలన శోభన సంతాన యుక్తులమైన మేము యజ్ఞమునందు ప్రౌఢమైన స్తోత్రమును పలుకుదుము. ''బ్రాహ్మణస్పత్యం తూపర మాలభేత'' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమునందు వపకు ఇది పురోనువాక్య.

3. మంత్రము : **స ఈగ్ం సత్యేభిః సఖిభిః శుచద్భిః గోధాయసం వి ధనసై రతర్దత । బ్రహ్మణస్పతి ర్వృషభి ర్వరాహై**

(1) । ఘర్మస్వేదేభిర్ద్రవిణం వ్యానట్, ఇతి ।

అర్థము : సఃఈం బ్రహ్మణస్పతిః=ఆ బ్రహ్మణస్పతియే, గోధాయసమ్=గోవును, భూమిని వహించిన ప్రతిపక్షియగు రాజును, సత్యేభిః=సత్యవాదులును, శుచద్భిః=శుద్ధియుక్తులును, ధనసైః=హవిర్లక్షణమైన ధనము నొసగువారునగు, సఖిభిః=సఖులతో (ఋత్విజులతో), సహితః=కూడినవాడై, వ్యతర్దత=విశేషముగ హింసించెను. అయం బ్రహ్మణస్పతిః=ఈ బ్రహ్మణస్పతి, వృషభిః=వర్షించు స్వభావము కలవియు, ఘర్మస్వేదేభిః=ఘర్మనిమిత్త స్వేదయుక్త పురుష సదృశములునైన, వరాహైః=మేఘములచే, ద్రవిణమ్=సస్యనిష్పత్తి రూపమైన ధనమును, వ్యానట్=విశేషముగ పొందెను. ఘర్మము=ఎండ లేదా -వేసంగికాలము. స్వేదము=చెమట.

తాత్పర్యము : ఆ బ్రహ్మణస్పతియే గోవులను, భూమిని పొందియున్న ప్రతిపక్షియగు రాజును తన సఖులతోఁ గూడినవాడై విశేషముగ హింసించెను. ఆ సఖులు సత్యవాదులు. శుద్ధియుక్తులు. హవిర్లక్షణమైన ధనము నొసఁగువారు. ఋత్విజులని యర్థము. అనఁగా నిటువంటి ఋత్విజులచేత పూజింపఁబడినవాఁడై విరోధులను నశింపఁజేయుచున్నాఁడని యర్థము. మఱియు నీ బ్రహ్మణస్పతి మేఘములచే సస్యనిష్పత్తి రూపమైన ధనమును విశేషముగ పొందెను. మేఘములు వర్షించునట్టివి. ఘర్మసంతప్తులైన పురుషులు చెమట కలిగియుండువిధముగ బ్రహ్మణస్పతిచే ప్రేరితములై మేఘములు జలమును స్రవించును. ఇది పూర్వోక్త వపకు యాజ్య.

4. మంత్రము : **బ్రహ్మణస్తే రభవద్యథా వశమ్ । సత్యో మన్యుర్మహికర్మా కరిష్యతః । యో గా ఉదాజత్స దివే వి**

చాభజత్ । మహీవ రీతిః శవసా సరత్పృథక్, ఇతి ।

అర్థము : అస్య బ్రహ్మణస్పతేః=ఈ బ్రహ్మణస్పతికి, (సర్వం జగత్=సర్వజగత్తు,)యథా=ఏ విధముగ, వశమ్ అభవత్=స్వాధీన మాయెనో, మహికర్మా=జగన్నియమన రూపమైన గొప్ప వ్యాపారమును, కరిష్యతః=చేయఁగల బ్రహ్మణస్పతియొక్క, మన్యుః=కోపము, తథా=ఆ విధముగ, సత్య=సత్యమైనది. యః=ఏ యాదిత్యుఁడు, గాః=జలములను, ఉదాజత్=తన కిరణములచే భూమికి పైభాగమునందు స్వీకరించెనో, సః=ఆ యాదిత్యుఁడు, (పునరపి=మఱలఁ గూడ,) దివే=దివినుండి, వ్యభజత్=విశేషముగ విభాగము చేసి వృష్టికాలమున, జలమును ప్రేరేపించెను. రీతిః=బ్రహ్మణస్పతియొక్క యిటువంటి రీతి, మహీవ=గొప్పదియే అయి, శవసా=బలముచేత, పృథక్ సరత్=బహువిధముల ప్రవర్తించుచున్నది.

తాత్పర్యము : జగన్నియమన రూపమైన మహా వ్యాపారమును చేయునట్టి బ్రహ్మణస్పతియొక్క కోపము సత్య మైనది. కనుక ఇతని యిచ్ఛానుసారముగ జగత్తు ప్రవర్తించుచున్నది. ఆ జగదధీనత్వ మీ విధముగ స్పష్టీకరించఁబడినది. ఆదిత్యుఁడు ఘర్మకాలమున జలములను తన రశ్ములచే భూమికి ఉపరితలమునందు స్వీకరించి మఱల దివినుండి విభజించి వృష్టికాలమున జలమును ప్రేరించుచున్నాఁడు. ఘర్మకాలమందు జలమును స్వీకరించుట, వృష్టికాలమున మఱల జలమును పరిత్యజించుట అను నీ సర్వము జగద్వ్యవహారమునకు ఉపలక్షణము. బ్రహ్మణస్పతియొక్క యిటువంటి జగన్నియమన ప్రకారము (రీతి) గొప్పదియే అయి,

తదీయ బలముచే బహువిధముగ ప్రవర్తించుచున్నది. పూర్వోక్త పశుసూక్తమునందు పురోడాశమున కిది పురోనువాక్య.

5. మంత్రము : ఇన్ధానో అగ్నిం వనవద్వనుష్యతః । కృతబ్రహ్మా శూశువ ద్రాతహవ్య ఇత్ । జాతేన జాతమతి సృత్ప్ర సృగ్ంసతే । యం యం యుజం కృణుతే బ్రహ్మణస్పతిః, ఇతి ।

అర్థము : బ్రహ్మణస్పతిః = బ్రహ్మణస్పతి యం యమ్ = ఏ యే యజమానుని, యుజమ్ = కర్మానుష్ఠాన యుక్తునిగా, కురుతే = చేయు చున్నాడో, అసౌ అసౌ = ఈ యీ యజమానుడు, అగ్నిమ్ = అగ్నిని, ఇన్ధానః = ప్రదీపింపజేయుచు, వనుష్యతః = తనను హింసించునట్టి శత్రువులను, వనుయాత్ = ప్రతిగా హింసించుటకై. సః = ఆ యజమానుడు, కృతబ్రహ్మా = సంస్కృతమైన మంత్రము కలవాడును, రాతహవ్యః ఇత్ = హవిస్సు నొసగినవాడే అయి, శూశువత్ = అతిశయముగ వృద్ధి నొందుచున్నాడు. అయమ్ = ఈ యజమానుడు, సృత్ = ప్రసృతమైన, జాతమ్ = పైరిజన్మమును, జాతేన = స్వకీయ జన్మముచేత, అతిప్రసృంసతే = అతిశయముగ హీనపఱుచుచున్నాడు.

తాత్పర్యము : బ్రహ్మణస్పతిచే కర్మానుష్ఠానయుక్తునిగా జేయబడిన ప్రతియజమానుడగ్నిని ప్రదీపింపజేయుచు తనను హింసించుచున్న శత్రువులకు ప్రతిహింస చేయుటకై. ఆ యజమానుడు, సంస్కరించబడిన మంత్రము కలవాడును, హవిస్సు నొసగినవాడునే అయి యతిశయముగ వృద్ధి నొందుచున్నాడు. ఈ యజమానుడు ప్రసృతమైన (పెరిగిన) శత్రు జన్మమును తన జన్మముచే నతిశయముగ హీనపఱుచుచున్నాడు. ఇది పూర్వోక్త పురోడాశమునకు యాజ్య.

6. మంత్రము : బ్రహ్మణస్పతే సుయమస్య విశ్వహా (2) । రాయః స్యామ రథ్యో వివస్వతః । వీరేషు వీరాగ్ం ఉప పృఙ్ధి నస్త్వమ్ । యదీశానో బ్రహ్మణా వేషి మే హవమ్, ఇతి ।

అర్థము : హే బ్రహ్మణస్పతే! = ఓ బ్రహ్మణస్పతీ!, సుయమస్య = సుష్ఠుగ నియామకుడవును, వివస్వతః = శత్రువులను విశేషముగ నశింపజేయువాడవునగు, (తవ = నీయొక్క, ప్రసాదాత్ = అనుగ్రహమువలన, వయమ్ = మేము,) విశ్వహా = అన్నిదినములందు, రాయః = ధనయుక్తులము, రథ్యః = రథయుక్తులమును, స్యామ = అగుదుము గాక. త్వమ్ = నీవు, నః = మాయొక్క, వీరేషు = వీరులైన పుత్రులందు, వీరాన్ = పరకీయ పుత్రులను, ఉపపృఙ్ధి = ఉపక్షీణులనుగా జేయుము. యత్ = ఏ కారణమువలన, ఈశానః = మా స్వామివైన, త్వమ్ = నీవు, బ్రహ్మణా = మంత్రముచేత, (యుక్తమ్ = కూడిన,) మే = నాయొక్క, హవమ్ = హవిస్సును, వేషి = పొందుచున్నావో, తత్ = ఆ కారణమువలన, ఏతత్ సర్వమ్ = ఇదియంతయు, కురు = చేయుము అని పూర్వమునందన్వయము.

తాత్పర్యము : ఓ బ్రహ్మణస్పతీ! మంత్రయుక్తమైన నా హవిస్సును మా స్వామివైన నీవు పొందుచున్నావు కనుక మా పుత్రులకంటె ఇతరుల పుత్రులను క్షీణించినవారినిగా జేయుము. ఓ బ్రహ్మణస్పతీ! నీ యనుగ్రహమువలన మేము అన్ని వేళలందు ధనవంతులము, రథయుక్తులము నగుదుము గాక. నీవు సుష్ఠుగ నియామకుడవు, శత్రువులను నశింపజేయువాడవును. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు హవిస్సునకు పురోనువాక్య.

7. మంత్రము : **స ఇజ్జనేన స విశా స జన్మనా । స పుత్రైర్వాజం భరతే ధనా నృభిః । దేవానాం యః పితరమావివాసతి। శ్రద్ధామనా హవిషా బ్రహ్మణస్పతిమ్, ఇతి ।**

అర్థము : యః=ఏ యజమానుఁడు, దేవానామ్=దేవతలకు, పితరమ్=పాలకుఁడైన, బ్రహ్మణస్పతిమ్=బ్రహ్మణస్పతిని, శ్రద్ధామనాః=శ్రద్ధాయుక్త మనస్సు కలవాఁడై, హవిషా=హవిస్సుచే, ఆవివాసతి=అంతటను విశేషముగ నాచ్ఛాదించుచున్నాఁడో, సః ఇత్=ఆ యజమానుఁడే, జనేన=స్వీయజనునితోఁ గూడ, వాజమ్=పోషించుచున్నాఁడు. సః=ఆ యజమానుఁడు, విశా=కప్పము నొసఁగు ప్రజతోఁ గూడ, వాజమ్, భరతే. సః, జన్మనా=సహోదరునితోఁ గూడ, యుక్తః=కూడినవాఁడై, వాజమ్, భరతే.సః, పుత్రైః=పుత్రులతోఁ గూడ, వాజమ్, భరతే. సః, నృభిః=ఇతర మనుష్యులతోఁ గూడ, ధనా(ని)=మణి ముక్తాదులైన ధనములను, భరతే=సంపాదించుచున్నాఁడు.

తాత్పర్యము : యజ్ఞకర్త దేవతలకు పాలకుఁడైన బ్రహ్మణస్పతిని శ్రద్ధాయుతమైన మనస్సుతో ప్రభూతమైన హవిస్సు నొసఁగి పూజించుచున్నాఁడు. ఆ యజ్ఞకర్త తన ప్రజతోఁ గూడినవాఁడై అన్నమును పోషించుచున్నాఁడు. కప్పము నొసఁగునట్టి ప్రజతోఁ గూడినవాఁడై అన్నమును పోషించుచున్నాఁడు. ఆ విధముగ సహోదరునితోను, పుత్రులతోను కూడినవాఁడై అన్నమును పోషించుచున్నాఁడు. ఆ యజ్ఞకర్తయే యితర మనుష్యులతోఁ గూడ మణి ముక్తాదులైన ధనములను సంపాదించుచున్నాఁడు. ఇది పూర్వోక్త హవిస్సునకు యాజ్య.

8. మంత్రము : **యాస్తే పూషన్నావో అన్తః । శుక్రం తే అన్యద్యజతం తే అన్యత్ । పూషేమా ఆశాః, ఇతి ।**

వివరణము: ''పౌష్ణం శ్యామమాలభేతాన్నకామః'' అన్న శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమునందలి మూఁడు ఋక్కుల ప్రతీకము లిచటఁ జూపఁబడినవి. 'యాస్తే పూషన్నావో అన్తః' అను ఋక్కు వపకు పురోనువాక్య. అది 'యజ్ఞో రాయే' అను అనువాకమునందు వ్యాఖ్యానించఁబడినది. 'శుక్రం తే అన్యద్యజతం తే అన్యత్' అను ఋక్కు వపకు యాజ్య. అది 'అగ్నే యం యజ్ఞమ్' అను చోట వ్యాఖ్యానించఁబడినది. 'పూషేమా ఆశాః' అను ఋక్కు పురోడాశమునకు పురోనువాక్య. అది 'జుష్టో దమూనాః' అను అనువాకమునందు వ్యాఖ్యానించఁబడినది.

9. మంత్రము : **ప్రపథే పథామజనిష్ట పూషా (3) । ప్రపథే దివః ప్రపథే పృథివ్యాః । ఉభే అభి ప్రియతమే సధస్థే । ఆ చ పరా చ చరతి ప్రజానన్, ఇతి ।**

అర్థము : పూషా=పోషకుఁడైన యాదిత్యుఁడు, పథామ్=అంతరిక్షమునఁ గల మార్గములలో, ప్రపథే=ప్రకృష్ట మార్గమునందు, అజనిష్ట=ఉండెను. తథా=ఆ విధముగ, దివః=ద్యులోక సంబంధియైన, ప్రపథే=ప్రకృష్ట మార్గమునందు, అజనిష్ట=ఉండెను. తథా హి=ఆ విధముగానే, పృథివ్యాః=పృథివి సంబంధియైన, ప్రపథే=ప్రకృష్ట మార్గమునందు, అజనిష్ట=ఉండెను. ప్రియతమే=అతిశయముగ ప్రీతి కలవియు, సధస్థే=కలసియే యుండునవియునగు, ఉభే=ద్యావాపృథువులను రెండింటిని, అభి=అభిలక్షించి, అయమ్=ఈ

యాదిత్యcడు, ప్రజానన్=యజమాన కృతమైన కర్మను, తత్ఫలమును ప్రకర్షముగ తెలిసికొనినవాcడగుచు, ఆచరతి=వచ్చుచున్నాcడు. చ=మఱియు, పరాచరతి=వెళ్లుచున్నాcడు.

తాత్పర్యము : పోషకుcడైన యీ యాదిత్యc డంతరిక్షమునందుc గల మార్గములలో ప్రకృష్ట మార్గమునందుండెను. ఆ విధముగ ద్యులోక భూలోకముల సంబంధులగు ప్రకృష్టమార్గములందు ఉండెను. ద్యావాభూములుభయము లతిశయముగ ప్రీతి కలవి, కలసియే యుండునట్టివి కూడ. అట్టి ద్యావాభూముల నభిలక్షించి యీ యాదిత్యcడు యజమాన కృతమైన కర్మను, తత్ఫలమును బాగుగ తెలిసికొనుచు రాకపోకలను నిర్వర్తించుచున్నాcడు. యజమాన కృతమైన కర్మకు సాక్షియై యుభయ లోకములందును గమనాగమనములను చేయుచున్నాcడని యర్థము. ఇది పూర్వోక్త పురోడాశమునకు యాజ్య.

10. మంత్రము :**పూషా సుబన్ధుర్దివ ఆపృథివ్యాঃ । ఇడస్పతి ర్మఘువా దస్మవర్చాঃ । తం దేవాసో అదదుঃ సూర్యాయై ।**

కామేన కృతం తవసగ్గ్ం స్వఞ్చమ్, ఇతి ।

అర్థము : పూషా=ఆదిత్యcడు, దివఃద్యులోకమునందలి జనమునకు, సుబన్ధుఃమంచి బంధువు. ఆపృథివ్యాঃ=పృథివీలోక వాసియైన జనమునకు, సుబన్ధుఃఇడస్పతిఃఅన్నమునకు పాలకుcడు. మఘువా=ధనవంతుcడు. కామేన=భోగేచ్ఛచే, కృతమ్=ప్రేరితుcడును, తవసమ్=గొప్పవాcడును, స్వఞ్చమ్=శోభన గతి కలవాcడునగు, తమ్=ఆ యాదిత్యుని, దేవాసఃఇంద్రాది దేవత లందఱు, సూర్యాయై=సూర్య యనెడి వివాహదేవతకొఱకు, అదదుఃఇచ్చిరి.

తాత్పర్యము : ఈ యాదిత్యcడు సుబంధుత్వాది గుణ విశిష్టcడు. అతcడు భోగేచ్ఛచే ప్రేరితుcడు. గొప్పవాcడు. శోభన గతి కలవాcడు. అట్టి యాదిత్యుని ఇంద్రాది దేవత లందఱు సూర్య యనెడి వివాహదేవతకై యిచ్చిరి. సూర్యదేవత వివాహప్రకరణమునందలి ''సూర్యాం యఃప్రత్యఙ్ఙమ్'' ఇత్యాది మంత్రములందు ప్రసిద్ధమైనది. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు హవిస్సునకు పురోనువాక్య.

11. మంత్రము :**అజాశ్వఃపశుపా వాజపస్త్యాঃ । ధియంజిన్వో విశ్వే భువనే అర్పితఃఅష్ట్రాం పూషా శిథిరాముద్వరీ**

వృజత్ (4) ।సంచక్షాణో భువనా దేవ ఈయతే, ఇతి ।

అర్థము : పూషా=పూషదేవుcడు, అజాశ్వఃఅశ్వస్థానమైన రథమునందు బంధింపcబడినవాcడు. పశుపాঃపశుపాలకుcడు. వాజపస్త్యాঃఅన్నముచే సంపూర్ణమైన గృహము కలవాcడు. ధియంజిన్వఃప్రాణుల బుద్ధిని తృప్తిపఱుచువాcడు. విశ్వే భువనేసర్వలోకమునందు ఉన్నవాcడు. తాదృశఃపూషా=అటువంటి, పూషదేవుడు, అష్ట్రామ్=స్వహస్తము నందున్నటువంటి, ఆరామ్=ఆయుధవిశేష రూపమైన దీర్ఘదండమును, శిథిరామ్=శిథిలమునుగా, కృత్వా=చేసి, పరీవృజత్=ఎత్తి విడిచెను. సఃదేవఃఆ పూషదేవుcడు, భువనా(ని)=లోకములను, సంచక్షాణఃబాగుగ ప్రకాశింపcజేయుచు, ఈయతేకదలుచున్నాcడు (సంచరించుచున్నాcడు).

తాత్పర్యము : అజాశ్వత్వాది గుణవిశిష్టుడైన పూషదేవుడు తన చేతియందలి దీర్ఘదండాకార రూపమైన యాయుధవిశేషమును శిథిలముగ జేసి యెత్తి విడిచెను. అటువంటి పూషదేవుడు లోకములను ప్రకాశింపజేయుచు సంచరించుచున్నాడు. ఆరా=మత్తగజములను నివారింప సమర్థమైన దీర్ఘదండము. అది పూషదేవుని హస్తమునందుండును. 'యాం పూష ఞ్ఛస్త్రహ్మచోదనీమారాం బిభర్ష్యఘృణిః' ఇత్యాది శ్రుతి వాక్యము లిందు కుదా హరణములు. మమ్మునుగ్రహించుటకై భయహేతువైన దండమును విడిచెనని యర్థము. ఇది పూర్వోక్త హవిస్సునకు యాజ్య.

12. మంత్రము :**శుచీ వో హవ్యా మరుతః శుచీనామ్ । శుచిగ్ం హినోమ్యధ్వరగ్ం శుచిభ్యః । ఋతేన సత్యమృతసాప ఆయన్ । శుచిజన్మానః శుచయః పావకాః, ఇతి ।**

అర్థము : హే మరుతః!=ఓ మరుత్తులారా!, శుచీనామ్=శుద్ధులైన, వః=మీకు, శుచీ(ని) హవ్యా(ని)=శుద్ధములైన హవిస్సులను, హినోమి=పొందించుచున్నాను. తథా=ఆ విధముగ, శుచిభ్యః=శుద్ధులైన మరుత్తులకొఱకు, శుచిమ్=శుద్ధమైన, అధ్వరమ్=హింసారహిత కర్మను, హినోమి=సంపాదించుచున్నాను. శుచిజన్మానః=శుద్ధమైన జన్మముతోc గూడినవారును, శుచయః=ఆచరణముచేతc గూడ శుద్ధులును, పావకాః=ఇతరులను పవిత్రులనుగాc జేయువారునగు, ఋతసాపః=యజ్ఞసమవాయులైన మరుత్తులు, ఋతేన=యజ్ఞముచే, సత్యమ్=అవితథమైన ఫలమును, ఆయన్=పొందించిరి. యజ్ఞసమవాయినః=యజ్ఞముతోc గూడిన సంబంధము కలవారు.

తాత్పర్యము : ఓ మరుత్తులారా! శుద్ధులైన మీకు శుద్ధములైన హవిస్సుల నొసఁగుచున్నాను. ఆ విధముగ శుద్ధులైన మరుత్తులకొఱకు శుద్ధమును, హింసారహితమునైన కర్మను సంపాదించుచున్నాను, శుచిజన్మత్వ గుణ విశిష్టులైన మరుత్తులు యజ్ఞముచే సత్యమైన ఫలమును పొందించిరి. ''మారుతం పృశ్నిమా లభేతాన్నకామః'' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమునందు వపకు ఇది పురోనువాక్య.

13. మంత్రము :**ప్ర చిత్రమర్కం గృణతే తురాయ । మారుతాయ స్వతవసే భరధ్వమ్ । యే సహాగ్ంసి సహసా సహన్తే। రేజతే అగ్నే పృథివీ మఖేభ్యః, ఇతి ।**

అర్థము : హే ఋత్విజః!=ఓ ఋత్విజులారా!, గృణతే=మా హితమును చెప్పునట్టియు, తురాయ=సేనాయుక్తమును, స్వతవసే=స్వతస్సిద్ధ బల యుక్తమునగు, మారుతాయ=మరుత్సంఘముకొఱకు, చిత్రమ్=నానావిధమైన, అర్కమ్=అర్చనమును, ప్రభరధ్వమ్=ప్రకర్షముగ సంపాదించుడు. యే=ఏ మరుత్తులు, సహాంసి=పరకీయ బలములను, సహసా=స్వకీయ బలముచే, సహన్తే=అభిభవించుచున్నారో, హే అగ్నే!=ఓ యగ్నీ!, మఖేభ్యః=యాగస్వాములైన, తేభ్యః=ఆ మరుత్తులవలన, పృథివీ=భూమి, రేజతే=కంపించుచున్నది.

తాత్పర్యము : ఓ ఋత్విజులారా! మా హితమును కోరునదియు, సేనాయుక్తము, స్వతస్సిద్ధ బలము కలదియునగు మరుత్సంఘముకొఱకు నానావిధమైన యర్చనమును ప్రకర్షముగc జేయుడు. పరకీయ బలములను స్వకీయ

బలముచే పరిభవించునట్టి యాగస్వాములైన మరుత్తులవలన భూమి కంపించుచున్నది. ఇందువలన తచ్ఛాంతికై హవిస్సు నొసఁగవలెనని యభిప్రాయము. ఇది పూర్వోక్త వపకు యాజ్య.

14. మంత్రము :**అగ్ంసేష్వా మరుతః ఖాదయో వః (5) । వక్షస్సు రుక్మా ఉపశిశ్రియాణాః । వి విద్యుతో న వ్యుష్టిభీ రుచానాః । అను స్వధామాయుధై ర్యచ్ఛమానాః, ఇతి ।**

అర్థము : హే మరుతః!=ఓ మరుత్తులారా!, వః=మీయొక్క, అంసేషు=మూఁపులందు, ఖాదయః=శత్రువులను కొట్టుటకై సమర్థములైన యాయుధ విశేషములు, ఆరూఢాః=అంతట నారూఢములైనవి. వక్షస్సు=మీ వక్షస్సులందు, రుక్మాః=రత్నాభరణాద్యాభరణ విశేషములు, ఉపశిశ్రియాణాః=వచ్చి యాశ్రయించి యుంటున్నవి. విద్యుతః న=మెఱుపులవలె, వ్యుష్టిభిః=వ్యుష్టినామకములైన యాయుధ విశేషములచే, విరుచానాః=విశేషముగ దీపించుచున్నవారై, యూయమ్=మీరు,స్థితాః=ఉండిరి. ఆయుధైః=స్వకీయములైన యాయుధములచే, స్వధామ్=పరకీయమైన అన్నమును, (జగ్ధ్వా=భక్షించి,) అనుయచ్ఛమానాః=అనుదినము మా కొసఁగు చున్నవారై యుంటున్నారు.

తాత్పర్యము : ఓ మరుత్తులారా! మీ మూఁపులందు శత్రువులను కొట్టుటకై సమర్థములైన యాయుధ విశేషము లంతట నారూఢములై యున్నవి. మీ వక్షస్సులందు రత్నాభరణ విశేషములు వచ్చి యాశ్రయించి యుంటున్నవి. విద్యుత్సంపాతములవలె మీరు వ్యుష్టి నామకములైన యాయుధ విశేషములచేత విశేషముగ ప్రకాశించుచున్నారు. ఆ విధముగ మీ యాయుధములచే పరకీయమైన యన్నమును భక్షించి యనుదినము మా కొసఁగుచున్నారు. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు పురోడాశమునకు పురోనువాక్య.

15. మంత్రము :**యా వః శర్మ శశమానాయ సన్తి । త్రిధాతూని దాశుషే యచ్ఛతాధి అస్మభ్యం తాని మరుతో వియన్త । రయిం నో ధత్త వృషణః సువీరమ్, ఇతి ।**

అర్థము : హే మరుతః!=ఓ మరుత్తులారా!, వః=మీకు, యా(ని) శర్మ(ర్మాణి)=ఏ గృహములు, శశమానాయ=శంసనము చేయుచున్న (స్తుతిచేయుచున్న) యజమానునికై సన్తి=ఇచ్చుటకొఱకు ఉంటున్నవో, తాని=ఆ, త్రిధాతూని=అశనము, పానము, ఖాదనము అను వానిని ధరించునట్టి గృహములను, దాశుషే=హవిస్సు నొసఁగు యజమానునికొఱకు, అధియచ్ఛత=అధికముగ నొసఁగుఁడు. హే మరుతః!=ఓ మరుత్తులారా!, అస్మభ్యమపి=మా కొఱకుఁగూడ, తాని=ఆ గృహములను, వియన్త=విశేషముగ నొసఁగుఁడు. వృషణః=కోరికలను వర్షించునట్టి, యూయమ్=మీరు, సువీరమ్=సుష్ఠుగపుత్రయుతమైన, రయిమ్=ధనమును, ధత్త=సంపాదించుఁడు.

తాత్పర్యము : ఓ మరుత్తులారా! స్తుతి చేయుచున్న యజమానున కిచ్చుటకై సంపాదితములై మీయొద్ద ఉన్నటువంటి గృహములను హవిస్సు నొసఁగు యజమానున కొసఁగుఁడు. ఆ గృహములు త్రిధాతువులు. అనఁగా అశనము, పానము, ఖాదనము కలిగి యున్నవి. ఓ మరుత్తులారా! మాకుఁగూడ ఆ గృహములను విశేషముగ

నొసఁగుఁడు. కోరికలను వర్షించునట్టి మీరు సుష్మగ వీరపుత్ర యుతమైన ధనమును సంపాదించుఁడు. ఇది పూర్వోక్తమైన పురోడాశమునకు యాజ్య.

16. మంత్రము :**ఇమే తురం మరుతో రామయన్తి । ఇమే సహః సహస ఆనమన్తి । ఇమే శగ్ంసం వనుష్యతో నిపాన్తి (6)।**

గురుద్వేషో అరరుషే దధన్తి, ఇతి ।

అర్థము : ఇమే మరుతః=ఈ మరుత్తులు, తురమ్=త్వరితముగ, రామయన్తి=మమ్ము క్రీడింపఁజేయుచున్నారు. ఇమే=ఈ మరుత్తులు, సహసః=బలవంతుఁడైన శత్రువుయొక్క, సహః=బలమును, ఆనమన్తి=ఆనతము చేయుచున్నారు(నశింపఁజేయుచున్నారు), ఇమే=ఈ మరుత్తులు, శంసమ్=స్తుతించునట్టి యజమానుని, వనిష్యతః=హింసించునట్టి శత్రువునుండి, నిపాన్తి=అధికముగ రక్షించుచున్నారు. అరరుషే=హవిష్ప్రదానము చేయునట్టి నాస్తికునికొఱకు, గురుద్వేషః (ద్వేషమ్)=మహాద్వేషమును, దధన్తి=చేయుచున్నారు.

తాత్పర్యము : ఈ మరుత్తులు మమ్ము శీఘ్రముగ క్రీడింపఁజేయుచున్నారు. బలవంతుఁడైన శత్రువుయొక్క బలమును విశేషముగ నశింపఁజేయుచున్నారు. స్తుతించునట్టి యజమానుని శత్రువునుండి యధికముగ రక్షించుచున్నారు. హవిష్ప్రదానము చేయని నాస్తికు నధికముగ ద్వేషించుచున్నారు. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు హవిస్సునకు పురోనువాక్య.

17. మంత్రము :**అరా ఇవేదచరమా అహేవ । ప్ర ప్రజాయన్తే అకవా మహోభిః । పృశ్నేః పుత్రా ఉపమాసో రభిష్ఠాః ।**

స్వయా మత్యా మరుతః సంమిమిక్షుః, ఇతి ।

అర్థము : అరాఃఇవేత్=బండికంటియాకులవలె, అచరమాఃప్రథమచరమ భావరహితులును, అహేవ=అహస్సుల వలె, అచరమాఃఉత్తమాధమ భావ రహితులునగు, తే మరుతః=ఆ మరుత్తులు, అకవాఃకుత్సితులు కానివారై, మహోభిఃమాహాత్మ్యములచే, ప్రప్రజాయన్తే=అతిశయముగ ప్రకృష్టులుగా నేర్పడుచున్నారు. తే=ఆ మరుత్తులు, పృశ్నేః పుత్రాఃగోరూపయైన పృశ్నిదేవతయొక్క సంతానములు. ఉపమాసఃసమస్తములైన ఉత్తమ వస్తువులకు ఉపమా రూపులే. రభిష్ఠాఃఅధిక వేగముతోఁ గూడినవారు. తే=ఆ మరుత్తులు, స్వయామత్యా=స్వబుద్ధిచే, సంమిమిక్షుఃబాగుగ వృష్టిజలము నొసఁగినవారు.

తాత్పర్యము : బండికంటియాకులు చక్రమునం దంతటను మొదటిది, చివరిది అను భేదము లేక యుండును. ఆ విధముగ మరుత్తు లందఱు ఒక్కమారు పుట్టుటవలన ప్రథమ చరమ భావము లేనివారు. షష్టిఘటికాత్మకములైన యహస్సులు న్యూనాధికభావ రహితములై యున్నవిధముగ మరుత్తులు చలనస్వభావముచే సమానులగుటవలన ఉత్తమాధమభావ రహితులు. వారు కుత్సితులు కానివారై తమ మాహాత్మ్యములచే నతిశయముగ ప్రకృష్టులుగా సంపన్నులైరి. వారు గోరూపయైన పృశ్నిదేవతయొక్క సంతానములు. ఉత్తమ వస్తువుల కన్నిటికి ఉపమా భూతులు. అతిశయముగ వేగము కలవారు. అట్టి యా మరుత్తులు స్వబుద్ధిచే బాగుగ వృష్టిజలము నిచ్చినవారు. ఇది పూర్వోక్త హవిస్సునకు యాజ్య.

18. మంత్రము :**అనుతే దాయి మహ ఇన్ద్రియాయ । సత్రా తే విశ్వమనువృత్రహత్యే । అనుక్షత్రమనుసహో యజత్ర।**

ఇన్ద్ర దేవేభిరనుతే నృషహ్యే, ఇతి ।

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రుడా!, తే=నీయొక్క, ఇన్ద్రియాయ=ఇంద్రియాభివృద్ధికై, మహే=గొప్ప పూజ, అనుదాయి=అనుక్రమమున నీయబడినది. వృత్రహత్యే సతి=వృత్రవధ జరుగుచుండగా, తే=నీకొఱకు, సత్రా సాకమ్=సర్వదేవతలతో కలసి, విశ్వమ్=విశ్వస్వామిత్వము, అనుదాయి=అనుక్రమమున నీయబడినది. హే యజత్ర!=పూజార్హుడవైన ఓ యింద్రా!, క్షత్రమ్=క్షత్రియ స్వామిత్వము, అనుదాయి. సహః=బలము, అనుదాయి. నృషహ్యే ప్రాప్తే=మనుష్యులకు పరిభవము ప్రాప్త మగుచుండగా, దేవేభిః=సర్వదేవతలచే, తే=నీకొఱకు, (తద్రక్షణమ్=ఆ మనుష్యుల రక్షణము,) అనుదాయి=అనుక్రమమున నీయబడినది.

తాత్పర్యము : ఓ యింద్రా! నీ యింద్రియాభివృద్ధికొఱకు గొప్ప పూజ యనుక్రమమున నీయబడినది. లేదా- గొప్ప యింద్రియమునకై అనుకూల మైనది ఈయబడినది. వృత్రవధ జరుగుచుండగా నీకై సర్వదేవతలతో కలసి విశ్వస్వామిత్వ మనుక్రమమున నీయబడినది. అనగా నీవు వృత్రవధను చేయుచుండగా నీకు విశ్వస్వామిత్వము సర్వదేవత్వ మంగీకరించబడినదని యర్థము. పూజార్హుడవైన ఓ యింద్రా! నీకు క్షత్రియ స్వామిత్వము, బలము ఈయబడినవి. మనుష్యులకు పరాభవము ప్రాప్తమగునపుడు నీకు తద్రక్షణ మీయబడినది. 'ఐన్ద్రమరుణ మాలభేన్ద్రియకామః' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమునందు వపకు ఇది పురోనువాక్య.

19. మంత్రము :**యఇన్ద్ర శుష్మో మఘవన్తే అస్తి (7) । శిక్షా సఖిభ్యః పురుహూత నృభ్యః । త్వగ్ం హి దృఢా మఘవన్విచేతాః।**

అపావృధి పరివృతిం న రాధః, ఇతి ।

అర్థము : హే మఘవన్ ఇన్ద్ర!=ధనవంతుడవైన ఓ యింద్రా!, తే=నీకు, యఃశుష్మఃఏ బలము, అస్తి=కలదో, హే పురుహూత!=బహుయజ్ఞములం దాహ్వానింపబడునట్టి ఓ యింద్రా!, తత్=ఆ బలమును, తే సఖిభ్యఃనీకు సఖులైన (నీయం దభిమానము కలిగియున్న), నృభ్యఃమనుష్యులకొఱకు, (యజమానులకొఱకు), శిక్షా=శిక్షితమైన యా బలమును, దేహి=ఇమ్ము. హే మఘవన్ ఇన్ద్ర!, హి=ఏ కారణమువలన, త్వమ్=నీవు, దృఢా=అత్యంత దార్ఢ్యము కలవాడవు, విచేతాఃవివిధ జగత్తును తెలిసినవాడవునో, తత్=ఆ కారణమువలన, రాధఃఅన్నమును, పరివృతిం న=పరివారమును కూడ, అపావృధి=అభివృద్ధిచేయుము.

తాత్పర్యము : ధనవంతుడవైన ఓ యింద్రా! నీకుగల శిక్షితమైన బలమును నీయందు భక్తి కలిగియున్న యజమానుల కొసగుము. నీవు బలాధిక్యమువలన అత్యంతము దృఢుడవు, వివిధ జగత్తును తెలిసినవాడవును కనుక, అన్నమును,పరివారమును కూడ నభివృద్ధి చేయుము. ఇది పూర్వోక్త వపకు పురోనువాక్య.

20. మంత్రము :**ఇన్ద్రో రాజా జగదశ్చర్షణీనామ్ । అధిక్షమి విషురూపం యదస్తి । తతో దదాతు దాశుషే వసూని ।**

చోదద్రాధ ఉపస్తుతశ్చిదర్వాక్, ఇతి ।

అర్థము : ఇన్ద్రః=(ఈ) యింద్రుడు, జగతః=సర్వజగత్తునకు, చర్షణీనామ్=(విశేషముగ) మనుష్యులకును, రాజా=రాజు. అయమ్=రాజైన యీ యింద్రుడు, అధిక్షమి=భూమికి ఉపరిభాగమున, విషురూపమ్=నానాప్రకారమైన, యత్=ఏ ధనము, అస్తి=కలదో, తత్=దానినుండి, దాశుషే=హవిస్సు నొసగిన యజమానునికొఱకు, వసూని=అపేక్షితములైన ధనములను, దదాతు=ఇచ్చుగాక. ఉపస్తుతః=యజమానునిచే స్తుతింపబడుచున్నవాడగుచు, అర్వాక్=అభిముఖుడై, రాధః చిత్=అన్నమును కూడ, చోదత్=ప్రేరణ చేయుగాక (ఇచ్చుగాక).

తాత్పర్యము : ఈ యింద్రుడు సర్వజగత్తునకు,విశేషముగ మనుష్యులకును రాజు. ఇతడు భూమికి ఉపరిభాగమునగల నానాప్రకారమైన ధనమునుండి హవిస్సునొసగిన యజమానునికొఱకు అపేక్షితములైన ధనముల నిచ్చుగాక. యజమానునిచే స్తూయమానుడగుచు నీ యింద్రుడభిముఖుడై యన్నమును కూడ నొసగుగాక. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు పురోడాశమునకు పురోనువాక్య.

21. మంత్రము :**తము ష్టుహి యో అభిభూత్యోజాः । వన్వన్నవాతः పురుహూత ఇన్द्రः । అషాఢముగ్రం సహమానమాభిः।**

గీర్భిర్వర్ధ వృషభం చర్షణీనామ్, ఇతి ।

అర్థము : అభిభూత్యోజాः=శత్రువుల నభిభవించుటయందు శక్తమైన బలము కల, యः ఇన్ద్రः=ఏ యింద్రుడు, అస్తి=కలడో, తము=ఆ యింద్రునే, హే వాక్!=ఓ వాగింద్రియమా!, స్తుహి=స్తుతించుము. అయమ్ ఇన్ద్రः=ఈ యింద్రుడు, పురుహూతः=బహు యజమానులచే నాహ్వానింపబడినవాడు. అవాతः=వాయురహితుడు (నిశ్చలుడు). తాదృశः=అటువంటి యింద్రుడు, వన్వన్=అభిమత ప్రదానమును చేయుచు, వర్తతే=ఉంటున్నాడు. అషాఢమ్=ఇతరులచే నభిభవింప నశక్యుడును, ఉగ్రమ్=తీవ్ర స్వభావుడును, సహమానమ్=శత్రువుల నభిభవించుచున్నవాడును, చర్షణీనామ్=మనుష్యులకు, వృషభమ్=కోరికలను వర్షించుటలో హేతువునగు నింద్రుని, ఆభిः గీర్భిः=ఈ వేదోక్త స్తుతులచే (స్తోత్రము చేయుచు,), హే వాగిన్द్రియ!=ఓ వాగింద్రియమా!, వర్ధ(స్వ)=వృద్ధి నొందుము.

తాత్పర్యము : ఓ వాగింద్రియమా! నీవు శత్రువులను పరాభవించుటయందు సమర్థమైన బలము కల యింద్రుని స్తుతించుము. ఆ యింద్రుడు బహుయజ్ఞకర్తలచే నాహ్వానింపబడినవాడు. నిశ్చలుడు. అట్టి యింద్రుడభిమత ప్రదానమును చేయుచు నుంటున్నాడు. ఓ వాగింద్రియమా! మనుష్యుల కోరికలను వర్షించుటలో హేతువైన యింద్రునివేదోక్తములైన వాక్కులచే స్తుతించుచు వృద్ధి నొందుము. ఆ యింద్రుడు అషాఢత్వాది గుణ విశిష్టుడు. ఇది పూర్వోక్త పురోడాశమునకు యాజ్య.

22. మంత్రము :**స్థూరస్య రాయో బృహతో య ఈశే । తము ష్టవామ విదథేషు ఇన్द्రమ్ । యో వాయునా జయతి గోమతీషు।**

ప్ర ధృష్ణుయా నయతి వస్యో అచ్ఛ, ఇతి ।

అర్థము : యఃఏ యింద్రుడు, స్థూరస్య=స్థూలమైనదియు (బహుళమైనదియు), బృహతఃగొప్పదియునగు, రాయఃధనమునకు, ఈశే=స్వామి యగుచున్నాడో, యఃఏ యింద్రుడు, వాయునా సహితఃవాయువుతోఁ గూడినవాఁడై, గోమతీషు=గోమహిషాది యుక్తములైన పరసేనలందు, జయతి= జయమును పొందుచున్నాడో, ధృష్ణుయా=స్వకీయ ప్రాగల్భ్యముచే, వస్యఃవసీయసఃఅతిశయముగ ధనము కలిగియున్న పుత్రాదులను, అచ్ఛ=మా కభిముఖముగ, ప్రణయతి=ప్రకర్షముగ పొందించుచున్నాడో, తము=ఆ యింద్రునే, విదథేషు=యజ్ఞములందు, స్తవామ=నానావిధ స్తోత్రములచే స్తుతి చేయుదుము.

తాత్పర్యము : ఆ యింద్రునే మేము యజ్ఞములందు నానావిధ స్తోత్రములచే స్తుతి చేయుదుము. ఆ యింద్రుఁడు బహులమును, గొప్పదియునగు (అనర్ఘమైనదియునగు) ధనమునకు స్వామి యగుచున్నాఁడు. అతఁడు వాయు సహితుఁడై గో మహిషాది యుక్త పరకీయ సేనలందు జయమును పొందుచున్నాఁడు. తన ప్రాబల్యముచే అతిశయముగ ధనము కలిగిన పుత్రాదులను మా కభిముఖముగ పంపుచున్నాఁడు. ఇది పూర్వోక్త పశు సూక్తమునందు హవిస్సునకు పురోనువాక్య.

23. మంత్రము :**ఆ తే శుష్మో వృషభ ఏతు పశ్చాత్ । ఓత్తరా దధరాగా పురస్తాత్ । ఆ విశ్వతో అభి సమేత్వర్వాఙ్ ।**

ఇన్ద్రద్యుమ్నగ్ం సువర్వద్ధేహ్యస్మే (8), ఇతి ।

వరాహైర్విశ్వహాజ్జనిష్ట పూషోద్వరీవృజత్ఖాదయో వఃపాన్త్యస్త్యాభిర్నవ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే అష్టమ ప్రపాఠకే పఞ్చమోఽనువాకఃఽఽ

అర్థము : హే ఇన్ద్ర!=ఓ యింద్రా!, వృషభఃశ్రేష్ఠమైన, తే=నీయొక్క, శుష్మఃబలము, పశ్చాత్=మానుండి పశ్చిమభాగమునందు, ఆ ఏతు=వచ్చుఁగాక. ఉత్తరాత్=ఉత్తర భాగమునందును, ఆ ఏతు. అధరాగ్=అధోభాగమునందును, ఆ ఏతు. పురస్తాత్=పూర్వభాగమునందును, ఆ ఏతు. విశ్వతఃసర్వప్రదేశములందు, అభి=మమ్ము అభిలక్షించి, అర్వాఙ్=సమీపవర్తియై, సమేతు=బాగుగ పొందుఁగాక. హే ఇన్ద్ర!=ఓ యింద్రుఁడా!, సువర్వత్=స్వర్గయుక్తమైన, ద్యుమ్నమ్=ధనమును, అస్మే=మాయందు, ధేహి=స్థాపించుము.

తాత్పర్యము : ఓ యింద్రా! శ్రేష్ఠమైన నీ బలము మాకు పశ్చిమోత్తర భాగములందు, అధోభాగమునందు, పూర్వభాగమునందును వచ్చుఁగాక. సర్వప్రదేశములందు మమ్ము అభిలక్షించి సమీపవర్తియై బాగుగ (మమ్ము) పొందుఁగాక. ఓ యింద్రా! స్వర్గయుక్తమైన ధనమును మాయందు స్థాపించుము. ఇది పూర్వోక్త హవిస్సునకు యాజ్య.

పంచమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే అష్టమప్రపాఠకే

షష్ఠోఽనువాకః

1. మంత్రము : **ఆ దేవో యాతు సవితా సురత్నః । అన్తరిక్షప్రా వహమానో అశ్వైః । హస్తే దధానో నర్యా పురూణి ।**

నివేశయన్ చ ప్రసువన్ చ భూమ, ఇతి ।

అవతారిక: పంచమానువాకమునందు ఐంద్రాగ్ని పశ్వాదుల సూక్తము లభిహితము లైనవి. ఈ షష్ఠానువాకమునందు సావిత్రాది పశువుల సూక్తములు చెప్పబడుచున్నవి. అందు ''సావిత్ర ముపధ్వస్తమాలభేత'' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమునందు వపకిది పురోనువాక్య.

అర్థము : సురత్నః=శోభన రత్నములతోఁ గూడినవాఁడును, అన్తరిక్షప్రాః=స్వకీయ రత్నములచే నంతరిక్షమును పూరించువాఁడునగు, సవితా దేవః=సవితృదేవుఁడు, అశ్వైః వహమానః=స్వకీయములైన యశ్వములచే రథమును వహింపఁజేయుచు, నర్యా(ణి) పురూణి=నరులకు హితములైన బహురత్నములను, హస్తే దధానః=యజమానుని కొసఁగుటకై హస్తమునందు ధరించుచున్నవాఁడై, ఆయాతు=వచ్చుఁగాక. సః=ఆ సవితృదేవుఁడు, భూమ=జగత్తునందలి బహుళ ప్రాణిజాతమును, నివేశయన్ చ=రాత్రియందు స్వ స్వ గృహమునందు స్థాపింపఁజేయుచును, ప్రసువన్ చ=పగటియందు స్వ స్వ వ్యాపారములందు ప్రేరణ చేయుచున్నవాఁడు నగుచును, వర్తతే=ఉంటున్నాఁడు.

తాత్పర్యము : తాత్పర్య మర్థమునందే వివరించఁబడినది.

2. మంత్రము : **అభీవృతం కృశనైర్విశ్వరూపమ్ ।హిరణ్యశమ్యం యజతో బృహన్తమ్ ।ఆస్థాద్రథగ్ం సవితా చిత్రభానుః।**

కృష్ణా రజాగ్ంసి తవిషీం దధానః, ఇతి ।

అర్థము : యజతః=యష్టవ్యుఁడును, చిత్రభానుః=బహువిధములైన రశ్మిలు కలవాఁడునగు, సవితా=ఆదిత్యుఁడు, కృశనైః=సువర్ణములతో, అభీవృతమ్=అంతట నలంకరించఁబడినదియు, విశ్వరూపమ్=అనేకములైన యాకారములతోఁ గూడినదియు, హిరణ్యశమ్యమ్=సువర్ణమయములైన శమ్యలతోఁ గూడినదియు, బృహన్తమ్=అతిప్రౌఢమునగు, రథమ్=రథమును, ఆస్థాత్=అధిరోహించెను. సః=అతఁడు, తవిషీమ్=స్వీయ బలమును, ప్రాప్య=పొంది, కృష్ణా(ని)=కృష్ణరూపములను, రజాంసి=రక్తరూపములను, దధానః=ధరించుచు, వర్తతే=ఉంటున్నాఁడు. శమ్య=బండి మొదలగువానియొక్క కాఁడియొక్క రంధ్రమునందు ఉంచునట్టి గసిక(కొనచెక్కినకొయ్య).

తాత్పర్యము : యజింపఁదగినవాఁడు, బహురశ్మి యుక్తుఁడునైన యీ యాదిత్యుఁడు సువర్ణాలంకృతమైన రథము నారోహించి, తన బలమును పొంది, ఒకప్పుడు కృష్ణరూపములను, మఱియొకప్పుడు రక్తరూపములను, ఇంకొకప్పుడు తెల్లని రూపములను ధరించి యుంటున్నాఁడు. 'కృష్ణా రజాంసి' అను పదములు

రూపాంతరములకు ఉపలక్షణము. రథము ఇంకను విశ్వరూపత్వాది గుణ విశిష్టము. ఇది పూర్వోక్త పురోడాశమునకు యాజ్య.

3. మంత్రము : **సవా నో దేవఃసవితా సవాయ ।ఆసావిష ద్వసుపతి ర్వసూని (1) ।విశ్రయమాణో అమతి మురూచీమ్।**

మర్తభోజనమధ రాసతే న, ఇతి ।

అర్థము : సవా సవితా దేవః=ఆ సవితృదేవుడే, వసుపతిః (భూత్వా)=ధనపతియై, ఉరూచీమ్=విస్తీర్ణమైన, అమతిమ్=మా మంద ప్రజ్ఞను, విశ్రయమాణః=విశేషముగ ప్రతిషేధించుచు, సవానః=మా యొక్క, సవాయ=కర్మానుష్ఠానమునకై, వసూని=ధనములను, ఆసావిషత్=సంపాదించెను. అథ=అనంతరము, మర్తభోజనమ్=మనుష్యులు భుజించుటకు యోగ్యమైన యన్నమును, నః=మాకొఱకు, రాసతే=ఇచ్చుచున్నాడు.

తాత్పర్యము : ఆ యాదిత్యదేవుడే ధనపతియై అధికమైన మా మందప్రజ్ఞను తొలగించుచు మా యొక్క కర్మానుష్ఠానమునకై ధనములను సంపాదించెను. అనంతరము మనుష్యులు భుజించుటకై యోగ్యమైన యన్నమును మా కొసగెను. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు పురోడాశమునకు పురోనువాక్య.

4. మంత్రము : **వి జనాఞ్ఛ్యావాఃశితిపాదో అఖ్యన్ ।రథగ్ం హిరణ్యప్రఉగం వహన్తుః ।శశ్వద్విశఃసవితుర్దైవ్యస్య ।**

ఉపస్థే విశ్వా భువనాని తస్థుః, ఇతి ।

అర్థము : శ్యావాః=శ్యామవర్ణములు కలవియు, శితిపాదాః=తెల్లని పాదములు కలవియు, హిరణ్యప్రఉగమ్=సువర్ణమయమైన నాచగటియేచడికోలయొక్క యగ్రములందు ఉండునట్టి కాచడి కలదగు, రథమ్=రథమును, వహన్తుః=వహించుచున్నవియునగు, సవితుః=సూర్యునియొక్క, అశ్వాః=గుఱ్ఱములు, జనాన్=జంతువులను (ప్రాణులను), వ్యఖ్యన్=విశేషముగ గుర్తింపచేసినవి. దైవ్యస్య=దేవతలకై హితుచడైన, సవితుః=సూర్యుని యొక్క, ఉపస్థే=ఉత్సంగమునందు, దిశః=ప్రాచ్యాది దిశలు, విశ్వాభువనాని=సర్వ లోకములు, శశ్వత్=నిరంతరము, తస్థుః=ఉంటున్నవి. (వర్తమానార్థే భూతకాలిక ప్రయోగము.)

తాత్పర్యము : శ్యామత్వాది గుణవిశిష్టములైన సూర్యుని గుఱ్ఱములు ప్రాణులను విశేషముగ గుర్తింపజేసినవి. సూర్యాశ్వములు పొవుచుండగా నాదిత్యుడు వెళ్లుచున్నాడని యందఱు తెలిసికొనుచున్నారని యర్థము. దేవతలకు హితుడైన సవితయొక్క యుత్సంగమునందు ప్రాచ్యాది దిక్కులు, సర్వలోకములును ఉంటున్నవి. సవిత్ర ప్రకాశ మధ్యమునం దుండుటయే తదవస్థానమని యర్థము. ఉత్సంగము=ఒడి. ఈషాగ్రములందలి కాడి ప్రఉగ మనచబడుచున్నది. 'సువర్ణమయః ప్రఉగః యస్య రథస్య సోఽయం రథః ప్రఉగః' అని సమాసార్థము. ఇది పూర్వోక్త పురోడాశమునకు యాజ్య.

5. మంత్రము : **వి సుపర్ణో అన్తరిక్షాణ్యఖ్యత్ । గభీరవేపా అసురః సునీథః । క్వేదానీగ్ం సూర్యః కశ్చికేత । కతమాం ద్యాగ్ం రశ్మిరస్యా ఽతతాన (2), ఇతి ।**

అర్థము : గభీరవేపాః=ఉదయాస్తమయ లక్షణమైన గంభీర కర్మకలవాఁడును, అసురః=ప్రాణప్రదుఁడును సునీథః=ప్రశస్తుఁడునగు, సుపర్ణః=పక్షి సదృశుఁడైన యాదిత్యుఁడు, అన్తరిక్షాణి=ఆకాశ ప్రదేశ విశేషములను, వ్యఖ్యత్=విశేషముగ ప్రకాశింపఁజేసెను. ఏవంభూతః సూర్యః=ఈ విధముగ నున్నట్టి యాదిత్యుఁడు, ఇదానీమ్=ఈ రాత్రియందు, క్వ=ఏ ప్రదేశమునందు, వర్తతే=ఉంటున్నాఁడు?, ఇత్యేవమ్=అని యీ విధముగ, కః=ఎవఁడు, చికేత?=తెలిసికొనెను?, అస్య=ఈ సూర్యునియొక్క, రశ్మిః=రశ్మి, కతమాం ద్యామ్=ఏ యాకాశభాగమును, ఆతతాన?=వ్యాపించెను?, ఇతి=అని, కో వా జానాతి=ఎవఁడైనను తెలిసికొనుచున్నాఁడా!

తాత్పర్యము : సూర్యుఁడాకాశగామి కనుకపక్షిసాదృశ్యము చెప్పఁబడినది. ఉదయాస్తమయ లక్షణమైన గభీరకర్మకలవాఁడును, ప్రాణప్రదుఁడును, ప్రశస్తుఁడును పక్షిసదృశుఁడునైన యాదిత్యుఁడు ఆకాశప్రదేశ విశేషములను విశేషముగ ప్రకాశింపఁజేసెను. ఇటువంటి యాదిత్యుఁ డీ రాత్రియందు ఏ ప్రదేశమునం దుండెనో?, ఈ యాదిత్యుని రశ్మియే యాకాశభాగమును వ్యాపించెనో? ఎవ్వఁడెఱుఁగును? రాత్రియందు సూర్యునియొక్కయు, నతని రశ్మియొక్కయు అవస్థాన దేశము బుద్ధిమంతులకుఁ గూడ దుర్విజ్ఞేయమని యర్థము. అసూన్=ప్రాణాన్, రాతి=దదాతీతి అసురః ప్రాణప్రదుఁడని వ్యుత్పత్త్యర్థము. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు హవిస్సునకు పురోనువాక్య.

6. మంత్రము : **భగం ధియం వాజయన్తః పురన్ధిమ్ । నరాశగ్ంసో గ్నాస్పతిర్నో అవ్యాత్ । ఆ ఽయే వామస్య సంగథే రయీణామ్ । ప్రియా దేవస్య సవితుః స్యామ, ఇతి ।**

అర్థము : భగమ్=సౌభాగ్యమును, ధియమ్=సత్కర్మవిషయమైన ప్రజ్ఞను, సవితుః ప్రసాదాత్=సూర్యుని యనుగ్రహమువలన, వాజయన్తః=పొందుచున్నవారమై, వర్తామహే=ఉంటున్నాము. నః=మాయొక్క, పురన్ధిమ్=బహువిషయ ప్రజ్ఞను, నరాశంసః=నరులచే శంసనీయుఁడును, గ్నాస్పతిః=ఛందస్సులకు పాలకుఁడునగు, అయమ్=ఈ సవితృదేవుఁడు, అవ్యాత్=రక్షించుఁగాక. ఆ=అంతటను, అయే=ప్రాప్తవ్యమైన, రయీణామ్=ధనములయొక్క, సంగథే=సంగమము, నిమిత్తభూతే సతి=నిమిత్త మగుచుండఁగా, వామస్య=అందఱికి భజనీయుఁడైవ, సవితుఃదేవస్య=సవితృదేవునకు, వయమ్=మేము, ప్రియాః=ఇష్టులము, స్యామ=అగుదుము గాక.

తాత్పర్యము : మేము సౌభాగ్యమును, సత్కర్మవిషయ ప్రజ్ఞను సవితృదేవుని యనుగ్రహమువలన పొందినవారమై యుంటున్నాము. మా యీ ప్రజ్ఞను ఈ సూర్యదేవుఁడు రక్షించుఁగాక. ఇతఁడు నరులచే కొనియాడఁదగినవాఁడు. ఛందస్సులకు పాలయిత కూడ. (‘ఛన్దాగ్ంసి వై గ్నాఃʼ అను శ్రుతి గ్నాశబ్దమునకు

ఛందోవాచకమును చెప్పినది.) అంతటను ధనముల సంగమము కారణముగా మేము అందరికి భజనీయుడైన సవితృదేవున కిష్టుల మగుదుము గాక. ఇది పూర్వోక్త హవిస్సునకు యాజ్య.

7. మంత్రము : **ఆ నో విశ్వే అస్రాం గమన్తు దేవాః । మిత్రో అర్యమా వరుణః సజోషాః । భువన్యథా నో విశ్వే వృధాసః ।**

కరన్త్సుషాహా విథురం న శవసః, ఇతి ।

అర్థము : విశ్వే దేవాః=సర్వదేవతలు, నః=మమ్ము, వృధాసః=వృద్ధి నొందించుచున్నవారై, యథా=ఏ విధముగ, భువన్=అగుచున్నారో, శవమ్=మా బలమును, సుషహా=ఇతరు నభిభవించుటకై, విథురం న=చలితము కానిదిగ, యథా కరన్=ఏ విధముగఁ జేయుచున్నారో, తథా=ఆ విధముగ, మిత్రః=మిత్రదేవుఁడు, అర్యమా=అర్యముఁడు, వరుణః=వరుణుఁడును మున్నగు, సజోషాః=సమాన ప్రీతి కల, విశ్వే దేవాః=సర్వదేవతలు, అస్రాఃమ్=అభిముఖముగ కర్త లగుచు, నః=మమ్ముఁగూర్చి, ఆగమన్తు=వత్తురు గాక.

తాత్పర్యము : సర్వదేవతలు మమ్ము వృద్ధి నొందించు విధముగను, మా బలము శత్రువులను పరిభవించుటకై చలింపనట్లు చేయువిధముగను, మిత్ర వరుణార్యమాది సర్వదేవతలు సమాన ప్రీతి కలవారై యాభిముఖ్యముగ కర్త లగుచు మమ్ము నుద్దేశించి వత్తురు గాక. ఇది 'వైశ్వదేవం బహురూప మాలభేతాన్నకామః' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమునందు వపకు పురోనువాక్య.

8. మంత్రము : **శం నో దేవా విశ్వదేవా భవన్తు । శగ్ం సరస్వతీ సహ ధీభిరస్తు (3) । శమభిషాచః శము రాతిషాచః ।**

శం నో దివ్యాః పార్థివాః శం నో అప్యాః, ఇతి ।

అర్థము : విశ్వదేవాః దేవాః=విశ్వేదేవ దేవతలు, నః=మాకు, శమ్=సుఖహేతువులు, భవన్తు=అగుదురు గాక. సరస్వతీ=సరస్వతిదేవి, ధీభిః సహ=బుద్ధ్యభిమాని దేవతలతోఁగూడ, నః, శమ్, అస్తు. అభిషాచః=బాంధవులు, నః, శమ్, భవన్తు. రాతిషాచఃఉ=మిత్రునిద్వారా సంబంధము కల పురుషులు కూడ, నః, శమ్, భవన్తు. దివ్యాః=దివియందుండువారును, పార్థివాః=పృథివియందుండువారును, అప్యాః=అంతరిక్షమునందుండువారునునగు, దేవతలు, నః, శమ్, భవన్తు.

తాత్పర్యము : విశ్వదేవ శబ్దము వసు రుద్రాది శబ్దములవలె గణవిశేష వాచకము. అనఁగా విశ్వ (శ్వే) దేవ నామకులైన దేవతలు, మాకు సుఖహేతువు లగుదురు గాక. సరస్వతిదేవి బుద్ధ్యభిమాని దేవతలతోఁ గూడ మాకు సుఖహేతు వగుఁగాక. బాంధవులు, మిత్రుని ద్వారా సంబంధము కల పురుషులును, పృథివ్యంతరిక్షద్యులోకములందుఁ గల దేవతలును మాకు సుఖహేతువు లగుదురు గాక. అప్యాఃఅన్తరిక్షమ్. తత్ర భవాఃఅప్యాఃయాఃదేవా దివ్యేకాదశస్థ' అను శ్రుతియందు పఠించఁబడిన లోకత్రయ వర్తులగు దేవతలు సుఖహేతువు లగుదురు గాక యని యర్థము. ఇది పూర్వోక్త వపకు యాజ్య.

9. మంత్రము : **యే సవితుః సత్యసవస్య విశ్వే । మిత్రస్య వ్రతే వరుణస్య దేవాః । తే సౌభగం వీరవద్గోమదప్నః ।**

దధాతన ద్రవిణం చిత్రమస్మే, ఇతి ।

అర్థము : యే విశ్వే దేవాః=ఏ విశ్వేదేవదేవతలు, సత్యసవస్య=సత్యప్రేరణ కలిగిన, సవితుః=సవితృదేవునకు, మిత్రస్య=మిత్రుదేవునకు, వరుణస్య=వరుణదేవునకును సంబంధించిన, వ్రతే=కర్మయందు, సమాగతాః=వచ్చిరో, తే=ఆ సర్వదేవతలైన, యూయమ్=మీరు, వీరవత్=వీరులైన బహుపుత్రులు కలదియు, గోమత్=గోవులతోc గూడినదియునగు, సౌభగమ్=సౌభాగ్యమును, అప్నఃకర్మవిశేషమును, చిత్రమ్=మణిముక్తాది భేదముచే బహువిధమైన, ద్రవిణమ్=ధనమును, అస్మే=మాయందు, దధాతన=సంపాదించుcడు.

తాత్పర్యము : ఓ విశ్వేదేవ దేవతలారా! సత్యమైన ప్రేరణ కలిగిన సవితృదేవునియొక్కయు, మిత్ర వరుణ దేవతలయొక్కయు కర్మయందు వచ్చిన మీరందఱు వీరవంతము, గోమంతమునైన సౌభాగ్యమును, కర్మవిశేషమును, మణిముక్తాది రూపమైన ధనమును మాకై సంపాదించుcడు. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు పురోడాశమునకు పురోనువాక్య.

10. మంత్రము : **అగ్నే యూహి దూత్యం వారిషేణ్యః। దేవాగ్ం అచ్ఛా బ్రహ్మకృతా గణేన సరస్వతీం మరుతో అశ్వినా కపః।**

యక్షి దేవాన్రత్నధేయాయ విశ్వాన్ (4), ఇతి।

అర్థము : హే అగ్నే!=ఓ యగ్నీ!, బ్రహ్మకృతా (కృతేన)=ప్రౌఢమైన యీ కర్మను చేయునట్టి, గణేన=వైశ్వదేవ గణముతోc గూడ, సరస్వతీమ్=సరస్వతిదేవిని, మరుతఃమరుద్దేవతలను, అశ్వినా (అశ్వినౌ)=అశ్వినీ దేవతలను, అపఃఅబ్దేవతలను, అచ్ఛా=అభిలక్షించి, దూత్యం యాహి=దూతకర్మను చేయుము. వారిషేణ్యఃకార్యవిఘాతముచే మమ్మాహింసింపకుము. రత్నధేయాయ=రత్నసంపాదనమునకై, విశ్వాన్ దేవాన్=సర్వదేవతలను, యక్షి=పూజించుము.

తాత్పర్యము : ఓ యగ్నీ! విశ్వేదేవ దేవతలను, సరస్వత్యాది దేవతలను ఉద్దేశించి దూతకర్మను చేయుము. కార్యవిఘాతముచే మమ్మాహింసింపకుము. రత్నసంపాదనమునకై సర్వదేవతలను పూజించుము. ఇది పూర్వోక్తపురోడాశమునకు యాజ్య.

11. మంత్రము : **ద్యౌఃపితఃపృథివి మాతరద్రుక్। అగ్నే భ్రాత ర్వసవో మృడతా నఃవిశ్వ ఆదిత్యా అదితే సజోషాః।**

అస్మభ్యగ్ం శర్మ బహులం వియన్త, ఇతి।

అర్థము : ద్యౌఃద్యులోక స్వరూపుcడవైన, హే పితఃఓ తండ్రీ!, త్వమ్=నీవు, అద్రుక్=ద్రోహ రహితుcడవు. పృథివి!=పృథివీ రూపవైన, హే మాతఃఓ తల్లీ, త్వమపి=నీవు కూడ, అద్రుక్=ద్రోహ రహితవు. హే అగ్నే భ్రాతఃభ్రాతవైన యో యగ్నీ!, త్వమపి=నీవు కూడ, అద్రుక్=ద్రోహ రహితుcడవు. హే వసవఃఓ వసువులారా!, యూయమపి=మీరు కూడ, అద్రుహఃద్రోహ రహితులు. తే యూయమ్=అటువంటి మీరు, నఃమమ్మ, మృడతా (త)=సుఖపెట్టుcడు. హే విశ్వేదేవాఃఓ విశ్వేదేవ దేవతలారా!, హే ఆదిత్యాఃఓ

యాదిత్యులారా!, హే అదితే!=ఓ యదితిదేవీ!, యూయమ్=మీరు, సజోషాః=సమానప్రీతి కలవారై, అస్మభ్యమ్=మాకొఱకు, బహులమ్=అధికమైన, శర్మ=సుఖమును, వియన్త=విశేషముగ నొసఁగుఁడు.

తాత్పర్యము : పృథివీ ద్యులోకముల రూపులైన యో తల్లిదండ్రులారా! భ్రాతృరూపుఁడవైన యో యగ్నీ!, ఓ వసువులారా! మీరు మమ్ము సుఖపెట్టుఁడు. ఓ విశ్వేదేవాది దేవతలారా! మీరు మాకు బహుళమైన సుఖము నొసఁగుఁడు. ఇది పూర్వోక్తపశుసూక్తమునందు హవిస్సునకు పురోనువాక్య.

12. మంత్రము : విశ్వే దేవాः శ్రుణుతేమగ్ం హవం మే । యే అన్తరిక్షే య ఉప ద్యవిష్ఠ । యే అగ్నిజిహ్వ ఉత వా యజత్రాः । ఆసద్యాస్మిన్బర్హిషి మాదయధ్వమ్, ఇతి ।

అర్థము : హే విశ్వే దేవాः!=ఓ విశ్వేదేవ దేవతలారా!, మే=నాయొక్క, ఇమం హవమ్=ఈ యాహ్వానమును, శ్రుణుత=వినుఁడు. యే యూయమ్=ఏ మీరు, అన్తరిక్షే=అంతరిక్షమందు, స్థ=ఉంటున్నారో, యే=ఏ మీరు, ఉప=సమీపమైన పృథివియందు, స్థ=ఉంటున్నారో, యే=ఏ మీరు, ద్యవి=ద్యులోకమందు, స్థ=ఉంటున్నారో, యే=ఏ మీరు, అగ్నిజిహ్వాः=అగ్నిద్వారా హవిస్సును స్వీకరించువారో, ఉత వా=లేదా యజత్రాः=ఇతరులు కూడ యష్టవ్యులో, తే సర్వే=వారందఱు, అస్మిన్ బర్హిషి=ఈ యాగమునందు, ఆసద్య=కూర్చుండి, మాదయధ్వమ్=హృష్టులు కండు, మఱియు మమ్ముఁ గూడ సంతోషపఱుచుఁడు.

తాత్పర్యము : ఓ విశ్వేదేవ దేవతలారా! నా యీ యాహ్వానమును వినుఁడు. అంతరిక్షాదులందు ఉంటున్న మీరందఱు వచ్చి యీ యజ్ఞమునందు కూర్చుండి మీరు సంతుష్టులై మమ్ము సంతోషపఱుచుఁడు. ఇది పూర్వోక్తహవిస్సునకు యాజ్య.

13. మంత్రము : ఆ వాం మిత్రావరుణా హవ్యజుష్టిమ్ । నమసా దేవావవసా కవవృత్యామ్ (5) । అస్మాకం బ్రహ్మ పృతనాసు సహ్యా అస్మాకమ్ । వృష్టిర్ద్యావ్యా సుపారా, ఇతి ।

అర్థము : హే మిత్రావరుణౌ దేవౌ!=ఓ మిత్రావరుణ దేవతలారా!, అవసా=నిమిత్తమైన అస్మద్రక్షణముచేత, వామ్=మీయొక్క, హవ్యజుష్టిమ్=హవిఃప్రీతిని, నమసా=నమస్కారముతోఁగూడ, ఆవవృత్యామ్=మాటిమాటికి ఆవృత్తిని చేయుదును. అస్మాకమ్=మాకు, పృతనాసు=పరకీయ సేనలు, ప్రాప్తాసు=ప్రాప్తము లగుచుండఁగా, బ్రహ్మ=మీ రుపదేశించిన మంత్రజాతము, (పరకీయ సేనాः=పరకీయ సేనలను,) సహ్యాः=అభిభవించుఁగాక. (కించ=మఱియు, భవత్ప్రసాదాత్=మీ యనుగ్రహమువలన,) దివ్యా=దివియందు పుట్టిన, వృష్టిः=వర్షము, సుపారా=సుష్ఠగ ఫలమును పొందించునదియై, భవతు=అగుఁగాక.

తాత్పర్యము : ఓ మిత్రావరుణ దేవతలారా! మమ్ము రక్షించుటను నిమిత్తముగఁ జేసికొని, మీకు హవిఃప్రీతిని నమస్కార సహితముగ మాటిమాటికి కలుగునట్లు చేయుదును. ఈ కారణమువలన మీ యనుగ్రహమువలన పరకీయ సేనలు ప్రాప్తము లగునప్పుడు మీ రుపదేశించిన మంత్రజాతము పరకీయ సేన నభిభవించుఁగాక. మఱియు మీ

యనుగ్రహమువలన దివ్యవృష్టిసుష్మగఫలమును పొందించునదగుఁగాక. ఇది 'మైత్రావరుణీం ద్విరూపామాలభేత' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమునందు వపకు పురోనువాక్య.

14. మంత్రము :యువం వస్త్రాణి పీవసా వసాథే । యువోరచ్ఛిద్రా మన్తవో హ సర్గాః । అవాతిరత మనృతాని విశ్వా ।

ఋతేన మిత్రావరుణా సచేథే, ఇతి ।

అర్థము : హే మిత్రావరుణౌ!=ఓ మిత్రావరుణులారా!, పీవసా=అతిస్థూలులైన, యువమ్=మీ రుభయులు, వస్త్రాణి=వస్త్రములను, వసాథే=ఆచ్ఛాదించుకొనుచున్నారు. యువోః=మీయొక్క, మన్తవః=మనన రూపములైన యనుగ్రహ విశేషములు, సర్గాః=మీచే సృష్టించఁబడినవియు, అచ్ఛిద్రాః=అచ్ఛిన్నములునై, (భవదనుగ్రహాత్=మీ యనుగ్రహమువలన, అస్మాసు=మాయందు, వర్తన్తే=ఉంటున్నవి.) విశ్వా(ని) అనృతాని=సమస్తములైన మా యపరాధరూపములైన యసత్యములను, అవాతిరతమ్=మీరు నశింపఁజేసిరి. హే మిత్రావరుణౌ!=ఓ మిత్రావరుణులారా!, ఋతేన=సత్యమైన శాస్త్రీయ మార్గముతో, సచేథే=మమ్ము కలుపుఁడు.

తాత్పర్యము : ఓ మిత్రావరుణులారా! అతిస్థూలులైన మీ రుభయులు వస్త్రముల నాచ్ఛాదించుకొనిరి. మీయొక్క మనన రూపములైన యనుగ్రహ విశేషములు మీచే సృష్టించఁబడినవియు, అచ్ఛిన్నములునై నిరంతరము మీ యనుగ్రహమువలన మాయందు ఉంటున్నవి. సమస్తములైన యపరాధములైన మా యసత్యములను మీరు విశేషముగ నశింపఁజేసిరి. ఓ మిత్రావరుణులారా! సత్యమైన శాస్త్రీయ మార్గముతో మమ్ము కలుపుఁడు. ఇది పూర్వోక్త వపకు యాజ్య.

15. మంత్రము :తత్సు వాం మిత్రావరుణా మహిత్వమ్ । ఈర్మా తస్థుషీరహభిర్దుద్రుహే । విశ్వాః పిన్వథ స్వసరస్య ధేనాః । అనువామేకః పవిరావవర్తి (6), ఇతి ।

అర్థము : హే మిత్రావరుణౌ!=ఓ మిత్రావరుణదేవతలారా!, 'ఈర్మా=గమన శీలుఁడైన యాదిత్యునియందు, తస్థుషీః=రశ్మిద్వారా అవస్థితములైన ఉదకములను, అహభిః=సర్వాహస్సులందు, యువామ్=మీరు, దుద్రుహే=దోహనము చేసిరి' ఇతి=అనెడి, వామ్=మీయొక్క, తత్ మహిత్వమ్=ఆ మాహాత్మ్యము, సువర్తతే=అత్యంతము సుష్మగనుంటున్నది. స్వసరస్య=స్వయముగ సర్వదా సంచరించుచున్న యాదిత్యుని యొక్క, (వృష్టిజలేన=వర్షపు నీటిచే,) ధేనాః=పోషణీయులైన, విశ్వాః=సర్వప్రజలను, పిన్వథ (ప్రీణయథః)=సంతోషపఱచుచున్నారు. అను=వృష్టికాలానంతరమే, వామ్=మీ యుభయులలో, ఏకః మిత్రః=ఒకఁడైన యాదిత్యుఁడు, పవిః=(తన యాతపముచే బురదతోఁ గూడిన భూమికి) శోషకుఁ డగుచు, ఆవవర్తి=మాటిమాటికి ఆవర్తనము (మరలుట)చేయుచున్నాఁడు.

తాత్పర్యము : (మిత్ర దేవుఁడనగా సూర్యుఁడు.) ఓ మిత్రావరుణులారా! ఆదిత్యమండలమునందు రశ్మిద్వారా జలమును సంగ్రహించుట, సంగ్రహించఁబడిన జలమును మరల వర్షించుట అనునట్టి యీ యుభయము ఆశ్చర్య

రూపమైన భవదీయ మాహాత్మ్యము. స్వయముగ సర్వదా పోవుచున్న సూర్యునియొక్క వర్షజలముచే పోషణీయులైన సర్వప్రజలను సంతోషపఱుచుచున్నారు. వృష్టికాలానంతరమే మీ యుభయులలో నొకఁడైన మిత్రదేవుఁడు (సూర్యుఁడు) తన యాతపముచే బురదతోఁ గూడియున్న భూమిని శోషింపఁజేయుచున్నాఁడు. ఇది పూర్వోక్త పశువుయొక్క సూక్తమునందు పురోడాశమునకు పురోనువాక్య.

16. మంత్రము :**యద్బగ్ంహిష్ఠం నాతివిదే సుదానూ । అచ్ఛిద్రగ్ం శర్మ భువనస్య గోపా । తతో నో మిత్రావరుణావవీష్టమ్।**

సిషాసన్తో జీగివాగ్ంసః స్యామ, ఇతి ।

అర్థము : భువనస్య=లోకమునకు, గోపా (గోపౌ)=రక్షకులును, సుదానూ=శోభన ఫలము నొసఁగువారునునగు, హే మిత్రావరుణౌ!=ఓ మిత్రావరుణులారా!, యత్=ఏ కారణమువలన, బంహిష్ఠమ్=అత్యంత బహుళమును, అచ్ఛిద్రమ్=వినాశరహితమునగు, శర్మ=సుఖము, నాతివిదే=మీ యనుగ్రహము లేకుండ వూచే నత్యంతము లభ్యము కానిదో, తతః=ఆ కారణమువలన, హే మిత్రావరుణౌ!=ఓ మిత్రావరుణులారా!, నః=మమ్ము, అవీష్టమ్=రక్షించిరి. సిషాసన్తః=మీరొసఁగిన ఫలమును పొందుట కిచ్ఛయించుచున్న, వయమ్=మేము, జీగివాంసః=జయించుటకై పొందినవారలము, స్యామ=అగుదుము గాక.

తాత్పర్యము : ఓ మిత్రావరుణులారా! మీరు లోకరక్షకులు. శోభన ఫలదాతలు కూడ. అటువంటి మీయొక్క యనుగ్రహము లేకుండ అత్యంత బహులము, వినాశరహితమునైన సుఖము మాకు లభ్యము కాదు. కావున మీరు మమ్ము రక్షించినవారైరి. మీ రొసఁగిన ఫలమును పొందుటకై యిచ్ఛయించుచున్నమేము జయించుటకై పొందినవారల మగుదుము గాక.

17. మంత్రము :**ఆ నో మిత్రావరుణా హవ్యదాతిమ్ । ఘృతైర్గవ్యూతి ముక్షత మిడాభిః । ప్రతివామత్ర వరమా జనాయ।**

పృణీతముద్రో దివ్యస్య చారోః, ఇతి ।

అర్థము : హే మిత్రావరుణౌ!=ఓ మిత్రావరుణులారా!, యువామ్=మీరు, హవ్యదాతిమ్=హవిర్దాన హేతువైన, నః=మాయొక్క, గవ్యూతిమ్=గో సమూహమును, ఇడాభిః=తృణాది భక్ష్య విశేషములతోఁ గూడ, ఘృతైః=తజ్జనితములైన ఘృతములచే, ఆ=అంతటను, ఉక్షతమ్=తడుపుఁడు. హే మిత్రావరుణౌ!=ఓ మిత్రావరుణులారా!, వామ్ (యువామ్)=మీరు, అత్ర=ఈ ప్రదేశమందు, జనాయ=సర్వజనోపకారమునకై, దివ్యస్య=దివియందు పుట్టినదియు, చారోః=సమీచీనమైనదియునగు, ఉద్గః=ఉదకముయొక్క, వరమ్=శ్రేష్ఠమైన సారమును, ప్రతిపృణీతమ్=ప్రతిక్షేత్రమును పూరించుఁడు.

తాత్పర్యము : ఓ మిత్రావరుణులారా! హవిర్దానహేతువైన మా గోసమూహమును తృణాది భక్ష్య విశేషములతోఁ గూడ నేతిచే తడుపుఁడు. బహువిధ గోమాతద్వారా ఘృత సంపూర్తిని చేయుఁడని యర్థము. ఓ మిత్రావరుణులారా! మీరు ఈ ప్రదేశమునందు సర్వజనోపకారమునకై దివ్యమును, సమీచీనమునగు

నుదకముయొక్క సారమును ప్రతిక్షేత్రమునందు పూరించుఁడు. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు హవిస్సునకు పురోనువాక్య.

18. మంత్రము :**ప్ర బాహవా సిసృతం జీవసే నః । ఆ నో గవ్యూతి ముక్షతం ఘృతేన (7) । ఆ నో జనే శ్రవయతం యువానా । శ్రుతం మే మిత్రావరుణా హవేమా, ఇతి ।**

అర్థము : హే మిత్రావరుణౌ!=ఓ మిత్రావరుణులారా!, నః=మాయొక్క, జీవసే=జీవనముకొఱకు, బాహవా=మీ బాహువులను, ప్రసిసృతమ్=చాఁచుఁడు. (చాచి రక్షించుఁడని యర్థము.) నః=మాయొక్క, గవ్యూతిమ్=గోసమూహమును, ఆ=అంతటను, ఉక్షతమ్(నేతితో)తడుపుఁడు. యువానా=నిత్యతరుణులైన లేదా - పరస్పరము కలసియుండువారైన మీరు, నః=మమ్ము, జనే=జనమునందు, శ్రవయతమ్=ప్రఖ్యాపన చేయుఁడు. హే మిత్రావరుణౌ!=ఓ మిత్రావరుణులారా!, మే=నాయొక్క, ఇమా హవా=ఈ యాహ్వానమును, శ్రుతమ్(శ్రుణుతమ్)=వినుఁడు.

తాత్పర్యము : ఓ మిత్రావరుణులారా! మా జీవనమునకై మీ బాహువులను చాచి రక్షించుఁడు. మా గోసమూహము నంతటను నేతితో తడుపుఁడు. గోసమూహముద్వారా ఘృత సంపూర్తినిఁ జేయుఁడని యర్థము. నిత్యతరుణులు లేదా - పరస్పరము కలసియుండువారైన మీరు మమ్ము జనమధ్యమందు ప్రఖ్యాపనచేయుఁడు. ఓ మిత్రావరుణులారా! నా యీ యాహ్వానమును వినుఁడు. ఇది పూర్వోక్త హవిస్సునకు యాజ్య.

19. మంత్రము :**ఇమా రుద్రాయ స్థిరధన్వనే గిరః । క్షిప్రేషవే దేవాయ స్వధామ్నే । అషాఢాయ సహమానాయ మీఢుషే। తిగ్మాయుధాయ భరతా శ్రుణోతన, ఇతి ।**

అర్థము : హే ఋత్విజః!=ఓ ఋత్విజులారా!, లేదా - హే పుత్రపౌత్రాః!=ఓ పుత్రపౌత్రులారా!, స్థిరధన్వనే=దృఢమైన ధనువు కలవాఁడును, క్షిప్రేషవే=శీఘ్రగాములైన బాణములు కలవాఁడును, దేవాయ=ద్యోతమానుఁడును, స్వధామ్నే=స్వకీయ స్థానయుక్తుఁడును, లేదా -స్వధా శబ్దవాచ్యమైన అన్నము కలవాఁడును, అషాఢాయ=ఇతరులచే పరాభవింపఁబడ నశక్యుఁడును, సహమానాయ=పరుల నభిభవింపఁజేయ సమర్థుఁడును, మీఢుషే=వృష్టి ప్రదిసేచన సమర్థుఁడును, తిగ్మాయుధాయ=తీక్ష్ణములైన యాయుధములు కలవాడునగు, రుద్రాయ=రుద్రదేవునికొఱకు, ఇమాః గిరః=ఈ వేదోక్తములైన స్తుతిరూప వాక్కులను, భరత=సంపాదించుఁడు,' ఇతి=అనునట్టి, మదీయం వాక్యమ్=నా వాక్కును, శ్రుణోతన=వినుఁడు.

తాత్పర్యము : ఓ ఋత్విజులారా! ఓ పుత్ర పౌత్రాదులారా! మీరు స్థిరధన్వత్వాది గుణ విశిష్టుఁడైన రుద్రదేవునికొఱకు ఈ వేదోక్త స్తుతిరూప వాక్కులను సంపాదించుఁడు అనునట్టి యీ వాక్యమును వినుఁడు. ఆ రుద్రదేవుని వేదోక్తములైన స్తోత్రములచే స్తుతించుఁడని యర్థము. ఇది 'రౌద్రీగ్ం రోహిణీ మాలభేత' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమునందు వపకు పురోనువాక్య.

20. మంత్రము :**త్వా దత్తేభీ రుద్ర శంతమేభిః । శతగ్ం హిమా అశీయ భేషజేభిః । వ్యస్మద్ద్వేషో వితరం వ్యగ్ంహః ।**

వ్యమీవాగ్ం శ్చాతయస్వా విషూచీః (8), ఇతి ।

అర్థము : హే రుద్ర!=ఓ రుద్రదేవా!, త్వా దత్తేభిః=నీచే మాకొఱకీయఁబడినవియు, శంతమేభిః=సుఖతమములునగు, భేషజేభిః=ఔషధములచే, శతం హిమాః=శతసంఖ్యాకములైన సంవత్సరములను, అశీయ=పొందుదును గాక. ద్వేషః=ద్వేషించునట్టి శత్రువులను, అస్మత్=మానుండి, విచాతయస్వ=వియుక్తులను జేయుము. వితరమ్=అతిశయముగ వియోగమును జేయుము. అంహాః=పాపమును, విచాతయస్వ=వియుక్తము చేయుము. అమీవాన్=రోగములను, విషూచీః=వివిధ గతులు కలవానినిగాఁ జేసి విచాతయస్వ= వియుక్తములనుగాఁ జేయుము.

తాత్పర్యము : ఓ రుద్రదేవా! నీవు మా కొసఁగిన యౌషధములచే మేము శతసంవత్సరములను పొందుదుము గాక. ఆ యౌషధములు సుఖతమములు. మమ్ము ద్వేషించునట్టి శత్రువులను, పాపమును, రోగములను మానుండి అత్యంత వియుక్తములనుగాఁ జేయుము. ఇది పూర్వోక్తమైన వపకు యాజ్య.

21. మంత్రము :**అర్హన్బిభర్షి మా నస్తోకే, ఇతి ।**

వివరణము: పూర్వోక్తపశుసూక్తమునందు పురోడాశమునకు యాజ్యాపురోనువాక్యల ప్రతీకము లిచటఁ జూపఁబడినవి. 'అర్హన్బిభర్షి సాయకాని ధన్వా' అనునది పురోనువాక్య. అది ప్రవర్గ్య మంత్రకాండమునందు వ్యాఖ్యానించఁబడినది. 'మా నస్తోకే తనయే' అనునది యాజ్య. అది 'త్వమగ్నే బృహద్వయః' అను అనువాకమునందు వ్యాఖ్యాతము.

22 మంత్రము : **ఆ తే పితర్మరుతాగ్ం సుమ్నమేతు । మా నః సూర్యస్య సందృశో యుయోథాః । అభి నో వీరో అర్వతి క్షమేత । ప్రజాయేమహి రుద్ర ప్రజాభిః, ఇతి ।**

అర్థము : హే మరుతాం పితః రుద్ర!=మరుత్తులకు పాలకుఁడవైన యో రుద్రదేవా!, తే=నీయొక్క, సుమ్నమ్=సుఖము (నీచే సంపాదించఁబడిన సుఖము), ఆ=అంతటను, నః=మమ్ము, ఏతు=పొందుఁగాక. కించ=మఱియు, నః=మమ్ము, సూర్యస్య సందృశః=సూర్యసంబంధియైన దర్శనమునుండి, మా యుయోథాః= వేఱుచేయకుము. నః=మాయొక్క, వీరః=పుత్రుఁడు, అర్వతి=అశ్వపృష్ఠమునందు, అభిక్షమేత= సర్వప్రకారములచేతను సమర్థుఁ డగుఁగాక. హే రుద్ర!=ఓ రుద్రదేవా!, త్వత్ప్రసాదాత్=నీ యనుగ్రహమువలన, వయమ్=మేము, ప్రజాభిః ప్రజాయేమహి=ప్రజలతో జనింతుము (బహుప్రజల నుత్పాదింపఁజేయుదుము) గాక.

తాత్పర్యము : మరుత్తులకు పాలకుఁడవైన యో రుద్రదేవా! నీవు సంపాదించిన సుఖము మమ్ము పొందుఁగాక. మఱియు నీవు మమ్ము సూర్యసంబంధి దర్శనమునుండి వియుక్తులను చేయకుము. సూర్యానుగృహీతమైన చక్షుష్పాటవము మాకు సర్వదా ఉండుఁగాక యని యర్థము. మా వీర కుమారుఁ డశ్వపృష్ఠమునందు సర్వవిధవములచే సమర్థుఁ డగుఁగాక. ఓ రుద్రదేవా! నీ యనుగ్రహమువలన బహు ప్రజల నుత్పాదింపఁజేయుదుము గాక. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు హవిస్సునకు పురోనువాక్య.

23. మంత్రము :**ఏవా బభ్రో వృషభ చేకితాన । యథా దేవ న హృణీషే న హగ్ంసి । హవనశ్రూర్నో రుద్రేహబోధి ।**

బృహద్వదేమ విదథే సువీరాः, ఇతి ।

అర్థము : బభ్రో!=పింగళవర్ణుడవును, వృషభ!=కోరికలను వర్షించువాడవును, చేకితాన!=సర్వజ్ఞుడవునగు, హే దేవ!=ఓ రుద్రదేవా!, త్వం యథా నహృణీషే=ఏ విధముగ నీవు కోపించవో, యథా నహంసి=ఏ విధముగ మారణము చేయవో, ఏవా=ఈ విధముగానే, త్వామ్=నిన్ను, ఆహ్వాయామి=ఆహ్వానించుచున్నాను. హే రుద్ర!=ఓ రుద్రదేవా!, త్వమ్=నీవు, హవనశ్రూः=ఆహ్వానమును వినుచున్నవాడవగుచు, ఇహ=ఈ కర్మయందు, నः=మమ్ము, బోధి=తెలిసికొనుము. (మా యాహ్వానమును తెలిసికొనుము). వయమ్=మేము, సువీరాः=శోభనాపత్య యుక్తులమై, విదథే=యజ్ఞమునందు, బృహత్=ప్రౌఢమైన స్తోత్రమును, వదేమ=పఠింతుము.

తాత్పర్యము : ఓ రుద్రదేవా! నీవు పింగళవర్ణుడవు. కామవర్షకుడవు. సర్వజ్ఞుడవు. అట్టి నీవు కోపించనివిధముగాను, మారణము చేయనివిధముగను ఉండునట్లు నిన్ను ఆహ్వానించుచున్నాను. ఓ రుద్రదేవా! ఆహ్వానమును వినుచున్నవాడ వగుచు ఈ కర్మయందు మా యాహ్వానమును తెలిసికొనుము. మేము శోభనాపత్య యుక్తులమై యజ్ఞమునందు ప్రౌఢమైన స్తోత్రమును పఠింతుము (పఠించుచున్నాము). ఇది పూర్వోక్త హవిస్సునకు యాజ్య.

24. మంత్రము :**పరి ణో రుద్రస్య హేతిः స్తుహి శ్రుతమ్ । మీఢుష్టమార్హన్బిభర్షి । త్వమగ్నే రుద్ర ఆ వో రాజానమ్ (9), ఇతి ।**

వసూని తతానాస్తు విశ్వాన్వవృత్యాం వవర్తి ఘృతేన విహూచీः శ్రుతం ద్యే చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే అష్టమ ప్రపాఠకే షష్ఠోऽనువాకः ॥౬॥

వివరణము: పూర్వోక్త రౌద్ర పశువునందే వికల్పితమైన సూక్తమునందు ఆఱు ఋక్కుల ప్రతీకము లిచట జూపబడినవి. 'పరి ణో రుద్రస్య హేతిర్వ్రణక్తు' అనునది వపకు పురోనువాక్య. 'స్తుహి శ్రుతం గర్తసదం యువానమ్' అనునది యాజ్య. 'మీఢుష్టమ శివతమ' అనునది పురోడాశమునకు పురోనువాక్య. ఈ మూడు ఋక్కులు రుద్రాధ్యాయమునందు వ్యాఖ్యానించబడినవి. 'అర్హన్బిభర్షి' అనునది పురోడాశమునకు యాజ్య. అది ప్రవర్గ్యమంత్రములందు వ్యాఖ్యానింపబడును. 'త్వమగ్నే రుద్రో అసురः' అనునది హవిస్సునకు పురోనువాక్య. 'ఆ నో రాజానమధ్వరస్య' అనునది యాజ్య. ఈ యుభయము ''త్వమగ్నే రుద్ర'అనుననువాకమునందు వ్యాఖ్యానించబడినది.

షష్ఠానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే అష్టమప్రపాఠకే
సప్తమో ఽనువాకః

1. మంత్రము : **సూర్యో దేవీముషసగ్ం రోచమానా మర్యో న యోషా మభ్యేతి పశ్చాత్ । యత్రా నరో దేవయన్తో యుగాని । వితన్వతే ప్రతి భద్రాయ భద్రమ్, ఇతి ।**

అవతారిక: షష్ఠానువాకమునందు సావిత్రాది పశువుల సూక్తములు చెప్పఁబడినవి. ఈ సప్తమానువాకమునందు సౌర్యాది పశువుల సూక్తములు చెప్పఁబడినవి. అందు 'యో బ్రహ్మవర్చసకామః స్యాత్తస్మా ఏతాగ్ం సౌరీం శ్వేతాం వశామాలభేత' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమునందు వపకు ఇది పురోనువాక్య.

అర్థము : యత్రా=ఏ యుషోదేవి, (ప్రవృత్తాయామ్=ప్రవర్తించుచుండఁగా,) నరః=మనుష్యులు, (యజమానులు), దేవయన్తః=తమకై దేవతల నిచ్ఛయించుచున్నవారై, యుగాని=దంపతిరూప యుగ్మలై, భద్రాయ=కల్యాణముకొఱకు, భద్రమ్=మంగళకరమైన కర్మను, వితన్వతే=అనుష్ఠించుచున్నారో, సూర్యః=సూర్యుఁడు, రోచమానామ్=దీపించుచున్న, ఉషసం దేవీమ్=ఉషో నామక దేవిని, మర్యః= మానవుఁడు, యోషాం న=స్త్రీనివలె, అభి=అభిలక్షించి, పశ్చాత్=వెనుకభాగమున, ఏతి=పోవుచున్నాఁడు.

తాత్పర్యము : మానవుఁడు స్త్రీని వెనుకభాగమున అనుసరించి వెళ్లుచున్నవిధముగ సూర్యుఁడు ప్రకాశించుచున్న యుషోదేవి నభిలక్షించి వెనుకభాగమున పోవుచున్నాఁడు. ఉషోదేవి ప్రథమమున ప్రభాతమును చేయుచున్నది. పిమ్మట సూర్యు డుదయించుచున్నాఁడని యర్థము. ఆ యుషస్సునందు కర్మానుష్ఠాన తత్పరులైన యజమానులు తమకై దేవతలను కోరుచున్నవారై దంపతులుగా అయి, మంగళముకొఱకు మంగళకరమైన కర్మననుష్ఠించుచున్నారు.

2. మంత్రము : **భద్రా అశ్వా హరితః సూర్యస్య । చిత్రా ఏతగ్వా అనుమాద్యాసః । నమస్యన్తో దివ ఆ పృష్ఠమస్థుః । పరి ద్యావాపృథివీ యన్తి సద్యః, ఇతి ।**

అర్థము : భద్రాః=మంగళ స్వరూపములును, అశ్వాః=శీఘ్రగాములును, హరితః=హరిత వర్ణము కలవియు, చిత్రాః=వివిధ గతులు కలవియు, అనుమాద్యాసః=రథయోజనము ననుసరించి సంతోషించుచున్నవియు, నమస్యన్త=నమస్కారము నిచ్ఛయించుచున్నవివలె ప్రహ్వీభూతములునగు, సూర్యస్య=సూర్యునియొక్క, ఏతగ్వాః=అశ్వములు, సద్యః=ఆ క్షణమునందే, ద్యావాపృథివీ=ద్యావాభూములను, ఆ=అంతటును, పరియన్తి=పరిభ్రమించి పోవుచున్నవి.

తాత్పర్యము : భద్రత్వాది గుణ విశిష్టములైన సూర్యాశ్వములు క్షణకాలములో ద్యావాభూముల నంతటను పరిభ్రమించి పోవుచున్నవి. ఇది పూర్వోక్త వపకు యాజ్య.

3. మంత్రము : **తత్సూర్యస్య దేవత్వం తన్మహిత్వమ్ । మధ్యా కర్తోర్వితతగ్ం సంజభార (1) । యదేదయుక్త హరితః**

సధస్థాత్ । ఆద్రాత్రీ వాసస్తనుతే సిమస్మై, ఇతి ।

అర్థము : వితతమ్=విస్తీర్ణమైన రశ్మిజాలమును, కర్తోర్మధ్యా=కృష్యాది క్రియయొక్క, మధ్యమందు, సంజభారేతి యత్=ఉపసంహరించుట యేది కలదో, తత్(ఏవ)=అదియే, సూర్యస్య=సూర్యుని యొక్క, దేవత్వమ్=ప్రకాశకత్వము. తదేవ=అదియే, మహిత్వమ్=మాహాత్మ్యము. అనఁగా - సూర్యరశ్మిసంచారము జరుగుచుండఁగా ఆ సూర్యప్రకాశముచే ననుగ్రహించఁబడిన మనుష్యులు సర్వదేశములందు బహువిధములైన కృష్యాది కర్మముల నారంభించుచున్నారు. అప్పుడు యామ చతుష్టయ మాత్రముచేత సమస్త రశ్మిజాలమునుపసంహరించి యస్తమించుచున్నాఁడు. జగత్ప్రకాశనమునకై క్షణమాత్రమున రశ్ములను ప్రసరింపఁ జేయుటయు, మఱల నుపసంహరించుటయు నల్పమహిమ కలవానికి సంభవించవు. ఇందువలననే ఇతని మహాత్మ్యము చాల గొప్పదని యర్థము.

యత్=ఎప్పుడు, సధస్థాత్=కర్మానుష్ఠితలకు సహావస్థాన యోగ్యమైన యీ ప్రదేశమునుండి, ఏత్=మేరువు నతిక్రమించి వెళ్లుటకై, హరితః=తన హరితాశ్వములను, అయుక్త=రథముతో కూర్చెనో, ఆత్=అనంతరమే, సిమస్మై=సర్వప్రాణి జాతముకొఱకు, రాత్రీ=లోకప్రసిద్ధమైన రాత్రి, వాసః తనుతే=నివాసమును చేయుచున్నది. అనఁగా - మేరువును ప్రదక్షణించుచు సూర్యుఁడీ మేరుపార్శ్వమునుండి అపరపార్శ్వమును చేరుటకై యుద్యుక్తుఁ డగునపుడు రాత్రి యగుచున్నదని యర్థము.

తాత్పర్యము : తాత్పర్య మర్థమునందే వివరించఁబడినది. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు పురోడాశమునకు పురోనువాక్య.

4. మంత్రము : **తన్మిత్రస్య వరుణస్యాభిచక్షే । సూర్యో రూపం కృణుతే ద్యోరుపస్థే । అనన్త మన్యద్రుశదస్య పాజః ।**

కృష్ణమన్యద్ధరితః సంభరన్తి, ఇతి ।

అర్థము : అయం సూర్యః=ఈ సూర్యుఁడు, ద్యోరుపస్థే=ద్యులోకోపరిభాగమునందు, రూపం కృణుతే ఇతి యత్=రూపమును చేయుచుండుట యేది కలదో, తత్=ప్రాదుర్భవించిన యా రూపము, మిత్రస్య వరుణస్య=మిత్రవరుణులకు, తదుపలక్షితమైన సర్వజగత్తునకు, అభిచక్షే=అంతటను దర్శనమునకై సంపన్నమగుచున్నది. అస్య=ఈ సూర్యునియొక్క, అనన్తం పాజః=అత్యధికమైన రశ్మిజాల రూప బలము, అన్యత్=వక్ష్యమాణా పేక్షచే వేఱుగానై, రుశత్=దీపించుచున్నది. మధ్యాహ్నకాలమం దత్యధికమైన తేజస్సుతో ప్రకాశించు చున్నాఁడని యర్థము. అన్యత్=పూర్వోక్త మధ్యందినముకంటె వేఱైన రాత్రియందు, కృష్ణం రూపమ్=కృష్ణ రూపమును, హరితః=సూర్యాశ్వములు, సంభరన్తి=సంపాదించుచున్నవి. ఈ సూర్యాశ్వములు మేరు పశ్చిమ భాగమునకు వెళ్లినపుడు కృష్ణరూపము సంపన్న మగుచున్నదని యర్థము.

తాత్పర్యము : తాత్పర్య మర్థమందే వివరించఁబడినది. ఇది పూర్వోక్త పురోడాశమునకు యాజ్య.

5. మంత్రము : **అద్యా దేవా ఉదితా సూర్యస్య । నిరగ్ంహసః పిపృతా నిరవద్యాత్ । తన్నో మిత్రో వరుణో మామహన్తామ్।**

అదితిః సిన్ధుః పృథివీ ఉత ద్యౌః (2), ఇతి ।

అర్థము : హే దేవాః=ఓ దేవతలారా!, అద్యా(ద్య)= ఈ దినమునందు, సూర్యస్య=సూర్యునియొక్క, ఉదితా (ఉదితేన)=ఉదయముచేత, నః=మమ్ము, అంహసః=పాపమునుండి, నిః=నిష్క్రమింపఁజేసి, పిపృతా = పాలించుఁడు. అవద్యాత్=లౌకికమైన ద్వేషమునుండియు, నిః=నిష్క్రమింపఁజేసి, పిపృతా =పాలించుఁడు. తత్=మీరు చేయుచున్న యా పాలనమును, మిత్రః=మిత్రదేవుఁడు, వరుణః=వరుణదేవుఁడు, అదితిః= అదితిదేవి, సిన్ధుః=సింధు నామక నదవిశేషము లేదా -సముద్రుఁడు, పృథివీ=భూమి, ఉత ద్యౌః=దివియు, మామహన్తామ్=ఆమోదింతురు గాక.

తాత్పర్యము : ఓ దేవతలారా! ఈ దినమున సూర్యోదయముచేత మమ్ము పాపమునుండియు, లౌకికమైన ద్వేషమునుండియు వేఱుచేసి పాలించుఁడు. మీరు చేయునట్టి యా పాలనమును మిత్ర వరుణాదు లామోదింతురు గాక. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు హవిస్సునకు పురోనువాక్య.

6. మంత్రము : **దివో రుక్మ ఉరుచక్షా ఉదేతి । దూరే అర్థ స్తరణి ర్భ్రాజమానః । నూనం జనాః సూర్యేణ ప్రసూతాః ।**

ఆయన్నర్థాని కృణవన్నపాగ్ంసి, ఇతి ।

అర్థము : దివః రుక్మః=స్వర్గమునకు భాసకుఁడును, ఉరుచక్షాః=విస్తీర్ణములైన పృథివ్యాది లోకములందు ప్రకాశకుఁడును, దూరే అర్థః=దూరదేశ విషయమున గమనరూప ప్రయోజనము కలవాఁడునునగు, అయం తరణిః=ఈ సూర్యుఁడు, ఉదేతి=ఉదయించుచున్నాఁడు. తాదృశః=అట్టి సూర్యుఁడు, భ్రాజమానః=దీప్యమానుఁడై, వర్తతే =ఉంటున్నాఁడు. నూనమ్=అవశ్యము, జనాః=జనులు, సూర్యేణ=సూర్యునిచేత, ప్రసూతాః=ప్రేరితు లగుచు, అర్థాని=కోరఁబడుచున్న కృష్యాది ఫలములను, ఆయన్=పొందుచున్నారు. (వర్తమానార్థమున భూతకాలిక ప్రయోగము.) అపాంసి=వైదిక కర్మలను, కృణవన్=చేయుచున్నారు.

తాత్పర్యము : స్వర్గప్రకాశకత్వాది గుణ విశిష్టుఁడైన యీ సూర్యుఁడు ఉదయించి భ్రాజమానుఁడై యుంటున్నాఁడు. అవశ్యము సర్వజనులు సూర్యునిచేత ప్రేరితు లగుచు తాము కోరుకొనుచున్న కృష్యాది ఫలములను పొందుచున్నారు. వైదికకర్మలను చేయుచున్నారు. దూరే=దూరదేశవిషయే, అర్థః=గమనరూపం ప్రయోజనం యస్యాసౌ దూరేఅర్థః అని సమాసార్థము. బహుదూరగమనము పురాణమునందు ఈ విధముగ స్మరింపఁబడినది.-

'యోజనానాం సహస్రే ద్వే ద్వే శతే ద్వే చ యోజనే।

ఏకేన నిమిషార్ధేన క్రమమాణ నమోఽస్తు తే॥' సూర్యుఁడు అర్ధనిమిష కాలములో రెండువేల రెండువందల రెండు యోజనముల దూరము పయనించునని యర్థము.

7. మంత్రము : **శం నో భవ చక్షసా శం నో అహ్నా। శం భానునా శగ్ం హిమా శం ఘృణేన। యథా శమస్మై శమసద్దురోణే।**

తత్సూర్య ద్రవిణం ధేహి చిత్రమ్, ఇతి ।

అర్థము : హే సూర్య!=ఓ సూర్యదేవా!, త్వమ్=నీవు, నః=మాకు, చక్షసా=చక్షురనుగ్రహముచేత, శమ్=సుఖహేతువు, భవ=కమ్ము. తథా=ఆ విధముగ, నః=మాకు, అహ్నా=దిన నిష్పాదనముచేత, శమ్=సుఖహేతువు, భవ=కమ్ము. భానునా=రశ్మిరూప ప్రకాశనముచేత, శమ్, భవ. హిమా=(రశ్ముల నుపసంహరించి) శైత్యప్రదానముచే, శమ్, భవ. ఘృణేన= ఘర్మప్రదానముచేత (వేడిమి నిచ్చుటచే), శమ్, భవ. వసంతగ్రీష్ములందు శైత్యప్రదానము, తదితర ఋతువులందు ఘర్మప్రదానమునని వివేకము. ప్రాణులకు వసంతాదులందు శైత్యాపేక్ష, వర్షాదులందు ఔష్ణ్యాపేక్షయు సహజము కనుక తదుభయ మిచట కోరఁబడినది. అస్మై=ఈ యజమానునికొఱకు, (గృహమునకు వెలుపల) యథా=ఏ విధముగ, శమ్=సుఖము, అసత్=ఉండునో, దురోణే=గృహమునందును, యథా=ఏవిధముగ,శమ్=సుఖము, అసత్=ఉండునో, హే సూర్య!=ఓ సూర్యఁడా!, తత్ ధేహి=ఆ విధముగ చేయుము. కించ=మఱియు, చిత్రమ్=మణి ముక్తాది రూపమున నానావిధమైన, ద్రవిణమ్=ధనమును, ధేహి=సంపాదించుము.

తాత్పర్యము : తాత్పర్య మర్థమందే వివరించఁబడినది. ఇది పూర్వోక్తహవిస్సునందే వికల్పితమైన మఱియొక పురోనువాక్య.

8. మంత్రము : **చిత్రం దేవానాముదగా దనీకమ్। చక్షుర్మిత్రస్య వరుణస్యాగ్నేః (3)। ఆప్రా ద్యావాపృథివీ అన్తరిక్షమ్।**

సూర్య ఆత్మా జగతస్తస్థుషశ్చ, ఇతి ।

అర్థము : దేవానామ్=దీప్యమాన బహు రశ్మిరూపులైన దేవతలకు, అనీకమ్=సైన్యసదృశమును, మిత్రస్య=మిత్రదేవునకు, వరుణస్య=వరుణదేవునకు, అగ్నేః=అగ్నిదేవునకును, చక్షుః=చక్షుస్థానీయమునగు, చిత్రమ్=తామ్రారుణ బభ్రుత్వాది రూపమున విచిత్రమైన సూర్యమండలము, ఉదగాత్=ఉదయమును పొందెను (ఉదయించెను). జగతః=జంగమమైన ప్రాణిజాతమునకు, తస్థుషశ్చ=స్థావరమునకును, ఆత్మా=ప్రత్యగాత్మగా హృదయమునం దున్నటువంటి, సూర్యః=సూర్యఁడు, ద్యావాపృథివీ=ద్యులోక భూలోకములను, అన్తరిక్షమ్= అంతరిక్ష లోకమును, ఆప్రాః=అంతటను స్వచైతన్యముచేత, తన రశ్మిచేతను పూరించెను.

తాత్పర్యము : తామ్రారుణ బభ్రుత్వాది రూపమున విచిత్రమైన సూర్యమండల ముదయించెను. ఆ సూర్యమండలము మిత్రావరుణాగ్న్యాదులకు చక్షుస్థానీయమైనది. మఱియు ప్రకాశించుచున్న రశ్ము లనెడి దేవతలకు సైన్యము వంటిది. 'అసౌ యస్తామ్రో అరుణ ఉత బభ్రుఃసుమఙ్గలః' అను శ్రుతియందు ఈ సూర్యమండలముయొక్క వైచిత్ర్య మామ్నాతమైనది. స్థావర జంగమాత్మక ప్రాణిజాతముయొక్క హృదయమునందు ప్రత్యగాత్మగా నవస్థితుఁడైన సూర్యుఁడు లోకత్రయమును తన చైతన్యముచేత, రశ్మిచేతను అంతట పూరించెను. ఇది పూర్వోక్త హవిస్సునకు వికల్పితమైన మఱియొక యాజ్య.

9. మంత్రము : **త్వష్టా దధత్తన్నస్తురీపమ్ । త్వష్టా వీరం పిశఙ్గరూపః, ఇతి ।**

వివరణము: 'త్వాష్ట్రం వడవ మాలభేత' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమందు వపకు, పురోడాశమునకును నాలుగు ఋక్కుల ప్రతీకము లిచట చూపఁబడినవి. 'త్వష్టా దధదిన్ద్రాయ' అనునది వపకు పురోనువాక్య. అది 'సమిద్ధఇన్ద్ర ఉషసామ్' అను చోట వ్యాఖ్యాతము. 'తన్నస్తురీపమధ పోషయిత్నుః' అనునది వపకు యాజ్య. అది 'అగ్నినా రయి మశ్నవత్' అను చోట వ్యాఖ్యాతము. 'త్వష్టా వీరం దేవకామమ్' అను ఋక్కు పురోడాశమునకు పురోనువాక్య. అది 'సమిద్ధో అఞ్జన్' అను చోట వ్యాఖ్యాతము. 'పిశఙ్గరూపఃసుభరః' అనుఋక్కు పురోడాశమునకు యాజ్య. అది 'అగ్నినా రయి మశ్నవత్' అను చోట వ్యాఖ్యాతము.

10. మంత్రము : **దశేమం త్వష్టుర్జనయన్త గర్భమ్ । అతన్ద్రాసో యువతయో బిభర్త్రమ్ । తిగ్మానీకగ్ం స్వయశసంజనేషు। విరోచమానం పరిషీం నయన్తి, ఇతి ।**

అర్థము : అతన్ద్రాసః=ఆలస్య రహితులును, యువతయః=నిత్యతరుణస్వభావులునగు, దశ=ప్రాచ్యాది దశ దిగ్దేవతలు, బిభర్త్రమ్=దాహ పాక ప్రకాశ ప్రదానములచేత సర్వజగత్తునకు పోషకుఁడును, తిగ్మానీకమ్=తీక్ష్ణ జ్వాలా రూపమున సైన్యోపేతుఁడును, స్వయశసమ్=స్వతఃప్రసిద్ధ యశోయుక్తుఁడును, జనేషు=ప్రాణులయందు, విరోచమానమ్=ఉదరాగ్నిరూపమునను, బహిఃప్రకాశకత్వ రూపమునను విశేషముగ దీప్యమానుడునగు, ఇమం గర్భమ్=గర్భస్థానీయుఁడైన యీ యగ్నిని, త్వష్టుఃత్వష్టృదేవుని సమీపమునుండి, జనయన్త=పుట్టించిరి. తాదృశమ్=అటువంటి యగ్నిని, పరిషీమ్=అంతట నున్నటువంటి యా యా గృహసీమలందు, (సర్వే ప్రాణినఃసర్వప్రాణులు,)నయన్తి=పొందించుచున్నారు.

తాత్పర్యము : ప్రాణిధారణరూప స్వవ్యాపారమునం దొకప్పుడును ఆలస్యము లేనివారును, నిత్యతరుణ స్వభావులైన ప్రాచ్యాది దశ దిగ్దేవతలు బిభర్త్రత్వాది గుణ విశిష్టుఁడైన యీ గర్భస్థానీయాగ్నిని త్వష్టృ సమీపమునుండి పుట్టించిరి. అటువంటి యగ్నిని అంతట నున్నటువంటి యా యా గృహసీమలందు సర్వప్రాణులు పొందించుచున్నారు. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు పురోనువాక్య. పూర్వమొకప్పు డంతటను చీఁకటి వ్యాపించఁగా ప్రకాశమునకై పది దిక్కులందును త్వష్ట యగ్ని నుత్పాదింపఁజేసెనను నాఖ్యాయిక బ్రాహ్మణాంతమునందు చెప్పబడినది.

11. మంత్రము : **ఆవిష్ట్యో వర్ధతే చారురాసు। జిహ్మానామూర్ధ్వ స్వయశా ఉపస్థే (4) । ఉభే త్వష్టుర్బిభ్యతు ర్జాయమానాత్। ప్రతీచీ సిగ్ంహం ప్రతిజోషయేతే, ఇతి ।**

అర్థము : ఆవిష్ట్యఃఆవిర్భూతుఁడును, చారుఃశోభనుఁడునగు సూర్యుఁడు, ఆసు=ఈ దిక్కులలో, జిహ్మానామ్=కుటిలములైన (తిర్యగవస్థితములైన)దిక్కులయొక్క, ఉపస్థే=సమీపమున, ఊర్ధ్వఃఊర్ధ్వుఁడును, స్వయశాఃస్వాధీన యశస్కుఁడునై, వర్ధతే=వృద్ధి నొందుచున్నాఁడు. త్వష్టుఃత్వష్టృ సమీపమునుండి,

జాయమానాత్=పుట్టుచున్న యగ్నినుండి, ఉభే=ద్యావాభూము లుభయములు, బిభ్యతుః=భయపడినవి. తే భీతే సత్యౌ=ఆ ద్యావాభూములు భయపడిన వగుచు, ప్రతీచీ=ప్రతీచీదిక్కున కభిముఖములై, సింహమ్=సింహసదృశుఁడైన యగ్నిని, ప్రతిపద్య=పొంది, జోషయేతే=సంతోషపఱచినవి.

తాత్పర్యము : ఆవిర్భూతుఁడును, శోభనుఁడును, తిర్యగవస్థితములైన యీ దిక్కుల సమీపమున నూర్ధ్వుఁడును, స్వాధీన యశస్కుఁడునై వృద్ధినొందుచున్న సూర్యుఁడే యగ్నిరూపమున త్వష్టృ సమీపమునుండి పుట్టుచున్నాఁడు. పుట్టుచున్న యా యగ్నివలన ద్యావాభూము లుభయములు భీతి నొందినవై యుండెను. ఈ భీతి యత్యంత దహన నిమిత్తమైనది. ఆ యుభయములు భయపడిన వగుచు ప్రతీచీదిక్కునం దభిముఖములై సింహమువలె దురాసదుఁడైన యగ్నిని పొంది సంతోషపఱచుచున్నవి. అందువలన ప్రీతుఁడైన యగ్ని యత్యంతము భయ పెట్టఁడని యా ద్యావాభూముల యభిప్రాయము. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు హవిస్సునకు యాజ్య.

12. మంత్రము : **మిత్రో జనాన్ప్రసమిత్ర, ఇతి ।**

వివరణము: 'మైత్రగ్ంశ్వేతమాలభేత' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమునందు పశుకు యాజ్యానువాక్యలయొక్క ప్రతీకము లిచట జూపఁబడినవి. 'మిత్రో జనాన్యాతయతి' అనునది పురోనువాక్య. 'ప్రసమిత్ర మర్తో అస్తు' అనునది యాజ్య. ఈ యుభయము 'త్వమగ్నే బృహద్వయః' అను చోట వ్యాఖ్యానించఁబడినది.

13. మంత్రము : **అయం మిత్రో నమస్యుః సుశేవః । రాజా సుక్షత్రో అజనిష్ట వేధాః । తస్య వయగ్ం సుమతౌ యజ్ఞియస్య। అపి భద్రే సౌమనసే స్యామ, ఇతి ।**

అర్థము : అయం మిత్రః=పశువుచే పూజింపఁబడుచున్న యీ మిత్రదేవుఁడు, నమస్యుః=సర్వులచే నమస్కార్యుఁడును, సుశేవః=సుష్ఠుగ సేవించుటకై యోగ్యుఁడును, రాజా=అందఱికి స్వామియు, సుక్షత్రుః=శోభన బలయుక్తుఁడును, వేధాః=ప్రాణులకు విధాతయునై, అజనిష్ఠ=ప్రాదుర్భవించెను. యజ్ఞియస్య=యజ్ఞార్హుఁడగు, తస్య=ఆ మిత్రదేవునియొక్క, సుమతౌ=అనుగ్రహ బుద్ధియందు, వయమ్=మేము, స్యామ=అవస్థితులమై యుందుము గాక. అపి చ=మఱియు, భద్రే=మంగళరూపమైన, సౌమనసే=చిత్తస్వాస్థ్యమునందు, స్యామ=అవస్థితులమై యుందుము గాక.

తాత్పర్యము : పశువుచే పూజ్యమానుఁడైన యీ మిత్రదేవుఁడు నమస్యత్వాది గుణవిశిష్టుఁడై ప్రాదుర్భవించెను. యజ్ఞయోగ్యుఁడైన యా మిత్రదేవుని యనుగ్రహము మాకుఁ కలుగుఁగాక. మఱియు నతని యనుగ్రహమువలన మాకు భద్రమైన చిత్తస్వాస్థ్యము కలుగుఁగాక. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు పురోడాశమునకు పురోనువాక్య.

14. మంత్రము : **అనమీవాస ఇడయా మదన్తః । మితజ్మవో వరిమన్నా పృథివ్యాః । ఆదిత్యస్య వ్రతముపక్ష్యన్తః (5) । వయం మిత్రస్య సుమతౌ స్యామ, ఇతి ।**

అర్థము : అనమీవాసః=రోగరహితులమును, ఇడయా మదన్తః=అన్నసమృద్ధిచే సంతుష్టులమును, మితజ్ఞవః=భూమియం దుంచిన జానువు (మోcకాలు) కలవారమును, పృథివ్యాః=పృథివికి సంబంధించిన, వరిమన్=శ్రేష్ఠమైన దేవయజనమునందు, ఆ=అంతటను, ఆదిత్యస్య=మిత్రనామకుcడైన యొకానొక యాదిత్యుని (ద్వాదశాదిత్యులలో నొకcని) సంబంధియైన, వ్రతమ్=ఈ పశురూపమైన కర్మను, ఉపక్ష్యన్తః= అనుష్ఠించుచున్నవారమునగు, వయమ్=మేము, మిత్రస్య=మిత్రదేవునియొక్క. సుమతౌ=అనుగ్రహ బుద్ధియందు, స్యామ=సర్వదా అవస్థితులమై యుందుము గాక.

తాత్పర్యము : రోగరహితత్వాది గుణవిశిష్టులమైన మాయందు మిత్రదేవుని యనుగ్రహము సర్వదా యుండుcగాక. ఇది పూర్వోక్తపురోడాశమునకు యాజ్య.

15. మంత్రము : **మిత్రం న ఈగ్ం శిమ్యా గోషు గవ్యవత్ । స్వాధియో విదథే అప్స్వ॑జీజనన్ । అరేజయన్తాగ్ం రోదసీ పాజసా గిరా । ప్రతి ప్రియం యజతం జనుషామవ॑ఃe, ఇతి ।**

అర్థము : స్వాధియః=స్వతంత్ర బుద్ధులు కల ఋత్విజులు, నః=మాయొక్క, ఈం విదథే=ఈ యజ్ఞమునందు, శిమ్యా=అనుష్ఠానముచే, అప్సు నిమిత్తభూతాసు సతీషు=పుట్టింపcదగిన యుదకములు నిమిత్తములగుచుండcగా, గోషు గవ్యవత్=గోవులయందు క్షీరాదికమునువలె, మిత్రమ్=మిత్రదేవుని, అజీజనన్=ఉత్పాదింపcజేసిరి. ఉత్పాదించి యాహ్వానించిరని యర్థము. రోదసీ=ద్యావాపృథువులను, పాజసా=బలముచే, అరేజయతామ్=కదలనివై యున్నవి. యజతమ్=యజనీయుcడైన, ప్రియం ప్రతి=ఇష్టుడైన మిత్రదేవునిcగూర్చి, జనుషామ్=జన్మవంతులమైన మాయొక్క, అవః=రక్షణమును, గిరా=వాక్కుచే, ప్రార్థయామహే=ప్రార్థించుచున్నాము.

తాత్పర్యము : స్వతంత్ర బుద్ధులు కల ఋత్విజులు మా యీ యజ్ఞమునందు అనుష్ఠానముచే పుట్టింపcదగిన యుదకముల కారణముగా ఇష్టుడైన మిత్రదేవుని గోవులందు క్షీరాదికమునువలె నుత్పాదింపcజేసి యాహ్వానించిరి. హవిర్భోక్తగా నుత్పాదింపcజేసిరని యర్థము. ద్యావాపృథువులను బలముచే కదలనివిధముగcజేసిరి. మిత్రదేవుని యాజ్ఞచే నుంటున్నవని యర్థము. యజనీయుcడైన ప్రియ మిత్రదేవుని జన్మవంతులమైన మమ్ము రక్షించుటకై వాక్కుచే ప్రార్థించుచున్నాము. ఇది పూర్వోక్త పశుసూక్తమందు హవిస్సునకు పురోనువాక్య.

16. మంత్రము : **మహాగ్ం ఆదిత్యో నమసోపసద్యః ॥ యాతయజ్ఞో గృణతే సుశేవః । తస్మా ఏతత్పన్యతమాయ జుష్టమ్। అగ్నౌ మిత్రాయ హవిరా జుహోత, ఇతి ।**

అర్థము : యం ఆదిత్యః=ఏ యదితిపుత్రుcడైన మిత్రదేవుcడు, మహాన్=ఆకారముచే నధికుcడును, నమసోపసద్యః=నమస్కారముచే సేవనీయుcడును, యాతయజ్ఞనః=ఇతని నారాధించుటకై ప్రయత్నించుచున్న జనులతోc గూడినవాcడును, గృణతే=స్తుతించుచున్న యజమానునికొఱకు, సుశేవః=సుఖముగ సేవింప యోగ్యుcడును, భవతి=అగుచున్నాcడో, పన్యతమాయ=అతిశయముగ

స్తుతింపఁదగినవాఁడైన, తస్మై మిత్రాయ=పూర్వోక్త గుణ యుక్తుఁడైన, యా మిత్రదేవునికొఱకు, జుష్టమ్=ప్రియమైన, ఏతత్ హవిః=ఈ హవిస్సును, హే ఋత్విజః!=ఓ ఋత్విజులారా!, అగ్నౌ=ఆహవనీయాగ్నియందు, ఆజుహోత=అంతటను హోమము చేయుఁడు.

తాత్పర్యము : ఓ ఋత్విజులారా! మహత్వాది గుణ విశిష్టుఁడైన మిత్రదేవునికొఱకు ప్రియమైన యీ హవిస్సు నాహవనీయాగ్నియం దంతటను హోమము చేయుఁడు. ఇది పూర్వోక్త హవిస్సునకు యాజ్య.

17. మంత్రము : ఆ వాగ్ం రథో రోదసీ బబ్ధానః (6) । హిరణ్యయో వృషభిర్వాత్వశ్వైః । ఘృతవర్తనిః పథిభీ రుచానః।

ఇషా వోఢా నృపతిర్వాజినీవాన్, ఇతి ।

అర్థము : హే అశ్వినౌ!=ఓ యశ్వినీదేవతలారా!, రోదసీ=ద్యావాభూములను, బబ్ధానః=అతిశయముగ బాధించుచున్నదియు, హిరణ్యయః=స్వర్ణమయమును, ఘృతవర్తనిః=ఘృతము మార్గమందు కలదియు, (రథమార్గమంతయు ఘృతసమానమైన జలముతో నిండియున్నదని యర్థము.) పవిభిః=వజ్రసమానములైన యాయుధములచే, రుచానః=దీప్యమానమును, (రథముమీఁద ననేకాయుధము లున్నవని యర్థము.) ఇషామ్=భక్తుల కీయఁదగిన యన్నములను, (కర్మణి షష్ఠీ.) నృపతిః=నరులను పాలించునదియు, వాజినీవాన్=అన్నహేతువులతోఁ గూడియున్నదియునగు, వామ్=మీయొక్క, రథః=రథము, వృషభిః=సేచన సమర్థములైన, అశ్వైః యుక్తః=అశ్వములతోఁ గూడినదై, ఆయాతు=మా యజ్ఞమును గూర్చి వచ్చుఁగాక.

తాత్పర్యము : ఓ యశ్వినీదేవతలారా! బబ్ధానత్వాది గుణ విశిష్టమైన మీ రథము సేచన సమర్థములైన యశ్వములతోఁ గూడినదై మా యజ్ఞమునకు వచ్చుఁగాక. 'ఆశ్వినం ధూమ్ర మాలభేత' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తము నందు వపకు ఇది పురోనువాక్య.

18. మంత్రము : స పప్రథానో అభి పఞ్చభూమ। త్రిబన్ధురో మనసా కయాతు యుక్తః । విశో యేన గచ్ఛథో దేవయన్తీః।

కుత్రాచిద్యామమశ్వినా దధానా, ఇతి ।

అర్థము : హే అశ్వినౌ!=ఓ యశ్వినీదేవతలారా! యువామ్=మీరు, యేన=ఏ రథముచే, దేవయన్తీః=తమ్ము దేవతలనుగా కోరుచున్నట్టి, విశః=ప్రజలను గూర్చి, గచ్ఛథః=వెళ్లుచున్నారో, పఞ్చభూమ అభి పప్రథానః=పృథివ్యాదులైన అయిదు లోకముల నభిలక్షించి యతిశయముగ ప్రఖ్యాతి నొందుచున్నదియు, త్రిబన్ధురః=మూఁడు సారథి స్థానములు కలదియునగు, సః=ఆ రథము, మనసా యుక్తః=మనస్సుతోఁ గూడినదై (స్మరణమాత్రముచే), ఆయాతు=మా యజ్ఞమును గూర్చి వచ్చుఁగాక. హే అశ్వినౌ!=ఓ యశ్వినులారా!, కుత్రాచిత్ (కుత్రచిత్) ఎచటికైనను, యానమ్=గమనమును, దధానా=మనస్సునందు ధారణ చేయుచున్నవారైన, యువామ్= మీరు, తేనైవ=ఆ రథముచేతనే, గచ్ఛథ=వెళ్లుఁడు.

తాత్పర్యము : ఓ యశ్వినీదేవతలారా! ఏ రథముచే తమకు దేవతాత్వము సిద్ధించునని భావించుచున్న ప్రజలను గూర్చి మీరు వెళ్లుచున్నారో, ఆ రథము అయిదు లోకములలో మిక్కిలి ప్రసిద్ధి గాంచినది, మూడు

సారథిస్థానములు కలది. అట్టి యా రథము స్మరణమాత్రముచే మా యజ్ఞము నకు వచ్చుcగాక. మీరు ఎచటకుc బోవలెనని తలcచుదురో, అచట కా రథముచే వెళ్లుcడు. ఇది పూర్వోక్త వపకు యాజ్య.

19. మంత్రము :స్వశ్వా యశసా ऽऽయాత మర్వాక ।దస్రా నిధిం మధుమన్తం పిబాథః ।వి వాగ్ం రథో బధ్వా యాదమానః

(7) ।అన్తాన్దివో బాధతే వర్తనిభ్యామ్, ఇతి

అర్థము : హే దస్రా!=ఓ యశ్వినీదేవతలారా! స్వశ్వా=శోభనములైన యశ్వములతోc గూడియున్నవారును, యశసా యుక్తౌ=యశస్సుతోc గూడినవారునై, అర్వాక్=మా యజ్ఞమున కభిముఖముగ, ఆయాతమ్=రండు. (ఆగత్య చ=వచ్చియు,) మధుమన్తమ్=మాధుర్యయుక్తమైనదియు, నిధిమ్=నిధిసమాన మైనదియునగు వపాదికమును, పిబాథః=త్రాగుcడు. బధ్వా=సహితులైయున్న, వామ్=మీయొక్క, రథః=రథము, యాదమానః=ఇటు నటు తిరుగుచు, వర్తనిభ్యామ్=చక్రధారలచే (లేదా- చక్రమార్గములచే), దివః అన్తాన్=ద్యులోకముయొక్క పర్యంత ప్రదేశములను, విబాధతే=విశేషముగ బాధించుచున్నది.

తాత్పర్యము : ఓ యశ్వినీదేవతలారా! మీరు శోభనములైన యశ్వములతోc గూడినవారును, యశస్వంతులునై మా కభిముఖముగ రండు. వచ్చియు మాధుర్యయుక్తమును, నిధిసమానమునగు వపాదికమును త్రాగుcడు (భక్షించుcడు). సహితులైయున్న మీయొక్క యీ రథమిటునటు తిరుగుచు చక్రపుటంచులచే (చక్రమార్గములచేcగాని) దివియొక్క పర్యంత ప్రదేశములను విశేషముగ బాధించుచున్నది. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు పురోడాశమునకు పురోనువాక్య.

20. మంత్రము :యువోః శ్రియం పరి యోషా వృణీత ।సూరో దుహితా పరితక్మ్యాయామ్ ।యద్దేవయన్త మర్వథః

శచిభిః పరిష్ణ్గంస వాం మనా వాం వయో గామ్, ఇతి ।

అర్థము : హే అశ్వినౌ!=ఓ యశ్వినులారా!, సూరః దుహితా=సూర్యునియొక్క కన్యకయైన, యోషా=స్త్రీ, పరిక్మ్యాయామ్=అంతటను గమన లక్షణమైన క్రియయందు, యువోః శ్రియమ్=మీకు ఆశ్రయమైన రథమును, పరివృణీత=అంతటను వరించినది. యత్=ఏ కారణమువలన, దేవయన్తమ్=దేవతలను కోరుచున్న యజమానుని, హే అశ్వినౌ!=ఓ యశ్వినులారా!, శచిభిః=స్వ శక్తులచే, అవథః= రక్షించు చున్నారో, తత్=ఆ కారణమువలన, పరిష్ణంస=దినమంతయు(సాయంప్రాతఃకాలములందు), వామ్=మీకు, మనః=మననీయు మైన, వయః=హవిర్లక్షణమైన యన్నము, వామ్=మిమ్ము, గామ్=పొందుcగాక.

తాత్పర్యము : ఓ యశ్వినీదేవతలారా! సూర్యునియొక్క కన్యకయైన స్త్రీ(కుమార్తె) గమనక్రియయందు మీ కాశ్రయమైన రథమును వరించినది. సూర్యునికుమార్తెను వరించుటకై దేవతలందఱు చేసిన కట్టుపాటునందు అశ్వినులు జయించిరి. అప్పు డీ సూర్యదుహిత గమనమునకై యశ్వినుల రథమును కోరెనని యర్థము. (ఈ యాఖ్యానము శాఖాంతరమునందు కలదు). దేవతలను కోరుచున్న యజమానుని స్వశక్తులచే రక్షించిరి

కనుక యజమానుc డొసఁగునట్టిదియు, మీకు మననీయమునైన హవీరూపమైన యన్నము మీకు చెందుఁగాక. ఇది పూర్వోక్త పురోడాశమునకు యాజ్య.

21. మంత్రము :**యో హ స్య వాగ్ం రథిరా వస్త ఉస్రాః । రథో యుజానః పరియాతి వర్తిః । తేన నః శం యోరుషసో వ్యుష్టౌ । వ్యశ్వినా వహతం యజ్ఞే అస్మిన్, ఇతి ।**

అర్థము : హే రథిరౌ!=రథయుక్తులైన ఓ యశ్వినులారా!, వామ్=యుష్మత్సంబంధియగు, యఃహ అస్తి=ఏ రథమైతే కలదో, స్యః=ఆ రథమే, ఉస్రా (ఉస్రైః)=స్వనిష్ఠ మణిముక్తాది రశ్ములచే, వస్తే=ఆచ్ఛాదించుకొనుచున్నది. మణ్యాదులచే నలంకరించఁబడినదని యర్థము. సః=ఆ రథము, యుజానః=అశ్వయుక్త మగుచు, వర్తిన్యామ్=మార్గమునందు, పరియాతి=అంతటను పోవుచున్నది. తేన=ఆ రథముచేత, నః=మాకు, శమ్=సుఖప్రాప్తి హేతువును, యోః=దుఃఖవియోగ హేతువును, ఉషసః వ్యుష్టౌ=ప్రాతఃకాలమందు, అస్మిన్=ఈ యజ్ఞమునందు, నివహతమ్=తప్పక పొందించుఁడు.

తాత్పర్యము : రథయుక్తులైన ఓ యశ్వినులారా! యుష్మత్సంబంధిగా ప్రసిద్ధి నొందిన రథము మణిముక్తాదులచే నలకరింపఁ బడియున్నది. ఆ రథ మశ్వయుక్త మగుచు మార్గమునం దంతటను పోవుచున్నది. ఆ రథముచే మాకు సుఖప్రాప్తి హేతువును, దుఃఖ వియోగ హేతువును కూడ ప్రాతఃకాలమున ఈ యజ్ఞమునందు కలుగఁజేయుఁడు. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు హవిస్సునకు పురోనువాక్య.

22. మంత్రము :**యువం భుజ్యుమవవిద్ధగ్ం సముద్రే (8) । ఉదూహథుర్ణసో అస్రిధానైః । పతత్రిభిరశ్రమై రవ్యథిభిః। దగ్ంసనాభి రశ్వినా పారయన్తామ్, ఇతి ।**

అర్థము : హే అశ్వినా!=ఓ యశ్వినులారా!, దంసనాభిః=వ్యాపార విశేషములచే, పారయన్తామ్=తీరమును పొందించునట్టి, యువమ్=మీరు, అస్రిధానైః=అమందవేగము కలవియు, అశ్రమైః=శ్రమరహితములును, అవ్యథిభిః=భయరహితములునగు, పతత్రిభిః=పక్షివిశేషములచే, సముద్రే=సముద్రమునందు, అపవిద్ధమ్=మునిగిన, భుజ్యుమ్=భుజ్యు నామక రాజును, ఉదూహథుః=పైకి తెచ్చిరి.

తాత్పర్యము : ఓ యశ్వినులారా! వ్యాపార విశేషములచే తీరమునకు చేర్చునట్టి మీరు సముద్రమునందు మునిఁగిన భుజ్యు నామకుఁడైన రాజును అస్రిధానత్వాది గుణవిశిష్టములైన పక్షివిశేషములచే పైకి తెచ్చిరి. భుజ్యు నామకుఁడైన రాజు నశ్వములచే సముద్రమునుండి యుద్ధరించిన విధము 'తమూహథుర్నౌభి రాత్మన్వతీభిః' అను శ్రుత్యంతరమున స్పష్టముగ నామ్నాత మైనది. ఇది పూర్వోక్త హవిస్సునకు యాజ్య.

23. మంత్రము :**అగ్నీషోమా యో అద్య వామ్ । ఇదం వచః సపర్యతి । తస్మై ధత్తగ్ం సువీర్యమ్ । గవాం పోషగ్ం స్వశ్వ్యమ్, ఇతి ।**

అర్థము : హే అగ్నీషోమా!=ఓ యగ్ని సోములారా!, యః=ఏ యజమానుఁడు, వామ్=మిమ్ము, ఇదం వచః=ఈ వాక్కుచే, (తృతీయార్థే ప్రథమా. ప్రయుజ్యమాన మంత్రముచేతనని యర్థము.) సపర్యతి=పరిచరించుచున్నాఁడో, తస్మై=ఆ యజమానునికొఱకు, సువీర్యమ్=శోభన సామర్థ్యమును, గవాం పోషమ్=గో సమృద్ధిని, స్వశ్వియమ్=శోభనాశ్వ సమూహమును, ధత్తమ్=సంపాదించుఁడు.

తాత్పర్యము : ఓ యగ్ని సోములారా! ప్రయుజ్యమాన మంత్రముచే మీకు పరిచర్య చేయుచున్న యజమానునికొఱకు శోభన సామర్థ్యాదులను సంపాదించుఁడు. తృతీయకాండోక్తమైన 'అగ్నీషోమీయ మాలభేత' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమునందు వప కిది పురోనువాక్య.

24. మంత్రము :**యో అగ్నీషోమా హవిషా సపర్యాత్ । దేవద్రీచా మనసా యో ఘృతేన । తస్య వ్రతగ్ం రక్షతం పాతమగ్ంహసః (9) । విశే జనాయ మహి శర్మ యచ్ఛతమ్, ఇతి ।**

అర్థము : హే అగ్నీషోమా!=ఓ యగ్ని సోములారా!, యః=ఏ యజమానుఁడు, హవిషా=పశురూపమైన హవిస్సుచే, సపర్యాత్=పరిచరించుచున్నాఁడో, యశ్చ=ఏ యజమానుఁడును, దేవద్రీచా=దేవతలను పొందుచున్నదియు, మనసా=మననీయమునగు, ఘృతేన=ఆజ్యముచే, సపర్యాత్=పరిచరించుచున్నాఁడో, తస్య=ఆ యజమానునియొక్క, ఇదం వ్రతమ్=ఈ కర్మను, రక్షతమ్=విఘ్నములనుండి రక్షించుఁడు. అంహసః=పాపమునుండి, పాతమ్=రక్షించుఁడు. విశే=ప్రజాయుక్తుఁడైన యజమానునికొఱకు, జనాయ=మనుష్యుఁడైన యజమానునికొఱకు, మహి=గొప్పదైన, శర్మ=సుఖమును, యచ్ఛతమ్=ఒసఁగుఁడు.

తాత్పర్యము : ఓ యగ్ని సోములారా! పశురూపమైన హవిస్సుచే మీకు సేవ చేయుచున్న యజమానునియొక్కయు, దేవతలను పొందునదియు, మననీయమునైన ఘృతముచే సేవ చేయుచున్న యజమానునియొక్కయు ఈ కర్మను విఘ్నములనుండియు, పాపములనుండియు రక్షించుఁడు. ప్రజాయుక్తుఁడైన యజమానునకు, మనుష్యుఁడైన యజమానునకును మహాసుఖము నొసఁగుఁడు. ఇది పూర్వోక్త వపకు యాజ్య.

25. మంత్రము :**అగ్నీషోమా య ఆహుతిమ్ । యో వాం దాశాద్ధవిష్కృతిమ్ । స ప్రజయా సువీర్యమ్ । విశ్వమాయుర్వ్యశ్నవత్, ఇతి ।**

అర్థము : హే అగ్నీషోమా!=ఓ యగ్ని సోములారా!, యః=ఏ యజమానుఁడు, ఆహుతిమ్=ఆహుతిని, దాశాత్=ఇచ్చునో, యః=ఏ యజమానుఁడు, వామ్=మీకొఱకు, హవిష్కృతిమ్=హవిర్యోగ్యమైన సంస్కారముచే సంస్కరింపఁబడిన, ఆహుతిమ్=ఆహుతిని, దాశాత్=ఇచ్చునో, (మంత్రముచేతను, క్రియచేతను వికలము కానివిధముగ ననుష్ఠించునో యని యర్థము.) సః=ఆ యజమానుఁడు, ప్రజయా=పుత్ర పౌత్రాదిరూప ప్రజతోఁ గూడ, సువీర్యమ్=శోభన సామర్థ్య యుక్తమైన, విశ్వమ్ ఆయుః=శతసంవత్సర పర్యంతమైన యాయువును, వ్యశ్నవత్=విశేషముగ పొందుచున్నాఁడు.

తాత్పర్యము : ఓ యగ్ని సోములారా! మీకు ఆహుతి నొసఁగునట్టి యజమానుఁడు, అనఁగా- మీకొఱకు హవిర్యోగ్యమైన సంస్కారముచే సంస్కరించఁబడిన యాహుతి నొసఁగునట్టి యజమానుఁడు పుత్ర పౌత్రాదిరూప ప్రజతోఁ గూడ శోభన సామర్థ్య యుక్తమును, శతసంవత్సర పర్యంతమునైన ఆయువును పొందుచున్నాఁడు. ఇది పూర్వోక్త పశుసూక్తమునందు పురోడాశమునకు పురోనువాక్య.

26. మంత్రము :**అగ్నీషోమా చేతి తద్వీర్యం వామ్ । యదముష్ణీతమవసం పణిం గోః । అవాతిరతం ప్రథయస్య శేషః ।**

అవిన్దతం జ్యోతిరేకం బహుభ్యః, ఇతి ।

అర్థము : హే అగ్నీషోమా!=ఓ యగ్నీషోములారా!, పణిం గోః=పణినామకుఁడైన యసురుని సంబంధియైన గోవుయొక్క, సమస్తమును, అవసం యత్=అపహరించి రనుట యేది కలదో, తత్=అది, వామ్=మీయొక్క, వీర్యమ్=శౌర్యమునుగా, చేతి=మనస్సునందు, సర్వః జనః=సర్వజనము, విజానాతి=విశేషముగ తెలిసికొనుచున్నది. హే అగ్నీషోమా!=ఓ యగ్నీషోములారా!, యువామ్=మీరు, ప్రథయస్య=ప్రథయ నామకుఁడైన యసురునియొక్క, శేషః=శేషాపత్యమైన వృత్రనామకాసురుని, అవాతిరతమ్=ఇంద్రునిద్వారా విశేషముగ నశింపఁజేసినారు. తతః=ఆ తమోరూపాసురుఁడైన వృత్రునియొక్క నాశమువలన, బహుభ్యః=బహు యజమానుల(ఉపకారము)కొఱకు, జ్యోతిః ఏకమ్=సంపూర్ణమైన చంద్రమండల రూప ప్రకాశమును, అవిన్దతమ్=పొందిరి.

తాత్పర్యము : ఓ యగ్నీషోములారా! పణి నామకుఁడైన యసురుని గోవుల నన్నింటిని మీ రపహరించుటను మీ శౌర్యమునుగా జనులు తలఁచుచున్నారు. ప్రథయ నామకుఁడైన యసురునియొక్క శేషసంతానమైన వృత్రాసురుని మీరు ఇంద్రునిద్వారా నశింపఁజేసినారు. ఆ తమోరూపాసురుని నాశమువలన బహు యజమానుల యుపకారమునకై మీరు సంపూర్ణ చంద్రమండల రూపమైన ప్రకాశము నొందిరి. ఇది పూర్వోక్త పురోడాశమునకు యాజ్య.

27. మంత్రము :**అగ్నీషోమావిమగ్ం సుమే కగ్నీషోమా హవిషః ప్రస్థితస్య (10), ఇతి ।**

జభార ద్యౌరగ్నేరుపస్థ ఉపక్ష్యన్తో బద్బధానో యాదమానః సముద్రే హగ్ంసః ప్రస్థితస్య ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే అష్టమప్రపాఠకే సప్తమోఽనువాకః ॥౭ ॥

వివరణము: ''అగ్నీషోమావిమగ్ం శృణుతమ్'' అనునది పూర్వోక్త పశువుయొక్క హవిస్సునకు పురోనువాక్య. ''సుమేఽగ్నీషోమా హవిషః ప్రస్థితస్య'' అనునది యాజ్య. ఈ యుభయము ''సప్రత్నవం నికావ్య'' అనుచోట వ్యాఖ్యానించఁబడినది.

సప్తమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే అష్టమప్రపాఠకే

అష్టమో ఽనువాకః

1. మంత్రము : **అహమస్మి ప్రథమజా ఋతస్య । పూర్వం దేవేభ్యో అమృతస్య నాభిః । యో మా దదాతి స ఇదేవ మా ఽ ఽవాః । అహమన్నమన్నమదన్తమద్మి, ఇతి ।**

అవతారిక: సప్తమానువాకమునందు సౌర్యాది పశువుల సూక్తము లభిహితములైనవి. ఈ యష్టమానువాకమునందు వేహతాది పశువుల సూక్తములు చెప్పఁబడుచున్నవి. ఆ పశువులు శాఖాంతరమందు సమామ్నాతము లైనవి. అందు సూత్రకారుఁ డీ విధముగ నుదాహరించెను. -'సాన్నాయ్యే వేహత మాలభేత' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమునందు వపకు ఇది పురోనువాక్య.

అర్థము : అహమ్=అన్నస్వామినినైన నేను, ఋతస్య=యజ్ఞమునకు, ప్రథమజాఃఁ=ప్రథమమున నుత్పాదకుఁడను, అస్మి=అగుచున్నాను. తాదృశః అహమ్=అటువంటి యన్నదేవుఁడనైన నేను, పూర్వమ్=పూర్వము, దేవేభ్యః=దేవతలకొఱకు, అమృతస్య=అమృతమునకు, నాభిః=బంధకుఁడను(సంపాదకుఁడను). యఃఁ=శ్రద్ధాళువైన యే పురుషుఁడు, మా=నన్ను(అన్నమును), దదాతి=బ్రాహ్మణాదుల కొసఁగుచున్నాఁడో, సఃఁ=ఆ యన్నదాత, ఇదేవ=స్వయముగనే, మా=నన్ను, ఆవాఃఁ=ఆవరించుచున్నాఁడు(సంగ్రహము చేయుచున్నాఁడు). యఃఁ=ఏ పురుషుఁడు, అన్నమ్=అన్నమును, అదన్=ఇతరులకు దానము చేయనివాఁడగుచు, స్వయమేవ=తానే, అత్తి=తినుచున్నాఁడో, తమ్=అతనిని, అన్నమ్ అహమ్=అన్నదేవుఁడనైన నేను, అద్మి=తినుచున్నాను(నశింపఁజేయుచున్నాను). ఇచట సమన్వయమునకై 'స్వయమేవ, అత్తి' ఇత్యాది పదము లధ్యాహృతము లైనవి.

తాత్పర్యము : ''త్రేధా విహితం వా ఇదమన్న మశనం పానం ఖాదః'' అని శ్రుతి 'అశనము, పానము, ఖాదము, 'అను భేదములచే అన్నము మూఁడు విధములుగా నున్నదని పేర్కొనినది. అశనాదికమైన యా త్రివిధాన్నమున కభిమానినులైన దేవతలయొక్క వచనము లీ సూక్తమునందు ప్రతిపాదించఁబడినవి. యజ్ఞము హవిర్జన్య మగుటవలనను, హవిస్సు అన్నరూప మగుటవలనను, అన్నదేవుఁడనైన నేను యజ్ఞమును ప్రథమమున పుట్టించితిని. అటువంటి యన్నస్వామినైన నేను పూర్వము దేవతలకై యమృతమునకు సంపాదకుఁడను. దేవత లమృతము నాశ్రయించి జీవించుచున్నారు. అమృత మన్నవిశేషమే కదా! శ్రద్ధాళువై బ్రాహ్మణాదుల కన్నము నొసఁగునట్టి దాత స్వయముగనే నన్ను సంగ్రహించుకొనుచున్నాఁడు. అనఁగా ఇచట ఎంత అన్నము నొసఁగునో, అంత యన్నమునే కాలాంతరమందు భుజించుటకై నిలువ చేసికొనుచున్నాఁడని యర్థము. లోకమునందు ఇరువురే పురుషులు కలరు. వారిలో నొకఁడు. దాత, మఱియొకఁడు అదాత. దాతయే యన్నమును నిలువ చేసికొనుచున్నాఁడు. అన్నమును దానము చేయక తానే తినుచు 'నేను అన్నమును తినుచున్నానని' ప్రగల్భముగ మాటలాడునట్టి యదాతను అన్నదేవుఁడనైన నేనే తినుచున్నాను. అదాతకు కాలాంతరమున అన్నము లేదు కనుక అతఁడు నశించుచున్నాఁడని భావము.

2. మంత్రము : **పూర్వమగ్నేరపి దహత్యన్నమ్ । యత్తై హ కసాతే అహముత్తరేషు । వ్యాత్తమస్య పశవః సుజమ్భమ్ ।**

పశ్యన్తి ధీరాః ప్రచరన్తి పాకాः, ఇతి ।

అర్థము : అగ్నేరపి పూర్వమ్ అన్నం దహతి=యదిదమ్ అన్నమ్ అగ్నేరపి పూర్వమదాత్రభిः భుజ్యతే తదిదమన్నం తం భోక్తారం దహతి. అగ్నికిc గూడ నీయక అన్నమును తినునట్టి వారిని అగ్ని దహించుచున్నది. భుక్తాన్నమును ఉదరాగ్ని దినమాత్రముచేత దహించుచున్నది.అనcగా జీర్ణమగునట్లు చేయుచున్నది. అదాతయైన భోక్త భుక్తమైన యన్నముచే నరకహేతువైన ప్రత్యవాయ మప్పుడే యేర్పడుటచే వెంటనే దహింపcబడుచున్నాcడు. కనుకనే 'అదాతా విషమశ్నాతే'=అదాత విషమును తినుచున్నాcడని చెప్పుచున్నారు.

యత్తై ఆసాతే హ=దాతయు, అదాతయు ప్రయత్నవంతులేయై ఉంటున్నారు. దాత దానము చేయుటకై ప్రయత్నము చేయుచున్నాcడు. అదాత భోజనమునకై ప్రయత్నము చేయుచున్నాcడని యర్థము. ఆ యుభయులలో దాతృపక్షమున ఉన్నటువంటి పురుషులు ఉత్తరులు(శ్రేష్ఠులు). అహమ్=అన్నదేవుcడనైన నేను, ఉత్తరేషు=శ్రేష్ఠులైన యా దాతలయందు, కాలాంతరేషు అక్షీణः అసాని=కాలాంతరములందు క్షీణించనివాcడనై యుందును.యే పశవः=ఎవరు మూcఢులో(అదాతలో), తాన్ ప్రతి=వారినిc గూర్చి, అస్య=ఈ యన్నదేవునియొక్క, ఆస్యమ్=ముఖము, వ్యాత్తమ్=తెఱవcబడినదియు, సుజమ్భమ్=తీక్ష్ణదంతోపేతమునై, వర్తతే=ఉంటున్నది. అదాతలను భక్షించుటకై సర్వదా ఉద్యుక్తమై యుండునని యర్థము. ధీరాः పశ్యన్తి=దాతలైన ధీరులు (బుద్ధిమంతులు) అన్నదేవునియొక్క యభిప్రాయమును తెలిసికొనుచున్నారు. పాకాः ప్రచరన్తి=మూఢులైన యదాతలు ప్రకర్షముగ భక్షించుచునే యుందురు. కొంచెము కూడ దానము చేయరని యర్థము. ఇచటc గూడ అర్థసమన్వయమునకై యనేక పదము లధ్యాహృతము లైనవి.

తాత్పర్యము : అర్థమునందే తాత్పర్యము వివరించcబడినది. ఈ ఋక్కు పూర్వోక్త వపకు యాజ్య.

3. మంత్రము : **జహామ్యన్యం న జహామ్యన్యమ్ । అహమన్నం వశమిచ్చరామి (1) । సమానమర్థం పర్యేమి భుఞ్జత్ ।**

కో మామన్నం మనుష్యో దయేత, ఇతి ।

అర్థము : అన్నమ్ అహమ్=అన్నదేవుcడనైన నేను, అన్యమ్=దాత్రదాతలలో నితరుcడైన(ఒకcడైన)అదాతను, జహామి=విడచుచున్నాను. అన్యమ్=అన్యcడైన దాతను, న జహామి=విడుచుటలేదు. వశమిత్=వశమగునట్లుగానే, చరామి=సంచరించుచున్నాను. అదాతను పరిత్యజించుట, దాతను స్వీకరించుట యనునదియే స్వవశత్వమని యర్థము. సమానమ్=భోగదానములందు సమానుcడుగా నున్నవాcడై, అర్థమ్=ధనము నర్థించువాcడునైన పురుషుని, భుఞ్జత్=పాలించుచు, అహమ్=నేను, పర్యేమి=అంతటను పొందుచున్నాను (ఆదుకొని యుందును). భోగమాత్ర లంపటుని పాలించను, ఆదుకొనియుండను కూడనని యభిప్రాయము. మామ్ అన్నమ్=ఈ విధముగ నదాతను పరిత్యజించుచు, దాతను

పరిత్యజింపకయు నుంటున్న అన్నదేవుఁడనైన నన్ను, కః మనుష్యఃఁ=ఏ మనుష్యుఁడు, దయేత?= నివారించును? ఏ యొకఁడును నన్ను నివారించుటకై సమర్థుఁడు కాఁడని యర్థము.

తాత్పర్యము : అర్థమునందే తాత్పర్యము వివరించఁబడినది. ఈ ఋక్కు పూర్వోక్త పశుసూక్తమునందు పురోడాశమునకు పురోనువాక్య.

4. మంత్రము : **పరాకే అన్నం నిహితం లోక ఏతత్। విశ్వైర్దేవైః పితృభిర్గుతమన్నమ్। యదద్యతే లుప్యతే యత్పరోప్యతే। శతతమీ సా తనూర్మే బభూవ, ఇతి।**

అర్థము : పరాకే లోకే =దూరస్థమైన పిత్రాదిలోకమునందు, ఏతత్ అన్నమ్=దత్తమైన యీ యన్నము, నిహితమ్= ఉంచఁబడినది, భవతి=అగుచున్నది. తత్ అన్నమ్=ఆ యన్నము, విశ్వైఃదేవైఃసర్వదేవతలచేతను, పితృభిఃపితృదేవతలచేతను, గుతమ్=రక్షించఁబడినది, భవతి=అగుచున్నది. యత్=ఏ యన్నము, అద్యతే=ప్రాణులచే భక్షింపఁబడుచున్నదో, యత్=ఏ యన్నము, లుప్యతే=నష్టమగుచున్నదో, యత్=ఏ యన్నము, పరోప్యతే=తమ యైశ్వర్యమును ప్రకటించుకొనుటకై వెలుపల పరిత్యజింపఁబడుచున్నదో, సా=ఐహికాముష్మికాన్న రూపమైన అది యంతయు, మే=అన్నదేవుఁడనైన నాయొక్క, శతతమీఃతనూఃశతసంఖ్యాకపూరణియైన తనువుగా, బభూవ=అయినది.

తాత్పర్యము : పూర్వమంత్రమునందు 'వశమిచ్చరామి మాం కో దయేత' అని చెప్పఁబడిన స్వాతంత్ర్యము నుపపాదించుటకై స్వమాహాత్మ్య మిచట వర్ణించఁబడుచున్నది. పారలౌకికము, ఐహికమునని యన్నముయొక్క వ్యవహారము రెండు విధములుగా నున్నది. దాత దేవలోకమునందుఁ గాని, పితృలోకమునందుఁ గాని 'నా కీ యన్నముండుఁగాక' యను యభిప్రాయముతోనే బ్రాహ్మణులకన్నమును దానము చేయుచున్నాఁడు. ఇందువలన దత్తమైన యన్నము దూరస్థమైన లోకమునందు నిహితమై యుంటున్నది. ఆ యన్నము ఆ యా లోకములందు సర్వదేవతలచేతను, పితృదేవతలచేతను స్వార్థము రక్షిత మగుచున్నది. అగ్నియందు హుతమైన దానిని, బ్రాహ్మణులకై దత్తమైనదానిని ఆశ్రయించి దేవతలు, పితృదేవతలును జీవించుచున్నారు. ఇది పారలౌకికమైన అన్నవ్యవహారము.

ఈ లోకమునందు (1 ప్రాణులు భుజించినదియు, (2) మాడినదై భాండమునందు ఉన్నది కాని, పర్యుషిత మగుట (చలిదియగుట) వలన చెడుకంపు గలదియు, (3) తమ యైశ్వర్యమును ప్రకటించుకొనుటకై వెలుపల పాఱవేయఁబడినదియునైన (ఐహికాముష్మికాన్నరూపమైన) యది యంతయు అన్నదేవుఁడనైన నాయొక్క శతసంఖ్యాపూరణియైన తనువైనది. నా మాహాత్మ్య మిటువంటిది. ఈ ఋక్కు పూర్వోక్త పురోడాశమునకు యాజ్య.

5. మంత్రము : **మహాన్తౌ చరూ సకృద్దుగ్ధేన పప్రౌ। దివం చ పృశ్నిం పృథివీం చ సాకమ్। తత్సం పిబన్తౌ న మినన్తి వేధసః। నైతద్ధ్యాయో భవతి నో కనీయః (2), ఇతి।**

అర్థము : సకృత్ దుగ్ధేన=ఒకమారు పితికిన పాలచేత, మహాన్తౌ చరూ=ప్రౌఢములైన కుంభములను, పప్రౌ=పూరించుచున్నాఁడు. తథా=ఆ విధముగ, పృశ్నిః=అల్పమైనను, దత్తమ్ అన్నమ్=దానము చేయఁబడిన యన్నము, పృథివీమ్=పృథివిని, దివమ్=దివిని, సాకం చ=లోకద్వయమును గూడ, పప్రౌ=పూరించుచున్నది. తత్=ఆ యన్నమును, సంపిబన్తః=బాగుగ భక్షించుచున్న, వేధసః=బుద్ధిమంతులు, న మినన్తి=అన్నమును గాని, తమ్ముఁగాని హింసించుట లేదు (నశింపఁజేయుట లేదు). అపి చ=మఱియు, ఏతత్=భోజనార్థమైన యీ యన్నము, భూయః న భవతి=అధిక మగుట లేదు. కనీయః న భవతి=తక్కువ యగుట లేదు.

తాత్పర్యము : ఇచట మఱుల మాహాత్మ్యమే చూపఁబడుచున్నది. లోకమునందు బహుక్షీరప్రదయైన గోవునుండి యొకమారు పితికిన పాలచే మహాకుంభములను నిండించుచున్నవిధముగ దానము చేయఁబడిన యన్న మల్పమైనను పృథివీ ద్యులోకములను రెండింటినిఁ గూడ పూరించుచున్నది. అగ్నియందుఁ గాని, బ్రాహ్మణులందుఁ గాని దత్తమైన యన్నము మంత్రపూత మగుచు సహస్రవిధముల ఫలించుచున్నది. ఈ విషయమునే ''యావదేకా దేవతా కామయతే యావదేకా తావదాహుతిః ప్రథతే'' అను శ్రుత్యంతరము చెప్పుచున్నది. దత్తమైన యా యన్నమును భక్షించుచున్న బుద్ధిమంతులు స్వాత్మను గాని, అన్నమును గాని నశింపఁజేయుట లేదు. దానపూర్వకమైన యన్నము వృద్ధినొందుచుండును కనుక నశించదని యర్థము. వృద్ధినొందుచున్న యన్నమును చిరకాలము భుజింతురు కనుక స్వాత్మను నశింపఁజేయుట లేదని యర్థము. మఱియు భోజనార్థమైన యీ దత్తాన్న మధికము కాదు. అల్పమును కాదు. అధికమైనచో నజీర్తి కలుగును. అల్ప మైనచో ఆఁకలి నివృత్తము కాదు. దానపురస్సరము యుక్తమైన ప్రమాణముతో భుజించినవారిని లోకద్వయమునందును పాలించునని యర్థము. ఈ ఋక్కు పూర్వోక్త పశుసూక్తమునందు హవిస్సునకు పురోనువాక్య.

6. మంత్రము : అన్నం ప్రాణమన్నమపానమాహుః । అన్నం మృత్యుం తము జీవాతుమాహుః । అన్నం బ్రహ్మాణో జరసం వదన్తి । అన్నమాహుః ప్రజననం ప్రజానామ్, ఇతి ।

అర్థము : అన్నమ్=అన్నమును, ప్రాణమును గాను, అన్నమ్=అన్నమును, అపానమ్=అపానమును గాను, ఆహుః=చెప్పుచున్నారు. అన్నమే=అన్నమును, మృత్యుమ్=మృత్యువును గాను, తమ్ ఉ=ఆ యన్నదేవునే, జీవాతుమ్=జీవనౌషధమునుగా, ఆహుః=చెప్పుచున్నారు, బ్రహ్మాణః=ఆయుర్వేద శాస్త్రాభిజ్ఞులైన బ్రాహ్మణులు, అన్నమ్ ఏవ=అన్నమునే, జరసం=జరాహేతువునుగా, వదన్తి=చెప్పుచున్నారు. అన్నమ్=అన్నమునే, ప్రజానామ్=ప్రజలకు, ప్రజననమ్=ఉత్పాదకమునుగా, ఆహుః=చెప్పుచున్నారు.

తాత్పర్యము : సర్వవ్యవహారకారణ మగుటవలన అన్నముయొక్క మాహాత్మ్యము నిర్వివాదము. ఎట్లనఁగా:- అన్నజన్య బలమువలననే ప్రాణవాయువు శరీరమున ఊర్ధ్వభాగమున సంచరించుచున్నది. అపానవాయువు అధోభాగమున సంచరించుచున్నది. అందువలన ఆ ప్రాణాపానవాయువులకు అన్ననామకత్వము చెప్పఁబడినది. రసవైషమ్యముచే వ్యాధిద్వారా మారక మగుటవలన అన్నమును మృత్యువునుగా చెప్పుచున్నారు. ఆ యన్నదేవునే జీవనౌషధముగాఁ గూడఁ జెప్పుచున్నారు. ఆ విషయము లోకప్రసిద్ధము. ఒకానొక యాహారవిశేషముచే శీఘ్రముగ నతిపలితత్వప్రాప్తి యని యాయుర్వేద ప్రసిద్ధి. కనుకనే ఆయుర్వేద

శాస్త్రాభిజ్ఞులైన బ్రాహ్మణు లన్నమునే జరాహేతువునుగాc జెప్పినారు. అన్నమే యింద్రియవృద్ధిద్వారా ప్రజోత్పాదక మగుచున్నదనియుc జెప్పుచున్నారు. ఈ ఋక్కు పూర్వోక్త హవిస్సునకు యాజ్య.

7. మంత్రము : **మోఘమన్నం విన్దతే అప్రచేతాः । సత్యం బ్రవీమి వధ ఇత్స తస్య । నార్యమణం పుష్యతి నో సఖాయమ్।**

కేవలాఘో భవతి కేవలాదీ, ఇతి ।

అర్థము : (అప్రదాతా=అన్నమును దానము చేయనివాcడు,) అప్రచేతాः=ప్రకృష్టజ్ఞాన రహితుcడై, మోఘమ్=వ్యర్థముగ, అన్నమ్=అన్నమును, విన్దతే=పొందుచున్నాcడు. సత్యమ్=యథార్థమును, బ్రవీమి=పలుకుచున్నాను. (నకేవలం వైయర్థ్యమ్=కేవలము వైయర్థ్యమే కాదు.) సः=దానము చేయcబడని యా యన్నపదార్థము, తస్య=దానరహితుcడైన యా పురుషునకు, వధः ఇత్=వధయే (వధవలె బాధకమే). సः=ఆ యప్రదాత, అర్యమణమ్=అర్యమాది దేవుని, న పుష్యతి=(అన్నాబాహుళ్యమువలన, అన్నముచే) పూజించుట లేదు.సఖాయమ్=అతిథిరూపుcడైన మనుష్యుని, న పుష్యతి=దానము చేయుట లేదు కనుక పోషించుట లేదు. కేవలాదీ=దానము చేయక కేవలము భుజించు నతcడు, కేవలాఘः=కేవలము పాపము కలవాcడే, భవతి=అగుచున్నాcడు.

తాత్పర్యము : అన్నదానము చేయని పురుషుcడు ప్రకృష్టజ్ఞాన రహితుcడై వ్యర్థముగానే యన్నమును పొందుచున్నాcడు. ఈ విషయమున నేను సత్యమునే పలుకుచున్నాను. కేవలము వైయర్థ్యమే కాదు. దానము చేయcబడని యా యన్నపదార్థము దానరహితుcడైన యా పురుషునకు వధవలె బాధకమే. వైయర్థ్య మెట్లనcగా:- అప్రదాతయైన పురుషుc డన్నముచే అర్యమాది దేవుని పూజించుట లేదు. దానము చేయుట లేదు కనుక అతిథిరూపుcడైన మనుష్యుని అన్నముచే పోషించుట లేదు. పరలోకమునం దుపయోగము లేదు కనుక వైయర్థ్యమని యర్థము. దానము చేయక కేవలము భుజించు నతcడు కేవలము పాపమును మాత్రమే సంపాదించుకొనుచున్నాcడు. కొంచెము కూడ పుణ్యమును సంపాదించుకొనుట లేదు. ఇది వధవలె నరక హేతు వగుచున్నది. ఈ ఋక్కు పూర్వోక్త హవిస్సునకు వికల్పిత యాజ్య.

8. మంత్రము : **అహం మేఘः స్తనయన్వర్షన్నస్మి । మామదన్త్యహమద్మ్యన్యాన్ (3) । అహగ్ం సదమృతో భవామి ।**

మదాదిత్యా అధి సర్వే తపన్తి, ఇతి ।

అర్థము : మేఘः=మేఘము, స్తనయన్=గర్జించుచు, వర్షన్=వర్షించుచు, వర్తతే=ఉంటున్నది. సः=ఆ మేఘము, అహమ్=నేను (అన్నదేవుcడు), అస్మి=అగుచున్నాను. దాతారः=అన్నదాతలు, మామ్=నన్ను (అన్నమును), అదన్తి=తినుచున్నారు. అన్యాన్=ఇతరులైన అదాతలను, అహమ్=నేను, అద్మి=తినుచున్నాను (నశింపcజేయుచున్నాను). అహమ్=నేను, దాతౄణామ్=దాతలకు, సత్=పథ్యమగుచు, అమృతः=అమరణ హేతువును, భవామి=అగుచున్నాను. సర్వే ఆదిత్యాः=ఆదిత్యు లందఱు, మదన్ననిమిత్తత్వాత్=నాయన్నము నిమిత్తమువలన, అధి తపన్తి=అధికముగ తపించుచున్నారు.

తాత్పర్యము : గర్జించుచు, వర్షించుచు నున్నట్టి మేఘము నేనే యగుచున్నాను. ''అగ్నౌ ప్రాస్తాSSహుతిः సమ్యగాదిత్యముపతిష్ఠతే. ఆదిత్యాజ్జాయతే వృష్టిः'' అను స్మృతి యీ విషయమునే చెప్పుచున్నది. అన్నదాతలు నన్ను సుఖముగ భక్షించుచున్నారు. అన్నదాతలు కానివారిని నేనే భక్షించుచున్నాను (విశేషముగ నశింపc

జేయుచున్నాను). నేనే దాతలకు పథ్యమగుచు నమరణ హేతు వగుచున్నాను. దేవత్వమును పొందించుచున్నానని యర్థము. ఆదిత్యు లందఱు మన్నిమిత్తమున నధికముగ తపించుచున్నారు. అన్నము లేనిచో వారు స్వయముగనే జీవించరు. ఇఁక నేవిధముగ తపింతురు? ఈ ఋక్కు పూర్వోక్త హవిస్సునకు వికల్పిత యాజ్య.

9. మంత్రము : **దే॒వీం వా॒చ మ॑జనయన్త దే॒వా యద్వా॒గ్వద॑న్తి, ఇతి ।**

వివరణము: ''వాచే వేహతమ్'' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమునందు ప్రతీకద్వయ మిచటఁ జూపఁబడినది. గర్భఘాతినియగు గోవు 'వేహత్' అని చెప్పఁబడుచున్నది. 'దేవీం వాచ మజనయన్త దేవాం' అనునది వపకు పురోనువాక్య. 'యద్వాగ్వదన్తి' అనునది యాజ్య. ఆ యుభయము 'ఉత నః ప్రియా' అనుచోట వ్యాఖ్యానించఁబడినది.

10. మంత్రము : **అన॑న్తమన్తా॒దధి॑నిర్మి॒తాం మ॒హీమ్ । యస్యాం॑ దే॒వా అ॑దధు॒ర్భోజ॑నాని । ఏకా॑క్షరాం ద్వి॒పదా॒గ్ం ష॑ట్పదాం చ । వా॒చం దే॒వా ఉ॑పజీవన్తి వి॒శ్వే, ఇతి ।**

అర్థము : దేవాః=ఇంద్రాది దేవతలు, యస్యామ్=ఏ వాక్కునందు, భోజనాని=భోజనములను, అదధుః=సంపాదించిరో, అనన్తామ్=అంతము లేనిదియు, అన్తాత్=పూర్వసృష్టి కంతమైన పరమేశ్వర రూపముకంటె, నధికముగ నిర్మించఁబడినదియు, ఏకాక్షరామ్=ప్రణవరూపమును, ద్విపదామ్=సంస్కృతాపశబ్దరూపమును, షట్పదామ్=ప్రాకృతపైశాచికాదిభేదముచే షడ్విధమును, మహీమ్=కనుకనే గొప్పదియునగు, తాం వాచమ్=ఆ వాక్కును, విశ్వే దేవాః=సర్వదేవతలు, ఉపజీవన్తి=స్వ భోజన హేతువునుగాఁ జేసికొని జీవించుచున్నారు.

తాత్పర్యము : 'ఇన్ద్రాయ స్వాహా' అను మంత్రము నుచ్చరించుచు హోమము చేయఁబడిన హవిస్సును దేవతలు భుజించుచున్నారు. సర్వదేవతలకు మంత్రపురస్సరముగ దత్తమైన యన్నమే జీవన హేతువు. కనుక ఇంద్రాది దేవతలు వాక్కునందు భోజనములను సంపాదించిరని యర్థము. ఆ వాక్కు అనంత మైనది. లౌకిక శబ్దములకుఁ గాని, వైదిక శబ్దములకుఁ గాని అంతము లేదు. కనుకనే ''బృహస్పతిశ్చ వక్తా, ఇన్ద్రశ్చాధ్యేతా, దివ్యం చ వర్షసహస్ర మధ్యయనకాలః, శబ్దపారాయణస్యాన్తం న జగామ'' - 'బృహస్పతి వక్త, ఇంద్రుఁడు అధ్యేత, దేవతల మానము ప్రకారము వేయిసంవత్సరములు అధ్యయనకాలము, అయినను శబ్ద పారాయణముయొక్క అంతము కాలేదు' అని వ్యాకరణ మహాభాష్యకారుఁడైన పతంజలిమహర్షి యుదాహరించియుండెను.

పరమేశ్వరునియందు జగత్తు లీనమగుచున్నది కనుక పూర్వసృష్టి కంతము పరమేశ్వర రూపము. ఆ పరమేశ్వరునికంటె నధికముగ వాక్కు నిర్మిత మైనది. అది ప్రణవరూపము కావున ఏకాక్షరము. సంస్కృత శబ్దములు, అపశబ్దములును కలది కనుక ద్విపద. ప్రాకృత పైశాచికాది భేదముచే షడ్విధ మైనది. కనుకనే యా వాక్కు మహాంత మైనది. ఈ ఋక్కు పూర్వోక్త పశుసూక్తమునందు పురోడాశమునకు పురోనువాక్య.

11. మంత్రము :**వాచం దేవా ఉపజీవన్తి విశ్వే । వాచం గన్ధర్వాః పశవో మనుష్యాః । వాచీమా విశ్వా భువనాన్యర్పితా (4)। సా నో హవం జుషతామిన్ద్రపత్నీ, ఇతి ।**

అర్థము : విశ్వే దేవాః=సర్వదేవతలు, వాచమ్ ఉపజీవన్తి=వాక్కు నాశ్రయించి జీవించుచున్నారు. గన్ధర్వాః=గంధర్వులు, పశవః=గవాది పశువులు, మనుష్యాః=మనుష్యులు, వాచమ్ ఉపజీవన్తి=వాక్కు నాశ్రయించి జీవించుచున్నారు. ఇమా విశ్వా భువనాని=ఈ సర్వలోక నివాసులైన ప్రాణులు, వాచి అర్పితా=వాక్కునం దర్పించఁబడినారు. సా=అటువంటి వాక్కు, ఇన్ద్రస్య పత్నీ=ఇంద్రుని పాలించుచున్న దగుచు, నః=మాయొక్క, హవమ్= హవిస్సును, జుషతామ్=సేవించుఁగాక. ఇమా=ఇమాని. విశ్వా=విశ్వాని. అర్పితా=అర్పితాని.

తాత్పర్యము : పూర్వమంత్రమునందు చెప్పఁబడినరీతిగా సర్వదేవతలు ఆహుతికాలీన మంత్రరూప వాక్కునే ఆశ్రయించి జీవించుచున్నారు. గంధర్వులు, మనుష్యులును వాక్కుతోనే వ్యవహరించుచున్నారు. గవాది పశువులకుఁ గూడ హంభారవాది రూపమైన వాక్కుతోనే వ్యవహారము కనఁబడుచున్నది. కావున సర్వలోక నివాసులైన యీ ప్రాణులు వాక్కునందే అర్పించఁబడిరి. వాక్కునే యాశ్రయించి జీవించుచున్నారని యర్థము. ఇటువంటి వాక్కు ఇంద్రుని పాలించుచున్న దగుచు మా యీ హవిస్సును సేవించుఁగాక. ఈ ఋక్కు పూర్వోక్త పురోడాశమునకు యాజ్య.

12. మంత్రము :**వాగక్షరం ప్రథమజా ఋతస్య । వేదానాం మాతా కమృతస్య నాభిః । సా నో జుషాణోపయజ్ఞ మాగాత్ । అవన్తీ దేవీ సుహవా మే అస్తు, ఇతి ।**

అర్థము : వాక్=పూర్వోక్తమైన వాక్కు, అక్షరమ్=పరమాత్మస్వరూపము. సా=ఆ వాక్కు, ఋతస్య=యజ్ఞమునకు, ప్రథమజా=ప్రథమమున ఉత్పాదయిత్రి. వేదానామ్=ఋగాది వేదములకు, మాతా=తల్లి. అమృతస్య=దేవత్వమునకు నాభిః=ప్రాప్తి. సా=ఆ వాగ్దేవి, జుషాణా=ప్రీతియుక్త యగుచు, నః=మాయొక్క, యజ్ఞమ్=యజ్ఞమును, ఉపాగాత్=పొందుఁగాక. సా చ దేవీ=ఆ వాగ్దేవియు, అవన్తీ=మమ్ము రక్షించుచున్నదై, మే=నాకు, సుహవా=సుఖముగ నాహ్వానింప సాధ్యమై, అస్తు=అగుఁగాక.

తాత్పర్యము : వాక్కు పరమాత్మనుండి పుట్టుటవలన అవినశ్వరమైన పరమాత్మ స్వరూపము. మంత్రములచే కర్మలు పుట్టుచున్నవి కదా! కనుకనే 'తదేతత్సత్యం మన్త్రేషు కర్మాణి కవయో యాన్యపశ్యన్' అను శ్రుతి చెప్పుటచే వాక్కు ప్రథమమున యజ్ఞమును పుట్టించినది. ఋగాది వేదములు వాగ్విశేషరూపము లగుటవలన వాక్కు వేదములకు తల్లి. దేవత్వమునకు ప్రాప్తి యా వాక్కు. వాచి సహ్యతే=బధ్యతే మన్త్రపూర్వకానుష్ఠానేన తత్ప్రాప్తిః. మంత్రపూర్వకమైన యనుష్ఠానముచే దేవత్వము ప్రాప్తించునని యర్థము. అటువంటి వాగ్దేవి ప్రీతియుక్తయై మా యజ్ఞమును పొందుఁగాక. ఆ వాగ్దేవి మమ్ము రక్షించుచున్నదై నాకు సుఖముగ నాహ్వానింప శక్య మగుఁగాక. ఈ ఋక్కు పూర్వోక్త పశుసూక్తమునందు హవిస్సునకు పురోనువాక్య.

13. మంత్రము :**యామృషయో మన్త్రకృతో మనీషిణః । అన్వైచ్ఛన్దేవాస్తపసా శ్రమేణ । తాం దేవీం వాచగ్ం హవిషా యజామహే । సా నో దధాతు సుకృతస్య లోకే, ఇతి ।**

అర్థము : మన్త్రకృతః=సంప్రదాయ ప్రవర్తక రూపమున మంత్రకర్మకర్తలును, మనీషిణః=బుద్ధిమంతులునగు (ధారణశక్తియుక్తులునగు), ఋషయః=వసిష్ఠాది ఋషులు, శ్రమేణ తపసా=బహుప్రయాస సాధ్యమైన తపస్సుచేత, తథా=ఆ విధముగ, దేవాశ్చ=దేవతలును, యాం వాచమ్ అన్వైచ్ఛన్=ఏ వాక్కు ననుక్రమముగ పొంద నిచ్ఛయించిరో, తాం వాచం దేవీమ్=అటువంటి వాగ్దేవిని, హవిషా=హవిస్సుచేత, యజామహే=యజించు(పూజించు)చున్నాము. సా చ=ఆ వాగ్దేవియు, సుకృతస్య లోకే=పుణ్యకర్మకు ఫలమైన లోకము నందు, నః=మమ్ము, దధాతు=స్థాపించుఁగాక.

తాత్పర్యము : మంత్రకృత్వాది గుణ విశిష్టులైన వసిష్ఠాది మహర్షులు, దేవతలును బహుప్రయాస సాధ్యమైన తపస్సుచే పూర్వోక్తమైన వాక్కును పొందినారు. కనుకనే -

'యుగాన్తే ఽన్తర్హితా న్వేదా న్సేతిహాసా న్మహర్షయః ।
లేభిరే తపసా పూర్వ మనుజ్ఞాతాః స్వయమ్భువా॥'

అని స్మృతి చెప్పుచున్నది. అటువంటి వాగ్దేవిని మేము హవిస్సుచే పూజించుచున్నాము. ఆ వాగ్దేవియు సుకృతమునకు ఫలమైన లోకమునందు మమ్ము స్థాపించుఁగాక.

14. మంత్రము :**చత్వారి వాక్పరిమితా పదాని (5) । తాని విదుర్బ్రాహ్మణా యే మనీషిణః । గుహా త్రీణి నిహితా నేఙ్గయన్తి। తురీయం వాచో మనుష్యా వదన్తి, ఇతి ।**

అర్థము : సా వాక్=పూర్వోక్తమైన యా వాక్కు, పరిమితా(ని)=పరిమితములైన, చత్వారి పదాని=నాలుగు పాదములను(అవయవములను), ప్రాప్య=పొంది, వర్తతే=ఉంటున్నది. యే బ్రాహ్మణాః మనీషిణః=శాస్త్రజ్ఞులును, బుద్ధిమంతులునగు ఎవరు కలరో, తే=వారు, విదుః=తెలిసికొనిరి. త్రీణి=పర, పశ్యన్తి, మధ్యమ అనెడి మూఁడు పదములు, గుహా=శరీర మధ్యమునందు(గుహయందు), నిహితా(ని)=స్థాపించఁబడినవై, వర్తన్తే=ఉంటున్నవి. నేఙ్గయన్తి=వెలుపల ప్రసరించుటలేదు. వాచః=ఆ వాక్కుయొక్క, తురీయమ్='వైఖరి' యను పదమును, మనుష్యాః=సర్వమనుష్యులు, వదన్తి=పలుకుచున్నారు.

తాత్పర్యము : పూర్వోక్తమైన వాక్కు పరిమితిచే పరిచ్ఛిన్నములైన నాలుగు పదములను పొంది యుంటున్నది. మనీషులైన శాస్త్రజ్ఞులు ఆ నాలుగు పదములను తెలిసికొనిరి. ఇతరులైన మూఢులు తెలిసికొనలేదు. కారణమేమనఁగా:- పర, పశ్యన్తి , మధ్యమ అనెడి మూఁడు పదములు (గుహయందు) శరీరమధ్యమందు స్థాపితములై యున్నవి. అవి వెలుపల ప్రసరించుటలేదు. వాక్కుయొక్క వైఖరి యనెడి నాల్గవ పదమును మనుష్య లందఱు పలుకుచున్నారు. ఈ ఋక్కు పూర్వోక్త హవిస్సునకే వికల్పిత యాజ్య.

15. మంత్రము : **శ్రద్ధా యా కగ్నిः సమిధ్యతే । శ్రద్ధయా విన్దతే హవిः । శ్రద్ధాం భగస్య మూర్ధని । వచసా కవేదయామసి,**

ఇతి ।

అర్థము : శ్రద్ధయా = శ్రద్ధచే, అగ్నిः = ఈ యగ్ని, సమిధ్యతే = బాగుగ జ్వలింపఁజేయఁబడుచున్నాఁడు. శ్రద్ధయా = శ్రద్ధచే, హవిः = హవిస్సును, విన్దతే = పొందుచున్నాఁడు. భగస్య = సౌభాగ్యముయొక్క, మూర్ధని = ఉపరిభాగము నందు, శ్రద్ధామ్ = శ్రద్ధను, వచసా = వాక్యముచేత, ఆవేదయామసి = తెలియపఱుచు చున్నాము.

తాత్పర్యము : శాస్త్రార్థమునందు విశ్వాసాతిశయ రూపమైన చిత్తవృత్తి శ్రద్ధయని యర్థము. విశ్వాసాతిశయముచే అనితరమైన భక్తిచే ఈ యగ్ని బాగుగ జ్వలింపఁజేయఁబడుచున్నాఁడు. హవిస్సు కూడ అట్టి శ్రద్ధచే లభ్య మగుచున్నది. జనులయెడుట శ్రద్ధ సౌభాగ్యహేతు వని ప్రఖ్యాపనము చేయుచున్నాము. ''శ్రద్ధాయై వేహతమ్'' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమునందు వపకు ఇది పురోనువాక్య.

16. మంత్రము : **ప్రియగ్ం శ్రద్ధే దదతः । ప్రియగ్ం శ్రద్ధే దిదాసతः । ప్రియం భోజేషు యజ్వసు (6) । ఇదం మ ఉదితం కృధి, ఇతి ।**

అర్థము : హే శ్రద్ధే! = ఓ శ్రద్ధాదేవీ!, దదతः = ఇప్పుడు దానము చేయుచున్న, మే = నాకు, ప్రియమ్ = అభీష్టము, సిధ్యతు = సిద్ధించుఁగాక. దిదాసతः = ఏతదనంతరము కూడ ఇచ్చునట్టి, మే = నాకు, ప్రియమ్, సిధ్యతు. భోజేషు = భోగపరములైన జంతువులందు, యజ్వసు చ = యజమానులందును, ప్రియమ్ = అభీష్టము, భవతు = అగుఁగాక. ఇదమ్ = ఈ యనంతరోక్తమైన మే = నాయొక్క ప్రియమ్ = ప్రియమును, ఉదితమ్ = అధికముగా, కృధి = చేయుము.

తాత్పర్యము : ఓ శ్రద్ధా! ఇప్పుడును, ఏతదనంతరమును దానము చేయునట్టి నాకు అభీష్టము సిద్ధించుఁగాక. భోగపరములైన జంతువులందు, యజమానులందు నభీష్ట మగుఁగాక. అనంతరోక్తమైన (యజమానులందు) ప్రియమును, నా యభీష్టము నధికముగఁ జేయుము. ఈ ఋక్కు పూర్వోక్త వపకు యాజ్య.

17. మంత్రము : **యథా దేవా అసురేషు । శ్రద్ధాముగ్రేషు చక్రిరే । ఏవం భోజేషు యజ్వసు । అస్మాకముదితం కృధి,**

ఇతి ।

అర్థము : యథా = ఏ విధముగ, దేవాः = దేవతలు, ఉగ్రేషు అసురేషు = ఉగ్రులైన యసురులందు, శ్రద్ధాం చక్రిరే = 'ఈ యసురు లవశ్యము హంతవ్యులని' దృఢమైన యిచ్ఛను చేసిరో, ఏవమ్ = ఈ విధము, అస్మాకమ్ = మాకు, భోజేషు = ఫలభోగములందు, యజ్వసు = తత్సాధకులైన యజ్వలందును, ఉదితం కృధి = ప్రియము నధికముగఁ జేయుము.

తాత్పర్యము : ఓ శ్రద్ధా! లోకమునందు దేవతలు ఉగ్రులైన యసురులందు 'ఈ యసురు లవశ్యము హంతవ్యులని' దృఢమైన యిచ్ఛను చేయుచున్నవిధముగ ఫలభోగములందు, తత్సాధకులైన యజ్వలందును మాకు ప్రియమునధికముగc జేయుము. ఈ ఋక్కు పూర్వోక్త పశుసూక్తమందు పురోడాశమునకు పురోనువాక్య.

18. మంత్రము :శ్రద్ధాం దేవా యజమానాः । వాయుగోపా ఉపాసతే । శ్రద్ధాగ్ం హృదయ్యయా ऽ ऽకూత్యా । శ్రద్ధయా హూయతే హవిः, ఇతి ।

అర్థము : హే దేవాः!=ఓ యింద్రాది దేవతలారా!, యజమానాः=ఈ యజమానులు, వాయుగోపాः=స్వకీయ ప్రాణవాయు రక్షకు లగుచు, శ్రద్ధామ్=శ్రద్ధను, ఉపాసతే=సేవించుచున్నారు. హృదయ్యయా=హృదయమందు కలిగిన, ఆకూత్యా=సంకల్పక్రియచేత, శ్రద్ధామ్=శ్రద్ధను, ఉపాసతే=అత్యాదరముతో సేవించుచున్నారు. హవిः అపి=హవిస్సు కూడ, శ్రద్ధయా=శ్రద్ధతో, హూయతే=హోమము చేయcబడుచున్నది.

తాత్పర్యము : ఓ యింద్రాది దేవతలారా! ఈ యజమానులు తమ ప్రాణములను రక్షించుకొనుచు శ్రద్ధను సేవించుచున్నారు. ఈ యర్థమే యీ విధముగ స్పష్టముగc జేయcబడుచున్నది:- హృదయమందు కలిగిన సంకల్పక్రియచేత శ్రద్ధ నత్యాదరముతో సేవించుచున్నారు. హవిస్సు కూడ శ్రద్ధతో హోమము చేయcబడుచున్నది. ఈ ఋక్కు పూర్వోక్త పురోడాశమునకు యాజ్య.

19. మంత్రము :శ్రద్ధాం ప్రాతర్హవామహే (7) । శ్రద్ధాం మధ్యందినం పరి । శ్రద్ధాం సూర్యస్య నిమ్రుచి । శ్రద్ధే శ్రద్ధాపయేహ మా, ఇతి ।

అర్థము : శ్రద్ధామ్=శ్రద్ధాదేవిని, ప్రాతఃr=ప్రాతఃకాలమునందు, హవామహే=ఆహ్వానించుచున్నాము. శ్రద్ధామ్=శ్రద్ధాదేవిని, మధ్యందినం పరి=మధ్యందిన సమీపమునc గూడ, హవామహే. శ్రద్ధామ్, సూర్యస్య=సూర్యుని యొక్క, నిమ్రుచి=అస్తమయసమయమందుc గూడ, హవామహే. హే శ్రద్ధే!,=ఓ శ్రద్ధాదేవీ!, ఇహ=ఈ కర్మయందు, మా=నన్ను, శ్రద్ధాపయ=విశ్వాసయుక్తునిగాc జేయుము.

తాత్పర్యము : శ్రద్ధాదేవిని ప్రాతర్మధ్యందిన సాయంకాలములందుc గూడ నాహ్వానించుచున్నాము. ఓ శ్రద్ధాదేవీ! నీ వీ కర్మయందు నన్ను విశ్వాస యుక్తునిగాc జేయుము. ఈ ఋక్కు పూర్వోక్త పశుసూక్తమునందు హవిస్సునకు పురోనువాక్య.

20. మంత్రము :శ్రద్ధా దేవానధివస్తే । శ్రద్ధా విశ్వమిదం జగత్ । శ్రద్ధాం కామస్య మాతరమ్ । హవిషా వర్ధయామసి, ఇతి ।

అర్థము : శ్రద్ధా=శ్రద్ధాదేవి, దేవాన్= అధివస్తే=దేవతలం దధివసించుచున్నది. ఇదం విశ్వం జగత్=ఈ సర్వజగత్తు, శ్రద్ధా=శ్రద్ధామయము. కామస్య మాతరమ్=కామ్యమాన ఫలము నుత్పాదింపజేయునట్టి శ్రద్ధామ్=శ్రద్ధాదేవిని, హవిషా=హవిస్సుచే, వర్ధయామసి=అభివృద్ధనుగాc (సంతుష్టనుగా)చేయుచున్నాము.

తాత్పర్యము : ఈ శ్రద్ధాదేవి దేవతలం దధివసించుచున్నది. (ఉంటున్నది). ఇచ్చా విశ్వాసములు లేకుండనే వ్యవహారము ఉండదు కనుక ఈ సర్వజగత్తు శ్రద్ధామయము. కామ్యమాన (కోరఁబడుచున్న) ఫలముల నుత్పాదింపఁ జేయునట్టి శ్రద్ధాదేవిని హవిస్సుచే సంతుష్టనుగాఁ జేయుచున్నాము. ఇది పూర్వోక్త హవిస్సునకు యాజ్య.

21. మంత్రము :**బ్రహ్మ జజ్ఞానం ప్రథమం పురస్తాత్ । వి సీమతః సురుచో వేన ఆవః । స బుధ్నియా ఉపమా అస్య విష్ఠాః (8) । సతశ్చ యోనిమసతశ్చ వివ॑ఃఇతి ।**

అర్థము : బ్రహ్మ=జగత్కారణమైన బ్రహ్మ, జజ్ఞానమ్=సృష్ట్యాదియందు పుట్టుచున్న దగుచు, పురస్తాత్=తూర్పుదిక్కునందు, వేనఃకమనీయుఁడైన యాదిత్యుఁడుగా, భూత్వా=అయి, సురుచఃబాగుగ దీపించుచున్నవాఁడై, సీమతఃపూర్వ దక్షిణ పశ్చిమోదగ్దిగ్విశేష సీమలను విభజించి, ఆవఃఆవరించెను. సఃఆ యాదిత్యుఁడు, బుధ్నియాఃమూలకారణమునం దుద్భవించిన ఆకాశ వాయ్వగ్ని జల పృథువులను, విష్ఠాఃవిభజించి యున్నవిగా, అకరోత్చేసెను. తథాఆ విధముగ, అస్యఈఃసతశ్చ=విద్యమానమైన గిరినదీసముద్రాదికమునకును, అసతశ్చఅవిద్యమానమునకు, యోనిమ్కారణమైన, ఉపమాప్రమాభ్రాంతిరూపమును, వివఃవివరించెను. సర్వజగద్వ్యవస్థను నిర్మించెనని యర్థము.

తాత్పర్యము : సర్వజగత్కారణమైన పరబ్రహ్మము సృష్ట్యాదియందు పుట్టుచు తూర్పుదిక్కునందు కమనీయుఁడైన యాదిత్యుఁడుగా అయి, దీపించుచు పూర్వ దక్షిణ పశ్చిమోత్తర దిగ్విశేషసీమల నావరించెను. ఆ యాదిత్యుఁడు మూలమైన బ్రహ్మమునుండి పుట్టిన యాకాశవాయ్వగ్నిజల పృథువులను విభజించి యుండునవిగాఁ జేసెను. ఆ విధముగ ఈ విద్యమానమైన గిరినదీసముద్రాదికమునకును, అవిద్యమానమునకును (అసత్తునకును) కారణమైన ప్రమాభ్రాంతిరూపమును వివరించెను. సర్వజగద్వ్యవస్థను నిర్మించెనని యర్థము. 'బ్రహ్మణ ఋషభమ్' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమునందు వపకు ఈ ఋక్కు పురోనువాక్య.

22. మంత్రము :**పితా విరాజామృషభో రయీణామ్ । అన్తరిక్షం విశ్వరూప ఆవివేశ । తమర్కైరభ్యర్చన్తి వత్సమ్ । బ్రహ్మ సన్తం బ్రహ్మణా వర్ధయన్తఃఇతి ।**

అర్థము : విరాజామ్=విశేషముగ రాజిల్లుచున్న, రయీణామ్=ధనములకు, పితాపాలకుఁడు, ఋషభఃశ్రేష్ఠుఁడు, విశ్వరూపఃపూర్వాహ్నాదులందు, వసంతాది కాలవిశేషములందును బహురూపుఁడునగు, సఃఅయమ్=పూర్వోక్తుఁడైన యీ యాదిత్యుఁడు, అన్తరిక్షమ్ ఆవివేశఅంతరిక్షమును ప్రతిదినము ప్రవేశించుచున్నాఁడు. (వర్తమానార్థమున భూతకాలిక ప్రయోగము.) బ్రహ్మ సన్తమ్=పరబ్రహ్మస్వరూపుఁడే అయి ఉంటున్న, తమ్=ఆ యాదిత్యుని, వత్సం యథా దోగ్ధుకామాఃపురుషాఃపాలుపితుక నిచ్ఛయించుచున్న పురుషులు దూడనువలె, బ్రహ్మణామంత్రముచే, వర్ధయన్తఃవృద్ధినొందించుచున్న బ్రాహ్మణులు, అర్కైఃఅర్చనీయములచే, అభ్యర్చయన్తిఅంతటను పూజించుచున్నారు.

తాత్పర్యము : పూర్వోక్తుడైన యాదిత్యుడు ధనములకు పాలకుడు. శ్రేష్ఠుడు. పూర్వాహ్ణాదులందు, వసంతాది కాలవిశేషములందును బహురూపుడు. అట్టి యీ యాదిత్యుడు ప్రతిదినము అంతరిక్షమును ప్రవేశించుచున్నాడు. పరబ్రహ్మస్వరూపుడుగానే యుంటున్న యా యాదిత్యుని మంత్రముచే వృద్ధి నొందించుచున్న బ్రాహ్మణులు గోవునుండి పాలుపితుక నిచ్చుయించుచున్న పురుషులు దూడను లాలించుచున్నవిధముగ అర్చనీయములచే నంతటను పూజించుచున్నారు. ఇది పూర్వోక్త వపకు యాజ్య.

23. మంత్రము :**బ్రహ్మ దేవానజనయత్ । బ్రహ్మ విశ్వమిదం జగత్ । బ్రహ్మణః క్షత్రం నిర్మితమ్ । బ్రహ్మ బ్రాహ్మణ ఆత్మనా, ఇతి ।**

అర్థము : బ్రహ్మ=జగత్కారణమైన పరబ్రహ్మము, దేవాన్=ఇంద్రాది దేవతలను, అజనయత్=పుట్టించెను. బ్రహ్మ=పరబ్రహ్మము, ఇదం విశ్వం జగత్=ఈ సర్వజగత్తును, అజనయత్. బ్రహ్మణః= పరబ్రహ్మమునుండి, క్షత్రమ్=క్షత్రియజాతి, నిర్మితమ్=నిర్మించబడినది. బ్రహ్మ=పరబ్రహ్మము, ఆత్మనా=స్వస్వరూపముచే, బ్రాహ్మణః=బ్రాహ్మణుడు, అభవత్=అయెను.

తాత్పర్యము : జగత్కారణమైన పరబ్రహ్మము ఇంద్రాది దేవతలను, ఈ సర్వజగత్తును పుట్టించెను. క్షత్రియజాతి బ్రహ్మనుండి నిర్మిత మైనది. పరబ్రహ్మ స్వస్వరూపముచేతనే బ్రాహ్మణుడాయెను. బ్రాహ్మణశరీరమునందు పరబ్రహ్మముయొక్క యావిర్భావము కలదు కదా! కనుకనే అధ్యాపనాదికము బ్రాహ్మణునకు సంభవించినది. ఈ ఋక్కు పూర్వోక్త పశుసూక్తమునందు పురోడాశమునకు పురోనువాక్య.

24. మంత్రము :**అన్తరస్మిన్నిమే లోకాః (9) । అన్తర్విశ్వమిదం జగత్ । బ్రహ్మైవ భూతానాం జ్యేష్ఠమ్ । తేన కో కర్షతి స్పర్ధితుమ్, ఇతి ।**

అర్థము : అస్మిన్=ఈ పరబ్రహ్మమునందు, అన్తః=మధ్యమున, ఇమే లోకాః=ఈ భూరాదిలోకములు, అవస్థితాః=అవస్థితము లైనవి. అన్తః=పరబ్రహ్మమునందు మధ్యమునందు, ఇదం విశ్వం జగత్=ఈ సమస్తమైన స్థావర జంగమాత్మక జగత్తు, అవస్థితమ్=అవస్థిత మైనది. తత్=ఆ కారణమువలన, బ్రహ్మైవ=పరబ్రహ్మమే, భూతానామ్=ఆకాశాది పంచ మహాభూతములలోను, ప్రాణినాం చ=ప్రాణులలోను, జ్యేష్ఠమ్=అతిశయముగ శ్రేష్ఠము, ప్రశస్తము కూడ, తేన=అటువంటి పరబ్రహ్మముతో, స్పర్ధితుమ్=పోటికై, కః అర్హతి=ఎవడర్హుడగుచున్నాడు?

తాత్పర్యము : ఈ పరబ్రహ్మమునందు లోపల ఈ భూరాది లోకములు, స్థావరజంగమాత్మకమైన యీ సర్వజగత్తు అవస్థితము లైనవి. కావున పరబ్రహ్మమే ఆకాశాది పంచ మహాభూతములలోను, ప్రాణులలోను అతిశయముగ శ్రేష్ఠము, ప్రశస్తము కూడ. అటువంటి పరబ్రహ్మముతో పోటికై యెవడర్హుడగును. తత్సమానునకే స్పర్ధ యుక్తము. ఆ బ్రహ్మముతో సమానుడొక్కడును లేడుం ఈ ఋక్కు పూర్వోక్త పురోడాశమునకు యాజ్య.

25. మంత్రము :**బ్రహ్మన్దేవాస్త్రయస్త్రిగ్ంశత్ । బ్రహ్మన్నిన్ద్రప్రజాపతీ । బ్రహ్మన్ద విశ్వా భూతాని। నావీవన్తః సమాహితా, ఇతి।**

అర్థము : బ్రహ్మన్=పరబ్రహ్మమునందు, త్రయస్త్రింశత్ దేవాః = 'యే దేవా దివ్యేకాదశస్థ' అని చెప్పఁబడిన ముప్పది ముగ్గురు దేవతలు, బ్రహ్మన్=బ్రహ్మమందు, ఇన్ద్రప్రజాపతీ=దేవస్వాములైన యింద్రప్రజాపతులును, బ్రహ్మన్ హ=పరబ్రహ్మమునందే, విశ్వా(ని) భూతాని=సమస్తములైన స్థావరజంగమములును, నావీవ=నావయందు వలె, అన్తః=లోపల, సమాహితా(ని)=అవస్థితము లైనవి.

తాత్పర్యము : సముద్రమును గాని, నద్యాదులను గాని దాఁటునట్టి సమయమునందు తరణసాధనమైన నావయందు మధ్యమునచేతనములు, అచేతనములునైన వస్తువులు ఉండువిధముగపరబ్రహ్మమందే 'యే దేవా దివ్యేకాదశస్థ' అని చెప్పఁబడిన ముప్పదిముగ్గురు దేవతలు, దేవస్వాములైన యింద్రప్రజాపతులు, సమస్తములైన స్థావరజంగమములు నవస్థితము లైనవి. ఇది పూర్వోక్త పశువుయొక్క సూక్తమందు హవిస్సునకు పురోనువాక్య.

26. మంత్రము :**చతస్ర ఆశాః ప్రచరన్త్యగ్నయః । ఇమం నో యజ్ఞం నయతు ప్రజానన్ । ఘృతం పిన్వన్నజరగ్ం సువీరమ్ (10) । బ్రహ్మ సమిద్భవత్యాహుతీనామ్, ఇతి ।**

అర్థము : యథోక్తే బ్రహ్మణి=యథోక్తమైన పరబ్రహ్మమునందు, చతస్రః ఆశాః=నాలుగు విధములైన ప్రాచ్యాది దిక్కులను గూర్చి, అగ్నయః=ఆహవనీయాద్యగ్నులు, ప్రచరన్తు=ప్రకర్షముగ వర్తించుఁగాక. (తథావిధః సర్వాధార పరమాత్మా=అటువంటి సర్వాధారపరమాత్మ,) అజరమ్=అవినశ్వరమును, సువీరమ్=యోగ్యాపత్యహేతుభూతమునగు, ఘృతమ్=ఆహుతిరూపమైన యీ నేతిని, పిన్వన్=త్రాగుచు, నః=మాయొక్క, ఇమం యజ్ఞమ్=ఈ యజ్ఞమును, ప్రజానన్=ప్రకర్షముగ ననుసంధానము చేయుచున్నవాఁడై, నయతు=సమాప్తిని పొందించుఁగాక. కింబహునా?=వేయేల?, ఆహుతీనామ్=మే మనుష్ఠించుచున్న యాహుతులకు, బ్రహ్మ=పరబ్రహ్మమే, సమిద్భవతి=బాగుగ ప్రకాశక మగుచున్నది.

తాత్పర్యము : పూర్వోక్తపరబ్రహ్మమునందు నాలుగువిధములైన ప్రాచ్యాది దిక్కులందు ఆహవనీయాద్యగ్నులు బాగుగ వర్తించుఁగాక. అనఁగా - ప్రాగ్దిశయందు ఆహవనీయాగ్ని దక్షిణదిశయందు దాక్షిణాగ్ని, పశ్చిమదిశయందు ఆహవనీయపచనము, ఉత్తరదిశయందు ఆగ్నీధ్రీయము బాగుగ వర్తించుఁగాక యని యర్థము. అటువంటి పరమాత్మ అజరత్వాది గుణవిశిష్టమైన యాహుతిరూప ఘృతమును త్రాగుచు మా యీ యజ్ఞము ననుసంధానము చేయుచు సమాప్తి నొందించుఁగాక. వేయేల? మే మనుష్ఠించుచున్న యాహుతుల కా పరబ్రహ్మమే ప్రకాశక మగుచున్నది. ఈ ఋక్కు పూర్వోక్త హవిస్సునకు యాజ్య.

27. మంత్రము :**ఆ గావో అగ్మన్నుత భద్రమక్రన్ । సీదన్తు గోష్ఠే రణయన్త్వస్మే । ప్రజావతీః పురురూపా ఇహ స్యుః ।**

ఇన్ద్రాయ పూర్వీరుషసో దుహానాః, ఇతి ।

అర్థము : గాః=గోవులు, ఆగ్మన్=ఇచ్చటకు వచ్చుఁగాక. ఉత=మఱియు, భద్రమ్=కల్యాణమును (మంగళమును), అక్రన్=చేయుఁగాక. గోష్ఠే=మా గోశాలయందు, సీదన్తు=ఉండుఁగాక. అస్మే=మమ్ము, రణయన్తు=

రమింపఁజేయుఁగాక. ఇహ=మా గృహమునందు, ప్రజావతీః=బహువత్సోపేతములును, పురురూపాఃశ్వేత కృష్ణాది రూపమున బహురూపములు కలవియు, స్యుఃఅగుఁగాక. ఉషసఃఉషఃకాలముకంటె, పూర్వీఃపూర్వములైన రాత్రులందు, ఇన్ద్రాయఇంద్రునికై, దుహానాఃసాన్నాయ్యాదులకై పాలు పితుకుచున్నవై (ఇచ్చుచున్నవై), తిష్ఠన్తుఉండుఁగాక.

తాత్పర్యము : తాత్పర్యము స్పష్టము. 'ఆ గావో అగ్మన్నుత' ఇత్యాది ఋక్కులచే నుపహోమములను చేయవలెను. ఆ యెనిమిది ఋక్కులలో నిది ప్రథమ ఋక్కు.

28. మంత్రము :ఇన్ద్రో యజ్వనే పృణతే చ శిక్షతి । ఉపేద్దదాతి న స్వం ముషాయతి । భూయో భూయో రయిమిదస్య వర్ధయన్ । అభిన్నే ఖిల్లే నిదధాతి దేవయుమ్, ఇతి ।

అర్థము : యజ్వనేయాగకర్తకొఱకు, పృణతేయాగకాలమునందు హవిస్సును పూరించువానికొఱకును, లేదా-గోవు నొసఁగువానికొఱకును, ఇన్ద్రఃఇంద్రుఁడు, శిక్షతిఫలము నొసఁగుచున్నాఁడు. ఉపేత్=మఱల, దదాతి= ఇచ్చుచున్నాఁడు. స్వమ్=తనను, న ముషాయతి (ముష్ణాతి)=దాఁచుకొనుటలేదు. అస్యఈ యజమానునకు, భూయఃభూయఃపౌనఃపున్యముగ (మఱల మఱల), రయిమిత్=ధనమునే, వర్ధయన్=వృద్ధి నొందించుచు, దేవయుమ్=తనకు దేవతల నిచ్ఛయించుచున్న యజమానుని, అభిన్నే=స్వనివాసస్థానమునందు భేదరహితమును, ఖిలేఖిలీభూతమైన స్వలోకమునందు, నిదధాతిఉంచుచున్నాఁడు.

తాత్పర్యము : ఇంద్రుఁడు యాగకర్తకు, యాగకాలమున హవిస్సును పూరించువానికిని, లేదా - గోవు నిచ్చువానికిని ఫలము నొసఁగుచున్నాఁడు. మఱల మఱల నిచ్చుచున్నాఁడు. యజమానునకు నిచ్చుచున్నను తాను తిరోభూతుఁడగుట లేదు. ఈ యజమానునకు పౌనఃపున్యముగ ధనమునే వృద్ధి నొందించుచు యజమానుని స్వనివాసస్థానమందు అభిన్నమును, ఖిలీభూతమునగు (యాగరహితుల కగమ్యమైన) స్వకీయలోకమునందు స్థాపించుచున్నాఁడు. ఆ యజమానుని తనలోకమునకే పంపుచున్నాఁడని యర్థము. ఇది ద్వితీయ ఋక్కు.

29. మంత్రము :న తానశన్తి న తా అర్వా (11), ఇతి ।

వివరణము: తృతీయ చతుర్థ ఋక్కుల ప్రతీకము లిచటఁ జూపఁబడినవి. 'న తానశన్తి న దభాతి తస్కరఃఅనునది తృతీయ ఋక్కు 'న తా అర్వా రేణుకకాటోఃఅనునది చతుర్థ ఋక్కు. ఈ యుభయము 'ఉత నఃప్రియాఃఅనుచోట వ్యాఖ్యానించఁబడినది.

30. మంత్రము :గావో భగో గావ ఇన్ద్రో మే అచ్ఛాత్ । గావఃసోమస్య ప్రథమస్య భక్షఃఇమా యా గావఃస జనాస ఇన్ద్రఃఇచ్ఛామీద్ధృదా మనసా చిదిన్ద్రమ్, ఇతి ।

అర్థము : గావఃగోవులు, భగఃసౌభాగ్యము. అచ్ఛాత్ గావఃనిర్మలములైన గోవులే, మేనాకు,ఇన్ద్రఃస్వామి. గావఃగోవులు, ప్రథమస్యముఖ్యమైన, సోమస్యసోమమునకు, భక్షఃభజనీయములు. యాఃఇమాఃఇమాఃఇమ

గావఃసన్తి=ఏ యీ గోవులు కలవో, హే జనాసః!=ఓ మనుష్యులారా!, తాఃఏవ=ఆ గోవులే, సఃఇన్ద్రఃఆ యింద్రుఁడు. హృదా=హృదయపద్మనిష్ఠమైన, మనసేత్=మనస్సుచేతనే, ఇన్ద్రమ్=ఇంద్రుని, ఇచ్ఛామి=గోరక్షణమునకై యిచ్ఛయించుచున్నాను.

తాత్పర్యము : గోవులు ఉండఁగా క్షీరాది సంపత్తి లక్షణ సౌభాగ్యము కలుగుచున్నది కనుక, గోవులు సౌభాగ్యము. స్వామి రక్షించువిధముగ నిర్మలములైన గోవులు నన్ను రక్షించుచున్నవి కావున నిర్మలములైన గోవులే నాకు స్వామి. దధ్యాది భ్రపణమునకై సోమము గోభజనము చేయుచున్నది కనుక, గోవులే ముఖ్యమైన యభిషుత సోమమునకు భజనీయములు. ఓ మనుష్యులారా! ఇంద్రుఁడు గోవులను పాలించుచున్నాఁడు కావున గోవులే యా యింద్రుఁడు. ఇంద్రుఁడు గోవులను పాలించుచుండుటవలన అభేదోపచారము చేయఁబడినది. హృదయ కమలనిష్ఠమైన మనస్సుచేతనే గోరక్షణమునకై యింద్రుని కోరుచున్నాను. ఇది పంచమ ఋక్కు.

31. మంత్రము :**యూయం గావో మేదయథా కృశం చిత్। అశ్లీలం చిత్కృణుథా సుప్రతీకమ్। భద్రం గృహం కృణుథ భద్రవాచః। బృహద్వో వయ ఉచ్యతే సభాసు, ఇతి।**

అర్థము : హే గావఃఓ గోవులారా!, యూయమ్=మీరు, కృశం చిత్=కృశించిన పురుషునైనను, లేదా-కృశించిన వత్సమునైనను, మేదయథా=పుష్టునిగా, లేదా - పుష్టమునుగా చేయుఁడు. అశ్లీలం చిత్=కురూపునైనను, లేదా-కురూపమునైనను, సుప్రతీకమ్=శోభనావయవునిగా, లేదా-శోభనావయవములు కలదానినిగా, కృణుథా=చేయుఁడు. భద్రవాచఃమంగళకరములైన హుంభారవాదులు కలవారై, గృహమ్=గృహమును, భద్రమ్=రమణీయమునుగా, కృణుథ=చేయుఁడు. హే గావఃఓ గోవులారా!, వఃమీయొక్క, వయఃక్షీర ఘృతాదిరూపమైన యన్నము, సభాసు=యజ్ఞశాలలందు, బృహత్=గొప్పదిగా, ఉచ్యతే=చెప్పఁబడుచున్నది (స్తుతింపఁబడుచున్నది).

తాత్పర్యము : ఓ గోవులారా! మీరు కృశించిన పురుషునైనను, లేదా- దూడనైనను మేదస్వినిగా (పుష్టునిగా,) లేదా-పుష్టమునుగా చేయుఁడు. కురూపునైనను, లేదా-కురూపమైన వత్సమునైను ఘృతాదికముచే పోషించి శోభనావయవునిగా, లేదా-శోభనావయవములు కలదానినిగాఁ జేయుఁడు. మంగళకరములైన హుంభారవములు కలవారై గృహమును రమణీయమునుగాఁ జేయుఁడు. ఓ గోవులారా! మీ క్షీర ఘృతాది రూపమైన యన్నము యజ్ఞశాలలందు గొప్పదిగా స్తుతింపఁబడుచున్నది. ఇది షష్ఠఋక్కు.

32. మంత్రము :**ప్రజావతీఃసూయవసగ్ం రుశన్తీః (రిశన్తీః) శుద్ధా అపఃసుప్రపాతే పిబన్తీః। మా వఃస్తేన ఈశత మాకఘశగ్ంసఃపరి వో హేతీ రుద్రస్య వృజ్యాత్, ఇతి।**

అర్థము : ఏతాఃగావఃఈ గోవులు, ప్రజావతీఃవత్సోపేతములును, సుయవసమ్=శోభనమైన తృణాదికమును, రిశన్తఃభక్షించుచున్నవియు, సుప్రపాతే=సుష్ఠుగ ప్రకర్షముగ త్రాగుటకై శక్యమైన తటాకాదికమునందు,

శుద్ధాః=శుద్ధములైన, అపః=ఉదకములను, పిబన్తీః=త్రాగుచున్నవియునై, వర్తన్తామ్=ఉండుఁగాక. హే గావః!= ఓ గోవులారా!, స్తేనః=చోరుఁడు, వః=మిమ్ము, అపహర్తుమ్=అపహరించుటకై, మా ఈశత=సమర్థుఁడు కాకుండుఁగాక. అఘశంసః='పాపమును కొట్టుము' అని యీ విధముగ భయపెట్టువాఁడు, మేశత=మిమ్ము భయపెట్టుటకై సమర్థుఁడు కాకుండుఁగాక. రుద్రస్య=క్రూరదేవునియొక్క, హేతిః=ఆయుధము, వః=మిమ్ము, పరివృఙ్క్త్యై=అంతటను విడుచుఁగాక.

తాత్పర్యము : ఈ గోవులు దూడలతోఁ గూడినవియు, శోభనమైన తృణాదికమును తినుచున్నవియు, సుష్ఠుగ ప్రకర్షముగ త్రాగుట కనువైన తటాకాదికమునందు శుద్ధములైన యుదకములను త్రాగుచున్నవియునై యుండుఁగాక. ఓ గోవులారా! చోరుఁడు మిమ్ము అపహరింప నశక్యుఁ డగుఁగాక. ఆ విధముగ అఘశంసుఁడు కూడ మిమ్ము భయపెట్టుట కశక్యుఁ డగుఁగాక. క్రూరదేవుని యాయుధము అంతటను మిమ్ము విడుచుఁగాక. ఇది సప్తమ ఋక్కు.

33. మంత్రము :**ఉపేదముపపర్చనమ్। ఆసు గోష్వపపృచ్యతామ్ । ఉపర్షభస్య రేతసి । ఉపేన్ద్ర తవ వీర్యే (1 2), ఇతి।**

చరామి కనీయో కన్యానర్పితా పదాని యజ్వసు హవామహే విష్మా లోకాః సువీరమర్వాపిబన్తీః షట్ చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే అష్టమ ప్రపాఠకే అష్టమో ఽనువాకః ॥ ౮ ॥

అర్థము : ఇదమ్=ఈ వక్ష్యమాణమైన, ఉపపర్చనమ్=సంపర్కయోగ్యమైన తృణాదికము, ఆసు గోషు=గోవులందు, ఉపపృచ్యతామ్=సమీపమున సంభవమగుఁ గాక. ఋషభస్య=వృషభముయొక్క, రేతసి=రేతస్సునందు, గర్భః ఉపపృచ్యతామ్=గర్భము సంభవ మగుఁగాక. హే ఇన్ద్ర!=ఓ యింద్రుఁడా!, తవ=నీయొక్క, వీర్యే=రక్షణసామర్థ్యమునందు, గావః=గోవులు, ఉపపృచ్యతామ్=సంభవము లగుఁగాక.

తాత్పర్యము : ఈ వక్ష్యమాణమైన యుపపర్చనాదికము సమీపమున సంభవమగుఁగాక. అనఁగా గోవులకు తృణాదికము సమీపమున ప్రాప్తమగుఁగాక. వృషభరేతస్సునందు గోవులకు గర్భ మగుఁగాక. ఇంద్రునియొక్క రక్షణ సామర్థ్యము గోవుల కుపయోగించుఁగాక యని యర్థము. ఇది అష్టమ ఋక్కు.

అష్టమానువాకము సమాప్తము.

అథ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే అష్టమప్రపాఠకే

నవమోఽనువాకః

1. మంత్రము : **తా సూర్యాచన్ద్రమసా విశ్వభృత్తమా మహత్। తేజో వసుమద్రాజతో దివి। సామాత్మానా చరతః**

సామచారిణా। యయోర్వ్రతం న మమే జాతు దేవయోః, ఇతి।

అవతారిక: అష్టమానువాకమునందు అన్నార్థపశ్వాదుల సూక్తము లభిహితములు. ఈ నవమానువాకమునందు శుక్ల కృష్ణపశ్వాదుల సూక్తములు చెప్పఁబడుచున్నవి. ''సూర్యాచన్ద్రమోభ్యాం యమౌ శ్వేతం చ కృష్ణం చైకయూపే'' అని కల్పసూత్రము. సూర్యచంద్రులకై తెల్లనిదియు, నల్లనిదియునగు సహోత్పన్నములైన రెండు పశువుల నాలంభనము చేయవలెనని యర్థము. ఆ పశువులయొక్క సూక్తమునందు వపలకు పురోనువాక్య యీ ప్రథమ ఋక్కు.

అర్థము : యయోః దేవయోః=ఏ సూర్య చంద్రదేవులయొక్క, వ్రతమ్=కర్మను, జాతు=ఒకప్పుడును, న మమే='ఇంతటి ఫలము కలదని' పరిచ్ఛేదించుటకై యొక్కఁడును శక్తుఁడు కాఁడో, విశ్వభృత్తమా (మౌ)=అతిశయముగ విశ్వమును పోషించువారును, మహత్=మహనీయులును, తేజసః=తేజస్వంతులును, వసుమత్= ధనవంతులును, సామనాత్మానా=పరిపాలనమున సామోపాయప్రధానులును, సామచారిణా=సర్వ జగదనుగ్రాహకరూపమైన సామోపాయముచే సంచరించు స్వభావము కలవారునగు, తా సూర్యాచన్ద్రమసా=ఆ సూర్యచంద్రులు దివి=ద్యులోకమందు, రాజతః=ప్రకాశించుచున్నవారై, చరతః=పరిభ్రమించుచున్నారు.

తాత్పర్యము : విశ్వభృత్తమత్వాది గుణవిశిష్టులై సూర్యచంద్రులు దివియందు దీపించుచున్నవారై పరిభ్రమించుచున్నారు. వారి కర్మ 'యింతటిఫలము కలది' యని పరిచ్ఛేదింప నొకప్పుడును ఎవఁడును సమర్థుఁడు కాఁడు.

2. మంత్రము : **ఉభావన్తౌ పరియాత అర్క్యా। దివో న రశ్మీగ్ంస్తనుతో వ్యర్ణవే। ఉభా భువన్తీ భువనా కవిక్రతూ।**

సూర్యా న చన్ద్రా చరతో హతామతీ, ఇతి।

అర్థము : ఉభావన్తౌ=పృథివియొక్క పూర్వపశ్చిమ భాగములను, అర్క్యా=గతిచే, పరియాతః=పరిక్రమణము చేయుచున్నవారును, దివః న=దివియందువలె, అర్ణవే=సముద్ర సమానమైన యంతరిక్షమునందు, రశ్మీన్=రశ్మిలను, వితనుతః=ప్రసరింపఁజేయుచున్నవారును, భువనా=లోకములను, భువన్తీ=ఉత్పాదించుచున్నవారును, కవిక్రతూ=మేధావులును కర్తలును, హతామతీ=ప్రాణులయొక్క అంధకారనిమిత్తమైన యజ్ఞానమును నశింపఁజేయువారునగు, సూర్యా న చన్ద్రా ఉభా=సూర్యుఁడును, చంద్రుఁడును అను నుభయులు, చరతః=సంచారము చేయుచున్నారు.

తాత్పర్యము : ఉభావన్తావిత్యాది విశేషణ విశిష్టులైన సూర్యచంద్రులనెడి ఉభయులు సంచారము చేయుచున్నారు. ఉభా, భువనా ఇత్యాది పదములు ద్వివచనాంతములైన లుప్తవిభక్తికములు. ఇది పూర్వోక్తములైన వపలకు యాజ్య.

3. మంత్రము : **పతీ॑ ద్యు॒మద్వి॑శ్వ॒విదా॑ ఉ॒భా ది॒వః । సూ॒ర్యా ఉ॒భా చ॒న్ద్రమ॑సా వి॒చక్ష॑ణా (1) । వి॒శ్వా॒వా॒రా వ॒రి॒వో॒భా వ॑రే॒ణ్యా, తా నో॑ కవతం మ॒తి॒మ॒న్తా మ॑హి॒వ్రతా, ఇతి ।**

అర్థము : ద్యుమత్ = (ద్యుమన్తౌ) = దీప్తిమంతులైన, ఉభా = ఉభయదేవతలు, విశ్వవిదా (దౌ) = సర్వజ్ఞులై, దివః = ద్యులోకమునకు, పతీ = పాలకులుగా, వర్తేతే = ఉంటున్నారు. సూర్యాచన్ద్రమసా ఉభా = సూర్యచంద్రులనెడి ఉభయులు, విచక్షణా = కుశలురు, విశ్వవారా = సర్వశత్రునివారకులు, వరివా = సర్వులచే సేవించబడుచున్నవారు నగు, ఉభా = ఉభయదేవతలు, వరేణ్యా = వరణీయులు. మతిమన్తా = అత్యంత బుద్ధిమంతులు, మహివ్రతా = గొప్పకర్మతోగూడినవారును. తా (తౌ) = ఇటువంటి యా యుభయులు, నః = మమ్ము, అవతమ్ = రక్షింతురు గాక.

తాత్పర్యము : తాత్పర్యము స్పష్టము. ఈ ఋక్కు పూర్వోక్త పశుసూక్తమందు పురోడాశమునకు పురోనువాక్య.

4. మంత్రము : **విశ్వ॑వప॑రీ ప్ర॒త॒ర॒ణా త॒ర॒న్తా । సు॒వ॒ర్విదా॑ దృ॒శ॒యే॑ భూ॒రి॒ర॒శ్మీ । సూ॒ర్యా॑ హి చ॒న్ద్రా వ॑సు॒ త్వే॑ష॑ ద॒ర్శ॒తా । మ॒న॒స్వి॒నో॑భా క॑నుచ॒ర॒తో॑ ను సం ది॑వ॑మ్, ఇతి ।**

అర్థము : విశ్వవపరీ = జగత్తునందు రశ్మిలను విస్తరింపజేయువారును, ప్రతరణా = ఆపదలను ప్రకర్షముగ తరింపచేయువారును, తరన్తా = ఆకాశసముద్రములను దాటుచున్నవారును, సువర్విదా = స్వర్గమును పొందించువారును, దృశయే = సర్వలోక దర్శనమునకై, భూరిరశ్మీ = ప్రభూత దీప్తి కలవారును, సూర్యా చన్ద్రా హి = సూర్యచంద్రులుగా ప్రసిద్ధులును, వసు = వసింపజేయువారును, త్వేష దర్శతా = దీప్తిచే దర్శనీయులును, మనస్వినా = దృఢమనోయుక్తులునగు, ఉభా = ఉభయ దేవతలు, ను = శీఘ్రముగ, దివమ్ అనుసంచరతః = ద్యులోకము ననుసరించి సంచరించుచున్నారు.

తాత్పర్యము : విశ్వపరిత్వాది గుణ విశిష్టులైన సూర్యచంద్రులుభయులు శీఘ్రముగ దివి ననుసరించి సంచరించుచున్నారు. గుణవిశేషము లర్థమునందే వివరింపబడినవి. ఈ ఋక్కు పూర్వోక్త పురోడాశమునకు యాజ్య.

5. మంత్రము : **అ॒స్య శ్ర॒వో॑ న॒ద్యः॑ స॒ప్త బి॑భ్రతి । ద్యా॒వా క్షా॒మా పృ॑థి॒వీ ద॒ర్శ॒తం వ॒పుः । అ॒స్మే సూ॑ర్యాచన్ద్రమ॒సా క॑భిచక్షే । శ్ర॒ద్ధే కమి॑న్ద్రచరతో విచర్తు॒రమ్ (2), ఇతి ।**

అర్థము : హే ఇన్ద్ర! = ఓ యింద్రుడా!, త్వమ్ = నీవు, అస్మే = మాకొఱకు, సూర్యాచన్ద్రమసా = సూర్యచంద్రులను, అభిచక్షే = అంతటను చెప్పుచున్నావు. శ్రద్ధే = శ్రద్ధకొఱకు, కమ్ = సుఖముకొఱకును, విచర్తురమ్ = విశేషముగ తొందర (త్వర) కలుగునట్లుగ, చరతః = ఈ సూర్యచంద్రులు సంచరించుచున్నారు. అస్య (తవ) = ఈ

నీయొక్క, శ్రవః=శ్రవణీయమును, దర్శతమ్=దర్శనీయమునగు, వపుః=శరీరమును సప్త నద్యః=గంగా యమునేత్యాదులైన ఏడు నదులు, ద్వావా=ద్యులోకము, క్షామా=అంతరిక్షలోకము, పృథివీ=భూలోకము, బిభ్రతి=ధరించుచున్నవి.

తాత్పర్యము : ఓ యింద్రుడా! నీవు మాకొఱకు ఈ సూర్యచంద్రులను తెలియజెప్పుచున్నావు. ఈ సూర్యచంద్రులు శ్రద్ధగాను, సుఖముగను, శీఘ్రముగను సంచరించుచున్నారు. వినదగినదియుఁ జూడదగినదియునగు నీ శరీరమును గంగా యమునేత్యాది సప్త నదులు, తదుపలక్షితములైన ఇతర నదులు, సముద్రము, మూడు లోకములును ధరించుచున్నవి. అనగా:- వృష్టినిమిత్తమైన జలము నింద్రుఁ డుత్పాదింపఁజేయును కనుక ఆ జల మింద్రుని శరీరమగుచున్నది. అట్టి జలశరీరము సర్వప్రాణులకు ప్రియ మగుటవలన శ్రవణీయము, దర్శనీయము నగుచున్నది. అట్టి జలరూప శరీరమును సప్తనద్యుపలక్షితములైన సర్వనదులు, సముద్రములు, మూడు లోకములును ధరించుచున్నవని యర్థము. జలము లేకుండ లోకత్రయ వ్యవహారము సిద్ధించుట లేదు కదా! ఈ ఋక్కు పూర్వోక్త పశుసూక్తమునందు హవిస్సునకు పురోనువాక్య.

6. మంత్రము : **పూర్వాపరం చరతో మాయయైతౌ । శిశూ క్రీడన్తౌ పరివ్రాతో అధ్వరమ్ । విశ్వాన్యన్యో భువనా ఽభిచష్టే ।**

క్రతూనన్యో విదధజ్జాయతే పునఃఇతి ।

అర్థము : ఏతౌ=ఈ సూర్యచంద్రులు, మాయయా=ఈశ్వరశక్తిచే, పూర్వాపరమ్=భూమియొక్క ప్రాక్పశ్చిమ భాగములను,పరిచరతః=పరిభ్రమించుచున్నారు. శిశూ=బాలకులవలె, క్రీడాన్తౌ=క్రీడించుచున్నవారై, అధ్వరమ్=ఒక్కనికిఁ గూడ హింస కలుగనివిధముగ, పరియాతః=పరిభ్రమణము చేయుచున్నారు. అన్యః=ఉభయులలో నొకఁడు (ఆదిత్యుఁడు), విశ్వాని భువనా (ని)=సర్వలోకములను, అభిచష్టే=అంతటను ప్రకాశింపఁజేయుచున్నాఁడు. అన్యః=మఱియొకఁడు (చంద్రుఁడు), క్రతూన్ విదధత్=ప్రతిపదాది తిథి శుక్ల కృష్ణపక్ష చైత్రాది మాసముల ద్వారా క్రతువులను చేయుచు, పునః జాయతే=మఱల మఱల పుట్టుచున్నాఁడు, ఉదయమును పొందుచున్నాఁడని యర్థము.

తాత్పర్యము : ఈ సూర్యచంద్రు లీశ్వరశక్తిచే భూమియొక్క ప్రాక్పశ్చిమభాగములను పరిభ్రమించుచున్నారు. బాలకులవలె క్రీడించుచున్నవారై ఒక్కనికిఁ గూడ హింస జరుగనివిధముగ సర్వలోకములను పరిభ్రమించుచున్నారు. లేదా మేమనుష్ఠించు యజ్ఞమును పొందుచున్నారు. ఆ యుభయులలో నొకఁడైన యాదిత్యుఁడు సర్వలోకములను ప్రకాశింపఁజేయుచున్నాఁడు. మఱియొకఁడైన చంద్రుఁడు ప్రతిపదాదితిథి శుక్లకృష్ణపక్ష చైత్రాదిమాసములద్వారా క్రతువులను చేయుచు మఱల మఱల నుదయమును పొందుచున్నాఁడు. ఇది పూర్వోక్త హవిస్సునకు యాజ్య.

7. మంత్రము : **హిరణ్యవర్ణాః శుచయః పావకా యాసాగ్ం రాజా । యాసాం దేవాః శివేన మా చక్షుషా పశ్యత । ఆపో భద్రా ఆదిత్పశ్యామి, ఇతి ।**

వివరణము: ''అద్భ్యో వేహతమ్'' అను కల్పసూత్రముచే విధించబడిన పశువుయొక్క సూక్తమునందు ఆఱు ఋక్కుల ప్రతీకము లిచటc జూపబడినవి. 'హిరణ్యవర్ణాః శుచయః పావకాః' అనునది వపకు పురోనువాక్య. 'యాసాగ్ం రాజా వరుణః' అనునది వపకు యాజ్య. 'యాసాం దేవా దివి కృణ్వన్తి భక్షమ్' అనునది పురోడాశమునకు పురోనువాక్య. 'శివేన మా చక్షుషా పశ్యత' అనునది పురోడాశమునకు యాజ్య. 'ఆపో భద్రా ఘృతనిదాప ఆసుః' అనునది హవిస్సునకు పురోనువాక్య. 'ఆదిత్పశ్యామ్యుత వా శృణోమి' అనునది హవిస్సునకు యాజ్య. ఈ సర్వము ''హిరణ్యవర్ణాః శుచయః పావకాః'' అనెడి అనువాకమునందు వ్యాఖ్యానించబడినది.

8. మంత్రము : నాసదాసీన్నో సదాసీత్తదానీమ్ । నాసీద్రజో నో వ్యోమాపరో యత్ । కిమావరీవః కుహ కస్య శర్మన్ (3)। అమ్భః కిమాసీద్గహనం గభీరమ్, ఇతి ।

అర్థము : తదానీమ్=పూర్వసృష్టి ప్రలీనమై, యుత్తరసృష్టి యుత్పన్నము కాని సమయమున, సత్=నామరూపవిశిష్టముగ స్పష్టముగ ప్రతీయమాన మగుచున్న జగత్తు, నో ఆసీత్=లేదు. అసత్=నరవిషాణాది సమానమైన శూన్యము, న ఆసీత్=లేదు. రజః=రజోగుణము, తదుపలక్షితమైన సత్వ తమోగుణ ద్వయమును, న ఆసీత్=లేదు. వ్యోమ=ఆకాశవాచియైన వ్యోమశబ్దోపలక్షితమైన భూతపంచకము, నో ఆసీత్=లేదు. అపరః యత్=యథోక్త గుణత్రయ పంచభూతాపేక్షచే నితరమైన గిరి నదీ సముద్రాదికమేది కలదో, సోఽపి=అది కూడ, న ఆసీత్=లేదు, భూతములు లేనివిధముగ భౌతికములు కూడ లేవని యర్థము. ఈ భూత భౌతిక గుణత్రయ నిషేధముచే బ్రహ్మాండము లేదని స్పష్టమైనది.

ఆవరీవః కిమ్=అండముకంటె బహిర్భూతములైన మహత్తత్త్వాద్యావరణములను పౌరాణికులు చెప్పుచుందురు. ఆ యావరణజాతము ఆక్షేపవాచియైన కింశబ్దత్రయముచే నిచట నిషేధించబడుచున్నది. ఆవరణమునకు దృష్టివిషయమైన ధరించబడుచున్న కొంతపదార్థము అపేక్షితమై యున్నది. అచట అండము లేకపోవుటవలన ఏ వస్తువు ఆ యావరణములచే నావరించబడుచున్నది? ఈ కారణమువలన సావరణకము లేకపోవుటవలన ఆవరణము కూడ సంభవించుట లేదు. 'కుహ' అనునది దేశాక్షేపము. 'కస్య శర్మన్' అనునది నిమిత్తాక్షేపము. కుహ కస్య శర్మన్=ఏ దేశమునందు ఏ భోక్తకు సుఖనిమిత్తమైన యీ యావరణము ఉండును? అప్పుడు ఒక దేశము కాని, సుఖమునకు ఒక భోక్తయు కాని లేడు.

ఇచట ఒక మందుడు అవాంతర ప్రళయవిషయమైన ''ఆపో వా ఇదమగ్రే సలిలమాసీత్'' అను శ్రుతిని విని, మహాప్రళయమందుc గూడ నటువంటి జలము కలదని భ్రమపడుచున్నాడు. ఆ భ్రమను పోcగొట్టుటకై జలము నిషేధించబడుచున్నది. గహనమ్=ప్రవేశించుటకై శక్యము కానిదియు, గమ్భీరమ్=అగాధ మగుటచే ఉండుటకుc గూడ నశక్యమైనదియునగు, అమ్భః కిమ్ ఆసీత్=ఉదకమేది యుండును? అదియు లేదని యర్థము. 'నో సదాసీత్' అని సంగ్రహముగఃజెప్పబడిన విషయము 'నాసీద్రజః' ఇత్యాదికముచే వివరించబడినది.

తాత్పర్యము : తాత్పర్య మర్థమునందే వివరించబడినది. 'తత్ర సలిల ముపజుహుయాత్' అని కల్పసూత్రము. ఆ పూర్వోక్తకర్మయందు నాసదాసీయసూత్ర గతములైన మంత్రములచే జలద్రవముచే నుపహోమములు చేయవలెనని సూత్రార్థము. ఆ సూక్తమందు ఇది ప్రథమఋక్కు.

9. మంత్రము : న మృత్యుర మృతం తర్హి న। రాత్రియా అహ్న ఆసీత్ప్రకేతః। ఆనీదవాతగ్ం స్వధయా తదేకమ్।

తస్మాద్ధాన్యం న పరః కించ నాస, ఇతి।

అర్థము : తర్హి=ఆ మహాప్రళయకాలమునందు, (ప్రాణినామ్=ప్రాణులకు,) మృత్యుః=మరణము, నాసీత్=లేదు. (వారే లేరు కదా!) అతః ఏవ=కనుకనే, అమృతమ్=జీవనము కూడ, నాసీత్. రాత్రియాః ప్రకేతః=రాత్రికి చిహ్నమైన చంద్రనక్షత్రాదికము, నాసీత్. ప్రకేతః=పగటికి చిహ్నమైన సూర్యుడును, నాసీత్. కింతు=మఱేమనగా - తత్=సరోవపనిషత్ప్రసిద్ధమైన, ఏకమ్=బ్రహ్మవస్తువొక్కటి, స్వధయా=తనయం దాశ్రితమైన మాయతో సహితమును, ఆనీత్=చేష్టితవత్తు, అవాతమ్=వాయురహితమునై (నిశ్చలమునై), ఆసీత్=ఉండెను. తస్మాత్=ఆ యొక బ్రహ్మముకంటె, అన్యమ్=ఇతరమైన, కించ=కొంచెము కూడ, పరమ్=ఉత్కృష్టమైనది, నాస=లేదు. బ్రహ్మావ్యతిరిక్తము లేదని యర్థము.

తాత్పర్యము : ఆ మహాప్రళయకాలమందు ప్రాణులే లేరు కనుక ప్రాణులకు మరణము లేదు. జీవనము కూడ లేదు. రాత్రికి చిహ్నమైన చంద్రనక్షత్రాదికము లేదు. పగటికి చిహ్నమైన సూర్యుడును లేడు. మఱేమనగా- సరోవపనిషత్ప్రసిద్ధమైన బ్రహ్మవస్తు వొక్కటియే తనయం దాశ్రితమైన మాయతోఁ గూడినదియు, చేష్టితవత్తు, (ఇచట చేష్ట చలనము కాదు. సద్భావమాత్రము. కనుకనే అవాతమితి విశేషించబడినది.) నిశ్చలమునై యుండెను. ఆ యొక బ్రహ్మముకంటె నన్యమైన దొక్కటియు నుత్కృష్టము లేనే లేదు. బ్రహ్మావ్యతిరిక్తము లేదని యర్థము. ఇది ద్వితీయఋక్కు.

10. మంత్రము : తమ ఆసీత్తమసా గూఢమగ్రే ప్రకేతమ్। సలిలగ్ం సర్వమా ఇదమ్। తుచ్ఛేనాభ్వపిహితం యదాసీత్।

తమసస్తన్మహినా జాయతైకమ్, ఇతి।

అర్థము : అగ్రే=సృష్ట్యాదియందు, గూఢమ్=నిగూఢమైనదియు, ప్రకేతమ్=ప్రకర్షముగ తెలిసికొనుట కశక్యమునగు, ఇదం సర్వమ్=ఈ సర్వజగత్తు, సలిలమ్=జలమువలె, తమః=మూలాజ్ఞానముగ, ఆసీత్=ఉండెను. యత్ ఆభు=ఏ జగత్తు, తుచ్ఛేన=మూలాజ్ఞానముచేత, అపిహితమ్=ఆచ్ఛాదితమైనదో, తత్=అటువంటి జగత్తు, తమసః=పూర్వోక్తమైన మూలాజ్ఞానమునుండి, మహినా=అభివ్యక్త జగద్రూప మహత్త్వముచే, ఆజాయత=అంతటను ఉత్పన్నమైనది. పరమార్థతః=యథార్థస్థితివలన, ఏకమ్=ఒక బ్రహ్మమే.

తాత్పర్యము : ఇచట తమశ్శబ్దముచే అవిద్యా మాయా శక్త్యాది శబ్దవాచ్యమును, జగద్వికారోపాదానమునగు మూలాజ్ఞానము చెప్పబడుచున్నది. తమస్సు పదార్థముల నావరించువిధముగ నీ మూలాజ్ఞానము కూడ బ్రహ్మతత్త్వము నావరించుచున్నది కనుక తమశ్శబ్దముచే వ్యవహారము. అటువంటి జగద్వికార నిష్పాదన

క్షమమైనదియు, బ్రహ్మమం దాశ్రితమునగు నొక తమస్సు ఉండెను. ఆ తమస్సుచే సర్వజగత్తు మృత్పిండమునందు ఘటము గూఢమైయున్నవిధముగను, బీజమునందు వృక్షము గూఢమైయున్నవిధముగను గూఢమై యున్నది. ఈ విధముగ మనువుచేఁగూడ 'ఆసీదిదం తమో భూత మప్రజ్ఞాత మలక్షణమ్. అప్రతర్క్య మవిజ్ఞేయం ప్రసుప్తమివ సర్వతః..' అని స్మరించఁబడినది.

ఈ విషయమున సలిలము దృష్టాంతముగఁ జూపఁబడినది. వర్షమునందు పడిన వర్షోపలములు (వడగళ్లు) జలమాత్రముగనే యవశిష్టములై యుండువిధముగ నీ సర్వ జగత్తు తమో మాత్రముగ నవశిష్టమై యున్నదని యర్థము. ఇచట అసత్కార్యవాదులైన కాణాదాదులు కారణమునందు పూర్వము లేకయే కార్యము ఉత్పన్న మగుచున్నదని చెప్పుచున్నారు. సత్కార్యవాదులైన సాంఖ్యాదులు మాత్రము పూర్వము విద్యమానమేయైన కార్యము అవ్యక్త మగుచు కారణవ్యాపారముచే వ్యక్త మగుచున్నదని చెప్పుచున్నారు. అందు సత్కార్యవాదుల మతమే 'తమసా గూఢమ్' అను శ్రుతిచే నంగీకరించఁబడినది.

ఆ-సమన్తాత్, భవతి=ఉత్పద్యతే ఇతి, ఆభు- జగత్తు. తత్త్వజ్ఞానమాత్రముచే నివృత్త మగును కనుక మూలాజ్ఞానము తుచ్ఛమని చెప్ప బడుచున్నది. ఈ జగత్తు తుచ్ఛమైన మూలాజ్ఞానముచే నాచ్ఛాదితమైనది. అట్టి జగత్తు అవ్యక్త మగుచు పూర్వోక్తమైన అజ్ఞానరూప తమస్సునుండి యభివ్యక్త జగద్రూపమైన మహత్త్వము అభివ్యక్త జగద్రూపమున ఉత్పన్నమైనది. అట్టి ఈ జగత్తు అజ్ఞాన దృష్టిచే జగదాకారమున భాసించుచున్నను పరమార్థమున ఒక్క బ్రహ్మమే యున్నది. ఇది తృతీయ ఋక్కు.

11. మంత్రము :కామస్తదగ్రే సమవర్తతాధి (4)। మనసో రేతః ప్రథమం యదాసీత్। సతో బన్ధుమసతి నిరవిందన్ (నిరవిన్దన్)। హృది ప్రతీష్యా కవయో మనీషా, ఇతి।

అర్థము : మనసఃపరబ్రహ్మమనస్సునకు, ప్రథమం రేతఃఆద్యమైన కార్యము, యత్ ఆసీత్=ఏది యుండెనో, తత్=ఆ కార్యము, అగ్రే=సృష్ట్యాదియందు, కామః (భూత్వా)=కామమై, సమవర్తతాధి=అధికముగ నావిర్భవించెను. సఃఆ కామము, సతఃఇప్పుడు సత్తుగా ప్రతీయమాన మగుచున్న భూతభౌతికరూప జగత్తునకు, అసతి=అసచ్ఛబ్దాభిధేయమైన యవ్యక్త తమస్సునందు, బన్ధుఃబంధనహేతువు. కవయఃవిద్వాంసులు, హృది=హృదయకమలమునందు, మనీషాస్వబుద్ధిచే, ప్రతీష్యా(ష్య)=విచారించి, అసతి=అవ్యక్తతమస్సునందు, కామమ్=కామమును, సతఃఉత్పత్స్యమాన (పుట్టఁబోవు) జగత్తునకు, బన్ధమ్=బంధనహేతువునుగా, నిరవిన్దన్=నిశ్చయించిరి.

తాత్పర్యము : పరబ్రహ్మసంబంధియైన మనస్సుయొక్క ప్రథమకార్యము సృష్ట్యాదియందు కామమై యధికముగ నావిర్భవించినది. అనఁగాఃఏకమేవాద్వితీయం 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ' ఇత్యేవంరూపమైన వస్తువు సృష్టికి పూర్వము తమస్సుచే నావృతమైయుండెను. తమోవిశిష్టమైన యా బ్రహ్మమునకు సిసృక్షారూపమైన మనస్సు ఆది యం దుత్పన్న మాయెను. ఆ మనస్సుయొక్క కామమే ప్రథమకార్యభూత పదార్థము. ఆ కామము ఉపనిషత్తునందు 'సోఽకామయత బహు స్యాం ప్రజాయేయ' అని స్పష్టముగ నామ్నాతమైనది. ఒక్కటియు, అద్వితీయరూపమునైన నేనే బహువిధ మగుదును. అనఁగా- పూర్వమున్నటువంటి

యద్వితీయరూపమును మాఱనీయక ప్రకర్షముగ మాయాకల్పిత జగద్రూపమున నుద్భవింతునని యా యుపనిషద్వాక్యముయొక్క యర్థము.

ఆ కామము ఇప్పుడు సత్తుగా ప్రతీయమాన మగుచున్న భూతభౌతికరూప జగత్తునకు అసచ్ఛబ్దాభిధేయమైన యవ్యక్తమైన తమస్సునందు బంధనహేతువు. కామము అజ్ఞానమునందు సర్వవ్యవహారమును బంధించుచున్నది కదా! నిద్రించుచున్న పురుషునియందు సముత్పన్నమైన చిత్తవృత్తి నానావిధ స్వప్నవ్యవహారమును బంధించుచున్నవిధముగను, జాగరణమునందుఁ గూడ అత్యంత మలభ్యమైన విషయమునందు సముత్పన్నమైన తృష్ణ సుఖదుఃఖపర్యంతము కల వ్యవహారమును బంధించుచున్నవిధముగను పరమేశ్వరునియొక్క కామము దేవతిర్యఙ్మనుష్యాది సర్వవ్యవహారమును బంధించుచున్నది. వేదాంతపారంగతులైన విద్వాంసులు హృదయ కమలమునందు స్వబుద్ధిచే విచారించి యవ్యక్తమైన తమస్సునందు కామమును ఉత్పత్స్యమానజగత్తునకు బంధనహేతువునుగా నిశ్చయించిరి.

కామముయొక్క సర్వవ్యవహారహేతుత్వమును వాజసనేయులు 'అథో ఖల్వాహుః కామమయ ఏవాయం పురుషః' అని చెప్పుచున్నారు. వ్యాసభగవానుఁడు కూడ 'కామబంధనమే వేదం నాన్యదస్తీహ బన్ధనమ్' అని స్మరించెను. మనయనుభవము కూడ ఆవిధముగనే కనఁబడుచున్నది. సర్వమానవుఁడు ప్రథమమున ఏదియో ఒకటి కోరుకొని యందుకై ప్రయత్నించుచు సుఖమును గాని, దుఃఖమును గాని పొందుచున్నాఁడు. ఆ కారణమువలన శ్రుతిస్మృత్యనుభవసిద్ధ మగుటవలన కామమే సర్వవ్యవహారహేతువని విద్వాంసుల నిశ్చయము. ఇది చతుర్థ ఋక్కు.

12. మంత్రము :తిరశ్చీనో వితతో రశ్మిరేషామ్। అధస్విదాసీ3దుపరి స్విదాసీ3త్। రేతోధా ఆసన్మహిమాన ఆసన్।

స్వధా అవస్తాత్ప్రయతిః పరస్తాత్, ఇతి।

అర్థము : రశ్మిః=సూర్యరశ్మిసమానమును, ఒకానొక స్వయం ప్రకాశమునైన చైతన్యపదార్థము, తిరశ్చీనః=ఈ భూతభౌతికరూపములైన జగద్వస్తువులయొక్క మధ్యమున అడ్డముగా నున్నదై, వితతః=వ్యాప్త మైనది. సః=ఆ చైతన్య రూప పరమాత్మ, అధస్విత్ ఆసీత్=ఈ పదార్థములలో నధోభాగమున ఉన్నదా?, లేక - ఉపరి స్విదాసీత్= ఉపరిభాగమున ఉన్నదా? రేతోధాః=భూతభౌతికరూపములైన యీ సర్వపదార్థములు వితతరశ్మిరూపమైన స్వప్రకాశచైతన్యముయొక్క సారరూపమును ధరించినవై, ఆసన్=ఉండెను. మహిమానః=ఆ సద్రూపధారు లన్నియు గిరినద్యాదిరూపమున మహంతములు, ఆసన్=ఆయెను. స్వధా=మాయా విద్యాదిశబ్దముచే నభిధీయమానమును, పారమేశ్వరియునగు శక్తి, అవస్తాత్= అధమకారణము. ప్రయతిః=పరమాత్మ, పరస్తాత్=ఉత్తమకారణము.

తాత్పర్యము : సూర్యరశ్మిసమానమైన యొకానొక స్వయంప్రకాశ చైతన్యపదార్థము ఈ భూతభౌతికరూపములైన జగద్వస్తువుల మధ్యమున అడ్డముగ వ్యాప్తమైయున్నది. ఆ చైతన్యరూప పరమాత్మ ఈ పదార్థములలో నధోభాగమున ఉండెనా? లేక - ఉపరిభాగమున ఉండెనా? స్విచ్ఛబ్దములు రెండును వికల్పితపక్షద్వయ

సూచనార్థములు. పతి విచారద్వయద్యోతనార్థము. అనcగా - స్వయంప్రకాశమైన యొకానొక చైతన్యపదార్థము సర్వవస్తువులమధ్యమున పర్యాలోచ్యమానమై దీర్ఘతంతువువలె తిర్యగ్భూతమై వ్యాపించి యవభాసించు చున్నది. అధఃపర్యాలోచ్యమానమై యచట అవభాసించుచున్నది. ఉపరిపర్యాలోచ్యమానమై యచట అవభాసించుచున్నది. కనుక అధోభాగమునను, ఊర్ధ్వమునను, మధ్యమమునను భాసమాన మగుటవలన ఒక్కచోటనే యున్నదని చెప్పుటకు శక్యము కాదు. ఘటమునకు ఉపాదాన కారణమైన మృత్పిండము ఘటముయొక్క అధ ఊర్ధ్వమధ్యభాగములం దన్నింటియం దనువర్తించుండు విధముగ ఆ యా పదార్థముల యుపాదానము లా యా కార్యములందంతట వ్యాపించియే యుంటున్నవి. ఈ విధముగ పరమాత్మ కూడ స్వకార్యములందు వ్యాపించి యుంటున్నవాc డగుచు నధోభాగమునసే యుంటున్నాcడని కాని, ఉపరిభాగమునసే యుంటున్నాcడని కాని నిశ్చయించుటకు శక్యము కాదు.

భూతభౌతికరూపములైన యీ పదార్థము లన్నియు పూర్వోక్త వితతరశ్మిరూప స్వప్రకాశ చైతన్యముయొక్క సారరూపమును ధరించినవై యున్నవి. అందు చిత్తు ఏకరసమైన వస్తువు యొక్క సద్రూపము కదా! ఆ సద్రూపమును సర్వపదార్థములు ధరించుచున్నవి. ఆ సద్రూపధారులైన పదార్థము లన్నియు గిరినద్యాదిరూపమున మహాంతములై యున్నవి. ఈ విధముగ స్వధాశబ్దవాచ్య మాయావిద్యాది శబ్దములచే నభిధీయమానమును, పరమేశ్వరసంబంధియునగు శక్తి యధమకారణము. పరమాత్మ యుత్తమకారణము. ఆ యీ శక్తి పరమాత్మలే జగత్కారణభూతులు, ప్రకృతి పురుషులునని శాస్త్రములందు వ్యపదేశించc బడుచున్నది. ప్రయతిః సా శక్తిః ప్రయతతే యస్మిన్ పరమాత్మని సోఽయం శక్తిప్రయత్నాధారః పరమాత్మా ప్రయతిః. ఇది పంచమ ఋక్కు.

13. మంత్రము :కో అ॒ద్ధా వే॑ద క ఇ॒హ ప్ర వో॑చత్ । కుత॒ ఆజా॑తా కుత॒ ఇ॒యం వి॑సృ॒ష్టిః । అ॒ర్వాగ్దే॒వా అ॒స్య వి॒సర్జ॑నాయ

(5) । అ॒థా కో వే॑ద య॒త॒ ఆ బ॒భూ॑వ, ఇతి ।

అర్థము : కః అద్ధా వేద?=జగత్కారణమును ఏ పురుషుcడు సాక్షాత్తుగ తెలిసికొనుచున్నాcడు?, కః ఇహ ప్రవోచత్?=తెలిసికొనకయు ఎవcడు స్వయముగ చూడకయు జగత్కారణ మిటువంటిదని చెప్పుటకు సమర్థుc డగుచున్నాడు? ఇచట వక్తవ్యాంశమేది యనcగా -ఇయం విసృష్టిః=ఈ వివిధ సృష్టి, కుతః ఆజాతా?=ఏ యుపాదాన కారణమునుండి అంతట నుత్పన్నమై, మఱల కూడ ఏ నిమిత్తమువలన ఉత్పన్నమైనది? అని ఆ యుపాదానము, నిమిత్తము చెప్పవలసియున్నవి. అది చెప్పుట కశక్యము. అశక్తి యెందువలననcగా - దేవాః=దేవతలు, అస్య=ఈ జగత్తుయొక్క, విసర్జనాయ=వివిధసృష్టికి, అర్వాక్=తరువాత, విద్యన్తే=ఉంటున్నారు. అథా=అందువలన, యతః ఆ బభూవ=జగత్కారణము ఎచటనుండి సంభవించినదో, తత్=ఆ కారణమును, కః వేద?=ఎవcడు తెలిసికొనెను?

తాత్పర్యము : ఈ జగత్కారణ విషయమున కొందఱు ఆగమము నుపేక్షించి స్వ స్వ బుద్ధిబలమువలన వేఱు వేఱు విధములుగా నుత్ప్రేక్షించుచున్నారు. పరమాణువులు జగత్కారణమని కాణాద గౌతమాదులు తలcచుచున్నారు. స్వతంత్రము, అచేతనమునైన ప్రధానము జగత్తునకు మూలకారణమని కపిలప్రభృతులు

తలఁచుచున్నారు. శూన్యాదికమువలన జగదుత్పత్తియని మాధ్యమికులు భావించుచున్నారు. జగత్తునకు కారణమే లేదు. స్వభావముగనే యుంటున్నదని లోకాయతికు లనుకొనుచున్నారు. వారందఱు భ్రాంతులే.

జగత్కారణమును ఏ పురుషుఁడు సాక్షాత్తుగ తెలిసికొనుచున్నాఁడు? తెలిసికొనకయు, స్వయముగ చూడకయు 'జగత్కారణ మిటువంటిదని' చెప్పుట కెవఁడు సమర్థుఁ డగుచున్నాఁడు? ఇచట వక్తవ్యాంశ మేమనఁగా:- ఈ వివిధసృష్టి ఏ యుపాదానకారణమునుండి యుత్పన్నమై, మఱల కూడ ఏ నిమిత్తమువలన నుత్పన్న మైనదో, ఆ యుపాదానమును, నిమిత్తమును చెప్పవలయును. అది చెప్పుట కశక్యము. అశక్తి యెందువలన ననఁగా - ఈ జగత్కారణమును దేవతలు చెప్పియుండిరా? లేక - మనుష్యుఁడు చెప్పియుండెనా? దేవతలు సృష్టి కనంతరము ఉన్నవారు కనుక వారు జగత్కారణమును గూర్చి చెప్పుటకు సమర్థులు కారు. వారు సృష్టికి పూర్వము లేరు కదా! దేవతల గతియే యీ విధముగ నుండఁగా జగత్తు ఏ కారణమునుండి యుత్పన్నమాయెనో, ఆ కారణమును చెప్పుటకై యెవ్వఁడెఱుంగును?

దేవతలు, మనుష్యులును సృష్టియొక్క ప్రాగవస్థను ప్రత్యక్షముగ చూడలేదు. అప్పుడు వారే లేరు కదా! హేతుదృష్టాంతములు లేవు కనుక అనుమానప్రమాణముచే తెలిసికొనుటకును సమర్థులు కారు. అందువలన అతిగంభీరమైన యీ పరమార్థతత్త్వము వేదైకసమధిగమ్యమని యభిప్రాయము. ఇది షష్ఠఋక్కు.

14. మంత్రము :ఇయం విసృష్టిర్యత ఆబభూవ। యది వా దధే యది వా న। యో అస్యాధ్యక్షః పరమే వ్యోమన్। సో అఙ్గ వేద యది వా న వేద, ఇతి।

అర్థము : ఇయం విసృష్టిః=ఈ కనఁబడుచున్న భూతభౌతికరూప వివిధసృష్టి, యతః ఆబభూవ=ఏ యుపాదానకారణము నుండి యంతట నుత్పన్నమైనదో, తత్=ఆ యుపాదానకారణము, యది వా దధే=ఏదియైనను ఒకరూపమును ధరించి యుంటున్నదో, యది వా న=దానియొక్క రూపమే లేదో, తం నిర్ణయమ్=ఆ నిర్ణయమును, యః=ఏ పరమేశ్వరుఁడు, అస్య=ఈ జగత్తునకు, అధ్యక్షుఃఅధ్యక్షుఁడో, పరమే వ్యోమన్=పరాకాశమునందు, సో అఙ్గ వేద=ఆ పరమేశ్వరుఁడే తెలిసికొనెనో, యది వా=లేదా, న వేద=తెలిసికొనలేదో.

తాత్పర్యము : ఈ పరిదృశ్యమానమైన భూతభౌతికరూప వివిధసృష్టి యే యుపాదానకారణమునుండి అంతట నుత్పన్న మైనదో, ఆ యుపాదానకారణ మొకరూపమును ధరించి యుండెనో, లేదో, ఈ నిర్ణయమును ఈ జగత్తునకు స్వామియైన యా పరమేశ్వరుఁడే తెలిసికొనెనో, లేదో, ఈ శిక్షితవ్యాది లౌకికవ్యవహారదృష్టిచే 'సో అఙ్గ వేద' అని చెప్పఁబడినది. ''యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్తత్కేన కం పశ్యేత్''- 'అంతటను సర్వము పరమాత్మయే కనుక దేనిచేత దేనిని చూచును?' ఇత్యాది సర్వవ్యవహారాతీత పరమార్థదృష్టిచే ' యది వా న వేద' అని చెప్పఁబడినది. ఇందువలన మనుష్యాదులందు తద్వేదనశంకయే తొలఁగిపోయినది. ఇది సప్తమ ఋక్కు.

15. మంత్రము :**కిగ్ంస్విద్వనం క ఉ స వృక్ష ఆసీత్ । యతో ద్యావాపృథివీ నిష్టతక్షుః । మనీషిణో మనసా ప్రుచ్ఛతేదు తత్ । యదధ్యతిష్ఠద్భువనాని ధారయన్, ఇతి ।**

అర్థము : యతః=వనమునందు పుట్టిన యే వృక్షమువలన, ద్యావాపృథివీ=ద్యులోకభూలోకములను, నిర్మాతలు తక్షణముచే నిర్మించిరో, తాదృశం వనం కింస్విత్ భవేత్?=అటువంటి వన మొకటి కలదా? సః వృక్షః కః ఉ ఆసీత్=అటువంటి వృక్షమే ఏదియైయుండెను? హే మనీషిణః!=ఓ బుద్ధిమంతులారా! మనసా=స్వకీయ మనస్సుచే, విచార్య=విచారించి, తత్=ఆ యర్థద్వయమును, ప్రుచ్ఛత=ఆచార్యసమీపమునందు అడుగుఁడు. కించ=మఱియు, యత్=ఏ కారణభూతవస్తువు, భువనాని=సర్వలోకములను, ధారయన్=స్వాత్మయందు ధరించుచు, అధ్యతిష్ఠత్=నియమనమును చేసెనో, తదిదు=ఆ వస్తువును గూర్చి కూడ, ప్రుచ్ఛత=అడుగుఁడు.

తాత్పర్యము : సాధారణముగ లోకమునందు గృహమును నిర్మింపదలఁచిన పురుషుఁడు వనమునకు వెళ్లి యొకానొక వృక్షమును ఛేదించి ఆ వృక్షమునకు సంబంధించిన కాష్ఠములచే గృహమును నిర్మించుకొనుచున్నాఁడు. ఆ దృష్టాంతముచే నిచటఁ గూడ ఏ వనమునందు పుట్టిన ఏ వృక్షము వలన ద్యులోక భూలోకములను తక్షణముచే నిర్మాతలు నిర్మించిరో, అట్టి వనమొకటి కలదా? ఆ వృక్షమేదియైయుండును? ఓ బుద్ధిమంతులారా! మీ మనస్సుచే విచారించి యీ రెండు విషయములను ఆచార్యుల నడుగుఁడు. మఱియు ఏ కారణభూత వస్తువు సర్వలోకములను తనయందు ధరించుచు నియమనమును చేసెనో, ఆ విషయమును గూర్చి కూడ నాచార్యుల నడుగుఁడు. ఇది అష్టమ ఋక్కు.

16. మంత్రము :**బ్రహ్మ వనం బ్రహ్మ స వృక్ష ఆసీత్ (6) । యతో ద్యావాపృథివీ నిష్టతక్షుః । మనీషిణో మనసా విబ్రవీమి వః । బ్రహ్మాధ్యతిష్ఠద్భువనాని ధారయన్, ఇతి ।**

అర్థము : యతః=ఏ వనజన్య వృక్షమువలన, ద్యావాభూమీ=ద్యులోక భూలోకములను, నిష్టతక్షుః=నిర్మించిరో, తత్ వనమ్=ఆ వనము, బ్రహ్మ=బ్రహ్మము, ఆసీత్=ఆయెను. సః వృక్షః=ఆ వృక్షము, బ్రహ్మ=బ్రహ్మము, ఆసీత్= ఆయెను. తదేవ బ్రహ్మ=ఆ బ్రహ్మమే, భువనాని=సర్వలోకములను, స్వస్మిన్=తనయందు, ధారయన్=ధరించుచు, అధ్యతిష్ఠత్=నియమనము చేసెను. హే మనీషిణః!=ఓ మనీషులారా!, ఆచార్యః అహమ్=ఆచార్యుఁడనైన నేను, మనసా నిశ్చిత్య=మనస్సుచే నిశ్చయించి, వః=మీకొఱకు, విబ్రవీమి=వివిధమైన సమాధానమును చెప్పుచున్నాను.

తాత్పర్యము : మనీషులకు చెప్పఁబడిన ప్రశ్నత్రయమునకు ఆచార్యుఁడు సమాధానమును చెప్పుచున్నాఁడు. ఏ వనజన్య వృక్షమువలన ద్యావాభూములను నిర్మించెనో, ఆ వనము బ్రహ్మమే. ఆ వృక్షము కూడ బ్రహ్మమే. పరబ్రహ్మము సర్వశక్తిమంతము కదా! ఉత్పాద్యమైన జగత్తున కవసరమైన సామగ్రి పరబ్రహ్మమునందు కలదు. ఆ బ్రహ్మమే సర్వలోకములను ధరించుచు తనయందు నియమించుచున్నాఁడు. ఓ మనీషులారా! ఆచార్యుఁడనైన నేను మనస్సుచే నిశ్చయించి మీకు వివిధమైన సమాధానమును చెప్పుచున్నాను. ఇది నవమ ఋక్కు.

17. మంత్రము : **ప్రాతరగ్నిం ప్రాతరిన్ద్రగ్ం హవామహే। ప్రాతర్మిత్రావరుణా ప్రాతరశ్వినా । ప్రాతర్భగం పూషణం బ్రహ్మణస్పతిమ్ । ప్రాతః సోమముత రుద్రగ్ం హువేమ, ఇతి ।**

అర్థము : ప్రాతః=ప్రాతఃకాలమందు, అగ్నిమ్=అగ్నిదేవుని, హవామహే=ఆహ్వానించుచున్నాము. ప్రాతః, ఇన్ద్రమ్=ఇంద్రుని, హవామహే. ప్రాతః, మిత్రావరుణా=మిత్ర వరుణ దేవతలను, హవామహే. ప్రాతః, అశ్వినా=అశ్వినీదేవతలను, హవామహే. ప్రాతః, భగమ్=భగదేవుని, హవామహే. ప్రాతః, పూషణమ్=పూషదేవుని, హవామహే. ప్రాతః, బ్రహ్మణస్పతిమ్=బ్రహ్మణస్పతి నామకదేవుని, హవామహే. ప్రాతః, సోమమ్=సోమదేవుని, హవామహే. ఉత=మఱియు, ప్రాతః, రుద్రమ్=రుద్రదేవుని, హువేమ=ఆహ్వానింతుము. భగ, పూషదేవతలు ద్వాదశాదిత్యులలోనివారు.

తాత్పర్యము : 'భగాయ వాశితామ్' అను శ్రుతి విధించిన పశువుయొక్క సూక్తమునందు వపకు ఇది పురోనువాక్య. గర్భధారణయోగ్యపశువు వాశిత యనఁబడును. ప్రాతఃకాలమునందు అగ్న్యాది దేవతల నాహ్వానించుచున్నామని తాత్పర్యము.

18. మంత్రము : **ప్రాతర్జితం భగముగ్రగ్ం హువేమ । వయం పుత్రమదితేర్యో విధర్తా । ఆధ్రశ్చిద్యం మన్యమానస్తురశ్చిత్ (7) । రాజాచిద్యం భగం భక్షీత్యాహ, ఇతి ।**

అర్థము : యః=ఏ యాదిత్యుఁడు, విధర్తా=విశేషముగ జగత్తును ధరించువాఁడో, ఆధ్రశ్చిత్=దరిద్రుఁడు కూడ, యమ్=ఏ యాదిత్యుని, మన్యమానః=అభిమతప్రదునిగా తలఁచుచున్నవాఁ డగుచు, భగం దేవమ్=భగదేవుని, భక్షీతి ఆహ=సేవించుచున్నానని పలుకుచున్నాఁడో, తురశ్చిత్=కార్యములందు త్వరమాణుఁడు కూడ, యమ్=ఏ భగదేవుని, మన్యమానః=కార్యసాధకునిగా తలఁచుచున్నవాఁడై, భక్షీత్యాహ=సేవించుచున్నానని పలుకుచున్నాఁడో, రాజాచిత్=రాజు కూడ, యం భగమ్=ఏ భగదేవుని, మన్యమానః=రాజ్యసాధకునిగా తలఁచుచున్నవాఁడై, భక్షీత్యాహ=సేవించుచున్నానని పలుకుచున్నాఁడో, ప్రాతః జితమ్=ప్రాతఃకాలమందు జయయుక్తుఁడును, ఉగ్రమ్=వైరులయందు ఉగ్రుఁడును, అదితేః=అదితిదేవికి, పుత్రమ్=పుత్రుఁడునగు, తం భగమ్=ఆ భగ (ఆదిత్య) దేవుని, హువేమ=ఆహ్వానించుచున్నాము.

తాత్పర్యము : మేము అదితిదేవిపుత్రుఁడైన భగదేవు నాహ్వానించుచున్నాము. ఆ యాదిత్యుఁడు ప్రాతః- ప్రాతఃకాలమందు జయయుక్తుఁడు. వైరులవిషయమున తీవ్రస్వభావము కలిగియుండువాఁడు. దరిద్రుఁడు కూడ నాదిత్యుని అభిమతప్రదునిగా తలఁచుచు సేవించుచున్నానని చెప్పుచున్నాడు. కార్యములందు త్వరపడుచున్నవాఁడు కూడ ఆ యాదిత్యుని కార్యసాధకునిగా తలఁచుచు సేవించుచున్నానని చెప్పుచున్నాఁడు. రాజు కూడ ఆ యాదిత్యుని రాజ్యప్రదునిగా తలఁచుచు సేవించుచున్నానని చెప్పుచున్నాఁడు. ఈ ఋక్కు పూర్వోక్త వపకు యాజ్య.

19. మంత్రము :భగ ప్రణేతర్భగ సత్యరాధః । భగేమాం ధియముదవ దదన్నః । భగ ప్ర ణో జనయ గోభిరశ్వైః । భగ ప్రనృభిర్నువన్తః స్యామ, ఇతి ।

అర్థము : హే ప్రణేతః!=ప్రకర్షముగc గొనిపోవ నిపుణుఁడవైన, హే భగ!=ఓ భగదేవా!, నః=మమ్ము, (కర్మణి=కర్మయందు, ప్రణయ=పొందించుము). హే సత్యరాధః!=ఓ సత్యధనుఁడవైన, హే భగ!=ఓ భగదేవా!, (అస్మభ్యమ్=మాకొఱకు, ధనం దేహి=ధనము నొసఁగుము). హే భగ!=ఓ యాదిత్యదేవా!, నః=మాకొఱకు, ఇమాం ధియమ్=ఈ కర్మానుష్ఠానబుద్ధిని, దదత్=ఒసఁగుచు, ఉదవ=ఉత్కర్షముగ రక్షించుము. హే భగ!=ఓ భగదేవా!, నః=మమ్ము, గోభిః=గోవులతోడను, అశ్వైః=అశ్వములతోడను, ప్రజనయ=కూడినవారినిగాc జేయుము. హే భగ!=ఓ భగదేవా!, త్వత్ప్రసాదాత్=నీ యనుగ్రహమువలన, వయమ్=మేము, ప్రనృభిః=ప్రకృష్టులైన పుత్రపౌత్రాది పురుషులచే, నృవన్తః=పురుషవంతులము, స్యామ=అగుదుము గాక.

తాత్పర్యము : కర్మలందు తీసికొనిపోవ నిపుణుడవైన యో భగదేవా! మమ్ము కర్మలందు తీసికొనిపొమ్ము. ఓ సత్యధనుఁడా! మాకు ధనమునొసఁగుము. ఓ భగదేవా! మా కీ కర్మానుష్ఠానబుద్ధి నొసఁగుచు ప్రకర్షముగ రక్షించుము. ఓ భగదేవా! మమ్ము గవాశ్వవంతులనుగాc జేయుము. ఓ భగదేవా! నీ యనుగ్రహమువలన మేము పుత్రపౌత్రాది పురుషవంతుల మగుదుము గాక. ఈ ఋక్కు పూర్వోక్త పశుసూక్తమునందు పురోడాశమునకు పురోనువాక్య.

20. మంత్రము :ఉతేదానీం భగవన్తః స్యామ । ఉత ప్రపిత్వ ఉత మధ్యే అహ్నామ్ । ఉతోదితా మఘవన్సూర్యస్య । వయం దేవానాగ్ం సుమతౌ స్యామ, ఇతి ।

అర్థము : ఉత ఇదానీమ్=ఈ కర్మకాలమందుc గూడ, వయమ్=మేము, భగవన్తః=ఈ భగదేవునితోc గూడినవారము, స్యామ=అగుదుము గాక. ఉత ప్రపిత్వే=సాయంకాలమందుc గూడ, భగవన్తః, స్యామ. ఉత అహ్నాం మధ్యే=మధ్యాహ్నకాలమందుc గూడ, భగవన్తః, స్యామ. ఉత ఉదితా=ఉదయకాలమందుc గూడ, భగవన్తః, స్యామ. హే మఘవన్=యజ్ఞవంతుcడవైన యో భగదేవా!, వయమ్=మేము, సూర్యస్య=సూర్యుcడవైన నీయొక్క, దేవానామ్=దేవతలయొక్కయు, సుమతౌ=అనుగ్రహబుద్ధియందు, స్యామ=ఉందుము గాక.

తాత్పర్యము : మేము ఈ కర్మకాలమందును, ప్రాతర్మధ్యాహ్నసాయంకాలములందును ఈ భగదేవునితోc గూడినవారల మగుదుము గాక. యజ్ఞవంతుఁడవైన యో యాదిత్యదేవా! సూర్యుcడవైన నీయొక్కయు, దేవతలయొక్కయు అనుగ్రహబుద్ధియందు ఉందుము గాక. ఈ ఋక్కు పూర్వోక్త పురోడాశమునకు యాజ్య.

21. మంత్రము :భగ ఏవ భగవాగ్ం అస్తు దేవాః (8) । తేన వయం భగవన్తః స్యామ । తం త్వా భగ సర్వ ఇజ్జోహవీమి । స నో భగ పుర ఏతా భవేహ, ఇతి ।

అర్థము : హే దేవాః!=ఓ దేవతలారా!, భగః ఏవ=భగదేవుఁడే, భగవాన్=సౌభాగ్యవంతుఁడు, అస్తు=అగుఁగాక. తేన=ఆ భగ నామక దేవునిచేత, వయమ్=మేము, భగవన్తుః=సౌభాగ్యవంతులము, స్యామ=అగుదుము గాక. హే భగ!=ఓ భగదేవా!, తం త్వా=అటువంటి నిన్ను, సర్వః ఇత్=సర్వలోకమే, జోహవీమి (తి)=ఆహ్వానించు చున్నది. హే భగ!=ఓ భగదేవా!, సః త్వమ్=అటువంటి నీవు, ఇహ=ఈ కర్మయందు, నః=మాయొక్క, పురః=ఎదుట, ఏతా=వెళ్లువాఁడవు, భవ=కమ్ము.

తాత్పర్యము : ఓ దేవతలారా! భగ నామక దేవుఁడే సౌభాగ్యవంతుఁ డగుఁగాక. ఆ భగదేవునిచేత మేము సౌభాగ్యవంతులము అగుదుము గాక. ఓ భగదేవా! అటువంటి నిన్ను సర్వజనము ఆహ్వానించుచున్నది. అటువంటి నీవు ఈ కర్మయందు మా యెదుట పయనించువాఁడవు కమ్ము. ఈ ఋక్కు పూర్వోక్త పశుసూక్తమునందు హవిస్సునకు పురోనువాక్య.

22. మంత్రము :**సమధ్వరాయోషసో నమన్త । దధిక్రావేవ శుచయే ప్రదాయ । అర్వాచీనం వసువిదం భగం నః ।**

రథమివాశ్వా వాజిన ఆవహన్తు, ఇతి ।

అర్థము : ఉషసః=ఉషఃకాలదేవతలు, అధ్వరాయ=యజ్ఞమునకై (యజ్ఞనిష్పత్తికై), శుచయే=అగ్నినిష్పత్తికై, ప్రదాయ=ఆహవనీయాయతనమునందు సంభారములకు ఉత్తరభాగమునందు పాదముచే నాక్రమించుటకై, దధిక్రావేవ=దధిక్రావన్నామకమైన యశ్వమువలె, సంనమన్త=పొందుఁగాక. వాజినః=వేగవంతములైన, అశ్వాః=అశ్వములు, రథమివ=రథమునువలె, నః=మాకు, అర్వాచీనమ్=అభిముఖముగ, వసువిదమ్=ధనమును పొందిన, భగమ్=భగదేవుని, ఆవహన్తు=ఈ కర్మయందు తెత్తురు గాక.

తాత్పర్యము : ఈ భగదేవుని యనుగ్రహమువలన ఉషఃకాలదేవతలు యజ్ఞనిష్పత్తికై, ఆధానకాలమందు అగ్నినిష్పత్తికై ఆహవనీయాతనమందు సంభారములకు ఉత్తరభాగమున దధిక్రావన్నామకమైన యశ్వము పాదముచే నాక్రమించుటకై పొందువిధముగ పొందుదురు గాక. వేగవంతములైన యశ్వములు రథము నంతటను వహించువిధముగ మా కభిముఖముగ ధనవిదుఁడైన భగదేవుని ఈ కర్మయందు తెత్తురు గాక. ఈ ఋక్కు పూర్వోక్త హవిస్సునకు యాజ్య.

23. మంత్రము :**అశ్వావతీర్గోమతీర్న ఉషాసః । వీరవతీః సదముచ్ఛన్తు భద్రాః । ఘృతం దుహానా విశ్వతః ప్రపీనాః ।**

యూయం పాత స్వస్తిభిః సదా నః (9), ఇతి ।

విచక్షణా విచరన్తురగ్నం శర్మన్నధివిసర్జనాయ బ్రహ్మ వనం బ్రహ్మ స వృక్ష ఆసీత్తురశ్చిద్దేవాః ప్రపీనా ఏకం చ ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయకాణ్డే అష్టమ ప్రపాఠకే నవమోఽనువాకః ॥౯॥

పీవో కన్నాన్తే శుక్రాసః సోమో ధేనుమిన్ద్రస్తరస్వాఇచ్ఛిమా దేవో యాతు సూర్యో దేవీమహమస్మి తా సూర్యాచన్ద్రమసా నవ ॥ ౯॥

పీవో కన్నామగ్నే త్వం పారయానాధృష్యః శుచిం ను స్తోమం విశ్రయమాణో దివో రుక్మో కన్నం ప్రాణం తా సూర్యాచన్ద్రమసా నవసప్తతిః ॥ ౯౯॥

పీవోన్నాం యూయం పాత స్వస్తిభిః సదా నః ॥ హరిః ఓమ్ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే కష్టమః ప్రపాఠకః సమాప్తః ॥ 8 ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణే ద్వితీయః కాణ్డః సమాప్తః ॥ 2 ॥

అర్థము : అశ్వావతీః = బహ్వశ్వయుక్తులును, గోమతీః = బహుగోయుక్తులును, వీరవతీః = పుత్రపౌత్రాది వీరయుక్తులును, భద్రాః = కల్యాణరూపులును, ఘృతం దుహానాః = ఘృతక్షీరాది ద్రవ్యములను సంపాదించుచున్నవారును, విశ్వతః ప్రపీనాః = సర్వజగత్తును కూడ తృప్తిపఱుచుచున్నవారునగు, ఉషాసః = ఉషఃకాలదేవతలు, (భగస్య ప్రసాదాత్ = భగదేవునియనుగ్రహమువలన,) సదమ్ = కర్మానుష్ఠానస్థానమును గూర్చి, ఉచ్ఛన్తు = ప్రభాతమును చేయుదురు గాక. హే ఉషాసః! = ఓ యుషోదేవతలారా!, యూయమ్ = మీరు, స్వస్తిభిః = క్షేమరూపములైన ఫలప్రదానములచే, నః = మమ్ము, సదా = ఎల్లవేళలందు, పాత = రక్షించుఁడు.

తాత్పర్యము : అశ్వావత్త్వాది గుణవిశిష్టులైన యుషోదేవతలు భగదేవుని యనుగ్రహమువలన కర్మానుష్ఠానస్థానమున ప్రభాతమును చేయుదురు గాక. ఓ యుషోదేవతలారా! మీరు క్షేమరూపములైన ఫలప్రదానములచే నెల్లవేళలందు మమ్ము రక్షించుఁడు. ఈ ఋక్కు పురోక్త హవిస్సునకు వికల్పితయాజ్య.

అష్టమ ప్రపాఠకమున నవమానువాకము సమాప్తము.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణమునందు అష్టమ ప్రపాఠకము సమాప్తము.

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణమున ద్వితీయకాండము సమాప్తము.